చీలకమర్తి లక్ష్మీనృసింహాకవి

సంపూర్ణ గ్రంథావళి

షష్టిపూర్తి ముద్రణము

౧౦-వ సంపుటము — కథలు

రాజస్థానకథావళి - రఘుకులచరిత్రము - ప్రచ్ఛన్నపాండవము.

NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D. P. R. I.
Acc. No.
10462

షష్టిపూర్తి సంఘకార్యదర్శి:

పాలకోడేటి గురుమూర్తిగారిచే

ప్రకటితము.

1927

All Rights Reserved]

[Price Rs. 3

894.8273
LAK

AOU0105B158

మాలకొండ - లక్ష్మీ నారాయణ శాస్త్రులు.

ఉపోద్ఘాతము

ఆర్యావర్తమని పూర్వులచేత వ్యవహరింపఁ బడుచువచ్చిన యుత్తరహిందూస్థానమున రాజస్థాన మనుదేశమొకటి కలదు. దీనినే రాజపుత్రిస్థాన మనినాడుదురు. ఇందు రాజపుత్రి లనఁగా క్షత్రియులు విస్తార ముండుటచే దీనికి రాజపుత్రిస్థాన మనియు, రాజస్థాన మనియుఁ బేళ్ళు కలిగినవి. ఈదేశముయొక్క వైశాల్యము 1,30,000 చదరపుమైళ్ళు. దీని కుత్తరమున పంజాబుదేశమును, దూర్పునం దాగ్నేయమునఁ, దక్షిణమునబొంబాయిరాజధానియుఁ, బడమటసింధు దేశమునండలి యెడారులునుఁ గలవు. ఒకకోటి యిరునదిలక్షుల జను లిందు వసించుచున్నారు. ఈదేశమునకు మధ్యగానున్న యజమీరనునదితప్ప తక్కినభాగము లన్నియు స్వదేశరాజులచేతఁ బాలింపఁబడుచున్నవి. ఆయజమీరొక్కటియు నిఁగ్లీషువారి స్వాధీనములో నున్నది. స్వదేశపరిభువులచేఁ బరిపాలింపఁబడు సంస్థానములు, అల్వారు, బికనీరు, కృష్ణనగరు, జయపురము, భరతపురము, ధోలాపురము, కెరాలి, టాంకు, బూంది, కోట, జాలావారు ప్రతాపగఢు, బస్సువారా, దంగపురము, మీవారు (అనగా నుదయపురము) సిరోహి, మార్వారు (అనఁగా జాడ్పురము) జైసల్మీరనునవి యిరువది. ఇందు టాంకుసంస్థాన మొక్కటియు మహమ్మదీయ పరిభువులచేతఁ బరిపాలింపఁ బడుచున్నది. తక్కినవానిలో భరతపురము, జాటువంశస్థుఁడైన రాజేలుచుండెను. తక్కిన పదునెనిమిది సంస్థానములును స్వదేశక్షత్రియప్రభువు లేలుచున్నారు. పరిస్తుత మీరాజ్యము లన్నియు నాంగ్లేయులకు లోఁబడి వారిచేత సంరక్షింపఁ బడుచున్నవి. ఈదేశము వైశాల్యమున మిక్కిలి పెద్ద దయ్యుఁ

బాహుళ్యతయందు మిగుల తక్కువగా నున్నది. కడుదూరము వ్యాపించు నిసుకతిన్నె లేగాని ఫలవంతములైన భూములుగాని మంచి పరివాహములు గలనదులు గాని యంతగా లేవు. అందుచేతనే జన సంఖ్య మిక్కిలి తక్కువగా నున్నది. ఆరావళీపర్వతము లీశాన్య దిగ్భాగమునుండి నైఋతిమూలనఉ కీదేశమున వ్యాపించి యున్నవి. ఈకొండలకుఁ బడమటివైపున జాలభాగ మిసుకయెడారియై యున్న యది. కాని తూర్పునఁ జాలవఱకు భూమి సారవంతమై, ధాన్యము, దూది, చెఱకు, పొగాకు, నల్లమందు పండును. చంబల్‌నదియు దాని యుపనది యగు బేనాసును, లూనియను నొక చిన్న యేఱు నిందు ముఖ్యనదులు. నదులు తక్కువగా నుండుటచే జనులకు పానయోగ్య మగునీరు నూతులనుండి లభించుచున్నది. ఉప్పునీటి సరస్సులు విస్తారముగా నుండుటచే వానినుండి ప్రజలుప్పుచేసి వాడు దురు. ఇండ్లనిమిత్త మిచ్చటికొండలలో మంచిరాళ్లు దొరకును. పూర్వము షాజహానుచక్రవర్తి తనభార్యపేర నాగ్రానగరములోఁ గట్టించిన తాజమహా లను దివ్యభవనమున కీదేశమునందలి మక్రానా రాతిగనులనుండియే రాయి పంపఁబడినది.

పట్టణములు.

ఆరావళీపర్వతములలో నాబూ యను శిఖరముపైఁ గట్టఁ బడిన యాబూనగర మీదేశమునందలి ముఖ్యనగరములలో నొకటి యై యారోగ్యప్రదాయినిగా నున్నయది. ఈపర్వతశృంగము జైను మతస్థులకు యాత్రాస్థలముగా నున్నది. ఈశిఖరముమీఁద స్ఫటిక శిలానిర్మితములగు దేవాలయము లనేకములు దర్శనీయములై యుండును. వానిలోఁ బ్రధాన దేవాలయముఁ గట్టుటకే పదునెనిమిది కోట్లరూపాయలు వ్యయము జేయఁబడిన వఁట. మీవారు సంస్థా

నమున కుదయపురము రాజధాని. ఇది మిక్కిలి సుందర మగుపట్ట
ణము. జాడుపురము మారువారు దేశమునకు రాజధాని. ఇందును
ఖాతికట్టడము లనేకము లున్నయవి. జయపురము హిందూస్థానమునం
గలనగరములో నెల్ల మిక్కిలి మనోహరముగ నుండును.
తక్కిన ప్రతిసంస్థాన మానేరు గలపట్టణమే రాజధానిగాఁ గలిగి యుం
డును. ఈదేశమున వసియించు జనులు రాజపుత్రు లనఁబడు
దురు. వీ రాజానుబాహులు. శౌర్యనిధానులైన జాతివారు. సాము
కసరతులు నేర్చి యెక్కుడు చాకచక్యము గలిగి వీరు యుద్ధము
వేరు విన్నప్పుడు పండువుగాఁ డలంచుచుండువారు. ఈరాజపుత్రు
లవంటి యభిమానధను లగు సాహసికశిఖామణులు, ప్రపంచమునం
దుండుట యరిది. తమ దేశస్వాతంత్ర్యమును, కుటుంబగౌరవమును
కాంతల పాతివ్రత్యమును నిలుపుకొనుటకై తమప్రాణంబులఁ
దృణప్రాయముగ ధారవోసిన శూరాగ్రేసరులు. ఈరాజపుత్రస్త్రీ
లన్ననో తమ మగవారికన్న నెక్కు డభిమానము, శాంతము గల
వీరమాతలు, వీరపత్నులునయి మానసంరక్షణార్థము దేహముల
నగ్నిహోత్రున కాహుతులు చేసిన వీరరసాధిదేవత లని చెప్ప
వచ్చును. భర్తకాని కుమారుఁడు కాని కయ్యంబునఁ బరాజయము
నొంది శత్రువులకు వెన్నిచ్చి పరుగెత్తుకొని కోటలోఁ దలఁ
దాఁచుకొన వచ్చినప్పుడు రాజపుత్రస్త్రీ వానిని గోటలోనికి రాని
య్యక ములుకులవంటి పలుకులచే వాని మనసు నొప్పించి శౌర్యము
గలిగించి మరల యుద్ధమునకుఁ బంపుచు వచ్చె నని యిఁక ముందు
వ్రాయఁబోవు కథలలో మీరు చదివియక్కు జపడకపోరు. ఈజాతిలోఁ
బుట్టినఁబాలుఁడయినను సమరమునకుఁ బోవుటకుఁ గాని కాంతా
జనంబుల వధించి కులగౌరవమును నిలుపుటకుఁ గాని యవసరమ
యినపు డగ్నిహోత్రమున దుమికి యాత్మహత్యఁ జేసికొనుటకుఁ

గాని యెన్నఁడు వెనుదీయఁడు. ఈరాజపుత్రులలోఁ గొందఱు సూర్యవంశజులు, కొందఱు చంద్రవంశజులు, కొంద ఱగ్నికులులు. పరశురాముని చేత క్షత్రియవంశము లిరువదియొక్కమాఱు నాశనము చేయఁబడినప్పుడు, లోక మరాజకమై ధర్మమార్గంబుల విడిచి వర్తించుచుండఁగా వేదవిదు లగు మును లగస్త్యు నాశ్రయించి మరల క్షత్రియవంశముల సృజింపుమని ప్రార్థింప నాతఁడు వేదియందు హైదికాగ్నిఁ గల్పించి మంత్రిబలముచే నగ్నిహోత్రిమునుండి క్షత్రియులను మరల సృజించెననియు వారివంశస్థులే యిప్పు డున్న రాజులందఱనియు నొకకథగలదు. కొన్ని రాజకుటుంబము లీకథ నొప్పుకొనక తమవంశకర్త సూర్యుఁడో చంద్రుఁడో యని తక్కినరాజులను నిరసనచేయుచుందురు. వీరు పలు తెగలుగా విభజింపఁబడి యున్నారు. ఏ తెగలోవా రా తెగకు నాయకుఁ డగువానిని మిగుల మన్నింతురు. నేల దున్నుకొని జీవించు వైశ్యుఁడు సయితము కులగౌరవమునఁ దాను గొప్ప జమీందారుతో సమానుఁడనని గర్వించు చుండును. ఈరాజపుత్రసంఘములలో నొక్కొక్క కుటుంబము నొక్కొక్క భట్టువాఁ డాశ్రయించి యాకుటుంబములయశస్సు కైవారములు సేయుచు వారివిరోధులను హాస్యరసపరిధానములగు పాటలతోఁ బరిహసించును. ఈభట్టువారు గాక చారణులనువేర మఱికొందఱు స్తోత్రపాఠకులు గలరు. వీరు జనులకు గురువుగాను, దేశచరిత్రములఁ దెలుపువారుగనుండి జనులచే మిక్కిలిమన్నింపఁబడుచున్నారు.

ఈరాజస్థానమున జైనమతస్థులుఁ గూడ విస్తారముగా నున్నారు. ఈదేశస్థులందఱు మాటలాడునది హిందీభాష. వీరరసమునకుఁబుట్టిన యిల్లగు నీరాజస్థానమునందలి సంస్థానాధిపతు లందఱుఁ దమదేశ స్వాతంత్ర్యమును దమయార్యమతమును, గోబ్రాహ్మణులను, దేవాలయములను, సంరక్షించుటకయి పలుమారులు మహమ్మదీయ చక్ర

వర్తులతో యుద్ధములు చేసిచేసి పరిసిద్ధిఁ గాంచిరి. ఈసంస్థానము లన్నిఁటిలో మీవా రనునది సుపరిసిద్ధమై రాజపుత్రదేశమున కలం కారమై శూరశిఖామణులకు నిలయమైయలరుచుండును. దానిపూర్వ రాజధాని చిత్తూరునగరము. ఢిల్లీచక్రవర్తి లానగరము నాక్రమించి నాశన మొనర్చినపిదప తత్ప్రభువు లుదయపుర మను పట్టణము వేఱొకచోటఁ గట్టుకొని దానిని రాజధానిగాఁజేసికొనిరి. ఉదయ పురసంస్థానాధిపతియే రాజపుత్రులకెల్ల నాయకుఁడు. ఆతనియాజ్ఞ నాజాతివారందఱు శిరసావహింతురు. ఉదయపురాధీశ్వరునకురాణా యనుబిరుదము కలదు. ఈతనివంశము నిష్కళంక మని ప్రజలు చెప్పుకొందురు. శ్రీమద్రామాయణ కథానాయకుఁడునుధనుర్ధరులలో నెల్ల నగ్రగణ్యుఁడును నగు శ్రీరాముని రెండవకుమారుఁడగు కుశుని సంతతివార మని యారాజులు చెప్పుకొందురు. పరిస్తుతమీయుదయ పుర రాజవంశము శిశోదయవంశ మని పేరొందియున్నది. ఈనిధం బుగనే కొందఱు రాజులు పాండవమధ్యముఁడగునర్జునుని ప్రియపు త్రుఁడభిమన్యుఁడు తమకు మూలపురుషుఁడనియుఁ, దత్కారణము నఁ జంద్రుఁడు వంశకర్తయనియు సంతసింతురు. జగద్విశ్రాంతకీర్తు లగు నీరాజకులభూషణుల యద్భుతచరిత్రము లాంధ్రభాషలో వాని యవలెనని నాకుఁ జిరకాలమునుండి కుతూహల మున్నందున నేనిప్పు డు తచ్చరిత్రములు సంగ్రహముగ వ్రాయఁ బూనుకొన్నాఁడను. ప్రపథమమున నుదయపురము రాజధానిగానున్న మీవారు దేశ ముయొక్కయు జాడుపురము రాజధానిగానున్న మారువారుయొక్క యుఁ జరిత్రములు దెలుపఁబడును.

—

రాజస్థానకథావళి

(మొదటి భాగము.)

బప్పరావులకథ

అనేకసంవత్సరములక్రిందట హిందూదేశమున వల్లభిపురమను పట్టణమును శిలాదిత్యుఁడనుమహారాజొకఁడు పాలించుచుండెను. అతఁడు చిరకాలము శత్రుదుర్నిరీక్ష్యముగఁ బ్రజారంజకముగ నేలనేలెను. శిలాదిత్యుఁడు సూర్యునికుమారుఁడనియు, నాకారణంబున నతఁడామహారాజును సంరక్షించుననియు బ్రసిద్ధికలదు. అతని సేనలతో నెవరుపోరినను వారు తప్పక పరాజయము నొందెడువారు. వల్లభినగరపుగోటలో నొక దివ్యసరస్సుగల దఁట. శిలాదిత్యమహారాజు శత్రువులకు జంకినప్పు డాదివ్యసరస్సునకుఁ బోయి, యొక్కనినిల్చి చిన్ననాఁడు తనతండ్రి కరపినమంత్రిముచ్చరించునఁట. వెంటనేయా సరోవర మధ్యమునుండి సూర్యునిరథములాగు రంగులగుఱ్ఱ మొకటి బయలుదేఱి నారాజు దానినారోహించి, రణరంగమునకుంజన శత్రు సేనలు వానియెదుట నిలువలేక పటాపంచలై పాఱుచుండును. ఇట్లుండఁ గొంతకాలమున కుత్తరదిక్కునుండి యవులమూఁకలు వచ్చి వల్లభిపురమును ముట్టడించెను. ఎన్నినాళ్ళు మగంటిమిఁజూపి పోరొనర్చినను వారు శిలాదిత్యునిఁ గెలువఁజాలక నిరాశులైరి. అంతలోఁ జిర

కాలమునుండి రాజుపై మనస్సులోఁ గోధము నిల్పియున్నయాతని మంత్రి యొకఁడర్ధరాత్రిమున, శత్రిశిబిరముం బ్రవేశించి వారితో "నాకోరినబహుమాన మిత్తురేని శిలాదిత్యుని గెల్చి వల్లభిపురమును బట్టుకొనునుపాయము మీ కుపదేశించెద" నని పలికె. ఆపలుకులు విని వారు సంతసించి వానికోరిక తీర్చ్చనటుల వాగ్దానముచేయ, నా తఁడును దనచేసి జయరహస్యమును బగతున కిట్లెఱింగించెను. "శిలా దిత్యమహారాజు సూర్యపుత్రుఁడు. అతని ప్రభావమువలనఁ గోటలో నియొక దివ్యసరస్సునుండి సూర్యాశ్వమొకటి బయలువెడలును. రా జుదానిపైనెక్కి కయ్యమునకుఁ బోవుటంజేసివిజయుఁడగుచున్నాఁడు. ఆసరస్సు మైలవడినయెడల భానుఁ డలుగును. అతని యలుకచే రా జున కాగుట్టము లభింపదు. అప్పుడు మీరాతని సులభముగాజయిం పవచ్చును." ఇట్లుపలికి వైరులను మహానంద నిమగ్నులనుజేసి దుష్ట బుద్ధి యగునామంత్రి నగరమునకుఁబోయి యొకగోవును జంపించి దా నినెత్తు రాకొలంకునీటిలోఁ గలిపించి కలుషంబు గావించె. కొండొక వడికి వేగులవాఁ డొకఁడు వచ్చి దేవా! శత్రివులు కోటపైఁ గవియు టకు మొనలుదీర్చియున్నవారని చెప్ప శాత్రివసేనలతోఁ బోరుమని తనబలంబుల కానతిచ్చి, యాధరణీశ్వరుఁడెప్పటియట్లు దివ్యసరోవర మునకుంబోయి తన ప్రియహయమును బిలిచెను. కాని తొంటియట్లు నీ రొకించుకయుఁ గదలబాఱదయ్యెను. ఆరాజేంద్రుఁడు తత్కారణ మరసి, తనమంత్రిపటిమంబు చెడినదనియుఁ దనజనకుఁడుసుప్రభాకరు నకుఁ దనపై ననుగ్రహంబు తప్పినదనియునిశ్చయించి సేనలంబురికొ ల్పుకొని యాయుధపాణియై దుర్వారసంగ్రామంబొనర్చి దేశసంరక్ష ణార్థమై ప్రాణంబులు విడిచి కీర్తిశేషుఁడయ్యెను. శత్రివులు వల్ల భిపురమును బట్టుకొని కొల్లగొనిరి. అప్పుడు దైవవశమున సగరము నందులేమి నొక్కరిత తక్కఁ దక్కినజేనికాంత లందఱుఁ జిచ్చుటకి

భర్తృసహగమనముఁ జేసిరి. ఆమె తనపుట్టినింటికిజని మరలభర్తృ సన్నిధికి వచ్చుచుండ దారిలో నొకసేవకుఁ డారాణిం గని శిలాది త్యుఁడు లోకాంతరగతుఁ డగుటయు వల్లభిపురముశత్రువులకుఁజిక్కు టయు నాదిగాఁగల వృత్తాంత మెఱిఁగించెను. ఆదేవియు గుండె లవి యు తద్వార్తవిని, పిడుగడచిన తెఱంగున మూర్ఛిల్లి దరిలేని శోకా బ్ధిలో మునిఁగి వల్లభిపురంబునకుఁ బోవఁగాఁజాలక నిండుచూలాలగు టచే నెటుబోనఁ దోఁపక దాఁపుననున్న యొకకొండగుహకు మెల్లమె ల్లనఁజనియె. అందుండఁ గొన్ననాళ్ళకామె కొకనందనుండుదయించె. అనంతర మాయెలనాఁగ యొకబ్రాహ్మణునిఁ బిలిచి తనకుమారుని వాని కప్పగించి బ్రాహ్మణకుమారునట్లు వానిం బెంపవలయుననియు సంప్రాప్తయౌవనుఁడయినపిదప నొక రాచకన్యను వివాహముచేయ వలయుననియు, నొక్కచెప్పి చిరభర్తృవియోగముచే నవసియున్న తన శరీరము విడిచెను. బ్రాహ్మణుఁడును శిశువు నెత్తుకొని యింటికిఁజని యాబిడ్డకు గుహలోజన్మించినకారణమున గౌహలుఁడను పేరుపెట్టి పె నుచుమని తనకూఁతున .కప్పగింప నామెయుఁ దనబిడ్డలతోఁబాటు వానికి సంరక్షణఁజేయుచుండెను. పెంపుడు తలిదండ్రిలు బిడ్డలపై నెంతయనురాగము జూపుదురో యంతయనురాగము బ్రాహ్మణుఁడు వానికూఁతురును వానిపైనిఁజూపి పెంప రాజకుమారుఁడును గ్రమక్ర మంబునం బెరిగి కడుంగడు నల్లరిబాలుఁ డయ్యె. అనుదినంబునుబత్తు లంజంపుచు వనమృగంబుల వేఁటాడుచు రాజకుమారులం గలసిమా డుచు పోరాటంటు సల్పుచు నాతఁడు దుండగీ డగుటంజేసి వానిని బ్రాహ్మణకుమారునట్లు బెనుచుట వానికి నలవిగాదయ్యె. ఇట్లుండ ప దునొకండేండ్లు పాయమున నొకనాఁ డాస్మృపకుమారుఁడు పెంపుడు తల్లిదండ్రుల యిల్లువిడిచి, యడవులఁగొండల వసియించు భిల్లులమూ కలఁ గలిసి వారలతో నిచ్చవచ్చిన తెఱంగున మెలంగుచు వేఁటలా

డుచు బాటలఁబాడుచు విహరింపఁజొచ్చె. ఒకనాఁడు గౌహుఁడు భిల్ల బాలకులం గలిసి వేఁటలాడుచుండ నక్కమాయులంచఱుఁ దమచుట్టు పల్కలనున్న నాగరికులవలెఁ దామునుగూడ నొకరాజునేర్పఱచుకొం దమని పరిహాసార్థ మనుకొని గౌహుని దమప్రభువుగా నియమించు కొనిరి. వెంటనే యొకపిన్నవాఁడు కత్తితోఁ దనవేలిలుం జీఱికొనిజో టజొటఁగారు కొన్నెత్తురు గౌహుని నెన్నొసట టీకావేసెను. తాచ రికము పూనువాని కట్లుచేయుట యాదేశములో నాదినములయం దాచారమైయుండెను. భిల్లులకులవృద్ధు తద్వృత్తాంతము విని సంత సించి తమ యీడూరుగ్రామ మశేషము గౌహునకుఁ బుత్రిపౌత్ర పారంపర్య మేలుమని యర్పించి యెల్లభిల్లులకు వాని దొరగా నొన ర్చెను. నాఁటనుండియు తద్వంశస్థులు గిహలోటు లని చెప్పఁబడుచు న్నారు. ఇట్లు గిహలోటు లీడూరిపుర్రమును భిల్లులను నెనిమిదితరము లవఱకుఁ బాలించిరి. అనంతరము భిల్లులు క్రొత్తవంశపురాజు పరిపా లనకు విసువుజెంది వారినెట్లయిన దేశమునుండి పాఱదోలఁ దలంచు చుండిరి. ఒకనాఁ డప్పటిరాజు వేఁటతమకంబునఁ దిరుగుచుండ భిల్లు లు వాని నాకస్మికముగఁ దాఁకి వధించిరి. అప్పుడు రాజకుటుంబ మెం దేని తలఁదాచుకొనవలసివచ్చె. పూర్వముగౌహునికాపాడినబ్రాహ్మ ణునికూఁతురుసంతతివారు వంశపారంపర్యముగ గురువులుం బురోహి తు లగుటంజేసి తద్వంశజుఁ డగుబ్రాహ్మణుఁడొకఁడు మృతినొందిన రాజకుమారునిమూఁడేండ్లప్రాయమువానిఁజేరఁదీసి చేరువ నట్టడవిలో నున్న యొక కొండకోటకుం దీసికొనిపోవ నొకభిల్లుఁడు వానితండ్రి మ్రోది విశ్వాసముచేత రహస్యముగ వాని నందుసంరక్షింపఁజొచ్చె. అచ్చటఁగొన్ననాళ్ళుగడచినపిదప పురోహితుఁడు రాజపుత్రినకచట నపాయమువాటిల్లు నని తలఁచి యిప్పటి యుదయపురమున కైదు క్రోసులదూరమునన్న నాగేంద్రి మనపుణ్యక్షేత్రిమున కాకుట్టినిఁ

జేర్చెను. ఆపట్టణమున మూఁడుశిఖరములుగలయొకకొండ మొదట యేకలింగస్వామియనుపేరఁబరఁగుమహాదేవునిశివుని, వానివాహనమగు నందినిబ్రాహ్మణులారాధించెడువాఁడు. అడవుల నేరుల నిండిన యీ యేకాంతస్థలమున రాజపత్ని తనకుమారునిఁదాఁచిపెంచుచుండెఁ. అతనికి నామకరణమేదియుఁజేయక తల్లిబప్పాయనిపిలుచుచు నూరిపిల్లలతో పాటుపెరుగనిచ్చెను. ఆభాషలోబప్పయనఁబిల్లవాఁడనియర్థము. ఆయూరిపిల్లలవలె నాకుఱ్ఱఁడును నుదయము మొద లస్తమయమువఱకు పశువుల మందలం గావ నూరిబైటికిఁ బోవుచు, వారివలెనే తానునాడుచుఁబాడుచు వాపందఱకు యజమానుఁడయి తనయాజ్ఞ వారుశిరసావహించునట్లు ప్రవర్తించెను. బప్పఁడు నానాఁటికిఁ బెఱిగి నెఱజన్వనంబుఁబొంది యుండ నొకనాఁ డట్లుకేద్దిపండుగకు నాగేంద్ర గ్రామనాయకుని కూఁతుయ తోడిసహచరులం గూడి పండుగదినంబున హాయిగ నుయ్యలలూఁగ నూరిబైట దేవళముమట్టు నున్న మామిడితోఁపున కరిగి యచట నుయ్యాలపన్నటకు ప్రాళ్ళుదొరకకమిఁ జిన్నబోయి యుండెఁ. దైవవశమున నాసమయంబున బప్పఁ డామామిడితోఁటలో దిరుగుచుండ బాలిక లాతనిం గాంచి తమకొక యుయ్యాలతాళ్ళు తెచ్చిపెట్టుమని వేఁడఁ బప్పఁడును దాని కియ్యకొని "సరే మీరు నాతో నొకయాట యాడుటకు నొప్పుకొందురేని మీకు తాళ్ళిడిచ్చెదను. మీరు మనసారనూఁగపచ్చ" నని పలుక గ్రామనాయకునికూఁతు రది యేమియాట యని యడిగెను. మఱేమియు లేదు. మనము పెండ్లియాట యాడుకొందమని బప్పఁ డుత్తరమిచ్చెను. బాలురును బాలికలును బొమ్మలపెండ్లియాటలు తమపెండ్లియాటలు నాడుకొనుటలోకవిదితమేకదా! ఉయ్యలత్రాడెక్కడ దొరకకపోవునో యని బాలిక లట్లు చేయుట కియ్యకొనిరి. గ్రామనాయకునికూఁతురుచీరకొంగున రాజపుత్రుఁడు తనశాలువకొంగు ముడివేసి యామెయు

నామెఁతో నున్న మఱి యాఱువందల పడుచులయు చేతులు పట్టు
కొని యొకవృక్షమునకుఁ బ్రిదక్షిణముఁ జేసి కొండొకతడవునకుఁ బాణి
గ్రిహణమహోత్సవము నిర్వ్ర్తించెను.

నాగరికత లేనియాపల్లెటూరిపడుచులు తమచుట్టముల యిండ్ల
జరుగువిహాహాములలోఁ బ్రిధానాంగముగాఁ జరుగుపని యదియే
గావున నాపని కప్పుడు సంతసించి తనివిదీర నుయ్యాలలూఁగి, సాయం
కాల మిండ్లకుఁ జని యాపెండ్లియాటమాట మఱచి యుండిరి. బప్పఁడు
తనతోడిబాలకుల నందఱిఁ జేరఁబిలిచి తానాదినమునఁ గావించిన
చిత్రకథ వారెవ్వరికిం దెలుపఁగూడ దనియు, గ్రామంబున నెప్పు
డేమాట వినిననప్పు డది తనకెఱుఁగఁ జేయవలయు ననియుఁ గట్టడిచేసి
వాండ్ర నందు కొడంబఱచి, వారిచేఁ బ్రిమాణములు చేయించుకొని
యంతట నెల్లర వీడ్కొలిపె. బప్పఁడు పశులమందల మేఁపుచున్న
యాకాలమునఁ జింతపువ్వువన్నెయా వొకటి స్వభావమునఁ బరమ
సాధు వయ్యి నింటికి వచ్చి పాలు చేఁపక యెగదన్నుచుండుటఁ జేసి
కారణము దెలియక యెట్టకేలకు బప్పఁడే దానిపాలు పితికికొనుచుండ
వలయు నని నిశ్చయించి వానిదొంగతనము పొంచి యుండి పట్టుకొ
మ్మని యూరిపెద్దలు కొందఱిని నియోగించిరి. బప్పఁ డది యెఱిఁగి
కడునలిగి యావు వట్టిపొదుగుతో నింటికి వచ్చుమాట నిజమేకాని
తానేపాప మెఱుఁగ ననియుఁ బొదుగుపై నెన్నఁడుఁ జేయి యైన
వేయలే దనియుఁ జెప్పి యాగోవుజాడలు చాగనిపెట్టిరహస్యము బట్ట
బయలు చేయుటకయి, యత్నించి మందలోనుండి యాపసరము ప్రతి
దినము తప్పిపోవుచుండె నని తెలిసికొని యొకనాఁడు సాయంకాలము
పుంతలు పొదలు దాఁగి వెనువెంటం జని యొకకొండచరియఁ జేరెను.
అచ్చటనల్లిబిల్లిగ నల్లుకొన్నపొదలనడుమ నొకవేదికపై నమరియున్న
మహాశివలింగమునకుఁ దప్పిపోయినయావు తనపొదుగునుండి పాలు

చేపి యభిషేకముఁ జేయుచుండెను. చిరకాలమునుండి జపములు తప
ములు నుపవాసములు చేసి ముక్తినిఁ బడయు నిచ్ఛతో మనస్సు పర
బ్రహ్మముతోఁ నైక్యముఁజేయఁ బ్రయత్నించుచు నాసమయమున
సమాధిలో నున్నయొకానొకసిద్ధుఁ డావేదిసమీపమున నుండెను.
బప్పఁ డామహాత్ముని సమాధినుండి మేలుకొలుప నాతండు తన
దివ్యజ్ఞానమహిమమునఁ నెదుటనున్న బాలుఁడు త్తమరాజకులసంభూతుఁ
డనియు, మహాకార్యములు చేయ నవతరించినాఁడనియుఁ దెలిసికొ
నియె. బప్పఁ డాసిద్ధునకు సాష్టాంగనమస్కార మొనర్చి తాను
నాగేంద్రిగాత్రివనాసి యగుపశులకాపరియనియుఁ దప్పిపోయినయొక
యావును వెదకికొనుచు వచ్చె ననియుఁ జెప్పెను. సిద్ధుఁ డాపలుకులు
విని వాని నాదరించి యాగో ననుదినంబు నాకొండచరియకు వచ్చి
పాలు తనకును దేవునకు నొసంగుచుండెనని చెప్పెను. అది మొద
లాగోవు మందనుండి తప్పిపోయినపుడెల్ల దానివెదకుచు బప్పఁడుసిద్ధుని
నెలవునకుంబోయి వాని దర్శించి కడుభక్తి వానిపాదములం గడిగి
యెడనెడ పాలు, పండ్లు నాహారములుగ సమర్పించుచు వానికిం
బ్రియశిష్యుఁ డయ్యెను. సిద్ధుఁడును బప్పనియెడఁ బ్రిసన్నుండై
శైవరహస్యముల నుపదేశింప నాతఁడు పరమశివభక్తుఁ డయ్యెను.
ఆ మునిబప్పనికుపనయనముజేసి మంత్రోపదేశము చేయ
మంత్రిమహిమచేనాతనికొకనాఁడు శివునిభార్య
యగు మహిషాసురమర్దని వ్యాఘ్రివాహనమెక్కిరక్తాంబరముల ధరి
యించి ప్రత్యక్షమై శత్రినిర్మూలనసాధనంబగు నీచెయు విల్లును
నమ్ములపొదియు నొసంగుటయే గాక మనుష్యకృతముగాక కేవల
విశ్వకర్మ నిర్మితమై యిరుపక్కలవాఁడిగల యొకమహాఖడ్గమును
గూడఁ బ్రసాదించెను. అఖడ్గ మతిభార, మగుటచే దివ్యపురుషులు
మహాశూరులుఁ దక్క సామాన్యులు దానిం దాల్ప నోపరు. దేవి

యిట్లాతని ననుగ్రహించుటయు సిద్ధుఁడు బప్పనింజూచి "వత్సా! రేపు నే నీశరీరము విడిచి దివికిం బోవుదును. కావున నీ వరుణోదయము గాకమున్ను వచ్చి నా కట్టకడపటి దీవెనలం బడయు" మని యానతిచ్చె. రాజకుమారుఁడును తలఁవాత తప్పక వచ్చునట్లు నచ్చఁబలికి మునిని వీడ్కొనిపోయెను. కాని పెందలకడ నిద్రి మేల్కొనంజాలక కొంత పొద్దెక్కినవెనుకఁ నతఁ డాకొండచరియకు వచ్చి చూచునప్పటికి సిద్ధుఁడందు లేఁ డయ్యె. ఆమహాపురుషుని కొఱకు బప్పఁడు పొదలు పుంతలు పొలములు వెదకి వేసారి యెందునుం గానక యెట్టకేలకు నాకసమువంకఁ జూచెను. అప్పుడు మహేంద్రి లోకమునుండి వచ్చి కన్నులు మిఱుమిట్లు గొలుపు దేదీప్యమాన ప్రభలుగల దివ్యపురుషులు మణిమయం బగు స్వర్ణవిమానంబునఁ గూర్చుండఁ బెట్టికొని పోవ నంతరాళంబున మహావాయుపథంబునం దిరుగుచు సిద్ధుఁడు భూమిపై కడుదవ్వులనున్న బప్పనిం జూచి పైకి వచ్చి నాయాశీర్వచనముల నందుకొమ్మని కేకవేసెను. ఆపరమ మునీంద్రునివాక్సుద్ధివలన బప్పఁడుచూచుచుండఁగనే యిరువదిమూళ్ళ పొడు గెదిగె నఁట. అప్పుడు ముని వానిం బిలిచి నోరు తెరువుమని యానతిచ్చి బప్పఁ డట్లు చేయ తుబుక్కున మొగముపై నుమిసెను. రాజకుమారున కది కడు నసహ్యముగఁ దోఁచుటంజేసి యతఁడు సిద్ధునియుమ్మి తననోటఁ బడకుండ నించుక యావఱకుం దప్పుకొన నది వానికాలిపైఁ బడియె. సిద్ధుఁ డది గనుంగొని నీవు నేఁజెప్పిన చొప్పునఁ జేసితివేని చిరంజీవివై యుందువుగదా? కానిమ్మిప్పుడైన నీ కేయాయుధమువలనను భయము కలుగ దని పలికి యంతర్ధాన మయ్యెను. అనంతర మాబప్పఁ డింటికరిగి జరిగిన వృత్తాంత మంతయుఁ దల్లి కెఱిఁగింప నామెయు నతిలోకంబగు నయ్యద్భుతంబున కానంద పరవశయై "నాయనా! నీ వందఅనుకొన్నట్లు పశులకాపరివి

కావు. సకలమహీభరణదక్షుండ వగు రాజపుత్రుఁడవు. నేను రాజ కన్య" నని గుట్టు వెల్లడిచేసి పూర్వవృత్తాంత మెఱిఁగించెను. బప్పఁడది విని నాఁడుమొద లావులమందలఁ గాఁచుట మాని రాచరికము సంపాదింప దేశము వెంటఁ దిగుగ నారంభించెను. ఆసమయమున బప్పఁడు నాగేంద్రగ్రామమును విడుచుటయు నాతనికి మిక్కిలి క్షేమకరము. ఏలయన నాతని విషయమై దుర్భరమగు నొక చెడువాడుక వ్యాపించుటంజేసి యూరెల్ల నట్టుడికిన ట్టుడుక సాగెను. గ్రామనాయకుని కూఁతురు సంప్రాప్తయౌవనయై వివాహయోగ్య యగుటంజేసి దానికిందగు వరుఁ డొకఁడు లభించెను. వివాహప్రయత్నము లన్నియు జరిగి సిద్ధముగనుండ ముహూర్తము నిశ్చయించుటకు వచ్చిన బ్రాహ్మణుఁడు బాలికజాతకమును జూచి గ్రహసంచారమును బట్టి యీమెకు నదివఱకె వివాహ మయినదని చెప్పెను. ఊరి పెద్ద లీమాట విని మితిమీరిన యలుకచే మండిపడి బాలికనునొక్క యడుగ నామెయు భయపడుచు వెనుక నెఱఁపబడిన యాటపెండ్లి నెఱిఁగించెను. ఆ తెగవారి శాస్త్రమునుబట్టియు నాచారమునుబట్టియుఁ గొంగులు ముడివేయుటయుఁ జేతులు పట్టుకొనుటయుఁ జెట్టుచుట్టు దిరుగుటయు, నిజమయిన వివాహమును సూచించుటంజేసి బప్పఁడు గ్రామమునందలి యీరువఁదలకన్యలకు విధిగా మగఁడయ్యె నని పెద్దలలుక జెందుటకుఁ దగినంత కారణము లేకపోలేదు. తనతోడి వీసులకాపరులలో నొకనివలన నీసంగతి బప్పఁడు విని క్రోధపరవశులగు మామగార్ల బారినుండి తప్పించుకొని తత్క్షణ మాగ్రామమును విడిచి కొంతదవ్వరిఁగి గొప్ప బయలునేల నొకఱాతిపైఁ గట్టఁబడిన చిత్తూరినగరముం బ్రవేశించెను. ఆకాలమున చిత్తూరునగరము మౌళవరాజవంశస్థుఁడగు బప్పని మేనమామ పాలించుచుఁ చిరకాలముకిందటఁ జూచినతనతోఁబుట్టువును మేనయల్లుని గారవించెను.

ఎవరో యెచ్చటనుండివచ్చెనో యెవ్వరికిందెలియని యాకొత్త చుట్టాలపై రాజునకుం గలయాదరంబును గారవంబునుఁజూచి నాజా
శ్రితులందఱుఁ గడునల్లి తమపట్టణముపై నొకశత్రివుదండెత్తి రా
వారండఱు నతనికి సహాయముగాఁ బోరరయిరి. రాజు వారినిసాయ
మడుగ మేనమామ చేసినయాపరంబునకెల్ల బప్పఁడు తగినవాఁడైన
పక్షమున నతఁ డొక్కఁడే పగతురం దాఁకి జయింపఁగలఁడు. ఇంక
మాసాహాయ్య మెందుకు ?కావలసినయెడలమామడిమాన్యములనైన
వదలుకొని మే మెందయినబోవుదుము. కాని, నీపక్షమునఁ బోరమని
రాజునకు వారు ప్రత్యుత్తర మిచ్చిరి. బప్పఁడు జంకును గొంకును
లేక యొక్కఁడే యుద్ధమునకు సిద్ధ మయ్యెను. ఆతనిసాహసమును
జూచి సరదారు లందఱుఁ దమతమమనస్పర్ధలను విడిచి సిగ్గుపడియెట్ట
కేలకుఁ బప్పనివెంట రణంబునకుం బోయిరి. నాటికలహంబున శత్రి
రాజు బప్పనిచే బరాజయము నొంది యాశూరశిఖామణికి దనకూఁతు
నిచ్చి వివాహము చేసెను. సరదారు లందఱు బప్పనిం జేరఁబిలిచి
యారాజు దుష్పరిపాలనముచే దమకు విసువుఁ గలిగెననియు,నంతచే
మామను సింహాసనభ్రిష్టుని జేసి యల్లుండు గద్దెయెక్కి పాలించిన
నుచితముగ నుండుననియు నుపదేశించి యట్లుచేయఁ బ్రోత్సాహ
పఱచిరి. బప్పఁడు నిశ్శంకబిరుదుం డగుటచే సరదారుల సాయమున
మేనమామ యని సంశయింపక తేనిం బాఱఁదోలి రాజ్య మాక్ర
మించెను. తొల్లి సిద్ధుండు బప్పని నేకలింగస్వామికి ధర్మకర్తగా
నేర్పఱచెను. అదిగాక బప్పఁడు హిందూమతపరిభాకరుఁ డనియును
సర్వభూమండలాధీశ్వరుఁ డనియు బిరుదులు గ్రహించెను. అతఁడు
చిత్తూరుదేశము చండశాసనుఁడై చిరకాలము పాలించి రాజ్యముఁ
గడుపృద్ధి చేసెను. అతఁ డనేకకన్యలను వివాహ మాడెను. అందు
ద్వీపాంతరములనుండి వచ్చిన యొక్కానొకరాజకన్య తనసారెతోనొక

దేవీవిగ్రహమును దెచ్చి కోటలో నుంచెను. లోకమాతయగునాదేవి బహుసంవత్సరము లాకోటను సంరక్షించెనఁట. ;కాని యొక పిఱికి రాజు మంచిసమయమున కోటను విడిచి పోయెను. ఆద్వీపాంతరరాజ కన్యకవలన బప్పని కుదయించిననండనుఁడు పితురనంతరమున సింహా సన మెక్కెను. బప్పనిజీవిత మంతయు నెట్టియద్భుతకథలతో నిండి యుండెనో వానిమరణము నట్టికథలతో నిండి యున్నది. అతఁడతి వృద్ధుఁడైనవెనుక రాజ్యమును భార్యలను బిడ్డలను విడిచి సేనలం గూర్చుకొని పశ్చిమదేశములపయి దండు విడిసి చూచినతావెల్లఁ జయించుచు, తుట్టతుదకు కొరాసానను మ్లేచ్ఛదేశముఁజేరి యచ్చట నొకరాజ్యము స్థాపించెను. కాశ్మీర, గాంధార, పారసీకపరిభువులును, కాఫరస్తాను ఇస్పహాను దొరలునుఁ, తక్కుంగల పశ్చిమదేశాధీశ్వరు లును వానికి లోఁబడి కప్పము గట్టిరఁట. బాల్యమునందుఁబోలె వార్ధకమునందును నతనికి వివాహేచ్ఛ మిక్కుటమగుటఁజేసి మ్లేచ్ఛ సామంతరాజపుత్రికలఁబలువుర పాణిగ్రహణము జేసికొని యాకన్నెల వలన నూటముప్పదుగురు కుమారులం గనె ననిచెప్పుదురు. ఈకొడు కులే నూటముప్పది పటానుతురుకతెగలకు వంశకర్తలై యుండె నని పరిసిద్ధిగలదు. మున్ను చిత్తూరిపై విసుకు పుట్టినయట్లు కొరాసానుపై నయిత మాతనికి విసుగు జనింప నతఁడాదేశమును వైభవమును విడిచి తిరిగి పరమపావనమగు మహామేరుశైలము నెక్కిజితేంద్రియుఁ డయి సన్యసించి జపతపంబుల కాలముపుచ్చి యెట్టకేలకుశతవృద్ధయి శరీరము విడిచెనఁట. ఈతఁడు చచ్చి లోకము విడిచినను, సద్భుత ములు మహిమలు వీనిని విడువవయ్యె. అతని మొదటి పరిజలగు హిందువులును, తదువాతప్రజ లగుమ్లేచ్ఛులును వానికళేబరవిషయ మై వివాదపడిరి. హిందువులు తద్దేహము నగ్నిసంస్కారముఁ జేయ వలయుననిరి. మ్లేచ్ఛులు నేలం బూడ్చిపెట్టవలయునని రి. ఇట్లు కొంత

తడవు మ్లేచ్ఛ హిందువులు కార్యనిశ్చయముఁ జేయలేక వివాదపడు చుండ నప్పుడందులో నొకఁడు శవముమీఁదఁ గప్పినబట్ట నించుక యెత్తెను. ఆప్పటియద్భుత మే మని వర్ణింపను. ఆస్థానమందు బప్ప రావుల శరీరముఁగాని దానిజాడఁగాని యొక్కింతయు గానఁబడక పోవుటయేగాక శవమును పండుకొనఁ బెట్టినచోట భూమిలోనుండి లెక్కలేని తామరపువ్వులు మొలకలెత్తెను. ఈవిధమున బప్ప డద్భుతముగా నస్తమించెను. ఈబప్పరావులే మీవారుసంస్థానము నేలుశిశోదయ వంశజులగు రాజులకు మూలపురుషుఁడు. అతనియనం తరమున సింహాసనమునకు వచ్చిన పరిభువులు గొండఱు బప్పనివలెనే రావులని బిరుదము వహించిరిగాని యిటీవల వారు రాణాయను నామము ధరించిరి. బప్పరావులకాలము మొదలు చిత్తూరురాజు లచ్చటి శివాలయమునకు ధర్మకర్తలై వారు స్వయముగా నాలయ మునకుఁ బోవునపుడు దేవునకు నర్చకులై యుండెడు నాచారము గలదు.

పద్మిని.

పూర్వకాలమున మీవారుదేశమునకు వైభవమున సాటిలేని చిత్తూరు నగరము రాజధానియై యుండెను. అనగరము చుట్టుపట్ల నలుదెసల బయలగు నేల నొకచదరపు గొండపైఁ గట్టబడి దుర్గము లగు కోటగోడలు నున్నతములగు దేవాలయములు రమ్యములగు

మేడలు మనోహరములగుపూఁదోఁటలు శూరులగు రాజకుమారులు గలిగి రాజసంస్థానమున కలంకారమై యుండెను. ఆకొండమీఁదనే వెలసిన యొకదేవత యానగరమును గాఁపాడుచుండెనని యానాఁటి వారు నమ్మియుండిరి. పదమూడవశతాబ్దాంతమున మీవాసుదేశము నకు లక్ష్మణసింగను నొకబాలుఁడు రాజయ్యెను. అతఁడు రాజ్యభార మును వహించుటకుఁ దగని బాలుఁడగుటచే నాతని పినతండ్రి యగు శూరశిఖామణి భీమసింగు సంరక్షకుఁడై రాజ్యతంత్రమునునిర్వహిం చుచుండెను. భీమసింగు సింహళద్వీపరాజపుత్రియు నసమానలావణ్య వతియు నగు పద్మినిం బెండ్లియాడెను. ఆదేవి చక్కఁదనమును సౌకు మార్యమునఁ నెఱజవ్వనమునఁ బట్టి భూలోకమున నిట్టి సౌందర్యవతి లేదని యాకాలపుజనులు చెప్పుకొన దేశమంతటనామెకీర్తిఁ వ్యాపించి యప్పటిఢిల్లీచక్రవర్తియు నధమాధముఁడునగు నల్లాయుద్దీను చెవినిఁ బడెను. ఈచక్రవర్తిఁ పరమదుర్మార్గుఁడు. చిన్నటనుండియుఁ దన్నుఁ బెంచిన పినతండ్రిని జలాయుద్దీను చక్రవర్తిని విశ్వాసఘాతకుఁడై చంపి సింహాసన మెక్కెను. గద్దెయెక్కినది మొద లతఁడు ప్రజలను మంగలములోఁబెట్టి వేచినట్లు పలువెతలఁ గుడిపెను. ఆచక్రవర్తి తనయాగ్రహమునకుఁ బాత్రులగు మందభాగ్యులనుఁ గన్నులు బొడి పించియు ధనము హరించియుఁ జెఱఁబెట్టించియుఁ జంపించియు నాలు బిడ్డల బిచ్చగాండ్రఁ జేసియు ననేక చిత్రవధల పాలుఁ జేసి కలియుగ రావణుఁడయ్యెను. అతఁడు తనపై దండెత్తివచ్చిన పగఱఁ బాఱఁదో లుటలోను పరరాజుల దేశముల నాక్రమించుటలోను పితూరీల పేరైన లేకుండ నడచుటలోను సాటిలేని చండశాసనుఁ డగుటచే వానిరాజ్యము సకలైశ్వర్యముల కునికిపట్టయి విలసిల్లెను. ఆతని కౌర్యము నిరంకుశమై నేరములు చేసిన వారియెడలనే గాక నిరపరా ధులగు వారి యాలుబిడ్డలపై సైతము జూపఁబడుచువచ్చెఁ. దోహ

లగు పురుషుల దండించిన రాజు లనేకు లుండిరి కాని యేపాప మె ఱుఁగని పసిబిడ్డలను బడఁతులను గ్రూరశిక్షల పాల్జాపించు నీచు నితనిఁ దక్క మఱొకని నెఱుఁగము. ప్రజల హింసించుటలో నతనికి హిందువులు మహమ్మదీయు లను భేదము లేదు. స్వమతస్థు లగు తురకలు సయితము వానిసెలవు లేక యొకరిదర్శన మొకరు చేయ రాదు. వింతులకుఁ బోరాదు. పదిమందిచేరి మాటాడరాదు. వేయే ల! తనపాలనకు లోఁబడిన యీనాఁటిహిందువుల నితఁడు కడుపునిండఁ ధినసీయక కంటినిండ నిదురఁ బోసీయక పన్నుల వేసి బండెలఁదోలిసి పీడించుటచేఁ దల గోకికొనుటకైనను వారికి స్థిమితము లేకపోయెనని యొకచరిత్రకారుఁడు వ్రాసియున్నాఁడు.

అట్టి యీమహాపాతకుఁడు పద్మినీదేవి సౌందర్యాతిశయము లను వీనుల విందుగా విని యామెను జేకొనఁగోరి మహాసేనం గూర్చు కొని యడవులు గొండలు నేఱులు దాఁటి మీవారుదేశము జొరఁబడి చిత్తూరునగరపుఁ గోటయెదుట నిలిచి పద్మినీదేవిని తనకుం గానుకగ నడిగెను. రాజపుత్రులు నింద్యమగు తన కోరికను నిరాకరించుటచే తను నగరపుజాతికోట తనకు దుర్భేద్య మగుటచేతను జక్రివర్తి తన యాట లచ్చట సాగిరావని తెలిసికొని బింకము వదలి సామవాక్య ములకుం జొచ్చి పద్మినీదేవి తన కక్కఱలేదనియు నామె చక్కద నము తాను వినినంత జగన్మోహనముగ నుండునో లేదో యెఱుంగఁ గోరివచ్చితిననియుఁ బద్మినీదేవి రూపప్రతిబింబము నొకయద్దములోఁ దనకుఁజూపిన తాను రాజపుత్రుల బాధింపక సంతసించి పోవుద ననియు భీమసింగునకు వర్తమాన మంపెను. తనపగతుఁడు తనవలె మాటదప్పని మనుష్యుఁడనుకొని భీమసింగు వానికోరికఁ దీర్చుట కియ్యకొనెను. అలాయుద్దీను పరమానంద భరితుఁడై స్వల్పపరివార ముతోఁ జిత్తూరుకోటకుం జని రాచనగరుఁ బ్రవేశించి యచ్చట

నొక నిలువుటద్దములోఁ బద్మినీరూప ప్రతిబింబమును జూచి కృతార్థుఁడై భీమసింగున కెన్నియో సలాములు చేసి కోట విడిచిపోయెను. అంతట చక్రవర్తి తనయింటికి వచ్చినప్పుడు కొంతదూరము వానిని సాగనంపకపోవుట సదాచారము కాదని యెంచి రాజపుత్రకుమారుఁడు కోట విడిచి కొండ దిగి చక్రవర్తి వెంట శిబిరమునకుఁ బోయెను. పద్మినీదేవి సొగసులుగులుకు తమ్మికొలను కెలఁకున నొకమేడలో నుండి పార్శ్వేశ్వరుని రాక కెదురుచూచుచు నెంతసేపటికి నతఁడు రామి కలవలపడఁ జొచ్చెను. మానధనుఁడగు భీమసింగు తన్ను సాగనంపుటకుఁ దప్పక వచ్చునని యెఱింగి కఱకుతురక తనశిబిరముచెంత నొక గుట్టచాటున నాయుధహస్తులగు భటులను దాఁచినందున రాజపుత్రుఁడు చక్రవర్తి యొద్ద సెలవుఁగైకొని కోటకుం బోవ మఱలిన తోడనే తురకజోదులు వానిపైఁబడి పట్టుకొని శిబిరమునకుం గొని పోయి యజమానుని యానతిం జెఱఁబెట్టిరి. చక్రవర్తియుఁ దనకా వించిన గొప్ప పనికి సంతసించుచుఁ "బద్మినీదేవిని నాకుం గానుకగా సమర్పింపకపోయినపక్షమున భీమసింగు నింక విడుచువాఁడగా" నని ప్రతినఁ జేసెను.

ఇంతలో సేవకులు పరుగుపరుగున వచ్చి యాయశుభవార్త దెలిపి దేవిని రాజబంధువులను. దుఃఖమగ్నులం జేసిరి. తక్షణమ రాజపుత్రనాయకు లందఱును గర్తవ్యమును నిర్ణయించుటకుం గొలువుఁ దీర్చి భీమసింగువంటి శూరశిఖామణిని గోల్పోయి చిత్తూరు రాజ్యలక్ష్మిని దిక్కుమాలిన దానిగాఁజేసి రాజకుమారు నసహాయుఁ జేయుటకంటెఁ బద్మినీదేవి నాదురాత్మనికడకుఁ బనుచుటయె గాలోచిత మని సిద్ధాంతీకరించిరి. పద్మిని ప్రాణరక్షణమునకన్న మానరక్షణమే యధికముగా నెంచుకొని రాజపుత్రస్త్రీ యయ్యు రాజబంధువులు చేసినతీర్పు నీచమని నిరాకరింపక యాపత్సమయమున మాన

భంగము రాకుండఁగాపాడు నాయుధమును జెంతనుంచుకొని పోవుట కు సిద్ధమయ్యెను. అంతటఁ జిత్తూరుకోటలోనుంచి యేఁబువందల పల్ల కులు స్కంధావారమునకు బయలుదేరెను. పల్లకి గాఁబోయలు బోయలు చొప్పున రమారమి నాలుగువేలమంది బోయ లోంకార ధ్వనులచే దిక్కులు పిక్కటిలునట్లు వానిని మోసికొనిపోయి చక్ర వర్తి శిబిరమున దింపిరి. పద్మిని మేనమామయగు గోరాసింగును వాని యన్నకొడుకు పండ్రెండేండ్లు ప్రాయమువాఁడు బాదూలుసిం గును పల్లకులవెంట వచ్చిరి. పద్మిని వెంటఁ బల్లకులలోఁ గూర్చుండి వచ్చిన తక్కినవారెవరని చక్రవర్తి యడుగఁ బద్మినీదేవిని సాగనం పుటకై చెలికత్తెలు చుట్టములు పరిచారికలు లోనగువాండ్రు వేరిమాతిశయమున వచ్చిరని గోరాసిం గుత్తరముఁజెప్పెను. రాజ పుత్రస్త్రీల ఘోషాచెడకుండఁ జక్రవర్తి గుడారములు వేయించి జాగ్రత్త పెట్టించుటచే బోయలు పల్లకుల నచ్చట దింపిరి. గోరా సింగు చక్రవర్తి యొద్దకుఁ బోయి తనమేనకోడలు కడసారి భర్తతో మాటలాడఁ గోరుచున్నది. కావున నట్లుచేయుట కనుమతింప మని ప్రార్థింప నల్లాయుద్దీను సంతోషపరవశుఁడై యందుకు సమ్మతించెను. భీమసింగు గుడారములోపలి కరిగి లోనివారితో నించుక మాటలాడి పద్మిని యెక్కివచ్చినదన్న పల్లకి నెక్కి మెల్లమెల్లఁగా నావలికిం దాఁకెను. కుటిలుఁడగుచక్రవర్తి పద్మినిని స్వీకరించియు భీమసింగును విడువ నిచ్చగింపక భీమసింగు తప్పించుకొనిపోవుట గ్రహించి వానిం బట్టుకొమ్మని విచ్చుకత్తుల జోదులఁ బంపెను. ఆసమయమున మహా మ్మదీయుల కద్భుతముగ సింహళరాజకన్య యగు పద్మినీదేవియు నామెపరిచారికలు వచ్చుటకుమారుగ నేడువందలపల్లకులనుండి యేడు వందలమంది మహావీరు లగురాజపుత్రులు వెలువడి యాయుధ పాణులై నిలిచిరి. పల్లకులు మోసిన బోయలందఱు సైనికులై కత్తులు

దూసి యుద్ధసన్నద్ధులైరి. చక్రవర్తిసేన యింతపాటు వచ్చునని యెఱుఁగక నిర్లక్ష్యముగ నుండుటంజేసి రాజపుత్రసైనికులు కఱకు తురకలపైఁబడి సంహరించి సైన్యంబును బట్టాపంచలుచేసి తుర కలు తమరాజునకుఁ గావించినద్రోహమునకుఁ బరాభవమునకుం దగి నట్లు కసిఁ దీర్చుకొనిరి. రాజపుత్రులసహాయశూరులై బగతురం బొడిచి నురుమాడిరిగాని చక్రవర్తి యొద్దకుఁబోయి వానిం గడతేర్చి నేరక నలుదెసలం గ్రిమ్మిన మ్లేచ్ఛసైన్యంబుచేఁ గ్రమక్రిమంబునం గూల నారంభించిరి. భీమసింగును పట్టుకొనుటకు వెంటనంటి చన్న తురక బంటుల కతఁడు దొరకక పల్లకిదిగి వేగవంత మగునొకగుఱ్ఱ మునెక్కి ప్రాణము దక్కించుకొని మీవారు రాజ్యమును సంరక్షించుట కు బ్రితికి కోటలోఁబడెను.

అల్లాయుద్దీను నీవిధముగ వంచించి భీమసింగుప్రాణముఁబద్మిని మానమునుఁ గాపాడినగోరాసింగునుదక్కినరాజపుత్రశూరులును స్వదే శమున కయి ప్రాణముల విడిచి యుద్ధభూమిని బడియుండిరి. రణహా తులగుశూరులపత్నులు చిచ్చురకుటకు సిద్ధముగనుండ నంతలోయుద్ధ మునుండి తప్పించుకొని బాలుండగు బాదూలూసిం గచ్చటికి వచ్చెను గోరాసింగుభార్య వానింజూచి "నాయనా! కయ్యమున నాప్రాణేశ్వ రుండెట్లు వర్తించెనో వినఁగోరుచుంటిగాన నేనాయనను గలిసికొను టకుఁ బోవకమునుపే నాకెఱిఁగింపు" మని యడిగెను. ఆపకులు విని బాదూలుసింగు "తల్లీ! అతఁడిటు వర్తించినాఁడని నేను వర్ణింపఁగల నా? నీహృదయేశ్వరుండు స్వదేశసంరక్షణమునకై శౌర్యము మెఱి యఁ బోరాడి తనకొన్నెత్తుటిచే భూదేవి నలంకరించి ప్రాణ ములఁ బరిత్యజించి వీరస్వర్గముఁ జూరఁగొని యున్నవాఁడు. పగతుర కళేబరంబుల మెత్తనిపాన్పుగఁ గావించుకొని యొకకఱకుతురకమేను తలగడ నమర్చుకొని వీరశయనముననుండి చచ్చియుఁ బగతురకు వె

అప్పుఁ గొలుపుచున్నవాఁడనుమీ! యని విన్నవించెను. అమాటలు విని యావీరపత్ని నేనిఁక నడయరాదు. ఆలస్యమైన నాజీవితేశ్వరుఁ డాగ్రహింపఁగలఁ డని నిర్భయముగ నిర్విచారముగ నిశ్శంకముగఁ జిచ్చుటకి మృతినొందెను. అప్పుడు మీవారు రాజ్యమంతయు దుఃఖ సముద్రనిమగ్నమయ్యెను. రాజపుత్రవీరులలో ననేకులు మృతినొందినను చక్రవర్తి చిత్తూరుకోటం బట్టుకొనువిషయమున నాసవదలుకొని చిన్నబుచ్చుకొని డిల్లీనగరమునకుం బయనమై పోయెను.

చక్రవర్తికంతటితో బుద్ధివచ్చియుండునని రాజపుత్రులు తలఁచిరిగాని యాపఁతగొండి చిత్తూనందు జరిగినపరాభవమునిప్పువలె వానిహృదయమును దహించుటంజేసి పగఁదీర్చుకొనుటకుఁ దగినసమయమును నిరీక్షించుచుండెను. వెనుకటికయ్యమునాఁటికి బాలుఁడైన లక్ష్మణసింగుయుక్తవయస్కుఁడై రాజ్యభారమపూనిక్రమక్రమంబునఁ బండ్రెండుగురుకొడుకుల తండ్రియయ్యెను. భీమసింగు పద్మినీదేవినిఁ గూడి యెప్పటికిని రాజగౌరవమునందుచు దేహదార్ఢ్యముఁగలిగి తమ్ముల కొలనిచెంత మేడలో సుఖించుచుండెను. అలాయుద్ధీనుచక్రవర్తియు నేపనిచేయుచున్న నేవిషయమైయాలోచించుచున్న నెవరితోమాట్లాడుచున్న పద్మినీముఖపద్మమును మరువక యుత్కంఠముతో నుండెను.

ఇట్లుండియుండి ప్రజలకుదుర్భరముగఁ బన్నులుగట్టి ధనముచేర్చి మహాసైన్యమును గూర్చుకొని మీవారుపై దండెత్తి చిత్తూరుకోటను మరలముట్టడింపసాగెను. చక్రవర్తిసాహసమునుఁజూచి రాజపుత్రులు తొలుదొల్త నెగతాళి చేసిరి. రాతిగద్దియపైఁ గూరుచున్న యంగనలవలెఁ బురలత్తి చక్రవర్తికి దుర్భేద్యమైనట్లు కనఁబడెను. కాని తూర్పుద్వారమునొద్ద నేల కొంచెమెత్తుగ నుండినందునఁ జక్రవర్తి యదిగనిపెట్టి యాచోఁ బెత్తుచేయింపఁ దలంచి తట్ట కొకడబ్బు

చొప్పున నిచ్చెద ననిచెప్పి సైనికులచేత మట్టిమోయించి కోటయెత్తు
న నొక డిబ్బగావించి దానిమీఁద గోడలను బగలఁగొట్టుటకు కోట
సంరక్షించువారిఁ జంపుటకు లోపలివారిఁ గడతేర్చుటకుఁ దగిన
యుద్ధసాధనములను యంత్రిసాధనములను బెట్టించి పనిచేయించెను.
కోటలోపలనున్న రాజపుత్రుల కలోఁకసామాన్య మగుపరితాపసా
రుషములు కలవుగాని మహమ్మదీయులయొద్ద నుండుయంత్రిసాధనా
దులు లేకపోవుటచేఁ గోట నిలుచుటయుఁ దమప్రాణములు దక్కుట
యు నసాధ్య మనితలంచిరి. అంతలో వర్షకాలము ప్రారంభమై
రాజపుత్రులబాధలనధికముచేసెను. రాణా యగులక్ష్మసింగొకనాఁడు
రాత్రిమేల్కాని యొకచోట నొక్కఁడు గూర్చుండి మీవారురాజ్య
మునకు రాఁదలంచిన మహోపద్రవమును గూర్చి యోజించుచుండఁగ
నొకమూలనుండి "నా కాఁకలియగుచున్నది నాకాఁకలి యగుచున్న"
దని యొకధ్వని వినఁబడెను. ఆశబ్దమువిని యతఁడదరిపడి దిగ్గునలేచి
నలుకెలంకులఁ జూచునప్పటికి వానియెదుట దీపమువెలుఁగున భయం
కరాకారము గలయొకపెనుభూతము గనఁబడెను. లక్ష్మణసింగుదానిం
గని యీమె చిత్తూరునగరమునుగాఁపాడు పురదేవత యనినిశ్చయించి
దానితో "రాజపుత్రులనెత్తురు కావలసినంత దాగివితివి గదా నీ కిం
కేమిగావలయు" నని భయభక్తులతో నడిగెను. అప్పు డాపాడుద
య్యము వానితో "నాకు రాజులనెత్తురుదాగివిన్నంగాని తనివిసనదు.
ఈనగరమునకు నాసహాయము గావలయునేని మూర్ధాభిషిక్తులగు
రాజులు పండ్రెండుగురు నాకు బలికావలయు" నని యుత్తరమిచ్చి
యంతర్ధానమయ్యెను. రాణాయు మిగిలినరాత్రియంతయు నిశ్శబ్ద
ముగాఁ గడపి ప్రాతఃకాలమున సేనాధిపతులను బంధువులను రావిం
చి కొలువుదీర్చి రేయిజరిగినచిత్రకథ వారికెఱింగించెను. కాని వా
రెవ్వ రాకథ నమ్మరైరి. "నామాటలు నమ్మరేని మీరీ రాత్రి నా

మందిరమునకువచ్చి యేమిజరుగునోచూడుఁడు. ఆదేవత మరల రావ
చ్చునని నేఁదలంచెద.”అనిరాణాపలుకుటయు రాజబంధువులారాత్రి
వానిమందిరమున కరిగి కనుమూయకచూచుచుండ నడిరేయి వెనుకటి
యట్లు భూతము కనఁబడలేదుగాని వినువారిగుండెలు ఝల్లుమనునట్లు
లీక్రిందిపలుకులు వినఁబడెను. “నాకాఁకలియగుచున్నది. నాకాఁకలి
యగుచున్నది. దురాత్మ లగుమ్లేచ్ఛులనెత్తు రెంతదాఁకినను నాకుఁ
దృప్తి లేదు. నాకు రాజులరక్తము గుటగుట తాఁగవలెననియున్నది.
రాణాకుటుంబమునుండి పండ్రెండుగురు రాజకుమారులనేరి యం దొ
కొకనికిఁ బట్టాభిషేకముఁజేసి ఛత్రచామరాది రాజచిహ్నము
లిచ్చి మూఁడు దినములు మీవారురాజ్యము వానిచేత నేలించి నా
లుగవదినమున మ్లేచ్ఛులమీఁదికి యుద్ధమునకుఁ బంపుఁడు. ఒకనితరు
వాత నొకని నీవిధముగ బలియిచ్చిన నేను జిత్తూరునగరమునుండి దే
శమున కొకభంగముగాకుండఁ గాపాడెదను.”

పురదేవత పలికిన యాదారుణవచనము కు నాఁడచ్చటఁ
జేరినరాజపుత్రులలో శంకించినవాఁడు వెఱచినవాఁడు నొకఁడయినను
లేఁడయ్యె. రాణాకొడుకులు పండ్రెండుగురు దేశక్షేమకర మగునీపని
కిం దమప్రాణముల నిచ్చెదమని నిర్భయముగఁజెప్పి నేను ముందు
బోవుదు నేనుముందుబోవుదు నని తమలోఁదారు వంతులు వోవఁ
జొచ్చిరి. తుట్టతుదకుఁ జ్యేష్ఠకుమారుఁడు తండ్రికడుపునఁదాను దొ
లుదొల్త నుదయించుటచే ముందుగఁబోవుటకుఁదనకు స్వాతంత్ర్యము
గలదని వాదింప వానియనుజు లందఱు నందుకు సమ్మతించిరి. గా
మదేవత చెప్పినట్లతఁ డభిషిక్తుఁడై మూఁడుప్రొద్దులు రాజ్యమేలి నా
లవనాఁడు పగతురఁదాకి వీరస్వర్గము నొందెను. అనంతరము రెండవ
కుమారుఁ డగునజేయసింగునకు వంతువచ్చె. ఇతఁడు తండ్రికిఁదక్కిన
కొడుకులకన్న నధికప్రియుఁ డగుటచేఁ దండ్రి “నాయనా! అందఱు

నన్నఁబాసిపోవఁదలఁచుకొన్నను నీవైననాకడఁగొంతతడవుండి నాకూ
రట గలుగఁజేయుమని దీనముగ వేఁడుకొనఁ గుమారుఁ డట్లుచేయుట
కిష్టములేకయుఁ దండ్రిమాట దీసివేయలేక క్రిమ్మక్రమంబునఁ దక్కి
నసోదరులందఱు రణమునఁదెగువఱకు జనకుని సమీపమున నుండెను.
రణమునకుఁబోవుటకుఁ గుమారునివంతు వచ్చినదని తెలిసికొని రాణా
మంత్రుల సామంతుల సేనాధిపతుల రాజబంధువులఁ బిలిపించికొలువు
దీర్చి "శూరులారా! హతశేషుఁడయిన నాప్రియనందనుఁడ జేయసింగు
పోవలసినకాలము వచ్చినది. ఈనగరరక్షణమునకయి యీ బాలుని
బదులు పెద్దవాఁడను నేనేప్రాణము, లర్పించెదను. దైవానుగ్రహ ము
న్నయెడల మనమిప్పుడు చేయఁజాలని యీవీరకర్మ మీబాలుఁడు
చేయఁగూడదా!" అని సభ్యులమనస్సులు నీరగునట్లు జాలిగదురఁబలి
కెను. ఆపలుకులు విని సభాసదులందఱు నైకకంఠ్యముగ "వలదు.
వలదు. మీరొక్కరుపోవలదు. మనమందఱము గలసియేపోవుదము.
ఇప్పుడే యుద్ధసన్నద్ధులమై వీరకంకణములఁగట్టుకొని పసపుబట్టలుష
రించి ఖడ్గపాణులమై మీవెంటవచ్చి చిత్తూరుపురరక్షణమునకు మా
యసువులవిడిచెద" మనిశౌర్యముట్టిపడ నుత్సాహవచనములఁబలికిరి.

అంతట రాణా వారినోనిట్లనియె. "సరే! మీరట్లేచేయవచ్చు
నుగాని మన యంతఃపురస్త్రీలు పాపమునకు వెనుదీయని పచ్చి
తురకలపాలుగాకుండుఁట్టి యేర్పాటులుమనము సేయవలయును. పిమ్మ
ట నిశ్చలమనస్కులమై పగతురఁ దాఁకవచ్చును." అనుటయు
నందఱు నది యవశ్యకర్తవ్య మని తత్ప్రియత్నములఁ జేయఁదొడఁ
గిరి. ఆకోటలో నాపత్కాలమున దాఁగొనుటకు నిడివియు సన్నదన
మును గలనేలగదులు సొరంగములు గుహలుగొన్నికలవు. సేవకు లా
స్థలములలో గట్టెలతోఁజితులలంబేర్చి చమ్మురుబిందెలనచట సిద్ధపఱిచిరి.
అంతయు నాయత్త మగుటయు నంతఃపురకాంతాజనంబులు రాణి

మొదలు దాసివఱ కండఱుఁ బసపుబట్టలు గట్టి సమస్తభూషణము లు ధరించి పెండ్లికిఁ బోవు తెఱంగున సంతోషముతో నొకయుత్సవము జరిగినట్లు గుహలలోనికిం బోయి మల్లెపూ బాన్పుల నెక్కినట్లు చితు లపై దుమికి శరీరము లగ్నిహోత్రిన కాహుతులుచేసిరి. తనకారణ మున మీవారు రాజ్యమున కంత దురవస్థసంభవించెనుగదా యసిచిం తిలుచుఁ బద్మినీదేవియుఁ దక్కినకాంతలతోడనిప్పులగుండమునొద్దకుఁ బోయి సాటిలేని తనచక్కనిమే నగ్నిహోత్రిన కాహుతిఁ జేసెను. పిమ్మట మగవాండ్ర వంతు వచ్చినందున వారందఱు పసపుబట్టలను గట్టుకొని మృత్యుకన్యను వరించుపెండ్లికుమారునివలె సమరరంగము నకుఁ బయన మైరి. ఆజోదులను మొనగాండ్రై నడిపింప నజేయసింగు సిద్ధ మయ్యె. కాని రాణా వాని నట్టిప్రయత్నమునుండి మరల్చి "నాతండ్రి! నాకంతమునఁ బ్రాణము లుండ నావంశ మంతమయ్యె ననుమాట నాచెవిని బడనీయక నీ వెంటైనం జని నీప్రాణముల రక్షించుకొమ్మని శూరులగు రాజపుత్రులం గొందఱ సాయమిచ్చి కొడుకు నావలకుం బంపెను. అజేయసింగు జనకుని యదృష్టవశము ననో రాజకుమారుల నందఱఁ దనపొట్టం బెట్టుకొన్న పురదేవతా ప్రసాదంబుననో శత్రువులకంటఁ బడకుండ నవ్వలకుం బోయి సురక్షి తమగుప్రదేశమును జేరెను. కొందఱు నిరపాయముగ దాఁటి రను మాట వినినతోడనే రాణా కోటతలుపులం దీయించి సైన్యంబును బగతురపైఁ బుడికొల్పుటయు నాసేన దిగబారు సెలయేటిచందంబున వడివడి వచ్చి మ్లేచ్ఛసైన్యంబు దాఁకె. రాజపుత్రయోధులు నెత్తురు లుద్రావ వచ్చుబెబ్బులులట్లు కదనరంగముఁ బ్రవేశించి వీరావేశముచే నొడ లెఱుంగక నడచినచోటెల్ల పీనుఁగపెంటలు గావించుచు వేటా ఱుతునియలుగఁ దురకల నఱకుచు వీరవిహారంబు సల్పిరి. రసపు త్రులకు శౌర్య మెంత యున్నను వారిసంఖ్య యనధిక మగుటచే

తను శౌర్యహీనులగు తురకలసంఖ్య మితి మీఱి యుండుటచేతను గొట్టకొనకు విజయము మ్లేచ్ఛులకే లభించెను. రాజపుత్రసేనలు పేరైన లేకుండ నశించినపిదపఁ జక్రవర్తి జయజయధ్వనులతోఁ గోటఁ బ్రవేశించెను.

అతఁడు ప్రవేశించి చూచునప్పటికి మహాలక్ష్మి విహరించు మందిరంబులు నిర్మానుష్యములై మృత్యుదేవత కొలువుఁజేయు హజారములై యుండెను. పరిజనంబుల కోలాహలంబులఁ బ్రతిధ్వనులిచ్చు చదుకములు నిశ్శబ్దములై భయంకరములై యుండెను. వీధులు విపణితలంబులు గుళ్ళుగోపురములు మఠములు మందిరములు వెలవెలబారుచుఁ గనినచిత్తులై నతురకలకుసైతము వెఱపు గొలుపఁ జొచ్చెను. చక్రవర్తి యిట్లు పాడుపడియున్న తావులు జూచుచు నంతఃపురమునకుఁ బోయి హృదయేశ్వరి యైనపద్మినికొఱకు వెదకులాడి యామె నెందుం గానక తనలో "పురుషులందఱు యుద్ధమునం జచ్చిరి. సరే!ఇదియేమిచిత్రి మాఁడుది యొక్కతెయైనంగానఁబడదు. ఆడువాండ్రందఱు నేమైరి చెపుమా?" యని విచారించుకొనుచు నలు దెసలు పరికించి చూడ నొకవైపుననుండి కమరుకంపుతోఁ గూడిన నల్లనిపొగ బయలుదేఱి వచ్చుచుండెను. దానింబట్టి శుద్ధాంతకాంతా జనంబులు చిచ్చుఱికి చచ్చి యుందు రనియు వారితోఁ బద్మినియు నశించి యుండు ననియు నిశ్చయించుకొని యందఱిప్రాణములఁ దీసి నను తనమనోరథసిద్ధి గాకపోయెఁగదాయనిబిట్టువగచినిప్పులగుండము లున్నయానేలగదులం జూడఁగోరెను. అలాయుద్దీను సేవకులగుండెలు తీసినబంటులేయైనను వారిలో నతిధైర్యవంతులుసైత మానేలగదుల తలుపులం దెఱువ సాహసింపరైరి.

నాఁటికి నేఁటికి నాస్థలంబుల కెవ్వరుఁ బోవఁజాలరు. ఒకమా కొకమనుష్యుఁడుమాత్రి మాచీఁకటిసొరంగము ద్వారము దాఁటి

యావలకుం జని మరల నేదో భగవత్కటాక్షమునఁ బ్రాణములతో బయటికి రాఁగలిగెనని చెప్పుదురు. అచ్చటియగ్నిహోత్రము లోర నివై యెడతెగక మండుచుండుననియు నాద్వారముముందర నొక పెనుతాఁచుబాము చుట్టలు చుట్టుకొని పండుకొని యెవరయిన నచ్చటికి వచ్చినప్పుడు నిప్పులు విసముం గ్రిక్కుచు వచ్చెననియు జనులు కొంతకాలము చెప్పుకొనిరి.

రాజపుత్రులదిమొదలు రణరంగమున నెంతెంత శూరులనైన శత్రులనైన నెదురొక్కిన సాహసించిరిగాని యీనేఁగదులఁజూచుటకు జననొల్లరైరి. మీవారుదేశస్థులగురాజపుత్రులీనాఁడును గొప్ప యెట్టు పెట్టుకొనవలసినప్పుడు "చిత్తూరు నాశనము చేసినట్లే" యనుచుందురు. ఆనగరము ముమ్మారు మహమ్మదీయులచేత ధ్వంసము చేయఁబడి యిష్టదేవతలవల్లఁ బరిత్యజింపఁబడి మీవారురాజకుటుంబ ముచేత విడువఁబడి యున్నందున నిప్పుడు పూర్వవైభవము దొలంగి నామావశేషమై కథావశేషమై చూచుచువారలకు వినువారలకు దాని చరితము దుఃఖకారణ మగును.

రాణా హమీరు.

అల్లాయుద్దీను చిత్తూరుపై దండెత్తకమునుపు రాణా లక్ష్మణ సింగుయొక్క పెద్దకుమారుఁడు హరసింగొకనాఁడండ్వాయడవికి సపరివారముగా వేఁటకుఁ జని గుహలో నున్న యొక యడవిపందిని లేపి తఱుముగా నది దొరకక పఱచిపఱచి చివరకొకజొన్నచేనిలోఁ దూరి

దాఁగెను. రాజకుమారుఁడును వానిబంట్లును చేనిచుట్టుఁ గాఁచుకొని యుండి పంది నెవరయిన చేనిలోనుండి బయటకుఁ దఱిమిన బాగుం డునని తలంచిరి. ఆచేనిలోఁబిట్టలఁదోలుటకయి కట్టఁబడిన మంచెపై మాసిన గుడ్డలు కట్టుకొని దృఢశరీరముతో నున్న యొక పడుచుకన్య తప్ప చూపుమేరదూరములో వారి కెవ్వరుఁ గనఁబడ్డారి. వేఁట కాండ్రపరియత్నముం జూచి యీబాలిక యీమృగమును మీవయి పునకుఁ దఱుముదునా యని రాజకుమారు నడిగెను. ఆమె యేమిచే యునో మీచమత్కారమును జూడవలె నని యతఁడు సరే యట్లు చేయుమనెను. వెంటనే యీయువిద జొన్నకట్టి నొకదానిని బెఱికి చివర పదునుగాఁ జెక్కి మంచెవైపునకుఁ బోయి యొక్కనిమిస ములో నాపందినిం బొడిచి చంపి రాజకుమారుఁడుఁ బరివారము నద్భుతపడునట్లు దాని కళేబరమును బర బర యీడ్చితెచ్చి వారి ముందుఁ బడవై చెను. రాజకుమారుఁడు వేఁటాడఁదలఁచిన జంతువును మఱియొకరు చంపినచో వారిప్రాణములు నిలుచుట యరిది. అయి నను హరసింగు మాత్రి మీపడుచుపై గోపపడక సాహసమునకు మెచ్చుకొనెను. ఆబాలిక మరలఁ బొలమునకుఁ బోగా వేఁటకాండ్రి దాఁపుననున్న చిన్న యేటియొడ్డునకుఁ బోయి యన్నముఁ దిని సల్లా పములాడుచుఁ గూర్చుండిరి. అంతలో నొక మట్టియుండ విసవిసవచ్చి రాజపుత్రినిగుఱ్ఱపుకాలికిఁ దగిలెను. గుఱ్ఱముకాలు కుంటుబడెను. అందఱును కోపవిస్మయములతో నలుదెసలఁ జూడ వెనుకటి బాలిక మంచెపై నిలుచుండి వడిసేలత్రోఁ బెవ్వున రాళ్ళు రువ్వుచు చేనిపై వాలు పిట్టలం దోలుచు వారికన్నుల కగపడెను. ఆమె తన కావిం చిన తప్పెఱింగి వడివడి రాజనందనునియొద్దకుఁ బఱతెంచి తన్ను క్షమింపు మని ప్రార్థించెను. అతఁడును బాలికపైఁ గోపింపక మంచి మాటలం బలికి యామెం బనిచెను.

ఆదినమున వేఁట ముగించి రాజపుత్రుఁడు పరివారసమే తుఁడై మందిరమున కరుగుచుండ నాబాలిక నెత్తిమీఁద పాలకుండ తోను నిరుప్రక్కల మెడకు తాఁపుగట్టిన యొక్కొక్కమేఁకపిల్లతోను నడుచుచు వారివైపునకు వచ్చుచుండెను. ఆమెను జూచిన తోడనే యా పరివారములో నొకఁడు కొంచెతనమునకు నామె పాలకుండను జాఱనిడుచునో మేఁకపిల్లను వదలునో చూడ నభిలషించి యామెను బెదరఁగొట్టుటకై తనగుఱ్ఱమును నామె వైపునకు దుమికించెను. ఆబాలిక వాని టక్కరితనమును ముందే గ్రహించి జాగ్రత పడి యించుకయు జడియక చల్లగ నొక మేఁకపిల్లను గుఱ్ఱపుకాళ్ళ కడ్డముగ వదలెను. గుఱ్ఱము బెదరి తత్తఱపడి యాశూరశిఖామణిని నేలఁ బడవైచెను. ఆపడుచు చెక్కుచెదరక పాలొకచుక్క యైనఁ దొనగకుండ చేతిలోనితాళ్ళు వదలకుండ నేమియు నెఱుఁగనట్లుతన దారింబోయెను. రాజకుమారుఁ డీవినోదమును గనిపెట్టి చూచి బాలికను బిలిచి నీ వెవ్వరిదాన వని యడిగెను. "నేను చందన వంశజుఁ డగు నొకరాజపుత్రుని కుమార్తెను. మాయిల్లికిఁడకు సమీపమే" యని బదులుచెప్ప "ఱేపు మీతండ్రిని నాయొద్ద కొక సారి రమ్మని చెప్పు" మని పలికి యతఁడు త్వరితముగా నింటికిఁ బోయెను.

మఱునాఁడుదయమున నాబాలికతండ్రి రాజపుత్రునియొద్దకు వచ్చి తాను నిరుపేద యయ్యు నండఱు నాశ్చర్యపడునట్లు వానితో సమానముగఁ గూర్చుండి సమానునితో మాటాలాడునట్లుసంభాషిం చెను. అప్పుడు హరసింగు నీకూఁతును నా కిచ్చి పెండ్లిసేయు మని యడుగ నావృద్ధుఁడు తనకూఁతును రాజులకిచ్చు నుద్దేశము లే దని ఖండితముగఁ జెప్పెను. హరసింగు సజ్జనుఁ డగుటచే వానిఁ జెఱబె ట్టించి యామెను బలవంతముగా గ్రహించుటకుఁ జెల్లుబడియుండియు

నట్టిపని చేయుట కిష్టపడఁ డయ్యె. కాని యామునలివాఁడుగృహంబు
నకుఁ బోయి తన్నామె మెచ్చుకొను నని తలఁచి జరిగినవృత్తాంత
మంతయు భార్యకుఁ దెలుప నామె కోపించి యెంత తెలివిమాలిన
పనిఁ జేసితిరి? సిరి రా మోఁకాలొడ్డుదురా? ఇప్పుడైనను రాజపు
త్రినియొద్దకుఁ బోయి చేసిన తప్పుల క్షమింపు మని ప్రార్థించి
కూఁతును వానికాళ్ళపైఁ బడవేయు మని మందలింప మఱునాఁ
డతఁడు మరల చిత్తూరునకుఁ బోయి రాజనందనుని గాంచి తప్పు
క్షమింపు మని ప్రార్థించి కూఁతును వానికిచ్చి వివాహము జేసెను.
వారిరువురకుఁ గలిగినకొడుకే హమీరుసింగు.

చిత్తూరుపురరక్షణమునకు హరసింగు ప్రాణత్యాగము చేసిన
నాఁటికి హమీరు మిక్కిలి బాలుఁడు. అజేయసింగును చిత్తూరుకోట
నుండి దాటించి యావలకుఁ బంపునపుడు మీవారురాజ్యమునకుఁదన
ముద్దులమనుమఁడైన హమీరును యువరాజుగఁ జేసి సింహాసన
మెక్కింపు మని లక్ష్మణసింగు కడసారపు కోరికగ నజేయసింగును
గోరెను. హమీరు తగి యున్నయెడల నట్లు చేయుదు నని యజే
యసింగు వాగ్దానముఁ జేసెను. అల్లాయుద్దీనునకు వెఱచి చిత్తూరు
నందలి స్త్రీలందఱుఁ జిచ్చుటకి పురుషులందఱు శౌర్యము మెఱయ
యుద్ధముచేసి మృతినొందిన యాదుర్దినమున హతశేషులై కొందఱు
జను లజేయసింగుతోఁ గలిసి పా పోయి కొండలలోఁ కెయిల్వారలో
దాఁగి యుండిరి. అల్లాయుద్దీను దేశమంతయు దోచుకొని నాశనము
చేయుచున్నను వీరుమాత్రిము వానికిదొరకక సురక్షితులైయుండిరి.
పద్మినీదేవి వసియించు మందిరము తప్ప చిత్తూరులో తక్కిన మేడల
మిద్దెలన్నిఁటి నల్లాయుద్దీను పాడుచేసి తానుపోవునపు డానగరమునకు
మాల్దేవను హిందువును పాలకుఁడుగా నేర్పఱిచి మీవారుదేశము

నందలి యనేకపట్టణములనుగూడ నాశనముఁ జేసి మరల ఢిల్లీకిఁ జనియెను.

కెయిల్వారాలో హమీరు తనపినతండ్రికుమారులతోఁ గలిసి విలువిద్య నేర్చుకొను చుండెను. విలువిద్యాశిక్షచుట కట్టి యడవులే కదా తగిన చోటులు. ఆకుమారులు మువ్వురచిరకాలములోనే పగతు దాఁకుటకు నెట్లో పొంచి వైరిం బడఁగొట్టుట యెట్లో పఱచుచున్న పగవానిని సిలుగులు బెట్టుటయెట్లో నేర్చిరి. అల్లాయుద్దీను దేశము నం దుంచి పోయిన సైనికులతోడను రాజ్యవిహీనుఁడై యడవుల జరియించు రాణాకు లొంగుట కిష్టములేక స్వేచ్ఛగా దిరుగు కొండ దొరలతోడను దోపుడుగాండ్రతోడను దుర్మార్గులతోడను పలు మారు వాసి పోరాడుచు వచ్చిరి. అట్టివారిలో బిధానుఁడు మూంజి జాతీయుఁడగు నొకశూరుఁడు. ఆమూంజుఁడొకనాఁడు కెయిల్వారా మీఁదికి దండెత్తివచ్చి రాణా నెదిరించి వానిని తలపై బల్లెముతోఁ బొడిచెను.

అజేయసింగు గాయమున కంత లక్ష్యముఁ జేయలేదుగాని తీవ్రమైన యాపరాభవ కళంకమును మూంజుని నెత్తుటితోఁ గడిగి వేయవలయునని నిశ్చయించి తనకొడుకులం బిలిచి మీరు నా కపకారము చేసిన మూంజునిపై జని పగఁ దీర్చుకొనఁగలరా యని యడుగ వారు వీరపురుషోచిత మైనయుత్తర మొసంగ లేకపోయిరి. అప్పు డతఁడు హమీరునకుఁ దనకోర్కె నెఱిఁగింప నాకు మార్సిం హుఁడు పినతండ్రితో "నే నిదె పోవుచున్నాను నేను పగతుని జయిం తునేని నన్ను మీరు వేగమే చూడఁగలరు. అపజయ మొందుదునేని మీరు నన్నిఁక నెన్నడుఁ జూడ" రని ప్రతిజ్ఞఁజేసి వెడలెను.

అనంతరము కొన్ని దినములకు కెయిల్వారాజనులందఱు సంత సించునట్లు హమీరు విజయుఁడై వచ్చి పినతండ్రికి నమస్కరించి

'దేవరవారి శత్రునిశిరస్సిదిగో' యని మూంజునితల వానిపాదముల పైఁ బడవైచెను.అజేయసింగు సంతోషమునబాలునిగౌఁగిలించుకొని 'నాయనా! నీవే మీవారుదేశమునకు రాజు వగుదువని నీనొసటను వ్రాసియున్నది.' అని మూంజుని నెత్తుటిలోఁ దనవ్రేలు ముంచి కుమారునిఫాలమున నెత్తుటిబొట్టు పెట్టి తత్క్షణమే వాని యువరాజుగఁ జేసెను.

అజేయుని కొడుకులవలన నించుకయు బాధ కలుగదయ్యె. ఏల యన నొకఁడు స్వల్పకాలముననే మృతినొందెను. రెండవవాఁడు రాజ్య సంపాదనమున కై దేశాంతరము లఁ కరిగి మరల రాఁడయ్యె. కొండలు నడవులు దప్ప మీవారుదేశమున మంచిభాగము లన్నియు నప్పుడు ఢిల్లీచక్రవర్తిస్వాధీనమున నుండుట మీవారు రాణాగా నెవరున్న నొకటియే యనియెంచి రెండవయత్నఁ డట్లుచేసెను.తరువాత మూఁడువందల యేండ్లకు భాంస్లేకుటుంబమునఁ బుట్టి తురకరాజుల యేలుబడిచే సిలుగులఁ బడుచుండిన మహారాష్ట్రదేశంబునకు స్వాతంత్ర్యము కలుఁగఁజేసి తురకరాజులకుఁ బ్రిక్కలోబల్లెమై ఢిల్లీపాదుషాయగు నౌరంగజేబునకు లోఁబడక వానిని బలుబాములఁ బెట్టిన దేశోపకారి యగుశివాజీ యీతనివంశస్థుఁడే.

అజేయునియనంతరమున హమీరురాణాయయి ఢిల్లీచక్రవర్తి సైనికులతో క్రమక్రమమైన యుద్ధములు జేయుటకయి పూని తన్ను రాజుగా నంగీకరించి తనరక్షణ మపేక్షించినవారందఱు కుటుంబములతో వచ్చి కెయిల్వారాలో కాపుర ముండవలసిన దని యానతిచ్చెను. అట్లు వారువచ్చి చేరినపిదప నారాజకుమారుఁడు వారిసాయమునఁ జక్రవర్తికిలోఁబడియున్న భూములలోదండువిడిసిదారులనరికట్టి మ్లేచ్ఛసైనికులకు గర్భనిర్భేదకముగ• విహరించెను. అప్పుడు రాణా హమీరుపేరు సింహస్వప్నమువలె నుండుటచే తురకసైనికులు వాని

యెదుటఁ బడలేక కోటలో డాఁగిరి. అతని నొకవేళ తఱుముకొని పోఁదలంచినను కొండదారుల నతఁ డెఱిఁగినట్లు శత్రువు లెఱుఁగక పోవుటచేతను చుట్టుపట్ల ప్రజలందఱు వానియం దిష్టముగ నుండుటచేతను వైరులప్రయత్నములు నిష్ఫలములయ్యె.

అట్లతఁడు వీరవిహారంబు సలుపుచుండ చక్రవర్తిచేఁ జిత్తూరు పాలించుటకు నియమింపఁబడినమాలదేవు తనకుమార్తెను హమీరున కిచ్చి వివాహము చేయుటకయి వానిని రమ్మని వర్తమానమంపెను. అతనియనుచరు లేదో దోషము జరుగునని పోవలదని ప్రార్థించిరి. కాని హమీరు వారిపలుకులు విని నవ్వి 'సాహసే లక్ష్మీ' యనుమాట నెఱుఁగరా? ఎట్లయినఁ జిత్తూరు మరలఁ బట్టుకొనవలయు. నగరమేస్థితిలో నున్నదో తెలిసికొనుట కిదియే మంచిసమయము. కాన పోవక మానను నని కొందఱుమిత్రులం గలిసి యశ్వారూఢుఁడయి యాకన్న యను జేపట్టి తనతాతతండ్రులు పాలించుననగరమునకుఁ జనియె.

మాలదేవుని మందిరసమీపమున కతఁడు పోయినతోడనే వాని మనస్సు శంకింప నారంభించెను. పట్టణమందుఁగాని రాచనగరు నందుఁగాని వివాహసంబంధమయినశోభయించుకయుగానరాదయ్యె. వేయేల! పెండ్లిపర్యత్న మున్నట్లే తోఁచదయ్యె. ఆస్థితిని జూచి వానియనుచరులు తప్పక దోషము జరుగు నని నిశ్చయించిరి. కాని హమీరు వారిని వారించి నిర్భయముగ నిశ్శంకముగ గమ్యము డిగిలోపలి హజారమునకుఁ జనియె. అక్కడ మాలదేవు బంధుగణసమేతుఁడయి యెదురుగా వచ్చి పెండ్లికొడుకును గారవించెను. పెండ్లికొడుకువా రనుకొన్నట్లు దోష మేదియుఁ గనఁబడదు. కాని యది. పెండ్లివారియిల్లువలె నుండదయ్యె. అంతట మాలదేవు వధువునుంబిలిపించి యామె నప్పుడే యక్కడనే యొకబ్రాహ్మణునిచేత హమీరునకు వివాహము జేయించెను. పెండ్లికుమార్తె మేలిముసుంగు కొంగు

నకు పెండ్లికుమారునిశాలువ చెఱఁగు ముడివేసెడి తంత్రి మొకటి తప్ప మఱి యేతంత్రిముగాని మంత్రిముగాని కన్యాప్రదానముగాని ఫలప్రదానముకాని జరుగదయ్యె.

దంపతు లిరువురు రాత్రి గలిసికొన్నప్పుడు ప్రపంచమునందే పురుషునకును భార్యగ నుండఁదగని యేవికృతవిగ్రహముగల కురూపినో తనకుం గట్టిపెట్టి యుండరుగదా యని యనుమానించి హమీరు మునుముం దామె మేలిమునుఁగెత్తి మొగముంజూచెను. ఆమునుంగు మఱుంగున హమీరు నిరుపమానలావణ్యముఁగలిగిశాంతరసమొలుకు వదనారవిందమును గనుంగొనెను. కాని యామె యతిదుఃఖితయై చిన్నఁబోయి మగనిమొగముఁ జూచుటకె సిగ్గుపడుచున్నదానివలెఁ గనంబడియె. ఆతెఱంగున నున్నభార్యను జూచి హమీరు "ఏమిది! మన కీవిధముగ నిర్మంత్రవిధిగా నిరుల్లాసముగా వివాహము జరుగఁ గారణ మేమి? నీవిట్లు బిట్టువగవనేల?" యని యడిగెను. అనవుడు నాపడఁతి మెల్లగ నాతని కిట్లనియె. "స్వామీ! దీనికారణమిది. మిమ్మ్ము మోవాండ్రు నిష్కారణముగా వంచించినారు. మీ చెట్టబట్టినయీ సేవకురాలు వితంతువుకాని కన్యగాదు. నేను పసిపాపనై యున్ననాఁడు మాతండ్రి నాకు వివాహముచేసె. పిదప కొన్నిదినములకే నాభర్త యుద్ధమున మృతుఁడయ్యె. ఆయన మొగమైన నాకుజ్ఞాపకము లేదు." ఆపలుకులు విని హమీరు తాను నిశ్చయముగ వంచింపఁబడి యైనని యెఱింగి గాఢవిచారసంతప్తుఁడయ్యె. హిందూదేశమున వితంతువును వివాహ మాడునతఁడు మిక్కిలి నీచుఁడుగ నెంచఁబడుటచే నతఁడు శోకాకులచిత్తుఁడయ్యె. శుభకార్యములు జరుగునప్పు డెదుట నైనఁ బడఁగూడని వితంతువును పరువుగల సుక్షత్రియుఁడు పెండ్లి యాడుటకన్న హీనమింక లోకంబున లేదని తలఁచి యతఁడునాఁటి తోతనయభిమానము కులగౌరవము పెంపు నశించెననిబెంగపెట్టుకొని

యేదియుఁ దోఁచక పాన్పుపైఁ బవ్వళించి విచారింపఁజొచ్చె. ఆసమ
యమున నతఁడాబాలికను కోపావేశమున వధించిన నామె నోరెత్తక
యుండియుండును. ఏలయన దుర్భరపరాభవముఁ దెచ్చునావివాహము
నకు వరుఁ డెంత సిగ్గుపడుచుండెనో వధువు నంతియ సిగ్గుపడుచుం
డును. తనజోలికిరాక తన నేమియు నిందింపక తనలోఁ దాను దుస్స
హమగు పరివేదన మందుచున్న రాజనందను జూచి యాబాలికయిట్ల
నియె. "స్వామీ! సేవకురాలను క్షమింపుఁడు. ఇందునానేరమేదియు
లేదు. మీకింత యవమానముగలిగించిన మీపగతుర పగదీర్చుకొను
నుపాయము నేను జెప్పెదను. మీపితృపితామహార్జిత మగు చిత్తూరు
నగరమును మీరు మరల స్వాధీనముఁ జేసికొనవచ్చును." అప్పుడు
రాణా శాంతము వహించి యామె చెప్పెడు నుపాయమేదియో వినఁ
గోర నామె మరల నిట్లనియె. "మాతండ్రినిమీరు కట్నములుకాను
కలు నగలు భూములు నఁగుగక తనమంత్రియైన జాలుఁడనువాని నర
ణముగ నిమ్మని యడుగుఁడు. అతఁడు మీకోరికఁ దీర్పసిపుచ్చఁడు.
జాలుఁడు మన కార్యము ననలీలగా సాధించును". అనవుడు హమీ
రామెయుపాయమునకు సంతసించి విచారమునువిడిచి వితంతువైనను
దనభార్య జాణతనమును శౌర్యమును గలిగి రాణిగా నుండఁదగినదని
నిశ్చయించి మరునాఁ డుదయమున మామయగు మాలదేవునొద్దకు
బోయి కోపమును విషాదమును లేకయే మంత్రియగు జాలుని దమకు
నరణముగ నిమ్మని యడిగి సెలవు పుచ్చుకొని భార్యతోడను కొత్త
మంత్రితోడను కైలువారాపట్టణముం జేరెను.

అనంతర మొకసంవత్సరమునకు రాణాకిభార్యవలననొకకుమా
రుఁ డుదయించెను. రాణాయు రాణియు జాలుఁడును గలిసి యెవ్వి
యో పన్నుగడలం బన్నుచు దినములు గడపుచుండిరి. ఇట్లుండఁ బెండ్లి
యయిన రెండేండ్లతరువాత చిత్తూరున కొకయాచారి వచ్చి హమీరు

సింగుభార్య తనచిన్నకుమారు నెత్తుకొని వచ్చి కులదేవతలకు మొక్కించి పోవలయునని కోరుచున్నదని చెప్పెను. అప్పుడు మాలదేవు యుద్ధయాత్రి వెడలి పరదేశమున నుండెను. అతనిజ్యేష్ఠకుమారుఁడు తన పోఁబుట్టువు రాక కనుమతించి యామె వచ్చినప్పుడు సగౌరవముగా నామె నంతఃపురమునఁ బ్రవేశపెట్టెను. ఆజాణయు మెఱియల వంటి సైనికులతోడను మంత్రియగు జాలునితోడను కోటలోఁ బ్రవేశించి మాయోపాయము లెన్నియో కడు నేర్పునంబన్ని ప్రార్థింపఁదగినవారిఁ బ్రార్థించి, లంచములు కావలసినవారికి లంచము లిచ్చి బెదరింపఁదగినవానిని బెదరించి, పొగడ్తలకుబ్బువారిని పొగడితండ్రి సైనికులనెల్ల వశముచేసికొని తనభర్తను రావించి వాని ననాయాసముగ లోపలఁ బ్రవేశపెట్టించి బంగారపు సూర్యబింబముగల రాణా హమీరుయొక్కధ్వజము కోటబురుజుపై నెత్తించెను. పిమ్మటఁ గొన్నిదినములకు మాల్దేవు యుద్ధమునుండి రాఁగా కూఁతురు నల్లుఁడును వానింగోటఁ జేరనియ్యక తమరది యాక్రమించినట్లు తెలియఁజేయుటకయి ఫిరంగిగుండ్లఁ బ్రయోగించిరి. రాణా తన రాజధానిని మరల నాక్రమించెనన మీవారు దేశమునం దంతట జనులు చెప్పుకొనసాగిరి.

అందుచేఁ బ్రజానురాగముగల వానిసేనలో వేనవేలు చేర సైన్యము పరిబలమయ్యెను. ఆసేనం గూర్చుకొనియతఁడుశత్రుసంహారమున కయి సమకట్టి నొకనివెనుక నొకరుగ రాజులెలరు లోఁబఱిచి. మాలదేవునితనయులలో నొకఁడు హమీరు ప్రేరణమున వధియింపఁబడియె. రెండవవాఁడు వానికి లోఁబడి సేనాపతియై కొంతదేశమును జయించి యతని కప్పగించెను. చిత్తూరునందున్న చకలివతిసైనికులు రాణాయెదుట నిలువఁ జాలరైరి: స్వదేశపురాజు లదివఱకే వానికి లోఁబడి యుండిరి. చిత్తూరునగరమునకు మీవారుదేశమునకు

మరల యెప్పటి మహోన్నతదశ వచ్చెను. ఈనడుమ నల్లాయుద్ధీను చక్కినరి మృతినొందుటచే ఢిల్లీరాజ్య మనేకసంక్షోభములకు లోనయి తనయనస్థలలోఁ దా నుండుటచే స్వతంత్రించిన విదేశములనంక జూడలేకపోయెను. అందుచే మీవాగు రాజ్యము హమీరు పాలనము క్రింద వృద్ధిఁ జెంది కడు బలపడియెను.

హమీరు చిత్తూరుసింహాసనమున సుప్రతిష్టితుఁ డయిన పిదప తురకలు తొల్లి చేసినచెఱు పంతయుఁ జూచి దుఃఖించి మరల బాగు చేయఁబూనెను. అలాయుద్ధీను తాను గొనిపోయినంత గొనిపోయి తీసికొనిపోలేని దానిని బాడుచేసి రాణాలధనాగారమునందలి ధన మంతయుఁ గొల్లఁగొనెను. హమీరు చేయిదాఁటిపోయినయమూల్య భరణములకు ధనమునకు నంతగా విచారింపలేదుగాని కోటలోనడుగు పెట్టినది మొదలు పూర్వార్జితమగు నొకవస్తువునకై చింతిల్లఁ జొచ్చెను. అదియేదియన మున్న జగన్మాతయగు భవాని వంశకర్త యగుబప్పరావునకుఁ బ్రసాదించినదియు విశ్వకర్మ నిర్మితమైనదియు రెండంచుల వాఁడిగలదియు నగు మహాఖడ్గము. అదియెచ్చటన్నదో యెవ్వరెఱుఁగకున్నను లోకమాత యాఖడ్గము మాత్రిము గోహింస కులపాలుసేయ దని యతఁడు నమ్మెను. అది చిత్తూరిముట్టడిలో నెట్లో యదృశ్యమయ్యె ననియుఁ బద్మినివలెనే నదియు శాశ్వతము గా నశించెననియు జనులు చెప్పుకొనిరి. అయిసను తనయం దనుగ్రహించి తసకు మరల రాజ్యమునొసంగిన దేవత లాఖడ్గముమరలనియ్య కపో రనినమ్మి సకలదేవతలను ముఖ్యముగా నగరసమీపమున వ్యాఘ్రగిరి మీఁద వెలసిన చారుణీదేవిని నతఁడు మిక్కిలి ప్రార్థించెను. అంతట చారుణీదేవి వానికిఁ బ్రత్యక్షమై యాఖడ్గ మంతఃపురమున కడుగున నున్న నేలకొట్లలో నున్నది. తీసుకొమ్మని చెప్పెను.

చిద్వారు రాజపత్నులు రాజపుత్రికలు చిచ్చుటకి చచ్చినవా

డు మొద లింతవఱకు మనుష్యమాత్రుఁడెవ్వఁడు సాహసించి యీసా రంగములఁ బ్రివేశింపలేదు. చచ్చినవారియాత్మ లచ్చటఁ గుమ్మరు ననియు ద్వారమున నొకమహాసర్పము బుసకొట్టుచు నిలిచి యెవ్వని దరిజేరనీయఁదనియు ప్రజలు భయంకరము లగుకథలు జెప్పుకొనుచు వచ్చిరి. కాని నూనూగుమీసములయిన రాకమునుపేహమీరు మహా సాహసములుచేసినశూరుఁ డగుటచే నీమాటలకువెఱువక దయ్య ములుండఁవే దేవతలుండరనీ పాములుండవనీ యేముండవనీ లోపలకుఁబో యి ఖడ్గమును దెచ్చుకొనుటకు కతఁడు నిశ్చయించెను.

అట్లు కృతనిశ్చయుఁడై యాశూరశిఖామణి సూర్యరశ్మి యెన్నఁడెఱుఁగని యామహాంధకార గుహాలలోఁ బ్రివేశించి మెఱుక పల్లము లెఱుఁగక చేతితో గోడలఁ దడుముకొనుచు తనమీఁద మం దలుమందలుగావ్రాలుచున్నవి గబ్బిలములో దయ్యములో యెఱుఁగ జాలక తానుతొక్కిపోవుచున్నవి తనతల్లియెముకలో తక్కిన రా జాంగనల యెముకలో యని తలంచుకొని జాలినొందుచుపోయిపోయి తుదకు విశాల మగునొకమహాభాగము ప్రివేశించి యచ్చట నొక వెల్తురు జిమ్మ్ర మంటయు పొగయుఁజూచి దాని సమీపించెను. సమీ పించి చూచునప్పటి కామంటచుట్టు సగము సర్పదేహము సగము మనుష్యదేహము గలిగి వికృతవేషములతో నున్నకొన్ని స్త్రీనిగ్ర హములఁ జూచెను. ఆందొకటి పండ్లికిలించుచు నీవెవ్వఁడవు? ఇక్క డ.నీకేమిపనియున్నది. మాయుత్సవమున కేల భంగముకావించెదవని వాని నడిగెను. అతఁడును నిప్పులపై నున్న యొకడేగిసాచుట్టు గూర్చు న్న యాదయ్యములయొద్దకుఁబోయి మీపండుగ నేఁజెఱుపరాలేదు. విశ్వకర్మనిర్మిత మగునాఖడ్గము నాకిచ్చిన నాదారిని నేఁబోయెద" నని చెప్పెను. ఆసొగసడుమనుండి చూడిచూడ తలలు విరియబోసి కొనియున్నయాదయ్యముల కొకిబికిమొగములు మటింతభయంకర

ముల్లై వికృతముల్లై కానంబడియె. అప్పుడవి యతనితోమాటలాడక డేగిసామూఁత తీయుమునిసన్నచేయ నతఁడు వెఱువక యట్లుచేసి లోనున్నదానిం జూచెను. అతఁ డేమిచూచెనో యెవ్వ రెఱుఁగరు. అం దొక చింపిరినయ్యము వికవికనవ్వి డేగిసాలో నుమకుచున్నపదార్థ ము కొంతతీసి యొకమూకుములోఁబెట్టి తిను మనివాని కిచ్చెను. అతఁ డును సందేహింపక మారుమాటాడక యిచ్చినదానిని భక్షించెను

అప్పు డవి వానిని మెచ్చి యొకమూలనుండి రెండంచులఖడ్గ ము దెచ్చి వాని కిచ్చిపంపెను. హమీరును కృతకృత్యుఁడై యెప్ప టియట్లంధకారబంధుర మగు గుహను జాగరూకతతోడాఁటి బయట బడి విశ్వకర్మనిర్మిత మగుఖడ్గమును చేతధరించి తనవారి కన్నులకు విందుచేసి యాఖడ్గముతో శత్రువులఁ దెగటార్చి మీవారురాజ్యము. చిరకాలము పాలించెను.

చందుని కథ

పదునాల్గవ శతాబ్దముయొక్క యంతమునందు మీవారుదేశ మునకు లఘుఁడనునతఁడు రాజయ్యెను. అతఁడు తనకుఁ బూర్వులైన హమీరు హమీరునికుమారుఁడు నడచినదారిని నడచి తొల్లిమీవా రురాజులు దుర్బలురయినకాలమున వారియొద్దనుండి ఢిల్లీచక్రవర్తి యుఁ దక్కినరాజపుత్రులు నన్యాయముగఁ దీసికొనిన దేశములను మరల గ్రహించి దిట్టరియయ్యెను. అంతియగాక యతఁడు పెదనూ

రనుపట్టణము గట్టించెను.పూర్వ లెఱుఁగని తగరపుగనులను వెండిగను లను గనుఁగొని త్రిప్వించెను. అతని కిద్దఱుకుమారు లుండిరి.

అందు జ్యేష్ఠుఁడగుచండుఁడు శూరుఁడు. గౌరవనీయుఁడునై పరిజ్ఞలు నిలుపుకొనుటలో నతి నిష్ఠురుఁడై విద్వాంసుఁడై బుద్ధి శాలియై యుండెను. కనిష్ఠుఁడగురఘు దేవుఁడు చక్కదనమునకు శాం తస్వభావమునకును బేరుపొంది పరిజానురాగమును బడసియుండెను. ఒకనాఁడు రాణాయను లఘుమహారాజు కొలువైయుండఁగా నొక రాయబారి వచ్చి వానిపాదములపై నొకకొబ్బరికాయను బడవైచె ను. రాజస్థానమునందుఁ దమకూఁతు నెవరికైన వివాహార్థమయి య ర్పింపఁ దలంచినవాఁ డెంకొనకు వారియొద్దకొక యెంకాయను బంపు టాకాలమునం దాచారము. మార్వాడుదేశపు రాజగు రణమ ల్లు తనకూఁతు రగుహంస యనునామెను చండునకు వివాహమునేయ దలఁచినాఁ డని చెప్పవచ్చి యారాయబారి ముందుగ దేశాచారము నడపెను. కాయ తనకాళ్ళపైఁ బడవేయుటచే నారాజు తనకే కూఁ తురు నీయఁదలంచుకొన్నాఁ డనుకొని యారాణా పక్కనవ్వి మీ సము వడివేయుచు రాయబారితో నిట్లనియె.

"ఆ కాయతీసికొని నాకుమారుఁడగు చండునకిమ్మ. తలయంత యు నెఱసిన నేనేమి! పసుచుకన్యను వివాహమాడుట యేమి? ఎవ్వ రైన నవ్వరా?"

అనంతర మారాయబారి చండున కీవార్త విన్నవించినప్పు డు తండ్రి మోటుతనంబు చేసినాఁడనుకొని కోపలజ్జాభరితుఁడై "ఏమీ తండ్రికి ధర్మపత్నిగా నుద్దేశింపఁబడినకన్యను నేను వివాహమాడుదు నా? వారు నానిమిత్తమే కన్యనుద్దేశించి రేచి యెంకాయమొదట నా మీఁదనే బడవేయరా! కావుత త్రప్రశంస నాయొద్దతలపెట్టక కాయ మఱల మార్వారుదేశమునకుఁ బంపఁదగు"నని స్వభావసిద్ధ మగు ధై

ర్యముతోబలికెను. అప్పుడు రాణా కొడుకునుం బిలిపించి "నాయనా! నామాటవినుము. మనము మిత్రుడైన మార్వారురాజును మన మవ మానింపవచ్చునా? రాజపుత్రులు పరాభవమును సహింతురా ఈ యక్కసు మనసునం బెట్టుకొని వారు మనపై బగదీర్చుకొనజూడరా? బాహుబలసంపన్ను లగు నతనికొడుకు లూరకుందురా!" యని మంద లింప చండు డామాటలు విని "నాకంతయుఁ దెలియదు. జగము తల కిందైనను సరే! ఆమెనాకు తల్లిగాని వేఱుగాదు. ఆమాటలు తలఁ చుకొనుట మహాపాపము.నన్నుకదపవ" ద్దని తండ్రికి చెప్పెను. అప్పు డు రాణా మండిపడి తనయునితో నిట్లనియెను. నీవింతమూర్ఖుఁడవేని నేనేమాకన్యను వివాహమాడెదనులే. కాని యీసంగతి జ్ఞాపకముం చుకొనుము. ఆమెవలననాకుఁగలిగినకుమారుఁడే రాజ్యపరిభ్రష్టుఁడగును.

తండ్రికోపోద్దీపితుఁడయినను జంకక చండుఁడు సరే! మీయిష్ట మువచ్చినతెఱఁగునఁ జేసికొనవచ్చును. హంసాదేవికుదయించిననంద నులలో నెవనికి రాజ్యమిచ్చినను నాకు సమ్మతమే. ఆమెను వివాహమా డి యధర్మకార్యముచేయుటకంటె రాజ్యమువదలుకొనుటయే యుచి త" మని ప్రత్యుత్తర మిచ్చెను.

అనంతరము రాణా హంసాదేవిని వివాహమాడుటకంగీరించి మార్వారునుండి యామెను చిత్తూరునకు రప్పించి యచ్చటనే యథా విధిగఁ బెండ్లియాడెను. కొన్నిదినముల కాదంపతులకు ముకుళుఁడను కుమారుఁడు కలిగెను. ముకుళుఁడు పసితనమున నున్నపుడే లఘు మహారాజు వానిని విడిచిపోవలసి వచ్చెను. హిందువుల పుణ్యక్షేత్ర మగు గయును మహమ్మదీయులు పట్టుకొని నాశనము చేయఁబోవుదు రని యారాణా విని తాను కత్తిగట్టి వానితోఁ బోరవలయు ననినిశ్చ యించుకొని తురకలబారికిం దప్పి మరల తాను యాలుబిడ్డలను బిజలను దేశమును జూడ వీలగునోలేదో యని సందేహించి చండు

ని ం బిలిపించి తన పయస మెఱిఁగించి బా లుఁ డ గు ముకుళునకు రాజ్యములో నెంతభాగ మిచ్చిన బాగుంతు నని యడిగెను. చేసిన ప్రతిజ్ఞల నసిధా రావ్రితముగ నడపునట్టి చండుఁడు తండ్రి కిట్లనియె. "ముకుళుఁడు మీవారు దేశమునకు రాజగుఁ గాక! అత్ఁడు గ ద్ది యెక్కినతోడనే నేను వానికివిధేయుఁడ్నై ప్రియభృత్యులలో మొద టివాఁడ్నై యుంతును" తండ్రిచేసిన ప్రతిన నిలిపి తా నాడినమాటఁ దప్పక నడుచు కుమారుని జూచి రాణా మహానంద భరితుఁడ్నై నిర్వి చారముగ గయకుఁ బోయి రణరంగమున నిలిచి నుహమ్మదీయుల తోఁబోరి లెక్కకు మీరినవారి సేనలం గెలువలేక తుదకు మతము నిమి త్తమై ప్రాణములు విసర్జించి వీరస్వర్గ మలంకరించెను.

రాణా పరలోకగతుఁ డైనవార్త మీవారిలోఁ దెలిసిన తోడనే చండుఁడు ముకుళుని రాజుగా నభిషేకించివానికిం బదులుగఁ దాను రాజ్యము సేయఁబూని తమ్మునిసింహాసనమున కేవల తనపీఠము వేయించుకొని సకలవ్యవహారములయందు రాజునకుం దోడ్పడుచు విధేయుఁడ్నై యుండి జనానురాగము గలుగునట్లు చక్కగఁ బ్రజా పాలనము చేయుచుండెను. చండునియం దందఱ కిష్టము నుండెను. కాని యేకారణముచేతనో హంసాదేవికిమాత్రమిష్టము లేకపోయెను. అతనియెడఁ గ్రమక్రమముగఁ బ్రజానురాగ మతిశయించుటచే హంస యోర్వలేనిదై భయమంది తనలో "నీవేళ చండుఁ డల్పుఁడై నా కుమారునకు భృత్యుఁడై నను ముందుముందు నాకుమారునే యితఁడు భృత్యునిఁ జేయఁ గలఁడు. ఈ యొడిగియుండుట యెల్ల రాజ్యసం పాదనమునకై చేసెడు నటనగాని నిజము కాదు. ఇప్పుడు వేయనకు రాజైన యితఁడు ముందుముందునిజముగా రాజే యగు" నని తల పోయఁ జొచ్చెను. ఈతలంపు లామె లో నిడిగియుండక క్రిమక్రిమం బున వెలికి వచ్చుటం జేసి చండునకుఁ దెలిపెను. దైవముఖముఁజూచి

తాను సత్యముగా నడచుకొనుచున్నను దనయం దామెకట్టి యను మానము గలిగినందుకు విచారించి యిక నెన్నిచెప్పిన నామె తన్న నమ్మనని నిశ్చయించి తన యధికార మంతయు వదలుకొని సవతి తల్లియొద్ద సెలవు పుచ్చుకొని చండుఁడు చిత్తూరునగరముఁ బాసి తనకు నమ్మిన బంటులై తన్నెడబాయఁజాలని రెండువందలమందిని వేఁటగాండ్రను వెంటబెట్టుకొని దూరదేశములకుం బోయెను.

చండుఁడు పోయినతోడనే హంసాదేవి హృదయశల్యమును బాసినట్లు సంతసించి మారువారినుండి తన చుట్టములం బక్కములం బిలిపించె. వాండ్రును గొడ్డునేలలుగల మారువారును విడిచి రత్నగర్భయగు చిత్తూరునకుఁ బోవుటకు మహానందభరితు లయిరి. ఆమె తండ్రియగు రణమల్లు చిత్తూరునకు వచ్చి యాపట్టణము సర్వసంపన్నముగా నుండుటచే దానిం బాయఁదలఁపడయ్యె. రాణీసోదరులు దమతమ కుటుంబములతో వచ్చి చిత్తూరున గాఁపుర ముండి కాలక్రమమున నధికారమంతయు వహించిరి. వారినూటయే యాదేశమున శాసన మయ్యెను. వారియాజ్ఞ నిరంకుశ మయ్యెను. వేయేల? వారే రాజులైరి. తరములనుండి మీవారు సంస్థానము గనిపెట్టుకొని యున్న యుద్యోగస్థు లందఱు మెల్లమెల్లఁ దప్పుకొనవలసివచ్చెం పరిజలు సేవకులు జరుగుచున్న దుర్నయములఁజూచి తమలో తాము సణుగుకొనుచుఁ గోఁచూవులఁ జూచుటయె కాని నోరెత్తి పలుకరైరి. ముక్కుపచ్చలారని యొక రాచకుఱ్ఱని నిమిత్తము చండశాసనులగు రాణిబంధుగుల నెదిర్చి యెప్పుఁడు ధనమును బ్రాణమును బోఁగొట్టుకొనఁ గలఁడు? పౌరుషశాలులగు పరిజ లీతెఱంగున నసహాయులై యుండఁగా నంతిపురమందలి యొకయాఁడుది యీ దౌర్జన్యము సహింపక తెగువఁ జేసెను. అది ముకుళునకుఁ బాలిచ్చి పెంచిన దాది రాజస్థానమునందు దాదులు తమప్రాణములనేని ధారవోసి రాజ

కుమారుల రక్షించినకథ లనేకములు గలవు ముకుళుని దాదియు నట్టిదియె.

ఒకనాఁడు రణమల్లుఁడు కొలువుకూటములో రాణాకూచుం డెసి సింహాసనముపైఁగూర్చుండితనమనుమనిఁదనకాళ్ళవద్దఁగూర్చుం డఁబెట్టుకొని యూఁపించుచుండెఁ. అంతలో బాలుఁడు మెలమెలఁగదిగ జాఱి నేల గంతులు వేయసాగెను. అప్పుడేనియు రణమల్లు గద్దెదిగక తీవిలోఁ గూర్చునియుండుటంజేసి సభవారికిని సభవారికంటె నెక్కు డుదాదికిని మనసు మండెను. తోడనే దాది పట్టరాని బిట్టలుకతో నంతిపురిఁ బ్రవేశించి రాణియొద్దకుఁబోయి నిలిచి జరుగుచున్న దా ర్జన్యమును విన్నవించి యెక్కడనుండియో పొట్టకూటికిఁ జేరిన లాతి వారు రాజకుమారునిఁదృణీకరించి గద్దెయెక్కి కూర్చుండియుండఁగా సహించియూరకొనుట యుచితముగాదని నొక్కిచెప్పెను. రాణి తన తప్పుఁ దెలిసికొని యారాత్రియే తనతండ్రిని జీవాట్లుపెట్టెను. వృద్ధుఁ డగురణమల్లుఁడు పనికిమాలిన యాఁడుదానిపలుకులకు జంకగూడద నినిశ్చయించుకొనియెను గామెపైఁగోపపడి "నేనునాకొడుకులుచేసెడు పనులకొప్పుకొని నీవు నోరుమూసికొని పడియుండుము. లేనిచో నీ కుమారుని సింహాసనమునకేగాక ప్రాణములకుఁ గూడ నపాయము రాఁగల"దని పరిత్యుత్తర మిచ్చెను. ఆపలుకువిని రాణి తనకును దన కుమారునకును నేమి కీడుమూడునో యని భయపడఁ జొచ్చెను.

ఆమె భయము మఱింత యధికమగునట్లులు రాణాయొక్క రెండవకుమారుఁ డగురఘుదేవుఁడు తనతండ్రిసేవకులచేతనే వధింపఁ బడెనని యొక్కఘోరవార్త యామెకుం దెలిసెను. అతఁడు మిక్కిలి మోగ్యుఁడగుటచే రాణియె గాక రాజస్థానమందలి జను లంద ఱాబాలగోపాలము వాని యకాలదుర్మరణమునకు విచారించిరి. అతని యందలి భక్తిశ్రద్ధలను సూచించుటకై మీవారు దేశస్త్రీలు వాని

పత్తిమను దమయింట్లనిలుపుకొని దానికి మొక్కి పూజించుచు నే
టేట నుత్సవములఁ జేయుచువచ్చిరి. సజ్జనుఁడగు రఘుదేవుని గడతే
ర్చిన రణమల్లుని బంటులే తన కుమారునిఁగూడ దెగటార్తురని రాణి
మిక్కిలి భయమునంనుచు వచ్చెను. అట్లులుండ మీవారు రాజకుటుం
బములోఁ బుట్టి రాణికిం జెలికత్తెయగునొక జవరాలును జూచి రణ
మల్లుఁడు తన కామెనిచ్చి పెండ్లిచేయు మని కూఁతురును బలంతపెట్టి
దాసినో వెలయాలినో తీసికొనిపోయినట్లు దానిం జేకొనెను. దినదిన
ము నధికమగుచున్న తండ్రిదుండగముల సహింపలేక రాణి యెట్టకే
లకు దిటము తెచ్చుకొని యాసమయమునఁ దనయక్కఁ గడపఁగల
శూరుఁడు చండుఁడేయనినిశ్చయించి సత్వరము వచ్చితనను,దనకుమా
రుని రాజ్యమును రక్షింపుమని వానికి వర్తమాన మంపెను.

ఇది జరిగిన కొన్నిదినములకు వెనుక చండునివెంటఁ బోయిన
వేఁటకాండ్రు కొందఱు మఱలఁ జిత్తూరునకు వచ్చిరి. ఏల వచ్చిరని
వారిని కొందఱడుగఁగాఁ దాము చండునితో నొంటరిగఁ జిరకాల
ముండలేక విసిఁగి యాలుబిడ్డలఁ జూడవచ్చితిమని వారుచెప్పిరి. వారి
నెవ్వరు ననుమానింపక కోటఁ జొరనిచ్చి యెప్పటియట్ల పనులఁ జే
యనిచ్చిరి. ఆసేవకులు వచ్చినదిమొదలు రాణి మిక్కిలి దైవభక్తిగల
దై దేవతలకు నుత్సవములు జాతరలు చేయించుచు చుట్టుపక్కల
నున్న పల్లెలజనంబులకు నిరతాన్నదానపరిదానముఁ జేయింపసాగెను.
ఆయుత్సవములుజూచుటకుబాలుఁడగు రాణా తనదాదియుఁ బురోహి
తుఁడును వెంటఁరాఁగుట్టమునెక్కితఱుచుగఁబోవసాగెను. ఈకార్యము
గర్వితులగు వానిమేనమామల కనుమానము గలిగింపదయ్యె. నల్ల
మందుముద్దలు మింగుటచే మతిలేకయో పడుచుపెండ్లామువలపులఁ
దగులుటచే నొడలెఱుగకయో వానితాత యావిషయము దలపెట్ట
డయ్యె. ఇట్లు దినములు జరుగుచుండఁ జిత్తూరున కేడుమైళ్ళదూర

మున దక్షిణముగానున్న గోసుంద యనుగాత్రిమున దీపావళిపండుగ నాఁడు రాణి హంసాదేవి లక్ష్మీపూజ చేయించి గొప్పయుత్సవము గావించి దానించ్ఛూచుట కెప్పటియట్లు తనకుమారుని బంపెను. రాచ నగరును నిరుపేదవాని గుడిసెయు దీపములతో వెలుఁగుచున్న యా మహానందసమయమునచిన్న రాణాయొక్క సేవకులుకొందఱుమిక్కిలి హృదయసంతాప మొంది యేమియుం దోఁచక చిత్తూరుపుర ప్రాంత మున మొగములు వేలవైచి నిట్టట్టు దిరుగుచుండిరి.

"ఏమి చెప్పుమా యతఁడు రాకపోవుటకుఁగారణము! అతఁడు చెప్పినట్లు రాణాను గాత్రిమములవెంటఁ దిగ్గిపితిమి. దీపావళిపండుగ నాఁడు గోసుంకగాత్రిమున నతఁడు సెలవిచ్చినట్లుత్సవముఁ జేసితిమి ఈరాత్రి వత్తురని యతఁడు పరిమాణము చేసెనే! ఏల రాకపోవలెను? ఆమాట మన్నచియుండెనా? లేక శత్రువులచే నిరోధింపఁబడెనా? చండుఁడు రానిపక్షమున మీవారుగతి యింతే".

అని తలపోయుచు నాబంటులు చిన్న రాణాను వెంటఁబెట్టుకొని తూర్పుద్వారమునొద్ద పూర్వమాలాయుద్ధీను వేయించిన దిబ్బఁ జేరు నప్పటికి వారిచివులకు గుఱ్ఱపుదాపు చప్పుడు వినఁబడెను. అది యే మగునని నిలిచిచూడ నలువదిమంది యాయుధపాణు లగుజోదులు వచ్చుచుండిరి. అందు మొనగాఁడు మాసినగుడ్డలు ననమూనమైన యాయుధములు ధరించివచ్చి యొకసంజ్ఞఁ జేసి తనరాక రాణా కెఱిఁగించెను. ఎవ రావచ్చుచున్నదని కోటకావలివాండ్రకు వానిం బలుక రించిరి. మేమొత్సవముఁ జూచుటకు గోసుందకు రాఁగా రాణావారిం గొలిచి వెంటఁబోవలసినదని రాణిసెలవగుటచే వచ్చితిమనిహారుత్తర మిచ్చిరి. ఆకావలివాండ్రికు దృష్టిపఱచి యతఁడనేకద్వారములు గడచి తుట్టతుదకు రామద్వారము పేరుగల లోపలిగుమ్మమునొద్దకు బోఁగా నక్కడివాండ్రు వాని నడ్డగించి వానివెనుక నింక నొకపెద్ద

సేన వచ్చుటంజేసియు లోపలకుఁ జొరనీయరైరి. అప్పు డుపాయము లతో బనులుసాగవని యొరలోనుండికత్తినూడఁబెఱికి ద్వారరక్షకుల శిరంబుల కొబ్బరిపుచ్చెల క్లైగర నఱికె. వెంటనే తొల్లిటి వేఁటకాం డ్రింనఱు వానికి సాయమై నిలిచిరి. చండుఁడు వచ్చెవచ్చెనని కోట యంతయుఁ బ్రతిధ్వను లెగయునట్లు కేకలువెడలెను. రాణిసోదరులు నిశ్చేష్టులై యూరకుండిరి. చండుఁడు నిరపాయముగ సైన్యసమేతుఁడై కోటలోఁ బ్రవేశించె.

చండున కందఱుఁ గనఁబడిరి; కాని ముసలిరాజు గనఁబడ డయ్యె. అతఁడు నల్లమంచ మిరిగి యామత్తుచే స్పృహదప్ప నొక మూలగదిలో గడ్డిపఱుపు వేసిన మంచముపైఁ బండుకొనెను ఆభర్త చెంత రాణి చెలికత్తెయగు రాజపుత్రాంగనలనిలువంబడియుండె. ఆమె కెవ్వరైన సన్నచేసిరో లేక యావలజరుగు కోలాహలము చేతనో యామె వాని తలపాగ నూడఁదీసి వానిమేనిచుట్టుం దిప్పి గట్టిగా మంచమునకు బిగించికట్టి తా నవ్వలకు దాఁటెను. చండునిబంట్ల సింహనాదములు చచ్చెడువారి యార్తధ్వనులు కత్తులరాపిడి చప్పు డులు నగరమంతయు వినఁబడుచున్నను నల్లమందు తాతకు మెలకువ గలిగింపఁ జాలవయ్యె. ఎట్టకేలకు నతఁడు మెలకువఁ దెచ్చుకొని యను కింకరులవలె నెదుట నిలిచిన శత్రువుల మొగములఁ జూచె. అప్పుడు వచ్చియు రాని తెలివిలో నాతఁడు కట్టువడిన సంగతి యెఱుఁగకలేవ నుంకించి లేవఁజాలక కొత్తపెండ్లాము చేసినమోస మెఱిఁగి చింతిం చి హుమ్మని మంచము పాళమున లేచి యాయుధముకొఱకు వెదకు కొనుచుండఁగా చండుని సేవకులు వానిం దుదముట్టించిరి.

ఇట్లు చిత్తూరు కొత్తప్రభువుల బారినుండి విముక్తిఁజెందెను. రణమల్లుయొక్క పెద్దకుమారుఁడు జోదాయను నతఁడుతక్క తక్కిన మార్వారుదేశస్థు లండఱు హతులైరి. జోడా 120 మంది బంట్లతో

చండునిబారిం బడక తప్పించుకొని ప్రాణములు దక్కించుకొని తన స్వస్థానమును మార్వారుదేశమునకు రాజధానియునగుమండూరుపట్ట ణమునకు బయనమై పోయెను. చండశాసనుఁ డగు చండుఁడు వెన్నంటి తఱుముటచే నచ్చట నిలువలేక యతఁడు హర్బశంకరుఁ డను నొకమిత్రునియింటికి పాఱిపోయెను. విజయుఁ డగు చండుఁడు మీవారుదేశమును, గ్రొత్తగా నాక్రమించి మార్వారుదేశమును తమ్మునిపేరఁ బాలించు చుండెను.

ఈహర్బశంకరుఁడు మీవారు మార్వారు సరిహద్దులో నున్న యొక యడవిలోఁ గాపురమున్న క్షత్రియుఁడు. అతఁడు పరమభక్తుఁ డు. మహాశూరుఁడు, ఆపద్బాంధవుఁడు, శరణాగతరక్షకుఁడు. అడిగిన వారికి లేదనకుండ నిచ్చునటుల దానకంకణము కట్టుకొన్నవాఁడు. కాకులనుగొట్టి గ్రద్దలకు వేయున ట్లతఁ డప్పుడప్పుడు చుట్టుపక్కల గ్రామములు దోఁచుకొనివచ్చి బీదలకు బ్రాహ్మణులకు సంతర్పణలు చేయుచుండును. తన చిన్ననేనతో జోడా హర్బశంకరుని యింటికిఁ బోయిన దినము పండుగ యగుటచే నచ్చట విశేషముగా నన్నపా దానము జరుగుచుండెను గనుక తను కేవెల్తియుఁ గలుగదని యతఁ డనుకొనెను. కాని శంకరుఁడు వారు వచ్చినప్పటికొక్క మెదుకైన మిగులకుండున ట్లన్నప్రదానము చేసెను. ఆఁకలిదప్పికలచేతను మా గ్లానయాసముచేతను బడలి యాక్రొత్తగా వచ్చిన నూట యిరువది మంది యతిథులకు నేమిపెట్టుదును. నాకీదిన మెట్లు పరువు తక్కునని శంకరుఁడు విచారించి యొకయుపాయము గనిపెట్టెను. అప్పుడప్పుడు రంగులువేయుటకును గఱువుకాలమున బీదలుతినుటకు నుపయోగించు నొక మొక్క యతని కప్పుడు జ్ఞప్తికివచ్చెను. ఆచెట్లు తెప్పించిఁ మెత్తగా నలగదంపించి పిండియుబెల్లమును గలిపించి వండించి వారికిఁ బెట్టించెను. వారందఱు మిక్కిలి యాఁకలిగొనియుండుటచేనదియేదో

కొత్తపిండివంట యనుకొని తమకముతో భక్షించిరి. ఆ మొక్కలు రంగువేయుటకుఁ దఱచుగ నుపయోగింపఁబడుటచే భోజనాంతరమున నతిథుల గడ్డములు మీసములు కొంచె మెఱ్ఱబడియుండుటచే వారొం డొరులు మొగంబులు జూచుకొన నారంభించిరి. అప్పుడు శంకరుఁడు వారియొద్దకుఁ బోయి తనపై వారికనుమానము కలుగకుండు నట్లు వారితో నిట్లనియె. "చూచితిరా! యీశ్వరమాయ? మీకష్టకాల మిట్లే మాఱిపోయి సుఖకాల మగునని తెలియఁజేయుటకుభగవంతుఁ డు మీమీమానముల కీమార్పు కలుగఁ జేసెను" అని యతండుచెప్పవా నియందలి భక్తిచే వారామాటలు నమ్మి యటనుండిపోయి సమయ ము వచ్చువఱకు మండూక చుట్టుపట్ల నడవులలోఁ దిరుగు చుండిరి. అంతట ముకుళుఁడు యుక్తవయస్కుఁడై రాజ్యభారము వహించెను. చండుఁడును వానికొడుకులును మండూక రాణాకు బదులుగ నేలు చుండిరి. రాణీ హంసాదేని తనకుమారుఁడు రాజ్యభారముఁ బూని నిరపాయస్థితి నున్నందున దిక్కుమాలిన యడవులందిరుగుచున్న తన సోదరున కేదేని యుపకారముఁ జేయ నిశ్చయించుకొని వానిరాజ్య ము వానికిమ్మని కొడుకును బ్రతిమాలుకొనెను. ముకుళుఁడు సరే యని చండునితో నాలోచించుటకు వానిందనయొద్దకురమ్మని వర్త మాన మంపె. ఇరువురుకొడుకులను సపరివారముగ మండూకినం దుంచి చండుఁడు పెద్దకుమారుఁడగునుంజునితోఁగలిసి రాణాయొద్దకుఁ బయనమై పోయెను.

వాని పయనమువార్త చారులవల్ల నెఱిఁగి జోడా హర్బశంక రుఁడు మొదలగుకొందఱుజోదులంగూర్చుకొనిమండూరునకుఁబోయి చండునికొడుకుల వధించి పట్టణ మాక్రమించెను. చండుఁడు మార్గ మధ్యమున నామాట వినికోటఁ గాఁపాడుమనిముంజునివెనుకకు పంపె కాని సపరివారముగ సోదరు లదివఱకె మృతినొందుటంజేసి తా

నొంటిగ నేమియుఁ జేయలేక ముంజుఁడు మరలివచ్చుచుండ జోడా వానిని వెన్నంటి తఱిమి త్రోవలోఁ దెగటార్చి ప్రీతిపగఁ దీర్చు కొనియె. చండుఁడు తనకుమారుల మరణవార్తవిని తాను మండూరు పట్టుకొని జోడాను సంహరించుటకు సమర్థుఁ డయ్యుఁ గయ్యమునకుఁ గాలుదువ్వక తనకొడుకులు రణరంగమున వీరపురుషోచితమైన మరణము నందినారని సంతసించి జోడా తండ్రిని సోదరులను తాను మున్నుజంపినందుకుఁ దనకుమారుల నిప్పుడతఁడువధించి యుండునని సరిపెట్టుకొని రాజపుత్రి లొకరిత్రో నొకరు పోరాడుటతగనిపనియని హితోపదేశముచేసి ముకుళునితోఁ జెప్పి వానిరాజ్యము వానికిప్పించి మారువారు రాజ్యములోని యొక్కతాలూకామాత్రిము చిత్తూరు రాజ్యమునఁ గలిపించి యెల్లల నేర్పఱచి తానెప్పటియట్ల తమ్మునిం గొలిచి బ్రితుకుచుండెను.

నాఁడు మొదలు మీవారు రాజకుటుంబమును మారువారు రాజకుటుంబమును తమతమ ప్రీతిపగలు మఱచిపోయి వియ్యము నెయ్యము హెచ్చ సుఖమున జీవించుచుండిరి. తరువాతఁ జిత్తూరు నగరముపై నొకసారి శత్రివు లెవరో దండెత్తి రా జోడా తన సేనలం గూర్చుకొని మేనల్లునకు సాయమయ్యెను. చండునివంటి నీతిమంతులు దేశాభిమానులు ననేకులు మనదేశమునఁ బుట్టి మార్గప్రదర్శకులయ్యెదరుగాక!

రా ణా కుం భుఁ డు

రాణాముకుళుని దర్బారులో నున్నదొరలలోఁ గాచుఁడు మేచుఁడు ననునిరువురు సోదరు లుండిరి. వారు ముకుళుని తాతయగు ఖేటసింగునకుఁ గుమారు లగుటచే నతనికి సవతిపినతండ్రిలైరి. కాచ

మేరులతల్లి ఖేటసింగునకు నగ్నిసాక్షిగా వివాహమైన ధర్మపత్నిగాక యుంపుడుకత్తెయై వేద యగు వడ్లబత్తునికూఁతు రగుటచే వారు సంస్థానమందుఁ జండుని తరువాత గౌరవనీయు లయ్యుఁ గొంచెము తక్కువగఁ జూడఁబడుచుండిరి. ఆయన్నదమ్ము లిరువురు తమ వడ్ల బత్తుల చుట్టరికపుమాట యెవరుఁ దలపెట్టినను మహాకోపోద్దీపితు లగుచు వచ్చిరి. ఈసంగతి రాజుకొలువున నున్నవారి కందఱకు విశదము.

మహారాణాయగు ముకుళుఁ డొకనాఁడు గొందఱు బందిపోటు దొంగల దఱిమికొట్టుచు విశ్రాంతికై యొకమామిడితోఁపులో దూర లందఱుఁ గొలువఁ గూరుచుండెను. అదివఱకెన్నఁ డఱఁడు చూచి యెఱుఁగని యొకచెట్టుక్రిందఁ గనంబడుటచే ముకుళుఁడు దానిపే రేమని దగ్గరనున్న యొకదూర నడిగెను. ఆదూర తనకును గాచమేరుల కును మనస్పర్ధ లుండుటచే వారి నవమానము చేయుటకై యా వ్రా నిపేరుఁ దానెఱుఁగనట్లు నటించి వారి నడుగుమని రాజుతో మెల్లఁగ జెప్పెను. రాణా యందలికిటుకు నెఱుఁగక పినతండ్రిఁ బిలిచి యా వృక్షమునే రడిగెను. ఆయన్నదమ్ము లిద్దరు వెంటనే తాము వడ్లబ త్తుని సంతతియగుటచేఁ జెట్లయొక్క పేళ్లునాణెములుఁ దమకుఁజక్క గఁ దెలియునను నర్థముతో రాజాపరిహ్న తమ్మవమానించుటకయి యడిగెనని మహాకోపోద్దీపితులై యప్పటి కూరకుండి సాయంకాలము రాణా జపము చేసికొనునప్పుడు కత్తులదూసి వానిపైఁబడి తుత్తుని యలుగా నటికి చిత్తూరుకోటం బట్టుకొనుటకు నప్పుడ గుఱ్ఱములనెక్కి పోయిరి. కోట కావలివాండ్రు జాగరూకతగలవా రగుటచే వారి ననుమానించి తలుపులం దెరువరైరి.

ముకుళుని దుర్మరణవార్త తెలిసినతోడనే ప్రజలు హాహాకార ములు చేసిరి. ముకుళుఁడు చిరకాలము రాజ్య మేలకున్న నేలినన్ని

నాళ్ళు న్యాయముగాఁ బ్రిజాపాలనము చేయుచుఁ బగతురఁ బారఁ
దోలుటలోను స్వరాష్ట్రమును బలపఱచుకొనుటలోను మిక్కిలి
సమర్థుఁడయ్యెను. అతనికొడుకు కుంభుఁడు తండ్రి మరణమునాఁటికి
బాలుఁడయ్యు బుద్ధిమంతుఁడగుటచే దూరదృష్టితోఁ చన చేసి తన
తండ్రికిఁ బ్రీతపగతుఁడును మేనమామయు నగు జోడాను తనసహా
యార్థము రమ్మని వర్తమాన మంపెను. జోడాయు వెనుకవైరము
మఱచి దయాళుఁడై కుంభునికి సహాయమునిమిత్తము కొంతసేననిచ్చి
తనకుమారుని బంపెను. అతఁడును చిత్తూరురాణాయుఁ గలిసి రాజ
ద్రోహులగు నన్నదమ్ములు నిరువురను స్థిమితముగ నొక్క చోట
నిలువనీయక యొకతావునుండి యొకతావునకుఁ దఱిమి కొట్ట నెట్ట
కేలకు కాచమేరులు వారిబారి కోడి ప్రాణభీతిచే రాటకోట యను
నొక కొండకోటం బ్రివేశించిరి. ఈదుర్గము నట్టడవులలోఁ గొండలపై
నుండుటచే దుర్గమమనియు మీవారుపరిభువును మావారుపరిభువును
దానిం బట్టుకొనఁజాలరనియు నిశ్చయించి కాచమేరులు దానం బ్రవే
శించి మరమ్మతుచేసి బలపఱచిరి.

కాచమేరులు జాడలు దెలియుటకై మీవారు, మావారు
పరిభువు లొకనాఁ డడవులలోఁ దిరుగుచుండ నొకమనుష్యుఁడు వచ్చి
వారిపాదములపైఁబడి న్యాయము దయచేయుఁడు మహాపరిభూ యని
ప్రార్థించెను. నీవృత్తాంత మేమి యని వారడుగ నతఁ డిట్లనియె.
"స్వామీ! నేను రాజపుత్రుఁడను చోహాణవంశస్థుఁడను. నాపేరు
సుజా. నాకు చక్కనిచుక్కయగు నొకకూఁతురు గలదు. ఈకొండ
లం దిరుగుచు నొకమారు కాచమేరులు నాముద్దుకూఁతును జూచి
దాని కొని రాటకోటకుం బారిపోయిరి. నాదుర్గతినిఁగూర్చి నేను
రాణావారితో మొఱవెట్టుకొనుట కిప్పుడే పోవుచుండఁగా నాయదృష్ట
వశమున మార్గమధ్యమున మీరే యగపడిరి. రాటకోట లోకు లను

కొనునంత దుర్భేద్యముగాదు. దాని యాయువుపట్లు నే నెఱుఁగుదును. ఈనడుమ కోటమరమ్మతులుజరిగినప్పుడు నే నొకకూలివాని వేషము వేసికొని పనిచేసినట్లు చేసి దానిగుట్టెఱిఁగితిని. తక్కినచోట్ల కోట దుర్భేద్యమేకాని యొక్కమూల వీలుగనున్నది. ఏకష్టముపడి యైన నొక్కసారి మనము కోటమీఁది కెక్కఁగలిగితిమా యింక కోట మనస్వాధీనమె. ఏలయందుచేని కాఁపలివాఁడ్రు కోట దుర్భేద్యమను తలంపున నశ్రద్ధతో నున్నారు."

ఈకథ చెప్పునప్పు డతఁడు పరిజలమొగముఁ జూడలేక తలపై ముసుఁగు వేసికొనెను. మీవారు మార్వారుపరిభువులుగుఱ్ఱముల పైఁ గూరుచుండియే వానిపలుకులు విని "సరే! యాకొండమీఁదికి దారి జూపగలవా!" యని యడిగిరి. చిత్తము స్వామీ యని యతఁడను మతించుటయు మెఱియలవంటిబంట్లను కొందఱఁ గూర్చుకొనిమార్వా రురాజకుమారుఁడు వానివెంటఁ జనియెను. మొదట సుజాయుఁ బిదప మార్వారుపరిభువును జీఁకటిచాటునఁ బర్వతశిఖరమున కెగఁబ్రాకిరి. ఆరాత్రి యాకాశమంతయుఁ గారుగరిమ్మినమబ్బులతో నిండియుండు టచేఁ జిమ్మచీఁకటి యెల్లెడలవ్యాపించె. ఆకసము చిల్లివడినట్లు వాన దిమ్మరింపఁ జొచ్చె. బ్రహ్మాండములు పటపట పగులున ట్లుఱుములు మొఱయసాగె. కన్నులు మిఱుమిట్లు గొలుపునట్లు తళుకుతళుకు మని మెఱపులు మెఱయఁ జొచ్చె. సకలభూతుకజంతువులకు శరణ్యమైన యాకొండపై నారాత్రియం దాశ్రీశైలశిఖామణులు కన్నుకన్ను గవ యఁబడనిచీఁకటిలో ముం దేమియున్నదో యెఱుఁగక వ్రేలు మోపుటకు తావు దొరకిన నందు నిలుచుచుఁ జేతి కేది దొరకిన దాని నూఁతగా బట్టుకొనుచు మెఱపు కనఁబడినపుడెల్ల దారిఁ జూచుకొనుచు నిఱుకు సందుల గొందులఁబడి నడువసాగిరి. చీమ చిమక్కుమన్న నొకబొమ్మ రాయి గదలిన యట్టిచిన్నయలుకు డైనఁ బగతుకు దమజాడఁదెలిసి

కొని కార్యవిఘ్నముచేయుము రన్న భయమున నొండొరులతో మాట లాడుకొనక ధైర్యమునిమిత్త మొండొరులఁ బ్రోత్సాహముఁ జేసికొనక జాతిపడినం బరస్పరసహాయ మడుగక యాపీరు లాపర్వతశిఖరముల మీఁద నడచు చుండిరి. కొంతదివ్వరిగి సుజాయెత్తగు నొకరాతిపై నడుగు పెట్టఁబోవుచుండఁ జింతనిప్పులవంటి గుడ్లుగలిగి యెఱుకొఱకై చూచుచున్న యొకయాఁడుపులి గానఁబడియె. అచ్చమగు తనకులంబు నకు మచ్చగలిగెనని మనంబున మిక్కిలి పరితపించుటచే యాసుజా పులిమైనను సరే భూతమైనను సరే బ్రతికిననుఁ సరే చచ్చినననుసరే భయముపడక వెనుకంజ యిడక యచ్చటనే నిలువఁబడి మాటలాడ వలనుపడమి యపాయమును సూచించుటకై రాజకుమారుని హస్త ము స్పృసించెను. రాజనందనుఁ డాసన్న యెఱిఁగి యపాయ మాసన్న మయ్యెనని నలుదెసలు పరికించి నెత్తురుముద్దలవంటి కన్నులుగలిగి త మపైనుంకించి దుముకఁబోవుచున్న బెబ్బులిం గాంచి కత్తిదూసి పొ డిచి యొక్కయేటున దాని నంతమొందించెను. ఆదెబ్బతోనది కొండ లపైనుండి దొర్లి క్రిందఁబడియె. కాచునికూఁతు రప్పుడే మొలఁకువ నొంది యేదో చప్పుడగుచున్న దని తండ్రిని లేపి శత్రువులేమో చూడు నాయనాయని పలికెను. ఆపలుకులు విని కాచుఁడు భయము లేదు. పండుకొనుము. మనశత్రువులు చాలదూరమున నున్నారు. అ ది యుఱుములచప్పుడుగాని మఱేయొకటికాదు. దైవమును దలఁచుకొ నుచు నిర్భయముగా నిద్రింపుమని తానును గుఱ్ఱుపట్టి నిద్రించె.

అంతటఁ గొంతసేపటికి శత్రువులు గోటలోఁ బ్రవేశించినారని యండఱకు స్పష్టముగాఁ దెలిసెను. కోటలోని సైనికు లండఱు చ ప్పుచప్పున నాయుధములకొఱకై పరుగులెత్తిరి. కాని వారిశ్రమయం తయు వృథయయ్యె మూర్ఖారురాజకుమారుఁడు మేరుని గడతేర్చె. సుజా కాచుని దెగటార్చి తనయక్కసు దీర్చుకొనియె. ఇవ్విధంబున

నొక్కముహూర్త్తమందే రాజద్రోహంబును స్త్రీమానద్రోహంబు
ను చేసిన దురాత్ములు తమదోసంబులకుఁదగినశిక్షలం బొందిరి. ఇ
ట్లు తండ్రింజఁపిన దురాత్ముల నంతమొండించి కుంభుండు సింహాస
నమున సుప్రతిష్ఠుఁడై నేలం బాలింప నారంభించెను.

ఆకాలమున ఢిల్లీరాజ్యము పూర్వవైభవము నంతను బాసి
నామావశిష్టమై యుండెను. తొల్లి చక్రవర్తులకు లోఁబడిన రాజ్యము
లన్నియుఁ గ్రమక్రమంబున ఢిల్లీకి గప్పుముజెల్లించుట మాని స్వతం
త్రములయ్యె. ఈవిధముగా స్వాతంత్ర్యముఁ బడసిన రాజ్యములలో
మాళవదేశ మొకటి. అది పూర్వము హిందూరాజులపాలనము
నుండియు నాసమయంబున మహమ్మదనుపేరు గలయొక మహావీరు
ని పాలనంబున నుండెను. అతఁడు మహాబలాన్వితుఁడై ఢిల్లీపైఁ దిర
స్కారభావముఁ జూపుటయేగాక యనేకదేశముల జయించి చిట్టచివర
కు రాజస్థానముమీఁద దండెత్తుటకు యత్నించెను. కుంభుఁడాసమా
చారము ముందుగానే విని లక్షగుఱ్ఱముల దళమును పదునాలుగువం
దల యేనుఁగులను గూర్చుకొని మహాసేనతో మాళవదేశముపై దం
డు విడిసె. అప్పుడు కుంభునకును మహమ్మదునకును దారుణయుద్ధ
ము జరిగెను. దైవానుగ్రహముచేనాకయ్యమునందు మహమ్మదీయు
లకు సంపూర్ణపరాజయమును హిందువులకు పరిపూర్ణజయంబును
గలుగుటయేగాక మాళవదేశాధిపతి యగుమహమ్మదు కుంభునిచేఁ
జిక్కి చిత్తూరునకు ఖయిదీగాఁ దీసికొనిపోఁబడెను. అచ్చటనతఁడాఱు
మాసములచెఱలోనున్నపిదప కుంభుఁడు వానిం గరుణించి వానియొ
ద్దనుంచి ధనమునుగాని కానుకలఁగాని రాజ్యమునుగాని గ్రహింపకయే
తానేవాని కనేక బహుమానములిచ్చి వానినివిడిచి పుచ్చెను. మహా
మ్మదు తనకిరీటమును మాత్రము చిత్తూరుకోటలో విడిచిపోయెను.
మహారాణాకుంభుఁడు తనయెడలఁ జూపిన నిర్హేతుక కృపారసమును

దలఁచి మహమ్మదువానియెడలఁజాల కృతజ్ఞుఁడై వానితోఁగలసి సాటితురుకయగు ఢిల్లీచక్రవర్తిమీదికిఁ యుద్ధమునకుఁబోయి యిరువురుంగలసి మరల డిలయెత్తకుండ వానిని నోడించిరి.

మాళవదేశాధిపతి గర్వమడంచినపిమ్మట కుంభుఁడు తనవిజయమాచంద్రతారార్కముగ భూమిలో నిలుచునట్లు చిత్తూరునం దొక జయస్తంభమును గట్టించెను. అది చిత్తూరు రాజ్యలక్ష్మియొక్క తొంటివైభవమును తెలియఁజేయుచు నిప్పటికిసిలిచియున్నది. దానిం జూడనివారు దాని గొప్పతన మూహింపఁ జాలరు. చూచినవారు వర్ణింపఁజాలరు. అది కట్టుటకే పదిసంవత్సరములు పట్టెను. దాని పొడవు నూటయిరివది రెండడుగులు. అది నలుదెసలకు నాలుగుపలకలు గలిగియున్నది. దానికి తొమ్మిది యంతస్థులు గలవు. ప్రతియంతస్థునం దొక్కొక్కనల్ల రాతిపలకమీఁదఁ జిత్తూరురాజవంశచరిత్రము వ్రాయఁబడియున్నది. అంతియగాక దేవతలయు రాక్షసులయు నప్సరస్త్రీలయు వీరపురుషులయు విగ్రహములఁ చిత్రిచిత్రములుగ విన్నాణమేర్పడ చెక్కఁబడియున్నవి. దాని సొగసంతయు నిచట వర్ణించుటకు వీలుగాదు.

ఈజయస్తంభమునే గాక యమ్మహావీరుఁడు చిత్తూరునగరమునందు శ్రీకృష్ణునకును బ్రహ్మకును వేరువేరుగ నాలయములును ఆరావళీపర్వతములయంచలి యాబూశిఖరముమీఁద మఱియొక కోవెలను గట్టించెను.

అతఁడు మిక్కిలి దేవతాభక్తుఁడేగాని తనరాజ్యసంరక్షణమునకుఁ గేవలము దేవతలనే నమ్మియుండక మనుష్యప్రయత్నముగూడ నమ్మి పూర్వకోటలను బాగుచేయించి కొత్తకోటలఁ గొన్ని కట్టించి దేశము శత్రుదుర్నిరీక్ష్యముగ జేసెను. ఈకోటలలో, 'కుంభర్ మియర్' అనునది ముఖ్యమైనది. కుంభర్ మియర్ అనగా గుంభుని కొండ

యని యర్థము. ఈకొండకోటలోఁ గూరుచుండియే కుంభమహారాజు దనయిష్టదైవమగు శ్రీకృష్ణునిమీఁద బద్యములు కృతులు చెప్పుచు వచ్చెను. మహారాణా కుంభుఁడును వాని పట్టపుదేవియగుమీరాభాయియు హిందీభాషలో మిగులలలితమగు కవిత్వముజెప్పఁగల పోడలు. సత్కులపవిూనత చక్కఁదనము సత్పీనర్తనముగల రాజపత్ను లనేకులుందురు; కాని సాహిత్యము సంగీతము దైవభక్తిగలవారుండుట యరిది.

మీరాభాయి హిందీభాషలో ననేకపద్యములు కృతులుభగవత్పరముగాఁ జెప్పెను. చెప్పుటలోఁ దనివిసనక చిత్తూరునఁ దొకకృష్ణాలయమును గట్టించి యచ్చటి కనుదినమును బోయి తానుజెప్పినకృతులు పద్యములు చదివి స్వామినిస్తుతియించి తాను మహారాజుపట్టపుదేవిననుమాట మఱచి సామాన్యస్త్రీలవలె భగవంతునియెదుట నాడిపాడి వచ్చినవా రందఱు కన్నులకు వీనులకు విందుసేయుచుండును. సహజముగఁ గంఠమాధుర్యముగల స్త్రీసంగీతశాస్త్రమునందసమానప్రజ్ఞ గలదై భక్తిరస ముట్టిపడునట్లు పాడునపుడు వినువారి మనస్సులు కఱిగి నీరై పోవా? అందుచేతమీరాభాయిపాట విన్నవారందఱుగృష్ణునియందుఁ బరమభక్తులైరి, ఆమెజగమంతయు శ్రీకృష్ణపరబ్రహ్మస్వరూపమేయని సంసారపుగొడవలు వదలుకొని స్వామిగుణముల వర్ణించి కవనముచెప్పుటయు పాడుటయుఁ దక్క తక్కిన పనులజోలికిఁ బోదయ్యె. పురజను లామె గానమును వినుటకుఁ బ్రీతిది. నము వేనవేలు కృష్ణాలయమునకుఁ బోవుచువచ్చిరి. ఆమెకీర్తి కృమ కృమంబున నుత్తరహిందూస్థానమంతయువ్యాపించుటం జేసి దూరదేశమునుండియు ననేకజనులు వచ్చి యామె గానమును విని భక్తికి సంతోషించి పోవుచువచ్చిరి. ఆనాఁటి ఢిల్లీచక్రవర్తి యామె యసమాన ప్రజ్ఞలను విని తనచెవులు ధన్యములుగఁ జేసికొనవలయునని నిశ్చయిం

చుకొని మహారాజు పట్టపు దేవికరకుతురక యెదుటనిలిచి పాడదనుకొని గోసాయివేషము వేసికొని యొక్క సేవకునితో బయలు దేరి చిత్తూరు నకువచ్చి సాయంకాలమున హిందువులతో గలిసి కృష్ణాలయముఁ బ్రివేశించెను.

పరివేశించి జగన్మోహనమగు నామెరూపమును మనసుకరగించు పాటయుఁ గని విని ఢిల్లీశ్వరుఁడు పరవశుఁడయి యామె యడుగులకు మ్రొక్కి తన జేబులోనున్న యమూల్యమగు రత్నహారముదీసి యామె కిచ్చెను. ఇది యెక్కడిదని యామెయడుగ నతడు స్నానము చేయుచుండ నాకిది యమునానదిలో దొరకినదని చెప్పి యవ్వలకుం బోయెను. ఆదేవియు నతడు చక్రవర్తియని యెఱుగక నిజముగ గోసాయి యనుకొని యా హారము స్వామి కర్పించెను.

రాణాకుంభుఁ డా హారమును జూచి యది చక్రవర్తివద్దనేగాని గోసాయిాలవద్ద నుండునది గాదని నమ్మి రత్నాలవర్తకులకు జూప వారు దానిం బరీక్షించి యది ఢిల్లీచక్రవర్తిదని యానవాలుపట్టి చెప్పిరి. కుంభుఁడు భార్యపై ననుమానపడి భార్యం జంపుమని మంత్రిల కానతిచ్చె. ఆమె మహాపతివ్రత యని యెఱుగుటచే నామె నెవ్వరు జంపరైరి. అనంతరము భర్త కిష్టములేనప్పుడు తాను బ్రితుక గూడదని నిశ్చయించుకొని యాదేవి యర్ధరాత్రిమున నెవ్వరికి దెలియకుండ కోట వదలి యావలకుంబోయి యొకనదిలోబడెను. అప్పుడు భగవంతుఁడు కృష్ణుడే వచ్చి యామెను జావకుండ గాపాడెనట! పిదప నామె బృందావనమున కరిగి భక్తురాలై తన జీవితశేషము నచ్చటనే గడపెను. ఉత్తరహిందూస్థానమున మీరాభాయిచేసిన కృతులు నాబాలగోపాలముగ నిప్పటికిని బాడుచు నామె పేరు శివసా వహింతురు.

అనంతరము కుంభుని చుట్టములగు మార్వారు రాజకుమారు

లలో నొకనికి జాల్వారుదేశపు రాజకూతునిచ్చి వివాహముచేయుట కు బెద్దలు నిశ్చయించిరి. కుంభు డావాతఁ-విని యాకన్యను తానే పెండ్లిచేసి కొనగోరి ప్రీతచుట్టరిక మయినను తలంపక యపకీర్తికి జంకక యాకన్యను బలాత్కారముగా నెత్తుకొనివచ్చి యామెకిష్టము లేకున్నను వివాహము చేసికొనెను. ఈయవివేకకార్య మతని ననేక కష్టములపాలుచేసెను. అదివఱకు గొంతకాలమునుండి గలిసియున్న మీవారు మార్వారు రాజకుటుంబములకు మఱల బ్రిబలవైరము గలిగెను. కొత్తపెండ్లాము మనసున మగనిపై నిష్టములేదు.

ఆమె మొదట మార్వారురాజకుమారుని వలచుటచే నెల్ల ప్పుడు నతనినే ధ్యానించుచు చిత్తూరునకు వచ్చి తనను దీసికొని పో మ్మని వానికి సందేశముల నంపుచు తనహృదయమున మదనానల మిట్లే మండుచున్నదని తెలియజేయుటకు దనమేడపై నొకపెద్ద దీప మును రాత్రిలు పెట్టించుచు వచ్చెను. మీవారు రాజకుమారుఁడు నామెయందే వలపు నిలుపుటచే నామెకొఱకే పరితపించుచు నొక మారు చిత్తూరునకు బోయి కోటలో ప్రవేశించి యామెను దీసికొని పోవుటకు యత్నించెనుగాని యాతనియత్నము కొనసాగదయ్యె.

కుంభుడు కొలువునకు వచ్చినప్పుడెల్ల ముందుగా దనచేతిక త్తి ముమ్మారు తనచుట్టు ద్రిప్పుకొని యేరికివినబడకుండ కొన్నిమాటలు తనలో దాను గొణుగుకొని పిమ్మట గూర్చుండును. ఇదియంతకుమున్ను చాలకాలమునుండి వానికి యభ్యాసము. కుంభుని జ్యేష్ఠపుత్రిడును యువరాజు నగు రాయమల్లుడు తనతండ్రిచేయునట్టి యాపని కేమియ ర్థమో తెలియక తన సందియము తనలోనణచుకొనజాలక సందేహ నివృత్తి జేసికొనదలచి దాని యర్థమేమని తండ్రినడిగెను. తండ్రి దా నికి యర్థమును జెప్పలేదు సరిగదా మీదుమిక్కిలి తనదేశమునుండి తత్క్షణమె వెడలిపొమ్మని కొడుకున కాజ్ఞాపించెను. రాయమల్లుడు విదే

శములం దిరుగుచుండ రాణా చిన్నకొడుకులలో నొకడొక చారునకు లంచమిచ్చి వానిచేదండిని జంపించి తనయన్న గారి కావార్తదెలియక మునుపే తానేగద్దెయెక్కెను. ఆపిత్రదోహి తనపదవి స్థిరముగాజేసికొ నుటకు జుట్టుపక్కల రాజులకులంచములిచ్చి వారిమైత్రిగావించియెట్ట టో దేశము నై దేంద్లుపాలించె. అంతలోరాయమల్లుడు మహాసేన గూ ర్చుకొని తమ్మునిపై నెత్తివచ్చి వాని నొడిసిపుచ్చిపారదోలి తానుసిం హాసనమెక్కెను. తండ్రిం గడతేర్చిన శూరశిఖామణి స్వరాష్ట్రమున నిలువ నీడగానక యప్పటి ఢిల్లీచక్రవర్తి యగుబహవాల్‌లోడి వద్ద కు బోయి వానినాశ్రయించి తనయన్న బారినుండి తన్నురక్షించి రా జ్యాపహరణమును సేయు మనిబ్రతిమాలి యట్లు చేసినచో మీవారు దే శము ఢిల్లికి లోబడునట్లు చేయునట్లును విశేషించి సూర్యవంశప్రదీప కుఁ డగుతాను తనకూఁతును జక్రవర్తి కిచ్చి నిశ్శంకముగా వివాహ ము చేయునట్లును వాగ్దానము చేసెను. చక్రవర్తి వాని చెలిమికిచ్చి గించి సాయముచేయుదు నని యభయహస్తమిచ్చి వానిని సబహు మానముగ నావలకుఁ బంపె. ఆనాఁడు గొప్పవాన కురియుచుండెను. పితృదోహి యగుటయేగాక కులదోహియు దేశదోహియునై గౌరవంబునకు బుట్టిని ల్లయినచిత్తూరురాజవంశమున జన్మించిన కన్య ను గోవుగోసికొని తినుపచ్చితుఱక కిచ్చి వివాహము సేయఁదలంచిన యాచురాత్ముఁడు బ్రితుకఁగూడ దనితలంచి భగవంతుఁడు వానిం జంపబంపినయాయుధమోయనునట్లొక పెద్దపిడుగు వచ్చి గుమ్మముదిగఁ గానే వాని గణచె. పడియున్నయజమానునికడకు సేవకులువచ్చి చూ చునప్పటికి నంతయు మాడినమేనుతో బీనుగయ్యె యుండె. మహా రాణాకుంభునియనంతరమున రాజ్యమునకువచ్చినయాదుష్టునకుబ్రజలు హంత! యనుపేరుపెట్టిరి. హంత యసఁగా జంపినవా: డనియర్థము. అంతియకాని వాని నిజమయిననామ మెవ్వరికిఁ దెలియదు. ఈవృశం

నుఁడు విసుగ డయిపోయినదే మంచి దనిసందోపించి పరిజనులందఱు రాయమల్లుని తమకు రాణాగా నంగీకరించి వానిని గొలుచుచు సుఖించిరి.

పృథ్వీరాజు సాహసములు

మీవారుదేశపు రాణా యగు రాయమల్లునకు సంగుఁడు పృథ్వీరాజు, జయమల్లుఁడు నను మువ్వురు కొడుకు లుండిరి. అందుపృథ్వీరాజు నిరుపమానసాహసుఁడు. మహాతేజశ్శాలి. అతఁడు పదునాలుగేండ్లు వయసుగలిగినది మొదలు పరితికట్టు లెందఱువచ్చినను లెక్కసేయక యాయుధసహాయుఁడై యనేకవీరకర్మముల నొనర్చుచుండెను. మీవారు నండె గాక చుట్టుపక్కలదేశములందుగూడ పృథ్వీరాజు ధైర్యసాహసములకు పెట్టినదిపేరు. అందుచేత నతనియకాలమరణమునకు దరువాత కొన్నివందల యేండ్లవఱకు జనులాతనివీరవిహారముల నెంతోచిత్రముగఁ జెప్పుకొనుచు వచ్చిరి.

పృథ్వీరాజు తనబలము తా నెఱిఁగినవాఁడగుటచే దనకు తరతరములనుండి శత్రువు లయిన మహమ్మదీయులతో జిత్తూరులోని సూరులం గూర్చుకొని యుద్ధసేయుట పండువుగా దలంచుకొనెను. తనయన్న సంగుఁడు తనకన్న శాంతుఁడును వివేకియునైనను అతఁడు సింహాసన మెక్కఁడనియు డానె పింహాసనమెక్కి చిత్తూరు నేలునట్లు బ్రహ్మవాక్కిసినాఁడనియు నతండు బలుమాఱు చెప్పుచుండును. ఒక

నాఁడు పృథ్వీరాజు పినతండ్రి యగు సురేశమల్లుఁడును సోదరులు నుం డగ పైనఁజెప్పినట్లు బలికెను. ఆమాటలు విని సంగుఁడు తమ్మునితో నిట్లనియె:

"తమ్ముఁడా! దేవతల యభీష్టమె చెల్లనిమ్ము. విధినిర్మాణ మట్లున్నయెడల నేను జ్యేష్ఠుఁడ నయినను రాజ్యమును నీనిమిత్తమై విడిచిపెట్టెదను. అయినను మనయూరుబైట వ్యాఘ్రగిరిమీఁదనున్న చారుణిదేవియొక్క యర్చకురాలియొద్దకు బోయి తండ్రియనంతర మున మాలో నెవ్వఁడు రా జగునని మన మడుగుదము. అందుకు సోదరు లంగీకరించి సురేశమల్లునితో వ్యాఘ్రగిరికిం బోయిరి. అ త్తరి నమ్మవారి యర్చకురాలచ్చట లేనందున నామె వచ్చువఱకువా రందు నిలువనిశ్చయించిరి. పృథివిరాజును జయమల్లుఁడు నాయర్చకు రాలి మంచముమీఁద కూర్చుండిరి. సంగుఁడు నేలఁ బఱచిన యొక సివంగిచర్మముపైఁ గూర్చుండెను. శురేశమల్లుఁడు వాని ప్రక్కనే మోకాలు సివంగిచర్మమునకుఁ దగులునట్లు నేలఁగూర్చుండెను. అంత గొంతసేపటి కర్చకురాలు వచ్చుటయు ముందుగా పృథివిరాజు లేచి తమవచ్చినపని నామె కెఱిఁగించెను. ఎఱిఁగించుటయు నామె సంగుని వంకఁదిరిగి యిట్లనియె.

"సివంగిచర్మమే పూర్వము రాజులకు సింహాసనము. దానిని నీవిప్పు డధిష్ఠించితివి గనుక ముందు మీవారు సింహాసనమును నీవ యధిష్ఠింపఁగలవు." అని పిదప సురేశమల్లునివంకఁ దిరిగి యనేకసం వత్సరములు బహుశ్రమల ననుభవించినవెనుక నీకు దేశమును ప్రభు త్వమును లభింపఁగలవు. అవియెట్లనిన నింకఁ గొంతకాలమునకుఁబిత్రృ విహీనుఁ డగునొకరాజకుమారునిఁ పగతుర బారింబడకుండఁ దల్లి సంరక్షించుచుండును. ఆమె కతంబున నీకు రాజరికము లభించు నని మొగమోటము విడిచి పలికెను.

ఆపలుకులు విని పృథివిరాజు మండిపడి పట్టరాని బిట్టలుకయు నీర్ష్యయుఁ దన్నుం బురికొల్పఁ గత్తిఁదూసి సంగునిఁ జంపుటకై వాని మీఁద దుమికెను. అంతలో సురేశమల్లుఁ డడ్డుపడి సంగుని రక్షింప వారలకు మహాకలహము సంభవించె. అయ్యర్చకురాలును మిక్కిలి భయపడి తన్నెక్కడ చంపుదురో యని గుహ విడిచి పారిపోయెను. ఆమెచిన్నగుహ రాజపుత్రుల దూషణభూషణములతో ఖడ్గసంఘట్టనములతోను ప్రతిధ్వనుల నిచ్చెను.

ఆదినమున వ్యాఘ్రగిరికి సమీపమున నొకమఠముయొద్ద రహతూరు వంశస్థుఁడగునొక రాజపుత్రుఁడు గుఱ్ఱముపైఁ జీనువేసుకొని యెక్కడకో పయనమగుటకు సిద్ధముగ నుండెను. అప్పుడు వానియొద్దకు నొకపురుషుఁడు తనగుఱ్ఱమును మిక్కిలి వేగముగాఁబరుగెత్తించుచు వచ్చెను. అతనిశరీరమున నైదు కత్తిపోటులుండెను. వానిగుఱ్ఱము మిక్కిలి యలసటపడి నోట నురగలు గ్రక్కుచుండెను. రక్తమున స్నానముచేసినట్లు వానిదేహమంతయు నెఱ్ఱబడియుండెను. బాణము తగులుటచే నొకకన్ను పోయియుండెను. రహతూరువంశస్థుఁడు నీవెవ్వఁడ వని వాని నడుగ నాతఁడు "నేను రాయమల్లకుమారుఁడగు సంగుఁడను. నన్ను నాసోదరులు చంపనెంచి" రని చెప్ప రహతూరుఁడు వాని కభయమిచ్చి చేయూతయిచ్చి గుఱ్ఱముపైనుండి దింపి సేదదేర్చ నప్పటికి వారియెదుట గుఱ్ఱపుదళము వచ్చుచున్న జాడలుదెపు డు మ్మగుపడియెను. అది చూచి సంగుఁడు "అదె నాతమ్ముఁడు జయిమల్లుఁడు నన్నుఁ దెగటార్చుటకు వచ్చుచున్నాఁడు. పృథివిరాజు సురేశమల్లుఁడు నొండొరులందాఁకి పోరి యలసటఁ జెంది కదలలేక యచ్చటనేయుండిరి" రని పలికెను. రహతూరు వంశస్థుఁ డామాట విని "భయములేదు. ఈమఠములోనికి వారురాకుండ నేను నిలిపెదను. ఇంతలో నీవు నిరపాయముగఁ బాఱిపొమ్మని ధైర్యముఁజెప్పి వాని

నావలకుఁ బంచె. అంత గొంతసేపటికి జయమల్లుఁడు వచ్చి రహతూ
దువంశజునిఁ జూచి "సంగుని మాకప్పగింపవలసిన" దని యడుగ న
తఁడు సంగుఁడు నన్ను శరణుజొచ్చెగావున నతని నప్పగింపనని నిర్భ
యముగా బలికెను. అప్పుడు జయమల్లుఁడు "అట్లయిన మేమేవానిని
బట్టుకొనెద" మని మఱమున బ్రివేశింపఁబోవ రహతూరుఁడు కోపా
యత్తుఁడై కత్తిఁదూసి జయమల్లుని వానిసేనను లోనంజొరనీయక
నిరోధించె. అంతట కొండొకసేపువఱకు సందడికయ్యంబు జరుగ శ
రణాగత బిరుదమును బూనిన రహతూరుఁడు ప్రాణములు విడిచెను.
అతఁడు గూలిన వెనుక జయమల్లుఁడు మొదలగువారు మఱమున జొ
చ్చి యందు సంగునిఁగానక యతఁడు మఱల తప్పించుకొనిపారిపోయె
నని విషాదము నొంది చనిరి.

ఈవార్త రాయమల్లునకుఁ దెలిసినతోడనే యతఁడు పృథివి
రాజును మందలించి జీవాట్లుపెట్టి యిట్లనియె. "నా గారపు కొడు
కగు సంగుని నాకు దక్కనీయక దుండగీడ వైతివి. పాపము వాఁడు
నీకు వెఱచియేగదా నిలువనీడలేక యడవులఁ గొండలఁ గుమ్మరు
చున్నవాఁడు, నీమొగముఁ జూడరాదు. నావద్దనుండి లేచిపొమ్మ్ము
పోయి నీవెప్పుడు పే రాటములే కోరుచుందువు గావున యెందేని
పోరులు సలుపుచు బ్రితుకుము."

అభిమాన ధనుఁడగు పృథివిరాజు తండ్రిపలుకులు విని
రోషముఁ బెంది తనగాయములు కుదిరిన వెనుక తండ్రివద్ద సెలవు
గైకొని యొక గుఱ్ఱము నెక్కి యైదుగురు సేవకులను వెంటఁ గొని
తనయాయుధముల సంగ్రహించుకొని తాను గొప్పగార్యములఁ జేసి
పరిసిద్ధుఁ డైనప్పుడు కాని మరలఁ దండ్రియింటికి రాఁగూడదనినిశ్చ
యించుకొని యిల్లు విడిచి విదేశముల పాలై పోయెను.

రాజస్థానమున గద్వారను చిన్న దేశము కలదు. దానినిఁ

బూర్వము మీనవంశజు లగు రాజు లేలుచుండిరి. చిత్తూరురాజు లా దేశమును మీనకులజులవద్దనుండిజయించి పుచ్చుకొని తమపాలనలో నుంచిరి. రాయమల్లుని సోదరుఁడు మీవారుపాలించిన కాలమున గద్వారుసంస్థానము మీవారునకు లోఁబడక స్వాతంత్ర్యము నొం దెను. రాయమల్లు మఱల దానిని లోబఱచుకొనలేకపోయెను. పృథి విరా జిల్లువిడిచి క్రిమక్రిమముగా నాదేశమును జేరెను. అతఁడు పోవునప్పటి కాదేశమునం దంతట బందిపోటుదొంగలునిరంకుశవర్త నులయి పట్టపగలు దోఁపుడులు చేయుచు చేలరేఁగియుండిరి. మీన వంశజుఁ డొకఁ డాదేశమునకుఁ దానుఁ బ్రభువునని చెప్పుకొనుచుం డును; కాని యతని యధికారము పేరునకు మాత్రమే. రాయమల్లుఁ డాదేశమున నతని యధికారము స్థాపింపలేకపోవుటయేగాక దొంగల దార్జన్యమయిన నడపలేక పోయెను. పృథివిరాజాదేశమును జయించి మఱలఁ దనతండ్రి కర్పింపవలయు ననిని నిశ్చయించుకొని యేదేని యుపాయము దొరకకపోవునా యని ముఖ్యపట్టణమునకుఁ బోయెను. ఇంతలో నతనివద్దనున్న ద్రవ్యమంతయు వ్యయ మయ్యెను. అతని యనుచరు లతనికన్న నిరుపేదలై యుండిరి. తన యనుచరులకుం దనకు నొకపూట బసయు నన్నమును సమకూర్చుకొనుటకుఁదనవ్రేల నున్న వజ్రపు టుంగరము గొదువపెట్టుటఁ దప్ప గత్యంతరము కానఁ బడదయ్యె. అతఁ డాయుంగరమును దీసికొనిపోయి ఓజుఁ డనునొక వర్తకునికిఁ జూపి దానిమీఁద కొంతసొమ్మడిగెను. దైవవశమున నావర్తకుఁడు మును పాయుంగనమును పృథివిరాజున కమ్మిన యతఁడే యయ్యెను. ఆవణిజుఁ డాయుంగరమును, రాజకుమారుని గుర్తుపట్టి తదృత్తాంతము వినఁగోర పృథివిరాజు తనసంకల్పమును మర్మము విడిచి యతనితోఁ జెప్పెను. అది విని వర్తకుఁడు సంత సించి యుపాయముచే గద్వారుదేశము ననాయాసముగ గెలువవచ్చు

నని యతనికిధైర్యము చెప్పి వానికిం దోడ్పడ నెంచెను.

అనంతరము పృథివిరాజు నేర్పరియగు నోజును యాలోచనము విని మారువేసము వేసికొని యూరుపేరు దెలియనీయక తన యను చరులతోఁ గూడి యచ్చట మీనవంశపు రాజునొద్ద కొలువునకుఁ గుదిరి వానికి మిక్కిలి విధేయుఁడై భక్తిశ్రద్ధలతోఁ బరిచర్య సేయు చుండెఁ. ఇట్లుండ నొకనాఁడు పండుగ రాఁగా మీనరాజు నమ్మికగల తనబంట్లఁ గందఱకు సెలవిచ్చెను. పృథివిరాజును వానికడ సెలవుఁ గైకొని తన యనుచరులనుమాత్రము కోటలో రాజువద్ద నిలిపితాను పండుగసౌఖ్య మనుభవింక యూరుబైట చెట్లచాటున దాఁగు కొనెను. అంతలోఁ గోటలోఁ పృథివిరాజుచే విడువఁబడిన సేవకు లైదుగురు పరివారశూన్యుఁడై యొంటిగనున్న మీనరాజుపయింబడి వానిం దుదముట్టింపఁ దలంపఁ నతఁడు ప్రాణభీతుఁడై గుట్టుమునై నెక్కి కోటవెలువడి యూరుబైట కొండలలోఁ దలఁదాచుకొనుటకుఁ బారిపోవుచుండెను. అతఁడు వచ్చు దారిలోనే చెట్లచాటును దాఁగి యున్న పృథివిరాజు తనపన్నినకుట్ర నిర్విఘ్నముగ నెరవేఱినందుకు సంతసించి పఱుగెత్తుచున్న మీనరాజును బట్టుకొని బల్లెముతోఁ బొడిచి వాని కష్టము నంతము నొందించెను. పిమ్మట మీనరాజు పరిజనులు కొంతయాగడముసేయ పృథివిరాజును వానియనుచరు లును వారినోడించి పట్టణము పరశురామప్రీతిఁ గావించి దేశమును స్వాధీనముఁ జేసికొనిరి పృథివిరాజు తానప్పుడు సర్వస్వతంత్రుఁ డయ్యు నాదేశమునకు రాజగుట కిష్టలేక యోజుని దానికిఁ బాల కునిగాఁ నియమించి తనతండ్రిపేరనే పాలింపుమని వానికిఁజెప్పి తన కక్కడ కాలు నిలువకపోవుటచే ననేక సాహసకార్యముల నింక నొనర్చి ప్రఖ్యాతిం గాంచవలయు నని గిద్వారు విడిచి యనుచరసమే తుఁడై యన్యదేశములకుఁ బోవ నిశ్చయించుకొనెను.

ఆకాలమున మీవారురాజ్యమునందలి బదనూరు పట్టణము లో రాజ్యభ్రిష్టుఁడైన యొకరాజపుత్రప్రభు వుండెను. అతని రాజధాని తోడా యనుపట్టణము అతఁడొకతురకరాజువలన జయిం పఁబడి యూరువిడిచి తల దాఁచుకొనుటకు బదనూరునకువచ్చి మరలఁ దనరాజ్యమును దాను సంపాదించుకొనుట కనేకపర్యాయములు సేవ కులఁ బంపి విఫలప్రయత్నుండై యూరకుండెను. ఆరాజునకు తారా భాయి యనునొక చక్కని కూఁతురు గలదు. ఆబాలిక సూర్యరశ్మి రాని యంతఃపురముల గూపస్థమండూకమువలెఁ బడియుండుటకిష్టము లేక ఘోషావిడిచి విల్లువంచుటయుఁ గత్తిదూయుటయు గుఱ్ఱపు సవారు చేయుటయు పౌజులం గూర్చుకొని కయ్యములు నడపుటయు నేర్చి తండ్రినిమరలరాజ్యప్రతిష్ఠితునిఁజేయ నిచ్చగించె ఆవన్నెలాడి చక్కఁదనమును సాహసమును విని జయమల్లుఁడు తన కా కన్నియ నిమ్మని తండ్రికి సందేశ మంపెను. అమెతండ్రి యీమాట కుత్తర మును దానియ్యక యీపని కూఁతురుమీఁదనే పెట్టగా నామె నాతండ్రి కెవడు మరల రాజ్యము సంపాదించి యిచ్చునో యతఁడే నాపాణిగ్రహణము సేయుగాక" యని యుత్తరమిచ్చెను. జయమ ల్లుఁ డట్లుచేయుదునని ప్రతిజ్ఞాపత్రికవ్రాసి నమ్మిక యొడమునట్లు సం చరించి తారాదేవినిం జూడగోర నామెతండ్రి దాని కంగీకరించె వారుభయులు పరస్పరసందర్శనము చేయువేళ జయమల్లుఁడు తన కా కన్నియ చక్కఁదనమును మా చి పరవశత్వముఁజెంది మతిభ్రిష్టుఁ డైటచేతనో లేక రాజపుత్రు లందఱు మైకమునిమిత్తము దారివు నల్లమందు మద్ద తు మితిమీరఁ దారివుటచేతనో యీమె గౌరమునకుఁ దనగౌరవము నకుఁ దగనట్లు వర్తించి యీబాలిక నవమానించె. వెంటనే యభి మాననిధియగు నామెతండ్రి ఖడ్గపాణియై వచ్చి జయమల్లుని నిలుచు న్న వానిని నిలుచున్నయట్లె ఖండించివై చె.

జయమల్లుని మరణవార్తలు రాయమల్లు మహారాజునకుఁ దెలిసినప్పుడు వాని కొలువునందున్న రాజపుత్రు లనేకులు కోపోద్దీపితులై తారాదేవితండ్రినిం దెగటార్చి పగదీర్చుకొనక తప్పదని రాణాతో విన్నవించిరి. రాణా వారిని వారించి యిట్లనియె. రాజ్యమును గోల్పోయి నిలువ నీడలేక మనయండనుండి యెట్టెటో కాలక్షేపము సేయుచున్న యారాజున కంత యవమానము చేసినవాఁడు నాకొడుకైనను జావవలసినవాఁడే, మానరక్షణమునకై యీసాహస మొనర్చిన యారాజుశౌర్యమునకు మెచ్చి బదనూరుభూముల నతని బహుమానములుగ నిచ్చుచున్నాను.

అంత గొన్ననాళ్ళకు పృథివిరాజు తనసోదరుని మరణమును తారాదేవి యొనర్చిన ప్రతిజ్ఞయు విని సత్వరంబుగబదనూరునకువచ్చి తన్ను వివాహమాడు మని యామెనడిగెను. తనతండ్రిని రాజ్యభ్రష్టితుఁజేయువానినేగాని వివాహమాడ నని యామె యెప్పటియట్లు పలుకుటయుఁ బృథివిరాజట్లు చేయుదునని శపథముచేయవానిసాహసములయందు నమ్మిక గలిగి తారాదేవినిచ్చి యామెతండ్రి యతని వివాహముచేసెను. వధూవరు లిరువురును తోడాపట్టణమును బట్టుకొనుటకు సమయము వెదకుచుండిరి. అంతలో తురకల మొహరము పండుగ వచ్చెను.

తురకరాజువాసిసైనికులుచుట్టములునానందపరవశులై యుత్సవములం జూచుచుండిరి. పండుగ కడపటిదినము నీళ్ళంబడిన వెనుక వీరులను శవాకారముగఁగట్టి తురకలు నాలుగువీథుల మొగలోబెట్టి వారియాచారప్రకారము దుఃఖించుచుండిరి. జను లనేకులు గుంపులు గూడి యావినోదమును జూచుచుండిరి. అప్పుడు గంభీరాకారములును చిత్రవేషములుం గలిగిన ముప్పురు మనుష్యులాగుంపులో గానఁబడిరి. తురకరాజు తనమేడమీఁదనుండి యాయుత్సవమునుజూచుచు

కొత్తమనుష్యులపై దృష్టినిలిపి వారెవ్వరని పక్కవారి నడిగెను. ఆమాటలు వానినోటినుండి కడదేరకమునుపె రివ్వురివ్వున యొక బాణ మాగుంపులోనుండి వెడలి నిలుచున్న యారాజును గుభాలున నేలంబడవైచి శవముగఁజేసెను. అంతట నగరమంతయుఁ గళవళము పుట్టెను. ఉత్సవముఁ జూడవచ్చినవారు నిర్విణ్ణులై పరుగెత్తిరి. మ్లేచ్ఛసైనికులు యదాయదలైరి. అకొత్తమనుషులు మువ్వురు పృథ్వీ రాజు తారాదేవి వారిసేవకుఁడుదక్క మరొకరుగారు. వారు వచ్చిన పని నిర్వహింపఁబడినదిగదాయని యూరుబైటకుఁ బోవుచుండిరి. అప్పుడు కొందఱుమ్లేచ్ఛసైనికులు ధైర్యముఁదెచ్చుకొని వానిరిచటు మ నారంభించిరి. అమువ్వురు వారిని లెక్కసేయక చనుచుండ నగర ద్వారముపద్ద కొండవంటి యొకయేనుఁగు వారికడ్డమువచ్చె. తోడనే తారాదేవి యొరలోనుండి ఖడ్గము నూడఁబెఱికి రుళిపించి తొండ మును నఱికి యేనుఁగును పీనుఁగును గావించె.

అనంతర మామువ్వురు నూరుబైట సిద్ధముగానున్న తమసై న్యముంగలసికొని యనాయకమై యరాజకమైన మ్లేచ్ఛసైన్యము పయింబడి దానిం జెల్లాచెదరుగాఁజేసిరి. కాలికొలఁది పరుగెత్తినవా రు తక్కఁదక్కిన మ్లేచ్ఛులుహతులైరి. తారాదేవియొక్క మనోరథ ము సంపూర్ణముగ సఫలమయ్యె. తోడానగర మామెతండ్రి స్వా ధీనమాయె. సాటితురకరాజునకు జరిగిన పరాభవమునుపిని యజమా రును బాలించుచున్న మ్లేచ్ఛపృథ్వీరాజును దండింపవలయు నని నిశ్చయించుకొనెను. ఆవార్తవిని పృథివిరాజు వాఁడు తనమీది కివచ్చువఱకుఁ గనిపెట్టికొనియుండక తానే వానిమీఁదికి ముందుగ యుద్ధమునకు సిద్ధమయి సైన్యముం గూర్చుకొని తనజాడ వారెఱుం గకుండ నడిరేయి పయనముజేసి యుదయమగునప్పటి కాయూరుఁ జేరి వారిడెంబుల నోడించి కోట నొక్కపూటలోఁ బట్టుకొనియె.

రాయమల్లుఁడు తనకుమారుని మహాసాహసములు విని యా నందపరవశుఁడై వానిం దనసన్నిధికి రమ్మని వర్తమానమంపె. జయ మల్లుఁడు కులమునకు పరాభవముఁదెచ్చి దుర్మరణము నొందుటయు సంగునిజాడ యొక్కింతయుఁ దెలియరాకుండుటయుఁ దలంచి రాయ మల్లుఁడు పృథ్వీరాజొక్కఁడే తనకుం గొడుకని యెంచి చిత్తూరునకు రావించి వానిని సబహుమానముగా నాదరించె. పృథ్వీరాజు తం డ్రికి విధేయుఁడై యుండఁదలంచెను కాని, వానికిఁ జిత్తూరునగరమున శూరకర్మములుమాని సోమరియై భోగపరాయణుఁడై యుండుట కిష్ట ము లేకపోవుటచే తనయిచ్చవచ్చిన తెఱంగున వీరవిహారము సాము టకు మీవారుదేశమున పడమటిభాగమునన్న కమల్‌మియర్‌కోట లోఁ గాఁపురముచేయఁదలంచి యచ్చటికిఁబోయెను. ఆకోట యిప్పు డు మిక్కిలిపాడుపడియున్నను మిగిలినభాగములు జూచువారికి దాని తొంటిగొప్పతనము తెలియకపోదు. దృఢమయిన ప్రాతిగోడలు మహోన్నతములయిన గోపురములు బురుజులు మంచిమంచి మేడలు గలిగి యాకాలమున నది సకలసౌఖ్యనిధానమై శత్రుదుర్భేద్యమయి యుండెను. పృథ్వీరాజందు భార్యాసమేతుఁడై వసియించి దుష్టుల దండించుచు దొంగలనడఁచుచు హాయిగనుండె. రాజపుత్రులనేకు లా మహావీరునిఁ గొలుచుటకువచ్చి యాతఁడు చిచ్చుఱుకుమన్న నురుకు టకు సిద్ధముగనుండిరి. ఇట్లుండి పృథ్వీరాజొకనాఁడు తండ్రిని దర్శిం చుటకు చిత్తూరునకువచ్చెను. అప్పుడు రాయమల్లుఁడు మాళవరాజు యొక్క సేవకునితో మిక్కిలి చనువిచ్చి తనగౌరవమునకు దగనట్లు వానితో మాటలాడఁజొచ్చె. ఆసంభాషణమువిని పృథ్వీరాజు సేవ కుఁడు చనినవెనుక తండ్రినిఁబిలిచి యట్టినీచుల కంతచనువిచ్చి మాట్ల లాడుట రాణావంటివాని కనుచితమనియు నాఁడుజరిగిన సంభాషణ ము తనకేకాక రాజబంధువుల కందఱకు నలుకపుట్టించినదనియు నట్టి

చనువులింక నియ్యఁగూడదనియుఁజెప్పెను. రాయమల్లుఁ డామాటలు విని కుమారునితోఁ "నాయనా! నీవు మహాసాహసుండవు. రాజులం బట్టి బంధింపఁగలవు. నాకంత పరియోజకత్వములేదు. నేను చుట్టుపరి కక్కరాజులతోఁ మంచిమాటచేసికొని యెట్టెటో నారాజ్యముఁ గాపా డుకొనుచున్నాఁడ" నని పరిత్యుత్తరమిచ్చెను.

పృథ్వీరా జదివిని తండ్రికి మాటలతోఁ నుత్తరమియ్యక వెం టనే యచ్చోటువాసి తననెలవునకుంబోయి యొకసేనంగూర్చుకొని మాళవదేశముపై దండువిడిసె. మాళవరాజు వాని దౌర్జన్యమునకు సైపక మహాసేనాసమేతుఁడై వేశ్యాంగనల యాటపాటలు హొగ్గ డల హెచ్చరికలు వందిమాగధుల కైవారములు సెలంగ మహేం ద్రివైభవముతోఁ గయ్యమునకు బయలుదేరెను. ఈమహాసేన యొ కనాటిరేయి యొకచోవిడిసియుండి సంగీతసాహిత్యములతోఁ మహా కోలాహలముచేయుచుండ రాజుగుడారమునకుసమీపమున పెద్దకలకల ముపుట్టెను. అదియేమగుననికొందఱుచూచునప్పటికిశూరశిఖామణులు కొందఱాయుధపాణులై గుట్టములనెక్కి శిబిరముంజొచ్చినిర్భయముగా రాజున్నకడ కరుగుచుండిరి. ఆకస్మికముగా శత్రువులు పయింబడుట చే మాళవసైనికులు నిశ్చేష్టులై పగతురను నిలువరింప నేరకైరి. అప్పుడు పృథ్వీరాజు సింగపుంగొదమవోలె మాళవరాజున్న గుడార ములోనికి దుమికియామహారాజుం జెరబట్ట వానిసైనికులు రిచ్చవడి చూచుచుండ వానిం గొనిపోయెను. అంతఁ గొంతవడికి మాళవసై కులు తెచ్చివాటునుండి మేలుకాంచి యాయుధముల సంగ్రహించి తమరాజును విడిపించుటకు పృథ్వీరాజు వెన్నంటి తఱుమజొచ్చిరి. ఆ సైనికులు తనకుఁ గూతవేటుదూరంబునకు వచ్చినప్పుడు పృథ్వీరాజు వారిని వారించి సమీపమునకు రావలదనియు సాహసించి రాజును విడిపించుటకు వచ్చిరేని రాజు నప్పుడ పొడిచి చంపెదననియు రాక

నిలిచినపక్షమున రాజున కేయపాయమును సేయననియు మాళవరా జును తనజనకుని పాదములపయిం బడవైచి మఱల వానిని విడిచిపు త్తుననియు వారికి సందేశమంపెను. ఆమాటలువిని మాళవసైనికులు వెనుకకుం జనిరి.

పృథ్వీరాజు మాళవేందుని దీసికొని చిత్తూరునకుఁ బోవునప్ప టికి రాయమల్లుఁడు కొలువుదీర్చియుండె. వీరగసావతారుఁ డగుకొ డుకును బిక్కమొగముతోనున్న మాళవపతినిఁ జూచి రాయమల్లుఁ డు మాళవపతి నదివరకెన్నఁడు జూచియుండమి నతఁడెవ్వరని కొడు కుం దఱచితఱచి యడిగెను. కొడుకు తండ్రితో "నీతఁడెవ్వఁడో నేను చెప్పను. తొల్లి మిక్కిలి చనువుతో మ్రొతో మాటలాడిన యాసేవ కునిం బిలిపింపుఁడు. అతఁడే చెప్పఁగలఁ" డని పలికెను. రాణా యా సేవకునిం బిలిపించి యతఁ డెవ్వఁడని యడుగ నాతఁడు మహేంద్ర వైభవుఁడగు తనయేలిక యంతటి దశలో నుండుట గనుంగొని తెచ్చి వడి నోట మాటరాక యెట్టకేల కతఁడు మాళవేందునిఁ డని రాణా తో విన్నవించెను. రాణాయును వాని సామాన్యత ట్లూహరింపక రాజునకుఁ దగుగౌరవముతో నాదరించి చిత్తూరులోఁ గొన్నిదినము లుంచి వానివద్దనుండి కప్పము గ్రహించి లోఁబఱచుకొని సబహు మానముగ విడిచిపుచ్చె. పృథ్వీరాజు తండ్రికి తనపరితాపముఁ జూప గలిగెగదా యని సంతసించి మఱల కమలమియరుకోటకుం జనియె ఇట్టిశూరకర్మాల పృథివిరాజవలీలగా ననాయాసముగఁ జేయుచుండును గాని వానికై పెద్దప్రయత్నముఁ జేయనక్కరలేదు.

పృథివిరాజు కమలమీయరుకోటకుఁ బోయి కొన్నిదినము లుండునప్పటికి వాని పినతండ్రి యగుసురేశమల్లుఁడు రాణాపై తిరు గబాటు చేసి యుద్ధమునకు సిద్ధమయ్యెను: పూర్వము చారుణీదేవి యర్చకురాలు తనకు ప్రభుత్వము రాజ్యము వచ్చునని చెప్పినమాట

మనసులో నుంచుకొని సురేశమల్లుఁడది యెంతకాలమునకు సఫలము కాదయ్యెనని వగచి సాహసేలఁట్లు! యనుమాట నమ్మి భుజబలము చేత రాజ్యము సంపాదింపఁదలఁచి తనసోదరుఁడును మహారాణాయు నగురాయమల్లునిమీఁద గతి కట్టెను. రాణాకు మున్నుమిక్కిలినమ్మి కము గలవాఁడును దగ్గరచుట్టము నగు సారంగదేవుఁ డనురాజ పుత్రుఁడు రాజద్రోహియై సురేశమల్లునితోఁ జేరెను. వారిరువురుం గలిసి మీవారు దేశముంజొచ్చి గ్రామంబుల దోఁచుకొని గృహంబుల పరశురామప్రీతి గావించి కొంతదేశము నాకర్షించిరి. రాయమల్లుఁడు తనసైన్యంబులం గూర్చుకొని వారిపై నడచి యెదుర్కొని సంకుల సమరము గావించి తాను నొక్కసామాన్యపుజోదువలెపోరియిరువది రెండుగాయములఁ దిని యేమియుఁ జేయలేక యుండెను. అప్పుడు రాయమల్లుని సైన్యము పగతురచేత నిర్మూలింపఁబడుటకు సిద్ధముగ నుండెను. అంతలో పృథివిరాజు వచ్చి తండ్రిసేన నిర్మూలింపఁబడ కుండఁ గాపాడెను. గాని శత్రువులను పరాజయము నొందింపలేదు.

ఉభయులసేనలు నొండొంటికి తీసిపోక వెనుకంజ యిడకచావు నకు వెరువక రాత్రులాయుధములమీఁదనే బవ్వళించుచు నెప్పుడు దెల్లవారు నెప్పుడు పోరుసేయఁ గలుగునని యువ్విళ్ళూరుచు దినము లం బుచ్చుచుండిరి. అట్లుండ నొకనాఁడు రాత్రి సురేశమల్లుఁడు మంచముపైఁ బండుకొని వ్రణవైద్యుఁ డగునొక మంగలివానిచే గాయముల గుట్టించుకొనుచుండెను. అప్పుడు పృథివిరాజు మెల్లమెల్ల గ శిబిరముంజొచ్చి సైనికులచేఁ జిక్కకుండ పినతండ్రి గుడారమునకు వచ్చి వానికట్టెదుట నిలిచెను. వానింజూచి సురేశమల్లుఁడు భయవి స్మయములతో బలిమిని లేచెను. లేచునప్పటి కదివరకు కుట్టినగాయ ములన్నియుఁ బటాలున బిగిలి నెత్తురులం గ్రిక్కఁజొచ్చె. పృథివిరా జు వానిసంభ్రమము వారించి భయములేదని సేమమడిగెను. సురేశ

మల్లుఁడును "నాయనా! సుఖముగానున్నాను. నీరాకచే మఱింత సుఖము గలిగినది సుమీ" యని కుమారునకుఁ బ్రత్యుత్తరమిచ్చెను. పిదప పృథివిరాజు "నేనుమిక్కిలి యాఁకలిగొనియున్నాను నిన్నెప్పుడు చూతునోయెట్లుచూతునో యని బెంగగొని మాతండ్రినైనం దర్శింపక యన్నమైనం దినక నీతావునకు వచ్చితిని. నాకించున యన్నము బెట్టింపు"మని పినతండ్రిని బ్రార్థించె. సురేశమల్లుఁడు నన్నము తెప్పింప పగలెల్ల నొకరి పాణంబుల నొకరుదీసికొనుటకై పర్యత్నము చేసిన యారాచకొడుకు లిరువురు నారాత్రి జుట్టరికము నెయ్యము మెరయ కలసి మెలసి భుజించిరి. అనంతరము పృథివిరాజు పినతండ్రితో "రేపు మన కయ్యమును ముగింపవలయు"నని పలుక "నాయనా! పెందలకడ రమ్మ్ము పో"మ్మ్మని సురేశమల్లుఁడు బదులుచెప్పి వానింబుచ్చె.

మరునాఁడుదయమున యుద్ధమారంభ మయ్యెను. ఆకయ్యము న నెప్పటియట్లు పృథ్వీరాజే జయమునందె. సారంగదేవుఁడును సురేశమల్లుఁడును యుద్ధభూమివిడిచి పలాయతులైరి. పృథ్వీరాజు వారిం డరుముకొనిపోవ నెడనెడ చిన్నచిన్నపోరాటంబులు జరుగుచుండెఁ. వానిలోసయిత మెప్పుడు పృథ్వీరాజే విజయమునందుచువచ్చె. ప్రళయాంతకునిఁబోలు రాచకుమారునిదాడి కోడి సురేశమల్లెట్లకేలకొక యడవిం జొచ్చి యందు నట్టనడుమ దుర్భేద్యమగు నొకప్రదేశము నెలవుఁగా జేసికొని పగతురకు తమజాడలు తెలియ వనుకొని యచ్చటనుండెను. అట్లుండ నొకనాఁటి రేయి నిశ్శబ్దమైన యడవిలో కత్తులరాపిడిచప్పుడువినంబడియె. అదివిని సురేశమల్లుఁడు మాయన్నకొడుకు వచ్చినట్లు తోఁచుచున్నదని యింక నేమోచెప్పఁ బోవుచుండఁగనే పృథ్వీరాజు సపరివారముగ వానిముందరకు దుమికి ఖడ్గముతోఁ బినతండ్రి నొక్కయేటు వేయుటయు సారంగదేవుఁడు

వానికడ్డమువచ్చి సురేశమల్లుఁడు గాయములచేఁ బీడితుఁడై కదలలేక యున్నవాఁడు. తొల్లి యిరువదిదెబ్బలకైనను సరకుసేయని యీ శూరుఁ డిప్పుడొక గుద్దుకైన నోపలేడు గావున నవధ్యుఁ డని పలికె. అప్పుడు సురేశమల్లుఁడు నేను పోయిన నాయన్నకొడుకు చేతిలోనే గదా యని పృథ్వీరాజువంకఁ దిరిగి కుమారా! కయ్యము మాను ము. నీవు నన్ను జంపినది యొక లెక్కలోనిది గాదు. నాకుఁ గుమారులు కలరు వారు రాజపుత్రి లగుటచే వాఁకి సాయసఁప త్తులు గలుగును కాని మేము నిన్నేచంపుట సంభవించినయెడల చి త్తూరుగతి యేమగునో? నిన్నుజంపి నేనెల్లకాలము లోకనిందపాలు గావలసివచ్చు" నని వీరపురుషోచితముగఁ బలికెను. దయనీయముల కు పినతండ్రి పలుకులు విని పృథివిరాజు హృదయము గరుగఁ గత్తు లారలో నుంచుడని తనసైనికుల కానతిచ్చెను. పిమ్మట పినతండ్రి యుం గొడుకును నొండొరుల బిగ్గగౌగిలించుకొనిరి. తోడనే నిరుబల ములు తమతమప్రాతపగలు కొండొకతడవు మరచి మరల కలసిమెల సి కూరుచుండి యిష్టగోష్ఠిం బ్రివర్తిల్లిరి.

అనంతరము పృథ్వీరాజు పినతండ్రిని జూచి "అయ్యా! నేనువ చ్చునప్పటికి మీరేమిచేయుచుండి"రని యడిగెను. చేయుట కేమి యున్నది, ఉన్నమట్టుకు దిని యుబుసుపోక పిచ్చపాడి చెప్పుకొనుచుం టిమని సురేశమల్లు డుత్తరమిచ్చెను. "కాని నీజాడ లరయుటకయి నేను విశ్వప్రయత్నము చేయుచుండుట నీవెఱిఁగియు నింత యజాగ్ర త్త తోనేలయుంటి"వని మరల గుమారుఁ డడుగఁ బినతండ్రి యిట్లనియె. "నాయనా! నే నేమి చేయగలను? నీవు నన్నెక్కడ కాలూది నిలువకుండ దఱుముచుంటివి. నే నెచ్చటనైన తలదాచుకో వలయునుగదా! అందుచే నిచ్చట నుంటి" నని సురేశమల్లుఁడుప్రత్యు త్తర మిచ్చె. ఆరాత్రి యట్లుగడపి మఱునాఁడుదయమున పృథివిరాజు

పినతండ్రినిజూచి యచ్చటకు సమీపమున నున్న భవానీదేవాలయ మునకు దనతోవచ్చి యాదేవికి బలి సమర్పింపు మని యడిగెను. సురేశమల్లుఁడు లోకానుభవ మెఱ్ఱింగినవా డగుటచే పృథివిరాజు దన కీనెపమున నేదేని యపాయము సేయునని యనుమానించియో యం తకుమున్న కొన్ని నెలలనుండి తెరపిలేక పోరులుసలుపుచు గాయము లచే బీడితుఁడై కదలజాలకయో పృథివిరాజును జూచి క్రిందటి రాతిరి తగిలినగట్టిదెబ్బకే తాను కదలజాల కున్నవాఁడనని వంకపెట్టి తనబదులు సారంగదేవునిం గొంపొమ్మని యొత్తి పలికెను.

ఎవరువచ్చినను మంచిదేయని పృథ్వీరాజు సారంగదేవుని దన వెంట నాలయంబునకుం గొంపోయి యచ్చట వానింజంప నుంకించు టయు నావీరుడును పృథివిరాజునకులొంగక కొంతసేపు పోరొనర్చి తు దకు వానిచేత హతుఁడయ్యెను. తొల్లిమీవారు రాజులలో మొట్ట మొదటివానికి నపరిహతమగు ఖడ్గము బ్రిసాదించిన యామహాదేవి కి బృథివిరాజు భక్తి మెరయ సారంగదేవుని తల బలిగా సమర్పించి తండ్రికిఁగల ప్రీతిపగ దీర్చికొని సంతుష్టాంత రంగుఁడయ్యె.

సారంగదేవుని దుర్మరణవార్తలు విని సురేశమల్లు డేదియో నెపముపెట్టి యన్నకొడుకుతో జనకపోవుట చాలమేలయ్యెనని సంత సించి గుఱ్ఱమునెక్కి ప్రాణభయంబున నచ్చోటు విడిచి సపరివార ముగ నొండొకయెడకు బోవదలంచి మున్ను తానుజయించి యాక్రమించిన భూములకుం జనియె. ఆభూములలో నిరపాయముగ దాను నన్నినాళ్ళనుండి పగతురబారి కోడి తానందు నిలువలేనప్పుడు తనభూములు రాణాకు దక్కనిచ్చుట కిష్టము లేక సురేశమల్లుఁడు రాజుకన్న బలవంతులు బ్రాహ్మణులేకదాయని నమ్మి వారికి దాన మిచ్చినమాన్యములు రాజు మరల గ్రహించుటకు భయపడునని యాభూములను వారికి దానమిచ్చి తానెందేనిం జనియె రాణా

సురేశమల్లుఁడు చేసిన యాపనికి గోపోద్దీపితుఁడయ్యు బ్రాహ్మణ క్షేత్రములను మరల గ్రహించినచో దానును దన వంశస్థులును నఱువదివేల యేండ్లు నరకకూపముల బాధపడవలయు ననినమ్మి యాబాధలు పడుట కిష్టములేక బ్రాహ్మణుల జోలికి పోవక యొక దండముపెటి యూరకుండెను.

అనంతరము సురేశమల్లుడు మీవారు శాశ్వతముగ విడిచి దక్షిణాభిముఖుఁడై చని యడవుల కొండల గుహ్మరుచుండ నొక్కనాఁడొక యాఁడుమేక తనపిల్లను తోడేలు కబళింపకుండ సంరక్షించు చుండగా జూచితొల్లిచారుణీదేవి యర్చకురాలు తనకు జెప్పిన భవిష్యద్వృత్తాంతంబు జ్ఞప్తికిం దెచ్చుకొని యాసమయ మిప్పుడు వచ్చినదని యామేకను బిల్లను తోడేలు బారినుండికాపాడి యాపాంతములందె చరియించుచు మెల్లమెల్లగ నచ్చటి యాట వికుల లోబరచుకొని చుట్టుపక్కలదేశ మాక్రమించుకొని దేవల యనుగ్రామము దనకు నివాసముగ జేసికొని యం దొకకోట గట్టి రాజై తన జీవితశేష మచ్చటనే గడపెను దైవయోగమున సురేశ మల్లుడు తాను చిత్తూరునకు దొంగయైనను యచ్చటం బుట్టిబెరిగిన వాఁడగుటచే నాపట్టణమందును మీవారుదేశమునందును ప్రేమము విడువజాలక తానాపురమందభిమానము గలవాఁ డగుటయేగాక యెల్లయపుడు చిత్తూరునే మాతృస్థానముగ నెంచుకొనవలసిన దని తనకొడుకుల కవసానకాలమున జెప్పిపోయె. ఆమాటలయందు వాని కొడుకులకు విశ్వాసముంచుటచేతనే చిత్తూరున కగ్గురుచక్రివర్తివలన మహోపాయము వాటిల్ల రాణా యపాయోజకుఁడై చావునకు వెఱచి యిల్లుదూరినప్పుడు సురేశమల్లుని తనయులలో నొకండు చిత్తూరు నిమిత్తము తనప్రాణములు ధారవోసె.

ఇట్లు పినతండ్రిని స్వదేశమునుండి పారదోలి యనంతరము

పృథివిరాజుతనయన్నయగు సంగుడప్పటికినిజీవించియున్నవాఁడనియు వానికి వివాహ ప్రయత్నములు జరుగుచున్నవనియు విని తొల్లి చారుణీదేవి యర్చకురాలు చెప్పినమాట తలంచి సంగుడు జీవించి యుండినచో తనకు రాజయోగము బట్టదని వానిని వెదకి వెదకి జంపుటకు బయనమైపోవ నిశ్చయించుకొనియె అంతలో వానిసోదరి వచ్చి దీనమగు తనవృత్తాంతముజెప్పి సోదరుని పయన మాపెను

రాయమల్లుడు తనకూఁతును సిరోహి దేశపు రాజున కిచ్చి వివాహము చేసెను ఆకన్యక చక్కదనంబునకును సౌజన్యతకును బాతివ్రత్యమునకును బేరువడసిన యోగ్యురాలైనను మగఁ డామెను నిరంతరమును దగిన యాదరణము సేయక నీచముగాజూచుచుండెను. ఆరాజు నల్లమందు మద్దత్తు మితిమీరునట్లు దాఁగివి యొడలెఱుంగక భార్యను కొప్పుపట్టి పాన్పుమీదనుండి లాగి రాత్రియంతయు గటికి నేలం బండుకొన జేయుచుండెను. అభిజాత్యముగల రాజకన్యక కంత కంటె నెక్కుడవమానము లేదు. కావున యాబాలిక తనదైన్యమును బాపు మని సోదరునకు విజ్ఞాపనమునంపుకొనియె. పృథివిరాజుసోదరీ వత్సలుండై సంగునిమీదికి బోవలసిన పయనము మాని సిరోహి పట్టణమునకు బయనమైపోయి యానగరముజేరి యర్ధరాత్రిమున నెవ్వ రెఱుంగకుండ కోటగోడలందాటి యంతఃపురము బ్రవేశించి పండుకొన్నగదిలో నిలిచె అప్పుడు సిరోహిరాజు నల్లమందుమత్తుచే మేనుమఱచి మంచముపై బవ్వళించి యుండె వానిభార్యయు భర్త చేత నవమానింపబడి వట్టినేలం బండుకొని యుండె.

పృథివిరాజు తన గారాపు జెలియలి దురవస్థ గన్నులారఁ గనుంగొని కోపావేశంబున పరవశత్వంబుజెంది పరాభవానలముం జల్లార్పగోరి నిద్రించుచున్న మరఁది మీఁదికి ఖడ్గము నెత్తెను. తన యన్న మగనిం దెగటార్చుటకు నుంకించుట జూచి యాబాలికమహా

పతివ్రత యగుటచే నట్టి కూ్రరకార్యమున కిష్టపడక సోదరుని వారించి భర్తప్రాణముల రక్షించెను. ఈకళవళములో సిరోహి రాజు మేలుకాంచి యమదూతవలె నెదుట నిలిచిన బావంజూచి భయముచే వడఁకుచుండ పృథిరాజు వాని నుద్దేశించియిట్లనియె. "నీవు మా చెలియలికిఁ గావించినపరాభవమునకుఁ దగిన ప్రాయశ్చిత్తంబుజెప్పె దవినుము. నీ వామె పాదములంబడి వేఁడుకొని యామెచెప్పుల నీ తలం దాల్చితివా నిన్నురక్షించెద. లేనిచో నొక్కయేటునినిన్ను. గడతేర్చెద నని గంభీరనాదముతోఁ బలుక నానల్లమందుపిరికి చేము నదేమియు లేక ప్రాణభయంబుననాపని కొడంబడి యట్లు చేసె.

తనచెప్పినచొప్పున నతఁడు కావించినతోడనే పృథివిరాజు మరదిం గౌఁగిలించుకొని వానిపై నెనరు కలిగి యాదరింప వారిరువురు కలసిమెలిసి సౌహార్దమున నుండిరి; కాని రాచకొమరునకు భార్యచెప్పులు నెత్తినిదాల్చుటకన్న నెక్కుడపమానము లేదు. కనుక సిరోహి రాజుహృదయమున నీ పరాభవాగ్ని రవులుచుండె. పందయగుటచే నప్పుడేమియుఁ జేయలేక యతఁడు సమయమునకయి నిరీక్షించుచుండె. పృథివిరాజు రాచనగరు దొంగతనముగాఁ బ్రవేశించినను రాజుగారికి స్నేహపాత్రుఁడై విందుల నారగించుచు మహానందమున కొన్నిదినము లచ్చటపుచ్చి తన కమల్మీయరుకోటకుబోవ బయనమై మరఁదిని వీడుకొనియె. సిరోహి మంచి మంచి మిఠాయిలకుబ్రసిద్ధికెక్కిన దగుటచే రాజు మార్గమధ్యమున దినుమని పృథివిరాజుపకు్క దొన్ని భక్ష్యముల నొసంగె.

పృథివిరాజు తనపై తనతండ్రిపై గట్టికట్టిన పినతండ్రిశిబిరమునకుబోయి నిర్భయముగా నిశ్శంకముగ సన్నముతిన సాహసికుఁడగుటచేఁదన బావయిచ్చిన భక్ష్యములనుగూడ మనంబున నేయనుమానంబు నిలువక పుచ్చుకొని మార్గమధ్యమున వానిని భక్షిం

చెను. భక్షించి కొంత దవ్వరుగునప్పటికి వానిగుండెలు బరు వె క్కెను. నోట మాట రాదయ్యెను గుఱ్ఱముపై గూరుచుండ లేక పోయెను. అతఁ డిప్పటికి దనకోటకు కొంతదూరములోనున్న మా మాదేవి యాలయమువద్దకు వచ్చె. అక్కడనుండి యొకయడు గైన గదలలేక యతఁడు కడసారి తనప్రియురాలిని గనుంగొనఁగోరి తారా దేవి నచ్చటికి రమ్మని వర్తమానమంపెను; కాని యాదేవి వచ్చు లోపలనె తనకు బ్రియనిదానంబైన యాకోటపై దృష్టినిలిపి చూచు చుసిరోహిరాజుచేసిన విషప్రయోగముకతంబున ప్రాణంబులవిడిచె.

అనంతరము తారాదేవి యచ్చటకు వచ్చి భర్తకళేబరమును గాంచి విలపించి వీరపుత్రికయు వీరపత్నియు నగుటంజేసి పతివ్రతల మార్గమనుసరింపనిశ్చయించి భర్తకు జితిపజేపించినిర్విచారముగ స్వయంవరమునకరుగు కన్యకవోలె చిచ్చురికి తన భర్తతో గూడ పరమ పదమొందెను. ఇప్పటికి కాదంపతులు గతించి రమారమి నాలుగువందల సంవత్సరము లైనను మామాదేవిగుడివద్ద నేటికిని తద్దంపతులు తమదేహాములు నగ్నిహోత్రున కాహుతిచేసినస్థలము గనఁబడుచుండునఁట. పృథివిరాజు తనచేసిన యుద్ధములన్నిఁటియందు జయము కపటోపాయములచే నొందినను మొత్తముమీఁద నతఁ డధికసాహసుండనియు రణమున వెనుకంజ యిడని వాఁడనియుపిఱికి కండలేనివాఁ డనియు జెప్పవచ్చును.

అన్నను జంపి తాను చిత్తూరు సింహాసన మెక్కిఁ దలంచుట యాతనియందొక గొప్పలోపమే యనవచ్చును. ఈత్రయ [illegible] రాజ పుత్రులలో మిక్కిలి ప్రసిద్ధికెక్కిన పృథివిరా [illegible] అతఁడు చోహాణవంశస్థుడు ఢిల్లీచక్రవర్తి అతఁడు మహమ్మదు ఘోరీ యను మేచ్ఛరాజును మొట్ట మొదట జయించి మధ్యభారతమునకు కన్యాకుబ్జభూపాలుఁ డగుజయచంద్రుని గలిసి యతని పుత్రిక యగు సంయుక్తను పెండ్లియాడి

V. R. NARLA MEMORIAL LIBRARY
V. R. NARLA & C. P. R. I.
Acc. No.

వారిరువురచే నోడింపఁబడి రణముఖంబున ప్రాణములు విడిచినశూర శిఖామణి. చిత్తూరు రాజకుమారుఁడగు నీ పృథివి రాజును ఢిల్లీచక్రవర్తియగు నాపృథివిరాజని చదువరులు భ్రమచెందఁదగదు. కాలాంతర మందాపృథివిరాజు చరిత్రముగూడ ప్రకటింపఁబడును.

రాణాసంగుఁడు

పదునారవ శతాబ్ద ప్రారంభమునందు మీవారు సంస్థానము నం దొక మారుమూల నొక గ్రామమున బీదకాపు కుటుంబమొ కటి యుండెను. ఒక చిన్న మేకలమంద నాలుగుకాళ్ళపశువులు కట్టు కొను ముతకగుడ్డలు మొదలగునవి తక్కువారికితర సొమ్మేమియు లేదు. ప్రపంచమునం దెంతటి దరిద్రులున్నను వారికన్న దరిద్రులు కొందఱు కనబడుచునేయుందురు. ఆకుటుంబయజమాని యొకనాఁడు పొలము నుండి వచ్చుచుండ దారిలో చినుగుగుడ్డలు కట్టుకొని యన్నము లేక మలమలమాడుచున్న యొకక్రొత్తమనుష్యుఁడు వాని కగుపడెను. పశువులఁగాచుట కెవనినైన నొకసేవకునిఁ బెట్టుకొనుట కది వరకే యోచించుచుండుటచే నతఁడీక్రొత్తవాని నాపనియందు నియోగించెను. ఆకాపువాని భార్య యీసేవకుని దెచ్చుట కిష్టపడక శంచెము సణుగుకొని యిట్లనియె. "బ్రాహ్మణులకు బిచ్చగాండ్రకునన్న ముపెట్టుట పున్నెముగాని తక్కినవాండ్రికు దానముచేసిన నేమిలాభము. దేశములో దుర్మార్గులనేకులు పనిపాటలుమాని తిరుగుచుందురు

ఈమహానుభావుఁ డెంతటివాఁడో మన మే మెఱుగుదుము ? అదిగాక పశువులను మేపుటమాత్ర మంత పైపై నున్నదా? ఆపని యందఱు జేయఁగలరా? చిన్నప్పటినుండియు యలవాటుపడిన కుఱ్ఱవాండ్రికె లొంగునుగాని పశువులు కొత్తవానిని దరికిఁ జేరనిచ్చునా? ఈమను ష్యుని వలన మనపని యగునని తోఁచదు."

భార్య పలుకులు పెనిమిటి మొదట సరకుచేయలేదు. కాని పిమ్మటఁ గొన్ని నాళ్ళకవియే నిశ్చయము లయ్యెను. ఏలయన సరిగా నడువనైనలేనికుఱ్ఱవాండ్రికఱ్ఱపుచ్చుకొని యదలించినంత మాత్రము నగడగడ వడఁకి దారినిఁ బోయి దారిని వచ్చుమోటపశువు లాకొత్తకాపరిని లక్ష్యముసేయక విజృంభించి తిరుగఁజొచ్చెను. యజమానుఁ డాసేవకుని తెలివితేటలు గనిపెట్టి యతఁ డందుకు పనికిరాఁడని యాపనిలోనుండి తప్పించి యింటిపనులు సేయుమని వానిని నియోగించెను. అతని దురదృష్ట మేమోకాని యాతఁ డింటిపనులకుం బనికిరాఁడయ్యె ఒకనాఁడు యజమానునిభార్య రొట్టెలు కాల్చుచు తానేదో మఱియొక పనిమీఁద లోనికిం బోయి యవి మాడిపోకుండా జూచుచుండుమని సేవకునకానతిచ్చెను. సేవకుఁడుసరే యని యా మాటమరచిపోయి పరధ్యానముగా నుండునప్పటి కంతలోరొట్టెలు మాడి బొగ్గులయ్యెను. ఆపూట భోజనము బుద్ధిలేని సోమరిపోతు మూలమున నిష్కారణముగఁజెడిపోయెగదాయని యజమానుని భార్య య్యేగాక యింటిలోనున్న వారందఱు వానిపై మండిపడి "రొట్టెలు కమ్మగా వేఁగినప్పుడు పొట్టబద్దలగునట్లు తినుటకు నీవు నోరు తెరవఁగలవుగాని యవి మాడిపోవుచున్న వేమో చూచుచుటకుఁ గన్నులు తెరవలేవు. నేవు మా కక్కరలేదు. నీకిష్టమువచ్చిన చోటికిఁ బొమ్మని చెప్పిరి.

ఆమందభాగ్యుఁ డామాటలు పడి బదులుచెప్పక యాయిల్లు

విడిచి మెల్లఁగ నవతలకు నడచెను. పశువుల కాపరిగను వంటలవాఁడు గను పనికిరాకున్న నతఁడు తెలివి తేటలు లేనివాఁడు కాఁడు. అతని శరీరము సుందరమయ్యు దృఢమయి చాకచక్యము కలదియు కష్టము నకోర్చునదియునై యుండెను. రాజపుత్రిదేశమందుఁ బుట్టినవాఁ డెవ్వఁడుచేత నాయుధములేక సంచరింపఁడు. ఈపురుషుఁడు నిరాయు ధుండగుటయేగాక నిర్భాగ్యుఁడై దారిద్ర్యమును వెళ్ళఁబోయుచుం డెను. ధగ ధగ లాడు నతనిశరీరచ్ఛాయనుబట్టి యతఁడు కాపువాఁ డనుకొనుటకు వీలు లేదు.

రాయమల్లున జ్యేష్ఠకుమారుఁ డగుసంగుఁడు వాఁడట్లొక మఠమువద్ద నొకరాజపుత్రివీరుని సహాయమున నెట్టెటో ప్రాణ ములు దక్కించుకొని యావలకు దాఁటి మహారాజు కుమారునికొఱ కెవ్వఁడును పశువుల కాపరులయిండ్లు వెదకిరని నమ్మిగొల్లవాండ్రితో గలిసి మెలసి కాలక్షేపముఁ జేయుచుండెను. తాను నమ్మిన గొల్లలే తన్ను లేవఁగొట్టినప్పుడు పట్టుట కాయుధము తినుట కన్నము తలఁ దాఁచుకొనుటకు పంచ కష్టసుఖములు జెప్పుకొనుటకు మిత్రుఁడు లేని విదేశములో నిఁక నెట్లు బ్రితుకుదునాయనిసంగుఁడు విచారింపఁ జొచ్చెను. అట్లు విచారించుచు నతఁ డేమియుఁ దోఁచక నడవులఁ దిరుగుచుండ నొకనాఁడు కొందఱు గుఱ్ఱపురౌతులు వాని కగపడి వెంటనే గుఱ్ఱమునుండి దిగి వినయమున వానిపాదములపైఁ బడి నమస్కరించిరి. శరీరమునకు గాయపుమచ్చలు కొంతమార్పు దెచ్చి నను ఆవిశాలలోచనములు ఆచక్కఁదనము నొకమాఱు చూచిన వా రెవ్వ రతనిని మరచిపోరు. అందుచేతనే కనఁబడిన రాజపుత్రవీరు లాతఁడు తమకు ముందు రాజగునని గ్రహించి సంగుని గౌరవించి "అయ్యా! మీరు బ్రతికియున్న వార్త పృథ్వీరాజు విన్నపఱుమున మీకపాయము గలుగును గనుక మేము మీరహస్యమును వెలి

పుచ్చము; కాని మేము మిమ్మ్ల విడువక సేవించు చుందుము. ఈ ప్రాంతములకు సింహస్వప్నముగా నున్న శ్రీనగరరాజుయొక్క కొలువులో మేమున్నాము. మీరుకూడ నారాజును కొలుతురేని మీకుఁ గావలసిన యాయుధములు గుఱ్ఱము నిప్పించెదము." అని వారు పలుకుటయుఁ దాను బాగుపడుట కింతకన్న మంచిసమయము దొరక దని నిశ్చయించి సంగుఁడు శ్రీనగరరాజు కొలువు నంగీకరించి రాజపుత్రవీరులు విశ్వాసము గలిగి సేవింప దినము లొకతర బడిగాఁ బుచ్చుచుండెను.

ఒకనాఁడు శ్రీనగరరాజు పరివారసమేతుఁడై పర్యాణమున నలసి సొలసి మట్టమధ్యాహ్నమున నెండ కోర్వలేక యొకపెద్ద మఱ్ఱిచెట్టుక్రింద పండుకొనెను. సంగునకు వంటయందు నేర్పు కుదుర నందున దక్కినవా రందఱు పండుకొనుచుండ నతఁడు వంట మాని యాచెట్టుక్రింద చల్లగఁ బండుకొనెను. అన్నమువండి వాని మిత్రులుదెచ్చినప్పటికి సంగుఁడు కత్తి తలక్రిందఁ బెట్టుకొని గాఢముగనిదురించెను. ఆమఱ్ఱిచెట్టు తొఱ్ఱలోనుండి యొక మహాసర్పము వచ్చి సంగునితలవద్ద నిలిచి పడగవిప్పి వానితల కెండ సోఁకకుండ గొడుగు పట్టిన ట్లూడుచుండెను. ఆపాము పడగమీఁద చిత్రవర్ణములు గల యొక పక్షి యవ్యక్తమధురముగాఁ గూయుచుండెను. ఆసమయమున నొక వెట్టిగొల్లఁ డాదారిఁబోవుచు నిది యేమివింత చెప్పుమా యని నోరు తెఱచి రెప్పవేయక చూచుచుండెను. తక్కిన రాజ పుత్రులు వానిదగ్గఱకు రాగానే సంగుఁడు మేల్కాని కన్నులు దెరచెను. ఆగొల్లబోయఁడు నేలపైఁబడి సంగునకు సాష్టాంగనమస్కార మొనర్చి భయసంభ్రమములతో "భళి భళీ! ఈబాబు గొప్పరాజు కాఁగలఁడు. ఇంతప్రభువు లోకములో లేఁడు.

ఆమాటలు విని సంగుఁడు తన రహస్యము వెల్లడిచేయుట

కిష్టములేక తాను వట్టినిరుపేదననియుఁ దనకట్టియోగముపట్టదనియు వాదించెను. గొల్లబోయెఁడు వాని పలుకులు చెవిఁబెట్టి తనకు పాములయొక్కయు పక్షులయొక్కయు భాషలు తెలియుననియునవి రెండు నిద్రబోవువానికి మహారాజభోగముపట్టనున్న దని చెప్పుకొన్న వనియు దృష్టముగాఁ బలికెను. సంగుఁ డప్పటికిని గొల్లవారిమాటలు కల్ల యని నిరసించెను. కాని శ్రీనగరరాజు తనకు బంట్లై పని చేయు చున్న రాజకుమారుఁడు నిజముగా బంటులా గుండకపోవుటచే నతఁ డెవ్వఁడో ప్రచ్ఛన్నవేషుఁడని నమ్మినవానిజన్మవృత్తాంతాదికము నెఱిఁగింపు మనిబలవంత పెట్టి యెఱిఁగించినచోఁ దనకూఁతు నిచ్చి వివాహముచేసి రాజ్యమురావలసియున్న సాయముచేసి యిప్పించెద నని వాగ్దానము చేసెను.

అప్పటికి సంగునితమ్ముఁడు జయమల్లుఁడునీచమగుమరణమును బొందెనుకాని పృథివిరాజుమాత్రము మహోన్నతదశలోనుండెను.సం గుఁడు మొదటినుండియు దురదృష్టవంతుఁడేయగుటచే శ్రీనగరరాజు వా నినిజేరదీయుట కూఁతునిచ్చిపెండ్లిచేయుట సాయముచేయఁదలంచుట మొదలగువార్తలు కర్ణాకర్ణిగ పృథివిరాజునకుఁ దెలిసినందున నతఁ డు తనయన్నగారిని బెద్దఫులినిఁ దరిమినట్లుఁ దరిమి చంపఁదలఁచె. అంతలో దైవయోగమున సంగుని పున్నెము భాగుండఁబట్టి పృథివి రాజు తన చెల్లెలియాపద గడువఁ బెట్టుటకుఁ బోయి తనకు మిక్కిలి ప్రియమైన కమలమియరుకోటకు దిరిగిరాకయె దారుణమరణమొ నొందె నని వెనుకటిరాజుచరిత్రలోఁజెప్పఁబడియున్నది. పృథివిరాజు గతించిన కొన్నిదినములకె తండ్రి యగురాయమల్లుఁడు మహాదుఃఖ భారముచేత గ్రుంగిపోయిన యామేనువిడిచి పరమపదమునుబొందెను. రాయమల్లుఁడు మీవారుదేశమున కంత యెక్కువయభివృద్ధిని దేలేక పోయిననుఁ మునుపున్నదానినిఁ జెడగొట్టకుండఁ గాపాడెను. రాయ

మల్లుఁడు కృపాళుఁడై గౌరవనీయుఁడై రాజపుత్రిలయం దుండఁగూ డని శాంతరసమునకు స్థానమైయుండెను కాని కొడుకులను వంచుకో నలేకపోయెను-

పితు రనంతరమున సంగుఁడువచ్చి సింహాసనమెక్కి చారుణీ దేవి యర్చకురాలిమాటయు గొల్లబోయనిమాటయు నిశ్చయములు గాజేసి రణసింహుఁ డనుపేరు వహించెను; రాజస్థానమునందె గాక యితరదేశములందును గట్టిరాజుగద్దె యెక్కి ననివెల్లడి యయ్యెను. మార్వారు, అంబగు, అజమీరు, బూందీ, గ్వాలియరు, కాల్పీ మొ దలగు రాజపుత్రిసంస్థానములు సంగునియాజ్ఞను శిరసావహించుచు వచ్చెను. మాళవదేశము మొదలు ఆబూ యనుపర్వతశిఖరమువఱకు నతఁడేకచ్ఛత్రాధిపత్యము వహించెను. రాజ్య మారంభించినవెనుక నాతఁడు పదునెనిమిది చిన్నచిన్న యుద్ధములు ఢిల్లీచక్రవర్తితోను మాళవరాజుతోను జేసి గెలుపు చేకొనుచు వచ్చెను. ఢిల్లిచక్రవర్తిని యొకమారుగాక యనేకమారులు గెలిచెను. మీవారురాజ్యము యొక్కసరిహద్దు లన్నిపక్కలను పెరిగెను. ఉత్తరపుటెల్ల బయానా యను కోటవద్దనున్న పసుపుటేరు వఱకు వ్యాపించెను. సంగుఁడు మీ వారు రాణాలలో నెల్ల నగ్రగణ్యుఁడగుట కొకకథ కలదు.

ఒకమారు దేవతలలో నొకఁడు మనుష్యావతారమెత్తి తన పూర్వశత్రి వగు నొకమనుష్యునిమీఁద పగతీర్చుకొనుటకు భూమి మీదకు వచ్చి తిరుగుచు జిత్తూరునకు వచ్చెనఁట. సంగుఁడు వానిని చూడఁగనే యతఁడు మహాపురుషుఁ డనిగ్రహించి యాదరించి గౌర వించెనఁట. ఆదివ్యుఁడు సెలవుపుచ్చుకొనిపోవునప్పుడు పటుత్వముగల యొకరక్తరేఖ నొకసంచిలోఁబెట్టి సంగునకిచ్చి దానిని మెడలోఁ గ ట్టుకొ మ్మనియు నది మెడతో నున్నంతకాలము వానికిఁ జయము గ లుగుననియు నదిపోరబాటునగాని దైవవశమునఁగాన వీఁపుమీఁదకు దిరిగినపక్షమున వానికి చెడ్డదినములు వచ్చునవనినమ్మవలసినదనియు

దృఢముగాఁ జెప్పెనఁట. తనమాట నిశ్చయ మనిబుజువుచేసికొనఁట కు దివ్యపురుషుఁడు సంగునకు నెమలియీక నిచ్చి "దీనిని దీసికొని పోయి మీనగరమునందుఁ మృతినొందినవారినందరి దీనితో స్పృశి యింపుము. వారందఱు మరల బ్రిదుకుదు" రని పలికెను. ఆమాట చొప్పున రాణా చిత్తూరునకు వచ్చి కనఁబడిన ప్రితిశవమున కానెమ లియీకను దగిలింప నామృతకళేబరము ప్రాణవంతమైలేచి నిలుచుచు వచ్చెఁ. అంతట దేవునిమాటలు నిజమనినమ్మి సంగు డాదివ్యపురుషు నిపేర తనయూర నొకయాలయము గట్టించెను. ఆయాలయము సం గుఁడు పోయిన వెనుక చాలకాలమువఱ కుండెను.

దివ్వపురుషు డిచ్చిన రక్తరేఖ రాజపుత్రిలమీఁదను మహా మ్మదీయులమీఁదను పలుమాఱు ప్రియోగింపఁబడి యజమానునకు జయము కలిగించుచు వచ్చెను. కాని స్వల్పకాలములోనే మహా వీరాధివీరుడై మేటిమగల గం డడగించి నపారమండలమును గడ గడ వడకించిన రాజసింహమునకుఁ దనకు వెరపుగలిగింపఁగల సాహ సుఁ డొకఁడు బయలుదేరుచున్నాఁ డని సంగుఁ డించుకయు నెఱుఁగ డయ్యెఁ. అప్పుడు సుల్తానుయిబ్రహీ మనునతఁడు ఢిల్లిచక్రివర్తిగా నుండెను. వానిక్రూరత్వము దౌర్జన్యము గర్వము మితిమీరియుం డుటచే మంత్రిసామంతాదులు వానితోవేగలేక వానినివిడిచిపోయిరి. దేశమందంతట పితూరీలు బయలుదేరెను. చక్రివర్తి యొకదానిని కార్యముతో నడప మఱియొకటి తలయెత్తుచుండెను. ఇట్లుండ చక్రి వర్తిపినతండ్రి ఢిల్లీమీఁద దండెత్తుమని బేబరును ప్రేరేపించుటకు కాబూలునగరమునకుఁ బోయెను.

ఈబేబరు మొగలాయివంశస్థుఁడగుమహమ్మదీయుఁడు. ఈతని పూర్వులు చంగీసుఖాను టీమరులేను మొదలగువా రింతకుమున్ను హిందూస్థానముపై దండెత్తి తురకలకందఱకు దారిచూపిరి. బేబరు

చిరకాలమునుండి హిందూదేశముపై నెప్పుడుదండెత్తుదునాయని యూటలూరుచు మంచియదనుకై వెదకుచుండెను. అదివఱ కత్ఁ డొక సారి పాంచాలదేశముపై దండెత్తెను. ఆదండయాత్రలో నతనికి రాజ్యలాభమంతగా లేకపోయినను వానిసైనికులు పర్వతమయమగు తమగొడ్డుదేశముల నెన్న డెఱుఁగని మహాభోగముల రత్నగర్భమగు హిందూదేశమున ననుభవించుటఁ జేసి యీదేశమును వదలిపోఁజాలక దండెత్తుమని తమయజమానునిబురికొల్పిరి. యజమానుని యొక్కయు సైనికులయొక్కయు కోరికలకనుగుణముగాఢిల్లీచక్రవర్తి బందుగుఁడు గూడవచ్చిపిలుచుట సంభవించెను. అందుచేత బేబరు దిట్టమయినసేనలంగూర్చుకొని పర్వతములోనుండి బయటఁబడి పంజాబుదేశమునుగడచి తన్నెదిరింపవచ్చినసేనల నొకదానివెనుక నొకటి జయించి క్రమక్రమమున ఢిల్లిమీఁదికి వచ్చెను. అట్లువచ్చివచ్చి పానిపట్టుగ్రామమున లక్షసైన్యముతో యుద్ధమునకు సిద్ధముగానున్న ఢిల్లీ యబ్రహీంలోడీని గాంచెను. ఇబ్రహీం రణరంగమున మృతినొంది చక్రవర్తి యని యూనవాలుపట్టుటకు వీలులేనిస్థితిలో పడియుండెను. బేబరుచక్రవర్తి యగుటచే మసీదులో ప్రార్థన నతనిపేరనే జరిగెను.

మహాసేనాసమేతుఁ డగు ఢిల్లిచక్రవర్తి కాబూలుపరిభువగు చిన్నదొరచేత నోడింపఁబడుట హిందువులకు సంతోషకరము గాదయ్యె. ఏలయన నిద్దఱు గొడ్డుమాంసముఁదినుపచ్చితురకలె. ఇద్దఱు హిందువుల దేవాలయములనాశనముచేయుభూతుకులే. వారిరువురిలో నెవరుగెల్చిన వానిని దనివిమికొట్టుభారము రాజసింహుఁ డగు మీవారురాణాదని జనులు చెప్పుకొనిరి.

అందుచే రణమల్లుడును తేజోరాశియు నగు సంగమహారాజు బేబరుపైఁ గత్తికట్టి కయ్యమునకువేడలెను. ఆరాజసింహునకు సాయమైయెనుబదివేలగుట్టిపుదళము నుత్తమవంశజులగు నేడుగురు

మహారాజులు రావు బిరుదములు తొమ్మండుగురు సామంతులు, రావలులు రాహూత్తులనుబిరుదులుగలనాయకులునూటబదునలుగురు నడుచుచున్న కొండలవంటి యేనుగు లైదువందలును వచ్చి సంగర గంగమున నిలిచె. ఈసేనం గూర్చుకొని సంగుఁడు మొట్టమొదట బయానా యనునూరికి బోయి యచ్చటికోటను ముట్టడించెను. ఆ ముట్టడి జరుగుచున్న కాలమునఁనే సంగుఁడొకనాఁ డచ్చటిపసుపునీటి యేటిలో స్నానముసేయుచుండ గంతమునందలి రక్తరేఖ వెనుక పక్కకుందిరిగి వీపుపై వేలఁబడియె. అప్పుడు దనమరణ మాసన్న మైనదని యతఁడు దెలిసికొని తగుపర్యత్నముఁ జేయునప్పటికి కంత లో బేబరు బయానాకోటను విడిపింపు మని పదునైదువందలసైనికుల నంపెను. కాని యాసైనికులలోఁ గొందఱుమాత్రమే బ్రతికివచ్చి రాజపుత్రవీరుఁడు సామాన్యుఁడు కాఁడనియు జీతములకొఱకే యుద్ధ ములుసేయు ధిల్లీసైనికులకును రాజపుత్రసైనికులకును జాలభేదము కలదనియుఁ జెప్పిరి. మీవారురాజ్యమున కుత్తరపుసరిహద్దుగానుండ వలయునని సంగుఁడు కాణ్వాహ యను గ్రామమున గొప్పమేడ గట్టించెను.

ఆమేడయెదుటనే బేబరు శిబిరము వేయించెను. ఫిరంగులబం డ్లను సరకులబండ్లతో గలిపి గొనెసంచులతో గట్టి సేనలో మొదటివ రుస నమర్చి వాటివెనుక సేననునిలిపెను. ఆబండ్లు చాలనిచోట్ల కాపు దల నిమిత్తము గోతులు త్రవ్వించెను. వానిఫిరంగులలో జయఫిరంగి యనుపేర నొకఫిరంగి యుండెను. దానిని ఉస్తాదాయనుసేనానాయకు డొకఁడే మిక్కిలి నేర్పుతో నుపయోగించుచుండు నఁట. అతనిశక్తి యేమోకాని యొక్కమా రాతఁ డాఫిరంగిని దినమునకు బదియాఱు సారులైనను బ్రయోగింపఁ గలిగియుండె నఁట. ఆయుద్ధ ముభయ కక్షులవారికిఁ గడుబాధకరముగ నుండెను; కాని పైనుండి చూచిన

వారికి మిక్కిలి వినోదముగ నుండెను. ఉభయులు నొకరి కొకరు దీసిపోవువాఁ కారు. జన్మమంతయు యుద్ధములయందె గడపి దేశ సంరక్షణమునిమిత్తము రక్తము ధారపోసి యుద్ధములలో నొకకన్ను నొకచేయి యొకకాలు పోగొట్టుకొని యెనుబది గాయములచేత తూట్లు బడియున్న శరీరము గలిగి శూరశిఖామణి యనుపేరు గాంచిన సంగుఁ డొకపక్క నుండెను. పెద్దపులిమీసములు మెలిపెట్టుటకైన సింగపు జూలు నూడబెరుకుటకైన వెరుకతీయనివారును గయ్యములయందు మడమ దిరుగనివాఁను బ్రతికియుండిన మహోకీర్తిని మృతినొందిన వీరస్వర్గమును జూఁకగొనుటకు సిద్ధముగ నున్నవారు నగు రాజపుత్రవీరు లనేకు లాయహోరాజు వెరుక బాసటయై నిలిచిరి. వారందఱుఁ దరతరములనుండి పూర్వులు చేసినశూరకర్మములఁ దలంచి గర్వోద్రిక్తులై యుండిరి. ఆరాజకుమార రత్నములు క్రొత్తపెండ్లికూఁతుల నువరించునట్లు మృత్యుదేవతలను గూడ వరించు విద్యను నేర్చికొని వీరపురుషునకు నంతఃపురమున హంసతూలికాతల్పము శాశ్వతమయిన పాన్పు కాదనియుఁ దమ యాయుధములచేఁ దెగిన పగతురకళేబరము లతో నిండిన యుద్ధభూమియే శాశ్వతమయిన పాన్పనియు నమ్మిన మహాశూరులు.

ఇఁక రెండవపక్క నున్నవాఁడో పదునొకండేండ్లు పాయు మునకే రాజ్యమున కభిషిక్తుఁడైనవాఁడు. పరరాజుల పీడవలన పితృ పితామహార్జితమయిన రాజ్యమును గోల్పడి దేశదిగ్మ్మరియై చిరకా లము గడపినవాఁడు అదివఱకు సమక్షందునగరమున నతఁడు రెండు సారులు సింహాసన మెక్కి రెండుసారులు దానిని వదలుకోవలసినవాఁ డయ్యె నెప్పటికైన దాని మఱల సంపాదించి మఱి చావవలయునని తలంచుచుండువాఁడు. సంగునివలెనే యిల్లువాకిలి లేక గొడ్లఁగాసి కొనియు కొండలవెంబడి తిరిగియేఁ గొంతకాలము పుచ్చి యెట్టకేలకు

కాబూలు నగరమును బట్టుకొని దానికిం బ్రిభువై యంతకన్న మంచి దేశమును స్వాధీనముచేసికొనుటకై యదను వెదకుచున్నవాఁడు. ఈ యుద్ధమునాఁటికైన నతడు నడివయస్సును దాఁటినవాఁడు గాక మంచి శరీరదార్ఢ్యముఁ గలిగి శత్రిదుర్నీతుఁడై వెలయుచుండెను. బలము గల మనుష్యులనిద్దఱను చెరియొకచంకఁ బెట్టుకొనికోటగోడలపై బరు గెత్తుటకును వానికి సామర్థ్యము గలదు. అతఁడెప్పుడు గుఱ్ఱపుజీను మీదనే కాపురము చేసినవాఁడని చెప్పవచ్చును. మార్గమధ్యమునన డ్డ ముపచ్చిన ప్రితినదిని నతడు నిండువరదలోనైన ననాయాసముగానీదు కొనిపోవునేగాని దోనెలనైన నెక్కువాఁడుకాఁడు. అంతటి శూరాగ్రేస రుడయ్యు బేబరు పారశీకభాషలో మృదువయిన కవిత్వము చెప్పగల రసికుడు. అతనికి స్వమతాభిమాన మెక్కుడుగ నున్నదికాని యా యభిమానావేశముచేత శత్రిరాజులయందు మంచిగుణము లేవైన నున్న వానిని మఱచిపోవక వానిని మెచ్చుకొనుచు నతఁడు వ్రాసిన గ్రింథములలో నెక్కుడౌదార్యమును జూపుచువచ్చెను.

రాణాసంగున కింతకంటె సుగుణవంతుఁడు నింతకంటె పౌరష శాలియునగు శత్రివుం డెన్నఁడు దొరికి యుండలేదు. రెండు తెగల వారి కది మంచియుద్ధమే. రాజపుత్రిలందఱు తమదేవాలయముల నెల్ల నేలమట్టముగఁజేసి దేవతావిగ్రహములఁ బగులఁగొట్టి పాడు చేసిన మ్లేచ్ఛులను తమకులదేవతయగు భవానిమాత తప్పక యడచి తమకు జయమును గలిగించుననినమ్మి ధైర్యముగ నుండిరి. మొగలా యాలు విగ్రహారాధనముచేయు బాపాత్మ్మలగు హిందువుల సంహ రించుటకుఁ దోడ్పడు నని అల్లాను ప్రార్థించిరి. ఈరాజపుత్ర మొగ లాయి ప్రిభువులు తక్కినగుణములలో సమానులైనట్లె కైపునకునల్ల మందు మద్దతుబీల్చుటలోగూడ సమానులే. పదునైదుదినములవఱకు రెండుసైన్యములు యుద్ధ మారంభింపక నొకదాని నొకటి చూచు

కొనుచు నేదిముందుగాఁ గయ్యమునకు దిగిన నేమిపరిహాస మగునో యని శంకించుచు నూరకొనిరి. బేబరు సైనికులు కొంతవఱకునిరుత్సాహులయి యుండిరి. ఏలయన వారు తమయాఁబిడ్డలను గృహములను బాసి చిరకాలమగుటచే నిండ్లపై దృష్టులు బార మిడిమిడి యెండలు గాయు హిందూదేశపుబయళ్ళను విడచి తమకొండగేహములకెప్పుడు పోవుదుమా యని బెంగఁగొని స్వదేశమునకుఁ దోడ్కొని పొమ్మని బేబరును బలవంతపెట్టిరి. వెనుక బేబరు పంపిన పదునైదువందల సైనికులలో హతశేషులు వచ్చి సంగుని సైనికులపేరు విన్న గడగడ వడఁకునట్లు తక్కినవారిని భయపెట్టిరి. తురక శిబిరము నంటివచ్చిన జ్యోతిష్కులెప్పుడుచెప్పినను నీచదశనేగాని యుచ్చదశను జెప్పరైరి. అంగారకుఁడప్పుడు పడమట నున్నందున వాని కెదుటదిక్కున నుండి యుద్ధము చేయువారికి తప్పక యపజయము కలుగునని వారు నొక్కిపలికిరి.

ఆరెండువారములలోను రాణాకును ఢిల్లీచక్రవర్తికిని సంధి మాటలు జరిగిన వని రాజపుత్రిచరిత్రకారులు కొందఱు వ్రాసిరి. బేబరు తానువిదేశములలో పంచాగ్ని మధ్యమువంటి శత్రిమండల మధ్యమున నొంటిగ నుండుట యెఱుంగును. ఈయుద్ధములో తన కపజయము సంభవించెనా పగతురు నలువురు నాలుగుమూలలనుండి వచ్చి తన్ను చుట్టుకొందురనియు నప్పుడు తాను కష్టపడి సంపాదించిన ఢిల్లీరాజ్యము చేయి దాఁటిపోవుటయేగాక స్వస్థానమైన కాబూలునైన చేరుటకు సంభవింపదనియు గూడ నతఁడెఱుఁగురు రాణా సంగుఁడు చాకచక్యము గలవాఁడు వివేకియునై మీవారు రాజ్యము నిమిత్తము స్వసౌఖ్యమును గణియింపక పాటుపడుచున్నవాఁడని యతఁడు నినియుండెను. అందుచే రాజపుత్రిచరిత్రకారులుచెప్పినట్లు భయులు సంధిపర్యత్నములుచేసి యుందురనియే మనము నమ్మ

వచ్చును. ఆయొడంబడికలో బేబరుకోరిన పద్ధతులునన్నియు రాణా కవమానకరకములు గానివియు నతఁడు తప్పక యంగీకరింపదగినవియు నై యుండెను.

పద్ధతులివి. 1. పసుపునీటియేను మీవారు రాజ్యమునకు త్తరవు చెల్లుగా నుండవలయును. 2. బేబరు ఢిల్లీరాజ్యము నాక్రమించినం దుకు రాణావారి కేఁటేఁట కొంతకప్పము నిచ్చుచుండ వలయును. కాని యట్లు సంధినిగురించి మాటలు జరుగుచుండ సంగుఁడు బేబరు వద్దకుఁ బంపిన రాయబారి తురకలవద్ద లంచము గ్రహించి నీచుఁడై తనయజమానునిగుట్టు బయలుపెట్టెనని రాజప్రతిష్ఠలలో నొకవాడుక కలదు. ఆరాజద్రోహి తారావంశస్థుఁడగు శిలాదేవుఁ డనువాఁడు. బేబరు పలుమారు తానుజేసిన తప్పులను గూర్చి నిజమయిన పశ్చాత్తాపమును బడుచు వచ్చెను. దాని కుదాహరణముగ కొక చిన్నకథ గలదు.

అతఁ డడివలకు మద్యపానము విశేషముగాఁ జేసెడువాడుక కలదు. అది పాపమనియు నాకారణంబున భగవంతునకుఁ దనపై నాగ్రహంబు వొడమునని యు దెలిసికొని యత డాదినము మొదలు సారాయములను దాగినని గొప్పయొట్టు పెట్టుకొని యంతకాలమును సారాత్రాగెడు వెండి బంగారుగిన్నెలు పళ్ళెములు ముక్కు ముక్కలుగా బగులగొట్టి యాముక్కలను పకీరులకు బీదలకు పంచిపెట్టెను. అంతతో తనివిసనక యతడు గూనలతో నున్న సారా నంతయు నేల బారబోయించి యాదినమున దనకు జయము లభించిన పక్షమున మహమ్మదీయులవద్దనుండి తాను గ్రహించుచున్న దస్తావేజుపన్ను కొట్టివేయుదునని పరిమాణము చేసెను. మాటలతో బోవక కార్యముజేసి చూపిన తమచక్రవర్తియొక్క మార్గమును ననుసరించి సేనాపతులు సామంతులు ఉమ్మరావులు అమీరులు

మొదలగువాను మున్నూరుమంది యొక్కదినము లోపుగ తా॥గ వని శపథముచేసి క్రొత్తగుడుతనమును మాని పవిత్రులయిరి. ఇట్లు జరిగినపిదప బేబసు విచారగ్రస్తుడయిన సైనికులను సేనాపతులను బిలిచి వారికి మతావేశము గలిగించి కయ్యమునకు బురికొల్పవలయు నని తలంచి యిట్టని విజ్ఞాపనము చేసెను.

ఓ వీరులారా! ఈపృథివిపంచమున బుట్టినవాడు గిట్టక మానడు ఎప్పుడో యొకప్పు డీలోకమును విడువక తప్పదు. బ్రతికియుండి పరాభవములు పొందుటకంటె చచ్చి గౌరవమందుటమేలు నేనుచచ్చినను సరే మంచిపేరుతో చనిపోయితినా చాలును భగవంతుడు దయామయుడు మన మింపు గడతేర్చినా మతముకొఱకు మృతినొందిన శూరులమగుదుము గెలిచితిమా దేవునిమెప్పించినవార మగుదుము. కాబట్టి మనము మరణమునకు జంక మనియు యుద్ధభూమినుండి వెనుకంజ యిడమనియు నొకమాగు పరిమాణములు చేయుదము."

ఆపలుకులు విన్నవారికందఱకు పౌరుష ముక్కెక్కించెను. సైనికులందఱు దమ వేదమగు ఖురాను జేత బట్టుకొని యుద్ధమున గెలువవలయు లేక చావవలయు నని పరిమాణములు చేసిరి ఒడలిలో నూపిరిలేనివాడు సయితము మతావేశముచేత పరవశత్వమునొంది ప్రాణములపై నభిమానము వదలుకొని ముక్కాకలను దేరినపగతురం బొడుచుటకు సిద్ధముగ నుండెను. అంతట శత్రులపయిం బడుటకు వారేర్పాటు జేసికొన్నందున మొనలుతీరిన వెనుక బేబసు గుఱ్ఱము నెక్కి సైనికుల కుత్సాహము గలిగించుచు సేనాపతులకు నడచుకొన వలసిన పద్ధతులను గఱపుచు గొంతసేపు దిరిగెను.

1527 వ సంవత్సరమున మార్చి 27 వ తేది శనివారమునాడు రాజస్థానముయొక్క భాగ్య మెట్లున్నదో నిణ్ణయించెడు యుద్ధము

జరిగెను రక్షకేక మటీయొక లాగైపోయినను మొట్టమొదట జయ మెప్పటియట్లు రాణాసంగునికే యగునని యెల్లరు భావించిరి. బేబరు చక్రవర్తియొక్కసైన్య మదివఱ కెన్నడు రాజపుత్రవీరుల పోటు చవిచూచి యెఱుగదు. నల్లమందుమత్తతో కన్నులెఱ్ఱబడ రాజ పుత్రయోధులు శత్రువులపయింబడి కత్తులను బల్లెములనురక్తములో ముంచియెత్తుచువీరవిహారము చేయినారంభింప, దిట్టతనమునకు పరిసిద్ధికెక్కిన కఱకుతుఱక లేమియుం జేయలేక యూరకొనవలసి వచ్చెను. పూర్వ మెన్నెన్న యుద్ధములలో వైరుల యదరిపాటుల నడచిన బేబరుయొక్క జయశీలంగిద్దైన రాజపుత్రుల నించుకయదు పులో నుంచజాలదయ్యె. ఆసమయము నెఱిగి బేబరు మంచియుపా యము నాలోచించి తనసేనలో గొంతభాగమును గుండ్రముగా దిరిగివచ్చి రాజపుత్రుల జుట్టుకొమ్మని యానతిచ్చి శిరంగులను ముం దునకు జరిపించి మూలబలమునకు తుపాకులిచ్చిముందునడిపించి బాణ వర్షమును గురిపింప నారంభించెను. అప్పుడు రాజపుత్రసైన్యములో నొకభాగమున కధిపతియైన శిలాదేవు డనునతడు రాజద్రోహ ము సేయఁదలంచి గుండె రాయి జేసికొని తన సేనలతో బయలుదేరి వచ్చి శత్రుపక్షమునఁ జేరెను.

పగతురసేన వచ్చి యాకస్మికముగ వెనుక దాఁకుటచేతను స్వాజనము మోసపుచ్చుటచేతను, తురకలు పట్టినపట్టు విడువకపోవుట చేతను రాజపుత్రసేన యెట్టకేలకుకట్టుచెడి తిరిగిపారిపోవలసివచ్చెను. మహమ్మదీయులు రాజపుత్రసేన నొకమూలకుం దరిమి పిరంగులు బారుచేసి కొట్టఁజొచ్చిరి. అందుచేదాఁదాపుగా నందఱుహతులయిరి. కొంద ఱెట్టెటో దెబ్బలు తప్పించుకొని పాతిపోఁగలిగిరి. వారిలో రాణా యొకఁడు. ఆ రణమునఁ దగిలినగాయములచేత రాణా కుంటి యగుటచే రణరంగమునన్నుండి పారిపోవుట కతని కిష్టము లేకున్నను

సేవకులే యతనిని మోసికొనిపోయి యపాయమునుండి దాఁటించిరి కాని యనేకులు యుద్ధభూమినుండి విడువక ప్రాణము విడిచిరి. అట్టి వారిలో చందావతువంశస్థుఁ డగురాజపుత్రవీరుఁ డొకఁడు మహా శూరు లగు మూఁకవందలమంది చుట్టములతో మృతినొంది రాణా వారికి తొల్లి రాజ్యము సేయునప్పు డాలోచనలు చెప్పుటలో నెట్లు ప్రథమగణ్యుఁ డయ్యెనో వారినిమిత్తము ప్రాణములు విడుచుటలో నట్లేప్రథమగణ్యుఁ డయ్యెను. అతనికి సాయమై మార్వారురాజ కుమారుఁడు మఱి యిరువదిమంది రాజకుమారులతోఁ గూడి నేలం బడియుండె. ఈయుద్ధము జరిగినదాపునకు సమీపముసందే బేబరు రణనిహతు లయినరాజపుత్రకూములపుట్టెలతో నొకజయస్తంభమును గట్టించెను.

ఇట్లుసంపూర్ణ పరాజయముకొంది కూపుచున్నచోటనుండి కదలలేని కుంటియన్న రాణాసంగుఁడు శౌర్యగాంభీర్యములయందు సింహమువలె మెఱుఁగ జొచ్చెను తలుపు వేసికొని చిత్తూరుకోటలో దాఁగికొనుట కతనికిష్టము లేక కోటతలుపు లెప్పుడు తెఱచి యుండ వలసిన దని యాజ్ఞాపించి తానెప్పటికైన శత్రుపురిని జయించి జయ ధ్వనులతోఁ గోటలోఁ బ్రవేశింతు నని చెప్పుచువచ్చె. ఈపరాజయ మువలన గలిగినపరాభవమును పోగొట్టుకొనునటకు యుద్ధభూమిలో నొకగుడారము వేసికొని యదియే యిల్లుగా నతఁ డుండెనఁట. అది మొదలు యుద్ధములో మృతినొందిన రాజపుత్రశూరులయొక్క భార్యలు నేనలం బోగుచేసి ఢిల్లీచక్రవర్తిమోఁదికిఁ జను మని రాణాకు సమ ర్పించిరిగాని పరాజయముకొందిన యొక్కసంవత్సరములోనేయతఁడు పరలోకగతుఁ డగుటచే నానేనలం గూర్చుకొని తురకలతో పోరు నంతటిభాగ్య మతనికిఁ బట్టదయ్యె.

సంగుఁడు విషము దిని చచ్చెనని కొంద అందురు; కానియది

నిజము కాదు. చిన్నతనమునుండియు నిల్లువిడిచి తిరిగి యతఁడు పడిన కష్టములను మహాయుద్ధములయందు దగిలినయెనుబదిగాయములను విశేషించి కణ్వాహా దగ్గరజరిగినయుద్ధమును విషముకంటెనెక్కుడు తీక్ష్ణములై వాని కకాలమరణము గలిగించెను. మీవారు రాజ్యమును పాలించిన రాణాలలో సంగుడు మహాపరితాపశాలి. అందుచేత నతఁడు యందఱికన్న గొప్పవాఁడని యప్పుడప్పుడుకొంద అనుచుందురు. ఆతనివెనుక సింహాసనమునకు వచ్చిన వానివంశస్థులు సంగునివలె దృఢచిత్తులై చరించినచో చిత్తూరునకు దీనదశ రాకయుండును.

సంగుని చరిత్రము సమగ్రముగాఁ జెప్పబడినది గావున నింక నతని వైరియగు బేబరు చరిత్రము నించుక చెప్పవలసి యున్నది ఇతఁడు మొగలాయివంశస్థుఁడు ఈతని పూర్వుడఁగు చంగిసుఖానుడు ఆసియా యూరోపుఖండముల రెండును దండెత్తి మిడుతలదండువంటి తురకసేనలతో నింపి రక్తప్రవాహములు ప్రవహింపఁజేసి యానాటి మానవజాతి నంతను గడగడ వడకించిన చండశాసనుఁడు. అతఁడు పదమూడవశతాబ్దముయొక్క ప్రారంభమున హిందూదేశముపై దండెత్తి సింధునదికిఁ బడమట నున్నభూముల నాక్రమించియెందుచేతనో మనదేశమున నిలువక స్వస్థానమునకుఁబోయె. వానితరువాత వాని వంశస్థుడును వానికంటెను శూరుడు నగు తామరలేసు 1399 వ సంవత్సరమున హిందూదేశముపై దండెత్తివచ్చెను. ఈతనికాలొకటి కుంటిగ నుండెను. సహజముగ దుర్బలుఁడయ్యు నితఁడు మెచ్చఁదగిన మనోబలముచే మొగలాయిలకెల్ల ప్రభుపై తార్తారుదేశమున నున్న సమర్కందునగరమున సింహాసనమెక్కి యనేకదేశముల జయించెను. బేబరు తామరలేసున కాఱవతరమువాఁడు. ఇతఁడు తనవంశస్థులవలె పరితాపవంతుఁడెకాని వారివలె నిష్కారణముగా మానవ

జాతిని నిర్మూలించునట్టికూ ర్మిడు కాడు. ఇతని తలిదండ్రులు చిన్న తనమునందె మృతినొందుటంజేసి బాల్యమునందె సింహాసనస్థుడై పలుమారు రాజ్యభ్రష్టుడై యనేకస్థలములయందు కొత్త రాజ్యములు స్థాపించి యెట్టకేలకు హిందూస్థానముపై దండువిడిసి ఢిల్లీ చక్రవర్తియయ్యెను. ఇతఁడు ప్రతాపవంతుఁడగుటయే గాక పారశీక భాషలోమంచి కవనముగూడ జెప్పఁగల సమర్థుఁడు. ఇతఁడు హిందూదేశమును జయించినాఁడన్నమాటయే గాని జయించిన పిదప పట్టుమని పదికాలములపాటు దేశము నేలలేదు, అతడు 1526 సంవత్సరమున చక్రవర్తియై 1530 సంవత్సరమున మృతినొందెను. ఆనాలుగుసంవత్సరములైనను మనస్థిమితము లేక యుద్ధములోనే గడపవలసివచ్చెను. ఇతని మరణమునుగూర్చి యొక చిత్రికథగలదు. అతని కుమారునకు జబ్బుచేసి ప్రాణముమీఁదికి వచ్చెనట కుమారునియందు బేబరునకు మితిమీరిన ప్రేమయుండుటచే దనకొడుకును రోగవిముక్తునిచేసి తన కాజబ్బు తెప్పింపుమని భగవంతుని ప్రార్థించెనట. అతడు ప్రార్థించినట్లుగానే క్రిమముగా హుమాయూనున కారోగ్యము గలుగుటయు బేబరుజబ్బుపడి మృతినొందుటయు సంభవించెను. ఢిల్లీ పాలించిన మొగలాయి చక్రవర్తుల కితనె మూలపురుషుఁడు.

కణ్వాహాయుద్ధమైనతరువాత పాడుపడిన స్థలములు బాగుచేసి కొనుటకును మరల పూటుపడుటకును రాజస్థానమునకు గొంత విశ్రాంతి కలిగినది. ఎవడో యొకవీరుడు మృతినొందని కుటుంబము గాని గృహముకాని లేకపోవుటచే రాజస్థానమంతట శోకదేవత విహారము చేయుచున్నట్లు కనబడెను. ఆదారుణయుద్ధమైనతరువాత గలిగిన విశ్రాంతిచే రాజపుత్రస్త్రీలు తమ మగవారలకు జరిగిన పరాభవపు మచ్చను దుడిచివేయగల శూరులగు కుమారులను గని పెంచుచుండిరి.

రాణాసంగుడు పోయిన రెండుసంవత్సరములకే బేబరుచక్రవర్తియు గాలధర్మమునొందుటచే గ్రొత్తగా జయించిన భూములన్నిటిని గలియ గట్టుకొని సంరక్షించుకొను భారము వానికుమారుడగు హుమాయూనుపయి బడెను. హుమాయూను ధైర్యశాలియు నౌదార్యవంతుడునయి స్వగౌరవము గాపాడుకొనువిషయమున రాజపుత్రులెంత తీవరముగా నుందురో యంత తీవ్రముగ నుండి దయాళువై సర్వజనులచేత బేగిమింపఁబడుచు వచ్చెను. రాచరికమున కుండవలసిన కాఠిన్యము మనోధైర్యము చిత్తైర్మల్యము మొదలగు గుణములు లేకపోవుటయేగాక తొల్లి వానితండ్రి కభ్యాసములయిన నల్లమందు మద్దతు మొదలగునవి వాని కలవడెను. అందుచేనతడు స్థిరబుద్ధి లేనివాడయి బేబరువలె నలుదెసలం జెదరియున్న రాజ్యమును కూడగట్టుకొని పాలింప లేకపోయెను.

అదియటుండ రాణాసంగుని జ్యేష్ఠపుత్రుడు రత్నసింగు రాజపుత్రికులజులవద్ద నుండు శౌర్యగాంభీర్యాది సమస్తలక్షణములు గలిగి తండ్రి పరోక్షమున రాజ్యమునకువచ్చెను. గద్దెయెక్కినతోడనే యతఁడు కోటకావలివాండ్రిం బిలిచి "తొల్లిమాతండ్రియగు రాణాసంగుఁడు తెరచియుంచు మనిన తలుపులు తెరచియేయుంచవలయును కాని మరల మూయవద్దు. వానినాలాగుననే యుండనిండు. ఢిల్లీ మండూరు పట్టణములే చిత్తూరునగరద్వారములగు గాక" యని నొక్కిచెప్పెను. కాని యతఁడెన్నోకష్టము లనుభవింపవలసి వచ్చెను. ఆకష్టములలోఁ గొన్ని స్వయముగ దెచ్చుకొన్నవియుఁ గొన్ని వానియనుచరుల బుద్ధిహీనతచేతను దోహబుద్ధిచేతను దెచ్చినవియునై యుండె. మొట్టమొదట నతఁడు నిగ్రహింపవలసిన ప్రబలశత్రువువాని సవతితల్లి యగు జవాహీరుభాయి. ఆమె మారువారురావుల యాఁడుబడుచు. తనకుఁదోచినంతయెగాని యొకరుచెప్పినట్లు వినక

పోవుటయు దురాశచే నెప్పుడు కుట్రిలజేయుటయు నామెచేయు ప్ర
ధానకార్యములయియుండెను. భర్తయగురాణాసంగుఁడు మృతినొం
దినతోడినే జవాహీరుభాయి సవతికొడుకును రాజ్యభ్రిష్టునిఁ జేయ
దలంచి తనకుమారుఁడు విక్రిమజిత్తును చిత్తూరుసింహాసనమునందు ని
లుపుమనియు నట్లుచేసిన పక్షమున ముప్పు మాళవదేశపు రాజగు
మహమ్మదు చిత్తూరులో విడిచిపోయిన కిరీటమును రంతంబార్ అను
కొండకోటను బహుమానముగ నిత్తుననియు బేబరుచక్రినకి రహ
స్యముగ వర్తమాన మంపెను బేబరు పనితొందరలోనుండి తెరపిలే
క ఆమెకు బ్రిత్యుత్తరమునయిన నొసంగకపోవుటచే నామె సంకల్ప
మంతరించెను.

ఇదియటుండ రత్నసింగు అంబరుదేశపురాజు కూఁతును
వివాహమాడదలఁచి తనకత్తి యక్కడకుబంపి యామెను పెండ్లి
చేసికొనెను వివాహమాడియు నెంతకాలమునకు నామెను దనవద్దకు
దీసికొనిరాకపోవుటచే బూందీసంస్థానాధిపతియగు సురాజమల్లుఁడా
బాలికను వివాహమాడి తన యంతఃపురమునకు దీసికొనిపోయెను.
ఈకార్యముచేత సురాజమల్లునకును రత్నసింగునకును మనసులలో
గ్రోధాగ్నులు పొడమి రవులుచుండెను. అట్లుండ రత్నసింగొకసారి
వసంతకాలమున నొక యడవిలో వేటాడుటకు వచ్చిన సురాజమల్లు
ను నిష్కారణముగ బొడిచి యాతనిచేత మరల నొకపోటు తిని పగతు
నిఁ చంపిన సంతోషము లేకుండ తానునుజచ్చెను రత్నసింగు స్వయ
కృతాపరాధమున దెగుటచే జవాహీరువాభాయియొక్క చిరమనోరథ
ము ప్రియత్నమక్కర లేకయే సిద్ధించెను. విక్రిమజిత్తు చిత్తూరు సిం
హాసనమెక్కెను. విక్రిమజిత్తిట్టివాడని నిర్ణయించి వాని యుపకు వీలు
లేదు. రాజస్థానచరిత్రికారులు వానియొద్ద సద్గుణములేవియు లేవని
వ్రాసిరి. బంధువులయెడను సామంతులయెడను నిరాదరణము చూ

పుటయేగాక యతడు నీచులతో సహవాసము చేయుచు రాణాసం గుని కొడుకయినందుకు పౌజలవలన బొందవలసిన గౌరవమును బొం దక నిరసింపబడుచు వచ్చె. రాజ్యవ్యవహారములను జూడక వస్తాదు లను పండెగాండ్రను గలిసి యతడు కాలమంతయు నేల వ్యర్థము చేసెనో తెలియదు. ఇట్లు దుస్సహవాసములు చేసి పాడగుచున్నను విక్రమజిత్తు సహజముగ తెలివిగలవాడని యీక్రిందికథ వలన దెలి యవచ్చును. అతనికాలము వఱకు రాజపుత్రవీరులు గుఱ్ఱములనెక్కి కత్తులు బల్లెములు పూని యుద్ధములు చేయుచుండిరి. రాజపుత్రుల శత్రువులు తురుష్కులను ఫిరంగులను బూని యుద్ధము సేయుచువచ్చిరి. అందుచేత రాజపుత్రులు తరచుగ నోడిపోవుటయు మహమ్మదీయు లు గెల్చుటయు సంభవించెను.

విక్రమజిత్తు బుద్ధిశాలియగుటచే రాజపుత్రు లెంతశూరు లైనను నిప్పులుజిమ్మ ఫిరంగులు మొదలగు నాయుధములులేక వట్టి కత్తులు కఠారులు బూని గుఱ్ఱములపై నెక్కి యుద్ధముచేసినంతమా త్రమున గెలువజాలరని నమ్మి పూర్వపద్ధతిని విడిచి కొత్తపద్ధతి పౌ కారము నూతనాయుధములను బూనవలసినదని తనవారి నందఱిని బురికొల్పెను. కొత్తపద్ధతి యనగా రాజపుత్రశూరులు యుద్ధరం గమున కొందఱు గుఱ్ఱములు దిగి ఫిరంగులు కాల్చుటయు మఱికొం తఱు నేలనేయుండి కాల్బలమై తురుష్కులతో యుద్ధముచేయుటయునని తెలిసికొవలయును విక్రమజిత్తు చెప్పినమాటలు రాజపుత్రులకు మిక్కిలిగౌరవభంగమని దోచుటంజేసి వారందఱు బుఱ్ఱపోయినను గుఱ్ఱములు దిగి కత్తి విడిచి యుద్ధముచేయమని వాదించిరి. అట్టి మోటయుద్ధమువలన గలుగు నష్టమును తురుష్కియుద్ధమువలన గలుగు లాభమును జూపి రాజు వారినెంత వేడుకొన్నను వినక వారు "గుఱ్ఱములమీద నుండియే శత్రువుల ఫిరంగులు బాలుపడి పోవ

ములనైనను విడుతుము; కానినేల దిగితుపాకి చెలబట్టుకొని పరువు పరితిష్టలు జంపుకొనము సుమీ" యని పరిత్యుత్తర మిచ్చిరి. అట్టి వారితోవాదించుట నిరుపయోగ మనిగరిహించి రాణావారియెడల నాసవదులుకొని జీతములనిచ్చి కొందఱు సిపాయిల నేర్పఱిచి వారికి నూతనపద్ధతిపరికారము యుద్ధముచేయుట నేర్పించెను.

ఈపనివలన రాజపుత్రులకు మనసులలో రాణాపై కోపము నిలిచెను. దానికితోడు విక్రమజిత్తుకొత్త సిపాయిలకు బహుమాన ములిచ్చి వానిని గౌరవించి వారితో గలిసిమెలిసి యుండుటచే రాజ పుత్రులు తమకోపమును లోలోపల నణచుకొనజాలక పైకి వెడలి రాణాతో గలహమునకు డీకొనిరి. రాజ్యమున ప్రతిష్ఠలమందు పరిజ లు రాణాయొక్క యధికారము దిరస్కరించి రాజశాసనముల నతిక్రి మించి యుద్యోగస్తులను బరిహసించి యథేచ్ఛముగ దిరుగజొచ్చిరి. కొండలలోనుండు మన్నెగాండ్రు గుంపులు గుంపులుగ జిత్తూరునగ రమువఱకు వచ్చి రాణాకన్నులయెదుటనుండియే పరిక్ర పల్లియల దోచుకొని పశులమందలను దోలుకొనిపోవజొచ్చిరి విక్రమజిత్తు కొండదొంగలను దరిమి కొట్టిరండని తన గుఱ్ఱపుదళములకాజ్ఞాపింప రౌతులందఱు నవ్వుచు "జీతబత్తెము లిచ్చి నిల్పిన కొత్త కాల్బల మునుబంపుడు. మేమేమి చేయగల" మని పలికిరి.

చిత్తూరురాజ్య మట్టిదుస్థితిలోనుండుటచే శత్రువులు తమతమ పాతపగలు దీర్చుకొనుట కదయే సందని విజృంభించిరి. గుజరాతు దేశపరిభువగు మహమ్మదుషా యనతఱుక కొంతకాలముక్రిందట బేబరుచేత జయింపబడి ఢిల్లీ రాజ్యముతో గల్పబడిన మాళవదేశము నాకమించుకొనెను. అప్పటికి బేబరు చనిపోవుటయు బరమసాధు వగుహుమాయూను సోదరులచేత బంధువుల చేతనపలుచిక్కులం బడి మనస్థిమితము లేక యుండుటయు బహదూరషాకుమాళ్వాను బుచ్చుకొనుటకు మంచివీలు కలిగించెను.

అట్లు బహాదూరుషా పరిక్రలో బల్లెమై మునుపు మాళవ దేశపుప్రభువు లగుతురకల నిద్దఱిని చిత్తూరురాజులు ఖయిదీలుగా దీసికొనిపోయి వానిలో నొకనికిరీట మపహరించి యవమానించిన ప్రాగితవృత్తాంతమును జ్ఞప్తికి దెచ్చుకొని సాటితురకలకు జరిగిన దారుణపరాభవమునకు దగినప్రతీకారము జేయుటకు సమయమును వెదకుచు నెట్టకేలకు విక్రమజిత్తొకసారి బూందీనగరమునకు బోయి యున్నప్పుడు పెద్దసేనం గూర్చుకొని చిత్తూరుపై దండువిడిసెను.

విక్రమజిత్తు సహజముగ దొందరవాడగుటచే దనపరితి కక్షులు తనసేనకన్న నధికసంఖ్యగలవారై యున్నను సరకుగొనక మహమ్మదీయసైన్యములందాక నిశ్చయించుకొనెను విక్రమజిత్తు తత్సమమమున నేమి సేయుటకుం దోచక మనోవేదన నందవలసి వచ్చె. కూలికి వచ్చినసిపాయిలు శత్రువుల గొప్పసేనం జూచి భయ పడి పోరుటకు సాహసింపరైరి. రాజపుత్రిసైనికులం బోరు మని రాణా యడుగ తమ్మావమానించి జీతగాండ్ర బిలిపించిన రాజుపక్షు మున నిలిచి పోర నొల్లరైరి. అట్లు పోరక పోవుటయే కాక యారాజ పుత్రిలు యుద్ధభూమిని విడిచి పోయి రాణాసంగునకు నొక బూందీ రాజపుత్రికవలన బుట్టిన యొకచిన్నకుమారుని రాణాగా జేయ దలంచి కోట శత్రివులబారి బడకుండ గాపాడుటకు జిత్తూరు బ్రివేశించిరి.

ఈనగరమును గాపాడుట కామీవారురాజపుత్రులకు రాజ స్థానమందున్న రాజు లందఱు సాయపడిరి. కణ్వాహాయుద్ధమున దమవారనేకులు నిహతు లయినను హతశేషు లగుచందావతువంశ స్థులు చిత్తూరు సంరక్షణమునకు మరల సిద్ధపడిరి. ఆబూపర్వతమువద్ద నుండి యాపాంతముల నేలుచుండిన రావువచ్చి మీవారునకుందోడు సూపెను. అట్లే మఱి యిరువురురాజులును దమ ప్రాతపగలమరచి

యీాయదనునవచ్చి మీావారును బాసటయై నిలిచిరి. వెనుకటిరాణా యగు రత్నసింగు బూందీసంస్థానపరిభువగు వెనుకటిరావునువేఁటాడు వేళ జంపెను. అతనివెనుక సింహాసనమునకు వచ్చిన యర్జునరావు మనసులో నామాట నుంచుకొనక మెరియలవంటి తనసైనికుల నైదు వందలమందినిఁ దోడ్కొని చిత్తూరునకు వచ్చెను. పృథివిరాజునకును వాని పినతండ్రి యగుసురేశమల్లునకును నెంతెంత మహాయుద్ధములు జరిగినవో పృథివిరాజు సాహసములఁ జదివినవారంద ఱెఱుఁగుదురు. ఆసురేశమల్లునికొడుకు భాగ్జీ యనునతఁడు గతించినకార్యముల దల పక తనతండ్రిని చిత్తూరురాణాలు దేశమునుండి వెడలఁగొట్టి రని క్రోధమునైన నిలుపక దేవలకోటనుండి కొంతబలముం దోడ్కొని వచ్చెను ఈపైన వేరొక్కనఁబడిన శూరులేగాక మఱియు ననేకప్రభు వులు కత్తిఁగట్టుకొని వచ్చి చిత్తూరును సంరక్షించు చున్నయాదేవత యాపత్కాలమున రాజవంశస్థులను గాపాడక పోదని నమ్మియుత్సా హముతో రణోన్ముఖులైరి కాని పరిపంచములో నున్నశౌర్య మంతయు ముద్దచేసి యొకచోటికిఁ జేర్చినను బహుదూరుషాయొక్క పిరంగులముందట నెందుకుం గొరకాదు.

ఆతురకరాజు తన గొప్పపిరంగులను కోటబురుజుల సమీప మునకు లాగించుకొనిపోయి వానిసేనలలోఁ బనిఁజేయుచున్నపోర్చు గీసువారిచేతఁ గడునిపుణముగ బనిజేయింపఁ జొచ్చెను. ఒకమూల నుండి దారుణము లగుశిరంగిగుండ్లు కోటలోనున్నమనుష్యులమీాఁద బడి నాశనము చేయుచుండ రెండవమూలనుండి మరికొన్నిగుండ్లు వచ్చి కోటగోడలను గుభాలు గుభాలు మని పడఁగొట్టఁ జొచ్చెను పూర్వ మల్లాయుద్ధిను ముట్టడించినప్పుడువలెనే యిప్పుడును దక్షిణ దిక్కున నున్నకోటభాగము బలహీనమై యుండెను. ఆవైపుబురుజు మీాఁద బూందీప్రభు వగునర్జునరావు తన యైదువందలమంది సైని

కులతో నిలిచెను. తురకసేనలో నున్నపోర్చుగీసుదొర యాబురుజుల కెదురుగా నేలసారంగము ద్రవ్వి యందు తుపాకిమందు కూరి దాని నంటించెను ఆగని బ్రహ్మాండము గడగడ వడకునంతటి ధ్వనితో, బగిలి దక్షిణదిక్కునున్నకోటగోడలునలువదియైనమూళ్ళు పొడుగున గుభాలున కూల్చెను. అతిధైర్యముతో నాభాగమును గాపాడుచున్న యర్జునరావును వాని జోదులును పేలిపోయి యానవాలైనలేకుండ నశించిరి. ఈరంధ్రమునుండి మహమ్మదీయులు కోటలోఁ బ్రవేశింపఁ జూచుచుండ వీరరసావతారు లగుచందావతువంశస్థు లక్కడకు వచ్చి శత్రులు లోనఁ బ్రవేశింపకుండఁ బోరిరి. ఎక్కడనుండి యైనమటి కొంతసేన దోడు వచ్చినగాని చిత్తూరుకోట నిలువదని యందఱు గ్రహించిరి. అప్పుడు ముఖ్యసేనానాయకు లందఱు గూడి సభజేసి యాయాపద గడువంబొట్టుట కుపాయము వెదుకఁ జొచ్చిరి. వారికి మొట్టమొదట యాలోచన జెప్పినది విక్రమజిత్తు తల్లి యగు జవా హీరుభాయి. ఆమెమగడుపోయిసస్వల్పకాలములోనే తన సవతికొడు కును రాజ్యభ్రష్టునిఁ జేసి తనకుమారుని రాజుని జేయుమని తురక చక్రివర్తిని బ్రతిమాలించినందుకు నిటీవల జాలపశ్చాత్తాపమునొంది యాసమయమున తనకుమారుని లాభమునుగాని తనలాభమునుగాని చూచుకొనక మీవారుయొక్కయు చిత్తూరుయొక్కయు గౌరవమును గాపాడుకొనుటకు సమస్తవిధముల బాటుపడి తాను యుద్ధమునకు బోవుదునని సేనానాయకులతో జెప్పి వారి నొప్పించి తనమందిర మును తనగోషాను విడిచి కవచము దొడుగుకొని యాయుధముల ధరించి కొంతసేన నడపించుకొనిపోయి యొడలు దాచుకొనక కయ్యము చేసి స్వర్గస్థురా లయ్యెను.

ఈజవాహీరుభాయిగాక రాణాసంగునకు మఱియొకభార్య యుండెను. ఆమెపేరు కర్ణావతి. విక్రమజిత్తును రాజుగా నంగీకరింపక

ఆమె కొడు కగు నుదయసింగునే రాణాగాఁ జేయఁదలంచి రాజపు త్రివీరులు నానాభాగములనుండి వచ్చి చిత్తూరులోఁ బ్రాణములు విడు చుచుండిరి. వీరస్వర్గమునఁజూరకొన్న యర్జునరా వీదేవి సోదరుఁడే. మరణమునకుఁ జంకని శూరునిగర్భమునఁ బుట్టి శూరాగ్రేసరుఁడగు రాణాసంగుని చెట్టబట్టిన యీదేవియు భయమెట్టిదో యెఱుఁగని సా హసికురాలేమై తనప్రాణములు విడువఁదలంచెను; కాని చిన్నకుమా రుని ప్రాణములు సంరక్షించుట కర్తవ్య మనియూరకొనెను. వీరం ధఱు గోట సంరక్షణమునకై యుపాయములు వెదకుచుండ కుమార రక్షణమునకై యీ మె యుపాయములువెదకి తుద కొకటికనిపెట్టెను.

రాజపుత్రులలో నొకచిత్రమైన యాచారము కలదు. రాజ పుత్రస్త్రి తనకేదేని యాపదవచ్చినప్పు డాయాపద దీర్ప్గల సమర్థు డని తనకుఁదోచిన పురుషుని శరణువేఁడి వానికి రత్నఖచితమైన కం కణముకాని పట్టుతోరముగాని పంపుచుండును. ఆపురుషుఁడు రాజపు త్రుఁడు గావచ్చును. లేక తురక గావచ్చును. ఆస్త్రీ వాని నెఱింగి యుండనక్కఱలేదు. వానిపేరు విని శరణువేడవచ్చును. ఆపురుషు డాస్త్రీని జూడవలసినయావశ్యకమునులేదు. ఆస్త్రీ పంపినబహుమా నము నాపురుషుండు ముంజేతికిం గట్టుకొని యీమెను రంక్షించుట కు గంకణము గట్టుకొన్నశూరుడై యీనాఁడు మొద లామెకు పెం పుడు సోదరుఁడై యామె యేదిగోరిన నది చేయునట్లు పరిమాణము చేయును. ఒకవేళ నాస్త్రీ యీపురుషునకు బ్రాణహాని కలుగుపనులు చేయుమన్న నతఁడు చేసితీరవలయును. ఆపత్సమయమునం దున్నస్త్రీ లీవిధముగ గంకణమును బంపుట తమకెంతో గౌరవ మని మహమ్మ దీయచక్రివర్తులు హిందూరాజులు గూడ దలంచిరి.

కర్ణావతి యీయాచారము నడపి తనకుమారుని సంరక్షించు కొనవలయు నని సంకల్పించి యంతఃపురమున మెత్తని పట్టుదారము

లతో గడువిన్నాణముగ నొకపట్టుతోరము నల్లి నమ్మికగల యొకబం
టునుబిలిచి యిట్లనియె. శత్రిసేనలబారిఁజడకుండ తప్పించుకొని యె
ట్లయిన హుమాయూను చక్రవర్తియొద్దకు బోయి యీతోరము
వానికిచ్చి యీతోరమువలన మీవారురాణీ యగు కర్ణావతికి నతఁ
డిప్పుడు సోదరు డయ్యెంగావున యాపద గడువంబెట్టవలయు నని
చెప్పుము." ఆతోరము దీసికొని యాబంటు నిరంతరప్రయాణంబు
ఢిల్లిపురమునకు జేరి యాసమయంబున నక్కడ చక్రవర్తి లేమిం జేసి
యాశాభంగమొంది యాగ్రానగరమున బేబకువేయించిన గులాబి
పూలతోటలో నతఁడు విహారమును జేయుచుండు నని నిశ్చయించి
కాళ్ళీడ్చుకొనుచు నచ్చోటికిఁ బోయి యచ్చటను వానింగానక నిర్వ
ణ్ణహృదయుఁడై హుమాయూ నాసమయమున పితూరీల నడచుచు
రాజద్రోహుల శిక్షించుచు బంగాళాదేశమం దున్నవా డని విని
చిత్తూ రెక్కడ శత్రివుల పాలై పోవునో యనుభయము తన కాళ్ళ
కింతింతనరాని సత్తువ గలిగింప నెట్టకేల కచ్చటకుంబోయి హుమా
యూనుని సందర్శించి యాదేవియిచ్చినపారితోషిక మతనికి సమర్పిం
చెను. సమర్పించుటయు హుమాయూను మహానందభరితుఁడై దానిం
గ్రహించి యాతోరము ముంజేతికిఁ గట్టుకొని రాజపుత్ర స్త్రీరక్షణకు
దీక్షవహించి "కర్ణావతి కేమికావలయును? ఆమె యేమడిగిన నది
యిచ్చెద చెప్పు" మని యడిగెను. "స్వామీ! ఆమె కేమియునక్క
అలేదు. ఆమె మీతోబుట్టువగుటచే చిన్నవాఁ డగు మీమేనల్లుని ర
క్షింపుడు. ఇదియే యామె కోరిక" యని యాసేవకుఁడు ప్రత్యుత్తర
మిచ్చెను. ఆపలుకులు విని వల్లె యని హుమాయూను బంగాళమునం
దింకను దాను చేయవలసినపని యున్నను దానిం గట్టిపెట్టి విపత్స
ముద్రమునం దున్నస్త్రీని సముద్ధరించుట ప్రథమకర్తవ్య మని నిశ్చ
యించి మహాసేనాసమేతుఁడై రాజస్థానమునకుఁ బోవ బయన
మయ్యెను.

అప్పటికి బహదూరషా యింకనుఁ జిత్తూరుకోటలోఁ బ్రివేశిం పలేదు. హుమాయూ నించుక త్వరపడినపక్షమున పట్టణము పరుల చేతం బడకయుండును. కాని యెందుచేతనో పట్టణసమీపమునకు వచ్చియు బహదూరుషా పయింబడక కాలహరణముచేసి యుదా సీనుఁ డయ్యెను. మహమ్మదీయమత ద్వేషు లగు హిందువులను గెలు చుచున్న సాటితురక మీఁద గతి గట్టి పోరుట తనవంటితురక కనుచి త మనియు మతవిరుద్ధమనియుఁ దలంచి హుమాయూనుఁడట్లుపేక్షిం చె ననికొందరు చెప్పుదురు. రాజపుత్రులకుఁ బ్రత్యక్షముగ సహాయ ము సేయకున్నను ఢిల్లిచక్రవర్తి యిట్టియకార్యములు చేసినందుకు బహదూరషాను మిక్కిలి చీవాట్లుపెట్టి యధిక్షేపించె నందురు.

కోటలోనున్న రాజపుత్రులులోపలిబలము క్రిమక్రిమముగ క్షీణమగుటయు పయిసహాయము రాకుండుటయుఁ జూచి చిత్తూరున కంత్యకాల మాసన్నమయిన దనిగ్రహించి సర్వముసిద్ధముచేసికొనిరి. బాలుఁడగు నుదయసింగును విశ్వాసముగల యొకసేవకున కప్పగించి పగతురచేతఁ జిక్కకుండ నావలకుఁ దాటించి తొల్లి లక్ష్మణసింగున కుఁ గలిగిన దేవతాసాక్షాత్కారమును జ్ఞప్తికిఁ దెచ్చుకొని తమకు రా జుండవలయు నని రాజపుత్రిసేనాపతు లెవ్వని రాజుం జేయుద మని యోచించుచుండ దేవలకోటనుండి వచ్చిన సురేశమల్లుని కుమా రుఁడు భాగ్జీ యనునతఁడు ముందరికి వచ్చి నేను చిత్తూరురాజులకు ర క్తసంబంధగల జ్ఞాతివర్గములోనివాఁడను. నేను నాయకుడనై మిమ్మ్ర నడపెద. నన్ను రాజుం జేయుఁ డనికోరగా నప్పుడు యథావిధిగా బట్టాభిషేకము చేయుటకు వీలులేక వారందఱు వానిని రాణాగా నేర్పఱచిరి. గోటగోడ లొక్కటొక్కటిగా నేలంగూలజొచ్చెను. చి త్తూరు నలుమొగంబులును శత్రివులు చుట్టుముట్టిరి. ఒక్కగడియ లో కఱకుతురకలు బెబ్బులులవలె వచ్చి కోటలోఁ బడుటకు సిద్ధముగ

నుండిరి. అప్పుడు స్త్రీలు ప్రత్యేకముగా చితులనేర్పఱచుకొని యందు బడి చచ్చుటకు వీలులేదు. అందుచే పుట్లకొలఁది యెండుపుల్లలొక్క టేకాడుగ పరిపిఁచి దానిపై ఁబారువులకొలఁది తుపాకిమందు పోయిం చి రాణీకర్ణావతి పదుమూఁడువేల రాజపుత్రస్త్రీలతో ఁగూడి యా కాడుఁబ్రవేశించి చిచ్చుపెట్టుకొని యగ్నిహోత్రిన కేకాహుతి సమ ర్పించెను. మిగిలనస్త్రీలుకొందఱు విసముదినియుఁ గొందఱు ఖడ్గము లతో బొడుచుకొనియు కర్ణావతి మార్గము ననుసరించిరి.

ఇట్లు నిశ్శేషముగ నంతఃపురకాంత లందఱుఁ గులాచారము ను నడపి గౌరవంబును నిలుపుకొన్నపిదప హతశేషు లగురాజపుత్ర వీరులు నిర్విచారముగ రక్తాంబరములు ధరించి యాయుధపాణులై మృత్యుదేవతం దృణీకరించి కోటతలుపులం దీయించి ముట్టడివేయు మ్లేచ్ఛసైన్యములపై ఁబడిరి. ఆదినము ముప్పదిరెండువేల రాజపుత్రు లు దేశభిమానము నిమిత్తము ప్రాణములు విడిచిరి. రాజస్థానము నందున్న శూరులందఱానాడు పంచత్వము నొందిరి.

అనంతరము బహదూరుషా చచ్చినవారితోడను చచ్చుచు న్నవారితోడను నిండియున్న చిత్తూరుకోటలో పదునైదుదినములు వఱకు కొలుపుఁ దీర్చియుండెను. అట్లుండ హూమాయూను దండెత్తి వచ్చుచున్నవాఁడనువార్త వినిదానికిం దగినప్రయత్నములఁ జేయ నారంభించెను. బహదూరుషాయొక్క సేనలోపోర్చు గీసువారుకొం దఱుండి ఫిరంగులను మిక్కిలినైపుణ్యముతో బ్రియోగించి కోట లో బరుచుగొనిరి. అందుచేనతనికి పోర్చుగీసువారిమీఁదనువారిఫిరంగులఁ బ్రీఁదను గడువిశ్వాస ముదయింప నతఁడు వారెంతచెప్పిన నంత సే యుచుండెను. అపోర్చుగీసువారి సహాయమున హుమాయూను రాక నడ్డగింపగల శిబిర మొకదానిని నిర్మించిదడులు గట్టించి కందకములఁ దవ్వి యాశిబిరము దుర్భేద్యముగఁ జేసిరి. దానిబలము జూచుకొని

బహదూరుషా యిక తాను సురక్షితుఁడ ననుకొని నిర్భయముగ నందుగూర్చుండెను.

ఆవ్యూహము పన్ననేర్పరులు మిక్కిలి బుద్ధిమంతులే యగు దురు. గాని శత్రువులు లోపలికి వచ్చుట యెంతకష్టమో లోపలివా రు బైటికి బోవుటయు నంతయేకష్టమనుమాట వారు మరచిరి. వ్యూ హము పన్ననయత్నము పరాజయము గలిగినప్పుడు సేన బారిపోవుట కుఁ దగిన వీలుండునట్లు పన్నవలయును. పోర్చుగీసువారు బహదూరు షా సేన కట్టివీలును కలుగఁజేయరయిరి. హుమాయూను సేనలనా లుగు దెసలం జుట్టుముట్టి యెక్కడచూచిన దామెయై కనఁబడుచుం డెను. తనసేనకు తిండిసరకు లంతకంతకు తరిగిపోవుటయు వానిని దె ప్పించుకొనుటకు మరల వీలులేకపోవుటయు సేన యావలకుబారిపోవు టకు దుస్సాధ్యమగుటయు శత్రుసేనను జయించుట స్వప్నవార్తయ గుటయు నెఱిగి బహదూరుషా తనయవస్థకుఁ దానే సిగ్గుపడి యైదు గురు బంట్లను సాయము దీసికొని మారువేషము వేసికొని యర్ధరా త్రిమున నావలబడి ప్రాణములు దక్కించుకొని సేనకర్మను సేనదని యూరకొనెను. సేన మేలుకొని ప్రభువుగానక వానకుఁ గతిగిపోయిన యుప్పులాగున నదృశ్యమయ్యెను. బహదూరుషా కష్టపడి జయించి న చిత్తూరుకోట హుమాయూనుని స్వాధీనమయ్యెను.

బహదూరుషా తఱుమఁబడి యొక నెలవునకుండియొక నెలవు నకు బరువులెత్తుచుఁ గొంతకాలమున కెచ్చట గానబడడయ్యె. హు మాయూను సమయమునకు వచ్చి చిత్తూరునగరమును గాపాడలేక పోయినను బహదూరుషాయొక్క మంత్రుల తెలివితక్కువ ప్రియ త్నములవలన వానింగెలిచి వానిరాజ్యములగు మాళవగూర్జర దేశ ములను స్వాధీనము చేసికొనియెను. తనసహాయమున గోరిన కర్ణా వతిదేవి మృతినొందుటచేతను నామెకుమారు డగు నుదయసింగెచ్చ

టనున్ననాఁడో తెలియకపోవుటచేతను హుమాయూను విదేశములం
దున్న విక్రమజిత్తును బిలిపించి రాణాగ జేసెను మొదటచిత్తూరు
రాజ్యముయొక్క నాశనమునకు గారణుఁడైన బేబరుయొక్క కుమా
రుఁడే మరల చిత్తూరురాజ్యమునకు సంరక్షకుడై యుపకారముజేసి
విక్రమజిత్తును సింహాసనమెక్కించి యతడు తనకు మిత్రుడు విధే
యుఁడు నగునట్లు లేర్పాటులుచేసెను.

ఉదయసింగుకథ.

చిత్తూరుయొక్క రెండవముట్టడి ముగిసిన కొలదికాలములో
నే విక్రమజిత్తు మరలవచ్చి సింహాసనమెక్కి పరిపాలన మారంభించె
ను కాని యతడనుభవించిన కష్టములవలన నతఁడించుకేనియు బుద్ధిఁదె
చ్చుకొనక మునుపటివలెనే మంత్రులను సామంతులను రాజబంధు
వులను నవమానించుచు వచ్చెను. వానికి లోబడిన రాజపుత్రిపభు
వులందఱు విక్రమజిత్తును బారదోలి చిత్తూరుసింహాసన మెక్కగల
సాహసుడు మఱియొకడు లేమిచే గొంతకాలమువఱకు నతడేమి
చేసిన నదియేసహించి యుండిరి. విక్రమజిత్తుయొక్క సవతితమ్ముఁ
డగునుదయసిం గప్పటి కాఱుసంవత్సరముల వయసువాఁడు అతనిరా
జుగా జేయుదమన్న నట్టిబాలకుని రాజుగా జేయవలసిన సమయ
ము గాదు.

ఒకనాఁడు విక్రమజిత్తు నిండుకొలువుండి మజమీాసుదేశపు
రాజుపయి నెందుకో గోపించి వానినొకదెబ్బ కొట్టెను అదిచూచిన
తోడనే సభాసదులయిన రాజపుత్రిపభువు లందఱు నొక్కమాఱు
దిగ్గునలేచి సభవిడిచి యావలకుఁబోయిరి. ఆయవమానమునొందిన

యజమీారురాజు కడువృద్ధుఁడు గౌరవనీయుఁడు. నిండుకొలువులో సాటిదొరలయెదుట నట్టియవమాన మెవరికయినను దుస్సహమే. అందులో విక్రమజిత్తే యాయవమానమునకుఁ గారణుఁ డగుటచే రాజపుత్రుల కోపమునకు మేరలేకపోయెను. అంతియగాక యాపరాభవము నొందిన రాజపుత్రుఁడు తొల్లి రాణాసంగుఁడు తల దాఁచుకొనుటకు పంచయయినలేక నడవులం దిరుగులాడుచున్న కాలమున వానికభయ మిచ్చి సాయముచేసిన శ్రీనగరరాజు. సంగుఁ డాతని యెడఁ గృతజ్ఞుఁడయి వానిచేసిన మేలుం దలంచి వాని కజమీారు రాజ్యము బహుమానముగ నొసంగెను.

రాజపుత్రవీరులు కొలువు విడిచి యావలకుఁ బోయినతోడనే చందావతుకులజుఁ డగువీరుఁడు తక్కినవారిం జూచి యిట్లనియె. "సోదరులారా! యీవరకు మనము పువ్వువాసన జూచితిమి రేపు ఫలమనుభవింపవలయుగదా!" అనవుడు నజమీారురాజు పండురుచియు నిప్పుడే తెలియుచున్నదని మెల్లగ ననియెను, ఈమాటలు చెవిని బడినతోడనే రాజపుత్రవీరుల కందఱకు విక్రమజిత్తుపయియలుక నినుమడింప కోపావేశమున విక్రమజిత్తుయొక్కఁగాని నంగుని వంశస్థులలో నెవనియొక్కఁగాని యధికార మంగీకరింపఁగూడ దని యందఱు పరితినఁ జేసికొనిరి. ఆపత్రినానంతరమున మఱల నెవ్వని రాణాగాఁ జేయవలయునని సంశయ ముదయించెను. ఈవఱకు సంగునికుమారులిద్దరు పడుచుతనపుగరువముచేత విజృంభించి రాజవంశమున కప్రతిష్ఠయు రాజ్యమునకు దురవస్థను సంఘటించిరి. అందుచేత మరల రాజ్యము సుప్రతిష్ఠముగఁ జేయగల బహుశాలియుండిన గాని వారిమనంబునకుఁ దృప్తిగలుగదు. అట్టివాఁడెవ్వఁడని యోచింపుచుండ వారిమనంబుల కొక్కపురుషుఁడు పొడకట్టెను. సంగునిసోదరుఁడును మహాబలసంపన్నుఁడును సాహసికాగ్రణ్యుఁడును దిగంత

విశ్రాంతకీర్తియు నగుపృథివిరాజుకొక కుమారుఁడు గలఁడు. వాని పేరు వనవీరుఁడు హిందీభాషలో వానిని బన్బీరుఁ డందురు. అత ని చిత్తూరురాజ్యసంరక్షకునిగా నేర్పఱుచు టుచిత మని వారు నిశ్చ యించిరి. అతఁడు బలసంపన్నుఁడును సింహవిక్రముఁడు నగుపృథివి రాజునకుఁ గుమారుఁడు నగుట గాని బాసిపుత్రుఁడగుటచేత వానిని వారు రాణాగాఁ జేసికొనఁజాలక కొన్నిసంవత్సరములపాటు చిత్తూ రు రాజ్యమునకు కతఁడు సంరక్షకుఁడు గా నుండి దానిని గ్రిమస్థితి లోనికిఁ దెచ్చినపిమ్మట నింతలో నుదయసింగు యుక్తవయస్కు డై పరిపాలనకుఁ దగినవాఁడగునో కాఁడో తెలిసికొనుటకు వీలు గ లుగునని నిశ్చయించిరి.

మనవీరుఁడు తొలుదొల్త సందేహించి సూర్యవంశప్రదీపకులు మహాసాహసులు నగు చిత్తూరురాజులు పాలించిన రాజ్యమును తన వంటి హీనకులజుఁడు పాలింపఁదగదనియుఁగావున తన కదిష్టములేద నియు వారింబాల్థించెను. కాని రాజపుత్రవీరుల లందఱుఁజిత్తూరు రాజ్యముయొక్క దురవస్థను వర్ణించిచెప్ప రాజ్యలక్ష్మి నట్టిదురవస్థ నుండి తప్పింపఁగల సమర్థు డతఁడుతక్క వేరొకఁడు లేఁడని నొక్కి పలికి బ్రతిమాలుటచే వారిమాటం ద్రోసిపుచ్చలేక యెట్టకేల కతఁ డంగీకరించెను.

కార్యగతులిట్లుండ విక్రమజిత్తుని సవతితమ్ముఁడగు నుదయ సింగు పసిబాలుడగుటచే రాజపుత్రిప్రభువులుచేయు కుట్రిలెఱుఁగక యాఁకలి యగునప్పుడు భుజించుటయు వేడుక గలిగినప్పు డాడు కొనుటయు నిద్రవచ్చినప్పుడు పవ్వళించుటయు వ్యాపారములుగ నం తిపురమున బెరుగుచుండెను. తల్లిదండ్రులు చిన్నతనమండె గతించు టచే పున్నయను నొకదాసి వానికిఁ దల్లియై పెనుచుచుండె అదిత ల్లిగా తనయాడువాఁడగు • దానికొడుకు తనకుం జెలికాఁడుగా నుద యసింగు క్రిమముగా నభివృద్ధి పొందుచుండె.

ఒకనాఁడు సాయంకాల మెప్పటియ ట్లంతఃపుర సేఁకకుండగు మంగలిఁ ఉదయసింగునకు నన్నముదెచ్చి పెట్టి యారగింపఁ జేసెను. రాజపుత్రిగృహములలో మంగలివాండ్రి తక్కిన పనులకుఁ దోడుగ వంటలుగూడ చేయుదురు. ఉదయసింగుభోజనముచేసియొకపాన్పుపై నిదరిపోయెను. వానిమంచముపక్కనే దాసీపుత్రిఁడును పండుకొని నిద్రించెను. పున్నయుఁ దన కన్నకుమారునికన్న నెక్కుడు ప్రేమం బెనుచుకొనుచున్న రాజకుమారుని గాపాడుకొనుచునించుక మేలుకొని యుండె. అట్లుండ నాకస్మికముగ నంతఃపురములనుండి గోలయురోద నము వినవచ్చె. పున్న తొందరపడి యదియేమో తెలిసికొనుటకు లేచిచెవియొగ్గి వినఁజొచ్చెను. సాధారణముగ నంతఃపురములో దప్పు చేసినబానిసలను శిక్షించునప్పుడును నందకత్తియలగు సవతు లోం డొరులతో కలహించునప్పుడును నాత్తనాదములు వినఁబడుటకలదు కాని యానాటిధ్వను లట్టివిగా నుండవయ్యె. శ్రవణదారుణమైగర్భ నిర్భేదకమైవినఁబడిన యారోదనముమరణసంబంధమైనదిగాగ్రహించి పున్న యేదో యపాయము వాటిల్లెనని తలంచి తాను తనజాగ్రత్త మీఁదనుండెను.

అంతలో వంటలవాఁడగు మంగలి పరుగుపరుగున వగర్చు కొనుచువచ్చి యాకళవళమునకుఁ గారణ మేమని పున్న యడుగ నిట్లనియె. "నీవెఱుగనేయెఱుఁగవా? ఈమూల నుండుటచేనీ కేదియు దెలియలేదు గాబోలు మనదొరలందఱు విక్రమజిత్తును సింహాసన భ్రష్టునిజేసి వనవీరుని చిత్తూరునకు సంరక్షకుఁడుగా నేర్పఱిచిరి. ఆవనవీరుఁడు రాజ్యము స్వాధీనము చేసికొని విక్రమజిత్తును వధించి నాఁడు. ఆరాజు నిమిత్తము వానిభార్యలు చుట్టములునేడ్చుచున్నారు ఈరోదనమది."

ఆపలుకులువిని పున్న నిశ్చేష్టయై యేమియుఁదోచక పండు

కొనియున్న రాజపుత్రినిజూచి తనలో వికృమజిత్తును జంపినవాఁ డుదయసింగును బ్రితుకనిచ్చునా? రాచపురుగేది మిగిలిలను వనవీరు నకు క్షేమకరము గాదుగదా" యనుకొని చప్పుచప్పున రాజపుత్రుని మేననున్న విలువగల బట్టలు నగలు నొలిచివైచి వానినొక పండ్లు గంపలో పండుకొనఁబెట్టి మీద కొన్ని యాకులను పండ్లనుగప్పియది యెరులకంటఁబడకుండ జాగరూకతతోఁ దీసికోనిపొమ్మని మంగలి వాని కప్పగించి "నీవీక్షణమే యిచ్చటినుండి పోయి నదిలో నిసుక తిప్పమీఁద నీగంపపెట్టుకొని కూర్చుండుము. నేనుం ద్వారలోవచ్చి మిమ్ముం గలిసికొనియెద" నని చెప్పి వానిని సాగఁదోలెను.

మంగలి యాగంపెత్తుకొని కావలివాండ్రి యెదుటనుండియే యనేక కవాటములు దాటిదాటి కోటవెలుపలికిం జనియెను. రాజ భటులు వానింజూచియు రాజులు తినగా మిగిలిన కూరలు నన్నము మంగలి తన యాలుబిడ్డల నిమిత్తము పట్టుకొనిపోవుట నిత్యము జరుగుచుండుటచే నాదినమునగూడ నట్లే మంగలి గొనిపోవుచుండ బోలునని గంప బరీక్షించి చూడకయే వానిని విడిచిపుచ్చిరి. పున్న యింకను గొంతపని చేయవలసినది. రాజపుత్రుని మీదనుండి తీసిన విలువబట్టలు తనకొడుకునకు దొడుగవలసి యుండెను.

ఆబట్టలు నిద్రించియున్న తనకొడుకునకు విసవిసదొడిగి రాబోవు దురవస్థ కెదురుచూచుచు నామెగూర్చుండెను. అంతట యచిరకాలములోనే యామెకు మనుష్యుని యడుగుల చప్పుడు విన బడియె. వనవీరుడు తలుపులు దీసికొని ఖడ్గపాణియై యామె యెట్ట యెదుట నిలిచి "అమ్మా! నీయధీనమునందున్న రాజకుమారుడేడీ? ఉదయసింగును నాకు జూపుమని గంభీరధ్వనితో బలికెను. కన్నకడు పగుటచే యాదాసిహృదయము నీరైపోయినందున నేమియుం బలుక జాలక యొక్కనిమిస మూరకుండి పిమ్మట ధైర్యము దెచ్చికొని

యతడే రాజకుమారు డని చేతితో నిదురించు చున్న తనకొడుకుం జూపెను. కూరకర్ముడగు వనవీరుడు ఖడ్గముతో వానితల రెండు ముక్కలుగ నరికెను. నిదురించుచున్న దాసిపుత్రుడు నిదురించుచుం డగనే కన్నతల్లికన్నులముందుట యొక్కకేక వేసి ప్రాణములు విడి చెను. వనవీరుడును రాజ్యము నిష్కంటకమైనదని నమ్మి తాను రాణానైతినని సంతసించి సంతుష్టితో నంతఃపురము విడిచిపోయెను.

రాజకుమారుడు బ్రతికియుండిన పక్షమున దనవంటి దీనుల ననేకుల నన్నవస్త్రములిచ్చి పోషింపగలడని యెంచి దాసియగు పున్న తనకుం జిత్తూరు రాజకుటుంబమువారు చేసినమేలు మరువక కృతజ్ఞతగలిగి రాజపుత్రుని ప్రాణములు గాపాడుటకై తనకుమారుని ప్రాణముల నర్పించి యుత్తమచరిత్రగలదైయెల్లరచేతం కొనియాడ బడుచున్నది. రాజకుమారునకు దహనక్రియలు వానితీవికిదగినంత గొప్పగా జరుపఁబడెను. అవి ముగియువఱకు పున్న కన్నీరు సంతత ధారగా గారునట్లేడ్చి యనంతరమున కొత్తరాణావద్దను దక్కినరాజ బంధువుల వద్దను సెలవుగైకొని రాచనగరుఁబాసి యావలకుం బోయెను. పోయి పురమువెలుపల నేటిలో నిసుకతిప్పమీఁదగంపతో దనరాక కెదురుచూచున్న మంగలిం గనుగొనియెను. నల్లమందు పెద్దమోతాదు ప్రయోగించుట చేతనో మఱి యేకారణముచేతనో యుదయసింగు గంపలోనుండి యంతవఱకు మేలుకొనలేదు మారు మూల శక్తివలంబడి నోరులకంట బడకుండ నడచి యాపున్న మెల్ల మెల్లగ దేవలనగరముఁ జేరెను. ఆనగరమును చిత్తూరురాజ్యము నిమిత్తము తనప్రాణములు విడిచిన బాగ్జీయను శూరశిఖామణికుమా రుఁడు పాలించుచుండెను ఆతనివలన రాజపుత్రునకు సంరక్షణము జరుగునని దాసిపుట్టెడాస పెట్టుకొని యరిగెను ఆరాజును రాజ కుమారుని దాసిని సత్కరించి యాదరించెను కాని చండశాసనుఁడు

వసవీరునకు జడిసి తనరాజ్యమునం దారాజకుమారునినిలిపినపట్టమున దేవలకోట చిత్తూరునకు సమీపమున నుండుటచే నావార్త వేగుల వాండ్రివలనఁగాని మతియొకరివలనగాని వనవీరునకు దెలియకపో దనియుఁ దెలిసినచో నతఁడు తనకెగ్గుసేయుననియు జెప్పి వారిం దన రాజ్యమున నుండనీయక వేఱొకతావునకుంబంచె. దాదియు, మంగ లియు మఱల గంపనెత్తుకొని పయనమై యిట్టట్టుదిరిగి దంజరుపుర మను గ్రామము చేరిరి.

ఆయూరిరాజు నుదయసింగునకు దగ్గరచుట్టమే కాని తాను బలవంతుఁడను కాననియు బాలకునకు శరణమిచ్చినట్లు దెలిసినచో వనవీరుఁడు తనపౌరులదక్కనీయఁడనియు గావునదానుసహాయ ము చేయఁజాలననియుఁ జెప్పియతఁడు వారి నక్కడనిలువనీయకపయ నముచేసి వేఱొక తావునకు బంపెను.

ఇట్లిరువురచేత నిరాకరింపబడియుఁ బున్న ధైర్యము విడువదయ్యె. మున్ను పృథ్వీరాజు కొంతకాలము వసియించినకమల మియరుకోటలో నాకాలమున జైనుమతస్థు డగునొకవర్తకుఁడు కొంతసేనం గూర్చుకొనివాసము జేయుచుండెను. శూరులమనివీరుల మని చెప్పుకొనుచు సమయమగునపుడు రాజపుత్రునకుశరణమొసంగ లేని యాక్షత్రియుల నాశ్రయించుటకన్న మతాంతరుఁడగునీకోమటి నాశ్రయించుటయే యుక్తమని తలంచి పున్న బాలుని, మంగలిని వెంటబెట్టుకొని కమలమియరుకోటకు బయన మయ్యె.

ఆపున్న తానెంత రాజపుత్ర స్త్రీయైనను ఉక్కుసరములనిండు పౌరుషము గలమగవానికన్న తానెంత ధైర్యముగల దైనను నొరు లెఱుఁగకుండ నామహారణ్యమధ్యమున నాకొండమీద కనుమలం గడచి శిఖరంబుల నెక్కిదిగి సెలయేళ్ళ దాటి ఘాతుకమృగంబుల బారినుండి తప్పియెట్లు కమలమియరుకోటకు జేరినదాయని యాచిక్క

మార్గముల నెఱిగినవారంద రాశ్చర్యపడకపోరు ఆమె యసహాయ
యై యావనమధ్యమున బోవునప్పుడు ఘాతుకమృగంబుకన్న
నెక్కుడు ఘాతుకు లగుభిల్లులు మొదలగు నడవిమనుష్యులుసహిత
మామె కథను విని జాలిపడి యామెకుం దోడుపడిరి.

పూర్వకాలమున బప్పరావులకు భిల్లు డొకఁడు మొగమున
టీకా వేసియనగా నెఱ్ఱనిచిహ్నము వేసి సజాతికతఁడు రాజని
చెప్పివారికి లోబడియెను. అట్లే యాభిల్లులందఱు నుదయసింగు
తమకు రాజని యంగీకరించి వానికిం దోడ్పడుదు మని వాగ్దానము
చేసిరి కమలమియఱు కోటలో జైసుమతస్తు డగుకోమటి యసాసా
యనునత డొకనాడు తల్లియుం దానును కూఁగుచుండి మాటలాడు
చుండగా తననిమిత్త మొకయాడుది వచ్చి వేచియున్నదని విని
యామెను లోపలికి రమ్మనియానతిచ్చెను అప్పుడు మేలిముసుంగు
వేసికొని యున్నయొక రాజపుత్రిస్త్రీ వానియెట్టయెదుట నిలిచెను
నావల్ల నీకేమి కావలయు నని యసాసా యడుగ నామె తనపక్కఁ
నున్న రాజకుమారు నెత్తుకొనిఁయితఁడు నీరాజు ఈబాలకుని రక్షిం
పుమని యాబిడ్డను వానిపాదములపై బడవైచెను అసాసా కొన్ని
పరిస్నలడిగి పున్నవలన బాలకుని వృత్తాంత మంతయు నెఱిగి యేమి
చేయుటకు దోచక కళవళపడజొచ్చెను. స్వామిభక్తినిబట్టి చూచి
నను మతమునుబట్టి చూచినను గౌరవమును జూచినను బాలకుని
రక్షించితీరవలయు నని యతనికి దోఁచెను కానిమర్దను డగు వన
వీరునితో గయ్యమునకు గాలుదవ్వుట కిష్టము లేదు. జైసుమత
స్తునకు రాజపుత్రిన కున్నంత సమరోత్సాహము లేదు అదిగాక
రాఁదలంచిన యవస్థ తనస్వవిషయము కాకపోవుటచే నసాసా యుద్ధ
మునకు మొదలే సమ్మతింప డయ్యె. అందుచేతనతండు సందేహించు
చు దీర్ఘాలోచనము చేయుచు ననేకకష్టములు పడిపడివచ్చినపున్న కేసి

చూచుచు తనకు రాఁగలయిక్కట్టులనెల్ల జెప్పుచు గాలయాపనము చేయుచుండ నంతలో నతనితల్లి కుమారుని పిలిచి ‘నాయనా! యేల సందేహించి భయపడెదవు? స్వామిభక్తిగలవారు గష్టముల గణియింపరుగదా. ఇతఁడు నీరాజగు సంగునికుమారుఁడు మనయదృష్టము బాగున్నచో మనకే జయము కలుగగూడదా’ యని పలికి వాని కుత్సాహము గలిగించెను అసాసాతల్లిపలుకులచేఁ బోషముఁ దెచ్చుకొని వారికభయ మిచ్చెను. కాని మహాసాహసికురా లగునాస్త్రీ యింత కంటెనెక్కువకష్ట మగుపని యొకటి చేయవలసియుండెను ఉదయ సింగు నాఁడు మొదలుకొని యాసాసాయొక్క మేనల్లుఁడని చెప్పుట కువారు నిశ్చయించిరి. అసాసాకోమటి యగుటచేత నతనివద్ద రాజ పుత్రీస్త్రీ పరిచారికగా నుండిన లోకు లనుమానింతురు అదికాగణ ముగా తనకొడుకు నైనంజంపుకొని వానినే నమ్మికొని యున్నయా దాది యాబిడ్డను విడిచి పోవలసివచ్చెను. బాలకుని విడువలేక విడువ లేక పున్న యెట్లుటో విడిచికన్నులు వాచిపోవునట్లెడ్చి యొక్కఁడ నైనం బాలుండుఁ బాగున్న చాలునని యధేచ్ఛం జనియెను.

ఆకొండలో నుదయసింగు పెరుగుచుండ బందుగులందఱు నతఁడు వనవీరునిచేతిలోమృతినొందినాడని యొక్కయేడుపేడ్చి యూరకొనిరి. వనవీరుండును రాజకుటుంబములో వారినందఱ గడ తేర్చి తనపదవి దిట్టపరచుకొని దాను దాసిపుత్రీడనుమాట మఱచి రాజపుత్రీపరిభువుల యనుగ్రహముచేఁ దనకింత మహైశ్వర్యము పట్టినదని తలంపక తానాగర్భశ్రీమంతుఁడే యనుకొని గర్వించి తిరుగఁజొచ్చెను అతని రాజసంరక్షకునిగా నేర్పరచిన రాజపుత్రీ పరిభువు లందఱు దమచేసిన లోపమునకు పశ్చాత్తాపమునొంది రాజపుత్రీవంశమెల్ల నిర్మూలింపబడిన దనుకొని చేయునది లేక యెట్టెటో యేఁడు సంవత్సరములు వానిపాలనకు లోబడి యుండిరి

అటులుండ నొకమా రొకపండుగకు కమలమియరుకోట కనేక బంధువులు వచ్చి యసాసాచేత సత్కరింపబడి విందులనారగించిరి. వచ్చినరాజపుత్రిన కంజఱకు లోపలమందిరమును తనవర్ణమువా రగువత్సకులకు మఱియొకమందిరమునకు నతడు వడ్డనల జేయించెను. భోజనమునవేళ నసాసా మేనల్లుడు రాజపుత్రిల బంతిలోనికి బోయి యచ్చట నొకకంచములో పెరుగన్నము తిన నారంభించెను. ఆబాలుఁడు కోమటి యుఁకొని వానిని పంక్తి బాహ్యుఁడుగా నెంచి యావలకుంబొమ్మని రాజపుత్రిలు కొందఱు బ్రతిమాలిరి. కొందఱు వేఁడుకొనిరి. కొందఱు బెదరించిరి. బాలుఁడు వేడికోలు వినిపించు కొనఁడయ్యె. బెదరింపులకు బెదరఁడయ్యె. అసాసా యాబండబాలు నేమియు సేయలేక యూరకొనియెనని కొందఱు తలఁచిరి. అందులో నొకరిద్దరు బుద్ధిమంతులు బాలునియొద్ద కోమటిగుణము లేవియులేక పోవుటచే నతనికి నసాసాకు నేమియు సంబంధము లేదని నిశ్చయించిరి.

అనంతరము కొంతకాలము జరుగ నొకనాఁడు కమలమియసు మార్గమునఁ నొకరాజపుత్రిఁడు మార్గవశమునఁ బోవుచుఁ దనరాక నసాసాకు దెలియఁబరచెను. వానిని సగౌరవముగాఁ దోడితెచ్చుట కసాసా తనమేనల్లుని పంపెను. రాజచిహ్నములు ధీరలక్షణములు గలయాబాలునిముఖమువైఖరిఁ జూచి యావచ్చినయతఁ డాశ్చర్యపడి యతఁ డసాసాకు చుట్టముగా డని నమ్మి వానివృత్తాంతము దెలుపు మని యసాసాను నొక్కయడిగెను. అసాసాయుఁ దగినపని చేయ వలసినకాలము వచ్చినదని గ్రహించి. యాబాలుఁడు తనమేనల్లుఁడు కాఁ డనియు సంగుని మూడవపుత్రిఁ డగునుదయసింగనియు జెప్పి నిజము నొప్పుకొనియెను. ఈవచ్చినరాజపుత్రివీరుఁడు తొల్లి రాణా హమీరును వితంతువయిన తనకూఁతు నిచ్చి వివాహము చేసి వంచించిన మాల్ దేవుని వంశస్థుఁడు సోనిగుట్టియనుసంస్థానమునకుప్రభువు.

ఈకొండకోటలో సంగునికుమారుఁడగునుదయసింగువసించు చున్నవాడన్నవార్తలు దేశమంతట కొలదికాలములోనలముకొనెను. ఆమాట నిజమో యబద్ధమో తెలిసికొని రాజపుత్రిని కన్నులార చూచుకొనుటకై మీవారునుండియు దక్కిన సంస్థానములనుండియు రాజపుత్రిపరిభువులు విరామము లేక కమలమియరునకు రాదొడగిరి. ఇటు లుండ చందావతుకులస్థుడగురాజపుత్రిపరిభువు వనవీరునివలన పరాభవము నొంది వానిని విడిచి కమలమియరుకోటకు వచ్చి రాజ పుత్రిని కలిసికొనెను. వాని పరాభవకారణ మిది. పూర్వమునుండి మీవారు రాణా రాజబంధువులను విందులకుపిలిచినప్పుడు తనకెవ్వరి మీఁద నత్యంతగౌరవము గలదో వానిని గౌరవించుటకు తనకంచము లోనుండి కొంచె మెంగిలియన్నము వానికిఁ బంపుట యాచార మయి యుండెను. ఈయాచారము రాణా సరిగా నడుపనప్పుడు రాజపుత్రివీరు లనేకపర్యాయములు రాణాపైఁ గోపించుచువచ్చిరి.

ఒకమా రొక రాజపుత్రివీరుఁడు తనకుఁ రాణాపంపవలసిన యన్నము మజీయొకనికి పంపుటచే గోపించి విందారగింపకయే లేచి పోయెను. వనవీరుఁడు తనస్థితిని మఱచి దాను నిజముగా రాణాయే యనుకొని యాయాచారమును నడుపఁజూచి తనయెంగిలి యన్నము మీవారు పరిభువులగు కొందఱికి పంపఁగా వారాయుచ్ఛిష్టమును గుడువక యూరకొనిరి. అభిమాన ధనుఁడగు చందావతు వంశజుని గారవించుటకు మజీయొకమా రెంగిలి యన్నమును పంప నతఁడు కోపోద్దీపితుఁడై యాకంచముపాత్రను నిరాకరించి మీమమిక్కిలి యిట్లని వానికి వర్తమాన మంపెను "బప్పరావుల వంశస్థుని యుచ్ఛిష్టము దినుటయే మాకు గౌరవముకాని దాసీపుత్రిని యెంగిలి కూడు తినుట మాకు • గౌరవముకా" దని చందావతువంశస్థుఁడు చివాలునలేచి తనయూరికిఁబోయి వనవీరునకు లోఁబడక వానిని

రాజ్యభ్రష్టునిజేయుటకై యోచించుచు సంగునికుమారుఁడు కమల మియరుకోటలో నున్న వాఁడనివిని మహానందభరితుఁడై యచటికిఁ జనియె ఆమహావీరునితోఁగూడ ననేకరాజపుత్రు లాకోటకుంజని కొలువుదీర్చి కర్తవ్యము విచారింపఁ దొడంగిరి. అప్పుడు పున్న వెనుకటిమంగలిం దోడ్కొనివచ్చి యాకొలువుకూటమునన్నిల్చి రాజ పుత్రుని పూర్వవృత్తాంత మంతయు వారికిం బూసగుచ్చినట్లుచెప్పి వనవీరుడు విక్రమజిత్తును వధించిన నాటిరాత్రి చంపబడిన బాలుడు తనకుమారుడుగాని రాజపుత్రుడు కాడనియు గడుపుదీపియైనను మానుకొని తాను రాజపుత్రుని రక్షించితిననియు నతడు సంగుని కుమారుడగు నుదయసింగనియు గోమటి మేనల్లుడు కాడనియు బ్రిమాణముచేసి వానికి నమ్మకము పుట్టునట్లు పలికెను. అక్కడకు వచ్చిన రాజపుత్రిపభువులలో నప్పుడు చోహాణవంశస్థుడగు వీరుడుం డెను. అతడు చిత్తూరురాణాలకు దగ్గర చుట్టము కులవృద్ధు. అసాసా యాసభవారి యెదుటకువచ్చి యాబాలుడు తన మేనల్లుడు కాఁడని చెప్పి వానిని చోహాణవంశస్థుడగు రాజపుత్రులకు జేతిలో జేయివేసి యప్పగించి తనభారము తొలగినదని సంతసించెను.

అప్పుడా వృద్ధరాజు బాలుని గౌగిలించుకొని యతడు తన యేలినవాడని వానితోఁగలిసి వానియెంగిలియన్నము భుజించెను. అప్పు డుదయసింగు మొగమున లత్తుకటీకా యనగా రాజచిహ్న ముంచబడెను. వెంటనే యచట జేరిన రాజపుత్రిపభువులందఱు నతడు తమరాజని వానిపాదములకు సాగిలబడి మ్రొక్కిరి.

ఉదయసింగునకు సహాయముచేయ మిత్రులు వందలకొలది వచ్చి వానికిగావలసిన సాధన సామగ్రిలన్నియు సమర్పించిరి. అట్లు వచ్చినవారిలో మొట్టమొదటివాడు ముందుగానీబాలునివృత్తాంతము బయలుపెట్టిన సోనిగుఱ్ఱసంస్థానపభువు అతఁడు రాణాతోఁగలయు

టయే గాక తనకూఁతును వానికిచ్చి వివాహము చేయఁదలచెను. సోనిగుఱ్ఱపతిభువువంటి బలవంతునితో సంబంధబాంధవ్యములుండుట మంచిదని యుదయసింగుయొక్క ముఖ్యబంధువులు దానికంగీకరించిరి కాని యీసోనిగుఱ్ఱపతిభువు యొక్క వృద్ధపితామహుఁడగు మాల దేవుఁడు తన వితంతుపుత్రికను రాణాహమీరునకు మోసమున వివాహము చేసినప్పుడు హమీరు మహాకోపోద్దీపితుఁడై తనసంతతివారెవ్వరు మాలదేవుని సంతతివారితో వియ్యమందఁగూడదని శాసించెను. ఆమాట కొందఱు రాజపుత్రవృద్ధులు జ్ఞప్తికిఁ దెచ్చుకొని యుదయసింగు సోనిగుఱ్ఱప్రభువు కూతును బండ్లి యాడగూడదని పట్టుపట్టిరి. అయిన నుదయసింగుని బంధుమిత్రులుకలిసి యోచించి సోనిగుఱ్ఱపతిభువుతో వియ్యమొందుట వలన గలిగెడు సనేకలాభముల నుగ్గడించి హమీరుని శాసనము రెండువందల యేండ్లనాటి దనియు దేశకాలపాత్రములనుబట్టి తామది మార్చుకొన వచ్చుననియునప్పటి స్థితిని జూచిన పక్షమున రాణాహమీరే తన ప్రతిన మార్చుకొను ననియు నొక్కఁచెప్పి యాపట్టుపట్టినవారి నొడంబరచి వివాహము చేసిరి.

ఉదయసింగున కన్నియు శుభశూచకము లేయయ్యెను. ఆదిన ములలోనే వనవీరుఁడు తనకూతునకు వివాహము చేసి యామెకు నైదువండలగుఱ్ఱములను బదివేల యెద్దులపై వేసి యమూల్యవస్తువు లను సారె పంపెను. ఉదయసింగుని మిత్రులు కొంద ఱాసారె నడ్డముగొట్టి యాసరకులను దోచుకొని ఉదయసింగు వివాహము నిమిత్తము పయోగించిరి. ఇరువురుతప్ప పేరుప్రతిష్టలుగల రాజపుత్రులందఱు వివాహమునకు వచ్చిరి. వివాహమహోత్సవములు మహావైభవముతో జరిగినపిదప బెండ్లికిరాని యాయిరువురు దొరలకు బుద్ధిచెప్పుటకై తక్కినరాజపుత్రులు వారిపై దండువెడలిరి.

ఆయిరువుర నొకడు రణరంగమున వధియింపఁబడెను. రెండవవాడు తెలివిగలిగి యుదయసింగునకు లోబడియె. వనవీరుడు ఇరువురు రాజ పుత్రులకు సహాయము చేయదలచి తనసేనలం గూర్చుకొనిపోయెను. కాని మంచిసమయమున వానిసైనికులే వాని విడిచి పగవారితో గలిసినందున నతడు సిర్వణ్ణుడై పారిపోయి చిత్తూరు కోటలో దాగెను.

రాజపుత్రులెన్ని ఫిరంగులు తెచ్చి యెన్ని యేండ్లు కోటముట్ట డించినను వనవీరుడు నిశ్చయముగా గోటలో సురక్షితుడై యుండ వచ్చును కాని వనవీరుని మంత్రిపైకి తనస్వామి కిష్టముగనున్నను లోలోపల నుదయసింగునకే కడుగూర్చును. ఒకమారు చిత్తూరుకో టలోనున్న వనవీరుల సైనికులకు భోజనసామగ్రిలు కావలసియుండి నందున వేయిబండ్లమీఁద సరకులు వచ్చుచున్న వని మంత్రి వనవీరు నితోఁ జెప్పి తలుపులుపూర్తిగా దీయించెను. వేయిబండ్లును గోట లోఁ బ్రవేశించినపిదప బండ్లలోనుండి సరకులకుమారు వేయిమంది రాజపుత్రవీరులు వడివడి దిగి కావలివాండ్రి నంపఱఁ దెగటార్చిరి.

ఉదయసింగు విజయుఁడై భేరీభాంకరణములతోఁ గోటలోఁ బ్రవేశించెను. వనవీరుఁడు వెనుక విక్రమజిత్తును నుదయసింగును జే సినట్లు వాని నప్పుడు రాజపుత్రప్రభువులు చేసినచో బాగుండును కాని తామేవానిఁ జిత్తూరుసంరక్షకునిఁగా నేర్పరచినందున తామే వాని జంపుట యనుచిత మని కరుణించి వానిం గడతేర్పక సకుటుం బసపరివారముగా కోటవిడిచి యావలకుఁబో మ్మని వానిని విడిచిరి.

వనవీరుఁడును రాజ్యభ్రష్టుఁడై బంధువిరోధియై నిర్భాగ్యుఁడై యస హాయుఁడై తనవస్తువులను దాను తీసికొని గోటవిడిచి దక్షిణహిం దూస్థానమునకుఁ బోయి యచట నొకచిన్నసంస్థానమున కధిపతియై

కాలము సుఖముగ గడపెను. ఉదయసింగు చిత్తూరరాణాయయ్యెను. ఫున్నయనఁగా హిందీభాషలో వజ్రిమని యర్థము. ఆశబ్దమునకు నిజముగా ఫున్న డగినది యగుటచే నామెగీతిక యాచందార్కము లోకమున నిలుచుఁ గాక!

చిత్తూరు మూఁడవ ముట్టడి.

చిత్తూరుదేశములోని సమస్తజనులకుఁ గన్నులు చల్లఁబడున ట్లుదయసింగు రాజ్యపాలన మారంభించెను. అతఁడు చిత్తూరునకు వచ్చినసంవత్సరమే చిత్తూరుకోటును సంపూర్ణముగఁ బాడుచేసినయొ కమహాశత్రివు జన్మించెను. ఆశత్రివుఁడు పరిసిద్ధికెక్కిన అక్బరు చక్రవర్తియే.

ఉదయసింగుకొండకోటలోఁగోమటియింటఁ బెరుగుచున్నఫుష్ఫ ఢిల్లీలోమార్పు లనేకములు జరిగినవి. హుమాయూనుచక్రవర్తి పరమసాధు వగుటచేఁ దనమోఁద పితూరీలు చేసి జనులను తనపైఁదండెత్తివచ్చి తన్నుజూలచిక్కులు పెట్టుచువచ్చిన తమ్ములను తుదిముట్టించి కనికరించి యెప్పటియట్లు గౌరవమున జూడఁదొడఁగెను. యుద్ధములో నతఁడెంత శౌర్యవంతుఁడై యెడలుమఱచి పోరుసేయునోతదితరకాలములయందతఁడంత భోగపరాయణుఁడై నిశ్చింతతో కాలముఁ బుచ్చును. వేయేల? వానిదయాస్వభావమును, వానిసోమరితనమును తుట్టతుదకు వానిని సింహాసనభ్రష్టుని జేసినవి. అతఁడు కష్టపడి చెమటయూడ్చి మాళవదేశమును జయించెను. కాని లొంగిన దానిని పూర్తిగ లోఁబఱచుకొనక సంతోషపరవశుఁడై బంధుమి

తుల్లతో విందుల నారగించుటతోను మహాభోగములతోను గాలము వెళ్ళబుచ్చెను.

ఇట్లుండ "షర్ఖాను" అను పఠాణజాతిలో జేరిన యొకతురక బంగాళమునందు చక్రవర్తి యధికారమునకు తిరుగుబాటుచేసి యొక సేనం గూర్చుకొని దానిం జయించి తాను నవా బగుటకు దలచుచుండెను. వెనుక హుమాయూను బంగాళాదేశమును జయించుచుండగా జిత్తూరునుండి కర్ణావతీదేవి వానిని రమ్మని వర్తమాన మంపుటయు నతడు బంగాళము సరిగ లోబఱచుకొనకయే కర్ణావతి కుమారుని రక్షించుటకు ద్వరపడి చిత్తూరునకు బోవుటయు జదువరులం ద లెఱుంగుదురు. షర్ఖానుడు రేగినవాడనివినితోడనే హుమాయూను సేనాసమేతుడై వాని నడచుటకు బంగాళమునకు బోయెను. అతడక్కడకు బోయినతోడనే తొల్లి వానిచే దెబ్బలుతిని రాజ్యమును విడిచి యనాసుకుడై యెందో యడగియున్న బహదూరుషా మరలం దలయెత్తి గుజరాతు మాళవదేశముల నాక్రమించుకొనియెను. హుమాయూను కనబడినతోడనే షర్ఖానుం గొంచెము వెనుదీసెను. చక్రవర్తియు బంగాళమునం బ్రవేశించి పగతుడు పారిపోయెనుగదా యనిగర్వించి యెప్పటియట్లు భోగాసక్తుడై కేళీవినోదములతోం గాలముబుచ్చుచుండెను, వానిజాడ యెఱిగి షర్ఖానుడు దారు లరికట్టి చక్రవర్తికి ఢిల్లీకి నుత్తరప్రత్యుత్తరములు జరుగకుండ నాటంకము గలిగించెను; హుమాయూనుని తమ్ములప్పుడయినను వానికి సాయము చేయరయిరి. అందొకడు హుమాయూను సేనకు భోజనపదార్థములు పంపుదు నని వెళ్ళి యాగ్రానగరమున దానే చక్రవర్తి నని లోకులనుం జాటంబించెను. రెండవసోదరుడు గద్దెయెక్కిన యాతమ్ముని నావలకుం బాఱిదోలెను. కాని గట్టిపగతుం డగుషర్ఖాను విషయమున నేమియుం జేయండయ్యె. అందుచే

హుమాయూను తన పగతునితో సంధిచేసికొనవలసివచ్చెను. అంతట సంధిమాటలు జరుగుచుండగా పూర్వపగలు మఱచిపోయి హుమాయూనుని సైనికులు శత్రుసైనికులతో మనసిచ్చి మాటాడుచుండగా నాకస్మికముగా నొక్కనాడు షర్ఫానుడు తనసైనికులం దీసికొని చక్కివతిఁ సేసపయింబడి నిదురిపోవుచున్న సిపాయిల నందఱను గటిక వాఁడు మేకలంగోసి జంపినట్లు చంపెను. అప్పుడు హుమాయూను ప్రాణములు దక్కుటయే దుర్ఘట మయ్యెను.

పరాజయమునందిన యాచక్రవతిఁ తానుతప్పించుకొని పాఱిపోవుట కేయుపాయమునుగానక గంగానదిలో దుమికి యీదిపోవుటకుఁ బ్రయత్నించి మిక్కిలి శ్రమపడుచుండఁగా నీళ్ళకావటివాఁడొకఁడు వచ్చి మేకతోలుతోఁ గుట్టినయొకసంచి తెప్పగాఁజేసి దాని పై హుమాయూనుని గూర్చుండఁబెట్టి యెట్టెటో నావలకుఁ దాటించెను. ఆవలఁబడి యతఁడొకసంవత్సరము మంచిసైన్యమునుపోగుచేసి రాజపుత్రవీరులకు నిలయ మనిపూర్వము పేరువడిన కన్యాకుబ్జనగరము యొద్ద షర్ఫానుని గలిసికొని యుద్ధముచేసెను. అతఁడప్పుడు తెచ్చిన సైన్యము వెనుక వానితండ్రి యగు బేబరు తీసికొనివచ్చిన సేనవంటిదికాదు. ఆసేనలో లెక్కకు లక్షమంది బంట్లుండిరి. కాని వారందఱు చావు పేరుచెప్పిన పాఱిపోవువారే. అందుచే గొందఱు యుద్ధప్రారంభముకన్న మున్నే యాచోటు విడిచిరి. కొందఱు శత్రువుల మొగటి ఫిరంగిచప్పుడు వినినతోడనే గుండెలు చెదరి చెల్లాచెదరై సిగ్గులేక కాలికొలఁది పరుగెత్తిరి హుమాయూనుమరలప్రాణములతో దాటిపోయి కొలఁదిపరివారముతో నొకతావునుండి మరియొకతావున కుఁ బోవుచుసుంఘట కిల్లులేక భగవంతునిపై భారమువేసి తిరుగుచుండెను.

ఎంతమెత్తనిమనసు గలవాఁడయిననుహుమాయూనువద్దతం

డ్రికడనున్న పట్టుదలయుఁ బ్రజ్ఞయు గొంతవఱ కున్నట్లు గనఁబడు చున్నది. ఏలయన నతఁడు తనకుఁ గలిగిన దుఃఖముచే నుత్సాహభం గమునందక నాపదలు గడచుచు క్రొత్తస్నేహితుల సంపాదించుకొ నుచు దారపుత్రాదివియోగదుఃఖము ననుభవించుచు పదునైదువత్స రములు గడపెను. మొట్టమొదట కొంతకాల మత్త, డతిదారుణము లగుదుఃఖముల ననుభవించుచు నెప్పటికప్పుడు తలగొట్టుకొనిపోవునట్టి యాపదలను గడచుచు సింధుదేశమునందు రాజపుత్రస్థానమునందు గల యెడారులలో దిరిగెడు ఆ యవస్థను గనిపెట్టి రాజపుత్ర పరిభువులు చక్రవర్తికి తమ యోపినకొలఁది ధనమును సైన్య ము నిచ్చి సాయముచేసి వానిని సింహాసన పరిత్రిష్ఠితుఁ జేసిన పఱిమున మొగలాయివంశస్థులు సూర్యచంద్ర వంశస్థులకునెల్లకాల ముకృతజ్ఞు లై యుండుకాని యట్లుజరుగలేదు. హుమాయూను సహాయము చేయుమని జసల్మీరసంస్థానపరిభువు నడుగ తన కత నితో స్నేహముచేసికొనుట కిష్టములేదని పరిత్యుత్తరము చెప్పెను. అనంతరము చక్రవర్తి మార్వారుసంస్థానపరిభువగు రావుమాల్దేవును దోడుపడుమని యడుగ నతఁడు సహాయముఁ జేయకపోవుటయే గాక మీదుమిక్కిలి యాహుమాయూనుంబట్టి చెరసాలలో బెట్టింపఁ పరియత్నించెను. ఆచక్రవర్తి రాజ్యభ్రష్టుఁడై తిరుగుచున్న కాల మునఁనే యొక మహమ్మదీయయోగికూఁతురు హామిడా యనునామె వానిని మోహించి తినుటకన్నము నిలుచుటకు నీడలేని యారాజును వివాహము చేసికొనియెను. మంచియవస్థలోనున్నపు డెందఱుభార్య లైన రావచ్చును. దురవస్థలోనున్నపుడు మరల రాజ్యప్రాప్తియ గుననియైన లేనపుడు తనయంతనేవచ్చి తనతోఁ గలిసి తనకష్టములనే యనుభవించుటకుఁ దన్ను వివాహమాడిన యాకాంతను వెంటఁబెట్టు కొని హుమాయూను ప్రాణభీతిఁ బరుగెత్త నారంభించెను.

ఆబాలిక కష్టదినములు వెంటనే బయలుపడెను. దేశమునం దెచ్చటఁ దలఁ దాఁచుకొనుటకు వీలులేక యాదంపతులు స్వసంరక్షణనిమిత్తము సింధు దేశపు టెడారిం బ్రవేశించిరి. ఈయెడారి నీళ్ళు లేని సముద్రమయి యంతము లేనిదై యుండెను. ఇందు ప్రచండ వాయువు లప్పు డప్పుడు వీచుచుఁడును. ఆగాడ్పులు విసరునప్పుడిసుక నేలనుండి నూరడుగుల యెత్తువఱకుఁ బెద్ద కెరటములాగున లేచిబాట సారులను మట్టిలో గప్పిచంపివేయును. అక్కడక్కడ నెన్నో యామడల కొక చోట నొకనూయియుండును. అది రమారమి యెనుబది నిలువులలోతు గలిగియుండును. అందుచేనాయెడారిలో నీరుదొరకనే దొరకదు. ఇట్లు దుర్గమమగుటచేతనే యీయెడారి మరణభూమి యని పేరు గలగినది ఎంతో జాగ్రత్తఁతో బోయినవారికే యనేక యాపదలు సంభవించుచుండును. ఇట్టి భయంకరప్రదేశమును, క్రొత్త భార్యను, కొలదిపరిజనమును వెంటఁబెట్టుకొని హుమాయూను ప్రవేశించెను. నడచినకొలఁది మధ్యమధ్య వారికి యెండమావు లగపడి భ్రమపెట్టి మోసముచేయుచు వచ్చినవి.

వారిప్రయాణములు వారిగుఱ్ఱముల బలమునే యాధారము చేసికొనియుండెను. అవి కదలలేకపోయిన వారిప్రయాణములు తుదముట్టినవని చెప్పవచ్చును. మార్గమధ్యమున వడగొట్టి యెవఁడైన పడిపోయెనా వానిగతి యంతే. కాని తక్కినవారు వానికొఱకాగుటకు వీలులేదు. ఒకనాటి యర్ధరాత్రమున హుమాయూను గుఱ్ఱమునెక్కి స్వల్పసేనాపరివారసమేతుఁడై కుటుంబమునుతోడ్కొనియసురకోటయను నగరమును జేరుటకుఁ బయనమై పోవుచుండెను. అప్పుడాయన యెక్కినగుఱ్ఱము మార్గాయాసమునఁబడి చచ్చెను. చక్రవర్తి తనకుందోడై వచ్చుచున్న 'టార్డీబేగ్' అనువాని యొద్దకుఁబోయి దృఢముగా నడచుచున్న యాతనిగుఱ్ఱమును తనకిమ్మని యడిగెను.

చక్రవర్తి యాదినములలో మిక్కిలియల్పుడగుటచే 'టార్డిబేగ్' వానిమాట లెక్కసేయక నిర్దయాత్ముడై నే నియ్యను పొమ్మని బదులు చెప్పెను.

మాల్దేవుయొక్క సైనికులు హుమాయూనుం బట్టుకొనవలె నని వెనువెంట దరుముకొనివచ్చుచుండిరి. కాబట్టి యెక్కుటకుగుఱ్ఱమైనను లేని యాచక్రవర్తి వెంటనేయపాయము తప్పించుకొనుట కొక యొంటె నెక్కెను. అతనియవస్థఁజూచి జాలినొంది పరిజనులలో నొకఁడు నీడంకొలాయనువాఁడు గుఱ్ఱముమీదనుండి తనతల్లిని దింపి యాగుఱ్ఱమును జక్రవర్తికిచ్చి చక్రవర్తియెక్కిన యొంటెమీఁద యామె నెక్కించి యామెప్రక్కనే పాదచారియై తానునడచెను. వారుపోయెడుదారి జలశూన్యమగు గొప్ప యడారియగుటచే దాహమునకు నీరుదొరకక కొందఱు మృతులైరి. కొందఱు పిచ్చివాండ్రి యి కేకలువేయ నారంభించిరి. ఆక్రిందనధ్వనులకుతోడను హాహాకారములతోడను నింగి నిండిపోయెను. ఈకష్టములకుదోడు పగవారు దాపునకు వచ్చిరను వర్తమానము దెలిసెను. యుద్ధము చేయఁగల వారి నందఱిని పయనము మానిపించి తనవద్దనుంచి స్త్రీలను సామగ్రిలను సాగిపొమ్మని పంచెను. శత్రువు లెంతసేపటికి రానందున చక్రవర్తి తన కుటుంబమెట్లున్నదో చూచుటకు ముందువెళ్ళెను. ఆకాఱుఁచీకటిలో హుమాయూను సైనికులలోఁ గొందఱు దారితప్పి శత్రువులకంటఁ బడిరి. అప్పుడు రాజపుత్రులకు మొగలాయిలకు నొకచిన్న యుద్ధము జరిగెను. మొగలాయీలు ప్రాణములపై నాసవిడిచి ఘోరముగఁ బోరి రాజపుత్రసేనాపతిం జంపి సేనం బారదోలి వారియొంటెలను గుఱ్ఱములను సామగ్రిలను దోఁచుకొనిరి.

ఎన్నిదొరికినను మూఁడుదినములవఱకు నీటిచుక్కయైన వారికి దొరకకయ్యె నాలుగవనాఁడు వారికిఁ గన్నులపండువుగ నొకబావి

గనఁ బడెను. అది యెంతలోతున్నదో చెప్పఁజాలముగాని మోట గట్టి నీళ్ళు తోడునపుడు బొక్కెన పైకి వచ్చిన దని మోటయెడ్లను తోలువానికి తెలియజేయుటకై మాట వినబడఁక పెద్దభేరీ వాయించ వలసివచ్చెను. ఇట్లతిప్రయత్నమున వచ్చిన యానీటినిమిత్త మదివఱకే నోళ్ళు తెరచుకొనియున్న యాజనులలోఁ గొందఱు దాహాతురులై నిలువలేక తిన్నగా బొక్కెన నూతియంచువఱకు రాకఁమునుపే దాని పయిగబడి నీరు త్రాగఁబోవ వెంటనే యూతాళ్ళు తెగి బొక్కెన నూతిలో బడెను. బొక్కెనతోఁగూడకొందఱుమనుష్యు లానూతిలో బడి మృతినొందిరి. కొందఱు మితిమీఱిన దాహబాధ కాగలేకనాలు కలు దెఱచుకొని వగర్చుచు వేడియిసుకపైఁ బడి దొర్లసాగిరి. మఱి కొంద ఱాబాధకోర్వలేక నూతిలో గుభాలున నుఱికి తక్కినవారి కంటెత్వరగా ప్రాణములు విడిచి సుఖపడిరి. మరునాడు వారు మరల నొకనీటిపట్టుం జేరిరి గాని వారిదురవస్థ వెనుకటిదినముకంటె తక్కువకాలేదు.

అదివఱకు చాలదినములనుండి నీరుద్రాగియెఱుఁగక పోవుటచే నొంటెలు నీరు పోసినతోడనే మితిమీఱి దాగి యొక్కసముచే యెన్నియోతత్క్షణమే మృతినొందెను. ఆయొంటెలవలెనే మనుష్యులును గొందఱు నీరుతాగిన కొంతసేపటికి గుండెల బరువువలన బాధపడి చనిపోయిరి. ఎట్టకేలకు హుమాయూను గొందఱుపరిజనులతో చచ్చి చెడి యమరకోటఁ జేరెను. అమరకోట మృత్యు దేవతకోటలలో నొకటియని చెప్పఁదగియున్నను అక్కడికోట యిటుకగోడలు రాతిబురుజులు చుట్టు గుడిసెలు గలిగి దర్శనీయముగ లేకున్ననునిరాథారులగు నాజనులకు నయనోత్సవము గావించెను. ఆయూరి కుత్తరమున మంచినీళ్లకాలువ • యొకటియుండెను. హుమాయూను పరిజనులందఱుఁ దమ కాదినము పండగదినమట్లు భావించి కరువుదీర

నీరుదార్చి సుఖించిరి. ఆయూరిరాజు వారిబాధలు తొలఁగించుటకు తనకు జేతనైనంతపని చేసి చక్రవర్తికి విధేయుఁడై యుండెను. హుమాయూనుని క్రొత్తభార్యయగు హామిడా నిండుచూలాలై యామెడాగులలో మగవారికంటె నెక్కుడుధైర్యముఁ గలిగి యద్భుత శక్తితోఁ బయనముచేసి దారుణ కష్టములం గడచి యమరకోటఁ జేరెను. అక్కడవారున్న కాలమునలే 1542 వ సం॥ ము అక్టోబరు నెలలోనక్బరు పుట్టెను. అతఁడు చక్రవర్తి చూడామణియనియు రాజన్యచూడామణియనియు భరతఖండమును బాలించినదొరలలో నగ్రగణ్యుఁడనియు పేరువడసెను. తనభార్యలను బిడ్డలను పాణ పరిదాతయగు నమరకోటరాజు సంరక్షణములో నుంచి హుమా యూను బయనమారంభించెను. ఇటు కొంతకాలము తిరిగి తిరిగి యతఁడు పారశీకదేశము జేరి యారాజు ననుగ్రహమున తనప్రితార్జిత మగు కాబూలు గాంధారదేశములను జయించెను. అదిమొదలతఁడు కొంచెము నిలువఁదొక్కుకొని కృమకృమముగాబలపడఁ జొచ్చెను. వానిసోదరులలో గొందఱు మృతినొందిరి. కొందఱు రాజ్యభ్రష్టులై దేశముపాలైరి.

ఇక్కడ ఢిల్లీలో షర్షానుహుమాయూనుం బారదోలి గద్దె యెక్కి ధర్మాత్ముఁడై దేశమును జక్కగా పాలించి చివఱకు యుద్ధ ములలో మృతినొందెను. వానివంశస్థులు నీతిదూరులు బలహీనులు నగుటచే రాజ్యము వారికిఁ దక్కదయ్యె. ఆయపరిపాలకులు దేశ మునంతయుఁ బెడుచేసి యరాజకమగునట్లు గావించి ప్రజల కవాతు లగుటంజేసి యాయద నెఱిఁగి హుమాయూను ముందుగా పాంచా లము జయించి తరువాత శత్రువుల నోడించి ఢిల్లీని పట్టుకొని మరల జక్రవర్తియయ్యెను. అతఁడు మఱల సింహాసన మెక్కినపిదపఁ జిర కాలము రాజ్యమేలలేదు. గద్దెయెక్కిన యారునెలలకే యతఁడు తన

మేఁడమీఁద స్పటికపురాళ్ళమీఁదనుండి జారి మెట్లమీఁదనుండిదొ
ర్లి క్రిందపడి తత్కారణమున కొన్నిదినములలో మృతుఁడయ్యెను.

అటని యనంతరమున రాజ్యమును వహించిన యతఁడు తొ
ల్లి యమరకోటలో నుదయించిన బాలుఁడే. తండ్రిపోవునప్పటికతఁడు
పదునూఁడేండ్ల ప్రాయమువాఁడు. ఆక్బరు పాంచాలమును ఢిల్లీనిమ
టియు దండిపాలనముక్రిందనున్న కాబూలుగాంధారములను జేసికొ
నియెను చిత్తూరును బాలించుట కుదయసింగెంత చిన్నవయస్సులో
నారంభించెనో యక్బరు ఢిల్లీనేలుట కంత చిన్నతనమున నారంభించె
ను. కాని వీరిగువురు వేరువేరు స్వభావములవారు.

ఉదయసింగు రమారమి ముప్పదిసంవత్సరములు రాజ్యపాల
నము చేసియున్నను వానియేలుబడిలో మంచిపనియని చెప్పఁదగిన
దొకటియు జరుగలేదు. శూరశిఖామణులలో నగ్రగణ్యుఁడని చెప్ప
దగిన రాజుకడుపున బుట్టియు నుదయసింగు సింగముకడుపున బుట్టిన
మేకపిల్ల వలె సమయము వచ్చినప్పుడు పిఱికియై మూర్ఖుఁడై నగు
బాట్లనొందుచు వచ్చెను. వేయిమాట లేల? బప్పరావులవంశస్థుల
యొద్ద గానఁబడవలసిన శుభచిహ్నములు రాజలక్షణములు వాని
యొద్ద కానబడకపోవుటచే వెనుక పున్న యనుదానిచేఁ బెంపఁబడిన
మీవారురాజపుత్రుఁడతఁడు గాడనియు నెవరో యొకదొంగపిల్ల
వానిం దెచ్చి యతఁడే రాజపుత్రుఁడని భ్రమపెట్టిరనియుఁ గొందఱు
దలంచిరి.

అదియటుండ నిచ్చట హుమాయూనునకు నమ్మినచెలి
కాఁడును మంత్రియు నైనబేరాంఖా ననునతఁడక్బరుయొక్క చిన్న
తనమందు నాల్గుసంవత్సరములు చక్కఁగా పరిపాలించి పిదప నక్బ
రున కప్పగించెను. అక్బరు చకర్తియై తాను బాలుఁడైనను దృఢ
మనస్కుఁడై తనమాటయందు ప్రజలకు మంత్రికి గౌరవమునిలుచు

నట్లు నడచుకొనజొచ్చెను. అతఁడు రాజ్యముబూనిన కొద్దిదినములకే రాజపుత్రులమీఁద దండయాత్రి చేసెను. వానితండ్రి సింహాసన భ్రిష్టుఁడై దేశాంతరములపాలై పోయినప్పుడు, రాజపుత్రిప్రభువులు చేసినయనాదరణము ద్రోహముఁ బలుమారు తల్లియగు హూమిడా దేవివలన వినియుండుటచేతనో లేక తల్లిపడినబాము లన్నియు గర్భములో నున్నపుడు వానిమనస్సుమీఁద ముద్రితము లయ్యెనో లేక శూరులను జయించి కీర్తి జెందగోరుటచేతనో యతఁడు రాజస్థాన ము మీదికే వెడలెను.

ఆమహాశూరుఁడు తొలుదొల్త మాళువాదేశము మీఁదికిఁ జని మాల్ దేవుని నోడించెను. అంబరు సంస్థానప్రభువు చక్రవర్తికి జడిసి కప్పముగట్టి తనకూఁతును వానికిచ్చి వివాహముచేయుటచే నక్బరువానిం గరుణించెను. తురక రాజునకుఁ దమకూఁతునిచ్చి పెండ్లి చేసి యుత్తమక్షత్రియవంశమును పవిత్రముచేసిన రాజపుత్రులలో మొట్టమొదటివాఁడితఁడే తక్కిన రాజపుత్ర ప్రభువులందఱు తెలివిఁ దెచ్చుకొని జాగ్రత్తపడి చక్రవర్తికి లోఁబడి కప్పముఁగట్టిరి. అక్బరును వారిమతముజోలికిఁ బోక లోఁబడినపిదప వాఱినందఱి సన్మానించెను. హిందువులు తమ పుణ్యక్షేత్రములకు యాత్రనిమిత్తము పోవునపుడు తురక చక్రవర్తులు వారియొద్దనొకపన్ను గ్రహించుచువచ్చిరి. అదిగాక తురకలు కానందున హిందువులేడాదికి తలకొకగూపాయవంతున పన్నియ్యవలసివచ్చెను. హిందువులమీఁద నన్యాయముగఁ గట్టఁబడిన యీ రెండుపన్నుల నక్బరు చక్రవర్తి తీసివేసెను. ఇట్లనేక రాజపుత్రులు ఢిల్లీశ్వరునకును లోఁబడినను సంధికిరాని మూర్ఖుఁడొక డుండెను. ఆతఁడు చిత్తూరురాణా యగునుదయసింగు.

ఆయన గర్వముచేతఁ బౌరుషముచేత నక్బరునకు లోఁబడకపోలేదు. సోమరితనముచేత మూర్ఖతచేత నతఁడు చక్రవర్తి దర్శన

ముచేసి సంధి కోరఁడయ్యె. ఉదయసింగు బాల్యము నతిక్రమించి యౌవనమును బొంది తన సంరక్షకుల నావలకుఁబంపి యొకయుం పుడుకత్తెను జేరఁదీసి దానివలలోఁజిక్కి రాజ్యవ్యాపారాదివిముఖుఁడై దానితోఁడిదే బ్రితుకని యొడలుమఱచి యుండెను. అక్బరు మాళవ దేశమును జయించి దాని రాజగు రాజబహదూరును బారదోల నుదయసింగు వానికి శరణ మిచ్చి యట్టిపనివలన గలుగు నష్టము నాలోచింపకయే వానిం దనకడ నుంచుకొనెను. అందుచే నక్బరు కుచ్చితుఁడై పగదీర్చుకొనుటకు మీవారుపై దండువిడిసెను. ఢిల్లీచక్రవర్తి యంటివాఁడు మహాసేనాసమేతుఁడై తనపై కెత్తివచ్చుచున్నాడని వినియు నుదయసింగు విననివాఁడులోలె నేపర్యత్నములు చేయక మొద్దువలె నూరకుండెను.

ఉదయసింగు స్త్రీకన్న నధముఁడై యింటగూర్చుండుటంజేసి వానియుంపుడుకత్తె నగరమునకు రాదలచిన ధుస్థితిని జూచి రోసముదెచ్చుకొని పనిచేయబూనెను. సిగ్గులేనిదియు వంచకురాలునై నను నాపడతి రాజస్థానమున బుట్టినదగుటచే దేశాభిమానముం గలిగి పౌరుషవంతుడగు పురుషుఁడట్లు పనిజేయజొచ్చెను. వెనుకటి చిత్తూరుముట్టడిలో రాణి జవాహిరుభాయి చేసినట్లు యీమెయు గవచముధరించి పురుషవేషమువేసికొని సేనలం దోడ్కొని మొగలాయి శిబిరముం బ్రివేశించి యొకమా రక్బరుచక్రవర్తి యున్నస్థలమునకే సాహసించి పోయెనట. ఇట్లీమె పనిచేయుచుండ దైవవశమున నక్బరుచక్రవర్తి పనులుతొందరచే జిత్తూరు విడిచి సేనాసమేతుఁడై మఱియొకచోటికి బోవలసివచ్చెను. చక్రవర్తి చిత్తూరు విడిచిపోవుటకు దన యుంపుకత్తెయే కారణ మనియు నామె తనకు జేసినమహోపకారమువలననే తనరాజ్యము తనకు దక్కిన దనియు నుదయసింగుచెప్పి సంతోషించెను. రాణాకు దనయుంపుడుకత్తెమీఁద

నున్నంతమాత్రిపుగౌరవమైన దనమీద లేదనియు దాము కష్టపడి
ప్రాణములకాశపడక పోరాడుటయెల్ల నిరర్థకముజేసి మెప్పునంతయు
తుద కతడు తనవలపుక్షత్తియకే యిచ్చెననియు రాజబంధువులు
కోపోద్దీపితులై యా వలపులాడిన జంపించిరి. అప్రియోజకు డగు
రాణా దనరాజ్యమును నిలిపిన యాపడతి ప్రాణరక్షణము జేయం
బ్రియత్నింపలేదు సరిగదా, దానిం జంపినవారిని శిక్షింపనైన లేదు.
ఈపర్యాయ మక్బరు రాణాయొక్కభోగభార్యవలన బరాజితు
డయ్యెనని మహమ్మదీయచరిత్రికారు లెవ్వరు వ్రాయరైరి. చరిత్ర
కారులు వ్రాసినదేమనగా 1567 వ సంవత్సరమున నక్బరుచక్రవర్తి
రాజస్థానమును దండెత్తి చిత్తూరుకోటను బట్టుకొనుటకు నాలుగువేల
సేనతో వచ్చెనని ఈసంవత్సరమున జక్రవర్తి కోటను ముట్టడించి
పట్టుకొనుటచే నదిమూత్రిమే వారు వ్రాసి వెనుకటిపరాజయమును
వారు వ్రాయరైరి. అక్బరు మంచిఫిరంగులతోడను సాధనసామగ్రిల
తోడను వచ్చియున్నను చిత్తూరుకోటలో భోజనసామగ్రిలు జలము
సమృద్ధిగా నుండుటచే దుర్గసంరక్షకులు మొగలాయిసేనం జూచి
వీరా! మనల జయించువారని పరిహసించిరి. అక్బరు సైనికులును
మొట్టమొదట కోట దుస్సాధ్యమని యాస వదలుకొనిరి. కోటగోడ
దూర్పున నుత్తరమున నల్లరాతితో గట్టబడుటచే నావైపుగోడలకు
ఫిరంగులవలన నేమియు భయము లేదని వారలనుకొనిరి. అట్టికోట
ప్రిపంచమం దెచ్చట లేదని విదేశీయు లనేకులు వ్రాసిరి. బురుజులు
మిక్కిలి దృఢముగా నుండెను. తుపాకిమందు కొల్లకొలది యుండెను
అక్బరు కోటకు దూరముగా నొకకొండమీద బసచేసి తనసైన్యము
నకు రాత్రిలు వెలుతురు కలుగునట్లు తనయున్న పర్వతముయొక్క
శిఖరముమీద పెద్దమంట వేయించుచువచ్చెను. ఆమంటలు చిత్తూరు
కోట కావలివాండ్రికిం బ్రతిరాత్రిము స్పష్టముగం గనంబడుచు

వచ్చెను. ఉదయసింగుమహారాజు ప్రాణములు కాసపడక చిత్తూరు గౌరవము నిలుపుటకై రేలుఁబవళ్ళు పోరాడుచున్న వీరయోధులకుఁ బోరిత్సాహము గలుగఁజేయుటకు మారు దుర్గరక్షణ మన్యూలపాలు చేసి, తాను కోటవిడిచి హరావళిపర్వతములకుం బారిపోయెను. అయినను మీవారు దేశముపై నభిమానముఁగలతక్కినరాజపుత్రులు తత్సహాయార్థము రాకపోలేదు. బదనూరుప్రభు వగుజయమల్లుఁడును చందావతువంశస్థుఁడై ఖేల్వా సంస్థానప్రభు వైన పుట్టాయను పడునాఱేండ్ల బాలుఁడును వచ్చి తోడునీడపిరి వారిలో నప్పుడుపుట్ట తక్కినరాజపుత్రులకన్నఁ పిన్నయయ్యు చందావతువంశస్థుఁడగుటచే తాను రాణాకు ముఖ్యుఁడనియు రాణా లేనపుడు కోట సంరక్షించు భారము తన దనియు దానె మొనగాఁడై సేనల నడుపుదు ననియుఁ జెప్పి కయ్యమునకు మొదట సిద్ధమయ్యెను. దేవలనగరాధిపతి తన పితృపితామహుల జన్మస్థాన మగుచిత్తూరుపై మహాభిమానముఁ గలిగి యీవిపత్సమయమున దానికిం దోడ్పడుటకుఁ దనకొడుకు నంపెను.

అక్బరుచక్రవర్తి యీకోటఁబట్టుకొనుటకెన్నిప్రయత్నములు చేయవలయునో యనియుఁ జేసి హిందూదేశ మంతటనుండి నేర్పు గలపనివాండ్రి ననేకులఁ బిలిపించెను. కోటబురుజులమీఁదనుండి రాజ పుత్రులు నిప్పులవర్షము గురియించుచున్నను వెరువక మొగలాయీ సేన లంతకంతకు దరికిఁ బోవసాగెను. గెలిచినచో చాలబహుమా నము లిత్తునని చక్రవర్తి యాశపెట్టుటచేఁ బనివాండ్రి సైనికులు నొడలు దాఁచుకొనక యెవరు చేయవలసినపని వారు చేయఁబూనిరి. సొరంగములు త్రివ్వువారు సొరంగములుత్రవ్విరి. అందులోమందులు కూరువారు మందులు కూరిరి. మొగలాయిసైనికులు దినమునకు నూరుగురు చొప్పున చచ్చిరి. చావనివారు చచ్చినవారికళేబరములను

దమకు దెబ్బలు తగులకుండ నడ్డువెట్టుకొనుచు బనిచేసిరేగాని జంకి వెనుకఁజ నిడరైరి. కోట సంరక్షించుచున్న రాజపుత్రులు తమదుర వస్థ నప్పుడు దెలిసికొని భయపడఁజొచ్చిరి. రాణా యదివఱకే తమ్ము విడిచిపోయి తనదారి తాను జూచుకొనుటచే వాము నిరుత్సాహులై ధైర్యలక్ష్మియే తమ్ము విడిచినట్లు కళవళ పడఁజొచ్చిరి. కోటదెస చూడ రాజుతోఁగూడ రాజ్యలక్ష్మి యూతావువిడిచి పోయినట్లుపాడు వారు చుండెను.

అందుచే రాజపుత్ర లేమియుం దోఁచక తడబడుచుండ నింతలో తుపాకిమందు కూరిన యొకనేలసొరంగ మంటుకొని చుట్టు ప్రక్కలపరిదేశ మంతయు నాశనము చేసెను. ఒకపక్క కోటగోడ గుభాలునఁ గూలెను. దానితో ముట్టడించుతురకలు, ముట్టడింపఁబడు రాజపుత్రులు వందలకొలఁదిజచ్చిరి. తరువాత నుభయసేనలుకలియం బడి సండడికయ్యము జేసెను. అంతలో మరియొకనేలసొరంగమంటు కొన తురకలు రాజపుత్రులు మేనులు దెగి తుత్తునియలై మృతి నొందిరి. బ్రిహ్మాండము వగులునట్లు మహాధ్వనితో నాసొరంగము లంటుకొనుటచే కోటగోడలు కూలిపోయెను. ఆక్రాంతమం దాకాశ మంతయు దుమ్ముతోను పొగతోను నిండి యుండుటంజేసిమనుష్యుల కూఁపిరి సలుపదయ్యె. ఆకసమున కెరిగిన మనుష్యావయవశకలములు మట్టిముద్దలు రాతిముక్కలు వర్షము కురిసినట్లు క్రిందరాలఁజొచ్చెను దుర్గసంరక్షణము చేయవచ్చిన వీరులలో వృద్ధులు కొందఱుమిగుందుగా వీరస్వర్గము నలంకరించుటచే సైన్యాధిపత్యము బాలుఁడగు పుట్ట మీఁద బడెను. ఆబాలుని తల్లి చిత్తూరునగరమునందె యాసమయ మున నుండుటచేఁ దనకుమారుఁడదివఱకుఁ గొన్నిదినములక్రిందట నూతనముగా వివాహమాడిన బాలికపై గలయనురాగాతిశయముచే జావునకుం వెఱచి వెనుకదీసి యప్రతిష్ఠ తెచ్చునేమొయని బెంగ

బెట్టుకొనెను కాని యావీరమాతకడుపున బుట్టినబాలకుడు కుల మున కపకీర్తిరానీయలేదు. చిత్తూరుకోటలో తలనెరసిన వృద్ధులు మీసములు రాని బాలురు మహాయుద్ధములలో గాయములు దిని బ్రతికినశూరులు నంతఃపురము విడిచి యెఱుగని పుష్పకోమల లగు స్త్రీలు సేవకులు మొదలగు నందఱు గెలువవలయు చావవలయునను మాటమీద నిలువబడి యుండిరి. ఈయుద్ధములోనె నూతనముగ భర్తను గోల్పోయిన యాబాలుని తల్లియు వానిం గోరి వరించిన క్రొత్తపెండ్లికూతురును కవచముల దొడుగుకొని బల్లెములు బూని యుద్ధసన్నద్ధులై మీవాఱురాజపుత్రులతో గలిసి పోరుసలిపివీరస్వర్గ మును జూరగొనిరి. ఆడువాండ్రే యంతసాహస మొనర్చినపుడుమగ వాండ్రు వెనుకదీయక సమరోన్ముఖులైరి చిత్తూరుముట్టడికథయన్నిటి కంటె నెక్కువ దుఃఖకర మయినదియు నతిసాహసవంతమయినదియు నని చెప్పెవచ్చును. అక్బరు తాను వసియించు కొండచివఱనుండి చూచుచు నడుమనడుమ మంటవెలుతుగులో గోటమీద నెవరైన మనుష్యులు నిలిచినట్లు గనబడినపుడు తనతుపాకితో వారిం గొట్టు చుండును. ఆదినమున సాయంకాలము నమాజువేళ నక్బరుచక్రవర్తి మున్న వేట కరణ్యమునకు బోవునప్పుడు పట్టపుటేనుగు నెక్కి పెద్దపులిరాకకై యెదురు చూచినట్లె పర్వతశిఖరమునుండి మెలకు వతో నెవరినిమిత్త మో కనిపెట్టి యుండెను.

అప్పుడు దుర్గసంరక్షణము చేయుచున్న జయమల్లుడను రాజ పుత్రవీరుడు తనబంట్లకు గొంతయుపదేశము చేయవలసి బురుజుమీ దికి వచ్చెను. కొండమీదనుండి జాగరూకతతో జూచుచున్నయక్బరు నకు వానియాకృతి చూచాయగ గనబడియె. కనబడినతోడనే చక్రవర్తి సంగ్రమను తనతుపాకిని బట్టుకొని గురిజూచి కొట్టెను వెంటనే జయమల్లుడు ప్రాణములు విడిచి నేలబడియెను.

అతడు పడుటయు గోటలోపల సైనికులు జయమునం బాశ
వదలుకొని కడపటి కృత్యమును జేయబూనిరి. ఆఁడువాఁడ్రుబారులు
కట్టి జోహారు సేయుటకు సిద్ధమైరి మగవారు రక్తాంబరధారులై
తాంబూలములు నమలుచు నూరేగింపు మహోత్సవమునకు జనునట్లు
యుద్ధమునకు జనిరి. పర్వతశిఖరమునందున్న యక్బరునకు గోటలో
పొగలు మంటలు గనబడి కమురుకంపు కొట్ట నారంభించెను.
మొగలాయి సైనికులు తత్కారణము నెఱింగి రక్షణము బొత్తిగా
లేకయున్న యుత్తరపువైపుననుండి లోపల బ్రవేశించిరి. కాని
యప్పటికిని జిత్తూరుకోట పగతురచే జిక్కలేదు ఏలయన నిర్భయ
ముగా నగ్నికుండములబడి మృతినొంది వీరపత్నుల యొక్కయు వీర
మాతలయొక్కయు గన్యలయొక్కయు భక్తలు పుత్రులు తండ్రులు
రక్తవస్త్రములు గట్టి కోటలో బ్రవేశింపబోవు మొగలాయిసైని
కుల హుమ్మని దలపడిరి. ఆ యుభయవీరులు పోరు సల్పినతావున
బ్రత్యంగుళము రక్తముతో దడిసి యడుగు జారుచుండెను తురక
సైనికులు చిత్తూరునగరమునందలి యిరుకుసందులును వంకవీథులను
జొచ్చి యడుగడుగునకు నొక్కొక్కరాజపుత్రవీరుని వధియించుచు
గ్రిమకగ్రిమంబున జొరుచుకొని లోలోపలకు బోయిరి. ఆదుర్దినమున
నెనిమిదివేలమంది రాజపుత్రవీరులు మృతులై రణరంగము నలంక
రించిరి. మృతినొందిన యాఁడువాండ్ర బలగములో దొమ్మండుగురు
పట్టపుదేవులు నైదుగురు రాజపుత్రికలునుండిరి. ఆనాటితో చిత్తూరు
యొక్కభాగ్యము కడముట్టెను అది మొద లానగరము మీవారు
రాజ్యమున కెన్నడు మరల రాజధానిగ నుండలేదు.

అట్లు చిత్తూరునగరమును నిర్వీరముగ జేసి యక్బరుచక్ర
వర్తి 1567 వ సంవత్సరము మెయినెలలో నొకదినమున కోటలో
బ్రివేశించెను. మీవారు రాణా తరువాత నెన్నడు నాభయంకర

బ్రిదేశమునకు వచ్చి కాఫ్రుర ముండలేదు. మరల మీవారు దేశస్థులు పగతురబారి బడకుండ దానిని సంరక్షింపలేదు. రాజస్థానకథావళిం జదివి మీవారు రాజ్యముయొక్కయుఁ జిత్తూరునగరముయొక్కయు మహావైభవమును దెలిసికొన్నవారండఱు జిత్తూరుయొక్కయీనాఁటి యవస్థం జూచినపక్షమున మున్న సకలైశ్వర్యసంపన్నమైబహుజన సంకులమైన యానగర మంతపాడుగ నుండుటకును రాజ్యలక్ష్మి కిట్లు వైధవ్యము గలుగుటకును గారణమేమని తలంపకపోరు. తలంచి విచారింపకపోరు. ఉదయసింగుహారావళీపర్వతములోనికిఁబాఱిపోయి మరల నెన్నఁడు చిత్తూరురాక యాపర్వతములసమీపమునసే యుదయపురమనుపేర నొకపట్టణమును గట్టించి దానిని రాజధానినిఁ జేసి కొని దేశమును పాలించుచు దనజీవితకాల శేషమును గడపెను. అందుచేతనే నేటికిని మీవారురాణా యుదయపుర మహారాణా యను పెరం బిలువఁబడుచుండును. ఉదయసింగు తనజీవితకాలమం తయు మరలఁ జిత్తూరును బట్టుకొని విజయము నొందవలయునని తలంచుచుండువాఁడు. అందుచేతఁ దనయుద్యమము నెరవేఱునటుకు గడ్డమును కత్తిరించుకొన నని యతఁడు ప్రతినజేసెను. ఆప్రతిన నెర వేరకమునుపే యతఁడు లోకాంతరగతుఁడగుటంజేసి యాతని సంతతి వారగు నుదయపుర మహారాణాలు నేటివఱకుఁ దమవంశకర్తవలెనే గడ్డములు కత్తిరించుకొనక యుందురు.

చిరకాలమునుండి మీవారు సంస్థానమునకు రాజధానియగు చిత్తూరుగరమును నామావ శేషముగ నొనర్చిన యక్బరుచక్రవర్తి చరిత్రము సంగ్రహముగా నిచ్చట దెలిపెదము. ఢిల్లీపాదుషాలలో నక్బరువంటి యోగ్యుడు గుణసంపన్నుఁడు మఱియొకఁడు లేఁడని చెప్పవచ్చును. తండ్రి రాజ్యభ్రష్టుఁడై సింధుదేశపు ఎడారులలోఁ జరియించుకాలమున 1542 సం॥ రమున నమరకోట పట్టణమునం

డతఁడు జన్మించెననియు జనకుని మరణానంతరము 1556 వ సం॥ రమున బదునాలుగేండ్ల ప్రాయమువాఁడై యున్నపుడు సింహాసన మెక్కెననియు నిదివఱకు జెప్పియుంటిమి. ఇతఁడు గద్దె యెక్కిన తోడనే షర్షాయొక్క సంతతివారికి మంత్రియగు హేముఁడను హిం దువుఁడు తనస్వామిపక్షమున సభిమానము గలిగి మహాసేనం గూర్చు కొని యక్బరుమీఁదికి యుద్ధమునకు వచ్చెను. అక్బరును వాని గుండె కాయయు సంరక్షకుఁడు నగు బేరాముఖానును గలిసి హేమునిమీ దికిఁబోయి వాని నోడించి పట్టుకొనిరి హేముని స్వహస్తముతోఁ జంపుమని బేరముఖానుఁ డక్బరుతో జెప్పెను. అసహాయయుఁ డై చెరలోనున్న దీనునిఁజంపుట యనుచితమని యతఁ డట్టిపని కొల్లఁ డయ్యె. బేరాముఖానుఁడు హేముని స్వహస్తముతో నరికిచంపెను. బేరాముఖానుఁ డక్బరును పుత్రీప్రేమతోఁ బాదసేవ చేసి యుక్తవయస్కుఁ డైనపిదప రాజ్యము నప్పగించెను. అక్బరు రాజ్యభారమును వహించి హిందువు లొక కన్నుగ మహమ్మదీయులు రెండవకన్నుగనెంచుకొని భరతఖండమును న్యాయముగఁ బాలించెను. ప్రజలందఱు అక్బరుని కేవలము ధర్మరాజని కొనియాడిరి. మహమ్మదీయులని పక్షపాతము లేక హిందువులని క్రోధములేక యిద్దఱను సమానముగ నమ్మి యిరు వురకు గొప్పగొప్ప యుద్యోగములు భేదము లేకుండగ నిచ్చెను. సేనాధిపతులు దేశాధిపతులు వానిక్రింద హిందువులనేకు లుండిరి. రాజపుత్రినకుఁ దనకు మైత్రి హెచ్చునట్లు వారిపిల్లలం దాను బెం డ్లియాడి పట్టపుదేవులఁ జేసెను. ఈతని జ్యేష్ఠపుత్రుఁడును వానియ నంతరమున రాజ్యమునకు వచ్చినయతఁడునగు జహాంగీరుచక్రవర్తి యొక రాజపుత్రస్త్రీవలనఁ గలిగినకుమారుఁడే. రాజపుత్రవీరులును దమయెడలఁ జక్రవర్తి చూపు గౌరవమునుబట్టి తామునూడ జక్ర వర్తికి విధేయులై చుట్టములై నెచ్చెలులై యవసరమగునప్పుడుతమ

పాణములనైన నడ్డమువేసి వానిపాణము గాపాడుచు వచ్చిరి. అక్బరు మిక్కిలి పండితపక్షపాతి. ఆచక్రవర్తియాస్థానమున అరబ్బీ పారసీభాషలు నేర్చినపండితులే గాక సంస్కృతమును దేశభాషను నేర్చిన పలుపండితు లుండి యనేకబహుమానములఁ నందుచువచ్చిరి. అతనికి స్వమతమునందు గౌరవము దక్కినమతములందు నిరసనము లేదు. ఖురానునేర్చిన మౌలవీలను క్రైస్తవమతబోధకులను బౌద్ధ పండితులను వేదాంతశాస్త్రజ్ఞులగు బాహ్మణులను పారసీమతస్థులను దనకొలువునకు బిలిపించి వారిచే వాదములు చేయించి సర్వమతముల సారములం గ్రహించుచుండువాఁడు. వానిని హిందువులు వేదాంతి యనియు క్రైస్తవులు క్రైస్తవుఁడనియు మహమ్మదీయులు మహమ్మదీయుఁడనియు జెప్పుచుందురు. ఉపనిషత్తులయెడ నక్బరునకు గడుప్రేమయని చరిత్రకారులు చెప్పుదురు. ఆయన వితంతు వివాహములు హిందువులలోఁ జేయింపవలయునని కొంతప్రయత్నము చేసెను. ఘోరదురాచారమగు సహగమనమును దనదేశమునఁ జాల వఱకు మానిపించెను.

ప్రజలకు భారముగానున్న పన్ను లనేకములు దొలగించెను రాజాటోటర్ మాల్ అనుహిందువునకుఁ గొప్పయుద్యోగమిచ్చి దేశమునందున్న యీనాం జిరాయితీ భూములను వానిచేత జాగ్రత్తగా కొలిపించి పంటనుబట్టి యాభూములకు పన్నులుగట్టించెను. పండిన పంటలో నాలుగవవంతు చక్రవర్తిపన్నుక్రింద గ్రహించుచుండును అక్బరుచక్రవర్తివిద్వాంసుఁడు మహావీరుఁడు లోకవ్యవహారములు చక్కగఁ దెలిసినవాఁడు. ఈతనివంటి చక్రవర్తి నేటివఱకు హిందూదేశమునకు మరల రాలేదని జనులు చెప్పుకొందురు. ఆయన రమారమి యేఁబదిసంవత్సరములు భరతఖండమును బాలించి సకల జనస్తవనీయుఁడై క్రీస్తుశకము 1605 సంవత్సరమున లోకాంతరగతుఁడయ్యెను.

—

హల్దిగట్టి యుద్ధము.

అక్బరు చక్రవర్తి చిత్తూరును నాశనముచేసి పోవునప్పుడు దేశమునందంతట దారిద్ర్యమును మనుష్యుల హృదయములయందు నిరుత్సాహమును నెలకొలిపి పోయెను. మీవారుయొక్క గొప్పతన మంతయుఁ గథావశేష మయ్యెను పుణ్యభూములు పుష్పవనములు కోటలు కోవెలలు సంపూర్ణముగ నాశనము నొందెను. దేవతాచరిత్రములను రాజపుత్రవీరుల దిగ్విజయములను దెలుపుటకు దేవాలయ పుగోడలమీఁదను మేడలమీఁదను వ్రాయఁబడిన చిత్తరువులు రూపు మాసెను. విన్నాణమునుదెల్పు వింతసరకులను తీసిఁ నిపోవుటకు వీ లైనంతవఱకు శక్తివంచనలేక మహమ్మదీయు లెత్తుకొని పోయిరి. దిగ్గజములను జెవుసు పఱుపఁజాలు రణభేరులు మ్రోగెడుకాలము పోయినది. నగరరక్షణము చేయుమని ప్రార్థించి నగరదేవత కఖండ దీపారాధనము జరుగు మేలుదినములు గతించినవి. వేమేల? రాణా వారి మందిరద్వారములే యక్బరు కట్టింపదలచిన క్రొత్తపట్టణము నందలి మందిరము నిమిత్తము తీసికొని పోబడెను. దేశమునంతను దుడిచి వేయుచున్న యుద్ధతరంగ మంతతో నిలిచిపోయెను.

రతంభారుకోట వెనుక బహదూరుషాచేతజిక్కెనని చదువ ము లెఱుఁగుదురు. తరువాత దాని నామహమ్మదీయ ప్రభువువద్ద నుంచి బూందీసంస్థాన పరిభువగు హర యనునతఁడును జోహాణవంశ స్థుఁడగు మఱియొకడును మఱల బట్టుకొనిరి. ఆకోట యీకాల మున బూందీపరిభువగు సూర్జనుఁ డనుతని యధీనమున నుండెను. అతఁడు మీవారురాణాకు లోఁబడి యరిగాపై యాకోట నేలుచుం డెను. ఈసూర్జనుఁడు వెనుక చిత్తూరిముట్టడిలో బహదూరుషాతోయు

ద్ధముచేసి మృతినొందిన యర్జనమూరావు కుమారుడు అక్బరుచక్రవర్తి యాకోటను కొంతకాలము ముట్టడించి పట్టుకొనలేకపోయెను. దానికిఁ దోడుగ నతఁడు కార్యాంతరములమీఁద మతియొక చోటికి బోవలసివచ్చినందున నీముట్టడి నాపదలంచుచుండెను. అంతలో నక్బరునకు నమ్మికబంట్లును రాజస్థానమునకు ద్రోహులు నగు నిరువురు రాజపుత్రులు మోసము చేసి యాకోటను జక్రవర్తి కప్పగించిరి. అంబరుదేశ పరిభువగు భగవానుదాసుఁడును వాని యన్నకొడు కగు మానసింగు ననువారే యామహాసుభావులు ఈయిద్దఱు ద్రోహము చేయనిపక్షమున రంతంబరుకోట శత్రుదుర్గమనై నిరపాయస్థితినుండి యుండునుగదా!

సూర్జనునిఁ గలిసి మాటలాడినపక్షమునఁ జక్రవర్తికిఁ జాల లాభము గలుగు నని నమ్మి మానసింగు దర్శనముచేసి మాటలాడ వలయునని యున్నది గనుక కొంతకాలమువఱకు యుద్ధము మాన వలసిన దని సూర్జనునకు వర్తమాన మంపెను. సూర్జనుఁ డందుకు సమ్మతించినందున మానసింగు తాను చక్రవర్తి రాయబారి నని పేరుపెట్టుకొని కొంతపరివారముతోఁ గోటలోనికి బోయి యాతనిచేత సబహుమానముగ గౌరవింపఁబడెను. మానసింగును సూర్జనుఁడునొం డొరులతో సంభాషింపుచుండ హఠాత్తుగ సూర్జనుని మేనమామ కూర్చున్నచోటనుండి లేచి రాజామానసింగుయొక్క వెనుకనిలిచియున్న చోపుదారువంకఁ జూడఁదొడంగెను. అటు కొంతసేపుచూచి యతడు చోపుదారు చేతిలోనుండి వెండికట్టిను వినయమునఁ దీసికొని సూర్జనుఁడు సాధారణముగాఁగూర్చుండుస్థలమునచోపుదారుంగూర్చుండఁబెట్టెను. అపు డందఱు తెల్లబోయి చూడఁదొడఁగిరి. నిగనిగలాడునట్టి యాకాటుక కన్నులును మేని చామనచాయను ముక్కుమీఁద నెడమపక్కనున్న పుట్టుమచ్చను జూచి యతఁడు తప్పక

యక్బరుచక్రివర్తి యని మున్న వాని నెఱింగినవారు కొందఱునిశ్చ
యించిరికాని గ్రహించినవారు సందేహించి చెప్పక యూరకొనిరి.
గ్రహింపనివారు వెలవెలబారి చూచుచుండిరి. ఇంటికివచ్చిన యతిథికి
హాని చేయుట రాజపుత్రిధర్మవిరుద్ధము. హాని చేయక యుండవల
యునన్న దుర్భేద్యమై పోతుటేగ కైనఁ జొరరాక సింహగుహయని
చెప్పఁదగిన యాకోటలోనికిఁ దనకుఁ దానై చక్రివఁ్ర వచ్చిలోటు
పాటులనెల్ల గ్రహించెదగదా! చక్రవర్తిమాట యటుండ తమకంత
మహోద్యోగము జేసిన మానసింగు నేమిచేయవలయునని యక్కడ
నున్న రాజపుత్రుల కందఱకు సందేహములు దోఁచెను.

రాజపుత్రు లిట్లు కళవళ మందుచుండ నక్బరు నదరుబెదరు
లేక నిర్భయముగఁ గూర్చుండి కొంతసేపటికి గంభీరమగుస్వరముతో
'సూర్జనా! ఇప్పుడు కర్తవ్యమే' మని యడిగెను. సూర్జనుఁడు తెల్లఁ
బోయి యప్పలుకుల కేయుత్తర మిచ్చుటకుఁ దోఁచకయుండ మాన
సింగు ధైర్యము తెచ్చుకొని 'కర్తవ్య మేమున్నది? రంతంబారుకోట
దేవరవారికి సమర్పించి సూర్జనుఁడు మీవాఁడై గౌరవమందుటయే'
యని పలికెను. చేయున దేమియు లేక కోట యక్బరున కప్పగించి
తొలఁగెను. ఈవిధముగ బంధుకోపముచేత రంతంబరుకోట మొగ
లాయీలపా లైన దని రాజస్థాన చరిత్రకారులు వ్రాసిరి. అట్టి
యవస్థలో నెంతటి మానవంతుఁడైన నట్లే చేయవలసి యుండును
గదా? రాజస్థానమునందలి సంస్థానములు తమలో తమ కైకమత్య
ము లేక దేనిమేలు నదియే చూచుకొనుచు బనిచేయుటయే గాని
యావద్దేశముయొక్క మేలును జూడక పోవుటచే స్వనాశమును
గ్రిమకీమముగఁ దెచ్చుకొనఁజొచ్చెను. దేశమునందు గల శూర
శిఖామణుల నెల్ల రావించి దేశాభిమానము గలిగించి యుద్ధములు
చేయింపఁగల సమర్థుఁడు రాణాసంగుఁడు గతించుటయు సూర్యవంశపు

రాజుల గడ్డెయెక్కుట ననర్హుఁడగు నుదయసింగు రాజగుటయు నాశ
నమునకు ముఖ్యకారణములు. అక్బరుచూపిన సాహసమును మనో
ధైర్యమును 'రంతంబకు' కోటలో నున్నవారి కత్యద్భుతమును గలి
గించెను. విశేషించి యతఁడు ధీరోదాత్తుఁడగు పగతుఁడనియు నీచ
శత్రువుఁడు కాఁడనియు వారికిఁదోచెను. మఱియు నతఁడు రాజపుత్రి
స్త్రీని వివాహము జేసికొని యామెను తనమతములో గలియుమని
బలవంతపెట్టక యామె యిచ్చవచ్చిన దేవతల నారాధించుకొనవచ్చు
నని సెలవిచ్చుటంజేసి యాచక్రవర్తి మహోదారుఁడని యారాజ
పుత్రులు గ్రహించిరి. బూందీసంస్థాన ప్రభువు లదివఱకు మీవారు
నిమిత్తము పోరి చాల నష్టపడిరి. అందుచే నక్బరు వారి యభిమాన
మునకు లోపముగలుగకుండునట్లు సంధిఁజేయనలంప 'సూర్జనుఁడు'
సంతోషముతో నంగీకరించెను. ఆసంధి నిబంధన లివి. సూర్జనరావు
తన యేఁబదిరెండు జిల్లాలు నెప్పటియట్లు పాలించుకొనవచ్చును. అవ
సర మగునపుడు ఢిల్లీపాదుషాకుఁ గొంతసేన నతఁడు పంపవలెను.
బూందీరాజులు మొగలాయీలకు నెప్పుడు తలపన్ను నీయనక్కఱ
లేదు. చక్రవర్తి బూందీప్రభువులను సింహసది దాఁటి యావలకు
యుద్ధములకుఁ బంపఁగూడదు. బూందీరాజకన్యను మొగలాయీలు
పెండ్లియాడఁ దలంపఁగూడదు. బూందీవారి భేరీలు ఢిల్లీకోటగోడల
నడుమ వాయింపవచ్చును. ఆరాజులు ఢిల్లీచక్రవర్తి దర్బారు బ్రివే
శించునపుడు తమయాయుధములనెల్ల ధరించి యుండవచ్చును. చక్ర
వర్తికిఁ దక్కినరాజులంబలె నేల సాగిలంబడి మ్రొక్కనక్కఱ లేదు.
షరతు లింతయనుకూలముగ నున్నపుడు సూర్జనుఁడు వాని కంగీక
రించుట యొకవింత కాదు. కాని యతఁడు సమ్మతించిన మాత్రమున
పోరణఁగలేదు. ఏలయన లొల్లి బహదూరుషా యాకోటంబట్టుకొన్న
పుడు వానివద్దనుండి 'శాంతహారు' డనునొకరాజపుత్రవీరుఁడుదానిని

వదలించి సూర్జనరావున,కప్పగించి మీవారు రాణాలకు లోఁబడిదాని నేలుకొమ్మని చెప్పెను. అందుచే నతఁడిప్పుడు జరిగిన స్వామిద్రోహమును సహింపక సూర్జనుఁడు చేసికొన్న సంధి కొడంబడక చక్రవర్తి నెదిరింప నిశ్చయించుకొనెను. కాని యతనివద్దనున్న సైన్య మతిస్వల్పముగ నుండెను. అయిన నేమి! చేఁ జేతుల కోటను పగతునికప్పగించి సుఖించుటకంటె నిష్కళంకచరిత్రులై దేశమునిమిత్తము గౌరవముగ బ్రాణముల విడుచుటయే యుత్తమమని యతఁడు నిశ్చయించుకొనెను అట్లు కృతనిశ్చయుఁడై హరవంశజుఁడగు రాజపుత్రుఁ డెవ్వఁడు ప్రాణములు కంఠమునం దుండఁగా రంతంభారుకోటవిడిచి పోవఁగూడ దని యెట్టుపెట్టి యది యొక స్తంభమువీఁద వ్రాయించి యనంతరము రక్తాంబరధారుఁడై, దేశాచారపరికారము తాంబూలము వేసి తన పరిజనులతోఁగూడి చక్రవర్తిసేనల నెదిర్చి ప్రాణములు విడిచెను. అది మొదలు నేటివఱకు హరవంశజుఁడగు రసపుత్రుఁ డాకోటదరిం బోవునపుడు సిగ్గునం దలవంచుకొని పోవుచుండును.

అనంతర మక్బరు చిత్తూరుం దోఁచుకొని యాద్రోఁపుమ ధనముతో ఢిల్లీ ప్రవేశించెను. అతఁడు మహమ్మదీయుఁ డైనను హిందువులలోఁ బరాక్రమవంతుఁడగు శత్రువుఁ డుండినపక్షమున వానినతఁడు తగునట్లు గౌరవించుచువచ్చెను. ఈచిత్తూరు దండయాత్ర ముగిసినది మొదలు, అక్బరుచక్రవర్తి రాజపుత్రులకు గొప్పయుద్యోగములీయ నారంభించెను. ఆతనిపరిధానమంత్రులలోఁ గొందఱు సేనాధిపతులలో గొందఱు రాజపుత్రులుండిరి. చక్రవర్తి మీవారు విడిచిపోయినపిదప నుదయసింగు తానదివఱకు దాఁగియున్న యడవులలోనుండియుఁగొండలలోనుండియు వెలువడివచ్చి తన గౌరవహీనమయిన జీవితమునుచ్చటచ్చట కొంతకాలము గడపి వసియించుటకుఁ బట్టణమైన లేకపోవుటచే యొకనగరమును నిర్మింపఁ దలంచి ముందుగా నొకసరస్సు గల్పించి

యాసరోవరతీరమున నుదయపుర మనుపేర రాజధానింగట్టి యందుఁ బ్రివేశించె. ఆసరోవర మిప్పటికి నుదయసాగర మనుపేరఁ బరగుచున్నది. అదియేమిదోసమో కాని మీవారురాజధానిలో శూరశిఖామణులనేకులుండఁగ వారిలోనివరిపేరఁబరగక పౌరుషహీనుఁడగునొకయసాధునిపేర నేటికిఁ బ్రసిద్ధమున్నది. ఉదయసింగును హారాజునకు నిరువదియైమగుగు కుమారులు గలరు. బహుపుత్రులకు జనకుఁడైయుండుటఁ దప్ప యుదయసింగునివద్ద లోకులు సంతసింపదగిన యోగ్యత మఱి యేమియు లేదు. అతనిపియపుత్రుఁడు జగ్మల్ అనునతఁడు. తన యనంతరమున వానినే రాజుంజేయుట కతఁడు నిశ్చయించుకొని సింహాసనమునకు న్యాయముగ రాఁదగినవాఁడును ప్రథమభార్యకుమారుఁడగు పృతాపుని రాజ్యహీనుం జేసెను. కొడుకుల యెడల నుదయసింగు మిక్కిలి కఠినుం డని చెప్పవచ్చును. వేఱొక మాఱు సూక్తుఁడను మఱియొకకుమారుని జంపింపఁ దలంపక బంధువులంతఁబ బ్రిమాలి యాపి యాకుట్టివాని దేశమునుండి యవ్వల కంపిరి.

సూక్తుఁడు పుట్టఁగానే వానిజాతకమును వ్రాయుమని తండ్రి జ్యోతిష్కులం బిలుపింప వారు మీనమేషములు లెక్కపెట్టి గ్రహచారములఁ జూచి నోరు చప్పళించి "ఈబాలుఁడు స్వదేశమునకు శత్రుఁడగుటయేగాక స్వకులమునఁగూడ నిర్మూలముఁజేయు" నని చెప్పిరి. అప్పలుకులు విని తండ్రి భయపడి యది మొదలు వానిని గడుజాగరూకతతోఁ జూచుచుండెను. సూక్తుఁడైదేండ్ల ప్రాయము గల బాలుఁడైనప్పు డొకనాఁడు తండ్రివద్ద నాఁడుకొనుచుండఁగా లోహకారుఁడొకఁడు పదునైనఁగత్తిని దెచ్చి రాణా కిచ్చెను. అది వాడి గలదో లేదో చూచుచుట కుదయసింగు దానితో దూసిబుంగనటకి యది పదునైనదే యని సంతసించి యక్కడ పెట్టెను. వెంటనే

సూక్తం డాఖిడ్డమునుఁ బట్టుకొని "కత్తులు మనుష్యులను నఱకుటకు గాని దూది నఱకుటకుగాఁ" వని పలుకుచు నొక్కయేటున నెముక గనఁబడునట్లు తనచేయి నఱకుకొనెను. ఆచేతినుండి క్రొన్నెత్తురు జొట జొటగారి నేలఁబఱచిన రత్నకంబళమును దడిపి చూపఱికన్నులకు వెరపు గొలుపుచున్నను బాలుఁడుమాత్రము బెదరక నొప్పి యని యేడ్వక యెప్పటియట్లు నిశ్చలుఁడై నిలిచెను. కడుపిఱికియగు నుదయ సింగు కుమారుని మహాసాహసమునుఁ జూచి సహింపలేక యా యాడు బాలునియండంత వైపరీత్యము గనఁబడుట దేశమున కరిష్ట మని భావించి తత్క్షణమే యాబాలుని వధియింపుఁ డని తలారుల కప్పగించెను. తలవఱు లాకుఱ్ఱని వధియించుటకుఁ గానిపోవుచుండ మార్గమధ్యమున చందావతుకులస్థుఁడగు రాజపుత్రుఁడగపడి యావ ద్వృత్తాంతము విని తెలిసి యుట్టిపడుచున్న యాబాలుని మొగముఁ జూచి విడువలేక కనికరముపెంపున వానిం జంపనీయక వెంటబెట్టు కొని రాణావద్దకు వచ్చి బాలుని బ్రతికింపు మని ప్రార్థించి నాకు సంతానము లేదు నేను వీనిం బెంచుకొనియెద, వీఁడు నాకులదీపకుఁ డైయుండుఁగాక!" యని పలుక దగ్గరచుట్టమును మిక్కిలి ప్రబలుఁ డు నగు చందావతువంశస్థునిమాట కెదురాడలేక యుదయసింగు తల యూచి యూరకొనియె. చందావతుఁడును బాలుని తనరాజధాని యగు సాలుంబాసగరమునకు గొంపోయి నేల నడవనీయక కడు గారాబమునం బెంచుచుండెఁ.

చిత్తూరు విడిచివచ్చిన నాలుగుసంవత్సరముల కుదయసింగు శరీరస్థితి చెడినందునఁ దన మరణ మాసన్న మగుచున్న దని యెఱిఁగి లోకాంతరప్రయాణమునకు వలయుప్రయత్నము చేయసాగెను. అది వసంతకాల మగుటచే మీవారుసంస్థానమునఁ గల సామంతరాజు లందఱు రాణాతోఁ గలిసి యడవిపందివేఁటకుఁ బోవునట్టి సమయము

ఈవేఁటకుఁ బోవునప్పుడు రాణా సామంతపరిభువుల కాకుపచ్చని బట్టలు కొన్ని బహుమానముగ నిచ్చి వారిని వెంటఁబెట్టుకొని వేఁట సలుపు వాడుక గలదు. ఆవాడుకంబట్టి పరిభువులందఱు నుదయసింగు మంచముచుట్టుఁ జేరిరి. ఉదయసింగు చావకమునుపు నోటమాట యున్నపుడె తనయనంతరమున జగ్మల్ రాణా కావలయునని చెప్పెను. అతనిమనసులో నేమున్నదోకాని యపుడైన జ్యేష్ఠపుత్రుఁడగు పరితాపునిమాట యెత్తనేలేదు. అనంతరము కొన్ని నాళ్ళకుదయసింగు మృతినొందెను. ఆదేశాచార ప్రకారము పీనుఁగును పురోహితుని యింట భాఅవైచి దహనాదికర్మములు జరుపు మని చెప్పి రాజబంధువులు కుమారునిపట్టాభిషేకమునిమిత్తము మందిరము నలంకరింపఁ జొచ్చిరి.

ఉదయసింగు జగ్మల్లును రాజ్యార్హుఁడుగఁ జేసినప్పుడు సోని గుజ్జసంస్థానపరిభు వొక్కఁ డుండెను. ఉదయసింగుని పట్టపుదేవి యాతనికిఁ జెల్లె లగుటంజేసి యాప్రభువు పరితాపునికి మేనమామ. అందుచేఁ దన మేనల్లుఁడు సింహాసనభ్రిష్టుఁడుగఁ జేయబడుటకు సహింపనోపక యావీరుఁడు పాపుననున్న చందావతువంశస్థుని జూచి మీరు దగ్గఱనుండియే యిట్టి యకృత్యము జరుగుచుండ నుపేక్షిం తురా? యని యడిగెను. చందావతుఁ డాపలుకులు విని మఱియొక మాటమీఁదఁబెట్టి యిట్లనియె. "చావునకు సిద్ధముగనున్న యతఁడు పాలిమ్మని యడుగుచుండఁగ మనము వద్దనఁజాల? మృతినొందుచున్న వానిమాట కడ్డము చెప్పనేల? వానికోరిక యాలాగే చేయుదమని తరువాత మనయిష్టము వచ్చినట్లు చేసికొనగూడదా" యని యామాటల యభిప్రాయము. అట్లుపలికి తనపలుకుల యర్థము విస్పష్టమగునట్లు పరిభువునకు వెండియు నిట్లనియె. "ఆర్యా! నేను నీమేనల్లుని పక్షమువాఁడనే తప్పక నేను పరితాపునకే సహాయము చేయుదును.'

ఇట్లు వాగ్దానములు జరిగినను జగ్మల్లునకు పట్టాభిషేకము చేయుటకే పయత్నములు జరుగుచుండెను. సామంతరాజులందఱు నుదయసింగు కోరిక చొప్పున జగ్మల్లును రాణాగాఁ జేయుటకు వచ్చి కూరుచుండిరి. పరితాపుఁడు సోదరుని రాజ్యమునం దుండుట తనకు నేమముకాదని తలంచి యే దేశాంతరములకైనఁ బోవనిశ్చయించి గుట్టములకు జీనువేసి పయనముగమ్మని సేవకుల కాజ్ఞాపించెను. జగ్మల్లు పట్టాభిషేకమహోత్సవమునకై లేచి గద్దె యెక్కబోయెను. పట్టాభిషేకమప్పుడు చందావతులలోవృద్ధురాణాకునడుమునకుం గత్తి కట్టవలసిన యాచారము గలదు. ఆయాచారము నడపుటకు జగ్మల్లున కొక్కపిక్క చందావతువంశస్థుఁడును రెండవప్రక్క వాని చేయిపట్టుకొని తారువంశస్థుఁడగు వేరొకవీరుఁడు నుండిరి. అప్పుడు చందావతుఁడు గద్దెయెక్కఁబోవుచున్న జగ్మల్లుయొక్క హస్తముఁ బట్టుకొని "దేవా మీరు పొరఁబడుచున్నారు. ఈపీఠము మీ రెక్కవలసినదిగాదు. ఇది మీసోదరుఁడగు పరితాపుఁ డధిష్ఠింపవలసినది" అని నిర్భయముగఁ జెప్పెను. జగ్మల్లు వాని పలుకులు సరకు సేయక యతనిచేయి విడల్చుకొని యాగడముచేయఁ దలంచెను. కాని చందావతుఁడు వానిని సందిట నిఱికించి యొక చోటఁగూలవైచి పరితాపునిం దోడితెచ్చి గద్దె యెక్కించి వాని మొలకుఁ గత్తికట్టి సాగిలంబడి ముమ్మ్రాఱు వానిచరణములకు మ్రొక్కి మీవారు రాణా ప్రతాపసింగేయని మేఘగంభీరభాషణములతో నొక్కి చెప్పి చప్పట్లు కొట్టెను.

అంతకుమున్ను రాజ్యభ్రష్టుఁడై దేశములపాలై పోవలసిన యవస్థలోనుండి యాకస్మికముగ మండలాధిపతియై సింహాసన మెక్కఁగలిగినందులకు గర్వించి విజృంభింపక పరితాపుఁడు నిశ్చలమనస్కుఁడై శాంతముతో నుండెను. పట్టాభిషేకమహోత్సవము ముగి

సినతోడనే పరితాపుఁడు సామంతపరిభవులఁ బిలిచి యది వసంతకాల మనియు నడవిపందిని వేఁటాడి గౌరికి సమర్పించి ముందుసంవత్స రము తన యదృష్ట మెట్లుండునో తెలిసికొనవలయుననియుఁ జెప్పి గుఱ్ఱమెక్కి వారిం దోడ్కొని వేటకుఁ బయలువెడలెను. రాజస్థాన మునందంతట గౌరి యిప్పటికి ననేకనామములతోఁ బూజింపఁబడుచు న్నది. ఇట్లు వెడలి వారడవిపందిని జంపి దానిని దేవి కర్పించి యామెను సంతుష్టిపఱచి మఱుచటియేఁడు తమకు జయకరముగ నుండుమని తెలిసికొని సంతసించిరి. అది మొదలు రాణాపరితాపసింగు పలుమా ఱీవిధముగఁ బలుకుచు వచ్చె. "రాణాసంగునకు నాకును నడుమమాతండ్రి యుదయసింగు లేకుండ నేనే సంగునికుమారుఁడ నైన పక్షమున గొడ్డుమాంసము తిను తురకవాఁడు వచ్చియీ దేశము న నడుగు పెట్టఁగలఁడా. రాజపుత్రిలను లోబఱచుకొనఁగలఁడా."

మీవారు రాజ్యమునకు స్వాతంత్ర్యమును దేవలయునని పరితాపునకు గోరికయున్నది; కాని యదినెఱవేఱుట యసాధ్యము. ఏమన. బరితాపసింగునకు ఢిల్లీచక్రవర్తి సైన్యములెకాక స్వబంధు జనములలోఁగూడ శత్రువులుండిరి. మార్వారు, బూందీ, బికనీరు, అంబరు మొదలకు సంస్థానముల యధిపతులు చక్రవర్తికిదాసులై యుండిరి. అందు బూందీనంస్థానపరిభవుఁడక్కఁ దక్కినవారు దాసు లగుటతోఁ దనివినొందక తమయాడుపడుచులఁ దురకకిచ్చి పెండ్లి గూడఁచేసిరి. వారిమాటయేల? పరితాపుని సోదరులలో నొకఁ డగు సూగుఁడనువాఁడు తనయన్నను విడిచి యక్బరుచక్రవర్తి శరణంబు సొచ్చి యాతనిచేత నేలుటకు గ్రామంబులం బడసి మా న్యుఁడై యుండె. అతఁడును బిడ్డలును సూగ్రవతు లనుపేరఁ జక్రవ ర్తి కొలువులో బరితిష్ఠితులైయుండిరి. మీవారుదేశము నిరంతర యుద్ధములచేత ధనశూన్య మగుటయేగాక యాయుధశూన్యమై వీర

శూన్యమై యడవియటు లుండె. ఆయవస్థలో మహావీరుఁ డగు ప్రతాపుఁడొక్కఁడు చక్రివర్తితోఁ బగసాధించెనుగాని మఱియొకఁ డైనపక్షమున సందుదొరికినదేచాలు నని చప్పుచప్పునఁ జక్రివర్తితో సంధిచేసికొని యాతన మన్ననలకుం బాత్రుఁడై సుఖముగ నుండి యుండును.

మీవారు దేశములోఁ బుట్టిన రాచవాఁడు ఢిల్లీచక్రివర్తికి లొంగి సలాము చేయఁగూడదనియు వానిని తాము గెలువలేకపోయి నను తఱిమి దోఁచుకొని బెదరగొట్టి సిలుగులం బెట్టవచ్చుననియు వీలుదప్పివచ్చినప్పుడు గౌరవముగ రణముఖంబునఁ జచ్చి వీరస్వర్గము జూఱగొనవచ్చు ననియు నందుచే సంధి చేసికొనగూడదనియు వాని యభిప్రాయము. ఆయభిప్రాయముంబట్టి తురకలను స్వదేశమునుండి వెడలఁగొట్టి మీవారును తొల్లింటి గొప్పదశలోనికిం దెచ్చువఱకుఁ గడుపారఁ గూడు తిననసియుఁ గంటినిండ నిదురపో ననియు నతఁడు ప్రతిన జేసెను.

ఇట్లు సంకల్పించి యాగడియ మొదలు ప్రతాపుఁడు సంకల్ప సిద్ధి యగువఱకు గొన్ని నియమముల నేర్పరచుకొనియెను. సేనబ యలు దేరునపుడు ముందుమోవి రణదుందుభు లదిమొదలు వెనుక వాయింపవలయును. శత్రువులను జయింపలేని పిఱికివాని రణదుందు భులు వెనుక నుండవలయునేగాని ముందుండదగవని యిట్లుచేసెను. 2. రాణావారు భోజనముచేయు వెండిబంగారుపళ్ళెములుపాత్రములు తీసివేయించి తనకును తనతోడి సామంతప్రభువులకును శత్రినాశన ము సేయువఱకు భోజనార్థము విస్తళ్ళుచాలునని యానతిచ్చెను. 3. ఆయన నిత్యము పవ్వళించు హంసతూలికాతల్పము లవ్వలఁ బాఱ వైచి తనగుఱ్ఱమును శత్రువులకోటలోఁ గట్టివేయువఱకుఁ దానుగడ్డి పాన్పువిూఁదనే పండుకొనునట్లు శపథముచేసెను. 4. చిత్తూరునగర

మెప్పటియట్లు రాజస్థానమునకు దీపమైవెలయునంతవఱకు ప్రతాపుఁడు తాను తన సామంతులు గడ్డములు కత్తిరించుకొనఁగూడ దని శాసించె ఆదినము మొదలు చిత్తూరు రాజధానిం జేసికొనువఱకు మఱల రాజధానిలో నుండఁగూడ దని యుదయపురమును విడిచి కమలమియరుకోటలోఁ గాపురముండి యెండేని బోవలసివచ్చినప్పుడు గుడారములోనే వసించుచు వచ్చెను.

ఇట్లు సంకల్పించినతోడనే మున్ను తనతండ్రి మూర్ఖతవలన యన్యకుటుంబమునకు బోయిన తనతమ్ముని సూక్తుని రావించెను. ఆబాలుని పెంచుకొన్న తండ్రికి ముసలితనమున గొడుకులనేకులు పుట్టినందున దత్తపుత్రునిపై మోహముత్తగ్గెను. కావున సూక్తుఁడును పాలకపితను విడిచివచ్చుటగు వగవక కడుసంతోషమున నన్నవద్దకు వచ్చి యతని యనుగ్రహంబునకుఁ బాత్రుఁడై వానిం గొల్చుచుండెను. వచ్చినకొత్తలో నన్నదమ్ములిద్దఱు మిక్కిలి సౌహార్దముతోనుండిరి. కానిదినములు గడచినకొలఁది స్థితి వెనుకటియట్లేయయ్యెను తమ్ముని కన్నపై నసూయ బొడమెను. రాజ్యమేలుటకు తనయన్న కంటెఁ దానే యెక్కువ సమర్థుఁడనని సూక్తుఁడు తలఁచి యప్పుడప్పుడు దుర్వినయములు జూపుచుండ నొకనాడు వేఁటాడుతఱి నన్నదమ్ములకు మాటపట్టింపులు వచ్చెను. ఆమనస్పర్థ యంతంతకుఁ బ్రబలవైరముగ బరిణమింప సూక్తుఁడన్నతో నిట్లనియె. "మనమిరువురము గుఱ్ఱములనెక్కి బల్లెముల చేతఁబట్టుకొని ద్వంద్వయుద్ధము చేసి యెవఁడెక్కువ బలవంతుఁడో నిర్ణయించుకొందము. పూర్వము తనతాత వ్యాఘ్రగిరియొద్ద జయముగొన్నట్లు తానును జయముగాంచ వచ్చునను ధైర్యమునఁ బ్రతాపుఁడాయుద్ధమునకు సమ్మతించెను. దేశాచారప్రకారము గౌరవముల నడపఁదలఁచి వారుభయులు ముందు నీవుకొట్టుమునీవుముందుకొట్టుమని యొకరినొకరు హెచ్చరించుకొని

ముందారంభించుట కెవనికిం జేతులు రాకపోవుటచే నొక్కసారిగ ని రువురు నొకరిపై నొకరు దుముటకు సిద్ధముగనుండ నంతలోఁ బురో హితుడు వారియిరువురనడుమ నడ్డముగ నిలిచి యతిదారుణమైన కు లనిర్మూలకారణమైన యాపోరు మానుమని వేఁడెను.

అప్పటికా వీరుల క్రోధములు మేరమీఱినందున గురువుమా టమీఱి గౌరవముచేతగాని బంధుత్వముచేతగాని వానిపోరుమా ననొల్లక బొడుచుకొనుటకు బల్లెములుదూసిరి. ఏయుపాయము నైన నీకుటుంబ కలహామును నివారింపఁదలఁచి పురోహితుడు కర్తవ్య మేమియుం దోపమి యెట్టకేలకుఁ దనచేతిబల్లెముతో దానుబొడుచు కొని యిరువురకు నడుమ నేలబడియె. ఆయమానుషకృత్యముఁజూచి రాజపుత్రులిరువురు సంభ్రాంతులై గురుప్రాణరక్షణము చేయుటకు గుఱ్ఱములమీఁదనుండి క్రిందికి గుభాలున దుమికిరి, కాని గురువుగా రంతకుమునుపే మేనుదొరగిరి. పవిత్రమగు గురువుగారి శరీర రక్తము సోదరుల కిరువురకు మధ్యగబాఱుటచే నదిదాఁటి యొకరిపై నొకరు దుముకుటకు వారికి మనసొప్పదయ్యె. గురువుపోయినఁ బోయెగాని కలహాముమాత్రము నివారితమయ్యెను. పరితాపుఁడు కొంతసేపటికిఁ దెలివి తెచ్చుకొని సోదరునింజూచి నీవు నాయెదుటనుండి దేశాంతర ములకుం బొమ్ము ఇచట నిలువవలదని పలికెను. చిత్తమని కపటవిన యముతో నమస్కరించి సూక్తము గుఱ్ఱమెక్కి వెంటనే ఢిల్లీకిఁ బోయెను ఆనాటి పోరువలన రాణాపరితాపునకు సోదరవియోగము ఢిల్లీచక్రవర్తికి గొప్ప మిత్రలాభమును గలిగెను.

ఇట్లు కొంద రాప్తభంధువులు కొందరు రాజపుత్రులు విడిచి నను ముఖ్యసామంతపరిభువు లనేకులు పరితాపునకుఁ దోడుపడిరి. జగ్మల్లును సింహాసన మెక్కింపదలఁచిన నాఁడెట్లుండెనో యట్లే చందావతుకులజుఁడు నేటికిని రాణాపక్షము వహించియుండెను. జయ

మల్లుని కొడుకులును, పుట్టయొక్క కొడుకులును తండ్రిమార్గము ననుసరించి రాణాకు విధేయులైరి. అక్బరుచక్రవర్తి వారి కెంతెంత లంచమున నియ్యఁదలఁచుకొన్నను వారు తమ స్వామిభక్తిని దుచ్ఛ ధనమునకై వికియింపనొల్లరైరి.

శౌర్య మెంతయున్నను సేనాబలము తక్కువగుటచే రాజ పుత్రులు తురకలను బ్రత్యక్షముగ నెదిరింపఁ జాలరైరి. అందుచే వెనుక రాణాహమీరు "అలాయుద్దీను" మీఁద బ్రయోగించిన మాయోపాయములే రాజపుత్రులు మరలఁ బ్రయోగింపవలసివచ్చెను అంతట రాణాప్రతాపసింగు కొండలలో వసియింపఁ బొవుచుండుటచే దేశమునందలి జనులండఱు వానిని వెంబడింపవలయుననియు రాని వారు కానివారేయనియు దేశమందంతట నతఁడు చాటఁబంచెను ప్రజలు రాజాజ్ఞ శిరసావహించి నేలఁ దున్నక పొలముల పైరుసే యక తమపశువుల నెల్ల శత్రుదుర్గమము లగు హారావళిపర్వతములోని కిందోలి తాము రాజువద్దకుఁ జనిరి. పట్టణములు పల్లియలు నిర్జన ములై భయంకరము లయ్యెను. మహావీరులు వసియించిన తావులవన ములనుండి వెలువడివచ్చి ఘాతుకమృగములు సంచరింపఁ జొచ్చె. బాటసారులు నడువకపోవుటచే మార్గములన్నియు ముండ్లతోనిండి బయనంబునకు నిరోధము గలిగించెను. ఢిల్లీచక్రవర్తి ప్రతాపుని మీఁదఁ దండువిడయ వానిసైనికులకుఁ దినుటకన్నముగాని దాగ్రహుటకు జలంబులుగాని లభింపవయ్యె. ఆయిక్కట్టులకు దోడుగ మహారాణా ప్రతాపసింగు నడుమ నడుమ కమలమీయరుకోటలో నుండియో మఱి యేయడివిలోనుండియో నాకస్మికముగ బయటకువచ్చి సూరతు. నగరమునుండి ఢిల్లీచక్రవర్తి నిమిత్తము విలువగల సరకులం గొని పోవు బిడారములను కొల్లఁగొనుచుండెను. మఱియొకమాఱు తన యాజ్ఞ జెల్లింపక బుద్ధిహీనుఁడైవండైన కక్కుఱితిచే నేలదున్నుట

పశులమందలను బెనుచుట మొదలగు కృత్యములఁ జేయుచున్న వాఁడేమో పరీక్షించి చూతమని రాజస్థాన మధ్యభాగమునకువచ్చి శోధించుచుండును. ఇట్లువిహరించుచుండ నొకనాఁడొకచోట మంద భాగ్యుడొకఁడు రహస్యముగఁ దన మేకలమందను పచ్చికబీళ్ళ మేపుకొనుచుండెను. అది రాణాచూచి వానిం బిలిచి నాలుగుమాటలు వాని నడిగి సంగతి తెలిసికొని తత్క్షణమే వానికి మరణదండన విధించెను. ఆనిర్భాగ్యుని శవము దహనముచేయుటకైన దిక్కులేమిచేఁ గాకుల గ్రద్దలపాలయ్యెను.

అక్బరున కీకార్యములన్నియు నసహ్యములుగనుండెను. అతఁ డీవిరోధమును మితిమీఱునట్లు చేయుటకిష్టపడఁడయ్యె. సహజముగ పరిశుద్ధమనస్కుఁడగుటచే నక్బరు భరతఖండము నంతయు దా నేక ఛత్రముగఁ బాలింపవలయు ననియు, దన చల్లని పాలనముక్రిందటి నన్నె తెగలవారు సుఖముగ బ్రితుకవలయునని యు సంకల్పించెను. అందుచేతనే యతఁడు రాజపుత్రుల నదివఱకే తక్కిన తెగలవారి కంటె నెక్కువ గౌరవించుచుండెను. ఆతని పట్టపుదేవి యగు జహాంగీరుతల్లి రాజపుత్రుల యాఁడపడుచు. పరిధానమంత్రులలో నొకఁడైనతోడరుమాలు రాజపుత్రుఁడు మఱియు నంబరుసంస్థానాధిపతి యగు భగవానుదాసుఁడును వానియన్నకొడుకగు మానసింగును సేనాపతులై చక్రవర్తిని గొలుచు చుండిరి. పరిజలనిమిత్తము చట్టములు చేయునప్పుడక్బరుచక్రవర్తి యతిబాల్య వివాహము, యజ్ఞములలో జీవహింస, బలాత్కారసహగమనము, మొదలగు దురాచారములు జరుఁగకూడదని నిషేధించి హిందువులకుఁ గొంచెమనిష్టమే గలిగించినను మొత్తముమీఁద సర్వమత సహనముఁగలిగి యెవరిమతమువారిపూజలు తనకోటలో సయితము జేసికొనవచ్చునని యొప్పుకొని గోవుల నితరజాతులవారుకూడ చంపకూఁడదని కట్టు

బాటుచేసి ధర్మోత్తరముగ బ్రిజాపాలనము చేసెను. ఈసౌమ్యత వలన నక్బరునకు ననేకరాజపుత్రులు లోబడి కప్పము గట్టుటకు సమ్మతించిరి. కాని చిత్తూరునగరమును నాశనముచేసి తానుగొండ లలోనికిం బాఱదోలినను రాణాలకింకను బుద్ధిరాలేదని యక్బరు విచారింపజొచ్చెను. రాజపుత్రునియెడల చక్రవర్తి చూపు దయా గౌరవాదులంబట్టి స్వమతాభిమాన మెక్కుడుగల మహమ్మదీయుల కక్బరుపై కోపమురేగెను. కాలక్రమమున రాణాకును చక్రవర్తికిని దొంగపోటుయుద్ధములు కడమట్టి ప్రబలయుద్ధములుజరుగ నారంభించెను. దానికికారణము రాజపుత్రికవు లిట్లుచెప్పియున్నారు.

"అంబరురాజవంశస్థుఁడగుమానసింగు చక్రవర్తిపంపున నేదే శమునకో పోయి పగతుఱు జక్కడఁచి మరల ఢిల్లీకిఁ బోవుచుమార్గ వశమున మీవారుదేశములోనుండి పోవలసివచ్చెను. పరితాపసింగు ధనహీనుఁడై దుర్బలుఁడై యుండినను ముప్పదియాఱు రాజపుత్ర కుటుంబములకు నాయకుఁడై వెలయుచుండుటచే "మహారాణావారి దర్శనము నేను జేసికొనవలయునని యున్నది రావచ్చునా?" యని మానసింగు వినయముగ వర్తమాన మంపెను. అప్పుడు పరితాపుఁడు కమలమిశ్రుకోటలో నున్నందున వాని నక్కడ కలసికొన ననియు నుదయసాగర మను సరస్సుతీరమున గలిసికొందు ననియు, వర్తమాన మంపెను. దానికి సమ్మతించి మానసింగు సపరివారముగ నటకుం జన, వాని నెదుర్కొనుటకుఁ బరితాపుని పెద్దకొడుకగు ఉమ్మాది యనునతఁడు మీవారుపరిభువులను దోడుకొని యక్కడకు వచ్చెను. వచ్చి మానసింగును సన్మానించి తలనొప్పిబాధచే రాణావారుస్వయ ముగ రాలేక తన్నుఁ బంపిరని చెప్పి పెండిలివంటలు చేయించి విందార గింపుమని వానిం బ్రార్థించె.

ఉమ్మాదికు నక్కడ నున్న తక్కిన రాజపుత్రులను బ్రితా

పుఁడు స్వయముగ వచ్చి మానసింగునకు నెందుకు విందు సేయలేదో కారణము తెలియదు. అంబరు రాజులు తురకలతో వియ్యమందుటచే పరితాపుఁడు వారిపంక్తిని దినఁడు. ఆసంగతి గ్రహించి మానసింగు "పరితాపుని తలనొప్పికారణము నేనెఱుఁగుదును. అతఁడే స్వయముగ వచ్చి నాకు విందు సేయవలయును కాని వానిస్థానమున వేఱొకరు పనికిరా" రని పలికెను. ఆపలుకులు విని పరితాపసింగు నిర్భయముగ నిట్లు ప్రత్యుత్తర మిచ్చెను. "తనయింటియాహ్వానపడుచును దురకకిచ్చి పెండ్లిచేసి వానితోఁ గలిసి కూడుదిను నతనితో నేను భుజియింపఁ జాల"

ఆపలుకులు విని గోధలజ్ఞాపరవశుఁడై మానసింగు విందారగింపక దిగ్గునలేచి "దేవున కారగింపుచేసి తెచ్చినయన్నమే గాని మీ చేతియన్నము నేను దినను. మీమానములఁ గాపాడుటకే మీరాజ్యములు నిలుపుటకే మేము తురకలతో వియ్యమంది వారికూడు తినుచుండుట. సరేయిఁకమీవ నీవేమాత్రిము పౌరుషశాలివోచూతము కాఁచుకొమ్ము" అనిపలికి తనపరిజనుల నందఱిసి లెమ్మని పయనమయి పోవుచుండ నింతలో పరితాపుఁ డీవలకు వచ్చి మానసింగును జూచుచుండెను. చిక్కి శల్యమయి మనోవ్యథచే పాలిపోయి మాసిన బట్టలు గట్టుకొని సామాన్యపట్టుండియు రాజతేజంబుచే మెఱయుచున్న పరితాపసింగును జూచినతోడనే మానసింగున కెక్కడలేని కోపము రాఁగా నాపుకొనలేక పరితాపునితో "నేను నీపొగరణగింపకపోదునేని నాపేరు మానసింగు గాదుసుమీ" యని పలికి యొట్టు పెట్టుకొని పోవఁదొడంగెను. పరితాపుఁ డాపలుకులకుఁ గోపింపక మానసింగుతో యుద్ధము సేయుట నాకును సంతోషమే యని గౌరవముగఁ బలికెను; కాని పరితాపుని పరిజనులలో నొక్కఁడు కోపమాపుకొనలేక చప్పటలు గొట్టి మానసింగును వెక్కిరించుచు మీ

యక్బరు నీమాటు తీసికొనిరా! ఈసారి వానికి నీకునుగూడఁ దగినట్లు బుద్ధి చెప్పించెద నని బిగ్గరగఁజెప్పి యిక్కడ వాఁయుటకు వీలులేని తిట్లు చకఁవర్తిని వానిని దిట్టెను. మానసింగు సపరివారముగఁ బయన మయి పోయినవెనుక నతఁడు నతనిసైనికులు బసదిగినచోట గూర్చున్నచోట నడచినచోట పవిత్రమగు గంగానది జలము తెప్పించి చల్లించి పుణ్యాహవాచనము చేయించి యంతతోఁ బోక వారి మైల గాలి తమపై సోకినందుకుఁ బ్రాయశ్చిత్తముగ దానును దనబంధు గులును శిరస్నానముచేసి వెనుకటి బట్టలు విడిచి మంచిబట్టలు కట్టు కొని కమలమీయరుకోటకుం జనిరి.

పరాభవము నొందిన మానసింగు వడివడిం బయనము చేసి ఢిల్లీకిఁ బోయి యక్బరును దర్శించి ప్రతాపుఁడు తనయెడల జూపిన యగౌరవంబును జకఁవర్తి యధికారమునెడం జూపిన తిరస్కారమును బ్రతాపుని పరిజనులు చకఁవర్తిని జేసిననిందలను మరచిపోకయొకటికిఁ బది జేర్చి పూసగుచ్చినట్లు విన్నవించెను. ఈకొండెములు విని యక్బరు మీవారుపై దండెత్తుటకు సేన సిద్ధము చేసెను. ప్రతాపు నితో మానసింగు చెప్పినవిధమున నక్బరు స్వయముగ దండయాత్రకు రాలేదు గాని తనకుమారుఁడగుసలీమును సేన గధిపతిగఁ జేసి మాన సింగును వానికి ముఖ్యమంత్రిగ నొనర్చి దండయాత్ర నడపించెను.

ప్రతాపసింగు తన చిన్న సేనతో నెనుబదిచతులప్రమ్మైళ్ళవైశా ల్యము గల నుదయపుర జిల్లాలో నొకయడవిలో నుండెను. మొగ లాయీసేన నానాఁటికి రాణానుజుట్టి నలుదెసలం గ్రిమ్ముకొనెను. ఆయడవి కొండలతో నిండి సమప్రదేశము లేక నిమ్నోన్నతముగ నుండుటజే నిలిచి యుద్ధము చేయుట కిద్దఱకు వీలు లేదయ్యె. ప్రతా పుఁడు దాఁగొనియున్న కారడవికి సమీపమున హల్దిఘా టనుబయ

లుండుటచే నది యుద్ధమునకుం దగినభూమి యని యిరువు రచ్చటఁ జేర నిశ్చయించి 1576 వ సంవత్సరము జూలై నెలలో జేరిరి.

పరితాపవంతుఁడగు పరితాపుఁడు కైటకమను పేరుగల తన గుఱ్ఱమునెక్కి రాచలాంఛనమగు శ్వేతఛత్రమును సేవకులుపట్ట కవచము ధరియించి ఖడ్గపాణియై యుద్ధమున నిలిచినతోడనే పరిణము లెంతో తీపియని చావునకుఁ వెఱచి మూలనాఁగొన్న పిఱికిసయితము తెగించి కత్తిబూని తనరాణాకుఁదోడుపడెను. శత్రిసైన్యములఁ జూచినతోడనె మనోనిశ్చలమగు పరితాపునిమనస్సుఁగూడ నించుక జంకెను. దీనింబట్టి యక్బరుపంపిన గొప్పఫిరంగులు సాధనములు మహాయంత్రిములు మొదలగువానిం జూచి రాణా జంకెనని మనము దలఁపరాదు. అన్నను జంపుటకు తమ్ముఁడును తమ్ముని దెగటార్చుట కన్నయు నొండొరులం జంపుకొనుటకుఁ జుట్టములు నచ్చటఁ జేరినందు కతఁడించుక వగచె. ఆ మహాసైన్యములో పరితాపుని సోదరుఁ డగు సూక్తుఁ డొకమూలనుండెను. మఱియొక సోదరుఁ డగు సూగుని కుమారుఁడు కొంతసేన కధిపతియై నిలిచెను. చక్రివర్తి పుత్రిఁడగు సలీము రాజపుత్రిల యాఁడుపడుచు కొడుకేగదా! ఈసేనాచక్రిము నంతను దిప్పుచున్న యంబరరాజపుత్రిఁడు మానసింగు పరితాపు నకుఁ జుట్టమేకదా? అతనిం జూచినతోడనే పరితాపుఁడు రోషావేశ పరవశుఁడై యుద్ధమేమయిన సరే వానిపై కసిదీర్చుకొన వలయునని పరితపించేసెను.

బరితాపుని పక్షమునన్న సైనికులందఱు నిరువది రెండువేల మంది. వారు మహాపౌరుషశాలురేగాని సకలసాధన సంపత్తిఁ గల ఢిల్లీసైన్యమున కీడగువారుగారు. వారితో ననేకులు రాజపుత్రిలు గడువిశ్వాసముఁగల భిల్లులు గలిసియుండిరి. ఆయడవిలోఁ గొందఱు వనచరులుండిరి. వానిని యుద్ధమునకు రప్పింపవలయు ననుకొన్నఁ

గ్రీమమయిన యుద్ధమున నిలుచుట యెట్లో పోరుటయెట్లో వారెఱుం గరు. ఆకారణమున వారు రణమునకు రాకయే రాణాకు సాయముఁ జేయదలంచి కొండలెక్కి చెట్లచాటున నుండి వీలగునప్పు డొకటి రెండుబాణముల విడుచుచు శత్రీవులు కొండలనడుమనుండి పోవు నప్పుడు వారిపయిన పెద్దపెద్దరాళ్ళను దొర్లించుచు యథాశక్తిగ స్వామిభక్తిని జూపుచుండిరి. అంతట నుభయసేనలకు ఘోరయుద్ధ మారంభమాయెను.

కొండకనుమ నాక్రీమించినచోఁ దమకు సేమమగునని తుర కలు ప్రీయత్నించిరి. రాజపుత్రీలు వీరావేశముతోఁ గొండదారి తుర కలపాలఁబడకుండఁ గాచుకొనిరి. ఎక్కడ యుద్ధము సంకులమయ్యెనో యక్కడ భానుబింబ చహ్నముగల ధ్వజముతోడను, వెల్లగుబ్బ గొడుగుతోడను తప్పక ప్రీతాపుఁడు గానఁబడుచువచ్చెను. ఆతని ముఖ్యాభీష్టము మానసింగునుగలిసి వానినోడింపవలయునని. అందుచే నంతకంతకు ముందుకు చొరుచుకొనివచ్చి ప్రీణములపై నపేక్ష విడిచి యతఁడు బోరఁజొచ్చెఁ. రణరంగమున నతఁడు కొంతదవ్యు పోవునప్పటికిఁ వివిధాలంకారములచేత నలంకృతమయి బంగారపు టంబారీగల యొకపట్టపుటేనుఁగు వాని కగపడియెను. దానిచుట్టు వందలకొలఁది జనులు జేరుటచే నది చక్రివర్తిపుత్రీండగు సలీముని యేనుఁగని గ్రీహించి ప్రీతాపుఁడు విజృంభించెను. విజృంభించుటయు సలీముని యంగరక్షకులు రాజపుత్రీలచే నిహతులై నేల నొఱిగిరి. మావఁటివాడు కూర్చున్న చోటుననే కుర్రీంగిపోయె. అంబారీకి నలు ప్రీక్కలనున్న యినుపపలక మూలమున సలీము బ్రీతుకఁ గలిగెను. గాని లేకున్నచో ప్రీతాపుని బాణప్రీహారములచేత చక్రివర్తి పుత్రీఁడు నాఁడే కడతేఱియుండును. అప్పుడు పోరు మఱింత సందడి యయ్యెను. చక్రివర్తి కుమారుని రక్షించుటకు మొగలాయీసేన

లన్నియు నచ్చటికివచ్చె. రసపుత్రవీరులందఱుతమస్వామికి బాసటయై నిలిచిరి. పరితాపుఁడు మూఁడుబల్లెపు పోటులచేతను మూఁడు కత్తిదెబ్బలచేతను గాయములనుండి నెత్తురు సంతతధారగఁ గాఱు చున్నను లెక్కసేయక పోరుచుండ నొకతురకసైనికుఁడు కవచమును భేదించుకొని వానిశరీరమునఁ జొచ్చెను. పరితాపుని గుఱ్ఱము కైటక మనుమదగజమును డీకొన నింతలో నామదపుటేనుఁగు దెబ్బలచే నొడలునొచ్చి పిచ్చియెత్తినట్లు విజృభించి వేఱొకయెడకుం బాఱి పోయెను. అందుచె సలీము పులినోటి కండవలె దాఁటి యావలఁ బడియె.

మొగలాయీ సైనికులు మిడుతల దండువలె రాజపుత్రులం జుట్టుముట్ట నారంభించిరి. పరితాపుఁడు ముమ్మాఱు పగతులచేఁ జుట్టు ముట్టబడియు ముమ్మాఱును వారిం దనశక్తికి బలియిచ్చి యపరిత హతుఁడై నిలిచెను. రాజపుత్రులు కరిమకరిమంబుగ నరుంచుటయు దురక సేన నెందఱుబంట్లు చచ్చిన నిసుకపాతరవలె తఱఁగకుండు టయుఁ జూలవంశస్థుఁడగు నొక రాజపుత్రవీరుఁడు చూచి పరితాపుని యపాయస్థితినిఁ దప్పించుటకు సూర్యబింబధ్వజమును తనచేతం బట్టుకొని గబగబ పరుగెత్తెను. తురకసైనికు లది చూచి ధ్వజ మెక్కడనుండునో రాణాయు నక్కడనే యుండుననుకొని జాలవంశ స్థుని వెంటఁబడిరి. ఇంతలోఁ గొందఱు రాజపుత్రులు పరితాపుని గుఱ్ఱపుకళ్లెమును బట్టుకొని వాని కిష్టములేకున్నను రణరంగమునుండిఁ వాని నవలకుఁ దీసికొనిపోయిరి.

ఆరాజసింహ మూవలకుఁ జనినపిదప వెనుక చిత్తూరు ముట్టడి లోఁ జెక్కు చెదరక బ్రతికిన తువారువంశస్థుఁడును వానికుమారు. డును రాజపాణిపంరక్షణార్థము ధ్వజముపట్టుకొనిపోయిన జాలవంశస్థు డును ఉక్కుతునుకలవంటి మఱియేనూరు రాజపుత్రవీరులును హూరా

హోరీగా దురకలలో యుద్ధముచేసి మృతినొంది వీరశయన మలంక రించిరి. నాడు యుద్ధమునకు వచ్చిన యిరువదికెండువేల రాజపుత్రులలో నెనిమిదివేలుమాత్రము గాయములతోబలాయితులైరి. అప్పుడు శూరశిఖామణియైన పరితాపుడు వెంటనొక్క బంటయినను లేక యొంటరిగ గుఱ్ఱమునెక్కి దనకు శరణమొయగలతావు లవియే యని కొండలోనికి బోవుచుండెను. రాజపుత్రసైనికులు శత్రువులు తమ రాణామోదికి బోకుండ వారినాపి పోరుచు చేతనయినంత సాయము చేసిరి. తనకుమారుడగు నుమాని తాను మృతినొందినచో స్వదేశమును గాపాడ దురకల నెదిరింపలేడని రాజ్యలక్ష్మి నిమిత్తము పరితాపుడు కొంతకాలము బ్రితుక నిశ్చయించుకొనియు దనతోడి వీరులు గౌరవముగ రణరంగమున బ్రాణములవిడిచి వీరస్వర్గమును గొల్లగొనుచున్నందుకును దాను బ్రతికివాడై యేకాకియై ప్రాణములు గాచుకొనుటకు బ్రతికివచ్చినందుకు నతడు తద్దయు విచారించుచు గైటకమునెక్కి మెల్ల మెల్లగ రాళ్ళనడుమ బయనము సేయుచుండ నంతలో వాని వెనుక గుఱ్ఱపుడెక్కల చప్పుడయ్యె. అప్పుడేమియని యతడు తిరిగి చూచునప్పటికి నిద్దఱు తురుకలు వానిం బట్టుకొనుటకు వెంట దగిలివచ్చుచుండిరి. వారికంటెదూరముగ నింకొకడు వచ్చుచుండెను. గుఱ్ఱముకంటె పరితాపుడును పరితాపునికంటె గుఱ్ఱమును నలసియుండిరి. గోరుచుట్టుపై రోకలిపోటువిధమున వారి దాడి కడ్డుగ కడువేగమునబాణు నొకకొండయే అడ్డమువచ్చెను. పరితాపుడు కైటకమును కొంచెము తరటచేయ నది యెక్కడలేని యోపికదెచ్చుకొని నొక్క యుగురెగిరి యేఱుదాటి యావలంబడియె. తరుముకొనివచ్చిన తురకలిద్దరు తాళ్ళమోద జారిపడితిమా చావవలసివచ్చునని యు పరితాపునివంటి యసహాయశూరుని మోదికి తమరిద్దఱు చన గూడదనియు దమవారు మటికొందఱు వచ్చువఱకు నిలుచుట మంచిదనియు దలచి యేఱుదాటరైరి.

పరితాపుఁడు పలుగాయములతో నెట్టుకొని కొంతదూరము పోయి నడచుటకు గుఱ్ఱమునకు దానిపైఁ గూరుచుండుటకుఁ దనకు బొత్తిగ నోపిక లేకపోవుటచే నేమిసేయఁదగు నని యోచించుచుండ నంతలో వెనుకనుండి కడువేగముగ దఱుముకొనివచ్చు నొకశత్రువుఁ డు కనఁబడెను. వానిబాఱినుండి తప్పించుకొని పోవుటకు వీలులేదని తెలిసి పోరాడి గౌరవముగ మృతినొందవలయునని నిశ్చయించి పరితాపుఁడు డెందమురిగి నిలిచెను. నిలిచినతోడనే "యోమహావీరుఁడా! యుద్ధమునుండి పాఱిపోవు వీరుని మనసెట్లుండునో యిప్పుడు చెప్పగలవా;" యనుమాటలు వానికి వినఁబడియె. ఆమాట లెవరివోయని యతఁడు చూచుసప్పటికిఁ దన మరణముగోరి శత్రుపక్షములోఁ గలిసిన తనసోదరుఁడు సూక్తుఁడే యతఁడని గ్రహించి యాపలుకుల కుత్తరమియ్యక పరితాపుఁడు పోరునకు సిద్ధముకాఁగా నైటకము నిలువలేక నేలఁబడి మృతినొందెను. అప్పుడు చేయున దేమియులేక పరితాపుఁడు నిశ్చేష్టుడై నిలువ "నీవు భయపడనక్కరలేదు నేను నీకు హానిసేయుటకు వచ్చినవాఁడను గాను. నీప్రాణములు పుచ్చుకొనుటకు వచ్చిన తురకలిద్దఱు నది కావలనే యున్నార"ని చెప్పి సమీపమునకు బోవ నన్నదమ్ములిరువురులో నడగియున్న చిరకోపానలము చల్లఁబడునట్లు వైరము మఱచి యొండొరులకఁ గౌఁగలించుకొని కన్నీరువిడిచిరి. అట్లు కొండొక వగచిన పిదప సూక్తుఁడన్నతో నిట్లనియె. "అనేక మహావీరులచే నిరంతరము కొలువఁబడు సౌరశిఖామణులగు మీరు గాయములచే బడలి కొండలంబట్టి పోవుచుండుటఁజూచి సహింపలేక యేకగర్భజనితునకింతకంటె సాయము చేయవలసిన సమయముండదని నేను పరుగుపరున వచ్చి మిమ్ము తఱుముచున్న తురకల నిద్దఱను, నేనే పొడిచి చంపితిని. ఇదగో నాగుఱ్ఱము దీనినెక్కి మీప్రాణముల దక్కించుకొనుండు. నేను పశ్చిమము సరిహద్దువద్ద

కుం బోయి కొలఁదికాలమున మీపాదసేవ చేయుటకువచ్చెద" అని పలికి సూక్తుఁడన్నకు తనగుట్టుమిచ్చి తనదారిం జనియె. చిరకాలము తనకుఁ గడు విశ్వాసముతోఁబనిజేసిన కైటకపుఁదనవైపుఁ జూచుచు నప్పుడే ప్రాణములు విడుచుటచే ప్రతాపుఁడు దాని కాపన్నమయ మున దగునుపచారములు చేయలేనైతినని కన్నీరువిడిచి క్రొత్తగుట్టి మునెక్కి మరలఁ బయనమయ్యెను.

సూక్తుఁడును సోదరునివద్ద సెలవుపుచ్చుకొని పాదచారియై మొగలాయిశిబిరముం బ్రవేశించెను. అంతయాలస్యముగ నొంటిగఁ గాలినడకను వచ్చుటకు గారణమేమని సలీము వానినడుగ సూక్తుఁ డొక పెద్దకథకల్పించి యిట్లని చెప్పెను. "అయ్యా! దేవరవారియెడ ద్రోహియగు ప్రతాపుఁడు రణరంగము విడిచి పలాయతుఁడగుచుం డ నాదురాత్మని బట్టుకొని దేవర పాదపద్మములయొద్దఁ బడవే యవలయునని నేనును ముల్టాను కొరసాను ప్రభువులగు నిద్దఱు తుర కలును బయలుదేఱితిమి ఆప్రతాపహతకుఁడు మీతురకబంట్లు నిరు వురఁ గడతేర్చి నాగుట్టము నపహరించి ననున్నఁగూడఁ జంపనుంకిం చెను; కాని యేలినవారిపాదములు మరలఁ జూడనోచుకొనుటచే నెట్టెటో గండముగడపి నేను బయటఁబడితిని." అనవుడు నాపలుకుల యం దొక్క యక్షరమైనను సలీము నమ్మడయ్యె. నమ్మకపోయిన ను మహాకూరస్వభా డగునతఁ డెందుచేతనో సూక్తుని వెంటనే చంపింపక వానితో "జరిగిన నిజమును నీవొప్పుకొంటివేని నీకభయ మిచ్చెద నున్న దున్నట్లు పలుకు" మని నిర్బంధించెను. అట్టిసమయ మున నిజ మొప్పుకొనుటయే మంచిదని వానికి సూక్తుఁడిట్లనియె. మీవారురాజ్యభారము "మాప్రతాపుని భుజములపైనిలిచియున్నది. అతని దురవస్థఁజూచి నామనసు కరిఁగిపోవ నేను నాసోదరునిం గాపా డుకొంటి" నని యావదవృత్తాంతము జెప్పెను. అదివిని సలీము

వానింజంపింపక తనసేన విడిచిపొమ్మని యానతిచ్చెను. సూక్తుఁడు బయలుదేఱి వచ్చుచునొకచిన్న సేనం గూర్చుకొని మధ్యమార్గమున మొగలాయిల యాధీనములోనున్న భిల్సారాను పట్టణమును బట్టుకొని యాకస్మికముగ నొకనాఁడు పరితాపునియొద్దకు వచ్చి నమస్కరించి నిలిచెను. అతఁడు విస్మయమంది తమ్మునిరాకకు గారణమడుగ సూక్తుఁడంతయు జెప్పి "నేను మీసేవకుఁడనైతిని. మీదర్శనమునకు వట్టిచేతులతో రాఁక భిల్సారాపట్టణము పట్టుకొనివచ్చితిని. అది కానుకగ గ్రహించి మీవారుననన్ను మన్నింపఁదగు" నని ప్రార్థించుటయుఁ బరితాపుఁడు కృపాయత్తుఁడై భిల్సారారాజ్యమును సూక్తునకిచ్చి తనకు లోఁబడి పాలింపుమని యానతిచ్చె. అదిమొదలు సూక్తునిసంతతివారు సూక్తావతులను పేరంబరగి రాణాకు విధేయులయియుండిరి, సూక్తునిపేరుగాక యీయుద్ధమున మనము జ్ఞాపకముంచుకొనఁదగిన మరియొక వీరుని పేరుఁగలదు ధ్వజముసఁ మఱియొకచోటికిఁ గొనిపోయి రాణాప్రాణములను గాచి మృతినొందిన జాలవంశస్థుఁడే యీ కెండవవీరుఁడు. అతఁడు చూపిన స్వామిభక్తికి మెచ్చి పరితాపుఁడు వాని సంతతివారికి రాజబిరుదమును నగారానౌబతుల నిచ్చి చాలగౌరవించెను. ఆవంశస్థుఁడు రాణాబయలుదేఱినప్పుడు వానికిఁ గుడిపక్కను బోవునట్టి గౌరవముఁ గలిగియుండె. ఈవిధముగ హళిగట్టుయుద్ధము ముగిసెను.

రాణాప్రతాపసింగు

హల్దిఘాటుయుద్ధమునందు రాణాప్రతాపసింగు సంపూర్ణము గనోడింపఁబడినాఁడను నమ్మకముచేతను, యుద్ధయాత్రిలు చేయుట కనర్హమైన వర్షకాలము వెంటనే ప్రాపించుటచేతను జహాంగీరుచక్రవర్తి తాను గెలిచిన గెలుపు సఫలమగునట్లు రాజపుత్రిల నడుగంటద్రొక్కక విడిచి తనసేనలను ఢిల్లీనగరమునకుఁ దీసికొనిపోయెను అందుచేత స్వేచ్ఛగా నూపిరి విడుచుకొనుటకు నలుదెసలకుం జెదిరిపోయిన తనమూకల మరలఁ జేర్చిగునుటకుఁ ప్రతాపునకు వీలుదొరకెను. మరుచటి సంవత్సరము దండయాత్రిలు సేయుట కనుకూలమగు వసంతకాలమున జహాంగీరు తన విజయమును సంపూర్ణముసేయుటకు మరల రాజస్థానముపై దండువిడిసెను. అప్పుడు ప్రతాపుఁడు రణరంగమున మొగలాయిసేనలం దాఁకి దారుణయుద్ధము చేసెను. కాని దైవయోగమున రాజపుత్రిలు పూర్ణముగ బరాజయమునొందిరి. అందుచేత మున్ను పృథివిరా జేకోటలోనుండి శత్రిపులఁ దృణపాత్రియముగఁ జూడఁగలిగెనో యా కమల్మీయరుకోటకుఁ బోయిన తాను సురక్షితముగ నుండవచ్చునవి ప్రతాపసింగు సపరివారముగ నక్కడికిం జనియె.

ఎచ్చటికిఁబోయిన నాపదలు వెంటవచ్చునన్నట్లు ప్రతాపునకు నక్కడఁగూడ దనకపాయము సేయనెంచిన మహాదోహి యొకఁడుండెను. వెనుక పృథివిరాజునకు విసముపెట్టిన దేవరకోట రాజువంశస్థులలో నొకఁడు ప్రతాపునిపక్షమున యున్నట్లే యుండి కోటలోని సైనికులు త్రాపునీటిలో విసము గలిపించెను. అది కారణముగ ప్రతాపునినిమిత్తము రాజపుత్రి మహావీరులు ప్రాణములు విడువ

వలసి వచ్చెను. ఆవీరులు చాటుచాటున దమ రాణాను గోడదాఁటిం చి యావలకుఁ బంపి సోనిగుట్టసంస్థానపృభువును నాయకునిఁ జేసికొ ని మొగలాయిసేనల నెదిరించి తుట్టతుదవఱకు దుర్గమునుఁ గాపాడి ఖడ్గహస్తులై యొక్కఁడు లేకుండ వీరమరణము నొందిరి. ఆజనము తో పాటు పృతాపునిపరాక్రిమములు పాటలుగ బభ్యములుగఁజేసి పాడుచు వానిసైనికులకు మహోత్సాహమును గలిగించుచు వచ్చిన యాస్థానకవికూడ మృతినొందెను.

అనంతర మొకదానివెంట నొకటిగ గోటలన్నియు మొగలా యిాల సేనాధిపతి యగు మానసింగు చేఁజిక్కెను. రాజు దాఁటి పోయె నని గ్రహించి మొగలాయిాసేనలు,పృతిపర్వతమార్గము నరిక ట్టి నలుదెసల జుట్టుముట్టి వానికి విశ్రాంతి నొసఁగక తఱుమజొచ్చిరి వేయేల! పృతాపుని రాజధానియగు నుదయపురమే పగతుర యధీన మయ్యెను. అందుచే పులులు వసించుపొదలు, సింగములుండుగుహ లు నుదయపురమహారాజుగారికి విడిదు లయ్యెను. అడవిమృగముల తో గలసిమెలసి చాలకాల ముండుటచేఁ బ్రతాపమహారాజు వనమృ గంబువలెనె దాగి యుండుటయు, పొంచుండుటయు, నదను వెదకి తన పగతురమీఁద దుముకుటయు మొదలగు లక్షణముల నేర్చికొనె ను. పలుసారులు తాము పృతాపుని జుట్టుముట్టి పట్టుకొనఁ గలితిమని మొగలాయిసేనలు సంతసించుచు నుండఁగనే వారియాసలు భంగమ గునట్లు పృతాపుఁడు తనసేనతో నింకొకమూల శత్రుసేనలఁ దఱుము చుఁ గానఁబడుచువచ్చె. ఒకప్పుడు రాణాచాలదూరమున నున్నాడని విని తురుష్కసైన్యము నిర్భయముగఁ బోవుచుండ నాకస్మికముగ నేమూలనుండియో ఇదె రాణా వచ్చెవచ్చెనని కేక వినఁబడుటయు విసబడినతోడనె పృతిపొదనుండి పృతిమూలనుండి వీరులచేతులనుండి బాణవర్షములు గురియుటయుఁ దఱుచుగ సంభవించుచు వచ్చెను.

ఈవిధముగ వారిం డప్పుదారులం బెట్టుచు నొకమాఱు ప్రతాపుఁడు మొగల్ సేనలలో నొక పెద్దభాగమునే పట్టుకొని నిశ్శేషముగ సంహరించెను. వనవాసులగు భిల్లులు విధేయులై మిత్రులై వానికిఁ గన్నులట్లు నుపచరించిరి. ఒకానొకప్పు డతఁడు పలాయితుఁడగుటకు వీలులేనప్పుడు దైవమే వానికి సాయముఁ జేయుచువచ్చెను. అదియెట్లన నయ్యడవులలో నాకస్మికముగఁ గాఱుమబ్బులు పొడమ, జడివానలు దిమ్మరించి మొత్తుచుండును. అందుచే వాగులు నేఱులు కొండకాలువలు నిండి మార్గమరికట్టుటయెగాక దేశమంతయు జలమయమయియుండును చకృవర్తి సైన్యము లాకారణమునఁ బ్రతాపుని విడువవలసి వచ్చుచుండును.

ప్రతాపుఁ డెక్కడనున్న నక్కడనే యతనికొలు వుండును. రాజ్యపరిపాలనము సేయుచున్నప్పుడు, భ్రిష్టుఁడై తిరుగుచున్నపుడు, గృహమునం దున్నపుడు, కారాగృహమునందున్నపుగూడ ప్రతాపుఁడు రాచరికమె చేసెను. సింహాసనముమీఁద నున్నపుడెంత గౌరవమో నిరాధారముగఁ జెట్టుకిందఁ గూర్చున్నపుడు వానియెడ వాని యనుచరుల కంతె గౌరవముండెను. చెట్టునుండి గోసినపండ్లు, బీడు గడ్డితోఁ జేసినరొట్టెతప్ప వారికి వేరాహార మేదియులేదు రాణాతన కొలఁదియాహారములోనుండి యొకభాగమును దీసిదయతో నే సేనాధిపతికైన నిచ్చెనేని తొల్లి యుదయపురమున మహైశ్వర్య సంపన్నులైననాఁడు దయచే నిచ్చినబహుమానముల కెంత సంతసించుచువచ్చెనో యిప్పుడు నతఁ డంతియ సంతస మొందుచుండెను. కడుపునిండఁ గూడులేక కట్ట సరియైనగుడ్డ లేక తలదాచుటకుఁ దావులేక యరచేత ప్రాణములుంచుకొని యొకయడవినుండి యొకయడవికిఁ దిరుగునాశూరశ్రేష్ఠులవద్దఁ గనఁబడు పరస్పరప్రేమము గౌరవము వేఱొండుతావునఁ గనఁబడుట యరిది. అతనియనుచరు

లీకష్టములఁ బడుటకంటె ఢిల్లీచక్రివర్తికి లోఁబడితి మని యొక్క మాట నోట నుచ్చరించినఁ జాలు. వెంటనే వారి కేలుట కూళ్ళు, నడుపుటకు సేనలు, వహించుటకు బిరుదులు, గావలసినన్ని వచ్చి పడి యుండును; కాని యైశ్వర్యము రాని రాకపోనీ యన్న ముండనీ లేక పోనీ వా రామాటమాత్రమనరు. రాణా వారియెడదయగానున్నన్ని నాళ్ళు వాఁడు వానియెడఁ గృతజ్ఞుఁడై యుండును ఈకష్టములకు నపాయములకుఁ దోడుగఁ బరితాపుని యాలుబిడ్డలు వానివద్దనే వనములలో నుండిరి. బంగరుతొట్లలో నూగవలసిన యామహారాజు చిన్ని పాపలు చెట్లకొమ్మలకు వేలఁగట్టిన గుడ్డయుయ్యాలలో నూగవలసి వచ్చె. ఒకప్పుడు మగవాఁడు యుద్ధములకుఁ బోయిన సమయమునను నామవాండ్రి పగతురకు జంకిపొదలలోఁ దాఁగొన్న సమయమునను జిన్నబిడ్డలను బులులు దీసికొని పోకుండ బుట్టలలోఁ బెట్టి చెట్లకొమ్మలకుఁ గట్టవలసివచ్చెను. పరితాపుఁడు గతించిన రెండువందల యేఁబదియేండ్ల తరువాత ననఁగా నేఁడు సయితము వనవాసులు పరితాపమహారాజు కునికిపట్లగుచెట్లను రాచబిడ్డ లుయ్యాలలూఁగిన కొమ్మలను జూపుదురు. శత్రిభీతిచేతఁ బలుమాఱు లాడవాండ్రి మగవాండ్రిఁ బరుగెత్తవలసి వచ్చుటచే నొకమాఱు పరితాపుఁడు తనబిడ్డలను దనతో తీసికొనిపోవుటకు వీలు లేకపోయెను. అప్పుడు భిల్లులు కొందఱు కనికరమునఁ బూని యాశిశువులను గంపలలోఁ బెట్టి తీసికొనిపోయి తగరపుగనులలో దాఁచి శత్రివులు దాఁటిపోవువఱకు పాఱుపోసి పెంచి మరల తలిదండ్రిల కప్పఁజెప్పిరి.

వీరిగతి యిట్లుండ నక్బరునకు లోఁబడిన రాజపుత్రిలుసమస్త సంపదలు గలిగి సుఖపడుచుండిరి. చక్రివర్తిని శరణుజొచ్చిన రాజపుత్రిలలో ముఖ్యులిరువురు గలరు. బికనీరుసంస్థాన ప్రభువుయొక్క నిరువురుకొడుకులు రాయసింగు పృథ్విరాజు ననువారు. అక్బరుచక్ర

వర్తియయ్యీరువ్వురు రాచకొమరులను గడుగౌరవమున నాదరించి యందు రాయసింగు కూఁతునుఁ దనకుమారుఁడగు జహాంగీరునకిచ్చి పెండ్లిచేసెను. పృథివిరాజు మహావీరుఁడగుటయేగాక మంచికవియు నగుటచే రాజపుత్రులలో నెల్ల నతఁడగ్రగణ్యుఁడని యక్బరు వానిని తద్దయు సమ్మానించె. మానవతియు సౌందర్యవతియు పరితాపసోదరుఁడగు సూక్తినిపుత్రికయు నగు నొకయువతి నాపృథివిరాజువివాహమయ్యెను.

అక్బరుచక్రివర్తి తన వినోదమునిమిత్తము, తన్నఁ గొలుచువారి వినోదమునిమిత్తము, ప్రతిమాసము తన యంతిపురమున నొక సంత జరుపవలయునని యానతిచ్చె. చక్రివర్తి యావరణమున జరుగుటంజేసి యాసంతకు విదేశములనుండియు స్వదేశమునుండియు వర్తకులభార్యలు వచ్చి విలువసరకుల నమ్మఁజూపుచు వచ్చిరి. చక్రివర్తిభార్యలు కొమార్తెలు వారి చెలికత్తెలు దాసీజనములు మంత్రిలు సేనాపతులు మొదలగువారి భార్యలువచ్చి యాసంతలోదుకాణములు పెట్టి తాము స్వయముగఁ గుట్టి సిద్ధముచేసిన పట్టుదుస్తులు మొదలగువాని నమ్మవలయును. అమ్మకయున్న వర్తకుల భార్యల వద్దనుండి కొనఁనైనఁ గొనవలయును. చక్రివర్తి యంతఃపురస్త్రీలు దుకాణములు పెట్టి యమ్మటచే విలువలేనిసరకులకుసయితముమితిమీఱిన వెల వచ్చుచుండెను. ఆసంతకు స్త్రీలేగాని పురుషులు రాఁగూడదు. చక్రివర్తి యప్పుడప్పుడు స్త్రీవలె మాఱువేసమువేసికొనియాసతయొక్కవైభవమును జూచుచుండును. ఆసంగతులు వెల్లడియైనప్పుడు రాజపుత్రులు కోపించి చక్రివర్తి దురుద్దేశముతోడనే యాపని చేసెనని నమ్మిరికాని యక్బరు వివిధదేశములనుండి వచ్చిన వింతవింతసరకులు వెలలు నాణెములు స్వయముగఁ దెలసికొనుటకు వాణిజ్యము నభివృద్ధిచేయుటకు నట్లు చేసెనేకాని చెడ్డతలంపున నా

తావునకుఁ బోవలేదని మహమ్మదీయచరిత్రకారులువ్రాసిరి. ఎట్లయి నను రాజపుత్రుల కీవిషయమున గట్టియనుమాన ముండుటచేత వెనుక నక్బరునకు లోఁబడి రంతంబరుకోట నప్పగించినబూందీసంస్థానప్రభువు తన యాఁడువాండ్రను సంతకు రమ్మని బలవంతపెట్టకూడదనియొడం బడికలో స్పష్టముగ నాఁజ్ఞాపించెను.

ఈవింతసంతలో నొకమా అక్బరు తన వియ్యపురా లగు రాయసింగుభార్యను జూచెను. ఆచూపు మిక్కిలి యనర్థకమును దెచ్చెను. ఆరాజ దృష్టితగిలిన కొలఁదికాలమ్మునకే రాయసింగుభార్య యమూల్యము లగుమణులను వెలలేని బంగారునగలను చక్రవర్తి వద్దనుండి తెచ్చుకొని కులుకుచుండె. మహాకవియగు పృథివిరాజు తన యన్నకుజరిగిన యీదారుణపరాభవము వర్ణించుచుగొన్నిపద్యములు వ్రాసి వాని యవస్థకు చాల దుఃఖించెను. ఇది యెఱింగియు బృథివి రాజుభార్య సంతజరిగినపుడెల్ల నంతఃపురమునకుఁబోక తప్పదయ్యెను. అట్లు పోవునపుడు డొకసారి యామె చక్రవర్తి దృష్టిపథమునం బడి యెను. పడినతోడనే యతఁడామె జగన్మోహనాకారమును జూచి మోహాపరవశుఁడయ్యెను.

ఆమె సంతలో తనకుఁ గావలసిన సరకులన్నెల్లఁ గొని చీఁకటి పడినవెనుకఁ దనమందిరమున కరుఁగదలఁచి నిర్జనములగు గదులు దాఁటి పలుచిక్కుదారులం బడి చనుచుండ గొంతదవ్వారుగునప్పటికి యెట్టయెదుట నొకమనుష్యుఁడు దారికడ్డముగనిలిచెను. ఆమనుష్యుని చూడఁగనే యతఁడెవ్వఁడో, యేలవచ్చెనో యామె తఱుమెగ్రహిం చెను. చక్రవర్తి మానభంగము చేయుఁదలఁచి యెదుట నిలిచినపుడు రాత్రి చేతనాయుధమైన లేక నొంటికత్తియగునాఁడు దియేమిచేయఁ గలదు? బప్పరావులవంశపు మొలకయగు నీమానవతి తన తోడికోడలువంటిది కాదుగనుక వెంటనే ధైర్యముఁ దెచ్చుకొని యసహాయు

రాలగు తనకుఁ దోడుపడి మరణముకంటె దారుణమగు నీపరాభవ
మును దప్పించు మని తన యిష్టదేవతను వేఁడుకొనెను. ఆదేవియుభక్తు
రాలిమొఱ నాలకించి పులివాహనమెక్కి వచ్చి ప్రత్యక్షమైయొకఖడ్గ
మును రాజపుత్రికకిచ్చి యంతర్హిత యయ్యెనఁట. ఆకత్తి చేఁబూని
యావీరపత్ని డేఁగపగిది చివాలున చక్రివర్తిపై దుమికి యతఁడు
మరల నామెను గొట్టఁ బ్రియత్నింపకమునుపే ఖడ్గము వాని కంఠ
ముపై మోపి మరల దయఁదలచి యతనితో నిట్లనియె. "నీవు
బ్రితుకఁదలఁతువేని యిఁకముం దెన్నఁడు రాజపుత్రీస్త్రీకి మానభం
గము చేయ నని ప్రమాణము సేయుము." ఆపలుకులు విని యక్బరు
చక్రివర్తియట్లే ప్రమాణముచేసి గండము తప్పించుకొని చల్లఁగ
నావలకుఁబోయెను. రాజపుత్రికయు మానరక్షణముఁజేసికొనఁగలిగె
నని సంతసించి గృహమునకుఁ బోయెను.

అనంతర మొకనాఁడు చక్రవర్తి పృథివిరాజును పిలువనంపి
యొకయుత్తరమును జేతికిచ్చి చదువుమనియె. ఆయుత్తరము ప్రతాప
మహారాజు తనపై ననుగ్రహము చూపవలసిన దని చక్రివర్తిని వేడు
కొనుచు వ్రాసెను. పృథివిరాజు కాలవశమున ఢిల్లీచక్రివర్తికి లోఁబ
డవలసి వచ్చినను వానిమనసునఁ బ్రతాపునిపై నతిగౌరవ ముండెను.
చక్రివర్తికొలువులోనున్న మహాకవులు మహాశూరులు సైతమునంప
దలను సౌఖ్యములను రోసి యాకులలములదినుచు వనముల వసియిం
చుచు వీరధర్మము నడపుచు నామాహాశూరునియందేగౌరవముగల్గి
యుండిరి. చక్రివర్తిలిచ్చు నైశ్వర్యమువామాన్యములుమన్ననలునశించు
నుగాని కీర్తి నశించదుగదా రాజపుత్రికక్తముగల పృథ్వీరాజుదృష్టికి
తురక చక్రివర్తి కెన్నఁడు తలవంచి సలాముచేయని ప్రతాపుఁడు
దేవుఁడువలెఁ గనబడుటఁజేసి ప్రతాపుడు లోఁబడెనా ప్రపంచమంత
ము గావలసినదే యని యతఁడు నమ్మించు వచ్చెను. పృథివిరాజా

యుత్తరముఁ జదివి కిందఁబెట్టుచుండ "నీయభిప్రాయమేమి? అతఁడు లోఁబడునా" యని చక్రవర్తి యడిగెను. పృథివిరాజు కోపవిషాదములు మొగమునఁ దేటపడ "అతనిని నేనుజయింగుదును. అతఁడు దీనిని వ్రాసినట్లు నమ్మకు శత్రి లెవ్వరో వానిపేరుపెట్టి యిట్లువ్రాసియుందురు. ఈరాజ్యమంతయు ధారవోసిన నతఁడు లోఁబడువాఁడు కాఁడు. అయిన నతఁడు లోఁబడదలఁచుకొనునేమో వానికి వ్రాసి కనుఁగొనియెద." నని ప్రత్యుత్తర మిచ్చెను.

నిజస్థితి యేమున నొకనాఁడు పరితాపుఁడు మహాకష్టములో నుండి నిరుత్సాహుఁడై యాజాబు చక్రవర్తికి వ్రాసెను. అయేటి కాయేఁడు గడచుచున్న దన్నమాటయేగానియతనికష్టముమాత్రము గడువక యంతకంత కెక్కువకాసాగెను. అతని నమ్ముకొనిన యనుచరులు కష్టములచేతనో గాయములచేతనో కృమకృమముగ నంతరించిరి. శత్రువులుమాత్రము విసుగులేక వారిని బాధించుచునే యుండిరి. వేటకాండ్రిసగిది పగవాండ్రి వెనువెంట నంటి తరుముచుండుటంజేసి యొకనాఁడు వాఁ రైదుసారు లన్నము వండుకొని యైదుసారులు దినుటకు వీలులేక విచిడి ప్రాణభీతిం బఱచిరి. ఒకసారి పరితాపుండడవిలో నొకచెట్టుకిందఁగూరుచుండ చిన్నకూఁతు రేడుపు వానికి వినఁబడె. తల్లి యాపిల్లకుఁ దిను మని యొకరొట్టె యిచ్చెను. ఆబిడ్డ సగముదిసి యాఁకలి పూర్ణముగదీరకున్నను రాత్రికుండదను భయముననత్తిసగమును దాఁచుకొనెను. అంతట నొక మానుపిల్లి చెట్టు మీఁదనుండి దిగివచ్చి యాసగమురొట్టె నెత్తుకొనిపోవ బాలిక వెక్కి వెక్కి యేడ్చెను. అదివఱకెన్నికష్టములకైనఁగరుగని పరితాపునిమనసాచిన్నబిడ్డయేడ్పులతోఁ గరిగినీరైపోయెను. "నామట్టుకు నేను సకలసౌఖ్యములను రాజ్యవైభవమును విడిచి యీవఱకుఁబడినట్లే యెంతకాలమైనను గష్టములఁ బడఁగలను; కాని దారపుత్రాదులను నానిమి

త్తము సుఖములను జుట్టములను బాసి వచ్చినమిత్రులను బాధపెట్టి చంపుటన్యాయము కాదు. వారంద ఱింతవఱకుఁనభిమానమునిమిత్తము పడవలసినన్నికష్టములను బడినవారు. పరువుగల వీరులంద రింతకు మున్నె చక్రినర్తకిలోబడియుండ నే నిప్పుడు లోఁబడుటతప్పుగా"దని తనలో తానువిచారించి పరితాపుఁడు తాను లోఁబడుదునని చక్రవర్తి కాయుత్తరమును వ్రాసి పంపెను.

ఎట్టకేలకు ఢిల్లీనుండి యుత్తరము పట్టుకొని యొకదూత వచ్చెను. కాని ప్రతాపుఁడు సకుటుంబముగ ఢిల్లీకివచ్చి చక్రవర్తి సింహాసనమున కెదుట మొక్కవలయు నని యాయుత్తరమందు లేదు. ఆజాబు పృథ్వీరాజే వ్రాసెను. అతఁడు మంచికవి యగుటచే దనవిచారము విస్మయము రసవంతము లగు పద్యములుగ వ్రాసి యాలేఖలోఁ బంపెను. అందుల సంగతు లిట్లున్నవి. "హిందువుల కష్టసుఖములకు హిందువులే తోడుపడపలయును. అయినను రాణా యిప్పుడు వారిని విడుచు చున్నాఁడు పరితాపుఁడు లోఁబడెనేని యక్బరు రాజపుత్రుల నందఱహీనముగఁజూచు. ఈవఱకే మనలో మగవారు శౌర్యధనమును ఆడువారు మానధనమును గోల్పోయిరి. అక్బరు మనజాతివారిని వెలకుఁగొను ,సర్తకుఁడై యుదయపురాధీశునిఁ దక్కఁ దక్కినవారిసి క్రియమునకుం దీసికొనియె. నిజమయిన రాజపుత్రుఁడు గౌరవము సమ్మ్రకొనునా . అయిన నెం దరీవరకు విక్రయించిరో మీరె యెఱుంగుదురు. ఉదయపురముఁగూడ నిప్పు డీబజారునకు వచ్చునా? పరితాపుఁడు తన సర్వధనములఁ గోల్పడినను మానధనమును మాత్రము నిలుపుకొనియె నని మేము తలంచు చున్నాము. ఆశ లడుగంటుటచేత రాజపుత్రులీవిధమున నొకనికిఁ జేయొగ్గిరి. అట్టి యవమానముపాలఁ బడకుండ హమీరుని వంశస్థుఁడొక్కఁడే యిప్పటికి మానము దక్కించుకొనియున్నాఁడుపరితాపున

కెక్కడనుండి సహాయము వచ్చు చున్నదని లోకు లందఱు విస్మయ మందుచున్నారు. వానియభిమానము వానిఖడ్గము వానికి సహాయము లగుచున్నవి. వానిధైర్యముఁ జూచుకొనియే యతఁ డింతకాలము రాజప్రుత్రిలపేరు నిలువఁబెట్టె. వీరపురుషులను క్రయమునకుఁ గొను నీవర్తకుఁ డెప్పటికైనఁ గడతేరకపోడు. మనుష్యు డెల్లకాలము జీవించునా? అప్పుడు మనరాజపుత్రిలందఱు నిస్సారము లగుతమ హృదయక్షేత్రముల మీఁదదేశాభిమానబీజములను జల్లుమని యుద యపురాధీశ్వరునివద్దకు వత్తురు. అభిమానము నిలుపవలసినదనియు మునుపటికన్న మెఱయునట్లుఁ జేయుమనియు రాజపుత్రిలందఱు వేఁడుచున్నారు.

ఈయుత్తరముఁ జదువుకొన్నపిదపఁ బ్రితాపుఁడుచకిత్రితో సంధిచేసుకొను తలంపు మానుకొనెను. తనస్వజన మంతయుఁ దన మీఁదనే యాసలు పెట్టుకొని యున్నవారు గావున వారియాస లడు గంట జేయఁగూడదని యేమయినఁగాని నేను లోఁబడ ననియతఁడు నిశ్చయించుకొనెను. ప్రస్తుతస్థితినిబట్టి చిత్తూరు మరలఁ బట్టుకొను టకు వీలులే దని గ్రహించి యతఁడు మీవారురాజ్యమును విడిచి తురకలబాధ లేని మఱి యే దేశాంతరమునకైనఁ బోయి తన్ను నమ్మికొనబంట్లతోఁ గలసి క్రొత్తరాజ్యమును స్థాపించి యచ్చట సుఖింపఁ దలఁచుకొనియెను.

మొగలాయీలకు మూలపురుషుఁడును రాజపుత్రిలకుమహా శత్రివు నగు బేబరు తనపితార్జితమగుసమర్కందువిడిచికాబూలు రాజ్యము స్థాపించి యటనుండి మరల పగతురచేఁ దరుమఁబడి ఢిల్లీ రాజధానిం జేసికొని తనవంటివారికి మార్గదర్శి యయ్యెనని జ్ఞప్తికి దెచ్చుకొని ప్రతాపుఁడు తనతలంపు నెరవేర్పఁ దలఁచెను. రాణా సింధునదీపరిసరభూములకుఁ బోయి కాఁపురముండు ననియువానితో

నెవ్వరెవ్వరు పోయి వాని సుఖదుఃఖముల ననుభవింపఁ దలఁచిరో వారందఱు బయలుదేఱవలయు ననియు మీవారెల్ల మోగిగజొచ్చెను. అప్పుడనేకులు రాణా ననుసరింపఁ దలంచిరి. వారినందఱం దీసికొని పతాపసింగు కొండలు దిగి యడవులు గాటి సింధుదేశపు పెడారి మొగకు వచ్చెను. అక్కడ విడిసియుండ ‘భామసా’ యను నతనివద్ద నుండి యొకరాయబారి రాణాకడకు వచ్చెను. భామసాయు వాని పూర్వులు పలుతరములవారు మీవారురాజులవద్ద మంత్రులైయుండి యితింత యనరానిధనమును గణించిరి. అప్పుడు భామసావద్ద నిరువదిపైదువేల సైనికులకు పండ్రెండుసంవత్సరములవఱకు నెంతధనము కావలయునో యంతధన మింట మూఁటుగుచుండెను. ఆవచ్చిన రాయబారి పతాపుని దర్శనము చేసి భామసా కావలసిన ధనమంతయు నీయఁదలఁచుకొన్నాఁడనియు పాఱిపోవక మీవారుదేశమునొక్క పతిష్ఠను నిలువబెట్టుటకు మఱియొకమాఱు యుద్ధప్రయత్నముఁ జేయఁదగు ననియుఁ బ్రార్థించెను.

ప్రతాపుఁడు దేశమును విడిచిపోయె నని విని చక్రవర్తి సైనికులు సంతసించి యతఁడు సింధుదేశపు పెడారిలో నెక్కడనో ప్రాగనీరులేక వడఁగొట్టి చచ్చియుండు నని నమ్మి కోటలలోను పట్టణముల లోను మిక్కిలి యశ్రద్ధగా నుండిరి. అటులుండ నాకస్మికముగఁ బ్రతాపుఁడు వచ్చి పడెపడె నని యడవులఁ గొండల గొప్పవాఁడుక పుట్టెను. పుట్టితోడనె పతాపుని సైన్యము నడచినదారి యంతయు పీనుఁగుపెంటయై యతఁడు వచ్చిన యానవాలుఁ జూపెను.

మీవారుదేశమునఁ జక్రవర్తికి స్వాధీనమయిన భాగమంతయుఁ బ్రతాపుఁడు నాశనముచేసెను. ఇది ప్రారంభించిన సంవత్సరములోపుననే యజమీరు చిత్తూరునుదక్కఁ తక్కిన మీవారుదేశము రాణాస్వాధీన మయ్యెను. ఇట్లయినపిదపఁ గొంతశాంతి నొంది ప్రతా

పుఁడు తన పాఁతపగతుఁడగు మానసింగుమీఁదఁగల యక్కసుఁ దీర్చుకొనఁదలఁచి యాతని రాజ్యమందలి ముఖ్యవర్తకస్థానముం గొల్లగొని యపారమగు ద్రోపుడుధనమును మీవారునకుఁ దరలించు కొనిపోయెను.

పరాభవము నొందిన మానసింగునకుఁ దప్పఁ దక్కినరాజ పుత్రులకందఱకు రాణామీఁద మహాభిమాన ముండుటచే నక్బరు నాతని నేమియుఁ జేయఁజాలఁ డయ్యెఁ- దానికిం దోడుగాఁ గొన్నిజిల్లాలు చక్రవర్తి యధికారమును దిరస్కరించెను. అదిగాక యక్బరునకు వార్ధకానస్థనచ్చెను. ఆసమయంబున గృహకలహములు గూడ నెక్కువయ్యెను. అతని కొడుకులలో నిద్దఱు తెగతాగి యొడలు తెలియక చచ్చిరి. జ్యేష్ఠకుమారుఁడగు సలీము (జహాంగీరు) తండ్రిని ధిక్కరించి గృహము విడిచిపోవుటయేగాక తండ్రికిఁ బ్రాణ మిత్రుఁడు, మహాపండితుఁడు, సజ్జనుఁడు నగు నబులఫెజి లనువానిని నిష్కారణముగఁ జంపించెను. ఈగృహచ్ఛిద్రములచే మనోవైకల్యము నంది యక్బరు రాజస్థానవ్యవహారములను మునుపటివట్లు శ్రద్ధగా జూచుట మానెను.

అయిన నక్బరుచక్రవర్తియె ప్రతాపుఁనికన్న నెక్కుడుకా లము బ్రతికెను. ప్రతాపుఁడు బహుకష్టములఁ బడి చీమునెత్తురు శత్రువులకు ధారవోయుటచే నకాలమరణము నందె ముసలివాఁడై త్వరగ మృతినొందెను. ఎంతశ్రమపడినను ప్రతాపుఁడు చిత్తూరును పట్టుకొనఁ జాలఁడయ్యెను. తనకొడుకగు నుమ్మా యపరియోజకుఁడ గుటచే ముందుముం దానగరును బట్టుకొనునాశయు విడచెను. చిత్తూరు పట్టుకొనక తనరాజధానిం బ్రవేశింపఁగూడ దని యతఁడు ప్రతిన జేసినందున నుదయపురసరోవరము చెంతఁ దాను నిర్మించుకొన్న గుడిసెలోనే యామరణాంతము వసించెను.

అడవులలో గాయయు పండ్లు తిని పగతురతో యుద్ధములుచే సినంతకాలము పరితాపుఁ డేయాయాసము నెఱుఁగడు గాని కష్టములు గడపి యిల్లు చేరిన పిదప వానిదేహము కృమకృమముగ దుర్బలమై రోగభూయిష్ట మయ్యెను. వ్యాధి యంతకంత కెక్కువకాఁగా రాణాకు మరణసమయ మాసన్నమయిన దని బంధుమిత్రులందఱు చుట్టుం జేరిరి. అతఁడు మరణవేదనఁ బడుచు నోటిలో నేదియో గొణుగుకొనుచుండ నది చందాతువంశస్థుఁడు విని దగ్గఱకుఁ బోయి "నీపరిణము సుఖముగా పోకపోవుటకు నీ కున్నవిచారమేమి?" యని యడిగెను. పరితాపుఁ డానీరసములోనే కొంచెమోపికఁ దెచ్చుకొని మెల్లన నిట్లనియె. "నాయనా! మీకు కంఠములో ప్రాణము లుండగా మనరాజ్యమును తురకవానికి లోఁబఱచ మని నాచేతిలో చేయివేసి ప్రమాణము చేయువఱకును నాప్రాణము పోదు. ఆమాట శ్రవణానందముగా విని పోవలె నని యున్నది" అనిచెప్పి తనకొడు కును గూర్చి వెండియు నిట్లనియె. "ఉమాని నావలె నీ చిన్నగుడిసె లోఁ గాపురము సేయనొల్లఁడు. ఈపర్ణశాలలు పీకి యిచ్చోట వాఁడు పెద్దపెద్దభవనములు కట్టును. అటుపిమ్మట నతిసుకుమారుఁడై కూర్చు న్నచోటనుండి లేవలేకపోవును. మననెత్తురు ధారవోసి మనము సంపా దించిన యీమీవారుదేశమును వాఁడు సుఖము మరఁగి నిష్కారణ ముగ గోలోప్పవును."

మరణమునకుసిద్ధముగ నున్నయా మహారాజు మాటలువినీ రాజబంధువులు నైకకంఠ్యముగ నిట్లనిరి. "చిత్తూరు మరలఁ బట్టుకొ నువఱకు మీవారునకు సంపూర్ణస్వాతంత్ర్యము వచ్చువఱకుయీ గుడిసెగుడిసెపాళమునఁనే యుండునుగాని యచటి మేడలుగీడలు కట్ట ము. మేము మీగద్దెయానఁగాఁ బ్రిమాణముఁ జేయుదుము. ఉమాని కూడ మీయాన దప్పకుండు నటుల నడిపించెదము."

ఈమాటలు వెడలినతోడనే రాణా వెనుకకు పడిపోయి ప్రాణములు విడిచెను. ప్రతాపసింగు రమారమి యిరువదియాఱు సంవత్సరములు మాత్రరాణా యైయుండెను, కాని యీకాలమున స్వల్పభాగమే రాజ్యపాలనమందును విశేషభాగము కష్టములఁబడి యుద్ధములు చేయుటయందును జరుపఁబడెను.

షోడశరాజకుమార చరిత్ర

తనకుమారునివిషయమై రాణాప్రతాపుఁ డనుకొన్నదంతయు నిశ్చయమయ్యెను. ప్రతాపునిశరీరము దహనమయినతోడనే వానిపుత్రులు మంత్రులు సామంతులు వాని చెప్పినమాటలుమరచిరి. పెద్దకొడు కగునుమార్ సింహాసన మెక్కెను. కాని యతఁడు బాల్యమునుండియుఁ గడుపునిండఁ గూడు కంటినిండ నిదురయు లేక కష్టపడుచు నడవులఁ జరియించుటచే రాజ్యప్రాప్తి యయినపిదప నింటిపట్టున నుండి సుఖపడఁదలఁచి భోగపరాయణుఁడై వీరకర్మములు మఱచెను. అదియునుఁగాక నిరంతరము రణకేళీ బురికొల్పు తండ్రిలేకపోవుటచే చక్రవర్తి యంతవానితోఁ దనవంటియల్పుఁడు వైరముగొనుట యనుచిత మని యుమార్ కయ్యమును మానుకొనెను.

ప్రతాపుని మరణానంతరము ఉమ్రా మున్న తండ్రినిర్మించుకొన్నకుటీరము తీసివైచి స్ఫటికపురాళ్ళతో నొకదివ్యమందిరము గట్టించి యందు హంసతూలికాతల్పంబులం బొరలుచు వేశ్యాంగనల యాటపాటలం జొక్కుచు నిలువుటద్దములలోఁ దనముద్దియల చెలువంబుగనుంగొని మురియుచు విషయాసక్తుఁడయి లోకంబు మఱచి

కొంతకాలము బుచ్చె. అటులుండ నట ఫిలీఫరమున 1605 వ సంవత్సరమున నక్బరుచక్రవర్తి మృతినొందెను. అనంతరము వానికొడుకులలో హతశేషుఁడగు సలీము జహాంగీరు బిరుదుతో సింహాసనమెక్కెను. జహాంగీరన జగమంతయు గెల్చినవాఁడని యర్థము. అతఁడక్బరునకు రాజపుత్రస్త్రీ నలన కలిగినకొడుకగుటచే హిందువులయెడఁ గొంతయభిమానము గలదు ; కాని యతఁడు వట్టితాగుబోతు. హిందువులమ్మీఁద నెంత యభిమానమున్నను తనయధికారము నిరాకరించు రాజపుత్రులు బంటుదనము సహింపనివాఁడగుటచే జహాంగీరు తండ్రిబోయిన కొన్ననాళ్ళకే యొకసేనగూర్చి యుమ్రామ్మీఁదికిఁ బంపెను.

మొగలాయిసేనలను జూచినతోడనే రాజపుత్రులకుఁ గోపాగ్ని మరలఁ గొంచెము పజ్వరిల్లెను. ఆమహావీరులందఱుకొత్తగానభ్యాసము చేసికొన్న భోగములను విడిచిపెట్టి వీరరసశోభితులై పగతుర జంపుటయో తాము దెగటారుటయో కావలయు నని నిశ్చయించుకొని గుఱ్ఱములనెక్కి మహారాణా యగు నుమ్మాకడకుఁ జని తమకు సేనాధిపత్యముజేయు మని వాని నడిగిరి. ఆశూరులు వచ్చినప్పటికుమ్రా మేనొత్తనిమెత్తని పాన్పులం బవ్వళించి వారివిన్నపములఁ జిత్తగించి వారి కిట్లనియె. "నేను నూఁగుమీసముల వయసునాఁడే మహాయుద్ధముఁ జేసి విసిగియుంటి. చక్రవర్తితోఁబోరుట మన నాశము గోరుట కావున యిపుడయిన బుద్ధిగలిగి వైరము మానుకొనుట యుచితము."

అప్పలుకులు చెవులఁబడుటయు రాజపుత్రవీరులు తెల్లఁబోయి యొండొరుల మొగంబులు చూచుకొని లోలోపల గొణుగుకొను చుండ నపుడు చందావతువంశజుఁడగు శలుంబ్రా కర్తవ్యము యోచించి యూరకొనిన గార్యము చెడునని యొకసాహసము చేసెను.

రాణా యున్న మేడమీఁద విలువగల రత్నకంబళములు పరుపఁబడి యుండెను. ఆకంబళముపై పరషుచేసి యాబట్టలు కదలకుండ కొనల నిత్తడిగుండ్లెత్తిపెట్టి యుంచిరి. శలుఁబాఁ యాయిత్తడిగుండ్లలో నొక టి తీసికొని రాణా కెదురుగా నున్న పెద్దనిలువుటద్దముపయి విసరెను దోడనే యాదర్పణము వేయితునకలయి పడియె. పిమ్మట శలుంబ్రా సాటిరాజపుత్రులఁజూచి వీరులారా! గుట్టము లెక్కఁడెక్కఁడని ప్రరిగొ ల్పి రాణాచేయిపట్టుకొని పాన్పునుండి బలవంతముగ లేవఁదీసి యత ని యిష్టములేకయే "గుట్టి మెక్కుమెక్కు మని బరబర లాగికొనిపోవఁ జొచ్చెను. శలుంబ్రాయొక్క మొండితనమునకు మహారాణా కడు కిన్కఁబూని "వీఁడు రాజద్రోహి రాజద్రోహి" యని యఱచుచు వానిచేతినుండి వడలుకొనుటకు గిజగిజ తన్నుకొనఁజొచ్చెను. కాని సా టిసామంతు లండఱు శలుంబ్రాపక్షము బూనుటచే వానిరోదన మర ణ్యరోదనము కాఁగా నతఁడు కోపము పట్టఁజాలక రోషము వావిడిచి యేడ్వసాగెను. అత్తం డేమిచేసినను లెక్కసేయక శలుంబ్రా రాణా ను గుట్టముమీఁద గూర్చవేసి నడిపించుకొనిపోఁ జొచ్చె.

అట్లు కొంతదూరము చనినపిదప నుమాస్త్రి కోప మణచుకొని యేమహుపువూని యందఱియెడలఁ బ్రసన్నుఁడయి వారివందనములందు కొని శలుంబాస్త్రిను బిలిచి "నీవు మంచిపని చేసితివి. నీమోటతనము చేతనే నాకిప్పుడు బుద్ధివచ్చినది. లేనిచో నపకీర్తిష పాలయిపోవుదును గదా! ఇదెచూడు నాదెబ్బ మీపూర్వపురాణా చేసినంతపనిచేసెద" నని వీరాలాపము లాడుచు సంగరమునకు సైనికులఁ దోడ్కొనిపోయె.

అవ్విధంబున నుమాస్త్రి పౌరుషోక్తులు పల్కుటచేత రాజపుత్ర సైనికుల కుత్సాహము పొంగిపొరలెను. ఆయుత్సాహముతో రణ మునకుఁ జని వారు తురకసేనల నవలీలగా నోడించిరి. ఓడిపోవుటచే మఱింతపౌరుషము తెచ్చుకొని యెట్లయిన రాజపుత్రుల నోడింపవలె

నని చక్రవర్తి యుమ్రాన్మీఁదికి రెండేండ్లతరువాత మఱియొక సేన నంపెను. ఈసేనయు వెనుకటిసేనగతినే పొందవలసి వచ్చెను. అందుచే జహాంగీరు రోసముఁజెంది మోసముచేత రాజపుత్రుల జయింపవలె ననియెంచి చిత్తూరుపురమన్న రాజపుత్రులకు మిక్కిలిప్రేమయనియు దానినిమిత్త మెందరెందరో పౌరులను విడిచిరనియు నెఱిఁగిన వాఁడు దానికి వానిని రాణానుజేసి యేలుకొమ్మనియె. ఈసూగ్రుడు ప్రతాపుని తమ్ముఁడు. ఈతఁ డన్నతోఁ గలహించి దేశద్రోహి యయి ఢిల్లీచక్రవర్తిని గొలువఁబోయిన నాఁటనుండియు నచ్చటనే యుండెను.

సూగ్రూపాడుబడిన చిత్తూరులో రాజ్యముచేయుటవల్ల కాటిలో రాజ్యముచేయుటగా భావించెను. పాడుపడిన దేవాలయములలోను దిబ్బలయిన మేడలలోను వానికంటికి దయ్యములు భూతములు దేవతలు నప్పుడప్పుడు కనఁబడుచున్నట్లు దోఁచెను. తురక బంట్ల సాయముతోఁ దనపూర్వుల పట్టణము నేలుటకు వచ్చిన యావీరునకు వీరరసము జారి వెనుకటిసంగతులు జ్ఞప్తికివచ్చి భయముకమ్మజొచ్చెను ఎంతకాలమతఁ డక్కడ వేచియున్నను తనవెంటవచ్చిన తురకబంట్లుఁ దానును దప్ప దేశస్థులు బంధువులు నెవ్వరు నచ్చటికి రారయిరి. అట్లుండగా నొకనాఁడు పురదేవత వానికిఁ గనఁబడి వాని నచ్చోటు విడిచిపొమ్మని యాజ్ఞాపించెను. అందుచే నతఁడు కడువెఱచి యచ్చట నుండఁజాలక నగరమును స్వాధీనము చేసికొనవలసినదని యుమ్రాకు వర్తమానమంపి వాని భటులకుఁ గోట నప్పగించి యాతఁడు ఢిల్లీకిఁ బోయెను. చక్రవర్తి వానిపై నలిగి యేల వచ్చితివని యడుగ నతఁ డామాటకు త్తరముచెప్పక యొరలోనుండి కత్తి యూడఁబెరికిపొడుచుకొని చచ్చెను. చేసిన రాజద్రోహమునకు నాత్మహత్యకు వానిని హిందువులు తురకలు నేకగ్రీవముగ నిందించిరి.

చిత్తూరు దొరుకుటచే రాజపుత్రుల కుత్సాహము మఱింత హెచ్చెను. పాడుపడి యుండుటచేఁ జిత్తూరురాజపుత్రులకంతప్రయో జనకారి కానందున నుమ్రా వెంటనే దానిని యెప్పటియ ట్లడవిమృగ ములకు విడిచిపెట్టి యప్పటికిని మొగలాయీల స్వాధీనములోనుండిన పరిధానములగు దుర్గమములఁ గొన్నిటిని బట్టుకొనఁ దలంచెను.

అట్లు యుద్ధసన్నాహము సేయుచుండ వానికి బదునాల్గురు రాజకుమారులు వచ్చి తోడ్పడిరి. ఆకుమారులచరిత్ర యీక్రింద సంగ్రహముగా వ్రాయుచున్నాము. కలఁడుగదా ప్రతాపసింగునకు సూక్తుఁడను సోదరుఁడొకఁడు. అతఁడును దేశద్రోహి యయి తురక లలోఁ గలిసి యన్నతో యుద్ధము చేసి హల్దిఘాటు యుద్ధములోఁ బ్రతాపుఁడు పారిపోవుచుండ వానిఁ దరుముకొనిపోయి యెట్టకేలకు సోదరునిప్రాణములు కాపాడెను. అతఁడు తనకడపటిదినముల చక్రి వర్తిని విడిచి భింసురాకోటలో గడపెను. చనిపోవునప్పటి కతనికిఁ బదునేడుగురు కుమారు లుండిరి. అతఁడు మృతినొందినతోడనె పెద్దకొడుకు భాంజీ యనునతఁడు తమ్ములను వంచింపఁ దలఁచి వారిం జూచి "నేను కోటఁ గాచుచు నిక్కడ నుండెదను. మీరుపోయి నాయనగారి కుత్తరక్రియలు సేయుఁ" డని చెప్పెను. అన్నమాటలు నమ్మి వారందఱు అవలకుం జని తండ్రి కగ్నిసంస్కారము నుత్తర క్రియలను చేసి మైల వెళ్లినవెనుక మరలఁ గోట కరుగ భాంజీవారిని లోపలికి రానీయక కోటతలుపులు వేయించి యండఅను బోషించుట కుఁ దనకు శక్తి చాలదు గావున వేరొకచోటునకుం బోయి యెవరి పొట్ట వారు పోసికొండని యానతిచ్చెను.

షోడశరాజకుమారులు సోదరునాజ్ఞ శిరసావహించి తమయా యుధములను తమ గుఱ్ఱములం దమకిచ్చినచోఁ దొలఁగిపోదుమని చె ప్పిరి. భాంజీ సరే యని వాని నీయ వారందఱు విదేశములకుబయలు

దేరి తమలో నొకఁడగు యచలుని సేనాపతిగఁజేసికొని మహాబలశా
లియగు బలుఁడనువానిని రెండవసేనాధిపతిగఁ నియమించుకొనిచనిరి.

ఆసోదరు లట్లు బయలుదేరి మీవారునకుదక్షిణమున రహతూ
గువంశస్థుల పాలనములోనున్న మేడూరుగ్రామమునకుఁ బోవ సమ
కట్టిరిగాని పయనము తుడముట్టకమునుపే యచలునిభార్యప్రసవవేదన
పడ నారంభింప వారందఱు మరుగుతావు వెదుక నారంభించిరి. అత్త
రివర్షము విరామము లేక దిమ్మరించెను. ఎంత వెదకినను వారికి గో
ప్పాదమంత చోటయిన నాయాపచ్చమయమందు దొరకకపోవుటచే
నెట్టకేలకు వారొక పాడుదేవాలయమును గనిపెట్టి కొంచెము బాగు
చేసి యామెను దానియందుఁ బ్రివేశ పెట్టిరి.

ఆజడివానకు నానినాని యాగుడి రాతిదూల మొకటి జారి
యామెపై బడుటకు సిద్ధముగ నుండ దైవవశమున బలుఁడు దానినిఁ
జూచి వెంటనే యత్తావున కరిగి తనతల బోటుపెట్టి రాయి పడకుండఁ
జేసెను. ఇంతలో నచలుఁడు మొదలగుసోదరు లాస్థితిఁజూచి చేరువ
చెట్టునరికి దానిండెచ్చి బోటుపెట్టి భీమబలుండగుబలు నీవలకులాగిరి.

ఆరాత్రి యచలునిభార్య యాపాడుగుడిలో నొకకుమారుని
గనియెను. ఏదోభాగ్యము గల్గునని పుట్టెడాశతో వారు పోవుచుం
డుటచే నపుడు గల్గిన యాబిడ్డకు వారాశుఁడని పేరుపెట్టిరి. అనంతర
మాసోదరులు యీడూరుగ్రామమునకుం జన నాపురాధీశుఁడు వారి
నాదరించి తగినబసలు మాన్యములు సిచ్చెను. అక్కడవారు సుఖము
గ కాలక్షేపము సేయుచుండ నొకనాఁడు మీవారు దేశపుమంత్రియా
దారిం బోవుచు భార్యాసమేతుఁడయి యాయూరుబయటగుడారము
లో విడిసెను. అప్పుడు పెద్దగాలి వానసంభవింప దానిచే గుడారము
లెగిరిపోవసాగెను. మంత్రియు భార్యయు నిలువనీడలేక యిబ్బంది ప
డుచుండ బలుఁడు నచలుఁడు వారిదుస్థితి విని తొల్లి తాము నట్టిదుర

వస్థనే బడియుంటిమనుమాట జ్ఞప్తికిఁ దెచ్చుకొని వారిం దమయింటికిఁ బిలుచుకొనివచ్చి యుపచారముచేసి యూఁవరించిరి.

ఆమంత్రియు వారియూవరణంబునకు మహానందభరితుఁడయి వారినందఱిఁ దనతో నుదయపురమునకు రమ్మనియువచ్చినచోరాణా వద్దఁ దగినయుద్యోగములు నిప్పింతుననియు వారియన్న యగు భాంజీ మరియొకలా గనుగొనకుండ తాను సర్ది చెప్పుదు ననియు నొక్కఁ చెప్పెను. కాని యచలుఁడు వానిమాటల కీయకొనక పిలువని పేరంటముగ పోయినచో లోకువ యగునని స్వగౌరవము కాపాడుకొనఁదలచి మాజ్ఞాతి యగు రాణా వర్తమాన మంపినచో వత్తుమనియు లేనిచోనచ్చటనే యుందు మనియుఁ జెప్పెను.

మీవారు రాణా ఢిల్లీచక్రవర్తిపైకప్పుడు పోవయత్నించుచుండ మంత్రి సూక్తుని కొడుకులఁగైకొని యాపదునాఁటికిఁ రావించెను. అంతకుమున్నె సూక్తవంశమునం దగ్రిగణ్యుఁడగు భాంజీ రాణాకుఁ దోడుసూపుట కచ్చటికి వచ్చియుండెను. అతఁడందఱికన్నఁ బెద్దవాఁడైనను వానిమాట సరకుసేయక నెల్లవారును వానితమ్ములయందే యనురక్తులయిరి. మహాసాహసుఁడగుబలుఁడు శూరులగు తన సోదరులు కడు విధేయులయి పనులు సేయుటచే రాణాకు వారియందే యనుగ్రహ ముండెను. అందు ముఖ్యముగ బలుఁడు రాజానుగ్రహపాత్రుఁడు, రాత్రులు మంచు గురిసెనా వెంటనే బలుఁడు చెల్లునరికి రాణాకొఱకు నెగళ్ళువేయును. సేనలు తురకలలో దల పడెనా పగతురం బారదోలుటలో ముదటివాఁడయి యాబలుఁడే యొడలెఱుంగక యుద్ధము సేయును. అట్లొడలు దాఁచుకొనక పని సేయు నాషోడశరాజకుమారులమీఁద నింతింత యనరాని యనుగ్రహము గల్గి నంతోషపరవశుఁడయి రాణా యొకనాఁడు తనసేన లీక ముందు యుద్ధమునకుఁ బోవునపుడెల్ల యాసూక్తనతులే సేనలనునడ

పవలసినదని శాసించెను. ఇది రాజపుత్రులకు రాణా చేసెడి గౌరవములలో మిక్కిలి గొప్పది. చిరకాలమునుండి యీగౌరవము చందావతువంశస్థులకుఁ జెల్లుచుండెను. వెనుక చండుఁడు చిత్తూరునుండి పగతురఁ బారఁదోలుటచే రాణా యావంశస్థుల కాగౌరవము జూపెను. ఉమాత్యసూక్తవతుల కీగౌరవ మిచ్చినపుడు తనమాట చెప్పుకోనుటకు చందావతువంశజుఁడగు సలుంబ్రా యచ్చట లేకపోయెను. తక్కిన వారు రాణాకు జంకి యెదురాడజాల రయిరి.

మఱునాఁడు తురకలతో యుద్ధమని తెలియుటచే నారాత్రి కొంచెము నిదురబోవలయు నని సలుంబ్రా తనగుడారమున నుండెను. కాని యతనికి నిద్రపట్టకుండ వానిబిరుదుల కీర్తనముసేయు భట్టువాఁడు పలుమారు పట్టుటు తీరుగుచు వానిబిరుదనామములు గట్టిగ కేకలు వేయుచుఁ జదువ నారంభించెను.

ఆకేకలు వినివిని సలుంబ్రా విసిగి "యోకీ! యేలరా యిట్లర చెదవు. నన్ను నిద్రపోనిమ్ము. శత్రువులు దాపున లేరుగదాయిప్పుడు మనబిరుదులు చదువ నవసర మేమున్న" దని మందలించెను. ఆపలుకులు విని యాబట్టువాఁడు స్వామీ! మీబిరుదులు నేను గైవారము సేయుట కిదియే కటపటిసారి ఇఁకముందు పాలియశఃమీబిరుదులుచ్చరింప నవసర ముండదు. సేనను నడపించు నధికారముతోపాటుమీబిరుదులును రేపు సూక్తవతులకే యీయఁబడు"నని యుత్తరము చెప్పెను.

అప్పలుకులు విని సలుంబ్రా దిగ్గునలేచి పరుగుపరుగున రాణా యొద్దకుఁ బోయి తరతరంబులనుండి తనకుటుంబమునకు జరుగుచున్న యాగౌరవమును తీసివేసి యింకొకరియధీనము చేయుటతగదనిగట్టిగ వాదించెను. సూక్తవతులనువెనుదీయకరాణాయొద్దకుఁబోయి "మీరు సేనల నడపునధికారము మాకిచ్చితిమని మీనోటితోమీరే సెలవిచ్చి

యున్నారు. చండుఁ డెన్నఁడో యేమో చేసెనని మాకిప్పుడిచ్చినవర
ము మరల పుచ్చుకొనుట న్యాయము కాదు. ఎవరడ్డము వచ్చినను
సేన నడుపకమాన" మని ప్రతిఘటించినిల్చిరి.

అప్పుడు షోడమినయార్షచేత సూక్తవతులు చందావతులు
మహాకోషపరవశు లయి యొకరినొకరు నరుకుకొనుటకుఁ గత్తుల
దూసిరి. కాని యుమ్మాివారినడ్డగించి "మీకీపోరాటము లెందుకు?
మీవివాదము నేను దీర్చెదను. ఇప్పుడు మొగలాయీలయధీనములో
నున్న యంతల్లాకోటలో మీరిరువురలో నెవరు ముందుగాఁ బ్రివే
శింతురో వారే నాసేన నడపించు గౌరవమునకుఁ బాత్రులగుదు"రని
యానతిచ్చెను.

అంతల్లాకోట యప్పటికిని మొగలాయీల యధీనములో నుం
డెను. ఇది దుర్గమములయినకోటలలోనొకటి. ఇదియుదయపురము
నకు ,పదునెనిమిది మైళ్ళదూరమున చిత్తూరునకుఁ బోవుదారిలో
నున్నది. ఆకోటయడుగున నొక చిన్ననది పారుచుండును. ఆకోటలో
నొక చిన్న కోట కలదు. అందులోనే దుర్గరక్షకుఁడు వసించు
చుండు. రాణా యానతిచొప్పున సూక్తవతులు చందావతులు మరు
నాఁడుదయమున నంతల్లాకోటకు బయలుదేరిరి. కాని సూక్తవతులు
పదునాఱుగురు చందావతులు రాకమున్నె దుర్గముఁజేరి
తాము పెందలకడ వచ్చినందుకు చందావతులు రానందుకు
సంతసించి గొడలెక్క బ్రియత్నించిరి; కాని పయనప్రగడబిడలో
నిచ్చెనలు తెచ్చుకొనుట మఱచినందున వారు కోటగోడ లెక్కజాల
రైరి. అందుచే సూక్తవతులు సింహద్వారము భేదించి కోటలోఁ
బ్రివేశింపవలసియుండెను. ఈపనికయి అనేకాయుధములు పుచ్చుకొని
వారు తలుపుగోడలఁ గొంతవఱకు శిథిలపఱచిరి. తలుపులు కొంత
వఱకు వదులయిన వని గ్రహించి యచలుఁడు తన మనుష్యులఁగూడి

దోర్యించి తలుపులు విడఁగొట్టవలయు నని తలంచి యేనుగుం బురి కొల్పువాని మావటివాని కాజ్ఞాపించెను. ఇంతలో నక్కడ కోటకా వలివాండ్రు వచ్చి కోటగోడలపయి నిలిచి సూక్తవతులతో ఘోర యుద్ధమారంభించిరి. మావటీడు యజమానుని యాజ్ఞబూని కవాట భేదసము సేయుమని యేనుగుం బురికొల్పి ముందుకుఁ దోర్సెనుగాని యది తలుపులవఱకుఁ జని యటనుండి కదలదయ్యె. మావటీని బెద రింపులు బ్రతిమాలుటలు వాడిగల యంకుశపుపోటులు వ్యర్థములై మదగజము నొక్కగజమయిన కదపఁజాలవయ్యె. తలుపులకు ఇనుప బొంగరములట్లు మొనలుదేరిన వాటిబొగడలు వందలకొలఁది యుం డెను. ఆబొగడలు గ్రుచ్చుకొనినచో దట్టమయిన తన కుంభస్థలము గూడ బగిలి నెత్తురు వరదలుపాఱు ననుభయమున తలపులంద్రోయక మదపుటేనుఁగు మొద్దువలె నిలిచెను. అటులుండ నంతలో దుర్గము యొక్క రెండవపక్క నొకకలకలము వినఁబడెను, చందావతులు వచ్చి నిచ్చెనలువేసికొని కోటగోడల కెగఁబాకిఁ తమవంశబిరుదు లం జదువుకొనుచు సింహనాదములఁ జేయనారంభించిరి. ఆకలకలము సహింపక కార్యము దప్పిపోవుచున్నదని భయపడి యచలుఁడు మద గజమునుండి గుభాలున నేల కురికి విసవిసబోయి తనయేనుఁగునకుఁ దలుపులకు నడుమ నిలిచి మావటీని బిలిచి "యోరీ! యీసారితలు పులు పగులఁదోర్యుట కేనుఁగు బురికొల్పుము. ఏనుఁగు కుంభ స్థలమునకు నామెత్తని శరీరము తగులునుగాని మేకులుగుచ్చుకొనివు. నీవు సందేహించితివా చచ్చితివని నమ్ము" మని యాజ్ఞాపించెను.

స్వామియానతి యలంఘ్యమగుటచే మావటీడు విధిలేక యేనుఁగు నంకుశముతోఁ బొడిచి కవాటభేదమునకుఁ బురికొల్పెను. కొల్పుటయు నమ్మదగజంబు హుంమ్మని యుంకించి కుంభస్థలముతో ఒలపులను దోర్యుటయు తలుపులు పళపళ పగిలి విడిపోయెను.

శూరశిఖామణియగు నచలుఁడు ఇనుపబొగడల పోటులచేత మేన్లో
జల్లెడవలెఁ జిల్లులువడ నెత్తురులు గ్రిక్కుకొని క్షణములో శవమయి
నేలం బడియె. కవాటంబులు విడిపోవుటయు మదగజములవెంట
బలుఁడు మొదలగు సూక్తవతులు యచలుని శవముమీఁదనుండి
నడిచి కోటలోఁబ్రవేశించిరి. అట చండావతులు వచ్చినవిధము
వినుఁడు. ముందుగా వారు తెల్లవారుజాముననే బయలుదేరి దైవవశ
మునదారితప్పి యొకపల్లిలోఁ బ్రవేశించి తెన్నుగానక సిలుగులంబడి
పడి సూక్తవతులు ముందుగాఁ గోటఁ జేరిరి కాబోలునని వగచుచు
జేయునదిలేక యెట్టకేలు కొకగొల్లవానిఁ గలిసికొని వానిసాయమున
దారినెఱిఁగి కోటం జేరిరి, సలుంబొ నిచ్చెనలుకూడఁ దెప్పించిగోడ
లకు వేయించి తనసైనికులు తానుబురుజులపయి కెగఁబాకఁ మొదలు
పెట్టిరి. అప్పుడు దుర్గరక్షకులు తత్తరపడి కొంద ఱామూలకుం
జేరికొని చండావతుల నిచ్చెనల పడదోసి తుపాకులతోఁ బెక్కండ్రి
గొట్టి చంపి విజృంభించిరి. అట్లు చచ్చినవారిలో మొదటివాఁడే
సలుంబొ. చండావతుల యీదురవస్థకుఁ దోడుసూక్తవతుల జయ
ధ్వనులుచెవులకు శూలములట్లు దాకెను.

నాఁడక్కడకు వచ్చిన చండావతులలో నొక చండశాసనుఁ
డుండెను. అతఁడు దేవఘుసుకోట కధిపతి. వేటలలో నడవిమృగము
లను యుద్ధములలో మనుష్యులను నిర్భయముగా నతఁడు చంపినట్లు
వీరుని చంపఁజాలరట ఆగజజ్జెట్టి సలుంబొ మృతినొందినతోడనే
నిర్విణ్ణుఁడు గాక రౌద్రమూర్తియయి యాశవమును తన శాలు
వలో జుట్టి భుజముపైఁబెట్టుకొని గోడపయి కెక్కఁజొచ్చెను. అత్తరి
దుర్గరక్షకులు వానిం గత్తులతో నరుకను, బల్లెములతొగుచ్చను
తుపాకులతో, గాల్పను బాల్పడిరిగాని యీజోదు చెక్కు చెదరక
యుక్కుతునకలాగున బురుజుపై కెక్కెను. ఎక్కి యటనుండి గంభీర

స్వారముతోఁ "రాణాసేనను నడుపుటకు చందావతులే యర్హులు మేమే కోటముందు జొచ్చితి" మనిపలికి శవముఁ జేతపట్టుకొని విసరి కోటగోడల నడుమ పారవైచెను.

అనంతరము చందావతులు మిడుతలదండుం బోలె కోటపయి కెక్కి తమయేలిక చచ్చిను బ్రితికినువానినె యనుసరింతు మనుమాట రూఢిచేసిరి. అంతలో సూక్ష్మవతులు కులగౌరవము నిమిత్తము తమనాయకుఁడగు యచలుని బలియిచ్చి కవాటంబు భేదించి లోనం జొచ్చిరి. కోట యెవరు ముందుజొచ్చిన నెవరు వెనుకజొచ్చిన యా మాట యటులుండనిచ్చి యారెండు తెగవారు సామాన్యశత్రివు లగు తురకలఁ దరిమితరిమి కొట్టిరి అందుచే రాజపుత్రిలకుఁ గన్ను లపండువుగ మీవారురాజుల విజయధ్వజము అంతల్లాకోటబురుజుపై నిల్చెను.

కోట స్వాధినము చేసికొని రాజపుత్రిలు లోపలిమందిరం బులకు జన వారి కొక చిత్రము కనఁబడెను. ఆమందిరమున నొక గదిలో నిద్దఱు గొప్పతురకలు నిర్విచారముగ చదరంగ మాడుచుం డిరి. ఒకవిధమయిన కలకలము వారి చెవులం బడియెనుకాని పగతురు వచ్చి యంతల్లాకోటను బట్టుకొనుట యసాధ్యమని వారు సరకు సేయరయిరి. ఆట మంచి రక్తియగు పట్టునకు వచ్చినప్పుడు రాజ పుత్రిలు యమదూతలవలె యాయుధపాణులయి వచ్చి నిల్చివారిం జంపఁబోయిరి. అప్పు డాకరకుతురక లిరువురు రాజపుత్రిలం గనుం గొని "ఆగుఁడు. ఆగుఁడు. ఆట మిక్కిలిరక్తిగా నున్నది. ఈయాట ముగియువఱకు మమ్మొఁ జంపఁవల"దని బ్రితిమాలుకొనిరి. రాజ పుత్రిలు వారిపట్టుదల కాశ్చర్యమునొంది సరేయని యాయుధపాణు లయి యచ్చటనే నిల్చి యాట ముగిసినవెనుక తురకల నరికిరి.

కోటస్వాధీన మయినదని వారు రాణాకు వర్తమాన మంప

నతఁడు తత్క్షణమే యచ్చోటికిం బోయెను. పోయి చూచునప్పటికిఁ గోటలోపలను వెలుపలను, గుమ్మ్రముకడ, బురుజులమీఁదను తన నమ్మ్రినబంట్లు పీనుఁగులయి పడియుండిరి. సలుంభ్రాయొక్క శవము పగతుర మధ్యమున గానఁబడియె. అచలుఁడు నలుగురుతమ్ముల్రనడుమ వీరశయన మలంకరించె. అందులో బలుఁడు మాత్రిము రాణా వచ్చునప్పటికి కొనయూపిరితో నుండియెట్టెటో సలాముచేసి "దా నద్వ్యయమునష్టచతుష్టయ" మ్మ్రని పల్కి ప్రాణమువదలెను. తనకత మున నిష్కారణముగా నంతటి మహాబలిష్ఠాలి మృతినొందవలసివచ్చె నని రాణా తద్దయు విచారించెను.

ఆదినము మొదలు సూక్ష్మవతులు యుద్ధరంగమున "దానద్వ్య యము నష్టచతుష్టయ"మ్మ్రని కేకలువేయుచు వచ్చిరి. బలుఁ డవ సాన సమయమునఁ బల్కిన యానిష్ఠురంపుఁబల్కులే యాతెగవారి కందఱకు జయనాదమయ్యెను. చందావతుఁడే ముందుఁగా గోటఁ బ్రవేశించుటచే రాజసేన నడుపు నధికారము వానికే చెందెను.

ఉగ్రమాచేసిన తెలివితక్కువవలన మహావీరులుమహాసాహసులు పలువురు నిష్కారణముగ నింధనమొందిరి. బలుఁ డన్నమాటలకర్థ మదియే. ద్వానద్వ్యయ మనగా నొకవిషయముననే రెండుదానములు చేయుట నష్టచతుష్టయ మనగా నాలుగురెట్లు నష్టమని యర్థము నాఁడు మొద లారెండుతెగలకు మితిమీరిన మనస్పర్థపొడమెను.అం దుచే రాజస్థానమునకుఁ దురకలవలనఁ గలిగిన యాపదకంటె వీరి మనస్పర్థలవలన నెక్కుడాపద సంభవించెను.

ఢిల్లీకిని మీవారునకును సంధి

ఒకసారి కార్యనిర్వాహము సేయవలెనని పూనుకొనెనా రాణా యుమ్మాళి చేయవలసినంతపని చేసి యాతండ్రికిం తగిన కొడుకే యని

ప్రఖ్యాతిఁ బడయజాలునుగదా! అతఁడు ఢిల్లీచక్రవర్తిసైన్యములతో నొకసారిగాదు, రెండుసారులు గాదు పదునేడుసారులు పోరాడెను. పోరాడినపుడెల్లఁ దానె జయమునందుచు వచ్చెను. చక్రవర్తియగు జహాంగీరు, ఉగ్రమూమీదికిఁ దనమూడవ కొడుకగు పార్వీజునిబంపెను. కాని యతఁడు ప్రతిపర్యాయము పరాజయమును నొందుటచేవానిని తిరిగి ఢిల్లీకిఁ బిలిపించెను.

ఎన్నిసారు లోడిపోయిననుఢిల్లీచక్రవర్తిసైన్యములిసుకపాతర లవలె తఱుగక మరల రాణామీఁదికి వచ్చుచుండెను. రాజపుత్రసేన లన్ననో యుదయసింగు పరిపాలన మొదలు నిమిషమయిననునూపిరి పుచ్చుటకుఁ దెరపిలేక యెల్లకాలము కలహమే కార్యముగాఁ గ్రమక్రమముగ క్షీణించుచుండెను. అందుచేత యుద్ధము సరిగా జరుగుటకు వీలు లేదయ్యె ఏలయన నోడిపోయినసేన యోడిపోవుచుండఁగాఁ జక్రవర్తిపక్షమున వచ్చెడు కొత్తసేన వచ్చుచుండెను. రాజపుత్రుల పస కడముట్టెను. 1613 వ సంవత్సరమున జహాంగీరు చక్రవర్తిమహా సేనాసమేతుఁడయి మీవారుపై బోవఁదలఁచి యజమీరువద్ద విడిసి ముందుమార్గము సరిగా నుంచుటకుఁ దన రెండవకుమారుఁడగు ఖాజహానును బంపెను. అదివిని యుమ్రా మీవారునకు వినాశకాలము సమీపించిన దని నిశ్చయించుకొనెను. చక్రవర్తి నెదిరించుటకు రమ్మని రాజపుత్రులను బిలువనంప ననేకు లదివఱకేస్వదేశరక్షణముని మిత్తము ప్రాణములు గోల్పోవుటచే హతశేషులగు వీరులు కొలఁది మందిమాత్రమే రాణాయొద్దకు వచ్చిరి.

ఈస్వల్పసైన్యముతోడనే రాణా యుమ్రాకొంతకాలముచక్రవర్తిసేనల నెదిరించి శౌర్యము చూపెను, కాని యెట్టకేలకు దురకలబారికి నిలువలేక రాణా లోబడవలసి వచ్చె. ఈరాణా యెట్లు లోబడెనో యావృత్తాంతము జహాంగీరు స్వహస్తముతో వ్రాసిన దినచర్య

(డయిరి) నుబట్టి తెలిసికొనవచ్చును. అం దిట్లున్నది. "నేను సింహా సన మెక్కిన 9 వ సంవత్సర ప్రారంభమున (అనగా 1314 సంవ త్సరమున) నాకుమారుడు "జగద్దర్వ"ము బిరుదులుగల రాణాపట్టపు టేనుగును భద్రజాతిగజముల మఱి పదునేంటిని బట్టుకొని యొక మంచిదినమున నాకుం గానుకగా బంపె. నేను మహానందభరితుడ నై మఱునాడు జగద్దర్వముపై నెక్కి యూరేగి లెక్కలేని సొమ్మ్ము పంచిపెట్టితిని."

చక్రవర్తిసైన్యములు తనదేశమును నిరంతరము నాశము చే యుటయుఁ దనకుఁ కుడిభుజములట్లు పనిసేయు రాజపుత్రవీరులు రణ భూమిం దెగిళ్ళుటయు నమ్మహావీరుల దారపుత్రాదులు తురకలచే జిక్కి బంధింపఁబడుటయు, విశేషించి తనప్రాణపద మగు పట్టపు టే నుఁగు పరులపా లగుటయు చూచి విహ్వలుఁడై రాణా యుమ్మా తొల్లింటిగర్వమెల్ల డీలుపడి వినయముతోఁ జక్రవర్తికుమారున కిట్లు రాయబార మంపెను. "మీరు నన్ను క్షమియించి చక్రవర్తియను గ్రహమునకుఁ బాత్రుఁడుగఁ జేయుదురేని నేను మీకు లోఁబడుదును తక్కిన రాజకుమారులట్లే నాకుమారుఁడును జక్రవర్తి సేవం జేయఁ గలవాఁడు."

రాణా పంపిన యీసందేశము విని జహాంగీరు మేరమీరినసం తోషము నొంది తన దినచర్యలో నీక్రిందివిధమున వ్రాసికొనెను"ఈ గొప్పకార్యము నాపరిపాలనములోనే జరిగినందుకు నేను పొందినయా నంద మింతిత కాదు అతిప్రాచీను లగు నారాజపుత్రులను వారి రాజ్యమునుండి తరిమివేయవలదని నాకుమారున కాజ్ఞాపించితిని. ఈనా టివఱకు రాణా యుగ్రమాయు, వానిపితృపితామహప్రపితామహులు తమసైన్యములు మిక్కిలి మిక్కిలి శౌర్యవంతములనియుఁ దమదేశ ము పర్వతమయ మగుటచే శత్రుదుర్భేద్య మనియునమ్మి యెవ్వరిని

లక్ష్యము సేయక హిందూస్థానచక్రవర్తి నెన్నఁడుఁజూడఁబోక, యిత రుల నెన్నఁడుఁ దమదేశములో నడుగఁబెట్టనీయక గర్వ భూయిష్టులయి యుండిరి. అట్టిగర్వోన్నతులు నాయదృష్టవశమున నాకాలములోనే లోఁబఱుటచేత నిట్టిసమయము దాటిపోగూఁడదని నిశ్చయించి నాకుమారుని ప్రేరణంబున రాణాను క్షమియించి యతనినిజాగరూకతకోరక్షింతునని స్నేహపత్రిక నొకదానిని వ్రాయించి నాహస్తము మంచిగంధమున నలఁది యాచేతిముద్ర కాగితముమీఁద వేసి రాణాయొద్ద కంపితిని. అట్లు పంపుటయేగాక సుపరిసిద్ధుఁడగు నీరాజపుత్రుని వానిమనసు వచ్చిన తెఱఁగున సగౌరవముగా నాదరింపుమని నాకుమారు నియమించితిని."

అదివఱకే గుండెలుచెదరిపోయియున్న రాణా యీలోఁబడుటవలన మఱింత దుఃఖపడకుండునట్లుచక్రవర్తివానియెడ దయామయుఁడయి యుండెను. జహాంగీరు సహజముగమదగజమువలెపొగరుకలిగి యప్పుడప్పుడు మద్యపానమత్తతచేత మిక్కిలి కూరుఁడై యుండినను కొన్నివేళల జాలిగుండె గలిగి చేఁజిక్కినశత్రువులనైన నత్యంతగౌరవముతోఁ జూచుచుండును. అందుచేత మీవారు రాణా లెవరు స్వయముగ చక్రవర్తినిఁ గొలుచుటకుఁ ఢిల్లీకి బోనక్కరలేదనియునేరాణాయయిన నూతనముగ మీవారు సింహాసనమెక్కినప్పుడు చక్రవర్తి దాని యాధిపత్యముగు స్థిరపర్చుఁ బంపెడు ఫర్మానా రాణాకోటలోనుండి వెలుపలకు వచ్చి పుచ్చుకొనవలసిన దనియు చక్రవర్తిసైన్యమునకు రాణా వేయిగుఱ్ఱప్రుదండుఁ బంపవలసినదనియు జహాంగీరునకు నుమ్మాకు నొడంబడికలు జరిగెను. ఇదియే నుమ్మా కోరిక. సంధియయినపిదప నుమ్మా చక్రవర్తి దర్శనమునకుఁ బోవలసియున్నను వార్ధకముచేత నిల్లు కదలి రాలేనని వర్తమాన మంప జహాంగీరు వానిని క్షమించెను.

చక్రవర్తినీ జూచుట తప్పించుకొన్ననురాణావానికుమారుని దర్శనము చేయక తప్పదయ్యె. అందుచేత నుమాని పాజహాను దర్శన ముకుఁ బోయి వానిమోకాలిమీఁద జేయవేసి తన్ను క్షమింపుమని ప్రార్థించెను. పాజహాను వానిని మన్ననతోఁ గౌరవించి వానిపరివార మునకు గుఱ్ఱములు విలువగల సగలు బహుమానము లిచ్చి పంపెను.

పాజహానుతల్లి రాజపుత్రస్త్రీ యగుటచే నతని శరీరమునగూడ రాజపుత్రకక్తమే ప్రవహించుచున్నందున గాఁబోలు కడుదీనుఁడైముఖ విలాసము డీలుపడియున్న రాజపుత్రప్రభువును జూల బహుకరించెను. ఉమ్రా పాజహానున కెన్ని మన్ననలు చేసినను కొట్టకొనకు ఢిల్లీనుండి చక్రవర్తి ఫర్ మానా వచ్చినప్పుడు కోటవెలుపలకు వచ్చి దానిని పుచ్చుకొన్నం జాలు నొక్క తురకబంచైనామొగవారు దేశమున నుండ కుండఁ జేసెదనని పాజహా నెన్నివిధముల వర్తమాన మంపినను వినక రాణా పాజహానుని యందుగల సుగుణములబట్టి యతఁడు దర్శనము మాత్రమే చేసి వెళ్ళిపోయెను.

ఇదియైన కొన్ననాళ్ళకే రాణాకుమారుఁడు కరుణుఁడు చక్రవర్తి కొలువుసేయుట కజిమోరునకుఁ బోవలసివచ్చెను. అప్పుడుకరుణు నిసభలోఁదన సింహాసనమునకుగుడివైపున దగుపీఠముమీఁదగూర్చుం డఁబెట్టవలయునని జహాంగీరునకు పాజహాను వ్రాసెను. ఆ రాజకుమా రుఁడు మిక్కిలి మొగమోటము గలిగి యెనరితో గలిసి మెల సి.మాటాడక సిగ్గుపడినట్లు సభలోఁ గూర్చుండుచు వచ్చినాఁడని జహాంగీరు తన దినచర్యగ్రంథములోఁ బలుమారు వ్రాసెను. అందరి కంటె నెక్కువ నల్లమందు మద్దతు పీల్చుచు సాయంకాలమునందు హోలీర్డు అనియెడినింగ్లీషువాని నొకనిగూడి నోటిలో నన్నపుముద్ద నయిన బెట్టుకొనుటకు నోపికయుండనట్లు చిడచిడాగి యొడలు తెలి యకుండ దొర్లుచుండ నాషోకులమారిచక్రవర్తి గుణములఁజూచుట

చేతనో మఱియెందుచేతదో తెలియదుగాని యాబాలుఁడు చక్రవర్తి యెంతయాదరించినను దిగులుజెందినవానివలెనే సభలో నుండుచువచ్చెను. షాజహాను వానిని కొంచెము సంతోషపెట్టుటకు పరితిదినము వాని కొక కొత్తబహుమాన మిచ్చుచు, ఆప్పుడప్పుడు నూర్జహాను కొలువునకుఁ దీసికొని పోవుచుండెను. చక్రవర్తిని తన వలలో వేసికొని యతఁడు తనగీచినట్టు దాఁటకుండఁజేసికొని మగని మనస్సునేగాక హిందూస్థానమంతయు నేల గలిగిన యానెరజాణ నూర్జహాను యారాజపుత్రికుమారునకుమంచియేనుఁగ యొకటి గుఱ్ఱ మొకటి కత్తియొకటి బహుమాన మిచ్చెను. అంతియేగాక రతనాలు చెక్కినకత్తులు మేలిమియుంగరములు పారసీకతురగములు ముత్యాల హారములు రత్నకంబళములు సుగ్రంథద్రవ్యములు బంగారుపాత్రలు మెఱదలగు పారితోషికములు షాజహానుఁ డాక్రొత్త సామంతరాజ కుమారునకు విసుగులేక యర్పించెను. అట్లు రాజపుత్రుఁడు బడసిన బహుమానములఁగూర్చి తనగ్రంథమున నిట్లు వ్రాసెను;

"ఆరాజకుమారుఁడు నాసభకు వచ్చినది మొదలు తిరిగివెళ్ళు వఱకు నాకుమారుఁడు షాజహాను డిచ్చిన యైమయేనుఁగులు నూట పదిగుఱ్ఱములుగాక నేను స్వయముగానిచ్చినరత్నములుబంగారు గల గజతురంగములు మొదలగు బహుమానముల విలువ పదిలక్షల రూపాయలు" ఈయల్పబహుమానములఁ జేకొని కరుణుఁడు రాణా యుగ్రమాయు "మీవారురాజ్యపు పరువుముందర పదిలక్షలరూపాయి లననెంత. మనము పోరపాటుపడి నిష్కారణముగ దేశశ్వాతంత్ర్యము తురకల కమ్ముకొంటి" మని తద్దయు విచారించి లోలోపల కుళ్ళు చుండిరి. జహంగీరు సభలోఁ గరుణుఁడుగూడ ముఖవికాసము తగ్గి యుండుటకుఁ గారణ మిదియే సంగభూపాలుని కాలమునుండియు దురకలబారిపడి స్థిమితమెట్టిదో యెఱుంగని మీవారురాజ్యమిది

మొదలు దండయాత్రలు కలహములు లేక సేమముగ నుండు నని సంతోషింపవలసినపని లేదయ్యె. ఏలయన నదిమొదలు మీవారు ప్రభువులు ఢిల్లీచక్రవర్తికి లోఁబడినవారయిస్వాతంత్ర్యముముగోలు పోవుటచేత రాణాకు రాజకుటుంబమునకుఁ గాలక్రమమున ఢిల్లీనుండి వచ్చుబహుమానములు దుఃఖకరములుగ నుండెను. యుద్ధము మానుకొని చక్రవర్తిని గొలుచువారికి యుద్ధపుగుఱములు మహాయుధము లెందుకు; జహాంగీరు రాణాయొక్కయు వానికుమారుని యొక్కయు బ్రతిమూపములను స్ఫటికశిలలతోఁ జేయించి తన యుద్యానవనమునఁ బెట్టించుకొనియె. అవి చూచినవారందఱు చిత్తూరురాజవంశమున కంతకన్న నవమానకరమగు పని లేదని భావించిరి. అది యటుండ రాణాయొక్క మనుమఁడగు జగత్సింగు సమ్మతము ఢిల్లీలోనేయుండి చక్రవర్తి యిచ్చుబహుమానముల కుబ్బి వారినే మెచ్చుచుండెను. జహాంగీ రొకసారి కొన్నిబంగారుబొమ్మలఁ జేయించి రాణావద్దకు వానిమనుమనిచేతనే పంపెను. రాణా యాబొమ్మలఁ జూచి తనయొక్కయు తనకుమారునియొక్కయు బొమ్మలే చక్రవర్తియుద్యానవనములలో దాస్యముచేయునట్లుండి హృదయము నెప్పుడు గాల్చుచుండ నీబంగారుబొమ్మను మాకేమి యానంద మీయఁగలవని విచారించెను. విచారించుటయేగాదు ఈమహాపరాభవము నతఁడు సహింపజాలఁడయ్యె. తొల్లి ప్రతాపరాశియగు ప్రతాపసింగుజీవించియున్న కాలమున వానిచేతికిందనుండి మహమ్మదీయులతోఁ బోరిపోరినతని పరోక్షమునఁ దాను గద్దెయెక్కి సేనలం బురికొల్పి నడపించియప్రతిహతపరాక్రములగు ఢిల్లీచక్రవర్తుల ననేకపర్యాయముల రణరంగంబునఁ బరాజయము నొందించి పావనచరిత్రి యగురాజ్యలక్ష్మిని గోహంతకులపాలు గాకుండఁ జేసి పితృపితామహుల ప్రతిష నిలిపిన తాను నేటికాలమున నిట్లధోగతిపాలయివందులకుఁ దద్దయు సిగ్గుపడి యుగ్రమా యీవిధముగఁ జేసెను.

తనకుమారుఁ డగు కరుణుఁడు చక్రవర్తిసేవ చేసి ఢిల్లీనుండి వచ్చినపిదప నొకనాఁడు మంత్రి సామంతుల నందఱఁ బిలువనంపి కొలువుదీర్చి రాణా వారినందఱఁ జూచి "నాపని యయినది. ఇంక రాజ్య మెంతకాల మేలినను ఢిల్లీచక్రవర్తికి దాసుఁడ నయి యేల వలయును. అ ట్లభిమానము జంపుకొని యేలుట నాకిష్టము లేదు." అని పలికి కుమారునిఁ బిలిచి "నాయనా! కులపరిశిష్టులు నీవు నిలుపఁ దగినవాఁడవు. రాజ్యమునందు నిన్ను బ్రతిష్ఠించెద" నని వానిమొగమున స్వయముగ దన హస్తముతో టీకావేసి పట్టాభిషిక్తునిఁ జేసి యప్పుడ సభవిడిచి కోటవదలి కొంతదవ్వున నున్న సరోవరము పొంతకుఁ బోయి యక్కడ ము న్నుదయసింగు గట్టించిన మందిరమునఁ బ్రవేశించి దలుపుమూసికొనియె. ఆదినము మొద లామహారాజెన్న డు మరలఁ బ్రజలకంటఁ బడలేదు. ఆయిల్లువిడచి యీవలకురాలేదు. అటుపిమ్మట నై దేండ్ల కతఁడు మృతినొంద దహనమునిమిత్తము కొనిపోవుచున్నప్పుడు వానిమృతకళేబరముమాత్రము ప్రజలు చూచిరి.

అదిమొదలు మీవారురాజ్యమునకుఁ గ్రొత్తశకము ప్రారంభమయ్యెను. అంతకు ముం దారాజ్యము ఢిల్లీతో సంబంధము లేక తన కున్నంతవఱకు తృప్తినొంది ప్రజాసౌఖ్యకరముగా నుండెను. కాని మీసంధియైన పిదప నదిగూడ చక్రవర్తిగారి రాజ్యతంత్రపు సుడిగుండములలోఁ బడక తప్పదయ్యెను. అదృష్టవశమున ఢిల్లి మీవారులకు నూతనముగా సంధి జరిగినప్పుడు మీవారు మంచిరాజులచేతిలో బడినందున దాని గౌరవము దక్కె. కరుణునికంటె నెక్కుడు ప్రతాపవంతులు విశేషప్రజ్ఞావంతులు నగు రాజపుత్ర లనేకులు చక్రవర్తి సభలోఁ బెక్కుసార్లు పరాభవము నొందినట్లు చాలకథ లున్నవిగాని గరుణునివిషయ మట్లు లేవు. అతఁడు మీవారును పాలించిన యెనిమిదియేండ్లలో దేశమును జక్కనిస్థితిలోనికిఁ దెచ్చి పాడిపంటలతోఁ

దులతూఁగునట్లు చేయుటయేగాక కొమ్మచేనుఁగులవంటి రాకాజుల కయిన మానములుదక్కని ఢిల్లీశ్వరుని దర్బారులో నొక్కనాఁడయిన నవమానమందక యేపనిఁజేసిన బుద్ధికుశలతఁ జూపి చేయుచు ఢిల్లికి లోఁబడి యే వెలితి లేకుండ నేలెను.

జహాంగీరునకు మీవారురాణాలమీఁద నెందుచేతనో నత్యం తాభిమానము గలిగెను. రాణా కుమారునిఁ జక్రవర్తి తనపక్కను పీఠమువేయించి కూర్చుండఁబెట్టుకొనును. ఈరాణా బంధువులను తక్కిన రాజుల బంధువులకంటె నెక్కుడుగగౌరవించును. జహాంగీరు స్నుత్రుఁడగు షాజహానునకును రాణాతమ్ముఁడగు భీమునకును గాటముగా మైత్రియయ్యెను. ఈభీముఁడు రాణాచక్రవర్తికి గానుకగాఁబంపుసేనకధిపతియై దర్బారులోనే యుండువాఁడు. అందుచేత షాజహాను దానియందలి స్నేహాంబుపెంపున తండ్రితోఁజెప్పి భీమునకు రాజబిరుద మిప్పించి యంతతోఁబోక లోడా యను చిన్నజిల్లాకు వానిని రాజుగఁ జేయించి బహువిధముల గారవించెను. జహాంగీరు కొడుకు ప్రేరణంబున భీమున కనేకోపకారములఁ జేసినకొన్ని నాళ్ళకె యేల మేలుచేసితి నని విచారింపఁ జొచ్చెను.

జహాంగీరునకు నలుగురు కొడుకులు. అందు జ్యేష్ఠుఁడు ఖుసూ రియనువాఁడు తండ్రి నెదిరించి పట్టువడి బంధింపబడి తుదకు చెరసాల లోనే మృతినొందెను. రెండవవాఁడు షాజహాను. ఇతనిమీఁద జహాం గీరు ప్రియురాలగు నూర్జహానున కనిష్టము. అది కారణముగ జక్రి వర్తికి వానిపై నంతయిష్టములేదు. అందుచేత నాతాఁగుబోతు చక్రవర్తి, షాజహానునిఁ దోసివై చి తనమూడవ కుమారుఁడును, తాఁగుబోతుతనమునఁ దనకుజ్జియగువాఁడునగు పార్వీజును దనయనం తరమున జక్రవర్తి యగునట్లు నియమించెను. నూర్జహాను జహాంగీరు నాల్గవ కుమారుఁడగు షార్యారునకు సింహాసన మిప్పింపఁబ్రియ

త్నించుచుండెను. స్థితిగతు లిట్లుండుటచూచి షాజహాను తానురాజ్య మును స్వాధీనము జేసికొను నుపాయము వెదకుచుఁ బ్రియమిత్రుఁ డగుభీమునితోడను, వానిచుట్టము చెలికాఁడు సూక్తవతువంశస్థుఁడు నగు మానసింగుతోడను గట్టియాలోచన చేయసాగెను. ఆకుట్రల నడి యెఱింగి చక్రవర్తి యామిత్రుల నొకచోఁ గలసి యుండనిచ్చి నచోఁ బ్రమాదము వాటిల్లు నని భీముని గుజరాతీదేశమునకుఁ బాల కునిఁజేయు మిషతో నక్కడకుఁ బొమ్మని యాజ్ఞాపించెను. ఈయు ద్యోగము తన కక్కఱలే దని నిర్భయముగఁ జెప్పి యక్కడకుఁబోనని రాజపుత్రసాహస మంతయు మూర్తీభవించినట్లుతఁడు ప్రత్యుత్తర మిచ్చెను. అంతవఱకు వచ్చినతర్వాత నూరకున్నచోఁ దనప్రాణము మీఁదికి వచ్చు ననిభయపడి షాజహాను తండ్రికో ప్రత్యక్షవైరము బూనెను. అత్తరి భీముఁడు మానసింగు మొదలగు సూక్తవతులు, చక్ర వర్తి సర్వసేనాధిపతి యగు మహబత్ఖానుఁడును షాజహానుతోఁ జే రిరి. ఈనడుమ నతికూరుఁ డని పేరు వహించి జనవిరోధి యైయున్న పార్వీజు నెవరో జంపివేసిరి.

జహాంగీరు మహాసేనాసమేతుఁడై తనపై ధ్వజమెత్తిన కొడు కును దండించుటకు బయలుదేఱెను. షాజహాను నెంతో యత్నకరణ శుద్ధియు దయాస్వభావము గలవాఁ డగుటచే రాజపుత్రులు వానిపై నభిమానము గలిగి తత్పక్షము జేరఁజొచ్చిరి. షాజహాను తల్లి మా ర్వారుదేశపు రాజసింగుయొక్క కూఁతురు. ఈకుటుంబకలహమునం దు వృద్ధుఁ డగు గజసింగు తన యల్లునిపక్షము వచ్చునా మనుమని పక్షమువచ్చునా యని లోకులు సందియముపడి దాని పరియవసాన ము ప్రతీక్షించుచుండిరి.

ఎట్లయిన లోకానుభవము గల గజసింగు దూరమాలోచించి న రహతూరుబలముతోఁ గూడి చక్రవర్తిపక్షమునకే వచ్చెను. అ

వ్పుడు జహాంగీరు మితిమీరిన యానందమునొంది సామంతరాజమం డలము నెదుట మానుగారిచేయి పట్టుకొని ముద్దుపెట్టుకొని వానిని గౌరవించెను. అప్పుడు కొడుకును దండ్రిగూడ గాశీపట్టణమునొద్దయు ద్ధసన్నద్ధులయి గలసిరి. ఉభయసైన్యము లొండొరుల దాకుటకె సి ద్ధమైనపుడు చక్రవర్తి యెవరిదురాలోచనమో విని మహావీరుడు నుత్తమకులస్థుడు నగు తనమామగారికి సైన్యాధిపత్య మీయక యంబకదేశపురాజు గజసింగునికంపె తక్కువవాడు నగు జయసిం గున కిచ్చెను. అభిమానధనులగు రహతూరువంశస్థులు తమరాజునకు సైన్యాధిపత్యము లేనిచో గత్తియే ముట్టమనిరి. గజసింగును నిర్భ యముగ దనవారియభిప్రాయముగ జక్రవర్తితో జెప్పి తన సేనందీసి కొని దూరముగ బోయెను. అట్టిసమయమున భీముడు గజసింగు త నతో గలియునేమోయని యాసపడి వానికి బౌరుషము గలుగు న ట్లివిధముగవర్తమాన మంపెను. "రహతూరువంశస్థు లూరకున్నా రేమి? కలసిన మాతో గలియుడు. లేనిచో గత్తిదూసి యుద్ధము చేయుడు" సందేశమున కనుకొనినట్లేప్రత్యుత్తరము వచ్చెను. సంధి గ్ధమనస్కుడగు నాముసలిరాజు భీమునిపలుకులకు రోసముం జెం ది చక్రవర్తి పక్షముజేరి రహతూరులం బురికొల్ప వారువిజృంభిం చి యుద్ధభూమి బీనుగుపెంటలుజేసి యాదినమున పాజహాను నోడిం చిరి. భీముడు రణరంగమునఁ బడి చచ్చెను. మానసింగు గాయపడు టచే రహతూరులు వాని నెక్కడకో మోసికొనిపోయిరి. మహబ్తా ఖ నుడు పాజహాను ప్రాణభీతిచే రణరంగము విడిచి యుదయపురమున కుఁ బారిపోయిరి.

రాణాకరుణుడు తమ్ముడగు భీమునిచేత సమరసంబంధము మానిపింపలేకపోయినను సహజముగ జాలబుద్ధిశాలి యగుటచేమొ దటనుండియుఁ దానుమాత్ర మీకలహమున జోక్యము కలుగజేసికొ

నఁడయ్యె. అతని సంకల్పము చక్రవర్తికిఁ గృతజ్ఞుఁడై యుండుటయే. అట్లు కృతనిశ్చయుఁడయినను జక్రవర్తికొడుకంతటివాఁడు దీనుఁడై తనదేశమునఁ దలదాచుకొనవచ్చినప్పుడు వేరుభంగి నుపేక్షించుట పాడిగా దని శరణుఁడు వానిని గరుణించి సగౌరవముగ నాదరించెను. ఉదయపురసమీపమున నున్న సరస్సులో నొక లంకమీఁద తాఁగా మనోహరమగు మందిరము నొకదానిని కట్టించి మహమ్మదీయులకు రాజపుత్రులకు సంబంధమేమియు లేకుండునట్లు పాజహాను ని వానిసేనాపతి నందు విడియించెను. కరుణుఁ డామందిరమున పాజహానున కేసౌఖ్యమునకు వెలితిలేకుండున ట్లేర్పాటులు చేసెను. అతని కొక్కెము మేడపయి నాటించెను. లోపల స్ఫటికసిలతోఁ జక్రవర్తిఁ పుత్రిన కొక సింహాసనము జెక్కించెను. వేయేల! ఆ హజార మున కెదుట నమాజుసేయుటకు మసీదుగూడ కట్టించెను.

పాణమిత్రుఁడగు భీమరాజు నేలఁగూలుటయు వానిచెలికాఁడగుమానసింగు మిత్రవియోగముచేత జీవితాశ విడిచెనని వినుటయు పాజహాను మనోహరమందిరమునుండి సుఖ మనుభవించుచున్నను వానిమనస్సుమాత్రము స్థిమితము గలిగియుండదయ్యె. మానసింగున కు భీమునకుఁగల స్నేహము లోకాతీతమయినది. భీముఁడు మృతి నొందినచో మానసింగు బ్రితుకనని పతినబట్టెను. అందుచేత మాన సింగుసేవకులు భీముఁడు మృతినొందివార్త వానితోఁజెప్పక దాఁచి పతిదినము పళ్ళెములతో ననేకభక్ష్యములు తెచ్చి యవి భీముఁడే పంపినాఁడని తెలియఁజేయుచు గొంతకాలము గడపిరి. దురదృష్టవశ మున నెట్లో భీమునిమరణవార్త యొకనాఁడు మానసింగునిచెవులం బడియె. పడుటయు మానసింగు దుస్సహమగు మిత్రవియోగమునకు దాళఁజాలక దేహమాస్తాదమస్తకము నిండియున్న యెనుబదిగాయ ములమీఁద పట్టీ నూడఁబెటికి తాను చావకమానునని నేలంబండు కొని పాణముల విడిచెను.

అనంతరము షాజహాను తన కుదయపురమే నెలవుగాఁజేసికొని దేశదిమ్మరియై కొంతకాలమిందు కొంతకాలమందు తిరుగుచు వచ్చెను. ఎంతతిరిగినను లాభములేమిచే షాజహాను స్వలాభముఁజూచుకొని తండ్రితో సంధిచేసికొనుటయే యుత్తమమని యెంచి తాను లోఁబడితినని రాయబారమంపి విశేషించి తండ్రికిఁ జాలనమ్మిక పుట్టుటకు దన యిరువురకుమారులఁ దారా యాశంగజేబులనువారిని తండ్రివద్దకు జామీనులుగఁ బంపెను. మహబత్ఖానుఁడు పేరు తురక పేరు పెట్టుకొన్ననుఁ కులమున రాజపుత్రుఁడే. అట్లగుటచే నతఁడు షాజహానుని విధమున జక్రివర్తికి లోఁబడక సంధికంటె సాహసమే లెస్సయని నిశ్చయించి సూక్ష్మవంతులు మొదలగు కొందఱు రాజపుత్రుల సహాయముగఁ బడసి యే రాజపుత్రుఁడు నెన్నఁడు కలలోనయినఁ జేయఁదలఁపని యొక మహాసాహసమును గావించెను. కుమారుఁడు లోఁబడినపిదప మహబత్ఖాను తొక్కలు తెగిన పక్షివిధమున నొంటిగాఁడయి యున్నవాఁడని గ్రహించి జహాంగీరు వానిపయి ధనాపహరణము జనపీడనము ననుఁ రెండునేరములు మోపి తనయెదుటికి పచ్చియానేరముల కుత్తరము చెప్పుమని వాని కాజ్ఞాపించెను. ఎందునిమిత్తము చక్రవర్తి తన్ను రమ్మనియెనో యాసంగతి పూర్తిగ నెఱిఁగినవాఁడు గావున వెళ్ళుటకిష్టములేక నిదిగో నదుగో యని కొన్ననాళ్ళు జరపెను. సత్వరముగ రాకతప్పదని చక్రివర్తి పట్టుపట్టెను. అటుమీఁద నొకనాఁడు మహబత్ఖానుఁ డైదువేల రాజపుత్ర పరివారముతో వచ్చి శిబిరము జేరినాఁడని చక్రివర్తికిఁ దెలిపెను. ఆసమయమున జహాంగీరు కార్యాంతరమునిమిత్తము కాబూలునగరమునకుఁ బోవుచు సింధునది కుపనదియయిన జీలమును దాఁటబోయుచుండెను. సేనయంతయు ముందు నదిదాటి యావలియొడ్డు జేరెను. చక్రివర్తి నూర్జహాను వారిపరివారములు మాత్రమీవలియొడ్డున గుడారములోనుండి

సందడి తగ్గినతోడనే యేరుదాటఁ దలపోయుచుండిరి. అప్పుడే తెల్ల వాఱుచుండెను. నూర్జహాను తక్కిన యంతఃపురాంగనలతోఁ గలసి యొకగుడారమున నుండెను. చక్రవర్తి రాత్రితాఁగిన సారాయముల యొక్క నిషాయింకను దిగనందున నొడలుమరచి యుండెను.

అంతలో మనుష్యాలయడుగుల యలుకుడు చేతులలోనియా యుధముల చప్పుడులు వానిచెవులకు వినంబడ చక్రవర్తి యులికిపడి దిగ్గునలేచి చూచెను. చూచునప్పటికిఁ దనగుడారమంతయు యమ దూతలవంటి రాజపుత్రసైనికులతోనిండియుండెను. అయిన నతఁడు జంకక ధైర్యము చిక్కబట్టి ఖడ్గముపైఁ జేయివైచి పయికిఁ దీయుచుం డ మహావీరుఁడగు మహబత్ఖానుని మొగము వాని కగపడెను. ఆఖా నుని జూచుటకుఁ గాని వానిపేరు వినుటకుఁగాని యతనికి లేశమిష్ట ము లేనందున యతని ముఖదర్శనము చక్రవర్తి క్రోధమును బెంచెను. అయిన నతఁడప్పటి తనయవస్థను జ్ఞప్తికిఁ దెచ్చుకొని తొందరపడిన గార్యము పాకముతప్పునని మహబత్ఖానుని జూచి "ఓరాజద్రోహీ! ఇదియేమి?" అని యడిగెను. ఆపలుకులు విని మహబత్ఖాను చక్రవర్తి కాళ్ళపైఁబడి యనేకవిధముల దీనాలాపములం బలుకుచు నిట్లనియె. "నాశత్రువులు దేవరవారితో నామీఁద నేరములుచెప్పి నాకు మీ కెడబాటు చేసిరి. అందుచేతనేగదా నేనుకొన్ననాళ్ళకిందటనే మీ శిబిరముఁ బ్రవేశించినను మీరు నామొగముజూడ రయిరి. నాతోఁ బలుకరైరి. ఎట్లయిన దేవరవారిదర్శనముఁ బడయంగోరి యిట్లుచేసితి నిగాని ద్రోహముచేయుటగాదు." అని మొఱ పెట్టుకొనెను. అతని పలుకులు చక్రవర్తి కోగిధ్నా కాదృశ్ధారలయ్యెను. అయినను సమఁ యము గాకపోవుటచే జహంగీరు కోపముదిగమ్రింగి పయికి మంచి మాటలేచెప్పుచు నదను దొరికినప్పుడు మహబత్ఖానుని కొంపఁదీయ వలయునని నిశ్చయించుకొని యతఁడేమన్న నదయేసరి యనసాగెను.

అప్పుడు మహబ్ఖాను చక్రవర్తితో "దేవా! మీరు పట్టపుటేనుఁగు పైనెక్కి సామంతరాజులకు సైనికులకు దర్శన మీయవలసిన సమయము వచ్చినది. మీరగపడకున్న వారందఱు కళవళపడుదురుగదా! కావున నేనుఁగు నెక్కుఁ"డన మనవిచేసెను. చక్రవర్తి సరేయని తనదుస్తులు తొడుగుకొనుటకు పరిక్కగుడారములోనికి వెళ్ళివత్తునని చెప్పెను. అక్కడికి వెళ్ళినా చక్రవర్తి యిఁక దనకు దక్కక నూర్జహాను చేతిలోఁ జిక్కిపోవుననియుఁ దనపన్నినపన్నుగడ లన్నియునిష్ఫలము లయి పోవుననియు శంకించి మహబ్ఖానుఁడు దేవరవారు దుస్తులిక్కడనే తొడుకొనవచ్చునని చెప్పెను.

జహాంగీరు వానిమాట కడ్డముచెప్పక యక్కడనే దుస్తులు వేసికొని బయలుదేరుటకు గుఱ్ఱమెక్కెను. అప్పుడు మహబ్ఖానుఁడడ్డమువచ్చి "స్వామీ! గుఱ్ఱమెక్కుటకంటె నేనుఁగెక్కుట మంచిది. ఏనుఁగెక్కినచో నందఱకు మీరగపడుదురు. అది నిరపాయము కావున దాని నెక్కుఁడగు"నని పలికెను. అప్పుడు జహాంగీరు తన యేనుఁగుపయి నెక్కుఁదలఁప రాజపుత్రులు వాని మూవటివానిం జంపిరి. అప్పుడు మహబ్ఖాను చక్రవర్తినిఁ దన యేనుఁగుపైనెక్కించి యిరుప్రక్కల ఖడ్గపాణులగు నిరువురు రాజపుత్రులను గావలిపెట్టి తన శిబిరమునకుఁ దీసికొనిపోయెను.

ఆశిబిరముచుట్టు మెఱయుచుండు రాజపుత్రులను మహబ్ఖాను. కావలి వేసి జీలము నదిమీఁద నున్నపడవల వంతెన నూర్జహాను పాలఁబడకుండఁ గాపాడుటకు మఱి రెండువేల రాజపుత్రులను నియమించెను. మహబ్ఖాను తన్ను ఖయిదీగాఁ బట్టుకొనియెనని తెలిసికొనినను చక్రవర్తి కాలముదప్పివచ్చినప్పు డేమిచేయం గలమని యూరకుండి "నాసారాబుడ్డి కావలసినప్పుడు సారా యందిచ్చు నేవకుని నాకిచ్చినారుగదా తక్కిన ప్రపంచమేమయిన నాకేమి" యని సరిపెట్టుకొని యక్కడనే హాయిగ నుండెను.

చక్రివర్తిపట్టమున నున్న జనములో ధైర్యము సాహసముగ లది నూర్జహానొక్కతియె చక్రవర్తికి జరిగిన భంగపాటు వినినతోడ నే నూర్జహాను పిరికిపడక నిరుపేదవాని వేసము వేసికొని చిన్నసవారి నెక్కి యాడంబర మేమియు లేకుండ నావలియొడ్డుఁ జేరుటకు బయలు దేరెను. చక్రవర్తి శిబిరమువెంట వచ్చిన పేదరా లెవ్వతెయో పోవుచున్నదనుకొని వంతెనగాఁచు రాజపుత్రులామెను నిర్భయముగఁ బోవనిచ్చిరి. అట్లు నిరపాయముగ నావలియొడ్డు జేరి సేనాపతులను సామంతులను రావించి వారి పాలుమాలినతనమునకు మూర్ఖతకు గట్టిగఁ జీవాట్లు పెట్టి చక్రివర్తిని విడిపింపకున్నచో నందఱి ప్రాణములఁ దీయింతునని బెదరించెను.

పరాక్రమవంతుఁడగు నొకతురకజోదు రోసముఁ దెచ్చుకొని చక్రవర్తిని విడిపించుట కారాత్రి యత్నించెనుకాని వానియత్నము నెరవేరదయ్యె. మరునాఁడుదయమున నూర్జహాను స్వయముగ నేనుఁగు నెక్కి కత్తియు విల్లు నమ్ములు చేఁబూనితన సేనలం బురికొల్పికొని మహాబఖ్తానునిఁ దాకుటకు రాఁబోవుచుండెను. అప్పుడు రాజపుత్రులు పడవల వంతెనఁ గాల్చి వారిని రాకుండఁజేయ వారు పాటిరేవులందిగి రాఁజొచ్చిరి. రాజపుత్రులు వారిపై శరవర్షంబులు గురియించియు తుపాకిగుండ్లఁ బ్రియోగించియు నూర్జహాను సేనల నురుమాడి నీటనున్నవారిని నీటను మెరకనున్న వారిని మెరకను జంపిరి. కొందఱు ప్రవాహవేగమున కొట్టుకొనిపోయిరి. అన్నిగండములను గడపి దరిజేరినవారిని కత్తులతో నటికి చంపిరి. మహాబఖ్తానుఁడు వాని రాజపుత్ర సైనికులు విజయము సంపూర్ణముగ నందిరి. కానియా తనిజయము చిరకాలము నిలువదయ్యె. ఏలయన నూర్జహాను పౌరుషంబు లగుచేతలు చేయలేక పరాభవము నొంది యాగడుసుపోకడ లంబోయి కార్యము సాధించుకొనియె. ఆమె నిర్భయముగ మహాబ

ఖానుని శిబిరముఁ బ్రివేశించి నాభత్ఁతోపాటు ననున్నఁగూడ ఖయిదీగాఁ జేయుమని యాతనింగోరెను. మహబ్ఖాను మిక్కిలి యుబ్బిపోయి సరేయని యూరకుండెను. అది సందుచేసికొని యామె సేనాధిపతులమనస్సుల విరువనారంభించెను. అదివరకే ఖానుయొక్క యనుచరులలోఁ గొందఱతనిగర్వమును జూచి వానిని ద్వేషించుచుండిరి. కొందఱు వాని రాజపుత్రిపక్షపాతమును జూచి కడుపుమంట గలిగియుండిరి. అందుచేత నూర్జహాను పన్నుగడ లవలీలగ వారిమతములఁ దిరిపెను. కొన్నిదినము లామె ఖానుశిబిరములోనుండి యెట్టకేలకు చక్రవర్తిఁ జెరనుండి విడిపించి స్వతంత్రునిఁ జేసెను. అప్పుడు ఖానుఁడు రాజపుత్రసైనికులు భగ్న మనోరథులై తమయవివేకమునకుఁ జింతించుచుఁ దొలఁగి పోయిరి.

ఈనడుమ మీవారు రాణా పరలోకగతుఁడయ్యెను. కరుణుని కుమారుఁడగు జగత్సింగు తండ్రిపరోక్షమున రాజ్యప్రతిష్ఠితుండై యెప్పటియట్ల షాజహానుతో నెయ్యముఁ బాటించుచుండె. జగత్సింగు రాజయినపిదప షాజహానుఁడు కొన్నిదినము లుదయపురమున వసియించి యుండెను. అత్ఁడక్కడ నుండఁగనే జహంగీరు చక్రవర్తి కాశ్మీర దేశమునందు దగ్గుబాధచేతఁ గాలధర్మము నొందెనని వర్తమానము తెలిసెను. షాజహానుఁడు సరోవరమధ్యమున నున్న మేడలో నున్నప్పుడె రాణా మొదలగు సామంతరాజులు తమకొత్త చక్రవర్తి దర్శనము ముందుగఁ జేసి కానుకలు సమర్పించిరి. షాజహానుఁడు సింహాసన మెక్కుటకు ఢిల్లీకిఁ బయనమయి పోవునపుడు మీవారు రాణాకు వెనుక వానియొద్దనుండి తీసికొనిన యయిదుజిల్లాలను మరలవానికిచ్చి వెలలేని కెంపొకటి బహుమానమిచ్చి యవసరమయిన పక్షమునఁ జిత్తూరుకోట బాగుచేసికొని యుపయోగించుకొమ్మని సెలవిచ్చి యుదయపురము వెడలెను.

జగదీశ్వరుఁ డగుఢిల్లీశ్వరునిపుత్రుఁ డుదయపురమున నుండినట్లు రెండుమూడానవా ళ్ళిప్పటికిఁ గలవు. షాజహానుని డాలొకటి, కుసుంబావర్ణముగల వానితలపాగయొకటి. ఈతలపాగ షాజహానుఁ డుతనతలమీఁదనుండి తీసి రాజపుత్రిలిచ్చిన శిరోవేష్ట మొకటి ధరియించెను. మొదట చుట్టినప్పు డెన్నిమడత లున్నవో యన్నిమడత ల నిప్పటికిఁ గలిగి చుట్టినట్లున్నది. జగత్సింగు బుద్ధిశాలియయి యిరువదియాఱు సంవత్సరములు రాజ్యముచేసి చక్రవర్తి యనుగ్రహమునకుఁ బాత్రుఁడయి కాలము గడపె. షాజహాను తక్కిన సంస్థానములకంటె మీవారు నెక్కుడుదయతో నాదరించుటచే నారాజ్యము పాడి పంటలు గలిగి వర్ధిల్లెను.

మొదటిభాగము-సమాప్తము.

రాజస్థాన కథావళి

రెండవ భాగము.

మారువారురాజుల చరిత్రములు

ఈవలకు మీవారు సంస్థాన ప్రభువుల చరిత్రములు తెలుపఁబడినవి. ఇఁకమీఁద మారువారు సంస్థాన ప్రభువులలోఁ గొందఱి చరిత్రములు సంగ్రహముగా దెలుపఁబడును. రాజపుత్రులు సత్కుల ప్రసూతులు శౌర్యరాసులు నగుటచేత నెట్లయిన నమ్మహావీరులనురప్పించి తమ కొలువులో నిలుపుకొనుటయే మొగలాయి చక్రవర్తులకుముఖ్యసంకల్పమయి యుండెను. ఆసంకల్పము సంపూర్ణముగనెరవేరుచునే వచ్చెను. ఎట్లన దమరాజులచేత రాయబారులుగఁ బంపఁబడికొందఱు రాజపుత్రులును, దమరాజులతో కలహమాడి దేశమునుండివెడలఁగొట్టఁబడికొందఱు రాజపుత్రులును, నేదో యుద్యోగమునసంపాదించుకొనుటకుఁ గొందఱు రాజపుత్రులును వచ్చి చక్రవర్తిం గొలచుచు వచ్చిరి. చక్రవర్తికి వారిపై నభిమానముండుటకుఁ గారణమిది; రాజపుత్రులు తమస్వజాతివారితో బోరవలసి వచ్చినను సరే తదితరులతో బోరవలసి వచ్చినను సరే యుద్ధమున భయమన మాటనెఱుఁగక మడమఁదిరుగక తమ్ము నమ్మినవారిం జెరుపక పగతుం గెలుతురు. గెలువఁజాలని యెడ ప్రాణములు విడుతురు. యుద్ధములులేక దేశము

నెమ్మదిగా నున్నపుడు డిల్లీకోటలోఁగాఁపురముండి యారాజపుత్రులు చీటికి మాటికి నెవరితోనో గయ్యమునకుఁ గాలుదువ్వుచు గర్వోన్మత్తులై యెల్లప్పుడు నేవో గొడవలు సేయుచునే యుండువారు వారు చక్రవర్తికి లోఁబడి వంగి సలాముచేసి వినమ్రులై యుండినను దైవవశమున నేదో కోపకారణముగలిగినప్పుడుతమయెదుటి వాఁడెంతవాఁడైనను సరే సరకుఁగొనక సభాసదులతోసభలోనేగలహింతురు. సభాసదులతో ననేల యొక్కప్పుడు నల్లమందు మద్దతు మత్తుచేతనొక్కప్పుడు క్రోధాతిరేకముచేత వారొండలు మరచి తమ్మునిపోషించుచక్రవర్తినే సంహరింపఁ జూచెడువారు. రాజపుత్రులిట్టి యుగ్రస్వభావులని యెఱింగియే చక్రవర్తులు తరుచుగా వారిని బట్టణములోబ్రత్యేకముగా నొకస్థలమందు విడియించి సాధ్యమయినంతవఱ కితరులతో సంబంధము లేకుండఁ జేయుచు వచ్చిరి. అట్టులుంచినను వారిమూలమున సంభవించు కలహము లంతము నొందవయ్యె.

షాజహాను చక్రవర్తియైన కాలములో నతని కొలువునజగజట్టియగు నుమ్మాయ్ను రాజపుత్రుఁ డొకఁడుండెను. అతఁడురహతూరు వంశస్థుఁడు. మాగువారు సంస్థాన ప్రభువగు గజమహారాజుపెద్దకొడుకు జ్యేష్ఠుఁడగుటచే నతండు యువరాజై తండ్రికిచేదోడువాదోడుగ నుండవలసినదే, కాని సహజముగ మహా క్రోధస్వభావులగుతన దేశప్రజలకు బంధువులకుఁ గూడ నతఁడు మిక్కిలి దుండగుఁడైభయంకరుఁడై మెలంగుటచే రాజ్యభ్రిష్టుఁడయ్యె. అతఁడు బాల్యమునుండియు దుండగులు దుస్వభావులు దుర్మనులు నగు నల్లరిపిల్లలనువెంటబెట్టుకొని ప్రజలకెంతయు బాధనుగలిగించుచు వచ్చెను.

కొంతకాలము బాధలు పడిపడి ప్రజలెట్టకేలకు వానియాగడములకు సహింపఁజాలక గజమహారాజువద్దకువచ్చి "దేవా! మీకుమారుని దేశమునుండి బారదోలినగాని మేము బ్రతుకఁజాలము. మన కెవ

ైన శత్రువులున్నవఁటమున వారివిూఁదికి మవసేనల నడపించుటకు
విూఁకొడుకు కడుదిట్టరియే కాని యేశత్రువులు లేనప్పుడు పౌజలనేఁటి
తండు శత్రువులుగానెంచి చంపుచున్నాడు. ఇతని కతమున బ్రజలుకం
టినిండ నిదుర కడుపునిండ కూడునెఱుంగరు. ఇతఁడు దేశములోనున్న
యెడల పౌజలు గాఁపురము సేయఁజాలరని విజ్ఞాపనము జేసిరి. గజమ
హారాజు కొడుకునవులోనుంచఁజాలకపోవుటచేపౌజాభిమతమునకంగీ
కరించి మంత్రులను సామంతులను బంధువులను పురోహితులనుసేనా
పతులను బిలిపించి నిండుకొలువుదీర్చి కుమారునిరావించి యందఱియె
దుట వానిని రాజ్యభ్రష్టునిఁ చేసినట్లు శాసనమువ్రాసి దేశమునువిడిచి
తక్షణమే పోవలసినదని యాజ్ఞాపించెను. ఉమాపియు దేశమువిడిచి పో
వువారు చేయవలసిన విధముగ నల్లబట్టలు కట్టుకొని నల్లనిడాలుమూఁ
పుసదాల్చి నల్లనికత్తి చెఁబట్టుకొని నల్లజీనువేసిన నల్లగుఱ్ఱముపైనెక్కి
యందఱివద్ద సెలవుపుచ్చుకొని యాశలెల్ల వదలుకొని జన్మభూమి
విడిచి దేశాంతరములకుం బోయెను.

రాజకుమారుఁ డెంతదుష్టుఁడైన నతండు వెళ్ళినదినము దుర్దిన
మేయని దేశస్థులందఱు విచారించిరి. ఆరాజకుమారునితోఁ ననేక సా
మంతరాజపుత్రులుగూడ బయలుదేరి వానిసేహ్నాహమునుబాయలేక
దేశము విడిచిపోవుటచేరాజకుటుంబమేగాక బంధుకుటుంబములన్నియు
దుఃఖనిమగ్నములయ్యెను. అట్లు వెడలి యుమాపియనంబులఁ జేసి
చేసి యాగ్రానగరంబునకుఁ బోయి షాజహానుని సందర్శించివానింబ్ర
సన్నుని జేసికొని తనకథ వానికెఱిఁగించి తనతండ్రినిశిక్షించితన్ను మ
రల మాపువారునకుఁ బంపుమని ప్రార్థించెను. షాజహానునకు నలుగు
రు కొడుకులుండిరి. వారతి దుండగులై మాటిమాటికినొండొరులతోఁ
గలహించుచువచ్చిరి. దుర్వినయముగల కొడుకులవలన గలుగుబాధ
లు షాజహాను స్వయముగ ననుభవించుచుండుటచే గజమహారాజుకూ

డ తనకొడుకు కతమునకెంతబాధ పడియుండునోయనియూహించివా
ని కేసాయమును జేయనని చెప్పి "కావలసినయెడల నావద్ద కొలువుం
డుము నేనొకయుద్యోగ మిచ్చెద"నని పలికెను. గత్యంతర మేమియు
లేకపోవుటచేనా రాచబిడ్డఁడు మంచిదని వానికొలువున గుదిరెను.కుదిరి
న కొలఁదికాలముననే వానిని మూడువేలసైనికుల కధిపతినిజేసిరావు
బిరుదమునిచ్చి నాగూరు తొలూకా వానికిముఖాసాగా నిచ్చిపలువిధ
ముల నాదరించెను.

ఉగ్రమాకుఁ జిన్ననాఁటినుండియుయుద్ధమే యభిమానవ్యాపార
ము. అదిలేనినాఁడు వేఁట పరమప్రీతికరము. ఈరెండును లేకకడుఘనిం
డ తిని చక్రవర్తికొలువులో నిరర్థకముగఁ గూర్చుండుటయుఁ బ్రతిదిన
ము దర్బారులలోనికిఁబోవుటయునచ్చటమితిమీరిన మొగలాయిమ
ర్యాదలు నడుపుటయు రాచవిందులకుఁబోయి యొదిగియొదిగియుండు
టయు భోగముబోటుల యాట్లఁ జూచుటయు బాటలు వినుటయు
మొదలగు పనులన్నియు వానికి మిక్కిలి నసహ్యములుగ నుండెను.
హాయిగా నడవులలోఁ దిరుగుచు సెలయేటినీళ్ళు దాగుచుయడవిపం
దిని దఱుముట పెద్దపులినిజంపుటమరలనెన్నఁడయిన తనకుఁగలుగునా
యని యూటలూరుచునతడక్కడకొంతకాలముగడపెను. ఒక్కనాఁడు
షాజహాను నింపుకొలువుదీర్చి కూర్చుండి యుమ్రాసభలోకనఁబడక
పోవుటచే నతఁడేడని సభాసదుల నడిగెను. సభలోనివారెవ్వరికిఁగ
మనిరి. ఎవ్వరితోడం జెప్పకుండ నతఁ డాగ్రానగరము విడిచిపోయెగా
వలయునని యెలవారు నూహించిరి అనంతరము రెండు వారములుగ
డచుటయు నొకనాఁడా రాజకుమారుఁ డెప్పటియెట్ల సభకరిగిషాజహా
నుని కంటఁబడియె పడుటయుఁజక్రవర్తివానిపై నలిగి "మావద్ద సె
లవుగైకొనక యెవ్వరితో నొక్కమాటయయిన జెప్పక యెందరుగు
దువో తెలియక యేలపోయితివి. నీకు గొప్ప జరిమానావేయదలచు

చున్నార" మని కఠినముగా బలికెను. "నేను వేటకుఁబోయితినిక త్తి యేతప్ప వేరుధనము లేనివానికి ధనదండనవిధించుట యేమిలాభ" మని నిర్భయముగ నతఁడుత్తరము జెప్పెను.

ఈపలుకులు చక్రివర్తి యలుకను రెండురెట్లుగఁజేసెను.తరువాత నమాత్యికొలువు విడిచి తనబసకుబోయినకొంతసేపటికి పాజహానుని సైన్యములకుఁ బ్రతిమాసము జీతములు పంచిపెట్టునట్టి యుద్యోగస్థుఁడు సలబత్ఖానునతఁడు పోయి "చక్రివర్తిగారు నీకు జరిమానా వేసిరి. ఆధనమిమ్ము" అని యడిగెను. "జరిమానాకాదు చిల్లిగవ్వయేని నే నియ్యనని చెప్పు" మని యుమాత్యి యతిగర్వముతో బ్రత్యుత్తర మిచ్చెను. మాటమీఁద మాటవచ్చుటచే నిరువురు తీవ్రముగ సంభాషించి యొండొరులను నిందించి యధిక్షేపించి తిరస్కరించుకొనిరి. కోపావేశమున నుమాత్యి సలబత్ఖానుని దన యింటనుండి వెడబట్టి యావలకు గెంటెను. ఖానుతద్దయుఁ గంపితుఁడై రాజపుత్ర నిపొగరెక్కిన నణచవలయునని కసిబూని చక్రివర్తి కడకుఁబోయి "స్వామీ! యాదుగాత్ముఁడు మీయాజ్ఞనుధిక్కరించెను. నన్నేగాక మిమ్మునుగూడ నవమానించె" నని యొకటికి పదిబన్ని చెప్పెను. అప్పలుకులువిని చక్రవర్తి కాలరుద్రుఁడై యుమాత్యిని తక్షణము దోడ్కొనిరమ్మని యొకబంటునంపె. వాఁడును పరుగు పరుఁగున వగర్చుకొనుచు వచ్చి పిలుచుటయు సరేయని యుగ్రమూర్తివ్రమైన యొక ఖడ్గము జేతబూని చిన్నసూరకత్తి మొలలోదోపుకొని యేటుతిన్న బెబ్బులివలె చక్రివర్తి యెదుటికిం బోయెను. అప్పుడు చక్రవర్తి కొలువులో ననేక రత్నస్థగితమైన వినాణపు నగిషీలతో నిండి సొంపుల నింపు స్ఫటిక సింహాసనముమీఁద గూర్చుండి కోపారుణిత నేత్రుఁడై రాజపుత్రుని రాక కెదురుచూచుచుండెను. సలబత్ఖాను గద్దెయెదుట నిలువంబడి రాజపుత్రుఁడు గావించిన దుర్వినయమును దౌర్జన్యమును

గంతమెత్తి తన యేలికతోఁ జెప్పుచుండెను. రాజపుత్రుఁడాపలుకులు విని మితిమీరిన బిట్టులుకం బట్టఁజాలక "సూర్యవంశము నందు పుట్టిన సుక్షత్రియుఁడను నేను గోమాంస భక్షకుఁడైన యీకఱకు తురకచేతవంచింపఁబడుదునా" యని లోఁదలంచిచక్రవర్తిగద్దె చుట్టునున్న సామంతులను సరదారులను గడచి సలబత్ఖాను వద్దకు బోయి యందఱు నివ్వెరపడునట్లుఖడ్గమునెత్తి యొక్క యేటునయూఖానుని నేలంగూల్చెను. సభాసదులందఱు రిచ్చపడి యేదిసేయుటకుం దోఁచక యుండ నంతలో రాజపుత్రుఁడు నరసింహమూర్తివడువున లోకభీకరుఁడై యుచితానుచితము లెఱుంగక చక్రవర్తిం దెగటార్ప వలయునని వానిపై ఖడ్గమువిసరెను. అదృష్టవశమున ఖడ్గముపాజహానునకుం దగులక స్ఫటిక స్తంభములలో నొకదానికిం దగిలి విరిగిపోయెను. అప్పుడు సభాసదులు భయసంభ్రమాకాంతులైరి. చక్రవర్తియొక చిన్నగుమ్మమున నంతఃపురమునకుం బారిపోయి యెట్లో ప్రాణమును దక్కించుకొనియె.

రాజపుత్రుఁడు ఖడ్గపాణియై పిచ్చియెత్తిన మదపుటేనుఁగు విధమున సభామందిరమున విచ్చలవిడిగా దిరుగుచు మిత్రుఁడనక శత్రుఁడనక కత్తికందిన వారినందఱఁ దెగటార్పఁజొచ్చె. పరిభయకాలరుద్రునివలె నున్న వానియెదుట నెవ్వరు నిలువఁజాలరైరి. ఎట్ట కేలకు వాని మరఁది వానిచేసిన పరాక్రమంబుల మెచ్చుకొనుచు మిత్రుఁడు వోలెచల్లని మాటలు జెప్పుచు వానిదాఁపునకుంబోయి యల్లన చేతిలోని కత్తిలాగి యొక్కపోటుఁ బొడిచి వాని నేలంగూల్చెను. దారుణమయిన గాయముతగిలియు రాజపుత్రుఁడు కొనయూపిరి యున్నంతవఱకు సభాసదులకు దేరిచూడ శక్యముగాక యుండెను. ఆదినమున నమ్మాత్రిచేత నైదుగురు మొగలాయి దొరలు నిహతులైయుండిరి. అయిన నుగ్రావృత్తాంత మంతతో ముగియలేదు. ఈరాజకుమారుఁ

డు పాదుషా కొలువులో మృతినొందెనని వానిసైనికులు విని రోషవి
హ్వాల చిత్తులై కిందుమీదుగానక యెరిబట్టలు కట్టుకొని యాయు
ధపాణులై దర్బారు పరివేశించి నేలం గూలియున్న తమ దొరం
జూచి రెట్టించిన యలుకతో సింగంబులట్లు విజృంభించి యడవిలో
వృక్షములు నరికినట్లు మొగలాయిబంట్లను నరికి నేలయంతయుర క్త
ముతో జారునట్లు చేసిరి. ఆసభాభవనములోని స్తంభములు జూచు
వారికి నాఁడుజరిగిన చర్యలు నేటికైనజ్ఞప్తికి వచ్చుచుండును.

అట్లనేకులఁబరిమార్చి యావీరసైనికులు పలుగాయములంజెం
ది తమస్వామిఋణము దీర్చుకొని నేలనుగూలిరి. అనంతరము దర్బా
రున జరిగినవృత్తాంత మంతయు నుమాభార్య విని కొందఱు పరిచా
రకులతో సభా భవనముం బ్రవేశించి తననాథుని శవము వెదకి యా
నవాలుపట్టి సేవకులచే దాని మోయించుకొని శ్మశానభూమికరిగి
భర్తృసహగమనము జేసెను.

నాఁడు రాజపుత్రులు సభాభవనములఁ జొచ్చినద్వారము షా
జహాను మూసివేయించి మఱల నెన్నఁడు తెరువనీయలేదఁట. అక్క
డగోడకలుగులలో నొకకాలసర్పము వసియించి యెవ్వరి నాదారిని
నడువనీయదని లోకులు చాలకాలము జెప్పుకొనిరి. నారిమాట నిశ్చ
యమేయయ్యెను.ఆగ్రానగర మింగ్లీషువారి స్వాధీనమైనపిమ్మట రమా
రమి నూరేండ్లకిందట నొక యింజనీరుదొర యాగోడం బగుల
గొట్టించెను. అక్కడ పామున్నది. ఆగోడజోలికి పోవద్దని పురవాసు
లు చెప్పిననువినక యాదొర పగులగొట్టింప నొకకలుగులోనుండి
యొక మహాసర్పము బయలుదేరి దొరగారి కాళ్ళసందునం బడెను.
కూలివాండ్రు భయభ్రాంతులై చెల్లాచెదరైరి. అదియేమి అదృష్ట
మోకాని పాము దొరగారి నేమియుఁజేయఁజాలక వానిచేఁ జచ్చెను.

ఈకథనిక్కడముగించి మరియొకవీరునిచరిత్రము దెల్పెదను.

ఉమాజితమ్మ్రోడగు రాజా జస్వంతుఁడు మారువారు నేలుచుండ కుంపావతి వంశస్థుఁడు అసోఫుసంస్థాన పరిభువగు ముకుందదాసను రాజపుత్రిఁడు మిక్కిలి ప్రసిద్ధుఁడై జస్వంతుని కొలువులో నుండెను. వానిసాహస మెఱిఁగి యట్టివానిని విడిగ నుండనియ్యగూడదని పాజహాను కొడుకగు నౌరంగజేబు చక్రవర్తి వానిని బలవంతముగ రావించి వానికనిష్టమయినను దనసభలో నుంచుకొనియె. ఒకనాఁడు చక్రవర్తి తనయొద్ద కేదో వర్తమానమంప ముకుందదాసు నిర్లక్ష్యముగఁ బ్రత్యుత్తరమిచ్చెనఁట. అది సహింపక యౌరంగజేబు మహాకంపితుఁడై తక్షమే యారాజపుత్రిని నిరాయుధునిజేసి పెద్ద పులిబోనులో బారవేయుఁడని యాజ్ఞాపించెను. ఆవైచిత్ర్యమును జూచుటకుఁజక్రవర్తియు వాని పరివారమును నొకచోట జేరిరి. రాజపుత్రిఁడు బోనులోవిడువఁబడెను. బెబ్బులి యాశూరునింజూచి కనులెఱ్ఱజేసి తోకయాడించుచు ముందుకు వెనుకకు దిరుగఁజొచ్చెను గాని వానిమీఁదికిం బడఁజాలదయ్యె. పులికన్నులకంటె నల్లమందు మద్దత్తుచేత రాజపుత్రిని కన్నులు మిక్కిలి యెఱ్ఱబడి యుండెను.

అట్లు నిరాయుధుఁడై కొంతసేపుబోనులో నిలిచి ముకుందదాసు బెబ్బులిం జూచి "ఛీ! తురకపులీ రాచపులిమీఁదికి రావేమే" యని బిగ్గరగా భలికెను. ఒక్కనిమిసమువరకు బెబ్బులియు రాజపుత్రిఁడు నొండొరులం రెప్పవాల్పక జూచుకొనిరి. ఏమిజరుగునో యని చూపరులు నిశ్చేష్టులై యుండునంతలో వ్యాఘ్రిము తలవంచుకొని బోనులో వెనుకపక్కకుఁబోయెను. అదిచూచి ముకుందదాసు చక్రవర్తి వంకదిరిగి "చూచితిరా! మీపులి నామీఁదికిరాఁజాలక తోకముడిచినది. బెదురుచున్న శత్రివును సంహరించుట రాజధర్మము గాదుకావున నేనీ వ్యాఘ్రమును జంపక విడితి" నని కంఠమెత్తిపలికెను.

జన్మమధ్యమున నట్టిమహాద్భుతమెన్నఁడు గనివిని యెఱుంగక పోవుటచే నౌరంగజేబు లేనిషంతోషము కొంత తెచ్చిపెట్టుకొనిముకుందదాసును బోనులోనుండి బయటికి రావించి వానికి బహుమానములుకుప్పతిప్పలుగనిచ్చి "అసాధారణమగు నీపౌరుషధనమునుస్వీకరించి నీకుంబ్రితిష్ఠతేఁగల కొడుకులున్నారా" యని యడిగెను. ఆపలుకులకు ముకుందదాసు "మీరు మాయిండ్లకుఁ బోనీక మమ్మ్ము చిరకాలము మీకొలువులోనేబడవేసి నిలుపుచుండఁగ మాకు సంతాన మెట్లు గలుగఁగల" దని నిర్భయముగ బత్యుత్తరమిచ్చెను. ఆదినము మొదలు ముకుందదాసు పులిదొరయను పేరంబరఁగెను.

ఈతని రెండవసాహస కార్యము చక్రవర్తి కుమారులలో నొకనితో వివాదము సంభవించినప్పుడు చేయఁబడెను. రాజపుత్రుల లోమిక్కిలి కష్టమైన గుఱ్ఱపుదాడొకటికలదు. అదిచేయువారికిహాని కరము చూచువారికి భయంకరమునై యుండును. రౌతుగుఱ్ఱముమీదనెక్కి యదినిండుదౌడు తీయుచుండఁగ దానినొక చెట్టుకొమ్మక్రింద నుండిపరుగెత్తించి గుఱ్ఱమునాపకుండగనే యతఁడు చెట్టుకొమ్మను పట్టుకొనవలయును. ఇట్టిమహాసాహసమును చేయఁబ్రియత్నించి మీవారు రాజపుత్రుఁడొకడు ప్రాణములఁగోలోల్పొయెనఁట. ఈపని సేయునప్పుడు సాధారణముగ నెట్టిశూరుఁడయినను గుఱ్ఱముమీదనుండినేలఁబడనివాడుండడు. ఈవిద్యలో ముకుందదాసు నిరుపమాన ప్రజ్ఞగలవాడు. అట్లగుటచే నౌరంగజేబు కొడుకులలో నొకడీచిత్రగతుల జూడవేడుక పడి యీపనిని సేయుమని వానికి వర్తమానమంపెను. దొమ్మరివానినో గారడివానినో బిలపించి చక్రవర్తిపుత్రుఁడు విద్యలు సేయమన్నాడని యుఁ దనకుఁ జాల గౌరవభంగము గావించెననియుఁ గోపించి ముకుందదాసు ముప్పొద్దు తిని గూర్చుండి పనిపాటలులేనిసోమరిపిల్లవానియెదుట నేనా నావిద్యజూపించుట యని యభిమానముజెంది "నేనుకోతినిగా

ను నావిద్యలు జూడవలసిన పట్టమున నాఖడ్గము తళతళ మెరయుచున్న ప్పుడు చూడవలసినచోట జూడవచ్చు"నని యాబాలునకు వర్తమా నమంపెను. ఆవార్తదెచ్చినవాడు ముకుందదాసుపలుకులు తూచదప్ప కుండ నబ్బాలునకు విన్నవించెను. విన్నవించుటయు నతండు తండ్రి తో జెప్పియతని పొగరడంపదలచి యాకాలమున జక్రవర్తికిలోబడ క తిరుగుబాటుజేసిన సిరోహిప్రభువగు సూర్తానునులోబరచుకొనిరావ లసినదని ముకుందదాసున కానతిచ్చెను. అట్లెయనిముకుందదాసుబయ లువెడల వానియనుచరులగు రాజపుత్రులును వెంటజనిరి. కానిసూర్తా ను వసియించుకోట యాపులిదొరకును, వానియజమానుడగు నౌరం గజేబునకును సాధ్యముకానిదియు వాని ఫిరంగి డెబ్బలకు సరకుగొనని దియునైయుండె. అచలఘురని దానిపేరు. అనగా చలనములేనిది యని దానియర్థము. సూర్తాను కోటవిడిచిబయటికివచ్చి యుద్ధమెన్నడు సేయక లోపలనే చిరకాలము డాగియుండెను.

అట్లు కొంతకాలముండి శత్రిభయము పోయినదనుకొని యా సూర్తానొకనాడు రాత్రియజమాను ప్రాంతమున నున్న కొండనడుమ వేటకువచ్చి యొకచెట్టుక్రింద నిజపరివార సమేతుడై నిద్రించుచుండె ను. అక్కడకు శత్రివు లెవ్వరు రాజాలరని నమ్మి పర్వతముఖద్వార మున నొకజోదును గావలియుంచి రాజుతోపాటు పరివారముగూడ గా ఢనిద్ర జెందెను. అట్లు కొంతసేపు నిద్రించి సూర్తానుమేలుకొనిమం చమునిమీదనుండి లేవబోవగా నతనికాలు సేతులతనికి స్వాధీనము గాక పోయెను. ఎవరో యెట్లోవచ్చి తన తలపాగాతోనే తన మంచమున కే తన కాలుసేతులు తనకుదెలియకుండ నెవరో గట్టిపెట్టిరని యతడప్పు డు తెలిసికొనెను. తెలిసికొని కన్నులు తెఱచి చూచునప్పటికి తన య నుచరుల విగ్రహములు గాక మున్నెన్నడు చూడని క్రొత్తవిగ్రహము లు గానబడెను. ఇదియేమని కలవరము పడుచుండ మాగువారురాజు

ల యుద్ధపు కేక మేఘగర్జనమువంటి గంభీరస్వరముతో వానిచెవులంబడె
ను. ఆధ్వనివిని సూర్తానుయొక్క పరిచారకులు దిగ్గునలేచి మేలుకాంచి
యాయుధపాణులై చూచునప్పటికిఁ గావలివాఁడు చచ్చి పడియుండెను
రాజుబంధింపఁబడి శత్రుహస్తములజిక్కెను. వానిచుట్టు యమదూతల
ట్లు శత్రుయోధులు గ్రమ్మికొనిరి. వారినడుమ ఖడ్గపాణియై పులిదొ
ర నిజముగా బెబ్బులియట్లు బొరయజొచ్చెను. సూర్తానుయొక్కయను
చరులు తమయేలికను విడిపించుటఁ బ్రయత్నములుసేయుటఁ జూచి
ముకుందదాసు వారల కిట్లనియె. "మీరాజు ప్రాణములు నావేతనున్న
వి. అతని విడిపింపఁ బ్రయత్నించి మీరు నాపైకి గవియుదురా యి
ప్పుడే మీదొర చచ్చెనని నమ్ముఁడు. ఆప్రయత్నము మానుకొందురా
మీరాజు చెక్కుచెదరక మరల మీకడకు వచ్చు. మీతోఁజెప్పకుండ
తీసికొనిపోగూడదని మీరు మేలుకొనునట్లు కేకలువేసితినిగాని రహస్య
ముగ దీసికొని పోఁజాలకఁగాదు. కావున మీప్రయత్నము మానుఁడు.
ఆపలుకులు విని వారు వివేకులై యూరకొనిరి. తొల్లి పృథ్వీరాజు
మాళవరాజుం జెరపట్టి తెచ్చినవిధమున ముకుందదాసు సూర్తానుం
బట్టుకొని తనమొగటి యజమానుఁడగు రాజాజస్వంతసింగున కప్ప
గించెను. జస్వంతసింగు తక్షణమే సూర్తానుము ముకుందదాసుని వెంట
బెట్టుకొని చక్రవర్తివలన నేయపాయము లేకుండ జేసెదనని సూర్తా
నున కెన్నో బాసలుచేసి యౌరంగజీబువద్దకుఁ బోయెను. చిరకాలము
నుండి దొరకక మొగలాయీసేనలకు ముప్పుతిప్పలు పెట్టిన సిరోహీ
రాజువచ్చెననివిని యౌరంగజీబు వానిం దనయెదుటకు రప్పింపుమని
యానతిచ్చె. ఇరువురు సేనాపతులు సూర్తానకుఁ జెరియొక ప్రక్క
నిలిచి వానిం గొలువునకు దోడ్కొనివచ్చి యెదుటనిలువంబెట్టి చక్ర
వర్తికి సమస్కరింపు మనిరి. రాజపుత్రుఁడు కన్నులమలు ముడిచి
రోషాయత్తుఁడై "నేనా సమస్కరించుట. నాప్రాణము చక్రవర్తి

చేతులలో నుండినను నుండుగాక! నా గౌరవము నా చేతులతోనే యున్నది. ఈవరకెన్నఁడు నేను మనుష్యమాత్రునకు వంగి నమస్కరించి యెఱుఁగ. ఇఁకముందు నమస్కరింప" నని ప్రత్యుత్తరము చెప్పెను. ప్రక్కనున్న సేనాపతులిద్దరు బలపంతపెట్టి వానిచేత నమస్కారము జేయింపవలయునని యూహించిరి కాని యతఁడు జస్వంత సింగుయొక్క సంరక్షణమునం దుండుటచేతను జత్వంతసింగుమాట యనిన జక్రవర్తికిఁ జాలగౌరవముండుటచేతను తెగించి వారేమియుఁ జేయఁజాలరైరి. దండము పెట్టింపక పోయినచోఁ జక్రవర్తియేమనునో బాధించిపెట్టించినచో జస్వతసింగేమనునో యనుభయమున సేనాపతులు వేరొకగడసుపోకడ పోఁదలఁచి చక్రవర్తి కూర్చుండిన గదికి రెండవప్రక్కనున్న దొడ్డిదారిని దీసికొని లోనంబ్రవేశింపుమనివాని కానతిచ్చిరి. ఆదారిం బోవునప్పుడైన సూర్తాను తలవంపక తప్పదు గదా! యదియే తలవంచి చక్రవర్తికి నమస్కరించినట్లు భావించుకొనవచ్చునని యాసేనాపతు లూహించిరి. కానిసూర్తానుఁ డావులించిన పేవులులెక్కపెట్టువాఁడగుటచే వారుపన్నిన యాకుటిలను గ్రహించి తలుపువద్దకుఁబోయి ముందుగా తల దూర్చక కాళ్ళలోపలికిబెట్టి యాగది ప్రవేశించెను. అదృష్టవశముచేత నప్పుడౌరంగజేబు రాజపుత్రుని గౌరవాసక్తికిని వానిపెంకితనమునకును గోపించుటకు మారు వినోదమునొంది సూర్తానును క్షమించి వానికిఁ గొన్ని గ్రామములు ముఖాసాగా నిచ్చెను. ఆముఖాసా పుచ్చుకొన్నచో జక్రవర్తికిదాను కప్పముగట్టవలసివచ్చునని శంకించి సూర్తానిట్లనియె "స్వామీ దేవరవారు నాకెన్నియిచ్చినను నా యచలుషురుకోటకవి సమానములు కావు. కాబట్టి నాకోటనాకు దయచేయుము" అనవు డౌరంగజేబు కప్పముమాటఁ దలపెట్టకయే వానికోట వానికిచ్చెను. పులిదొర పట్టి తెచ్చిన యారాజపుత్రుఁడు తనకోటకుబోయి తలవంచి యొకరికెన్నఁడు నమస్కరింపకయే కాలము గడపెను.

ఔరంజీబుచక్రవర్తి- మార్వారురాజగు రాజా జస్వంతసింగు మీఁద మనస్సులో మిక్కిలి యీర్ష్యవహించి యుండెను. ముకుందదాసు కుక్కవలె జస్వంత సింగునెడ విశ్వాసము గలిగియుండి యెప్పటికప్పుడతని కంటికిరెప్పవలెఁ గాపాడుచు పలుసారులు గొప్పయపాయములనుండి వానిని దప్పించెను. ఆయపాయము లన్నిఁటికంటె నెక్కువయిన యపాయమొకటి జస్వంతున కొకసారి సంభవించెను. అదియేదియన జస్వంతునకు దయ్యముపట్టెను. కష్టపడి దానిని ముకుందుఁడు వదలించెను.

ఉదయసింగు మహారాజు కుమారుఁడగు ప్రితాపసింగు మీవారు నేలుచుండిన కాలమున మఱియొక యుదయసింగు మారువారు రాజ్యము నేలుచుండిరి. అతనికి మూటరాజాయని రెండవపేరుగలదు. అనగా లావురాజని యర్థము. ఆతని తండ్రి మహాపరాక్రమశాలి. అతఁడు తండ్రికడుపున చెడఁబుట్టి యక్కరునకు లోఁబడి ప్రితిష్టజంపుకోని యిమువదియేమగుర కన్యలం బెండ్లియాడి భోగపరాయణుఁడై నిరంతర మంతఃపురములో నివసింపుచు వచ్చెను. ఆరాజు మనము నమ్మినటకువీలులేనంత లావుగానుండుట సంస్థానములోనున్న గుజ్జుమేదియువానిని మోయలేకపోయెనఁట. అందుచేత నతఁడు తనబంధువులగురహితూకులతోఁ గలసి యుద్ధమునకుఁ బోవుటకు వీలులేక యాడువాండ్రతో గోడిగంబు లాడుచుండవలసివచ్చెను.

ఈలావురాజు తనరాజ్యములోనున్న యొక బ్రాహ్మణునికూతురునుజూచి యతిసుందరియగునామెను మోహించి యామెనుబలిమినిదన యంతఃపురమునకు దీసికొనిపోవ నిశ్చయించెను. ఆబాలికతండ్రి రాజునెన్నో విధముల వేడుకొనెను బెదిరించెనుకాని యవియన్నియునిరర్థకములయ్యెను. మరణమువల్లగాని బిడ్డమానము దక్కదని బ్రాహ్మణుఁడు నిశ్చయించి తనముద్దుకూతురును ఖడ్గముతో ముక్కముక్కలుగ నరికి

చితిపేల్చికాల్చిరాజునకు ఘోరశాపము బెట్టి యామంటలో దానుగూ డ దుమికి యగ్నిహోత్రిన కాహుతియయ్యె. అప్పుడతడిచ్చిన శాప మిది. "నేనే సత్యవంతుఁడనగు బ్రాహ్మణుఁడ నయితినేని యీదు రాత్మ్మఁడగు రాజీగడియ మొదలుకొని మూడుసంవత్సరముల మూడు మాసముల మూడుదినముల మూడుగడియలలో మృతినొందునుగాక. నేమృతినొంది యీదినము మొదలు బ్రహ్మరక్కసునయి యీయూరి చెరువువద్ద నుండెద" బ్రాహ్మణుని యాదారుణకృత్యమువినియారాజు బెంగబెట్టుకొని క్రమక్రమముగ కృశియించి బ్రాహ్మణుఁడేర్పరచినకా లమునకే మృతినొందెను. రాజాజస్వంతసింగు లావు రాజని పేరుపడిన యాయుదయసింగుని మునిమనుమడు. ఈరాజు తనవద్దనున్న యుద్యో గస్థులలో నొకని కూతును మోహించి యామెనొడంబరచి తనముత్తా త మోహపరవశుఁడై చెడియెననుమాట మరచి బ్రహ్మరాక్కసుఁడున్న సంగతి యెఱుఁగక యాచెరువుగట్టునసే పిశాచాలుం దానురాత్రిక లసికొనునట్లు సంకేతమేర్పరచు కొనెను. సంకేతము మరచిపోక రాత్రి వేళ యిరువురకక్కడకలసికొనిరి. కాని సౌఖ్యమునకుమారు వారికిదుఃఖము ప్రాప్తించెను. జస్వంతసింగు తనవలపుకత్తియను మక్కువమెయి గాగలింపఁబోవ వారిరువురినడుమ నొకభూతమువచ్చి నిలిచెను. రాజా భూతముతో బోరదలఁచెను. కాని వెంటనే స్మృతియెఱుఁగక నేలంబడి యె. పిశాచాలి దారిని ప్రియురాలు పోయెను. పిదపనతఁడు కొంతతడ వునకుఁ దెప్పిరిలి యింటికిబోవ దనవెన్నంటి యెవడోవచ్చుచుండినట్లు మాటిమాటి కతనికి నొడలు జల్లుమనియెను. తరువాత సయిత మతఁ డొడక్కడకుబోయిన నేపనిచేయుచుండిన వెనుక నెవరోవచ్చునట్లె కాన బడుచు వచ్చె. పిమ్మటఁ గొన్ని నాళ్ళకతనికి మతిచెడిపిచ్చియెత్తెను. చె ఱువుగట్టు నాశ్రయించి యుండిన బ్రహ్మరాక్కసుఁడు రాజుం బట్టుకొ నియెనని ప్రజలు చెప్పుకొనసాగిరి. మహారాజుగారి దయ్యము విడల్చు

టకు దేశమంతటనుండి మంత్రివేత్తలు బ్రాహ్మణోత్తములు వచ్చి ధూపములువేసి జపములుచేసి మంత్రములజదివి యెన్నోప్రయత్నములు సేయ నెట్ట కేలకు బ్రిహ్మరాక్షసుఁ డిట్లుపలికెను. "నేనొకబ్రహ్మరాక్షసుఁడను ఈరాజును బట్టినమాట నిజము మఱియొక రెవరయిన మనుష్యుఁడునాకు లభించినగాని నేనువీనిని విడచిపోను. రాజు ముఖ్యమంత్రిలలో నెవఁడయిన నాకు గావలెను." జస్వంతసింహునకు ముకుందదాసుకంటె ముఖ్యమంత్రి లెవ్వరు లేరు. అతఁడు మంత్రివైై రాజునకు రాజనీతి నుపదేశించుటయే గాక సేనాధిపతియయి రహతూరు వంశపుదొరలను రణరంగమునకు నడిపించెడు నధికారము గౌరవము గలిగియుండెను. అందుచేత నీభారమునతఁడే పూనవలసివచ్చె.

ముకుందదాసుఁడు వెనుకొనక ముందరికివచ్చి రాజునువిడిచి భూతముతన్ను బట్టు కొనుట కిష్టపడిన పక్షమున దానాకష్టము ననుభవింతునని విస్పష్టముగ జెప్పెను. బ్రిహ్మరాక్షసుఁడందు కొడంబడియె. అప్పుడు మంత్రివేత్తలొక గిన్నెలో నీరువోసి యాగిన్నె మూడు సారులు రాజుతలచుట్టుఁ ద్రిప్పి దానిని ముకుందదాసుచేతికిచ్చిరి. ముకుందుడొక చుక్కయైన మిగల్చక యానీరు దాగివెను. వెంటనే దయ్యము జస్వంతసింగును వదలి ముకుందుని పట్టుకొనియెను. ఆదినము మొదలు ముకుందునివంటి రాజభక్తుఁడు కృతజ్ఞుఁడు లోకములో లేడని జనులు జెప్పుకొనిరి. కాని ముకుందుఁడే పెనుభూతము నేత మితిలేని బాధలపడియెనఁట. ఆకారణముచేతనే యతఁడు మరణకాలమున తనకుమారుని బిలిచి "నాయనా! మాకువారురాజునకు మంత్రిగానుండి నేబడిన సౌఖ్యము జాలును. నీవీ దినము మొదలు మంత్రిగా నుండవద్దు. మంత్రులమైతిమా రాజునకువచ్చు యాపదలన్నియు మనమే భరింపవలయు." అని హితోపదేశము చేసెను. ఆహితోపదేశమును వాని కుమారుఁడు మన్నించి పితరు ననంతమున

మంత్రిపదమును పడలుకొనియె, అదిమొదలు చంపావతి వంశస్థులగు రాజపుత్రులు మారువారు దేశమునకు మంత్రులగుచు వచ్చిరి.

జస్వంతసింగు

మారువారు సంస్థానమునకుజాడ్పురము రాజధాని. మారువార నునది మరువారను శబ్దము చెడిపోయి పుట్టినది. మరువారనగామరణ భూమియని యాభాషలో నర్థము మీవారు రాజ్యమునకుఁ బడమట నున్న దేశమునకంతకు మరువారనుపేరుచెందుచున్నది. ఆదేశములో నెడలేని యిసుకయెడారులునిర్జలస్థానములు నిస్సారభూములువిశేషము గనుండుటచేత దానికి మరువారను సార్థకనామము గలిగినది. జాడ్పు రము గాక బికనీరు జసల్మీరు మొదలగుననేకచిన్న సంస్థానములు గూడ నీమారువారులోనే జేరియుండును. అయిననుమరువారుశబ్దము జాడ్పురము రాజధానిగఁ గలసంస్థానమున కేముఖ్యముగఁజెందుచున్న ది. ఈదేశమధ్యమునందే యజమీరులోఁ బుట్టిన లూనీయనునది ప్రవ హించుచున్నది. దీనిపొడవు నూటయేబదిమైళ్ళు. మరువారుదేశము నేలునిట్టి రాజులు రహతూరువంశస్థులు క్రీ॥ శ॥ 1193 సం॥ నందు మహన్మదుగోరీ కోహణవంశస్థుడగు పృథివిరాజునుజయించిడిల్లీనాక్ర మించుకొని మరుచటిసంవత్సరము మరల హిందూస్థానముదండెత్తిక న్యాకుబ్జము నేలుచుండిన రహతూరువంశస్థుఁడగుజయచందుర్పై యు ద్ధమునకు బోయెను. జయచందుర్ఁడు పరాజితుఁడై మృతినొందెను. అతని యనంతరము వానిమనుమ లిద్దఱు కొంతకాలమచ్చటనుండి తురకల దాడికోర్వలేక తమపిత్రపితామహార్జితములగుగంగాతీరమ్మే

త్రిములు విడిచి రెండువండలమంది యనుచరులంగూడియెం దేని సుఖ
ముగ బ్రితుకఁదలంచి వెడలి వెడలి కొంతకాలము తిరిగితిరిగియూరా
జనందనులు లూనీనదీతీరము జేరి యచ్చట రాజ్యము స్థాపించిరి తరు
వాత నూటయేఁబది సంవత్సరములవఱకుఁ దద్వంశస్థులచరిత్రము రా
జ్యములో స్థాపించినవారి ప్రారంభదశ లెట్లుండవలెనో యట్లుండెను.
అనగా వగ్గరరాజులతో సంబంధబాంధవ్యంబులు జేసికొనియుబలహీ
నులతో బోరిగెలిచియు సాగినప్పుడు దోహముచేసియుజుట్టుపక్కల
రాజ్యముల గలుపుగొని యీవంశస్థులుపసిద్ధులయిరి. ప్రప్రథమమున
వారికి మండూరునగరము రాజధానిగనుండెను. అటులుండకొంతకాల
మునకు జోడాయను నతఁడుజాడ్పురమును గట్టించి రాజధానిగజేసికో
నియెను. అదినానాఁటికి ఝూడ్పురమనిపసిద్ధికెక్కెను. చాలకాలమువ
ఱకు మారువారు రాజులు దేశచరిత్రములోనంతగాబ్రసిద్ధికెక్కలేదు.
డిల్లీచక్రవర్తియగు హుమాయూను రాజ్యభ్రష్టుఁడైయీమారువా
ఱలో దిరుగుచుండ నప్పటి జాడ్పురరాజగు మాల్దేవుఁడు పాపము
వానికి నిలువనీడయైన నొసఁగక దేశమునుండి తరిమెను. వానిమనుమ
డగు శూరసింగు శూరుఁడైయక్బరుచక్రవర్తికిహితుఁడైయుండుటం
జేసి యాచక్రవర్తి వానిం దనశత్రువులమీఁదికప్పుడప్పుడుపంపుచు
వచ్చెను ఆశూరసింగు కుమారుఁడె మున్నొకసారి జహాంగీరునకు విప
త్సమయమున సహాయముచేసినగజుఁడు. ఆగజునికుమారుఁడే రాజనీతి
విశారదుఁడగుజస్వంతసింగు. ఈజస్వంతసింగుడిల్లీచక్రవర్తులగుషాజ
హాను ఔరంగజేబులకాలములలోనుండి యాకాలపుదేశచరిచరిత్రనం
దుజాల ప్రసిద్ధిగాంచెను. 1658 వ సంవత్సరమున షాజహానుచక్రవర్తి
ప్రబలమైన వ్యాధిచేత పీడితుఁడయ్యెను. అతని వలువురు కుమారులు
తండ్రి చనిపోవువఱకైన వేచియుండలేక యతఁడు జీవించియుండగనే
సింహాసనమునకై బోరిడిరి తండ్రి చక్రవర్తియైన కాలమున నీన

లువురునాలుగురాజ్యములు నేలుటకుఁ దండ్రిచేత నధికారముపొంది పరిజలిచ్చినకప్పుసొమ్మంతయుఁ నొకరినొకరు గెల్చుటకొఱకు సేన లంగూర్చుటకే వినియోగించిరి. షాజహానుపుత్రులలో జ్యేష్ఠుఁడు దారాయనువతఁడు. ఇతఁడు తండ్రివద్దనే యుండెను. రెండవయతఁడుషుజా. ఇతఁడప్పుడు బంగాళమున బరిపాలించుచుండెను. మూడవయతఁడౌరంగజీబు ఇతఁడు దక్షిణదేశమును బాలించెను. నాలుగవవాఁడు మురాదు. ఇతఁడు గుజరాతునేలుచుండెను.తండ్రిరోగపీడితుఁడైచావు మూఁద నున్నవాఁడని విని ముందుగ రెండవకొడుకగు షుజా తానే హిందూస్థానచక్రవర్తినని దేశమంతటఁ జాటబంచి తనపేరుతో నా ణెములు ముద్రింపించి మహాసైన్యముం గూర్చుకొని తనయన్నయగు దారానూఁదికి యుద్ధసన్నద్ధుఁడై పోయెను. కడపటివాఁడగుమురాదు వానికంటె ఘనుఁడై తానేచక్రవర్తినైతినని తన దేశమున జాటబంచి తనపేరగూడ నాణెములువేయించి విశేషించి సూరతునగరముదోఁచు కొనియు ప్రజలవద్దనుండి యాఁబులక్షలరూపాయిలు బలిమిఁదీసికొ ని సేనలంగూర్చుకొని బయలుదేరెను కానియౌరంగజీబు మొదటినుం డి టక్కరితనమున మహాపండితుఁడగుటచేఁ దనకు పరిపంచసంబంధమే మియులేనట్లు వైరాగ్యమభినయించి తక్కినసోదరులప్రయత్నములె ట్లు పరిణమించునో చూచుటకు గాఁబోలు కొంతకాల మూరకొనెను రోగపీడితుడగు ముసలిచక్రవర్తియు జ్యేష్ఠకుమారుఁడగు దారాయు నాసమయమున దగుసహాయము జేయగలసహాయులు రాజపుత్రులేయ ని గ్రహించి ముందుగా షుజామీఁదికి విశ్వాసపాత్రుఁడైన యంబర సంస్థానాధిపతియగుజయసింగును పంపిరి. సార్థకనాముఁడగు జయసిం గు యుద్ధమున షుజానోడించి వానిధనమును ఫీరంగులను గొల్లపెట్టి త రిమెను. షుజా యోడిపోయినతోడనే యౌరంగజీబు మురాదుతోగల సి దారాతో బోరవలయునని నిశ్చయించుకొనితనకురాజ్యమక్కరలే

దనియు మురాదును సింహాసనమెక్కించి పిమ్మట దానుషోరై మక్కా లో జీవయాత్రి గడపుదుననియు మూకుడగుమురాదునకునమ్మికపు ట్టబలికి వానిసైన్యమును దనసైన్యముతో గలిపికొని యన్న మోదికి దండువెడలెను.

ఈవార్త వారిరువురు కలియకముందెదారావినిజస్వంతసింగున కుసైన్యాధిపత్యమిచ్చి వారిరువుర మోదికింబంపెను. వీరరసావతాపుల గు తనరాజపుత్రిసైనికులను కాలకింకరులవంటి మొగలాయిబంట్లను గూర్చుకొని జస్వంతసింగునర్మదానదీతీరమున విడిసెను. అప్పటికౌరం గజీబుమురాదులసైన్యములు గలియలేదు. ఆతరుణమెటోగి వెంటనే జస్వంతసిం గౌరంగజీబుసైన్యమునడచినచో బిమ్మటగోరలుదీసిన పా మునుగొట్టినటు మురాదునవలీలగ నోడింపవీలుగలిగియుండును. అట్లు వేరువేరుగ నిద్దఱనుదాకక జస్వంతసింగుగరోవ్నాత్తుడై యిద్దఱనుజేరి యొకసారిగెలిచి శ్రమపడనేల? ఇద్దఱుగలసినను మనమవలీలగ వారిని గెలువగలము. ఇద్దఱికొకొక్కసారి జయించుటయెయెక్కువపరిశ్రమయని వీరాలాపములాడుచు సోదరులిరువురుగలిసికొనువఱకు నూరకయుండె ను. వానిగర్వమే వానింజెరిపినది. ఈరాజపుత్రిడిట్లుదాసీనుడగుట చే నౌరంగజీబుమురాములుగలసికొనిరి. జస్వంతసింగువద్దనున్నతురక సైనికు లౌరంగజీబువద్ద లంచములుగ్రహించియో పరికితనముచేతనో యుభయులు గలిసినతోడనేరణరంగము విడిచిపారిపోయిరి. కానిజస్వం తసింగువద్ద నుక్కుతుకులవంటి ముప్పదివేలరాజపుత్ర సైనికులుండు టచేత నతడించుకేనియుభయమండకనిశ్చలుడై వారిందాకనిశ్చయిం చునెను. తనసేన యల్పమైనను శత్రువుల గొప్పసేనతోబోరి పాణ ములువిడుచుట రాజపుత్రినకు బండువుగదా! జస్వంతుడుమూబూన ను తనగుట్టమునెక్కి చేతబల్లెముబూని నిర్భయముగసేనలంబురికొల్పు కొని పగతురపై గవిసెను.

ఆసంకులసమరంబునఁ బదివేలమంది తురకలు పదునేడువందల మంది రహతూరు రాజపుత్రులుమఱియు ననేకులుతక్కినరాజపుత్రులు ప్రాణములువిడిచి సమరరంగమునలంకరించిరి. ఔరంగజేబుసురాదులు పరాజితులైవెన్నిచ్చిపారిరి. జస్వంతసింగువానిగుఱ్ఱముగాయముల తో నిండిరక్తస్నానముచేసినట్లుండెను. సమరమున మిక్కిలియలసిపోయి జస్వంతసింగుచేజిక్కినమృగమునుజారవిడిచి యాకలిచేమలమల మాడుసింగమునిధమున నసహాయులై పాఱిపోవుచుండినచక్రివర్తికొడుకులం దఱిమిబట్టికొనలేక యూరకొనెను. అందుచేత నౌరంగజేబుసురాదులు పరాజితులయ్యి చెదరిపోయిన తమమూకలనుగ్రిమ్మరగూర్చుకొని యదివఱకే మిక్కిలిపరిశ్రాంతులైన రాజపుత్రులనువెండియుదాకిరి. అత్తరి నిలిచియున్న యెనిమిదివేలమందిరహతూరులలోనాఱువందలమంది దక్క తక్కినవారందరు వీరస్వర్గమున కథితులైరి. జస్వంతసింగు సంపూర్ణముగ బరాజితుఁడై హతశేషులగునాఱువందల రహతూరులతో రాజధానికిం బోయెను.

ఈజస్వంతసింగు మహారాజుయొక్క పట్టపుదేవి మీవారురాజుల యాడుపడుచు. అందుచేతఁ బ్రితాపమున నగ్నిసిఖలనుబోలిన సంగుఁడు ప్రితాప్పుఁడు మొదలగుమహావీరుల నెత్తురామెశరీరమున బ్రివహించుచుండెను. ఆవీరపత్ని తనభర్త తురకలకోడిపోయి ప్రాణభితిని బరతెంచి కోటలోఁ జొరబడుటకు వచ్చుచున్నాడని విని హృదయమునకోర్చిరోషంబులు సందడింప "మహారాజుగారు పరాజితులై వచ్చుటకంటె రణమునుండి మరల రాకపోవుటయే ప్రతిష్టాకరముగనుండునుగదా!" యనిపలికి యట్టిపిరికిపందనుగోటలోపలికి రానీయగూడదని కోటతలుప్పులు మూసివేయించెను. ఆమెరోషమునకు జస్వంతసింగు మిక్కిలి యక్కజపడి నేను మొదట శత్రివులను సంపూర్ణముగ గెలిచితిని. పిమ్మట దైవవశమున శత్రివులసైన్య

మఁలు మొండగుటచేఁ బరాజయము నొందవలసివచ్చె. ఓడినను గౌరవమును జంపుకొన లేదు. రణరంగమున నుండగలిగినంత సేపుండి పగతుర కోపథమునకు బలియాము గలిగినంత మందినిచ్చి నిలువ శక్యముగానప్పుడు బయలుదేరివచ్చితి"నని యెన్నో తెఱంగుల నతఁడు తనదేనిత్తో విన్నవించుకొన్నను నామెపట్టినపట్టు విడువక "మీరు నాకుభర్తగానుండఁ దగరు. చిత్తారుమహారాణా వారి యల్లుఁడింత నీచముగనెన్నఁడు బ్రివర్తింపఁడు మీకునహజముగ బరాక్రమము లేకున్నను శౌర్యరత్నాకరులగు మీపుట్టినింటివారితో వియ్యమందిన కారణమునన్నైన నెక్కుడురోషముఁ జూపవలయు. వేయేల? పగతురబొమువవలయు లేదా ప్రాణముఁవిడువవలయు. ఇవి రెండేమానవంతులకు పద్ధతులుగదా?" అని కోపావేశమున నొక మాటను, వెంటనే తనపరిచారికలంబిలిపించి ఓసీ నాభర్తగారు మృతినొందినట్లె గావున కట్టియుండెచ్చిచితిపేల్పుడు రాజకన్యకకుచిత మైనమార్గముననుసరించెదనని యభిమానవశమున నొకమారును, మఱియు నప్పుడే ముఖనిరీక్షణముఁ మార్చి కెందామరరేకులవలె కను లెఱ్ఱజేసి శూలమువంటిపలుకులనాతని నొప్పించి యొకమారును, నోడలెఱుంగని దానివలె భాషింపజొచ్చెను.

శత్రిబాణములకంటె నెక్కువదారుణములగు పట్టపుదేవిప లుకులచేతఁ జాలనొచ్చి యెట్టకేలకామె యనుమతిబొంది జస్వంతసిం గుకోటలోఁబ్రివేసించెను. కాని యభిమానధనమగు నారాజపుత్రిక యాపిరికి మగనిమొగము జూడనని కొన్నిదినములు తలుపులు మూసికొని తనయంతఃపురమునసేయుండి వానిదర్శనమునకు బోవదయ్యె. అంతటనావార్తవిని యామెతల్లిబిడ్డవద్దకుఁబోయి భర్తపై గోపింపకుమని పలువిధముల నామెకు బ్రితిమాలి "అమ్మా! నామాటవిను ము ఈయుద్ధమున గలిగినశ్రిమ నివారణమైనతోడనే నీభర్తమరల

గొప్పసైన్యముం గూర్చుకొని యౌరంగజేబునుగెల్చి పోయిన తనగౌరవమును మరల సంపాదించుకొని నీమెప్పునొందఁ గలఁడు అంతవఱకువాని కనుగ్రహించి యోపిన యుపచారముచేయు" మని మందలించి భర్తసన్నిధికిం బంచెను.

మానవతులగునిట్టిస్త్రీల భర్తలు సోదరులు మాఁపలోకము లెత్తివచ్చినను మడమదిరుగక పోరుదుఁగన్నచో నేమియాశ్చర్యమున్నది? ఇట్టియంగనలున్నచోట పిరికిపందలకైనను బౌరుషము పుట్టునుగదా? రాణిచూపిన యీపౌరుషము పైకిదుర్వినయముగ దోఁచినను జస్వంతసింగునకుమహోపకారము చేసెను. ఔరంగజేబు మురాదులుకలసి దారా నోడించి తండ్రియగు షాజహానును జరసాల లోనునిచి తమమీఁదికి మరల మహాసైన్యముతోవచ్చుచుండిన షుజానుదండించుటకై బోవుచు "వెనుకటి మాటలుదలంపక మాకు వచ్చిసాయము చేయనలయును. మీరు మేము నిప్పటినుండి పరమమిత్రులుగనుందు" మని జస్వంతసింగునకు జాబువ్రాసిపంపిరి.

జస్వంతసింగు సరేయనియొప్పుకొని మిత్రుఁడుగానేయుండి యౌరంగజేబునకుఁ జేతనైనంత యపకారము చేయదలఁచియతనిసిబిరము బ్రవేశించిషుజాకిట్లనివర్తమానమంపెను. ఔరంగజేబు సేననుముందుప్రక్కనీవుదగుల్కొందువేనివెనుకప్రక్కనేనుదాకెద. అట్లువర్తమానమంపి జస్వంతసింగు తనమాటందప్పక నిలుపుకొనియె. ఎట్లన ఔరంగజేబు సేనలలో వెనుకభాగము దీర్ఘపర్యాణములచేత నలసియుండనీరాజపుత్రుఁడు వెనుకప్రక్కఁజేరివారివద్దనున్న సమస్తవస్తువులదోఁచుకొనియౌరకులొంకెలమీఁదవేయించియౌరంగజేబుషుజాలొకరినొకరునిర్మూలము చేసికొందురుగా నాకేమియనియాగ్రానగరమునకుబోయెను. పోయి యక్కడ సుతులచేబంధింపఁబడినషాజహానునుబంధవిముక్తుని జేసి యతఁడుతనతోఁ గలియుమని దారానుపురిగొల్వెనుగానియాదారావా

నికిందగిన ప్రత్యుత్తరమీయక యాలస్యముచేయుటచేనచ్చోటువిడిచి తనరాజధానికిఁబోయి కొల్లగొన్నసరకులతోఁ దన కోటయంతయు నింపెను.

ఈనడుమ నౌరంగజీబుతనస్థిరబుద్ధిచేతనుశాంతస్వభావముచేత ను షుజానునిశ్లేషముగ జయించి తానుచక్రవర్తియై మరలజస్వంత సింగు మైత్రింగోరి వెనుకనైనదేమోయైనది. ఇఁకముండైనను నీవునాకు మిత్రుఁడవై చారాపడుము బూనుటమానుదువేనినిన్ను గుజరాతు దేశమునకుఁ బరిపాలకునిజేసెదనని వానికిరాయబారమంపెను. అభిమానములేని యౌరంగజీబుయొక్కసందేశమును సిగ్గులేనిజస్వంతసింగువెంటనే యంగీకరించి యప్పుడే చక్రవర్తిశివాజీనడఁచుటకు మహారాష్ట్ర దేశమున కంపుచున్నసైన్యములోఁ దాను రాజపుత్రవీరులకు సేనాపతియై దండునడుపుట కొప్పుకొనెను. జస్వంతసింగు మొగలాయిసేనకంతకు నధికారిగాఁడు. మొగలాయిసైన్యమునకు షేష్టాఖానుఁడుసర్వాధిపతియై యుండెను. జస్వంతసింగు మొగలాయి సేనలలోఁ జేరిశివాజీని సంహరింపఁబ్రయత్నించుటకుమాను వానిమైత్రిగోరి "నీవునునేనునుంగలసి ముందుగ షేష్టాఖానునిం గడతేర్చివేయుదము. పిమ్మటమనయుభయసైన్యములకు నేను సేనాధిపతినై యుండిన నిచ్చవచ్చినతెఱఁగున జేసెదనని వానికి వర్తమానమంపెను. కానియతఁడుచేసిన కుట్రి యంతయుఁ బయలువడెను. అప్పుడైన నౌరంగజీబువానిని దండింపక యెప్పటియట్లదయతోను గౌరవముతోను జూచుచు సమయమువచ్చిన ప్పుడు సైన్యాధిపత్యమునుండి జస్వంతునిదొలఁగించి రాజపుత్రులలో నెల్లవిశ్వాసపాత్రుఁడు సత్ప్రవర్తకుఁడునగు నంబరు సంస్థానాధిపతినిజయసింగునుసేనాపతినిజేసెను. అదిమొదలుజస్వంతసింగుజన్మాంతరమువఱకుఁజక్రవర్తిమీఁద వానిపగతురతోనో బంధువులతోనోజేరి కుట్రిల పన్నుచునేయుండెను. ఎన్నిసారులు కుట్రిలు పన్నెనోయన్నిసా

రులు నతనిపన్నుగడలు బయలుపడుచునెవచ్చెరు. ఎన్నిసారులుబయ
లుపడెనో యన్నిసారులు వానినిజక్రవర్తి క్షమించుచునేవచ్చెను. చె
ఱుపజేయుటకు జస్వంతునకెంత విసువులేకుండెనో వానిదుండగములు
సైరించుటకు జక్రవర్తికినంతియవిసువులేకుండెను. జస్వంతసింగునుదం
డింపఁజాలక చక్రవర్తి యూరకొనియుండలేదు. జస్వంతసింగునంతటి
చండశాసనుని నంతటిసాహసుని నంతటిపరాక్రమవంతుని వేరొకభం
గిచేసినపక్షమున రాజపుత్రిపరిపంచమంతయుఁదనపై దిరుగబడునేమో
యను భయమునఁతఁడూరకొనెను అప్పటికిరాజపుత్రసంస్థానములన్ని
యు సంక్షోభములేక నెమ్మదిగనుండెను. జస్వంతునిమీఁదికిమొగలా
యిసేనలు వెడలి మారువారుజొచ్చినా కందిరీగలతుట్టవలె రాజపు
త్రిస్థానమంతయుఁ గదలి భయంకరమగునని యతఁడువెఱచి యూర
కుండెను. అదియునుఁగాక గొడ్డునేలయగుమారువారు దేశమునకుఁబో
యినసేనలన్నియు నిర్మూలము లగుటయేగాని తిరిగివచ్చుటలేనందున
జక్రవర్తి జస్వంతునిపై నెప్పుడు దయయే చూపుచు వచ్చెను. మా
రువారు దేశస్థులగుకవీశ్వరులందఱు జస్వంతుఁడు మహాశూరుఁడనితమ
గ్రంథములలోవ్రాసియుండిరి. వారిపొగడ్తలకేమిగానివానిచరిత్రము
మిక్కిలి యసందర్భముగనుండెను. ఏలయనచక్రవర్తికిలోఁబడినవాఁ
డులోఁబడినట్లుండి కృతజ్ఞుఁడై విశ్వాసముగలిగి మెలగలేదు. పౌరుష
ముగలవాఁడు చేయవలసినట్లు స్వదేశస్వాతంత్ర్యమునిమిత్తము నిలిచి
పోరాడిప్రతిష్టనిలిపినవాఁడుకాఁడు. షాజహానుఁడు బ్రబలరోగపీడితుఁడై
మంచమెక్కినప్పుడు వానికొడుకులొకరిగొంతుకలొకరుకోయ జూచు
చుండినసమయమున జస్వంతసింగు రాజపుత్రిప్రభువులందఱుం గలియ
గట్టుకొని ప్రయత్నముచేసినచో రాజస్థానమునకుస్వాతంత్ర్యము కొంత
కాలమైన నుండియుండును. కాని యప్పటిమీవారుపరిభువగు రాజసిం
గు అంబరుసంస్థాన పరిభువగు జయసింగు మారువారు దొరయగు జ

స్వంతసింగు నెవరిమట్టుకువారే చూచుకొనిస్వలాభపరాయణులై దేశ స్వాతంత్ర్యముమాటమఱచిరి. జస్వంతసింగునొద్దతకిన్నవారివద్దకంటె నొకవిశేషముగలదు. ఈతనిపేరు చక్రవర్తికీశ్వరవేరు. జస్వంతసింగు బ్రితికియుండినకాల మాకంగజీ బొకనాడైన సుఖముగ బ్రితికి యుండలేదు.

ఈరాచసింగమునుదనవలలోబడవేసికొనుటకువీలైనప్పుడు వా నినిబాతాళలోకమునకు దొక్కిపట్టుకుఁ జక్రవర్తియెన్నెన్నోవిధములన యమునభయమున వానిం దనసన్నిధికిరావింపఁబ్రియత్నించెను గాని యావులించినప్రేవులులెక్కపెట్టఁగలజస్వంతసింగునమ్మియొకసారివైన చక్రవర్తిసన్నిధికి రాఁడయ్యె. కుటిలోపాయములెన్నిపన్ని ననుజస్వంత సింగు లొంగలేదని తెలిసి చక్రవర్తిమైత్రియనియెమురి వానిమెడకుఁ బోసిదేశముండి వానినివెడలించి యెన్నడుతిరిగిరానిదూరదేశముల కుబంపెను. కాబూలురాజధానిగాఁగల యాపుగనిస్థానమిప్పటివలెవే రొకతురక రాజుపాలనమునసుండక యాకాలమున డిల్లీచక్రవర్తికి లోఁబడియుండెను. ఆదేశస్థులు మిక్కిలిమోటువాండ్రు. చక్రవర్తి కొకకన్నెప్పుడు వారిమీఁదనేయుండెను. ఆదేశమందుజనులుచక్రవర్తి పైఁ బితూరిచేయవజ్రమునువజ్రముచేతనే గెలువవలయిననట్లు కా బూలులోనిదుర్జనులనుమారువారులోనునన్నదుర్జనులచేతనే జంపింప వలయునని నిశ్చయించి జస్వంతసింగునుబొగడి నీవుపోయినఁగానియా యల్లరులడఁగవనిచెప్పి బ్రతిమాలి వానిని సేనాధిపతినిజేసిపంపెను.

ఈతఁడువెడలుటచే జక్రవర్తికి మనోభారముడిందుపడియెను. కాబూలులోనిరంతిరము పితూరీలుచేయుజనులు వీనిచేతజచ్చిననుజక్ర వర్తికిమంచిదే ఆకాబూలుదుండగులచేతజస్వంతుఁడుకడతేరిననుమం చిదే. ఒకశత్రివుపోయిననుమేలెగద. జస్వంతసింగు తనయేలికవలన మహాధికారముబొంది తనకుబ్రతినిధియై రాజ్యముపాలించుటకు దన

జ్యేష్ఠకుమారు నియోగించి సైన్యసమేతుఁడై కాబూలునకు బోయెను. అతఁడుచన్నకొన్ని దినములకే యౌరంగజేబు జస్వంతసింగు పెద్దకొడుకగు పృథుసింగును దనకొలువుకూటమునకు రమ్మని యాజ్ఞాపించెను. పృథుసింగుచక్రవర్తియాన శిరసావహించి చక్రవర్తికొలువునకుఁ బోయెను. చక్రవర్తియు వానిందద్దయు గౌరవించె.

ఒకనాఁడు పృథుసింగు మొగలాయిదర్బారులోఁ జక్రవర్తి యెట్టయెదుట పాదములు రెండు దగ్గరజేర్చితలవంచిచేతులు జోడించి యాకొలువున నెల్లుండనలయునో యట్లునిలిచియుండచక్రవర్తివానిని దనదాపునకు రమ్మనిచేసన్నచేసి వచ్చినపిడప జోడించియున్నయతని చేతులపై తనహస్తమువైచి "ఓయీ! రహతూరుఁడ! నీభుజము మీ తండ్రిభుజమట్లు బలిష్ఠమైనదనివిందు. ఇప్పుడేమిచేసెద" వనియడిగెను. అడుగుటయు రాజపుత్రుఁడు నిర్భయముగ నిట్లనియె.

దేవా! భగవంతుఁడు మిమ్మురక్షించుఁగాక! నరలోక చక్రవర్తి తన పాలనమునకు లోబడిన యధమునిమీఁద చేయివైచుటయే చాలు. అంతకన్న కావలసినదేమున్నది. ఆమనుష్యునికోరికలన్నియు సిద్ధించినట్లె. ఇప్పుడు నారెండుచేతులు మీరుపట్టుకొనుటచే నేను పృథ్వి పంచమంతయు జయించినట్లు సంతసించుచున్నాఁడ.

ఈమాట లనుచున్నపుడుపృథుసింగు మొగము జేవురించుటయు మేనుపులకలెత్తుటయుఁజక్రవర్తిరెప్పవాల్పకచూచి ఇతడు రెండవఖూటన్‌సుడి యని సభవారితోఁ బలికెను. ఖూటన్ అనగా నౌరంగజేబు జస్వంతసింగునకుఁబెట్టినపేరు. ఆపేరుదరుచుగాచక్రవర్తి జస్వంతసింగు ప్రసంగమువచ్చినప్పుడు నిండుగర్వముగ నుపయోగించుచువచ్చుటచే ఖూటన్‌అనమాట వినగానే సభికులుపృథుసింగున కేదోమూడినదని తలంచిరి. అంతలో నౌరంగజేబు రాజకుమారునిభాషణంబులకుసంతసించినవాఁడపోలె నటించి వానికి బహుమానమీయఁదలచి వెలలేని

పట్టుదుస్తులు తెప్పించియక్కడనే వాటినిభరింపుమని యాజ్ఞాపించెను. అతండట్లేయావలువలుభరించి తనయభృష్టము లెస్సగనుండెననిభావించి బసకుంజనియె. కాని దర్బారువిడచిన కొలఁదికాలముననే వానికి దారుణమైన యొకరోగము సంభవించెను. దానిచే నతఁడపరిమితముగబాధపడివికృతరూపుఁడై కొన్నిగంటలలోనే కాలధర్మమునొందెను. ఆదుర్మరణము రాజపుత్రులందఱు నదియూగంతుకమైనరోగము కాదనియు జక్రివర్తి గౌరవించి పారితోషికముగనిచ్చిన యాదుస్తు విసముపూతగలదనియు నదిధరించుటచేతనే వానికాయకాలమరణము గలిగెననియు దలంచిరి.

ఈదుర్వార్త కాబూలులోనున్న జస్వంతసింగునకుదెలిసినప్పుడతఁడు తనపైగల కసిదీర్చుకొనుటకుఁ జక్రివర్తి తనకుమారుని క్షూరముగఁ గడతేర్చెనని యూహించెను. పృథుసింగు తనకులపరిదీపకుఁడనియుఁ దనమనోరథమనియు నమ్మి జస్వంతుఁడు వానిమీఁదనేపంచపాణములు బెట్టికొనియుండుటచే నీవార్తవిని యమగంటిపోయెను. పిమ్మటనతఁ డెన్నఁడు తలయెత్తుకొని తిరుగలేదు. ఇదిజరిగిన కొన్నినాళ్ళకె యతని తక్కినకొడుకు లిద్దరు కాబూలుకొండలలోఁ దగిలిన మన్నెపుజ్వరముచేఁ బీడితులై మృతినొందిరి.

తనంత కొడుకుల మువ్వురంజంపుకొని వార్ధక్యమున సంతానహీనుఁడై జస్వంతసింగు దుఃఖభాజనమగు జీవయాత్ర నమపుచుండియుఁ దనకొడుకుం జంపినవానికే మేలు జేయుచు విదేశముల నుండనలసివచ్చె. అతని నోదార్చుటకు రాణులిద్దఱుమాత్రము వానికడనుండిరి.

అందొక్కరిత మున్న తానుపరాజయమునొందివచ్చినపుడు కోటతలుపులుమూసివేయించిన మీవారు రాజపుత్రిక. ఆమెదుఃఖితుఁడగుభర్తను శాంతవచనములచే నోదార్చునట్టి స్వభావము కలదికాదుగదా! రెండవభార్యయొక్కతె యూరడించినను వానికి యూరడిగలగ

దయ్యె. ఉత్తమరాజవంశమునంబుట్టి ప్రతాపనిధియై జగచ్చక్రవర్తియగు ఢిల్లీచక్రవర్తి సయితము తనపేరు వినినపుడెల్ల గడగడవడంకునట్లు జండశాసనుఁడై మెలంగి నలువదిరెండుసంవత్సరములుపరిపాలించి జస్వంతసింగు తుట్టతుదకు బిడ్డలులేక దిక్కుమాలి కానిదేశములలో మృతినొందెను.

వాని యిద్దరురాణులు వానినమ్మినబంట్లగు రహతూరులు చేయునదిలేకయెన్నోవందలయామడలదూరమునుండిపలుమాసు మొగలాయిసేనలకు దుర్భేద్యమైన మారువారుదేశమునకుఁ బోవనిశ్చయించి పయాణమైరి. జస్వంతసింగు మృతినొందిననుజాడుపుర రాజకుటుంబమునకు ఢిల్లీచక్రవర్తికిని వైరమంతమొందలేదు. ఈరెండుకుటుంబములకుఁ జిరకాలము యుద్ధముజరిగెను. అదిముప్పదియేండ్లు జరుగుటచే దానికి ముప్పదియేండ్ల యుద్ధమని పేరువచ్చెను.

ముప్పదియేండ్ల యుద్ధము

మారువారుసంస్థానాధిపతియగు జస్వంతసింగుపైనుదహరింపఁబడినప్రకారము కాబూలునగరములో మృతినొందినప్పుడు వానిపట్టపుదేవి మీవారురాజుల యాడుబడుచు మగని మృతకళేబరముతో సహగమనముఁ జేయ సమకట్టెను; కానియామెయప్పటికి గర్భవతియయియుండుటం జేసి గర్భమునన్న శిశువు మగశిశువో యాడుశిశువో తెలిసికొనువఱకు ననఁగాపసవమగువఱకు నట్టిపనిఁ జేయఁగూడదని

యు నొకవేళ మగశిశువేజనియించినపక్షమున నక్కమారుఁడుతండ్రి
కిఁ జగ్గివతిఁచేసిన యపకారమునకుఁ బ్రతీకారము సేయఁగలుగునని
యు నందుచేత నామెతప్ప తక్కినరాజపత్ను లిష్టపడినచోసహగమన
ము చేయవచ్చుననియుఁజెప్పి యక్కడనుండిన రాజపుత్రులలోఁ బ్ర
ధానుఁడగు కుంపావతివంశస్థుఁ డామెను వారించెను. కాఁబట్టి జస్వం
తుని పట్టపుదేవి సహగమనముచేయక శత్రిమండలమధ్యమున రెండు
మాసము లుండెను. ఆతని తక్కినభార్యలు మగనికళేబరముతో స
హగమనము చేసిరి. ఒకభార్య తనపుట్టినింట ననఁగా మండూరునగర
మున నున్నంతన వెంటనే భర్తృశవముతో నిప్పులంజొచ్చుటకు వీలు
లేక మగనితలపాగ డెప్పించుకొని యాశస్త్రము గప్పుకొని చిచ్చుఁ
బ్రవేశించెను.

ఆరాజుపోయిన రెండుమాసములకుఁ బట్టపుదేవియగు నాపీర
పత్ని యొకకుమారునిం గని వీరమాతయ యెన్యను. ఆకుమారున కా
మె యజితుఁడని పేరుపెట్టెను. అద్భుతచరిత్రులుగల యట్టిమానవతుల
కడుపున శూరులుగాక బీరులు పుట్టరుగదా? ఆరాణికి నామెకొలువున
నున్న తక్కిన రహతూమువంశరాజపుత్రికలకును మాయోపాయకుశ
లుఁడైన యూకంగజీబు చక్రవర్తి యేదోపన్నుగడపన్ని మారువారు
రాజవంశపు మొలకయగు నాపసిబిడ్డను నపహరించి తనకోటలోఁబెట్టు
కొని మారువారును గతిలేనిదానినిగఁజేయునని భయపడఁజొచ్చిరి.
అందుచేఁ జక్రవర్తికిఁ దెలియకుండ నీవలఁబడవలయునని నిశ్చయించి
తమపోకనుగూర్చి యూకంగజీబునకు తెలియపఱచకయే వాని సెలవు
గైకొనకయే యారాణి బిడ్డయుం దాను నొకపల్లకీలోఁ గూర్చుండి
హతశేషులగు సైనికులు పరిజనులు తనకంగరక్షకులయి వెంట నరు
గుదేర స్వనగరాభిముఖియయి బయలుదేరెను.

ఈపయనమునం దారాణికర్ణావతివంశస్థుఁడు గంగపురాధిపతి

రహతూరులలోఁ గడుబుద్ధిశాలి బాహుశాలియగు దుర్గదాసనువీరుని నమ్మి తనశిశుసంరక్షణము వాని కప్పగించెను. జాడుపూరునకుఁబోవు నిపత్యూణమునంచును బిమ్మటను దుర్గదాసే యామెకు గుడిభుజమయి నమ్మినబంటై మెలంగి స్వామిఋణము దీర్చుకొనెను.

ఆచిన్నగుంపు సింధునదీతీరముఁ జేరునప్పటికి వాహూహించిన దంతయు నిజమయ్యెను. ఆనదియొడ్డుననున్న యట్టకపురమువారుచేరి రేపుదాఁటి యీవలగట్టునకు రాఁబోవ చక్రినర్తి రక్షకభటులు తమ స్వామియానతిలేక వారిని పోనియ్యమని నిరోధించిరి. రహతూరులు చక్రివర్తిసైనికులతోఁ బోరాడనుంకించిరిగాని కార్యముగాదని యూరకుండి మొగలాయిసైనికులు లేని మఱియొకరేపు రాత్రి వెనకికొని యెవ్వరెఱుగకుండ నచ్చట సింధునదిఁ దాఁటి యీవలఁబడిరి.

ఆట్టకపురియొద్దనున్నరక్షకభటులు మరునాఁడావార్తవినిచక్రవర్తికిఁ దత్క్షణమే యెఱిఁగింప సవారులం బంపిరి. ఔరంగజీబు తద్వార్తవిని కార్యముచెడివచ్చెనని వేగిరపడిరాణియొద్దనున్న సేనకంటె గొప్పసేనంగూర్చి రాజపుత్రిల నిరోధింపుమని పంపెను. పుత్రసమేతయయిన యారాణి ఢిల్లీసమీపమునకు వచ్చునప్పటికిఁ జక్రవర్తిసేన యామెభటులం గదిసి చుట్టుముట్టి ముందుకుగాని వెనుకకుగాని పోనీయమని మార్గమరికట్టిరి. ఎటుఁబోయిన ఢిల్లీనగరముఁ బ్రవేశించిన చో నచ్చటనున్న రాజపుత్రులు తప్పక తనకుసహాయముచేయుదురని నమ్మి తన్ననగరముఁ బ్రివేశింపనిమ్మని మొగలాయిసైనికుల నడిగెను. ఆమె వేఁడికోలు వారు నిరాకరించిరి. అందుచేత నామె తనరాజధానికిఁ బోవుటకుఁగాని ఢిల్లీ ప్రివేశించుటకుఁగాని వీలుగానక శత్రిసైన్యములు చుట్టుముట్టియుండ ఢిల్లీకిదూరముగా నొకచోట విడిసియుండవలసివచ్చెను. రాజపుత్రిలతో కయ్యములు కోడెతాఁచుల తో నెయ్యములని చక్రివర్తి యెఱుఁగును. అందుచే రాజపుత్రివీరుల

ను సామదానభేదములచే వశపరచుకొన జక్రివర్తినిశ్చయించి దుర్గదా
ను మొదలగు రహతూరునాయకులను దనదర్బారునకు సగౌరవంబుగ
రావించి సబహుమానంబుగ నాదరించి మచ్చికచేసి యిట్లనియె. "మీ
రాజపుత్రిని నావశము చేయుదురేని మీరేమికోరిన నదియిచ్చెద.
వేయేల? మీరువారురాజ్యమే మీకందఱకుఁ బంచియిచ్చెద. కావున
లాభము పోఁగొట్టుకొనక వానిని నాకప్పగింపుఁడు."

ఆపలుకులు వారందఱు మహాభిమాన పరవశులయి యైకకం
కంఠ్యముగాఁ జక్రవర్తితో జస్వంతసింగునకు లేక లేకకలిగినయాకునూ
రరత్నమును మేము విడుచువారముకాము. మాదేశమున మాకుఁ గా
వలసినంత సహాయసంపత్తిగలదు. కాఁబట్టి కంఠములలోఁ బ్రాణము
లున్నంతవఱకు మేము మాదేశమును మారాజపుత్రిని రక్షించెదమే
గాని విడువ మని నిర్భయముగఁ జెప్పి రోషావేశమున నెఱ్ఱఁబాఱిన
కన్నులతో భయంకరములగు ముఖములతో సభాభవనము విడిచి
రాణియున్న నెలవుకునం బోయిరి. ఆపరిదేశమును మునుపటికంటె
నెక్కుడు జాగరూకత్వముఁ గాపాడు మని చక్రివర్తి యధికబలముఁ
బంపెను. మోసగానిని మోసముచేతనే జయించుట కర్తవ్య మని
దుర్గాదాసు పరిముఖులు కృతనిశ్చయులయి దాసదాసీజనములను
స్వదేశములకుఁ బంపుదు మని వంకఁబెట్టి రాణికి దాసివేషము వేసి
యామెను మఱికొందఱు పరిచారికలను పరితపల్లకులలో నెక్కించి
శిబిరము దాటించి మంచితనము గలయొకతురకబంటును జేరఁదీసి
మిఠాయిగంపలో రాజకుమారునిం గూర్చుండఁబెట్టి వారిచేత నది
యావలకుఁ బంపి కృతార్థులైరి. దేవియుఁ గుమారుఁడునెక్కుడ యని
చక్రివర్తి యడిగినచోఁ జూపుటకు నొకదాసికి విలువబట్టలు గట్టఁ
బెట్టి నగలువెట్టి రాణివేషమువేసి కొడుకునకు రాజపుత్రివేషము
వేసి యతిగౌరవముతో వారింజూచుచు నొకచోఁ దాఁచిరి. చక్రివ

ర్తైసైనికులు పోవుచున్నది దాసీజనమనుకొనిలెక్కసేయక మిఠాయి గంప నెత్తుకొన్నవాఁడు తురకయగుటచే ననుమానింప నక్కఅలేదని దొరకినరాణిని రాజపుత్రిని జేతులార విడిచిపెట్టిరి. రాజపుత్రిశిబిరములో జరిగెడు పరమరహస్యముల నెఱుఁగలేక యేదోకుట్ర జరుగుచున్న దని యనుమానించి యాకంగజీబు తల్లినికుమారుని దనకు తఱుణ మప్పగింపవలసిన దని రాజపుత్రిలకు వర్తమాన మంపెను. కొడుకుం దల్లియు దాఁటిపోయి రనిచెప్పినచోఁ జక్రవర్తితోడనే సైనికుల నంపి వారింబట్టి తప్పించునేమో యనుభయమున నావృత్తాం తము వానికిఁ దెలియుట కెంతయాలస్యమైన నంతమంచి దని రాజపుత్రిలు తలంచి రాణియు బిడ్డయు నింక నక్కడనున్నచో పాదుషా యనుకొనునట్లు "మా దేహములలో నెత్తురుచుక్క లుండగ పిల్లవానినిగాని తల్లినిగాని మే మప్పగించుట స్వప్నవార్త యని పత్యుత్తరమంపిరి. ఈపత్యుత్తరము విని యాకంగజీబు తనకుఁ గావలసిన యిరువురు నప్పటికి దాఁటిపోవలేదని సమ్మి శిబిరము ముట్టడించి రాజపుత్రిలనందఱు సంహరించి మాతాపుత్రిలం బట్టి తెమ్మని తన సైన్యమున కాజ్ఞాపించెను.

ఆవార్త విని రహతూరు లందఱు పరమానంద భరితులై దాఁటిపోవలసినవారు దాఁటిరి. ఇఁక మనము కడతేరినను భయము లే దని యుద్ధసన్నద్ధులై పితృదేవతలకు తర్పణము చేసికొని నల్లమందు మద్దతు మామూలుకంటె రెండురెట్లెక్కువగ నెక్కించి గుఱ్ఱము లెక్క యొండొరులతో "అహహా! మంచి యదను దొరకె. నేఁడు యుద్ధమను నదినీఁది యుద్ధరికి బోవుటయో లేక నడుమమునిఁగి చచ్చుటయో జరుగవలయుఁ గాని మరల నద్దరికి రాఁగూడఁ దని చెప్పుకొనిరి. మొగలాయిసైనికు లాయుధపాణులై శిబిరమును జుట్టుముట్టుటయు జస్వంతసింగుయొక్కపుత్రికలు తక్కిన యంతఃపుర

స్త్రీలు మునుముందె ప్రాణములఁ బాసి స్వర్గలోకమును జూఱఁగొనిరి.

ఆదారుణకృత్యము నిర్వర్తింపఁబడిన పిదప మానవంతు లగు రహతూయలు ఖడ్గపాణులై శత్రువులపైఁ బడిరి. ఆనాఁడు పాతిన రక్తప్రవాహములలో కెరటములు బయలుదేరిన వని నిశ్చయముగఁ జెప్పవచ్చును. ఈసంగరమున రసఫుత్రకులమున నుద్భవించినపతి తెగ పతిమనుష్యుఁడుఁ దనకోపినంత శౌర్యముంజూపి కొందఱు మహమ్మదీయుల నుసురులం బాపి కీర్తిఁ సంపాదించెను. దుర్గదాసు పలువురు పగతురనుదెగటార్చి కులగౌరవమును స్వగౌరవమును నిలుపుకొనెను. చక్రవర్తిఁ బారినుండి తప్పించుకొనిపోయిన కుమారరాజు పక్షమున నింక నెన్నియో యుద్ధములు చేయవలసి యుండునఁగనుక కర్ణదాసు మొదలగుమహావీరులు కొందఱు రణరంగమును విడిచి యావలకుఁ బోవుట కిష్టము లేనివారయ్యు దూరమాలోచించి యనేకశత్రువులం జంపితిమి గదా! ఇంకరాజపుత్రిరక్షణము నిమిత్తము యుద్ధరంగము విడిచినను మనకపకీర్తి యండగూడ దనుకొని పగతురచేతఁ జిక్కక కృతిమరాజపుత్రిని వాని కృతిమమాతను విడిచి తప్పించుకొని పాఱిపోయిరి.

దుర్గాదాసు మొదలగు శూరశిఖామణులు రణరంగము విడిచి కొంతదూరము చని మిఠాయిగంప నెత్తుకొనిపోవుచుండిన తురకం గలిసికొని గంపలోనున్న రాజపుత్రిని వెలికి దీసికొని పగతురబాఱిఁ బడకుండ వానిని సురక్షిత మగు స్థలమునకుఁ జేర్చిరి. పాపమాబాలుఁ డెంతమందభాగ్యుఁడోకాని తనరాజధాని యగు జాడుపురము లో నున్నను వానికి సేమము లేకపోయెను. ఔరంగజేబు చండశాసనుఁ డగుటచే వానియాయుధములు కడుదూరమున నున్న జాడుపురము సయితము వచ్చి బాలకుని బ్రిమకు సంశయావస్థకుఁ దెచ్చెను. రాజస్థానమునందు ఆబూ యను పర్వతశిఖర మొకటిగలదు. అదిన్నై

వమతస్థుల పుణ్యక్షేత్రము సందెచీఁకటివేళల నక్కడనున్నస్ఫటిక గో పురముల కాంతి దూరముననుండి చూచువారికి సముద్రపు నురుగు వలె గానఁబడును. అచ్చటి దేవాలయములలో నతిరహస్యములయి పరమపావనము లయిన గదులు కొన్నిగలవు. దుర్గదాసు తన చిన్న రాజుయొక్క క్షేమమునుగూర్చి చాలభయపడి యాపుణ్యస్థలముల లో వానిం దాఁచెను. ఆబాలకుఁడు తా నెవ్వరో తనపుట్టుక యెట్టిది యో యెఱుంగకయే మాఱుమూలలఁ బెఱుఁగుచుండెను.

ఈనడుమ నబద్ధపురాణియు నబద్ధపురాజపుత్రుఁడును జక్రవర్తిసన్నిధికింగొంపోవఁబడిరి. వారింజూచినతోడనే యౌరంగజీబు రాజపుత్రులు తనకన్న బాగ్మి రని గ్రహించియు గ్రహంపనివాఁడుపోలెనటించి రాజపుత్రులవంచనకుఁబ్రతివంచన చేయదలంచి యాదాసినే రాణిగాను దానిబిడ్డనే రాజుగాను సమాదరించి గౌరవించుచు నందరదో మారువారురాణియుఁ గుమారుఁడు దన సంరక్షణములో నున్నారనిచెప్పుచు మారువార్పైదండెత్తిపోయిన జాడుపురము ప్రవేశించి తన యొద్దనున్న దాసీపుత్రుఁడు జస్వంతసింగు కుమారుఁడని పట్టాభిషేకము చేయించి వానిని సింహాసన మెక్కించెను. అంతతో తృప్తినొందక యతఁడు జస్వంతసింగు తమ్ముని కొడుకులలో నొకనింజేరదీసి రాజ్యమునిమిత్తముపోరాడుమని వానిం బురికొల్పెను. ఈరెండు పన్నుగడలతోను మారువారు దేశమంతయు సంక్షోభస్థాన మయ్యెను. దాసీపుత్రుఁడును జస్వంతసింగుయొక్క యన్నకొడుకు నేను రాజును నేను రాజునని బయలుదేరిననురహా మారులు వారిపక్షము జేరరేమి. ఏలయనజస్వంతసింగుకన్ననుకొడుకెక్కడనుండెనో కర్ణదాసుతక్కినవారనేకు లెఱుంగకపోయినప్పటికి నేరహస్యనేలమునినో సుఖముగఁ గర్ణదాసు సంరక్షణలో నుండెనని యు రాజ్యభారము భూవఁదగినవయస్సు వచ్చినప్పు డాబాలుఁడు

బయలు వెడలుననియునమ్మి వారు కర్ణదానుచెప్పినట్లు నడచిరి. పైన పేరొక్కసఁబడిన పరితివీరులిద్దరువారినెంతబ్రతిమాలినను బెదరించినను వారులెక్కసేయక చెవులతో వినుటయే గానికన్నులతో నెన్నఁడుజూచి యెఱుఁగని తమ రాజకుమారుని రాక కెదురుచూచుచు కృతజ్ఞులై యుండిరి. అప్పుడేగాదు. ఔరంగజీబు దండెత్తివచ్చి రాజధానియగు జాడుపురమును దక్కినపట్టణములను బట్టుకొన్నప్పుడును పుణ్యక్షేత్రము లబాడుచేసి దేవాలయములఁబడగొట్టి యాస్థానము ల మసీదులనుగట్టించి దేశమంతయుఁగొల్లపెట్టినప్పుడును రహతూకులు వారిమొనగాడగుదుర్గదాసు లేశమునులోఁబడక రాజకుటుంబము పక్షము నిలిచిరి.

అజితుని తల్లియగు రాణియు తనకుమారుని నిమిత్తము మగవాంషు కవచములు దొడుగుకొని యుద్ధములలో నెంతశ్రమపడిరో యంతిపురమునుండి తాను సంతియశ్రమలంబొరయఁ జొచ్చెను. ఔరంగజీబు సయినికులు వచ్చి దేశముకొల్లఁబెట్టి నాశనము చేయుచుండుటచే దనకుమారుఁడున్న యాబూపర్వతము బాలకులకు సురక్షిత స్థానముగా నుండదని భయపడి యాయాపద గడువంబెట్టుటకు తన పుట్టినయిల్లు శరణ మనియెంచి యప్పటిచిత్తూరురాణా యగు రాజసింగును సహాయము రమ్మని పిలచెను. మీవారుకంచె మారు వారె యుద్ధములలో శత్రివులధాటికాగగలదేశము. ఏలయన మారువారులోఁ జాలభాగ మిసుకపట్టి యగుటచే సైనికుల కాహారము జంతువులకు మేత దొరకుట దుర్లభము. ఇంకమీవారునం దన్నానో భూములు సారవంతములగుటచేతను గొండలదారులు సుగమము లగుటచేతను నక్కడ [illegible] యోగడములు మిక్కుటముగ సాగును. దేశస్థి [illegible] యాడుపడుచు విపత్తులోనుండివేడికొనుచుండుమె వెళ్ళి రాణా రాజసింగు తక్షణమే యా[illegible]

V. R. NARLA MEMORIAL LIBRARY D. NARLA Acc. No.

బలమునఁగూడ రాజసింగు మిక్కిలియధికుఁడుగాఁడు. చిక్కులు సంభవించెనా తొల్లిసంగుఁమప్రతాపుఁడుదాగిసయడవులు హారావళీపర్వతప్రాంతములు దప్ప రహతూరులకు శరణమిచ్చుటకువానియొద్ద మరియేదియులేదు. ఏమైననుసరే రాజసింగు వారికిఁదోడ్పడనిశ్చయించుకొనియె. మారువారురాణి తానుస్వదేశమును విడచివచ్చుటలేదనియుఁ దనపుత్రునిపక్షమునఁ బనిసేయువారికిను తాహామముగలిగించుచునచ్చటనే యుందుననియుఁజెప్పికుమారునిమాత్రము మీవాసనకంపెను. కర్ణదాసు బాలకునిం దోడ్కొని మీవాయుఁబ్రివేశించి రాణాయేర్పఱిచిన కెయిల్వాకోటలో బాలకునిఁబెట్టి సంరక్షించుచుండెను.

చక్రవర్తికిమీవాయుపైనలుకబుట్టుటకిదిగాక మరియొకకారణముగూడ గలిగెను. మారువాడదేశములో రూపనగరమనియొకపట్టణముగలదు. అది ముఖ్యపట్టణముగ జస్వంతసింగు బంధువుఁడగు రహతూరువంశస్థుఁడు రాజపుత్రుఁడొకఁడు చిన్నరాజ్యమును పాలించుచుండెను. అతనికి మిక్కిలియందకత్తియమును నొకకొమరితగలదు. ఆబాలికను దనకిచ్చి వివాహముచేయుమని యౌరంగజీబు వానినడిగియిచ్చినపక్షమునమారువారికిరెండువేలగుజ్జి పుదళములనబహుమానముగ నిచ్చివేయుదుమని యాసపెట్టెను ఆశచేతనుభయముచేతయురాజకూతు నౌరంగజీబున కియ్యఁదలంచి యామెయుషిల్లీకిఁబంపుటకు నంతయు సిద్ధముచేసెను. తనవంశమునకుఁబరమశత్రుఁడగు మ్లేచ్ఛరాజునకుదండ్రి తన్నీయఁదలంచినాడని విని యారాజపుత్రికమనసునఁ జాలఖేదపడి యట్టివివాహముచేసికొనుట లేదనియుఁ, బెండ్లిమానితండ్రితన్నురక్షించిననుసరే లేనిచో మరియొకరాజపుత్రుని యింటికిబంపిననుసరే క్షాని యీవిషయమునపనికిరాదనిచెప్పియే విషముం జేయుటకుపీలులేసియెడల కరకుతురకను బెండ్లియాడుటకంటె మరణమునే తానుబొంచనిశ్చయించుకొన్నట్లు నిర్భయముగాఁబలికెను. తండ్రియామెకుందగిన

యుత్తరము నొసంగకపోవుటచే నాబాలిక తనదారి తాను జూచుకొన వలయునని జనకసమానుఁడు వృద్ధుఁడునగు పురోహితుని బిలిపించి తన్నా విపత్సమున్నిమునుండి దరిఁజేర్పుమని ప్రార్థింప నతఁడు నరే యని రూపనగరమువిడిచి పలుకొండలెక్కి చాలయడవులు గడచి యెన్నెనో యేఱులుదాటి మీవారురాజ్యము బ్రివేశించి యువయ పురముఁజొచ్చి రాణాను సందర్శించి వానిచేతికొక యుత్తరమునిచ్చెను. రాణా యీజాబును జదువుకొనెను. అందలి ముఖ్యవాక్యములివి.

"ఈహంస యీ పాపుకొఱకా భార్యయగుట.పరమపవిత్రయైన రాజకన్య పండుకోతి మొగమువంటి మొగములగల యీమ్లేచ్ఛుని బాణి గ్రహణము చేసిన నవలసిన దేనా?మీ పరత్నించినరక్షింపుఁడు.లేనిచో బాణత్యాగము చేసికొందముగాని పాణిగ్రహణము చేసికొనను."

ఈనడుమ చక్రనాభి తనప్రియురాలిఁ దోడితెచ్చుటకు సైని కులంబంపెను. పంపుటకు తండ్రిపర్యవేక్షించుచుండెను.కన్యనిమిత్తము బంగరుపల్లకులతో బోయలు మొగసాలలో గనిపెట్టుకొనియుండిరి.అంతలో నెక్కడనుండియో యొకరాజపుత్రులగుంపు వేచియున్న తురక బలగముపైఁబడి వేటాడజొచ్చెను.ఉదయపుర రాణాయగురాజసింగు బాలికబ్రవాసిన జాబును జూచుకొని కొంతసైన్యముతో రూపనగరమునకుఁ బోయి యడ్డమువచ్చిన తురకల నరికి తొల్లి శ్రీకృష్ణుఁడు రుక్మిణీదేవిని దెచ్చినతెఱంగున కన్యారత్నమును కీర్తిసమేతముగా సంపాదించుకొని మహావైభవముతో బురముం బ్రవేశించెను. ఔరంగజీబు

"రాజపుత్రులు తాముచేసిన యీసాహసమునకుఫలమనుభవింపకపోర"ని తలయూచిమహమ్మదీయమతస్థుఁడుకానిపరితిమనుష్యునకు తలపన్ను విధించి తనసైన్యమును రాజస్థానముపైవేటకుక్కలవిడిచిన చందమున విడిచెను. ఈపన్ను తొల్లిదయాళుఁడగు నక్బరుమంచిదిగాదని కొట్టివేసినదే. ఔరంగజీబు మీవారునకుసమీపమునన్న యజమా

రుపట్టణములోనుండి స్వయముగానే సైన్యమునకుఁ గాలోచితములైన యాజ్ఞలను బంపుచు సేనను మూఁడుభాగములుగ విభజించి తనకుమారులగు నజాము,ముజాము,అక్బరు,అనువారల సైన్యాధ్యక్షులుగానియమించెను. ఆధాటి కాగలేక రాణాయువానిబలగమునున్న సంగుఁడు పరితాపుడుచేసినట్లు హారావళి పర్వతములకుం జని యయ్యడవులలో దాగిరి. చేయునదిలేక మొగలాయీలు దేశము నాశనముచేసి వారికి భోజనపదార్థము లందనీయక ఫలవృక్షములఁ బడగొట్టి గ్రామంబులు పరశురామప్రీతిచేసి స్త్రీలను బిడ్డలను చెరబెట్టి దేశమంతయు మంగలములోఁబెట్టి వేచినట్లు మాడ్చిరి.

తురకలుచేసిన యీ దౌర్జన్యముచేత హిందువులైన ప్రతిమనుష్యుఁడు స్వదేశమునందు స్వమతమందు స్వగౌరవమునందు బట్టుదలగలిగి పోయినంగుర్కెఁడుప్రాణమేగదా యని కత్తిబట్టి రాణాకడకు బోయెను.అదివఱకే ప్రాణములకుందెగించిన రాణాయొక్కచిన్నబలమొజనులచే గొంతవఱకు బలపడెను. అడవులలోఁ జరించు భిల్లులు మొదలగు వనచరులుగూడ తురకలం జంపవలయునని విండ్లమ్ములు బూని రాజునకు దోడుచూపిరి. కాఱుమబ్బులుభూమిమీఁదజడివాన గురిసినట్లే మొగలాయీల సేనలు దేశముపైబడియెను.ఘోరంగజ్జెబుదినములుమాత్రమే యజమీరునందుండి పిమ్మటచిత్తూరు ముట్టడించెను. ఆకోట యనాయాసముగాపగతురచేఁ జిక్కెను.అకోటపడినప్పుడు గొండవిఱిగి క్రిందపడెనని యే ప్రజలుభయపడిరి. ఎన్నికష్టములువచ్చిననురాణామారువారు రాజపుత్రుఁడగు నజితునివిడువక సంరక్షింపఁజొచ్చెను. చక్రవర్తి సైన్యము మితిమీరియుండుటచేనేవేళకేమిగీడుమూఁడునో యనిరాజపుత్ర లాయర్భకునిఁ గుండలో దీపము బెట్టిన చెట్టనో దాఁచిరి.

చక్రవర్తి చిత్తూరును ముట్టడించుచుండ దుర్గదాసు వానిదృ

ష్టి మరలించుటకు జాల్వారుపట్టణమును ముట్టడించెను. తురకలయెదుట నిలిచి యుద్ధముచేయుటకుజాలకపోవుటచేరాజపుత్రులసేనలు మొగలాయిసేనలకు మార్గమధ్యమున గష్టములుగల్పించుచు వారికొరకుఁ బోవుసరకుల దోఁచుకొనుచు నొకమూలనుండియొకమూలకు మారుత్రోవలం బోవుచునుండినవిగాక పోయినవిగాక కంటిలో నలుసులవలెనుండెను. దేశమంతయు నాశనదేవత విహరించు స్థానమయ్యెను. రాజపుత్రులు హరావళీపర్వతములలో నడుమనడుమ దిగివచ్చి మొగలుసేనలు నిమిత్తము పండించినపంటల నెత్తుకొనిపోయి కొంటలమీద కుప్పలువేసికొనుచు వచ్చిరి. రాజపుత్రులెంతకాలమునకు లోఁబడక మేరమీరిన సిలుగులఁ బెట్టుటచేఁ జక్రవర్తి విశ్రాంతి నెఱుఁగక బాధవడఁజొచ్చెను.

అట్లుండ నొకమారు రాణాచక్రవర్తినిభ్రమపెట్టి పట్టుకొనవలయునని యొకయుపాయము పన్నెను. చక్రవర్తి వారిని మించిన జిత్తులమారియగుటచే నావలలోఁ బడక తప్పించుకొని యుదయపురమును బట్టుకొమ్మని యేఁబదివేలసైన్యమిచ్చితనకుమారుఁడగు నక్బరును పంపెను. ఆసైన్యమును రాజపుత్రులెవ్వరు నడ్డగింపలేదు. ఉదయపురము వచ్చినప్పుడును చక్రవర్తికుమారునికంటి కొకమనుష్యుఁడైన కానఁబడలేదు. అంతఃపురములు పరిమదావనములు సరస్సులునిర్జనములైయుండెను. అంతయుఁ బ్రశాంతముగ నుండెను. తనధాటికాగలేక పౌరులందఱు నగరమునువిడిచి పారిపోయిరని చక్రవర్తిపుత్రుఁడూహించి మరలఁవెనుకకుఁబోయినచోఁదనతండ్రియెల్లపుఁడేదోపనిచెప్పి వేధించుచుండునని యతనిపోరు తప్పించుకొనిసుఖపడఁదలఁచియూనగరసరోవరతీరమున గుడారములు వేయించియందువిడిసిశత్రుదర్శనములేమి నిర్భయముగా భోగపరాయణుఁడై యొడలుమరచి విహరింపఁజొచ్చెను.

రాణాయొక్క మంత్రులలో సూక్తానతువంశవృద్ధుఁడొకఁడుండెను. అతఁడు విపత్సమయమున రాణానుచూచి ఁమునుముందు చక్రవర్తి సైన్యముఁ నిర్భయముగా మనదేశముఁబవేశింపనిమ్మా? మనము వారినెదిరింపవద్దు. వచ్చినవెనుకనవ్వలివాత నివ్వలకునివ్వలివాత నవ్వలకు నందకుండ మనము దారులకట్టి కరవుపాలుచేసి చంపుదమని యాలోచనము చెప్పెను. ఆహితోపదేశమును బట్టియే రాణా పురజనులందఱు నుదయపురమునుండి పొమ్మని దాని నిర్జనముగఁ జేసెను. ఇట్లువచ్చిన యక్బరు సేనలను నలుమొగంబులనుండి పగతురు కనిపెట్టుచునే యుండిరి. అక్బరు సరోవరతీరమున యథేచ్ఛముగా భోగపరాయణుఁడై యుండ నొక్కనాఁడు మీవారు రాజకుమారుఁడు జయసింగను వాఁడేమూలనుండియో యాకస్మికముగా మొగలు సేనలపయిం బిడుగువడువునఁ బడియెను. ఆసమయమున మొగలాయిలలోఁ గొందఱు నమాజు చేయుచుండిరి. కొందఱు విందులారగించుచుండిరి. కొందఱు చతురంగమాడుచుండిరి. కొందఱునిద్రించుచుండిరి. దొంగిలింపబోయి బద్ధకించి నిద్దురపోయిన దొంగలాగున మొగలుసైన్యము వచ్చి సపని యొకటి చేసినపని యొకటి అనేకులానిద్దురనుండి యెన్నటికిని లేవనేలేదు.

హతశేషసైనికులతో నక్బరు తండ్రివద్దకుంబోవ పయనమయ్యెను. కాని రాణాసైనికులు దారి నరికట్టిరి. అక్కడనుండి మొగముఁ దిప్పి యతఁడు కొన్ని కొండకనుమల దారిని మారువారులోఁబడి పోవలయునని యావంకకు మరలెను. కాని యక్కడ భిల్లులు మొదలగు నాటవికులు వారిమీఁద నమ్మలు రాళ్ళు విజ్జిమ్మి వెనుకకుందరిమిరి. ఆభిల్లుల బారి తప్పించుకొని యతఁడు మరల వెనుకకు మరలఁగా నచ్చట జయసింగు కనిపెట్టుకొనియుండి సేనంబటాపంచలు చేసెను. మొగలుసేనలకు కత్తిచేయుచున్న యానాశమునకుఁదోడు

కరవుగూడ తనపనిచేయ నారంభించెను. అరెంటిచేత తురకలు నిశ్శే షముగ వధింపఁబడియే పోవుదురు. కాని యంతలో రాజపుత్రుల యౌదార్యము దయాస్వభావము దక్షాభేదము గలిగించెను. అక్బరు సంధికివేడి యుద్ధము నంతతో తుదముట్టింతునని వాగ్దానముచేసి జయసింగును బాధింపకొటిల్యమెఱుఁగని యారాచబిడ్డ వానివా క్యములు సత్యములుగావగచి యాయుధములుదించియైన వెళ్ళునునక యాతురకదళమును జిత్తూరునకు బారిపోవనిచ్చెను.

ఔరఁగజీబున కనేకభార్యలు గరు. అందు కకేపియన్ జా తిస్త్రీయొక తె యుండెను. ఉదయాపురీ యామెపేరు. చక్రవతీ్తయొ క్కయీదండయాత్రలో నాతని ప్రియభార్యయగు నుదయాపురీ దై వవశమున రాణాచేతఁ జిక్కెను. రాణా యామెను మిక్కిలి గౌరవ ముతో నాదరించి కొంతపరివారమునిచ్చిగౌరవముగాభర్తవద్దకు బం పితనచేసిన యుపకారమునకు బత్యుత్తరముగా గోవులను వధింపవద్ద ని వేడుకొనుచు సందేశమంపెను. చక్రవతీ్త యామాటలు చెవిని బెట్టనేలేదు. చక్రవతీ్తకి మితిమీరిన సేనలుండినను కావలసినన్ని సంచారములుండినను రాజపుత్రులు కృమముగా నిలిచి యుద్ధముచే యని వారగుటచే వానిని నిశ్శేయముగ జయింపలేకపోయెను. విశే షించి పలుమారు జయము రాజపుత్రులకే గలుగుచుండెను. ఒకసా రిచక్రవతీ్తయేనుగులు జండాలు రాణాచేతఁజిక్కెను. వేరొకసారి వానికుమారుఁడగు నక్బరును సమగ్రముగా జయించెను. ఈవిజయ ము సూక్ష్మబుద్ధిగల యొక రాజపుత్రవీరుని యుపాయముచేత లభిం చినది. ఆవీరుఁడు మొగలాయిలయొంచెల నైదువందలఁ బట్టుకొని వాటిమొగములకు కాగడాలుగట్టి వెలిగించి రాత్రి యాతురకసేనల మీఁదికి తోలెను. తురకలావైచిత్ర్యమును జూచి భయపడి పారిపో యిరి. యుద్ధమొతకాలమునకు ముగియనందున దుర్గదాసుమనసులో

నొకయుపాయము పన్నెను. ఔరంగజీబు వానిసోదరులు మున్ను తండ్రిపై గత్తిగట్టి యాముసలివానిని రాజ్యభ్రష్టుని జేసినట్లె యి ప్పుడు యుద్ధముచేయుచున్న యీచకవర్తికుమారులు మువ్వురు తండ్రిమీద తిరుగబడినచో బాగుగదా యని యోచించి తండ్రి కొడుకులకు భేదములు గల్పింప నతడు సమకట్టెను. అతని సంకల్ప మున కనుకూలముగ రాజపుత్రుల శౌర్యమునకు వారు తనయెడల జూపిన నెనరునకుఁ జాలసంతసించి యక్బరునవానియెడ ననురాగము గలిగియుండెను. ఈయనురాగమునకుఁ దోడుగ నక్బరు దెంపులేని యాయుద్ధముతో విసుగుజెంది తండ్రిపై మిక్కిలి యనిష్టముగలుగ విధిలేక పోరుచుండెను.

ఇట్లుండఁ గొన్ననాళ్ళకు తనకుమారుఁడగు నక్బరుహిందూ స్థాన చక్రవర్తియను బిరుదుపూని స్వతంత్రుఁడై డెబ్బదివేల సైన్య ముతో తనమీఁదికి దండెత్తి వచ్చుచున్నాడని యౌరంగజీబునకు వార్తదెలిసెను. రాజపుత్రప్రేరణమున నక్బ రట్లుచేసినమాట నిజమే. అప్పుడు చక్రవర్తి యజమీరులో నుండెను. అతనివద్ద దేహసంర క్షణార్థి మొకవేయి సైనికులకంటె నెక్కువలేరు. తక్కినకుమారు లిద్దరు చాలదూరముననుండిరి. సైన్యబలము లేకపోవుటచే నతఁడు బుద్ధిబలమేప్రయోగించి మనోధైర్యమును నించుకేనియు బీరువోవనీ యక యాయాపదను దప్పించుకొనియెను. తనకుమారుని రాజపుత్రు లనుబడఁదోయుట కతఁడు గట్టియుపాయములవల యొకటిపన్నెను. ఆవలయిది అతఁడు తన వేగులవాండ్రిలో నొకనింబిలిచి వానిచేతికొ కయుత్తరమిచ్చి యిది దుగ్గదాసు డేరాలోఁ బడవేయమని చెప్పె ను. ఆయుత్తరమును జూచుకొనఁగా జక్రవర్తియు గొడుకు మనసు లోనొకటేయనియు మహమ్మదీయసైనికుల విశ్వాసమును బరీక్షిం చుటకును రాజపుత్రులంబట్టియప్పగించుటకును గొడుకునుతండ్రియుఁ

గలసి యాపన్నుగడపన్నిరనీయు దుర్గదాసునకుఁ దోఁచెను. ఈసంగ
తులు వెల్లడియైనతోడనే తురకసైనికులక్బరునువిడిచి చక్రవర్తిం
జేరిరి. రాజపుత్రులు విడిచిపోయిరి. పాపమక్బరు దుర్గదాసుసమేతుఁ
డై మూఁపువేలసైనికులుకొలువ పార్శ్వభీతిం బారవలసివచ్చెను.

అక్బరుమనసులో నెవరికిద్రోహము తలంపలేదనియు నిష్కా-
రణముగా జనకుఁడు పన్నిన పన్నుగడచేతనీయిక్కట్లు సంభవించిన
వనియును రాజపుత్రులు మనునాఁడు తెలిసికొనిరి. తెలిసికొనిననేమి?
కార్యముచేదాఁటెను. ఇంతలోఁ జక్రవర్తియొక్క తక్కినకొడుకులిద్ద
రు తండ్రినిగలిసికొనిరి. కాఁబట్టి యక్బరుచేయఁదగిన దేదియులేకపో
యెను. రాజపుత్రులు తమకొండలలో నతనిందాగుమని యభయమి
చ్చిరి. కాని యతఁడు సాధ్యమైనంతవేగముగ కూర్మకుఁడగు తండ్రి
బారినుండి తప్పించుకొని యావలబడవలయునని సమకట్టి మర్దాదాసు
మొదలగు నైదువందవీరులు వెంటరా రాజస్థానము నిర్ణయించెను.
ఇంతలోఁ జక్రవర్తికొడుకుం దరుముచురాఁగా నతనికడనున్న రా
జపుత్రులు కొడుకుదారి వానికిఁ జూపక తప్పుతోవ దొక్కిరి.

ఇట్లు తనకుమారుఁడు తప్పించుకొనిపోయెనని చక్రవర్తివిని
మిక్కిలికోపించెను. తనయుసి పలాయనములో మారువారు రహతూ
లు సహాయులై రని తెలిసి యూరంగజేబుమరల మారువారు దేశము
పైఁబడెను. దండయాత్రకుఁదోడుగ విశూచిజాడ్యము మారువారుసం
బ్రిబలి పగతురకత్తులవాతఁ బడకుండ మిగిలినవారిని దనపొట్టంబెట్టు
కొనెను. ఎన్నికష్టములు వచ్చినను రహతూరులుమాత్రిసు లోఁబడ
లేదు. ఈనడుమజస్వంతసింగుకుమారుఁడగునజితుఁడుదినదినాభివృద్ధినొం
దుచుండెను. రహతూరులనేకులు వానియునికి వినుటయేగాని విగ్రహ
మెన్నఁడు జూచియెఱుఁగమి పరిభవుంజూడఁగోరి "మాయేలికం జూ
డకపోవుటచే నన్నమునీళ్ళను నోటికి రుచించుటలేదు. కావునతప్పక

చూడవలయు"నని ప్రార్థించిరి. అప్పుడు దుర్గాదాసుబాలకునిఁదెచ్చి రహతూరలకు జూపెను. అప్పటికి చాదాపుగనతనికి యుక్తవయసు వచ్చుటచే రహతూరు లాకుమారునకు నేనుఁగులు గుఱ్ఱములు ముత్య ములు రత్నములు కానుకలిచ్చి మొగమున రాజలాంఛనమగు టీకా నువేసియేలికగానంగీకరించిరి. యుద్ధమప్పటికిముగియనందున రహతూ రులు మరల సన్నద్ధులైరి. కుమారరాజు కయ్యముల నారితేరని వాఁ డయ్యు తన జన్మవంశములకుఁ బ్రతిష్ఠ గలుగునట్లు పోరాడెను ఇఁత లో గలహాము మిక్కిలి సంపడిగనున్నపుడె మీవారు ప్రభువగురా జసింగు మృతినొందుటయుఁ దొల్లి యక్బరును దయాళువై విడిచిన జయసింగు మీవారు గద్దెనెక్కుటయు సంభవించెను. జయసింగు యు ద్ధమున సింహమై యోడినశత్రువులకుఁ గృపాళువై శ్లాఘ్యుఁడయ్యెను. ఆతని దయామయస్వభావమే వడకు వానికమిత్రోపకారము చేసెను. చక్రవర్తిదక్షిణహిందూదేశములోఁ గొన్నియల్లరుల నడచుటకుఁ బోవదలఁచి రాజస్థానమును బీడించుటకు, గాలముచాలక జయసింగు తోసంధిజేసికొనియెను. కాని యీసంధి చిరకాలము నిలువలేదు. తక్కిన రాజపుత్ర సంస్థానములన్నియు మొగలాయిల దాడిచేసెనన్న రాని సిలుగులఁబడుచుండ మీవారుపృథ్వి తన్నుగానట్లు కులుకుచునూరకుండఁగలఁడా? అందుచేతనతఁడు తనబంధువులకుదోడ్పడెను. ఈసంధిచెడిపోవుటకుతప్పువారిపై వీరు వీరిపై వారు మోపిరి. చక్రవర్తిద్రోహముజేసెనని జయసింగుపలికెను. జయసింగునీతిమాలిసంధి తప్పెనని చక్రవర్తి యనెను.

ఔరంగజేబు చిరకాలము బ్రతుకుటచే ననేక రాజపుత్రప్రభువుల మరణముఁజూచెను. ఈయుద్ధమిట్లుండగానే బాహుశాలియగు జయసిం గులో కాంతరగతుఁడయ్యెను. వానికుమారుఁడగు రెండవయూమ్రూమీ వారు సింహాసన మెక్కెను. అతఁడు సింహాసనమెక్కిన యేఁబదిసంవత్సర

ములకు రాజస్థానమంతయు మహానందసముద్రమున నోలలాడు నౌ
రంగజీబు చక్రవర్తి మృతినొందినవార్త తెలిసెను. ఔరంగజీబు క్రీ
స్తుశకము 1707 సం॥ మార్చినెలలో చనిపోయెను.

వీనులవిందగునావార్తవినియజితుఁడుగుఱ్ఱమెక్కి జాడుపురము
బోయిమొగలాయిలం దటిమిసింహాసనమెక్కి తనతండ్రితాతలదర్బా
రులో కొలువుదీర్చెను. ఎదిరించిన తురకలలోఁ గొందఱనరకి కొందఱ
జెరఁబెట్టి కొందఱఁదరిమికొట్టి వారుకసిఁదీర్చుకొనిరి. తురకలు రాజపు
త్రులబారికోడి పిక్కబలముకొలఁదిపరుగెత్తుచుతురకవేషములదీసివేసి
బైరాగుల వాలకములుదాల్చిహరిగోవించాసీతారామాయనిపలుకుచు
బగటిపూటల బిచ్చమెత్తుకొనుచు రాత్రులు పోఁగలిగినంత దూర
ముపోవుచు వీలైనంతవరకుఁ బ్రాణరక్షణముచేసికొనిరి. తురకలగురువు
లగుముల్లాలు జపమాల త్రిప్పునపుడు మహమ్మదుపేరుమానిరామనా
మము స్మరించిరి. మంగళ్లను బ్రతిమాలి సొమ్మిచ్చి గడ్డములను గొరి
గించుకొనిరి. రాజపుత్రులకు గడ్డములు లేకపోవుటచే తమగడ్డములుఁ
జూచి తమ్మితురకలుగ వారు గుర్తింతురని భయపడి యట్లుచేసిరి

ఔరంగజీబు ననంతరము వానికుమారుఁడు బహదూరుషా డిల్లీ
చక్రవర్తి యయ్యెను. అతనికినౌరంగజీబునకున్న ధార్ష్ట్యము లేనందు
ననదివఱకేచక్రవర్తిపడనికష్టములుతీఱుపడవలసివచ్చె. రాజపుత్రులు
మహారాష్ట్రులు సీకులు వానితండ్రివలనఁ గష్టములు పడిపడి యాతని
కాలమునరేగి రాజ్యమును ముక్కముక్కలుగఁ జీల్చనారంభించిరి. మొ
గలాయివీరులు సౌఖ్యములుమరిగిబంగరుపల్లకులలోఁ గూర్చుండియుద్ధ
ములకుఁ బోవనలవడి తొలుదొల్తబేబరుతోహిందూస్థానమునకు వచ్చి
నతమపూర్వులనెందుంబోలకపౌరుషహీనులైరి. బహదూరుషాకాలగ
తులెఱిఁగి యున్నచిక్కులకుఁదోడు రాజపుత్రులకుఁగోపము తెప్పించిన
చోమరిన్ని బాములుబడవలసివచ్చునని తొల్లియక్బరుకాలమునవారను

భవించెడుసకలస్వాతంత్ర్యములనువారికిచ్చి రాజస్థానముపైతనకుఁగల యధికార మొకవిధముగా వదలుకొనెను. రాజస్థానములో మూడుము ఖ్యసంస్థానములుండెను. అవి యంబరు మీవారు మారువారులు. అం బరుపరిభువగు జయసింగు మీవారుపరిభువగు రెండవయుఱ్ఱూమూర్వా రునాయకుఁడగు నజీతుడు మువ్వురొకచోటఁజేరి ఢిల్లీతో నేవిధమైన సంబంధము లేకుండఁ జేసికొనవలయునని యొట్టుపెట్టుకొని యొడంబడిక జేసికొనిరి. ఆ యొడంబడిక మరింత కట్టుదిట్టముగ నుండుటకుఁ దక్కిన యిద్దరు పరిభువులు మీనారు ఆడుపడుచులను వివాహముచేసికొని వా రిసంతతులకే రాజ్యమిచ్చుట కొడంబడిరి.

ఈవిధముగారాజపుత్రులకు మొగలాయీలకునాశనకారణమైన ముప్పదియేండ్లయుద్ధముముగిసెను. ఔరంగజీబుతనముత్తాతయగునగ్బ రువలెరాజపుత్రుల నాదరించి వారితోడిసంబంధబాంధవ్యములు నిలు పుకొన్నచో మొగలాయిరాజ్యము మహారాష్ట్రులచేఁజిక్కి విపద్దశనొం దకుండ యీరాజపుత్రులు సంరక్షించియుందురుగదా! ఔరంగజీబు రాజపుత్రిసహాయము లేమికుడిభుజముఁ గోలోల్పోయి మహారాష్ట్రులతో బోరవలసివచ్చెనని చెప్పవచ్చును. రాజపుత్రులు ఢిల్లీనుండివిడిపోవుట మొగలాయిలకే గాకయీరాజపుత్రులకునునష్టమూపాడించెను. వీరు వురువిడిపోవుటచేమహారాష్ట్రులుపరిబలీవీరిరువురఁ జెరియొకసారినడంచి రి. మీవారు రాజుల యాడుపడుచులను తక్కిన రెండుసంస్థానపరిభువు లు పెండ్లియాడుటచే రాజపుత్రులలో రాజపుత్రులకే గద్దెయొక్కిడు విషయమున బలుమారుకుటుంబ కలహములు గలిగెను. ఆవివాదములు చక్కఁబెట్టు నెపమున మహారాష్ట్రులువచ్చి వారిరాజ్యము నాక్రమించు చువచ్చిరి.

అజితుఁడు మారువారు చిరకాలముబరిపాలించెను. అతనిపాల నమన్నివిధములమెచ్చదగియుండెను; కానియొక్కవిషయమున నిందా

స్పదమైయుండెను. ఆనాటిరాజపుత్రులందఱిలో దుగ్గదాసుజనులకు మిక్కిలియిష్టుఁడు. ఔరంగజేబుచక్రవర్తి యావజ్జీవ మిద్దరిశత్రువులం గూల్చ బెంగగొనియుండెను. ఒకఁడు మహారాష్ట్రిడగుసివాజి; రెండవ వాఁడురాజపుత్రిఁడగుదుర్గదాసు. ఆచక్రవర్తికివీరిపేరులీశ్వరవేరులు ఆతఁడాయిద్దఱుపగతురచిత్తరువులు వ్రాయుమని యొక చిత్రికాయన కాజ్ఞాపించెనఁట. ఆచిత్రికారుఁడును వల్లెయనిమంచముమీఁదఁబవ్వళిం చినస్థితిలో శివాజీచిత్తరువువ్రాసి, గుఱ్ఱమెక్కి తీరికలేమి దానిమీఁద నేయుండి యుద్ధములోకొట్టుఁబోతినుచున్నస్థితిలో దుగ్గదాసు చిత్తరు వువ్రాసి చక్రవర్తికిసమర్పించెను. ఆరెండుపటములు దగ్గరఁబెట్టుకొని యాముసలిపాదుషాగుండెబాదుకొని యాపాడుసివాజీనెట్టులైనబట్టుకొ నిగెలువగలనుగాని యీరాచకుక్క దుగ్గదాసునుమాత్ర మీజన్మ మున పట్టుకొనగలనని ధైర్యములేదుగదా యని పలుకుచుండునఁట.

ఆదుగ్గదాసేగదాయజితుని కాబూలునుండి సేమముగదెచ్చి జీవితమంతయుధారవోసిపెంచివిలువిద్యనేర్పి రాజ్యమప్పగించిసంరక్షిం చెను. అట్లుతండ్రికంటెనెక్కుడైన యాదుర్గదాసున కజితుఁడు మహో ద్రోహము చేసెను. ఇందుకే యారాజుచరిత్రము నిఁదాస్పదమైనది. కొండెములు వినియో, యోర్వలేమికిలోఁబడియోయెందుచేతనో నజి తుఁడువృద్ధుఁడగుదుర్గదాసును ధనమెల్లదోఁచుకొనిసర్వభ్రిష్టునిజేసి దే శమునుండి వెడలఁగొట్టెను. చరమదశలో దుఃఖభాజనుఁడైన యా మహావీరునకుమీవాఁడురాజగు రెండవయుమ్మి శరణమిచ్చి యుదయ సాగరము చెంతనొక మేడఁగట్టించియందుంచిదినమునకైదువందలరూ పాయలు బత్తెమిచ్చిపోషించిగౌరవించెను. ఒకమారు బహదూరుషా దుర్గదాసును బట్టితనకప్పగింపవలసినదని మీవాఁడురాణాకు జాబువ్రా సెనఁట. కాని ధీరోదాత్తపురుషుఁడగు రాణా యట్టిదుర్ణయమున కొడంబడుట లేదని ప్రత్యుత్తరమిచ్చెను.

అజితుఁడు చాలకాలమునేలయేలినపిదప 1730 సం॥న నొకనా రాటిత్రిబూందీరాజులు యాఘపడుచగునొకభార్యమందిరమునఁ బవ్వళించియుండగా నాదంపతులకు జన్మించినకొడుకులేయిద్దరు రెండుజాములవేళమందిరముఁజొచ్చి తండ్రినివధించిరి. స్వహస్తములతోఁ దండ్రి నిజంపినవాఁడు రెండవకొడుకు. జ్యేష్ఠుఁడుతానుగద్దె నెక్కవలయునని దగ్గరనుండి తమ్మునిచేతఁ దండ్రిని చంపించెను. అదురాత్మునినామధే యము అభీసింగు. ఈదుష్కార్యముజరిగినది మొదలుకొని మారువారు సంస్థానమున కభ్యుదయము లేదని జనులుతలంచుచున్నారు.

రాణాసంగ్రాముని కథ.

సంగ్రాముఁడు క్రీ, శ. 1716 వ సంవత్సరమునమీవారుసింహాసనమెక్కెను. పూర్వపురాజుల శౌర్యమునుజూపిన యుదయపూరు రాజులలో నితఁడేకడపటివాఁడు. అతఁడుధృడవ్రతస్థుఁడనియు న్యాయపరిపాత యనియు నాడంబరము లేనివాఁడనియుఁ దెలుపుటకనేక కథలుగలవు. అతనికాలములోఁ బ్రజలుమహారాష్ట్రులవలనమొగలా యిలవల్ల బాధలు లేక చాలసుఖపడిరి.

అతఁడు కడుబాలుఁడయియున్నయప్పుడెతండ్రిమృతినొందుటచే దల్లిబాల్యకాలమున రాజ్యపాలనముఁజేసెను. యుక్తనయస్థుఁడయినపిదప నతఁడు రాజ్యభారమును బూని తల్లిపెత్తనమేమియు లేకుండ బాలించెను. ఒకమారు వానితల్లి యనవసరముగదనకుసంబంధములేని

వ్యవహారములలో జోక్యము కలుగఁజేసికొనఁగ నతఁడామెకు నెంతో చమత్కారముగ బుద్ధిఁజెప్పెను. సంగ్రాముఁడు సర్వకాలసర్వావస్థల యందు మిక్కుటమగు మాతృభక్తింజూపి యామెయడుగులఁ గన్నుల నద్దుకొని విధేయుఁడయి యుండుటఁజేసి కొడుకు తనపలుకులు వినకపోవునాయని తలంచి యామె యడుగరానికోరికల నడిగెను.

దేరియావదు పేరుగల యొకచిన్న సంస్థానముగలదు. ఆసంస్థాన ప్రభువుసంగ్రామమునకుర క్తస్పర్శగలమట్టకు. అతఁడుదుర్జయుఁడయి యుండ వానిసంస్థానమును సంగ్రాముఁడు తనయధీనము చేసికొనెను. రాణా చిన్నవాఁడయ్యు యుక్తాయుక్తము లెఱిఁగి పౌర్వాపర్యములువి మర్శించి ప్రతికార్యముసేయుటఁజేసి సామంతరాజు లెవ్వరు దేరియావదు ప్రభువుపక్షమున రాణాను బ్రతిమూలర్తి. అట్లు రెండుసంవత్సరము లాప్రభువు రాణావారి దర్బారునకు దూరుఁడయి నానాబాధలు పడిపడి యెట్టకేల కేదోవిధమున రాజానుగ్రహము బడయ నిశ్చయించుకొనెను. సంగ్రాముని తల్లియొద్ద నూడిగములుసేయు పనికత్తియలలోఁ గొందఱి నాపఱిభు వెఱిఁగును. అందుచే వారిం గలిసికొని యతఁడు వెలలేని నగలు వారికి బహుమానముగ నిచ్చెదనని వాగ్దానముసేసి రాణావారి తల్లితోఁ దనసంగతి మనవిచేయుమని చెప్పి యామె కొకయజ్ఞాయును రెండులక్షలరూపాయలు కానుకగ నిచ్చి నట్లొక పత్రికమును వ్రాసివారిచే నామెకుబంపెను. రాణాసంగ్రాముఁడు పూటపూట భోజనమునకుఁ బోవకముందు తల్లియున్న యంతఃపురమునకుఁ బోయి యామెకుఁ బాదాభివందన మొనరించి పిమ్మట నారిగించుటకుఁ బోవుచుండును. ఒకనాఁడు సాయంకాలము రాణా యెప్పటియట్లు తల్లియడుగులకు మ్రొక్కి భోజనమునకు వెడలఁదలఁచుచుండఁ దల్లి కొడుకు నొకకోరిక కోరెను. "కుమారా! దేరియావదు ప్రభువు నీచేతఁ దగినట్లు దండింపఁబడియె. ఇప్పుడతఁడు పశ్చా

త్తాపము నొందుచున్నాఁడు. కిమ్మీర వానిసంస్థానము వానికిచ్చి నీ యనుగ్రహమునకుఁ బాత్రుని చేయఁగూడదా" యని యడిగి యామె తనకాపిభువు వానిపట్టమున చెప్పినందున కిచ్చె నన్న రెండులక్షల రూపాయిల మాటకూడ దాఁచక చెప్పి యెట్లయిన వాని ననుగ్రహిం పుమని బ్రతిమాలెను. ఆకోరిక విని రాణా విసుగుకొనక లేశము సం దేహింపక యట్లె చేయుదునని చెప్పెను. రాణా యేకార్యమును జే యదలఁచుకొన్నను వాగ్దానముచేసినపిదప నొకవారము గడపి దానిని వాయిసి చర్యఁజరిగించుట మీవారులో వాడుకగ నుండెను. రాణా నాఁడు తొల్లింటివాడుకలు విడిచి తాను తల్లిసమక్షముననుండి యావ లకుఁ బోవకమునుపే దేరియావదుపిభువును రాజ్యపితిష్ఠితునిఁ జేసి నట్లు శాసనము వాయుమని చెప్పి రెండులక్షలరూపాయలు మాత్ర ము వానియొద్ద లంచము పుచ్చుకొనవద్దని యామెను బ్రతిమాలి వీన యముతో మరల నమస్కరించి భోజనమునకు జనియె.

రాజమాత తనతెలివికి మిక్కిలి సంతసించుచు కొడుకుం బో గడుచుండెను. కాని మరునాఁడు సంగ్రామఁ డెప్పటియట్ల తల్లికివంద నము సేయుటకు రాఁడయ్యె. అట్లుసేయుటకుఁ గారణ మేమని తల్లి వర్తమానమంప నెప్పటికంటె నొకగడియయముందు భోజనముచేసెనని యామెకుఁ దెలిపెను. పోనీ సాయంకాలము వచ్చునని యామె వేచి యుండ నప్పుడును రాలేదు.ఆమెబిడ్డనురమ్మని ప్రేమాస్పదముగ మరల సందేశమంపెను. రాణా మునుపటికంటె వినయముగఁ బ్రత్యుత్తర మం పెను. కాని తానుమాత్రము మాతృదర్శనమునకుఁ బోవఁడయ్యె.

అంతట రాజమాత తనతప్పుఁ దెలిసికొని దుఃఖితయయి మూ డుతరములనుండి మీవారునకు మంత్రిగానుండి రాణాలకు హితోప దేశము జేయుచున్న ముఖ్యమంత్రిసలహా నడుగవలయునని వానిఁ దనకడకు రమ్మనియానతిచ్చెను. బుద్ధిశాలియగు నామహామంత్రి

"రాజ్యాంగవిషయములను రాణావారితోఁదక్క మఱియెవ్వరితో నేను మాటలాడఁగూడదని నాకు రాణావారు శాసించిరి. కావున నేను రాఁజాల" నని యామెకు సవినయముగ వర్తమానమంపెను. ఈపని యత్నము విఫలమగుటయు నామె తనకు శక్యమయిన యత్నము లన్నియుఁ జేసె. ఎన్ని చేసినను గొడుకుదర్శనము గాదయ్యె అప్పుడు కోపము హెచ్చజొచ్చెను. పనికత్తె లెదుట నిలువఁబడుటకు వీలులేక పోయె. తుదకామె యన్నముదిరుట మానుకొని యెవరికిఁగానఁబడక విలపింపఁ జొచ్చెను. అప్పటికియనఁగుమారుఁడు లక్ష్యముసేయఁడయ్యె ఎట్టకేల కామె దేశము విడిచి గంగాయాత్రకుఁ బోదునని కొడుకునకుఁ జెప్పిపుచ్చెను. వెంటనే కుమారుఁడు తల్లి ప్రయాణమున రవంత యు కష్టపడకుండునట్లు కావలసినన్ని సదుపాయములు జేసి వలయు పరివారమిచ్చి కోరినధనమిచ్చి వెళ్ళుమని వర్తమానమంపెను. ప్రయాణసమయమునఁ బల్లకియంతఃపురమునొద్ద సిద్ధముగానుండునప్పుడయినఁ దన్ను సాగనంపుటకు గడసారి తనకొడుకు తనయొద్దకు వచ్చునని యామె యూహించియుండెను. గడుసరియయిన యామెకొడుకు సందేశములతోనె వెళ్ళబుచ్చెనుగాని యప్పుడయిన తల్లికంటికగుపడడయ్యె. అన్నివిధముల నిరాశఁజెంది సిగ్గుపడి యారాజమాత చల్లని గంగానదిజలములయిన నార్పలేనిహృదయసంతాపముతోఁ బల్లకినెక్కి పయనమయి పోయెను.

పోవుచు నామెమార్గమధ్యమున నంబరుపట్టణమున నొక పూట విడియ నాదేశపురాజగు జయసింగు భక్తిపెంపున నామెదర్శనము జేయవచ్చెను. అంబరురాజు మీవారురాజు బావమఱందులగుటచే జయసింగు బాంధవ్యముచేతను భక్తిచేతను రాజమాతంగనుఁగొని తాను క్రొత్తగా కట్టిన జయపుర మనుమహానగరమును జూచి పొమ్మని యామెను బ్రతిమాలి యామెకు మితిమీరిన యుపచార

ములుచేసి యెంతకు నామె సమ్మతింపకపోవుటచే నామె యొక్కనపల్ల కిదండె తనభుజమ్మపై బెట్టుకొని కొండొకమోసి తనభక్తిఁజూపెను. ఈయుపచారమునకు రాజమాత మిక్కిలి సంతసించి జయసింగు తనయింటిగుట్టు వెళ్ళబోసికొనవలసినంత యాప్తుఁడుగాకున్నను తన మొర వినువారు మఱెవ్వరు లేమి యాతనితోఁ దనహృదయతాప మెఱింగించెను. అతఁడును విని యామె దుస్థితినిఁగూర్చి విచారించి కొడుకునకు నామెకు మధ్యవర్తియయియుండి పొత్తుసేయుటకుఁ బూనుకొనియె.

రాజమాత సరేయని తీర్థయాత్ర వెళ్లి సేవించి మరల వచ్చునప్పు డంబరుపట్టణమునకు రాఁగా జయసింగు తనమాట నిలుపుకొనుటకు నామెతోఁ నుదయపురమునకుఁ బోవఁ దలఁచి తగుపరివారముతో బయలుదేరెను. తల్లి జయసింగును వెంటఁబెట్టుకొని వచ్చుట విని సంగ్రామముఁడు వారియుద్దేశ మెఱిఁగి గృహచ్ఛిద్రముల విషయమున నొకరిచేతఁ జెప్పించుకొనఁ దగునాయని సపరివారముగ పురమువెడలి తల్లికెదురుగఁ బోయెను. పోయి జయసింగు విడిసియున్న తావునకుఁ బోక తల్లి యున్న నెలవునకుఁ బోయి తనరాక నామెకెఱిఁగించి దర్శనముచేసి వెనుకటియట్ల ఁవినలువడసి యామె నభ్యంతర మందిరమునకుఁ దోడుకొనివచ్చెను. ఆమె నింట విడియించినపిదప వెండియు నతఁడు బయలుదేరి జయసింగువద్దకుఁజని వానిని సగౌరవముగఁ బురికిం దోడితెచ్చెను. ఆనాఁటితోఁ గొడుకునకుఁ దల్లికి మనస్పర్ధ లంతరించెను. గృహచ్ఛిద్రములు వచ్చినప్పుడు జనులు తమయింటిగుట్టు పరు లెఱుఁగకుండ కార్యములు చక్కఁజేసికొనుట కడులెస్స యని యతఁడు పలుమారు ప్రజల కుపదేశించుచుండును.

ఆతనిపాలనమునమీవారుసంస్థానము క్రమక్రమముగఁ క్షీణదశ నొందుచున్న మొగలాయిరాజ్యముతోఁ గయ్యమునకుఁ గాలుద్రువ్వక

యుదాసీనముగా నుండెను. ఇట్లనియతఁ డెవ్వరితోడ యుద్ధములు చే యలేదని మనము తలంపరాదు. అతఁడు పదునెనిమిది యుద్ధములు చేసెను. అన్నియు స్వదేశసంరక్షణము నిమిత్తమేచేసెను. తనసాటి రాజులగు మారువారుపరిభవగు నబతుఁడు, అందరరాజగు జయసిం గు మొగలాయిల దార్బల్యముకనిపెట్టి యదేసందని క్రొత్తనేలలు కొన్ని కలుపుకొనుటకుఁ బ్రియత్నించుచుండఁగా సంగ్రాముఁడు పర రాజ్యములు గలుపుకొనుటమాట దేవుఁడెఱుఁగు. తనరాజ్యములో నున్న పరిజలు కుడువఁగూడు కట్టబట్ట గలిగి సుఖించిన నంతెచాలునని యా'వజ్జీవము పరిజాసౌఖ్యము నిమిత్తమే పాటుపడెను.

ఒకనాఁడతఁ డప్పుడే భోజనమునకుఁ గూర్చుండెను. సకలపదా ర్థములు బంగరుపళ్ళెరములలో వడ్డింపఁబడి సిద్ధముగ నుండెను. అప్పు డొకపజరినుఁడు పరుగుపరుగున వగర్చుకొనుచు నచ్చి "స్వామీ మాళ వదేశమునుండి కొందఱు తురకబంట్లు మనగ్రామములోఁ గొన్నిటి పైఁబడి దోఁచుకొని పరశురామప్రీతిఁ జేసి స్త్రీల పురుషులపశువుల జెరఁ బట్టుకొని పోవుచున్నారు" అని విన్నవించెను. అప్పలుకులు చెవులంబ డుటయు సంగ్రాముఁడు సిద్ధాన్న మొకకబళమయిన భుజింపక దిగ్గున లేచి రణభేరి మ్రోయించి. దుర్భేద్యమగుతనకవచముఁదెమ్మనిసేవకుల కాజ్ఞాపించెను. రణదుందుభుల మ్రోఁత వినబడినతోడనేకవచధరులయి మహాశూరులయిన రాజపుత్రులు వందలకొలంది రాజమందిరద్వార ములకడ నిలిచి మేముపోవలసినతావెద్ది ఒక్కపరుగునఁబోయెదము. సె లవిండని యడుగజొచ్చిరి.పోవలసినతావుమాళవదేశమనియు వైరియా నవాబనియు వినినతోడనే యాజోదులు "స్వామీ!గడ్డిపోఁచవంటిమా ళవేందుర్నివిూఁదికి దేవరవారు స్వయముగఁ రాఁదగదు. మేము మీన మ్మినబంట్లము. మమ్మ్మేబంపుఁ డొక్కనిమిసమున గెలిచివచ్చెద"మని వీరాలాపపూర్వకముగా వేఁడుకొనిరి.ఆవేఁడికోలువిని రాజువారిపోకకు

సమ్మతించితాను బలవంతముమీఁద రాజధానిలో నుండనియ్యకొనెను ఆజోదులు వెడలిన శాంతసేపటికిరోగముచే నవయవపాటవము డప్పిన బడుగుమేనిపురుషుఁడొకఁడు రాజదర్శనమునకు వచ్చి తక్కిన జోదుల నంపినట్లు తన్నుఁగూడఁబగతురమీఁది కంపుమని ప్రార్థించెను. అతఁడుకనోరుదేశపుప్రభువగు సామంతరాజు. రాణావారి రణనందుభి మ్రోగిసినప్పు డతఁడు జ్వరపీడితుఁడయి కదలి రాఁజాలకపోవుటచేనంత యాలస్యముగ రావలసివచ్చెను. దేశాభిమానము రాజభక్తివానిహృ దయమున మిక్కుటముగ నుండుటచే నతఁడు కడురోగపీడితుఁడయ్యు సమరమునకుఁబోవసమకట్టి రాణావారియుత్తరువేమనియడిగెను. రాణా వానింజూచి దయఁదలఁచి "నీవింటికిఁబోయి పండుకొని మందుఁదినుమ ని నాయుత్తరు" వని చెప్పెను. ఆమాట లాశూరుని కపథ్యము లగుట చే నతఁడు రాజుమాట పెడచెవింబెట్టి మరల నింటికిబోవ గుఱ్ఱమెక్కి బయలుదేరి వెనుకటిసేన మాళవసేనతో గలియునప్పటి కాతావు జేరి రణమొనరించెను. తురకసేనలో జచ్చినవా రెక్కువ బ్రతికినవారు తక్కువ. మీవారు రాజసామంతులుసంపూర్ణవిజయము నొంది మెరసిరి కాని కనోరురాజకుటుంబమునకు మాత్రమూదినము దుర్దినము. ఏలయన రోగపీడితుడగు నారాజు వీరస్వర్గమధిష్టించెను సింహకిశోరమువంటి వానినందనుఁడు తీవ్రమయినగాయము నొంది బాధపడెను.

ప్రతిదినము దర్బారుముగిసినతోడనే కొలువవచ్చిన సామంతరాజులకు దప్పక తాంబూలము లిచ్చుటయు నందు మిక్కిలి గౌరవనేయులయి సంస్థానమున కుపకారము జేసిన మహావీరులకు రాణావారు స్వయముగనే వానిని యిచ్చుటయుఁ జిరకాలమునుండి యీడివాణమున మరియాదగ నుండెను. కనోరుప్రభువుల కుటుంబ మదివఱకు రాణావారి స్వహస్తమునుండి తాంబూల మందుకొను గౌరవమునెన్నఁడు పొందలేదు. ఈయుద్ధ మయినపిదప సంగ్రామఁడాకుటుంబమున

కట్టిగౌరవము గలిగించి యాచిన్నికుమారునకు తాంబూల మిచ్చెను. అదిచూచి తక్కినరాజు లీసుజెందక కనోరుప్రభువురోగపీడితుఁడయ్యు నొడలు దాచుకొనక చూపినశౌర్యమునకు వానికొడుకు గాయముల చే బడినబాములకు నీగౌరవ ముచితమేయని తలచి సంతసించిరి.

సామంతులకు సంగ్రామునియం దెంతగౌరవము గలదో సామం తులమీద సంగ్రామునకు నంతప్రేమగలదు ఒకసారి చందావతువం శప్రభువయిన సలుంగ్రాయనుశూరుఁడు రాణాచేతనియుక్తుఁడయిమా శవదేశమునకు సైన్యముం దోడ్కొనిపోయి యచ్చట పగతురం జయించి విజయభేరీభాంకరణములతో మరల నుదయపురమునకు వచ్చి ముందుగా రాణావారిదర్శనము సేయకయే స్వకుటుంబమును జూచుట కింటికిబోయెను ఇది సందుగ జేసికొని సలుంబ్రాపయి కిట్టనివాండ్రు కొందఱు రాణాయొద్దకుబోయి యిట్లని కొండెములు చెప్పిరి"స్వామి సలుంబ్రాను మీరు నమ్మఁగూడదు. ఎల్లప్పుడతనిమీద నొకకన్ను వేసియే యుండవలయును అతడు ఢిల్లీచక్రివర్తితోనో లేక మనయిత ర శత్రువులతోనో తప్పక కుట్రచేయుచుండవలయును కానిచో నేల మునుముందు మీదర్శనము చేయకుండ నాలుబిడ్డలంజూడఁదలచును? పెండ్లాము బిడ్డలెక్కడయిన బారిపోదురా? మీరువేయిచెప్పుడి నూరుచెప్పుడి. ఇతడుమీమీదతిరుగుబాటు చేయుటకయి తానువచ్చున ప్పటికి స్వపక్షమువారి నింటనుండుమని వారిఁగలిసికొనుటకు బోయి యుండును."

అనిపలికిన కొండెగాని వాక్యములు సంగ్రామునఁ డెప్పటిశాం తముతో గొనముట్ట విని చిరునవ్వునవ్వి "నాసామంతులెవ్వరుననున్ను బగతుర కప్పగింపరు. సలుంబ్రాకుగలరాజభక్తిని మనము వేర పరీ క్షింపనక్కరలేదు. కాని నీవంటివాని యనుమానముదీర్చుటకయి నే నిప్పుడ దర్బారునకు రమ్మని వానికి వర్తమాన మంపెదచూమ"

మని వెంటనే తన్నిమిత్తము సేవకుల నంపెను. ఈనడుమ సలుంబ్రా తన సైన్యమును విడఁగొట్టి సైనికుల గృహాములకంపితనస్థానమున కరిగి యంతిపురిజొచ్చి తనరాక కెదురుచూచుచుండిన భార్యలను బిడ్డలను బంధువులను పరిజనులను జూచుటకయి లోనడుగిడుచుండ నంత లో నొకసేవకుడు వచ్చి యొకయుత్తరము చేతికిచ్చి రాణావారు మి మ్మిన్నవారి నున్నట్టుగ రమ్మని యానతిచ్చినారని చెప్పెను. పాప ము సలుంబాని తిన్నగా లోని కరుగనయిన లేదు. బిడ్డలముద్దాడలే దు. భార్యలఁ బలుకరింపలేదు. సేవకులవందనము నందుకొనలేదు అ యినను రాజశాసనము జూచినతోడనే దానిం గన్నులనద్దుకొని గు ఱ్ఱముదెప్పించుకొని దానినెక్కి రాజదర్శనముకయి యుదయపురము నకుఁబోయెను.

అప్పుడే యుద్ధముచేసి యింటిపయి మనసుబార స్వకుటుంబ మును జూడవచ్చిన వీరుని నిలువనీయక మరల రాణా గొంపోయినం దునకు పురజనులు నంతఃపురజనులుగూడ విచారించిరి. ఆవీరుఁడుద యపురమువచ్చినప్పటికి వానివిడిదికయి యేర్పఱచిన గృహములో వంటలులేవు సేవకులు లేరు. ఆతఁడాశ్చర్యపడి యట్లుండుటకు గారణమే మని వితర్కించుచుండ నంతలో రాజసేవకులు మందలు మందలుగ వచ్చిరి కొందఱు గుఱ్ఱములకు దాణాపెట్టిరి కొందఱు పాన్పులమర్చిరి కొందఱు పలు పిండివంటలతో నిండిన వంటకములు రాజుగారివంట లోనుండి తెచ్చి సలుంబాకు బరిజనులకు నారగింప బెట్టిరి మరునా డుదయమున సలుంబా రాణాదర్శనము చేయ నతఁడు వానిని మును పటికంటె నెక్కువగౌరవమున నాదరించెను.

రాజదర్శన మయినపిదప సలుంబా సెలవువడసి మరల నిం టికి బోవునపుడు రాణా వానిసాటివారి కందరకు నిచ్చునగలు గుఱ్ఱ ములు మొదలగునవి బహుమాన మిచ్చుటయెగాక కొన్నిభూములు

గూడ వానికి దానమియ్యదలచెను సలుంబ్రా తనకెన్నడులేని భూ దానమిచ్చుటకు గారణమేమని యడిగి రానాచేత గారణముల నెటిగి యిట్లని పలికెను. "అయ్యా! ఈభూములు కష్టార్జితములు గావు కాస నాకక్కరలేదు బుట్టిపోయినను నేనిల్లు కదలగూడని యసమయమున నన్ను మీరు పిలుపించితిరి. అయినను మీశాసనము తలదాల్చి నేనువ చ్చితిని. ఇంతమాత్రమునకు నేనుభూములు బహుమానము బడయు టకు దగను. దేవరవారు నిజముగానీసేవకునిననుగ్రహింప దలతురేని కోరుకొనుటకు నాకు నెలవొసంగుదురేని యొకకోరిక కోరెద నాకు మార్యములువద్దు అగ్రహారములువద్దు, రానావారికివంశినవంటలోనొం డిపదార్థములనుభుజించుటరాజపుత్రులకుమిక్కిలిగౌరవముగావున దేవ రవారికముందు నన్నుగాని నావంశస్థులనుగాని రాజకార్యములమీద నుదయపురమునకుబిలుపించునపుడెల్ల మాకువేరువంటకములజేయింపక మీయింట మీనిమిత్తమువండినవంటకములనే యాదినము పంపినట్లె పంపిననున్న గౌరవించి యనుగ్రహింపవలయునని ప్రార్థించుచున్నాడ

ఈకోరిక సంగ్రాముడు నిర్విచారముగ వానికొసగెను. చం దావతుల కామర్యాద మొన్న మొన్నటివఱకు జరిగెను రానా తన సౌఖ్యములకైన లెక్కసేయక తనకుం బరమాప్తులగు చందావతుల కు దనమాట బోటుపోకుండ నెల్లవస్తువులశ్రద్ధతోనొసగుచుండెను తన పూర్వులు పలుమాయుధనముచాలక యిక్కట్టులుపడుట పెద్దలవలనవి ని సంగ్రాముడువ్యయముదగ్గించవలయునని చాలప్రయత్నించికొన్ని యేర్పాటులజేసెను. సంస్థానమునందుగలపరిగ్రామములవల్ల రావలసి నసొమ్మింతయని యేర్పాటుచేసికొని యాసొమ్మువసూలుచేసిపంపుట కొకయధికారి నేర్పరచి యొకొక్కగ్రామపుశిస్తునొకొక్కకకర్చుకిందనుపయోగించుచువచ్చెను. అనగా నొకయూరిమీద వచ్చినశిస్తు తన భోజనమునిమిత్తముమఱియొకగ్రామముమీదిశిస్తు రాణులనిమిత్తము

వేరొక్కపల్లెశిస్తు బట్టలనిమిత్తమునుపయోగించెను. భోజనమునకుఁజా లనిపట్టుమున కర్చుతగ్గించుకొనునేగానిమఱియొక్కగ్రామపుశిస్తునందుకు వినియోగింపఁడు. ఒకసారి మరచియోయశ్శిద్ధచేతనో సంగ్రామముఁడు తనగ్రామములలో నొకదాని నొకనికి దానమిచ్చెను.ఇచ్చినపిదపనొక నాఁడు రాణా భోజనమువద్దఁగూర్చుండిపెరుగన్నము కలుపుకొని చిర కాలమునుండి పెరుగులో చక్కెరగలుపుకొని తినుట కలవాటుపడుట చే నదియేలవేయలేదని వంటవాని నడుగ నతఁడు విసయముతోనిట్లనియె "దేవా! పంచదారనిమిత్తమేర్పడినగ్రామమునుమీరెవరికో దానమిచ్చిరఁట. అందుచేత మీకు చక్కెరలేదని మంత్రిగారు మీతో మనవిచేయుమన్నారు" ఆపలుకులువిని రానా "నిజమేయతని లోపములే"దని చక్కెర లేకయే భుజించి పోయెను.

సామంతరాజు లందఱిలోసంగ్రామముఁడుకోటేరియోసంస్థానప్ర భువుమీఁద నెంతయు ననురాగము గలిగియుండెను. రాణాయెడ్డనతని చనువులు మెండగుటచే నతఁడొకసారి దర్శనముచేసి యిట్లనియె "స్వామీ! మనపూర్వులుధరించినట్లెప్రాతఫక్కాగాదుస్తులుధరించుచున్నారు అవి యందముగను లేవు చాలుటయునులేదు. ఆమాదిరి మార్చి పొడవు నిడివియుగల నంగీలుదొడిగికొనిన శోభయు సౌఖ్యముఁజేకూరును. ముందుగా మీరుకొత్తమాదిరి దుస్తులుతొడుగుదురేనిమేమం దరము మీమార్గము ననుసరింతుము కావుననట్లుసేయవలయు"నని వేడుకొనుటయు రానా వానిపలుకులు శ్రద్ధగ నాలకించి యట్లేచే యుదు పొమ్మని యానతిచ్చెను. రానా చేసినవాగ్దానము వినియానాడు మొదలు మీవారుదర్బారులలోనిసామంతులుతక్కినదర్బారులలోని సామంతులట్లె పలువన్నెలదుస్తులు దాల్చి కులుకవచ్చుననినమ్మియం టికిబోయిరి. పోయిన కొంతసేపటికి రానాకడనుండి యొకదూత వ చ్చి "అయ్యా! మీగ్రామములు రెంటిని రానావారు కలుపుకొని"రని

చెప్పిపోయెను. రానాయట్టిపని చేయుటకుఁ దనయొనరించిన నేరమేమ యి యుండునాయని యాసామంతుఁడు తలపగులునట్లెంతవిచారించిన నువానికిఁ బొడఁగట్టకయ్యె కారణములేక రానా పిచ్చకోపముతో ని ట్టిపనులు చేయువాఁడు కాడని గ్రహించి తక్షణమే పర్యాణమయి యతఁడు కారణమును దెలిసికొనుటకు రానావారిసన్నిధికిబోయి "మ హాప్రభూ! మీకింత యనుగ్రహము తప్పుటకు నేనేమి నేరముచేసితిని సెలవిం"డని బ్రతిమాలెను అప్పుడతనికి రానా యిట్లనియె. "ఓయీ నేర మేమియుఁ జేయలేవు నీగ్రామములు మేము గలుపుకొనుటకు గారణమిది నేను నాలెక్కలుశోధించి చూచుకొనగా నాకు వచ్చెడు పరితీర్పాయము నేనో కల్పనిమిత్తమే ర్పాటుచేయబడియున్నదని యు ధనమేమియు నిలువలేదని యు దేలినది నీవు చెప్పినదుస్తులకు ధ నము చాలవ్యయమగును అవి కుట్టించుట మాకుకొంద మన్నినాకుం బరమాప్తుఁడవయిన నీవు చిన్నబుచ్చుకొందువు నిన్ను చిన్నబుచ్చుట కిష్టము లేను అప్పుచేసి దుస్తులు కుట్టించుకొనుట కిష్టములేదు కావున కొత్తగా కుట్టించు దుస్తులనిమిత్తము మాకు దగులుకర్చుల కొఱకు మీగ్రామముల గలుపుకొన దలంచితి" కోటేరియోప్రభు వు రానావాక్యముల నాలకించి నిష్కారముగ గొరవితో తలగోకికొం టినని విచారించి "దర్బారుదుస్తులునూర్చనకర్రలేదు మహాప్రభూ" యని యేలికను వేఁడుకొని యెన్నడటువంటి సలహాలు చెప్పకూడదని నోటికి బుద్ధిచెప్పుకొని రాజుచేత ననుగ్రహింపబడి యింటికేబోయెను

సంగ్రాముఁడు క్రీ శ 1734 వ సంవత్సరమున మృతినొందెను అనంతరము మీవారు సింహాసనమును దుర్బలు లధిష్ఠించుటచే నది తొల్లింటిగౌరవము నిలుపుకొనలేక మహారాష్ట్రులచండమూత్రల పాలయి క్రమక్రమముగ క్షీణదశకు వచ్చెను.

అజితుని కొడుకుల కథ

మారువారు దేశపరిభువగు నజితునిగుఱించియొకకథగలదు. అ
తడు ఛోహాణవంశజాతియగు నొక రాజకన్యను వివాహమాడదలచి
పయనమైపోవుచుండ మార్గమధ్యమునవానికి రెండుసింగములగపడియె
నట అందొకటి నిదిరించుచుండెనట రెండవదిమేలొక్కని యుండెన
ట ఆశకునఫలమేమని యారాజు తనజ్యోతిష్కునడుగగా నతడిట్లనిచె
ప్పెనట "రాజా! నీవువివాహముకాబోవు కాంతవలన నీకిరువురు కొ
డుకులు పుట్టుదురుఅందొకడు మహాబాహుశాలియగు. రెండవవాడు
నిదురపోతు పలికిమాలినవాడుసగు ఇదియే శకునఫలము" ఆసిద్ధాంతి
యన్నట్లె యజితునికిద్దఱు కొడుకులుపుట్టిరి పెద్దవానిపేరభయసింగు
రెండవవాని నామము భక్తసింగు ఈకనిష్ఠుడే తండ్రిని గడతేర్చినపా
పకర్ముడు అజితుని ఘోరమరణమును విని జనులు హాహాకారములు
చేసి యెంతో దుఃఖించిరి ఈదారుణము పాల్పై నందుకేగాక య
జితుని కొఱకుజనులు విచారింపవలసినమేలుగుణములతనియందుకొన్ని
యున్నవి అజితుడు బలాఢ్యుడు కావున తనకును తండ్రికిని బరమ
శత్రువై మహోపకారములజేసిన యూరంగజీబు మృతినొందినతోడనే
వానికొడుకులను బలుచిక్కులుపెట్టి కొంతదేశమువారియొద్దనుండి సం
గ్రహించెను పిన్న నాడుతన్ను సంరక్షించిన దుర్గదాసువిషయమునకృ
తఘ్నుడయ్యెను కళంకముతప్ప వానియందు మఱేలోపములేదు. అ
జితుని పట్టపుదేవులు సహగమనము చేయదలంచిరి ఆపని చేయవలద
ని ఛోహాణరాజపుత్రికను బలువురు వేడిరి ఆమెయే తండ్రింజంపిన
భక్తసింగుతల్లి ఎంతవేడిన నామె తనపని మానక యిట్లనియె నేను
భర్తపక్కను నిదురించుచుండ నిదరిలోబొడువబడినయాయనదేహా

మునుండి పరివహించు కొన్నెత్తురులు నన్ను మేలొక్కలిపెను కన్నతం డ్రియనక పరిక్కను బవ్వళించినతల్లిని నన్నెన జూడక మామ్ముద్దుల బిడ్డడు భక్తుడే యీయతిఘోరముచేసెను అనుచుండ భక్తుడుచిన్న జాబొకటివ్రాసి "నేనొక్కడనచంపలేదుతండ్రింజంపుమని మాయన్న నన్నుంబుసికొల్పె అతనిస్వహస్తముతో వ్రాసినయుత్తర మిదిగో చూ డుడని గుంపుగూడిన సామంతులమీద పారవైచెను ఆయుత్తరమును జూపినపిదప నారాణి "యీకొడుల నమ్మ్మికొనియా నన్ను బ్రితుకమ నుచున్నారు చాలుచాలు నాకొడుకుల యింటనుంటకంటె నీమంట పాలగుటయే నాకెక్కువసుఖ" మని పలికి సహగమనముచేసెను.

తండ్రింజంపించి గద్దెయెక్కినాడన మాట మరచితిమా యభ యసింగు మారువాయుబ్రిభువులలో నగ్రగణ్యుడని చెప్పనచ్చును అ తడు కదలక కదలక యొకసారి విజృంభించిలేచెనో శూరులను దలత న్నిన శూరుడై మెరయువాడు ఆకాలమున రాజస్థానమునందంతట వానింబోలిన విలుకాడు పోటుమానిసి మఱియొకడు లేడు ఆకారణము న నతనికి మిక్కిలి గర్వముకలదు ఈగర్వముచేతనేయతడొకసారియొ కగొప్పపరిమాదమును జేసెను. ఈతడు తనకుమార్తెను అంబరురాజు కచ్వావంశస్థుడునగు జయసింగునకిచ్చి వివాహముచేసెను ఈకచ్వాపం శస్థులు తక్కిన రాజపుత్రులవలె యుద్ధమునందంతవండిమగలుగారు అందుముఖ్యముగా జయసింగు ,యుద్ధపరాజ్ముఖుడై కత్తులమోడకం బె చదరంగపు బెత్తులమీద నెక్కువ యాసక్తగలిగి కాలముపుచ్చు చుండును ఆందుచే తభయసింగు డిల్లీచక్రవర్తి సభలోనైననుసరే తనయల్లునిపరిహాసముచేయుచువచ్చె ఒకనాడుచక్రవర్తియు గొం దఱు సామంతులు నల్లుడుగూర్చుండ నభయసింగుపరిహాసార్థకముగా జయసింగుతో మిమ్ముల్లోకులు కచ్వాలందఱు అదికచ్వాగాదుకస్వా

కస్వా యనఁగా గడ్డి. గడ్డి పోఁచ లెట్టిపోటులఁబొడుచునోమీకత్తులు నట్టిపోటులే పొడుచును." అనెను.

ఈయెగతాళిమాటలు విని జయసింగు మనసునం గోధముఁ బూని యదనువచ్చినప్పుడుమామగారిపైఁ బగదీర్చుకొనఁదలంచెను. జయసింగు యుద్ధములలో గొప్పజోదుకాకపోయిననుఁ బగతురనెట్లో కడతేర్చి తనకార్యము చేసికొనుటలోఁ గడుదిట్టరి. కాఁబట్టి మామపైఁగల యక్కసుఁదీర్చుకొనుట కతఁడు చక్రవర్తికొలువులోనున్న యొకయుద్యోగస్థునితోఁ గుట్రిలుపన్ని యతని వెనకుచుండెను. అటులుండ నొకనాఁడు చక్రవర్తి కొలువులో మంత్రులు సామంతులు మొదలగువారనేకులుండజయసింగునభయసింగునక్కడకువచ్చిరి.జయసింగుతోఁ గలసి కుట్రిలుపన్నిన యుద్యోగస్థుఁడభయసింగుయొక్కసామునేర్పులు బంటుతనము మొదలగునవి మితిమీరినట్లు మెచ్చుకొనుచుఁ జక్రవర్తి చెవులకు వినఁబడునట్లు పొగడ నారంభించెను.

ఆపలుకులువిని చక్రవర్తియభయసింగు వంకఁజూచి "అవును నీనేర్పునుగుఱించి నేనును బలుమాఱు వినియున్నాఁడ" నని హెచ్చరింప నభయసింగు "చిత్తము. దానికిందగు సమయము వచ్చినపుడు నాప్రజ్ఞ కనఁబడు" నని యుత్తరము చెప్పెను. అనవుడు జయసింగు నిమిత్తుఁడగు నుద్యోగస్థుఁడు చక్రవర్తితో "నితఁ డొక్కయేటునదున్నపోతుమెడఁ దెగవేయఁగలఁడట. ఏలినవారెప్పుడైన నిదివిన్నారా" యని యడుగఁ జక్రవర్తి "యోహో! యట్లయిన నాచిత్రముఁ జూడవలసినదే. సత్వరమే యొకదున్నపోతుం దెప్పింపుఁ" డని యానతిచ్చెను. తోడనేయొక కాఱుదున్నపోతును సేవకులుదెచ్చి యెట్టయెదుట నిలిపిరి. అది రాకమునుపె యభయసింగు ఖడ్గమునుదూసి మెఱపుఁ దీఁగెలాగునఁ దిప్పుచు నట్టహాసము జేయుచుండ మంత్రిసామంతప్రభృతులు చక్రవర్తియు వాని భుజాదర్పముఁజూడ నెంతయు

నుబలాటపడిరి. నడగొండవంటి యాకాతెనమును సేవకులు గొనితేర
గానించూచిన తోడనె దుర్నిరీక్ష్యమయిన యభయసింగుమోము
వెలవెలఁబోయెను.

ఆయెనుఁబోతుసామాన్యపు టెనుబోతు కాదు. జయసింగు
వానిమిత్రుఁడు గలసియోచించి మిక్కిలి పొగరెక్కిన దున్నఁదెప్పిం
చి యది తెగబలిసిపోవునటకు మొలలోతు గడ్డిలో మేఁపిరి. చక్రవ
ర్తి సమ్ముఖమున కది వచ్చునప్పటికి దానిమెడ పరిపంచమునం దేబ
లాఢ్యుఁడైన నెంతపదునక త్తితోనైన తానొక్కయేటుతోఁ గాదుగ
దా పదియేటుల నయిన దెగనేయుటకు వీలులేనంత దిట్టముగ బలిసి
యుండెను. అందుచేఁ దప్పక మామకుఁ బరాభవము జరుగునని
జయసింగు నిశ్చయించుకొని యుండెను. అభయసింగు దానినొక్క
సారి తేరిపారఁజూచి చక్రవర్తితో "నెనొకసారి నాగదిలోనికిఁ బో
వుటకు సెలవీయ వేఁడెద"నని యడుగగనతఁడు దానికంగీకరించెను. అ
భయసింగు గదిలోనికింజని నల్లమందు ముద్దఁదీసి సాధారణముగా
తానుపుచ్చుకొనుమోతాదుకన్న రెండురెట్లెక్కువపుచ్చుకొని కన్నులు
జ్యోతులవలెనెఱ్ఱఁబడ నుగ్రమూర్తియై యీవలకు వచ్చి చేరియున్న
సభికులనందఱవంక నొకసారి కలియఁజూచి దానికంతకుఁ గారకుఁడు
తనయల్లుఁడే యని గ్రహించి తెప్పవాల్పకాతని నొకనిమిసముచూచి
పిమ్మట చక్రవర్తివంకఁ తనదృష్టులు నిగుడ్చెను. జయసింగు మామ
జూచినచూపులలోగీడు శంకించి చక్రవర్తి కిట్లనియె. "దేవా! రా
జపుత్రు లవమానము పడినప్పుడు మీదు మిక్కిలి నల్లమందు మద్ద
తు పుచ్చుకొన్నపుడు పిచ్చివారలయి యెదుట నెంతవారున్నను లె
క్కసేయక పరాభవకారణులగువారలపైఁబడుదురు. కావున మీరిట
నుండి తొలఁగిపొండు" అట్లుజయసింగు మాట్లాడుచుండఁగనే యభ
యసింగు పట్టాకత్తి రెండుచేతులంబట్టి బిబిరిదిప్పుకొనుచు జంతు

వునుడాసెను. సభాసదుల కన్నులు చీఁకట్లు గ్రిమ్మెను. పిడుగువంటిచ ప్పుడు చెవులకు వినఁబడియె. కొన్నెత్తురులునేలఁగారె. సభాసదులు కన్నులుదెరచిచూచునప్పటికి దున్నపోతు తల నేలఁబడియుండె. ఆదె బ్బచే నలసి యభయసింగును జంతువు ప్రక్కను నేలం బడియుండె. అందఱు బహువిధంబుల నభయసింగుదోర్బలముఁ గొనియాడిరి. జ యసింగును వానిమిత్రుఁడు తమ యక్కసుఁదీర లేకని లోలోన సిగ్గు పడవలసివచ్చె. కాని యీదారుణకర్మమును చూచినపిదపఁ జక్రవర్తి జన్మమధ్యమునన్నెన్నఁడు వేడుకనిమి త్తము దున్నపోతుం జంపుమని వాని నడుగఁడయ్యె.

అభయసింగు దేశ మిరువదేండ్లు పరిపాలించెను. ఆకాలము లో నిరంతరమును వానికిఁ దమ్ముఁడు దుఃఖకారణుఁడయ్యెను. భక్తుఁ డు బలము సాహసముగలయోధుఁ డగుటచే సోదరులకు విధేయుఁడై నెమ్మదిగఁగాలముఁ బుచ్చుఁడయ్యె. అభయసింగు మీవారు ప్రభువైన తోడనే తమ్మునకు నాగూరుసంస్థాన మిచ్చెను. ఆసంస్థాన మనుభవిం చుచు సంతుష్టుఁడై యుండక భక్తసింగు తనయందుఁ దనయన్నకు నమ్మకలేదనియు నట్లగుటచే దనకతఁ డెప్పుడైన నపకారము చేయవ చ్చుననియు లేనిపోని యనుమానములు తెచ్చిపెట్టుకొని యన్నగారి కేవైన నిబ్బందులు గలుగజేసినపక్షమునఁ దనజోలికతఁడు రాఁడని నిశ్చయించి యిక్కడిమాటలక్కడ నక్కడిమాటలిక్కడ చెప్పి చు ట్టుపట్లరాజులతో సోదరునకు గలహాము గలిగించెను. ఇట్టికలహాము వానిప్రయత్నముచేతనొకసారి యంబరపతిభువునకు నభయసింగునకు సంభవించెను. ఆభయసింగు దండెత్తిపోయి జయసింగునగరములలో నొకటియగు బికనీరు ముట్టడించెను. జయసిం గానగరమును విడిపింపఁ బోయి సంపూర్ణముగ నోడిపోయెను. ఈగెలుపువలన జననష్టమేగాని యభయసింగునకుఁ గలిగినలాభములేదు. జయసింగు పరాజయము

కొందినను బినమూమగారగుభక్తునియొక్క దేవతార్చనపు పెట్టెను మెల్లగా సంగ్రహించుకొని తనయమూమతీసికొనిపోయి యందులో నున్న దేవునకుఁ దన దేవతార్చన పెట్టెలోనున్న యమ్మవారిని వివాహముచేసి తన్నిమిత్తమున గొప్పయుత్సవముచేసి యనంతర మావిగ్రహమును మరల భక్తునకుఁ బంపివేసెను. కావలయునని కలహము దెచ్చినందుకు భక్తునకే పరాభవము జరిగినదని యందఱుసంతసించిరి. అభయసింగు తనయల్లునితో వచ్చిననిష్కారణకలహమునకువిచారించి, యెట్టకేలకు మిూవారురాజుల ప్రేరణమున సంధిగావించుకొనియె.

ఈయుద్ధము ముగిసిన కొంతకాలమునకే మరల తనతమ్ముఁడెవరితోఁ గొత్తకలహముఁ దేకమునపే యభయసింగుమృతినొందుటయు వానికొడుకగు రామసింగు సింహాసన మెక్కుటయు సంభవించెను. ఈకుమారునకుఁ బినతండ్రివలనఁజిక్కులు మొదట పట్టాభిషేకమునాఁడే కానఁబడియెను. పట్టాభిషేకమప్పుడు రహతూరుల రాజబంధువులలోఁ బ్రధానపురుషుఁడగుటచే భక్తుఁడువచ్చి కానుకలుకట్నములుసమర్పించియన్నకుమారునకు మొగమునటీకాస్వయముగవేయవలసినది. అట్టిమర్యాద లతిక్రమించి భక్తుఁడాసమయమున స్వయముగరాక తనకానుకలు తనవిన్నపములు క్రొత్తరానాకు సమర్పించుటకు ముసలివగు తనదాదినంపెను. రాజపుత్రులు తమ్ముఁబెంచినదాదులను మిక్కిలిగౌరవముతో యావజ్జీవము రక్షింతురు. కొందఱురాజపుత్రులు రాజకీయవ్యవహారములలోను గృహకృత్యములలోను తమదాదుల మాటలు కడుగుదాటక వర్తింతురు. ఎంతగౌరవమైన నంతఃపురములలోఁ జరుగదగినదేగాని సభలలోనికివారు రాఁజనదు. పినతండ్రికిబదులుగావచ్చిన యామునలిదానినిఁ జూచినతోడనే క్రొత్తరాజగు రామసింగునకు మహోగ్రహము పొడముటచే నతఁడిట్లనియె.

"ఛీ! ఛీ! నీవుమరల నిన్నుఁబంపినరాజువద్దకుఁ బొమ్మ్ము. పట్టాభిషేక పు సమయమున నామొగమున టీకావేయుటకు తానుస్వయముగ రాక తొక్కవలెనన్న తొంబదియేండ్లు తొత్తును బంపునా? నేను కోతి ననుకొనినాఁడా యేమి. మీరాజుపంపిన కానుకలు కట్నములు నాకక్కరలేదు. ఆతఁడు మాయెడఁ జేసిన యపరాధమునకు మేము మునుపతని భరణమునిమిత్తమిచ్చిన నాగూరు సంస్థానమునం దర్ధభాగము గ్రహింతుమని చెప్పుము."

ఇట్లు పరాభవము పడినదాది నాగూరునకుఁబోయి తనపెంపుడు బిడ్డయగు భక్తసింగుతో రామసింగన్నమాటలం దొకటియుమరచిపోక పూసగ్రుచ్చినట్లు చెప్పెను. ఆపలుకులువిని భక్తసింగు కోపముచేమిడిసిపడకశాంతుఁడై "యర్ధరాజ్యమెందుకు. కావలసినపట్టుమున నాగూరు సంస్థానమంతయు మీకు నేనర్పించెద" నని మరల నొకరాయబారిని రామసింగునొద్దకుఁ బుత్తించెను.

రామసింగు గద్దె యెక్కినది మొదలు గర్వితనమునం బెచ్చుపెరిగి తనదండ్రి కాలోచనలు చెప్పు మంత్రులయు వృద్ధులయు హితోపదేశములు వినక నిరాకరించుటయే గాక మీదుమిక్కిలి యాలోచనలు చెప్పునప్పుడు వానిని వెక్కిరింపఁ జొచ్చెను. హృదయమును హృదయముతోఁబాటు నోరును మంచివి గాకపోవుటచే నతనికి స్వల్పకాలములోనే రాజబంధువులగు రహతూరులలో సగముకంటె నెక్కువమంది శత్రువులైరి. రహతూరదొరలలో నగ్రగణ్యుఁడగు కునీరామనువానికి మొగమున ముడుతలు మెండుగా నుండుటచే రామసింగు వానికి గొండము చ్చని పేరు పెట్టెను. చంపావతి కులాగ్రణియు దనతండ్రికి మంత్రియు నగు కుసూలుసింగు పొట్టిగ లావుగనుండువాఁడు. రామసింగు వానికి బొంతకుక్క యని పేరుపెట్టెను.

రహతూరులతో పరిహాసమాడుట పాముతో జెరలాటలాడుట

రానా తన్ను బలుమాకులు వెక్కిరించినప్పుడు కుసూలుసింగు చెప్పుడు వచ్చిన మోటయుత్తరములనుఁ బట్టి వానిస్వభావమును రానా తెలుసుకొనవలసినదే కాని మంచుఁ డగుటచే రానా తెలుసుకొనలేకపోయెను. ఒకనాఁడు రానా వెనుకటియట్లుపరిహాసమూడ కుసూలు వాని కిట్లనియె. "అవును నేను కుక్కనే కాని యీకుక్క సింగము నెదురించుకుక్క" పాపము రానా రామసింగు మదోన్మత్తుఁడై వానిమాటల యర్థము గ్రహింపలేకపోయెను. మఱియొకనాఁడు చంపావతికులస్థుఁ డగు కుసూలుసింగుతో గలిసి రానా పువులతోట లోఁగూచుండి యొక చెట్టునుఁ జూచి యీవృక్షము నే రేమని యడిగెను. "ఇది చంపకము. మీ నేనకు నే నెట్టిశిఖామణినో యీ తోఁట కిదియట్టి శిఖామణి" యనియుత్తర మిచ్చెను. చంపావతి కులస్థునిపై రానాకు మిక్కిలి కోపముండుటచే నత డదిపట్టలేక తక్షణమే దీనిని పడగొట్టి నిర్మూలము చేయుఁడు. మీ సువాసులో చంపక మను పేరుగల దేవెయు నుండఁగూడ దని యీవృక్షమును నాశము చేసెను.

అదిమొదలు కుసూలుఁడు రానాదర్శనమునకుఁ బోవుట మానెను. అట్లుండ రామసింగు తనపట్టాభిషేక సమయమున బినతండ్రి యగు భక్తుఁడు తనకుఁ గావించిన యవమానమునకు బగదీర్చుకొనుటకయి వానిపై దండువెడల నిశ్చయించెను. దేశమునకు బరమశత్రువు లగు విదేశస్థులనేకు లుండగ వారినందఱి విడచి రానా పినతండ్రిమీఁద యుద్ధమునకుఁ బోవుట స్వకులక్షయహేతు వని కుసూలుసింగు విచారించి యట్టిపని చేయవద్దని రానాకు హితోపదేశము చేయుటకు మనసులో నిష్టము లేకయే యొకసారికోటలోనికి వచ్చెను. అతఁడు సభలోఁగూర్చున్నతోడనే రానా వానిం జూచి వెక్కిరించి పరిహాసపువచనము లాడి "నీపిశాచరూపము నేను జూడలేను కావున

మీరు శ్రమపడి మాకు తరచుగా దర్శనమీయ నక్కఅలేదు" అని చెప్పెను. ఆపలుకు చెవులఁబడినతోడనే తోఁకఁద్రొక్కిన తాచువలె చివాలున పీఠమునుండి లేచి ఖడ్గము నొరలోనుండి యూడఁబెఱికి ఝళిపించి "యీఖడ్గమును త్రిప్పినంతసుళువుగా మీరువారు దేశము నంతను ద్రిప్పివేయఁగల రహతూరు రాచవాని నవమానించితివి జాగ్రత్త" యని మరియేమియుం బలుకక సభామందిరము విడిచి యావలకుఁ బోయెను.

అసోపుసంస్థానప్రభు వగు కునీరా మనువాఁడు రానా చేష్టలు రోసి లేచి పోబోవుచుండ రానావానిం జూచి "ఓమునలికోతీ! వెళ్ళకురా" యని పరిహాసముగా బలికెను. "కోతి గంతులువేయుట యారంభించి నప్పుడు మీ రానందింపవచ్చు" నని ప్రత్యుత్తరము చెప్పి యతఁడు గొలువును విడిచిపోయెను. సభ విడిచి యాయభిమానసభను లిద్దఱుఁ గలిసి కొంచెముసే పాలోచించి యాదినము మొదలు రానాత్రో తమకేవిధమైన సంబంధము నుండకూడదనియు భక్తసింగునే రానాగా జేయవలయు ననియు నిశ్చయించుకొని నాగూరు కోటకు సైన్యసమేతులై పోయిరి. ఆయిసువుతో వారివంటిపరిధాన పురుషుఁడే చేరి నాగూరునకుఁబోయెను. అతఁడు మీరువారురాజుల యాస్థానకవీశ్వరుఁడు.

కుసూలుసింగు కునీరామసింగునూరువారు దేశపు సరిహద్దులు దాఁటి నాగూరునకువచ్చుచున్నారనివిని భక్తసింగుపదోగొప్పకారము లేక మీరువారురాజ్యమును మోయు స్తంభములవంటి నూరులిద్దఱు నొక్కమాఱు తనదెసకు రారనినమ్మి వారికి సగౌరవముగ నెదురు సన్నాహము జేయుటకు గుఱ్ఱమెక్కి బయలుదేరెను. అతఁడు వచ్చు నప్పటికి వారిద్దఱు నిదురించుచుండిరి. సేవకులు తమ యుజమానుల నిద్దురనుండి లేపుదు మని ప్రయత్నించినను వద్దనిచెప్పి భక్తుఁడు కు

సూలుసింగుడేరాలోనికిఁ బోయి యాతని పఱుపుమీఁదఁ గూర్చుం
డి యతఁడు తనయంతట తాను లేచువఱకు గనిపెట్టుకొనియుండెను.

తనగుడారములో గొంచెము సందడి జరుగుటచే గుసూలుఁడు
మేలుకాంచి కనులు దెఱువకయేహుక్కా దెమ్మని తనసేవకున కా
జ్ఞాపించెను. సేవకుఁడు ప్రత్యుత్తర మేమియునియ్యక కను తెఱచిన
తోడనే యజమానుని సొజ్జచే భక్తసింగునుజూపెను. చూపుటయుఁ
దడుణమ కుసూలుఁడు నిశ్చేష్టుఁడయి మాటమాటాడలేక
భక్తసింగును దనయజమానునిగనంగీకరింపవలసివచ్చెను. రాజపుత్రు
లకోపము తాటియాసుల మంటవంటిది. దురాగ్రహపరులైన రాజ
పుత్రులు నిదానింతరము భోజనానంతరము దమకాగ్రహముదెప్పిం
చినవారి ననుగ్రహించుట గలదు. కుసూలుఁడు సుఖనిద్రఁజెంది కల
తదేరనమనసుతో మేలుకాంచుటచే దనరాజు చేసిన తప్పులు మరచి
వానిని క్షమింపవలయు ననన్ను భక్తసింగు మిక్కిలి వినయముతో
గూర్చుండుటచే నతనికి వీలులేకపోయెను. మొగమోటముచే నతఁ
డు భక్తసింగునకు విధేయుఁడుకావలసివచ్చె. అందుచేనతఁడు పాన్పు
మీఁదనుండిలేచి భక్తునకు నమస్కరించి ఇదిగో నాశిరస్సు. ఇదియి
ప్పటినుండియు మీది" యని పలికెను.

పాపము భక్తసింగు వారువచ్చినదేచాలునని ముందుగా నం
గీకరింపలేదు. తనయన్న కొడుకు బాల్యముచే వివేకహీనుఁడై య
ట్లు ప్రవర్తించియుండవచ్చుననియు నిష్టమైనచో రానాకువారికి దా
ను సంధిఁజేయుదు ననియు నందుకు సమ్మతింపవలయుననియు వాఁ
డనేకవిధముల బ్రతిమాలెను. ఆరహతూరు శూరులిద్దఱు గార్యము
మిగిలిపోవుటచే స ధి పొసఁగదని స్పష్టముగ జెప్పిరి. ఆకవీశ్వరుఁడు
మరల నెన్నఁడు మారువారునకుబోవనని ప్రమాణము చేసెను. దృ
ఢనిశ్చలులైన వారిని చందనాడుకొనరా దని వారిస్నేహముచేసి భ

క్తుడు మారువారలో బ్రిథానపురుషు లగు నాముప్వ్వారను తనప్వాధీనము జేసుకొనెను.

తనసేనలోఁ బ్రిథానపురుషులు ముగ్గురుదాయాదితోఁజేరినారని విని రామసింగు కుపితుఁడయి జహలూరుకోటఁ దన యధీనము చేయ వలసిన దని భక్తునకు వర్తమాన మంపెను. భక్తుఁడు వానివలె కోపావిష్టుఁడుగాక వినయసంపత్తి గలిగి నాకునాయేలినవాఁతో యుద్ధముసేయుట కిష్టములేదు. మీరువచ్చిపుచ్చుకొనినపక్షమున జహలూరుకోట నిచ్చుట కేయాటంకములే" దనిప్రత్యుత్తరమిచ్చెను. ఉమాటల సరకుసేయక రామసింగు భక్తుని వానియనుచరులను నాశనముచేయ సంకల్పించుటచే జహలూరుకోట యిచ్చెద నన్నను నాగూరుపై దండు విడిసెను. మారువారుదేశ మంతయు నంతఃకలహములతోడ నట్లుడికిన ట్లుడక జొచ్చెను. ఉభయసైన్యములకు గొన్ని చిన్నచిన్నపోరాటములు జరిగినఁమీఁదట మేర్తా యనుగ్రామ సమీపమున నొక గొప్పయుద్ధము జరిగెను. రామసింగు కుసూలును గుసీరాముని బరిభవించినట్లే యనేకరాజపుత్రవీరుల నవమానించుట చే పలువురసూరులు వానిని విడచి భక్తసింగుతోఁ జేరిరి. అందుచే భక్తునిసేన గొప్పదిగ నుండెను. అయినను రామసింగు దేశమేలుచున్న రాజగుటచే వానిపక్షమునగూడ ననేకులు చేరిరి. వాక్పారుష్యములేక గొంచెము గౌరవమే పెద్దలయెడ నతఁడు చూపినయెడ నతని సేనయే విస్తారముగ నుండియుండును. అతని స్వయంకృతాపరాధము ననే సేన స్వల్పమగుటయు నాఁడు పరాభవ మగుటయు సంభవించెను. రామసింగు యుద్ధమునకు వచ్చినప్పుడు తన భార్యలలోనొకతెను వెంటఁబెట్టుకొని వచ్చెను. ఆమెభూజదేశపురాజు కూఁతురు. భక్తకెంతో యుపయోగకారిణి యై యుండెను. ఆమె తుపాకిలో మందు దట్టించుటయు సరిగా గురిచూచి తుపాకిపేల్చుటయు నే

ర్చెను. ఆసేనలోనామెనుబోలుశూరు లరుదుగ నుండిరి. అదియును గాకయామెజ్యోతిశ్శాస్త్రవేత్త.స్వప్న ఫలములుశకునఫలములులెస్సగ నెఱుఁగును. అవియన్నియునటుండ నామెపుట్టినింటినుండిమెఱియలవం టిదైదువేలసైనికులనరణముదెచ్చిరాజునకిచ్చెను. యుద్ధముపారంభ మగునాఁడు రామసింగు డేరామీఁద నొక మూలకాకి వాలి కూయఁ జొచ్చెను. అకూఁతవినగానే తమకు దారుణపరాజయము వినాశనము తప్పక కలుగుననియు నట్టిప్రళయము నాదుశ్శకునము శూచించుచు న్నదనియు నమ్మి సైనికు లుత్సాహమును విసిచి మొగములు వ్రేల వేసికొనియుండిరి. ఆమూలకాకి కావుకావుమని రెండుసారులుకూసి మూడవసారి కూయఁబోవునప్పటికి నేమూలనుండియో తుపాకిదెబ్బ వినఁబడెను. సైనికు లదరిపడి యిదియేమని చూచునప్పటికిఁ కాశకు నపఱి చచ్చి నేలఁబడియుండెను. అదిజూచినతోడనే సైనికులమొగ ములు మరలవికాసవంతము లయ్యెను. రామసింగుమహారాణామా త్రము పట్టరాని బిట్టులుకచేఁ బండ్లు పటపటగొరుకుచు "నీవల నేనుం డగ సాహసించి నాడేరామీఁద తుపాకి వేల్పినవా రెవ్వరు! ఆదురా త్ములెవ్వరో తక్షణమె కనుగొనిరండని యాజ్ఞాపించెను. అనవుడు కొందఱు లోలోన గొణగుకొనిరి. కొందరు కళవళముపడిరి.కొందఱు సందేహించి యిట్టటుఁదిరుగజొచ్చిరి. ఎట్టకేలకందఱిలో ధైర్యవంతుఁ డొకఁడు తెగించి రాణావద్దకుబోయి యాతుపాకి రాణిగారువేల్చి నారని చెప్పెను. తనభార్యయే యాపనిచేసినదని వినినతోడనే రాణా కోపోన్మత్తుఁడై నోటికిరాని తిట్లుతిట్టి "తక్షణమేయామెనారాజ్యము ను విడిచివచ్చినదారినే పుట్టినింటికిఁ బోవచ్చునని చెప్పు" మని వర్తమానమంపెను.

ఆవర్తమానము విని యాదేవి భయకంపితయై తనసేవకుఁడైన రింపుమని ప్రార్థనపూర్వకముగ వర్తమానమంపెను. ఆతఁడామె పా

రనము నిరాకరించుటచే నొకసారి దర్శనమిమ్మని యాదేవి వేడెను.ఎం
తో విశ్వాపియత్నముమీఁద నతఁడామెకుఁ గడసారి దర్శనమిచ్చెను.
అపుడామె భర్తపాదములపైఁబడి"ఇంతమాత్రమున దేవరవారికింత
కోపముగలుగునని యరుగక యీమన్మకునభయమున సైనికులు
వెలవెలఁ బోవుటచే మీకు జయమును సేమమును గోరి యట్లు చేసితి.
కావున నీతప్పుగాసి నన్ను రక్షింపవలయు". నని బ్రతిమాలెను.ఆమె వే
డికోలు బూడిదఁబోసిన పన్నీరయ్యె. భార్యనుజూచి రామసింగు"నానో
టిమాటకు తిరుగులేదు. ఇక్కడనుండి నీవు వెళ్ళవలసినదని నేనంటిని.
నామాట చెల్లితీరవలయును. నీవిటనుండి వెళ్ళితీరవలయు" నని యెం
తో కఠినముగఁ జెప్పెను. తాబట్టిన కుందేటి మూడేకాళ్ళని వాదిం
చుచున్న యామోటరాజుతో వాదించిన కార్యములేదని యాదేవి
"నరే! నన్నువిడుచుట మీరాజ్యలక్ష్మిని విడుచుటయె. ఇదిగో నేఁబో
చున్నా" నని రాజసముఖమును విడిచి తండ్రి తనకరణముగ నిచ్చిన
యైదువేల సైన్యమును వెంటబెట్టుకొని యావలకుఁ బోయెను.

అనంతరము యుద్ధము రెండుదినములయ్యెను గెలుపెవ్వరికిని
సరిగ జేకూరదయ్యె. జోదులుచేతులుచేతులుఁగలయునట్లొండొరులం
జంపువఱకు హోరాహోరీగాఁ బోరఁజొచ్చిరి. ఆ రెన్నాళ్ళయుద్ధము
తో మూరువారు దేశమంతయు శూరజనశూన్యమయ్యెను. అన్న
తమ్ముఁడుమీఁద తమ్ముఁడన్న మీఁద గత్తికట్టి యొండొరులరక్తముప్ర
వహింపఁ జేసిరి. కొన్ని రహత్తూరువంశములు నిర్వంశములయ్యెను.
సమరములయందు గడితేరిన చంపావతి కుంపావతి వంశస్థులగుముసలి
దొరలు మొదలుకొని బాలుఁడగు మెహత్రిప్రభువువఱకుగల రాజపు
త్రులంద ఱాదినమున మృతినొందిరి.ఈమెహత్రిపభువప్పుడేవివాహ
ముజేసికొనెను. వివాహసంబంధమైన కాళ్ళపారాణి యానవాళ్ళయి
న పోకమునుపే పసపుబట్టలు విడువకమునుపే యుత్తజండెములు తీయ

కమునుపే హస్తకంకణములు విప్పకమునుపే భార్యను గలిసికొనకును నుపే మహారాణా రామసింగువర్తమానమంపఁటచేనా బాలుఁముదేశా నురాగము భార్యానురాగముకంటె నెక్కువగ నెంచి యొకదినమైన నామెతో సుఖింపకయే యుద్ధమునకుఁబోయి యచ్చటమృతినొందెను. పాప మాతనిభార్య వివాహవేషమును దీసివేసి వైధవ్యవేషమును దాల్చి మగనిశరీరము యుద్ధభూమిలో నుండిపోవుటచే సహగమనము చేయుటకు వీలులేక యాతని తలపాగ తెప్పించుకొని ధరించి చిచ్చు గుకి మృతినొందెను.

ఈయుద్ధము జరుగుచుండిన స్థలమునకుసమీపముననొకకోనేటి గట్టునొకమఠముండెను.ఆమఠములో మహాత్ములగుసన్యాసులనేకులు వసియించుచుండిరి. ఉభయసైన్యములజేరి యొండొరులమీఁద ఫిరంగి గుండ్లు విసుకొనుచున్నప్పుడు సన్యాసులు తమకవి తగులునేమోయని పర్ణభితినిమఠమువిడిచి పరుగెత్తిరి.ఫిరంగిగుండ్లు వడగండ్లవలెవానిస మీపమున బడుచున్నను లెక్కసేయ యాసన్యాసుల గురువుమాత్ర ము నిర్భయముగ నిశ్చలముగ నామఠములోఁగూర్చుండెను.ఆతనిస్థితి విని యుభయసైన్యాధిపతులు.సురక్షితమగు వేరొకస్థానమునకుఁబో మ్మని వేడుకొనుచు వానికి వర్తమానమంపిరి. అయ్యిరువుర ప్రార్థనలు గూడ నాముసలిసన్యాసిచెవినిఁబెట్టకయిట్లని ప్రత్యుత్తరమంపె. "నా కు ఫిరంగిదెబ్బవలన చావలసినయోగమున్న పక్షమున నెక్కడికిఁబో యిన నాకదితగలక తప్పదు. నేనుచావకతప్పదు.అట్లుగాకభగవంతుం డింకగొంతకాలము బ్రతికింపదలచినపక్షమున నిచ్చటనున్నను నాకొక గుండుదెబ్బయైన తగలదు.కావున నేనిచ్చటనుండికదలను.అంతగా నా కపాయమునసంభవించుననిమీరుభయపడుదురేనిమీరెండు సేనలు దూ రముగఁబోయి పోరాడుకొనుఁడు." అప్పుడుసాయంకాలమగుచుండెను.

అందుచేత నప్పటికి రెండు సేనలు యుద్ధముమానివరుఁనాఁడు వేరొకచోటికిఁబోయి కయ్యమారంభించిరి.

రెండవనాటియుద్ధమున రామసింగుసంపూర్ణముగ నోడిపోయి మేర్తాయను పట్టణమునకుఁ బారిపోయెను. కాని యాపట్టణమువానికి శరణమీయఁగలపాటి సామర్థ్యము గలదికాదు. పట్టణమతివిశాలమగుటచేతను కోటగోడలు సరిలేకపోవుటచేతను వాని కక్కడనుండుట చాలకష్టమయ్యెను. అదియునుపరమనిర్భాగ్యుఁడగుతమరానా నిమిత్తము రణరంగమున మృతినొందిన శూరులుగాక దక్కినరాజపుత్రులందఱు భక్తునియెడ మిక్కిలి పక్షపాతముగలిగి యుండిరి. ఈస్థితిగతులు చూచి రామసింగు రెండుజాములరాత్రివేళఁ గొందరనుచెరులనువెంటఁబెట్టుకొని మేర్తాపట్టణము విడిచి పారిపోయెను. ఈపనికిమాలిన పనికిఁ దోడుగ జయప్పసింధ్యాయను మహారాష్ట్రిప్రభువుతో సంధిచేసికొని వాని శరణమును జొచ్చెను.

ఈనడుమభక్తుడు విజయమునంది తిన్నగామారువారురాజధానియగు జాడుపురమునకుబోయి యచ్చటనెల్ల రహతూరులచేతనుజ్ఞాతుడయి పితృయమగు సింహాసన మెక్కెను. పిమ్మట స్వల్పకాలముననే రామసింగు ప్రేరణమున మహారాష్ట్రిసేనతో సింధ్యామారువారుపై దండెత్తెను. అప్పుడు స్వదేశసంరక్షనార్థము రాజపుత్రులనేకులు భక్తునికొలువులో సైనికులుగజేరిరి. భక్తునిసేన గొప్పదగుటచే నేదైన లాభమున్నపుడె కాని పోరుసేయని మహారాష్ట్రులు పోరాటమువలన గలుగులాభములకంటె నష్టమెక్కుడగునని చల్లచల్లగ జారిరి.

భక్తుఁడు సద్గుణాఢ్యుఁడెయదివఱకేలినరాజులనందఱినిమరపించిచక్కగఁ బరిపాలించెను. శూరుడు మహాబలశాలియున్నతచిత్తుఁడు గంభీరాకారుఁడు మహోదాత ఖడ్గమెత్తి శత్రువులనేయునప్పుడుకలమెత్తి పద్దెములు వ్రాయునప్పుడు సమానచాతుర్యముగలవాఁడునైలోక

వచ్యంబుగ రాజ్యముం బరిపాలించినభక్తునిఁజూచిపరిజలుసంతోషించి యింతమంచివాఁడు నిజముగ తండ్రిం జంపియుండునాయని సందేహించిరి. బంధువులగు రహతూరులుసయితముభక్తునితల్లి మరణకాలమందు పితృవధచేసిన భక్తునిఁగూర్చి పలికిన శాపవచనములుగూడమరచియొకవేళ మహాపతివ్రతయగు నామెశాపము తగులునేనియికముండదె వ్వరికో తగులునుగాని భక్తునకుఁ గాదనుకొనిరి.

మహారాష్ట్రులు రాజస్థానముమీఁద దండెత్తుచుండుటచే భక్తుడు వారిని బారఁదోలఁదలఁచితనసంస్థానమునకునంబరుసంస్థానమునకు నడుమనున్న యజితసింహునకుఁబోయి మహోహూరులగు కచవాహులను శూరులను వెంటఁబెట్టుకొని మహారాష్ట్రులను దరిమివేయుటలో దనకు సహాయము చేయవలసినదని యంబరురాజగు నీశ్వరసింగునకువర్తమానమంపెను. ఈశ్వరసింగుస్థితి ముందుకువెళ్లిన గోయి వెనుకకువెళ్ళిన నూయి యనునట్లుండెను. ఈశ్వరసింగు మాఁతురును రామసింగు పెండ్లియాడెను. అదియుమగాక రామసింగు రాజ్యభ్రష్టుఁడై భక్తుని మీఁదికి మహారాష్ట్రులను బురికొల్పి తీసికొనివచ్చెను. మరియు మహారాష్ట్రులు మిక్కిలి చండశాసనులు అందుచే నీశ్వరసింగు మహారాష్ట్రులతోనేఁ గలసియుండవలయునని తలంచెను. కాని భక్తుఁడు పోరుగువాఁడగుటచేతను తనకన్న బలవంతుఁడగుటచేతను తననమ్మినస్నేహితులగు కచ్ఛావాహులుసయితము రహతూరులమీఁద పనికిరాకపోవుటచేతను భక్తునితో విరోధపడినచో తనకుక్షేమములేదని యేమిచేయుటకుం దోఁచక యీశ్వరసింగు భార్యనాలోచనచెప్పుమని యడిగెను. ఆమె యజితసింగుయొక్క మనుమరాలు. భక్తునకు మేనగోడలు అయినను భక్తునియందు ద్వేషముఁబూనినదగుటచేత వానినెటులైన గడతేర్చెదనని యామె బ్రతినఁబూనెను.

అనంతరము కొంతకాలమునకు భక్తుఁడు సైన్యసమేతుఁడై యం

బరుమీవారు మార్వాడురాజ్యముల సరిహద్దులో నుండగ నంబగు రాణియగు మేనగోడలు వానింజూడవచ్చెను ఆమెరాకచేత భక్తుఁడు పరమానందభరితుఁడై సర్వవిధముల నాదరించెను. ఆమె మేనమామను జూచి తనభర్త విధేయుడనిచెప్పి యనేకాభరణములు విలువగల బట్టలు బహుమానమిచ్చెను. భక్తుడా పారితోషికముల నంగీకరించి యావస్త్రముల ధరించెను. మేనగోడలు బహుమానమిచ్చి వెళ్లిపోయిన కొంతసేపటికి భక్తుని శిబిరమునందు "మహారాజు చనిపోవుచున్నాడు చనిపోవుచున్నా"డని గొప్పకళవళముపుట్టి యెల్లవారినిదుఃఖసముద్రములో ముంచెను.

మొదట వైద్యులాలక్షణములనుబట్టి యది జ్వరమనుకొనిచికిత్సచేసిరి. కానిపిదప రాజపుత్రస్త్రీలు బట్టలకు విషముపూసిమనుష్యులను జంపునేర్పునఁ గడుజాణలగుటచేనది జ్ఞప్తికిరానెల్లవారు నదివిషప్రయోగమే యని గ్రహించిరి. భక్తుఁడుమాత్రము తక్కినవారివలె భయపడక నెప్పటియట్ల ధైర్యముగనుండి మందులిమ్మని వైద్యునడిగెను. వైద్యుడగు సుజా యాగోగమునకు మందులేదనిచెప్ప భక్తుడు "ఏమయ్యా! నావద్ద మాన్యములు గొప్పజీతములు పుచ్చుకొని యను భవించుటయేనా మీపని. సమయమువచ్చినప్పుడు మందు లీయలేక పోయినచో మీపాండిత్య మెందుకు? కాల్పనా" యని యడిగెను.

అడిగినను వైద్యుఁ డేమియుంబలుకక యూరకుండెను. మఱి యొకరాజయినపక్షమున నప్పుడే వానిబుజ్జి తీయించును. భక్తుడు యోగ్యుఁడగుటచే నట్లుచేయలేదు కాని నిష్ఠురోక్తులు పలికెను. వైద్యుఁ డాపలుకులువిని యెట్టకేలకుతనసామర్థ్యముఁ జూపఁదలఁచియొక గొయ్యితవ్వించి దానినిండ నీరుపోయించి రాజుచూచుచుండ నొక వేరుముక్క యానీటిలో పారవేసెను వేసినతోడనే యానీరు గడ్డగాఁ బేరుకొనెను ఎల్లవారి కదిజూపి యావైద్యుడు "ఇది నాప్రజ్ఞ నామం

దుల పరిభావము" మనుష్యయత్నమునకు లోఁబడిసచో నేచికిత్సయైన జేయఁగలను. ఇది మనుష్యయత్నమునకు మించినది.

జీవితాశ యించుకయు లేదని విని భక్తుడు మనోధైర్యమును విడువక మంత్రిసామంతుల నందఱి బిలిపించి బాలుఁడగు తన కుమారుని బిజీయనువానిని వారికప్పగించి వానిపట్టముండు నందఱిచేతపరిమాణములు చేయించెను. అవసానకాలము సమీపించుటచే బిదప బ్రాహ్మణులు వానికి బ్రాయశ్చిత్తాదికర్మలుచేయించి షోడశమహాదానముల బడసిరి. అనంతరము భక్తుఁడు మరణోన్ముఖుఁడై తల్లిశాపముం దలచి వెనుక దానుచేసిన పితృదోహముచే తన ఎముకలు మారువారుదేశమున నుండనీయవద్దని చెప్పి మృతినొందెను పోయినచోటనే వానిని దహనముచేసి యొకసమాధిగట్టిరి. అదిమొన్న మొన్నటివఱకు నుండెను భక్తునిమరణముచేత వానికుమారుఁడగుబిజీసింగు పెదతండ్రియగు రామసింగురాజ్యమునకై కలహింప జొచ్చిరి. బిజీసింగు పిన్నవాఁడగుటచే మహారాష్ట్రులు మారువారును లోఁబరుచుకొనుట కదేసందని మేర్తాపట్టణమును ముట్టడించిరి బిజీసింగుసైన్యసమేతుఁడై యక్కడకు బోయెను.

అంతట మూడుదినములు ఘోరయుద్ధమయ్యెను ఉభయసైన్యములు చాలనష్టపడెను మహారాష్ట్రులు కొండలలోను జెట్లచాటునదాగి చాటుపోరున కలవడినవారగుటచే బయలుమీఁద జరిగిన యాయుద్ధమున వారికంతగానుత్సాహము కలుగలేదు బిజీసింగు సైనికులుపోరబాటుపడి రామసింగు సైనికులనుకొని తమసేనలో మొరియలవంటివారిని తుత్తునియలుగ నరికిరి దైవికమైన యీనష్టము రాజపుత్రసేనకు గలిగినను మహారాష్ట్రులు పారిపోవుటకేనిశ్చయించిరి అదికనిపెట్టి జయము తనకు తప్పకచేకూరినదని బిజీసింగు సంతసించి తనగుడారములో రహస్యముగ దైవమును ప్రార్థన చేయుచుండెను. అట్టిసమయము

ననద్భుతముగ బలముల యద్భ్రష్టములు మారిపోయెను. ఆపదలోను న్నప్పుడు రాజపుత్రులు కుటిలోపాయములఁబన్నితరచుగజయము చేకొనుట ప్రసిద్ధమేగదా! రామసింగుపక్షమునన్నయొకసేనాపతిసేవకునొక్కనిఁబిలిచి బిజీసింగు సేనాపతులలో నొకనివద్దనొకమాటచెప్పుమని పంపెను ఆసేవకుఁడువచ్చి దండముపెట్టి బిజీసింగు సేనలోమను ష్యునివలెనటించి "స్వామీ మనమింకనేలయుద్ధము సేయువలయును. మన మహారాజుగారగు బిజీసింగుగారు ఫిరంగిదెబ్బతిని చనిపోయినారు. ఈమాట మీరెఱుంగరు కాబోలు"నని చెప్పెను.

అతఁడడినమ్మి యుద్ధముమానెను. ఆవార్త యడవిచిచ్చువలె నంతటవ్యాపించుటయు మండువేసగియెండకు మంచువలెరాజపుత్రసేనయంతయు గరిగిపోయెను. ఇదినిజమా యబద్ధమాయని యెవ్వరు నరయరైరి. బిజీసింగును జూడరైరి. మహోశూరులగు కృష్ణనగరు మహారాజు బికనీరుమహారాజు మొదలగు రహతూములందఱు తిరిగిచూడక ప్రాణములమీఁది ప్రీతిచే బరుగెత్తిరి. కొందఱు రామసింగుదయను సంపాదింప బ్రియత్నించిరి.

ఫిరంగులన్నియు మహారాష్ట్రులస్వాధీనమయ్యెను. సాయంకాలమగునప్పటికి యుద్ధభూమి నిర్జనమగుటయు బిజీసింగు సంపూర్ణముగఁబరాజితుఁడై రహిన్‌సంస్థానప్రభువగు లాలసింగొక్కఁడు దనకు సహాయుఁడై వెంటరా బ్రాణము దక్కించుకొనుటకు నాగూరునకుపారిపోవఁగడగెను. ఆచీఁకటిరాత్రికతిపయపరిచారకులతో నతఁడెట్టెటోనెట్టు కొనిపోవుచుండ గుఱ్ఱములలసి సరిగానడువవయ్యె. అనుచరులుగాయములచే బీడితులై బరువులగు కవచములు మోయలేక సకలావస్థలు బడజొచ్చిరి. అట్లుకొంతదవ్వారగినపిదప నాచిమ్మచీకటిలో తాము దారితప్పినట్లు రాజునకుఁబొడగట్టెను. పొడకట్టుటయు నతఁడులాలుసింగును బిలిచి వెనుకకు దిరుగుమని చెప్పెను. లాలుసింగు మొదట సందే

హించి కొంచెముగొణుగుకొని యెట్టకేలకు దానివలనభయము లేదని ధైర్యముచెప్పి యిట్లనెను" మనము మరియొకదారినివచ్చుచున్న మాటనిజమేకాని యిది నాగూరునకుమిక్కిలిదూరమున లేదు మనమిప్పుడు మాయూరికి సమీపముగ నున్నారము ఏలాగోయింత దగ్గరకు రానే వచ్చితిమి గనుక ననొక్కసారి మాగాములు బోనిండు. నేనునాయా లుబిడ్డలను జూచి తిరిగివచ్చెద."

అని పలుకుటయు బిజ్జీసింగునిర్విణ్ణుఁడై లాలుసింగు దారిదప్పించవలయుననియే తప్పించినాడనినమ్మియెదుగురు సేవకులతో నాయర్థరాత్రమున నాగూరునకుబోవ రెండవదారిపట్టెను. ఆత్మలాభపరాయణుడగు లాలసింగు తనునమ్మినరాజునేకాకినిఁజేసి తనయూరుఁజేరెను. బిజ్జీసింగు రహీర్‌పట్టణము దారివిడిచి నాగూరుమార్గమనుసరించి రేయంతయు గుఱ్ఱములుతీసికొనిపోగలిగినంతమేర పోయిరి. నాగూరు రెండామడ దూరముననుండగ వానిగుఱ్ఱముపడిచచ్చిపోయెను. వెంటనే యతఁడొక పరిచారకుని గుఱ్ఱమెక్కిమిట్టమధ్యాహ్నమయిననుసూర్యుఁడు తనకిరణములచేత నిప్పులజెరగుచున్నను ఫలాహారముచేయుటకైన నీరుఁద్రాగుటకైన గుఱ్ఱముదిగకపయినముచేసెను. ఆగుఱ్ఱములు మనుష్యుల నొకవిధముగా మోయగలిగినను వారికవచములనుమాత్రము మోయజాలక బాధపడఁజొచ్చెను వారు మజీమూడుమైళ్ళదూరమందున్న దేశవాలుగ్రామము జొచ్చునప్పటికి గుఱ్ఱములడుగుతీసి యడుగుపెట్టలేక కుంటివయ్యెను అందుచేత నాయారుగురుమనుష్యులు గుఱ్ఱములవిడిచి తామువిడిపోయి యెవరిదారినివారుతోచినచోటులకుఁ బోయి తమతమ యదృష్టముల పరీకారము బ్రితుకవలయునని నిశ్చయించుకొనిరి.

బిజ్జీసింగు కవచమును రాజచిహ్నములను దూరముగఁ బార వైచి వేదవానివేషము వేసికొని దేశవాలుగ్రామముచుట్టు నిట్టటుది

రుగుచుండ రెండెడ్లబండి వాఁడొకఁడు కనబడెను. అతఁడువానితో సం భాషణలకుఁజొచ్చి "రేపుదయములోపున నన్ను నాగూరునకు దీ సికొనిపోగలవా!" యని యడిగెను. అక్కడికి నాగూరెనిమిది క్రో సుల దూరముండుటచేతను రాత్రియంతయు బండితోలవలసి యుం డుటచేతను బండివాఁడు కొంచెమనుమానించెను. రాజు తనయాత్ర ముచేత నెట్టులైనఁ దన్నుఁ దీసికొనిపొమ్మనియడిగి యైదురూపాయ ల నిచ్చెదనని యాసపెట్టెను. బండివాఁడు బహువంతముమీఁద నెట్ట టో యంగీకరించి "నాకు కొత్త రాజగు రామసింగుగారి ముద్రియు న్న రూపాయలేయివ్వవలయుగాని బిజీసింగుముద్రియున్న పాతరూ పాయ లక్కరలే" దని చెప్పెను. సరేయని యారాణాబండియెక్కి బండివాని ప్రక్కనుగూర్చుండి రెండవరాత్రి పయనమారంభించెను. ఎడ్లెంతవేగముగఁ బోవుచున్నను వానితోందఅనుబట్టి యవిమెల్లగా పాకుచున్నట్లు బిజీసింగునకుఁ దోఁచుటచే నతఁడు త్వరగా నాగూ రుఁ జేరవలయునని ఛోయి ఛోయియని యెడ్లను త్వరపెట్టసాగెను. అందుచే బండివాఁడు మిక్కిలికోపించి బిజీసింగును బలుమారు కసరి "నీవెవ్వఁడవు నాగొడ్లనుబ్రితుకనియ్యవా యేమి? ఈయెద్దులను దో లుటకన్న యుద్ధములోనికిఁబోయి బిజీసింగుగారి పక్షముననుండి పగ వాండ్లను దోలరాదా? నీవైఖరిఁజూడ నిన్ను వెనుకనుండి యెవ్వరో త రుముకొని వచ్చుచున్నట్లుఁ దోఁచుచున్నది. నీవెంత గొంతుక బ్రిద్ద లుచేసికొని యఱచినను సరే చచ్చినా నేనింతకంటె నెక్కువవడిగా తోలను. యిష్టమున్నయెడలఁ గూర్చుండుము లేదా దిగినడువు" మని కఠినముగఁ బలికెను.

ఆపలుకు విని రాజు "అవస్థాపూజతేరామ" అనుమాట జ్ఞప్తికిఁ దెచ్చుకొని కాలానుసారముగ నడువకఁదప్పదని తలపంచుకొని మాట లాడక గూర్చుండెను. అక్కడికి నాగూరు క్రోసెడు దూరముండెను

అంతలో బల్లున తెల్లవారె, తెల్లవారినది మొగలుకొని బండివాఁడు వానిమొగముచంక పరికింపట్టి పలుమారులు చూడఁజొచ్చెను. చూచి చూచి యుద్ధములో నలిగి రెండుదినములు నిరంతరపరిశ్రమచేసి సొమ్మొత్తుపాటుతో మాసువేసము వేసికొని సర్వవిధములచేత తేజోహీనుఁడై యున్నను బండిలోఁగూర్చున్న వాఁడుతన రాజని గుర్తెఱింగియు బండివాఁడు బండిమీదనుంచి దిగ్గున కిందికురికి చేనికాళ్ళమీఁదబడి నన్ను క్షమియింపుమని పరిపరివిధములఁ బ్రార్థించి" నేనేలినవారితో సమానముగా కూర్చుండి సామాన్యునితో మాటలాడినట్లు దేవరవారితో మాటలాడితిని. నన్నేమిచేసిననుబాపమున్నదా" యనివిచారించెను

అతని దైన్యమును జూచి జాలినొంది మనకిప్పుడు మరియాపదలతోఁబనిలేదు. నిన్ను నేను క్షమియించితిని భయములేదు. బండెక్కితోలు"మని యానతిచ్చెను; ఇచ్చిననువాఁడు ధైర్యములేక"స్వామీ నేనంత చనువునకుఁ దగను నేనేమి యేలినవారితో సమముగాగూర్చుండి బండితోలుటేమి? నడచుచు దోలెద"ననిపలుక రాజువానిం బలవంతపెట్టి బండి యెక్కించెను వాఁడు బండియెక్కి తనవద్దనున్న బిరుసుపిండి రొట్టెలు పెరుగుమొదలగు పదార్థములు రాజునకుఁ బెట్టి యాకటిఁదీర్చి ఛోయిఛోయియని యెడ్లను తానేత్వరపెట్టి సత్వరముగబండి నాగూరునకుఁ జేర్చెను.

గ్రామముజేరి బిజ్జీసింగు బండివాని కైదురూపాయలిచ్చి తనకు రాజ్యము ప్రాప్తించినప్పుడు మాన్యములిచ్చెదనని వాగ్దానముచేసి వానినంపెను పిమ్మట కొన్ని నాళ్ళకు బండివానికి భూములుకూడనీయఁబడెను బిజ్జీసింగునకుఁ దోవలోనిచ్చినరొట్టెలువంటి రొట్టెలు పెరుగువంటిపెరుగుప్రతిసంవత్సరముబండివానివద్దనుంచియు వానివంశస్థులవద్దనుంచియుఁ బుచ్చుకొనుచు బిజ్జీసంతతివారా మర్యాదలం జరిపిరి. అవినేటికిని బండివానివంశజులకు జరుగుచున్నవి.

మహారాష్ట్రులతో జరిగిన యుద్ధమునందు హతశేషులగురాజపుత్రులువచ్చి నానాటికి నాగూరులో బిజిసింగును కలసికొనిరి అంతట శత్రువులు నాగూరుకోట ముట్టడింప రాజపుత్రులాయుధసములు కోటగాపాడుకొనిరి ఈసమును మాకువాసులోనున్న కోటలు పట్టణము లు క్రమక్రమముగ మహారాష్ట్రుల సహాయమొందిన రామసింగుచేతిలోఁ బడఁజొచ్చెను అందుచే బిజీసింగు బైటనుండి తనకుఁదగిన సహాయమువచ్చినంగాని తనసేమములేదని గ్రహించెను. నాగూరుకోటలో నతనితో నైదువందల లొట్టిపిట్టలుండెను బిజీసింగుతన్ను ముట్టడించుచున్న మహారాష్టులేమరిపాటున నుండ నొక్కనాడు చక్కని యుపాయముపన్ని యొక్కొక్క లొట్టిపిట్టమీఁద నిద్దఱుహతూరులనుగూర్చుండఁబెట్టి కోటవెలువడి శత్రువులపై బడి నురుమాడియెనిమిదిజాములలోపుగనే తనచిన్నసైన్యములతో బికనీరుపట్టణము జేరెను.

బికనీరుపభువు బిజీసింగు పక్షముననుండి కొంతసేపు పోరాడి తనయేలిక మృతినొందినాఁడన్న యపవార్తవిని ముందుగా పాఱిపోయెను రాజ్యబ్రష్టుడైన బిజీసింగునకు మరల సహాయముచేయుట కిష్టములేక యతఁడు వానిని నిరసించెను అట్లు దుర్గమనోరథుఁడయ్యు బిజీసింగు ధైర్యమును విడువక మరలనొకదినము పర్యాణముచేసి జయపురమునకుఁజని తనతండ్రినిజంపిన యీశ్వరసింగును సహాయమడిగెను తనకుమిత్రుఁడై తనపక్షమునఁ బోరాడిన బికనీరురాజుకంటెప్రాఁతపగతుఁడైన యీశ్వరసింగే మంచివాఁడయ్యెనని యతనికి దోఁచెను ఆరాజు సన్మానపూర్వకముగా బిజీసింగును గోటలోబ్రవేశపెట్టుటయేగాక కొలదికాలమునసే స్వయముగా వానిదర్శనముచేయుటకుఁబోయి వానినిమిక్కిలి గౌరవించి ప్రేమతో నాలింగనముచేసికొని వానితోసమానముగా ప్రక్కనుగూర్చుండి కుశలప్రశ్నము లడిగెను.

అక్కడకు బిజీసింగుతోఁగూడ నొకరహతూరు నూరుఁడువచ్చె

ను అతనిపేరు జోవానుసింగు అతఁడు బీజీకి నమ్మినబంటై యతనిప్రాణ
మునకుఁ దనప్రాణమడ్డమువేసి కంటికి రెప్పయట్లు తోడై యెల్లప్పుడు
వానికుడిపక్కనేయుండును. ఆదినమునమాత్రి మతడెందుచేతనోతన
యజమానుని కుడిపక్కనుండక పక్కను గూర్చున్న యీశ్వరసిం
గు నంగరకాల కొంగులమీఁద గూర్చుండెను అట్లు చేయుటకుఁ గా
రణమేమాయని బిజీసింగును యోచించుచుండెను అతనింజూచి యీ
శ్వరసింగు మిక్కిలి యక్కజపడి "ఏమోయీ! నీవీదినమున మీరాజు
వెనుకపక్కను గూర్చుండుటకుఁ గారణమేమి" యనియడిగెను "ఈ
వేళ నట్లుచేయవలసి వచ్చిన"దని జోవానుసింగు ప్రత్యుత్తరముచెప్పి
తనరాజువంకతిరిగి "తక్షణమే లెండు లేచియావలకుఁ బొండు పోవరేని
మరణమో చెరసాలయోతప్ప"దని బిగ్గరగ హితోపదేశము చేసెను
బిజీసింగు కచ్చివాహుల దుస్స్వభావ మెఱిగినవాఁడగుటచే తనబంటు
చెప్పినమాటదప్పక తక్షణమే యటనుండిపోయెను. ఈశ్వరసింగు బిజీ
సింగును సాగనంపుటకు లేవఁబ్రియత్నించెను కాని లేవలేకపోయెను.
ఏలయన జోవానుసింగు వానియంగరకాలకొంగులమీఁద గూర్చుండి
కదలకపోవుటయేగాక విశేషించితనకైజారువానిమెడకు సూటిగబెట్టి
పెచ్చుతగ్గు వచ్చినచోఁ బొడువనిశ్చయించుకొని చాటిపోవుచున్న
తనరాజుతో మీరులొట్టియ నెక్కగావేనాకు వర్తమాన మంపుడని
కేకవేసి చెప్పెను ఈశ్వరసింగు చుట్టములగు కచ్చివాహోదారులు తెల్ల
బోయిచూడసాగిరి. తనరాజులొట్టియనెక్కువరకు జోవానుడదేవిధముగ
నుండి కచ్చివాహులనందఱు గడగడ పడంకనట్లుజేసి చెక్కుచెదరక
లేచి యీశ్వరసింగునకు సలాముచేసి తనకు సెలవిమ్మని యడిగెను.
ఈశ్వరసింగు తన మనోరథము భగ్నమైనదనియు జోవాను తన్ను ప
రాభవించెననియు సిగ్గుపడి మరల సలాముచేసి పంపెను అంతటరహా
తూరులందఱు నొంటెలనెక్కి సాగిపోయిరి అప్పుడీశ్వరసింగు తన స

రదారుల "చూచితిరా వానివిశ్వాసము రాజభక్తియెట్లున్నదో అట్టి శూరులుండగ నారాజు నెవఁడుగెలువగలఁడని పలుకుచు లోనికిఁబోయెను జోవానుసింగు పైవిధముచేయుటకుఁ గారణమిది జోవానుసింగు మామగా రీశ్వరసింగు సేనాపతులలోనొకఁడు. ఈశ్వరసింగు బిడీసింగులకు ద్రోహముదలచినాడని తనమామవలనవిని జోవానుఁ డావిధము నఁజేసెను బిజ్జీసింగు మరల బయనమై నాగూరునకు బోయి యానాయాసముగఁ గోటలోఁ బ్రవేశించెను.

అనంతరమతఁడు తనజీవితకాలములో తనకు రాజ్యప్రాప్తి కలుగునను నాసవిడిచియుండ నాఱుమాసములు గడచినతరువాత నొకనాఁడు వానియొద్ద కొకరాజపుత్రుఁడు నొకమహమ్మదీయుఁడు వచ్చి జోహారుచేసి నిలచి "స్వామీ! మాకుటుంబములను మీరుపోషించుటకుఁ వాగ్దానముచేయుదురేని మీపరమశత్రివు నొక్కనిని మేము గడతేర్పగలము. అతఁడు కడతేరినపిదప నంతయుఁ జక్కబడునని పలికిరి. బిజీసింగునకుఁ బరమశత్రివులిరువురు మహారాష్ట్ర సేనాపతియగుజయప్పసింధ్యాయొకఁడు; పెదతండ్రియగురామసింగొకఁడు; ఈయిద్దరిలో నెవరుగడడేరినను వానికి మంచిదే కాబట్టి యతఁడు వారుచేసిన ప్రతిజ్ఞనంగీకరించెను.

ఒకనాఁడు జయప్పసింధ్యా దంతధావనముచేసికొనుచు డేరాగుమ్మముపద్ద గూర్చుండ, సైనికులకు సరకులమ్మ వత్తకులిద్దఱు లెక్కల పుస్తకములు ముందువేసికొని నీదితప్పు తీదితప్పని బట్టుగఁ గలహించితమతగవుదీర్చుమనిజయప్పను వేడుకొందమనియొకరియాఁడు వాండ్రినొకరు బూతులుతిట్టుచు చేతులుబారలు జాపుకొనుచు నొండొరులవెక్కిరించుకొనుచుమీఁదమీఁదికిఁబోవుచు గ్రిమక్రిమముగా జయప్ప సమీపమునకుఁ బోయిరి. అప్పు డాకస్మికముగా సమీపమున రెండు కత్తులు తళతళమెరసెను. మెరసినతోడనే "ఇది

నాగూరుపోటు" "ఇది జాడుపూరుపో" టని పలుకుచు నిరువు రు రెండుకత్తుల జయప్పను రెండుపోటులు పొడచిరి.జయ ప్పయు వెంటనే పీనుగయై డేరాగుమ్మమువద్దపడెను. పడుటయు శిబిరములో గొప్ప కళవళముపుట్టెను. ఆతొట్రిపాటులో జయప్ప సైనికులు తమయేలికనుజంపిన యిరువురలో దురకందుత్తునియలుగ నరికిరి. రెండవవాడగు రాజపుత్రుడు సైనికులచాటునబడి చల్లచల్ల గనాపలకు దాటి నాగూరునకుబోయి శుభవార్త బిజీసింగునకు విన్నవించెను.

రాజపుత్రుడు మహమ్మదీయుడు బిజీసింగుతోచేసిన ప్రతిజ్ఞ నెరవేర్చుకొనిరి. మహారాష్ట్రులడివఱకే యుద్ధములుచేసిచేసి విసికియుం డుటచేతను నాయకుడు సంహరింపబడుటచేతను సంధికొప్పుకొనిరి. బిజీసింగు కొంతకప్పము నజమీరుదేశము మహారాష్ట్రులకిచ్చి సంధి చేసికొని తానుమారువారునకు రాజయ్యెను. లంచగొండులగు నామ హారాష్ట్రులు రామసింగుపక్షము విడిచి బిజీసింగును రాజునుచేసి స్వ దేశమునకుఁ బోయిరి. రామసింగురాజ్యము సంపాదించుట కిరువది రెండు యుద్ధములుచేసి జయము నందలేక క్రీ॥ శ 1773 సంవత్సరము నందు రాజస్థానమండలి జయపురమున మృతినొందెను. బిజీసింగు సిం హాసనమెక్కి యెడతెగని యుద్ధములు చేసిచేసి ముప్పదియొక్క సం వత్సరములు మారువారుదేశమును పాలించి 5794 వ సంవత్సరమున గాలధర్మము నొందెను.

కృష్ణకుమారి.

పదునెనిమిదివశాతాబ్దాంతమందుహిందూదేశమంతయుమిక్కిలిదురవస్థలోనుండెను. ఔరంగజీబు మృతినొందినతోడనే వానిసంతతి మొగలాయీలుదుర్బలులై స్త్రీలోలులై మద్యపానమత్తులై రాజ్యము మంత్రులచేతి కప్పగించి దేశమునకు దమకునాశనమునుదెచ్చుకొనిరి వారి దౌర్బల్యముంగనిపెట్టి మహారాష్ట్రులుమఱింతపెజృభించి ఢిల్లీరాజ్యము నందలి భాగములనూడబెఱికి పంచుకొని దేశమున కెంతయు క్షోభగలిగింపఁజొచ్చిరి ఒకప్రక్కను సీకులుతలయెత్తి రాజ్యమును స్థాపింపజొచ్చిరి. మరియొకప్రక్క నింగ్లీషువారు ప్రెంచివారు దేశాక్రమణమారంభించిరి. దక్షణమునుండి మహారాష్ట్రులు నిర్ణిద్రప్రతాపులై దేశమును మంగలములోఁ బెట్టివేచినట్లు తపింపజేసిరి నవాబులు రాజులు తమలోతామైకమత్యములేక కయ్యములకుఁ గాలుద్రువ్వుచు కారణములేకయే పోరుచు దేశమును రక్తభూయిష్టము జేసిరి. దేశమందు వ్యాధులు కాటకములు మెండయ్యెను. స్థిరముగా నొకరాజొకదేశమును గొంతకాలము పరిపాలించుననుమాట నిశ్చయములేదు ఈయాపదలకుదోడు పారసీకమునుండియు కాబూలునుండియు మహమ్మదీయులు దండువెడలి దేశములం గొల్లగొని స్త్రీలంజెఱబెట్టి యెల్లయెడల నాశనదేవతను నెలకొలిపిరి. ఆకాలమున హిందూదేశమంతలో రాజస్థాన మనుభవించిన కష్టములెవ్వరనుభవింపలేదు రాజపుత్రులు తొంటివలె దమకుల గౌరవమును దేశగౌరవమును నిలుపుటకుఁ బాటుపడక యంతఃకలహములు పెంచుకొని పోరుచుఁ దమసహాయార్థము మహారాష్ట్రులనుబిలచుచు వారిచే నెడతెగని బాధలంబడజొచ్చిరి. అందు ముఖ్యముగ మీవారు సంస్థానము పడినపాటు చెప్పనలవిగాదు.

పదునెనిమిదవ శతాబ్దాంతమందుభీమసింగనుననతఁడురమారమి
యెనిమి దేండ్లపా ర్శ్వమునమీవారు సింహాసనమెక్కెను. ఇతనికియు క్త
వయస్సువచ్చువఱకు వానితల్లి రాజ్యపాలనమునుజేయుట కెపూని వయ
సువచ్చినవెనుకఁగూడవానికిరాజ్యమీయక తానేయధికారము చెల్లిం
పఁజొచ్చెను. అతఁడపరిమోజకులలో మొదటివాడు. మిక్కిలిదుర్బలుడు
వానికిజగన్మోహనకారియగుకృష్ణకుమారియను కూతురుగలదు. ఆబా
లికయే సంస్థానమునకు వచ్చిన మహోపత్తు మహోద్భతముగా నివారిం
చెను ఆభీమసింగు మీవారు నలువదిసంవత్సరములు పాలించెను. అం
తకాలము రాజ్యముదురవస్థలోనే యుండెను. తల్లియధికారమెట్టిటో
యతఁడు వదలించుకొని యీవలఁబడ మంత్రిలువానినిమోసపుచ్చి
తమయధీనముజేసికొనిరి. దేశమువెలుపల మహారాష్ట్రిలు మహమ్మదీ
యులు కాఱుచిచ్చులట్లు జనులనుబాధింపుచుండిరి. దేశములోపలఁదు
రాజపుత్రికుటుంబములు మంత్రిత్వమువహించి రాజుపేర నధికార
ముచేయుటకుఁ దమలోతాము కలహించిరి. వీరుచందావతులు సూక్తా
వతులు పూర్వమువీరిరువురు యుద్ధములో నొండొరులనుమించి పౌరు
షముజూప బ్రియత్నింపుచువచ్చిరి కాని యిప్పుడు బుద్ధిలేనిరాణాను
బుట్టలోబెట్టి దేశమేలుటకు గలహించిరి మొట్టమొదట చందావతు
వంశస్థులే గెలుపుఁగైకొనిరికాని వారుగర్వితులై యెవరిని సరకుగొనక
యందఱవమానించుచుండ రాజమాత కలహించి యధికారముగైక్కొ
మ్మని సూక్తావతులం బురికొల్పెను అదిమొదలు మీవారుదేశము
పడినపాట్లు కుక్కలునక్కలుసయితము బడియుండవు ఆసంగతులు
నిద్దురలో జ్ఞప్తికివచ్చినను భయముపుట్టకపోదు.

చందావతుల నాయకుడు సూక్తావతులనాయకుని నిష్కారణము
గా నధర్మముగఁ జంపి వాని క్రొన్నెత్తురుతో దడిసిన చేతులతోనే
రాణావద్దకుఁబోయి బీరములుకొల్పెనుఅందుచేత నారెండు తెగలవారు

విధివిరామములులేక పోరుసల్పుచు నొండొరులమగవారింజంపుచు గె
ల్చివారుదేశమున నధికారులమని బయలుదేరి కప్పములిమ్మని ప్రజ
లం బీడించుచు రాక్షసకృత్యములుచేయసాగిరి. ఈయంతఃకలహమును
సహింపలేక దుర్బలుడగు రాణాభీమసింగు విధిలేక తనకు సాయము
చేయుమని సింధ్యానుకోరెను. ఈకోరుట కొఱవితో దలగోకికొనుట
యేయయ్యెను. మహారాష్ట్రులు మిడుతలదండువలెవచ్చిపడి రాణాకు
సహాయముచేయుదుమని వంకబెట్టి యకార్యములనెల్ల జేయజొచ్చిరి
చందావతులలో నొకడు సింధ్యావల్ల లంచముగ్రహించి చిత్తూరుపట్ట
ణము వానియధీనముచేసెను.అదిస్వాధీనముచేసికొని సింధ్యాగార్యం
తరములమీద పునహానగరమునకు బోయెను పోవునప్పుడు దుష్టశీలు
డగు సంబొజీయనుమంత్రిని రాజస్థానవ్యవహారములు చక్కబెట్టుట
కై నియమించెను వాడెనిమిదేండ్లు మీవారున నధికారము చేసెను
వాడెంతదుర్మతిపరుడైనను రానాపట్ల మంచివాడై మెండివాండ్రి
ననేకుల నడచి వారియధీనములో నుండినరానాకప్పగించెను అంతలో
నతనికి మఱియొకగొప్పయుద్యోగము కాగా నతనికన్న నధమాధ
ములు కొందఱుమీవారునందధికారముచేయుటకు వచ్చిరి వారువచ్చి
వెనుకప్రజలనుభవించినదుఃఖము నెవఁడనుభవింపఁగలడు ?

అంతలో సింధ్యామృతనొందెనుఅతనివారసులుతమలోదాము
కలహించి రాజపుత్రుల బంధముల నెక్కువజేసిరి. ఆవారసులలో
నెట్టకేల కెవఁడోయొకఁడు సింధ్య యయ్యెను. అతఁడు మీవారు
సంస్థానము తనకు సామంతసంస్థానమని యెంచి తనసేన గొంత
నక్కడ నిలువజేసి వానిఖర్చులు రానా నిచ్చుకొమ్మనెను. ఎడనెడ
సింధ్యాకు మఱియొక మహారాష్ట్రిపరిభువగు హోల్కారునకు వివా
దములు యుద్ధములు సంభవించెను. ఆయుద్ధములలో హోల్కారు
గెల్చినప్పుడు హోల్కారు సింధ్య గెల్చినప్పుడు సింధ్య మీవారు

నకువచ్చి తామే యధిపతులమని లక్షలకొలఁది ధనము కప్పమిమ్మని రానాను బీడించుచువచ్చిరి. రానాచేఁ జిక్కిన ధనమంతయు నిచ్చి మహారాష్ట్రుల యాశ యెంతకుఁ దీరకపోవుటచే నెట్టకేలకు నంతఃపుర స్త్రీల నగలను వారి విలువగల వస్త్రములను సయిత మమ్మి యాదురాత్ములు ధనదాహము తీర్పనలసివచ్చెను.

దేశ మాస్థితిలోనుండ రానాభీమసింగుకూఁతురగుకృష్ణకుమారి యుక్తవయస్కురాలయ్యెను. ఆమెకప్పటికి పదున్నై దవయేఁడు. ఆము ఖలావణ్యము, ఆశరీరకాంతి,ఆయంగసౌష్ఠవము, ఆపలుకులమార్దవము వానినన్నిఁటినిమించినయామంచితనమువర్ణించుటకు గాళిదాసునివంటి కవులుగావలయుగాని తదితరులుచాలరు. మూర్తీభవించిన చక్కఁదనమువలెను గలియుగమునకువచ్చిన జగన్మోహనావతారమువలెను కృష్ణకుమారి ముద్దులు మూటగట్టుచుండెను. ఆబాలికసోయగమునా నాటి రాజులందఱు విని యామెను దేవిగాబడయుట యెట్లనియువిళ్ళూరుచుండిరి. అందుమొదటివాడు సింధ్యా. అతఁడు తనకామె నిమ్మని భీమసింగునకు సందేశమంపెను. కూఁతును సింధ్యాకిచ్చినపక్షమున రానాకు మిక్కిలి లాభమైయుండును. రానా యెంతచెడిపోయిదుస్థితిలోనున్నను స్వలాభ మావిషయములో జూచుకొనక కులగౌరవమునెంచి కుమార్తెను సింధ్యాకియ్యననెను. అనంతర మంబరుసంస్థానపభువగు జగత్సింగు బాలికనిమ్మని యుదయపురమునకుఁ దూతనంపెను. అంబరురాజులు కులగౌరవమున మీవారురానాలకు నొకవన్నెదీసిపోదురు. ఏలయన మొగలాయీలకుఁ దమకూఁతులనిచ్చి పెండ్లిచేసిన మొట్టమొదటి రాజపుత్రులువీరే. వంశముమాట యటుంచి వరునిగుణములు చూచినపక్షమున నవియుఁ దృప్తికరములుగావు. జగత్సింగు కుటిలుఁడు భోగపరాయణుఁడు దుర్వ్యసనాసక్తుఁడునని వానికదివరకే యప్రతిష్ఠ సంభవించెను. అట్టియవస్థలో బుత్రికకుఁ దగిన

భర్తకు వెదకువాఁడై భీమసింగు మిక్కిలి పరితాపము నొందజొచ్చె
ను. ఇట్లు మూఁడునాలుగేండ్లు వివాహముగాక కృష్ణకుమారి నిలిచెనా
వయసుముదిరినదని యెంత యధముఁడు నామెం జేకొనఁడు. ఎఱిఁగి
యెఱిఁగి కులహీనులకుఁ గుణహీనులకు నీయబుద్ధి పొడమదుగదా!

ఎన్నివిధములఁ యోచించినను దొరకినవారిలో జగత్సింగుసం
బంధమే మంచిదనితలంచిభీమసింగువానిసూతనుగౌరవించిసబహుమా
నముగాఁ బంపెను. పిదప జగత్సింగును ప్రధానముచేసికొనిరమ్మనియ
మూల్యాభరణములు వస్త్రములు నిచ్చి మంత్రిపురోహితుల నుదయ
పురమునకంపెను. ఆపరిధానమైనకొన్ననాళ్ళకు జగత్సింగుకన్నబలవం
తుఁడు గుణములలో నానికన్ననధముఁడునగు మఱియొకవరుఁడు కృష్ణ
కుమారినిమ్మని యడిగెను అతఁడు మారువారుసంస్థానపరిభువగు మా
నసింగు. అన్న చనిపోవుటచే మానసింగుస్వల్పకాలముకిందటనే రా
నాయయ్యెను. ఈతఁడు కన్యనడుగుటలో నొకక్రొత్తపుంతఁద్రొక్కి
ను. కృష్ణకుమారి యదివఱకేమృతినొందిన మానసింగుసోదరునకువా
గ్దత్తముచేయఁబడెనఁట. అందుచేత మానసింగు భీమసింగున కిట్లువర్త
మానమంపెను. "మీరుమీకన్యకనుమాయన్నకు వాగ్దానము చేసిరి.
ఆతఁడు వివాహముకాకముష పే మృతినొందెను. మీవాగ్దానము మా
రువారురాణాకుఁగానిపరిత్యేకము మాయన్నకుగాదు. నేనిప్పుడు మా
రువారురాణాగ నైతిని. కనుక మాయన్నగారి తక్కినయాస్తినాకు
రావలయును."

ఈవాదమునకుఁదోడుగ నతఁడుసింధ్యాతోడుగూడ సంపాదిం
చెను. సింధ్యాకుజగత్సింగునకు వైరముండుటచేసింధ్యావీనిపక్షమే మ
వలంభించి జగత్సింగుతో సంబంధబాంధవ్యము మానుకొనికూఁతును
మానసింగున కిచ్చి పెండ్లిసేయుమని రాణా భీమసింగునాజ్ఞాపించెను.
కులగౌరవము నిలుపుటకై భీమసిం గదివఱకే యొకసారి సింధ్యా

కోరిక నిరాకరించుటచే నిప్పుడు నట్లే వానియాజ్ఞను తిరస్కరించెను. అట్లు చేయుటచే వానికాపదమూడెను. సింధ్యా తనయాజ్ఞాతిరస్కారము గావించిన రాణాను దండింపఁదలఁచి తనపిరంగులుదయపురముమీఁద బారువెట్టి పట్టణము భస్మీపటలముచేయుటకు సన్నద్ధుఁడై యుండెను. అదిచూచి రాణా భయపడి సింధ్యాచెప్పిన చొప్పున చేయుట కొప్పుకొనెను. జగత్సింగు సాహసుఁడైనటచే మారువారు రాజ్యమునకు మానసింగుగాక మఱియొక వారసుఁడున్నవాఁడని విని వానిని లేవఁదీసి తాను వానిపక్షముఁబూని మానసింగును సింహాసనభ్రష్టునిఁ జేయఁదలచెను. మారువారుసేనలో సగము మొదటనే యాహారసుని పక్షముజేరెను. అటులంబరు మారువారు సంస్థానములు పరస్పర వినాశనమునకై ప్రయత్నించి యుద్ధములు చేయఁజొచ్చెను. మానసింగు పరాజయమునొంది సిగ్గుపడి కత్తితోఁ బొడుచుకొని చనిపోవలయునని సమకట్టెను. కాని యాతనిమిత్రులలో నొకఁడు వాని నాసాహసమునుండి తప్పించెను. ఈజయముగలిగినతోడనే జగత్సింగు మానసింగును దరిమిచంపి యుదయపురమునకుఁ బోయి కృష్ణకుమారిని వివాహమూడి తనరాజధానియగు జయపుర మునకుఁ దీసికొనిపోయినచో నెంతయు బాగుగ నుండియుండును కాని యెందుచేతనో జగత్సిం గట్లుచేయక యూరకొనుటచే మానసింగు తనరాజధానియగు జాడుపురమునకుఁ బాఱిపోయి కోటలోదూరి బలపరచుకొని దృఢస్థితి గలవాఁడయ్యెను.

జగత్సింగు కొందఱు రాజపుత్రులను సహాయము గైకొని జాడుపూరుకోటం జుట్టుముట్టి మూఱు ముట్టడించెను. క్రిమక్రిమముగా జగత్సింగు సేనలో నాహారపదార్థములుఁ తక్కువగుటయుఁ బరస్పరకలహాములు జనించుటయు మొదలగు నరిష్టములు కలిగెను. ఈకలహాములచేత జాడుపూరుకోట యొకవేళ స్వాధీనమైనను మాన

సింగును వారు పట్టుకొనలేనంత దురవస్థకు వచ్చిరి. మానసింగు కోటలోనుండి చెక్కుచెదరక పగతుర నిరాకరింపఁ జొచ్చె మొట్ట డించు సైనికు లొండొరులం జెఱుపఁదలంచుచుండుటచే వారికి జయ ముగలుగుట యరిదియని వెల్లడియయ్యెను. అంతలో జగత్సింగుతల్లి మారువారుసైన్య మొకటి తమసైన్యములోఁ గొంతభాగమును దుత్తు నియలుగా ఖండించి రాజధానియగు జయపురముమీఁదికి వచ్చుచుం డెనని కొడుకునకు వర్తమాన మంపెను. జగత్సింగు విషాదము గ్నఁడై మానసింగునొద్ద బట్టుకొన్న నలువది పిరంగులను స్వసైన్య ములోఁ జాలభాగమును దనరాజధానికిఁ బంపఁదలఁచెను. అదివఱకు మానసింగుతోఁ గలహించి జగత్సింగు పక్షమువచ్చిన మారువారు రాజపుత్రులు జగత్సింగుచేసినపనికిఁ గోపించి తమరథనితోఁ జేసి కొన్న యొడంబడికను సరకుసేయక తమరాజమీఁదగల కోపముమ ఱచిపోయి తక్షణమే మానసింగుతోఁజేరి జగత్సింగు భటులపైఁ బడి తమ పిరంగులు తాము ఫుచ్చుకొనిరి.

మారువారు రాజపుత్రులు తన్నుత్యజించినతోడనే జగత్సింగు పిచ్చివాఁడై యెద్దియుందోఁచక తన్ను సురక్షితముగఁ బారిపోనిమ్మని మహారాష్ట్రసేనాపతికి లంచమిచ్చి తనపట్టపుటేనుఁగును సయితము యుద్ధభూమిలో విడిచి ప్రాణము లఱచేతఁబెట్టుకొని రాజధానికి బలా యితుఁడయ్యెను. ఎట్లైన నతఁడు సురక్షితముగ నిల్లుచేరెను. ఈబ్ర తికియుండుట యపకీర్తినిమిత్తమేయయ్యె అతఁడు ప్రాణముదక్కిం చుకొనెను గాని వానిసైనికు లనేకులు మార్గమధ్యమునంబడి చచ్చిరి. వారియెముకలు చాలకాలమునకు జయపురముదారిలో పోగులు పోగులుగఁబడి చూపరులకు భయము గొలుపుచు వచ్చెను.

ఈవిధముగ బరరాజులతో సంభవించిన యుద్ధమున మాన సింగు విజయమునొంది యంతశ్శత్రువగు తజ్జాతిని నిర్మూలింప

పరియత్నించెను. ఈకార్యమున నతనికి సింధ్యాసేనాపతియగు నవీరు ఖానను మ్లేచ్ఛుడు చాలసహాయము చేసెను. అతురక వానిజ్ఞాతి కడకుఁబోయి మానసింగుపక్షము తాను మానినట్లు వానికి సహాయము జేయఁబూనినట్లు దియ్యనిమాటలుజెప్పి వానిపక్షమునన్న గొప్ప సరదాదులను తన శిబిరమునకు సంధిమాటలనిమిత్తము రమ్మని పిలి చెను. అసరదారులు వానిమాటలు సత్యములుగావగచి వానిగుడార మునకు వచ్చి యతఁడు చేయించిన మేజువాణి చిత్తగించుచుండిరి. అంతలో నవీరఖాను డేరావిడిచి యావలకుఁబోయెను. వెంటనే గుడారము గుభాలున వారినెత్తినిగూలిపడెను. అందఱు బ్రాణావశిష్టులై గిజగిజ తన్నుకొనుచుండ మహారాష్ట్రసైనికులు వారితలలు నఱకి వెలుపలనున్న వారిసేవకులను దుపాకులతోఁగొట్టి చంపిరి.

ఇత్తెఱంగున మానసింగు శత్రుసంహారము గావించి తన దేశము నిష్కంటకముగఁ జేసికొని కృష్ణకుమారిని వివాహమాడ నిశ్చయించుకొనెను. అప్పుడు సింధ్యా "నీకూఁతును మానసింగున కిచ్చి వివాహముచేసిననుసరే లేక యన్యులపాలుగాకుండ నామెను జంపినను సరే"యని భీమసింగుతోఁ జెప్పుమసి యవీరుఖాను నుద యపురమున కంపెను. కృష్ణకుమారిం దనకిమ్మని వెనుక సింధ్యా భీమసింగు వేడినప్పు డతఁడు నిరాకరించినందున నాఁటిపగ దీర్చుకొన వలయునని సింధ్యా యిట్లుచేసెను. పాపము భీమసింగు కడుపు తీపిచే నట్టిపని యన్యాయమని దారుణమని యెన్నివిధములనో మొఱ పెట్టు కొనెను. కాని పరియోజనము లేదయ్యె. పిమ్మట నతఁడు తననమ్మిన మంత్రియగు నజితసింగునుబిలిచి యాలోచనచెప్పుమనియె. దురాశా పాతకుఁడు దుస్వభావుఁడు దుర్నీతిపరుఁడునగు నజితసింగు లంచగొం డియై యవీరుఖానునొద్దనుండి కొంతధనము స్వీకరించి యాకృంది విధమున దురాలోచనము చెప్పెను. "మీవారురాజ్యరక్షణనిమి

త్తము కృష్ణకుమారి చచ్చితీరవలయు. మీరు జగత్సింగునకు గూఁతు నిత్తురేని మానసింగు సింధ్యాపతిముఖులతో దేశమును భస్మీపటలము చేయును. మానసింగున కిత్తురేని బలగర్వితుఁడగు జగత్సింగు దండు వెడలి మీవారు నెత్తురువరదలుచేయును. కన్యకనెవ్వరి కియ్యక యం తఃపురమున దాఁచుదురేని సింధ్యా మరాటిమూకలతోఁ గోటచుట్టు ముట్టి పురుషులనెల్లఁ గత్తికి బలియిచ్చి యీఁడువారిని నింతింతయన రాని పరాభవము పాలుసేయును. మనమెటులైనను మనయీఁడువారి గౌరవము గాపాడవలయుఁగదా. కాఁబట్టి రాజ్యముగోల్పోయియనేకు లిడుములఁ బడుటకంటె రాజ్యరక్షణనిమిత్త మొక్కఁడె మృతినొం దుట చాలమంచిది."

అని మంత్రిచెప్పిన సహేతుకమైన యుపదేశమును వినిదుఃఖ ముచేత మతిచెడియున్న రానా యదిలెస్సగానున్నదనియొప్పుకొనెను. కృష్ణకుమారిగతియు నిశ్చయముచేయఁబడెను. కాని యీబాలికను జంపుట చంపింపుమని యుపదేశముచేసినంత సులభముకాదు. రాజక న్యను రాజబంధువులే వధింపవలయును. పరపురుషు లామెం దేఁటైనఁ జూడరాదుగదా! రాజబంధువులలో రాతిగుండె గలయట్టిపురుషుఁడు దొరకవలయు. చూచిచూచి యీజగన్మోహనవిగ్రహమును చేతులా ర నెవ్వఁడు జంపగలఁడు? ఎట్టకేలకు రానా తనబంధువులలో నొకనిం బిలిచి యీపనిచేయుమని వేఁడెను. ఆతఁడాపలుకులు విని గడగడ వడంకి నిర్విణ్ణహృదయుఁడై "నేనీ ఘోరకృత్యమును జేయఁజాల. ఇంతకంటె నన్ను నామరూపములు లేకుండ జంపివేయుఁడని ప్రత్యు త్తరమిచ్చెను. పిమ్మట రానా తన సవతితమ్మునిబిలిచి యీకృత్యము నిర్వహింపుమనియె. అతఁడును సాహసికుఁడై సరేయని ఖడ్గపాణియై గంభీరముగ నంతఃపురము బ్రవేశించి నిష్కళంకమగు మనస్సుతో దేదీప్యమానపరిభలతో వెలయుచున్న యీలోకైకసుందరిని జూచి

చంపుటకుఁ జేతులురాక కత్తి నేలబారవైచి యేడ్చుచు నామెపాద ములపయింబడి తనవచ్చినపని జెప్పి యామెదగ్గఱ నిలువలేక మరల రానాయొద్దకుఁ బోయెను.

మహాపాతకహేతువై హృదయనిర్భేదకమగు నీఘోరకృత్య ము నంతఃపురవాసు లెవ్వరుఁ జేయజాలకపోవుటచే రానా రాతిగుండె గలవాని నెవనినైన బయటనుండి పిలుపింపవలయునని తలంచుచుండ నంతఃపురమునందుండు నాడువాండ్రి కొంద ఱాకార్యము జేయుట కొప్పుకొనిరి. దానికి రానాయును సమ్మతింప నాయాడువాండ్రిను దారుణములగు కొన్నివిషములను గలిపి యొకగిన్నెలోవేసి సిద్ధము జేసిరి.

ఆబాలికతల్లి తనముద్దులకూఁతునకు జరుగుచున్న మహోపద్ర వమును గన్నులారఁ జూచి యంతఃపురము ప్రతిధ్వనులిచ్చునట్లుదాపున నున్నవారిహృదయములుభిన్నములగునట్లువిలపించుచుండఁ జెలిమికత్తె లుకంటికి నేలకు నేకధారగ నేడ్చుచుండఁ గృష్ణకుమారిమహాధైర్య ముతోముఖము వైవర్ణ్యమునొందకుండభయము లేశము లేకుండ నంగ ముచలింపకుండ పానకముఁద్రాగివిన్నట్లా విషమునుద్రాగి తల్లిం జూచి "అమ్మా! యేలయేడ్చెదవు. మరణమన్న నాకుభయములేదు. నేను నీకూఁతురను గానా? రాజపుత్రికలు దుఃఖింపఁదగునా! రాచబిడ్డకుసా ధారణముగ బలవన్మరణ మేకలుగుచుండునుగదా! నన్నింతకాలముబ్ర తుకనిచ్చినందుకే నాతండ్రికినేను గృతజ్ఞురాలనైయున్నా" నని జ్ఞానగ ర్భితములగు మాటలచేత నూరడించెను. ఆమెశరీరత్వమునుబట్టియో పాళ్ళుసరిగా పడకపోవుటచేతనో యావిషమామెను జంపలేదట. అందు చేతమూఁడుసారులామెకు విషముకలిపి యివ్వవలసివచ్చెను. ఎట్టకేలకు వారు మఱియొకవిషము తేనెతో గలిపి యిచ్చిరి. ఆమెయుది చేతబట్టు కొని చిఱునవ్వునవ్వుచు "నిదియైననాయంతముజూడకపోవునా" యని

త్రాగి నిశ్శలముగా గన్నులుమూసినిదురపోయెను. ఆనిదురయే ఘోరమెకుఁ బెద్దనిద్దురయయ్యె.

మంత్రియగు నజితసింగు సంతోషముతో నీవార్త యమీరు ఖానునకుఁ జెప్పగా నతఁడును దారుణమగు నాకృత్యమునకువగచికాఁబోలు "ఇదియా రాజపుత్రశౌర్య"మని వానింబరిహసించెను. ఈరు ర్వాత్త రాజస్థానమంతట వ్యాపించినపుడు ప్రజలందఱు హాహాకారములుజేసి యతిఘోరమనిరి. ఆవార్త వినినప్పుడేగాక తరువాత ననేకసంవత్సరములకుగూడ రాజబంధువులు లోకులుకృష్ణకుమారివిూఁట జ్ఞప్తికివచ్చినప్పుడు గోలుగోలున నేడ్చుచువచ్చిరి. మందభాగ్యుఁడగు రాణాదుర్మంత్రి సమేతుఁడై నిశ్చేష్టుఁడైకొలువుకూటమున గూర్చుండియంతఃపురమున జరిగిన దారుణ వృత్తాంతమును వినియెను. తనకు గూఁతురుతోడిదే లోకమని యామెతల్లి మఱల నన్నముముట్టక నీరు ద్రావకస్వల్పకాలముననే కృష్ణకుమారిం గలుసుకొనెను. రాణా జీవచ్ఛవమై దారపుత్రులం గోలుపోయి కూఁతుంజంపించిన దురాత్ముల తోగలసి బ్రతుకవలసివచ్చె రాణిమరణమును కూడ విని విలపించుచున్న రాణావద్దకు సుక్తావతుల నాయకుఁడగు సంగ్రామునుడనువాడు వచ్చి రాజునకెప్పటి మరియాదలు సేయక నిర్లక్ష్యముతో రాజసింహాసనముకడకుఁబోయితలవంచినమస్కారమైన జేయకయీవిధంబునబలికెను. "హాపితికిపంద! రాజవంశమునకు శాశ్వతమైనయపకీర్తిఁదెచ్చితివి ఈవఱకెన్నఁడు మనకులమునకు కళంకమురాలేదు. పాతకుఁడవగు నీక తమున గొప్ప మచ్చగలిగినది. ఈమచ్చయెన్నటికి మాయదు. బప్పరావులవంశమింక నాశనమగును. దేవతలుమనవిూఁదమహోగ్రహచిత్తులెయున్నవారు. ఇంక మనకు జయములేదు" అని గజగజవడంకుచున్న యారాణానువిడిచి మహాపాపాత్ముఁకుఁడగు మంత్రిసుద్దేశించిదురాత్మా! నీవు రాజపుత్రకులమునతప్పబుట్టితివిరా! నీతలగొట్టచీ! నీబ్రి

తుకెందుకురా! నీవంశమునిర్మూలమగుగాకనీపేరునశించుగాకఏమంత యాపదవచ్చెనని యింతపని జేయించితివిరా? తురకలు మనకోటగుమ్మ ముకడకువచ్చి ముట్టడించిరా? శత్రివుఁడంతఃపురముబ్రివేశించెనా! మ నపెద్దలీవిధముగానే గౌరవముకాపాడుకొనిరా! పూర్వముచిత్తూరుము ట్టడించిన పగతురను మనపూర్వులిట్లేచేసిరా! చీచీ మీరురాజపుత్రు లుగారు. రాజపుత్రిడైనవాడు ఖడ్గపాణియైరణరంగమున జావవలయు నంతఃపురస్త్రీలగ్నిహోత్రిమునంబడి మ్రిగ్గవలయు అట్లుగాక దేశము నెమ్మదిగనున్నప్పుడెవఁడోయొక యపాత్రుఁడుచెప్పినాఁడనినోరెఱుంగ నిపసిబాలికను నిష్కారణముగ జంపింతువా !శూరులమైరణమునమన ముమ్మృతినొందినచో దైవానుగ్రిహమున మనవంశములుండును. ఇంక మనవంశములుండవు"

అనిసింహనాదముతోఁ దూలనాడి యవ్వలకుఁబోయెను. రాణా గాని వానిమంత్రిలుగాని యాశూరశిఖామణి కెదురుమాటాడఁజాలక పిల్లులవలెనొదిగియుండిరి. కాలక్రమమునవానిమాటలకు రాలజరిగెను. ఈదారుణకృత్యముజరిగిన కొన్నివారములకే మంత్రికొడుకు లిద్దఱు భార్యయు నాకస్మికముగ మృతినొందిరి. లోకు లజితునికాకులుబొడి చినట్లు జొడించి నిందించుటచే లోకాపవాదము బడనోపక యతఁడు బైరాగివేషము వేసుకుని పాపపరిహారమునకుఁ బోవుదునను వంక బెట్టి యొకపుణ్యక్షేత్రిమునుండి మఱియొకపుణ్యక్షేత్రిమునకుఁ బోవు చుఁదిరుగులాడఁజొచ్చెను. కొన్ని నాళ్ళట్లు తిరిగి మరల దేశమునకు వచ్చి తన యెప్పటి కుట్రలు ప్రారంభించినతోడనే రాణా వానిని దేశమునుండి సాగదోలెను. రాణాకితరసంపత్తి యేదియులేకపోయినను పుత్రసంపత్తి మెండుగగలదు. ఈయనకు తొంబదియైదుగురు బిడ్డలుం డిరఁట. అందులో నాతని కన్నులముందరనే తొంబదియిద్దఱు కడ తేరిరఁట. ఆమిగిలినముప్పురిలో నిద్దఱు కూఁతులు నొకకొడుకు

నుండిరి. అక్కడ మానసింగు గతియున్నట్లే యుండెను. అమీరుఖాను వానిని నానాబాధలుపెట్టి వానిముఖ్యమిత్రుల నిద్దఱజంపి మన స్థిమి తము లేకుండఁ జేసెను. మరాటిమూకలువచ్చి దేశమును దోచుకొన జొచ్చెను. ఈసిలుగులు బడలేక మానసింగు రాజ్యము కొడుకునకప్ప గించి తానన్ని వ్యవహారములు మానుకొని సుఖముగ నూర్చుండెను. ఆతఁని కుమారుఁడు స్వల్పకాలమే రాజ్యమేలి యవమానకరమగు మరణమొందెను. మానసింగునకు మతిపోయెను. పందొమ్మిదవశతా బ్దిప్రారంభమున నింగ్లీషువారు మారువాగును వశపరచుకొని రాణాకు సహాయము జేసిరి. మానసింగు వారిసహాయము వడసి తనపూర్వపు శత్రువులనందఱ బరిమార్చి దేశస్థులందఱకు విరోధియై దేశమును బాడుజేసెను. జగత్సింగుచరిత్ర వర్ణించుటకు సయెతము సిగ్గగునట్లుం డెను. కర్పూరసారమను పేరుగల యొకతురకపడఁతి నుంచుకొని రాజ్యము జంగములు చిల్లరదుకాణదారులు మొదలగు నీచులకప్ప గించి దానిపొత్తులుమరిగి యదేస్వర్గము మోక్షమని దాన్ని రాణిఁ జేసి నాణెములమీఁద దానిపేరు ముద్రింపించి లోకమునే మరచి వర్తించెను. ఎట్టకేలకు సరదారులందఱు వానిచేష్టలకు విసిగి వాని యుంపుడుకత్తెను బట్టుకొని చెరలోఁబెట్టిరి. అనంతర మాకులట వార్ధకముచేత మృతినొందెనో లేక సరదారులే వెనుక తమకదిగావిం చిన యవమానములం గలంచి కడతేర్చిరో తెలియదుగాని యది మొదలామెచరిత్ర మడుగంటినది. జగత్సింగు పదునేడు సంవత్సరము లేకవిధముగా దుష్పరిపాలనము జేసి పరలోకగతుఁడయ్యెను. అతఁడు పోయిన చాలసంవత్సరములకు నానిభార్యలలో నొకతె యొక కొడు కును గనెను. ఆతని జన్మమునుగూర్చి రాజబంధువులు చాలశంకించిరి. కృష్ణకుమారి జనకుఁడు నామెను వరింపఁదలఁచిన రాజకుమారులు తుదకి విధంబున్నైరి.

నూటొక్కొంబది గుణములుగల జయసింగు

మీవారు బూందీసంస్థానముల కుత్తరమునను మారువారు బికనీరుసంస్థానములకు బడమటను జయపురసంస్థానము గలదు. దీనినే కొంద అంబరుసంస్థానమనియుఁ గొందఱు ధూనేఢారుసంస్థానమనియు జెప్పుదురు. ఆసంస్థానమేలు రాజపుత్రులు కచ్ఛవాహులు. ఈశబ్దమునకు వారిభాషలోఁ దాబేలని యర్థము. వారు బాహుబలమందుఁ దక్కిన రాజపుత్రులకుఁ దీసిపోవుటచే స్వబంధువులకు వారియెడ గౌరవ మించుక తక్కువ.

పూర్వ మంబరు రాజగు భగవానుదాసుతురకలనిసందేహింపక డిల్లీ మొగలాయీచక్రవర్తులకు దన గూతుఁ నిచ్చి వివాహము జేసెను. తురకలతో వియ్యమందిన రాజ పుత్రులలో నితఁడే మొట్టమొదటి వాఁడు అతని దత్తపుత్రుఁడు మానసింగు భగవానుదాసునసంతరము న సింహాసనమెక్కెను. అక్బరు పరిపాలనముం దితనిపేరు తఱుచుగ వచ్చుచుండును. ఇతఁడక్బరుచక్రవర్తికి నమ్మినబంటై సోదరుని మీఁద దిరుగఁబడి ధ్వజమెత్తిన యక్బరుతమ్ములలో నొకనినిజయిం చుట దిరుగబడిన పఠానులను లొంగదీయుట మారువారుపద్భవగు పరితాపసింగుతో నక్బరుపక్షముజేరి పలుమారు పోరాడుట మొదల గునుపకారములఁ జేసి, బంగాళము, బేహారు, దక్షిణదేశము, కాబూలు మొదలగు దేశములకు నక్బరుచేతఁ బ్రతినిధిగా నియమింపఁబడి తన యేలికకుఁ జాల నమ్మకగలుగునట్లు బాలించెను. ఇవ్విధంబున తన యనుగ్రహము సంపాదించిన మానసింగు నధికాగముజూచి యోర్వ లేక యక్బరొకమారు వానిం గడతేర్పఁదలఁచి మిఠాయిలో విషము గలిపించెననియు నది మానసింగున కిప్పించుటకు బదులుగా బూర

పాటున దానేతిని మృతినొందెననియు నొకకట్టుకథ గలదుగాని యది నమ్మ్మటకు వీలులేదు.

1615 వ సంవత్సరమున మానసింగు మృతినొందెను. ఇతనికాలమున నంబరుసంస్థాన మనేకయాపదలు గడచి స్థిరమయ్యెను. అతని యనంతరమున రాజ్యమునకువచ్చిన యిరువురురాజులు మిక్కిలిపని యోజకులై ఢిల్లీదర్బారులోఁ దమకుగల గౌరవము పోగొట్టుకొని మారువారురాజులపాలుజేసిరి.అందుచే స్వబంధులగు కచ్ఛవాహులు వారిపై నలిగిరి. అప్పుడు జహాంగీరు. ఢిల్లీచక్రవర్తిగనుండెను.అతని భార్యలలో నొక్కతె బికనీరుప్రభువుల యాడుపడుచు. ఆమెపేరు జోదుభాయి. ఒకనాఁడు చక్రవర్తి జోదుభాయింగూడి మేడమీఁద నిలిచియుండ మానసింగుయొక్క మనుమఁడుజయసింగనువాఁడుక్రిందనడచిపోవుచుండెనట జోదుభాయి వానిని మగనికి జూపి యంబరురాజ్యము వానికిమ్మని బ్రతిమాలెను. జహాంగీరు పట్టపుదేవిమాట దిరస్కరింపలేక సరేయని "ఓయంబరురాజా నీకు రాజ్యమిచ్చితి రాజ్యప్రాప్తికిఁ గారణమైన యీజోదుభాయికి జోహారు (సలాము) సేయు" మని వానిని బలుకరించెను. రాజపుత్రీపురుషుఁడు పాణిగ్రహణమునాఁడు సతీస్త్రీకి సలాము జేయఁగూడదని యొకయాచారము గలదు. తలపనితలంపుగాఁ దనకుగొప్పరాజ్యము చేబడినందుకు జయసింగు మిక్కిలి సంతసించుచుండియు దన కులాచారవిరుద్ధముగ నామెకు నమస్కరించుట కిష్టపడఁడయ్యె. అంతియగాక యతని మతమున జోదుభాయి స్వచ్ఛమగురాజపుత్రీవంశమున బుట్టి గోహంతకుడగుతురకను బెండ్లియాడుటచే బొత్తిగా వందనమున కర్హురాలుగాదు ఈరెండుకారణములను లోఁదలంచిన చక్రవర్తికి సలాముచేసి ధైర్యగాంభీర్యములతో "స్వామీ మీయంతఃపురమునన్న యేస్త్రీకైనను నమస్కరించెదను; కాని బుట్టిపోయినను జోదుభాయికిమాత్రము

సలాము చేయ" నని పలికెను. రాజపుత్రుల యాచారముల చక్కగా నెఱిగినదగుటచే జోదుభాయి వాని పైనలుగక గొప్పరాజ్యము ప్రాప్తించినను స్వకులధర్మమువిడిచిపెట్టని బంధువుఁడు తనకొకఁడైనను న్నాఁడని పైపెచ్చు లోలోపల సంతసించి వానిమాటలకుఁజిరునవ్వు నవ్వి "పోనీ నాకు సలాముచేయకపోయిననుసరేనీకంబరురాజ్యమిచ్చి తిని పుచ్చుకొమ్మని మేడమీదనుండి మెల్లగఁ బలికెను.

అట్లు సింహాసమెక్కి జయసింగుతన్నేర్పరచినవారికి సంతోషకరముగా బాలించి చక్రవర్తికిననేకోపచారములుచేసి యంబరుసంస్థాన మేలినపభువులలోనగ్రగణ్యుఁడనిపించుకొనెను. అతఁడౌరంగజేబునకుఁ జేసినయుపకారము లనేకములుగలవు. అతనికి బలమశక్తుల్పై హ్మాదయశల్యమటులుండిన శివాజీయును మహారాష్ట్రపభువును జయసింగు పట్టి యప్పగించెను. ఔరంగజేబు తనయధీనమందున్న శివాజీని జంపబ్రయత్నించుచున్నట్లువినిశివాజీని బారిపోమ్మనిదానికిందగినవీలుగలుగఁజేసెను. ఇతనికి మొఘలరాజాయనిచక్రవర్తిబిరుదిచ్చెను. ఇతఁడు తనరాజధానియగు నంబరుపట్టణము మునుపటికంటెనెంతోయందము గానుండునట్లుచేయదలంచియొకసరోవరముత్పిల్వించిదానిచుట్టుపూవు దోటలు వేయించి తనపూర్వికుఁడు కట్టనారంభించిన యంతఃపురమును ముగించి యొకగొప్పకొలువుకూటమును గట్టించెను. దీనికేదివానుఖానాయనివేరు. దీనిలో నెఱ్ఱరాళ్ళస్తంభములు గట్టబడియున్నవి పరితిస్తంభముమీఁద మనోహరములగు విగ్రహములుచెక్కబడియున్నవి. అనేకు లిప్పటికి నానగరమునకుఁబోయియాకొలువుకూటముఁజూచి సంతసించుచుందురు. ఆకొలువుకూటము జహాంగీరుకాలములోనే ముగిసెను. ఈజయసింగు ముగ్గురు చక్రవర్తులకాలములోనుండెను. అందుచే మువ్వురసంబంధములైన కథలువచ్చుచుండును. ఆకొలువుకూటము ముగిసినతోడనే జహాంగీరువద్దకుగొందఱుపోయి జయసింగుగొప్పదివా

నఖానా కట్టెననియు డిల్లీ యాగ్రానగరములోనైన దానిసాటికొలు వుకూటము లేదనియుఁజెప్పిరి. ఆమాట జకీవర్తికి దుస్సహముగా నుండుటచేఁ నతఁడు వెంటనే కొందఱుద్యోగస్తులం బిలిచి యంబరునకుఁబోయి యామందిరమును స్తంభములను బడగొట్టుమని యాజ్ఞాపించెను. ఆయుద్యోగస్థు లంబరునకు బోయినప్పుడు మీర్జారాజా వారినత్యంత గౌరవముతో నాదరించి వారువచ్చినపని నెఱిఁగి "కాసంతయున్నదానిని లోకులు గంపంత జెప్పుకొందురు. నేనెక్కడ జగదీశ్వరులవంటి డిల్లీచకీవర్తులెక్కడ వారిరాజధానితో బ్రితి వచ్చునట్లు నేను కట్టుఁబూని మందిరము కట్టగలనా? అయిననుస్వయముగవచ్చి మీరే చూడుఁడు దాని యదార్థము తెలియగల" దని వారి నాసభాభవనమునకుఁ దోడ్కొనిపోయి చూపెను. ఆయుద్యోగస్థు లటకుఁబోయి తామువిన్నట్లు లేకపోవుటచేఁ దెల్లబోయి యొకరిమొగ మొకరు చూచుకొనిరి. వారిచూపు నప్పటి కక్కడ మునుపటి విగ్రహములులేవు యెట్టిరాళ్లస్తంభములులేవు. అయుద్యోగస్థులు తరువాత నాగ్రానగరమునకుఁ బోయి చకీవర్తికిఁ దమచూచిన దంతయు నెఱిఁగించి తామువిన్న వాడుక యబద్ధమని చెప్పి వానిని సంతుష్టునిఁ జేసిరి. చకీవర్తికిదనమీద నాగ్రహము గలిగిన దనివిని జయసింగు వానియుద్యోగస్థులు రాకమునుపే స్తంభములు వాని మీఁదివిగ్రహములు గనుపడకుండ దట్టముగ గచ్చు పూయించెను. ఆగచ్చు కొన్నిచోట్లపోయి యిప్పుడిప్పుడు కొన్నివిగ్రహములు కాన బడి చూపరలకు మహాసందము గలిగించుచున్నవి. కొన్ని యిప్పటికిఁ గానబడుటలేదు. రాజులకే యైశ్వర్యలేమితనమున్నప్పుడు ప్రజలైశ్వర్యవంతు లగుటకష్టము. పయికార్యమునుబట్టి తెలివిదెచ్చుకొని వినయముగానుండుటకుమారు జయసింగు డిల్లీచకీవర్తులయెడ లక్ష్యము లేక గర్వితుఁడై యుండఁజొచ్చెను. అందు ముఖ్యముగా నౌరంగజీ

బు నతఁడు నిర్లక్ష్యము జేసెను. ఆతనివద్ద నిరువదియిద్దరు సేనాపతు లుండిరి. ఒకొక్కనియొద్ద వేయిమంది సైనికులుండిరి. ఆయిరువది యిద్దఱు సేనాధిపతులుదన్నఁ బరివేష్టింప జయసింగు కొలువుదీర్చి కూర్చుండి రెండమచేతుల రెండద్దములబట్టుకొనిఁడిచేతిలోదానికి ఢిల్లీ యనియు నెడమచేతిలోదానికి సతారా యనియుఁ బేరుపెట్టి సతా రాను కిందబారవైచి "సతారాపని యైనది. ఇంక ఢిల్లీ నాచేతిలో నున్నది. నేనుదానినిఁ బడగొట్టవలఁచితినా క్షణములో బడగొట్టగల నని తనలో సమస్తమున్నదని గర్వోక్తులు పలుకుచుండునట. ఈ మాటలు కర్ణాకర్ణిగ నౌరంగజేబునకుఁ దెలిసెను. తెలిసినతోడనే యతఁడు జయసింగు నింక బ్రితుకనియ్యకూడదని నిశ్చయించుకొనె ను, కానిబహిరంగముగ నౌరంగజేబు జయసింగుమీదికిబోవ సాహ సింపక విషప్రయోగముచేత వానిం గడతేర్పఁదలఁచి యాసమయ మునఁ దనవద్దనేయున్న జయసింగు కుమారుని బురికొల్పి వానిచే తనే విషప్రయోగముఁ జేయింపదలఁచెను.

పితురనంతరమున తనకు సింహాసనమిచ్చినట్లు చక్రవర్తిచేత వాగ్దానము జేయించుకొని యారాజకుమారుఁడునల్లమందు మద్దతు లో గలిపి విషప్రయోగము జేసి తండ్రింగడతేర్చెను. ఈదుష్కార్య ము నిర్వర్తించి యాపితురుహతకుఁడు తన్ను రాజ్యప్రతిష్ఠని జేయు మని చక్రవర్తినడిగెనుగాని యౌరంగజేబువానికి రాజ్యమీయక యొకచిన్న జల్లానిచ్చెను. ఆతని యన్నయగు రామసింగు తండ్రిగద్దె నెక్కి యప్రయోజకుఁడై యూరుపేరులేక కొంతకాలము పరిపాలించె ను. అతని యనంతరమున సింహాసనమెక్కిన విష్ణుసింగనునతఁడు వా నికన్న నధముడగుటచే నంబరుసంస్థానము గ్రిమక్రిమముగ క్షీణదశ కువచ్చి యెట్టకేలకుకచ్ఛవాహులలోనగ్రగణ్యుఁడగు నూటతొమ్మిది

గుణముల జయసింగు రాజ్యమునకు వచ్చునప్పటికి బొత్తుగ పేరులేక యుండెను.

ప్రస్తుత మంబరు సంస్థానమునకు రాజధానియై జయపురము నుగట్టించిన మహావీరుఁ డీనూటతొమ్మిది గుణములుగల జయసింగే ఆనగరముయొక్క యండమును జూచినవారందఱు స్వర్గములో నొక భాగమేమోయని తలంపకమానరు. ఆపురమధ్యమున గులాబిరంగు గాలిమేడయనన్యసామాన్యమగునట్లు జగదద్భుతముగగట్టించిన శిల్ప శాస్త్రవేత్తయితఁడే. ఒకశత్రువుమీఁద నింకొక శత్రువునుంబురికొల్పి యిరువురగతులు జాగ్రత్తగా గనిపెట్టి వారియుచ్ఛనీచదశలవల్ల తాను లాభము నొందుచున్నట్లె జ్యోతిశ్శాల నొకదానిని నిర్మించి యనేకయంత్రములు తెప్పించి యాకాశముమీఁద సంచరించు గ్రహముల మార్గములంగనిపెట్టుచు నిరంతర మంకెలంగుణించుచు మహానందము నొందుచుండును. జ్యోతిశ్శాస్త్రమం దీయనకుఁగల పాండిత్యము ప్రీతి యింతింతయని చెప్పనలవిగాదు. ఆసంస్థానమునకుఁ బూర్వరాజధానియగు నంబరుపట్టణమునువిడిచి తనపేర జయపురమను పట్టణము గొత్తగా గట్టుకొని యందుఁగాపురముండునతఁడు పూర్వ రాజధానిమీఁద యభిమానమువిడువకయక్కడ పూలతోటలో స్ఫటికశిలామందిరము గట్టించి గోడలలోనడుమనడుమ నిలువుటద్దములు వేయించి మొదట జయసింగు చేసిన యలంకారమునకు వన్నె దెచ్చెను.

ఈజయసింగు పయినచెప్పిన విష్ణుసింగుయొక్క కుమారుడు. ఈవిష్ణుసింగున కిద్దఱు భార్యలుండిరి. అందొక భార్యకుమారుఁడు విజయసింగు ఒకరాజున కిరువురు భార్యలున్నపుడు వారికిఁ గుమారులున్నప్పుడు సాధారణముగ రాజాంతఃపురముల నాశిశువులకు క్షేమముండుట యరిది. బహుభార్యలున్న రాజుల యంతఃపురములలో రాజపుత్రులకు బాహ్యశత్రుబాధలకంటె నంతశ్శత్రుబాధలే యధి

కముగ నుంచును. అందుచేత విజయసింగు తల్లి సింహాసనమును గూర్చి యెప్పుడో యొకప్పుడు వివాదములు రాకమానవనియు వచ్చినప్పుడు తనకుమారునకు సేమముండదనియు గ్రహించి తనకుమారుని పుట్టి నింటికంపెను. కాలక్రమమున విష్ణుసింగు మృతినొంద దగ్గరనున్న జయసింగే సింహాసన మెక్కెను. జయసింగు గద్దెయెక్కిన కొన్నినాళ్ళకు విజయసింగు వానియొద్ద కొకరాయబారి నంపి వానిచేత నిట్లు సందేశమంపెను. "మనమిద్దర మొకతండ్రి కుమారులమగుటచే వాని యాస్తి నాకుఁగూడ రాదగునుగదా. అందుచేత నాభరణము నిమిత్తము బుస్వాపరగణా నాకిమ్ము" ఆసందేశము విని జయసింగు చిరకాలముండి తనసోదరుని వార్త తెలియకపోవుటచే వానికోరిక సంతోషముతోఁ దీర్పదలంచెను. కాని యంతలో పిడుగువంటి వార్త వానికి దెలియవచ్చెను. డిల్లీదర్బారులోనున్న ప్రియమిత్రు డొకడు నీరక్తస్పర్శగల బంధువుఁ డొకడు నిన్ను రాజ్యభ్రష్టునిఁ జేయదలఁచుచున్నాడు కావున మిక్కిలి జాగరూకతతో నుండుమని వర్తమానమంపెను. విజయసింగు విసయముతో జయసింగునకు సందేశము లంపుచు గుటిలుఁడై డిల్లీ ప్రవేశించియంబరు సంస్థాన ప్రభుత్వమును సంపాదించుటకుప్రయత్నించుచుండెను. వానితల్లి యంతఃపురములో నుండియే కుమారునిం బురికొల్పుసందేశములంపుచు దగుసహాయము చేయుచుండెను. విజయసింగుతల్లి పంపిన వెలలేని నగలు కానుకలిచ్చి కమానుద్దీనుఖానుయొక్క యనుగ్రహము సంపాదించెను. ఈకమానుద్దీనునకు జక్రవర్తివద్దమిక్కిలి చనువుండెను. తనసోదరుని రాజ్యభ్రష్టుని జేసినపక్షమున గావలసినంతధనము నైదువేలగుఱ్ఱము లిచ్చునట్లు వాగ్దానము చేసెను. కమానుద్దీను దానికొప్పుకొని చక్రవర్తి యంగీకారమును గూడ బడసి వలసినదస్తావేజులు పట్టాలు వ్రాయించి సైన్యమును సిద్ధముచేసెను. ఆవార్త జయసింగు విని

మంత్రియాలోచన మడిగెను. అతఁడు చక్కగా విచారించి "మన శాస్త్రములలో శత్రుసాధనమునకు సామదానభేదదండములనియెడు నాలు గుపాయములున్నవి. ఇందులో నేదోయొకటి మనము బ్రయోగింపవలయు. దండము మనము సేయలేము సామము వ్యర్థము. దానమువారు గ్రహింపరు, గావున భేదోపాయమే యుత్తమమయినది. "నజ్రింవజ్రి నభిద్యతే" యన్నట్లు మోసగాడు మోసముచేత పడిపోవు"నని రాజునకు విన్నవించెను. జయసింగు యుద్ధమునందు మంచిసేరు సంపాదించలేదు. రాజనీతిలోనో యుగంధర చాణుక్యులవంటి నయసాలి. అందుచే జయసింగు మహావీరులగు పండ్రెండు తెగల రాజపుత్రులను బిలిపించెను. వారిలో నగ్రగణ్యుఁడు మోహనసింగు అతఁడు కూహూసంస్థానపభువు. నాథావతుల తెగలోనివాఁడు జయసింగు, మోహనసింగుపముఖులగు వీరులతో నిట్లనియె. చూచితిరా నాయవస్థ యెంతవఱకు వచ్చినదో మీరు నన్ను గద్దెయెక్కించిరి నాసోదరుఁడువిజయసింగు బూస్వాతాలూకా ప్రచ్ఛన్నుకొని సంతుష్టుఁడగుటకునంగీకరింపకమారుద్ధీనుఖాను బలవంతముగవానికి నాసంస్థానమిప్పించెదనని బురిక్కొల్పుచున్నాఁడు. చేయవలసిన పని చేయుఁడు."

ఆపలుకులు విని యమ్మహావీరులు జయసింగునకుఁ గావలసిన సహాయము చేయుదుమని యైకకంఠ్యముగఁ బలికి "నీకార్యభారమంతయు మామీఁదవదలుము. ఈయపాయము మేము తప్పించెదము బుస్వాసంస్థాన మెప్పటికయిన విజయసింగున కీయవలయునుమా" యని కార్యాలోచనము పేరుగ నుపదేశించిరి. వారియుపదేశము విని "బుస్వాసంస్థానము మీరెప్పుడిమ్మన నప్పుడు మాసోదరున కిచ్చెదను.అది విజయసింగుదే, మీకనుమానమెందుకు. ఇదిగో పట్టానిప్పుడే వ్రాయుచున్నా"నని వ్రాసి ఘోరపరిమాణముజేసి కొలువుచాలించెను. ఆవీరులు స్వగృహమునకుఁబోయి కర్తవ్యము విచారించుచుండిరి.

ఆ రాజపుత్రులందఱు దమలో తామాలోచించుకొని విజయ సింగువద్ద కొకరాయబారి నంపిరి. "నీవివాదము పరిష్కరించుకొనుట కు మావద్దకురమ్ము బుస్వాతాలూకా నీకిప్పించెదము. జయసింగు నీక దియిచ్చునట్లు వాగ్దానముచేసె అతఁడు మాటతిరుగఁడు" కాని విజ యసింగుగూడ కచ్ఛవాహవంశజుఁడే గావున సోదరునిమాట నెంతవఱ కు నమ్మవచ్చునో ఎఱుఁగును అందుచేత నతఁడు "నాకపాయములే కుండునట్లు తగినయేర్పాటులు మీరు చేయనిపక్షమున నేను మాసోద రుని నమ్మి జయపురములో నడుగుపెట్టెను అట్టివై పుచూడ" ననివా రికి బ్రత్యుత్తరమంపెను రాజపుత్రవీరులు బండ్రెండుగురు భయముప డవలసిన యవసరము లేదనియుఁ దమమాటమీఁదవచ్చిన తమకుటుం బములు పండ్రెండు వానికంగరక్షగా నుండుననియు జయసింగు చేయ రానిపని యేదియైనఁ జేయునేని వానిని రాజ్యహీనునిజేసి విజయసిం గునే సింహాసనమెక్కింపఁ బ్రయత్నము జరుగుననియు మరల సందేశ మంపిరి. విజయసింగు వారిమాటమీఁద నంబఱు సంస్థానమునకుఁ బో యి బుస్వాతాలూకా గ్రహింపఁదలఁచి పోవుటకు సెలవిమ్మని కమా రుద్దీనును కోరెను కాని వానికంత యిష్టముగ లేకపోయెను ఎందుచేత నన కచ్ఛవాహులు తమలాభమును జూచుకొని స్వకార్యసిద్ధికొఱకు వాగ్దానములుచేసి కార్యాంతరమందు విసర్జింతురని యాతురకమం త్రి యెఱుఁగును ఎఱిగియు విజయసింగు పోవనిశ్చయించుటచేతను పం డ్రెండుగురు రాజపుత్రుల సహాయమున నొకవేళ నంబఱు రాజ్యమే త న మిత్రునకు వచ్చిన రావచ్చుననియు లోనెంచి కమారుద్దీను విజయ సింగు పోక కనుమతించి యాఱువేల గుఱ్ఱపుదళమును బర్బారులోను న్న యిద్దరు సామంతులను వానికి సాయమిచ్చి పంపెను ఆయిద్దరిలో మునుపు జయసింగునకు రహస్యముగ వర్తమానమంపిన మిత్రుఁడో కఁడుండెను కమారుద్దీను వానిసంగతి నెఱుఁగడు.

ఈనడుమ జయసింగు తమ్మునిమీఁద నెక్కుడలేనియనురాగ
మును బూనివానిరాక నెంతోప్రేమతో నెదురుచూచుచుండెను అత
డంబరుపట్టణములోనే మొదట విజయసింగును గలసికొనఁదలచెను కా
ని సోదరుఁ డొప్పుకొనకపోవుటచే నచ్చోటుమాని కూమూగ్రామ
మున గలసుకొనఁ దలచెను ఈయూరు నాథావతుల ప్రభువగు మోహా
నసింగునకు రాజధాని ఎందుచేతనో జయసింగు కూమూగ్రామమున
గలసికొనుట కిష్టపడక మరల సంగనేరుగ్రామమున గలసుకొనగోరి
సోదరునక్కడకు రమ్మనియెను ఆయూరు జయపురమునకు నైరుతి
భాగమున మూడుమైళ్ళదూరములో నున్నది విజయసింగక్కడకు స
పరివారముగ వచ్చియుండెను.

జయసింగు సంగనేరునకు బోవుటకు బ్రియాణసన్నాహముచేసి
కొని దర్బారులో గూర్చుండ వానిమంత్రిప్రవేశించి యిట్లనియె "మీ
సోదరులిద్దరు ప్రీతిపగ లడంచుకొని సంధిచేసికొని మిత్రులై యుం
డగామీరాయమ్మగారు కన్నులపండువుగామిమ్మలఁజూడ దలఁచుచున్నా
రు మీరెలవైనచో నామెగూడ సంగనేరు వత్తునని మీతోఁజెప్పుమ
న్నారు" అనిమంత్రివిన్నవింప జయసింగుమహారాజు మిక్కిలివినయము
తో "నామిత్రులుపండ్రెండుగురయిష్టముకానినాయిష్టముగాదనిచెప్పెను
అనవుడు నాపండ్రెండుగురు పెద్దది కన్నులపండువుగా జూచునప్పుడు
మనకాటంక మేమున్నదని యందుకొప్పుకొనిరి అప్పుడు రాజమాత ప
ల్లకిబయలుదేరెను ఆపల్లకివెంట మూడువందలగవిసెనబండ్లు బయలు
దేరెను మార్గమధ్యమున వేనవేలుజనులు గుంపులుగూడి "యాపల్లకి
లో రాజుగారితల్లియున్నది ఈబండ్లలోనివారు దాసదాసీజనంబు" ల
ని చెప్పుకొనుచు విస్మయముతోఁ జూచిరి వారివెనుక జయసింగు వా
నిమంత్రులు రాజపుత్రులు పండ్రెండుగురు తక్కిన పరిచారకులుబ
యలుదేరి వెళ్ళిరి సంగనేరు జేరినబిడప జయసింగు మొగమున చిరు

నవ్వుదోప సోదరునత్యంత ప్రేమతో గాఢాలింగనము చేసికొని యా
నందబాష్పములు విడిచెను అచటజేరినవారందఱు వానిభ్రాతృవాత్స
ల్యమునకు వీనిసౌజన్యతకుఁజాలసంతసించిరి ఆసమయమున జయసిం
గుసోదరునితో నిట్లనియె "తమ్ముఁడా బూస్వాతాలూకానీకు పుత్ర
పౌత్రిపారంపర్యమనుభవించుట కిచ్చుచున్నాను ఇదిగోపట్టా నీవింత
తో దృప్తినొందక రాజ్యమునాతోసమానముగా బంచుకొనదలఁతు
వా నాకదియు నిష్టమే లేదా నీవేయంబరుసంస్థానపరిభువుగాదలంతు
వా యదియునుమేలే నేనే బుస్వాతాలూకాపుచ్చుకొని నీకుపట్టముగ
ట్టిపోదును మనకిరువురకుమాత్రమువైరమొద్దు" అనిపలికిన జయసింగు
పలుకులు వినినతోడనే విజయసింగు సోదరునకుఁదనపైఁగల ప్రేమను
దలంచి తనకంతప్రేమలేనందుకు సిగ్గుపడి మోరెత్తలేక "నాకు బుస్వా
తాలూకా చాలును మఱియేమియు నక్కరలే"దని ప్రత్యుత్తరము
చెప్పెను.

అట్లు చిరకాలదర్శనములచేత మహానందభరితులైనసోదరులం
జూచి యాసభికులు సంతుష్టులై వారిందుశంసించుచుండ నంతలో జ
యసింగుమంత్రి యక్కడకువచ్చి "అమ్మగారుమీయిరువురంజూచుట
కు మిక్కిలివేడుకపడుచున్నారు మీరిరువురామెకడకువత్తురా? ఆమెనే
యిక్కడకు రమ్మనెదరా" యని యడిగెను జయసింగు సభవారివం
కజూచి "మీయిష్టమెట్లో యట్లుచేయుఁడు మమ్మక్కడకుబొమ్మన్న
చో బోదుము. లేదా మీరావలకు బోయినపక్షమున నామె నిటకే
రప్పింతు"మని పలికెను. సభవారు రాజమాత నక్కడకు రప్పింపఁ
గూడదనియు వీరే యామెకడకుఁబోవు టుచితమనియు నైకకంఠ్యే
ముగ పలుక నరేయని జయసింగు విజయసింగును జేయిపట్టుకొని స్త్రీ
లున్న బసకుఁ దోడ్కొనిపోయెను. ఆబస పరివేశించినతోడనే జయ
సింగు తనమొలలోని కత్తినూడఁబెఱికి "చీ! మాతృదర్శనమునకుఁ

బోవునప్పుడు ఖడ్గమెందు"కని ద్వారపాలకుని జేతికిచ్చెను జయసింగు దీసినప్పుడు తానుఖడ్గము దీయకపోవుట మంచిదికాదని విజయసింగు గూడ తనకత్తినావలబారవేసి డేరాలలోని కరిగెను. వెంటనే గుమ్మ్ర కమునకడ కాచియున్నమంత్రి ద్వారముబంధించెను విజయసింగు లోని కరిగినతోడనే వానికడకెవ్వరోవచ్చి రెండుచేతులు మెడకుఁజుట్టి యా లింగనము చేసికొనిరి ఆహస్తములు తల్లిహస్తములుగావు ఇనుపగడి యలవంటి మోటచేతులు ఆకౌఁగిలింతనుండి విజయసింగు తప్పించుకో నుటకు గిజగిజ తన్నుకొనియెను వానిపట్టు విడిపించుకొనలేదు. కేక లువేసి తనవారిని బిలుచుటకు నోరురాలేదు పల్లకిలోఁగూర్చుండి వ చ్చినరాజమాత భట్టిసంస్థానప్రభువేకాని రాజమాతగాదు అతఁడేనుఁ గవంటివాఁడు వానిముందర విజయసింగు చేయునదిలేక పిల్లివలెనుండ వాఁడతనిని గాలుసేతులుఁగట్టి తనపల్లకిలో బడవైచి తానందుగూ ర్చుండి పల్లకి యంబరుపట్టణమునకుఁ బట్టించెను వానివెనుక నెప్పటి యట్లు గవిసెనబండ్లు మూడువందలు బయలుదేరెను మార్గమధ్యమున వారింజూడవచ్చిన జనులు మొదటిపల్లకి రాజమాతదనియుఁ దక్కిన బండ్లు దాసదాసీజనంబులవనియుఁ దలంచిరేకాని యామొదటిపల్లకి లో కాలుసేతులు బంధింపఁబడిన విజయసింగునను బట్టుకొని భట్టియా రాజుండెననియు మూడువందల బండ్లలో నినుపకవచములు దొడిగి కొనిన మహావీరపురుషు లుండిరనియు నెఱుంగకపోయిరి.

జయసింగు వాఅందరంబరుపట్టణముఁ జేరువఱకు నాగుడారము లోనేయుండి విజయసింగు నిర్భీతకముగ నంబరుపట్టము జేరి యచ్చ ట కైదీయైయున్నవాడని విని యాడేరావిడిచి కొండిఅంగరక్షకులతో గలసి తనసభికులయొద్దకు వచ్చెను. అతఁడొక్కడేవచ్చుటజూచి యా సభికులు తెల్లబోయి యొకరిమొగము లొకరుజూచుకొనియెట్టకేలకు విజయసింగెక్కడనున్నాడని యడిగిరి. ఆమాటలువిని జయసింగు విజ

యసింగా! నాకడుపులో నున్నాఁడు మేమిరువురమువిష్ణుసింగు కుమారులము. అందునేను జ్యేష్ఠుఁడను గావున నాకుమీరు రాజ్యమిచ్చిరి. వానిని రాజుజేయఁదలంతురేని నన్నఁ ముందు జంపియటుమీఁదజేయుఁడని వాఁకిపరిత్యుత్తరమిచ్చియంతతోఁబోకవారేమనుకుందురో యని సందేహించి మరల నిట్లనియె "నేను మీశ్రేయముకొఱకే యిట్టిదోర్హహము జేసితిని చూచితిరా విజయసింగు మొగలాయిసేనదెచ్చి యెదురొమ్మ్మిమీఁదకుంపటిలాగు మనదేశములో నిలిపినాఁడు అతఁడాసేనను మనమీఁదికి నడపెనా మీరందరు జావవలసియుండును." ఆపలుకులు విని యాపండ్రెండుగురు రాజపుత్రులుతక్కినసభికులుని శ్చేష్టులై నిష్కారణముగా తమమాటలునమ్మ్మివిజయసింగుదురవస్థపాలయ్యెననివిచారించి రాజుస్థితి మిక్కిలియుచ్చదశలోనుండుటచేవాని నేమనుటకదిసమయముగాదని మారువల్కక తొలంగిపోయిరి. అనంతరము జయసింగు చేయవలసినపని యింకొకటుండెను. అదియేదియనసోదరునకు సాయముచేయవచ్చిన మొగలాయిసేనను వచ్చినదారినే పంపుట

ఆమొగలాయి సేనల కధిపతి విజయసింగువాతఁదెలియకయతఁడెక్కడనున్నవాఁడని జయసింగు నడిగెను. "ఆసంగతి నీకెందుకు మీఁడేరాలు విప్పుకొని తక్షణమిచ్చటనుండినడుపుము. లేనిచోగుఱ్ఱములను హరించి బుద్ధిచెప్ప్మి పంపించెద" ననివానిపరిశ్నకుజయసింగుబదులుచెప్పెను. మొగలాయిసేన యామాటలువిని విజయసింగుకర్మము విజయసింగున దని తమమూఁటముల్లెలుగట్టుకొని బయనమై పోయెను. విజయసింగుగతి యేమయ్యెనో యెవరికిం దెలియదు జయసింగును గురించి జనులుచెప్పుకొను నూటతొమ్మ్మిది కథలలో నిదియొకకథ.

ఇవ్విధంబున రాజ్యంబున సుస్థిరుఁడై యదివఱకురాజపుత్రసంస్థానములలో మిక్కిలి తక్కువదశలోనున్నయంబరుసంస్థానమునుజాలవృద్ధిపఱచుటకు సంకల్పించెను. ఇంతకుపూర్వము దానివైశాల్యముత

కుఁ బవగనుండెను. మొగలాయీలుదానిపడమటిభాగమునుజాలవఱకు కలుపుకొనిరి. అంతకుమున్నబంపరురాజునకు గప్పముగట్టుచు లోబడిన సిఖావతువంశస్థుడగు నొకరాజు స్వతంత్రి డయ్యెను అంబరులోనున్న పండ్రెండుగురు చిన్నసంస్థానాధిపతులుతక్కినరాజపుత్రులవలె పరితిష్టలుగాంచక పేరులేకుండిరి. మీవారురానావద్దసామంతుఁడై సేనాధిపత్యముచేయు సలుంబ్రాయనునతఁడే యంబర రాజుకంటె గొప్పవాఁడై యుండె ఇంకతక్కిన రానాలు గొప్పవారని వేరజెప్పనేల పైసంగతులన్నియు జక్కగా గ్రహించి జయసింగు చల్లగా తన రాజ్యము వృద్ధిచేసికొనుట కారంభించెను. అతఁడు గుండెలుతీసినబంటు నీతికి నతనికి వేయిక్రామడ దూరము అతనికిఁ దనజాతి రాజపుత్రిడన్న యభిమానములేదు. అన్యజాతివాఁడు నన్యమతమువాఁడు నగుతురకమీద ద్వేషము లేదు. అనవసర మగునపు డిద్దరియందు సమాన ద్వేషమే. ఇరుగుపొరుగురాజులెంత యాపదలో నున్ననుసరే యతఁడు తనలాభము జూచుకొని యాసమయములో వారివద్ద నేదో గొంతయాస్తి సంగ్రహించును. ఔరంగజీబుతో రాజస్థానప్రభువులుచేసినముప్పదియేండ్లయుద్ధములో జయసింగుచెక్కుచెదరకయెవరిపక్షము పోక యిరవురితో నెయ్యములు సలుపుచు నొకనిమీదనొకనినెక్కించుచుతానభివృద్ధి నొందెను.

నీతిమంతులగువారు చేయనొల్లని యకార్యములను జేసిసాధారణముగా లోకమున దుర్నీతిపరులందఱు వృద్ధిలోనున్నట్లె యతఁడును వృద్ధినొందెను. అందుచేత నంబరుసంస్థానము రాజస్థానమందలి దేశములలో మిక్కిలి ప్రసిద్ధికెక్కె. ఆకాలములో దాని రానాయందరి రానాలందృణీకరించియుండె. వెనుకటి ముప్పదియేండ్లయుద్ధములలో నతఁడు పన్ననకుట్రిలు చేసినదోహములు తక్కిన సంస్థానచరిత్రలతో సంభవించియుండును గనుక నిచట వానిని చెప్పనక్కఱలేదు.

ఇరుగుపొరుగుసంస్థానములతో నతని కెట్టి సంబంధములుగల వో తెలియజేయుట కతఁడు దియోత్రిస్థానము నెట్లుపుచ్చుకొనెనో చెప్పినంజాలు. అంబరు సరిహద్దులలో దియోతియను చిన్నసంస్థానము గలదు. అది స్వతంత్ర రాజ్యము. అది చిరకాలమునుండి బిర్నా జర్ వంశస్థుల పాలనముక్రింద నుండెను. దానికి రాజధానిరాజూరు ఈకుటుంబమువారు కచ్ఛవాహకుటుంబమువారు నొకజాతివారేయైన నదియోతీవారు తాముపెద్ద కుటుంబమువారమనియుకచ్ఛవాహులవ లెతమ కూతులను దురకల కిచ్చి పెండ్లిచేయలేదనియునీరెండుకారణ ములచేత దాము గొప్పవారమనియు గర్వించుచుండిరి. కచ్ఛవాహు లో.డిల్లీచక్రవర్తులతో వియ్యమందినవారమనియు దమకంటె గొప్ప వారులేరనియు విఱ్ఱవీగుచుండిరి. ఆందుచేత గాలక్రిమమున నారెం డు తెగలవారికి రవరవలు పుట్టెను.

అప్పటిదియోతిప్రభువు డిల్లీచక్రివర్తులకు గొలువుసేయుటకుఁ గొంతపఁవారముతో డిల్లీకిఁ జనియుండెను. అతఁడు తనులేనికాలము నదారపుత్రసంరక్షణమునకు రాజ్యసంరక్షణమునకు దన తమ్ముని నియోగించి చనెను. ఆతమ్ముఁడు మిక్కిలి వేఁటలతమకముగలవాఁడుఅతఁడొక నాఁడడవిపందిసివేఁటాడదలచి పయనమై భోజనముపెట్టుటయాలస్యమైనందున సేవకులమీఁద మండిపడజొచ్చెను. వానివదెనినిష్కారణమగ వానికోపమును జూచి "ఇంతలోనేయింతతొందరయెదుకు. ఈతొందర మనశత్రివుడగు జయసింగును బొడుచుటలోనుండినబాగుండు"నని మరదినెగతాళిచేసెను. ఆపలుకులు వినిదురహంకారముగలయారాజపుత్రిఁడు "సరే జయసింగునుబొడిచియే నీయుంటనేనన్నముతినియెదనంతవఱకికక్కడవిస్తరివేసి భుజింప" నని తక్షణమే భోజనశాలవిడిచిపదిమంది రౌతులందోడ్కొనికోటతలుపులందీయించి రాజూరు విడిచి యంబరుమార్గమును బట్టిపోయెను.

అట్లుపోయి యాసాహసుఁ డంబరుపట్టణము జేఁకోటవెలుపల బసచేసి యుండెను. ఆయుధములతోను గుఱ్ఱములతోను వచ్చినయా కొత్తవాఁడెవఁడో యెఱుంగక పురజనులువచ్చి చూచిపోవుచుండిరి. అతఁడు మొదట నచ్చట కొన్నిదినములుండఁదలఁచి పనిముగియకపో వుటచే గొన్నివారములుండి యప్పటికిఁ గార్యముగామికొన్ని నెలలుం డెను. భోజనపదార్థములు తరిగిపోవుటచే నతఁడు తనతోవచ్చిన పరిజ నులనునొక్కనినొక్కనినేయింటికిపంపి కిమకిమముగానన్నిగుఱ్ఱము లనమ్మికొని తినెను. అప్పటికి వానిమనోరథము సఫలము కాకపో వుటచే నతడాస్థానము విడువకకనిపెట్టుకొని యుండెను. పిదప నా పంతగొండి యొకొక్కపూట భోజనమునకొకొక్కయాయుధము చొప్పునతనబల్లెము తక్కతకినవన్నియు నమ్మికొనితినెను. అప్పటి కి వానిపని తీరకపోవుటయు నతడచోచ్చటు బాయకపొట్టనిండమి గుం టలుపట్టిన కన్నులతో శుష్కించిన యవయవములతో నాకలిగొన్న పులివలె గూర్చుండెను. ఎట్టకేలకుతినుట కేమియులేక మూడుదినము లుపవాసముచేసి నాల్గవనాఁడు తలపాగ రెండుముక్కలుచేసియందొక ముక్క యమ్మియన్నము దెచ్చుకొనితిని కార్యసాఫల్యమునిమిత్తము నిరీక్షించుచుండెను. ఆదినమున జయసింగుచుట్టుగవిసెనలువేసిన పల్ల కినెక్కి కార్యాంతరముమీద నెక్కడికో బోవుచు మార్గవశమున నీచలపాదియున్న వైపునకువచ్చెను. వెంటనే యాపంతగొండియాకె ను వానిపైవిసరెను. అదిదైవవశమున జయసింగునకుఁ దగులక తెర చింపుకొని పల్లకిలో నొకమూలబడెను. అదిచూచి రాజబటులు మ హాకుపితులై తక్షణమే యాదు రాత్మని తుత్తునియలుగా దునిమెదమ నివానిపైఁ బడబోవ జయసింగు మహారాజు వారిని వారించి చంపనీ యక వానిఁబట్టుకొని యుంచి తాను తిరిగివచ్చిన పిదప తన కప్పగిం పుమని యాజ్ఞాపించెను.

జయసింగు తిరిగి రాజధానికివచ్చియా సాహసునితసమక్షము నకు రావించి నీవెవ్వఁడవు? ఏల యిట్లు చేసితివనియడుగనతడిట్లనియె. "నేను దియోతీపతిభు సోదరుఁడను నావదెనగారు నన్నుదూలనాడుట చేరోషావేశముననేనీ పని చేసితిని నన్ను నీవు చంపిననుసరే విడిచిననుసరే. నేను చిరకాలము నానావస్థలుబడి నీప్రాణములు గొనుటకు నిరీక్షించియుంటిని. మూడుదినముల యుపవాసముచేఁ జేతిలోసత్తువలేక పోబట్టియీయాయీపాటు యిట్లునిరర్థకమయినది. కానిచో దానిపని నదిచెసియే యుండును" జయసింగు రాజనీతిసారము జూచినవాఁడగుటచే వెంటనే శిరచ్ఛేదము జేయింపక వానికాలుసేతుల కట్టువిడిపించి వానికిఁ దొడిగికొనుటకు విలువదుస్తులనిచ్చి గౌరవించి మంచిగుఱ్ఱమెక్కించి యేఁబదిమంది సైనికుల వెంటనిచ్చి మరల రాజూరునకు వానిని బంపెను. ఆరాజకుమారుఁడు రాజూరునకుబోయి తన కావించిన సాహసము నెఱిఁగింప వానివదినె తద్దయు విచారించి మఱఁదికిట్లనియె "అయ్యయో! యెంతపనిచేసితివి. జయసింగు చిరకాలమునుండి మనతో గిల్లికయ్యము తెచ్చుకొనవలెనని జూచుచున్నాఁడు. తాఁచుబామును దొరికిక్కవచ్చితివి. అది పగబట్టి మనలఁజంపకపోదు. ఇంక మనము రాజూరు సంస్థానమునకు నీళ్ళువడలుకొనవలయును. జయసింగు మన మీఁదికి రాకమానఁడు."

అని యామె పలికినతోడనే మంత్రులు సేనాపతులు యుద్ధస న్నద్ధులై రాణితప్ప తక్కినస్త్రీలను బిడ్డలను తమరాజున్న తావునకుఁ బంపి కోటలుబలపరచి జయసింగు రాకంబ్రతీక్షించుచుండిరి. వారిరాజప్పటికి స్వదేశముజేరక గంగాతీరమున నొకగ్రామమునసనుండెను. ఆ రాజకుమారుని బంపిన మూడవనాఁడు జయసింగు తనమంత్రి సామంతులం బిలిచి "దియోతీరాజు సోదరుఁడు నాప్రాణములు దీయఁదలఁచెను. కావున మనమింక వారిమీఁదికి దండెత్తిపోవలయును. ఇష్టము

లేనివారు తమతమ యభిప్రాయములఁ జెప్పవచ్చునని యాజ్ఞాపించు టయు వారందఱు రాజునకు జడిసి యెదురాడరైరి. అందులో కుమూ సంస్థానపరిభువగు మోహనసింగు మాత్రము తనకిష్టములేదని స్పష్ట ముగఁజెప్పెను. ఏలయన దియోతీరాజుభార్య వానిచెల్లెలు.ఆమెయా డిన కఠినోక్తుల మూలముననే మఱఁదివచ్చి యాపని జేసెను.అదియును గాక దియోతీసంస్థానముతో యుద్ధమువలదనుట కీకిందికారణముగూడ చెప్పెను. "దియోతీపరిభువు డిల్లీచక్రవర్తికి మిక్కిలి యిష్టుఁడు. ఆ పరిభువిప్పుడు స్వసైన్యముతోఁ జక్రవర్తి కొలువునే చేయుచున్నాఁడు దియోతీమీఁద మనముదండెత్తినవాత్ర చక్రవర్తి వినుచేని యతఁడు మనమీఁద కక్షసాధింపవచ్చు. అపుడు మనము పశ్చాత్తాప మొందిన గార్యములేదు"

అతనిమాటలు సహేతుకములుగ నుండుటచే మొదట నోరె త్తకయూరకున్న సభికులందఱు మోహనసింగుమాటలు బాగున్నవి యుద్ధమువలదని యేకగ్రీవముగఁ బలికిరి. జయసింగు మహాకుపితుఁడై కొలువుచాలించెను. అప్పుడూరకుండి జయసిం గొకనెల గడచినపిదప మరలఁ దనసభికులను బిలిపించి యుద్ధసన్నద్ధులుగమ్మని చెప్పెను. సభికులందఱు నిష్టములేక వాని మాటల కుత్తర మీయరైరి అప్పుడు ఫతీసింగను పేరుగల యొకచిన్న జమీందారుఁడు మిక్కిలి పేరుప్రతిష్టలు లేనివాఁడు నూటయేబది సైనికులకంటె నెక్కువలేని వాఁడులేచి తాను సైన్యమును నడపించి యుద్ధమునకు బోవుదునని చె ప్పెను. జయసింగు వాని కైదువేల గుఱ్ఱపుసేన నిచ్చి దండయాత్ర నడుపుమని పంపెను. ఈయుద్ధము రాజునకుఁ దప్ప మఱియెవ్వరి కిష్ట ములేదు.

దియోతీరాజు సోదరుఁడు పరమమూర్ఖుఁడగుటచే బంధువుల యింట పెండ్లికై రాజ్యము విడిచి యెటకోపోయెను. అతఁడా వివాహ

మహోత్సవములో మహానందభరితుఁడై యుండ వానికడ కిరువురు రాయబారులు పోయి "యంబరుసేనాపతియగు షతీసింగు వచ్చినాఁడు మీకునమస్కారములు చెప్పుమనినాఁ"డని విన్నవించిరి. ఆరాయబారుల సందేశమువిని యాధూర్తుండు సేయుట కెద్దియుందోపమి యాయిరవుయదూత్తలంబట్టి చంపించెను. ఆవార్తవిని షతీసింగు వానిని వానిసహకారులను దరిమి తరిమి కొట్టిచంపెను.

అనంతరము షతీసింగు రాజూరుకోటం బట్టు కొనియె. రాణి యాత్మహత్యఁజేసికొని కులగౌరవము నిలుపుకొనియెను. అంబరురాజ సైనికులు రాజూరు సైనికులం జంపి చచ్చినవారి తలలు తెగనఱికి చేరుమాళ్లలో వానినిమూటగట్టిస్వదేశమునకుబోయిరిజయసింగుతనపై వెనుక బల్లెముపొడిసిరిన రాజూరు రాజసోదరుని తలదెమ్మని యడిగి దానింజూచిసంతుష్టుఁడయ్యెను. కానివృద్ధుఁడగు మోహానసింగుజ్ఞానహీనుఁడగు నాధూర్తు వీపుని శిరస్సుఁ జూచి "వీనిమోటతనమునంగాదె పండువంటి సంసారముభగ్నమయ్యెను. రాజ్యములస్వతంత్రముపోయెను. మాచెల్లెలు దారుణమరణమొందె" ననికొలఁకులనుండి కన్నీళ్ళు దొరగవిచారించెను. జయసింగు మోహానసింగు విలాపముచూచిమహా కుపితుఁడై "ఓయీ! నీవు రాజద్రోహివి.నీమొగము చూడరాదు. నీ మూలముననే నాపగదీర్చుకొనుట కొకనెలతడవైనది. ఆదురాత్మునిఁడు నాఁమీదబల్లెమువిసరినప్పుడునీకుదుఃఖములేదుకానియిప్పుడెక్కడలేని దుఃఖము వచ్చుచున్నది" అని తూలనాడియంతతో నిలువకవానిరాజ్యమును బుచ్చుకొని తన్ను సింహాసన మెక్కించి మహోపకారము చేసిన యావృద్ధుని దేశమునుండి వెడలనడచెను. మోహానసింగు దేశమును విడిచి యుదయపురమునకుఁ బోయి మీవారురాణాయనుగ్రహమునకుఁబాత్రుఁడై యుండెను. దియోతీరాజు గంగాతీరమందలి యాసపిహతేయనుగ్రామమునందుండగా పగతురబారినుండి తప్పించుకొని

పోయినస్త్రీలవలన బాలకులవలన రాజూరునకు బ్రాపించినదూరవస్థవిని స్వసంస్థానమునకెన్నఁడు రాక యతఁడక్కడనేయుండిపోయెను. చక్రవ ర్తివానికదియేమఖాసాగానిచ్చెను. అతనివంశస్థులామఖాసానుభవిం చుచు నూరేండ్లక్రిందటివఱకునక్కడనుండిరి. మందభాగ్యుఁడగునారా జు దూరదేశముననుండుటచేత స్వలోపమువలనగాక భూర్తుఁడగు సో దరునిమోటతనమున రాజ్యమునుగోలోల్పోయి విదేశములపాలయ్యెను. ఈవిధముగా జయసింగు పరరాజ్యముల నాక్రమించుకొని యంబరు సంస్థానమును మిక్కిలిబలపఱచెను. వ్యవహారములో నతఁడు బొత్తుగ నీతియు నియమము లేక వర్తించినను మొత్తముమీఁద నతఁడువివేకము గలిగి స్వలాభమునెఱిఁగి పనిచేసి రాజ్యమునువృద్ధిచేసెను. పూర్వరా జధానియగు నంబరుపట్టణమును క్రొత్తరాజధానియగుజయపురమును గలిపివేసెను. ఆతనిగొప్పమందిరములన్నియు నొకజైనునిచేతనిర్మింపఁ బడెను. శిల్పశాస్త్రాదులలోఁ బ్రవీణులగువారి నందఱను తురకలు హిందువులను భేదము లేకుండ నతఁడాదరించినను జైనులయందుబహు పా తము మెండు. ఆకాలమునందుజ్యోతిశ్శాస్త్రమందతనికి సమానుఁడెవఁ డులేఁడు. ఆశాస్త్రమందంతప్రజ్ఞయున్నందు కతఁడుమహారాజైపుట్టక సామాన్యపండితుఁడై యేబీదకుటుంబములోనైనఁబుట్టి నిరంతరము గ్రహచారములనెన్నికొనుచుగాలముశాస్త్రచర్చలయందేపుచ్చినపక్ష మున నంతకంటె నెక్కువకీర్తి సంపాదించియుండునని యనేకులుతలం చిరి. ఆశాస్త్రమందితఁడేడుసంవత్సరములుకృషిచేసినేర్చుకొనువారికిసుల భమగునట్లు రెండుగణితమానములనేర్పరచెను. అంతతోతృప్తిబొందక జయసింగు పోర్చుగలుదేశమందు గొప్పజ్యోతిశ్శాస్త్రవేత్తలు లున్నారనివిని యాదేశపురాజైన యిమాన్యయలుగారివద్దకు రాయబారుల నంపి యక్కడవ్యవహారములలోనున్న గణితమానములఁదెప్పించుకొనెను. అవివచ్చినపిదప తనగణితములను వారిగణితములతోఁబోల్చిచూ

చి మనగణితములే హెచ్చుతగ్గులులేక సరిగనుండెననియు పోర్చుగలు వారివి సరిగలేవనియుఁజెప్పెను. వారివి సరిగనుండకపోవుటకుఁగారణము తెల్లవారి నక్షత్రదర్శనయంత్రములలోనున్న లోపమేయని చెప్పెను. ఆతనిసాధనయంత్రములుమిక్కిలియద్భుతములైనవి. వానిసహాయము న నతఁడు మిక్కిలి గొప్పసంగతులంగనిపెట్టెను. యూరపుఖండవాసుల యంత్రములు మంచివికావని యతఁడభిప్రాయపడినను వారివద్దనేర్చుకొనవలసిన విద్యలుమాత్రి మతఁడలక్ష్యముచేయలేదు. యూక్లిడ్రచిసిన రేఖాగణితశాస్త్రము మఱికొన్నిగణితసిద్ధాంతములు సంస్కృతములోనికి వానియాజ్ఞచేతనే భాషాంతరీకరింపబడెను విద్యావినోదియగుటచే నతఁడుకష్టపడి యెన్నోగ్రంథములఁజేర్చియొకభాండారమేర్పరచెను. అతని యనంతరము రాజ్యమునకు వచ్చినవారిలోనొకమూర్ఖుడు పుస్తకముల యుపయోగమెఱుఁగక వానినితనయిచ్చవచ్చినట్లుపంచిపెట్టెను. జయసింగు మంచిచట్టములనేర్పరచి జనులనన్యాయముగఁబరిపాలించెను. జనులవిషయమున నతఁడు మిక్కిలి యోగ్యుఁడే. తన రాజ్యమున ననేకపరిదేశములయందతఁడు బాటసారులనిమిత్తముసత్రములు కట్టించెను. ఆకాలమున రాజపుత్రులు తమకుఁబుట్టినకూఁతులకుఁ దగినసంబంధములు తేఁజాలకయు వచ్చినయల్లురకులక్షణములకొలఁదికట్నములుపెట్టఁజాలకయునాడుపిల్లలనుజన్మించినతోడనేజంపించుచుండెడివారు. ఈదురాచారము నిర్మూలించుటకు వివాహవ్యయములఁదగ్గించుటకు జయసింగు కొన్నిచట్టముల నేర్పరచెను. అతఁడుతఱచుగ త్రాగెడివాఁడుకగలవాఁడు. ఒకొక్కప్పుడుమితిమీరిత్రాఁగుచుండును. రాజపుత్రుని దేహతత్వమెక్కువ నిషానుభరింపగలదియగుటచే నతఁడెంతత్రాగినను నొడలెఱుంగకపోక దేశమునుపాడుజేయక యంబరుసంస్థానమును నలువదినాలుగేండ్లు పరిపాలించెను. ఇరుగుపొరుగురాజులతో నెట్టికలహాములు ప్రాప్తించినను జయము జయసింగునదే. అతనిటక్కు

రితనమున గనిపెట్టి ఢిల్లీచక్రవర్తి వానికి శివేయి యని బిరుదమిచ్చెను. ఈశబ్దమున కర్థ మొకటిపావు. అనఁగా జయసింగు తక్కినతనకాలపు రాజులకంటె నొకపావుఘనుఁడని చక్రవర్తియభిప్రాయము. అతనిసంతతివారిప్పటికి శివేయియను బిరుదము నిలుపుకొనియున్నారు. జయసింగు తనజీవితకాలమున రెండుసారులు మాత్రమేయొకరికిఁజంకవలసివచ్చె. ఆజంకు రెండుసార్లు నాడుదానికే.

జయసింగు తోబుట్టువు బూందీసంస్థాన పరిభువగుభూతసింగును వివాహమాడెను. ఆపరిభువున కామెవలన సంతానము గలుగలేదు. ఈకారణమున నామె మిక్కిలి చింతించుచుండెను. ఆచింతకుఁదోడుగ నామెసవతియగు మీవారురాజుల యాడుపడుచునకు ముద్దులుమూటగట్టు కొడుకులిద్దఱు పుట్టిరి. దైవికమైనయీపరాభవము సహింపలేక యామె మగఁడు రాజధానివిడిచి మఱియొకరాజుతో యుద్ధముచేయుటకుఁ బోయియుండగా గర్భవతియైనట్లు నటించెను. నటించిభూతసింగు వచ్చునప్పటికిఁ జిన్నికుమారు నొకనినొడిలోబెట్టుకొనికొలఁదికాలముకిందటనే వానింగనినట్లు దెలియఁజెప్పెను. బూందీపరిభువు పుత్రజననమునకు సంతసింపక యాబిడ్డఁడు తనకుం దనభార్యకుఁగూడపుట్టలేదని నిశ్చయించుకొని యప్పుడేమియు ననగూడదని యూరకుండెను. ఆదినములలోనే జయసింగు తనభావను జూచుటకు బూందీపట్టణమునకుబోయెను. అప్పుడు బూందీరాజు తనభార్యచేసిన మోస మామెయెదుటనే యామెయన్నతోఁ జెప్పెను.

జయసింగు మహాగ్రహమునొంది దానినిజమరయుటకు సోదరినదల్చి ప్రశ్నములడుగఁజొచ్చెను. ఆమెయుఁ దనపన్నుగడయంతయుబయటకువచ్చునను భయమున వానిప్రశ్నములకుడికి సోదరునినోటికివచ్చినట్లు దిట్టి రాఁకసివలె మీఁదబడి మొలదట్టి పట్టుకొని కైజారుతోఁ బొడువ యత్నించెను. అప్పుడు జయసింగు గడగడలాడి యేమి

యుఁ జేయలేక యాపుదానికంటె నధముఁడై ప్రాణములఁదక్కించు కొని యావలకుఁ బాఱిపోయెను.

అతనికి జరిగిన రెండవపరాభవము వానిభార్యలలోనొక తెవల న. ఆమె కోటాసంస్థాన ప్రభువుల యాడుపడుచు. ఆమెపుట్టినింటివారు చందర్వివంశజులు. ఆమెవారియాచ్ఞత్యమువారియాచారవ్యవహారము లనడుపుకొనుచువచ్చెను. ఆమె చిన్ననాఁటనుండియుమిక్కిలి పొడవు వెడల్పుదట్టముగలచీరలుకట్టుట కలవాటుపడి యత్తవారియింటికివచ్చి నపుడుసయిత మవియేగట్టుచు వచ్చెను. జయసింగుయొక్క తక్కిన యంతఃపుర స్త్రీలు భార్యలు ఢిల్లీజనానాస్త్రీలు కట్టెడి విధము నొడలు కనఁబడెడు సన్నని దువ్వలువలు గట్టుచుండిరి. తోడియువిరలైన్నా రులుదన్నెగతాళిచేసిదెప్పినను మగడైన్నారులు సన్నదువ్వలువలు గ ట్టుమని ప్రేరణముజేసినను కోటాపరిభువుల యాడుపడుచువినుపించు కొ నక యెప్పటియట్లె ముతుకబట్టలు కట్టెను. ఒకనాఁడా దేవితోగూడిజ యసింగుమహారాజు తనయంతిపురమున నేకాంతమున నుండి తక్కిన యంతఃపురాంగనలు చీసిచీనాంబరములు గట్టుచుండ నీవీవిధంబునవి లువలేని మోటబట్టలు గట్టెదవేల" యని యామెనుబరిహాసము జేసె ను. మగడెంత యెగతాళిచేసినను మహాపతివ్రతయగుటచే నామెయే మియు ననక తలవంచుకొనియుండెను. ఆమె మెత్తదనము గనిపెట్టి జయసింగుచేత నొకకత్తెరను బుచ్చుకొని నేలజిమ్మికొనినట్లు వేగిలా డుచున్న యామెకుచ్చెళ్ళను గత్తిరించెదనని లేచెను. అప్పుడాదేవియా నిన పులినడువున మహాక్రోధపరవశయై గుబాలున పాన్పుమీదను నుండి యుఱికి ఖడ్గముచేతఁబట్టుకొనిభయంకరాకారయైమగనినొకపక్క కుదొక్కిసివేసి యిట్లనియె. "జాగ్రత! హీరవంశమునందు బుట్టిన యాఁడుపడుచు లిట్టిపరిహాసమును, సహింపరు. మోటహాస్యములు చే యవలదు. సతీపతుల్రలో నొకరియం దొకరికి గౌరవమున్నప్పుడె సా

ఖ్యము మరియాదయు నుండును. ఈసారి యిటువంటి హాస్యము చేసి చూడుము. అంబరురాజు కత్తెరబూని చేయుపనికంటె కోటాపతిభువుల యాడుపడుచు ఖడ్గముబూని యెక్కువపని చేయఁగలదని లోకమునకు వెల్లడించెను.

ఆమె కోపావేశమును జూచిరాజు భయపడి వినయముతో నన్ను క్షమింపుమని యెన్నియో ప్రతిమాలెను గాని యామె శాంతము నొందక హీరవంశస్థులటుమీఁద నెన్నఁడు కచ్ఛవాహులతో సంబంధములు జేయఁగూడదనియు జేసినచో మరియాద యెఱుఁగని కచ్ఛవాహులిట్లె భార్యల నవమానింతురనియు శాసించెను.

శివేయి జయసింగు 1748 వ సంవత్సరమున మృతినొందెను. అతనితో వానిభార్యలు ముగ్గురు సహగమనముచేసి లోకాంతరమునొందిరి. అతని యనంతరమున దుర్బలులు దుర్నీతిపరులు దుస్వభావులు గ దైయెక్క జయసింగు తెచ్చిన యున్నతస్థితినుండి యంబరురాజ్యమును మిక్కిలి యధమస్థితికిఁ దెచ్చిరి. అందు ముఖ్యుడగు జగత్సింగు గూడ భోగపరాయణుఁడే. కృష్ణకుమారినివివాహమాడుటకుబ్రియత్నించిన యాతఁడు ఈతఁడు. జయసింగు సంపాదించిన ధనమంతయు వెచ్చ బెట్టెను. జయసింగు సొగసగు కొలువుకూటము గట్టించి వానిస్తంభ ములమీఁదను సరంబీలమీఁదను వెండిరేకులతికించెను. ఆమందిర ప్రవేశము చేయునప్పు డతఁడు సూర్యున కొకగుఱ్ఱమును బలియిచ్చెను జగత్సింగు గతిలేక యామందిరమందలి వెండినంతను దీవించివేసెను మూర్ఖుఁడగు నాజగత్సింగు తురకబోగముదాని నుంచుకొని జయసింగు చేర్చిన గ్రంథభాండారమునందు సగము పుస్తకము లామెకిచ్చెను దానిబంధువులు వ్రాతపుస్తకములు చేతఁ బట్టుకొనియిల్లిల్లు దిరిగి వాని నమ్మకొని జీవించిరి. ఈవిధముగ జయసింగు మాయోపాయముల చేత సంపాదించిన రాజ్యము వానివారసులు మిక్కిలి తక్కువకాల ములోనే నిజస్థితికి దెచ్చిరి.

హారవంశస్థలకథలు

రాజస్థానమధ్యమున నొకమెట్టనేల గలదు. దానిపేరు పతారు రాజశాసనముం దిరస్కరించినవారు దొంగలు మొదలగువారి కా భూమి చాలాకాలము శరణ్యమై యుండెను అది మీవారు రాణాలకు లోఁబడియుండెనని చెప్పుకొనుటయేగాని యలాయుద్దీను చిత్తూరుకో టముట్టడించి పాడుచేసినదిమొద లామెట్టనేల యన్యాక్రాంతమే య య్యెనుకొండకొనలమీఁదగొండలమొదళ్ళయొద్దనడవులనడుమనిప్పటికి నీమెట్టనేలలోఁ బాడుపడినకోట లనేకములు మనకుఁ గనబడుచుండును వానింబట్టి పూర్వమామెట్టనేలగూడ కొంతకాలము వైభవమనుభవిం చినదనియు దానిరాజులు సుప్రసిద్ధులై ప్రతాపనిధులై వెలిగిరనియు గాలగతివల్ల నిట్టియవస్థ వచ్చెననియు జూచువారికంవరకుఁ దోచకపో దు.ఇందొకొక్కకకోటను కొకొక్కచిత్రికథగలదు.ఆమెట్టనేలలో బడమటివైపున బూర్వము బుమోడాయనునొకపట్టణ ముండెను. దానిరా జిరువదినాలుగు కోటలకధిపతియై యుండెను. ఇప్పుడాపురము పాడువడియున్నది. ప్రస్తుతస్థితినిఁబట్టి కోటయొక్క మొదటిప్రాకా రమును రెండవప్రాకారమును, మూడుదేవాలయములు నొక కొలువు కూటమును జూచువా రానవాలుపట్టి స్థలనిర్దేశము జేయవచ్చును. ఆ కోటకిందనొకరాతి గుట్టమీద హారవంశస్థుల కులదేవతవిగ్రహము న్నది. దాని యాకారము భయంకరమై మిక్కిలి పెద్దదిగ నున్నది.

బుమోడాగ్రామము పదునాలుగవ శతాబ్ది ప్రారంభమున నొక హారవంశస్థునిచేఁ గట్టఁబడెను. హారవంశస్థులు చోహాణవంశము లోఁజేరినవారే. చోహాణవంశస్థులు పేరెన్నికగన్న ముప్పదియాఱు రాజపుత్ర కుటుంబములలోఁ జేరినవారు. హారవంశస్థులుఁగూడ మగ

టివిమిఁ బ్రసిద్ధికెక్కిరి. ధైర్యమునందు బుద్ధికుశలతయందు రాజభక్తి యందు సాహసమునందు హూరవంశస్థులకు సమానులెవ్వరు లేరని చెప్పవచ్చును. వేయేల రాజపుత్రులలోనున్న సారమంతయు హూర వంశమైపుట్టెనని కొండఅనుకొనిరి. అందుఁబుట్టిన యాడుపడుచులు సయితము పౌరుషంబునకు మెప్పువడసిరి. ఇంతయెందుకు రాజపుత్ర కుటుంబములలో నెక్కుడైనను సరే పూర్వము సాహసముగల యాడుదియుండిన నామె హూరవంశస్థుల యాడుపడుచేయని గ్రహింప వలయును.

మొట్టమొదట బుమోడా కట్టి యేలినరాజు పండ్రెండుగురు కొడుకుల తండ్రియై యంత్యకాలమున రాజ్యసంరక్షణము సేయుమని వారిని నియోగించి చనిపోయె. ఆకొడుకులలో నొకఁడగు రాఫ్రదేవు పతారుదేశమునకుఁ బ్రభువై తనచాకచక్యముచేతను మగఁటిమిచే తను సరుగుపొరుగువారికి భయంకరుఁడై యుండెను. అతనికీర్తి ఢిల్లీనగరమువఱకు వ్యాపింప ఢిల్లీచక్రవర్తి మీవారును బాడుచేసి నను దనకు పక్కలోబల్లెమట్లు మఱియొకసంస్థానము బయలుదేరెనని విని యోర్వలేక వానిం జెఱుపదలఁచి యారాజును ఢిల్లీకిరమ్మని సభ హుమానముగ బిలిచెను ఢిల్లీకిఁ బోయినచోఁ బ్రాణములతో మరల నింటికివచ్చుట యరిదియని యెఱింగియు నతఁడు చక్రవర్తి దర్శన మునకుఁ బోయెను. పోవుసప్పుడు తనకొడుకునకు రాజ్యమప్పగించి తక్కినచుట్టములనెల్ల నతఁడు తనవెంటం గొనిపోయెను.

రాఫుదేవునియొద్ద మిక్కిలి యక్కజమగు గుఱ్ఱమొకటి యుం డెను. అట్టిది చక్రవర్తి-వద్దనైన లేదు. దానితండ్రి మీవారు రాణా వద్దనుండిన గుఱ్ఱము తల్లిపతారుమెట్టలోబుట్టినదే. ఆగుఱ్ఱమొక మా ర్పిపు లేరున డెక్కతడిగాకుండ దాఁటగలదఁట. అట్టిగుఱ్ఱమును వెంటఁబెట్టుకొని రావుదేపు ఢిల్లీకిఁ బోవ చక్రవర్తి చూచినతోడనే

దానిని తన కిమ్మని యడిగెను. చక్రవర్తి వేడుకొన్నను బెదిరించి నను రావుదేవుఁడు గుఱ్ఱము నియ్యఁడయ్యెను. అందుచేత జక్రవర్తి తనపిలుపువలన దనయింటి కతిథియై వచ్చిన యారాజశిఖామణిని జంపింపఁదలచెను. రావుదేవుడీసంగతి నెట్లో జాడకట్టి తనతోవచ్చిన బంధువులను రహస్యముగ నొక్కరొక్కరుగ స్వదేశమునకు బంపి తానొక్కఁడుమాత్రము మిగిలియుండెను.

ఒకనాఁడు చక్రవర్తి యొకమేడమీద గూర్చుండియుండ నొకశూరుఁడు సర్వాయుధములు దాల్చి గుఱ్ఱమెక్కి సవారుచేయు చుండెను. అతఁడు రావుదేవుఁడే, అతఁడు గుఱ్ఱమెక్కి పోవుచు మేడ మీఁదనున్న చక్రవర్తివంక దిరిగి "అయ్యా! నాకిదేసెలవు, మీకు మాకు నీకసంబంధములేదు. రాజపుత్ర నడుగఁగూడనికోరికలు మూడున్నవి. మొఁటిది కత్తి. రెండవది భార్య మూడవది గుఱ్ఱ" మని యెలుగెత్తి చెప్పి వెడలిపోయెను. అతనిగుఱ్ఱము తరటు చేసిన త్రోడనే వాయువేగ మనోవేగములం బరుగెత్తి క్షణములో దృష్టిప థము నతిక్రమించెను. చక్రవర్తి మహాకుపితుఁడై వానిం దరిమి పట్టితెమ్మని డిల్లీలోనున్న మంచి పారసీక హయముల నెక్కించి గొప్పసరదారుల నంపెను. కాని వానిం గలసికొన నెవరితరము!

అట్లు డిల్లీవిడిచి రావుదేవుఁడు స్వదేశమువచ్చి బుమోడాపట్ట ణము చేరునప్పటికి వానికుమారుఁడు యుద్ధసన్నాహము మీదనే యుండెను. అతనినట్లు జాగ్రత్తగా నుండుమని రావుదేవుడు తాను గంగానదీతీరమునకు బోయి యిప్పుడు బూందీనగరమున్న పరదేశ ముల దిరుగులాడఁజొచ్చెను. అప్పుడాదేశమందలి జనులందఱు చండ శాసనుఁడగు నొక బందిపోటుదొంగ బారిపడి నిదాహారములు లేక బాధపడుచుండిరి. ఆదొంగపేరు రామగంగఁడు. వాఁడు రామఘరు గ్రామమున గట్టి కోటగట్టుకొని యప్పుడప్పుడు దోపిడుచేయుటకు

జుట్టుపగికళల గ్రామములపై బడుచుండును. రెండుమాసముల కొక సారి పున్నమనాటిరాత్రి రావుగంగడు దండువెడలి తనకీయవలసిన కప్పమునొకసంచిలోబోసి యీయనిగ్రామస్థులను జిత్రివధలు జేయు ను. రావుదేవుడీ దారుణకథలువిని యాదొంగసేయు దుండగములకు రోసి వాని దండింపదలచి ముందునెలదొంగలతేమ వచ్చినప్పుడు కప్ప మీయవలదని గ్రామస్థుల కుపదేశముచేసెను.

రావుగంగడును బున్నమినాడెప్పటియట్ల నిర్భయముగగత్తి నొరలోవేసికొని పజలుకప్పము దెచ్చి యందింతు రనుకొని గ్రామ ములకుఁ బోయెను. కాని కప్పమురాదయ్యెను. అప్పుడువాఁడు మహా కోపమున మండిపడుచు నెదుటనున్న జనులజూచి యెవఁడురా నాయె దుట నిలుచువాఁడని కఠినముగఁబలికెను. "నేనురా" యని ఖడ్గపాణి యై రావుదేవుఁడు వానియెదుటనిలిచెను. అప్పుడిరువురకు నద్భుతమగు ద్వంద్వయుద్ధముజరిగెను. గంభీరాకారమందు ధైర్యమందు వారొం డొరులకుఁ దీసిపోవరై రి, రావుదేవునకు విజయలక్ష్మివంటి గుఱ్ఱముం డిన రావుగంగనికిగూడ దానికిఁదీసిపోవని గుఱ్ఱమేయుండెను. వానిగు ఱ్ఱముకూడ తనయజమానుని బలుమారుపద్రివములనుండి తప్పించి మహోపకారము జేసెను. కొంతయుద్ధ మగునప్పటికి గంగడు మిక్కి లియలసి తనకు బరాజయమేయగునని నిశ్చయించి గుఱ్ఱమెక్కి పరు గెత్తసాగెను. రావుదేవుఁడు తనగుఱ్ఱమెక్కిదొంగను వెంటనంటి తరు మజొచ్చెను. దొంగయు దూరపుకొండలలోనున్న రామఘరుగ్రా మముదెస పారిపోయి చంబలు నదీతీరముననున్న గుట్టలపై కెక్కెను అప్పుడు రావుదేవుడు "హా! అవ్వల నదియున్నది. వీడిఁక నెందుబో గలడు, నాచేజిక్కినా"డని సంతసించుచు వానిదగ్గరకు వచ్చునప్పటికి గంగఁడు మహాసాహసమున కొండకొనమీదనుండి గుఱ్ఱముమీద నున్నపాళమున గుభాలునకింది పడ్రివాహమునం దుమికెను. అదిచూ

చిరావు దేవుడు తనచేత చచ్చుటకంటె శత్రువుడు గంగలోదిగి చచ్చు టమంచిదని భావించి యట్లు దుమికెననుకొని తాను గుఱ్ఱముమీద నెక్కి కొండకొనను నిలిచి పడినవాని గతియేమయ్యెనోయని చూచు చుండెను. అంత నొకగడియలో వానికి మహాశ్చర్యమగునట్లు రావు గంగడు చానలేదు సరికదా చెక్కచెదరక గుఱ్ఱమెక్కియవ్వలయొడ్డు చేరెను. చేరుటయురావుదేవుడు మహాద్భుతము మహానందము నొంది వహ్వా రాజపుత్రిడా వహ్వా! నీపేరెవ్వరని యడిగెను "నాపేరు రావుగంగడు కాని నీపేరెవ్వ"రని యొడలు దుమచుకొనుచు నతడు బదులుచెప్పెను.

"నాపేరు రావుదేవుఁడు. ఇకమీద మనమిద్దరము వైరము మానిమిత్రులమగుదము. ఈనదిలో మనయిరువుర దేశములకు సరి హద్దగుగాక" యని హారవంశస్థుఁడు ప్రత్యుత్తరమిచ్చెను. ఇట్లు రావు దేవుఁడు రావుగంగనికిమొదట పరిచితుఁడై పిదప మిత్రుడయ్యెను. అది మొదలు రావుగంగడు వానిదొంగలగుంపులు దేశములు దోచు టమానిరి. రావుదేవుడు బూందీయను పట్టణమును గట్టి యదితనకు ముఖ్యపట్టణముగ రాజ్యమేలెను.

అతనికుమారుడు బుమోడాపట్టణము చాలకాలమేలిమృతి నొంద వానికొడుకు రావుదేవుని మనుమడునైన యాలూహరుడుసిం హాసనమెక్కెను వానినిగూర్చి యనేకచిత్రికథలు గలవు, రాజపుత్రి లందరివలె యతడును శౌర్యనిధియు గాంభీర్యనిధియు నయ్యెను, అత నినోటనుండియేదియైన మాటవచ్చెనా మరితిరుగుటలేదు. ఎంతబహు మానమిచ్చిననుసరే ప్రాణభయముపచ్చిననుసరే యతడన్నమాట దాటి యెఱుగడు. ఒకనాడతడు వేటనుండి మరలివచ్చుచుండ నొక చారణుడు (స్తోత్రిపాఠకుడు) వానికగపడిదీవించెను, చారణు డాశీర్వ దించినప్పుడు రాజపుత్రిడేదైన తక్షణమువానికిచ్చుట యాచారము

గుటచే నేమిగావలయునని యాలూహారుడువానినడిగెను, ఆచారణుడు రాజుగారిపాగ కావలయునని యడిగెను. ఆలూహారుడు తలపాగ మాత్రిమడగవద్దనియు దానికిబదులు కోరిననగలుగాని మాన్యము లుగాని ధనముగాని యిచ్చెదననియు మిక్కిలిబ్రతిమాలినను చారణు డందుకొప్పుకొనడయ్యె. ఎట్టకేల కాలూహారుడు దాని నిచ్చుటలేదని పలుక చారణుడు వానిని శపింతునని బెదరించెను, ఆలూహారుడు సహజముగ నతిధైర్యశాలియయ్యు శాపమునకు భయపడి తలపాగ వానికిచ్చెను, అదితన తలబెట్టుకొని యాచారణుడరిగెను.

అనంతరమా యాలుహారుఁడొకనాడుబు మోడాపట్టణమునఁగొ లువుదీర్చియుండ వినయముతోనొకమనుష్యుఁడువానివద్దకువచ్చినిలిచె ను. ఆతఁడు వెనుకటిచారుణుడే. అతడు పరియాణముచేత నలసి పై బట్ట జారుచుండ వెనుకటిరాజిచ్చినతలపాగచంక బెట్టుకొనిమారువారు రావును నిందించుచు రాజునకెమటనిలిచి యిట్లనియె "నాడునేనుదేవ రవారి తలపాగదీసికొని సెలవుపుచ్చుకొని మారువారురాజధానియగు మండూరునకు బోయి కొలువుకూటముంజేరినాతలమీదనున్న పాగను కుడిచేతిత్రోఁపట్టుకొని యెడమచేతితో నామారువారురాజునకు సలా ముచేసిని. అట్లుతలపాగతీయుటకు నెడమచేతసలాముచేయుటకుఁగార ణమేమని యతఁడు నన్నడుగనేనిట్లంటి "ఇదియాలూహారునితలపాగ ఆరాజుపాగ మఱియొకనికి వంగినమస్కరింపదు" స్వామీ! యపుడేమి చెప్పుదు నాపలుకులువిని యారాజు బిట్టబుకతోనాచేతనున్న పాగ తన కాలితోదన్ని కొలువునుండి నన్ను వెడలనడిపించెను. నేనును దేవర వారికది విన్నవించుటకు రోజుచువచ్చితిని. వానిమీఁదమీరు తప్పక కసిదీర్చుకొనవలయు"

ఆపలుకులువిని యాలూహారుఁడు చారణునిశ్లాఘింపక "నేనునీ కుఁ గావలసినన్ని గోవులు నగలునిచ్చెదననియెంతబ్రతిమాలిననువిన

క మోబపట్టుపట్టి యాతలపాగపట్టుకొనిపోయి దానితోకయ్యాము దెచ్చితివి. ఈగుడ్డపీలిక నిమిత్తమిప్పుడు నేనువానితో యుద్ధమునకుఁబోవుదునా?" యని వానింజీవాట్లుపెట్టి యవ్వలకంపెను. పంపినను వానిమనస్సులో మాత్రిమా పరాభవము రవుంచునేయుండెను. అందుచేత నతఁడు తనచేతికిందనున్నయైమనందల రాజపుత్రివీరులను సత్వరమ బిలిపించి వారియాలోచనమడుగవారేకగ్రీవముగనిట్లనిరి. "మాయువారురాజునకొకమాట బుద్ధిచెప్పవలయును. బుద్ధిచెప్పుటకుఁబోవుచున్నమనము మరలబ్రికికిరాకపోయినపోవుమనుగాక" యని వాయురాజుంబురికొల్పి సాధారణముగా యుద్ధమునకు బోవునప్పుడుచేయుఘోరప్రమాణములుచేసి గృహములకుజని యాలుబిడ్డలయొద్ద కడసారిసెలవుపుచ్చుకొని కొండకోటదిగి యమ్మవారివిగ్రహముపక్కనుండి నడచిమాయువారునకునంపువెడలిరి. ఆదినమునవారితోబయలుదేరనిముగవాడుకోటలోనొకఁడేయుండెను. అతఁడాలూహరుని యన్నకొడుకుబాలుఁడు. వానింగూడ తీసికొనిపోయిన తనవంశము నాశనమగునను భయమున నాలూహరుఁడు వాని నేడుపాత్రికారములమధ్యనున్నయొకగదిలో దాఁచెను.

ఆలూహరుఁడు చండశాసనుఁడగుటచే జరిగినపరాభవమునకు బ్రతిక్రియసేయక మానఁడని మూయువారురాణాతోగొంచఱు ముందుగజెప్పిరి. అతఁడదినమ్మకయలక్ష్యముచేసి "ఏమీ! ఒకచిన్నజమీందారుఁడు నావంటి మహారాజుమీఁదదండెత్తఁగలడా? ఎత్తనిమ్మతనినే నడుగులుపెట్టినభూములన్నియు బ్రాహ్మణులకు దానమిచ్చెద"ననిబీకములుబలికెను. కొంతకాలము జరుగ నొకనాఁడారాజు నిద్రించుచుండనర్ధరాత్రిమున గొప్పచప్పుడువిని యతఁడులేచెను. ఆచప్పుడురణభేరులమ్రోతతోను యుద్ధములలోనూదుకొమ్మనాదముతోను గలసి వినఁబడెను. అదివినియతఁడుకోపముతో "యెవఁడురా! మండూకకోట

గుమ్మమునొద్ద నింతధ్వనిసేయ సాహసించినవాఁడని యడుగ "బు
మోడాపరిభువగు నాలూహారుఁడు స్వామి" యని యెవఁడో పరిత్యు
త్తరమిచ్చెను.

ఆలూహారుఁడు వానిమూఁకలు గుట్టుపువత్తకుల వేసములు
వేసికొని సందడిసేయక పట్టణముజొచ్చి వెనుక తలుపాగకుజరిగిన పరా
భవమునకు బగవట్టితోఁదీర్చుకొనుటకుగ్రామమునెత్తురువరదలు జేయు
టకు నిశ్చయించుకొని వచ్చిరి. మూరువాఁడు రాజుగూడతానునురాజ
పుత్రుఁడేయగుటఁ దగినట్లుబ్రివర్తించెను. "శత్రిసైనికులు తొరికిక్క
నభూములన్నియుబ్రాహ్మణులకువానమిచ్చెవనంటివియిప్పుడిచ్చెదవా
యని తల్లిమూరువాఁడు రాజుండెప్పెను వానిసైనికులు బెబ్బులులట్లు
బగతురపై నెప్పుడుపడుదుమోయని తొందరపడుచుండిరి శత్రువులగు
హూరవంశస్థులయుద్ధమునకు రా రమ్మని పిలుచుచుండిరి. అవియన్ని
యుఁ జూచియుమూరువారురాజుతనకెక్కువబలమున్నందులకుబొరుష
వంతులగు నందఱిహూరవంశజుల నొక్కసారి చంపుటమంచిదికాదనిత
లంచి శత్రివుల సైనికుల నైదువందలతోఁ బోరుటకుఁ తనసైనికుల
నైదువందలమంది నేర్పరచెను. ఆయాలోచనము బాగున్నదనియాలూ
హరుఁ డొప్పుకొనెను. వీకపత్తివీరు లొకస్థలమందుజేరిరి. నయనోత్స
వముగ దానిఁజూచుటకు వేనవేలుజనులు చుట్టుమూగిరి. ఉభయపక్ష
ములవీరులు యుద్ధసన్నద్ధులైయుండిరి. అప్పుడుదూరపుపర్యాణమున
నలసిన యొకగుట్టుపురౌతువానినడుమనిలిచెను. అంతరాయములేనిప
యనము సేయుటచే గుట్టమునురుగులుగ్రక్కుచు డొక్క లెగరవేయఁ
జొచ్చెను. రౌతుచూడమిక్కిలి బాలుఁడు అటు లారౌతు కొంచెమి
ట్టటుచూచి మూరువారురాజుకడకుబోయి యుద్ధమునకు మొట్టమొదట
హూరవంశస్థులపక్షమున దానువచ్చుటకంగీకరింపుమని వానింబ్రార్థించె
ను. మూరువారుజనులువీడెవ్వఁడెక్కడనుండివచ్చెననివిస్మితులగుచుండ

వీరులు నిశ్చేష్టులైరి. ఆలూహారుఁడు వంశనాశనమగునను భయము న నేఁపారికారములగదిలోఁబెట్టితాళమువేసిదాఁచినగట్టివాఁడితఁడే ఆలూహారుఁడు మొదట మాటలాడలేనంత నిశ్చేష్టుఁడై యెట్టకేలకు నృతిదెచ్చుకొని బాలుంజూచి "ఓమూర్ఖ! యోదుర్వినయసంపన్న హారవంశమునకు మిుళకయైనలేకుండజేయుటకువచ్చితివా:" యని కోప ముతోో నడుగనాబాలుఁడు "లేకపోయిన లేకపోవుగాక" ఆపదసమయ మున మీాకక్కరకురానప్పుడు నేబ్రితికిన బ్రియోాజనమే" మనిప్రత్యు త్తరమిచ్చెను.

ఆకుమారుఁడు నిర్భయముగ యుద్ధమున కుస్మ్మఖుడగుట జూచి స్వ్వసైనికులు వానికి దేవిపరిసావముకలిగెనని తలంచిరి. అది నిక్కమే యట ఎట్లన నాఁడువానిం దాచినట్లు పిసతండ్రి తన్నేఁడుపరికారము ల నడుమగదిలోో పెట్టి తాళము వేసియుద్ధమునకురానీయసందుకాబాలు డు మహాభిమానవశుఁడై కోపముచేత నొడలెఱుంగక లోలోోపలనెంత యు మఱుగుచుండ గొంతసేపటికి తలుపు గడియలు విడిపోయెనట. తలుపులు తమయంతట నవియే తెరువబడెనట. ఒక్కక్షణములోో భవానిమాత పరిత్యక్తమైవానికన్నులయెదుట నిలిచెనట. నిలిచి బా లుంజూచి "వత్సానీహృదయతాపము నేనెఱిగిజాలినొందివచ్చితిని ఈ యాయుధము నీవుపుచ్చుకొని యుద్ధమునకుబోయివిజయుడవై నీవంశ మునకు బ్రితిష్ఠ తెమ్మ్మని యామె పలికెనట.

ఆబాలునియుత్సాహముజూచి వానితోో బోరుసల్పుటకుమారు వారురాజపుత్రమునుండిపోరాటములలోో నారితేఱినయొకమహాయోధు సిద్ధమైనిలిచి మొదటిదెబ్బతన్నుగొట్టుమని బాలునింబురికొల్పెనుకాని యాబాలుఁడు పెద్దలయందుచాలగౌరవము గలవాడగుటచే "మీారే మొదటిదెబ్బకొట్టుడని సగౌరవముగబలికి యెంతసేపటికామేటిజోదు యుద్ధము మొదలుపెట్టకపోవుటచేవిసికి తానేమొదలుపెట్టదలచియుద్ధము

బూని యొక్కయేటునేయ నామహాయోధు రెండుతునకలై నేలబడి యె. అనంతర మాబాలునిమారువారులో బేరుగన్న మేటిమగ లంద ఱు రోసంబునందాకి మొగటివాఁబోయినగతికేపోయిరి ఆకుమా రుని నిరంకుశ వీరవిహారముజూచి వానిపక్షమువారందఱు "దేవివాని ననుగ్రహించి మేనునిమిరిదుర్జయునిగా జేసినప్పుడు వాని యెట్టయెదు ట నెవఁడు నిలువనోపు"నని యొండొరులతో జెప్పుకొనిరి అట్లుకొంత నేపు విజృంభించి యెదుటబడినవీరులనంఱఁ దనకఱకుకత్తి కెఱచేసి శ్రాంతుఁడై యాబాలకుఁడు మరియొక మహావీరునిచేత మెడమీఁద దారుణమగు దెబ్బతిని మృతినొందెను.

దేవీప్రసాదముగాంచిన యతఁడు మృతినొందుటకు గారణమిది ఆదేవి కృపారసనిష్యందములగు తనహస్తములతోవాని మేనునిమిరిని మిరినభాగమెల్ల వజ్రశరీరముజేసి మెడమీఁద జేయివేయ మఱచెనట. అది కారణముగ రాజపుత్రుఁడు శత్రునిహతుఁడయ్యె. ఉత్తమోత్త ముడగు నారాజపుత్రుకొన్నెత్తురులజూచి హారవంశస్థులు రోషాయ త్తచిత్తులై శత్రువులకుత్తుకలు గోయనుంకించిరిగానిమారువారురాజు తల్లిదేశము నెత్తురువరదలగుననుభయమున కొడుకుంబిలిచి యాపోరా టము మానిపింపఁదలఁచి యిట్లనియె. "ఇట్టి మహావీరవంశమునిష్కా రణముగ నాశనముకాఁగూడదు. తలపాగకుజరిగిన యవమానమునకు దగినట్లు కసిదీర్చుకొనుటయైనది. మనయాఁడుపిల్లలలో నొకఁతెనాలూ పారుకిచ్చి పెండ్లిచేయుదము ఇప్పుడు పోయినబాలుని వెలితి కనఁబడ కుండ నామెవలన వీరసంతతి కలుగఁ గలదు."

రాజమాతపలుకులఁ కందఱుసంతసించియట్లుచేయుమనిరి. మా రువారురాజుతల్లి తనకూఁతు నాలూహారునకిచ్చి వివాహముచేసె ను. అతఁడు వధూసమేతుఁడై బుమోఁడాకుబోయెను. వారిరువురకుబెద్ద లుతలంచినట్లు గుమారుఁ డుదయింపలేదు. కానియొకకూతురుదయిం

చె. ఆలూహారుఁడు తనకు పుత్రిసంతానము లేకున్నను గూఁతువలన
నైనవీరరసావతోరులగుదౌహిత్రిలుగలిగి వంశమునకుఁ బ్రతిష్ఠాకారు
లు గావచ్చునని తలంచి యుక్తవయస్సు వచ్చినతోడనే యాబాలికకు
వరుని వెనకి పెండ్లిచేయ నిశ్చయించి యావివాహమునకు నిష్టదేవత
యగు దేవిని రమ్మని స్వయముగ నాయాయమునకుఁబోయిపిలిచెను.

అంతట వివాహమూహూర్తము సమీపింప నంతయు సిద్ధమ
య్యె. రాజబందుగులందఱు సమావేశమైరి. ఆశుభకార్యమునందు గ
డుపునిండ కూడుదొరకునని పుట్టెడాసతోబిచ్చగాండ్రివందలకొలఁది
సభాభవనసమీపమున నిలిచియుండిరి. ఆవచ్చిన నిరుపేదలలో నొక
ముసలియవ్వ యుండెను. ఆమె మొగము ముడుతలువాడెను. తల ము
గ్గుబుట్టవలెనఱసెను. ఆయవ్వ దట్టముగ మూఁగినజనుల నొత్తిగించు
కొనికొంచెము ముందుకుఁబోయి "నాకాలూహారునితో మాటలాడవల
సిన పనియున్నది. కావున వానిం బిలువుమని ద్వారపాలకునితోఁ జెప్పె
ను. వాఁడును దానిం బరిహాసము జేయుచు నీకు రాజుగారితో మాటలా
డవలసిన పనియున్నదా? ఓసీ! అవకతవకముండ చాలుజాలు నీపాటిక
వతలకుఁబొమ్ము. రాజుగారికి నీతోమాటలాడుటకంటె నెక్కువయవ
సరపుఁబనులు లేవనుకుంటివా? నీమాటలుచాలించి ముసిలికంపుకొట్ట
కుండ దూరముగ బొమ్మని కసరి కొట్టెను. అయ్యో! ఆతఁడేవచ్చిస్వ
యముగ నన్నుఁబిలిచినాడయా!" యని యామాముసలి మరల యెలు
గెత్తి పలికెను. పలికినను ద్వారపాలు రాకొనుఁ దరిఁజేరనీక తరిమిరి.

ఆయవ్వ ద్వారపాలురు తన్నుఁదరుముచుండఁగిక్కురుమనకుం
డ నాపలకుఁబోయి యాలూహారుఁడు స్వయముగా దననిలయమునకుఁ
బోయి వివాహమునకు రమ్మని పిలిచివచ్చినప్పు డావివాహమున నావా
హనము విసర్జనము లేకుండ ద్వారపాలకులచేత గెంటించినందుకుగోపో
ద్దీపితయై వానిని శపించి యంతర్ధానమునొందెను. అదిమొదలామెయె

వ్వరికిం గనఁబడలేదు. ఆవచ్చినముదుసలియవ్వయే యాలూహారుని యిలువేల్పగుదేవి. ఆమెయిచ్చిన శాపవశమున నాలూహారుఁడుస్వల్ప కాలములోనే లోకాంతరగతుఁ డయ్యెనఁట.

అతఁడు మృతినొందినను వానివంశస్థులశౌర్యము వానితోసంత మొందక తరువాతకూడ నప్పుడప్పుడు బ్రికటిత మయ్యెను. ఈహారవం శస్థులకుఁబర్వతద్వారసంరక్షకులనియొకబిరుదునామముఁగలదు.ఆలూ హారుఁడు పోయినకొంతకాలమునకు గోమానుసిం గనునొక హారవంశ స్థుఁడు పర్వతద్వారసంరక్షకుఁడుగనుండెను. అతఁడుద్వారసంరక్షకుఁడు గనున్న పర్యంతముమాళవసంస్థానమునకుఁగోటాసంస్థానమునకునడుమ హారవంశస్థులదేశమునకుదక్షిణముగనుండెను. పర్వతద్వారసంరక్షకుఁ డగుగోమానుసింగు మహావీరుఁడైన కోటసంస్థానప్రభువునకు లోఁబడి యుండెను. గోమానుసింగు తనప్రభువునెడల భక్తిశ్రద్ధలు కలిగి తనప ని నిర్వహించుచున్నను మచ్చరముచేత నెవ్వరోదురాత్మలు వానిప్రా దప్రభువుతోఁగొండెములు చెప్పిరి. ఆకొండెములు విని యజమానుఁ డగు కోటసంస్థానప్రభువుగోమానుసింగునుబిలిపించివానియుద్యోగము నధికారము ధనము భూములు మొదలగు సర్వస్వము నూఁడదీసికొనిదే శమునుండి వెడలనడచెను. ధనము నధికారము బోయినందుకుగోమా నుసింగు మిక్కిలివిచారింపలేదు గాని తనసంశస్థులకందఱకుఁ జిరకాల మునుండి జరుగుచున్నపర్వతద్వారరక్షకత్వముదీసివేసినందుకుమిక్కిలి చింతించి పోవుటకుఁబయలుదేరి కొంతదూరమగుగమార్గమధ్యమునఁ దనమీఁద ప్రభువుతోఁ. గొండెములు చెప్పినదురాత్ముఁడు పల్లకినెక్కి కొంతపరివారము వెంటరాఁ బెద్దగాగడాలు వేయించుకొని తీవితోఁబో వుచుండగఁజూచెను. చూచి కోపముబట్టజాలక కాగడావాని నేలంగూ ల్చి పల్లకీలోనున్న యామనుష్యునిఁదనయీటెతోఁబొడిచిపరివారము చెల్లాచెదరుగజేసి కొంతవఱకు, సంతుష్టుఁడైగోమానుసింగు తిన్నఁగా

తననివాసస్థలమునకుఁబోయి పరివారమునుజెరఁదీసుకొనికోటాపరిభువు తన కితరదోర్హమేదియుఁ జేయుటకుఁ వీలులేకుండునట్లు తక్షణమే మీవారు రానావద్దకుఁ బోయి వాని శరణుజొచ్చెను.

ఆరానా వానియందుఁ దయాళువై పోషణమునిమిత్తమువాని కొకచిన్నసంస్థానమునిచ్చి యాదరించెను. గోమానుసింగు తనదుఃఖ మునుమరచికొంతకాలమతనియండదండలుండెను. అటులుండ నంబరుసం స్థానపరిభువు కోటసంస్థానపరిభువుమీఁద దండువిడిసిముఖ్యపట్టణమును ముట్టడించుచున్నాడని మీహారులో నొకవార్తదయలుదేరెను.ఆవా ర్తవినినతోడనే గోమానసింగు పూర్వసంబంధమును జ్ఞప్తికిఁదెచ్చుకొ నిపూర్వవైరమునుఁ దక్షణమె మఱచి తనపూర్వయజమానుఁడగు కో టాపరిభువునకు సహాయముఁజేయనిశ్చయించుకొని మీవారు రానావ ద్ద సెలవుపుచ్చుకొని కొంతపరివారముజేర్చి రాత్రియనకపగలనక ని రంతరప్రయాణములుచేసియతికష్టముమీఁదకోటపట్టణసామీప్యమున కుఁ జేరెను.అంతముకమును పేయంబరురాజసైనికులుకోటాపట్టణము నునలుదెసలం జుట్టిముట్టిపోతుటీగయైనంజొరఁబడుటకు వీలులేనట్లుకా చియుండిరి. కావున నితరులకుఁగనఁబడకుండ గోమానుసింగుకోటాప ట్టణముబ్రివేశించుటకు వీలులేక బహిరంగముగానే బోవలయుననిశ్చ యించుకొనితనరణభేరీవేయించి నిర్భయముగ స్వసైన్యముఁ దీసుకొని యంబరురాజ సైన్యమధ్యమునుండి యారాజుగుడారము కెదుటనుండి బోవసాగెను. అంబరురాజదిచూచి "యెవఁడురానాకువినంబడునట్లు రణభేరీ వేయించుకొని నాయెదుటనుండి బోవసాహసించినవాఁ" డని యడిగెను.

ఆపలుకులకు గోమానసింగే యిట్లుత్తరము చెప్పెను. "ఎవడా గోమానుసింగు కోటాపరిభువునకు సహాయముచేయుటకు మీవాఁడుం డి వచ్చుచున్నాఁడు"ఆమాటవిని యంబరురాజు "ఏమీ! గోమాను

సింగా! అతఁడేనిజముగ వచ్చినపక్షమున వాని నాకడకు గొనితెండు. అతఁడు మున్నొకసారి చేత నేయాయుధమును ధరింపక పెద్దపులినిజంపెనని మాతండ్రి చిన్ననాఁట నాకుంజెప్పుచువచ్చెను. ఆమహీహారునొక్కసారి కన్నులారజూడవలయునని యున్నది. తీసికొనిరండని సేవకులకాజ్ఞాపించెను. సేవకులు గోవానుసింగునుదమప్రభువునొద్దకు రమ్మనియడుగ నతఁడొక్కఁడు పోవుటకిష్టములేకపరివారసమేతుఁడైయంబరరాజెదుటకుఁబోయెను. ఆరాజు గోవానుసింగును సగౌరవముగనాదరించి కోటాపతిభువునకుసహాయముచేయవలదనియుఁదమపక్షమునసనిలువనలసినదనియు వానిబలువిధములఁ బ్రార్థించి తనపక్షమున నున్నయెడల జాలధనమిచ్చెదనని వాగ్దానముజేసి మరియునిట్లనియె. "కోటాపతిభువు నిన్ను మున్నొకసారి పరాభవించెను. నిన్నింతయవమానముపాలుచేసిన ప్రభువునకు నీవెదురుతిరగినచో నందుతప్పేమియులేదు. అదియునుగాక పట్టణము నాకులోబడకతప్పదు. అది యెఱిఁగియెఱిఁగియేలనీవుమృతినొందసాహసించెదవు. ఈతమలపాకులచుట్టనములునంతసేపటిలో కోటాపట్టణము నాచేతఁ బడునుచూడు నాదెబ్బ" ఆరాజుపలుకులు చెవులంబడుటయు గోవానుసింగు మహాకుపితుఁడై కనులెఱ్ఱజేసి "ఇరువదివేలమంది హరవంశస్థులనెత్తురులు పరిపహింపకుండనీవు కోటాపట్టణము పట్టుకొనలేవు. నీలంచములు నాకక్కరలేదు. ఇదిగోసలాము. పోయివచ్చెద"నని చివాలున లేచిపోయెను.

అంబరురాజుకూడ మిక్కిలిసరసుఁడగుటచేఁ దనయధీనములోనున్నను వానినిప్పుడేమియు ననక గోవానుసింగు దనసైన్యమధ్యమునుండి కోటాపతిభువునొద్దకుబోవనిచ్చెను. గోవానసింగువానివద్దనుండితిన్నగావచ్చి కోటాపట్టణముపక్కఁ బారుచున్ననది కావలియొడ్డుననిలిచి "పర్వతద్వారసంరక్షకులము. నావకావలయును పంపుము పంపు" డని కేకలువేసెను. కోటాప్రభువుతనకోటలోఁగూర్చుండియీ కేకలువిని

యెవరో వారిని దెమ్మని నావ పంపెను. అదియెక్కియేరుదాటిగోమా
నసింగు పరిభువుసన్నిధిజేసి నమస్కరించి నిలిచెను. ఆపరిభువుమున్ను
తనచేత నవమానింపఁబడి ధన మపహరింపఁబడి దేశభ్రిష్టుఁడై యుండి
యు వెనుకటి పగలు మఱచి మరల దనకు సాయముచేయవచ్చినయా
యిన్నతచిత్తునిజూచి లజ్జయునానందముసంభ్రిమముదోపదెల్లబోయి
చూచి కొగలించుకొనెను. వెనుకతానుచేసినయపరాధములు తుమింప
మనుటకుగాని తుమింపమనికోరుటకుగానియప్పుడుచేసిన సాయమునకు
జాలసేపు కొనియాడుటకుగాని కోటాపరిభువునకు వ్యవధిలేకపోయెను.
ఏలయన వారిరువురు మాటలాడుటకు మొదలుపెట్టినతోడనేపగతురు
పిరంగులతో కోటగోడ బగులగొట్టజొచ్చినారనివర్తమానములువచ్చే
ను. అది విని గోమానుసింగు మాటలు కట్టిపెట్టి పరిభువునకుగడపటిస
లాముచేసి తనపరివారమును వెంటబెట్టుకొని యుద్ధమునకుజొరబడెను.
చొరబడి కంఠమునప్రాణమున్నంతసేపు శత్రివులు కోటగోడవద్దకు
రాకుండ నాతఁడుతరిమెను. ఎట్టకేలకు పగతురసంఖ్యయత్యధికమగు
టచే నాతఁడు చేయునదిలేక తనబలగముతో మరణమొంది కీర్తి
శేషుఁడయ్యెను.

హూరవంశస్థుల యపరిమితపరితాపము పైకథలనుండి తెలిసి
కొనవచ్చును. వీరు తక్కినరాజపుత్రిలవలెనే మహాభిమానధనులై
యశోవిశాలులై పరిసిద్ధికెక్కిరి.

పతివ్రతాశాపము

ఒకనాఁడుమీవారు రానాయొక్కపరిచారకులుచెఱువులోనీరు
తోడివేయుచుండఁ జూపరకుమహాశ్చర్యముగనాలుగుచేతులున్నవిగ్ర
హమొకటి యందులోదొరకెను. అందొకబాహువుపైకెత్తియుండెను
ఒకటి క్రిందికిచాపియుండెను. వేరొకటి ముందుకుసాగియుండెనునాలు
గవది యిట్టివిధముగనున్నదనిచెప్పుటకు వీలులేనట్లుగనుండెను. రానా
యావిగ్రహమును జూచి తనయాస్థానమందలి విద్వాంసులనుకవిత్వము
జెప్పు చారణులను బిలువనంపియాబొమ్మ మూడుచేతులుమూడువిధ
ములుగ నుండుటకుఁ గారణమేమని యడిగెను. కాని వానిప్రశ్నమున
కెవ్వరుఁ దగిన యుత్తరమీయలేకపోయిరి. అంతట రానా మిక్కిలి
కోపించి సమయమునకుఁ దగిన యుత్తరము చెప్పలేని చారణులెందు
కని వారిని దేశమునుండి వెడలఁగొట్టెను.

అంతఁ గొంతకాలమున కొకనాఁడు దేశాంతరమునుండి యొక
క్రొత్తచారణుఁడువచ్చి యాబొమ్మచేతు లట్లుండుటకుఁ గారణము తన
కుఁదెలియునని జనులతోఁజెప్పెను. రానావానిసంగతివిని దగ్గరకు రా
వించి యావిగ్రహవృత్తాంతముచెప్పుమననతఁడిట్లనియె. "పైనిస్వర్గాధి
పతియగు నిందుఁడొక్కడేయున్నాడని తెలియుట కొకచేయియెత్తి
యున్నది అడుగున మహానరకలోక మున్నదనియుదానికొకనాయకు
డున్నాడనియుఁ దెలుపుటకొకచేయి క్రిందికిజాపియున్నది.ఆస్వర్గనరక
లోకములకు నడుమ భూలోకమందు సత్పురుషుఁడు మీవారురానా
యొక్కఁడేయున్నాడని మూడవచేయి చూపుచున్నది" ఆచారణుడు
చెప్పినయుత్తరము సహేతుకముగ నున్నదనిరాజుకొలువులోని వారం
దనిరి. రానాయువానినోటంజక్కరపోసి వానికిం దగినపారితోషక

మాయఁదలచెను గాని యతఁ డెవరివలన బహుమానముఁ బడయుట లేవనిచెప్పి దానినిస్వీకరింపక యదివఱకు దేశముసుండి వెడలగొట్టిన చారణులను వెండియుఱప్పించి సన్మానింపవలయునని కోరెను. రానా వానికోరికపరిహారము వారినెల్లరఁ రావించి యొనరించెను. ఈచారణుఁ డును మీవారునండె కాపురముండి రాణా పెద్దకొడుకునకనగా యువ రాజునకు నాప్తమిత్రుఁడై యుండెను.

ఆయువ రాజొకనాఁడు షికారుపోయి మరలమందిరమునకరు గుచుండ వానికంటి కొకవృద్ధబ్రాహ్మణుండగపడెను. వానిమొగము కడుదీనముగ నుండెను. చేతిలో నొక కొబ్బరికాయయుండెను. రాజ పుత్రులు వివాహవిషయములుమాటలాడబోవునప్పుడు సాధారణముగ కొబ్బరికాయఁ దీసికొనిపోవుట యాచారము. యువరాజువిప్రుఁబిలిచి "అయ్యా నీకేమి కావలయునీమొగమిట్లుచిన్నబోయినదే" మనియడిగె ను. వానికిబ్రాహ్మణుఁడిట్లనియె. "నేను బూందీనుండివచ్చుచున్నాను. హూరవంశస్థుఁడైన యాసంస్థానాధిపతి లాలాజీ తనకూఁతునుమీవారు రానా కీయఁదలచి నన్నుబంపె. కాని రానావారికి లాలాజీకూతును వివాహమాడుట కిష్టములేదు కావున నేలవచ్చితియని సిగ్గుపడి తల వంచుకొని పోవుచున్నాను"

అప్పలుకులు విని యువరాజు జాలినొంది యిట్లనియె "నాతం డ్రి వేరొకభార్యను స్వీకరింపనిష్టపడలేదుగావుననేనేమీ రాజపుత్రికను వివాహమాడెదను. అట్టిశూరున కిట్టిపరాభవముజరిగినదని నాకువిచా రముగ నున్నది. కాఁబట్టి సత్వరమెపోయిమీవారురాజపుత్రిఁడునీకు మార్తెను బాణిగ్రహణముజేసికొనితీసికొనిపోవునని మీరాజుతోవిన్న వింపుము" లాలాజీ యాయువరాజు పంపినసందేశమువిని తద్దయు సం తసించి బుమోఁడాకోటలో వివాహముచేయనిశ్చయించిదానికిఁగావల సిన సంభారములన్నియుండెప్పించిపెద్దపరియత్నముచేసెనుసుముహూ

తఁముఁనాటికి యువరాజు ప్రియమిత్రుఁడగుచారణునిదీసికొని మహా
నన్నాహముతో దరలివెళ్ళెను. అప్పు డెల్లవారు మహానందభరితు లై
యుండిరి. లాలాజీ తన కంతటివారితోడ వియ్యమందగలిగెననివచ్చిన
చారణులకుఁ గవీశ్వరులకు ననేకబహుమానములనిచ్చెను. ఆసమయ
మునఁ బెండ్లికొడుకు స్నేహితుఁడగుచారణునకుఁగూడ మంచిబహు
మానముసీయదలంచి జరీజీనుగల గుఱ్ఱమును విలువగల వస్తువులను
రొక్కముగల యొకసంచియు నర్పించెను. చారణుడు మొట్టమొదట
బహుమానములు తానుస్వీకరింపనని కొంచెము బెట్టుచేసి విలువయతి
శయముగనుండుటచే నెట్టకేలకుఁ బరిగ్రహించెను. అంతట వివాహ
మారంభమయ్యెను.వధూవరులపాణిగ్రహణసమయమునసమీపించెను.
అప్పుడుపెండ్లికుమారుని మిత్రుఁడగు చారణుఁడు చచ్చె చచ్చె నని
యొకఘోరవార్త రాజబంధువుల చెవులంబడెను. ఆచారణు నెవ్వరు
జంపలేదు. ఎవ్వరివద్దనుండి బహుమానములు గ్రహింపనని మొదట
విఱ్ఱవీగి కక్కుర్తిచేత నెట్టకేలకు లాలాజీవద్దనుండి బహుమాన ము
స్వీకరించినందుకుఁ దనలోదాను సిగ్గుపడి యాచారణుఁడు పొడుచు
కొని చచ్చిపోయెను. పెండ్లికొడుకు మిత్రునిమరణవార్తవినియెవరో
చంపినారనుకొని పెండ్లికూఁతురు చేయివదలి పాణిగ్రహణము ముగి
యకుండనే మిత్రుం జంపినవారిమీదఁ బగదీర్చుకొనుట కావలకుఁ
బోయెను. అనంతరము మితిమీరినకవళముపుచ్చెను. తనమిత్రునెవరో
చంపినారనుకొని పెండ్లికొడుకు వారింజూపుమని కేకలువేయసాగెను.
పెండ్లికూఁతురువారు చారణుని చావుమాటదలఁపక పెండ్లికొడుకు
దమకన్య పాణిగ్రహణము ముగియకుండ లేచిపోయి తెమ్మ్నెను దమ
కులమును మిక్కిలి యవమానపఱచినాడని యాయగౌరవము భరింప
లేక రోషావేశపరవశులైరి. ఎట్టకేలకు హారవంశస్థులుపెండ్లికొడుకును
వానిచుట్టములను బుమోడాకోటలోనుండి యావలకు గెంటిరి.

అంత కొంతకాలమునకు మీవారు రాజుకొడుకుకొంతసేనం గూర్చుకొని బుమోడాకోట ముట్టడించెను. కాని యాకోటదుర్గమై దుర్భేద్యమై యుండుటచేమీవారు యువరాజుపట్టుకొనలేక యేమిచే యఁదగునని యోచింపుచుండ నంతలో వసంతకాలమువచ్చెను. వసం తకాలమురాఁగానే రాజపుత్రులు ముందుగనొకయడవిపందింజంపిగొ రికి బలియాయపలయునని యొకపూర్వాచారముగలదు. ఆయాచార పరికారము హూరవంశస్థులు వసంతమునబుమోడాకోటవిడిచియడవిపం దివేటకై వనములందిరుగుచుండ మీవారుయువరాజు సేనాసమేతుడై యాకస్మికముగ వారిపయింబడియెను. అప్పుడు సంకులయుద్ధమయ్యె ఇరుతెగలవారు పిరుదియ్యకపోయిరి. యుద్ధముముగిసినపిదపనిరుతెగల వారు స్వసైన్యములు జూచుకొనఁగా నుభయసేనాపతులు చచ్చినట్లు తెలిసెను. అనగా లాలాజియును మీవారుయువరాజును మృతినొందిరి అనంతరము బుమోడాకోటలో రెండుచితులు పేర్పంబడియెను.అందొ కదానిమీఁద లాలాజిభార్య భతృశిరస్సు నొడిలోఁ బెట్టుకొని కూ ర్చుండెను. రెండవదానిమీఁద వివాహముగాకమునుపే విధవయైన లాలాజీకూఁతురు సహగమనము చేయఁదలఁచి కూర్చుండెను. రెండు చితుకుల నగ్ని దరికొలుపఁబడినప్పుడు కోటలోనున్న పరివారమంత యుఁగొత్తపెండ్లికూతురువద్ద శలవుపుచ్చుకొని యామె యేమనునో వినఁగోరియుండ నంతలో నాబాల యిట్లనియె. "బూందిపభువులు మీవారు పభువులు వసంతకాలమునఁ బందివేటలోనెన్నఁడు గలిసి కొనవద్దు. కలిసికొందురామరణము తప్పక సిద్ధించును." అప్పలుకు లు పలికి యాబాలిక యగ్ని కాహుతి యయ్యెను.

అనంతరము స్వల్పకాలములోనే యామెపలికిన పలుకులఫల మగుపడెను. మీవారురాణా వెనుక మహమ్మదీయులు దండెత్తి పాడుచేసిన తనరాజ్యమును మరల జక్కఁజేసికొనఁదలఁచి మున్నద

నకుఁ గప్పము గట్టునట్టి రాజులందఱు మరల లోఁబడియుండుడని చెప్పి బూందీపతిభువునకుఁగూడ నట్టివర్తమాన మంపెను. బూందీప్రభువులోఁబడియుండుట లేదనిచెప్పి యంతతోఁబోక రక్తవస్త్రములు దాల్చినయైదువందలసైనికులఁ వెంటఁబెట్టుకొని సరిహద్దులలో నేమరి పాటుననున్న మీవారురానా సైనికులపయింబడి వారిందుత్తునియలుగ నఱికెను. మీవారురానా తనప్రాణముఁ దక్కించుకొనుటయే మిక్కిలి కష్టమయ్యెను. పిమ్మట రానాకోపావేశమునం బరపశుఁడై బూందీపట్టణము పట్టుకొనువఱకునన్నము దినుటలేదని యొట్టుపెట్టుకొనెను. పతిన నెరవేర్చుటకై రానా సేనలంగూర్చుకొని తనరాజధాని కఱువదిన్నెళ్ళ దూరమునన్న బూందీపట్టణమునకుఁబోయెను. కాని యాకోట దుర్భేద్యముగ నుండుటచేఁ గోటస్వాధీనమగులోపలరానాయాకలిచేఁజచ్చిపోవచ్చునని భయపడి సేనాపతులు పట్టినపట్టు విడువుమని రాజుఁ బ్రార్థించిరి. కాని యతఁడుచేసిన పతిన నెరవేరవలయుననియె. అంతట సామంతులు రాజునకుఁ బ్రాణభయమువాటిల్లునని యోచించి రానాతోనిట్లనిరి. "చిత్తూరులో మనమొక మట్టికోటగట్టి దానికి బూందీ యనిపేరు పెట్టి యాకోటను ముట్టడించిపట్టుకొందము. నిజమైనబూందీకోటనుఁ బట్టుకొనఁజాలకున్నను మన మాకొత్తబూందీకోటనైనఁ బట్టుకొని పతిజ్ఞ నెరవేర్చుకొన్నవార మగుదుము." రానాకుఁ కడుపులోనాకలి హెచ్చినకొలఁది పంతము తగ్గగా మంత్రులు జెప్పిన యాలోచన మంగీకరించెను. వెంటనే చిత్తూరులో నొకమట్టికోట బయలుదేరెను. దానికి వారుబూందీయని పేరుఁబెట్టిరి. ఆకోట ముగిసినతోడనే రానా సేనాసమేతుఁడై దానిని ముట్టడించెను. కాని లోపల నెవరులేరని వారు తలంచుచుండగాఁ జిత్రముగ వారిమీఁద తుపాకిగుండ్ల వర్షము గురిసెను. దాని కారణ మిది. బూందీపతిభువుల బంధువును

హారవంశస్థుఁడునగు నొకరాజపుత్రిడు చాలకాలమునుండి మీవారు రానాకొలువుతో నుండెను. అతఁడు లేడివేటకుబోయి తిరిగి చిత్తూరు వచ్చుచు సేనాసమేతుడగు రానాను నూతనమగు మట్టికోటను జూచి యది యేమని యచటివారినడిగి రానాప్రతిన చెలించుకొను చున్నాడనివిని తనజన్మస్థానమగు బూందీకోటకు బేరునకైన నట్టియ వమానము గలుగఁగూడదని తనపరివారముందీసికొని మీవారురా నాను దాకెను. అప్పుడు సండడికయ్య మయ్యెను. హారవంశస్థుఁడు వానిపరిచారకులు తుపాకులతోను ఖడ్గములతోను ఘోరయుద్ధము చేసి నిజమయిన బూందీపట్టణపు ముట్టడిలో నెంతపని జేయుదురో నీయబద్ధపు ముట్టడిలోగూడ నంతపనిచేసి కోట గుమ్మమువద్ద ప్రాణ ములు విడిచిరి. హారవంశస్థుల యభిమానమును రానాచక్కగాగు ర్తె తిగి యటుపిమ్మట వారితో నెన్నడు గలహమునకు డీకొన డయ్యె. అదిమొదలు రెండువంశములు మైత్రిగలిగియుండెను. తరువాత వా రుభయులు సంబంధబాంధవ్యములు చేసికొని చాలకాలము సుఖించి పతివ్రితాశాపమును సంపూర్ణముగ మఱచియుండిరి.

రత్నుడు మీవారురానా యైయుండగా బూందీపతిభువులతో సంబంధము మఱింత దృఢమయ్యెను. ఎట్లనగా నప్పటి బూందీపతి భువగు సురాజమల్లుని తోబుట్టువగు సుజాభాయిని రానా వివాహ ము చేసికొనెను. రానా చెల్లెలను సురాజమలు పెండ్లియాడెను.

సురాజమల్లునియొక్క తండ్రి బలమునకు ధైర్యమునకు సా హసమునకు జాల బ్రసిద్ధికెక్కినవాడయ్యు నల్లమందు మద్దతు మితి మీరి పుచ్చుకొనువాడు. సురాజమల్లుబలధైర్యసాహసముల యందే గాక మద్దతులోగూడ నచ్చుగముగ దండింబోలియుండెను. సురాజ మల్లు మద్దతు పుచ్చుకొనవలయునని కోరిక పుట్టినప్పుడు సమయము గాని స్థలముగాని విచారింపక దానిం బుచ్చుకొని మత్తిలి నిదరిపోవు

ను. ఒకనాడతడు రానాను జూడబోయి మద్దతువేసి రానాయొక్క దర్బారులోనే తివాసిమీద ననేకరాజుల సమక్షమున నిద్రిపోయెను అప్పు డొకరాజపుత్రిపభువు గుఱ్ఱుపట్టి నిద్రించుచున్న సుజమల్లు తో బరిహాసమాడదలచితనదురదృష్టము తక్కినవారి దురదృష్టము గలిసిపై రేపింపనొకగడ్డిపోచబుచ్చుకొని వానిచెవిలోదిర్పి చక్కిలి గింత గలిగించెను. కొలుపు లోనిరాజులు దానింజూచి నవ్వుటకైన నెడమలేనంతలో సురాజమల్లు నిద్రమేల్కొని మద్దతుచేత నయనం బులు జేగురుముద్దలట్లు మెరయుచుండ దెబ్బతిన్న బెబ్బులివలె హుం కరించి కత్తిబూని యారాజపుత్రిని శిరస్సు కొబ్బరిపుచ్చివలె నెగ రగొట్టెను. కూర్చున్న రాజులు నిశ్చేష్టులైరి. రాజాధిరాజయిన తనకొలువులోదన యెట్టయెదుట ననేకరాజులు దన్నుగొల్చుసమ యమునదనకన్న ననన్నివిధములదక్కువవాడగు బూందీరాజు నిద్రిపోవుటయు నాదుండగము చాలక తనపరివారములో నొకనిని చంపుటయుఁజూచి రానా బూందీరాజుమీద మిక్కిలికోపమువహిం చెను. చంపబడిన యారాజపుత్రిని కుమారుడు రానావద్ద జేరి సమయమయినప్పుడెల్ల సమిధలువేసి యాకోపాగ్నిని బ్రిజ్వరిల్ల జేయుచుండెను. అంతకుముందు సురాజమల్లు మొగమోటములేక వావియెంచక రానాకు బెండ్లిచేయ దలచిన యొకకన్య నెత్తుకొనిపో యి వివాహమాడెను. అందుచేతగూడ రానాకు వానియెడ జిరద్వే ష ముండెను. అవియన్నియు మనస్సులో బనిచేయుటచే నతడు చిత్తస్థిమితములేక సురాజమల్లు తరుచుగా తనరాజధానికివచ్చుట చె ల్లెలను జూచుటకుగాక యేదో కుట్రిపన్ని తనకొంపదీయుటకే వచ్చు చున్నాడని యనుమానించి యెట్లు వానినావలకుఁ బంపనగునాయని యోచింపుచుండెను. రానాభార్యయగు సుజాభాయి శౌర్యముగల యంగన. తక్కిన రాజపుత్రిస్త్రీలవలెనె నామెయున త్తవారింటి కీర్తి

కంచె పుట్టినయింటివారికీర్తి నెక్కుడుగ విస్తరింపజేయఁ దలంచుచుం డెను.

అదేవి యొకనాఁడు మగని సోదరుఁడగు సురాజమల్లునకు విం దు జేయఁదలంచి వంట స్వహస్తముతోఁజేసి వారినిద్దఱిని రావించి పసిఁడి పళ్ళెరములలో వడ్డించి తాను వింజామరతో విసరుచు బ్రక్క నునిలిచియుండెను. సురాజమల్లు మిక్కిలి యాఁకలిగొనియుండుటచే వండినపదార్థములు తమకముతోఁ భక్షించెను. రానా యాఁకలిలేక యో కోపముచేతనో తిన్నఁగ దినడయ్యె. సుజాభాయి మగఁడు త నవంటకము యిట్లగౌరవించి నంచుకు మనస్సులో నొచ్చుకొని పళ్ళె రములు దీసికొనిపోవునవుడు "బూందీరాజు పులివలె నాకగించినాఁడు. రానా గారు చిన్నపిల్లఁ డట్లు మెతుకులతోఁ నాఁడుకొన్నారు." అని పరిహసించెను.

ఆపలుకు రానా చెవులకు శూలములట్లు నాటినందున తనమ ఱఁదివాఁద పగదీర్చుకొన నిశ్చయించి యది సమయముకా దని వా నితోఁ నెప్పటియట్లమాటలాడుచు "రాఁబోవువసంత కాలమునమనమిరు వురము కలసి బూందియడవులలోఁబందివేఁటసల్పుద మని చెప్పిబహు మానములిచ్చి వానిని స్వదేశమునకుఁబంపెను. సురాజమల్లు బావ గారిమాటలకు మిక్కిలిసంతసించిస్వనగరమునకుఁబోయెను. అంతటవసం తకాలము ప్రాపింప బూందీరాజు వేఁటవెడలి చంబల్‌నదీతీరమునందలి యడవులలోఁ విహరించుచుండెను. మీవారు రానాయు వేఁటకొఱ కా పరిదేశమున కేపోయిమఱదింగలిసికొనెను. ఇరువురపరివారములోనున్న రాజపుత్రశూరులు వేఁటదమతమ తావులయందునిలిచి మిక్కిలి విలాస ముతోఁ నుండిరి. బావమఱఁదులిద్దఱసరససల్లాపములతోఁ గొంతప్రొద్దు గడపివేఁటసమకట్టిరి. ముఖ్యస్థానములో రానాయుబూందీప్రభువొకరి తరువాత నొకరునిలిచిపందికై యెదురుచూచుచుండిరి. రాణాసమీప

ముగ వానిబాదికుమారుఁడు,సురాజమల్లుచేఁ జంపఁబడినరాజపుత్రుని కుమారుఁడు, జెరియొకపల్లెక్కనుండిరి. సురాజమల్లుమిక్కిలిజాగరూకుడై యేనిమిషమున నడవిపందికత్తులవంటి కోరలతోవెడలివచ్చి యెవనిమీఁదఁబడిచంపునోయని రెప్పవాల్పక వదలకచూచుచుండెను. అంతలో ధ్వనిధ్వనితో నొకబాణము సురాజమల్లువైపునకువచ్చెను. ఆధ్వని విని యతఁడు మెడతిప్పి వెనుకకుచూచి యాబాణమురాణావద్దనుండి వచ్చుటఁజూచి యేదోమృగముమీఁద వేయగానదిగురితప్పి తనవంకవచ్చెనేకాని యుద్దేశించివేయలేదనుకొని యాబాణమునుతనకత్తితో రెండుముక్కలుచేసి యపాయమునుదప్పించుకొని యట్టిపోరబాటు రాకుండజాగ్రత్తగానుండుమని రాణాతోఁజెప్పుటకు రెండడుగులుపెట్టెను. అంతలో రానాయొక్క దాదికొడుఁకు మరియొకయమ్మ వింటఁదొడిగి సురాజమల్లుపై విడిచెను. బూందీప్రభువు దానిందప్పించుకొని విస్మితుఁడై జూచుచుండ నంతలో రానాయేమరిపాటునగుభాలు నవచ్చి వానిపయింబడికత్తితోనొక్కపోటుపొడిచెను. సురాజమల్లుని పరిచారకులుదూరముననుండుటచేతనోదగ్గఅనున్ననుస్త్రీవలెరక్షణకై సహాయమడుగుట వానికిష్టము లేకుండుటచేతనో నతఁడుకిందపడియుఁగేకలు వేయకగాయమునకు దనశాలువును గట్టిగఁజుట్టిరక్తముపోకుండ యాపెను. పోటుపొడిచినతోడనే పిఱికిబంటగు రానా దనమఱఁదిచ్చిపోయెననుకొని తిరిగిచూడక యచ్చోటువిడిచిపారిపోయెను. "నీవెంతవేగముగ బరుగెత్తినను నీప్రాణముదక్కదు, నీకునుమీవారునకును ఋణముదీరినది" యని గాయములచేతబాధపడుచు నేలబడియున్న సురాజమల్లు కంఠమెత్తికేకవేసెను. సురాజమల్లుచే జంపఁబడిన రాజపుత్రునికొడుకు రానానుజూచి "సగముసగముగాజేసినపనివలనలాభముండదు. చేసినపని పూర్తిగాజేయు"మని యుపదేశముచేసెను. ఈయుభయులపలుకులచే రానారోసముదెచ్చుకొనిశత్రువుంగడతేర్చుటకుమరల

బోయెను. సురాజమల్లుఁ డాజానుబాహుపగుటచే వానిచేతులుతక్కిన రాజపుత్రులహస్తములకన్న పొడవుగనుండెను. అమాటమఱచిరానా వానింజంపుటకు సమీపముననుఁ బోగా నేలబడియున్న బూందీరాజు మెల్లమెల్లగ నోపికదెచ్చుకొని చేతులుసాచి గుఱ్ఱముమీఁదనున్న రానా కాళ్లు పట్టుకొని క్రిందికిఁబడలాగెను. అంతట నేలఁబడినయాయిరువు రుశూరులు నొకరినొకరు దొరకకుండఁ గ్రిందఁమీఁదఁబడికొంతసేపవ స్థపడ నెట్టకేలకు దృఢబలశాలుఁడగు సురాజమల్లుఁడు పగతునడుగునుఁ బడవైచి మోకాలు వానిపైఁబెట్టి తనకైజారుతీసి వాని కుచ్చితహృ దయముపైకి వెడలివచ్చునట్లుపొడిచిలాగెను. రానాకిక్కురుమనకుండ ప్రాణమువదలెను. సురాజమల్లుఁడును వెనుకటిగాయముచేనీరసపడిమృ తినొందెను. వారిబంట్లు వారివారిదేశములకుఁబోయి యజమానులదు ర్మ్మరణముల నంతఃపురస్త్రీలకుందెలిపిరి. ఆవార్త సురాజమల్లునితల్లివిని యించుకయైన వగవక కంటతడిపెట్టక వార్తదెచ్చిన వానితోనిట్లనియె "నాపుత్రుడు చనిపోయినాడుసరే పగవానింజంపకుండఁదానొక్కఁడె చచ్చినాడా? నిశ్చయముగ నాచనుబాలుదాగిన వాడొంటిగఁబరలో కమున కెన్నఁడుఁబోడుగదా!" ఆసమయమున నామెమనస్సునగర్వము దుఃఖము నొకదానినొకటిమించి పైకివెడలవలయునని. యత్నింపనెట్ట కేలకు గర్వమేవెడలెను. ఆముసలియవ్వ గర్వముతోవిజృభించియున్న యాసమయమునఁ జిరకాలముక్రిందట శుష్కించిన యామెపయోధర ములు సంతోషమున మరలనుబ్బెననియు నుబ్బినతోడనే రెండుపాలచు క్కలు నేలఁబడెననియు బడినతోడనే నేలతాపటముచేసిన రాతిపలక లు వానితాకునఁ బగిలెననియుఁ బెద్దలిప్పటికిం జెప్పుకొందురు. సుజా భాయి భర్తృమరణమువిని యదియంతయు మున్ను తానుజేసిన పరి హాస ఫలమేయని తెలిసి మగనితో సహగమనముచేసెను. ఆవిధము గానే రానా చెల్లెలు భర్తయగు సురాజమల్లుతో గలసిచితిపైఁబవ్వ

లించి మేఁదొరంగెను. ఈవిధముగ మరియొకసారివసంతకాలపువేట పతివ్రతా శాపప్రకారము ముగిసెను.

అనంతరము గొంతకాలము రెండు దేశములు నెమ్మదిగనుండెను. పదునెనిమిదవ శతాబ్దముయొక్కయంతమందు మీవారుసింహాసనము మీద గర్వింపగరుబోతునైనయరసీ యనునతడు గూర్చుండెను. బూందీరాజ్యమున కజితుడను నతడుపభువుగనుండెను. అరసీరాజ్యమునకు వారసుడగు సోదరపుత్రుని జంపి సింహాసనమెక్కినందున బ్రజలు వానిపై నిష్టములేనివారైయుండిరి. బూందీప్రభువగు నజితునకు చిన్న తనమందె తండ్రియగు బుమీడాప్రభువు రాజ్యమప్పగించితానెక్కడికోపోయెను. మీవారు ప్రభువులకు బూందీప్రభువులకుబూర్వమునుండియు సరిహద్దుల కలహములుండెను. ఆపరిదేశములో బికేటా యనునొకచిన్నగ్రామముకలదు. అయ్యూరుకడు చిన్నపల్లెసారములేని పుల్ల మామిడికాయలుదప్ప నక్కడ మజిలీయేమియుబండమి యాయ్యూరెవ్వరికి లాభకారికాదు. ఆయ్యూరిలోగొందఱు బందెపోటువాండ్రుగలరు, ఆదొంగలు బూందీసంస్థానముపై బడి యల్లరిదోచి పజలను బాధించుటచే బూందీరాజు తానాగ్రామమునకు హక్కువడలుకొని యాద్రోహపుదొంగవాండ్రయాగడములు నివారించుటకై యాగ్రామసమీపమున నొకసేన నిలిపెను. కొండెములుచెప్పిజీవించు మహానుభావులుకొందఱు రానాకడకుబోయి బూందీపభువు తమరాజ్యము నాక్రమించుకొనుచున్నాడని నేరములుచెప్పిరి. రానాయదివిని నిజమరయక బికేటా గ్రామమువద్దనుండి సేనలందీసికొనిపొమ్మని బూందీప్రభువున కాజ్ఞాపించెను. అంతట నిరుదెగలపెద్దలు కలహములు ముదిరిపోవుననిభయపడి రానాకు బూందీరాజునకు సమావేశముచేసిరి, ఆకలహములో బూందీరాజు రానాయొక్కరీవిని గౌరవమునుజూచిసంతసించెను. అజితునిప్రతాపముధైర్యముజూచి రానామెచ్చెను. ఈమెప్పులవలనగలిగినలాభ

మేమన బికేటుగామమునుగూర్చి వివాదపడగూడదని వారుకృతనిశ్చ
యులై మైత్రిమెఱయ బూందీయడవులలో వసంతకాలపువేట కలసి
సలుపునట్లొడంబడి తమపట్టణములకు బోయిరి. బూందీసంస్థానమునను
న్న యడవులలోసందతగుట్టలని కొన్ని చిన్నకొండలుగలవు. అక్కడ
వేటాడుటకు గావలసిన జంతువులన్నియు సనగా బెబ్బులిమొదలగు
క్రూరజంతువులు జింకమొదలగు సాధుజంతువులు లభించును. అందు
చేత రానాయాశపడి సందతగుట్టలలో వెనుక రెండుమూడుసారులు
తమకులమువారికి ప్రాణహానికలిగినదన్నమాటమఱచి తిరిగి యాయడ
వులలోనే యాగుట్టలలోనేవేటాడుటకు నొప్పుకొనెను. వసంతకాలము
రాగానే వారిరువురు వేటకుసన్నాహము సేయునప్పుడు పెద్దలువారిని
రావించిరి, వెనుకటి బూందీపరిభువగు బోమిడారాజ్యము విడిచివిరాగి
మై తీర్థయాత్రలుచేయుచు తనకుమారుని వసంతమృగయాక్రీడమాట
విని పతివ్రతాశాపము వానికి జ్ఞప్తికిదెచ్చి వేటనద్దని వ్యర్థమానమం
పెను. కాని యజితుడనవ్వి యంతమాత్రమునకు భయపడి వేటమాన
మని చెప్పెను. అక్కడ రానాభార్య యజితునిభార్యసోదరియగుటచే
వేటదోడి యల్లురకిద్దరకు సహాయము దెచ్చుననిచెప్పి మానుమనిబ్రతి
మాలెను, కాని రానా యామాట సరకుచేయడయ్యె.

రానాతో మీవారలోనున్న మంత్రిసామంతులందఱు వేట
జూడవచ్చిరి. అప్పుడు పరిధానమంత్రి రానాకురావునకునొకచోటవిం
దుచేసెను. పరిభువులిద్దఱు తమతమపరివారములతోవచ్చి విందులార
గించిరి. అంతపఱ కంతయు నెమ్మదిగనే జరిగెను. భోజనానంతరమున
బూందీరాజు మరునాడు వేటలో గురిసరిగనుండుటకు బెందలకడనిద్రిం
ప దనగుడారమునకుబోయెను, పోయి నిద్రించుచుండ నర్ధరాత్రమున
నతని గుడారమునకు నొకకొత్తపురుషుడుపోయి వానినిమేలు కొలి
పెను, అతడు మీవారురానాగారి పరిధానమంత్రియే, అర్ధరాత్రమున

వచ్చి యేల నిదరిమేలుకొలుపవలసెనని బూందీపరిభువడుగ నాతడిట్లనియె, "స్వామీ! యిది నాతప్పుగాదు, మారానాగారు వెనుకటిసంధిమాటలు మఱచి బికేటా గ్రామమువద్దనుండి తక్షణమే మీసేనల దీసికొని యావలకు బోవలసినదని మీతోఁ చెప్పుమనినారు, మిమ్మునోట నుచ్చరింపరాని బండబూతులుదిట్టినారు." ఆపలుకులువినియజితుడు మిక్కిలి యక్కజవడి చూడసాగెను. అందలియర్థమేమున రానా నిజముగా యజితునివద్ద కట్టిరాయభారమంపలేదు, రానాయొక్క పరిపాలనము కూరిరముగ నుండుటచే నది భరింపలేక యేనో కలహము పెట్టి యుద్ధములోఁ గడతేర్చినపక్షమునఁ దాముసుఖింపవచ్చునని మంత్రి సామంతులు యోచించి యీబూటకములు పలుకుమని ప్రధానమంత్రిని బూందీపరిభువు కడకంపిరి. ఆనూయవాక్యములు పలికి మంత్రితన సంకల్పము కొనసాగునని సంతసించి తననిలయనకుఁ బోయెను. మరునాఁటి యుదయమున నిద్దరుపరిభువులు వేటలోఁగలిసికొనిరి. బూందీరాజు తనయెడ రానాకావించిన వెనుకటిద్రోహములఁ నప్పటిద్రోహములఁ దలఁచి చంబల్ నదియొడ్డున వానిం బలిపెట్టవలయునని నిశ్చయించుకొని సమయము దొరకకనో మనోధైర్యము లేకనో వేఁటలోనేఁ జంపక యూరకుండెను. దినాంతమందు వేట ముగిసినపిదప రానా యజితునిఁ బిలిచి మందహాసముతో మాటలాడి మరునాటియుదయమున మరల కలిసికొనవలయునని చెప్పిపంపెను. అజితుఁడు సరేయని కొన్నియడుగులు నడచి మరల వెనుకకుఁబోయి మరల సందేహించి నడయాడజొచ్చెను. అజితునకుఁ దనమాటలయర్థము తెలియలేదేమోయని రానా విస్పష్టముగాఁ జెప్పఁదలంచి "మీరింక వెళ్ళవచ్చును రేపుదయము గలిసికొందమని పలికెను. మంచిదని యజితుఁడు మరలిపోయెను. పోయినట్లేపోయి యజితుఁడు చివాలున వెనుకకుఁదిరిగి యరిసీమీఁదఁబడి యీఁటెతో వానిని వానియె

క్కనగుట్టమును దూసివెళ్ళునట్లుఁబొడిచెను. కూరుఁడగు నజితుఁడు రా
నాను దుదముట్టింపఁ దలఁచి మరల ఖడ్గమునెత్తి మరణమునొందుచు
న్న రానా"ఛీ! యేమిపని జేసితివయ్యా" యనిపలికెను. రానాయొ
క్క మంత్రిసామంతులు సేనాపతులు మహాభయావిష్టులై సూర్య
బింబధ్వజమును బట్టుకొని బూందీపరిభువుజోలికిఁబోక తిరిగిజూడక
చెల్లాచెదరై పరుగెత్తిరి. శిబిరము నిర్జనమయ్యెను. రానామృతినొం
దెను. వానికళేబరముఁ గాఁచువారుగాని జూచువారుగాని లేరైరి. ఆ
తఁడుదయమున వేటూడి తరిమిన కూరమృగత్వము లేవానిశరీరముభక్షిం
పఁ వచ్చెను. రానా తనవెంటఁ దెచ్చిన పరివార మంతలో విశ్వాస
ము గలదొక్కయాఁడుది యుండెను. ఆమెవానిభార్యకాదు. అదియొ
క యుంపుడుకత్తె. ఉంపుడుకత్తె యయినను బతివ్రిత. ఆమెపారిపోవ
క రానాయున్నకడకుఁ బోయి కొందఱిసేవకులంబిలిచి మహారాజును
ధహనముచేయుటకొకచితియైనఁ బేర్పుడని బ్రార్థింప వారియ్యకొని
యొకచెట్టుకిందఁ చితిపేర్చి శవమును దానిపైఁబెట్టిరి. ఆకాంత యఁత
ట నాచితిపైనెక్కి శవము నొడిలోఁబెట్టుకొని నలుదెసల నగ్నిదరికొ
ల్పుమని సేవకులకాజ్ఞాపించి నిప్పంటుకున్నతోడనే యిట్లనిపలికెను.
"ఓ విశాలవృక్షమా నేపలికెదుపలుకులువిని విన్నట్లు సంజ్ఞనేనైనఁ చే
యుము. ఈదినమున శత్రివుఁడు పూర్వవిరోధకారణమునఁ జంపెనే
ని వాఁడు నిర్దోషియై సుఖించుగాక! అట్లుగాక ద్రోహబుద్ధితో నిష్కా
రణముగఁ జంపెనేని యాహంతకుఁడు రెండునెలలు దిరుగకుండ లోక
మద్భుత మొందునట్లు దారుణమరణము నొందుగాక!" అవచనము
లామె నోటనుండి వెడలినతోడనే చెట్టునుండి యొకపెద్దకొమ్మవిరిగిప
డెను. ఆయింతి తనమాటలకు వృక్షము ప్రత్యుత్తరమిచ్చెనని సంత
సించి రానాపిక్కబండుకొని యగ్నిలో ప్రుగ్గెను, నిదిజరిగిన రెండు
నెలలకే యజితునకు దారుణమగు కుష్టవ్యాధి పరివేష్టించెను. పరితిదిన

ము వానియెముకలనుండి కుళ్ళుమాంసము ముక్కలుముక్కలుగ దెగిపడుచు వచ్చెనఁట. అదిప్రవేశించిన యల్పకాలములోనే యతఁడు మృతినొందెను. అయిన పరిభువులిద్దఱు నడవిగలిసిపోవ మీవారుగద్దె మీఁదను భూందీగద్దెమీఁదను బాలకులిరువురెక్కిరి. ఎక్కినదిమొద లు రెండుసంస్థానములకు నాపదలు పరంపరలుగ వచ్చెనట. ఈవిధముగ మూడవమారు పతివ్రితాశాపము ఫలించెనని పెద్దలుచెప్పుదురు

కలియుగములోనీవిధముగస్త్రీలుశాపములిచ్చుటయునిచ్చినట్లు సరిగాజరుగుటయు నుండునాయని కొందఱకు సందియము తోచవచ్చును. ఆసందియము మేమిక్రిందివిధముగ నివారింపఁగలము. శాపమిచ్చినంతమాత్రమున నట్టిశాపముతగిలి యెవ్వరుఁ జావరు. శపించినమాట మాత్రము నిజమైయుండవచ్చును. ఏలయన దుఃఖపరవశత్వముచేత మనక్షోభమునొందినవారు సాధారణముగ "మాయసురువారికిఁదగులక పోదుసుమీ? వారి వంశనాశనము కాగలదుసుమీ?" యని తరుచుగ దిట్టుచుందురు. దైవవశమునఁదిట్టిన కొన్నినాళ్ళకే యపకారముచేసిన మనుష్యుఁడు మృతినొందుటఁ సంభవించెనా శాపముతగిలియే యతఁడు మృతినొందినాడని లోకులనకమానరు. ఈపతివ్రితాశాపము నట్టిది. పాణిగ్రహణ మహోత్సవమైనను ముగియకమునుపే తననిమిత్తమేర్పడిన వరుఁడు మృతినొందినకారణమున మహాదుఃఖ విహ్వలయై యారాజపుత్రిక విసుగున నట్లు దిట్టియుండవచ్చును. అనంతరము రెండు తెగలవారికిగల మనస్పర్ధచేత నిరుపక్షములనున్న వీరు లొండొరుల జంపుకొనిరి. చుట్టము లామెమాటయందు నమ్మికగలిగి యామె శాపముచేతనేయాచావులు సంభవించెనని తలంచిరి. అంతియేగాని వేడినీళ్ళచేత నిల్లుకాలుటయు మాటవలన మరణములు సంభవించుటయు లోకవిరుద్ధము. ఆశీర్వచనముల కాయువు వృద్ధియై శాపమునలన జావులు సంభవించినయెడల లోక మీవిధముగా నుండదు.

జసల్‌మీరు రాజుల కథ.

జసల్ మీరు సంస్థానము మారువారున కుత్తరమున నున్నది. ఇదియొక చిన్న సంస్థానము. రాజస్థానపు కెడారిలో నీచిన్న దేశముమి క్కిలి సారవంతమైనది. రాజస్థానమందలి తక్కిన రాజకుటుంబముల న్నియు సూర్యవంశములని ప్రఖ్యాతిగాంచుచుండ జసనల్‌మీరు రాజకుటుంబమువారు తాము చంద్రివంవస్థులమని చెప్పుదురు. చంద్ర వంశములో వీరు భట్టికులములోగ జేరినవారు వారిరాజునకు రావను బిరుదుగలదు. ఈభట్టి వంశస్థులు చుట్టుపక్కల దేశములలోగ గాపుర ముండిన తక్షకవంశస్థులతోను వరాహవంశస్థులతోను యుద్ధములు చేయుచువచ్చిరి. తక్షకులు తక్షకుండను సర్పరాజువంశస్థులట. వరా హులు వరాహదేవుని వంస్థులట. ఈతక్షకులు మొట్టమొదట మీవా రులో గాపురముండిరనియు వారే చిత్తూరుపట్టణము నిర్మించిరనియు జెప్పుదురు.

ఎనిమిదవ శతాబ్దమందు జసల్‌మీరులో గొప్పయుద్ధములు జ రిగెను. ఆకాలమున రావుటన్నోయను నతడా దేశమేలుచుండెను వాని శత్రివులగు వరాహులు మొగలాయిలు పటానులు మొదలగు తుర కలతోగ గలిసి వానిమీదికివచ్చి వానికోటను నాలుగుదినములు ము ట్టడించిరి. అయిదవనాడు టన్నో కోటతలుపులు తెరపించి భట్టివంశ భూషణుడు శూరశిఖామణియగు తనకుమారుడు బిజీరావును వెంట బెట్టుకొని సేనాసమేతుడై శత్రివులమీదికి దుమికెను. పటానులు మొగలాయిలు వరాహులు రాజపుత్రిల దాడికి నిలువలేక పఱ్ఱుల వలె నానాదిక్కులకు బలాయితులైరి. రాజపుత్రిలు గెలుపుపుగై కొ నుటయేగాక శత్రివుల శిబిరమంతయు గొల్లగొనిరి. అదిమొదలు శత్రు వు లెవ్వరు టన్నోజోలికి బోవవెరచిరి. అతనికోటలో విజయసేనయను

దేవతయుండెను. ఆకులదేవతయే వారినిరక్షించుచు వచ్చెనని చెప్పు దురు. ఆదేవత రావుటన్నో భక్తికిమెచ్చి భూమిలోనుండిన సొమ్ము పాతును వానికిఁజూపెనట అతడా నిక్షేపమును దర్విత్వీసికొని సంప న్నుడై యొకకోట గట్టించి దానికి విజయనాటమని పేరుపెట్టెను.

రావు టన్నో యెనుబదివత్సరములు పరిపాలించి మృతినొంద వానికొడుకు బిజీరావు పితురనంతరము గద్దెయెక్కెను. అతడుభూతవం శస్థు రాలగు నొకరాజకన్యను బెండ్లియాడెను ఆతని యేలుబడి చక్క గానేయుండెను. గద్దెయెక్కినతోడనే యతఁడు పార్శ్వపగతురగు వరా హులను బలుకయ్యములలో దరిమితరిమికొట్టి యోడించె. అతనిధాటి సైపలేక యెట్టకేలకు వాని సంధికై పార్థించిరి. బీజీరావు కుమారు డగు దేవరాజు వరాహరాజు కుమార్తెను బెండ్లియాడినపిమ్మట నుభ యంశములు చిరకోర్థానలములను జల్లార్పుకొని శాశ్వతమైత్రినుండ వచ్చునని వరాహులభిలషించిరి. బీజీరావు వారిప్రార్థనమునంగీకరించి నిష్కలుషమైన మనస్సుతో గుమారునిఁ బరివారమును దోడ్కొని వి వాహమునకై వరాహుల సదనమునకు బోయెనుగాని యాపియ్యము నెయ్యమగుటకుమారు కయ్యమయ్యెను బీజీరావు దేవరాజు మొదలగుభ ట్టీవంశస్థులఁదఱుఁ దమ యాయుధములదాఁచి విందులారగించు సమ యమున దురాత్మలగు వరాహులడవి పందులవలె వియ్యాలవారిపై బడి మారి మసలినట్లు సంహరించిరి. బీజీరావునా డెనిమిది వందల మంది బంధువులతోఁ గలిసి దారుణ మరణము నొందెను. అంతతోఁ బోక వరాహులు ముస్తలఁ బెల్లగించినట్లు బగతురఁ బెల్లగింపఁదలచి విజయనాటపు కోటకుంబోయి యాఁడుది పుగవాడను భేదము లేక ప్రాణముతోనున్న జంతువులనెల్ల ఖడ్గమున కెరజేసి భట్టివంశము నిర్మూలమైనదని సంతసించి స్వదేశమునకుబోయిరి. కాని బీజీరావు కుమారుడగు దేవరాజు ప్రాణములతో నున్నాడని వాఁటుంగర్తెరి

అతని పెండ్లినిమి త్తము భట్టీలందరు వరాహులయూరికిం బోయినప్పు డు పుట్టినసంక్షోభములో బెండ్లికుమారుడగు దేవరాజు మరణము దప్పించుకొని యొక యోగియింట దాగియుండెను. ఆ బాలుడు యోగి గృహము బ్రివేసించి తనపేరు తనయూరిపేరు తిన్నగా జెప్పకమునుపే వీధితలుపు పగులగొట్టినట్లు చప్పుడు వినబడెను. భట్టివంశస్థులలో నొకబాలుడు తప్పించుకొని పోయినాడని తెలిసి వరాహులు జాడలు తీసి వాడు జోగియిల్లు చేరెనని గ్రహించివెంటనరిమి వానితలుపుం దట్టిరి. జోగి వరాహ పరిభువునకు గురువుపరమా ప్తుడే కాని యెం తగురువైనను శరణుజొచ్చిన వానినిం బట్టి యప్పగించుట కిష్టపడ డయ్యె. ఆలోచనము చేసినంగార్యము మించునని యాజోగి చప్పుచ ప్పున రాచబిడ్డ మెడలోనొక జందెమువేసి తన పక్కాని విస్తరివేసి యన్నముపెట్టి కలిసి భుజించుచుండెను. అంతలో వరాహులు తలుపు తీయించుకొని లోనికిబోయి గురువును వానిపక్కనున్న బాలునిం జూచి వాడెవడో బ్రాహ్మణ శిష్యుడని భావించి వానిని విడిచి రాచబిడ్డను వెదకుటకు వేరొకచోటికి బోయెను.

దేవరాజు కొంతకాలము యోగిమఠమునం బ్రిచ్చన్నడై బ్రాహ్మణవేషముననుండి పౌరుషహీనమైన యావృత్తిలో నుండుట కిష్టపడక శత్రువులు తన తండ్రికోట నిశ్శేషముగా నాశనముచేసిరో లేక తల్లిగాని తక్కినచుట్టము లెవరైనగాని జీవించియుండిరో లేదో తెలిసికొనంగోరి పరితపించుచుండెను. యోగి యొక్కడిక్కైనం బోవల సివచ్చినప్పుడు దేవరాజునొక్కని మఠములోనుంచి బోవుచుండును అట్లొకనాడు యోగి వానినేకతమ విడిచి యొక్కడికోజన దేవరాజే మియుందోచక మఠములో నిట్టట్టు దిరుగుచుండ నొకపాత్ర యంగ రక వాని కగపడెను. అది పైకిదీయుటయు నందుండి చిత్రమైన యొక రసముతో నిండియుండిన యొకపాత్ర క్రిందబడెను. దేవరా

జారసముతో నొకబొట్టు తనఖడ్గము చివర వేసెను. వేసినతోడనే వాడిగల యాకత్తి మొన మెత్తనై పదునుతప్పెను. కానియాభాగమం తయు సువర్ణమయమయ్యెను. అదిచూచి దేవరాజు మిక్కిలి యద్భు తపడి యాజ్ఞగి దివిజుల యనుగ్రహముచేత పరితివస్తువును బంగార ముచేయగల దివ్యౌషధము సంపాదించి సిద్ధుడైన మహాత్ముడని తెలి సికొనెను. తన ప్రాణములు రక్షించిన మహాయోగి సొమ్మపహరింపఁ దగునాయని గొంకుజంకులేక యారాచపట్టి ఖడ్గమును రసపాత్రను తనబట్టచాటున నిరికించి యచ్చోటు వాసి తన యమ్మవంకచుట్టము లున్న భూతాపట్టణమునకు బోయెను. అక్కడకుఁ బోవునప్పటికి నదృ ష్టవశమున "తన్నోమి" గ్రామమున శత్రివుల బారిపడక బ్రతికివ చ్చిన తల్లియే వానికన్నుల కగబడెను. ఆమెకొడుకు నానవాలుపట్టి కొఁగిలించికొని దీవించి కొంచెముప్పు దిగదుడిచి నాయనా నీశత్రివు లిల్లె కరిగి పోవుమురుగాక" యని పలికి యాయుప్పు నీటిలోవేసెను. ఆమె సోదరుడగు భూతమహారాజు సహజముగ భీరువగుటచే మేన యల్లునిరాక కిష్టపడక దానిరాకచే ననేకకష్టములు సంభవించునని భయపడెను. దేవరాజు తననివాసమునకు నొకగ్రామమిమ్మని మేన మామనడిగెను. మేనమామయెంతో కష్టముమీఁద నొకగ్రామమువాని కిచ్చెను. ఆరాజు చుట్టము లదివిని జేనింజూచి యిట్లనిరి. "ఏమీ! మేనల్లునకు గ్రామమిచ్చితివా? అతడు పడిబల్లెములు పోగుచేసి మొ నగాఁడై చుట్టుపక్కలనున్న జనులం దోచుకొనును, వారందఱు మన ప్రాణముల కుసురుమని మనపై తిరుగబడుదురు" మేనమామ దేవ రాజు వద్దనుండి యిచ్చినగ్రామము మరలఁ బుచ్చుకొనెను. తోడనే దేవరాజు తలదాచుకొనుటకై యిల్లు కట్టుకొనుటకు కొంచెము చోటి మ్మని మేనమామను మిక్కిలి వినయమునఁ బ్రార్థించెను. ఆప్రార్థన లచేత ప్రాణముపిస్తుగ దేవరాజునకు మేనమామ యొక యెద్దుచర్మ

ముపట్టునంత మేర స్థలమిచ్చెను. అంత స్వల్పస్థలమందు గృహము కట్టుకొనుట యసాధ్యమగుటచే దేవరాజు కర్తవ్యమునుగూర్చి వడ్రంగినడుగ నతఁడుపాయశాలియైనందున నెద్దుచర్మము సన్నపేలికలుగఁ గోసి యొకదాని కొకటి ముడిపెట్టి చాలాభూమి నాక్రమించి యదియే యెద్దుచర్మముపట్టినంత మేరస్థల మనిచెప్పెను. మేనమామ దానికి విచారపడక సమ్మతించెను ఏలయన మేనల్లుఁడు కొలిచిపుచ్చు కొన్నస్థల మిసుక యెడారిలోనుండెను. మఱియు దేవరాజు కోటను గాని గృహమునుగాని కట్టుకొనుటకు ధనసహాయుఁడై యుండెను. అట్లుండి దేవరాజు కొంతతడవాలోచించి వెనుక జోగివద్దనుండి దొంగిలించిన సువర్ణరసముమాట జ్ఞాపికిఁదెచ్చుకొని యారసము కొన్నివస్తువుల పై వేయనవి బంగారువస్తువులయ్యెను. అనియమ్మ యతఁడొక గొప్ప కోటగట్టించెను.

అదివిని మేనమామ యీర్ష్యజెంది యాకోట నేలతో సమముగ మట్టముచేయుమని తనభటుల కానతిచ్చి స్వయముగ దండుతీసుకొని కోటకుబోయెను. ఆకోటగుమ్మముకడ కతఁడు పోవునప్పటికి వానిమోఁద బాణవర్షము గురియుటకుమారు కడుసన్నాహము జరిగెను. భూతరాజు తోఁబుట్టువనగా దేవరాజుతల్లి తాళుము చేయుబట్టుకొని కుమారునిఁ బంపుమని వర్తమానము లంపుచు గుమ్మముకడ నిలిచెను. ఆసమయమున నామెపలికిన పలుకులివి. "నిలువ నీడయైన లేనపుడు నాకొడుకునకుఁ దల దాఁచుకొనుటకు స్థలమిచ్చిన మహోపకారిమీదికి నాబిడ్డ కయ్యమునకు గాలుదువ్వఁడు ఈకోటయు నాకుమారుని తలయుగూడ భూతరాజువే కావున లోనికిబోయి నాకొడికిచ్చు కానుకలందుకొనుడు." అని పలికి కొన్ని కారణముల మీద నొక్కసారి పదిమందికంటె నెక్కుడు జనమును గోటలోనికి రానియ్యకపోయెను. శత్రువులు దానికి సమ్మతించి పదుగురు చొప్పు

నగోటలో బ్రివేశింపగానే దేవరాజు వారిని దుత్తునియలుగ నటికి యావల బారవేయుచువచ్చెను. అట్లు నూటయిరువది మహావీరులు మృతినొందినపిదప వారు మోసము తెలుసుకొని పలాయితులయిరి.

అది జరిగిన కొన్నాళ్ళకు దేవరాజుకడ కొకయోగివచ్చెను ఎవనిమఠమునుండి దేవరాజుమున్ను బంగారముచేయు రసము దొంగిలించెనోయాయోగియే యితడు దేవరాజు వానింజూచి భయపడెను. గాని యాయోగిమాత్రము వానిని దండించుటకురాలేదు. జనులు మీరు కోటబట్టుకొనుట దేవరాజుయొక్క సంకల్పమని యెఱిగినవాడగుటజే దానికి దోడ్పడుటకే యాయోగివచ్చెను దేవరాజు తనసువర్ణకరణి యపహరించిన దొంగయని యాజోగియెఱిగియు వానిం దిట్టక నీవు నాశిష్యుడవగుదువేని నీచేసిన నేరము క్షమియింతునని పలికెను ఆమాట యన్నదే చాలునని దేవరాజందు కొడంబడియె తోడనే జోగి యారాజకుమారుని జరీబట్టలు విప్పించి కాషాయవస్త్రములు గట్టించి నిరాయుధునిచేసి యోగులు దాల్చు కమండలములిచ్చి బిచ్చమెత్తుమనియె. దేవరాజుపతిగృహమున కరిగి కొంతసేపు బిచ్చమెత్తినపిదప యోగి వాని ననుగ్రహించి తనకడకు రావించి వానికి రావు బిరుదముతీసి రావుల్బిరుదమిచ్చి భిక్షాపాత్రమునిండ వెండి బంగారము పోసి మొగమున రాజచిహ్నమగు టీకావేసి నీవు రాజువగుదువని వరమిచ్చి యడిమొదలు జనల్ మీరు రాజులందఱు పట్టాభిషేక సమయమున సన్యాసి వేషముతో బిచ్చమెత్తెడు నాచారము నడపవలయునని శాసించి యంతర్ధానమునొందెనట నాడు మొదలు జనల్ మీరు రాజులుపట్టము కట్టుకొనునప్పుడు కాషాయవస్త్రములుకట్టుకొని యాయాచారమునడపుచువచ్చిరి. దేవరాజు ననంతరము మున్నూఱేండ్లవరకు వాని సంతతివారు పరిసిద్ధులుకారు పండ్రెండవ శతాబ్దమున జనూలను నతడా సంస్థానమునకు పరిభువయి, యొకబ్రాహ్మ

ణుని యుపదేశమున జసల్మీరు పట్టణము గట్టెను. ఆరాజు పిదప గద్దెయెక్కిన రావులందఱు పేరుపరిష్టలేనివారు వారిలో లక్ష్మణ సేను డనునత డొకడు. అతడు మందమతి పరమ మూర్ఖుడు ఆరాజొకనాఁడు రాత్రి నక్కలు కూయుచుండ విని యేల యవి యే డ్చుచున్నవని యడిగెనఁట. చలిబాధ కోర్వలేక యఱచుచున్నవని మంత్రి బదులు చెప్పెనట. అదివిని యామూర్ఖుఁడు కుట్టుపనివానిం బిలిచినక్కలకన్నిటికి చొక్కాలుకుట్టుమని యాజ్ఞాపించెనఁట. మంత్రి లు దొరకిసన్నినక్కలకు చొక్కాలుకుట్టించి తొడిగిరట. అయినను నక్కలూరకొనక మఱల రాత్రులుకూయుచుండ విని రాజు దానికిఁ గారణము నక్కలకు వసియింపగృహములు లేకపోవుటయే యని తెలి సికొని మైదానములలో వానికొఱకు కొన్నియిండ్లు కట్టించెనట. ఆ యిండ్లు మొన్న మొన్నటివఱకు నుండెను. ఈరాజుకాలమున నధికార మంతయు భార్యచేతిలోనుండెను. ఆమె యమరకోట రాజుకూఁతురు. మితిమీరినయధికారము చేఁదాల్చినందు కామెకుఁ దగిన శాస్తిజరి గెను. ఆదేవిసోదరు లొకసారి జసల్మీరునకు రాఁగా రావులు వా రిని జంపించి కోటగుమ్మమునకు గట్టించెను.

ఆరాజు ననంతరము వానికొడుకు గద్దెయెక్కెను కాని యతఁ డపరియోజకుఁడగుటచే లక్ష్మణసేనుని పినతండ్రిజయత్సీయనునతఁడు రావులయ్యెను. అతని స్వభావమువేరు అతఁడుయుద్ధములలోముక్కా కల దేరినజోదు. ఆనాఁటి ధనుర్ధనులకెల్లగురువు. అతనికొడుకులుమూ లరాజు రత్నసింగు ననువారు తమబిడ్డలను రాజపుత్రికుమారులను వి లువిద్యయందు గడునేర్పులఁ జేసిరి. అదియే ముందుముందువారికిగొ ప్పయుద్ధములలో సాయముచేసెను.

అలాయుద్దీనుసకిల్జీ రాజస్థానముమీఁద దండెత్తి చిత్తూరునాశన ముచేసినకథ యీవఱకే యొఱుంగుదుముకదా. జసల్మీరుపరిభువులు

గూడ నీమహాపరిభవముతో బుద్ధిపూర్వకముగలోఁబడిపోయిరి. ము
ల్లానుపరిబువు చక్రవర్తియగునలాయుదీనునకుగట్టువలసినకప్పముపదు
నైదువందల గుఱ్ఱములమీఁదను పదునైదువందల కంచరగాడిలమీద
నువేసి పంపెను. ధనము దెచ్చుచున్న యాబిడార మెకనదియొడ్డున
నుండగా జయత్సీకొడుకులుదానిమాటవినిగొప్పసైన్యముందోడ్కొని
ధాన్యపువర్తకుల వేషములు వేసికొని యాబిడారముమీఁదబడి యా
ధనముం దోఁచుకొనిరి. అది విని జయత్సీ చక్రవర్తిస్వభావమెఱిఁగిన
వాఁడగుటచేఁ జాలభయపడి కోటమరమ్మతుచేయించి లోపలనున్న స్త్రీ
లను బిడ్డలను సురక్షితమగు తావునకుఁబంపి యవధ్యులగువారి నిచ్చివ
చ్చినచోటికి బోవనిచ్చి చుట్టుప్రక్క గ్రామములునిర్మనుష్యముగఁజేసి
తాను కొడుకులుమనుమలు సంరక్షణకుసిద్ధమై చక్రవర్తిరాకకెదురు
చూచుచుండిరి. ఆతనిచిన్నకొడుకులు కోటవెలుపల నొక చిన్నసేనం
గూర్చుకొని ముందుగ జక్రవర్తిసేనలం దలబడ నుద్యుక్తులైయుండి
రి. అల్లాయుద్దీను మాబూబనెడు సేనాపతిని గొప్పసైన్యమిచ్చి జసల్
మీరునకు బంపెను. ఆసైనికులినుప కవచములు దొడిగికొని క్రొక్కా
ఱుమబ్బువలె భయంకరముగ నడవఁజొచ్చిరి. జయత్సీ కోటసంరక్షిం
చునుపాయములుచక్కగానెఱిఁగును. ఆకోట కేఁబదియామ బురుజు
లుండెను. రావులాబురుజులమీఁదకోఁట గాపాఁడునిమిత్తముమూఁడువే
లయేఁడువందలమంది సైనికులనేర్పరచి మఱికెండువేలసైనికులనుసమ
యము వచ్చినప్పుడు రక్షించుటకునిలువయుంచెను. శత్రువులుకోటము
ట్టఁడి నారంభించిరి. ఒకవాగము ముట్టడియగునప్పటికిఁ జక్రవర్తిసైన్య
ములో నేఁడువేలమంది కడతేరిరి. ఆముట్టడి రెండేడ్లునడచెను. ఆకాల
ములో యుద్ధములు నిరంతరాయముగ జరుగుటచే నెవరుముట్టడించు
వారో యెవరుముట్టడింపఁబడువారో తెలియదయ్యె. రాజపుత్రులు
కోట గోడలవెనుక నెండవాన చొరనిపరిదేశములోఁ దాఁగొని సర

కుల స్వేచ్ఛగా దెప్పించుకొనుచు యుద్ధము చేసిరి. తురక సేన జయత్సీకొ డుకులకు జడిసి శిబిరము విడిచి పగతురపై రాజాలదయ్యె. అట్లున్నను రావుల్ కొడుకులు పగతురకు సరకులను రానియ్యకైరి.

దీర్ఘ యుద్ధములు జరుగునప్పు డుభయపక్ష సైనికులకు దరుచు గాపొద్దుపోదు. అందుకు రెండుపక్షముల వారుదరుచుగ నాటపాటలం జరుపుచుందురు. రావుల్ కొడుకులలో నొకడగు రత్న సింగు బగతుడగు మాబూబుతో నెట్లో మైత్రి పాటించెను. ఇద్దఱు చతురంగ మాడుటలో నేర్పరులని యొండొరులకు దెలిసినపుడు వారిమైత్రి మఱింత యధికమయ్యెను. ప్రతిదిన మేదో కాలమేర్పరచుకొని రాజకుమారుడుకోట వెడలియు నబాబు శిబిరము వెడలియుఁ గలిసికొని చతురంగ మాడుచుందురు, సేవకులు చతురంగపుబల్ల నొకచెట్టుక్రింద వేయ వారిరువురుఁ గడుమైత్రితోఁ జాలసేపాడుచువచ్చిరి.

ఈకాలక్షేపము రమారమి యెనిమిదేండ్లు జరిగెను. అంతట రావుల్ జయత్సీ మృతినొంద జ్యేష్ఠకుమారుఁడు మూలరాజు గద్దెమెక్కెను, నవాబు యథాపూర్వకముగ జతురంగ మాడుటకువచ్చి రాజ పుత్రుల సంతోషముగనిపెట్టి కారణమేమని యడిగెను; మూలరాజు పితురనంతరము సింహాసన మెక్కినందున నంతోషము గలిగెనని సేవకు లుత్తరముచెప్పిరి. అదివిని నవాబు మూలరాజు పట్టాభిషేకమున కు జాలసంతసించి మేలుగోరి చెట్టుక్రిందగూడిచతురంగమాడుటయుం తటినుండి సంభవింపదనియునదియేకడసారియనియువిచారపూర్వకము గా జెప్పెను. దానికికారణ మేమన నల్లాయుద్ధీను తన సేనాపతిపగతు రతో నతిమైత్రిజేసినాడని విని చతురంగ మాడవద్దని వత్తమాన మంపెను. అందుచేత నవాబావిధమునజెప్పి మరునాడు యుద్ధములో మరల గలిసికొనవచ్చునని రత్న సింగును వేడుకొనెను. మరునాడు నవాబుచెప్పినట్లు మహమ్మదీయులుయుద్ధసన్నద్ధులైరి. ఆమాటముం దే వినుటచే రాజపుత్రులుగూడ రణోన్ముఖులైరి.

అప్పుడు సంకుల సమరముజరిగెను మహమ్మదీయులలో దొ
మ్మిదివేలమంది మృతినొందుటచేవారిసైన్యమెట్టకేలకు పారిపోవలసివ
చ్చెను చక్రవర్తియాపరాభవమును సహింపక తనసైన్యమునువెండి
యు బలపరచి యుద్ధముసాగించెను. కోటలోనున్నవారికి భోజనసామ
గ్రియు కృమకృమముగ క్షీణించెను లోనున్న రాజపుత్రులసంఖ్యయు
నంతకంతకు దిగనారెను అంతట మూలరాజుమంత్రిసామంతసేనాప
తిపరిమళులను బంధువులను బిలిపించి యిట్లనియె. మనము మహాశౌ
ర్యముతో శత్రువులపాలబడకుండ దొమ్మిదేండ్లు కోట గాపాడితిమి
పదార్థము లయిపోయినవి బలముక్షీణించినది ఇప్పుడుకర్తవ్యమేమి?
ఆవచనములకు రాజపుత్రులిట్లనియుత్తరముచెప్పిరి. "కర్తవ్యమేము
న్నది మనకులాచారపరికారము ముందుగా నంతఃపురస్త్రీలను బరిమా
ర్చి పిమ్మట మనము రణరంగమునఁ బ్రాణమువిడుచుటయేగార్యము
అని కృతనిశ్చయులై వారుసన్నాహముచేసికొని మరునాఁడుదయము
న జూచునప్పటికిఁ జక్రవర్తిసైన్యము కానంబడలేదు అంత గొప్పసై
న్యమును జిరకాలము విదేశములలో నుంచుట కిష్టములేక చక్రవర్తి
కోటముట్టడి యేమైననుసరే తత్క్షణమ బయలుదేరిరమ్మని సైన్యమున
కాజ్ఞాపించెను. అందుచేత మహమ్మదీయ సైన్యము గానఁబడదయ్యె.
అది చూచి రాజపుత్రులుమృత్యుముఖమునుండి బయటఁబడినట్లు మ
హానందభరితులై పరవశులై యుండిరి. ఆయుత్సాహసమయమున వా
రదివఱకు చెఱపట్టినవాబు తమ్ముఁడొకఁడదియేసమయమనితప్పించు
కొని పారిపోయెను. పోయి జసల్మీరుకోటలోనున్నగుట్టంతయు సో
దరునితోఁ జెప్పెను. ఆగుట్టెఱిఁగిమహమ్మదీయసేనాపతి తనసైన్యము
న దీసికొని తలపెట్టినపనిసంపూర్ణము జేయుటకు మరల జసల్మీరు
నకు వచ్చెను. ఆసైన్యముంజూచి మూలరాజు రత్నసింగుతో నిట్లనియె
"నీకు నవాబునకుఁగల స్నేహమిదియేగదా! వానితమ్ముని జెరపట్టినప్పు

డే మనము సంహరించినపక్షమున వాడువోయి యన్నతోగట్టుమట్టు
ల్లఁ జేప్పక యుండునుగదా? మన మూరకుండుటచే నీయుపద్రవము
వచ్చెను, మన మేమిచేయుదుము."

అనవుడు రత్నసిం గిట్లనియె. "ఇప్పుడొక్కఁ డేదారియున్నది.
ఆడువారంద ఱగ్నిపరివేశ మగుటయు మగవారందఱురణమున మరణ
మొంది వీరస్వర్గ మధిరోహించుటయుఁ గోటలోనున్నపరితివస్తువు నా
శనము జేయుటయు" ప్రధాన పురుషులందఱు రత్నసింగుమాటలనా
మోదించిరి. మూలరాజును వారికందఱు కుత్సాహముగలుగునట్టిట్లని
యె. "నరేమీరందఱు శౌర్యముగల వంశమునందుఁ బుట్టతిరిగదా.
మఱియు మీరాజువిషయమునమీపాణములైనదాఁచనివారుమీకు
లోకంబున నేశూరులు సాటిరారు యుద్ధమున నేనుఁగులైన మిమ్మె
దిరించి బ్రతికిపోలేవు. నామానరక్షణము మీచేతిలోనున్నది.మీపరి
తాపమువలనఁ జసల్‌మీరు వెలయుగాక!"

అనిపలికినపిదప మూలరాజు రత్నసింగుతమతమయంతఃపుర
ములకరిగి తమనిర్ధారణమును రాణులకెఱింగించిరి. ఆవార్తలు విని
రాణులలో నొక్కతెయిట్లనియె. "మీపనిమీఁద మీరుండుఁడు. మే
మీరాత్రి పయనమై రేపుదయమున స్వర్గములోఁ బ్రీత కాపుల
మైయుందుము" తక్కిన రాణులు రాజపుత్రిస్త్రీలు తద్విధమునసే
బలికిరి.

రత్నసింగునకు మనసులో నొక్కవిచారముండెను. ఆతనికిరువు
రుకొడుకులు గలరు, పెద్దవానిపేరు గురుసింగు రెండవవాని నామము
కనూరు. అందుజ్యేష్ఠుఁడు పడ్రెండేండ్లవాఁడు, తనయసంతర మాప
సిబాలు రిరువు రేమగుదురోయని బెంగఁగొని రత్నసింగువాడినిరఁతీం
పుమని సవాబునకు వర్తమానమంపెను. అతఁడువాని మాటలయం
దుగౌరవముంచి బాలకుల నిరువుర సంరక్షించునట్లుఁబ్రమాణముచేసి

వారిం దనకడకుతోడితెచ్చుటకు నమ్మికగల యిరువురు సేవకులనంపె
ను రత్నసింగు బిడ్డలంగడసారి కొగిలించుకొని యాసేవకుల కప్పగిం
చెను, వారును జాగరూకతతో వారిని దోడ్కొనిపోయిమాబూబున
కప్పగించిరి. ఆమ్లేచ్ఛసేనాపతి యాబాలకులను జూచి పగవానిబిడ్డలని
వేరుభావముజూపక మిక్కిలి యాదరించి మంచిమాటలాడి వారి శిర
స్సులమీద దనచేయి పెట్టెను. మహమ్మదీయులలో శిరస్సులమీదచే
యివేయుట రక్షించుటకు బ్రివూణము చేయుట అట్లు చేసి యాతు
రక పిమ్మట నిరువురు బ్రాహ్మణులంబిలిపించి యాకుమారుల వారికి
జూపి రాజపుత్రుల గౌరవమునకుం దగినరీతిగ వారి కన్నపానాదులు
పెట్టించి విద్యాబుద్ధులు చెప్పి బాగుచేయుమని యప్పగించెను.

ఆరాత్రియే కడపటిదగుటచే గోటలోనున్న వారందఱుగలసి
మెలసి యెట్టటోనాల్గుజాములుగడపిరి తెల్లవారినతోడనే ప్రాతఃకాల
కృత్యములు దీర్చుకొని యాశ్వరప్రార్థనలుజేసి కోటలోనున్న యిరు
వదినాలుగువేలమంది స్త్రీలొక్కచోట గుంపుగూడిరి. పాలుత్రాగెడు
పసిబిడ్డయుఁ దలనెరసిన వృద్ధయు వివాహముకాని కన్యయుపదుగురుబి
డ్డలతల్లియు నాడచ్చటనేయుండిరి. వేయేల? ఆఁడపురు గొక్కటియై
న మిగులలేదు. కొందఱుకత్తులతోఁ బొడుచుకొని మృతినొందిరి.కొం
దఱు తమదేహము లగ్నిహోత్రిన కాహుతులు జేసిరి. శత్రివుని
బారిజిక్కుట కొక్కయంగనయైన మిగులదయ్యె. స్త్రీలట్లగుచుండపు
రుషులందఱు మేడలెక్కియుఁగోటగోడలెక్కియునాఘోరకృత్యములు
జూచి తమభార్యలం గలిసికొనుసమయము తమకుఁ గూడసమీపించు
చుండెనని చాలసంతోషమొందియాయుధములుధరించియదివఱకుదా
ల్చిన రక్తవస్త్రములు గట్టిపుజీనులపైఁబరచుకొని యొండొరులంగడ
సారి గౌఁగిలించుకొని వివాహమునకుఁ జనినట్లు యుద్ధమునకుం జనిరి.
తొమ్మిదిసంవత్సరముల ముట్టడిలోను గడతేఱక యప్పటికిమిగిలినపు

రుషులు మూడువేల యెనిమివందలు. ఈసైనికులందఱుఁ గోట తలు పులం దెఱచి యొక్కమారు శత్రువులం గలిసిరి.

అప్పుడు ఘోరయుద్ధము జరిగెనుఁ. రత్నసింగు సింగమువలెవి జృభించి నూటయిరువరిమంది యమీరులను దనకత్తికెరచేసిసమరమ హాసముద్రిమున మునిఁగిపోయెను. మూలరాజు తనబల్లెముతోఁ దుర కల శరీరములను గుచ్చిగుచ్చి పొలియించె నాఁడు నెత్తురు వరదలై పారెననుట యతిశయోక్తిగాదు. మృత్యుదేవత తలవిరియఁబోసికొని విచ్చలవిడిగ విహరించెననుటకవిచాతుర్యముగాదు. యుద్ధముముగిసిన పిదప నవాబు మూలరాజురత్నసింగులకళేబరముల వెదకించి తెప్పించి కోటలోనికిఁ బంపించి తగిన గౌరవములతో దహనములు జేయించెను అనంతరము నవాబు రత్నసింగు కొడుకులను జాగరూకతతోఁగాపాడి వారు యుక్తవయస్కులైనపిదప రాజ్యభారము నప్పగింపఁదలచుచుం డ నంతలో నతనికి మరణము సంభవించెను. ఆనవాబుకొడుకులుతం డ్రిచేసిన పరితిన నెరవేర్చుట కాకుమారులను బేమతోఁ బెంచిరి. వారట్లు ఢిల్లీలోఁబెరుగుచుండ మొగలాయీలలాయుద్ధీనురాజ్యముపై దండెత్తిరి. అప్పుడు రత్నసింగు కుమారుఁడగు గురుసింగు చక్రవర్తికి మహోపకారముగావించెను. ఆయుపకారమునకుసంతసించియలాయు ద్ధీను కృతజ్ఞుఁడైపితార్జితపుగురాజ్య మాకుమారునకుఁ బట్టము గట్టి యిచ్చి మున్ను తనసేనాపతియగు మాబూబుపాడుచేసిన కోటనుమర లగట్టుకొనుటకు సెలవిచ్చెను. ఆగురుసింగు కొంతకాలమేలి పుత్రహీ నుఁడై మృతినొంద రాజ్యమువానిజ్ఞాతులలోనొకనియధీనమయ్యెను.

పదునెదవశతాబ్ది ప్రారంభమునందు జసల్‌మీరుమండలము రాజులు మహాయుద్ధమునందుఁ దగిలియనేకులు నాశనమునొందిరి. ఈ యుద్ధము వివాహాముతో నారంభమై మరణముతో నంతమొందెను. జసల్‌మీరుసంస్థానములోఁ పోగల్ అనుపేరుగల చిన్న రాజ్యముగలదు.

దానిని రాణింగదేవరావు పాలించుచుండెను. అతనికొడుకసాధువను వాఁడు మేటివిలుకాఁడై చండశాసనుఁడను ప్రసిద్ధివడసెను.అతనిపేరు విన్న రాజస్థానమందలి మహావీరులు చండుడుమొదలయినవారుసయి తము గడగడవడంకుచు వచ్చిరి. ఇతరసంస్థానములం దోర్పుడుజేయు టలో నందివేసిన చేయియనిపేరువడిన హర్బశంకరుఁడు సయితము సా ధువు ముందరడివిటీ ముందరదీపమనిచెప్పవచ్చును.ఒకనాఁడు సాధువు స్వబలముతో నొకదండయాత్రచేసివచ్చుచుండమధ్యమార్గమునమో హలువంశస్థులకు దొరయగు మాణిక్యరావు వానింజూచి తనకోటకుం బిలిచెను. సాధువు దూరమాలోచింపక పిలిచినతోడనే వానికోటకుం బోయి యతిథియయ్యెను. దేశమునంతను గడగడవడంకించుచున్న య మ్మహాశూరునిగన్నులారచూడవలయుననికోటలోనివారందఱుబలా టపడిరి. రాజబంధువులు సేవకులు నెపమేదో గల్పించుకొని తప్పక వానిం జూచిపోయిరి.

మాణిక్యరావు పుత్రికయగుకురందేవితక్కినవారివలెనేవానిం జూడనభిలషించి తెరలమాటునుండి పలుమారు వానిం దొంగితొంగి చూచి వానిని మోహించెను. రాత్రి భోజనానంతరమున మిక్కిలియ సరమయినపనివీఁద మాటలాడవలసియున్నదని కురుందేవి మాణిక్య రావు నంతఃపురమునకు రమ్మని వర్తమానమంపెను. అంతయవసరమ గుపని యేమియని మోచింపుచు మాణిక్యరావు పుత్రికాంతఃపురము నకుఁబోవనాబాలిక తాను సాధువునుదప్ప మఱియొకపురుషుని వివా హమాడుట లేదని యొట్టుపెట్టుకొని సత్వరమబెండ్లిచేయుమని తండ్రిం బార్థించెను. మాణిక్యరావు కూఁతురుపలుకులువిని సమ్మతుఁడై"అ మ్మా! ఈవఱకేనిస్సు మండూరి నాగూరుసంస్థానములపరిభువగు చం డుని పెద్దకొడుకునకు బెండ్లిచేయఁదలచి పరిధానము జేసితిని. ఇప్పుడు మరల నిట్లుచేయుట న్యాయమా? కావున నీపంతమువిడు" మని బ్రతి

మాలుకొనెను.ఎంతబ్రతిమాలుకొన్నను కురుండేవి తనమూలమునను వ్వారి కేమికష్టములు వచ్చునోయని విచారింపకపట్టినపట్టువిడువదయ్యె కూతు రట్లుచేసినను లోకవ్యవహారవేత్తయగుసాధువావార్త విన్న ప్పుడు తనకు సాయము చేయకపోవడనుకొని మాణిక్యరావు కురుండేవిపరిత్యజ్ఞ సాధువుకు కెటింగించెను.

రాజకన్య మోహపరవశయైవివాహార్థముపురుషునివరించినప్పు డు రాజపుత్రుడా బాలికమాట దోసిపుచ్చగూడదని రాజపుత్రులలో నొకనీమము గలదు. అందుచే వృద్ధాచారము దాటగూడదని సాధు మాణిక్యరావు తన్నెంత నిరుత్సాహపరచినను బీరువోక కురుండేవిని వివాహమాడక మాననని చెప్పెను.మాణిక్యరావు దయాళువు శాంతశీలుడునగుటచే గుమాతెపంతమే చెల్లనిచ్చి కులాచారపద్ధతి రము కొబ్బరికాయ పసపుకుంకమ పోగలునకు బంపి ప్రధానము జేసి వివాహముహూర్తమేర్పరచెను. సాధువు బంధుమిత్ర పరివారముతో బాణిగ్రహణ నిమిత్తము మాణిక్యరావుకోటకుబోయెను. కురుండేవి యంతకుమున్నె రహతూరువంశస్థుడు చండునికొడుకునగు నిరంకువలు నకు వాగ్దత్తము సేయబడినది.ఇరంకువలుడు మున్నుతనకు పరిధాన ముచేయబడినయొకకన్యయొకదోసిపుడుకానియధీనమగుచుండెననివిని పెచ్చుపెరిగిన. యీసున నూరకుండజాలక యా కొత్తపెండ్లికొడు కు కొన్నెత్తురు జూచితీరవలయునని శపథము చేసి సహాయార్థము బంధువుల ననేకుల బిలిచి దయలుదేరెను.నాలుగువేలమందిరహతూ రులు వానికి బాసటయైనిలిచిరి. కొల్లగాండ్రికు గురువగుహర్బశంకరు డుగూడతనగుంపులతో వానికిదోడుసూపెను.ఈసైన్యమునకు మెహ రాజును నతడు నాయకుడైనడపించెను. ఈమెహరాజు కొడుకులలో నొకనిని బూర్వము సాధువుచంపిన కతమున వారికిరువురకుండిన ప్రా తపగ దీర్చుకొనుటకై యీపరిభువు బయలుదేరెను.

వివాహము సుఖముగా జరిగెను. ఆమహోత్సవానంతరమున సా
ధువు భార్యాసమేతుఁడై స్వదేశమునకుబోవ సమకట్ట మూణిక్యరావు
కూఁతునకు నిజముగా నప్సరసలవంటి పదముగ్గురుపరిచారకులనువెండి
బంగారు వస్తువులను వాహనంబులను జాలనరణమిచ్చి ప్రయాణమునిం
రపాయముగ నుండుటకు వెంట గొంతసైన్యముం దీసికొనిపోవుటమం
చిదని "నాయనా నీసెలవైనపక్షమున నాలుగువేల సైనికులనీవెంటఁ
బంపెద.దీని కొడంబడు" మని బ్రతిమాలెను. మామపలుకులు విని
యల్లుఁడు నవ్వి"నాతో నేడువందలమంది భట్టీలువచ్చినారు వానిండ
గ మఱియెవ్వరు నక్కఱలే"దని నిర్లక్ష్యముగను త్తరమిచ్చి మామగా
రిప్రార్థనముమీఱి తన భావమరదులలో నొకనిని సైనికుల నేఁబది
మందిని వెంటఁగొనిపోవుటకు సమ్మతించెను.

ఆపెండ్లివా రట్లు బయలుదేఁ నిరపాయముగఁ గొంత దవ్వరిగి
యన్నపానాదులకు ననుకూలముగనున్న యొకదావునవిడిసియాప్రూట
నట గడపఁదలఁచిరి. సాధువు బంధువులలో జయతంగుఁడను శూరుఁ
డొకఁడుండెను.అతఁడు సైనికుల కోలాహలము లేనిచోట సుఖముగ ని
ద్రింపవలయునని బసచేసిన తావునకు గొంతదూర మునగ్రుప్పుజీనునేల
బరచుకొని కళ్ళెముభుజమునకుజుట్టబెట్టుకొని పండుకొనెను. ఆతనిగుఱి
ము తెల్లనికాళ్లు మొగమున తెల్లనిమచ్చ మొదలగుకళ్యానలక్షణము
లుగల యుత్తమజాతితురంగము.ఆహయము మేఁత మేఁయక నిద్రించు
చున్న యజమానుని సంరక్షణమే పరిధానముగ జేసికొని నలుగడలం
బరికింపఁజొచ్చెను.అంతలోగుఱ్ఱముల డెక్కలచప్పుడులు వినంబడెను.
వెంటనే కొంతసేన గానఁబడెను. ఆసైనికుల మొగములు మున్నుగుర్తి
మెప్పుడుజూడని కొత్తవి. అందుచే నాయశ్వము యజమానునకేదో
యపాయము మూఁడనున్నదని గ్రహించి వానిం గాళ్ళతోఁదొక్కసా
గెను. ఊరకతొక్కుచున్నదనుకొని జయతంగుడు "ధవళపాదీ! నన్ను

నిదర్శింపనిమ్మ్ తొక్కకు"మని బద్ధకముతోబలికి కాళ్ళావలకుద్రో సివేసెను.తోసినను గుఱ్ఱమూరుకొనక మాటిమాటికి మరలద్రొక్కటచే జయతంగు డేదోయుపాయమున్నదనుకొని తక్షణమేలేచి నలుదెసలఁ జూచెను. చూచుసప్పటికి రహతూరులు వానింజుట్టుముట్టిరి.

మెహరాజు జయతంగు నదివఱ కెఱిఁగియుండుటచేనిరంకువలు సకువానింజూపించెను,ఇరంకువలుఁడు తనరహతూరుభటులలోనొకనిని బిలిచి మాలో నెవరితోనైన ద్వంధయుద్ధమునకు రమ్మని జయతంగుని బిలువుమని పంపెను. ఆభటుఁడు వోయిద్వంధయుద్ధమునకురమ్మని బిలువ జయతంగుడు "వచ్చుటకు నాకుభయము లేదు. కాని యిప్పుడు రాఁజాలను నానల్లమందు మద్దతయిపోయినది.మెహరాజువద్దనుండిగాని యిరంకువలుని కడనుండిగాని యొకమోతాదు నాకుదెచ్చిపెట్టియించుకసేపుమరల నిదర్శింపనిత్తువేనియుద్ధమునకుసిద్ధమయ్యెద"నని చెప్పెను. ఆభటుఁవోయి యప్పలుకు లెఱిఁగింప మెహరాజుకావలసిన నల్లమందు మద్దతు వానికంపెను. అది చేకొని జయంతంగుడు నసాళమంటునట్లు పీల్చి మరల గాఢముగనిదర్శించి మెలకువవచ్చినపిదప కలహమున కభిముఖుఁడై తనహయము నెక్కి గుఱ్ఱమున కుత్సాహకరములగు పలుకులు పలుకుచు వెడలెను.

అతఁడు కొంతదవ్వుగునప్పటికి శత్రిబలమునుండి యొక జోదువానిమీఁదికురికెనుగుఱ్ఱముజోదుకలిసినవానిని తక్షణమేకడతేర్చిరి నెత్తురు కంటఁబడుటయు జయతంగుడు పులివలె భయంకరుఁడై శత్రుమండలమధ్యమున దుమికెను. ఇరంకువలుడు మెహరాజుసంకులయుద్ధమున కొప్పుకొనక తమపక్షమునుండి యొకవీరుడు శత్రిపక్షమునుండి యొకవీరుడు గలిసి వేరువేరుగ యుద్ధములు సేయవలయునని యేర్పరచిరి. ఆనీమమున కొడంబడి రెండుసైన్యములు దారుణముగ బోరెను. ఇరంకువలుని బలములో నాఱువందలమందిమృతినొందిరి. సాళువునే

నలో రమారమి నాలుగువందలుగడతేరిరి. అట్లుజరుగుచున్నయాకల హమును గలహకారణురాలగు కురుండేవి తెరచాటుననుండి చూచి యానందించుచుండెను. అప్పుడు సాధువుగుఱ్ఱమెక్కి శత్రుబలముంజొ రబడి ద్వంద్వయుద్ధమునకువచ్చిన యిద్దఱు మహావీరులనుజంపి తనశిబి రమునకుంబోయి భార్యమెప్పునందెను. శత్రువులు వానిజయమున కో ర్వక మరల డీకొనుటయు నతను తనశరీరమునిండదగిలిన గాయములం బట్టియటమీద జయమునొందుట దుస్సాధ్యమని మరణోన్ముఖుడై రణమునకుబోవ సమకట్టెను. అప్పుడు కొత్తవంపతులు కడసారి దృఢాలింగనము చేసికొనిరి. కురుండేవి మూడునాళ్లు కాపురముచేసిన కొత్తపెండ్లికూతురయ్యు భర్తకుత్సాహము గలుగుట కిట్లనియె. "నేను మీవీరకర్మమును గనిపెట్టుచునే యుండెదను. రణమునననుండి మీరు మరల రానియెడల నేనే మీకడకు సత్వరము వచ్చెదను."

సాధువు నిర్విచారముగ రణరంగమునకు బోయి ద్వంద్వయుద్ధ మున కిరంకువలుని బిలిచెను. ఆతడు తక్షణమే వచ్చి వాని నెదుర్కొ నెను. తళతళమనికత్తులుమెరయ నిరువురునొండొరులం దాకిరి. సాధు వు తన యెదిరి నొడిసిపట్టి యొక్కయేటున నేలంగూలనేసె. ఇరంకు వలుడు నేలగూలుచు సాధువుంబట్టుకొని తలపై నొక్కదెబ్బగొట్టెను. ఆదెబ్బతో సాధువక్కడనే మృతినొందెను. ఇరంకువలు డప్పటికిప్రా ణముతో నుండుటచే సేవకులు వానిని శిబిరమునకుం గొంపోయిరి. ఆయుభయవీరు లట్లు పరస్పరఖడ్గహతుల దెగిళ్ళుటగని సైనికులుయుద్ధ మును మానిరి.

కురుండేవి భర్తృమరణమును విని శోకింపక పనికత్తెలం బిలిచి ప్రాణేశ్వరునకు బడియున్నచోటనే చితి బేర్పుమని యానతిచ్చెను సే వకులు కాష్ఠములంబేర్చి చమురువోసి సాధువు కళేబరమందుబెట్టిరి. అంతట కురుండేవి చితిజేరి యొకఖడ్గముం దెప్పించి దానిని గుడిచేతి

తో పట్టుకొని తనయెడమచేయి తెగవేసికొని పరిచారకులం బిలిచి "ఓసీ! యీ భుజము పోగల్లునకు గొంపోయి నా సాగినేశ్వరుని పెండ్లి గారికిం జూపి మీకోడ లిట్టిదిసుడీయనిచెప్పుడని యాజ్ఞాపించి రెండవచేతితో మగని తనయొడిలోనం బెట్టుకొని యంతఃపురపరిచారిక నొకర్తు బిలిచి "ఓసీ! నాకుడిచేయి ఖండించి దానిమీదనున్న నాపెండ్లినాటిసగలను మాదండిగి యీస్థానములోనున్న చారణునకిచ్చి వేయుడనియానతిచ్చెను. పరిచారికయజమానురాలుచెప్పినట్లుచేసెను. అంతట నాయింతి కాంతునితోగలిసి యగ్ని దేవున కాహుతియెయ్యె.

ఇరంకువలుడు గాయములతో గొన్ని నాళ్లు బాధపడి యెట్టకేలకు మృతినొందెను. వీరుల కిరువురకు నంతముగలిగినను కలహాముల కంతము గలుగవయ్యె కుమారులు మృతినొందిన వార్తలువిని వారి తండ్రిలు కలహమునకుడీకొనిరి. సాధువుతండ్రియగు రాణంగదేవు రావు పుత్రుని మరణవార్తవిని కోడలుబంపిన హస్తమునుజూచి శత్రువులపై బగదీర్చికొనవలయునని చుట్టములనెల్లబిలిపించి మూకలం గూర్చుకొని బయలుదేరి వెనుకటియుద్ధములో బ్రిథానముగబనిచేసిన హర్బాసంక్లా యనునాతని దాకెను. సంక్లాకు మిక్కిలియపాయకరమగుగాయము తగిలెను. వానిసైనికులు మూడువందల యేబదిమందిలో నిరువదియైదుగురు మాత్రమే జీవించి పారిపోయిరి. రాణంగదేవుడు పగతురం గసిదీరజంపి దొరకినసొత్తెల్ల దోచుకొని జయపత్రికిజాల సంతసించి హాయిగా మరల దనకోటకుం బోవుచుండెను. అంతలోనె క్కడనుండియో యిరంకువలుని తండ్రియు మండూరుసంస్థానప్రభువు నగు చండుడు ప్రచండకోపముతో వానికడ్డముపోయి తాకెను. అప్పుడు చాలసేపు సందడికయ్య మయ్యెను. రాణంగదేవుడు తనయను చరులం గలిసి యుద్ధభూమిం బడియె. చండుడు జయశీలుడై శత్రు సంహారము జేయ గలిగినందుకు మిక్కిలి సంతసించి మండూరునకు బోయెను.

వైరమప్పటికి నంత మొందలేదు. రాణంగదేవుని పుత్రులగు మి హిరుడు టన్నుడు గలహాగ్నిని మరల రవులుకొల్ప సమకట్టిరి కాని పోగల్లు సంస్థానము మిక్కిలి చిన్నదగుటచే బలవంతులు ధనవంతులు నగు మండూరురాజుల థాటికాగలేదని వారు తెలిసిరి. నిరి క్రొత్త పెండ్లికొడుకగు సోదరుని సోదరానంతరమున జనకుని వధియించిన చండునిజెండాడక విడుచుటకిష్టములేదు చాలని పౌరుషములకుబోయి సంస్థానము దిబ్బచేయుట కంతకన్న నిష్టములేదు. ఎట్లైన పిత్రుపరా భవము మాన్పుకొనవలయునని కృతనిశ్చయులై యాసోదరులిద్దరు తమకు పోగల్లుసంస్థానమునంగల హక్కులన్నియు వదలుకొని కట్టు గుడ్డలతో ఢిల్లీకిబోయిరి. పోయి చక్రవర్తియగు కీజరుఖానును జూచి స్వామతముపిడిచి తురకలై పగతుడగు చండునిమీదికి దండెత్తిపోవు టకు సేననిమ్మని వాని నాశ్రయించిరి. చక్రవర్తి కొంతసేననిచ్చెను. ఆబలముంగూర్చుకొని వారు చండునిమీదకరుగుచుండ జసల్‌మీరు రాణాయొక్క మూడువకొడుకగు కేలన్ వారికిం దోడుసూపెను. కేలన్‌కు మొదటినుండి పోగల్లుసంస్థానపరిభవులమీద నిష్టమగుటచే నతడు వారింగలిసి శత్రుసాధనము కేవలము శౌర్యముచేతనేగాక మాయోపాయముచేతగూడ చేయవలయునని టన్ను నకు మిహిరునకుగూడ నుపదేశించెను. పగదీర్చుకొనుట కేతురకలయినయా రాజకుమారులిద్దరువాని యుపదేశము విని యతను చెప్పినట్లు నడువ నొడంబడిరి.

అప్పుడు కేలన్ ముందు మాయోపాయమే యుపయోగింపదలచి చండునకువినయముతో నొకజాబు వ్రాసెను. ఆజాబులోనివిషయము లివి, "మన రెండుసంస్థానములకు గల నిరంతరవైరము నాకు మిక్కిలి సంతాపము గలిగించుచున్నది, మనముసంధిచేసికొనినెమ్మది గనుండగూడదా? మన డండయాత్రిల మూలమున సరిహద్దులలోను న్న జనులు వేగిపోవుచున్నారు. సంధికి నేనేపరిథమపరియత్నముజేసె

దను నాకూతురను నీకిచ్చి వివాహము చేసెదను. రాజపుత్రిల కులా చారపరికారము నీవు మాయింటికివచ్చి కన్యను బాణిగ్రహణము చే యవలసినదే! కాని నాగృహమునకు వచ్చుటకు నీమనసులో ననుమాన ముండవచ్చు. కనుక నాచార విరుద్ధమయినను సరే నాపుత్రికనువివా హము నిమి తము మీయింటికే పంపెదను."

ఆలేఖలోనున్న విషయములు చండునకు మిక్కిలిగౌరవముకలి గించునవియు ఖేలనుకు మానహాని కలిగించు నవియునై యుండెను. రాజపుత్రిడైనవా డెవ్వడొడంబడని యంతనైచ్యమునకు కేలన్ స మ్మతించుటచే జండుడు వానిని నమ్మి వివాహమున కంగీకరించెను. వివాహము నాగూరులో జరుగుట కేర్పడెను కేల తనకుమా ర్గం దీసికొని బయలుదేరి వచ్చెను. చండుడు చుట్టములను నెచ్చెలులనుస్వ ల్పపరివారమును వెంట బెట్టుకొని కోటవిడిచి పెండ్లివారినెదురొ్కను టకు కొంతదూర మరిగెను, పెండ్లికూతురువారి పక్షమున మునుము ందు చిన్నగుట్టపుదళము బరువుతోనుండిన కొన్నియెంబెలు వచ్చెను, దాని వెనుక తలుపులుమూసిన రథములేబదివచ్చెను ఆయురదముల చుట్టు గొంత రక్షకసైన్య ముండెను. పెండ్లివారువచ్చిన రాకజూడ జండునకు లోలోపల ననుమానము తట్టెను. సారెకావిళ్ళుగానివెండి మంచములుగాని బంగారు నగలుగాని వానికండ్లకగపడలేదు గుట్ట పుదళము కొంచెము సన్నాహము చేయ నారంభించెను. అదిచూచి చండుడు వెనుకకు మరలవలసినదని స్వజనమున కాజ్ఞయిచ్చెను. కాని యాజాగ్రత్తలాభకారి కాలేదు.

ఏబదిరథములనుండి మహాదీరు లనేకులు గుభాలు గుభాలున నేలకురికి కత్తులుదూసి చండునిమీద బడిరి దానితో గలిసి తురకల మూకలు మఱియొక పక్కనుండి వానిందాకెను. చండుడు పలుకత్తు లపోటులుదిని తనకోటగుమ్మమునెదుటనే మృతినొందెను. చండునివంశ

స్థులగు రహతూరులువడివడి కోటలోదూరుచుండ పగతురగు తురకలు రాజపుత్రులు గూడ వానితోగలిసి కోటలో బ్రివేశించిరి. డిల్లీనుండి వచ్చుచతురకలు పట్టణమంతయు దోచుకొన నారంభించిరి. కొండొకసే పువారు కొల్లగొనినపిదప రెండుదెసలనున్న రాజపుత్రులు తమ పూర్వవైరములు విడిచి యొండొరులం గలిసికొని మన మందఱము జీవించి యుండగా మనయెదుట మహమ్మదీయులు రాజపుత్రిపట్టణము దోచుకొందురా? మనకిప్పుడు విరోధము లుండవలసినపనిలేదు. రెండువైపుల దండ్రికొడుకులు మృతినొందినారు రెండుకుటుంబములు గౌరవములు నిలబెట్టుకొన్నవి కాబట్టి యికముందు మైత్రిగలిగి యుందమని యభిమాన పరవశులై యాదోర్విపుడు మాన్పదలచి యిద్దఱకు సామాన్యశత్రివగు తురకను దుంప దెంపనిశ్చయించిరి. అట్లు నిశ్చయించుకొన రహతూరులు భట్టీలు గలిసి తురకలమీద బడి దొరకినవారిని తుత్తునియలుగ ఖండించి దోర్విపుడుధనము మరల దోచుకొని సంతుష్టహృదయులై తమతమ తావులకుంబోయిరి. ఈయుద్ధమున మిక్కిలి నష్టపడినవారు రాణంగదేవుని పుత్రులు, స్వమతమువిడిచి బుద్ధిపూర్వకముగ తురకలై వారు కులభ్రిష్టులయిరి. చక్రివర్తియిచ్చిన సైన్యమును గోలుపోయిరి. మాయోపాయవిశారదుడగు కేలనుపోగల్గున కుబోయి వారిరాజ్య మాక్రిమించుకొనియె.

కేలనుకొడుకు చాచకదేవుడను వాడు పితురసంతరమున గద్దె యెక్కెను అతడుతండ్రికన్న నేర్పరి. అతడు దుండుగుడై చుట్టుపక్కల దేశములను బలుమారు కొల్లగొని యొకసారి సేనలతో పంజాబు దేశమున కరిగెను అప్పుడతని కొకదారుణరోగము సంభవించె. మంత్రి

ములుగాని మందులుగాని పనిచేయనందున మరణము సిద్ధమయినదని యతడెఱింగెను రోగపీడితుడై పాన్పుమీద బండుకొ"ని కుళ్ళిచచ్చుట రాజపుత్రున కవమానకరమని యభిప్రాయపడి యట్టిచావు చచ్చుట కిష్టములేక యెవరైన నప్పుడు తనతోయుద్ధమునకు వచ్చిన పక్షమున సమరమున గత్తిపోటుతిని మేనుచాలింపవలయునని యతడభిలాష మొందెను. చాచకదేవుడు యుద్ధములయందు గడితేరిన పోటుమానిసి. అతని యెదుటనిలిచి యాకాలపు వాడెవడు యుద్ధము సేయలేక యుండెను అంచుచే వానిపోరుట కెవ్వరు దొరకరైరి.

అతనికి బూర్వకాలపు శత్రువు డొకడుకలడు. ఆశత్రువు ముల్తానురాజు. చాచకదేవుడు వానిని రెండుసారులు గొప్పయుద్ధముల లోనోడించి చాలచాలనష్టపఱచెను అతనికి వీనిపేరు గర్భని రేబదకమై యుండెను. చాచకదేవుడు ఖడ్గమరణమునే బడయవలయునని యుబలాటపడి యతినీచమై రాజపుత్రపరిత్యక్తకు దగని మంచపుమరణము దనకు దప్పించి ఖడ్గమరణమిప్పింపవలయునని బ్రతిమాలుచు దనపాత తపగతుడగు ముల్తానురాజునకు వర్తమాన మంపెను. ముల్తానురాజు పేరు కాలుషుడు. కాలుషు డావర్తమానమువిని నమ్మక యది యేమి దొంగయెత్తో ముల్తానుపట్టణము మూడవసారి పట్టుకొనుటకుపన్నినప న్నుగడకు కూడదాయని సందేహించెను. ఆవార్తదెచ్చిన దూత వాని సందేహము వారింప నిట్లనియె "చాచకదేవుడు నిన్ను ద్రోహము జేయదలకొనలేదని నేను పరిమాణముచేసి చెప్పెదను. ఆతడు నీచేత గౌరవమైన మరణము నొందవలయునని కోరుచున్నాడు అయినయైదు వందల సైనికులకంటె నెక్కువజనమును దీసికొనిరాడు" అనవుడు

ముల్తానురాజు పాతితపగతునిగూర్చి జాలినొంది వానియిష్టపరికారము యుద్ధమునకు బోవుట కొడంబడెను. చాచకదేవుడా పలుకులువిని సంతసించి లోకవ్యవహారోన్ముఖుడై భార్యలయొద్ద సెలవుగైకొని యాస్థి కొడుకులకు సమానముగ బంచిపెట్టి యన్నిచింతలుమాని స్వల్పసైన్య ముతో బయలుదేరి యుద్ధమునకు బోయెను. ముల్తానురాజుగూడ మాటదప్పక వానిని నెదురొ్కనబోయెను. అప్పుడు చాచకదేవుడుస్నా నముచేసి సంధ్యవార్చి భగవంతుని బ్రార్థించి దానములు చేసి కత్తికి బూజచేసి రెండవధ్యానములేక యుద్ధమునకు బోయెను. రెండుగంటల సేపు సంకుల సమరము జరిగెను ఇరువంకలజాలమంది సైనికులు మృతి నొందిరి చాచకదేవుడు ముల్తానురాజుచే ఖడ్గమరణమునొంది తనయభీ ష్టము నెరవేర్చుకొనియె.

రఘుకులచరిత్రము

దిలీపమహారాజు.

సూర్యవంశమునందు ధర్మవేత్తయైన మనువుజనించెను. ఆతని వంశమున నిక్ష్వాకుఁడు పరిభవించెను. ఇక్ష్వాకుకులమున మిక్కిలిప్రఖ్యాతుఁడగు దిలీపుఁడు పుట్టెను. అతఁడు విశాలవక్షుఁడు. ఎగుభుజంబులవాఁడు. దీర్ఘకాయుఁడు. ఆజానుబాహుఁడు. అతిపరాక్రమశాలి. సముద్రము వెలలేని మణులకు నిలయమై యెల్లవారికి సమీపింపఁదగియుండి, మొసలి మొదలగు క్రూరజంతువులకు నివాసమగుటచే భయంకరమై యుండునట్లు దిలీపుఁడు శాంతాది సద్గుణములచేత నెల్లవారికి సులభుఁడయ్యు నద్భుత పరాక్రమాదులచేత దుర్నిరీక్ష్యుఁడై యుండెను. అతఁడు భూమండలమంతయు నేకచ్ఛత్రముగఁ బరిపాలించెను. పరిజలవల్ల నతఁడు పన్నులుగ్రహించెను; కాని సూర్యుఁడు సముద్రిజలమును తనకరముల గ్రహించి మరల వర్షరూపమున మునుపు గొన్నదానికి వేయిరెట్లధికముగ నిచ్చునట్లు దిలీపుఁడు జనులిచ్చినపన్నులు తనభోగములనిమిత్తమై వినియోగింపక వారిచ్చిన సొమ్మునకు వేయిరెట్లధికమైనధనము వారినిమిత్తమై వ్యయముఁ జేయుచుండును. అతఁడు మగధరాజకన్యయైన సుదక్షిణాదేవిని వివాహమయ్యెను కాని యామెవలన సంతానముఁ బడయఁజాలఁడయ్యె. సూర్యుఁడు మొదలుకొని పరంపరగ వచ్చిన యిక్ష్వాకు కులసంతతి తనతోనస్తమించుననియు "అపుత్రిస్య గతి ర్నాస్తి" యని స్మృతులు

వక్కాణించుటంజేసి తనకుఁ దనపితృదేవతలకు నుత్తమగతులు పొం
పింపవనియు విచారించి యాపుహీపాలుఁడు కులగురు వగువసిష్ఠునిపా
లి కరిగి మొరపెట్టికొనఁదలఁచి రాజ్యభారము మంత్రులకప్పగించి భా
ర్యాసమేతుఁడై రథమెక్కి మితపరివారముతో బయలుదేఱెను. మా
ర్గమధ్యమునఁ దన్ను జూడవచ్చిన పల్లియలలోని జనంబులు సమర్పిం
చిన కానుకలందుకొనుచు వనపుష్పంబుల సౌరభంబుల నాఘ్రాణిం
చుచుఁ దమ్మిఁజూచి పరుగెత్తక నిలువఁబడి విశ్వాసముతోఁ జూచు
జింకలయమాయకత్వమును నేత్రిసౌందర్యమును మెచ్చుచు వృక్షచ్ఛా
యల విశ్రమించుచు నెడనెడ వీచు మలయమారుతంబులచే మార్గా
యాసము నపనయించుకొనుచు నాశ్రమ సమీపంబులనుండి పోవునె
డ యజ్ఞధూమంబుల నాఘ్రాణించుచు సాయంకాలమగునప్పటికి వసి
ష్ఠాశ్రమముఁ జేరెను. అతఁడరుగునప్పటి కామహాముని యగ్నిహో
త్రము జేసికొనుచుండెను. విధివిధానంబుగ వేల్చినపిమ్మట వసిష్ఠుఁ
డు శిష్యుఁడైన దిలీపునియొక్కయు నాతని ధర్మపత్నియొక్కయు న
మస్కారము లందుకొని దీవించి సముచిత సత్కారములఁ జేసి కుశల
ప్రశ్నానంతరమున వచ్చిన పనియేమియని యడిగెను. అడుగుటయు
దిలీపుఁడు గురువున కిట్లనియె. "మహాత్మా! జగత్ప్రియపూజ్యు లగు
దేవరవారికి నేను శిష్యుఁడనై యుండియు నిరంతర దుఃఖభాజన మైతి
ని. సకలైశ్వర్యములు గలిగియు సంతానహీనుఁడ నగుటచే దీనుఁడన
యితిని. పుత్రిసంతానము లేనివారికి రత్నసంతానమేల? సౌఖ్యవితా
నమేల? హంసతూలికా తల్పమునఁ బండుకొన్నను ముండ్లపానుపు
మీఁద బండుకొన్నట్లుండును. దేహము సుఖపడుచున్నను మనస్సు ని
రంతర పరితాపము పొలగుచున్నది. నాయనంతరమున భానువంశమున
మాప్తమగునని యందుచేతఁ దమకుఁ బిండప్రదానములుఁడిలోదకం
బులు నిచ్చువారుండ రసి నాపితృదేవతలు భయపడి విషాదవశంబున

నేనిప్పుడిచ్చు పిండంబులు సరిగ భుజించుటలేదు. భానువంశ మంతరిం పకుండఁ జేసి రక్షింపుము మహాత్మా!"అని పాదములపైఁబడెను. దయాళువైన వసిష్ఠుఁడు దిలీపునకు సంతానము గలుగకపోవుటకుఁగా రణమేమని విచారించి దివ్యదృష్టితోఁ జూచి యిట్లనియె. "రాజా! నీవొక యపరాధముఁ జేసితివి. అందుచేత సంతానము నీకింతకాల ముదనుక గలుగలేదు. మున్నొకనాఁడు నీవు మహేంద్రునిజూడవచ్చి యతని సందర్శించి మరలిపోవునపుడు నీమనస్సు నీభార్యమీఁద లగ్నమైనది. నీవు నందనోద్యానమువెంట నడిచి వెళ్ళుచుంటివి. ఆవనము లో సుందరమైన కల్పవృక్షమునొక్క నీడను కామధేనువు పవ్వళించియుండెను. మనస్సు ప్రియురాలియందు లగ్నమై యుండుటచే నీవా కామధేనువును జూడవైతివి. ఆవేల్పుఁబూవు నీవునిరాకరించినందున నదినీకిట్లు శాపమిచ్చెను "రాజా! భార్యాకృష్టమనస్కుఁడవై మార్గమ ధ్యమున నన్నుఁజూడక తిరస్కరించి పోవుచుంటివి. నన్ను సబహు మానంబుగ సేవించిన గాని నీకు సంతానముగలుగనేరదు." ఆసమ యమున నాకాశగంగలో మహేంద్రుని పట్టపుటేనుఁ గగు నైరావతము జలక్రీడ సేయుచు నానందముచే గొప్పఘీంకారధ్వని చేసెను. ఆధ్వనివలన వేల్పుబూవు పలికినశాపవచనములు నీకు వినఁబ డలేదు. ఆశాపవశమున నీకు సంతానము గలుగలేదు. నాఁడు చేసిన యపరాధము నేఁడొసఁగితివి; గావునవగినట్లు తాపమునొంది కామధేను వును సేవింపవలయు. కాని గామధేనువిప్పుడు స్వర్గమునందులేదు. అ ది కార్యాంతరమునిమిత్తమై బాతాళలోకమున కరిగినది. అదియింతలో రాదు. పాతాళలోకద్వారమున భయంకరములైసపాము లుండుటచే నీవచ్చటి కరుగఁజాలవు. కావున నీకొక్క యుపాయముఁజెప్పెద వినుము. కామధేనువుయొక్క పుత్రికయగు నందినీధేనువు నాయగ్నిహో త్రములకు నాయనుష్ఠానములకుఁ గావలసిన నేయి పాలునిచ్చుటకు

నాకడనున్నది. అదియుఁ దల్లియంతటిమహిమముగలడే. నియమవం
తులకై నీవుకు నీభర్మపత్నియు దానిని కొంతకాలము సేవింపవలయు.
అది నీసేవకుమెచ్చి పరిసన్నురాలై నీకు సంతానవరము నిచ్చును. ఆ
వరప్రభావంబున నీకు వంశకర్తయగు కుమారుఁడు జనించును. వచ్చి
నవాఁడవు రానేవచ్చితివి. ఇచ్చటనుండి యీకొఱతఁ దీర్చుకొనుము."
అని మహర్షి యానతిచ్చుటయు దిలీపుఁడును సుదక్షిణయు నతనిహి
తోపదేశమునకుఁ గడుంగడు నలరి యట్లుచేయుఁ గృతనిశ్చయులైరి. వ
సిష్ఠుఁడు తనప్రభావముచేత వారికి రాజోచితము లగుసమస్త భక్ష్య
ములను గల్పింప సమర్థుఁడయ్యు నారాత్రినుండియు వారికి నీవు మ
లహాటుచేయుటకై మునిజన భోజ్యములైన దుంపలు పండ్లు పాలు
వారికిచ్చి నీవువంతులై యజ్ఞశాలలోఁ బండుకొనునట్లాజ్ఞాపించి వెండి
యు నిట్లనియె. "రాజా! నందినీధేనువు నుపాసింప వలసిన విధానముఁ
జేప్పెదవినుము. ప్రాతఃకాలమునందులేచి నీవును నీభార్యయుఁ గాల్య
కృత్యములం దీర్చికొని సుస్నాతలు కావలయు. పిమ్మట దూఁడనుని
డిచిన తరువాత నీభార్య నందినీధేనువును బువ్వులతోఁ బూజింపవల
యు. అనంతరము నీవాధేనువు నడవులకుఁ దోలుకొనిపోయి.పచ్చికప
ట్లను మేఁపి నీవుదాల్పించి రక్షింపవలయు. అదినడచినప్పుడు నీవు నడు
వుము. అదిమేయుచున్నపుడు నీవాహారముం దినుము. అదినీరుద్రావి
నపుడు నీవు జలముద్రావుము. అదినిలిచినప్పుడు నిలువుము. అదిపం
డుకొన్నపుడు కూర్చుండుము ఇట్లు సాయంకాలమువఱకు గాఁచి దా
నిని మరల నాశ్రమంబునకుఁ దోలుకొనిరమ్ము. అట్లుచేయుదువేని
నీమనోరథసిద్ధి కాఁగలదు." ఆపలుకులు విని సుదక్షిణాదిలీపులు
మహాప్రసాదమని మునికి మ్రొక్కి వీడ్కొలిపి యారాత్రి నిద్రించి
తెల్లవాఱుజామున మునికుమారులవేదాధ్యయనఘోషముచేత మేలు
కాంచి కార్యంబులం దీర్చికొని సుస్నాతులైరి. సుదక్షిణ గంధపుష్ప

ములచే నందినీధేనువు నర్చించెను. దూడ పాలుద్రాగివి తల్లినివిడిచె
ను. దిలీపుఁడు దానిం దోలుకొని యడవికిఁబోయెను. ఆహాహా! కా
ర్యార్థియైనపుడు భూపాలుఁడు గోపాలుఁడగుట యాశ్చర్యమా? అతఁ
డు విల్లుచేతఁబట్టికొని యా యావువెంటఁ జనుచుండిన నతనిగంభీరకా
యమును మహాతేజమును లోకోత్తరరూపమును జూచినవారండఱు
నతఁడు సామాన్యపశుపాలకుఁడు కాఁడనియు మహాపురుషుఁడనియు
దలంచిరి. అతనిమీఁద నగరకాంతలు లాజలు చల్లెమునాచారము గ
లదు. ఆయడవిలో సట్టిగౌరవమున కవకాశము లేకపోయినను మార్గ
మున నిరుపక్కల నున్నవృక్షములు శాఖాహస్తములతోఁ బువ్వుల
నతనిమీఁదఁ జల్లి యాసాంప్రదాయమును నిలువంబెట్టినవి. వసిష్ఠుఁడు
చెప్పినట్లు దిలీపుఁ డాగోవు నీయఁగోరినపుడు తానుదాహముత్రావి ప
చ్చికమేసినపుడన్నముఁదిని పండుకొన్నపుడు శయనించి నడిచినపు
డు నడిచి దానినీడయుఁ బోలె దానివెంట నంటి సంచరించెను. అది
కడుపాఱ మేసెను. అంతట సాయంకాలమయ్యెను. సూర్యుఁడపరాం
బుధిఁ గ్రుంకునపుడు ధేనువు నతఁడు మగలవసిష్ఠాశ్రమమునకుఁ దోలు
కొనివచ్చెను. సుదక్షిణాదేవి గోవున కెదురుగవచ్చెను. గోవునకుముం
దున్న సుదక్షిణాదేవి పగలువలె నుండెను. వెనుక నున్న దిలీపమహా
రాజు చంద్రికసమేతమగు రాత్రివలె నుండెను. వారిద్దరిసడుము నున్న
యెట్టిని నందినీధేనువు పగటికి రేయికి నడుమనున్న సంధ్యవలె శో
భించెను. ఆశ్రమమునుఁ బ్రవేశించిన తరువాత సుదక్షిణ దేనువును
వెండియు గంధపుష్పముల నలంకరించి ప్రదక్షిణములుచేసి నమస్క
రించెను. ఇట్లు కడుశ్రద్ధతో దిలీపమహారాజు నందినీధేనువు నిరువది
యొక్కదినములు సేవించెను. ఇరువదిరెండవదినమున నొక యద్భుత
ము జరిగెను. దిలీపుఁడు హిమాలయపర్వతముయొక్క యౌన్నత్యము
ను గాంభీర్యమును సౌందర్యమును జూచి పరమేశ్వరుని సృష్టివైచి

త్కీర్తిమును బ్రభావమును స్మరియించి నిరూపమానంద సముద్రిములో నోలలాడుచు మైమఱచి యుండెను. నందినీధేనువా కొండచరియల యందుఁ గొంతసేపు మేసిమేసి గంగానది హిమవత్పర్వతమునుండి భూమిమీఁదికి దిగునట్టిచోటికి సమీపమున నున్న యొకానొక గుహా లోఁ బ్రివేశించెను. అదిరాజు కనిపెట్టలేక పోయెను. అప్పుడొకగొప్ప యార్తనాదము వినఁబడెను. అదివిని రాజు త్రుళ్ళిపడి యిట్లటుచూ చునప్పటికి ధేనువు కంటఁ బడలేదు. ఆధ్వనిపచ్చిచున్నవైపునకు మి క్కిలి సంభ్రిమమున రాజు పరుగిడి గుహ ప్రివేశించి చూచునప్పటికి నందినీధేనువుమీఁద నొకసింహ మెక్కికూర్చుండి దానిందినుటకయి గొంతు నులుముచుండెను. రాజు విషాదమనస్కుఁడై యాదుష్టజంతు వును సంహరింపఁదలఁచి విల్లెక్కువెట్టి బాణము సంధించుటకై య మ్మ్నల పొదిలోఁ జేయిపెట్టెను. ఆహస్తమాపాట స్తంభించిపోయెను. అందువలన బాణముదీయలేకపోయెను. చేయి కదుపలేకపోయెను.విల్లు చేతఁబట్టుట వ్యర్థమయ్యెను. అట్లు రాజు తనకోపము క్రియాహీనము నఁ జూపుటకువీలు లేక నేత్రిములనుండి కోపాగ్నివిస్ఫులింగముల వెద జల్లుచుండఁ జూచిసింహము మహాద్భుతముగ మనుష్యభాషణ ముల నిట్లనియె. "రాజా! నీవు విశేషశ్రిమపడనక్కఱలేదు. నీవునా మీఁద బాణము ప్రియోగించినను నది వ్యర్థ మగును. వాయువు చె ట్లనె గూల్పఁ జాలును గాని పర్వతములను నిర్మూలింపలేదు. నేనెవఁడ నో చెప్పెద వినుము. నేను శివునియనుచరుఁడను. నాపేరు కుంభోదరుఁ డు. శివుఁడు వృషభవాహన మెక్కినపుడు నావీపుమీఁద నడుగుపెట్టి దానినధిరోహించుచుండును. ఆకారణమున నావీపుమిక్కిలి పవిత్ర మైనది. నేనును మిక్కిలి పవిత్రుఁడను. మనకన్నులయెదుట నొకదేవ ధానువృక్షమున్నది. అదిగోచూడు! మహేశ్వరుఁడుదానిని దనకన్న కుమారునివలెఁ జూచును. పార్వతికిఁగూడ దానిమీఁదపుత్రప్రేమ మే.

కుమారస్వామికిఁ బోసినట్లే పార్వతీదేవి యీవృక్షమునకుఁ గూడ నప్పుడప్పుడు స్తన్యముపోయును. ఒకనాఁడుమదపుటేనుఁగొంటికిదురద పెట్టఁగా దేవదారువృక్షమునుబెట్టితనమేను రాచికొనెను. ఆకారణము సవృక్షముయొక్కబెరడుకొంతయూడిపోయెను. అందుచేతఁ బార్వతి యీచెట్టుకొఱ కెంతో విచారించెను. రాక్షసులతోఁబోరిమేను గాయపడి వచ్చిన ప్రియపుత్రుఁడైనకుమారస్వామిని జూచినపు డామెకెంతవి షాదముగలిగెనో బెరడూడినయీచెట్టును జూడ నామెకంత విషాదము జనించెను. నాఁడుమొదలుకొని మహేశ్వరుఁడుననున్న సింహరూపుని జేసి యేనుఁగులను భయపెట్టుట కిక్కడనిలిపెను. ఇక్కడకువచ్చినజం తువులన్నియునాకాహార మగును. ఇప్పుడు నేనుమిక్కిలియాఁకలిఁ గొ నియున్నాఁడను.దీనినెత్తురు ద్రాగి దీనిమాంసముఁదిని సంతుష్టుఁడ నయ్యెదను.కావున నోరాజా! నీవిందు సిగ్గుపడవలసినపనిలేదు. నీగురుభ క్తినీవు కనఁబఱచితివి. శత్రుములు పనిచేయనపుడు నీవేమి చేయుదువు? ఇందు నీకుఁగోపములేదు.”అని సింహరూపుఁడైన కుంభోదరుఁడు పలుకతనహస్తస్తంభనమునకు మహేశ్వరప్రభావమె కారణమని తెలిసికొని యారాజు వానికిట్లనియె. “ఓకుంభోదర! నాచేష్టలు స్తభించుట చేనేనేమిపలికినను హాస్యాస్పదముగానె యుండును. అదియునుంగాక యెల్లవాఁడనోవృత్తులు నే నెఱుఁగుదును. అయిననునేను కొన్నిమాట లుచెప్పెదనువినుము. సృష్టిస్థిలయకారణభూతుఁడైనమహేశ్వరునియం దునాకత్యంతభక్తికలదు. కాని యాహితాగ్నియైన మహర్షియొక్క ధేనువు నిటులుచేయుట నీకుధర్మముకాదు. నీయాఁకలికి నాశరీరము నర్పించెదను నామేనిమాంసముదినిదీనినివిడువుము.సాయంకాలముకా గాఁనే పాపము దానిదూఁడ పాలు లేక నోరెండిపోయి “యంబా” యని యఱచుచుఁ దల్లిరాక కెదురుచూచుచుండును. ఆలేఁగదూడని మిత్తమైన దీనిని విడువవలయును.” అనవుడు గుహాలో నున్నకాఱు

చీఁకటులువిఱియునటులు తెల్లకోఱలు బయలుపుచ్చినవ్వి యాకపట సింహమిటులు రాజునకుఁబ్రత్యుత్తరమిచ్చెను. "రాజా!నీవు మంచియా లోచన లేనిమూఢుఁడు వలెఁ గనఁబడుచున్నావు. ఏలయన వయసు జూడ నవయౌవనము. మహీమండలమున కేకచ్ఛత్రాధిపతివి.అట్టినీవు స్వల్పకారణమునకు శరీర మిచ్చెదననఁట మూర్ఖతకాదా? భూతద యచేత నటులు చేయుచున్నావందు వేమో నీవుచచ్చుటవల్ల నొక్క యావుప్రాణము మాత్రమేనిలుచును. బ్రతికియుంటివాకోట్లకొలఁదిజ నులను బాలించితండ్రివలె సుఖపెట్టఁగలవు. నీకుల వగువసిష్ఠుఁడు నీవు గోవును గోల్పోయినందుకు నీపైనలిగిశపించునేమో యనిభయపడు చుంటివేమో! అయినయగ్నిహోత్రముల కాజ్యము మొదలగున విచ్చ టకు నీవిట్టిగోవులు కోటానుకోట్లియ్యఁ గలవు. అందుచేతసకలసౌఖ్య ములు ననుభవింపవలసిన యీదేహము నెందుకు నిష్కారణముగదు ర్వినియోగముఁ జేసెదవు? సామ్రాజ్యము రెండవదేవేంద్రపదము సు మా. ఇందునకు నీకు భేదమేమనఁగా నతఁడు స్వర్గమున నున్నాఁడు. నీవు భూమిమీఁద నున్నావు. ఇంతేమిాయిరువురకు భేదము." అనిసిం గముపలుక గుహయెల్లబ్రతిధ్వని నెడలెను. కుంభోదరుని యాపలుకు లువిని నందినీధేనువు రాజుయొక్కకడుపు చుమ్మలుచుట్టునట్టు వేద చూపుల రాజుంజూచెను. దానిచూపులు చూచి రాజు మిక్కిలిజాలి నొంది మాయాసింహమున కిట్లనియె. "అయ్యా! క్షతమునుండి ర క్షించునది క్షత్రివంశము. అట్టిపని నేను చేయఁజాలనపుడు క్షత్రిశ బ్దము నాయందువ్యర్థమైనది. ఆర్తరక్షణచేయఁజాలనినాకు రాజ్యమెం దుకు? అపకీర్తిచేత మలినము లైనప్రాణము లెందుకు? మహర్షికినే న నేకధేనువుల నియ్యఁగలను. కాని యవి దీనికిసమానము లగునా? ఇది కామధేనువుబిడ్డ. మహిమలో దానికిఁదుల్యమైనది. నేను దీనినిమిత్త మై నాశరీరమిచ్చుట, నీవుగ్రహించుట పరమధర్మము. దీనివలన రెం

డుకార్యములు తీరును. నీయాఁకలి శమించును. మహర్షియొక్కగోవు మహర్షికినిలుచును. నీవును వేఱొకనికి సేవకుఁడవే యగుట చేత నే వాధర్మమెఱుఁగుదువు, ఈదేవదారువృక్షము నీవుకాచునట్లె యీ ధేనువునునేనుకాచుచుంటిని. మానవశరీరమును హింసించుట దూష్య మందువా? నాయీశరీరమును నీవుభక్షించి నిర్మలమైన నాయశ్మశరీర మును దయాళుఁడవై కాఁపాడుము. మావంటివారికి పంచభూతాత్మ కమైన యీభౌతికశరీరముమీఁద నభిమాన ముండదని నీ వెఱుఁగు దువు. సంభాషణముచేతనే స్నేహము కలియునని పెద్దలుచెప్పుదురు. మనకిచ్చటసంభాషణమువలన స్నేహముకలిగినది. ఇట్టిపరిణయమును నీవువ్యర్థము సేయఁగూడదు. కావున నీధేనువును విడిచిపెట్టుము" అని వేఁడుటయు సరే యనియాసింహము నందీధేనువును విడిచెను. దిలీ పునిహస్తము వ్యధీనమయ్యెను. అతఁడు వింటబాణము సంధించుట మాని మాంసముద్భవలై సింహమునోటఁబడుటకుఁ బానిసన్నిధికిఁ బోయెను. కుంభోదరుఁడు దనమీఁదఁబడి తన్నుచంపి తినునని యా రాజు తలంచి కన్నులు మూసుకొని యుండ నతనిమీఁద విద్యాధ రులు కురిసినపుష్పవృష్టిగురిసెను. "కుమారా! లెమ్మలెమ్మని య మృతోపమానమైనవచన మతనిచెవి సోఁకెను. అతఁడు కన్నులువిచ్చి చూచెను. ఎదుర సింహములేదు. నందినీధేనువొక్కటియె యతని యెదుట నుండెను. "కుమారా! నీకునాయందు గలభక్తిపరీక్షించుట కై నేనీచిత్రికథఁ గల్పించితిని. కాని యిదియెల్ల నిజముకాదు. నన్ను వసిష్ఠపరిభావమున యముఁడు యమదూతలుసయితమునిపుంగవులు. తదితరులు హింసింపఁగలరా? నాయందు గలభక్తిని మహర్షియెడఁ గలభక్తికినిమెచ్చితిని. కావలసినవరములడుగుము" అనివట్టిపాలు మాత్రమె యిచ్చునట్టి సామాన్యగోవు కాము.I. అనుగ్రహించి చేబట్టితినా నకలమనోరథముల సమకూర్చుదుయని నుడివి

V.R. NARLA MEMORIAL LIBRARY V.R.N.P.R.I. Acc. No

నీధేనువు పలికెను. అనవుఁడు దిలీపుఁడు హస్తములు మోడ్చి "తల్లీ! వంశకర్తయగుకులగురుని సుదక్షిణా దేవియందు నాకు దయసేయు"మని ప్రార్థించెను. అటులే యిచ్చెద నాపాలు దోపెడు తాగుము. నీవుకోరినసంతానముకలుగఁగల దని ధేనువుత్తరము చెప్పెను. "అమ్మా! నీదూడ త్రాగినపిదప మిగిలినపాలు మహర్షి యగ్నిహోత్రములకుఁ గావలసినవిచ్చిమహర్షిసెలవుఁగైకొని యామిగిలినపాలు దోపెడు త్రాఁగెద"ననని కృతజ్ఞాసూచకము లైననిరీక్షణములతోమనవి యొనర్చెను. అటులు వరముఁబడసి ధేనువును దోలుకొని దిలీపుఁడువసిష్ఠాశ్రమమునకుఁజని మునికి భార్యకు యావృత్తాంత మెఱిఁగించి గురుని యాజ్ఞాపరికారము నందినీధేనువుయొక్క క్షీరములు దాగెను. వసిష్ఠుఁడు మరునాఁడుదయమున వానిని స్వస్తిచెప్పి పంపెను. పురజనులానందసమేతులై రాజును గారవించిరి. అనంతరము కొంతకాలమునకు సుదక్షిణా దేవి గర్భవతియయ్యెను. దిలీపుని మనోరథసిద్ధికిమార్గమేర్పడెను. సుదక్షిణ సఖీజనులయొక్క కన్నులకుఁ జందమామయై కానఁబడెను. ఇక్ష్వాకుకులము పరంపరగ నిలుచుట కాధార మేర్పడెను. లేకలేక చూలు నిలుచుటచేత దిలీపుఁడు సుదక్షిణాదేవికోరిన కోరిక లన్నియుఁ దీర్చుటకు సకలప్రయత్నములు చేసెను. ఆమె యడిగినవస్తువు ముజ్జగంబులలో నెక్కడ నున్నను నతిచండశాసనుఁడైనయామహారాజు దానినిచ్చటనుండి తెప్పించి యిచ్చుచుండెను. మఱియు నామెచెలిమికత్తెలం బిలిచి "చూలాలైన మగధరాజపుత్రిక సిగ్గుపెంపునఁ దనకోరికల నన్నిఁటిని నాతోఁ జెప్పక దాఁచవచ్చును. కావున మీ రామెకోరికలను రహస్యముగ నామె నడిగి తెలిసికొని నా కెఱిఁగించుచుండుఁడు. సమయోచితముగ నే నామె మనోరథములు సఫలము చేయుచుందును" అని చెప్పెను. సఖీజనంబు లట్లేచే యఁజొచ్చిరి. క్రమక్రమముగ గర్భభార మధిక మగుచు నామె

విభూషణములు దాల్పక మిక్కిలి బడలి యుండెను. ఆమెయందుఁ దనకు వంశకర్త యగునందనుఁడే జనించునని దిలీపుఁడువ్విళ్లులూ రుచుండెను. నవమాసంబులు నిండెను. అంతట నొకసుముహూర్తం బున నైదుగ్రహము లుచ్చదశలో నున్నసమయమున సుదక్షిణా దేవి నందనుని గనియెను. స్ఫురచూర్ణి యైనయాభాలుని తేజంబుముందట దీపకాంతులు వెలవెలఁ బోయెను. పుత్రోదయ,మనుమాట వినఁగానె దిలీపుఁడు పుత్రోత్సవముఁ జేసెను. రాజలాంఛనము లైనవెల్లగొడు గును జామరంబులును దక్క తక్కిన వస్తువుల నన్నిటి నాసమయ మున దిలీపుఁడు దాన మిచ్చెను. రాజధాని యగు నయోధ్యాపుర మందలి జను లందఱు మేరమీఱిన యానందము నొందిరి. అనంత రము జాతకర్మనామకరణోత్సవములు జరిగెను. దిలీపుఁడు తనకుమా రునకు రఘువను పేరు బెట్టెను. ఈతని పేరనె సూర్యవంశము రఘు వంశ మని ప్రసిద్ధ మయ్యెను. బాలకుఁడు దినదినాభివృద్ధి నొంది పాఱఁకెను. ఱప్పటడుగులు పెట్టెను. దాదివేళ్ళు పట్టుకొని నడచెను. జననీజనకులమనంబులు మహానందము నొందునట్లు మిక్కిలి మధుర ములైనపలుకులు పలుకఁజొచ్చెను. పిమ్మట నన్నిమాటల నేర్చెను. అక్షరాభ్యాసముఁజేసి విద్యనేర్పించిరి. గర్భకాష్టవర్షమునం దతని కుపనయనము జేసి దిలీపుఁడు వేదాదివిద్యల నేర్పింప నారంభించెను. వేదముతోఁబాటు ధనుర్వేదముఁగూడ నతఁడధిగమించెను. అశ్వారో హణము గజారోహణము సాములు వేఁట మొదలగువానియందసమా నుఁడయ్యెను. ఆకారగాంభీర్యమునందు సౌందర్యమునందు మనోబల మునందు బుద్ధివైభవమందు రఘువునకు రఘువే సాటి యనియు దిలీపు నకుఁ దగినవాఁడనియు నతఁడు సూర్యవంశపరిదీపకుఁడనియు జను లందఱుఁ జెప్పుకొనిరి. వయస్సు ముదిరినతరువాత నతఁడు తండ్రి యంతవాఁడయ్యెను. సర్వగుణసంపన్నుఁ డైనయారాజకుమారుని

రాజకన్యలు పలువురు వరించి ధన్యలైరి. మహాబలసంపన్నులైన యాతండ్రికొడుకులను శత్రురాజు లెవ్వరుఁదేరి చూడఁజాలరైరి. ఆకుమారుని సాహాయ్యంబుచేత దిలీపుఁడు తొంబదితొమ్మిది యశ్వమేధములు చేసెను. పరితియాగమునందు రఘువు ధనుర్ధరుఁడై కతిపయసైన్యసమేతుఁడై యశ్వమువెంట వెళ్ళుచుండును. ఒక్కసారియైన నశ్వము శత్రువులచేతఁ బట్టుపడ లేదు. ఆయాగంబులకు రానిరాజులు వెలలేనికానుకలు దిలీపున కర్పింపనిరాజులు దిలీపుని పాదములకు నమస్కరింపని రాజులు తత్కాలంబున మహీమండలమున లేరు. ఇట్లు నిర్విఘ్నముగఁ దొంబదితొమ్మిది యాగంబులు చేసినపిదప నూఱవ యశ్వమేధముగూడ జేసి యిందుర్నివలె శతక్రితుఁడు కావలయునని దిలీపునకుఁ గోరిక పుట్టెను. కుమారుఁడు లెస్సయనెను. అంతట నూఱవయాగ మారంభింపఁ బడెను. యాగాశ్వమువెంటఁ గొందఱు సైనికులతో యువరాజగు రఘువు బయలుదేఱెను. ఆగుఱ్ఱము మనుష్యమాత్రులెవ్వరు తెగించి హరింపఁజాలకపోయిరి. భూమియందున్న హయమును మానవులకుఁ గానఁబడకుండ దేవేందుర్రీఁడు హరియించెను. తిరస్కరణీవిద్యాప్రభావమున హయముగాని మహేందుర్రీఁడు గాని వారికెవ్వరికిఁ గానఁబడ లేదు. అందఱు విస్మయాకులచిత్తులై విషాదపూరితులై యుండిరి. అప్పుడు రఘువు తమకిలువేల్పని చెప్పఁదగిన వసిష్ఠమహాముని యొక్క నందినీ ధేనువును దలంచెను. అదివెంటనే ప్రత్యక్షమయ్యెను. రఘువు దానిమూత్రిముతోఁ దన కన్నులు కడిగికొని నలువంకలుఁ జూచెను. వట్టికన్నులకు గోచరముకానివిషయమెల్ల నప్పుడతనికి గోచరమయ్యెను. ఆకాశమునందు రథము కనఁబడెను. అందు దేవేందుర్రీఁడు కూర్చుండెను. యాగాశ్వము పగ్గములతో రథమునకుఁ గట్టివేయఁబడెను. కాని యది యచ్చట నిలువక యాగడము సేయుచుండెను. రథసారథియైనమాతలి కొర

డాతో దాని నదలించుచుండెను. మఖాశ్వమును మహేంద్రుఁడె
హరియించెనని నిశ్చయముగఁ దెలిసికొని రఘువు గంభీరస్వరము
తో నిట్లనియె. "ఓమహేంద్రా! యజ్ఞభాగ భోక్తలలో నీవే మొట్ట
మొదటివాఁడవని పండితులు పలుకుచున్నారు. నిరంతరయజ్ఞదీక్షి
తుఁడై దేవపియుఁడై పవిత్రుఁడై వెలయుచున్న నాతండ్రియొక్క
యాగక్రియలకు నీవేల విఘ్నము చేయుచుంటివి? నీవు త్రిలోకనాథుఁ
డవు. యజ్ఞములకు విఘ్నములు చేయునట్టిదురాచారులను నీవు విల్లు
బూని దండింప వలసిన వాఁడవు. అట్టి నీవే స్వయముగ యాగము
నకువిఘ్నము చేయుఁదలఁచినపక్షమునసఖిలవైదికానుష్ఠానము లంతరిం
పవా? అందుచేత మాయాగాశ్వమును మాకిమ్ము. మంచినడతఁకు
మీరు మార్గప్రదర్శకులు. అట్టిమీరపమార్గంబుల సంచరింతు రేని
సకలధర్మంబులు సమసిపోవు." ఇటులు దిలీపనందనుఁడు మేఘగంభీర
ఘోషములతో మందలించుటయు నడుచుచున్న రథము మరలిం
పుమని మాతలి కానతిచ్చి మహేంద్రుఁడాతని కిటులుత్తరము నెప్పె
ను. "రాజకుమారా! నీవాడిన దంతయు నిజమే. ఎవరియశంబు
వారుకాఁపాడుకొనవలయును.నీతండ్రినూఱుయాగములుచేసినాకీర్తిని
గప్పివేయఁ దలఁచుచున్నాఁడు. అందుచేతనేనీయశ్వము నపహరింపక
మానను, ముజ్జగంబులకుదొరనైహవిర్భాగభోక్తలలో నగ్రిగణ్యుఁడ
నై ముప్పదిమూడుకోట్ల దేవతలకధిపతినై కల్పవృక్ష కామధేను చిం
తామణీరత్న ప్రముఖవస్తువులకు నాయకుఁడనైయున్న నేనుశతక్రితుఁ
డనునీతండ్రియుశతక్రితుఁడు. ఇంకమాకు భేదమేమి? అదియునుఁగాక
యొక్కహరియందె పురుషోత్తమశబ్దముసార్థకమగుచున్నది.త్రిలోచనుని
యందె మహేశ్వరశబ్దము రూఢమైనది. శతక్రతుశబ్దము నాకొకఁ
నికే యన్వయించుచున్నది. శతక్రతుఁ డింకొకఁ డుండఁగూడదు.
తెలియక నీవు వెట్టిప్రయత్నములు చేసితివా నీపూర్వులైన సగరుని

కొడుకులకుఁ బాల్పిం్చినగతియె నీకును బాల్పిం్చు." అనియింద్రుఁ డానతిచ్చుటయు రఘువు కోపోద్దీపితుఁడై "మహేంద్రా! యశ్వమును విడువవేని విల్లుబూని యుద్ధమునకు రమ్మని పలికి ప్రత్యంచీఢపాదుఁడై వింట శరము సంధించి మహేంద్రునిపై బాణములు ప్రయోగించెను. అమరనాయకుఁడును బ్రితిఘటించి వానిపై నొక యమ్మ్రై చెను. అది రాజకుమారునివక్షమును నాట నెత్తురు దొఱఁగెను. అంతట రఘువు దేవేంద్రునిచేతులమీఁద నిజనామచిహ్నితములైన సాయకముల విడచెను. అప్పు డుభయులకు సందడికయ్యము జరిగెను. ఇంద్రునిబాణము లధోముఖముగాను రఘువుబాణము లూర్ధ్వముఖముగాను ప్రసరించెను. రఘుపర్యుక్తములైన బాణములచేత నొచ్చి మహేందుర్రీఁడు తనవజ్రాయుధమును గ్రహించి రాజకుమారునిపై నేయఁజొచ్చెను. కొండలు పిండిచేయఁగల యమ్మహాయుధమువక్షము న నాటుటయు రఘువు రథముమీఁద మూర్ఛిల్లెను. అతని సైనికులు విషణ్ణహృదయులై విలపించిరి. అంతలో రాజకుమారుఁడు మూర్ఛ తెలిసి లేచి మరల విల్లెత్తి యిందుర్రిని దాఁకెను. అంతట మహేందుర్రిడు ప్రీతుఁడై యతని కిట్లనియె. "రాజకుమారా! నావజ్రాయుధము దెబ్బదిని బ్రితికినవాఁడు లేఁడు. నీవది సహించిన మహాశూరుఁడ వగుటచేత నీకు వరమిచ్చెద యాగాశ్వమును దక్క మఱియేదేని నడుగుము." అనవుడు రఘువు పొది లోనుండి తీయుచున్న సువర్ణపుంఖము గలబాణమును విడిచి చేతులు జోడించి నమస్కరించి యిట్లనియె. "మహాప్రభూ! యాగాశ్వము నీయఁదలంచుకొనకపోయినపక్షమున యజ్ఞదీక్షితుఁడైన నాతండ్రికి యాగఫలముదక్కింపుము. అశ్వమునువిడిచి నేనింటికి వెళ్లినపక్షమున రుద్రిసమానుఁడైన నాతండ్రి నన్నేమనునో. అందుచేత జరిగిన యావద్వృత్తాంతము నీవే ముందు నాతండ్రికి వర్తమాన

మంపును". అసవుడు మహేంద్రుడు సమ్మతించి యాయుధంతముఁ
డెలుపుమని మాతలిని దిలీపుడనికడ కంపెను. అనంతరము
రఘువు తండ్రిని సందర్శించెను. కుమారుని యకుంఠితవిక్ర
మము విని యతఁడు సంతసించి యజ్ఞఫలము తన కొనగూడినం
దుకు. దన్ను గృతార్థునిగ నెంచికొనియెను. వార్ధకదశలో దిలీపుడు
రాజ్యము రఘువున కిచ్చి తపోవనమున కరిగి పిమ్మట తొంబది
తొమ్మిది జన్నములనియెడు మెట్లదారిని స్వర్గమెక్కెను. ఉత్తరకోసల
దేశమునకు రఘువు రాజయ్యెను.

రఘుమహారాజు.

పితురనంతరము రఘువు రాజ్యాధిపత్యము వహించి సాయంకా
లము సూర్యుని తేజమునూడ తానె వహించునగ్నిహోత్రినిఁబలె
మిక్కిలి ప్రకాశించెను. దిలీపుని యనంతరమున రఘువు రాజ్యపతి
స్థితుఁడైనాఁడని విన నదివఱకె యాగ్నేయాగ్నిచేత భోగరాజుచున్న
శత్రురాజులహృదయములందు మంట బయలుదేఱెను. ఆరఘువు
పితృసింహాసన మాక్రమించినట్లె స్వల్పకాలములో సమస్తశత్రుమం
డలము నాక్రమించెను. అఖిలైశ్వర్యము లిచ్చి లక్ష్మి సేవించెను.
వందిమాగధులు చేయుసార్థకస్తుతులలో జేరి సరస్వతియు నామహీ
పాలుని సేవించెను. పూర్వము మనువు మొదలగుననేకమహారాజుల
చేతఁ బరిపాలింపఁబడినను వసుంధర యాపదఱ కెవ్వరిచేతను బరిపాలిం
పఁబడనట్లు రఘు వొక్కనిచేతనె పరిపాలింపఁబడినట్లు నుండెను. మి
క్కిలి చలిగా నుండక, మిక్కిలి వేఁడిగానుండక సుఖప్రదముగ నుండు

మలయమారుతమువలె నామహారాజు మిక్కిలి మెత్తనివాఁడు గాక మిక్కిలి కఠినుఁడుగాక దోషములకుఁ దగినదండనలు సేయుచుండుట చేత మహీజనుల కాతనియందనురాగము కలిగెను. రుచిమంతములై సువాసనను గలిగినపండ్లు పండినతరువాత మామిడిచెట్టుయొక్కపూఁ తమ్మీఁద ననురాగము పోయి పండ్లపై నాసక్తి హెచ్చునట్లు పూర్వులకంటె మహోదారుఁడైన రఘువు పరిపాలనము నారంభించుట భూజనులు దిలీపుఁడు మొదలగువారిని మఱచిరి. అంతకుమున్ను రాజ్యానుభవము లేదు; కావున నీతికోవిదులైన మంత్రిపుంగవులు రఘువునకుఁ గపటయుద్ధరహస్యములను ధర్మయుద్ధరహస్యములను నెఱిఁగించిరి. కాని రఘువు ధర్మయుద్ధమునందె యాసక్తిగలనాఁడయ్యెను. భూమి విశేషముగఁ పంటలు పండెను. అన్నివిధములచేత భూమి కొత్తదైనట్లు కనఁబడెను. ఆహ్లాదము కలిగించుటచేతఁ జంద్రుఁడును దపియించుటచేతఁ దపనుఁడును, సార్థకనామధేయులైనట్లు ప్రకృతి జనరంజనముచేత రఘువుశబ్దము సార్థకముచేసెను. ఆతఁడాకర్ణాంత విశాలలోచనుఁడైనను శాస్త్ర మనియెడు విశేషలోచనముఁగూడ గలవాఁడగుటచే గంటికగపడు బాహ్యావస్తువులనె గాక కన్నుల కగపడని సూక్ష్మవిషయములం గూడఁ దెలిసికొనఁజాలెను లోబఁడినరాజుల నాదరించియుఁ బగ సాధించిన సామంతుల నణఁచియు నతఁడు రాజ్యము జక్కఁబెట్టుకొను నప్పటికి శరత్కాలము మాసన్న మయ్యెను. వర్షకాలము సమాప్తమగుటచే వానలు వెనుకబట్టెను. అంతకుమున్ను బురదలై దుర్గమములైన మార్గములు తీవ్రమైన శరత్కాలపు టెండ చే నెండి ప్రయాణసులభము లయ్యెను. ఆయెండకుఁ దోడుగ రఘు మహారాజుయొక్కదండయాత్రాసంబంధము లైన పరితాపపుటెండలు గూడ దిక్కుల వ్యాపించెను. వర్షకాలమం దాకాశమున వ్యాపింపజేసిన తనధనుస్సు నిందుఁ డుపసంహారము జేసెను. ఇందుధనుస్సు కన

బడుట మానినతోడనె రఘువు దిగ్విజయమునిమిత్తము తనధనుస్సును నెత్తెను. పాడిపంటలు పెంపుచేయుటకై యిందుఁడు తనధనుస్సు వ్యాపింపజేయుట చేతను దుష్టజనదండన మొనర్చి భూమి నిష్కంటకముగాఁ జేయుటకై రఘువు తనధనుస్సు నెత్తుటచేతను భూమి దేవేంద్రాజేందులచేత మిక్కిలి సుఖపడెను. చల్లదనమును వెదజల్లుచున్న యాశరత్కాలచంద్రమండలమును దయారసమును జిలుకునట్టి యారాజచంద్రుని మొగమును జనులు సమానానందముతోఁ జూచి తనిసిరి. దిగ్విజయమువలనఁ గలిగిన యారఘుకీర్తినదులలోఁ దెల్లదామరగమియై రాజహంసల గుంపై యాకాశమున నక్షత్రమాలయై పండువెన్నెలయై ప్రకాశించెను. ఆబాలగోపాలముచేత వినుతింపఁబడుచున్న యారఘుమహారాజుకీర్తిని జెఱుకుతోటలలో గడలనీడలఁ గూర్చుండి పంటకాపులకూతులు విలాసముగాఁ బాడ జొచ్చిరి. ఆశరత్కాలమం దగస్త్యుఁడుదయించెను. అతఁడు పొడగట్టినతోడనే నదులుబురద విడిచి తేటనీరు గలవయ్యెను. ఆసమయమున శత్రురాజుల హృదయములు పరాభవశంకచే మలినము లయ్యెను. ఆశరత్కాలమున నీటిగట్లఁ గోరాడుచున్న మహావృషభములు శత్రుమండలముపై నరిగినరఘువువలె విజృంభించి యుండెను. ఏరులు కాలినడక నేగుటకు దగుపాటిరేవులు గలిగి యుండుటచే నతనిదండయాత్రసుల భమయ్యెను. అతఁడుశాస్త్రప్రకార మగ్నిని సేవించి చతురంగములం గూర్చుకొని దిగ్విజయయాత్రార్థము బయలుదేరెను. అతఁడు బయలుదేఱునపుడు పురమందలి పెద్దముత్తయిదువులు మంగళాధ్యక్షముగ నతనిమోఁదఁ దెల్లనిపేలాలు జల్లిరి. అటుల చల్లుటచేత క్షీరసాగరమథనకాలమున నమృతబిందువులచేఁ దడుపఁబడిన నారాయణుఁడువలె నతఁడు శోభించెను. మహేంద్రతుల్యుఁడైన యారాజు ముందుగా దూర్పుదిక్కుపై నరిగెను. గాలిచే గదలెడు జెక్కెములు శత్రురాజు

లను బెవరించునటులుండెను. రథములు నడుటజేత నెగిసినదుమ్ము గ గనమునవ్యాపించుటచే నాకాశము భూమివలె నుండెను. కాఱుమబ్బు లవలె నుండు మదపుటేనుఁగులతో నిండియుండుటచే భూమి యాకాశ మువలె నుండెను. మొట్టమొదట నతని పరితాపము నడచెను. తరు వాత సైన్యఘోషము నడచెను. దాని వెనుక మట్టిమనూకము నడ చెను. అనంతరము రథములు మొదలగు బలములు నడచెను. తక్కి న రాజుల చతురంగబలములట్లుగాక రఘుమహారాజుయొక్కబల మొ విధముగ నక్కజమై నాలుగువిధములను నడచెను. అతఁడు తన దిగ్వి జయయాత్రయందు నట్టి యెడారులలోఁ దియ్యనినీరు పుట్టించెను. నదులను నావలచేఁ దాటెను. అడవుల నణఁకించి దేశము వెల్లడిచే సెను. అతఁడు ముందు నడచుచుండఁగా నాగొప్పసేన యతనివెంట ననుసరించి తూర్పుముఖముగఁబోయెను. అది చూడ దన వెనుక గం గానదివచ్చుచుండ ముందు జనుచున్న భగీరథుఁడు వలె శోభిల్లెను.

ఇట్లు తూర్పుదిక్కున నున్న నాడుల నెన్నో జయించి యతఁ డు తాడితోఁటలతో నిండియున్న తూర్పు సముద్రతీరముఁ జేరెను. నదీపరివాహముచేత గొప్పవృక్షములు కూలిపోవుచుండ చిన్నదైన నీ టిప్రబ్బలి నిర్మూలముగాకుండ నిలిచినటుల గొప్పమహారాజులనేకులు రఘువుచేఁ బడి కూలుచుండ బ్రహ్మదేశస్థులైన రాజులతనికి నమస్క రించి యాత్మసంరక్షణము చేసికొనిరి. వంగదేశపురాజులు తమయో డలబలముతో నతనినిఁ దాకిరి. కాని వారి నవలీలగ నతఁడు జయిం చి గంగానదీద్వీపములలో ననేక జయస్తంభములు నాటెను. వంగభూ పాలుర నతఁడు మొదట రాజ్యమునుండి తొలగించి వరిమొక్కలను మొదట బెల్లగించి మరల నాటినట్లు కరుణించి వారిని మరల రాజ్య పరితిష్టితులం జేసెను. అనంతర మతఁడు మదపుటేనుఁగుల వంతెన నిర్మించి కపిశానదినిఁ దాటి యుత్కలదేశస్థులు తనకుఁ దారిఁ జూప

కళింగదేశము చేరెను. కళింగరాజు మితిమీరిన యేనుఁగుల దండుతో రఘువు నెదిరించెను. కాని యాతనినోడించి రఘువే జయము గాంచెను. రఘుమహారాజుయొక్క సైనికులు తమలపాకులతో దమకు నెలవు లేర్పరచుకొని శత్రివుల కీర్తిని బీల్చినట్లె కావలసినంత కొబ్బరి కల్లు ద్రాగిరి. ఆరఘుమహారాజు కళింగమహారాజును బట్టుకొని కరుణించి విడిచి యతనిరాజ్యము నపహరింపక సంపదమాత్రి ఘపహరించెను. పిమ్మట నతఁడు పోకతోటలతో నిండిన సముద్రితీరమువెంట నరిగి దక్షిణదేశము చేరెను. అచ్చట నతని యేనుఁగులు సైనికులు కావేరీ నదియందు యథేచ్ఛముగ జలక్రీడ సల్పి దానిం గలఁచివైవ నది తదంగరాగముచే మలినమయ్యెను. అనంతర మాదేశమాక్రమించి యతఁడు మిరియపు చెట్లతో నిండిన మలయాద్రి కరిగెను. ఏలకులతలతోడను మంచిగంధపు చెట్లతోడను నిండిన యామలయాద్రిని బాసి యారాజు పాండ్యదేశముచేరి యేరాజు ప్రతాపమునకు వెరచి సూర్యుఁడు సయితము మంద తేజముతో సంచరించునో యాపాండ్యరాజు నవలీలగ జయించెను. పాండ్యరాజు సామంతులతోఁ గలిసి తామ్రిపర్ణినదీసాగరసంగమంబునఁ దమపెద్దలనాఁటి నుండియు సంగ్రహింపఁబడిన కట్టాణిముత్యాలరాసులు తమయశస్సు నిచ్చినట్లె రఘుమహారాజు కర్పించి సంధిజేసికొనిరి. పిమ్మట నతఁడు భూదేవి పాలిండ్లవలె నొప్పిన మలయదర్దుర పర్వతములను దాఁటి మహిదేవి కటిమండలమువలె నున్న సహ్యపర్వతమునెక్కి సుఖించి యవ్వల బశ్చిమదిశాభిముఖుఁడయ్యెను. పూర్వకాలమున సముద్రము సహ్యపర్వతమునంటియుండఁగా భార్గవరాముఁడాసముద్రమును దూరమునకుఁ దఱిమి వైచెను. పర్వతమునకు సముద్రమునకు నడుమ రఘువు సైన్యములు విడిసియుండుటచే సహ్యపర్వతపార్శ్వములనుండిన జనులు సముద్రముమరలవచ్చి యాక్రమించుకొనెనో యని శంకించిరి. కే

రళస్త్రీలు రఘువుయొక్కదాడిజూచి వెఱగంది నగలు పెట్టుకొనుట మానిరి. అలంకారములు లేనివాడి ముంగురులకు రఘువుయొక్కపై న్యములు నడచుట వలన లేచిన ధూళి యెట్టిచూర్ణమై యొక వింత యందమును దెచ్చెను. మురళానదీవాయువులచేత రేగిన మొగలిపూ దుమారము రఘుసైనికులయొక్క కవచములపైఁబడి బుక్కాచల్లిన ట్లయ్యెను. ఆవిధముగ నరిగి యతఁడు పశ్చిమ దిక్కంతయు జయించె ను. పశ్చిమదేశమందలి త్రికూటపర్వతము రఘుమహారాజుయొక్క మదపుటేనుఁగుల దంతపరిహారములు గల దగుటచే నతఁడు కట్టించిన జయస్థంభమువలె నుండెను. అనంతరము రఘువు పరమయోగి జ్ఞాన వైభవము చేత నింద్రియములను జయించు నట్టుల బలసంప దచేఁ బారసీకదేశమును జయించుటకయి మెట్టదారినిఁ బయనమై వెళ్ళెను. గుట్టుపుసేనలె పరిధానముగఁ గలపారసీక రాజులకును రఘు వునకును సంకులసమరమయ్యెను. ఆయశ్వముల డెక్కలచే రేగినదు మ్ములో యోధుల మొగములు కనఁబడమి ధనుష్టంకారముచేతనె పరి తియోధులున్నట్టు తెలిసికొనవలసి వచ్చెను. గడ్డములు మీసములు గల పారసీకులతలలు రఘుమహారాజు బల్లెములతో దుంపన వియీ గలతో గూడిన తేనెపట్లవలె నుండెను. హతశేషులైన పారసీకులు బొమిడికములుతీసి రఘువును శరణుజొచ్చిరి. శరణాగత వత్సలుఁడైన రఘువు వారికభయపరిదానమిచ్చి రక్షించెను. మహాత్ములకోపము దండపరిణామములతో నుపశమించునుగదా. యుద్ధానంతరమున రఘు వుయొక్క సైనికులు దారిపొదరిండ్లలో దోలు కంబళ్ళపఱచుకొ ని గూర్చుండి దారిసారాయిదారిగి యుద్ధశ్రమముఁ బోఁగొట్టుకొని రి. అనంతరము రఘువుత్తరదిక్కున కరుగఁదలఁచి సింధునదీతీరముఁ జేరెను. అచ్చట హూణరాజు లతని నెదిరించినందున వారినిజయించి వారియంగనల మొగములకు వికాసము తగ్గించెను. కాంభోజరాజులు

రఘువుదాడి కాగలేక విసర్రములయి మిక్కిలి యున్న తములయిన గు
ఱ్ఱములను, బంగారుముద్దలను దెచ్చియతనికి కానుకలిచ్చిరి. అ
చ్చటనుండి యానరపాలుఁడు గుఱ్ఱపుదళము దీసికొని హిమవత్పర్వత
శృంగముల నెక్కెను. భటులకోలాహలములచే సింహములకు నిలయ
మ్మైన హిమాలయగుహలు పరిత్యజ్యను లిచ్చెను. మందాకినీనదీ
తరంగములతుంపురులతోఁగలసి వెదురుపొదలలోఁ బూటి శ్రాన్తి వ్య
గానము సేయుచు మలయమారుతము స్వసైన్యమును మహారాజును
స్పృశించి యతని కానందమిచ్చెను. సురపొన్న చెట్లనీడలను కస్తూరి
మృగములు పండుకొని లేచినరాతిబండలపై విశ్రమించి రఘువుసైని
కులు పరమానందమునొందిరి. ఆపర్వతముమీఁద విడిసిన రఘుమహా
రాజునకు రాత్రులు జ్యోతిష్మతీలతలు స్వయముగ వెలిఁగి యేనుఁగు
మెడగొలుసులలోఁ బ్రతిఫలించి చమురులేనిదీపములై యంధకారము
ను బాపెను. ఆపర్వతమునీఁద రఘుమహారాజునకు నుత్సవసంకేతు
లను కొండజాతిజనులకును, ఘోరయుద్ధముజరిగెను. ఆయాటవికులు
విసరినరాళ్ళయొక్కయు గుదియలయొక్కయు రాపిడిచేత నిప్పులు
జనించెను. అదివఱ కెన్నఁడుఁ బరాజయ మెఱుఁగని యాయాటవి
కులు కొత్తగా నోడిపోవుటచే రఘువుప్రాక్రమము నిరుపమానమని
తెలిసికొని కిన్నరు లాయనయశఃపరిబంధమును గానము జేసిరి. ఆ
యాటవికులు పరాజితులైసపిదప రఘువునకు వెలలేని కానుకలఁదెచ్చి
యిచ్చిరి. ఆకానికలవలన హిమంతుఁ డెంతసంపన్నుఁడో రఘు వెఱిఁ
గెను. రఘు వెంతబలాఢ్యుఁడో హిమవంతుఁడు తెలిసికొనెను. అనం
తర మతఁడు కైలాసపర్వతమునీఁదికి వెళ్ళదలఁచెను. కాని పూర్వము
రావణుఁడు దానిని గెలుచుటచేత నొకఁడు గెలిచినదానిని మరల పట్ట
దలఁచుట హాస్యాస్పదమని భావించి దానిని పట్టుకొనక క్రిందికిదిగి
ప్రాగ్జ్యోతిషాధీశునిమీఁది కరిగెను. సైనికులరాకవలన రేఁగినదుమార

ముఁ జూచియె యతఁడు కంపించి వినమ్రిఁ డయ్యెను.

వీరులకు వీరుండైనయారఘువు పిమ్మట కామరూపదేశముపై దండెత్తెను. ఏయేనుఁగులచేత నాకామరూపదేశాధీశ్వరుఁడు తనపగతు అ నెల్ల గెలిచి బలాఢ్యుఁడని పేరువడసెనో యామత్తేభములను రఘువునకుఁ గానికగనిచ్చి యతఁడు లోఁబడి రఘువుయొక్క పాదములను బంగారుపీఠపైఁబెట్టి దేవతాపాదములనట్లు పుష్పములకు బదులుగ రత్నములఁబెట్టి పూజించెను. ఇట్లు దిగ్విజయముచేసి రఘు వెల్లరాజులను జయించి భూమి కేకచ్ఛత్రాధిపతియై రాజధానికి మరల సర్వధనదక్షిణగల విశ్వజిద్యాగమును జేసెను. మహాత్ములు ధనము సంపాదించుట దానముకొఱకేగదా! ఆయజ్ఞము ముగిసిన పిదప మున్ను దిగ్విజయములోఁ దనకోడి తనసేనలోఁజేరి తనవెంట వచ్చినరాజులనెల్ల సత్కరించి చిరవియోగముచేత బాధపడుచున్న వారిభార్యలకడకు వారిని బంపెను. ఆనృపు లందఱు ననేకశుభలక్షణ లక్షితమైన రఘువు పాదయుగంబునకు మ్రొక్కి స్వదేశములకు మరలిరి.

విశ్వజిత్తను యజ్ఞమునందు రఘుమహారాజు సమస్తధనము బ్రాహ్మణులకు దానముచేసి యుండఁగా గురుదక్షిణనిమిత్తము సొమ్మ కావలసి వరతంతుమహాముని శిష్యుఁడైన కౌత్సుఁ డనువాఁడు మిక్కిలి యాసపడి యతనికడకు వచ్చెను. బంగారమంతయు దాన ముగ నిచ్చివేయుటచేత రాజు మంటిమూఁకుడులో నర్ఘ్యపాద్య ములంబెట్టికొని యెదురుగాఁబోయి యామునికుమారుని నెదుర్కొని గారవించి తీసికొనివచ్చి యుచితాసనముమీఁదఁ గూర్చుండఁబెట్టి యిట్లుపలుకరించెను. "ఓకుశాగ్రిబుద్ధీ! సూర్యునివలన లోకము చైతన్యము బొందినట్లు నీవేమహాత్మునివలన జ్ఞానోపదేశముఁ బొంది తివో యామహాత్ముఁడు మంత్రకర్తయైన ఋషులలో నగ్రిగణ్యుఁడు.

నీగురువు కుశలముగ నున్నాఁడా? అంతఃకరణశుద్ధిగ మనోవాక్కా
యకర్మములచేత నేతపస్సు నీగురువు చేయుచున్నాఁడో యేతపస్సు
మహేంద్రునకు సయితము మహాభయముగలిగించునో, యాతపస్సు
శాపాదులచే వ్యయముగాకుండ నంతరాయములు లేకుండ వర్ధిల్లు
చున్నదిగాదా! మీరు కాలువలు గట్టియు పాదులు చేసియు నీరు
వోసియు బిడ్డలకంటె నెక్కుడుగాఁ బెంచిన యాశ్రమవృక్షములు
మహావాయుభీతి మొదలగు నరిష్టములులేక చల్లనినీడ నిచ్చుచు వర్ధి
ల్లుచున్నవా? మీస్నానపానములకు మీపితృతర్పణమునకు సుపయో
గించునట్టి జలములు పరిశుద్ధములై మీకు సేవ్యములగుచున్నవికదా!
తమయనుష్ఠానములకు నుపయోగపడు దర్భలను మేయుచున్నను
వాత్సల్యముచేత నదలింపక యేలేడిపిల్లలను మహామునులుతమతొడల
మీఁదనే గూర్చుండఁబెట్టికొనుచుందురో యాహరిణశింభకములకు
సేమమెకదా? వనములలోఁ దమంతట తామే పుట్టిపెరిగి మీకుదేహ
సంరక్షణమునకు సాధనములై వేళకువచ్చు నతిథులకు నన్నపరిదాన
ముచేయుట కనువులై యుండెడు నివ్వరిధాన్యములను జుట్టుపక్కల
నుండు పల్లియలనుండి పశువులువచ్చి మేసిపోవుట లేదుకదా? మీ
గురువు నీయందుఁ బ్రసన్నుఁడై నీకు సకలవిద్యలు నేర్పి గృహస్థా
శ్రమము స్వీకరించుటకు నీకనుజ్ఞ నిచ్చెనా? నీవువచ్చుట మాకు
సంతోషమె కాని వచ్చినంతమాత్రముచేతనె నేను సంతుష్టిఁజెందను.
నీవు నీగురువు పంపఁగా వచ్చితివా? లేక స్వార్థమునిమిత్తము వచ్చి
తివా? నీకోర్కెయేమో తెలియఁజేసిన యెడల నీమనోరథము దీర్చి
కృతార్థుఁడ నయ్యెదను."

మిక్కిలి యుదారములైన యారఘువుయొక్క పలుకులువిని
కౌత్సుఁడు తననిమిత్త మర్ఘ్యపాద్యములు పెట్టితెచ్చిన మంటిమూఁకు
డువల్లనె రఘువు నిర్ధనుఁడై యుండినాఁడని తెలిసికొని తనకోర్కె

సిద్ధించునను నాస విడిచి యారాజుతో నిట్లనియె "రాజా! సూర్యుఁడు వెలుఁగు చుండగాఁ జీకటి యెట్లుండును? నీవేలుచుండఁగా మాకొకకీడు సంభవించునే. నీయనుగ్రహమువలన సుఖించుచున్నాము. ఓమహారాజా! అతిథులయెడ మీవంశస్థులకుఁ గలభక్తి యిట్టిదని చెప్పరాదు. ఆవిషయమున నీవంశస్థు లందఱికంటె నీవధికుఁడవు. అయినను నేననువుగాని సమయమున వచ్చితినని విచారించుచున్నావు. నీవు సకలైశ్వర్య సంపన్నుఁడవయ్యు యజ్ఞమునందు యాచకులకు దానముజేసి పేదవాఁడవైతివి. దానముచేతఁ బేడఱికము దెచ్చుకొనుట శ్లాఘాపాత్రముకదా! దేవతలెల్లఁ దనలోనియమృతమును ద్రాగి వేయుటచే క్షీణుఁడైన చంద్రుఁడు వృద్ధి చందుదినికంటె పరిశంసనీయుఁడుకాఁడా? నేను గురుదక్షిణార్థినై వచ్చియుంటిని. నాకోరిక నీవలన సఫలముగాదు. కావున నేను మఱియొకనిని యాచించెదను. కడుపులోనిజలమెల్ల వానఁగాఁ గురిసిన మేఘమును మబ్బులనే నమ్ముకొనియుండు చాతకపక్షి సయితము కోరదు కదా. ఇంక నీకు శుభమగుఁగాక! నేనుపోయి వచ్చెదను." అని పలికి వెడలిపోవుచున్న మునికుమారుని రఘుమహారాజు నిలిపి "యో పండితుఁడా! నీగురువునకు నీవేమి యీయవలెను? అదియెంత" యని యడిగెను. అడుగుటయు బ్రాహ్మణపక్షపాతియు వర్ణాశ్రమ ధర్మపరిపాలకుఁడునైన యారాజుతో మునికుమారుఁ డిట్లనియె "నాగురువు నాకు విద్యలనెల్ల నేర్పినతరువాత మీకేమిగురుదక్షిణ కావలయునని యాయనను నేనడిగితిని. నీవుచేసిన చిరశుశ్రూషచేతనె నేను సంతసించితిని. నాకు వేరుగ గురుదక్షిణ నీవీయనక్కఱలే"దని చూగురువానతిచ్చెను. దక్షిణ పుచ్చుకొనకతప్పదని బహువిధములచేత నేను గురువును బలవంతపెట్టితిని. నానిర్బంధమునకాయన కోపించి నేను నీకు పదునాలుగు విద్యలు నేర్పితిని. విద్యకొకకోటి రూకలచొప్పున నాకు

నీవు పదునాలుగుకోట్ల సువర్ణము లిమ్మని యతఁ డానతిచ్చెను. అధన మార్జించుటకై నేను నీకడకు వచ్చితిని. నీచేత్రిలో మంటిమూఁకుఁ చూఁడగానె నాయాస లడుగంటినవి. దానములచేత నీవు సంపదల నెల్ల గోల్పోయి పరిభవను పేసుతోమాత్రిముంటివి. అట్టినిన్ను నే నిబ్బందిపెట్టుట మంచిదికాదు. నాకు కావలసిన మొత్తమూ మిక్కిలి గొప్పది" ఇట్లు కౌత్సుఁడు విన్నవింప రఘువాతని కిట్లనియె. "వేద పారగుఁడైన బ్రాహ్మణుఁడు గురుదక్షిణార్థియై రఘువుకడకువచ్చి మనోరథసిద్ధిఁ గాంచలేఁ వెళ్లిపో యినాఁడను నప్రతిష్ట నాకిదివఱకెన్నఁ డును లేదు. ఇప్పుడు నీవది కొఱ్ఱత్తగాఁ దెచ్చిపెట్టవద్దు. నాయజ్ఞ వాటము నందు వెలుఁగుచున్న మూఁడగ్నులకుఁ దోడుగ నాలుగవయగ్నివై ధెండుమూఁడుదినము లిచ్చటనుండుము. ఇంతలో నీకోరిక నేనుఫలిం పఁ జేసెదను." అనవుడు సరేయని మాబ్రహ్మచారి యొడంబడెను. రఘుమహారాజు ధనము సంపాదించుట కుపాయమువెదకఁజొచ్చెను. తీయఁగలిగినంతసొమ్ము భూమిలోనుండి యిదివఱకె తీయుటచేత నిఁక సాధ్యముకాదని కుబేరునియొద్దనుండి ధనము తీయ సంకల్పించెను.

వాయుసఖుఁడైన మేఘునకు నంతరిక్షమువిూఁదను సముద్ర ములమీఁదను బర్వతములమీఁదను సంచరించుట కెట్టియను వున్నదో వసిష్ఠమంత్రి పరిభావముచేత రఘువుయొక్క రథమునకుఁగూడ నాకా శగమనముఁ జేయుటకు సముద్రములమీఁద నడచుటకుఁ బర్వతముల మీఁదఁ బోవుటకు శక్తికలదు. అట్టిరథము నాయత్తము చేయించి యారాజు దానిలో సకలశస్త్రములంబెట్టి పరిదోషకాలమున నాపథ ముఁజేరి యారాత్రి యచ్చటనె నిద్రించెను. రఘువువంటి మహావీరుఁ డు తనమీఁదికి యుద్ధమునకు వచ్చుచున్నాఁడని విని కుబేరుఁడు భయ పడి తెల్లవాఱుజామున నారాజుయొక్క ధనాగారములో బంగారు వాన గురియించెను. ఆవార్త కోశాధిపతులు రాజున కెఱిఁగించిరి. రా

జక్కఁజికిఁబోయి చూచి వజ్రాయుధపు దెబ్బకుఁ దెగిపడిన మేరుపర్వ తపుముక్కవలె నున్న యాబంగారురాశిఁ జూచి యది కుబేరుఁడే యిచ్చినట్లు తెలిసికొని కౌత్సునిబిలిచి యాధనమంతయుఁ దీసికొని పొమ్మనికోరెను. తనగురువున కీయవలసినది పదునాలుగుకోట్ల సువర్ణ ములే గావున నంతకంటె నొకగవ్వయైనఁ దానెక్కువ పుచ్చుకొననని కౌత్సుఁడు పలికెను. యాచకులనిమిత్తము సంపాదించిన సువర్ణములో నొకతృణమైన నుంచుకొననని రఘువువచించెను. ఆముని యొక్కయు నారాజుయొక్కయు నిస్పృహతకు నయోధ్యాపురవాసు లందఱు నత్యంతాశ్చర్యసంతోషముల నొందిరి. ఎట్టకేలకు రాజుపట్టె నెగ్గెను నూఱులొట్టిపిట్టలమీఁదనునూఱుకంచరగాడిదలమీఁదను బంగారము వైచి రాజు కౌత్సునియాశ్రమమునకుఁబంపెను. మునికుమారుఁడు పయ నమగునప్పుడు వినమ్రుఁడైనరాజును జేతితో స్పృశించి యిట్లనియె. "భూమీశుఁడవైన నీకుఁ గావలసిన యెల్లవస్తువులను భూమియిచ్చు టయాశ్చర్యముకాదు. ఆకాశముగూడ నీవుకోరునట్లు గనకవర్షముఁ గురియుట మహాద్భుతము. నీకెట్టిదీవనల సీయవలయునో మాకుఁదోచ కున్నది. రాజ్యము రథగజతురగాదులు నీకిదివఱకే యున్నవి. అవి లభించుఁగాక యని యాశీర్వదించితిమా పునరుక్తిదోషము పట్టును. కావున నీకిదివఱకు లేనిది పడయుము. అనఁగా నీతండ్రి సద్గుణవం తుని నిన్నుఁ గన్నట్లే నిన్నుఁబోలిన కుమారునిఁ గనుము. అని పలికి మునికుమారుఁడు గురువుకడకుఁ బోయెను. అనంతరము కొంతకాలమునకు రఘువునకు నందనుఁ డుదయించెను. బ్రహ్మ ముహూర్తమందు రఘువున కాకుమారుఁడు జనియించుట చేత నతనికి బ్రిహ్మదేవుని పేరు పెట్టుఁ దలఁచి యజుఁ డని నామకరణము చేసెను. దీపమునుండి దీపముపుట్టినట్లు సరిగా నాకు మారుఁడు రఘువునుబోలి యుదయించెను. అదే తేజము. అదేరూప

ము. అదే యాకారము. అదే గాంభీర్యము. అతఁడు గురువులన సకలవిద్యలు నేర్చి నింపుజవ్వనమును పాపింది మనోహరాకారుఁడై యువరాజయ్యెను. ఆకాలమున విదర్భ నేలుచుండిన భోజుఁడు తన చెల్లెలగు యింపుమతీదేవికి వివాహముచేయఁదలంచి రఘుసందనుఁడైన యజుని రావించుకొఱకు స్వయంవరము గల్పించెను. కుమారుఁడు వివాహయోగ్యుఁడగుటచేతను. సంబంధను శ్లాఘ్యమైనదగుటచేతను రఘువుకొంతసైన్యము తోడిచ్చి కుమారుని విదర్భకంపెను. మార్గమధ్యమున నతనికి సమస్తోపభోగములు జరిగెను. వనవాసులు తెచ్చియిచ్చిన కానికలు నాగరకు లిచ్చిన కానికలన్నియు యతని కత్యంతప్రీతి గల్పించెను. అజుఁడు నిరంతరప్రయాణములుచేసి నర్మదానదీతీరముంజేరి యచ్చట విడిసి మందమారుతమును సేవించి ససైన్యముగ బడలికదీర్చుకొనియెను. అజుఁడు నీటిదరిని నిలిచి చూచుచుండఁగా నీటిలో నొకచోట తుమ్మెదలు గుమిగూడి జుమ్మని నాదము చేయుచుండెను. అచ్చోట నొకమదపుటేనుఁగు జలములో మునిఁగియుండుటంజేసి యామదగంధలోభమునఁ దుమ్మెదలచ్చటఁ జేరెను. అంతట మదపుటేనుఁగు నీటితోనుండి లేచి వెలుపలకు వచ్చెను. అమత్తమాతంగము తొండమునుజాఁపుచు ముడుచుచుభయంకరముగ ఘీంకారము సేయుచు నదీతరంగములను దొండముతోఁ గొట్టుచు నేరువిడిచి యొడ్డునకు వచ్చెను. అదిగట్టెక్కి యజుసియొక్క గాంభీర్య గజములను జూచినతోడనె నీటిలో నుండుటవలనఁ గొంచె ముపశమించిన దానిమదము మరలఁ బెచ్చుపెరిగెను. దాని జూచియు నేడాకుల యరటిచెట్టు తావివంటి తావిగల దాని మదము నాఘ్రాణించియు దండులోని యేనుఁగులు జడిసి మావటీండ్రికు లొంగక పెడమొగము పెట్టెను. ఏనుఁగు లట్లగుటచేత గుట్టములు కట్టుతాళ్ళు తెంచుకొని పాఱిపోయెను. రథములు భగ్నము

లయ్యెను. బంట్లు నానావిధములఁ బరుగెత్తిరి. స్త్రీలను రక్షించుటకు యోధులు పర్యత్నించిరి. అది విజృంభించి యజునిమీఁదికి వెళ్ళెను యుద్ధములోఁ దప్ప మఱొకప్పుడేనుఁగును జంపఁగూడదని ధర్మశాస్త్ర వాక్యము వినియుండుటచే నజుఁడు దానిం గూల్పనొల్లక విల్లెత్తి నారి పూర్ణముగాఁ దివియక కొంచెములాగి యొక బాణము దానికుంభస్థల మున వాటనేసెను. ఆదెబ్బ తగిలినతోడనె యది యేనుఁగురూపము విడిచి ధగధగలాడెడు దేహము ధరించి యాకాశగమనము గలిగి సై న్యము నాశ్చర్యసముముద్రిన ముంచెను. అంతట నజునిమీఁద పుష్ప వృష్టి గురిసెను. దివ్యరూపము దాల్చినయాపురుషుఁడు రాజకుమా రున కిట్లనియె. "అయ్యా! నేను గంధర్వుఁడను, నాతండ్రి గంధర్వ పతి యైన ప్రియదర్శనుఁడు. నా పేరు ప్రియంవదుఁడు నేను మిక్కిలి గర్వించి మతంగమహాముని నిందిర స్కరించుటచే నతఁడు మదపుటేనుఁగు గమ్మని నాకు శా పమిచ్చెను. పశ్చాత్తాపమునొంది నేను వేఁడికొనఁగా ముని నాయంద నగ్రహించి దయాళువయ్యెను. జల మగ్నిహోత్రమును గాని యెం డనుగాని స్పృశించుటచే వేఁడియగును; కానియది సహజముగ చల్ల నిదెకదా! ఇక్ష్వాకువంశస్థుఁడైన యజుఁడు బాణముతో నీకుంభస్థలము బ్రద్దలుచేసినపుడు నీకు శాపమోక్షణమగునని యాముని యానతిచ్చెను. నాఁడు మొదలుకొని నేనునీకర్శన మపేక్షించి యుంటిని. నేఁటికినీదయ వసనాకు శాపవిమోక్షణమయ్యెను. నేనునీకు ప్రత్యుపకారము సేయక పోతినా నేఁ నాతోఁటిభావ మొదుట వ్యర్థమగును. నాకడ స మ్మోహనాస్త్రము కలదు. దానిప్రయోగోపసంహారమంత్రములు నేనెఱుఁగుదును. అది గంధర్వదేవతాకమైన శస్త్రము. అదిప్రయోగిం చినయెడల యుద్ధములో జయము కరతలామలకము. శత్రుబాణప్ర హారములు నీకుఁదగులవు. గజరూపమునన్నపుడు నీవున్నగొట్టినను

నాకది యుపకారమెయ్యైనది. నాప్రార్థనము నీవు నిరాకరింపవలదు." అతనివేఁడికోలు నంగీకరించి రఘుకుమారుఁడు పవిత్రమైన నర్మదాజలమును జేతఁబట్టికొని యాచమనముజేసి యుత్తరదిక్కుగాఁదిరిగి పిఱియంవదునినలన సమంత్రకముగ సమ్మోహనాస్త్రము నుపదేశము పొందెను. తలవని తలంపుగ దైవయోగంబున నిట్లు రాఘవగంధర్వులకు మైత్రిగలిగెను. గంధర్వుఁడు మనోహరమైన కుబేరుని యుద్యానవనమున కరిగెను. రాఘవుఁడు విదర్భపురమునకుఁ జనియెను. అజుఁడు వచ్చినవార్తవిని విదర్భరాజతని నెదురొక్కని సగౌరవముగఁ దోడితెచ్చెను. భోజుఁడు రాఘవునకు సకలోపచారములు చేసి తనయింట విడియించెను. ఆయుపచారములు చూచి రాఘవుఁడే గృహాయజమానుఁడుగను భోజుఁడే యతిథిగను దోఁచుచున్నాఁడని విదర్భజనులు తలంచిరి. మంగళాలంకారములు చేసిన యాబసలో నజుఁడు పరివేశించి యింపుమతిమోఁద తనచిత్తము నిలుచుటం జేసి చాలసేపటివఱకు నిద్రిరాక యెట్టకేలకు నిదురించి తెల్లవాఱుజామున సమానవయస్కులైన వందిమాగధవైతాళికుల స్తుతులవలనను మేలుకొలుపుల వలనను మేలుకాంచి కాల్యకృత్యములం దీర్చికొనియెను.

అజమహారాజు.

అజుఁడు స్వయంవరము జరుగుచోటికిఁ బోయి చూచునప్పటికి రాజకుమారు లందఱు మిక్కిలి యున్నతములైన మంచెలపై నమర్పఁబడిన సింహాసనములమీఁదఁ గూర్చుండి విమానము లధిరో

హించిన దేవతలువలె శోభించుచుండిరి. రతీదేవి ప్రార్థనమువలన జాలిపడి సాకారుఁడగు మన్మథుని మరల సృజించెనో యన్నట్లు వెల యుచున్న రఘునందుఁనిఁ జూచి రాజకుమారులు తప్పక యిందు మతీదేవి యీతనినెవరించునని యామెయెడ నాస వదలుకొనిరి. సింహపుబిల్ల మహోన్నతమైనపర్వతమెక్కినట్లు రఘుకుమారుఁడు భోజరాజు చూపిన మెట్లదారిని మంచెయెక్కి పఱచిన రత్నకంబళ ముల మీఁద నమర్పఁబడిన సింహాసన మధిరోహించి నెమలిపై నెక్కిన కుమారస్వామివలె శోభిల్లుచుండెను. అర్హములైన మహాస నములమీఁద గూర్చుండిన యారాజకుమారపుంగవుల నడుమ కల్ప వృక్షములనడుమ శోభిల్లు పారిజాతమువలె రఘుసూనుఁడు భాసిల్లు చుండెను. మవపుటేనుఁగు కనఁబడఁగానె తుమ్మెదలు మకరందభరిత ములైన పుష్పములనువిడచి యాయేనుఁగుదెస బరుగెత్తినట్లు పౌరజను లదృష్టులు రఘుకుమారుఁడు రాఁగానే తక్కినరాజకుమారులమీఁద నుండి యతనిమీఁదికిఁ బ్రసరించెను. అనంతరము వంశవృత్తముల నెఱిఁగిన వందిమాగధులు సూర్యచంద్రివంశపురాజులను క్రీవారము జేసిరి. తనసౌరభము నలుదెసల వ్యాపించునట్లు కృష్ణాగరు వెలిగింపఁ బడెను. ఆకళ్యాణసమయమున బహుతూర్యారావములు చెలఁగెను. శంఖధ్వని మిన్నుముట్టెను. ఆధ్వని విని నగరోపకంఠమున నున్న యుద్యానవనములోని నెమిళ్ళు నభమున నుఱుము లుఱుముచున్నవని భ్రమఁజెంది నృత్యము చేయసాగెను. ఇందుమతీదేవి పెండ్లికూఁతురై సకలాలంకారశోభగల పరివారము చుట్టుఁగొలువ నొకపల్లకియెక్కి మంచెలమీఁద రాజకుమారుల పీఠములనడుమ నున్నమార్గమునఁ బోవఁజొచ్చెను. అప్పుడురాజకుమారు లందఱియొక్కకన్నులామెపై బడెను. వారిశరీరములుమాత్రము గద్దియలపైనుండెను. కాని మనస్సు లామెయందు లగ్నములైపోయెను. ఆయిందుమతిని జూడఁగానె

రాజకుమారులమనంబులలో నెనో్న కోర్కెలుదయించెను. వసంత లక్ష్మీసమాగమమునుగెంజిగురుటాకులుదెలియఁజేసినటులనానావిధశృం గారచేష్టలు వారికోరికలను సూచించెను. ఒకరాజకుమారుఁడుకాఁడ రెండు చేతులం బట్టికొని తామరపువ్వును దిప్పుచుండెను. అత్తఱిఁ జలించిన తేకులు తటతట తుమ్మెదలం గొట్టెను. పుప్పొడి పరివేష రూపముగ లోపల చేరెను. "ఓయిందుమతీ! నీవు నన్ను బెండ్లియా డినపఱిమున నే నీపువ్వును దిప్పినటుల నీవు నన్ను నీయిచ్చవచ్చిన టుల త్రిప్పవచ్చు"నని యామెను గూఢముగఁ బ్రార్థించుటకై యతఁ డాపువ్వును దిప్పెను. మఱియొక రాజనందనుఁడు తనకుడిభుజకీర్తికిఁ దగులొక్కన్న హారమును మెడ వంకరగఁదిప్పి చిక్కువదలించిమరల వక్షస్థలమునఁ జేర్చుకొనియెను. ఈవిధముగ నిన్ను నేను వక్షస్థ్సల మునఁ జేర్చికొందునని యతఁడిందుమతికిఁ దెలియఁజేయుటకై యా చేష్టఁ జేసెను. మఱియొక నృపకుమారుఁడు కిందికిఁ జూచుచు తన కాలిగోళ్ళతోఁ నడుగుననున్న బంగారుపీఠమును గీరుచుండెను. నీవు నాకడకు రమ్మని యిందుమతికి సంజ్ఞఁజేయుటకై యతఁడది చేసెను. మఱియొకరా జెడమచేయి గద్దియపై నానుకొని యాభుజాగ్ర మున్నత మగుటచే హారము మూఁడుపాయలు కాఁగాఁ దన పక్కనున్న మిత్రునితోఁ మాటాడఁదొడఁగెను. నిన్ను నాయెడమభాగమునఁ జేర్చికొని యిట్లే సల్లాపముఁ జేయుదునని యిందుమతికిఁ దెలియ జేయుటకై యతఁడాచేష్ట చేసెను. వేఱొకరాజు మిక్కిలి తెల్లగా నుండి విలాసవంతులు శ్రవణభూషణముగ ధరింపఁదగిన మొగలితేకు ను దనగోళ్ళతోఁ జీరఁదొడఁగెను. నీశరీరముమోఁదనిట్లే నఖక్షతము జేయుదు నని వైదర్భికి విన్నవించుట కతఁడట్లుగావించెను. ఇంకొక నృపసూనుఁడు ధ్వజరేఖలు గలిగి నూఱుతేకుల తామరపువ్వువలె శోభిల్లుచున్న తనహస్తముతో రత్నఖచితములైన యుంగరముల

కాంతులచేత వ్యాప్తము లైనపాచికల నెత్తి యెగవై చెను. ఇందు మతితో నిటుల నిరంతరక్రీడలు చేసెనని యాతనియభిప్రాయము. ఇంకొక్కనృపాలకుమారుఁడు మస్తకమునఁ దనకిరీటము సరిగానుండి నను నది జాఱిపోయినట్లు తానది సర్ది యథాస్థానమున నుంచినట్లు నటించెను. ఇందువలన నతఁడిందుమతిని రత్నమకుటమువలెఁ దల మీఁద నిడికొనియెదనని సూచించెను.

అనంతరము సకలరాజులవంశానుచరితము నెఱిఁగినదియు మంచివక్తయుసగు సునంద యిందుమతి కెల్లరాజుల జూపఁదలంచి ముందుగా మగధరాజునొద్దకుఁ దోడ్కొనిపోయి యిట్లనియె. "ఇందుమతీ! ఇతఁడు శరణాగతులకు శరణ్యుఁడు. అపారసత్వరము గలవాఁడు. మగధరాజ్యపట్టాభిషిక్తుఁడు. ప్రకృతిజనరంజనముచేత నిరుపమానకీర్తి సంపాదించినవాఁడు. ఈతనిపేరు పరంతపుఁడు శత్రువులను మిక్కిలి తపింపఁజేయుటచేత నీతనియందీపేరు సార్థకమైనది. ఈభూమిలో వేనవేలు రాజులు కరు. అయినను భూమి యితనివల ననె రాజన్వతి యైనదని పెద్దలసేకులు చెప్పుచున్నారు. ఆకాశమునందు లెక్కకు మిక్కిలి యైనచుక్కలెన్నో యుండినను రాత్రి చందుఁడినలెనె జ్యోతిష్మతియగుచున్నదిగదా! ఈరాజు సర్వదాయజ్ఞములుచేయుచు హవిర్భాగము లిచ్చుట కిందుని బిలుచుచుండుట చేత శచీదేవి భర్త దేశాంతరమున కరగినందునఁ దలకు నూనెరాచి ణాని దువ్వుకొనక మందారపుష్పములు ముడుచుకొనక పాలినచెక్కిళ్ళమీఁద వ్రేలాడుముంగురులుగలదై పతివ్రతాధర్మము నడపుచు విరహదుఃఖ మనుభవించుచుండును. ఈరాజును నీవు వరించి వివాహమాడుదువేని పురపరివేశమహోత్సవసమయమున పాటలీపురమందలి మేడలమీఁది గవాక్షములలోనుండి యాపురాంగనలు నిన్నుఁ జూచి యానందింపఁగలరు." అని సునంద పలుకుటయుఁ దనచేతి

లోని యిప్పపూవండ యించుకజాటి నిందుమతి పరంతపమహారాజు నకు మాటలేని వట్టినమస్కారముఁజేసి యచ్చోటు విడిచెను. దౌవారికయైన సునంద యిందుమతీదేవి కాతనిమీఁద ననురాగము లేకని తెలిసికొని వాయుప్రేరితమైన మానససరోవర తరంగమాలిక రాజహంసమును మఱియొకతరంగమునకుఁ జేర్చునట్లు రాజకన్యను మఱియొకరాజుకడకుఁ గొంపోయి యిట్లనియెను.

"ఇతఁడంగరాజు. ఇతనియౌవనము లావణ్యముఁ జూచి సురాంగనలుసయిత మితనిసహవాసముఁ గోరుచుందురు. గజశాస్త్రమును రచియించినగ్రంథకర్తలే యితని యేనుఁగులకుఁ బరిపాలకులైయున్నారు. ఇతఁడు భూమిమీఁదనుండియు నిందభోగము ననుభవించుచున్నాఁడు. ఈపరాక్రమశాలి శత్రురాజుల నోడించి తెగటార్పఁగా వారియంగనలు శోకించుచు విడిచినగొప్ప బాష్పబిందువులు పాలిండ్లపైఁబడి హారమున గుచ్చఁబడనిముత్యములట్లు శోభించుచుండును. ఒకరిపొడ యొకరికిఁ గిట్టనియత్తకోడండ్రిను లక్ష్మీసరస్వతులీరాజు బరస్పరవిరోధము లేక యాశ్రయించియున్నారు. లావణ్యముచేత లక్ష్మిని, సత్యవాక్కులచేత సరస్వతిని బోలిననీవు వారికిరువురకుఁ జెలికత్తెవై మూడవదానవై యీరాజు నాశ్రయింపుము." అదివిని యిందుమతి తనచూడ్కి యంగరాజునుండి మరల్చి ముందుకు సాగుమని సునందకు సన్న చేసెను. అంగరాజు రసికుఁడె యిందుమతి గుణగ్రహణశీలయె. అయినను రుచులు భిన్నములకదా.

అనంతరము సునంద రాజకన్యకకు శత్రుంజయుప్రతాపుఁడు సుందరాంగుఁడు నగుమఱియొకరాజును నుదయించుచున్న చంద్రునిం బోలినవానిఁజూపెను. "ఓకళ్యాణీ! ఉదగ్రబాహుఁడు,విశాలవక్షుఁడు సింహమధ్యముఁడు నగునీరాజవంతీశ్వరుఁడు. విశ్వకర్మ సాఁబట్టిన సూర్యబింబమువలె నీతఁడు ప్రకాశించు చున్నాఁడు. శక్తిత్రయసంప

న్నఁడైన యీరాజు జైత్రియాత్రకు వెడలునప్పుడు వాని గుఱ్ఱపు డెక్కలవలన రేఁగినధూళియె శత్రిరాజుల కిరీటమాణిక్యములకాంతి నణఁచి వైచుచుండును. ఈయవంతినాథుఁడు మహాకాళేశ్వరస్వామికి నిలయమైన యుజ్జయినిలో నుండుటచేఁ గృష్ణపక్షరాత్రిలయందుఁ గూడఁ జీఁకటి యేమో యెఱుఁగక యామహాకాళేశ్వరునిశిరస్సు మీఁద నుండు చంద్రిరేఖ వెడజల్లు వెన్నెలలోఁ బ్రియకాంతాస హితుఁడై క్రీడించుచుండును." పద్మములకు వికాసమును గలిగించు చు బురదలను శోషింపఁజేయుచు వెలయు సూర్యునిమీఁదఁ గలువ పూవుల కనిష్టమైనట్లే మిత్రిరంజకుఁడు శత్రిభంజకుఁడు నగు నా యవంతి నాథునిపై యిందుమతి వలపు నిలుపదయ్యె.

పిమ్మట సునంద యనూపరాజునెదుట నిందుమతిని నిలిపి యిట్లనియె. "పూర్వము కార్తవీర్యుఁడను రాజర్షి యుండెను. అతఁడు వేయిబాహువులతో యుద్ధముచేసెను. అష్టాదశద్వీపముల యందును యాగములు చేసి యూపస్తంభముల నిలిపెను. అన్యులెవ్వ రియందు సార్థకము కానిరాజుశబ్ద మతనియందు సార్థకమయ్యెను. చెడ్డకార్యముచేయుట కతనిపర్జిలలో నెవఁడైనఁ దలపెట్టినావెంటనే కార్తవీర్యుఁడు ధనుర్ధరుఁడై వానియెదుట సాక్షాత్కరించి మనస్సు లలో సయితము దురాలోచనలు తొలఁగించి లోకుల మంచిమార్గ మున నడపుచుండును. దేవేంద్రుని జయించిన రావణాసురునిసయిత మతఁడు రణమున గెలిచి పట్టికొని నల్లెతాళ్ళిడులలో నిరువదిచేతులు విఱిచికట్టి కారాగృహమునఁ బాఱవైచెను. రావణుఁడు పదిముఖము లతో రోజుచు నతనియనుగ్రహము వచ్చువఱకు చెఱసాలలోనుండె ను ఆకార్తవీర్యునివంశమం దీరాజు జన్మించినాఁడు. ఈతనిపేరు పర్జితీ పుఁడు. ఈతఁడుశాస్త్రవృద్ధులసేవఁ జేయుచుండును. ఈతఁడు నిరంతర దానములఁ జేయుచుండినను లక్ష్మి యితనిని బాయక స్థిరముగనుండి

చంచలస్వభావ యనునపత్నిష్ఠ గొంతవఱకుఁ బోఁగొట్టుకొనియెను. ఈతనికి ఋత్విజకాళరాత్రియగు నగ్ని దేవుఁడు సహాయుఁడై యీతనిశత్రువులఁ దహించును. అందుచేత రాజలోకభయంకరమైన పరశురామునికఠారధార నితఁడు కలువఁజేకువలెఁ జూచును. ఈతని సీవు వివాహ మాఁడువేని రాజధానియైన మాహిష్మతీపురమునకు నితంబసీమయని చెప్పఁదగినకోటగోడకు మొలనూలువలెఁ జుట్టుదిరిగి వింతయందముఁ దెచ్చుచేవానడని నీవు కుతూహలముతో దర్శింపఁ గలవు. ఆకుతూహలము నీకుఁ గలదేని మహావిష్ణువువంటియీ రాజు తోడను లక్ష్మీదేవివంటి నీవధిరోహింపఁ దగును. ఆరాజు మిక్కిలి మనోహరుఁడైనను శరత్కాలసంపూర్ణచంద్రుఁడు తామరపువ్వున కనిష్టుఁడైనట్లు రాజపుత్రికకుఁ బేర్మాస్పదుఁడు కాకపోయెను. అనంతరము సునంద సకలలోకగీయసమానకీర్తి యునుభయకులప్రదీపకుఁడు సుషేణనామధేయుఁడు నగుశూరసేనరాజును జూపియిటనియె.

"ఈరాజునీపవంశస్థుఁడు. అనేకయాగములుచేసినవాఁడు. మహానుభావులగుమహర్షులయాశ్రమములలోఁ బరస్పరవిరోధముగల గజసింహములుగోవ్యాఘ్రములు వైరమువిడిచి పొత్తుగలిగియున్నట్లు వీనియొద్ద లక్ష్మీసరస్వతులు జ్ఞానమానములు నౌదార్యైశ్వర్యములు నిలిచియున్నవి. ఈరాజు కాంతి చందమామవలె మిత్రులకు చల్లనైయుండును. ఈతని ప్రతాపము శత్రువులకు దుస్సహమై వారిమేడలం బాడుపఱచి వానిమీఁద గడ్డి మొలపించుచున్నది. ఈరాజు యమునానదిలోఁ గాంతాసమేతుఁడై జలక్రీడ సేయునప్పుడు వానియంగనలవక్షోజములమీఁద నలందినమంచిగంధముకరగి నీటంగలయ నీరు తెల్లబడి యమున గంగతోఁగలియకమునుపే ధావళ్యమును సంపాదించుకొనినదాయని భ్రమ కలిగించుచుండును. ఆతనివక్షమున విరాజిల్లుచు నల్లడలఁ గాంతిని వెదజల్లుచున్న యీమణిని జూడుము. కాళి

యాహిగరుత్మంతునకు జడిసి యమునలోడాగొనఁదలఁచి యమునా పరిభువైన యారాజుపూర్వాన కీమణి యతఁడు కానుకగ సమర్పించి వానియనుజ్ఞ వడసి యానదియందుఁనలదాచుకొనియె. కౌస్తుభమా ణిక్యము ధరించిన విష్ణువువలె విరాజిల్లుచున్న యారాజును లక్ష్మివలె నీవు పరిగ్రహింపుము. ఓకళ్యాణీ! యీసుషేణుని పాణిగ్రహణము చేసి మెత్తనిచిగురుటాకులు పఱచినపుష్పశయ్యమీఁద సతనిఁ గూడి కుబేరుని చైత్రరథమునకుఁ దీసిపోవనిబృందావనమందు విహరించి మదనసౌఖ్య మనుభవింపుము. మఱియు వర్షకాలమున వానబొట్లు పడఁగానె కమ్మతావుల నీను సిలాజిత్తుగల జాతిపలకలమీఁద గూ ర్చుండి గోవర్ధనపర్వతగుహాలలో నృత్యములు సలుపు నెమళ్ళంజూడ గలవు. సముద్రములోఁ బడఁదలఁచిన నది తోరివలోనున్న కొండను దప్పింకొనిపోవునట్లు రాజపుత్రిక సుషేణుని గడచి యావలకుఁ బోయెను.

పిమ్మట సునంద శత్రువిజయుఁడగు హేమాంగదుఁడను కళిం గరాజును జూచి యిందుమతితో నిట్లనియె. "ఈరాజు మహేంద్ర పర్వత సమూహాధిపత్యుఁడు. ఇతఁడు మహేంద్రశైలమునకు మహా సముద్రమునకు నధిపతి. ఇతఁడు దండమూర్తి వెడలునవుడు ముందు నడచుగజబలముఁజూచి యదివత్తగజసమూహమా మహేంద్రపర్వత మా యని సందేహము తోఁచు చుండును. సముద్రుఁడీరాజుమేడ సమీపముననె యుండి జాలగట్లలోనుండి చూడఁదగినతరంగములు కలవాఁడె తనతరంగధ్వనిచేత మంగళతూర్యారావములను మదీం భూతము సేయుచుఁ దెల్లవాఱుజామునతన ఘోషములచేతనే మేలు కొలుపుచుండును. ·మరమరధ్వనులు సేయుచుండు తాటితోఁటలు గలసముద్రతీరములయందు ద్వీపాంతరములనుండి వాయుదేవుఁడు తెచ్చుసలవంగాది సువాసనలుగల తెమ్మెరలనను భవించుచు నీవుభర్తృ

త్రో విహరింపఁగలవు." పురుషపరియత్నముచేత సంపాదింపఁబడిన దయ్యు సిరి గుణహీనునకుఁ దక్కక దూరము తొలఁగిపోవునట్లు సు నందప్రేరిత యయ్యు నిందుమతి యారాజును వరింపక యవ్వలి కరిగెను.

అంతట సునంద నాగపురీశుఁ డగురాజుఁ జూపి చకోరాక్షి! యిటు చూడుమని హెచ్చరించి యిందుమతితో నిట్లనియె. "ఇతఁడు పాండ్యరాజు. కంఠమున వ్రేలుముత్యాలహారములుగలిగి మేనినిండ హరిచందనముఁ బూసికొని యితఁడు లేఁతయెండచేత మెఱయుసాను వులు గలిగి కొండకాలువలపల్లువలుగలిగి యొప్పుపర్వతమువలె భాసి ల్లు చున్నాఁడు. వింధ్యపర్వతము నిర్బంధించినవాఁడు సముద్ర మాపో శనముగఁ బట్టి మరల విడిచినవాఁడు నగుమహానుభావుఁ డగస్త్యుఁ డీరాజశ్వమేధము జేసి యవబృథస్నానముఁ గావించినతరువాత నీయజ్ఞ ము నిర్విఘ్నముగా సాగినదా? నీవు సుఖముగ నవబృథస్నానముఁ జేసితివా యనియడిగెను. పూర్వము రావణాసురుఁడు దేవేందుని మీఁదికి దండువెడలినప్పుడు తాను స్వర్గమున నున్నకాలమున నీ పాండ్యరాజు తనరాజ్యములోనున్న జనస్థానము నాక్రమించునని శంకించి యాతనితోసంధిచేసికొనియెను. నీవు యథావిధిగా నీపాం డ్యరాజును బరిణయం బగుదువేని సముద్ర మొడ్డాణముగాఁ గల దక్షిణదిక్కునకు సవతివై సుఖింతువు. తాంబూలవ్రత ల్లుకొన్న పోఁకచెట్లు గలిగి యేలకితీఁగలల్లుకొనినమంచిగంధపు చెట్లుగలిగి పటు పులుగ బఱచినతమాలపత్రములు గలిగి శోభిల్లుమలయపర్వతస్థలము లమీఁద నీవు క్రీఁడింప ననుగ్రహింపుము. ఈరాజు నల్లకలువలవలె చామనచాయ మేనివాఁడు. నీవు గోరజమువలెఁ బచ్చనచాయగల దానవు. మీయిరువురసమాగమము మేఘములతో మెఱుపుదీఁగ కలిసినట్లుండును." డావారిక చేసినయీయుపదేశము సూర్యదర్శనము

లేమి ముకుళించుకొని యున్నతమ్మిపూవులకుఁ జందికిరణము పనికి రానట్లిందుమతికి నచ్చలేదు. ఇందుమతీకటాక్షము ప్రసరింపనిరాజుల మొగము లన్నియు వాడిపోయెను.

అనంతర మిందుమతి సునందాసహితయై యజుఁ డున్నచోటికిఁ బోయెను. అజుఁడు, తన్నామె వరించునో లేదోయని సంశయించుచుండఁగా నతనికిఁ గుడిభుజమదిరెను. ఆయిందుమతి యతనింజూచినపిదప మఱియొక రాజకుమారుని సందర్శించుతలంపు మానికొనెను. విఱుగఁబూసిన క్రొమ్మావిగున్ననువిడిచి తుమ్మెదయిన్యస్థానమున కరుగునా? రఘునందనునియందు డెందము నిల్పినయూశారదా పూర్ణిమాచందివదనను జూచి వాక్యసందర్భములు చక్కఁగా నెఱిఁగిన సునందయిట్లనియె. "తొల్లి కకుత్థ్సుఁ డనురా జొకఁడు సుప్రసిద్ధుఁడు భానువంశమునఁ గలఁడు. అతఁ డధికప్రఖ్యాతుఁ డగుటచే నతనితరువాత నుత్తరకోసలమేలిన రాజులందఱు కాకుత్థ్సుఁ లనుపేరువహించిరి. దేవతలు రాక్షసబాధపడలేక సాహాయ్యముఁ జేయుమనికకుత్థ్సుని వేఁడిరి. ఇంద్రుఁ డాబోతురూపము ధరించెను. అయ్యాఁబోతునెక్కి కాకుత్థ్సుఁడు వృషభతురంగుఁడగు శివునివలె రాక్షసులతోఁ బోరి జయించెను. అనంతర మాకకుత్థ్సుఁడు దేవేందునిభుజముతోఁ దనభుజ మొఱయునట్లుగలిసి దేవసింహాసన మధిష్ఠించెను. ఆకకుత్థ్సునివంశమందు కీర్తిమంతుఁడు మహాతేజశ్శాలియునగు దిలీపుఁడు జనించెను. అతఁడు తొంబడితొమ్మిదియాగములుచేసి కృతకృత్యుఁడై నూఱవజన్నము కూడ ప్రారంభించి యింద్రప్రీత్యర్థము మానికొనెను. ఆదిలీపమహారాజుకాలమున నతఁడు పరిపాలించుదేశమున దొంగతనమే లేదు. తాగినికైపుచేత నిద్రించుచున్న స్త్రీలమేనులమీఁదిసన్నవలువలనైనగాలిసయితము కదలింపలేకపోయెనని చెప్పుచుండ నింక చోరులకేమి శక్యము? ఆతనిపుత్రుఁడైన రఘుమహారాజప్పుడు ధరణి నేలుచున్నాఁ

డు. అతఁడు దిగ్విజయముచేసి నాల్గుదెసలనుండి తెచ్చిన ధనరాసులతో విశ్వజిద్యాగమును జేసి ధనమెల్ల దానముచేసి మట్టిముంతలతో మిగిలెను. ఆరఘుమహారాజుకీర్తి నింతింతయని కొలచుటకు వీలులేదు. అడికొండలెక్కెను. సముద్రములు దాటెను. పాతాళమునఁబర్యాప్తమయ్యెను. నిర్జరలోకమున నివసించెను. బ్రహ్మాండ మాక్రమించెను. మహేంద్రునకు జయంతుఁడుదయించినచందమున రఘుమహారాజున కీయజుఁడుద్భవించెను. ఈతఁడు బాలుఁడైనను జనకునితో సమానముగ భూభారము వహించుచున్నాఁడు. కులముచేతను వయసుచేతను లావణ్యముచేతను వినయాదిసమస్తగుణములచేతను నీకితఁడనురూపవరుఁడు. ఇతనిని నీవు వరింతువేని మణిబంగారమును జేరినట్లుండును."

అని సునంద పలుకఁగానే యిందుమతి సిగ్గువిడిచి రఘునందనుని నేత్రోత్సవముగఁ జూచెను. ఆచూడ్కి పుష్పమాలికవలె నతనిపైఁబడెను. నవోఢ యగుటచే నామె యజునిమీఁదఁ దనకుఁగలిగిన యనురాగము చెప్పలేకపోయెను. కాని మేనిపులకాంకురములె మనసులోనున్న మక్కువనువ్యక్తము చేసెను. ఇట్లు సువ్యక్తమైన యనురాగమునుజూచి సునంద చిఱునవ్వుతో నిందుమతినుద్దేశించి వేఱొక రాజకుమారునికడకుఁ బోవుటము రావమ్మాయని పరిహాసముచేసెను. ఇందుమతి యామెను కోరచూపులఁ జూచెను. అంతట నిందుమతి కుంకుమపూయుటచే నెఱ్ఱనైన పుష్పమాలికను దాదిచేత రఘునందనునిమెడలో వేయించెను. ఆనండ తనవిశాలవక్షమునఁ బడఁగానె యజుఁడు తన్నిందుమతి బాహువులతోఁ గౌఁగలించుకొనినట్లె యానందించెను. అట్లిందుమతి వరించినతోడనె పురజనులు మహానందభరితులై వారి సమాగమము మెచ్చి యామె చందురినిగలిసిన వెన్నెల, సముద్రునిగలిసిన గంగయని శ్లాఘించిరి. ఆపలుకులు మత్సరగ్రస్తు

లైన రాజులచెవులకుమాత్రము చేదుగానుండెను. ఒకచో వరునిపక్ష మువారందఱు మహానందభరితులై యుండిరి. అసూయాపీడితులైన రాజులు వేఱొకచో దుఃఖించుచుండిరి. ఇట్లుభయములతోఁగూడిన యాతావు ప్రాతఃకాలమున వికసించుచున్న తామరపువ్వులతోడను ముకుళించుచున్న కలువపువ్వులతోడను నిండినకొలనువలె నుండెను. అనురూపవరుని బడసి దేవసేనాపతియగు కుమారస్వామిని గూడియున్న దేవసేనవలెనున్న యిందుమతిని సోదరుఁడగు విదర్భరాజుస్వయంవరవేదికనుండి పురంబునకుఁ దోడ్కొనిపోయెను. రాజకుమారులు తమరూపవేషములమీఁదరోఁతజెంది విదర్భరాజనందనపైనాశవిడిచి వేకువను వెలవెలబాఱుచుక్కలట్లు తమతమశిబిరములు చేరిరి. అచ్చోట శచీదేవి ప్రత్యక్షమై యుండుటచేత రాజులు రఘుకుమారునియెడ మత్సరము దాల్చియు నేమియుఁ జేయఁజాలక యూరకుండిరి. ఆవరంపతులు దేవేంద్రిచాపములవలెనున్న తోరణమునుం జూచుచు ధ్వజముల నీడనునిలిచి మార్గాయాస మడంచుకొనుచు రాజమార్గంబునఁ బోయి పురమునుజేరిరి. వానిని మేడలకిటికీలలోనుండి చూచుకుతూహలమున నగరసుందరులు తమపనిపాటలు మానిరి. ఒకయంగన దంపతులఁజూచు వేడ్కనుతొట్రిపడుచుజాలగట్టలవంకనడువనామెకొప్పు విడిపోయెను. పువ్వులు దారిపొడుగున జాఱిపడెను. తలవెండ్రికలు చేతఁబట్టుకొని నడిచెనేకాని గవాక్షముఁ జేరువఱకు నామెముడివేయలేదు. ఒకర పారాణి సగముసగము పెట్టుకొనుచు నింతలో దంపతులు వచ్చినవార్తవిని యది సమాప్తము కాకమునుపె త్వరితగతిని గవాక్షమువంకఁబోవ నడిచినమేకయంతయు నేల పత్తుకరంగఁదొలెను. ఒకర్తె కాటుక కుడికంటికిఁబెట్టుకొని యెడమకంటికిఁ బెట్టుకొనకయె పుడకచేతఁబట్టుకొని గవాక్షముకడకుపోయెను. మఱియొకర్తె తొట్రుపాటున వాతాయనమువంకఁ బోవుచుండఁ బోకముడి వీడెను. చీరఁ

గట్టుకొనుట కవకాశములేక యాసుందరి హస్తాంగుళీరత్నప్రభ నాభీ స్థానమున గప్పునటుల పోకముడి చేతఁబట్టుకొని జాలకట్టలకడకుఁ బోయెను. ఒకయంగన మొనసూలు సగముగుచ్చి మిక్కిలిసంభ్రమమునలేచి దంపతీదర్శనముఁజేయ గవాక్షముకడకుఁబోవుచుండ మణులన్నియు దారిపొడుగున రాలెను. మణులుగ్రుచ్చుటకై కాలిబొటనవ్రేలికి పెనివైచిన దారముమాత్రమె నిలిచెను. మధుగంధముతోనొప్పుచున్న యాయంగనల మొగములు కన్నులనియెడ తుమ్మెదలతోఁగూడిన తామరపువ్వులవలె నున్నందున గవాక్షములకుఁ బన్నతోరణముగట్టిన యందముకలిగెను. చూడ్కులచేతను రాఘవునిసోయగము జుఱ్ఱుకొనుచున్న యాయంగనల మనంబులు మఱియొకవ్యాపారమందుఁ బ్రవేశింపలేకపోయెను. ఎల్లయింద్రియములశక్తులు నయనములయందె నిలిచినటుల కనఁబడెను. ఆదంపతులంజూచి పౌరాంగనలిట్లనుకొనిరి. తన్నెందఱో వలచియుండినను వారినందఱ విడనాడి లక్ష్మీదేవి నారాయణుని వరించిన చందమున నీమె యీకుమారుని వరంచె. ఇట్లత్యంతశోభనమించు నీదంపతులను గూర్పకుండినయెడల వీరికట్టి సౌందర్యముపెట్టుటకు విధియొక్క కృషియంతయు వ్యర్థమగును. ఈతఁడు మన్మథుఁడు. ఇందుమతి రతీదేవి. జన్మాంతరసంబంధ ముండుటచేతనె తన్నెందఱుగోరుచున్న నీమె యీతనివరించె." అని పౌరాంగనలు శ్రవణానందముగఁ బల్కుచుండ వినుచు దంపతులు సంతోషితస్వాంతులై మంగళాలంకృతమగు నంతఃపురము జేరిరి. అజుఁడు మదపుటేనుఁగు డిగ్గి కామరూపదేశపురాజు చేయిఁ బట్టుకొని, స్త్రీలమనంబులు జొచ్చినట్లె విదర్భరాజు చూపినమందిరమును జొచ్చెను. చొచ్చి యర్ఘాసనంబునఁగూర్చుండి మణిసమేతమైన యర్ఘ్యమును మధుపర్కమును భోజునివలన స్వీకరించి తెల్లనిమధుపర్కములు దాల్చిన యారఘునందనుని నంతిపురమండలి యంగనలు

పెండ్లికూఁతురుకడకుఁ దోడ్కొనివచ్చిరి. ఆతోడితెచ్చుట నుఱుము తోనున్న సముద్రునిఁ జంద్రకిరణములు తీరమునకుఁ జేర్చినటులుండెను. భోజరాజపురోహితుఁడాజ్యము మొదలగు హవ్యములు వేల్చి యగ్నిదేవుని సంతుష్టునిజేసి యాయగ్నిసాక్షిగ వధూవరులను గూర్చెను. అశోకలతాపల్లవమునందుఁ దనపల్లవముఁ జేర్చి చూతవృక్షము భాసిల్లునటుల రాఘవుఁడామెహస్తముఁ దనహస్తమునఁ బట్టుకొని పాణిగ్రహణవేళ మునుపటికంటె ప్రకాశించెను. అప్పుడు వరునిముం జెయ్యి పులకరించెను. వధువుయొక్క వేళ్ళనడుమ చెమ్మటలు పొడమెను. వారిరువురకు నొండొరులమీఁద ప్రేమ సమానమయ్యెను. వారినేత్రము లొండొరులఁ జూచువేడ్కతో నొప్పి వాలుచూపుల వెదజల్లుచుఁ జూడ్కులుకలిసినప్పుడు గిరుక్కున మరలుచు సిగ్గుననేల వంక వాలెను. దీప్తిమంతుఁడైన యగ్నికి దంపతులు ప్రదక్షిణము తిరిగి మేరుగిరిచుట్టు దిరుగుపగలు రేయివలె భాసిల్లిరి. పెండ్లికూఁతురు మిక్కిలి సిగ్గున నగ్నిహోత్రమున లాజహోమముఁ జేసెను. జమ్మి చిగుళ్ళు పేలాలు మొదలగు హవిస్సులను గ్రహించి యగ్నిప్రజ్వరిల్లెను. ఆధూమము పెండ్లికూఁతురు చెవిలోఁదాల్చిన నల్లగలువవలె గానఁబడె. అనంతర మావధూవరులు బంగారుపీటలపైఁ గూరుచుండి చుట్టములు పెద్దముత్తయిదువులు మొదలగువారు చల్లిన తడియక్షతలు శిరమున ధరించిరి. విదర్భరాజు చెల్లెలి కీవిధముగ వివాహముఁ జేసి తక్కినరాజులకును సముచితసత్కారంబులు చేయుమని యధికారులం బంచెను. అడుగున మొసళ్ళపైన తేటనీరుగల మడుఁగులువలె రాజులు కోపమంతయు దిగమ్రింగి కపటస్నేహమునుజూపి కట్నాలపేరుపెట్టి భోజుఁడిచ్చినకానికలు మరల వానికిచ్చి యతనిసెలవుగైకొని పోయిరి. పోయి తమలోఁ దాఁకేర్పఱచుకొన్న కట్టుప్రకారము భోగ్యవస్తువైన యిందుమతినిఁ గొనిపోవుచున్న యజునిమార్గమున

సైన్యసమేతముగఁ దాకఁదలఁచిరి. అంతట విదర్భరాజు చెల్లెలికిమఱఁదికిఁ దగినయరణములుఁ గానికలునిచ్చి స్వగృహమునకుఁ బోవుటకు రాఘవునకు సెలవిచ్చి యతనివెంట దానును బయలువెడలెను. వెడలి వైదర్భుఁడు మూఁడురాత్రిలవఱకు నజునితోఁ గలిసియుండి పర్వాంతమందు చంద్రుఁడు సూర్యునివిడుచునట్లు రాఘవుని విడిచి స్వపురమునకుఁ జనియెను. కోసలేంద్రుఁడైన రఘువు తొల్లిదిగ్విజయముచేసినప్పుడు తమ ధనంబులనెల్ల గొల్లపెట్టుటచే రాజు లతనిపై దీర్ఘక్రోధము దాల్చియుండిరి. అపరాభవమునకుఁదోడుగ నిప్పు డతనికొడుకు స్త్రీరత్నము నపహరించుకొని పోవుచుండఁగా రాజులు కన్నులారఁ జూచి యూరకుండుట యరిదికదా! అందుచేత విదర్భరాజ పుత్రికను దొడ్కొనిపోవుచున్న కోసలరాజపుత్రుని నానారాజకుమారులుమార్గమధ్యమున బలివైభవము హరించిన వామనపాదమును మహేంద్ర శత్రివుఁలగురాక్షసులు దాఁకినట్లు చుట్టుముట్టి తాఁకిరి. తనకునుతండ్రికిని విశ్వాసపాత్రుఁడై యాప్తుఁడైన మంత్రిని భోజరాజ తనయా సంరక్షణార్థము కొంతసేనతో నిలిపి గంగానదిని శోణానది తాకునట్లు రాఘవుఁడు మిగిలినసైన్యముతో శత్రుసైన్యమును దలఁపడెను. పదాతిని పదాతి, గుఱ్ఱపురౌతుని గుఱ్ఱపురౌతు, రథికుని రథికుఁడు, గజయోధుని గజయోధుఁడు దాకి సమానముగ ద్వంద్వయుద్ధముఁజేసిరి. అప్పుడు రణదుందుభిధ్వానముల నొకరిమాట యొకరికి వినఁబడకపోవుటచేత యోధులు తమవంశకీర్తనలను మాని యాత్మగౌరవములను బాణాసురములచేతనే చాటుకొనఁజొచ్చిరి. గుఱ్ఱముల డెక్కలవలన రేఁగినధూళి రథచక్రభ్రమణముచేత మఱింత వృద్ధిఁజెంది యేనుఁగుల చెవులగాలిచేఁ బెచ్చుపెరిగి సూర్యమండలము గనఁబడకుండఁ జేయునట్టి తెరయయ్యెను. ఆసందడికయ్యమున సైనికులు రథచక్రిధ్వనులచేతను మదపుటేనుఁగులమెడలలోని గంటలచప్పుడుచేతను తమతమ నా

యకుల నామములచేతను తమవా రెవ్వరో పగవా రెవ్వరో తెలిసి కొనుటకు వీలులేని యాధూళిలో స్వజనపరజనంబులఁ గనుఁగొను చుండిరి. ధూళిపటములవలన వ్యాపించిన పెంజీఁకటులలోగజాశ్వభట సమూహముల శరీరములఁ దగిలినగాయములలోనుండి స్రవించునెత్తు రు భాసమండలమై వెలుతువు నిచ్చెను. లేచినదుమ్ముసు రక్తప్రవా హ మణఁచివైవ గాలిపాటున మరల దానిపైఁబడిన క్రొత్తదుమ్ము మండి చల్లారిన నిప్పువిధాఁది పొగవలె కనఁబడెను. శత్రివునిచేత దెబ్బతిని రథికుఁడు మూర్ఛిల్ల సారథి రథముదూరముగఁ గొనిపోవు టంజేసి రథికుఁడు తెలివితగిలినతరువాత రథముదూరముగఁ దోలినం దుకు వానిని జీవాట్లుపెట్టుకొని కెక్కెములు గురుతుపట్టుకొనిమున్ను కొట్టినవానివిధాఁదికి రథమునుదోలించి వానిని సంహరించెను. చాప ములుధరించిన యోధులు తీవ్రశరములను విడువ వాటిని శత్రువుల బాణములు మార్గమధ్యమున ఖండించుచుండును. అట్లు ఖండింపఁబడి నను నినుపములుకుగల బాణభాగము నేలఁబడక తివ్వుననేగి లక్ష్యము నకుఁ దగులుచుండెను. మొదట తనచేత దెబ్బతిని రౌతు గుఱ్ఱపుమెడ మీఁదఁబడి మరలఁ దన్నుఁగొట్టలేనియవస్థలో నున్నపుడు శత్రియ యోధుఁడు వానిజోలికిఁబోక విడుచుచుండెను. కూలినజోదులతలలు పండ్లుగ బొమిడికంబులు పానపాత్రములుగ రక్తపరివాహము మద్య ముగ యుద్ధభూమి మృత్యుదేవతయొక్క పానభూమిగనుండెను. రణ రంగము పీనుఁగుపెంటలగుటచేత నక్కలు పులుఁగులు మొదలగునవి శవములం బీకికొని తినుచుండెను. ఒకశవభుజమును బక్కులు చీల్చు చుండఁగాఁ జూచి యొకనక్క యాభుజమునుబట్టుకొని భుజకీర్తి మొన చేత తనతాలువు తెగి గాయపడ నొచ్చి మాంసముమీఁద నెంతో యాసక్తియున్నను నొప్పిచేత దానిని విడిచిపెట్టెను. ఒకయోధుఁడు శిరము దెగిచచ్చినవెంటనే ప్రమాథభూతుఁడై దేవకాంతతోఁగూడ

వీరస్వర్గమునకుఁ బోవుచు నప్పుడప్పుడే శిరమునుండి వేఱుచేయఁబడిన తనమొండెము నృత్యముచేయుచుండుటఁ జూచెను. ఇద్దఱు రథికులు తమసారథులు నేలఁగూల తామేరథికులు సారథులుఁగూడఁగా యర దఁబులు నడుపుచు యుద్ధములుచేయుచు తమగుఱ్ఱములు కూలినతరు వాత నేలకుఱికి ద్వంద్వయుద్ధముఁజేసిరి. ఇద్దఱుయోధులనోన్యాపి హారములచేతనేకకాలమందునిహతులై తత్క్షణమే యమరత్వముఁ జెంది యప్సరఃకాంతనిమిత్తము మకలఁ బోరాటము సేయఁదొడఁగిరి. వెనుకగాలివీచినప్పుడు వెనుకప్రక్కను ముందు గాలివీచినప్పుడు ముం దుపక్కను సముత్కరతరంగములు వృద్ధిఁజెంది గాలిలేనప్పుడు క్షయ ముఁ జెందునట్లు రెండుసైన్యాహవములలోను జయాపజయములు సమ విభక్తములై యుండెను. అజునిసైన్యము పరాజయము నొందఁగ నతఁడె స్వయముగ నుదగ్రమూర్తియై పరసైన్యంబును దాఁకెను. పొగ గాలిచేత దూరముగఁబోయినప్పుడు మంటయే గడ్డిపైఁ బ్రసరించి దహించునుగదా! ప్రళయకాలమందలిమహాసముద్రజలమును వరాహ మూర్తి యొక్కఁడే యాపినట్లు రాఘవుఁడు తానేరథియై విలుకాఁడై కవచియై తూణియై పరసైన్యమంతను నిలిపెను. అమ్మ్లేలపొదివిమోఁద నజుఁడు కుడిచేయిబెట్టి యమ్మ్లేదీయుట దానిని వింటఁ దొడుగుటపగ తురపై విడుచుటఁ దెలిసికొనలేక శత్రువు లాకర్ణాంతముగ లాగిన రాఘవుని ధనుస్సునుండియె బాణములుపుట్టి వెడలుచున్నవా యని శంకించిరి. బిట్టులుకచేఁబడిన కన్నోవమలముడులును నోడు గఱచుటచే గాయపడిన యధరములునుగల శత్రుశిరములను రాఘవుఁడు నేలఁ బఱచెను.

అప్పు డజునిధాటి కోర్వలేక గజబలంబులతోడను కవచభేదిని మొదలగు సాధనంబులతోడను సకలపరియత్నములతోడను రాజు లందఱు నొక్కఁపెట్టున నజునిపై కుఱికిరి. శత్రువులబాణములు రాఘు

వునిరథమును సంపూర్ణముగఁ గప్పివై చుటచేత నతని యెక్కమును బట్టియే యజుని రథమని తెలిసికొననలసివచ్చెను. మంచుచేతసూర్య మండలము గప్పఁబడినప్పుడు తేజమునఁబట్టి సూర్యుఁడక్కడనున్నా ఁడని తెలిసికొనవచ్చునుగదా! మారసమాకారుఁ డగు నయ్యజుఁడు తనకు ప్రియంవదుఁ డగు గంధర్వుఁ డిచ్చిన సమ్మోహనాస్త్రము నప్పుడు శత్రుసైన్యముపైఁ బ్రయోగించెను. ప్రయోగించినతోడనె సైనికులందఱు మూర్ఛితులైరి. చేతులు నారితాఁడును లాగఁజాలక పోయెను. తలమోఁది బొమిడికములు భుజములపై జాఱివడెను. అప్పు డజుఁడు విజృంభించి శంఖము పూరించి భుజబలార్జితమైన తనయశ స్సును ద్రాగుచున్న లోకైకవీరుఁడ ట్లొప్పెను. అంతకుమున్ను బరా జయమునొందిన యజునిసైనికులు శంఖధ్వని విని తమప్రభువు గెలిచి నాఁడని ధైర్యముదెచ్చుకొని వెండియు నతనిచుట్టుంజేరి తామరపు వ్వులనెల్ల ముకుళింపఁజేసిన చందు(ఁ డటులు శత్రుయోధులనెల్ల మూర్ఛిల్ల జేసిన యజునిగన్గొని యానందించిరి. అప్పు డజుఁడు నెత్తు రంటిన బాణంపుమొనలతో "నజుఁడు దయాళుఁడగుటచేత మీపా ణముల నపహరింపక మీయశంబుమాత్రమే యపహరించె" ననుఁ నక్షరముల వారి యెక్కములమీఁద లిఖించెను. లిఖించి చాపంబు మూపున ధరించి నన్నుదుటఁ జెమటబొట్లు వ్యాపించియుండ భయ పడుచున్న ప్రియురాలిం గలిసికొని యిట్లనియె.

"ఓవైదర్భి! నీవు నన్ను వరియించినందుకు మిక్కిలి యసూ యఁ జెంది నాపైఁబడిన శత్రువులను మూర్ఛబొందించి వారిశస్త్రము లను శిశువులు సయితము హరియించునట్లు చేసి వారికి సెలవిచ్చి వచ్చితిని." ఆపలుకులు విని మనంబు కలకడేఁ యాయిందుమతి మాలిన్యము దొరంగించిన యద్దమువలె స్వచ్ఛమై యొప్పెను. ఆమె భర్తయొక్క జయమును లోన మెచ్చియు సిగ్గుచేత వెలిఁ బొగడక సఖీజనంబుల మాటలను మెచ్చఁదొడఁగెను.

ఈవిధమున శత్రురాజుల మూర్ధములపై దన యెడమకాలు నిలిపి రఘునందనుడు భార్యను రథ మెక్కించుకొని సైన్యమును దోడ్కొని యశ్వములు రేపినధూళి యామెయలకల కలంకారము లు పెట్ట నయోధ్యకు బయనమై పోయెను. ఇందుమతియు జయల క్ష్మి వలె శోభిల్లెను. అజునివృత్తాంతమంతయు మున్నె యెఱింగిన రఘువు శ్లాఘ్యవధూసనూగమము జెంది జయలక్ష్మిసమేతుడై వచ్చి కొడుకును గారవించి రాజ్యభార మాతనిపై నిలిపి తానుతపోవనమున కరుగ దలచెను. ఇక్ష్వాకుకులీను లయిన రాజులు కుమారుడు కు లధుర్యుడు కాగానే గృహమందు నిల్వరు గదా!

వివాహకంకణము దాల్చియున్న యాయజునకు రఘువు రెం డవయిందుమతి వలె నున్న వసుంధర నిచ్చి యేలుకొమ్మనియెను. ఎంతెంత దుష్కార్యములఁ జేసియైన రాజకుమారులు దేనిని తనయ ధీనముగఁ జేసికొనుటకు సకలప్రయత్నములఁ జేయుదురో యట్టి భూమి యయాచితముగఁ దనవశ మగుచున్నపు డజుఁడు దానిని భో గతృష్ణచేతఁ గాక తండ్రియాజ్ఞచేత నేలుటకిచ్చగించెను. వసిష్ఠుని జేతి యుదకములచేత నజునితోఁ గూడ వసుంధర పట్టాభిషిక్తయై చిన్నచి న్న యూర్పులచేత తనకృతార్థతనుఁ దెలియఁజేయుచున్నదో యను నట్లు తత్కాలమున బయలుదేఱిన యా సిరులచేత భాసిల్లెను. అజుఁ డు భూమినేగాక తండ్రియొక్క సమస్త కళ్యాణలక్షణములనుదాల్చి యేలుచుండుటచే నితఁడు రెండవబాల్యము దాల్చి వచ్చినరఘుమహా రాజే యని భావించుచు వచ్చిరి. పడుచుదనమునకు వినయమువన్నె వెట్టుటచేత రఘువు నిర్మలయశోవంతుడై పైతృక మగురాజ్యము పరిపాలించెను. అమ్మహావీరుఁడు వసుంధరను నూతనముగ దాల్చి యుండుటచే సాహసముఁజూపిన భీతిల్లునని యుడిగి కొత్తపెండ్లికూఁ తును బుజ్జగించిన తెఱంగున నెంతో దయతో నేలఁజొచ్చెను. సమస్త

నదులు సముద్రినిచే నాదరమునే గాని తిరస్కారమును బడయనట్లు బ్రికృతిజనులలోఁ బ్రితిమనుష్యుఁడు తాను రాజునకాప్తుఁడే యని తలఁచుకొని గౌరవమునే గాని తిరస్కారమును బడయఁడు. అతఁడు రాజు "యం దతిమార్దవము జూపక మిక్కిలి చండతఁ బ్రియోగింప క నడిమిమార్గము ననుసరించి వాయువు వృక్షములను బెల్లగింపక వంచునట్లు రాజులను నిహ్నాలనము జేయక వారు నంగియుండు నట్లు చేసెను. తన కుమారుఁ డగు నజుఁడు రాజ్యమునందు సుప్రతిష్ఠితుఁ డగుటఁ జూచి రఘువు భూలోక విషయములయందుబుద్ధి నిలుపకపోవు టయె గాక జ్ఞాన సంపత్తిచేత వినాశధర్మములగు స్వర్గసంబంధవిష యములయందు గూడ బుద్ధి నిలుపలేదు. దిలీపవంశజులయిన రాజులు వార్ధకమునందుఁ రాజ్యము పుత్రులవశముఁ జేసి విషయములగెల్చి నారచీరలుగట్టి తపోవనమునకరుగుట యాచారముగదా! రఘువు తపోవనమునకుఁ బోవనమకట్టనందనుఁడు విషాదగ్రస్తమనస్కుఁడై యడుగులపైబ్రాలి యడవికిఁ బోవల దనిపార్థించెను. పుత్రినియం దధిక ప్రేమ గలవాఁ డగుటచే రఘువు పోవల దని తన్ను గన్నిరొలుక ప్రార్థించిన కొడుకుకోరికను దీర్చెను. కాని తాత్రిపాము విడిచిన కుబుసమును మరల దాల్పనట్లు రాజ్యమును మాత్రము గ్రహింపలేదు. ఇంద్రియంబుల జయించి చతుర్థాశ్రిమ మైన సన్యాసమును స్వీకరించి యూరువెలుపల నొక్కయెడ రఘువు వసియించెను. కుమారుఁ డనుభవింపఁ దగినకోడలు విధమున రాజ్య లక్ష్మి రఘువునకు సకలోపచారములు చేసెను. పూర్వపురాజు వి శ్రాంతియం దుండుటచేతను కొత్తరా జభ్యున్నతుఁడై వెలయు చుండుటచేతను నాదిలీపకుల మస్తమించుచున్న చంద్రునితోడను బాలసూర్యునితోడను వెలయునాకాశము వలె భాసిల్లెను. యతివేష ముదాల్చినతండ్రిని రాజలాంఛనములు దాల్చిన కుమారుని గని ప్ర

జలు మోక్షముయొక్కయు లౌకిక మహోదయముయొక్కయు వం
శములు భూమిమీఁద నవతరించె నని తలంచిరి. దుర్జయులగు రాజుల
ను గెలుచుటకై యజుఁడు నీతికోవిదులగు మంత్రులం బూజి యాత్రో
చసలు చేయుచుండెను. రఘువు శాశ్వత మైన మోక్షపదము సంపా
దించుకొనుట జ్ఞానవంతులగు యోగులను గూడెను. పశుచువాఁడగు
కుమారుఁడు ప్రకృతిజనులకు న్యాయమిచ్చుటకు ధర్మాసన మధిష్ఠిం
చెను. విషయములు జయించిన తండ్రి యోగమార్గమునఁ బద్మాసన
మధిష్ఠించెను. వారిద్దఱిలో నొకఁడు రాష్ట్రమంటలి సకలరాజులఁబ్రి
భుమంత్రిశక్తుల నరసి వశపఱచుకొనుచుండ రెండవయతఁడు పరిణి
ధానమునఁ జేసి శరీరగోచరము లగు పంచవాయువులను వశపఱచు
కొనుచుండెను. ఒకఁడు సర్వపృథివీపంచమున కధీశ్వరుండయి శత్రికా
ర్యఫలములను భస్మము చేయుచుండ రెండవయతఁడు జ్ఞానాగ్నియం
దు గర్మకాండ భస్మము చేయుచుండెను. సంధివిగ్రహము మొదల
గు షడ్గుణములఁ జక్కఁగాఁ బర్యాలోచించి యజుఁడు తత్తత్ఫలముల
నందుచుండ రఘువు చిల్లపెంకును బంగారమును సమముగ
జూచుచు బ్రకృతిలో నున్న గుణత్రియమును గెల్చుచుండెను. కొం
తరాజు కార్యముల స్థిరముగాఁబూని ఫలము బడయువరకు పరి
త్నము మానఁడు. ప్రాఁతరాజు పరమాత్మనియనుసంధానముఁ బడ
యువఱకు యోగాభ్యాసము మానఁడు. ఇత్తెఱఁగున నైహికాభ్యుద
యంబును నపవర్గంబును గోరునట్టి మూఁడురాజు లిర్వురు దోషములకుం
బురికొల్పు వైరులకు నింద్రియములకు పశువుగాక తమతమ యభీష్ట
ములను సంపూర్తిగ నెరవేర్చుకొనిరి. అట్లు రఘువు సమదర్శనుఁ
డై కుమారుని యభీష్టపరికారము కొన్ని సంవత్సరములు నడపి యో
గసమాధినిష్ఠుఁడయి యవ్యయుఁ డగుపరమాత్మఁ జేరెను. పితృమ
రణవార్తవిని యజుఁడు శోకపూరితుఁడయి చాలనేపు కన్నీరువిడిచి

యతులను గూడి యనగ్నికమైన దేహాంత సంస్కారముల నాచరిం చెను. తండ్రియందలిప్రీతిచేత నజుఁడు యథావిధిగ నత్తరక్రియల నొనర్చినేకాని యోగనిష్ఠులై జ్ఞానమార్గమున శరీరత్యాగము చేసిన వారు కుమారులిచ్చునట్టి పిండముల నపేక్షింతురా?

గతించిన జనకుని నిమిత్తము విచారింపఁగూడ దని యథర్వ వేది యైన గురువుచేసిన హితోపదేశంబు చెవి నిడి శోకంబువిడిచి ధ ర్మోత్తరంబుగ నజుఁడు ప్రజాపరిపాలనము జేయుచుండెను. వసుమతి యుఁ బతివ్రత యగునిందుమతియు నజుని భర్తగాఁబడసి యతనిని సంతుష్టునిఁ జేసిరి. అంచు మొకటిది బహుపత్నములు నిచ్చెను. రెం డవది వీరుఁ డయిన పుత్రికత్నము నొసంగెను. ఆకుమారుఁడు దశ శతధామతేజంబు గలిగి దశదిక్కులయందు యశము పర్వఁ జేసి దశకంఠవైరికిఁ దండ్రియై భాసిల్లి తనరథంబు దశదిక్కులకును దోలిం చు నని యెరింగి పెద్దలు వానికి దశరథుం డనిపేరు పెట్టిరి. ఆరాజ శేఖరుఁ డట్లు వేదాధ్యయనముచేత ఋషులఋణమును యాగముల చేత దేవతల ఋణమును సంతానపాప్తిచేత పితృఋణమును దీర్చి కృతకృత్యుఁడై పరిధినుఁడి విముక్తుఁడగు సూర్యునట్లు విరాజిల్లెను. ఆమహారాజుబు మాత్రజనసంరక్షణనిమిత్తము పయోగింపఁబడి యె. అతనివిద్య పండిత సన్నుతి నిమిత్తము పయోగింపఁబడియె. అతనివిత్తమేగాక గుణవృత్తములుగూడ పరుల కుపయోగపడెను. అట్లు ప్రజలను బిడ్డలవలెఁ గాపాడు నట్టియామహారాజొక్కనాఁడు దేవేసమేతుఁడై నందననమంబున విహరించు నమరనాయకుఁ డట్లు నగరోపకంఠమునసున్న యుద్యానవనమందు విహరించెను. అప్పు డు దక్షిణసముద్రతీరపాంతమున గోకర్ణ మనుక్షేత్రమునవసియిం చుచున్న బ్రహ్మదేవునియొద్ద వీణవాయింపఁ దలఁచి నారదుఁ డుత్త రదిక్కునసుండి యాక్షేత్రమునకు వెళ్ళుచుండెను. ఆమహాముని యొ

క్ర వీణాగ్రమున జుట్టఁబడిన దివ్యకుసుమమనూలిక దానువాసన జూ
చుటకో యన వాయువు హరించెను. ఆపుష్పసంబంధమైన వాసనల
చేత జుట్టునుండిరుగు తుమ్మెదలు, వాయువు తనకుఁజేసిన యవమా
మునకు మిక్కిలి వగచి వీణవిడుచుచున్న కాటుక కన్నీరుబొట్లవలె న
ల్లనై శోభిల్లెను. పువ్వుదేనియ కలిమిని సౌరభవిశేషమున వసంతకా
లలతనుబోలి యున్న యా పుష్పదామము నృపాలశేఖరునిధర్మపత్ని
యొక్క స్తనాగ్రిములయందుఁ బడెను. ఆపూలదండ మేనఁ బడిన
తోడనే యిందుమతీదేవి భయంపడి ప్రాణములు వాసి నేలఁ బడియె
ను. భర్తయు నామెతోడనే నేలనొరిగెను. దీపకళిక తనకాధారా
మైన చమురుచుక్కతోఁగూడ క్రిందఁబడును గదా! ఏలికలిద్ద రిట్టి
అంగనఁ బడుట చూచి సన్నిధానవర్తు లగు సేవకులు దుఃఖింపఁగా
నచ్చటి కమలాకరమునం దున్న పక్షులన్నియు సమదుఃఖము కలిగి
నట్లు రొదచేసెను. వ్యజనములు వీచుట మొదలగు నుపచారములచే
త రాజు తెప్పిరిలి లేచెను. కాని యామె కడలక యట్లేయుండెను.
ఆయు వున్నప్పుడేకద చికిత్సలు మొదలగు ప్రతీకార విధానము లు
పయోగించుట. శ్రుతులు తెగియున్న వీణియు నొడిలోఁ బెట్టుకొని
నట్లు ప్రాణములు బాసిన యాయిందుమతి నతఁడు నితాంత
ప్రేమమున నొడిలోఁ బెట్టుకొని సహజమైన ధైర్య ను
బాసి కన్నీరు విడుచుచు గద్గదకంతముతో మిక్కిలి విలపించె
ను. మిక్కిలి తప్తమైన నినుమునయితము మొత్తబడుచుండఁగా నింక
మనుష్యమాత్రినిమాట చెప్పనేల? అతఁడీకిందివిధమున వగచెను.
శరీరము సోఁకినంతమాత్రిమున పువ్వులునయితము ప్రాణము తీయజా
లినయెడల జంపఁదలచుకొన్నప్పుడు దైవమున కేదియాయుధము కా
కుండును. ఒకవేళ మెత్తని వస్తువును మెత్తనివానిచేతనే యముఁడు
చంపఁదలచుకొన్నట్లు తోఁచుచున్నది. మంచుపడినంతమాత్రిముననే

తామరపువ్వు మాడిపోవుట చూచుచున్నాము. ఇందు కదియె ప్రథమోదాహరణము. ఈపుష్పమాలికయె ప్రాణములు తీయఁగలదేని దానిని నేను వక్షస్థలమున ధరించుచున్నాఁడ గదా! అది సన్నేలచం పఁగూడదు? ఈశ్వరేచ్ఛ యనుకూలమగునేని విష మమృతమగును. ప్రతికూలమైనచో నమృతము విషమగును. ఈపూలదండ నాభాగ్య దోషమున బ్రహ్మదేవునిచేత గల్పింపఁబడిన దని చెప్పవచ్చును. ఏ లయన నది కొమ్మలపై నల్లుకొన్న తీగనుఁ జంపెను. కాని చెట్లును చంపఁజాలకపోయెను. నేరము చేసినప్పుడయిననుు నన్ను దప్పుపట్టి యెఱుఁగవు. అట్టి నీవు నేఁ డేనేరము చేయనినన్ను బలుకరించి యొక్కమాఁటైన నాడవేమి! నీవు నన్నెడబాసి మరల రాకుండఁ బోవుచున్నను నేను నీవెంట రాజాలనైతిని. దీనిఁబట్టి నేను నీయెడలఁ గపట వాత్సల్యము గలవంచకుఁడ నైతినిగదా. ఓపాడుప్రాణమా! మొదట నామెతోఁ గలిసిపోయి మరల నేలవచ్చితివి? స్వయంకృతాపరాధముచేత నాజన్మాంతము దుస్సహమైన వియోగదుఃఖ మనుభవించుచుండుము. ఈవనమందు విహరించుటవలన నీమొగమున బొడమిన చెమటబిందువు లైన నాలేదు. ఇంతలోనే నీప్రాణము పోయెను. నీ!యీదేహము లెంతయస్థిరములు.మనస్సుచేతనైనను నీకెన్నఁడు నేపియము జేసియెరుఁగను. అట్టి నన్ను నీవేల విడిచిపోవలయు? నేను పేరునకుమాత్రమే భూమిపతిని కాని నిజముగా నీకనురాగబద్ధుఁడను గదా! పువ్వులలో గలసియున్న తుమ్మెదలవలె నున్ననీకురులు గాలికిఁ గదలుచుండుటచే నీకు మరల ప్రాణమువచ్చినదేమో యని నేను సంశయించుచున్నాను. కావున నోప్రియురాలా! మరలనీవుబ్రతికి రాత్రి హిమవత్పర్వతగుహలలోనుండు చీఁకటిని మహాతేజోవంతములగు నోషధులు నాశనము జేసినట్లు దుస్సహమైన నాదుఃఖమును బాపి రక్షింపుము. లోపలి తుమ్మెదలు ధ్వనులుసేయుట మానియుం

డ రాత్రిముకుళించుకొనిపోవు పద్మమట్లు మాట లుడిగియున్న నీము
ఖము నామనస్సును మిక్కిలిబాధ పెట్టుచున్నది. పులుఁగులలో మగ
జక్కవపిట్ట మరల నాఁడుజక్కవపిట్టను తెల్లవాఱుగానే కలియును. ని
శాకాంత పగలు చందురినితో విరహమొందిసను సూర్యాస్తసమ
యముకాగానే యతనిని వెండియుఁగలసికొనును. మరల గలయిక గ
లుగునను నాసచే జందర్చకర్వాకములు విరహాము సైరించును. నీ
వో మరల న న్నెన్నఁడు గలియవు. ఈవియోగదుఃఖమునన్ను మరల
బ్రితుకనిచ్చునె. మెత్తనిచిగురుపాన్పులమీఁద బవ్వళించి నప్పుడు స
యితము నీమేను నొచ్చుచుండెడిది. అట్టినీవు మిక్కిలి దారుణమైన
చితిమీఁద నెట్లు బవ్వళించెదవు? నీకు విశ్వాసపాత్రి మగు పృథమస
ఖివంటిదైన యీ మొలనూలు నీవు ధరింపకపోవుటచేత ధ్వనిమాని
పెద్దనిద్దురపోయిన నీతోఁడఁ దానుగూడ గతించినట్లె కనఁబడుచున్న
ది. తియ్యనైన నీపలుకులను గోయిలలందును మందమందగమనంబులు
రాయంచలయందును చూపులు జింకలయందును విలాసములను గాలి
చే గదలుతీఁగలయందును నానిమిత్తము నిలిపి నీవరుగుచుంటివి. కాని
దుఃఖోపశమనము జేయుటకు నీతోనేనువచ్చుట యెక్కయవియెల్లఁజా
లునా? ఫలినీలతనుసహకారవృక్షమునమీఁద బ్రీతిజేసి యీరెంటికివి
వాహము జేసిదంపతులను గావించిసంతోషించకుండ నీవిట్లుపోవుటన్యా
యమా? నీవుదోహదము జేసి పెంచినయశోకవృక్షము నీవుమిక్కిలిప్రి
యమునదాల్పఁదగిన పుష్పముల నిచ్చుచున్నది. అయ్యో! అవినీతల
లోముడువక యెట్లువీనినినీచితిపైవై తును. అందెలకాలితోఁదన్ని య
శోకమునకుదోహదము జేసినీవెంతో మేలుచేసినకతమునసది కృతజ్ఞ
తగలిగిపుష్పము లనియెడుబాష్పబిందువులు విడిచి నీకై యెంతోశోకిం
చుచున్నది. నీయూర్పులవలెసువాసనలుగల యీపొగడ పూపులతో
సగమునీవుసగమునేనునుదండగూర్చుటకు పండెము వైచికొంటిమి.

అందునాసగమునేనుగూర్చితిని. నీసగమునీవుకూర్చి ముగింపక యిటుల పెద్దనిదురఁబోవుటనీకున్యాయమా? సుఖదుఃఖసమానమైన సఖీజనమిదిగోయిచ్చటనున్నది. ప్రసన్నమచంద్రునిబోలు ప్రత్రికుఁడిదిగో నిచ్చటనున్నాఁడు. విశేషించియఖండప్రేమముగలనేనున్నవాఁడను. ఇట్టిమమ్మండఅవిడిచి నీవరుగుటమిక్కిలి నిష్ఠురముసుమా! నేటితోనాకుధైర్యమెల్లనశించెచు; భోగములుపోయెను; గానముమీఁది యాసక్తియడుగంటెను; ఋతువులమీఁదిప్రీతిక్షీణించెను; ఆభరణములపరియోజనములంతకుమున్నెబాసె; నాపాన్పుశూన్యమయ్యెఁ: నీవునాధర్మపత్నివి; మంత్రివి; ప్రియసఖివి; మృదుకళయందు శిష్యురాలవు. కరుణాశూన్యమైనమృత్యువునిన్నుహరించుటజేసి నాసంబంధమైనది సమస్తమునుహరింపఁబడియెను: నేనుముందుగా రుచిచూపినీకిచ్చిన మధురరసముతాగుచుండెడి దానవు. అట్టినీవు బాష్పజల కలుషితమైనజలాంజలినెట్లు త్రాగనేర్తువు. అన్యచింతలెన్నఁడును నామనస్సునుహరించియెఱుగవు. నాకోరికలెల్ల నిన్నేయాశ్రయించియుండెను. నీవులేకపోవుటచేతనెంత మహైశ్వర్యమున్నను నదియజునకు వ్యర్థమేసుమా! కోసలేంద్రీ డీరీతిసల్లాలిని గూర్చిజాలిగదురునట్లు విలపించుచుండనచ్చటివృక్షములుగూడ శాఖలనుండికారురసరూపమున గన్నీటివర్షముగురిసిదుర్దినముగావించెను. అప్పుడుచుట్టములందఱుమిగులగష్టముమీఁదనిందుమతిని భర్తతొడమీఁదనుండితీసి కడసారి పూలదండలతోనలంకరించిఅగరుపుల్లలతోడను మంచిగంధముతోడను దహనముచేసిరి. పరమవిజ్ఞానవంతుఁడయ్యు రాజుభార్యచనిపోయినప్పుడువియోగదుఃఖము సహింపనేరక యామెతోఁగలిసి నిప్పునంబడిచచ్చెననులోకనిందవచ్చునను భయమునఁనతఁడుపత్నితోమృతినొందలేదు. కానిప్రాణములమీఁది ప్రీతిచేతగాదు. అనంతరమారాజు గుణశేషురాలైనయాభార్యకును త్తరక్రియల నాయుద్యానవనమందెసలిపెను. నిశాకాం

తనుబాసినచందురినిపగిదిని భార్యావిహీనుఁడైయున్న యారాజుపొర
కాంతలువిడుచుబాష్పజలపరీవాహములె తనశోకమునకు వఱదలుగ
వెండియుంబట్టణము పరివేశించెను. అంతటనిక్ష్వాకుకుల గురుఁడైనఁవ
సిష్ఠుఁడు తనశిష్యుఁడైనయజుఁడు భార్యావియోగదుఃఖమున దురపిల్లు
చున్నాఁడని దివ్యదృష్టివలన నెఱిఁగి యజ్ఞదీక్షలోనుండుటచేత దాను
స్వయముగనయోధ్యకుఁ బోవుటకువీలులేక శిష్యులలోనొకని నజుని
యొద్దకుఁబంపెను.ఆశిష్యుఁడజునితో నిట్లనియెను.“రాజా! నీదుఃఖకార
ణమువసిష్ఠమహాముని యెరిగి యుదానుస్వయముగావచ్చిపరామర్శచేసి
నీకుదుఃఖోపశమనంబుచేయుటకు నిన్ను పూర్వస్థితిలో నిలుపుటకును
యజ్ఞదీక్షలోనుండుటచేత వీలు లేకపోయినది. ఆయన నాముఖ
మున నీకు సందేశ మంపెను. ఆవాక్యములన్నియు నాయనవె.
అవి శ్రద్ధతో నాలకించి నీవు మనస్సున నిలుపుకొనదగును.
ఆమహాముని విపులజ్ఞానవీక్షణములచేత భూత భవిష్యద్వర్తమాన
ముల నెఱుంగును. కావున మీస్థితియు నతనికి గోచరమయ్యె.
పూర్వకాలమున మహానుభావుఁడగు తృణబిందువను మహాముని
కలఁడు. అతఁడుగ్రతపము సేయుచుండఁగా దేవేందుఁడు తాతపము
నకు భయపడి తపోవిఘ్నము చేయుటకై నెఱజాణ యగుహరిణయను
నచ్చరను పంపెను. అంతట నామహాముని తనతపోభంగము జేయఁ
దలఁచి వచ్చిన యాకన్యపై మిక్కిలి కోపించి నీవు మనుష్యాంగనవై
పుట్టువలసినదని శపించెను. ఆశాపముచే నది భయపడి స్వామీ! నేను
పరాధీనురాలను. దోషము చేసితిని కాన క్షమియింపుమని ప్రార్థించు
టయు నతఁడు జాలి గలిగి దివ్యకుసుమములు నీపైఁ బడునంతవఱకు
నీవు మనుష్యాంగనవై భూమిపై నుండుదువని శాపావధి నానతిచ్చె.
ఆకారణమున నాయచ్చర విదర్భరాజవంశమున జనియించి నీకుపట్టపు
దేవియై చిరకాలమునుండి శాపమోక్షణకారణముగు పుణ్యవండ స్వర్గ

మునుండి జాతినది కావున మరల స్వర్గమునకుఁ జేరెను. కాఁబట్టి యా యిందుమతీ మరణమునకు విషాద మొందకుము. పుట్టినవా రెల్ల గిట్టక మానరు. అదియునుఁగాక రాజులకు భూమియె పరిథమభార్య. అం దుచే నీవెప్పుడును గళత్రివంతుఁడవె కావున జాగరూకత్వముతో భూమి నేలుకొమ్మ్ము. మహైశ్వర్య మనుభవించు చున్నకాలమున మదము గలవాఁడవను నపనింద లేకుండ మిక్కిలి వివేకముతోఁ బ్రివర్తించి తివి. దుఃఖపీడితుఁడవైన యీకాలమునఁగూడ ధైర్యవంతుఁడనుపేరు దెచ్చుకొనుము. ఈతెఱంగున నీవు మిక్కిలి దుఃఖించి భార్యను బడ యఁగలవా? నీ విపుడు మృతినొందినను నామెను కలిసికొనఁ జాలవు. శరీరధారులు తమతమ కర్మములంబట్టి వేరువేరు చోట్లకుబోవుదురు. కాని యొక్కనెలవునకు బోవరు. మృతినొందినవారి నిమిత్తమై చుట్ట ములు విడుచు కన్నీరు పరలోకమునం దాప్తేతరులను దహించునని శాస్త్రములు దెల్పుచున్నవి. కాఁబట్టి నీవింక వగచుటమాని యా మెకు నివాపజలము నొసంగు చుండుము. దేహధారులకు మరణమే ప్రకృతి యనియు జీవితము వికృతియనియు బుధులు చెప్పుచున్నారు. కావున తృణమాత్రి మూపిరి విడుచుచు బ్రితికియున్నను నదియె లాభమని మనము తెలిసికొనవలయును. ప్రియబంధునాశనము హృద యశల్యమని మూఢుఁడు భావించును. విజ్ఞానవంతుఁడు కుశలద్వారము తెఱువఁబడిన దని సంతసించును. దేహాత్మలందు సంయోగవిపర్య యంబులు జూచు చుండియు నరుఁడు బాహ్యమై విషయసంబంధమైన విరహమునఁగూర్చి తాప మొందఁదగునా? నీవు జితేంద్రియుఁడవై యుండియు సామాన్యులటుల విచారింపఁ జెల్లునా? వృక్షములవ లెనే పర్వతములుగూడ గాలికిఁ గదలినపక్షమునఁ జెప్పవలసిన దేము న్నది?" అజుఁడు మహాత్ముఁడైన వసిష్ఠుఁడు పంచిన యుపదేశంబుల నాలకించి సగౌరవముగ మునిశిష్యుని బంచెను. కాని గాఢదుఃఖపర

వశుఁడైన యతని మనంబున నాయుపదేశంబులు నిలువకమరలగుచును కడకే పోయినటుల కనఁబడెను. తనకుమారుఁడు దశరథుఁడు బాలుఁడనుటచేత నతఁడు యుక్తవయస్సును బాప్తించువఱకునన్నా నెనిమిది సంవత్సరములవఱకు నారాజు ప్రియురాలియొక్క పరికృతులను దర్శించుటవలననును స్వప్నములయం చామెతోఁగలుసు క్షణమాత్ర సంయోగము వలనను నెల్లెటో కాలము బుచ్చెను. చిన్నరావిమొక్క గొప్పసౌఖ్యమును భేదించు నటుల శోకమను శల్య మారాజుహృదయ మును బిద్ధలుచేసెను. ప్రాణాపాయకరమై వైమ్యా కసాధ్యమైన యాశల్యము త్వరగా ప్రియురాలిని గలిసికొనుట కుపకరింపనని యతఁడు సంతసించెను. సకలశాస్త్రశిక్షితుఁడై కవచధారియై నెగడు చున్న కుమారుని దశరథుని రాజ్యమునందు బ్రతిష్ఠించి రోగభూ యిష్టమగుటచేత నిలువకూడని తనదేహమును విమువఁ దలఁచి యజుఁడు ప్రాయోపవేశము జేసెను.

దశరథమహారాజు

జనకునిపరోక్షమున నుత్తరకోసలదేశంబున కధిపతియు నియమవంతులలోను మహీపతులలోను నగ్రగణ్యుఁడును జితేంద్రి యుండును మహోత్సుఁడును నగు దశరథుఁడు పాలించెను. కొంచభేది తేజస్వి యయిన యాదశరథుఁడు రాష్ట్రమును రాజధానిని నిజములో చితముగను శాస్త్రయుక్తముగను బరిపాలించెను. కృషి సరిగాఁజేసిన

వారి కదునునకు సరిగనవ్వమిచ్చి రక్షించుచు మహేంద్రుని తమతమ కార్యముల విఘ్నోక్తముగ నెఱవేర్చువారి శక్తిను బాహుదశరథుని మాత్రమె యాకాలము విశ్వాంసులు పరికింపుము వచ్చిరి. అనవసమానుడయి యాయజనంకసుండు మహీమండలి పాలించు చుండ భూమి పుష్కలముగ బండె. వ్యాధులాదేశమున నడుము పెట్టలేకపోయెను. ఇంక శత్రురాజులు తేతిచూడ నయిన జాలరని వేరచెప్పనేల? దశదిశలు గెలిచి రఘువు పాలించుచున్నపుడు ధరణి యెంతో విలసిల్లెను. అత్తివెనుక నజుడేలినప్పుడును వసుధ యాపి ధంబునగొప్పెసల్లె. వారిస్పర్శతో సహాయుడయిన వశరథు మన్నించు నప్పుడు ధరణి యానిధంబు నుండక వేరుగతి నుండునా? భాను సమాన తేజుడయిన యాయుహోత్రు సమక్షము నయిన వృష్టివిసర్గమున నుబేరు దుర్జనదండనంబున నసుబోరియు డెను. మహైశ్వర్య మనుభవించుచున్నను దశరథుహోత్రు వేట యందుదనుకము జూపడము. జూత మాడడము. సుర సేవింపడము. నూత్నయౌవనులను ప్రియురాండ్ర తనులమున మెలగడము. ఆనశ రథుడాగ్రహ మెట్టికో యెఱుగడము. పగతుడైన పరుషముగా బలుకడము. హాస్యమునకైన నబద్ధమాడడము. నిర్జరేంద్రుడైన నీచ మయిన కృపణవృత్తి జూపడము. ఆయుహోత్రుచేత సవనిపాలరెల్లరు నుదయాస్తమయము లొంచుచుండిరి. ఆశ్రితులమెఱల సతనిమనసు పరిసన్నము. అటుక బుట్టించినవారియెడ నిటుపత్తుటక. నేను దశరథు డయ్యెను నొక్కరథముమీాదన గూర్చుండి యొక్కవిల్లెక్కవెట్టి యతడు మహీమండల మంతయు జయించెను. గజతురగస్యందనాది కమయిన చతురంగబలము కేగల మతని విజయములను ఘోషించు టను మాత్రమె యుపకరించెను. ఏకరథముచేత మహీమండల మెల్ల గెలిచిన యాధనుర్ధరునకు సముద్రమే జయభేరి యయ్యెను. నిర్జరేం

దుర్గిడు నూఱంచులు గలకులిశాయుధముచేత మహీధరపక్షంబులఁ
జెండాడె. దశరథుఁ డొక్కవింటినుండి బయలుదేఱు బాణపరంపర
చేత మహీధరపక్షంబులఁ జెండాడె. అమరు లమరేందుర్గిసాకంబు
లకు నమస్కరించినకరణి రాజు లనేకులు తమకిరీటమాణిక్యకాంతి
నఖరాగంబునకు వన్నెపెట్టునట్లు దశరథునకు నమస్కరించిరి. భర్తలు
పరాజయముగొంది దేశాంతరములకరుగ శత్రురాజపత్నులు మంత్రి
లను సాయమిచ్చి కుమార్ళ్ళను దశరథునియొద్దకంపి ప్రార్థింపఁజేయ
నతఁడు దయాళువై దండయాత్రిమాని సముద్రతీరమును విడిచి రాజ
ధానికిఁ జనియె. అనంతరము దశరథుఁడు దీక్షితుఁడై కిరీటము విస
ర్జించి యనేక క్రతువులజేసి తమసాసరయూ నదీతీరములం దనేక
యూపస్తంభములు నిలిపెను. కృష్ణాజినంబును దండమును మృగశృంగ
మ్మును దర్భమేఖలయును మానము ధరించి యాగదీక్షాపరతంత్రుఁ
డైయున్న యామహారాజు దేహమున నిశ్వాసుఁ డధివసించెను. అవభృ
థస్నానముచేత పరిశుద్ధుఁడై జితేంద్రియుఁడై మహోన్నతసభలో
గూర్చుండ నర్హుఁడైన యాదశరథుఁడు మేఘవాహనుఁడై వర్షదానము
సేయునింద్రుని కొక్కనిమాత్రము శిరము వంచి నమస్కరించెను.
ఆన్మభవుఁడును కకుత్స్థకులోద్భవుఁడును నైన యాపురుషరత్నమును
విడిచి మహాపతివ్రతయైన లక్ష్మీదేవి యన్యులపాలుర జేర నొల్ల
దయ్యెను. మహారథుఁడగు దశరథుఁడు రణముఖమ్మునందు దేవేంద్రు
నకు సహాయుఁడై నిలిచి బాణప్రయోగముచేత దేవతాస్త్రీల
భయము బాపి జగజ్జేయమాన పరితాపము నెఱిపెను. ఏకరథుఁడై
ధనుర్ధరుఁడై యామహాబలుఁడు బలవైరియండనుండి పోరునప్పుడు
భాస్కరున కభిముఖముగఁ బదఘట్టనమున లేచినధూళి రాక్షసుల
రక్తధారల నణఁగఁజేసెను. పతియే దైవమని భావించునట్టి మగధ
కోసల కేకయ రాజపుత్రికలు నదులు సముద్రుని వరించినవిధమున

మిక్కిలి రూపవంతుఁడైన యాదశరథుని వరించిరి. ముగ్గురుభార్య లతో వెలయుచున్న యామహారాజు మూడుశక్తులతోనున్న యిం ద్రుఁడు భూమి యేలుటకు వచ్చెనో యన్నట్లుండెను. జగదేకవల్ల భుఁడును నింద్రియమవరుణ కుబేరసముఁడును నగు నమ్మహాపరా క్రమవంతుని గొలుచుటకో యన వసంతుఁడు కొత్తపువ్వులుదాల్చి వచ్చెను. మంచుచేత వివర్ణమైన మంచిగంధపు జివుళ్లగమిగల మలయ పర్వతమును విడిచి సూర్యుఁడు నాయంకాలమనందుఁ జక్రవాక ములు పొందు వియోగమును జూచి జాలిపడియో యన్నట్లుత్త రాయణగతుఁడై యాకసంబునఁ జాలసేపు మసలఁడలఁచి దక్షిణదిక్కు నుండు కుబేరదిశ కశ్వముల మరల్చి సారథిం బుడికొల్పి మంచును హరించి ప్రభాతములను నిర్మలములుచేసి మలయశైలము విడిచెను. వృక్షములయందు ముందు పువ్వుపూచెను. పిమ్మటఁ జివురులంకురించె ను. అవ్వల కోకిలకూజితములును షట్పదఝుంకారములును బయలుదే రెను. ఇట్లు యథాక్రమముగ వసవృక్షములన్నియు శోభిల్లుచున్న పిదప మధువావిర్భవించెను. పరిణయకలహములచేత వియోగ మొంది మదనబాణహతలై వికలచిత్తలైన ప్రియురాండ్రకు శాశ్వనాదము లతోఁ గూయు కోయిల యాప్తసఖియై ప్రియసమాగమకారియై యుప కారము చేసెను. పండువెన్నెలలును సుఖప్రదములైన మలయమా రుతములును పూచిన చెట్లును మదించిన కోయిలలును గలవసంతకాల మమృతసమమై భోగయోగ్యమై యుండునుగదా. మలయమారు తముచేత మొగ్గలతోఁ గలిసిన చిగుళ్ళగల లేమావితీఁగ మిగుల గం పించి యభినయము నేర్చుకొనుచున్నదో యనునట్లుండి . రాగము జయించినయోగులకుసయితము కామవికారముగలిగించెను. ధర్మో త్తరముగఁ బరిపాలనము సేయు రాజుసిరినన భవించుట కర్థులుచేరునట్లు సగోవరములయందుమధుసంపదలఁబొందలు తమ్మిపూవుల పైనీటిపురు

గులుతుమ్మెదలుమూఁగెను. వసంతునిసవ్వువలె వెలయు పొగడపువ్వు
లమీఁదభృంగములుకడునాసక్తితోవారిలెను. అశోకవృక్షములపైన
మరఫుర్వ్వల యందమెగాకపిగములను మోహించజేయుటకై పియు
రాండుర్కిక్ష్మముల యందాభరణములుగధరించిన చివుళ్ళసయితమువికా
రముగలిగించెను. వసంతుఁడువనలక్ష్మిదేహమునందు రచియించినమ
కరికాదిపత్రిములఁబోలు గోరంటపువ్వులు తేనియలతోనిండియున్నక
తమునదానినివిత్తుమెతుమ్మెదలు ఝుంకారముజేయజొచ్చెను. అతిదీ
ర్ఘములుగనున్నపక్షమున విరహదుఃఖమునందుకాంతలు బ్రితుకలేరని
జాలిదలచియో యనునట్లు వసంతకాలపుర్రాత్రిలు కుఱుచలయ్యెను.
కమ్మకమ్మనితావులతోడను గొన్నసలతోడను వెలయువనములయం
దుముగ్గాంగనలుమునుముందు పలుకుమితవాక్యములటుల కోయిలకూ
జితములువిరళములై వినంబడెను. తుమ్మెదలరొదలుశ్రావగానవైఖరి
గబుప్పకాంతిదంతరుచిగనుదాన్యనలతలు చల్లగాలికిఁగదలుచిగురుటా
కులనెడిహస్తములుచేతనభినయముచేయుచున్న వోయన్నటు లుండెఁ.
తిలకభూమహాగ్రివనెడు మేడపైనెక్కికమ్మసిపూవుదేనెతావులు దెస
లనలమికొనవేనవేలు తుమ్మెదలుపియురాండ్రిగూడి మనసుకతిగిం
చునటులగానముచేసెను. చక్కనితమ్మిపువ్వులతోడను మదకలనాద
ములుసేయుజలవిహంగములచాలుతోడను విరాజిల్లుబొడ్డనబావులున
వ్వమొగములతోడను మొఱయుచుండు గంటలయొడ్డాణముల తోడను
వెలయువెలఁదుల తెఱంగున నుండెను. పరిణయకలహోదయంబున వి
యోగమునొందిపువ్వులవిల్తునిహళాహళిచే మిక్కిలిగాసినొందిన యం
గనలకుమిక్కిలి పూచినసహకారము మదించిన తుమ్మెదలబరువున
వంగిమునుపున్నరవంతధైర్యమును బోఁగొట్టెను. ఆవసంతుఁడు ఖండిం
చికొంతభాగముహరించుటంజేసి నిశాకాంతవందోర్ధయమున వెలవె
లఁబోవుచుఁ బతినిబాసినపడఁతుకచందమున నానాటికిక్ష్మీయించెను.

చందురిడుమంచులేక నిర్మలమైనసురతశ్రమము హరింపఁజాలు చల్ల
నికిరణములచేత మన్మథునివిజృంభణమునకుఁ దోడ్పడెను. మంచు
న్నయగ్నివలెనొప్పి వనలక్ష్మికిజాళువాపసిడినగవై మెత్తనిరేకులు గ
లిగియొప్పుసంపెంగపువ్వును ప్రియులుకురులలోనిడ సతులానందమున
ధరించిరి. కాటుకకణములవలె మనోజ్ఞమములై యొప్పు తుమ్మెదలుపు
ష్పరాజిపైవాలి తిలకవృక్షములతోఁగూడినవని తిలకముధరించినయం
గనవలెనుండెను. తమ్మిపుప్పొళ్ళను ధరించిన మలయమారుతముచేతఁ
గడలుచు గండుఁగోయిలలతోఁ నొప్పుచుఁ బువ్వులబరువున వంగిన
యశోకవృక్షశాఖ విరహిణీస్త్రీలచిత్తముల నుత్తలపాటు నందఁజేసె
ను. ఆవసంతకాలమునఁజెట్టినిచాయల నొప్పునాకసములును గర్ణము
యందాభరణములుగ నిడుకొన్నయవాంకురములును మదనసైన్యము
లనఁదగినపికరవంబులును వలపుకత్తెల రాగరసమునందు విటకాండ్రి
నుముంచెను. ధనుర్ధరుఁడైవెడలిన తుంటవిలుకానిధ్వజపటమై బు
తులక్ష్మికిశోభాయమాన మగుముఖచూర్ణమో యనఁనట్లు గాలి
కుద్యానవనములయందు బుప్పొళ్ళుఁజేగెను. వానివెంట దుమ్మెదబయ
లుదేఁజెను. ఆయామనియందుపడంతులు వసంతోత్సవ సమయములఁ
బాగుగ నుయ్యాలలు నూఁగగల్గియుబాహులతలుభర్తలఁ గౌగలించుకో
నుటకై నుబలాటముపడుచు జడత్వముపహించితాళ్ళుసరిగఁబట్టుకో
నజాలకపోవుటచే మనోరథసిద్ధి గాంచలేకపోయిరి. "కోపముచాలింపు
డు; వైరములువిడిచిబ్రితుకుఁడు; ప్రియముగడచెనామరలరాదు: కా
వునసమస్తసుఖములననుభవింపుఁడీ" యనునట్టిమన్మథమతముకోయిల
లుమొదలగునవిచాటవినియోయనునట్లు జవ్వనులుసమయోచిత కేళీ
విలాసములసలిపిరి. మధువిరోధియగువిష్ణుని మన్మథుని వసంతుని బో
లునట్టిదశరథమహారాజు హాయిగామన్మథోత్సవ మనుభవించిపిమ్మట
వేటకరుగఁదలంచెను. వేటకదులుచున్నలక్ష్యములసేయుట యందు

నేర్పలవడఁ జేయుననియు, మృగములయలుక వెఱపుమున్నగు లక్షణ
ములఁ దెలియ జేయుననియు, శరీరమున కొర్పు మొదలగువాని నొడ
గూర్చుననియుమంత్రిలొప్పుకొని పంపనారాజు వేఁటకరిగెను. మృగ
యాశీలకనువైనవేషముధరించి ధనుఃపరాగంబు కలవడ మల్లు భూ
ర్వాకాశమధ్యంబులవ్యాపింపఁజీరసునందము వనమాలశోభిల్ల కవచము
మోమగాకల చాలనొప్ప తురగవల్గనంబులచేత కుండలంబులు గదల
నాపృథువువనవిహారముచేసెను. సన్ననితీఁగలయందు నెమ్మేనులనిమి
డ్చి తుమ్మెదలయందు తమచూపుల్కలనిలిపి వనదేవతలు కమలాయ
తాక్షుఁడైన యాన్నృపవరేణ్యుఁగనుగొనిరి. వలువేఁటకుక్కలు మొద
లగుపరివారముగొని కాఱుచిచ్చులు మిడిమ్చులునుండు తావులకుతోలం
గిగుఱ్ఱుములనడరించిసింహశార్దూలగవయాదిమృగములున్నయడవికి
జనియెను. బంగారుకాంతులనీను మెరుపుతీఁగయునారిగలయింద్రిన
నుస్సునుశార్ఙ్గవణనూసముధరించునట్లు దశరథమహారాజుధగధగలాను
కనకకాష్మీకముధరించి యెక్కుపెట్టెను. వేఁటకరిగిన యాత్రనికిముం
దుగాలేళ్ళమంద లగుపడెను. మందకుముందుగా నల్లనిమగలేఁడినడచు
చుండెను. పొదుసులలో మూఁతులుపెట్టిపాలుత్రాగుచుఁ బిల్లలుతల్లు
లఁగదలనీయకపోయెను. తల్లిలేళ్ళముందున్నదర్భలు కొరికినోటనిమ
కొమచుఁ బిల్లలకు బాలియ్యసాగెను. రాజువేగముగలగుఱ్ఱమునెక్కి
తూణీరమునుండిబాణముదీసి చేతఁబట్టి యాలేళ్ళమంద యెదుటనిలువ
నాజింకపింటిబెదరి చెదరిగాలి కెగిరిపోయిన నల్లకలువరేకులవలెతమ
చూపుల్కలనానాముఖములఁ బఱపెను. అతఁడాకర్ణాంతము నారిలాగి
వింటనమ్మెకుపెట్టి మగలేడిని జంపదమకింపనాఁదలేడి పేరిచూతిన
యమునఁబత్తికి రాజునకునమమనిలిచెను. మహోరసికుఁడగుటచేత రా
జాదంపతులపేరిమ తెలిసికొని విల్లెక్కువెట్టియుఁ గృష్ణమృగమురుజంప
కవిసిచెను. తక్కినజింకలంజంపఁ దలచినప్పుడు సయితము జడిసినవా

నిచూపులుతనపిల్లియురాండ్రి చూపులందలపించుచున్నకతమునరేని చేయిపట్టుసడలుచువచ్చెను. అడవిపందులుబురద గుంటలు నిడిచినో టిగడ్డినేలరాలఁ బసుగెత్తుకొనిపోవ రాజువానినివెదకుచు బురవయ డుగులజాడలుగలమార్గము ననుసరించి పోయెను. రాజు గుఱ్ఱముమీ దఁగూర్చుండి సగము శరీరము ముందుకువంగి యడవిపందులనేయు చుండనవిచెట్లకుఁ జేరబడి యచ్చటి నుండి సట్టు విచ్చి రాజు పైకుఱుక దమకించుచుండెను. అంతలో రాజు తీక్ష్ణబాణములు నేసి వానిశరీరములు చెట్లకంటుకొని పోవునట్లుచేసెను. అడవిపున్నయొక టి పొగరుకొని యతనిపైఁబడవచ్చుటయు నతఁడొక వాఁడియమ్ముదీ సి నేత్రికంధ్రిమునఁ గొట్టెను. ఆబాణము రక్తము స్పృసింపకయె కాకెనుమును జంపితామును నేలఁబడెను. ఖడ్గమృగములను జూచిముం దుగా గొమ్ములను నఱికి పిదపఁ గంఠములు ఖండించెను. దుష్టనిగ్ర హదీక్షితుఁడైన మహారాజు దుష్టమృగములు యున్నతి సహించి యూరకుండునా? సింహములకుఁ బ్రిబలతేజము మృగరాజబింబము నుండుటచే దశరథమహారాజు వానిని సహింపక పొదలలో నిద్రించు చున్న సింగములను మేఘగర్జనములఁ బోలుభయంకారములచేత లే పెను. ఏనుఁగులకు భయంకర శత్రివులగు సింగంబులం గూర్చి మున్నేనుఁగుల జంపుటవలన సింగములగోళ్ళలోఁదగులొక్కున్న కుంభస్థల మూక్తికముల నేలడొల్లఁజేసి తనకు యుద్ధమున సాయపడినయేనుఁగు ల ఋణముదీర్చెను. నెమిలి తనపించమువిప్పి గుఱ్ఱముదగ్గఱ నాడుచు న్నన గచబంధము వీడి వేగిలాడుచున్న కురులు గలపిల్లియురాండ్రిన ది తలపించుటచేత రాజు విల్లెత్తి దాని నేయఁజాలకపోయెను. కర్కశ విహారముచేత ముంగురులయందుఁ గ్రిమ్మిన చెమటబొట్లపై వాలి వాలి చివురుటూకులను విప్పి నీటితుంపురులతోఁ గలిసి వచ్చిన చల్ల నిగాలి యతని శరీరము స్పృశించి సుఖమిచ్చెను. ఇట్లు తక్కినకార్య

ములనెల్ల మఱచి రాజ్యభారము మంత్రులపైనిడి నెఱిజాణయగు పడఁ
తుకకు లొంగిన తెఱంగున రాజు వేఁటకు లొంగెను. అట్టివేఁటలో
నొకనాఁడు సేవకుఁ డొకఁడును లేనిచోట జ్యోతిష్మతీలతలు దీపము
లుగఁ గెంజిగురుఁబాకులు పాన్పులుగ దశరథనృపాల శేఖరుఁడు రేయి
గడపెను. అడవియేనుఁగుల చెవులచప్పుడులు భేరీనాదములుగ శకుంత
సంతతుల మనోహరకూజితములు వందిమాగధ వైతాళికగానములుగ రాజు మేలుకాంచెను. తనయనుచరులకుఁ గనఁబడకుండ నతఁడు లేఁడి నొకదానిని దఱుముకొని యదిచన్నజాడమబట్టి గమనాయాస ముచేత గుఱ్ఱమునోటనుండి నురుగు వెడల మునిజనసేవ్యమైన తమసా నదీతీరముం జేరెను. ఆనదిలో నొక్కఁడ కడవముంచినచప్పుడు కాఁగా నది యేనుఁగు ఘీంకారమనుకొని యాశబ్దమునబట్టి యాచాయల నతఁడొక తీవ్రబాణము నేసెను. రాజులకట్టి కార్యము నిషిద్ధమైనను ధర్మమార్గము నతిక్రమించి దశరథుఁ డాచెడ్డదారి తొక్కెను. ధర్మాత్ములు సమ్మతము రజోగుణ బద్ధులైనప్పుడు చెడ్డతోవలయందడుగిడుదురు కదా! ఆబాణ మతనిచేతినుండి వెడలఁగానే హా! తండ్రి! యనునట్టి యార్తరవము రాజు చెవినిఁబడెను. పడఁగానె యతఁడు విషణ్ణుఁడై యచ్చోటికిఁ జని వేఁపపొదచాటున బాణఘాతముచేత బాధపడుచు ఘటము చేతఁబట్టుకొని పడియున్న మునికుమారుని గనియెను. అమ్మహాకులీనుఁడు గుఱ్ఱముదిగి యమ్మునికుమారుని సమీపించి కులమేది యనియడిగెను. నేను ద్విజేతరుఁడ నని యామునికుమారుఁ డుత్తరముచెప్పెను. ఆమునికుమారుని కోరికమీఁద శరముతోనుండఁ గానే యతనిస కన్నులులేని తల్లిదండ్రులకడకుఁ గొనిపోయి పొర బాటుచే దానొనర్చిన యాపకార్యము వారి కెఱిఁగించెను. ఆవార్తవిని యావృద్ధదంపతు లెంతయు దుఃఖించి బాణ మూడదీయుమని రాజును గోరిరి. అతఁడట్లు తీయ మునికుమారుఁడు మృతినొందెను.

వృద్ధమునిం కన్నీరుచేతఁబట్టి "నావలెనె ముసలితనమందు నీవ్రను గాఢ మైన పుత్రశోకముచేత మృతినొందుదు" వని కాలితాపు తిన్నపాము విషము గ్రిక్కినభంగిని శాపాక్షరముల విడిచెను. శపించుటయుఁ బ్ర థమాపరాధియైన రాజట్లనియె. "అయ్యా! పుత్రినిముఖారవింద మెటిదో యెఱుఁగనినాకీశాపము కుమారులు కలుగుదురుగాక య ని యాశీర్వాదము చేసినట్లున్నది. పొలములో నగ్నికణ్ణులతో మండి నను నది పంటకు కారణమగునుగదా నేను వధ్యుఁడను. నిష్కరుణుఁ డను. మీయాజ్ఞ యేమి యని రాజడుగ నాతనయునికడకే నేనుపో యెదను. మాకగ్నిగూర్చు" మని యావృద్ధమౌని పలికెను మౌని యానతి నేయుమని సేవకులం బనిచి తనచేసిన యకార్యంబును, తన కందువలనఁ గలిగిన మహాపాతకమును శాపంబును దలంచుకొని దుఃఖించుచు బడబాగ్నితోఁ గూడిన సముద్రిమువలె మఱుగుచు రాజు రాజధానికిఁ జనియెను.

మహేంద్రిత్యులుఁ డైన యాదశరథమహారాజు సకలసంపద లుగలిగి యీవిధముగ మహీపాలనము సేయుచుండ నతనికిప్పటికి పదివేలేండ్లు గడచెను.; కాని శోకాంధకార నివారణంబును పితృదేవ తా ఋణవిమోచన కారణంబును సకలసౌఖ్య సంధానకారణంబును నగుసంతాన మతఁడు పడయఁడయ్యె.

అంతట సంతానకాముఁ డైన దశరథనృపాలునకు సంతతి గ లుగుటకొఱకై నిర్జితేంద్రియు లగు ఋష్యశృంగాది మహాములులు యాజ్ఞకులై యాతనిచేత యాగముచేయించిరి. మండు వేసవియందలి చండాతపము సహింపలేక బాటసారి చల్లని నీడనిచ్చుచెట్టు నాశ్రయిం చినట్లు దేవతలు రావణాసురునిబాధ కోడి హరినిశరణుజొచ్చిరి. క్షీరసా గరమునకు వారరిగిన యాక్షణమందె యాదిపురుషుఁడైన నారాయణుఁ డుమేలుకాంచెను. వెంటనే దర్శన మగుట భావికార్యసిద్ధి సూచకముగ

ధాతఆదిశేషునిమీఁద గూర్చుండియతని పడగలయందలి మణికాం
తులచేత తనద్యుతి మెఱియుచుండఁ బ్రిసన్నఁడై యున్ననారాయ
ణుని నిర్జరగణంబు దర్శించెను. పద్మాసనాసీనయై దువ్వలువచాటున
మెరయుమొలనూలు గలిగి లక్ష్మీదేవికూర్చుండ నామెతొడలపై పా
దములు చాచి యమ్మహావిష్ణువు పవ్వళించెను. ఉత్పల్లపుండరీక నేత్ర
ములవాఁడును బాలసూర్య ప్రభను బోలుదువ్వలువ దాల్చినవాఁడు
ను శరత్కాలదినమువలె రమణీయ దర్శనుఁడైనవాఁడు లక్ష్మికి వి
లాసదర్పణమయి జలధిసారమయి శ్రీవత్సముమీఁదఁ దనకాంతులు
వ్యాపింపఁ జేయు కౌస్తుభమాణిక్యమును ధరించినవాఁడును, దివ్య
భరణభూషితములయి శాఖలను బోలినబాహువులతోడ సముద్రమ
ధ్యంబున జన్మించిన రెండవపారిజాతమువఁలె నున్నవాఁడును, దానవ
స్త్రీలకపోలములయందలి మకరికాది పత్రాదుల సౌందర్యమును హా
రించి జీవవంతములై మెఱయు నండక సుదర్శనాద్యాయుధములచేత
ఘోషింపఁబడుచున్న జయములు గలవాఁడును, వజ్రాయుధవ్రణచి
హ్నము గలిగి పాములతో బగవిడిచి వినీతుఁడై చేతులు జోడించు
కొని పక్కన నిలిచిన గరుత్మంతుని పైఁగటాక్షవీక్షణములఁ బ్రస
రించువాఁడును, సౌఖ్యశాయనికులై పార్శ్వముల నిలిచియున్న భృగు
వు మొదలగు మహర్షులను యోగనిద్రాంత నిర్మలములై పావనము
లైన విరీక్షణముల ననుగ్రహించు చున్నవాఁడును, నగుజగద్వల్లభునకు
నారాయణునకు వంద్యునకు దైత్యభంజనునకు నవాఙ్మానసగోచరు
నకు నమస్కరించి వేల్పులిట్లు పొగడిరి. మొట్టమొదట విశ్వము సృ
జియించి పిమ్మట విశ్వము పోషించి యనంతరము విశ్వము నాశనము
జేయుచు ముత్తెఱంగులనుండు మహాత్మునకు నీకు నమస్కారము. ఆ
కశమునుండి పడినజలము మొదట నొక్కటే రుచిగలిగి యుండియు
దేశదేశంబులఁ బ్రవహించిన పిదప రుచి మారునట్టులు నీవు సహజము

గ నిర్వికారుఁడ వయ్య త్రిగుణభేదముచేత నీవుమాకుచుందువు. స్ఫటికము తెల్లనయ్యా, నాయాగంగుల వస్తువులయెదుట బడినప్పుడా యా రంగులను దాల్చినట్లు నీవొక్కఁడవయ్యా ననేకోపాధుల నాశ్రయించి యనేక రూపములఁ గనంబడుచుందువు. నీవు కొలతకు దొరకవు. విశ్వములను కొలవఁగలవు. నీవు కోర్కెలు లేనివాఁడవయ్యా నెర్లరకోర్కెలఁ దీర్పఁగలవు. నీవజేయుఁడవు. ఎల్లయెడల నీకు జయమగును. అవ్యక్తుఁడవయ్యా వక్తకారణుఁడవు. హృదయస్తుడవైనను దూరస్థుఁడ వంచును గోరికలులేని మహాతపస్వి వంచును పరమదయాళుఁడ వంచును ముసలితనములేని పురాణపురుషుఁడ వంచును నిన్ను పాజ్ఞులునుతింతురు. నీవు సర్వజ్ఞుడవు. నిన్నెవరెఱుఁగరు. సమస్తమునకు నీవెకారణము. నీకునునీవెకారణము. నీకొక ప్రభువులేఁడు. నీవందఱకు ప్రభుఁడవు. నీవొక్కరుఁడవె కాని యన్నిరూపుల నీవుందువు. సప్తసామంబులు నిన్ను సంస్తుతించు. సప్తసాగర జలంబు నీకు శయనంబు. సప్తజిహ్వుఁడు నీకు ముఖము. నీవు సప్తలోకాశ్రయుఁడవు. చతుర్వర్గఫల మయిన జ్ఞానము, చతుర్యుగములయందు వ్యాపించిన కాలము, చతుర్వర్ణ సమేత మయిసలోకము చతుర్ముఖుఁడవైన నీవలననె కలుగుచున్నవి. హృదయస్థితుండ వైన నిన్ను యోగులుము క్తినిమిత్తమయి చిరతారాభ్యాసమున నిగ్రహింపఁబడిన మనస్సుచేత ధ్యానించుచుందురు నీవజుఁడవయ్యా జన్మములెత్తుచుందువు. కోర్కెలు లేనివాఁడవయ్యా శత్రిపుటం జంపుచుందువు. నిద్రించుచుండియు జాగరూకుఁడ వగుదువు. ఇట్టినీ విచిత్రిప్రభావముల నెవ్వఁ డెఱుఁగును? శబ్దాది విషయముల ననుభవించుటకును దుస్తర మగుతపము జేయుటకును, ప్రజలఁబెంచుటకును, నుదాసీనభావము దాల్చుటకును నీవె సమర్థుడవు. పురుషార్థసిద్ధి హేతువులైన మార్గములు శాస్త్రములయందు భిన్నభిన్నములుగఁ గన్పడుచుండియు నెట్టకేలకు నీలో నైక్యమ

గును. గంగాపరివాహము భిన్నభిన్నములుగఁ బ్రవహించుచున్నను గొట్టకొనకుఁ సముద్రమున జేరునుగదా! సమస్తకర్మలు నీకర్పించి చిత్తమును నీయందాయత్తము జేసి వీతరాగులై యుండుయోగులముక్తికి నీవేగతివి. పృథివి మొదలగు పంచభూతములయందు నీమహిమ పరిత్యక్తమయి కనఁబడుచున్నను వాచామగోచరమయియున్నది. అట్టినీ పరిభావ మింక ననుమానాది ప్రమాణములును వేదములును నెటులవర్ణింపగలవు. నీనామము స్మరించినంత మాత్రమునఁ నరునినీవు పావనముజేయుచున్నావు, ఇంక నీదర్శనమే యైనపక్షమున నెట్టిఫలములు చేకూరునో దీనింబట్టి యూహించుకొనవచ్చును. జలధియందలి రత్నరాశియు భానుమండలమందలి కిరణజాలమును లెక్కింకుట కెట్లుతరము గాదో యట్లె నీపరిభావమును నవాఙ్మానసగోచరంబు. నీవు పొందనిదియుఁ బొందఁదగినదియు విశ్వమున నేదియులేదు. నీవు లోకమునఁబుట్టి జన్మకర్మలకు లోనగుట లోకముననుగ్రహించుటకె సుమా, దేవా! తావక పరిభావి శేషంబును, కొంతవఱకు నుతించి యూరకుండుట మాయూయాసము చేతను నజ్ఞానముచేతను గాని నీగుణములను సంపూర్ణముగ గొనియాడ గలుగుటచే గాదు" ఈవిధంబున బరమేశ్వరు గొనియాడి దేవతలతనిని బ్రసన్ననిఁ జేసికొనిరి. కాని యీవాక్కు లాపరమేష్ఠియొక్క నైజగుణములె కాని నుతులుకావు.

అంతట నా రాయణుఁడు కుశలపరిశ్న మడిగి సురల నాదరింప వారు రాక్షససముద్రము ప్రళయమందక పొంగిపొరలి జంగంబును ముంచుచున్న వార్త లాహరి కెఱిఁగించిరి. అదివిని కరుణాసాగరుఁడగు నాహరి సముద్రతీరశైల గుహలోనుండి బయలువెడలు ప్రతిధ్వని ననుసరించుచు సముద్రఘోషముఁ దిరస్కరించు గంభీరమైన స్వనముతో నిట్లనియె. ఆపురాణ కవీంద్రుని యందుండి తగిన వర్ణస్థానముల బొంది యుచిత సంస్కారముల బొంది వెడలిన

కతమున భారతి కృతార్థురాలైన దని తోఁచెను. దంతకాంతియను చందికతోడవెలయుచున్న యావాకూపారము నారాయణునిచరణం బులం బ్రవహించిన గంగయార్ద్రవ్ముఖముగఁ బ్రవహించుచున్నదో యన్నటుల వెలసెను. "ఓయమదులారా నరునియందుఁ బుట్టుసత్వర జోగుణములను దమోగుణమడంచినటుల మీపప్రభావముల నెల్ల రా క్షసులడంచిరని నేనెఱుంగుదును. తెలియక చేసినపాపంబువలన సజ్జ నుని మనంబు తప్తమౌకరణి రాక్షసులచేత జగత్త్రియంబు తప్తమ గుచున్నదని నేనెఱుంగుదును. నేను మహేంద్రుండును నేకకార్య పరులమైయుండ వజ్రినన్ను వేరే యిక్కార్యమున వేఁడవలయునా. అగ్ని ప్రార్థింపకయె వాయువు సాయపడఁడా? ఆదనుజనాథుఁడు మున్ను తనతలలు తొమ్మిదింటి నగ్నికి సమర్పించి పడియవతల నాచ క్రాయుధంబున కెఱ జేయుటకె దాచి యున్నాఁడు. తొల్లి బ్రహ్మ దేవుఁ డిచ్చినవరంబులంబట్టి యాదురాత్మ్నని యవాన్నత్య మింతవఱ కు మంచిగంధపుచెట్టు సర్పవృద్ధిని సహించునటుల సహించితిని. ధాత యతనితపంబునకు సంతుష్టుఁడై వరములు వేఁడుమన నద్దనుజుఁడు "మ నుష్యులను నేను లెక్కసేయను. దేవతలుచేతఁగూడ నాకుచావులే కుండ వరమీయవలసిన"దని కోరెను. నేను దశరథరాజనందనుఁడనై పుట్టి యుద్ధరంగమున కాతనితలలు తామరపువ్వుల నర్పించినవిధమున బలిగా నర్పించెద. అచిరకాలంబుననె మీరు యాగములయందు విధి విధానముగవేల్పఁబడునట్టియు మాయ్యదైత్యులు స్పృశింపనట్టియు హవిర్భాగముల నెప్పటియట్ల భుజింప గలరు. ఈవరకు మీరు విమా నములనెక్కి నిర్భయముగఁ దిరుగలేక మేఘములమాటున నొదిగి యొదిగి తిరుగుచున్నారు; ఇఁకమీఁద రావణుని విమానమగు పుష్ప కమునుజూచి చిత్తక్షోభము బొందనక్కరలేదు.

రావణాగ్నిహముచేత వాఁడిపోయిన యమరసస్యముమీఁద

వాక్యామృతమీవిధముగా గురిసి కృష్ణమేఘమంతర్ధాన మొందెను. దేవకార్యము నిర్వర్తింపనుద్యుక్తుడైన యావిష్ణుదేవుని మహేంద్రాది దేవతలు, వృషులు పువ్వులచేత వాయువు ననుసరించినటుల దమ తమయంశములచేత ననుసరించిరి. అంతట దశరథమహారాజు పుత్రికా మేష్టిచేయఁగా యాగముయొక్క యంతమందు ఋత్విజులాశ్చర్యము నొంద నగ్నియందు దివ్యపురుషుఁడొక్కఁడుద్భవించెను. ఆపురుషుని చేతిలో నొక కనకపాత్రిముండెను. ఆపాత్రిలో దివ్యపాయస ముం డెను. ఆదినారాయణుఁడు పాయసరూపమున నాపాత్రిలోఁ బ్రివే శించి యుండుటంజేసి యాపాత్రి మిక్కిలిబరువైనందున నాదివ్యపు రుషుఁ డతికష్టముతో దానిని మోసెను. పౌత్రిజాపత్యపురుషుఁడు తెచ్చిన యాపాయసమును దేవవల్లభుఁడు క్షీరసాగరసారమయిన యమృతమును గ్రహించినటుల దశరథుఁడు సంతోషమున గ్రహిం చెను. జగత్త్రయైకవిభుఁడైన నారాయణుం డారాజుకడుపునఁ గొడు కయిపుట్టఁదలంచినందుననతనివంటిధన్యులుజగంబునలేరని సర్వజనులు కొనియాడిరి. సూర్యుఁడు లేతయెండను భూమ్యాకాశంబులకుఁ బం చియిచ్చినట్లు పాయసచరువురూపుదాల్చిన యావిష్ణుతేజమును రాజు భార్యల కిద్దఱకు సమముగఁ బంచెను. ఆరాజునకుఁ బట్టపుదేవియైన కౌసల్యయందు మిక్కిలిగౌరవము, కేకయరాజపుత్రికయందు మిక్కిలి ప్రేమ. అందుచేత వాని కిరువురకుఁ బాయసము చెరిసగము నిచ్చి వారిభాగములలోనుండి సుమిత్రకుఁ గొంతపాయసమిమ్మని రాజు వారిరువురం గోరెను. పరేంగితజ్ఞానముగల భర్తయొక్క యిచ్ఛాపత్ర కార మాదేవు లిరువురు నిర్విచారముగఁ దమతమభాగములలో సగ ముతీసి సుమిత్రకిచ్చిరి. మదపుటేనుఁగుయొక్క గండస్థలద్వయము నుండి స్రవించుమదమును దుమ్మెద సముగాఁ జూచునట్లు దనయం దలి గాఢానురాగముచేత బాయసముపంచియిచ్చిన యిద్దరు సవతుల

యెడ సుమిత్రి సమానప్రేమ గలిగియుండెను. అమృతమయములైన సూర్యకిరణములు జలమయమయిన గర్భమును ధరించునట్లు ధశరథుని మహిషులు ప్రజలమేలుకొరకు దేవాంశసంభవ మయినగర్భమును ధరించిరి. రాణు లొక్కమారుగ గర్భములుదాల్చి తెల్లబారిన మేనులు గల్గి లోనపంటగల్గియుండు సన్యసంపదలవలె విరాజిల్లిరి. శంఖచక్ర గదాఖడ్గపరిముఖములయిన యాయుధములు చేతఁబట్టికొని వామనులు తమ్ము సంరక్షించునట్లు దేవులు మువ్వురుఁ దరుచుగా స్వప్నములు గాంచఁజొచ్చిరి. తనబంగారు జొక్కలకాంతి నింగి నెల్లడ నలము కొనఁ దనమహావేగమునకు గదలి మేఘములు వెంటఁ బాఱ గరుత్మంతుఁడు తమ్ముమ్ముగుర వీపుమీఁద నెక్కించుకొని యంతరిక్షమున బారుచున్నట్లు వారు కలలు గాంచిరి. వల్లభుఁడైన నారాయణుఁడు తనకిచ్చిన కౌస్తుభమణి వక్షస్థలమున వ్రేలుచుండఁ దామర పువ్వువీవన విసరుచు లక్ష్మి తమ కుపచారము జేసినట్లుఁగూడ వారు కలలు గనిరి. ఆకాశగంగలో స్నానముచేసి వేదపాఠములు సేయుచు సప్తమహర్షులువచ్చి తమ్ముఁ బూజించినట్లుఁగూడ వారు స్వప్నములు గాంచిరి. ఆస్వప్నవృత్తాంతములను భార్యలు వినిపింప విని మహారాజు మిక్కిలి సంతోషించి జగదేకగురుఁడైన జనార్దనునకుఁ దాను దండ్రియగుట యెఱిఁగి తన్ను ధన్యునిగ నెంచుకొనెను. చంద్రుఁ డొక్కఁడయ్యు నిర్మలములగు జలములందు వేఱ్వేఱు రూపములు దాల్చి యుండునట్లు మహావిష్ణు వొక్కఁడయ్యు వారి గర్భములయం దనేక రూపములు దాల్చియుండును. అంతట దశరథమహారాజుయొక్క యగ్రమహిషియైన కౌసల్య జ్యోతిర్మయ మయినయోషధిని రాత్రి గాంచినవిధమున శోకమడంచునట్టి కుమారునిగఁనియెను. మిక్కిలి యభిరామమయిన శరీరముగలుగుట చేతను జగంబునకుఁ బ్రియమధ మంగళకారణ మయినరామనామధేయ మాకుమారునకుఁ దండ్రి యిడెను.

అపరిమితతేజోరాశియయి రఘుపంశప్రదీపమయిన యాకుమారుని కాంతిసుందర శయ్యాగృహమందలి దీపములన్నియు మందతేజములై యుండెను. రాముడు జనించి శయ్యపై నుండుటచేత సన్నని యుదరంబుగలదై కౌసల్యా మహాదేవి సైకతాంభోజబలిచేత నొప్పుశర త్కాలగంగవలె నుండెను. కైకేయికిబుట్టిన కుమారుడు శీలవంతుడై భరతుండను నామము బడసెను. ఐశ్వర్యము వినయమలంకరించినటు లాకుమారుడు తల్లినలంకరించెను. సుమిత్ర లక్ష్మణశత్రుఘ్నులను కవలబిడ్డలను లెస్సగా నభ్యసింపఁ బడినశాస్త్రవిజ్ఞానవినయబులను గన్నట్లుగనియెను. భూమిమీఁద నవతరించిన పురుషోత్తముని వెంట స్వర్గమంతయు వచ్చినట్లు సకలసద్గుణములఁ గాంచి జగతికోష రహితమయి వెలయుచుండెను. నాల్గుమూర్తులతో నారాయణుండు భువి నవతరించుటంజేసి భూళిలేకుండ గాలివిసరె. దశముఖునికి జడిసిన దశదిశలు నిర్భయముగా నూపిరివిడిచినట్లుండెను. అగ్ని పొగలేక వెలుంగుట చేతను శుద్ధకిరణుఁడై సూర్యుఁడు ప్రకాశించుటచేతను రావణునిచేత బాధింపఁబడిన జగమంతయు శోకమును విడిచి సుఖించునట్లుండెను. ఆసమయంబున రావణుని కిరీటంబునుండి రత్నములు నేలఁగూలెను. అవి రాక్షసరాజ్యలక్ష్మి విడిచిన కన్నీటిబొట్లోయనునట్లుండెను. దశరథమహారాజునకు నందనోదయ మయ్యెనని పుత్రోత్పన్నవసూచకముగ మొట్టమొదట మ్రోసినని దేవదుందుభులె. దశరథునకు సంతానముగలిగినందుకు వానిమందిరమున సంతానవృద్ధిములు జాజులపుప్పులవానగురిసి పుత్రోత్సవము జేయు కార్యములలో నదియె మొదటిదయ్యెను. జాతకర్మ మొదలయిన సంస్కారములుగలిగి నాదులయొద్ద బాలు డాదివుచు శిశువులు నలువురు జనకునకు మహానంద జనకులయి వర్ధిల్లిరి. అగ్నికి సహజమయినకాంతి హవ్యముచేత మరింతవృద్ధియైనట్లు కుమార చతుష్టయమునకు సహజమయిన విషయము

విద్యచే నత్యధిక మయి విరాజిల్లెను. అన్యోన్యమైత్రి కలిగి వర్ధిల్లినట్టి యాకుమారులు బుతువులు నందనవనమునకు వన్నె దెచ్చినట్లు రఘునం శమునకు వన్నె దెచ్చిరి. సౌభాగ్యమును సమానము యినను స్నేహాతిశయ మున రామలక్ష్మణు లొకజతగాను భరతశత్రుఘ్నులు లొకజతగాను గూడి మెలంగుచుండిరి. అగ్నికి వాయువునకును, జంద్రునకును సము ద్రునకును, మైత్రి విడని తెఱంగున నా రెండు జంటలకును భేద మెన్నఁడు లేకపోయెను. గ్రీష్మకాలాంతమందుఁ గాసుమబ్బులు గారొక్కొన్నదిన ములు జనులకు సుఖము గలుగఁజేయునట్లు వినయతేజస్సంపన్న లయిన యాకుమారులు పౌరుల కమితానందముఁ గల్గించిరి. చతుర్విధ ముగానున్న యానరపాలుని సంతానము ధర్మార్థకామమోక్షము లనియెఱు చతుర్విధపురుషార్థము లవతరించినటులుండెను. నేర్పు నాలు గుచెఱఁగు లేర్పుచున్న యామహారాజును నాలుగుసముద్రములు రత్న ములచేతఁ బూజించునటుల పితృవత్సలులైన నలుగురకుమారులు గుణములచేతనర్చించిరి. దశరథమహారాజు శత్రువులనెల్ల బరాజయము నొందించి నలుగురు కుమార్తెఁగలిసి సుఖించుచుండెను.

అంతట విశ్వామిత్రుఁ డొక్కనాఁడు దశరథునికడకుఁబోయి యజ్ఞసంరక్షణార్థము కాకపక్షధరుఁడైన రాముని బంపవలసిన దని యాచించెను. పరాక్రమవంతుల విషయమున వయస్సు చూడరుగదా నిరంతరసజ్జనసేవ చేయునారాజు మునినిమిత్తము లక్ష్మణసమేతముగ రాముని బంపెను. రఘువంశపురాజులు యాచించెమువారికిఁ బ్రాణ ములనైనను దాఁచక యిత్తురుగదా! రామలక్ష్మణుల నిర్గమనము కొఱకు పురవీథులన్నియు నలంకరింపవలసినదని మహారాజు శాసిం చెను. పురజనులలంకార మారంభింపక ముందె మేఘములు వాయు సహాయముంగాంచి పుష్పవర్షములు గురిసి రాజాజ్ఞనెల్లించెను. ధను వులు ధరించి యాకుమారులిద్దఱు తండ్రియాజ్ఞ నెరవేర్పఁ దలఁచి

యాతని యడుగులకు మ్రొక్కిరి. ఆరాజును మ్రొక్కుచున్న వారి మీఁద బాష్పములు విడిచెను. జనకుని బాష్పబిందువులచేఁ దడిసిన కూఁకటులతో హస్తముల నొప్పారువిండ్లతో రామలక్ష్మణులు మునివెంటఁ జనుచుండఁ బురవీధులయందు బౌరజనులదృష్టులు తోరణ మాలికలై యుండెను. లక్ష్మణసమేతుఁడైనరాముని పంపింపవలసిన దని కౌశికుఁడు యాచించినందున దశరథుఁడు కుమారులతోఁగూడ సైన్యమునంపక వారిని సంరక్షించుటకుఁ దనదీవెనయే చాలునని యాశీర్వదించి పంపెను. విశ్వామిత్రుఁడు వారిం దోడ్కొనిచని మార్గమధ్యమందు బలాతిబలములను విద్యల నుపదేశించెను. ఆవిద్యల ప్రభావముచేత నాబాలకులు మార్గాయాసమున్ జెందక తమతల్లుల కడ నున్నటుల సుఖముగనుండిరి. చిన్ననాఁటనుండియు వాహనము లెక్కి తిరుగుట కలవడిన యానృపకుమారులు కాలినడక నరుగుచు న్నను దమ పిత్రుసఖుఁడైన విశ్వామిత్రుఁడు చెప్పుచుండు పూర్వగా థల వినుచుండుటచేత వారి కాయాసమే కనఁబడలేదు. సరోవరములు మంచినీళ్ళచేతను, విహంగములు మధురకూజితములచేతను, వాయు వులు సుగంధపుష్పసంతతులచేతను, మేఘములు నీడలచేతను, ధశరథ పుత్రులను సేవించెను. తామరపువ్వులతోఁగూడిన కొలంకులవలనఁ గాని నీడనిచ్చి శ్రమనడంచువృక్షములవలనం గాని రామలక్ష్మణుల దర్శనమువల్లఁ గలిగినంత సుఖమును మహాములుఁలు గాంచరైరి. ఫలనేత్రినిచేత మదనుఁడు దగ్ధుఁడైన యాయాశ్రమంబు మార్గమధ్య మందుండుటంజేసి దానిం జొచ్చి రాముఁడు కార్మ్మికధరుఁడై యచ్చట నుండ వికృతిచేష్టలచేతఁ గాక యాకారముచేత నతఁడు సాక్షాత్ మన్మథుఁడువలె నుండెను. పాపోపహతురా లైనసుకేతునం దన తాటక వనమునెల్ల నాశనముచేసినదని గాధేయునివలన వినిధను ష్కోటుల నేలమీఁదనిలిపి రాజపుత్రులు విండ్లెక్కఁ బెట్టిరి. ఆధనుష్టం

కారములు విని కపాలకుండలములు చెవుల వేలాడ కృష్ణపక్ష రాత్రి
ములవలె నల్లనిచాయ గలిగి కొంగలతోఁగూడిన మేఘమువలె దాట
కివచ్చెను. తమగమనవేగముచేత మార్గమండలివృక్షములు పెల్లగిలఁగ
శవములమీఁదిగుడ్డపేలికలు మేనధరించి పెద్దపెట్టున నఱచుచు శ్మశా
నభూమిమీఁద నిలుచు గాలివలె విజృంభించి యారాక్షసి రాముని
మీఁదఁ బడెను. కట్టినలెనెత్తి యున్నభుజముగలిగి వేలివుల్లొడ్డాణము
గాధరించి యున్నయారాక్షసాంగనమీఁద రాముఁడు దయను బాణ
మునుగూడ విడిచెను. ఆరామబాణమువలన రాతివంటితాటక దేహ
మునందుఁ బడినరంధ్రము రాక్షసవంశములో నంతవఱకుఁ బ్రివేశిం
పఁజాలని యమునకు ద్వారమయ్యెను. రామబాణభిన్నయయి యా
రక్కసి నేలంగూల దానికి యడవిమాత్రిమేగాక జగత్రియంబుఁగెల్చి
వెలయుచున్నదశాననునిమైశ్వర్యముగూడ గంపించెను. రాముఁడని
యెడు మన్మథునిబాణప్రుదెబ్బ హృదయయమున నాట తాటక రక్త
మనియెడు గంధము మేననలఁదుకొని ప్రాణనాథుని సమక్షము జేరె
ను. మగటిమికి మెచ్చి విశ్వామిత్రుఁడతనికి ధైర్యలనుజంపు నస్త్ర
ముపదేశించెను. సూర్యకాంతము కట్టులనుగాల్చు తేజమునుసూర్యునివ
లననేగ్రహించునుగదా! అనంతరము వామనాశ్రిమవృత్తాంతము ము
నివలన విని రాఘవుఁడు దదాశ్రిమము జేరి పూర్వజన్మవృత్తాంతము
ను స్మరియింపఁ జాలకపోయినను మిక్కిలి యుత్సాహము గలిగి
యక్కడ వసించెను.

అంతట మునివరుఁడు రాఘవులతోఁ దనయాశ్రమముఁ జొచ్చె
ను. ఆతపోవనము దేవతార్చనకై శిష్యులు సిద్ధముచేసిన పుష్పముల
తోఁ బల్లవాంజలులు సమర్పించుచున్నమహీరుహములతో మెఱయలెత్తి
చూచుచున్న లేళ్ళతో నెంతో సొగసుగా నుండెను. అనంతరము వి
శ్వామిత్రుఁడు యజ్ఞదీక్షవహింప సూర్యచంద్రులుదయించి కిరణము

లచేత నంధకారమునుండి జగమును గాఁపాడినట్లు దశరథనందననులు బాణములచేత మఖమును రక్షింపఁబూనిరి. యజ్ఞవేదికమీఁద మంకెనపువ్వులంత నెత్తురుబొట్లు రాక్షసమాయచేబడెను. అవి జూచి ఋత్విజులు మిక్కిలిభయపడి తమతమకర్మములు మానకొని కూర్చుండిరి. అంతటరామునఁడు తనయమ్ములపొదినుండి యొకతీవ్రబాణంబుఁ దీసివింటందొడిగి తలయెత్తి పయికిఁ జూచెను. చూచునప్పటికి నభంబుపై రాక్షససైన్యము గనఁబడెను. ఆసేనయొక్క మొగ్గలు గద్దలరెక్కలగాలికిఁ గదలుచుండెను. అప్పుడు రాముఁడు ముక్కడిరక్కసులను విడిచి యజ్ఞవిఘ్నకారులలో ముఖ్యనాయకులగు దైత్యులమీఁద నమ్ములనేసెను. మహాభుజంగములమీఁద కుఱుకునట్టిగరుత్మంతుఁడు నీటికట్టల జోలికిఁబోవునా? అస్త్రకోవిదుఁడైనరాముఁడప్పుడు వింట వాయువ్యాస్త్రముం దొడిగి వైచెను. అదిడగిలి తాటకాతనయుఁడు కొండంత బరువుండియు నొకపండుటాకువలె నేలఁగూలెను. అనంతరము మాయచే నిట్టటుఁ దిరుగుచున్నసుబాహు వనియెడుమఱి యొకదైత్యుని దుత్తునియలుగా ఖండించి యాశ్రిమంబున కావలఁ బడవైచి పులుఁగులకు విందు జేసెను. విఘ్నము లేకుండ యథావిధిగ యజ్ఞముచేయించిన యా రాజసుతులను మునికులపతి యగువిశ్వామిత్రుడును ఋత్విజులును గొనియాడియాశీర్వదించిరి. కాకపక్షములు గదలునట్లుగా రామలక్ష్మణులు మునికి నమస్కరింప నతఁడు మహానంద మొందియవబృథస్నానములచేతఁదడిసినవారిశిరస్సులను దనచేతనిమిరి దీవించెను. అప్పుడు విదేహరాజైన జనకుఁ డొకయాగము సేయఁదలపెట్టిదానికి విశ్వామిత్రునిరమ్మని ప్రార్థించెను. జనకుని యింటనున్న శివధనుస్సుంజూడరాఘవులు కుతూహలపడుచుండుటంజేసి గాధేయుఁడాజన్నమునకు వారిఁదనవెంటఁ దోడ్కొనిపోయెను. అంతట వారు మునితోఁ బయనమై నడిచి సాయంకాలమగునప్పటికి గౌతమధర్మప

త్నియైనయహల్య యేయాశ్రమంబున శ్రుణకాల మిందుసిభార్యయ
యెయ్యనో యాయాశ్రమంబుంజేరి యాచెట్లనీడలవసియించిరి. చిరకాల
మునుండి శిలారూపముంగైకొని పడియున్న యాగౌతమపత్ని రామ
పాదరజము సోకినంతమాత్రమున శాపమోక్షము గాంచిమనోహర
మైన యాకారము దాల్చియుండెను. రామలక్ష్మణసహితుండై కౌశి
కుడు తన యింటికరుదెంచినాడని వినిజనకమహారాజు భక్తిమెఱయ
నర్ఘ్యాదులతో గూడినధర్మముయొక్క యవతారమోయనునటు
ల మెఱయుచున్న విశ్వామిత్రుని కర్ఘ్యపాద్యముల నిచ్చెను. విదేహ
పురవాసులయినజనులు గగనముకుండి దిగివచ్చిన పునర్వసునక్షత్రము
లువలె మెఱయుచున్న యారాఘవులను దనివిసనకుండఁ జూచి రెప్ప
పాటులు తమచూడ్కికి నడుమలంతరాయము గలిగింపుచున్నవని వి
సిగికొనుచు నానందించిరి. జనకునియాగము సమాపమగుటయు వి
శ్వామిత్రుడు శివధనుస్సును జూడరాముఁ డుబలాటపడుచున్నాఁడని
యామహారాజుతోఁ జెప్పెను. మిక్కిలిసుకుమారమగురూపముగలయా
రఘునందనుం జూచి మేటి విలుకాండ్రకైన నెక్కిడ నలవికాని యా
విల్లుండలంచి యది యెక్కిడినవానికే తనకూఁతునిచ్చెదనని ప్రతిజ్ఞ
చేసినందుకు జనకుఁడెంతయు మనఃపీడనొందెను. "ఓమునీంద్రా! మ
దపుటేనుఁగుల కైనను సాధ్యముకాని మహాకార్యము పిల్లయేనుఁగు
చేయఁగడఁగుట హాస్యాస్పదము, కావుననీతఁడు ధనువు స్పృశించుట
కునేను సమ్మతింపను. మహాధనుర్ధరు లగురాజు లెందరో యిదివఱ
లో వచ్చి యీధనువును స్పృశించి భగ్నమనోరథులయి సిగ్గుపడిపో
యిరి" యని జనకుఁడు కౌశికునితో ననెను. ఆపలుకులు విని మహర్షి
యారాజునకిట్లనియె. "రాజా! యీకుమారుఁడు మహాబలుఁడు వజ్రా
యుధము మహాపర్వతములఁ గూల్చునటుల వీని మహాబలము నీచా
పమును భంగముసేయును. అని యాప్తుఁడైనమునిపల్కుటయు మిణు

గుబుసువంత యగ్నికణములో నత్యంతమైన దాహశక్తి యిమిడియు
న్నటులకాకపక్షధరుఁడైన రాఘవునియం దుగ్రతేజము లీనమైయున్న
దనిజనకుఁడు తలంచి మహేంద్రుఁడు మెఱుపుదెమ్మని మేఘములనం
పినటుల శినకార్ముకముఁదెమ్మని తనపరిచారికలను గుంపులు గుంపు
లుగాఁబంపెను. జింకరూపముదాల్చి పాతిపోయిన యజ్ఞముమీఁదనే
వింటినుండి పరమేశ్వరుఁడు బాణములువిడిచెనో, నిద్రించుచున్న పాము
వలె నెయ్యది భయంకరమైయున్నదో యట్టిహరిధనస్సును జూచిరా
ముఁడుగ్రహించెను. కొలువులోనున్న వారందఱు తెప్పవాల్పక తన్నుఁ
జూడరాజకుమారుఁడు మీనకేతనుఁడు పుష్పధనువెక్కిచినటు లవలీ
లఁగా మహాశైలమటులున్న యావింటను నారి సంధించెను. అవ్వల
రాముఁడు గట్టిగనారిలాగ ధనువు మేఘముగర్జించునటుల పెళపెళరవము
తోవిఱిగిపోయెను. ఋత్రియులకుబద్ధశత్రుండైన పరశురామునకుమరి
యొకక్షాత్రతేజముపర్వతమువలో జన్మించినదని ఘోషించినవిధము
ననాధ్వనియొప్పెను. రుద్రికార్ముకమునందు రామునిభుజసారముదెలి
సికొనిమిథిలరాజు రూపవతియు నయోనిసంభవయు నగుదనకూఁతును
సీతనుశౌర్యశుల్కముగ్రహించి యగ్నియెదుటవలెనే మహర్షియెదుట
నర్పించెను. నిమికుఁబ్రభూతమైనసీతను మీకుమారునకుఁ జేసికొండ
ని వేఁడుచుజనకుఁడు దశరథునికడకుఁ దనపురోహితుని వినయపూర్వ
కముగాఁబంపెను. దశరథుఁడంతకమున్నే తగినకోడలుకొఱకు వెదకు
చుండె. అట్టిసమయమునందె జనకపురోహితుఁడాతనికడకుఁబోయెను.
ధన్యులయినవారుతలఁచుకొన్నంతమాత్రముచేతనే కల్పవృక్షఫలము
లువలెఁ గామితార్థములుసిద్ధించుచుండును. ఆపురోహితునివాక్యముల
కానందమొందిదశరథుఁడు తనసైన్యములవలన రేఁగినదుమ్ము భానుం
మండలము గప్పబయమైపోయెను. మిథిలాపురముఁ జేరి
దానిచుట్టును విడిసెను. సైన్యములుచెలరేగితోటలలోనిచెట్లు పాడుచే

చేసెను. అప్పుడు పడుచుపడఁతి భర్తయొక్క విపరీతచేష్టల కలుగక యొప్పుకొనినటులు పురలక్ష్మీయా సైనికులదుండగముల కెల్లసహించెను. ఎల్ల సాంపత్తిదాయమును లెఱిఁగిన యామహారాజు లిద్దరును వరుణవాసవు లటులు భాసిల్లుచుఁ బుత్రికా వివాహములను మహావైభవముతోఁ జేసిరి. రాముఁడు సీతను వివాహమాడెను. ఆమె చెల్లెలును లక్ష్మణుఁడు స్వీకరించెను. జనకునిసోదరుండగు కుశధ్వజుని పుత్రిక లిద్దఱును భరతశత్రుఘ్నులు వివాహమాడిరి. కొత్తపెండ్లికూఁతులంగూడిన యానలుగురుకుమారులు ఫలవంతులై సామదాన భేదదండములనియెడు వేళ్ళంబరగెడు దశరథుని చతురుపాయంబుల పగిదిం దనర్చిరి.

ఆ రాజకుమారులును రాచకన్నెలుఁబరస్పరసమాగమముచేత ధన్యులై ప్రకృతిప్రత్యయములట్లు వెలసిరి ఇట్లునల్వురకుమారులపెండ్లిం డ్లుచేసి దశరథుఁడు జనకునివీడ్కొని యయోధ్యకుఁబయనమైపోయెను. అత్తరి జంఝామారుతముబయలుదేరి మార్గముననున్న చెట్లనుగూల్చి గట్టుతెగఁగొట్టికొని వట్టినేల ప్రవహించు చెఱువునీటివలె దశరథుని సైన్యము నెంతయుం జిక్కువెట్టెను. భానుమండ్లము బరివేషము చుట్టెను. ఆపరివేషము చుట్టచుట్టుకొని గగుత్మంతునివాన జిచ్చిపడియున్న పామువలెను భానుమండలము దానినెత్తిమోఁదనుండిపడినమణివలెనువెలసెను. అప్పుడుసాయంకాలమయ్యెను. క్షత్రియరక్తముతో బితృతర్పణములుసేయునట్టిభార్గవరాముని రమ్మనిపిలుచుచున్నవో యనట్లు పడమటిదిక్కున నక్కలఱచెను. చండమారుతము మొదలగు దుశ్శకునములం గనిపెట్టి దశరథుఁడు భయపడి వానికిశాంతులు చేయుమని గురువునడుగ సర్వజ్ఞుఁడయిన యావసిష్ఠుఁడు తుదకు శుభమగుననిచెప్పి యాతనిభయము బాపెను. అప్పుడు సైనికుల యెట్టయెదుట నద్భుతమైన మహాతేజ మొకటి కనఁబడెను. కన్నులు సవరిం

చుకొని వారు నిదానముగఁ జూచున ప్పటికాతే
జముపురుషరూపమైకనఁబడెనఁ. చంద్రునితోఁగూ
డిన సూర్యుఁడట్లు, సర్పముతోఁగూడిన చందన వృక్షమట్లు తండ్రి
యంశమైన యజ్ఞోపవీతంబును, తల్లియంశమైన యాయుధమునుదాల్చి,
వచ్చి పరశురాముని మహోగ్రహమున నిష్కరుణుఁడై తల్లింజంపుమని
యాజ్ఞాపించినతండ్రియానతిదాటక గడగడవడంకుచున్న తల్లిశిరమును
గండ్రిగొడ్డటం దెగనేసి పితృవాక్యపాలకుఁడై యతని కరుణకుఁ బా
త్రుఁడైనట్టి వానిని, క్షత్రియులను దానిర్వదియొక్కసారి బరిమార్చె
నను విషయమును సూచించుటకో యని నిరువడియొక్క పూసలుగ
ల రుద్రాక్షమాలిక కుడిచెవిం దగిలించుకొన్నవానిని, జనకుని వధిం
చినారను కారణమున రాజవంశములు నిర్మూలించినవానిని, భార్గవ
రాముని జూచి బాలుఁడైన తనకుమారునిం జూచి తన యవసం జూ
చియు దశరథుఁడు విషాద మొందెను. రామశబ్దము తన కుమారుని
యంచును శత్రుఁడైన భార్గవునియందును జూపట్టుటచే హారములయం
దును సర్పములయందును, గనఁబడు మణివలె నది ప్రియమయ్యు భ
యంకరమయ్యెను. అర్ఘ్యపాద్యములు తెండితెండియని పలుకుచున్న
దశరథుని సరకుసేయక భార్గవుఁడు కోపవహ్నులు గ్రిక్కెడు తన
వేఁడిచూపులను రామునిమోఁదఁబఱపెను. అప్పుడు రాముఁడించుకేని
యు భయపడక యెట్టయెదుట నిలిచెను. భార్గవుఁడు కయ్యమునకుఁ
గాలుదువ్వుచుఁ జాపమును పిడికిటంబట్టి వేగ్భృసందున శర మిడుకొని
వింట సంధించి రామునకిట్లనియె. "క్షత్రిజాతి నాకపకారము సేయుట
చేత శత్రుస్థానమైనది. దానిని బలుమారు నిర్మూలముచేసి నేను బ్ర
హ్మాంతుఁడ నైతిని. గాని నిద్రించుచున్న పాము కట్రుదెబ్బతిని మరల
బుస్సుమని లేచినటుల సీపరాక్రమము విని వెండియు విజృంభింపవల
సివచ్చెను. ఇంతవఱకును మహాబలసంపన్నులయిన రాజులెవ్వరును

వంచిమైన నెఱుఁగని జనకునిచాపము నీ వవలీలఁగా విఱిచితివని నా పరాక్రమము నీచేత శృంగభంగమైనదని నేను దలంచుచున్నాను. రాముఁడను మాట యెవరినోటనుండి వెడలినను యది ముసుపు నాశే వర్తించుచుండెడిది. ఇప్పుడది విపరీతపువృత్తుఁడవయిన నీయందువర్తించుచుండుటచేత నేను సిగ్గుపడవలసివచ్చెను. నాశరము కొండమీఁద సయితము మొక్కఁవోవలేదు. అట్టినాకు సామానశత్రులు లోకమందిరువురే కలరు. పూర్వము మాయావుదూడను దీసికొనిపోయిన కార్తవీర్యార్జునుఁ డొకఁడు. ఇపుడు నాకీర్తి హరింపఁదలఁచుకొన్న నీవొకఁడవు. నాపరాక్రమము కుత్రియవినాశముచేసినను నిన్ను గెలువని పక్షమునవ్యర్థము. గడ్డిమోపును గాల్చినట్లే సముద్రమునుగూడ దహించినప్పుడె కదా యగ్నిమహిమశ్లాఘాపాత్ర మగును. నీవవలీలఁగా దృంచిన యీశ్వరధనుస్సు హరిబలముచేత సారహీనమయినది. నదీప్రవాహము వేళ్లం దొలఁచివైచినపిదప నేటియొడ్డుననున్న చెట్టు సన్నగాలిచేతసయితము గూలునుగదా! ఇదిగో నావిల్లు. దీని నడివోసి బాణ మెక్కిడుము. యుద్ధమవసరము లేదు. అటులుచేసితివేని సమబలాఢ్యునిచేత నేనోడినట్లే తలంచుకొందును. అటులుచేయలేక కాంతులు గ్రిక్కుచున్న నాకుఠారధారకు నీవుజడిసితివేని వెట్టి బింకము పోక యభయమును వేఁడుచు నంజలివెట్టుము." భీమవిగ్రహుఁడైన భార్గవరాముఁ డిటులుపలుక రాముఁడు పెదవి యించుక గదలునటుల మందహాసముచేసివేఱె యుత్తరమియ్యక యతనిమాటలకడెయుత్తర మని యాతనిచేతినుండి ధనుస్సు నందికొనెను. తనపూర్వజన్మపుధను వును చేతదాల్చి రాఘవుఁడెంతయు దర్శనీయుఁడయ్యెను. కొరికాఁ అుమబ్బె యెంతో రమణీయముగా నుండును. దానిమీఁద మెఱుపు వ్యాపించినపక్షమున దాని నందము చెప్పవలసినదేమున్నది! బాహాబల శాలియగు రాముఁడు వింటికొప్పు నేలనాటునటులుబెట్టి దానికి నారి

సంధింప భార్గవరాముఁడు మంటయెల్లఁ బోయి పొగమాత్రమె నిలి
చిన యగ్నివలె పరిభారహితుఁడై యుండెను. వర్ధమానతేజుఁడయిన
రాముఁడును హీనతేజుఁ డయిన భార్గవరాముఁడును నటు లొండొరుల
యెదుట నిలువనప్పట్లఁ జూచువారికిఁ బున్నమనాఁటి సాయంకాలమున
నుదయించుచున్న చఁదుని నస్తమించుచున్న సూర్యుని జూచున
ట్లయ్యెను. వింట సంధింపఁబడియున్న తన యమోఘశరముం జూచి,
గళిత వీర్యుఁడైన భార్గవరాముంజూచి, కుమారస్వామి సన్నిభుఁడైన
రాముఁడు కరుణార్ద్రచిత్తుండై యిట్లనియెను. "నీ వెంతకూరికరుల్మే
డవైనను బ్రాహ్మణుఁడనగుటచే నిన్ను నేను నిర్దయగా వధింపను.
నాబాణ మమోఘమైనది. దీని నిప్పుడు దేనిమీఁద విడువవలయునో
చెప్పుము. యాగములచేత నీ వార్జించిన పుణ్యలోకమునమీఁద విడు
తునా? లేక నీ వసుగుమార్గమునమీఁద విడుతునా." అనుడు భార్గవుం
డిట్లనియె. "నీవు పురాణపురుషుఁడవనియు నాదిదేవుండవనియు నే
నెఱుఁగక యిటులు చేయలేదు. భూమిపై నవతరించిన వైష్ణవతేజము
యొక్క ప్రభావము జూడఁగోరి నీకాగ్రహము తెప్పించితిని. నాజన
కునివిరోధులను భస్మీభూతము చేసితిని. మహీమండలమంతయు
సత్పాత్రదానము జేసితిని. అన్నివిధములచేత ఘనుఁడనైన నేను
నీచేతఁ బరాజయము నొందుటయు శ్లాఘ్యమె యగును. మహాత్మా!
పుణ్యతీర్థంబులకు నేను బోవఁదలఁచుచున్నాఁడ గాన నాగమనము
రక్షింపుము. స్వర్గలోకసౌఖ్యమనుభవింప నాకాసలేదు. అదిచెడినను
నాకు విచారములేదు." నరేయని రాఘవుఁడు తూర్పుముఖముగఁదిరిగి
తన యమోఘబాణము వదలెను. భార్గవుఁడు పుణ్యాత్ముఁడైనను
బుణ్యయాగసమార్జితములైన లోకము లతనికి దుర్లభములయ్యెను.
అనంతరము రాముఁడు పరశురాముని చరణములపయి వ్రాలి మొక్కి
దేవా! క్షమింపుఁడని ప్రార్థించెను. పరాజితులయిన శత్రువులయెడ

విసయము జూపుచె యుత్తమపురషలక్షణము గదా! అప్పుడు భార్గవ రాముఁ డిట్లనియె. "దేవ! తల్లి సంబంధమయిన రాజసమ్మును దొలఁగించి జనకసంబంధమయిన శాంతిని నాయందుఁ బ్రతిష్ఠించి యనిందితఫలమ నాకొడఁగూర్చితివి. నీవిగ్రహమెనాయెడనన గ్రహమయ్యెను. దేవకార్యంబులను నీవు తీర్చెదవుగాక! అట్టిచో నీకువిఘ్నములు లేకపోవుఁగాక! ఇంక నాకు సెలవిమ్ము నేనరిగెద, నని రాముని లక్ష్మణుని వీడ్కొని యామునీ యదృశ్యుఁ డయ్యెను. భార్గవుండటులు పోయినవెనుక నద్భుతమయినజయమును సంపాదించిన ప్రియపుత్రుని గౌఁగిటంజేర్చి దశరథుఁడు మహానందమున బొందెను. మొదట నధిక తరవిషాదమునొంది పిమ్మట మహానంద మొందినయారాజు మనుముందు గాఁబుచిచ్చుచేత దహింపఁబడి పిమ్మట వానచేఁ దడిసినచెట్టువలె నుండెను. అటులు పయినముచేసి యయోధ్యాపురసమీపమునకుఁ బోయి యూరిబైట గొన్నిదినములు పరగృహంబులలోనుండి యతఁడు పట్టణమ ప్రవేశించెను. దశరథమహారాజునకలోపభోగంబులనభవించి ప్రాతఃకాలమునందు నారిపోవుటకు సిద్ధముగనున్న దీపమువలె మోక్షమార్గప్రయాణమునకు సిద్ధముగ నుండెను. మునలితనము వెండ్రుకలఁగూపు దాల్చి, కైకేయిశంకచేత రాజ్యాలక్ష్మిని రాముని యందు నిలుపనలసినపని యాతని చెవిదగ్గఱఁజేరి చెప్పుచున్నదో యన్నట్లులుండెను. ఉద్యానవనమండలి చిన్ననీటిబోది తోఁటలోని ప్రతిచెట్టునకు నీ కొసంగునటులు రామునకుఁ బట్టాభిషేకమగునన్నవార్త యయోధ్యాస్థరమందున్న ప్రతిపురుషునకుఁ బ్రతిస్త్రీకి నానందమిడె ను. అతని పట్టాభిషేకమునకు జరిగిన యత్నమంతయు బాపనిశ్చయు శాలయిన కైక విషాదపూరితుఁడైనరాజు కన్నీటిబొట్లచే దూష్యము చేసెను. వరము లిచ్చెదనని చెప్పి యూరడించిన భర్తనుజూచి కైక వానకురియు నకు సిద్ధముగనున్నప్పుడు భూమినెరియలలోనుండి పాము

లను విడుచుచున్నటుల తనకుఁగావలసిన కూఁరవరములను వెలిబుచ్చె
ను. ఒక్కవరమున రాముని బదునాలుగేండ్లు వనవాసమున కంపఁగో
రెను. రెండవవరమునఁ దనకు వైధవ్యమేపరిధానఫలముగ నుండునట్లు
రాజ్యసంపద తనపుత్రుఁడు కిమ్మని కోరెను. భూభారమువహింపుమని
తండ్రిచెప్పినప్పుడు రాముఁడందుకు విచారపూర్వకముగ సమ్మతించె
ను. అవ్వల నరణ్యమున కేఁగుమని యానతిచ్చినప్పుడు దానిని సం
తోషపూర్వకముగ స్వీకరించెను. పట్టాభిషేకమున కనువైన దువ్వలు
వలు దాల్చునప్పుడును, వల్కలోచితములైన నారచీరలు కట్టుకొను
నప్పుడును సమానమఖిన్నమగలిగి భాసిల్లుచున్న రాముసిం గని
పౌరులు విస్మయాక్రాంతులైరి. సత్యభ్రిష్టుఁడుగాకుండ తండ్రినినిలిపి
సీతాలక్ష్మణసమేతుఁడై యతఁడుదండకారణ్యమును, దానితోబాటు
సకలసజ్జనచిత్తములను బ్రివేశించెను. పుత్రయోగార్తుఁడై దశరథుఁడు
తాను మున్నొనర్చిన దుష్కర్మమువలనఁ గలిగిన శాపముందలంచి
తాసుపుత్రునిజేసిన దుష్కర్మమునకు మరణమె తగినపరిహార మని
యెంచెను. కొడుకులు దూరమందుండుటయు రాజు మృతినొందుట
యుఁ దెలిసి రంధ్రాన్వేషణధక్తులైన శత్రువులు రాజ్యము నెఱుగాఁ
జేసికొనఁదలంచిరి. రాజమరణమునకు దుఃఖించుచున్న మంత్రులు
తల్లిచుట్టాలయింటనున్న భరతునికడకుఁ గన్నీరుపెట్టుకొనక ధైర్యము
నిలుపఁగల యాప్తులనుబంపి రప్పించిరి. తండ్రి యావిధముగ మృతి
నొందినవార్తవిని భరతుఁడు తల్లికిని రాజ్యలక్ష్మికిని బరాఙ్ముఖుఁ
డై రామసన్నిధికిఁ బయనమైపోవ మార్గమధ్యమున ముని.లు సీతా
లక్ష్మణులంగలిసి రాముఁడు విశ్రమించిన యాశ్రమవృక్షములం జూ
పఁ జూచి విచారించి బలముతోఁ గలసి చిత్రికూటపర్వతమునకుంజని
రామునింగని తండ్రి స్వర్గస్థుఁడైనవార్త దెలిపి యనుచ్చిష్టమైనరాజ్య
ము స్వీకరింపుమని ప్రార్థించెను. అన్నగారు తొల్పనొల్లనిరాజ్యము

తాను వహించినపక్షమున నగ్నిసోదరుఁడు వివాహమాడకమున్న పెండ్లియాడిన కనిష్ఠునకు వచ్చుదోషమె తనకువచ్చునని ధర్మవేత్తయైన భరతుఁడు తలంచెను. అప్పుడు రాజ్యముపూనుట స్వర్గస్థుఁడైన జనకునిశాశనము మీరుటయగునని రాముఁడు రాజ్యస్వీకారమునంగీకరింపకపోగా భరతుఁడు పూజ్యదేవతలుగ రాజ్యమందు నిల్పుటకుఁ బాదుకలనైన నిమ్మని యడిగెను. అలాగెయని రాముఁడు పాదుకలనొసంగ భరతుఁడయోధ్యాపురమునకుం జనక నందిగ్రామమునందుండి యొకఁడు తనయొద్ద దాచినసొమ్మ్ము జాగ్రత్తపెట్టినట్లు భోగములననుభవింపక యన్నగారి పేరనె రాజ్యమేలెను. తనతల్లిచేసిన మహాపాపమునకుఁ బ్రాయశ్చిత్తముచేయుచున్నాఁడో యనునట్లు భరతుఁడు రాజ్యకాంక్ష విడిచి రామునియందు దృఢవిశ్వాసము కలిగి మునివృత్తి నుండెను.

శ్రీ రామమహారాజు.

వార్ధికంబున నిక్ష్వాకువంశస్థులు పూనునట్టిపరితము ప్రాయమునందె పూని రాముఁడు సీతాలక్ష్మణ సమేతుఁడై యొకయడవి నుండి యొకయడవికిం బోవుచుండెను. ఒక్కనాఁడారఘువంశ తిలకము మిక్కిలి డస్సినట్లుండి తనప్రభావముచేతఁ గదలసినీడగల యొకచెట్టు క్రింద సీతాదేవితోఁడమీఁద దలపెట్టుకొని పండుకొనెను అప్పుడు దేవేంద్రనందనుఁడైన ధూర్తుఁడు కాకాసురుఁడు సీతాదేవి వక్షోజ

ములను దనగోళ్ళతో గీఱెను. అంతట జానకి మేలొక్కల్ప రాఘవుఁడు లేచి మంత్రించి యెల్లుతూ పొకటి వానిపైఁ బ్రయోగించెను. కాకాసురుఁడు భీతుఁడై కావు కావుమనుచు రాముని పాదములపైఁ బడి యొకకన్ను నిచ్చి ప్రాణములఁ దక్కించుకొనెను. అయోధ్యకుసమీపమందుండు పక్షిమున భరతుఁడువచ్చి మరలఁ దన్ను బలవంతపెట్టు నేమోయను భయమున నతఁడు చిత్రికూటమువిడిచి దూరపుటడవుల కరిగెను. మిక్కిలి యాదరంబునఁ దమ కాతిథ్యమిచ్చునట్టి మహర్షుల గృహాములయందు వసించుచు రాముఁడు దక్షిణదిక్కున కరిగెను. వర్షమునుగుఱియు నక్షత్రములయందు వసించుచు భాస్కరుఁడు దక్షిణదిక్కున కరుగునుకదా. అతనివెంట నరుగుచున్న విదేహరాజ పుత్రికఁజూడఁ గైక వద్దన్నను వినక సకలగుణసంపన్నయైన రాజ్యలక్ష్మి యాతనివెంటఁబడి వచ్చుచున్నదో యన్నటులఁ దోఁచెను. అనసూయాదేవి వైదేహికి సుగంధయుతమయిన యంగరాగమొకటి యిచ్చెను. ఆయంగరాగముయొక్క సౌగంధ్యమునకు వలచి పుష్పములమీఁద వ్రాలుటమాని తుమ్మెదలు దీనిపై వ్రాలఁ జొచ్చెను. ఒకనాఁడు సంధ్యాకాలపుమేఘమువంటి చాయగల విరాధుఁ డను రాక్షసుఁడు చందురినకు రాహు వడ్డమైనటుల రాముని మార్గమున కడ్డమై నిలిచి శ్రవణభాద్రపదములకు నడుమనున్న వర్షము నవగ్రహ మెత్తుకొనిపోవునటులు రామలక్ష్మణులు నడుమనున్న సీత నెత్తుకొనిపోయెను. రాఘవు లిద్దరు లోకశోషణుఁడైన యాదనుజుని జంపి మహర్షుల యాశ్రమములకు దుర్గంధముగలుగకుండ శవమును భూమిలోఁ బాతిపెట్టిరి. అంత నగస్త్యుని యాజ్ఞాపరికారము వింధ్య పర్వతము తన యధాస్థితి దాల్చియున్నటులు రాముఁడును నతనిశాసనంబునఁ బంచవటికరిగి యచ్చట నుండెను. గ్రీష్మమున నెండవేఁడిమి కోడి యాఁడుపాము మంచిగంధపుజెట్టుం జేరునటులు రావణునిచెల్లె

లైన శూర్పణఖ కామాతురయై రామునికడ కరిగెను. అది తనవంశ ముం జెప్పికొని సీతసముఖమునన్నె రామునివరించెను. అధిక కామ మోహితలైన యంగనలయెడల మన్మథుఁడు సమయాసమయము లెఱుఁగడుగదా! "ఓసి! బాలా! నాకు భార్యయున్నది. నాతమ్ముని కిప్పుడు భార్యలేదు. పోయి వాని నాశ్రయింపుము." అని యాకాము కురాలిని వృషస్కంధుఁడైన రాముఁడు పంపివైచెను. "అగ్నిజుని సన్నిధి కరిగినదానవు. నిన్ను నేనుగూడ" నని సౌమిత్రి పంపివైవ నది మరల రెండుగండ్లు నొరసిన నదివలె రామసన్నిధిం బ్రాపించెను. దానింజూచి జానకి నవ్వెను. అంతదనుక సౌమ్యరూపము ధరించియు న్న యారాక్షసాంగన సీత నవ్వినతోడనె వికృతరూపము ధరించెను. గాలి లేనంతసేపు ప్రశాంతమైయున్న సముద్రము చందోదయమైన తోడనె ఘూర్ణమాన మగునుకదా!

"ఓసీ! నీవు నన్నుఁజూచి నవ్విన నవ్వుయొక్కఫల మిప్పుడే యనుభవింతువు. చూడు నాపర్జ్ఞ. నీవు నాయెడ నొనర్చిన యపరా ధము బెబ్బులియెడ లేడిచేసిన యపరాధముపంటిది సుమీ" యని మిక్కిలి భయపడుచు మగనితోడమీఁదఁగూర్చున్న జానకితోఁబలికి చక్కని కామరూపమును విడిచి శూర్పణఖ నామమునకుఁ దగిన భ యంకర వికృతవేషము నారాఱుసి ధరించెను. మొట్టమొదటఁ గామ రూపముతో నున్నప్పుడు మనోజ్ఞములయిన కోయిల పల్కులుపల్క పిమ్మట ఘోరస్వరముగల నక్కకూతలు కూయుటచేత నది వికృత వేషిణియైన రాక్షసాంగనయని లక్ష్మణుఁడు తెలిసికొనెను. తెలిసికొని సౌమిత్రి పర్ణశాలకుఁ బోయి యొకచుండి కత్తిదూసి సహజముగ వికృతరూపము ధరించినదానిని ముక్కుఁజెవులు గోసి మరింత వికృత రూపధారిణిఁ జేసెను. అంతట నారక్కసి వంకరగోళ్ళతో నంకుశము లవంటి వేగిళ్ళతో వెదుళ్ళవంటి కీళ్లతో వెఱపుగొలుపుచు నాకాశం

బున కెగిరి తివ్వున జనస్థానంబున కరిగి రాముఁడు రాక్షసకులము నూ
తనముగాఁజేసిన పరాభవమును ఖరుడుమొకలగు రాక్షసుల కెఱింగిం
చెను. అంతట ఖరదూషణాది రాక్షసులు శూర్పణఖ ముందిడు
కొని రాముని పయి దండయాత్రి కరిగిరి. ముఖమునంబలి యవయవ
ము లన్నియుఁ దరిగివైవఁబడిన చుప్పనాతిని ముందిడుకొనిపోవుటయే
రాక్షసులకు మిక్కిలి యమంగళలక్షణ మయ్యెను. దానవులు శస్త్ర
ములనెత్తి రాఘవునిమీఁద వేయుటకయిరాఁగా రాముఁడు విదేహ
కన్యకారక్షణభారము సౌమిత్రిమీఁదను విజయభారము వింటిమీఁ
దను నిలిపి నిలిచెను. రణమునందు రాముఁ డొక్కఁడెకాని రాక్ష
సులు వేనవేలుండిరి. కాని. ప్రతిరాక్షసు నొక్కొక్కరాముఁ డెదు
ర్కొనినట్లు వాఁ కగుపడెను. శుభాచారుఁడై యాత్మదూషణము
సహింపని రాఘవుఁడు దురాత్మలచేతఁ బంపఁబడిన దూషణుని రణ
ముఖంబున సహించునా? అంతటరణమారంభము కాఁగా రాముఁడు
వింటినుండి ఖరునిమీఁద దూషణునిమీఁద త్రిశిరునిమీఁద బాణ
ములు విడువ నవి ధనుస్సునుండి యొక్కసారిగా వెడలినట్లు దోఁచె
ను. రామబాణములు రాక్షస శరీరములు దూరి యెప్పటివలె బయ
టికివచ్చి రాక్షసుల ప్రాణవాయువుల హరింపఁ బఱుపు నెత్తురుదాఁ
వెను. రామబాణములచేత నిహతమైన రాక్షససేనయందు జోదుల
మొండెములు తప్ప నిలువఁబడిన పదార్థము లేవియు లేకపోయెను.

రాముఁడు కురిసిన బాణవర్షముచేతను రాక్షససైన్యము గ్రద్ద
లనీడలఁబెద్దనిద్దురఁబోయెను. రాఘవునిచేత నిహతమయిన యా
రాక్షసులలో రావణుసి కీదుష్టవార్తదెలుపుటకయి శూర్పణఖయొ
క్కతమాత్రిము బ్రతికియుండెను. చెల్లెలైన శూర్పణఖ కవమానము
సేయుటచేతను మిగులనాప్తులయిన ఖరదూషణాదుల ఖండించుటచేత
ను దన పదితలలమీఁద రాముఁ డడుగుపెట్టినట్లై యని రావణుఁడు

తలంచెను. తలంచి పగదీర్చుకొనుటకై యొకరాక్షసునిచేత జింకరూ
మెత్తించి రాఘవులను మోసపుచ్చి, పక్షిరాజైనజటాయు వడ్డగించి
నను నిలువక రావణుఁడు సీత నెత్తుకొనిపోయెను. అంతటరాఘవులు
సీతను వెదకుచుఁ బోయి కంఠగతప్రాణుఁడై తన ప్రియసఖుఁడైన
దశరథుని ఋణము దీర్చుకొని తెక్కలు తెగి పడియున్న గృధరా
జైన జటాయువుంగనిరి. ఆజటాయువు రావణుఁడు సీత నపహరించిన
వార్త మాటలతో రాఘవునికిం దెలిపి దారుణములైన వ్రణములు
చేతఁ దనమహాకార్యములఁ దెలిపి మృతి నొందెను. పితృమృతికి శో
కించినట్లే యాపక్షి రాజుమృతికి శోకించి వారు తమతండ్రికిఁ జేసిన
విధమున నగ్నిసంస్కారములు చేసి యుత్తరక్రియ లొనర్చిరి. తమ
చేతఁ జచ్చి శాపవిమోచనము నొందిన కబంధుఁడను రాక్షసువలన
నుపదేవముఁ బడసి రామలక్ష్మణులు రామునితో సమానముగ దుఃఖ
ము నొందుచున్న సుగ్రీవునితో సఖ్యము సేసిరి. అనంతరము వీరుఁ
జైన రాముఁడు వాలిం జంపి చిరకాలమునుండి సుగ్రీవునిచే వాంఛిం
పఁబడుచున్న యాతనిపదమునందు సుగ్రీవు నభిషిక్తుం జేసి ప్రతిష్టిం
చెను. సీతాదేవిని వెదకుటకయి వానరరాజు పంప వనచరులు రా
ముని మనోరథములటులు నానాదేశములకరిగి తిరుగంజొచ్చిరి. సీత
యొక్కవార్త సంపాతివలన విని నిర్మమతుఁడు సంసారము దాటి
నటుల హనుమంతుఁడు సాగరము దాఁటెను. దాఁటి లంక చొచ్చి
యానగరమెల్ల కలయం గనుంగొని యతఁడు విషలతచేతఁ జుట్టుకొన
బడియుండు దివ్యౌషధివలె రాక్షసస్త్రీలనడుమ నున్న సీతం గను
గొనెను. కని భర్తయానవాలుగా నిచ్చిన యుంగరమును మారుతి
యామెకు సమర్పించెను. నేత్రములనుండి చల్లని యానందబాష్ప
ములు దొరఁగ నామె యాయంగుళీయకము ధరించెను. అటులు
భర్తృసందేశమెఱిఁగించి సీతను సంతోషపఱచి యతఁడు కుమారునిం

జంపి యుద్ధతుఁడై క్షణకాలము రాక్షసులచేతఁ బట్టువడి పిమ్మట లంకాపురమెల్లఁ గాల్చెను. మూర్తీభవించిన సీతాదేవియొక్క వ్యాధ యమువలె నున్న రత్నమును సీతవలన హనుమంతుఁడు గ్రహించి కృతార్థుఁడై దాని రామునకిచ్చెను. రాముఁ డారత్నమును వక్షస్థ్సలం దిడికొని కన్నులు మూసికొని సీతాదేవిని గాఁగిలించికొనినట్లే యానంద మొందెను. ప్రియురాలి వార్తను విన్నపిదప నామెనుజూడ వలయునని గట్టికోరికె యాయనకుఁ గలిగెను. కల్లుటయు లంకానగ రముం జుట్టిన లవణసముద్ర మాయనకుఁ జిన్న కందకమువలెఁ దోచెను.

అంతట నతఁడు శత్రునాశనముకొఱకుఁ బయలు దేఱెను. భూ మియే గాక యాకాశముగూడ నిండినటులు వానరు లాయనవెంట నంటి నడిచిరి. రాముఁడు సముద్రతీరమునం జేరియుండ రాక్షస రాజ్యలక్ష్మి చేయఁదగినకార్యముల నెల్ల జెప్పి పంపినతెఱంగున విభీ షణుఁడు వచ్చి రాముని శరణుఁజొచ్చెను. రాక్షసరాజ్యము నతనికి బట్టము గట్టెదనని రాముఁడప్పుడు ప్రతిజ్ఞఁజేసెను. అదును దప్పక ప్రయోగించినపక్షమున నీతులు మంచిఫలము నిచ్చునుగదా. అంతట రాఘవుఁడు వానరులచేత సముద్రమునకు సేతువుగట్టించెను. నారా యణుఁడు శయినించుటకొఱకుఁ బాతాళమునుండి లేచివచ్చిన శేషుఁ డువలె సముద్రముమీఁద నాసేతువు దనర్చెను. ఆసేతువు మీఁద సముద్రముదాఁటి రెండవ బంగారుకోటవలె నున్న వానరసమూహా ముతో నానగరము ముట్టడించెను, అపుడు దానవులకు వానరులకు ఘోరయుద్ధమయ్యెను. రామజయ రావణజయ, యను శబ్దములు దిక్కుల వ్యాపించెను. శత్రువులచేతనున్న పరిఘలు వృక్షములచేత భగ్నములయ్యెను. ముద్గరములు రాళ్ళతో భిన్నములయ్యెను. గోళ్ళు శస్త్రముల మించెను. పర్వతము లేనుంగుల మదమణంచెను.

రాక్షసులు రాముని శిరచ్ఛేదమైనటులు మాయాప్రయోగ
ములుచేయ నదినిజమని సీత నమ్మి శోకముచే మూర్ఛిల్లెను. అది
మాయయని త్రిజట తెల్పి సీతాదేవి దుఃఖముఁ బాపెను. ప్రాణేశ్వ
రుఁడు బ్రతికియున్నాఁడని విని యామె శోకమున్విడిచెను; గాని,
యాయన మృతినొందినాఁడని వినఁగానే ప్రాణము బాయక బ్రతికి
యున్నందుకు మిక్కిలి సిగ్గుపడఁ జొచ్చెను. రామలక్ష్మణులకుమేఘ
నాదునివలనఁ గలిగిన యురగపాశ బంధనపీడ గరుత్మంతుని రాకవ
లన స్వప్నవృత్తాంత మయ్యెను. రావణుఁడు లక్ష్మణుని యురస్థ్సల
మున శక్తిఁ బ్రయోగింప నతఁడు మూర్ఛిల్లెను. కొట్టఁబడకయె రా
ముఁడు గుండెలవియునటులు తమ్ముని కొఱకయి శోకించెను. హను
మంతుఁడు మహౌషధి దేఁగా లక్ష్మణుఁడు, దానివలన బ్రతికి లంకా
పురస్త్రీలకు మదన బాణములవలనఁ గలుగు విలాపమును నేర్పునట్టి
యాచార్యుఁడయ్యెను. ఇంద్రధనుస్సును మేఘనాదమును గనఁబడ
కుండఁ జేయు శరత్కాలమువలె లక్ష్మణుఁడు మేఘనాదహరుఁడై
తద్ధనుఃఖండముఁ గూలఁజేసెను. కుంభకర్ణుఁడు కపిరాజువలన దన
తోడఁబుట్టువైన శూర్పణకయొక్కయవస్థం బొంది యులిచేతఁ జెక్క
బడిన మణిశిలగల మహాపర్వత మటులు రాముని మీఁదఁ బడెను.
"నిద్రాపిశాచుఁడవైన నిన్ను నీయన్న యకాలమందు వృథాగ మే
ల్కొల్పెను" అని రామబాణ మతని నోదార్చుపగిది తాఁకి యత
నిని బెడ్డనిద్దురబుచ్చెను. ఆసుహాయుద్ధమున లేచినదుమ్మ్ర రక్తనదుల
వలన శాంతించెను. తక్కిన రాక్షసులు క్రమక్రిమముగా వానరులచే
జచ్చిరి. నేఁడు లోక మరావణమెయు యరామమెయు తప్పక యయి
తీరునను గట్టినమ్మికముతో రావణుఁడు మందిరమువిడిచి యుద్ధమునకు
బైలుదేఱెను. రాముఁడు పాదచారియై యుండుటయు రావణుఁడు
రథమెక్కి యుద్ధమునకు వచ్చుటయుఁ జూచి దేవేందుఁడు మంచిగుఱ్ఱ

ములు గట్టినతనరథము మాతలిచేత నంపెను. ఆకాశగంగా తరంగ వాయువులచేతఁ గదలు పెక్కుములుగలిగి జయప్రదమై వెలయు నా రథము మాతలి చేయూతఁగాఁ గొని రాఘవుఁ డెక్కెను. రాక్షసులు ప్రయోగించు మహాస్త్రములు దేసిమోఁడపడి కలువపూలువలె నిష్ప లములై పోవునో యట్టిమహేంద్రకవచమును మాతలి రాముని మేనం దొడిగెను. రామరావణులు చిరకారమునుండి తమతమ ప్రతాపంబులు ప్రకటింపదలఁచి యుద్ధమున కెదురు జూచి చూచి పోరుచుండుటచే వారియుద్ధము చరితార్థమైనటులు దోఁచెను. యుద్ధ భూమిలో రావణుమఁ డొక్కఁడె యున్నను శిరస్సులు చేతులు మిక్కిలి యుండుటచేతఁ బెక్కుచుట్టాలతోఁ గలిసియున్నట్లే నిలి చెను. దిక్పాలుర సవలీలఁగాజయించినట్టియు, శిరస్సుల కోసి బలి యిచ్చిమహేశ్వరున కర్పించినట్టియు, కైలాసపర్వతముఁ గదిపినట్టియు రావణుని బలవంతుఁడైన శత్రునిగా రాముఁడు భావించెను. సీతా దేవిని గొలదికాలములోనే చూడగల్గునని సూచించుచు మాటి మాటికి నదగుచున్న రాముని కుడిభుజముపై రావణాసురుడుఁ కో ధాధిశయమునఁ ఘోరబాణముఁ బ్రయోగించెను. రాముఁడుప్రయో గించినమహాస్త్రము రావణునివక్షస్థలముఁదాకిఁ బైటికివచ్చి దశకం ఠుని నొప్పించినవార్త నాగులకుఁ దెల్పుటకుఁ బాతాళలోకమునకు పోయినదోయన నేలఁజొచ్చెను. మాటకు మాట. శస్త్రమునకు శస్త్ర ము ప్రయోగించి వారు ఘోరయుద్ధమును జేయనది వాదులవాదము వలెనె ప్రబలెను. రామరావణులు లోకరితరువాత నొకరు సంగరము న విజృంభించుటచేత జయలక్ష్మి సమానమై యెవరింజెందకపోరాడు మదపుటేనుగులనడుమ నుండువేదికవలె శోభిల్లెను. రాముఁడు జయిం చినప్పుడు దేవతలను, రావణుడుజయించినప్పుడు రాక్షసులుసంతోష మునఁ బుష్పవృష్టులు గురియింపఁగా నమ్మహాయోధుల తీవ్రబాణము

లాకుసుమవృష్టుల సహింపక విజృభింపఁ జొచ్చెను. రావణుఁడు రా
ముని మీఁద యమగదాదండమును బోలునట్టి లోహకంటకశక్తిన్నిఁ
బ్రయోగించెను. ఆశక్తిన్ని తనరథముదరికి రాకమునుపె యర్ధచంద్రా
స్త్రముతో దానిని రాక్షసుల యాశలతోడ రామునిఁ డరఁటిచెట్టు
నఱికినట్లు మిక్కిలి యవలీలగాఁ ఖండించెను. తనమనస్సులో నాఁటి
యున్న సీతావియోగదుఃఖమును బాపుటకుఁ దగినదివ్యౌషధమయిన
బ్రహ్మాస్త్రమును రాముఁడు రావణునిపైఁ బ్రయోగించెను. పదిము
ఖంబులుదాల్చి యాకసంబున మండుచున్న బ్రహ్మాస్త్రము కాఁకాళ
ఫణిమండల మగుశేషుని శరీరమువలె భయంకరమయి కానఁబడెను.
ఆవిధంబున మంత్రిపయుక్తమయిన బ్రహ్మాస్త్రముచేత వ్రణబాధ
యించుకేనియు లేకుండ రావణుని దశశిరస్సులు నిమిషార్ధమున నేల
గూలెను. నేలఁ గూలెడి రావణునితలలు కదులుచున్న సముద్ర
తరంగములమీఁదఁ బ్రతిఫలించు సూర్యబింబముల ట్లుండెను. ఆద్దై
త్యునిశిరస్సులు నేలఁ గూలుట కనులారఁజూచియు నవి మరల నతని
శరీరముతోఁ నతుకుకొనునేమో యనుభయమున నతఁడు చచ్చినటులు
దేవతలు నమ్మఁజాలరైరి. అచిరకాలములోఁ బట్టాభిషిక్తుఁ డగుటకు
సిద్ధముగా నున్న యారామునిమీఁద దివ్యులు పుష్పవర్షముగురిసిరి.
ఈవిధమున రావణుని సంహరించి దివ్యులకార్యముం దీర్చి ధనుర్గుణ
ము దింపి రాముఁడు స్వర్గమునకుఁ బొమ్మని మాతలికి సెల వియ్య
నతని యాజ్ఞాపించి తఁడు స్వర్గమునఁ కరిగెను. అంతట సీతా
దేవి యగ్నింజొచ్చి తనపవిశుద్ధచరిత్రమును బ్రకటించినపిదప నామెను
గ్రహించి విభీషణునకు లంకారాజ్యముఁ బట్టముగట్టి, యతఁడును
సుగ్రీవుఁడు లక్ష్మణుఁడు హనుమంతుఁడుమున్నగు వారందఱుఁ గొలిచి
రాగ, వినూన మెక్కి రాముఁ డయోధ్యాపురికింజనెను. రామనామ
ధేయుఁడై యాశ్రీహరి శబ్దగుణప్రధానమై తనపాదమెత్తైన యాకా

శమునందు విహారించుచున్న విమానమునందుఁ గూర్చుండి సీతకు సముద్రిముం జూపి సీతతో మెల్లఁగా నిట్లనియె. "ఓసీతా! నేను కట్టిన సేతువుచేత రెండుగాభిన్నమయి తెల్లనినురుగుతోవెలయునీసము ద్రమును జూడు! దివ్యగంగచేత రెండుపాయలయి నక్షత్రిములతో విరాజిల్లుచున్న యాకాశమువలె నున్నది. మాపూర్వులలో నొకఁడు యజ్ఞదీక్షితుఁడై యుండ నతనిని యజ్ఞహాయమునుహరించి కపిల మహాముని యెందొపోయెను. ఆహాయమును దెచ్చుటకై యాతని కుమారులు నేలఁదవ్వ నదియె సముద్రిమయ్యె నని మాపెద్దలు చెప్పుచు వచ్చిరి. సూర్యకిరణము లిచ్చటనే జలగర్భముం ధరించును రత్నము లిచ్చటనే లభించును. బడబాగ్ని యిచ్చటనేవృద్ధిపొందును జగదానందకరమయిన చందుిఁడనుజ్యోతి యిక్కడనె పుట్టెను. బసూరుయాపంబులు ధరించినట్టియుఁ దనమహిమచే దశదిశలు నిండినట్టి యు విష్ణువుఁ బోలినట్టియు నీమహాసముద్ర మిట్టిదనియు నింతవిశాల మనియు నెవఁడు వర్ణింపనోపు. విరాట్పురుషుఁడు సకల లోకసంహా రముఁ జేసి యీసముద్రిము మీఁదఁ బ్రిళయకాలమందుఁ బవ్వళించి నాభీపద్మమందున్న చతుర్ముఖుఁడు పొగడుచుండ హాయిగా యోగ నిద్రఁ జెందుచుండును. మహేందుిఁడు వజ్రాయుధముచేత తెక్కలం దునుమనుక్కు దక్కి వందలకొలఁది పర్వతము లీసముద్రిమును శరణుజొచ్చెను. బలవంతుఁడైన శత్రివునకు భయపడిన రాజులు, శూరులు ధర్మాత్ములునైన మధ్యమ రాజునీవిధముగానే యాశ్రి యింతురుకదా! ప్రిళయకాలమునఁబొంగినయీమహార్ణవజలముపురాణ పురుషుఁడైన శ్వేతవరాహమూర్తి పాతాళమునుండి భూమిని బైకిఁ దెచ్చినప్పుడు డావసుంధరకు క్షణకాలము మేలిమునుఁ గయ్యెను. సముద్రిమును రెండుపాయలుగాఁ జీరుట కోయన నడవియేనుఁగులు దుముకుచున్నవదిగో. అటులు దుముకుటచేత క్షణకాలమునూత్రమె

వానిచెక్కిళ్ళయందుఁ గర్ణచారములటులు నురుగుముద్ద లంటుకొనెను సముద్రతీరపుగాలి మేసి పాము లచ్చముగఁ దరంగములవలె నున్నవి చూడుము. సూర్యునికిరణములచేతఁ బడగలమీఁద నున్న మాణిక్యములు పరిజ్వరిల్లుటచే నవి పాములని మనకుఁ దెలియనచ్చుచున్నవి. జలము దాగిరుటకు మేఘము సముద్రమునం బరివేశించి సుడిగుండమునందుఁ బడి పయికిఁ బోవలేక నిట్టట్టుఁ దిరుచున్నది. దానింజూడ మందరపర్వతము మరల సముద్రము న్మథించుచున్నదా యని సందియము పొడమచున్నది. కాల్యాణీ! యీమహాసముద్ర మొకయినుపచక్రమువలెఁ గనబడుచున్నది. తీరమునందలి తాటితోటల నీలకాంతి యాచక్రపుటంబునఁ బట్టిన తృప్పువలెఁ గనఁబడుచున్నది. కళ్యాణీ! మన మిప్పుడు క్షణములో సముద్రతీరమును జేరినాము. ఇదిగో చూడుము. ఇసుకతిన్నెలపై ముత్తైపుచిప్పలుచెదరి పడియున్నవి పోకచెట్లుకాయల బరువున వంగియున్నవి. సుందరీ! యొకసారి తిరిగి చూడుము. అంతకంతకు మనకు దూరమగుచున్న సముద్రములోనుండి వనసమేతమైన యీ భూమివచ్చుచున్నటులు గన్పడుచున్నది. ఈ విమాన మొక్కసారి దేవమార్గము ననుసరించిపోవుచున్నది. ఒక్కతూఱి మేఘములదారి నరుగుచున్నది. ఇంకొకసారి పడు లేగుత్రోవను బోవుచున్నది. ఇది నే నెటులు కోరిన నటులు పోయి నాకానందము గల్గించుచున్నది. దేవేంద్రునిగజమగు నైరావతమువొక్క మదగంధము స్పృశించి యాకాశగంగా తరంగ స్పర్శమువలనఁ జల్లనైయీగాలి యీమిట్టమధ్యాహ్నమువేళ నీమొగమున నంటిన చెమట బిందువులను హరించుచున్నది చూడుము. విమానపుగవాక్షము నుండి హస్తముఁజాచి మేఘములను స్పృశింపఁగా నందులోనుండి మెఱుపువచ్చి నీచేయి తాకి నీకుఁ గ్రొత్తయలంకారముఁ గూర్చినట్లున్నది. సుందరీ! యిదినిర్జనస్థానము. ఇదిరాక్షసశూన్యమై నిర్భయ

ముగానుండుటచేత మునులు చిరకాలముకిందట విడిచిపోయినదమ
యాశ్రమములను మరలఁజేసుకొని పర్ణశాలలఁ గట్టుకొనుచున్నారు
చూడు. నీపాదమునుండి యూడిపడి భవద్వియోగదుఃఖమున మా
టాడలేక మౌనము ధరించినట్లున్న నీకాలి కడియమును మేము
చూచినచో టిదేసుమీ! రాక్షసుఁడు నిన్నుఁ గొనిపోయి యీవారి
మాటలతోఁ జెప్పలేక యీలతలువేళ్ళను బోలెడు చిగుళ్ళచేతఁ
జూపెను. వేగియసీ! యీశ్రాంతముబయంచలి యీఁడులేళ్ళ్వైతము
దర్భాంకురముబఁ గొఱుకుట మాని దక్షిణదిక్కునకుఁ జూడ్కులు
బఱపి నీవు చనినదాఁకె యెఱుఁగక బాధపడెడు నాకు నెత్తినఱప్పల
చేత మార్గముఁగనఁబఱచెను. అదిగో! శృంగముచేత గగనంబు
మెఱయుచున్న మాల్యవంతమును జూడుము. ఈకొండయండను జేరి
నేను నీనిమిత్తము కన్నీరువిడువ నీశైలము నాశ్రయించిన మేఘము
క్రొత్తనీరు కురిసి నాతో సమానదుఃఖముఁ జూపెను. వర్షధారా
హతములైన పల్వలములనుండి బయలు వెడలు సుగంధమును సగము
విచ్చెడు కడిమిపూవులు, నెమిలికేకలు సహజముగా మనోహరము
లయ్యు నీవు లేమి యవి నాకింపుగా నుండలేదు. సుందరీ! వర్షకాల
మున శైలగుహాలలో నుఱుములు ప్రతిధ్వనిను లిచ్చునప్పుడు భయ
మున నీవు నన్ను ముమ్ము గౌఁగిలించుకొన్నమాట జ్ఞప్తికిరాఁగానేసు
దాళఁజాలక పోయితిని. క్రొత్తగాఁ గురిసినవానచేత నేపుగాఁ బెరిగి
యరఁటిచెట్లపూలు నీవివాహసమయమున నగ్నికడ నీవు కూర్చున్న
ప్పుడు పొగచేత నెఱ్ఱవడిన నీకన్నులవలె మనోహరములైకానఁబడి
నన్నెంతో పీడించెను. సఖీ! యిది పంపాసరస్సుఁగట్టుమీఁద బేలవ
ములుగలిగి పరుగెత్తుచున్న కొంగలు కొంచెము మగుపడుచున్న
నీసరోరవరముమీఁద శ్రీసుచేత నీరు దాగిటకో యనునట్లు దూర
ముండి నాదృష్టిపడెను. ఈకొలనిలోని యుత్పలకేశరముల నొండొ

రులకిచ్చుకొనుచు నెడబాటులేకయుండు కోకదంపతులను భవద్వి
యోగ దుఃఖాతురుఁడనైననేను జూచి విషాద మొందితిని. పుష్ప
గుచ్ఛంబు లనియెడు పాలుండ్లచే వంగియున్న తీరాశోకశాఖంజూచి
నీవనుకొని భ్రమపడి కౌఁగిటఁజేర్ఁబోఁగా లక్ష్మణుఁడు కన్నీళ్ళతో
నన్న నివారించెను ఈవిమానమునకుఁ గట్టబడియున్న బంగరుచిరు
గంటలమోక్షిత విని గోదావరీసారసపతులు నిన్నెదురొక్కనుటకో
యనునట్లు మన కభిముఖముగా వచ్చుచున్నవి చూడు. నీవుసన్నని
నడుముగలచానవయ్య నెంతో శ్రమపడికడవతో నీళ్ళుపోసి పెంచిన
మామిడిగున్నలు కలిగినట్టియుఁ గనులెత్తి పైకిఁజూచు కూర్మమృగ
ములు గలిగినట్టియు, నీపంచవటిని జిరకాలమునకుఁ జూచుటచే నా
కెంతో యాహ్లాదముకలుగుచున్నది. సుందరీ! యిదిగో గౌతమితీర
ము ఇచ్చట నొకనాఁడు నేనువేటమాని యానదీతరంగవాయువులచే
నాయాసము బోఁగొట్టుకొని పరిబ్బలితీఁగలయింట నొంటిగా నీతొడ
పయిఁ దలపెట్టుకొని నేను పన్నుండినమాట యిప్పుడె జ్ఞప్తికివచ్చినది
ఎవఁడు భ్రూభేదమాత్రమున నింద్రపదవినుండి నహుషునిఁ బరిభ్ర
ష్టుం జేసెనో యెవ్వనిరాకవలన మలినజలము పరిశుద్ధమగునో
యట్టి మహాముని కీష్ఠాన మాశ్రమపదము సుమీ!
అయగస్త్యమహాముని ప్రేల్పుఁగా హావ్యగ్రంథముతో త్రేతాగ్నిధూ
మము లభ్రియానంబు నంటుంటంజేసి వాని నాఘ్రాణించి నేను రజో
గుణవిముక్తుఁడనై సత్యపరిధానుడ నగుచున్నాను. సుందరీ! యిది
పంచాప్సరం బనుకొలను. శాతకర్ణుఁ డిందు జలక్రీడ సేయుచుండును.
దీనిచుట్టును వనము లుండుటచే నిది మబ్బులనడిమి చందమామవలె
నున్నది. ఆశాతకర్ణుఁడు పూర్వము లేతదర్భలె తిని లేళ్ళతోఁ గలిసి
మిక్కిలి నియమవంతుఁడై యీయడవిలో నుండ నతనితపోమహి
మకు వెఱచి యింద్రుఁడు తపోభంగముగావింప నైదుగు రచ్చలనం

పెన. ఆముని మహాతపము మఱచిపోయి యావనజముఖులజవ్వనం బనుపలలోఁ జిక్కెను. ఆసరోవరమధ్యమం దున్న మేడలో నుండి యాతని సంగీతమృదంగవర మాకాశ మంటి మనపుష్పకముయొక్క చందశ్శాలలోఁ బ్రతిధ్వని సేయుచున్నది. ఇతఁడు మఱియొకమహా ముని జితేందియుఁడు.ఇతనిపేరు సుతీక్ష్ణుఁడు. నాలుగుపక్కల నాలు గగ్నిహోత్రములు వెలుఁగ నీతఁడు నడుమ నిలిచి సూర్యుఁడైదవ యగ్నియై మొగముఁ గాల్ప ఘోరతపము సేయుచున్నాఁడు, ఈయ నను గూడ మహేందుఁడు శంకించి యచ్చరల నంపెనుగాని వారి మందహాస విలసితకటాక్షవీక్షణములుగాని మిషచేఁజూపిన మేఖలలు మొదలగు నలంకారములు గాని తవిలరవిసలాములుగాని యామహా త్మ్నిని చలింపఁజేయఁ జాలకపోయెను. అక్షమాలయనుకడియము గలిగి దర్భలు గోయుటకును జింకలను గోకుటకును నలవడిన దక్షిణ హస్తము నితఁడు మనల సత్కరించుటకు చాచుచున్నాఁడు చూడు! ఈమహాముని మాటలాడఁ గూడ దనునియమము ధరియించుటచేత నానమస్కారము దలయూచుటచేత మాత్రమే స్వీకరించెను.సూర్య నివంక జూచుచున్న యీమహాత్మ్ననకు మన విమానము క్షణకాల మడ్డమయ్యెను. విమానము తొలఁగినతోడనేయతఁడు మరల సూర్య నివంకఁ జూచుచున్నాడు ఇదిపావనమైన శరభంగమౌనితపోవనము. ఆతఁడాహితాగ్ని, ఆర్తావనపరుఁడు. ఈతఁడు చిరకాలము సమిధల తోడనే యగ్ని నర్చించి యర్చించి యెట్టకేలకు మంత్రపూతమైన శరీరమునే యాహుతి చేసెను. ఆమహాముని గతించినను నీయాశ్ర మంబున నతనిబిడ్డ లనిచెప్పఁ దగినయావృక్షముల యందతిథిసత్కా రము నిలిచియున్నది. ఎట్లన నీవృక్షములు తమనీడలచేత బాటసా రులశ్రమ నడంచి తినుటకు బక్వఫలముల నిచ్చి యాదరించుచున్నవి. ఇది చిత్రికూటము. ఈపర్వతము నాదృష్టికి వృషభమువలెఁ గనఁబ

డి సంతోషము గలిగించుచున్నది. ఎట్లంటివేని గుహాయెముఖము.జల ధారాస్వనముఱంకెవేయుట. శృంగములె కొమ్మ్లలు శిఖరములయం దున్న మేఘములె పోరాటమువలనఁ గలగినమన్ను. ఈశైలసమీప మందుఁ బ్రవహించుచున్న మందాకినీనదినిఁజూడు. దూరమునుండి మనము చూచుటచే మిక్కిలి సన్నమై వసుంధరాదేవి మెడ నిడు కొన్న ముత్యాలసరమువలెనలరుచున్నది,ఈపర్వతముచుట్టును బరిమ ళించుచున్న తమాలనృక్షముల చిగుళ్ళతో నీకు నేనవతంసముఁగల్పిం చితిని. ఇది యత్రిమహాముని తపోవనము ఇందు వృక్షములు పువ్వు లు లేకయే పండుపండును మృగములు మచ్చికపడి నిర్భయముగ సంచరించును. త్రిలోచనునితలమీఁద పూలదండయైన పుష్పమహార్హులకు బంగారుతామరపువ్వులనిచ్చునీయాకాశగంగనునీప్రాంతములయందుం డుమహర్షుల స్నానములనిమిత్త మనసూయామహాదేవి యీపరిసరం బులఁ బ్రవహింప జేయుచున్నది. ఈయాశ్రమమున నున్నయీచెట్లం జూడు! గాలి లేకుండుటంజేసి కదలక యఱుగులమీఁద నిలిచి పర మయోగాధిరూఢులై యచలాసనంబులఁ గల్పించికొని కూరుచున్న మహామునులవలె నున్నవి. పూర్వము నీచేతఁ బరిచర్యల,నందుకొన్న నీమట్టిచెట్టునుజూడుము. దీనికి శ్యామ యనుపేరుగదా! ఎట్టినిపండ్లతోడను బచ్చనియాకులతోడను నిండి యీచెట్టు పద్మరాగములతో గూడిన గరుడపచ్చలరాశివలె నున్నది. ఓకళ్యాణి యమునానదీజలం బులంగూడి పాఱుచున్న యీగంగానదింజూడుము! ఇందనీలమాణి క్యములతోఁ గలిసిన ముత్యాలసరమట్లొక్కచోట, నల్లకలువరేకులు నడుమనడుమ గలతెల్లతామర పూదండవలె నొక్కయెడ, నల్లయం చులతోఁగూడిన రాజమరాళపఙ్క్తివలె నొక్కచోట, కృష్ణాగరుప త్రములు నడుమనడుమఁ గలమంచిగంధపుపూతవలె నింకొకచోటఁ నడుమనడుమ చెట్లనీడలుగల వన్నెలపగిది నింకొకచోట, నడుమ

సందులలోనుండి నల్లనియాకాశ మగపడుచుండునట్లు వ్యాపించెడు శరత్కాలమేఘమండలమువలె నొకచోట, తెల్లనిబూడిదెపూత మోదఁ బ్రాకుచున్న నల్లత్రాచులుగల శంకరునిశరీరమట్లొకచోట వెలయుచున్నది. గంగయు యమునయుఁ గలియుఁ నట్టియాచోట స్నానముచేసిన పుణ్యాత్ములు తత్త్వము తెలియనివారైనను బునర్జన్మము నొందక శాశ్వతము క్తివడయుదురు. ఇది నిషాదాధిపతియైన గుహునిగ్రామము. ఇచ్చట నేను మాళిమణిని దీసి జడలు దాల్చి ననున్న జూచి మంత్రియైన సుమంత్రుడు దుఃఖముబట్టలేక "కైకేయి నీకోరికలు పండిన" వని యేడ్చెను. కల్యాణి! ఇదిసరయూనది యక్ష కాంతలు జలక్రీడ సేయుబిందుసరము దీనిజన్మభూమి యని పెద్దలు చెప్పుదురు. ఇది రాజధానియగు నయోధ్యనంటి ప్రవహించుచున్నది. దీనిరెండుగట్లమోద నశ్వమేధ సబంధములయిన యూపసస్థంభములు గలవు. ఇక్ష్వాకువంశస్థులిచ్చట వాజిమేధములు సలిపియీనదిలో నవభృథస్నానము జేయుటంజేసి యీనది మిక్కిలి పవిత్రమైనది.

ఈనదీమతల్లియొక్క పయఃపరిపూరము కడుపారఁ ద్రాగివి దీనిసైకతము లనియెడు సుత్సంఘముల నుత్తరకోసలపరిభువులెల్ల నధివసించుటచేత నిది యీరాజులనెల్లసమానముగాఁ బెంచినది యనితలంచెదను. పూజ్యుఁడైన దశరథమహారాజును బాసిన మాతల్లి వలెనే నీసరయూనది చలగాలిని వెదజలుతరంగహస్తములతో దూరమునుండియె ప్రేమాతిశయమున ననున్నుఁ గౌగలించుకొనుచున్నట్టులున్నది. అల్లదె యెట్టయెదుట భూరజము సంజకెంజాయపగిది నెఱ్ఱిగా లేచుచున్నది. హనుమంతుఁడు నారాక దెలుపుటంజేసి నన్నెదుర్కొనుటకు సైన్యసమేతుఁడయి భరతుఁడు యేతెంచుచున్నాడని తలఁచెదను. నేను ఖరదూషణాదులం జంపి మరలి వచ్చినప్పుడు శీఘ్రతో సంర

క్షించి నిన్ను నాకు లక్ష్మణుఁ డర్పించునటులు పితృవాక్యపరిపాల కుఁడనై ప్రతిజ్ఞ సంపూర్తిఁ జేసిన నాకుఁ బరమసాధ్వు వైనభరతుఁడు రాజ్యమర్పించును. అదె వల్కలంబులు ధరించి చేత సర్వ్యము గ్రహించి గురువుల ముందిడుకొని వృద్ధులైన యామహాత్ములు, సైన్యము వెంటరా భరతుఁడు పాదచారియయి నానిమిత్తము వచ్చుచున్నాఁడు తండ్రి రాజ్యలక్ష్మిని దనకిచ్చినను నది తనతొడమీఁదఁ నున్నను నాయందలి గౌరవముచేత నీతఁడు పడుచువాఁడయ్యు దాని ననుభవింపక యిన్నిసంవత్సరములు దానితోఁగూడి యసిధారావ్రత మును సలుపుచున్నటులు గనఁబడుచున్నాఁడు. ఇటులు" వచియించుచు రాముఁడు విమానమునుండి నేలకుఁదిగఁ దలచెను. అతని తలఁ పెఱిగి విమానాధిదేవత భరతునివెంటనున్న మునులు ప్రకృతి జనులు విస్మయమొంద నక్షత్రపథమునుండి విమానము క్రిందికి దింపెను.

అంతట రాముఁడు విమానమును దిగెను. విభీషణుఁడు ముందు నడిచి స్ఫటిక శిలానిర్మితసోపానములు గలమార్గమును జూపెను. సుగ్రీవునిచేయి బట్టుకొని రాముఁ డామార్గమున నడిచిపోయి ముందుగా నిక్ష్వాకుకులగురుఁ డగువసిష్ఠునకు నమస్కరించి యర్ఘ్యమందుకొని భరతునిఁ గౌఁగలించుకొని తండ్రి యొసగిన రాజ్యాభిషేకమును దననిమిత్తమై నిరాకరించిన యాతనిశిరమును దనకన్నీట నభిషేకము జేసి మూర్కొనెను. గడ్డములు మీసములు పొడవుగాఁ బెంచుకొ"ని పెద్దయూడలతో నున్నజుట్టి చెట్లవలెనున్న వృద్ధమంత్రులు వినయముతో నమస్కరింప నందుకొని రాఘవుఁడు మంజుభాషణములతో వారి నాదరించి కుశలమరసి "యితడు మనప్రియమిత్రుఁడు, వానర భల్లూకముల కధీశ్వరుఁడు సుగ్రీవుఁడు. ఇతఁడు మహాసమర వీరుఁడు విభీషణుఁ" డని యెఱిఁగింప భరతుఁడు వారికిఁగూడ నతివినయము తో నమస్కరించెను. అనంతరము లక్ష్మణుఁడు నమస్కరింప నాశీ

ర్వదించి మేఘనాదపరిహరణములచేతఁగడుకర్కశమైనయాతనివిశాల వక్షస్థలము నొచ్చునటులు గాఢాలింగనము జేసెను. అంతట రాఘు వునియాజ్ఞచే వానరనాయకులు మనుష్యరూపము దాల్చి మదధారలు స్రవించు నామువేనుగులపై నెక్కి మహాపర్వతములమీద నెక్కి నప్పుడు గల్గుసుఖ మనుభవించిరి.

రాఘవుని యానతిని రాక్షసరాజగు విభీషణుఁడు సపరివార ముగ దశరథరాజనందనుఁ డర్పించిన రథముల నధిష్టించెను. అత్యం తమాయావిలాసముల నలరారుచున్నను తమరథము లీరథములముం దుఁ బనికిరావని యతఁడు తలంచెను. సాయంకాలమున మిగులఁ జంచలములైన మెఱుపులుగల మేఘమండలమువీఁద బుధగురులం గూడి చందురిఁడెక్కినటులు రాముఁడు సోదరసమేతుఁడై కామరూ పములుగల ధ్వజములతోఁ బ్రకాశించు పుష్పకవిమానమును మరల నెక్కెను. ఆదివరాహమూర్తి ప్రళయపయోధినుండి వసుంధరను గ్రహించినట్లును, శరద్ఋతువు మేఘమండలమునుండి చంద్రకళను గ్రహించినట్లును, రాముఁడు దశకంధరునిచెరినుండి యేదేవిని రక్షిం చెనో యావిదేహరాజనందనకు భరతుఁడు నమస్కరించెను. తన్ను వరింపుమని పలుతెరంగుల వేఁడుకొన్న రావణుని నిరాకరించి జగం బులకెల్ల వంద్యములైన జానకీదేవిపాదములు పూజ్యుఁడైన రాముని వలె జడలు ధరించిన భరతునిశరీరమును గలిసికొని యన్యోన్యపా వనము లయ్యెను.

అట్లే ప్రకృతిజనపురస్సముగా నర్థకోశదూర మరిగి రాఘు వుడు తననిమిత్తము శత్రుఘ్నుఁడు సిద్ధముచేయించిన పటకుటీరములు కలిగి మిక్కిలి సొగసగు నయోధ్యపుర బాహ్యోద్యానమును ప్రవే శించి యందువసియించెను.

ప్రాపుగానుండుచెట్లు తెగుటచే నిరాలంబములైన తీఁగల తెర

గున భర్తృవియోగముచే నార్తిజెందియున్న తల్లులను రామలక్ష్మ
ణులారామమంచఁ జూచిరి. శత్రిసంహరణ కృతకృత్యులై శౌర్య
రాసులగుపుత్రి లిరువురు తమతల్లులకు నమస్కారము జేసిరి. బాష్ప
ధారలచేఁ దల్లులకన్నలకుఁ బుత్రిలుకనఁబడక దేహసంస్పర్శసుఖము
చేతమాత్రిము కనఁబడిరి. హిమవత్పర్వతమందలి మంచు కఱఁగి చల్ల
నినీరై ప్రవహించి, యుష్ణతప్తములగు గంగాసరయూజలములఁను జల్ల
బరచునట్లు శోకజనితములై మొదల సత్రివించినవేఁడి కన్నీళ్ళను బిదప
జనించిన యానందబాష్పములు చల్లబరచెను. కొడుకులం గౌఁగిలిం
చుకొనినతోడనే తల్లులకు మున్ను రాక్షసులశస్త్రములచేతఁ గుమా
రులశరీరములయం దైనవ్రణములు పచ్చిపుండ్లుగఁ గనఁబడెను. వీర
మాతలు కావలెనని కృత్రియాంగనలు కోరెడుకోర్కెలు తమయెడ
సఫలములైనవని వారు సంతోషించిరి. ప్రాణనాథునకు మిక్కిలి
కష్టముఁ గూర్చిన పాపచరిత్రినసీతనునేనేయని తనపేరు చెప్పుకొనుచు
జానకి, భర్తృవియోగదుఃఖిత లైన యత్తలకు సమభక్తితో నమ
స్కారము చేసెను. అమ్మాయి! లెమ్మా. నీపవిత్రిచరిత్రిమే కదా
తమ్మునితో గూడ రాముని దుఃఖమునుండి సముద్ధరించె ననుచు
వారు ప్రియోక్తులు పలికి కోడలిని లాలించిరి. మొట్టమొదటఁ
దల్లులు యానందబాష్పాభిషేచన మైనపిదప వృద్ధమంత్రిలు హేమ
కుంభములఁ బుణ్యజలంబులఁ దెచ్చి రఘువంశప్రదీపకునకు మహా వై
భవముతోఁ బట్టాభిషేకము జేసిరి. వానరవీరులును దానవవీరులును
లు దిగంతముల కరిగి తెచ్చిన నదీసముద్రసరోవరజలములు వింధ్యప
ర్వతములమీఁద మేఘములు మహావృష్టిగురిసినవిధంబులు రాముని
శిరంబునం గురిసెను. పూర్వము తపస్వి వేషము దాల్చినపుడె యెం
తోరమణీయమై యుండిన రామునియాకృతికి మహారాజాలంకారము
పునరుక్తదోష మయ్యెను. మగళతూర్యారావంబులఁ బ్రిజలెల్ల మహా

నందభరితులు గాఁగఁ దోరణంబులు గట్టినమేడలమీఁదనుండి లాజ
వర్షములు గురియ రాఘవుఁడు మంత్రులతోడను వనుజవానరవీథుల
తోడను రాజధానిం బ్రవేశించెను. భరతుండు ఛత్రముఁబట్ట లక్ష్మ్మ
ణశత్రుఘ్నులు చామరంబులు వీవ రథస్థుఁడైన రాముఁడు చతురు
పాయ సమన్వితుఁ డైనటుల దోఁచెను. శ్వశ్రూజనముచేత చేయఁబడి
యలంకారము గలిగి, కర్ణరథం బెక్కి సీతాదేవి చనుచుండఁ బౌర
కాంతలు మేడల కిటికీలలోనుంచి చేతులుజోడించి నమస్కరించిరి.
సీత తాను శుద్ధచరిత నని ప్రజలకుఁ దెలుపుటకు భర్తృనానతి నగ్ని
లోఁ బ్రవేశించి మెఱసినటుల వనమునఁ దనకనసూయప్రసాదించిన
యంగరాగమును దాల్చి మిక్కిలి శోభిల్లెను. అంతట రాముఁడు తన
మిత్రులను సమస్తోపకరణములుగల గృహములయందు నిలిపి పూజా
ద్రవ్యములు గలిగి, జనకుని యాలేఖ్యమునుగలిగి యున్నగదిని
బాష్పాకులితలోచనుఁ డై ప్రవేశించెను. ప్రవేశించి యచ్చటనున్న
కైకేయిం జూచి నమస్కరించి "అమ్మా! స్వర్గపణమిచ్చు సత్యవ్రత
మునుండి జారకుండ నాజనకుఁడు నీవలనఁగాదె కృతార్థుఁడయ్యె"నని
ప్రలంపించి తన్నుఁ జూడ శంకించుచున్న యాదేవిలజ్జం బాపెను. సం
కల్పమాత్రము చేతనే యభీష్టసిద్ధి బడయఁగల వానరదానవీథుల
మనస్సులు విస్మయోద్రాభంతము లగునటుల రాఘవుఁడు బహువస్తు
వులు వారికి కానికలు కట్నములుగా నిచ్చెను. పట్టాభిషిక్తుఁ డైన
రాముని సందర్శించుటకు మహామును లనేకులు వచ్చి యతనిం బొగ
డిరి. తనవిజయమునకు వన్నెఁబెట్టుసట్టి వైరివీరులజన్మవృత్తాంతాదు
లను రాము డాసంయమువలన వినెను. ఆజడదారులెల్ల జనినపిదప
రాముఁడు సౌఖ్యవంతుఁ డైదినములు గడచుచో యెఱుఁగక సీతా
దేవి యిచ్చినట్టిపరిచర్యల నంది మహానందము నొందుచున్న కపి
రాక్షసవీథులను వారివారి స్వస్థలముల కంపెను. పువ్వులె రావణుని

పాణిములతోఁగూడ హరింపబడినట్టియుఁ దలంచినమాత్రమునఁ
వచ్చునట్టియుఁ బుష్పకవిమానము పూర్వము కుబేరునిదాటఁచేరాముఁ
డు వెండియు దానిని యతనాయకునియొద్దకుఁ బంపెను. అటుల జన
కునాఁతి వనవాసవ్రతముఁ గడపి మరల నయోధ్యకు వచ్చి పట్టా
భిషిక్తుఁడై రాముఁడు ధర్మార్థకామములయందువలెనే మువ్వురు
తమ్ములయందును సమానప్రీతిఁ జూపెను. షణ్ముఖములతో సమాన
ముగా జనుఁబ్రాలు దాీవనిచ్చిన కృత్తికలయెడలఁ గుమారస్వామి
యుంబోలె రాఘవుఁడు మువ్వురు తల్లులయెడలను సమానపతిపత్తి
గలిగి యుండెను. అతఁడు దానశీలుఁ డగుటచేఁ బ్రకృతి జనులెల్ల
ధనవంతులైరి. విఘ్నములు దొలంగించుటచేత సత్కార్యనిష్ఠితు
లైరి. రక్షకుఁ డగుటచేఁ దండిగలవాఱైరి సంతాపహరుఁడౌటచేఁ
బుత్రవంతులైరి. తగినకాలమునందే పౌరులకార్యముల నెల్ల గని
పెట్టి తీర్చి యారఘుకులప్రదీపకుఁడు తనతోఁ గ్రీడించుటకు భూలోక
మం దవతరించిన మహాలక్ష్మియో యనునటుల వెలయుచున్న
సీతాదేవినిఁ గూడి యథేచ్ఛముగ విహరించెను.

యథేచ్ఛముగా నింద్రియసుఖము లనుభవించుచు నాదంపతు
లు చిత్రపటములుగల గృహాములయందు విహరించునపుడు దండకా
రణ్యములయం దనుభవించిన దుఃఖములనెల్ల వారుమరచిరి. అంతట
సీతాదేవి గర్భవతియయ్యెను. మిక్కిలిసిగ్గు లైనకన్నులు తెల్లు
పువ్వులవంటి తెల్లనిమేను మొదలగు చిహ్నములే యామెగర్భవతి
యైనటులు చెప్పకచెప్పెను. అట్టియాయలనాఁగమూర్తి రామున
కత్యానందకరమయ్యెను. మిక్కిలి కృశించి సిగ్గుపెంపునఁ దనకోరికలం
జెప్పకయున్న ప్రియురాలిం దొడపైఁ గూర్చుండబెట్టుకొని నీ కేమి
కావలెనని యతఁడు బుజ్జగించి యడిగెను. ఎచ్చోట నిడినబలులను
క్రూరమృగములు భక్షింపవో యెచ్చోట మునికన్యలతోడ మైత్రి

కలుగునో యెచ్చట దర్భలు విశేషముగాఁ బెరుగునో యట్టిగంగా తీరంబుననుండు తపోవంబునకు మగల నొకసారి యరుగ దనకుఁ గోరిక కలదని యామె భర్తకు విన్నవించెను. ఆప్రియురాలి కోరికదీర్ప ననుమతించి రఘుపుంగవుఁడు తన పరిపాలనము చేత సంతోషించుచున్న యయోధ్యానగరమును జూడవలయునని యనుచరులంగూడి మేడనెక్కెను. జనసమూహముచేత నరికట్టఁబడిన రాజమార్గముఁజూచి, నావలతోఁ గిరికిరిసిన సరయూనదిని జూచి ప్రియురాండ్రితోఁగూడి ప్రియులు విహరించునట్టి యుద్యానవనములు జూచి యానృపాలమౌళి మిక్కిలి సంతోషించి భద్రుఁడనియెడు సేవకునిం బిలిచి ‘ఓరీ నానడతంగూర్చి ప్రజ లేమిచెప్పుకొనుచున్నారురా, యని యడిగెను. అడుగుటయు భద్రుండు మొదట నుత్తరమీయక రాఘవుండు నిర్బంధముచేసి యడిగినమీఁదట నతఁడిటుల సర్వముం దెలిపెను. “దేవా! ప్రజలన్నివిషయముల దేవరవారిని స్తవము చేయుచున్నారు గాని రక్కసుని యింటనుండి వచ్చినదేవిని మరలఁ దెచ్చుకొనుటమాత్రము సరిగాలే” దని యనుకొనుచున్నారు. ప్రియురాలిపైఁబడిన యపనిందను వినినతోడనే సమ్మెటపెట్టుచేత నెఱ్ఱగాఁ గాలిన లోహము వర్ణ్యునట్లు రామునిహృదయము వర్ణ్యులయ్యెను. నాపైఁ బడినయీ యపవాదము నుపేక్షించుట మంచిదా, లేక పూతచరిత్రయైన సీతను విడుచుట మంచిదాయని రాఘవునిమన సుయ్యలవలె నొకయెడ నిలువక విచారాధీనమై చలింపఁజొచ్చెను. ప్రియురాలిని విడువకపోయినపక్షమున నపనింద పోవదని యామెనువిడిచి యాయశఃకాముఁడపకీర్తిని బాపుకొనఁ దలంచెను. కీర్తికాములకు దేహములకంటె యశమే ప్రధానమగుచుండ నింక నింద్రియార్థములమాట వేఱె చెప్పనేల? అట్లు నిశ్చయించి రాముఁడు కడుంగడు నెవ్వగఁగూరి తన్నుఁజూచి విచారమనస్కులగు తమ్ములం గని యిట్లనియె.

"మబ్బు మోఁద గాలిచేత నద్దము మలినమైనట్లు పరమపావన మైన సూర్యుఁడు వంశక ర్తగాఁగల యిక్ష్వాకువంశము నావలన నెట్లు కలంకమైనదో చూడుఁడు. మదపుటేనుఁగు కంబమునకుఁ గట్టుపడుట కిచ్చగించనట్లు నే నీయపవాదమును సహింపజాలను. నీటియలలమోఁద బడిన నూనెబొట్టు వ్యాపించిన తెఱంగున నీనింద సత్వరముగాఁ బ్రజల యందు వ్యాపించుచున్న ది. తండ్రియానతిచేత మున్ను సముద్ర మేఖల యగు వసుంధరను విడిచినట్లునింద బాయుటకై నిండుచూలాలై ననువి డే హ రాజనందననువిడువనిశ్చయించితిని. దేవిపావనచరిత్రయని నేనెఱుఁగు దును. ఐనను లోకాపవాదము మిక్కిలి గొప్పదికావునఁ బరిత్యజింప వలయు. భూమియొక్క నీడ సోఁకినంతమాత్రమునఁ బరిశుద్ధుఁడైన సోముఁడు మలినుఁడగుట మనము చూచుచుండుటలేదా. రావణసం హారము పగదీర్చుకొనుటకై నేను చేసితినిగాన నాపరియాసమువ్యర్థము గామ. పాముతన్నఁ దొరికినవారిపైఁ బగఁ దీర్చుకొనుటకుఁ గఱి చును గాని రక్తమును దార్చివుటకుఁ గఱిచునా? అపనింద యనుశల్య మును బాసి నేను సుఖముగఁ జిరకాలము జీవింపవలెనని మీరుకోరు దురేని దయామయులై నేను చేసిన యీనిశ్చయమును మీరనుమతిం పుఁడు" ఇట్లు జనకరాజపుత్రికను గూర్చి పరుషవాక్యంబులు పలికిన యగ్రిసోదరుని నిశ్చయము నిషేధించుటకుఁ గాని యనుసరించుటకు గాని చాలక యనుజులు సందిగ్ధమనుస్కులైరి. జగద్ధేయకీర్తియు, సూనృతవ్రితాస్థానపరుఁడు నగు రామచంద్రుఁడు తనయాజ్ఞానువర్తి యగు లక్ష్మణుంజూచి "సౌమ్యా" యని పిలిచి రహస్యమున నతని కిట్లులనియె. "చూలాలయినయాదేవిని కోరికలు కోరుమని నేనడిగిన ప్పుడు తపోవనంబులఁ గొంతకాలముండవలెనని కోరెను. కాఁబట్టి యానెపమువెట్టి యామెను రథ మెక్కించి తోడ్కొనిపోయి వాల్మీకి మహాముని యాశ్రమంబుఁ జేర్చిరమ్ము" "జనకునియాజ్ఞ మాఱి

దాల్చి భార్గవరాముఁడు శతుర్విను సంహరించినట్లు తల్లిం దెగటార్చె నన్నకథ వినియున్నవాఁడు కావున లక్ష్మణుఁడు సోదరునియాజ్ఞ శిర సావహించెను. పెద్దలయాజ్ఞ మీరఁగూడదుగదా! అనుకూలమైన యావార్తవిని జానకి మిగులసంతసించి పయన మయ్యెను. సుమంత్రుఁడు బెదరని గుఱ్ఱములఁబూన్చి యరద మాయత్తముచేయ లక్ష్మణుఁడు సీతాదేవినందిడుకొని వెడలెను. మార్గమధ్యమున రమణీయములగు వస్తువులెన్నో కనబడుచుండ నవిచూచి వైదేహి ఆహా! నాభర్త మిక్కిలిమంచివాఁడు: నాకోర్కెల దీర్చుచున్నాఁడని యానందించెనే గాని కల్పవృక్షము ఖడ్గపత్రివృక్షమైనదని యామె తెలిసికొనకపో యెను. అప్పుడు సీతాదేవికుడికన్నదరెను. ఆదుర్నిమిత్తమును బట్టి లక్ష్మణుఁడు చెప్పకపోయినను తన కేదోకీడు మూఁడదలంచుకొన్న దని యామె శంకించెను.

ఆదుర్నిమిత్తమువలనఁ గలిగినవిషాదంబున విదేహరాజనం దన వాఁడిన ముఖారవిందముగలదై యనుజసమేతముగాఁ దనభర్త కు మంగళమాఁగాక యని ప్రార్థించెను. సోదరునియాజ్ఞ నతిక్రమిం పక జానకిని నట్టడవిలో లక్ష్మణుఁడు విడిచిపెట్టి వచ్చుట జూఁచి గంగా దేవి తనతరంగము లనియెడు హస్తములతో వద్దువద్దని నివారించు చున్నదో యనునటులు కెరటము లెత్తుగలేచెను. సారథి గుఱ్ఱముల నిలిపి యరదంబు నాప సత్యసంధుఁడైన లక్ష్మణుఁడు వదినెను నిసుక తిన్నెయపై దింపి మెల్లగా నిషాదునినావ నెక్కించి తనపరితిజ్ఞను దాటినట్లే గంగను దాటెను. బాష్పరోధముచేఁ దనకంఠము గద్గద ముకాఁగ మెల్లగా గొంతు సవరించుకొని సౌమిత్రి పరిళయకాల మేఘము శిలావృష్టికురియుచందమున రామశాసనము వెడలఁగ క్రక్కెను. పరాభవం బనెడు వాయువుచేత నిహతమయినధరణీతనయ మణిభూషణంబు లని యెడుపువ్వులు రాలునటులు తనయంగములకు

మూలమయిన ధాత్రిమీఁద లతవలెఁ గూలబడెనుఁ. "అమ్మా! నీ పతి సాధుచరితుఁడు, సుప్రసిద్ధమైన యిక్ష్వాకువంశమునఁ బుట్టిన వాఁడు, నిన్నేల నిష్కారణముగ విడుచు, నని శంకించునదివోలె ధాత్రి యామెను వెంటనే తనగర్భమునం జేర్చుకొనలేదు. మూర్ఛలో నున్నంతసే పామె విచారమెరుగదు. మూర్ఛ తెలియగానె యామెను విషాదమావరించెను. మూర్ఛలో నున్నప్పటికంటె సౌమిత్రియామె నోదార్చినపుడె యామెకుఁ గష్టమెక్కువయ్యెను. పరమపతివ్రితయు సాధుశీలయు నైన యమ్మాహాదేవి నిర్దోషిరాలైన తన్ను విడిచినందుకు భర్తనుదూషింపక నేను దుష్టు రాలను దుఃఖమనుభవించుటకే పుట్టితినని తన్ను తానే నిందించుకొనెను. సౌమిత్రి యాయిల్లాలి నోదార్చి వాల్మీకియాశ్రమమునకు దారిజూపి, అమ్మా! నేను స్వామియాజ్ఞతిని నింతదుష్కార్యము చేయవలసె. నన్ను క్షమింపవే' యని పాదములపైఁబడి యేడ్చెను. జానకి యతనిని లేవనెత్తి ప్రీతి నిట్లనియె. వత్సా! లక్ష్మణ! నీవినయమునకు నేను ప్రీతురాలనైతిని. చిరంజీవివి కమ్మా! ఱేపేందుర్యుఁడు మహేందుర్యునియాజ్ఞ చెల్లించునటులు నీవు నీ యన్నయాజ్ఞ చెల్లింపుము. అత్తలకుమువ్వురకు నానమస్కారములు దెల్పుము. నాగర్భముననున్న బిడ్డను నాయనంతరము పెంచుకొమ్మని చెప్పుము. జనరంజకులయిన మీయన్నగారితో నాపలుకులుగా నిటులు విన్నవింపుము. నాడు మీరు కనులారఁ గనుచుండ నగ్నిపరివేశము చేసి పరిశుద్ధురాలనని యెల్లలోకముల కెఱుంగజేసితినిగదా! అట్టి నన్ను లోకుల మాటలు పాటిచేసి విడుచుట మీకు ధర్మముకుం దగినపనియా?' ఎల్లప్పుడు కల్యాణమె చేయఁదలఁచునట్టిమీరు నాకుఁ గీడు సేయవలెనను తలంపుతో నిటులు చేయరు. పూర్వజన్మకృత మయిన నాపాప మిటులు వజ్రిపాతముగఁ బరిణమించియుండవచ్చును. మున్ను మిమ్మువరించిన రాజ్యలక్ష్మిని నిరాకరించి నన్నుఁగూడి

యరణ్యముల కరిగితిరి. ఆయాసున నేడు రాజ్యలక్ష్మి నన్ను మీ
యింటనుండి వెడలఁగొట్టి పగఁదీర్చుకొనఁబోలును. తమభర్తలు రా
క్షసపీడలు పొందినప్పుడు మునిపత్నులు వచ్చి నాకడమెరలుపెట్ట నేను
వారిదైన్యము మీకు విన్నవించి రక్కసులం జంపించి వారికానందము
మున్న గల్గించితిని. మీరు దేదీప్యమానులై వెలయుచుండ నన్ను
రక్షింపుమని నేనితరుల నెటుల శరణార్థినై వేఁడుకొందును? నిండు
చూలాల నౌటచేతగాని లేనియెడల నీవియోగముచేత నిష్ఫలమైన
యీజీవితమును నేనీపాటికే విడిచియుందును. ప్రసవించినతరువాత
నేను సూర్యమండలమందు దృష్టినిలిపి తపోయోగంబునఁ బ్రాణంబు
విడుతును. ఎడబాటు లేకుండ మఱియొకజన్మంబునందైన మహాత్మా!
నీవె నాభర్తవుకమ్ము. వర్ణాశ్రమ పరిపాలనము రాజులకు విధియని
మనువు శాసించెను, నన్ను విడిచిపెట్టినను మునులతోడిపాటు నన్నుఁ
గూడ రక్షించుట మీయన్నగారి విధియని మనవిచేయుము." అని
విలపింప యల్లెచేయుదునని రామానుజుఁ డామెను వీడ్కొని క్రమ
క్రమంబునఁ గంటికి దూరమగుటయు, నామె భయాకులితచిత్తయై
లకుముకిపెంటివోలె నేడ్చెను. ఆరోదనధ్వనులు వన మంతయునిండె
ఆయార్తనాదము విని నెమిళ్ళు నృత్యములుమానెను. వృక్షములు
పూవులు జాఱ విడిచెను. లేళ్ళు సగముసగము తిన్నదర్భలు తినక
నేలఁబాఱవై చెను. తొల్లి కిరాతుఁడొకఁడు రెండుపులుగులలో మగ
పులుఁగును జంపినప్పు డాఁడుపులుఁగుయొక్క యార్తినిని శోకించి
యెవ్వఁడు తత్క్షణమె మహాకవియయ్యెనో యట్టివాల్మీకి మహాముని
సమిధలు తెచ్చుటకై బైలుదేఱి యాయాక్రందనధ్వని వచ్చుదారినే
పోయెను. ఆతనిఁ గని యవనితనయ కన్నీరు తుడుచుకొని శోక
ముడిగి వందనము చేసెను. ఆమెను గర్భవతినిగా నెఱిగి వాల్మీకి సు
పుత్రినిఁ గనుమని దీవించి వెండియునిట్లనియెను. "బిడ్డా! జనకతనయ!

అబద్ధపునిందకు జింకి రాముఁడు నిన్ను నిష్కారణముగ బరిత్యజించె నని తపోమహిమవలన నేనెఱింగితిని. నీవు విచారింపవలసినపని లేదు. అత్తవారియింటనుండి నీవు పుట్టినింటికిఁ జేరితివి. జగత్కంటకుఁడైన దశకంధరునిఁ జంపినవాఁడైనను గర్వదూరుఁడైనను సత్యవ్రతుండై నను లోకాపవాదమే యాధారముగాఁ జేసికొని పతివ్రతయగు నిన్ను విడనాడినందుకు నాకు రామునిపైఁ గోపమువచ్చుచున్నది. అమ్మా! యశోధనుఁడైన నీమామ దశరథుఁడు. నామిత్రుఁడు. సజ్జనులదోషము లైన నడంపఁజాలినపుణ్యశీలుఁడు నీతండ్రి. నీవో పతివ్రతలలో నగ్రగణ్యురాలవు. అట్టి నీయందు నాకేల జాలికలుగదు. జానకి! ముని సహవాసములచేతనిచ్చటమృగములుసైతముకౌర్యమునువిడిచి యుండును. నీకిక్కడ భయము లేదు. నీవిక్కడ సుఖముగాఁ బ్రసవింప వచ్చును. నీసంతతికి శ్రుత్యుచితములైన జాతకర్మాది విధులిచ్చట జరుగును. అమ్మాయి! యీతమసానదిం జూడుము! దీని రెండుతట ములమోదను మునికుటీరములు గలవు. ఇది పాపములు దొలంచును. ఇందునీవు స్నానమాడి చల్లని యీయిసుక తిన్నియలమోద నీయిష్ట దేవతలఁ బూజించితివేని నీమనసు ప్రసన్నమగును. నూతనదుఃఖము చేతఁ బొగులుచున్న నీకు మాటలయందు మిక్కిలి నేర్పరులైన మునికన్యక లాయాకాలములయందు దొరకునట్టి పుష్పములు పండ్లు మొదగువానిం దెచ్చియిచ్చి నిన్ను సంతోషపెట్టుచుందురు. నీబలము కొలఁది పయోఘటముతో నాశ్రమములోని బాలవృక్షములను నీవు పెంచుచుండుము. అందువలన నీవిప్పటినుండియు శిశుప్రేమ కలిగి శిశుసంరక్షణమునం దలవాటుపడుదువు. అని పలికి దయార్ద్రహృదయుఁడై వాల్మీకి యామెం దోడ్కొనిపోయెను. అతనిదయాళుత్వమును వర్ణించుచు జానకి సాయంకాలమునందు వేదికచుట్టు జింకలు పండుకొనునట్టి యాతని పర్ణశాల కరిగెను. వాల్మీకి యామెం గొం

పోయి పితృదేవతలు భుజింపఁగా మిగిలిన చండ్రికళను దర్శి యోష ధులకిచ్చి తెఱంగున నామెరాకకై యలరుచున్న మునికన్యకల కప్ప గించెను. వాల్మీకి సీత వసియించుటకు గారనూనెదీపము వెలుఁగు చుండిన యొక కుటీర మిచ్చి పండుకొనుటకు లేడిచర్మమిచ్చెను ఆమె ప్రతిదినము తమసానదిలో జలకమాడుచు నారచీరలగట్టుచు, యథావిధిగా నతిథిసత్కారముఁ జేయుచు, వన్యఫలముల నాహరించి తనువుపోషించుకొనుచుండెను. అంతట లక్ష్మణుఁ డయోధ్య కరిగి యన్న కప్పుడైన జాలి కలుగ వచ్చునని జానకి పడినపరితాప మంత యు సవిస్తరముగాఁ దెల్పెను.

జనాపవాదమునకు భయపడి జానకిని విడిచెను. గాని మనఃపూర్తిగ విడువవలెనని రామచంద్రుఁడు విడువలేదు గావున సీతావిలాపము తమ్మునిపలనవిని చంద్రుఁడు పుష్యమాసమందు మంచు గురియునట్లు గన్నుఁగవనుండి బాష్పములు విడిచెను. అనంతరము రాముఁడు రజోగుణవిముక్తమైన మనస్సుతో శోకమునడంచుకొని సకల వర్ణాశ్రిమ ధర్మంబులఁ జక్కగఁ నరయుచు జనులందఱు సమానము గా సుఖమనుభవించునట్లు భ్రాతృసమేతుఁడై రాజ్యము పరిపాలించెను. అపవాదంబునకు జంకి భార్యను విడిచిన రాముని వక్షస్థ్సలము మీఁద రాజ్యలక్ష్మి సవతిలేని కాంతివలె భంగములేని సుఖము ననుభవించెను. రాఘవుఁడు సీతను విడిచి మరల వివాహముఁ జేసికొనక సీతాప్రతిమను సహాయముచేసికొని క్రితువులఁ జేసెను. ఆవార్త చెవిని బడినప్పుడు సీత యెంత మనోవేదనముఁ జెందెనో యెవరుచెప్పగలరు.

అటుల సీతాపరిత్యాగముఁ జేసి రాఘవుఁడు మున్నీరు మొల నూబుగాఁ గల వసుంధర నొక్కతనే యనుభవించెను. లవణుఁ డను రాక్షసుఁడు యజ్ఞంబులఁ జెఱుపుచుండుటచే యమునాతీరవాసమునులు రాముఁడార్తావనదీక్షా పరతంత్రుఁడని యాతని శరణంబువేఁడిరి. రక్ష

కుఁడు రాముఁడున్నాఁడుగదాయని యీమహానులు తమతపోమహిమచే రాక్షసుని జంపలేదు. రక్షకులు లేనప్పుడుగదా మహామునులు తమత పోవ్యయము చేయవలసిన యవసరముండును. విష్ణుకారణము దొల గించెదనని రాఘవుఁడామునులతోఁ బ్రతిజ్ఞచేసెను. ధర్మసంరక్షణార్థమే కదా శార్ఙ్గపాణిధర నవతార మెత్తినది. ఆదైత్యుని జంపునుపాయ ము రామునితో జడదారులిట్లు విన్నవించిరి. "మహాత్మా! ఆదైత్యు ని చేత శూలమున్నప్పుడు వాని నెవ్వరుఁ గెలువజాలరు. శూలము లేనియప్పుడే వానిందాఁకి గెలువవలయు." శత్రునిగ్రహమువలన వా ని పేరుసార్థకము చేయుటకోయన్న వారికి నేమము నొడఁగూర్చు మని రాఘవుఁడు శత్రుఘ్నున కాజ్ఞయిడెను. రఘువంశమందు బుట్టిన ప్రతిమనుష్యుఁడును విశేషసూత్రిము సామాన్యసూత్రిమును బాధిం చినటుల బరంతపుఁడై యుండును. అగ్నిజుని యాశీర్వాదములంది దాశరథి రథమెక్కి పుష్పసౌరభములు వెదఁజల్లు వృక్షములుగల వన స్థలులఁ గన్గొనుచు వెడలెను. అధ్వ్యయన మనుసర్థమిచ్చెడు ధాతువున కధిశబ్దము పూర్వమం దున్నయట్లై రాముని యాజ్ఞాపరికారము య తనివెంట వెడలినసేన నిరర్థకమయ్యెను. సూర్యునిరథమునకు ముందు వాలఖిల్యాది మహర్షులు పోవునటుల వానియరదంబునకు ముందు మార్గంబుఁ జూపుచు మహామునులు నడువ వానివెనుక నతఁడు భా స్కరుండటుల పైనముజేసెను. అటుల పయనమయి పోవుచు సుమి త్రానందనుండు తనరథఘోషము విని మెడలెత్తి చూచునట్టి మృగం బులు గలిగి దారిలోనున్న వాల్మీకిమహాముని యాశ్రమంబుం జేరెను తపఃప్రభావముచేత సిద్ధించిన విశేషప్రతిపత్తులతో వాల్మీకిమహాము ని యలసినగుఱ్ఱములుగల యారఘుకుమారుని సమాదరించెను. ఆనా టి రాత్రియే గర్భవతియైన జానకిశ్వరణి కోశదండంబులం గనునటుల సంపన్నులగు నిర్వురు కుమారులం గనియెను. అన్నకు సంతానము

గలిగినదనువార్త విని శత్రుఘ్నుఁడు మిక్కిలి హర్షమొంది పరిభా
తమునందు మునియాజ్ఞఁ బడసి స్యందన మెక్కి మరలఁ బయన మ
య్యెను. అడవి యర్పించిన కప్పము వలెనున్న మృగములఁ గూడు
కొని కుంభీనసానందుఁడైన లవణాసురుఁడతని నెదురొక్కనెను. పొగవ
లె నల్లనై క్రొవ్వుకంపు గలిగి మంటలువలె నెట్టగా నుండు తలవెం
డుకలఁ గలిగి బహురాక్షస పరివార యుతుఁడై తిరుగుచున్న ప్రే
తాగ్నివలె రాక్షసుఁడు కనఁబడెను. ఆసమయమందు లవణునిచేత
శూలము లేకపోవుటచే నది సమయమని సౌమిత్రి వానిందాఁకెను. ప
గవారి మర్మంబు లెఱిఁగి తాఁకెడువారికి జయమునులభముగా లభిం
చునుగదా! ఈదినమున నాయెద్దనున్న భోజనము నాకుఁ గడుపునిం
డుటకు సరిపోదని తెలిసికొని తన్ను నేనేమిచేయుదునో యని భయ
పడి బ్రహ్మదేవుఁడు నాయదృష్టముచేత నిన్ను నాకడకుఁ బంపెనని జ
డిపించి యాదానవుండు శత్రుఘ్నుని సంహరించుటకయి తుంగ పెక
లించినట్లవలీల నున్నతవృక్షమును వేళ్ళతోఁ బెల్లగించెను. సుమిత్రా
నందనుఁడు తనవాఁడియమ్ములచేత నాచెట్టును రెండుముక్కలుగా న
ఱికెను. ఆయనమీఁద వృక్షముపడకుండఁ బుష్పరజము మాత్రమే
పడెను. ఆభూరుహము రెండుతునియలై నశియించుటఁజూచి పలలా
శి క్రోధోద్దీపితుఁడై యమునిచేతినుండి వేఱుపఱిచ్చిన పిడికిలియో
యనునటు లుండిన యొక గొప్పరాయి నెత్తి యాతనిపైవైచెను. అం
తట శత్రుఘ్నుఁడిందాస్త్రమును బ్రయోగించి యారాయిమిక్కి
సూక్ష్మములగు పరమాణువులుగఁ గొట్టెను. ఒక్కతాటిచెట్టు మా
త్రమేగలిగి మహావాయు ప్రేరితమై పరుగెత్తు పర్వతమువలె రాక్ష
సుఁడు దక్షిణహస్తమెత్తి శత్రుఘ్ననిమీఁదికురికెను. అంతట వైష్ణ
వాస్త్రంబుఁ దొడిగి శత్రుఘ్నుఁడేయ లవణాసురుఁడు వక్షస్థలము
పగిలి నేలగూలెను. ఆపతనముచేత ధరణికంపించెను. ఆశ్రమవాసులై

న మునులకంపమువోయెను. అటుల చచ్చిపడియున్న గక్కసుని మే
నిమీఁదఁ బలుపులుంగులు వచ్చిక్రాలెను. ఆదనుజాంతకునిమీఁద దే
వతలపుష్పవృష్టి కురిసెను. అటుల లవణాసురుంగడతేర్చి లంకలో
నిందఱిజిత్తును బరిమార్చిన లక్ష్మణునకుఁ దాను తమ్ముఁడనని తలంచె
ను. అంతట మహర్షులు కృతార్థులమైతిమని యాతనిం బొగడిరి. విక్ర
మముచేత నతఁడు తలయెత్తికొని తిరుగవలసిన వాఁడయ్యు వారిపొగ
డ్తచేసిగ్గుపడి వినయమునఁ దలవంచికొనెను. పౌరుషభూషణుండును,
మధురాకృతియునగు నాశత్రుఘ్నుఁడు కాళిందీ తీరమునందు మధు
రయను పురమును నిర్మించెను. అతని సత్పరిపాలనముచేత సంతుష్టులై
యభ్యుదయముఁ గాంచుచున్నప్రజలతో నిండి యానగర మెంత
యోశోభిల్లి స్వర్గమందు చోటుచాలక భూమిపైఁ గాపురముండఁదలఁ
చి వచ్చినదేవతలతో నిండిన స్థానమటులుండెను. చక్రివాకపక్షులని
యెడు బంగారు నగలుగల భూదేవియొక్క నల్లనిజడయో యనున
ట్లు భాసిల్లుచుండిన యాయమునానదిని శత్రుఘ్నుఁడు తనమేడమీఁద
నుండి కనులపండువుగాఁజూచి యానందించుచుండును. జనకదశరథన్ము
పాలురకుసఖుఁడైన వాల్మీకిమూని సీతానందనులకు విధివిధానంబుగా
ఋత్వియకుమారోచితమైన జాతకర్మాది సంస్కారములఁ జేసెను.
కుశలవములచేత సీతయొక్క గర్భమందలి క్లేశమడంపఁబడుటచే గుశ
లవులను పేరు కుమారునకుఁ దగునని వాల్మీకి వారికాపేళ్ళుపెట్టెను.
శైశవమించుక గడచినతోడనే కుశలవులచేత వాల్మీకి సాంగముగ వే
దాధ్యయము చేయించి యాదికావ్యమైన తనరామాయణము వారి
చేత బాడించెను. మధురమైన రామచరిత్రమును గానముచేసి కుశల
వులు సీతకుఁ గొంతమనోవ్యథ బోగొట్టదొడఁగిరి. రామునిసోదరు
లు మువ్వురు తమతమ భార్యలయందిద్దరేసి కొడుకులంగనిరి. శత్రు
ఘ్నుఁడు కుమారులలో జ్యేష్ఠుఁడయిన శత్రుఘాతిని మధురాపుర

రాజ్యమున కభిషిక్తుఁజేసి రెండవవాఁడగు సుబాహువునకు విదిశాపు
రరాజ్యము బట్టముగట్టి యన్నను జూచువేడ్క నయోధ్య కరిగెను.
సీతాకుమారులు పాడు రామాయణము నేయాశ్రిమమందలి మృగ
ములు శ్రితము కదలక మెదలక మేతలుమాని వినుచుండునో యట్టి
వాల్మీకిమహాముని యాశ్రిమము మరలఁ బ్రివేశింపక శత్రిఘ్నుఁడు
దానిపక్కనుండి వెడలిపోయెను. తనరాకకొఱకు మిక్కిలి యలంక
రింపఁబడిన యయోధ్యాపురముం జొచ్చి యాసౌమిత్రి లవణాసుర
సంహార మొనర్చినందుకు జనులచేత మిక్కిలి గౌరవింపఁబడెను. సీ
తాపరిత్యాగముచేత వసుమతి కొక్కదానికే భర్తయై యున్న రాము
ని సభాసదులచేతఁ బరివేష్టింపఁబడియున్నవానిని, శత్రిఘ్నుఁడు కొ
లువుకూటమునఁ గాంచెను. కాలనేమియను రక్కసుని జంపినవిష్ణుని
మహేంద్రుఁడు కొనియాడినట్లు లవణవనుజుం జంపిన యసుజుఁడు త
నకు నమస్కరింప రాముడాదరించి స్తుతించెను. "సమయము వచ్చిన
ప్పుడు సీతను కుమారులను నేనే రాముస కప్పగించెద. ఈవృత్తాంత
మేమియు రామునకుఁ జెప్పవల"దని వాల్మీకి శాసించుటచే శత్రిఘ్నుఁ
డు తక్కిన యెల్లవారిసేమ మెఱింగించెనుగాని సీతావిషయము రా
మున కెఱిగింపలేదు. అంతట నొకనాఁడు గ్రామవాసి యైనయొకబ్రా
హ్మణుఁడు చిన్నతనమందె మృతినొందిన తనకుమారుని దోడ్కొని
యయోధ్యకుఁబోయి యాబిడ్డం దొడమీఁద నిడికొని రాజద్వార
మునందుఁ గూర్చుండి యావిధంబున నేడ్వఁదొడఁగెను. "అమ్మా!
భూదేవీ! నీకెన్ని పాటులు సంభవించెనమ్మా! నీవు దశరథమహారా
జును విడిచి రామునిచేతులంబడి సకలకష్టముల పాలగుచుంటివిగదా!"
"ఇక్ష్వాకువంశస్థులగు రాజులు పరిపాలించుచున్నప్పు డపమృత్యువె
న్నఁడుఁ గలుగఁగూడదు. నేడిట్లేలగల్గె" నని రాముఁడు మిగులఁజిం
తించి సిగ్గుపడి కారణముందెలియలేక వెక్కివెక్కియేడ్చుచున్న యా

నేలవేల్పు నోదార్చి యొక్కనిమిస మూరకుండుమని బ్రితీమాలి య మునిమీఁదికిఁ దండెత్తిపోవఁదలఁచి కుబేరపుష్పకముం దలంచెను. ఆ విమానము వచ్చుటయు దానినెక్కి రఘుపుంగవుఁడు శస్త్రాస్త్రంబు ల పూని బయలుదేఱుచుండ నాకాశవాణి యిట్లనియె; "రాజా! నీ ప్రజలలో నెవఁడో యపచారము చేయుచున్నాఁడు. అన్నిదిక్కులు వెదకి దానిం గనిపెట్టి శమింపఁజేసితివేని నీవుకృతకృత్యుఁడవయ్యెద వు. ఆయాప్తవచనమువిని రాముఁడు వర్ణాశ్రమవిరుద్ధమైన కార్యము జరుగుచున్నదని గ్రహించి ధ్వజము నిశ్చలమైయుండు విమానము పైనెక్కి దానినరయుటకై దిరుగాడఁజొచ్చెను. తిరిగితిరిగి రాఘవుఁ డొట్టకేలకుఁ జెట్టుకొమ్మ నాధారముచేసికొని తలక్రిందుగాఁ దపస్సుచే యువానిఁ బొగచేత నెట్టిపడిన కనులు గలవాని నొకానొకనిజూచి యతనిగోత్రినామము లడిగెను. భూమిపాయిత్మైన మాతఁడు "స్వా మీ నేను శూద్రుఁడను, శంబుకుండను, స్వర్గముగోరి యిటులు తప ము చేయుచున్నాఁడ" నని ప్రత్యుత్తరమిచ్చెను. "శూద్రుఁడు తపము న కనర్హుడును, ప్రజల కనర్థదాయకుఁడు" నని రాముఁడు విచారించి వానితల నరికివైవఁదగునని నిశ్చయించి శస్త్రమునుజూచి యగ్నికణ ములచే మాడిపోయిన మీసములుగలిగి మంచుచేమాడిన కింజల్క ములుగల తామరపువ్వుంబోలియున్న యాతనివక్త్రమును కంఠనాళ మునుండి నరికి నేలఁబడవైచెను. శూద్రకులజుఁడైన శంబుకుఁడు రా జుచే స్వయముగా దండింపఁబడుటంచేసి సిద్ధుడై తానుచేయగూడని తపము చేయుటవలన తనకు లభింపని మోక్షపదము సులభముగాఁ గాంచెను. అంతట రాముఁడు శకత్కాలము రాకాసుధాకరునిగాంచి నట్లు దారిలో నుదారతేజుని నగస్త్యుని గాంచెను. మున్నుతనచేతఁ బీ ల్పఁబడిన సందర్శంబు తనకిచ్చినదియు వేలుపులు దాల్పఁదగినదియు నగుభూషణమును గుంభసంభవుఁడు రాఘవునకిచ్చెను. జానకిసరసను

లేమి రాముఁ డాభూషణమును మెడఁదాల్పక భుజమునకు మాత్రమే కట్టుకొని గృహాభిముఖుఁడై వెడలెను. రాముఁ డయోధ్యకుఁ బోకమునుపే బ్రాహ్మణకుమారుఁడు మరల బ్రతికెను. యమునిబారినుండి సైతము రక్షింపఁగల యారాఘవుని మున్ను దూషించిన యా బ్రాహ్మణుఁడు తనకొడుకు బ్రతికినతోడనే బహుస్తుతులు చేసి పూర్వము నిందించినపాపము బోఁగొట్టుకొనెను.

అనంతరము రాముఁడశ్వమేధ మారంభించి గుఱ్ఱమునువిడువ నరేశ్వరాట్సేశ్వరులు మేఘుఁడు సస్యంబు గుఱియునటుల గానుక ల వానం గురిసిరి. రాముఁడు మహర్షుల నెల్లఁబిలువఁబంప మునులు భూమిమీఁదనున్న యాశ్రమములనే గాక దివ్యాశ్రమములనుకూడ విడిచి రాముని సన్నిధికిం జనిరి. అట్లు మహర్షిమండలములో నిండి నాలుగుద్వారములు గల యయోధ్యాపురంబు, సృష్టింపఁబడు జీవలోకము పరివేష్టింపఁ గొలువున్న చతుర్ముఖబ్రహ్మవలె నుండెను. రాఘవుఁడు మరల వివాహముఁ జేసికొనక సవనముఁ జేయునప్పుడు సైతము సీతయొక్క బంగారుప్రతిమను పక్కను నిలుపుకొనియుండుటచేత నతఁడు శ్లాఘాపాత్రుఁ డయ్యెను. సకలయాగములకు విఘ్నములు గలుగఁజేయు రాక్షసులే యాగరక్షకు లైయుండుటం జేసియుఁ జన్నమునకుఁ గావలసినదానికంటె నెక్కువగ సామగ్రియుండుటంజేసియుఁ గ్రతువు నిరంతరాయముగ నిరుపమానవైభవముతో జరిగెను. వాల్మీకి రచియించి యచ్చటచ్చట నించుక పరిచురించియున్న రామాయణమును యజ్ఞశాలలో గురునియాజ్ఞఁబడసి కుశలవులు రామసన్నిధిని గానముఁ జేసిరి. చరిత్రము రఘురాముని చరితము, కవి వాల్మీకిమహాముని, పాడినవారు కిన్నరస్వరములుగల కుశలవులు! ఇంక దానిని వినుట కెవ్వరి కానందము గలుగకుండును! రూపము చేతను గానముచేతను మనోహరు లయిన యాకుమారులు చదువు రా

మాయణమును భాగ్యసమేతుఁడై రాముఁడు సంతోషముతోవిని వా రిపూపములంజూచి యానందించెను. ఆగానమును విని కొలువెల్ల నేకా గ్రచిత్తము గలిగి బాష్పాకులితమై ప్రభాతకాలమందు గాలిచే గద లక మంచు సగివించునట్టి వనస్థలి వలె నుండెను. ఈడునను వేసంబు నను దక్క నక్కమారులు తక్కినలక్షణంబులఁ దప్పక రామునిం బోలియుండుటంజేసి జనులు గుంపులుగుంపులుగా వచ్చి తెప్పలు వా ల్పక యబ్బాలకులం జూచిరి, రామభూపాలుఁడు ప్రీతుఁడై వారికిబ హువస్తువులు దాన మీఁ దలఁచెను గాని యాకుమారు లొక్కటైనఁ బుచ్చుకొనలేదు. అదిచూచి వారిప్రావీణ్యమున కాశ్చర్యపడినదాని కంటె వారినిస్పృహతకు జను లెక్కువయాశ్చర్యపడిరి. "ఈగానము మీ కెవ్వరు నేర్పిరి? ఈమహాకావ్య మెవ్వరు రచించిరి?" యని రా ముఁడు వారి నడుగ "వాల్మీకి" యని వారు ప్రత్యుత్తరమిచ్చిరి. అ ది విని రాముఁడు సంతోషించి తమ్ములంగలిసి వాల్మీకిఁజేరి శిరము వంచి నమస్కరించి "నాదేహమొక్కటిదక్క తక్కినసామ్రాజ్యమం తయు నర్పణముఁ జేయుచున్నాను. గ్రహింపుఁడని" నివేదించెను. "రాజేందా! ఈకుమారులు సీతాదేవివల్ల నీకుఁగలిగినకుమారులు" అని దయాళువయిన యమ్మహాముని వారిని రామునకుఁ జూపి సీతను బరిగ్రహింపు మని యాయనను వేడెను. అనవుఁడు రాఘవుఁ డిట్లని యె: "అయ్యా! నాఁడు లంకాపురమందే మీకోడ లగ్నిపరివేశము చేసి తనచరితము శుద్ధమంచు దెలిపె; కాని రాక్షసుఁడు దుర్జనుఁడౌ టచే నిచ్చట ప్రజ లది విశ్వసింప రైరి. జానకి తనచరిత్రమునుగూర్చి జనులకు నమ్మిక గల్గున ట్లానవాలు జూపినపక్షమునఁ బుత్రసమేత ముగ నామెను నేను దప్పక స్వీకరింతు" నని రాముఁడు పల్కుటయు దపముచేత సిద్ధిని రప్పించునట్లు సీతాదేవిని తపోవనమునుండి తక్షణ మ రామసన్నిధికి వాల్మీకి రప్పించెను. రాఘవుఁ డామరునాఁడు తన

మనోగతాభిప్రాయ మెల్ల దెల్లముగ దెలియఁజేయుటకై యయో
ధ్యాపురజనుల నెల్లర రావించి వాల్మీకిమహాముని నిఁగూడ రప్పించెను.
మహాముని యుఁ గుమారసమేతముగా సీతఁ దోడ్కొని రాముసమీ
పమునకు వచ్చెను. శాంతరస మొల్కు శరీరము గలిగి కాషాయాం
బరము గట్టి తలవంచుకొని తనపాదముల మీఁదనే దృష్టియుంచి ని
లిచియున్న యాదేవిం జూచి యామె పరిశుద్ధచరిత్ర యని విశ్వసిం
చిరి. అప్పుడు పౌరు లామెమీఁదనుండి తమదృష్టులు మరల్చి వెన్ను
లచేత వంగిన వరిచేలువలెఁ దలలువంచుకొని నిలిచిరి. అంతటఁ గొ
లువుకూటమునఁ గూర్చుండిన వాల్మీకిమహాముని సీతంజూచిఁ అ
మ్మా! లోకులకు నీయెడఁ గలసంశయములన్నియు నీభర్త యెదుట
బాపు మని పలికెను. పలుకుటయు వాల్మీకి శిష్యుఁడొకఁడు తనచేత
బవిత్ర జలము పోయ నాజలముతో నాచమనము చేసి సీతాదేవి
యిత్తెఱఁగున సత్యవాక్కులం బలికెను. "మనోవాక్కాయ కర్మము
లచేత నేను భర్తకుఁ దప్పక యుండుట సత్యమగునేని యోతల్లీ!
విశ్వంభరాదేవీ! నన్ను నీగర్భమునకుఁ దీసికొనిపోమ్మా" అని గంభీర
ముగ సీతామహాదేవి పలుకుటయు భూమి పట పట పగిలెను. ఆరం
ధ్రమునండి విద్యుత్తేజమును బోలిన యఖండకాంతిపుంజ మొకటి
బయలుదేఱెను. ఆవివరమున నాదిశేషుని పడగలమీఁద నున్నసువ
ర్ణసింహాసనముపైఁ గూరుచుండి సముద్ర మొడ్డాణముగఁ దాల్చి వె
లయుచున్న వసుంధరాదేవి కనఁబడెను. మగనిపై జూపులు నిగిడించి
యున్న సీత నామె తొడపైఁ గూర్చుండబెట్టుకొని వలదువల దామె
నుఁ దీసికొని పోవల దని రాముఁ డనుచుండఁగనే క్షణములో నంత
ర్ధానమొందెను. సీతను మరల్చి ధరాసంరంభ ముడుపుటకు రాముఁ
డు ధనుఃపాణియయ్యెనుగాని విధివియోగంబు పరిబలమై యున్నది.
చేయునని లేదని గురు వాయనను వారించెను. యజ్ఞము ముగిసిన

పిదప రాఘవుఁడు, మునులను, మిత్రులను సత్కరించి యంపి సీత మ్రోఁద దనకుఁ గల ప్రేమ మంతయు సుతులపై నిలిపెను. భరతుని మేనమామయగు యుధాజత్తు తన మేనల్లునికి సింధుదేశ మిమ్మని సందేశ మంపగా నట్లే యని రాముఁడు భరతునికి సింధుదేశ మిచ్చెను. భరతుఁడు సింధుదేశమున కరిగి యచటి గంధర్వుల నిర్జించెను. ఆగంధర్వులు రాజ్యమును విడిచి వీణలుమాత్రము చేతఁ బట్టుకొని తమ పూర్వ వృత్తియందు మెలఁగిరి. భరతున కిరువురు కుమారులు గలిగిరి. అందు జ్యేష్ఠుఁడు తక్షకుఁడు రెండవవాఁడు పుష్కలుఁడు. వారిపేర తక్షపుష్కలము లనియెడు రెండుపట్టణములు కట్టి తక్షపురము తక్షునకు బుష్కలపురము పుష్కరునకు బట్టాభిషేకముఁజేసి రామునిగొల్చుటకయి భరతుఁడు మరల నయోధ్యకు వచ్చెను. అంగదుఁడు చంద్రకేతుఁడని లక్ష్మణున కిరువురుకుమారులుగలిగిరి. కారపథం బను దేశమునకు రామునియాజ్ఞచే వారినిర్వురు లక్ష్మణుఁడు రాజులం జేసెను. ఇట్లు పుత్రుల నెల్ల రాజ్యప్రతిష్ఠితులఁజేసి యా రాఘవులు మృతినొందిన తమతల్లులకు గ్రిమముగా నుత్తరక్రియలు జరిపిరి. అంతట నొకనాఁడు యముఁడు మునివేషము దాల్చి రాఘవు నిసందర్శించియిట్లనియె.—రాజా! మనము రహస్యముగా మాటలాడవలయు. అట్టి సమయమున మరల నెవ్వరు చూచునో వానినినీవు పరిత్యజింపవలయు." అట్లే యని రాముఁ డంగీకరింప నతఁడు తన నిజరూపముఁజూపి "బ్రహ్మయాజ్ఞయైనది, ఇంకనీవు స్వర్గమునకు వేంచేయుమని చెప్పెను. అప్పుడు రామసందర్శనార్థము దుర్వాసమహాముని వచ్చి లోపలికిఁ బో నిమ్మని యడుగ ద్వారమును బాలించుచున్న లక్ష్మణుఁడు జ్ఞానియయ్యు శాపభయమున లోపలికరిగి యమరాములను జూచి వారిసంభాషణములకు విఘ్నము కలిగించెను. అంతట మహాయోగిష్ఠైన లక్ష్మణుఁడు తానుఁ జేసినదోషమునకుఁ దా

నే దండన విధించుకోదలఁచి తిన్నఁగా సరయూనదికిఁ బోయి యం
దుఁ బ్రాణత్యాగముచేసి తనయన్నయైన రాముఁడు సత్యపరిజ్ఞఁ డ
న్నమాట నిలిపెను. అట్లు లక్ష్మణుఁడు చన రాఘవుఁడు మిక్కిలి
చింతించి తనలో నాల్గవయంశము తనకన్న ముందె స్వర్గమున కరు
గుటంజేసి శిథిలుఁడై యొక్కకాలు పోవ మూఁడు పాదములతోమా
త్రమే నిలిచియున్న ధర్మదేవతవలె నుండెను. అంతట రాముఁడు కు
శావతీపురమందు శత్రుగజాంకుశునిగుశుని, రంజితసజ్జనహృదయ పల్ల
వుని లవుని, బ్రతిష్టించెను. అంతటరాముఁడుతమ్ములంగలసి ముం దగ్ని
వెడలుచుండ వల దనివారించుచున్నను తమగృహంబు వీడి పౌరులు
వెంబడింప సాకేతపురము విడిచి యుత్తరదిశకుఁ బోయెను. ఆపౌరు
లు రాముఁడు తమ్ము విడుచుచున్నాఁ డనుదుఃఖముచేత కడిమిమొ
గ్గలంతేసి కన్నీటిబొట్లు విడుచుచుఁ జనిరి. ఆపురవాసులవెంట రా
ముని చిత్తవృత్తి యెఱిఁగి వానరులు రాక్షసులుకూడఁ బయలుదేరి
రి. విమానములు వచ్చి గగనము మ్రోఁద సిద్ధముగా నుండెను. అప్పు
డు రాముఁడు తనతో వచ్చుపరిజ స్వర్గారోహణము చేయుటకు సర
యూనది నిచ్చెనఁగాఁ జేసెను. అనఁగా రాఘవులు, ప్రజలు కపిరా
క్షసులు సరయూనదిలోఁ దిగి ప్రాణములు విడిచిరి. ఆనదిలో దిగిన
జనుల సమ్మర్దము గోవులయాఁత వలె నుండుటం జేసి యారేవునకు
నాటనుండి గోపరితారతీర్థ మనుపేరు కలిగెను. సురలయంశమునఁ
బుట్టి మరల సురలోకముం జేరిన యాపరిజల నిమిత్తమై యావిభుఁ
డు వేఱొకలోకమును సృజించెను. ఆవిష్వక్సేనుఁ డట్లు దశముఖశిర
చ్ఛేదముం జేసి దేవకార్యముఁదీర్చి దక్షిణగిరియందు విభీషణు, ఉత్త
రగిరియందు హనుమంతుని కీర్తిస్తంభద్వయమువలె నిలిపి సర్వజన
సేవ్యమైన తనపూర్వదేహముం బ్రవేశించెను.

కుశమహారాజు.

తక్కినరఘువీరులేడ్వురను జన్మముచేతనేకాకగుణముచేత గూ
డదమకుఁ జ్యేష్ఠుడయిన కుశుని రత్నాదిభోగ్యవస్తువులకు భాజనము
చేసి విధేయులై కొలుచుచుండిరి. రఘుకులమందుఁ బుట్టినవారికిభా
తృస్నేహముండుట యక్కజమా? వాసు సేతు బంధనముచేతను గ
జశిక్షణాదులచేతను మిక్కిలి యెన్నిక గాంచియు సముద్రము తన
మేఖలనియట్లే తమహద్దులం దాటరైరి. గుశుఁడు కుశావతీపుర
మును బాలించుచుండ నొక్కనాఁ డర్ధరాత్రమున శయ్యాగారమున
దీపము కణిక వలె వెలుఁగుచుండ భర్తగామాంతరమువెళ్ళఁగా న
లంకారములు లేకయుండు స్త్రీవలె నొకానొకయింతి మెలకువ వచ్చి
నసమయమునఁ గుశునికిఁ గనఁ బడెను. ఆయింతి యారాజు కట్టెదు
ట నిలిచి రాజా! జయము జయ మని పలికెను. పలుకుటయు రామ
నందనుఁడు లేచి పానుపుమీఁదఁ గూర్చుండి తలుపులు గడియలువే
సి బిగించియుండఁగా నద్దమువలె లోపలఁ బ్రవేశించిన యాయెలనా
గంజూచి యిట్లనియె.—"నీకడ యోగప్రభావ మేమియుం గనఁబడ
దు. ఆవరణముతోఁ గూడియున్న యీగృహ మెట్లు ప్రవేశింపఁ గలి
గితివి? మంచుచేఁ బీడనొందిన తామరపూవువలె నీవత్యంతము దుఃఖాకృతి దాల్చితివేల? కల్యాణీ! నీవెవ్వతవు, ఎవ్వనిభార్యవు? నాక
డకు వచ్చిన కారణమేమి? రఘుకులపరిభూతులగురాజులు జితేంద్రి
యులనియుఁ బరకాంతా విముఖులనియు నీ వెఱుగవా యేమి?"
అనవుఁడు నిరోష్ఠిణియైన యాయింతి యిట్లనియె:—"రాజా! నీతం
డ్రి నా కేతనగరమందలి పరిజలనెల్లఁ దోడ్కొని స్వర్గపథమునకుంబో
వుటఁ జేసి యానగరము పతి లేనిదయ్యె. ఆనగరమునకు నే నధిదేవ

తంజుమీ! నిరంతరకల్యాణ వైభవోత్సవంబులచేత మున్ను నేను స్వర్గపురిని మించియుండియు సకలసౌభాగ్యంబులకుఁ బుట్టినిల్లు నయ్యో భానువంశస్థుఁడవు, బ్రితాపవంతుఁడవు, నీవుండగా నే ననాథనై దిక్కుమాలిన దాననై దీనదశనందవలసె. భాను డస్తమంచినపిదప బ్రిచండమారుతముచేతఁ జెదిరిపోయినమేఘములు గలసంధ్య వలె మేడ లెన్నో విఱిగిపడుటచే నయోధ్యాపురము పాడుపడి యున్నది. పూర్వము ఘల్లుఘల్లు మను నందెలు మొఱయ నభిసారికాజన మేవీథులయందు దిరుగాడుచుండునో యావీథులలోనే నక్కలాహారము వెదకికొనుచు కూఁతలు పెట్టుచున్నవి. మున్ను జవ్వనులు జలక్రీడా సమయములఁ జేతులం జఱుచుట వలన మృదంగగంభీరధ్వనుల నెసఁగు దీర్ఘికలలోని జలము నేఁడు వనమహిషములు కొమ్మలంగ్రుమ్మ్రి ట వలన నాక్రోశించుచున్నవియుంబోలె - నున్నవి. మ్రాని మేడలు కూలుటచేత నాపట్టణమందలి మయూరములు చెట్లమీఁద గోపుర ముండి మద్దెలచప్పుడులు లేకపోవుటచే నృత్యములు మాని తమ పిం ఛములు కారుచిచ్చు నెరసులవలనఁ గాలిపోవ వనమయూరములయ్యె. పూర్వము పారాణిపూసుకొన్న కాళ్ళతో విలాసవతు లెక్కినట్టి మేడమెట్లు నేటికాలమున జింకలను జంపుటచే రక్తసిక్తములయిన పాదములతోఁ బెబ్బులు లెక్కుచున్నవి. సరస్సులోదిగి యాడయేనుఁ గు లిచ్చినట్టి తామరతూండ్లతునక లందుకొనుచున్నట్లు చిత్రింపఁబడి న చిత్రపు టేనుఁగులను నేఁడు సింహములు దీవ్రములయిన యంకు శములవంటి గోళ్ళతోఁ జీల్చి నాశనము జేయుచున్నవి. తాఁచు బాములచ్చోట విడిచిన కుబుసములు నగరస్తంభములమీఁద జెక్కఁ బడిన స్త్రీవిగ్రహములయొక్క ధూళిధూసరిత వక్షస్థలములమీఁద ప య్యెదలయి యలరుచున్నవి. కాలవశమున మేడలమీఁదిగచ్చు పా కుడుపట్టి గడ్డిమొలచుటచేత చంద్రకళయు నక్షత్రములును రవంత

యైనను మార్పుజెందక మునుపటివలెనున్నను నచ్చోటఁ బ్రితిఫలిం చుటలేదు. తీగలను మిక్కిలిదయతో వంచి పూర్వము విలాసవతులు యేయుద్యాన వనములలోని పువ్వులు కోసికొనుచుండిరో యాయు పవనములందు నేఁడు చెంచువాండ్రివలె క్రోతులువిహరించి లతలను బాడుచేయుచున్నవి. రాత్రిలు వెలిగెడు దీపముల ప్రిభమాసెను. పగలుకనబడెడు కాంతలముఖకాంతులస్తమించెను. అగరుచందన గు గ్గులధూపధూమము లదృశ్యము లయ్యెను. గవాక్షములందు సాలె పురుగులుగూడు లల్లెను. స్నానపరిమళద్రివ్యములు లేని నీరుకలిగి, బలిపూజలు లేని సైకతములు గలిగి, తీరములయందు శూన్యములై న ప్రిబ్బపొదరిండ్లు గలిగి యుండుసరయూనదినిజూడ నాకెంతయు వి చారము గలుగుచున్నది. కారణమానుషమైన దేహామును విడిచి నీతండ్రి పూర్ణమైన పరమాత్మనుజేరిన చందమున నీవీనగరమునువిడిచి కులరాజధానియైన యయోధ్యకురమ్మ్ము" ఆరఘువంశప్రిదీపకుఁ డామె కోర్కెను మెచ్చి యట్లెయాగాక యనిపలుక నామెయు సంతసించి యదృశ్యత నొందెను.

ఆరాత్రిజరిగినవృత్తాంతమంతయు మఱునాఁడు కుశమహారాజు కొలువులోబ్రాహ్మణుల కెఱిఁగింపవారుసంతసించి కులరాజధానీదేవత స్వయముగా వచ్చివేడుట మంచిదనిచెప్పిరి. ఆకుశావతీనగరమునుశో త్రిములగు బ్రాహ్మణుల కిచ్చి ప్రియాణమున కనుకూలమైన శుభ దినమున రాణివాసమును వెంటఁ బెట్టుకొని మేఘములతోడ గాలి వలె సైన్యసమేతుఁడై రాజు బయలువెడలెను. ధ్వజము లుద్యానవ నములుగా నేనుఁగులుక్రీడాపర్వతములుగా రథములుమేడలుగా రాజు వెంటజను సేననడుచుచున్న రాజధానివలెనుండెను.ఆయాతపత్రమండ లములో స్వస్థానమునకు గొనిపోవఁబడుచున్న యాసేన యుదయచం ద్రునిచేత గట్టుచేర్పఁబడుచున్న సముద్రమువలెనుండెను. నడచుచు

న్న యామహారాజుసైన్యములు తొక్కిక్కుటచేతఁ గలిగెడుబాధ సై
రింపజాలక భూమి విష్ణుదేవునిరెండవపాదమైన యాకాశముకడకు
బోవుచున్నదో యన్నట్లు దుమ్ము మింటివఱకు వ్యాపించెను. పరియా
ణమై వెడలుటకు సిద్ధమైనపుడు గాని వెడలునపుడుగాని మార్గమ
ధ్యమునఁగాని ప్రయాణముముగించి యొక్కడనో యొకచోట. విడి
యునపుడుగాని యెప్పుడుచూచిన నామహారాజుయొక్కసేన సంపూ
ర్ణమై సకలవస్తుభరితమై యుండును. ఆమహారాజుసేన కదలునపు
డు మదపుటేనుఁగులనుండి స్రవించెడు మదజలముచేత పొడిమ
ట్టితడిసి తడిమట్టి యయ్యెను. గుఱ్ఱములు డెక్కలతోఁ గొట్టుటచేత
తడిమట్టి పొడిమట్టి యయ్యెను.

ఆసేన దారిదప్పి వింధ్యపర్వత కటకములయందు బహువిధము
లుగ భిన్నమై రేవానదివలెనే తనమహారవముచేత వీంధ్యగుహాముఖ
ములు మారుమ్రోయునటులు చేసెను. రథనేమిఘాతుపటములచేత
నెట్టని సేనాకలకలము తూర్యారావమిశ్రితముగాఁగ నారాజు పుళిం
దులు తన కిచ్చుకానుకలను గృపాదృష్టిఁ గనుగొనుచు వింధ్యభూధర
ము దాటెను. పడమటకుఁ బాఱుగంగను మదపుటేనుగుల వంతెనల
చే రాజు దాటుచుండ నానదిలోనుండి పైకెగురు రాయంచలటెక్క
లపరియత్నముగ నతనికి వింజామర లయ్యెను. పూర్వము కపిలమహా
ముని కోపవహ్నిచేత దగ్ధకాయులయిన తన పూర్వులకు స్వర్గప్రాప్తి
కారణమయి యెన్నియో మోడలు గలిగిన యాభాగీరథీనదికి నామ్రొ
క్కుడు నమస్కరించెను.

ఇట్లు కొన్ని నాళ్ళు పయనము చేసి కుశమహారాజు సరయూ
నదీతీరముంజేరి రఘువంశపురాజులు బహుయజ్ఞములు జేసి వేదికల
మీఁదఁ బ్రతిష్ఠించిన వందలకొలఁది యూపస్తంభములఁ గనుంగొ
నియెను. కుశలరాజధానియందలి యుద్యానవనవాయువు చల్లని సర

యూతరంగములను స్పృజియించి కుసుమసౌరభ సమేతమయి బడలి
న సైన్యములు గలిగిన యాన్మపాలు నెమరొక్కనియెను. కులకేతువు
బిజారంజకుఁడు శత్రి హృదయశల్యమునయిన యాన్మపాలుఁడు
కదలుచున్న ధ్వజపటములు గల తన మహాసేనను నగరసమీప
మున విడియించెను. మండువేసగి యెండలచే
మాడిపోయిననేలను మరల వర్షకాలమున మేఘములు బాగుచేసినట్లు
రాజుచే నియోగింపఁబడినశిల్పులు బహుసాధనములతో పురమును
క్రొత్తదానిం జేసిరి. అంతట రఘుప్రవీరుఁడు వాస్తుశాస్త్రజ్ఞులతోఁ
గలిసి యుపవాసముండి బహుదేవాలయములుగల యాపురమునకు
పశూపహారములతో సపర్యలుచేసి పురపరివేశము చేసెను కాము
కుఁడు కాంతాహృదయమును జొచ్చుతెఱంగున నమ్మహీశుఁడు రాచ
నగరుఁజొచ్చి యనుచరులకెల్ల వారివారికి యోగ్యము లయిన నెల
వులిచ్చి బహుమానములుచేసి సత్కరించెను. లాయముల నాశ్వ
యించినగుఱ్ఱములు గలిగి స్తంభములకుఁ గట్టబడిన యేనుఁగులుగలిగి
సకలవస్తుసమృద్ధములైన యంగళ్ళుగలిగి యానగరమున ర్వాభరణభూ
షితయైనయంగనవలెనుండెను.రఘువంశపురాజులనాటినోభయంతయు
మరలఁ బాపించిన యాపురమందు వసియించి యాన్మపశార్దూలుఁడు
దేవేంద్రికు బేరుల పదవులయందుసహితము నిస్పృహుఁడైయుండెను.
రత్నములుగూర్చిన యుత్తరీయములు ధరించి మెడలో హారములు
తాల్చి యాపిరివిడిచినమాత్రమున సడలునట్టి సన్నపయ్యెదలు ధరిం
చి వేసము లింక మార్చవలసినదని యాతనిప్రియురాండ్రికుఁ దెలుపు
టకో యన గ్రీష్మకాల మాసన్నమయ్యెను. అగస్త్యనిలయమైన
దక్షిణపుదిక్కునుండి సూర్యుఁడుత్తరదిక్కునకు రాఁగా హిమవత్ప
ర్వతము మహానందశీతలబాష్పవృష్టి గురిసెనో యన హిమజలము
స్రవింపఁదొడఁగెను. పరిణయకలహములచేత నధికసంతాప మొంద

దంపతులట్లు గ్రీష్మకాలమునఁ బట్టపగలు మిక్కిలి తపించెను. రాత్రి మిక్కిలి కృశియించెను. అత్తరి గృహదీర్ఘికలలో నీరింకిపోయి స్నానములు చేయునంగనలకు మొలబంటియయ్యెను. పాకుఁడుగట్టినయడుగుమెట్లు కనఁబడఁజొచ్చెను. తామరపూవులకాడలుకూడ గనఁబడెను సాయంకాలమున నుద్యానవనములయందు పరిమళంబులు వెదజల్లుచు వికసించునొక్కొక్కమల్లెమొగ్గమీఁద నించుకసేపునిలిచి ధ్వనిసేయుతుమ్మెదంగన నది యాపువ్వులు లెక్కపెట్టుచున్నదో యన్నటుల దోఁచెను. ధనవంతులు ధారాగృహములయందఁజేరి ధారాయంత్రములనుండి చల్లనినీటితుంపురులు మీఁదఁబడుచుండ మంచిగంధపు నీటఁ గడిగిన చలువరాతిపలకలమీఁదఁ గూర్చుండి యానిదాఘసమయమును గడపిరి.

ఆసమయమునందు రాజు రాజమరాళము లయ్యల లూఁగు తరంగములుగల సరయూనదిలో నంగనాజనసహితుఁడై జలక్రీడ సేయఁదలఁచెను. నదిలోనున్న మొసళ్ళను బెస్తవాండ్రుపట్టి తేఁబి నిర్భయముగా నున్న యాసరయువు నదియొక్కతటమున గుడారములు వేయించి మహోత్సవముతో నదియం దతఁడు విహరింపఁజొచ్చెను. గట్టుమీఁదినుండి మెట్లదారిని విలాసవతులు దిగునప్పుడు కాలియందెల చప్పుళ్ళవలనను నొండొరుల దండకడియముల రాపుడువలనును రాజహంసలు బెదరి పారిపోయెను. అంగనలు జలక్రీడ సేయుచుండ నది యుల్లాసముతో జూచుటకు రాజు నావమీఁద నెక్కెను. పడఁతులు నీటదిగి చల్లులాడుచుండ రాజు తనకు వింజామర వీచుచున్న కిరాతాంగనం జూచి యిట్లనియె. "ఓసీ! యటుచూడు. నాయంతఃపురాంగనలు వందలకొలఁదివచ్చి క్రీడించుటచే వారియంగరాగంబు కరఁగి నీటఁగలియ సరయూపరివాహము మేఘములతోఁగూడిన సంధ్యాకాలమువలె ననేకవర్ణములు గలిగియున్నది. జలక్రీడాసమయ

మున శ్రీవణములనుండి జారిన దిరిసెనపువ్వులు నదీపరివాహమునం బడి తేలి పాచిని దినుటకుఁ బరుగులెత్తెడు మీనములకుఁ గొంత భ్రాంతిని గలిగించెను. జలము నొండొరులపైఁ జల్లుకొనువేడ్కలోఁ దగిలియుండుటచేతను జలబిందువులు ముత్యాలవలె రాలుచుండుట చేతను ముక్తాహారములు తెగి ముత్యములు రాలుచున్నను అంగనల కాసంగతి తెలియకపోయెను. అంగనలబొడ్డు నుడిని బోలుచున్నది. కనొబ్బములు తరఁగలఁ బోలుచున్నవి. పయోధరములు చక్రవాకముల మీరుచున్నవి. అవయవముల కుపమానముగాఁ బోల్పఁదగిన సమస్త వస్తువులు వీరిసమీపమందె యున్నవి. జలమునుండి బయలుదేఱు చున్న ధింధిమిధ్వానముస్త్రీలుపాడుపాటలతోఁగలసి దీరమున తమ పించములువిప్పి యాడుచున్న నెమిళ్ళ కింపుగా మధురమై యొప్పెను అంగనలు చేతులెత్తి జలము లొండొరులమీఁదఁ జల్లుకొనుటచేత నాజలము మొగంబులపైఁబడ కరఁగినకుంకుమతోఁగలిసి నీటిచుక్క లు కురులకొనలనుండి రక్తబిందువులవలె రాలుచున్నని. ఆయింతులు జలక్రీడచే నెంతోయలసియున్నను మకరికాపత్రములు కరిగియున్నను కురులు బెదరియున్నను వారిమొగము లెంతో శోభాకరములై యున్నవిో అనిపలికి యాడుయేనుఁగుతానుఁ బ్రెంచినతామరతూడు మెడ నువైచికొని యాఁడుయేనుఁగులంగూడి విహరించునట్లు కుశమహారాజు నావ దిగి నీటఁ బ్రవేశించి మెడలోముత్యాలహార మల్లలనాడ స్త్రీల తోఁ గలిసి క్రీడించెను. అటు లాస్త్రీలు రాజునుగూడి యెంతయుఁ జక్కఁగఁగనఁబడిరి. ముత్యమే నయనాభిరామముగద. అదియింద్రనీల మణితోఁ కలిసినప్పుడు దానిని వర్ణింపఁదగమా. అంతట నయ్యంగన లు పసిఁడిచిమ్మనగ్రోవులతో రంగునీ రతనిపైజిమ్మ జేగురునీటితోఁ గలిసియున్న మహాపర్వతమువలె నతఁడు శోభిల్లెను. అయ్యేటిలోఁ దనయంతఃపురాంగనలంగలిసి క్రీడించు నానృపతి యాకాశగంగలో

సురస్త్రీలతోఁ గలసి క్రీడించునమరేందు నట్లుండెను. ఎయ్యెదితొల్లి యగస్త్యునివలన రాముఁడువడసి రాజ్యముతోఁగూఁడ గుశునకిచ్చెనో యాజయపద్మైన రత్నాభరణము నీటిలోమునుఁగునప్పుడు తెలియ కుండ జలములంబడెను. ఆతఁడు తృప్తిగాస్నానముజేసి గట్టుననున్న పటగృహంబున కరుదెంచి యలంకారములు పెట్టుకొనుసమయమున దివ్యరత్నాభరణములేదని తెలిసికొని యతఁడుదీనుఁడయ్యెను.ఆయాభ రణముజయపద్మమును జనకదత్తంబును దివ్యంబునునగుటచేత నతఁడు దానికై విచారించెను. కాని లోభముచేతఁగాదు. ఉదారచరిత్రులకు నగలుఁ బుష్పములు సమానములేగదా. ఆయాభరణమును వెదుక సమర్థులైన బెస్తవాండ్రి నతఁడు నియోగింప వారు మిక్కిలి శ్రమ పడి వెదకివెదకి కానక విసికి వేసారి రాజుకడకుఁబోయియిట్లుచెప్పిరి. స్వామీ మేము మిక్కిలి శ్రమచేసి వెదకితిమి గాని యది కనబడ లేదు. ఈనదికిందఁ కుముదుఁడను నాగుఁడున్నవాఁడు అతఁడు లోభ మున దీనిని హరియించియుండవచ్చును. ఆపలుకులు విని కుశుఁ డు మిక్కిలి కనలి యానాగుని నాశముఁజేయుటకై గరుఁడాస్త్రము ను వింట సంధించెను. అలుగువింటఁదొడిగినతోడనె యానదిమిక్కిలి కలఁగి గోతిలోఁబడిన యడవియేనుఁగునలె ఘోరరవముచేసెను. మథింపఁబడినక్షీరసాగరమునుండి లక్ష్మీసమేతముగఁ గల్పవృక్షము బొడమినట్టు లాహ్రదమునుండి కన్యాసమేతుఁడై భుజగరాజుకనఁబ డెను. ఆభుజగరాజు తనకు సమర్పించుటకై తెచ్చిన యయ్యాభరణ మతనిచేతఁ గనికుశుఁడు ప్రసన్నుఁడై గారుడాస్త్ర ముపహసంహరిం చెను. మహాపురుషులు పరిణతులయెడ దీర్ఘకోపులు కారుగదా. కుముదుఁడు మిక్కిలి మానవంతుఁడైనను శత్రుమర్దనుఁడైన యాకు శునికడ శిరమువంచి యిట్లనియె. "రాజా నీవు కార్యాంతముచేత మనుష్యరూపము దాల్చినవిష్ణునిపుత్రుఁడవు. అట్టినీప్రీతికి భంగము

చేయుటకు నేనెంతవాఁడను. ఈమె నాచెల్లెలు. ఇది తనబంతిమీఁద
కెగరవైచి దానింబట్టుకొనుటకై చేయిచాచి మీఁదికి చూచుచుండ
నంతలో మింటనుండి చుక్కవలె నీయాభరణంబు చేతబడ దానిం
బుచ్చుకొనియెను. రాజా జ్యాకిణాంకమై భువనరక్షోపరిఘుయై యా
జానులంబియైన నీబాహువునందు మరల నీయాభరణంబు గూర్పుము
ఈనాచెలియలు నీయెడఁ జేసినదోషమును పోఁగొట్టుకొనుటకు శాశ్వత
ముగా నీపాదసేవచేయఁ దలంచుకొన్నది. కాన నీకుముద్వతిని మణిని
గూడ స్వీకరింపుము." అని యతఁడు జేనికి భూషణమొసఁగెను. నీవు
శ్లాఘ్యబంధుఁడవుగదా యని రాజతని బహుకరించెను. పిమ్మట బం
ధుసమక్షమున భుజగరాజుకుశునకు కుముద్వతినిచ్చి వివాహముచేసె
ను. మంగళకంకణశోభితమైన మానినిహస్తముగ్రహించికుశుఁడగ్నికి
ప్రదక్షిణముచేసెను. మంగళతూర్యారావములు సెలఁగెను. మేఘములు
సుగంధపుష్పవృష్టి గురిసెను. జగత్రయగురువైన రామునకు బరమ
పావనచరిత్రియగు సీతకును నందనుఁడైన కుశమహారాజు భుజంగ
రాజునకు జుట్టమయ్యెను. తక్షకున కైదవతరమువాఁడైన కుముదుఁడు
కుశునకు బంధువయ్యెను.

అతిథిమహారాజు.

కుముద్వతి కుశునివలన నతిథి యనుకుమారునిం గనియెను.
తేజంబునఁ దండ్రినిం బోలినయాయతిథినృపాలుఁడు దక్షిణోత్తరమా
ర్గములను సూర్యుఁడు సెలయించునట్లు తండ్రియొక్కవంశమును దల్లి
యొక్కవంశమునుగూడ వెలయించెను. అర్థశాస్త్రవేత్తలతోనగ్రగణ్యు
డయిన కుశుఁడు మొట్టమొదటఁ దనకుమారుని వంశక్రమాగతవిద్య
లయందుఁ గుశలునిం జేసి పిదప రాజకన్యలను పాణిగ్రహణ మొన
ర్చునట్లు చేసెను. తనకులధర్మమును నెరపఁదలఁచి దేవేందునకు
సహాయము చేయఁబోయి దుర్జయుండగు నసుధునిందాఁకి వానింజంపి
కుశుఁడు వానిచేతఁదానుగూడ నిహతుఁడయ్యెను. వెన్నెలకువలయా

నందపరిదాయకుఁడైన చందురినితోఁ బోవునట్లు భుజగవల్లభుఁడైన కుముదునిచెల్లెలు కుముద్వతి మగనితో సహగమనముచేసెను. వారిద్ద ఱలోఁ గుశుఁడు దేవేందురినర్ధసింహాసనము నధిష్టించెను. కుముద్వతి శచీదేవికి సఖియై పారిజాతవృక్షమునం దొకపాలు గొనియెను. సం గ్రామంబునకుఁ బోవునప్పుడు తమరాజు కుశుఁడు చెప్పినమాటలు జ్ఞాపకముంచుకొని వృద్ధమంత్రులు వానికుమారుఁడైన యతిథిని రా జ్యప్రతిష్ఠితుం జేయఁదలఁచి శిల్పుల రావించి పట్టాభిషేకసమయము నకు నుచితమైన యొకరమ్యవేదికను, నాలుగు స్తంభములుగల యొక మనోహరవిమానంబును నిర్మింపఁబనిచిరి. అనంతర మతనిని భద్ర పీఠముమీఁదఁ గూర్చుండఁబెట్టి పుణ్యతీర్థజలములుతో నిండిన సువర్ణ కుంభములు చేతఁబట్టుకొని వృద్ధమంత్రు లాతనిప్రక్క నిలిచిరి. అతఁ డవిచ్ఛిన్నకల్యాణపరంపర ననుభవించునని యాసమయమున నవిచ్ఛ న్నముగ మోగిసిన మంగళతూర్యరావములు తెలిపెను. యవాంకుర ములు గరికెయుఁగలిసిన మట్టిపట్టము లేతచిగుళ్లను జ్ఞాతులును వృద్ధ మంత్రులును సమర్పింప నతఁడు నీరాజనవిధిని గాంచెను. అంతట బ్రాహ్మణులు పురోహితుం బురస్కరించుకొని జయప్రదములైన యథర్వణమంత్రములచేత జయశీలుఁడగునతనికభిషేకము చేయఁదొ డఁగిరి. అతనిశిరంబున నభిషేకసమయంబునఁ బడినజలము గగనమున నుండి మహాదేవునితలమీఁదఁబడుగంగాజలముంబోలెను. చాతకంబు లు పొగడుటచేత వృద్ధిపొందెడు మేఘుఁడువలెనే వందిమాగధులచేత స్తుతియింపఁబడి యారాజు మిక్కిలి శోభిల్లెను. వర్షజలముచేత విద్యు ద్దగ్ని వర్ధిల్లినకరణి మంత్రిపూతజలముచేత నారాజు దేదీప్యమానుఁ డై వెలసెను. పట్టాభిషేకము సమాప్తమగుడు నారాజు స్నాతకులకు వారివారియజ్ఞములకుఁగావలసినధనమిచ్చిపంపెను.ఆస్నాతకులందఱా తని దీవించిరి. పట్టాభిషేకమహోత్సవసందర్భమున నారాజు చెఱసా

లలోనున్నవారిని విముక్తులఁ జేసెను. మరణదండన విధింపఁబడిన వారిని దండింపక విడిచెను. పశువులపైఁ బరువు వేయకుండునట్లును నావులఁ బాలు పిదుకకుండునట్లును శాసించెను. పంజరమ్ములలోనున్న చిలుకలు మొదలుగ వినోదముకొఱకుఁ బెంచుకొనుచున్న పులుగులు విముక్తములై స్వేచ్ఛగాఁ దిరుగఁజొచ్చెను. అనంతర మారాజు విమలవస్త్రశోభితమైన దంతపుఁబీఠముమీఁదఁ గూర్చుండి యలంకారము చేయించుకొనఁ జొచ్చెను. అంతట నలంకారము సేయువారు తాము స్వయముగఁ గొన్ననగలుదాల్చి చేతులు బరిశుద్ధజలములం గడిగికొని ధూపముచేత నాతనితలవెండ్రుకల నున్నతడి నార్చిరి. విరులదండలు ముత్యాలసరులుగల యాతనిమాళిలోఁ బద్మరాగమణి మయమైన భూషణములను వారమర్చిరి. అగరుతోఁగలిపిన మంచి గంధ మాయనమేన నలంది గోరోచనముతోడ చిత్రములైనపత్రము లను వ్రాసిరి. మేన భూషణములుదాల్చి మెడలో విరిదండ లిడికొని హంసచిహ్నములుగలదుకూలములు గట్టి నరపాలుఁడెంతయు మురిసెను. తనయలంకారమంతయు బంగారపుటద్దమున రాజు చూచుకొనెను. సూర్యోదయమున మేరుపర్వతమునఁ గనుపట్టు కల్పవృక్షపతి బింబమువలె నాతనిపతిబింబ మాయుద్ధమునఁ గనఁబడెను. పార్శ్వ వర్తులు రాజచిహ్నములను హస్తములధరించి వెంటరా నారాజు దేవేంద్రసభనుబోలెడు తన సభామంటపమున కరిగెను. బహురత్న ఖచితమైన పాదపీఠముగలిగి డంబు మీరెడు మేలుకట్టు కలిగి పైత్య కంబైన సువర్ణసింహాసనము నతఁ డధిష్టించెను. శ్రీవత్సలాంఛనము గలిగి కౌస్తుభమణిసమేతమైన నారాయణుని వక్షస్థలమువలె శ్రీవత్స మను పేరుగల యాతనిసభ యాతనిచే మిక్కిలి శోభిల్లెను. ప్రసన్న ముఖమును మందహాస పూర్వకభాషణమునుగల యాతనింగని యను జీవుల విశ్వాసమే మూర్తీభవించినదని తలంచిరి. కల్పవృక్షమువంటి

పతాకములు గలిగిన యానగరమును నైరావతమువంటి యేనుఁగునై
నెక్కితిరుగుచు మహేంద్రసమానుఁడైన యానరపాలుఁ డాపురము
నమరావతివలెఁ జేసెను. స్వచ్ఛకాంతుల నీనుధవళాతపత్ర మతనిశిర
ముపై వెలసి పూర్వరాజవియోగముచేతఁ బొక్కుచున్న పౌరులసం
తాప మడంచెను. అగ్నిలో ముందు పొగయుఁ బిమ్మట మంటయుఁ
బుట్టును. ముందు సూర్యుఁడుదయించును. పిమ్మట కాంతిజనించును.
అట్టితేజంబులయందలి లక్షణములను మించి యతఁడు మొదటనే
సర్వగుణములతో నుద్భవించెను. ఆయయోధ్యాపురమందుఁగల దేవా
లయములలో నతఁడు గావించునర్చనలకుఁ బొంగి దేవత లావిగ్రహము
లలోఁ బ్రవేశించి యతని ననుగ్రహించిరి. అభిషేకసమయమున తీర్థ
జలముచేఁ దడిసినవేదికమీఁద తడి యారునంతలోనే యతనిప్రతాప
ము సముద్రతీరమును వ్యాపించెను. గురువైన వసిష్ఠుని మంత్రశక్తి
యు ధనుర్ధరుండైన యారాజు బాణశక్తియుఁ గలిసి పనిచేయుచుండఁ
బడయుట కసాధ్యములయిన కోరికలు భూమండలమునఁ గలుగునా ?
ధర్మకోవిదుఁడైన యారాజు వాదిప్రతివాదుల వాదములను సంశయ
ము తీరునంతవఱకు నప్రమత్తుఁడై విని వ్యవహారములు తీర్చుచుండు
ను. మున్ను జనకునిచేత శ్రావణమాసపునదులువలె వృద్ధిజెందిన ప్రజ
లు నేఁడు తత్కుమారుఁడైన యారాజుకాలమున భాద్రపదమాసపు
నదులువలె మునుపటికంటె వృద్ధినొందిరి. అతఁ డేది పలుకునో యది
యబద్ధముకాదు. అతఁ డేదియిచ్చునో యది మరల గ్రహింపఁడు.
శత్రువులను మొదట జయించి తర్వాత వారల రాజ్యప్రతిష్ఠితులఁ జే
యును. వయస్సు రూపము విభూతి యనునవియొక్కటొక్కటిగనున్న
ను గర్వము గలిగించును. అవియన్నియు నతనియందున్నను రవంత
యైనను గర్వము గలిగింపలేదు. అతఁడు క్రొత్తగా రాజ్యమును ప్రా
పించినను వేరు దృఢముగా నాటుకొన్న వృక్షమువలె నచలుఁడై

పరికృతిజనరంజకుఁడై యుండెను. బాహ్యశత్రువులు నిత్యులుగాక దూరమునఁనే యుందురు. అంతశ్శత్రువు లెప్పుడు సమీపమందెనిత్యులై యుందురు. కావున నతఁడు ముందుగా నరిషడ్వర్గమును జయించెను. లక్ష్మీస్వభావముచేత జంచలయయ్యు నొరగల్లుమ్మాది హేమరేఖవలెఁ బ్రిసన్నముఖుఁడైన యారాజునందు స్థిరముగా నిల్చెను. శౌర్యములేనినీతి పిఱికితనమగును. నీతిలేనిశౌర్యము కౌర్యమగును. కాన నతఁ డారెండుసుం గలిగి కార్యసిద్ధి బడయనెంచెను. మేఘుచ్ఛన్నుఁడు కాని సూర్యుఁడట్లు రాజు చారులనెడుదీప్తులు గలిగి యెల్ల యెడలఁ బ్రకాశించుటచే రాజ్యమం దతనికిఁ గనపడనిపని యేదియు లేకపోయెను. రాజులు రేయింబవళ్ళులు చేయవలసిన విధికృత్యముల నతఁడు మిక్కిలి జాగరూకుఁడై చేయించెను. అతఁడు పరితిదినము మంత్రిలంగూడి మిక్కిలిరహస్యముగాఁ గార్యాలోచనము నేయుచుండును. మిత్రుల కడకును శత్రులకడకుఁగూడ నతఁడు గూఢచారుల నంపి యెల్లకార్యములు నరయుచుండుటచే నతఁడు యథాకాల నిద్రితుఁడయ్యు నెల్లపుడు మేలొక్కనియుండెను. అతఁడు శత్రుభూతకుఁడయ్యును దుర్గమములగుదుర్గములెనో్న కలవాఁడై యుండెను. మదఁపుటేనుఁగులఁబట్టి చంపునట్టిసింగముగుహలోఁబండుకొనుటభయముచేతఁ గాదుగదా. శుభమేప్రధానముగాఁ గలుగుకార్యములన్నియు విఘ్నమెయుంగక కడుపులోపలనె బండు వరిపైరువలె గూఢముగా సఫలమగుచుండును. కలుషరహితుఁడై నయామహారాజెంతయభివృద్ధిజెందిననుదుష్టపథమున నెన్నఁడుబోవఁడు పరిజలలోనుండునట్టి యశాంతినడప సమర్థుఁడయ్యుఁ దనవర్తనము దిద్దికోవలసియున్నప్పుడు దానిని దిద్దుకొనునుఁగాని పరిజలపై నాగ్రహము పూనఁడు. శక్తిమంతుఁడైన యారాజు తనకు సాధ్యులైన శత్రువులమ్మాదనే దండెత్తి పోవుచుండును. వాయుసహాయంబు గలయగ్నిహోత్రుఁడు వనములమ్మాది కరు

గును గాని జలములఁ మోది కరుగునా? అతఁడు ధర్మార్థకామము లను సమముగా దాల్చియుండుటచే ధర్మమువలన నర్థకామములకు నర్థమువలన ధర్మకామములకుఁ గామమువలన ధర్మార్థములకు భంగ ముకలుగదయ్యెను. మిత్రులు క్షీణవశలో నున్నయెడల నుపకారము చేయఁజాలరు. ఉన్నతవశలోనున్నయెడల నపకారము చేయుదురు. కాన మానవస్వభావ మెఱిగినయీరాజు మిత్రిమండలమును మధ్య మస్థితిలోనుంచెను. స్వశక్తియుబరశక్తియు బలాబలంబులును జక్కఁగా నెఱింగినవాఁడగుటచే నమ్మహీకాంతుఁడు శత్రువుఁడు బలవంతుఁడైన పక్షమున వానిపై దండు విడియును. దుర్బలుఁడైనపక్షమున వాని నుపేక్షసేయును. ధనవంతునె యెల్లవార లాశ్రయించుచుండుటచే నతఁడు విశేషధనము సంపాదించెను. జలముతో నిండిన మేఘమునే వానకోయిల మెచ్చుచుండునుగదా. శత్రికార్యములు జెఱుచుచు నతఁడు తనపనులు చక్కఁగా జేసికొనుచుండును. మన్మము లెఱింగి పగతుర మద మడంచును. తనలోపము లెవ్వరికిఁ దెలియకుండ గప్పి పుచ్చును. పాముపడగమీఁద నుండుమణివలె నతనిశక్తి హరించు టకు శత్రివుల కసాధ్యమయ్యెను. ఇనుము నయస్కాంతములాఁగున ట్లతఁడు శత్రివులశక్తిత్రియమును హరించుచుండెను. అతని కాల మున సార్థవాహులు తమ యిండ్లయందువలెనె పర్వతములయందును నూతులందువలెనే సరోవరములందును, నుపవనములందువలెనె వన ములందును సంచరించిరి. ఒరులబారిఁ బడకుండ సంపదలను గాపాడి విఘ్నములు కలుగకుండఁ దపస్సురక్షించి యతఁడు జనులనుండి యాఱవయంశమగుపన్నును, తపోధనులనుండి యాఱవయంశమగు పుణ్యమును సంపాదించెను. భూదేవి గనులవలన ననేకరత్నములంగని వనములవలనఁ బెక్కునుఁగులంగని క్షేత్రిములవలన ధాన్యములంగని తన్ను రక్షించినందులకు రాజునకు జీతమిచ్చెను. వీరపురుషులనే

వరియించి జయలక్ష్మి ధర్మయుద్ధవిశారదుఁడైన యారాజును నభిసారికవలెవచ్చి,వరించెను. చందురిఁడు వృద్ధిక్షయమునుగూడఁ బొందుచుండును. సముద్రిఁడును నట్లే వృద్ధిక్షయములకులోనగును.ఈరాజు వరివలె వృద్ధినే కాంచును గాని క్షయమును బొందఁడు. మేఘములు సముద్రిని జేరి జలముఁ బడసి తాము దాత లైనట్లు దరిద్రులైన యాచకు లారాజుం జేరి సంపన్నులై దాత లగుచుండిరి. తాను శ్లాఘ్యమైన కార్యము లొనర్చుచున్నను దన్నెవ్వఁడైనఁ బొగడినప్పుడామహారాజు సిగ్గుపడుచుండును. చందికిరణములు తామరపువ్వునందుఁ బ్రివేశింపవు.,సూర్యకిరణములు కలువలయందుఁ జొరవు. ఈగుణశాలిగుణము లెల్లవారియందుఁ బ్రివేశించి యానందము గల్గించుచుండును; అశ్వమేధార్థము దిగ్విజయయాత్రకు వెడలుట శత్రివుల వచించుటకైనను నది యతనికి ధర్మసాధకమయ్యెను. శాస్త్రదుష్ట విధానమ్మైన నతఁడటులు ప్రజాపాలనంబు సేయుచు దేవతలకెల్ల నిందురిఁడు దేవుఁడైనటులు రాజులకునెల్ల నతఁడు రాజేందురిఁడయ్యెను. "రాజా! నీవైదవదిక్పాలకుఁడవు. ఆఱవభూతమవు. ఏడవకులగిరీందురిఁడవుసుమీ" యని జనులాతనిం బొగడిరి. మహేందుని నాజ్ఞ దేవతలు గ్రహించునటులు సామంతరాజులు ఛత్రములావలఁ బెట్టి యాతనిశాసనమే శిరమునం దాల్చిరి. యాగాంతమునందతఁడు ఋత్విజులమనోరథములు దీర్చినటులు విశేషద్రవ్యము దానమిచ్చుటచే నతనిపేరును ధనదునిపేరును నొక్కటియయ్యెను. మహేందురిఁడు వర్షము గురిపించెను. యముఁడు రోగములు హరించెను. సముద్రములయందు నావికులకు వరుణుఁడు సేమ మొడఁగూర్చెను. కుబేరుఁడు శిరులఁజేర్చెను. ఈతెరంగున దిక్పాలకులు శరణాగతులచందంబున నారాజుం గొల్చిరి. అర్థపతి యనునిషధరాజుయొక్క పుత్రిక యంధ యతిథిమహారాజు నిషధపర్వతముతో సమానమైనసారము

గల నిషధుఁడను కుమారునిఁ గనెను. మహాబలపరాక్రమసంపన్నుఁ
డై ధారుణీజనులనేలఁజాలిన యాకుమారునింజూచి మంచివృష్టి ఫలో
న్ముఖమైనపంటను జూచి సంతసించునటులు సంతసించును. అతిథిస్మృ
పాలుఁడు చిరకాలము సుఖము ననుభవించి రాజ్యము కుమారుని
కిచ్చి స్వర్గమునకుం జనియెను. ,కుశుని పౌత్రుడైన యానిషధుఁడు
జలధిగంభీరుఁడై భూమినెల్ల నేకాతపత్రముగ నేలెను. ఆనిషధునియ
నంతరమున నతని నందనుఁడు నలుఁడు రాజ్యము వహించి కసవునేలను
మదగజంబటులు పరబలంబుల కసిమసంగి పరిఖ్యాతుఁ డయ్యెను.
ఆనలుఁడు ఖేచరస్తుతయశస్కుఁని, గగనశ్యామశరీరుని, శార్ఙ్గిణము
టులు ప్రియదర్శనుని నభుఁడను నందనుని గాంచెను. ధర్మతత్పరుఁ
డైననలుఁడు తనకుమారునకు నుత్తరకోసలరాజ్యమిచ్చిపునర్జన్మరహిత
మైనపదవిఁ బడయుటకై తపోవనంబున కరిగెను. ఆనభునకుఁ బుండరీ
కుఁడు జనియించెను. లక్ష్మీపుండరీకాక్షుని జేరినచందమున నాపుం
డరీక మహారాజుం జేరెను. అతఁడు కొంతకాలము రాజ్యమేలి జగ
తికి క్షేమ మొనరింపఁజాలిన క్షేమధ్వనియను కుమారునకుఁ బట్టము
గట్టి తపోవనంబుల కరిగెను. ఆక్షేమధ్వజునకు సురసమానుఁడైన
దేవానీకుఁడు తనయుఁడై జనియించెను. అధికభక్తుఁడైన కుమారుని
చేత క్షేమధ్వనిపుత్రివంతుఁడైనట్లె యధికవాత్సల్యముగలతండ్రిచేత
దేవానీకుఁడు పితృమంతుఁ డయ్యెను. యజ్వయుగుణనిధానమునైన
తండ్రిరాజ్యము కుమారునియందుఁబెట్టి త్రిదివమున కరిగెను. అతని
కొమారుఁడు జితేంద్రియుఁడై మధురవచస్కుఁడై యెల్లవారిని వశము
చేసికొనివైరులకు సైతముసి యుఁడయ్యెను.ప్రియవాక్యములుగలవాని
కిమృగములు సైతము లోబడుననమనుష్యులమాటచెప్పనేల? హీనులస
హవాసముచేయకపడుచువాఁడయ్యుదుర్వ్యసనముల దగుల్కొనక నిరుప
మానభుజబలముచేనతఁడువసుమతి నేలెను. తండ్రియనంతరమునతఁడు

చతురుపాయములచేతనాల్గుదిశలను సాధించియేలఁజొచ్చెను.అతఁడుపర
లోకంబునకరుగలఁ్మియతనికొమారుఁడైనపారియాత్రినాశ్రియించె
ను. ఆతనికిశిలుఁడను కొమారుఁడుదయించెను. అతఁడు రాతిపలకవంటి
వక్షస్థలముగలవాఁడు. అతఁడు శత్రివులను పరాజయము బొందించి
యుస్తోత్రిమునకు సిగ్గుపడునట్టి యుదారశీలుఁడు. పడుచువాఁడైనయా
కుమారుని దండ్రి యావరాజ్యమునందు ప్రతిష్టించి సుఖములఁబడ
సెను. రాజుయొక్క వృత్తము కారాగృహమున బంధింపఁ బడినవాని
వంటిదై సుఖముఁ బడయనీయదుగదా!

ఆమహారాజుభోగంబులయందుఁదృప్తిబడయక సొగసుగులెక్క
డు లేజవరాండ్రికు భోగ్యుఁడై యుండఁదలంచుచుండఁగానే భోగింప
లేని ముదిమివచ్చి యతని నాశ్రియించెను. ఆశీలున కున్నాభుడను
నందను డుదయించెను. ఆయున్నాభుఁడు పేరునకు దగినట్లు గొప్పనాభి
గల్గి రాజమండలమునకు నాభీస్థానమై పంకజనాభుడట్లు వెలసెను.
అతనికి వజ్రినాభుఁ డనుతనయుఁడుదయించెను. ఆకుమారుఁడు సంగ్రా
మమునవజ్రితుల్యుఁడై భూమండలము నేలెను. అతఁడు స్వర్గమున
కరుగ నతనికుమారుఁడైన శంఖణుఁడు సింహాసన మెక్కెను. వార్ధి
పర్యంత మగు మహీమండలము రత్నాలగనులు కొనకలుగా సమ
ర్పించి యారాజుం గొలిచెను. అతనిపరోక్షమున హరిదశ్వతేజుఁడు
నశ్వినీదేవతలవంటి సుందరుఁడు నగువ్యుషితాస్యుఁ డనురాజు గద్దె
నెక్కెను. అరాజు విశ్వేశ్వరు నర్పించుటంజేసి విశ్వమంతయు భరి
యింపఁ జాలినవిశ్వ సఖుఁడను కుమారుఁడు జనియించెను. ఆతఁడు
దండ్రితో సమానమైన తేజము గలవాఁడు. ఆనయజ్ఞునకు నాదివరా
హమూర్తి యంశమున హిరణ్యనాభుఁ డనునందనుఁ డుదయించెను.
వాయువుం గలసిన హిరణ్యరేతసుని వృక్షములు సహింపఁ జాలనట్లు
శత్రివు లతనితేజము సహింపఁ జాలకపోయిరి. ఆకుమారుని వలన

నారాజు పితృదేవతల ఋణముదీర్చి యాజానుబాహుఁడైన యాతన యుని రాజ్యమందుఁ బ్రతిష్టించి ముదిమిని వల్కలములు దాల్చి వానప్రస్థాశ్రమమునుస్వీకరించెను. భానువంశప్రదీపకుఁడును సోమయాజి యునైన యాహిరణ్యనాభునకుఁ జందమామవలె నేత్రానందము గలుగఁజేయునట్టి కౌశల్యఁ డనుకుమారుఁడుదయించెను. బ్రహ్మ లోక పర్యంతరము వ్యాపించిన యశము కలయాకౌశల్యునకు బ్రహ్మ ష్ణుఁ డను కుమారుఁడు గలిగెను. బ్రహ్మవిదుఁడైన యాకుమారుని రాజ్యప్రతిష్ఠితుం జేసి యారాజు బ్రహ్మముతో నైక్య మొందెను. ఆమహీపాలుఁడుమంచిపుత్రులంగనివంశాలంకారమైనేలయేలఁ బ్రజ లుపీడలం దొరంగి సంతతానంద బాష్పములను విడుచుండిరి. అతని కుమారునిపేరు పుత్రిఁడు; ఆపుత్రిఁడు పుత్రరత్నమై నిరంతర గురు సేవాపరాయణుఁడై నారాయణతుల్యుఁడైన తండ్రిని ధన్యుంజేసెను. ఇంద్రిసఖుఁడైన యారాజు తనపుత్రిడైన పుత్రినిచేత వంశము తిరమగు ననితలంచి మూఁడుపుష్కరములందు స్నానముచేసి స్వర్గ పదము గాంచెను. ఆ పుత్రిమహారాజుపత్ని ప్రుష్యపూర్ణిమాదినమున నిజపరిభలచేత బుష్యరాగంబును దెగడుకాంతిగల పుష్యుఁడను కుమా రునింగాంచనతనింగనిజనులెల్లసంతుష్టులైరి. జనకుఁడాపుష్యునిరాజ్యప దమందునిల్పియాత్మజ్ఞానసంపన్నుడైనజైమినిమహాబుషినాశ్రయించి యాతని యనుగ్రహమువల్ల యోగమార్గములెల్ల నభ్యసించి జన్మ రహిత మైన పదవిం బడసెను. అనంతరము పుష్యుని పుత్రిఁడును ధృవసమానుఁడు నగు ధృవసంధి జగము నేలెను. అతఁడు సత్యసంధుఁ డగుటచే శత్రిరాజులు చేసికొనినసంధి శాశ్వతమై యుండెను. మాన వసింహుఁడని చెప్పఁదగిన యాధృవసంధిమహారాజు సుదర్శనుం డను తనయుం గాంచి యాకుమారుని బాల్యమందె యొకనాఁడు వేఁ టకరిగి యడవిలో సింహముచేతఁ జంపఁబడెను. ఆసుదర్శనుఁడు దర్శము

తరువాఁతఁగనంబడు చందమామవలె దర్శనీయుఁడయ్యెను. అట్లుతండ్రి మృతినొందఁ బ్రిజలు గతి లేకయుండుటం జూచి యమాత్యులు బా లుఁడైన సుదర్శనునికి సాకేత నగరమునకుఁ బట్టముగట్టిరి. అప్పుడు రఘువంశము లేతచందురునితోఁ గూడిన యాకసంబు పగిది సింగపుం గొదమమాత్రి మేగలయడవిపోలిక, తమ్మిపూవుతోడనే వెలయుకొల నరీతి నాచిన్ని రేనిలో భాసిల్లెను. అతఁడు పట్టాభిషిక్తుఁడు కాఁగా సర్వావిధములఁదండ్రిం బోలునని ప్రిజలు తలంచి యానందించిరి. ఏనుగుపిల్ల యంతమ బ్బెనను గాలి విసరినప్పుడు మిన్నెల్ల వ్యాపించు నని తోఁపదా! అతఁ డారేండ్ల వయసువాఁ డైనను భద్రిగజముపై నెక్కి రాజవీధులు సంచరించునప్పుడు తండ్రిమ్రోది గౌరవముచేతఁ బ్రిజ లతనిని మిక్కిలి మక్కువతోఁ జూఁడ దొడంగిరి. ఆబ లకుఁడు జనకునిసింహాసనము మ్రోది గూర్చుండి కిమకిమముగానధిక తేజో వంతుఁడయ్యెను. బాలుడగుటచే సింహాసనముమ్రోదఁ గూర్చున్నప్పు డు కిందికిదిగఁజారి యడుగున సువర్ణపాదపీఠము నంటకయుండునట్టి యాతని యెఱ్ఱని లేఁతపాదములకు సామంతరాజులు తమకిరీటములు దగులునట్లు నమస్కరించిరి. మిక్కిలి చిన్నవైనను విరివిగఁ గాంతులఁ జిమ్మ్రచున్న యెడల నీలమును మహానీల మందురు గదా! అట్లే రాజు బాలుఁడైనను బ్రిసిద్ధుఁ డగుటంజేసి మహారాజు శబ్ద మతనికిఁ దగి యుండును. చెక్కులమ్రోద జుల్పములు వ్రేలుచుండ ముద్దులు మూ టఁగట్టునట్టి యాతనిమొగమునుండి వెడలునట్టి మాటలు సముద్రితీర మందైనను జెల్లుచుండెను. సువర్ణపట్టబంధముతోడను, శృంగారతిల కంబుతోడను విరాజిల్లు నాతని సుందరమొగంబును శత్రిరాజపత్ను ల ముఖతిలకంబులను జెరిపివేయఁజాలిన యాజ్ఞల నొసగుచుండును. దిరిసెనపువ్వుకంటె మెత్తనై నగలు దాల్చునప్పుడు సైతము మిక్కి లి శ్రిమపడునట్టి యాతనిమేను ప్రితాపసహాయముచేతఁగదా మహీ

మండల భారము దాల్పఁ గలిగెను. పలకమీఁద వ్రాసిన యక్షరము లు నేర్చుకొనునంతలోపుననే వృద్ధులసహవాసమున నతఁడు దండనీ తినెల్ల నేర్చుకొనెను. కాడితోఁ బోల్పఁదగిన యవస్థ నొందకమునుపే జ్యాకిణాంకములు తాల్పకమునుపే, ఖడ్గమును బట్టకమునుపే యాతని బాహువుభూమిని భరించి రక్షింపఁదొడంగెను. ఏండ్లు ముదిరినకొలఁది నారాజున కవయవ స్ఫూర్తి యగుటయేగాక, ప్రకృతి జనానందక రములైన గుణములుకూడ క్రిమక్రమముగ వర్ధిల్లెను. అతఁడు గురు వుల కాయాసము కలుగకుండఁ దివర్గమూలకమైన విద్యాతృయము ను సులభముగ నేర్చెను. జన్మాంతరమందు బడసిన శాస్త్రసంస్కా ర ప్రభావముచేతనో యన్నట్లు ప్రకృతిజనులను, మంత్రులను, సుల భముగ స్వాధీనపఱుచుకొనెను. కాయముయొక్క యుత్తరార్థమును విశాలముగఁ జేసి జుట్టు ముడివైచి యెడమతొడ కొంచెమువంచి వి ల్లు చేతఁబట్టి నారి చెవియంట లాగి బాణము సంధించి విలువిద్యనే ర్చి యవ్విభుఁడు ప్రశంశనీయుఁ డయ్యెను. విలాసవతులు నేత్రముల తోఁ దీవఁదగినమకరందము, రాగబంధప్రవాళముగల మన్మథవృ క్షమునకుఁ బుష్పము, సకలావయవంబులకునునిర్వ్యాజమైన భూషణ ము, మొట్టమొదటి శృంగార పదమునయిన యౌవనము నతఁడు ప్రాపించెను.

దూత్రికలు చక్కఁగా వ్రాసితెచ్చి చూపినచిత్తరువులం గని యత్యంతరూపవతులైన వారి నేరి రాజునకు మంచిసంతానము గలు గవలెనను కోరికతో మంత్రులుతీసికొనివచ్చిన రాచకన్నియలను ద ర్శనీయుఁడైన సుదర్శన భూవిభుఁడు మునుపే పరిగ్రహింపఁబడిన భూ లక్ష్మీదేవులతోఁగూడఁ బరిగ్రహించెను. అనంతరము సుదర్శనుఁడు కొంతకాలము రాజ్యమేలి యగ్ని తేజుఁడైన యగ్నివర్ణుఁడను తనకు మారుని దనరాజ్యపదమందు నిలిపి వార్ధకమునందు జితేంద్రియుఁడై

నైమిశారణ్యము జేరెను. అచ్చట పుణ్యతీర్థములచేత దీర్ఘికలనుఁ బ
ర్ణశాలలచేత సౌధములను, దర్భలచేత హంసతూలికాతల్పములను,
మఱచి యతఁడు తపముచేసెను. తండ్రి శత్రువులంగెలిచి ధాత్రి ని
ష్కంటకముచేసి తనకప్పగించిన కారణమున నగ్నివర్ణుఁడు కష్టపడ
కుండఁ గడుసుఖమున రాజ్యమేలఁజొచ్చెను.

అగ్నివర్ణమహారాజు

అగ్నివర్ణుఁడు కొంతకాలము కులోచిత ధర్మప్రకారము రా
జ్యమేలి యనంతరము రాజ్యభారము మంత్రులయంమఁ బెట్టి స్త్రీవి
ధేయుఁడై జవ్వనము గడుపఁజొచ్చెను. భోగపరాయణుఁడై నిచ్చలు
జవరాండ్రింగూడి మెలఁగు నాకామునికి యింట నిరంతరము మృదం
గధ్వానము సెలఁగెను. ఉత్సవములపై నుత్సవములు జరుగఁజొచ్చె
ను. నిరంతర విషయాసక్తుఁడైన యానరపాలుఁ డింద్రియసుఖంబుల
క్షణమేని విడిచి యుండ నొల్లక తన్ను జూడఁగోరు ప్రజలకు దర్శన
మియ్యక యంతిపురమందె యెల్లప్పుడుండఁ జొచ్చెను. మంత్రిలబల
వంతముచేత నతఁడొక వేళఁ బ్రిజలకు దర్శన మియ్యఁగోరినను వా రి
కి మొగముఁగనఁబఱుపక గవాక్షమునుండి పాదముచాచి చూపి య
దేతన దర్శనముగ భావింపవలసిన దని చెప్పెను. కోమలనఖకాంతు
లచేత నెఱ్ఱనై లేతయెండ పర్వినతామరపువ్వువలె నొప్పునామహా
రాజు పాదమునకె యనుజీవు లందఱు నమస్కరించుచు వచ్చిరి. వి
లాసవతుల జలక్రీడలచేతఁ గలఁగిన కంజాతములు కలిగి తీరములయం
దు సురతగృహములు కలిగిన దీర్ఘికలయందు నవమదనతుల్యుఁడైన

యారాజు క్రీడించుచుండును. ఆజలక్రీడలచేత గన్నుల కాటుకయెల్ల గరఁగిపోవ నధరముల లాక్షారసమెల్ల చెరిగిపోవ, సోయగపుంజవ గాఁడు రాజునకింతింత యనరాని యానందము గల్గించిరి. చక్కఁగా వికసించిన తమ్మికొలను నాఁదుయేనుఁగుతోఁ గలిసి మగయేనుఁగు చొచ్చినట్లు తియ్యని తేనెవాసనలు గొల్పుపానభూములను రాజు ప్రియురాండ్రితోఁ జొచ్చును. ప్రియురాండ్రి వేడఁ దననోటనున్న యాసవము వారికిచ్చును. వకుళవృక్షమట్లు మరల వారిపుక్కిట నున్న యాసవము గ్రహించును. ఆనరపాలుని తొడమీఁద నెల్లప్పుడు రెండుపదార్థములుండును. మధురస్వరముగల వీణయొకటి; హాయలు గులెక్కడు జవ్వనియొకతె. హారములల్లలాడ సువర్ణకంకణములు ఘల్లుఘల్లుమన వీణలువాయించి నృత్యములు సలుపునట్టి నెఱజవ్వనుల కతఁడు యభినయంబులయందు గుసుసన్నిధానమందె తప్పులుద్దిద్ది వారికి సిగ్గుగలిగించుచుండును. నృత్యముచేయుటచేత మిగుల నలసినాలసిన ప్రియురాండ్రి చెమ్మటలు పోవునట్లు తననోటితో నూది యాయాసమపనయించి తానర్ధపతికంటె నమరపతికంటె నతిధన్యుఁడని తలఁచి మురియుచుండును. అతఁడు పరిణయిజనమును నప్పుడప్పుడు వంచింప వారతనిని జిగురుటాకులవంటి మునివేళ్ళతో బెదరించియు గోపించి కన్నొబమలు విజిచియు, మొనసూళ్ళతో బంధించియు నానందము గలుగఁ జేయుచుండును. వెలయాండ్రి నతఁడు కూడఁ దలఁచుకొన్నప్పుడు భార్య లదియెఱిఁగి వారింప నా గణికలమీఁదితమి వీడలేక చేతిలోనికలము చెమటచేత జారుచుండఁ దదేకధ్యానమున వారి బొమ్మలు వ్రాయుచుండును. వంచకుఁడైన యారాజు రాత్రిపరిణయకోపము దాల్చినప్రియురాండ్రను బ్రసన్నులఁ జేసుకొనుటకై వేకువను వారికడకుఁ బోయి కేలు మోడ్చి నమస్కరించుచుండును. ఆనమస్కారమె వారికి యుకల నలుగు రెండు రెట్లు

జేసెను. అతఁడు స్వప్నములో సవతులపేరు లెత్తినప్పుడు వానియి
ల్లాండ్రు వానివైపు బన్నుండక రెండవపక్కకుఁ దిరిగి కన్నీటఁ
బాన్పుతడియ జేతికంకణాలు పిరిచి క్రీడఁ బారవైచుచుందురు.
ఇంటియొద్ద భార్యలడ్డగింతు రనుభయమున దూతికలు మార్గములు
జూప లతాగృహముల కరిగి యాభోగపరాయణుఁడుదాసీజనులతోడ
నతిరహస్యమునఁ గ్రీడించుచుండును. అతఁడు మందమతిచేత భార్యలఁ
దప్పుపేళ్ళతోఁ బిలువ వారు నాథా! అమె కబ్బినభాగ్యమె మాకు
నబ్బునటుల మమ్మ్మేగూడ పిలువుమని ప్రార్థించుచుందురు. అంగన
కాళ్ళకు దానేస్వయముగాలత్తుకకూర్చుండును.చంచలచిత్తు డగుడచేత
నదిసగముచేసి మరల నంశుకము జూచుటచే మేఖలాసహితమై కన్ను
లవిందుసేయు నితంబమువంక దృష్టిఁ బఱపును. ప్రియురాండ్రి నిలు
పుటద్దములయందు నిలిచి భోగచిహ్నములు చూచుకొనుచుండ నలు
కుడుకాకుండ వచ్చి వారివెనుక నిలిచి నవ్వును. అద్దములో వారతని
నవ్వు ప్రతిబింబమును జూచి సిగ్గుపడుచుందురు. దేవేంద్రుని మించిన
రాజవేషంబు ధరించి యదియద్దమునఁ జూచుకొన్నప్పుడు సైతమా
రాజు తన మేనిమీఁద భోగచిహ్నము లనియెడు భూషణములు
ధరించినప్పుడు పొందినంత యానందంబు పొందఁడు. మిత్రికార్యం
బు దీర్పవలయునని మిషపెట్టి యాకాముకుఁడు పరకాంతనిమిత్తము
పోవుచుండ నది యెఱిగి యాతనియిల్లాండ్రు నీతోండరనడకవలననే
నీదురభిప్రాయము తెలిసెను. శకుఁడా! నిలునిలు మని సిగబట్టియా
పిరి. రహస్యముగ నతడు రాత్రి ప్రియురాండ్రిను గూడ బోవు నను
మాట దూతికలవలన నాతనిపత్ను లెఱిగి ముందుగా వా రాసాంకే
తికస్థలమున కరిగి కాముకా! మమ్మ్మె మోసపుచ్చదలంచితివా? నడు
నడు' మని యింటికి దోడ్కొనివచ్చిరి. అంగనా స్పర్శమను జందన
కాంతి వంటి రాత్రియెల్ల మేలుకొని కుముదాకరమువలె నతడు పవలు

నిద్రించుచుండును. అతఁడు కాంతలకు రహస్యముగా నంగాభినయ
ము వాగభినయము నేర్పి యావిద్య వారిచేత మిత్రులయొద్ద బ్రద
ర్శింప జేసి యభినయాచార్యులమించి వెలయుచుండును. ఆరాజు
మేడలో మద్దిమల్లెపూలదండలు, దాల్చి కడిమిపుప్పొడిపూత మేన
బూసి నెలివియాటలమించు క్రీడాపర్వతములం దతఁడు విహ
రించు చుండును. ఇసుకతిన్నెయ లనియెడు నితంబములతో,
హంసమాలిక లనెడు మేఖలలతో నలరారి తనప్రియురాండ్రం బో
లెడు సరయూనదిని సోరణగండ్లనుండి యమ్మహీకాంతుఁడు చూచి
యానందించుచుండును. ఆనరనాథుఁ డిట్లు మీనకేతన ప్రేరణంబున
నధికసౌఖ్యంబు లనుభవించుచు నాయాఋతుధర్మములను శరీరమునఁ
దాల్చి యితరకార్యములను మాని ఋతువులను గడపెను. ఇట్లు భో
గపరాయణుఁడైనను నారాజును శత్రువులు ప్రభావసమేతుఁ డగుట
చేత జయింపలేకపోయిరి. కాని నిరంతరభోగపరతచేతఁ బొడమిన రోష
ములవలన నతఁడు దక్షశాపమునఁ గృశించిన చందురుఁడువలె నానా
టికి క్షీణించెను.అతఁడువై ద్యులయుపదేశములను చెవినిబెట్టఁడు.మద్య
పానము మానఁడు. వనితాసంసర్గము వదలఁడు. వ్యసనములలో నగు
లొక్కన్నతరువాత వానినుండి మరలుట మిక్కిలి కష్టముగదా! మొ
గము తెల్లబారెను. ఆభరణములమీద నాసక్తి తొలగెను. మాట
సన్నగిలెను. ఒకరిసాయమున గాని నడువలేకపోయెను. రాజయక్ష్మ
పీడయు కామపీడయు నొక్కతెరగుననున్నట్లు తోచెను. అప్పుడు
రాజయక్ష్మరోగపీడితుఁడైన రాజు గలయారఘువంశము అంత్యకళ
మాత్రమేకలచందమామను గూడియున్న యాకాశమట్లు బురదమాత్ర
మే మిగిలినగుంటవలె, వట్టికొడియేగల దీపపుప్రమిడెరీతి నుండెను.
ఆరాజునుగూర్చి ప్రజలు మాటిమాటికి నడుగుచుండుటచే మంత్రి
లా త ని రో గ ము ను బ య లు బు చ్చ క దా చి పె ట్టి రి.

అతడనేక కాంతలకు వల్లభుఁడయ్యు సంతానముమాత్రము బడయ
డయ్యెను. గాలిదెబ్బకు నిలువలేని దీపమువలె నతడొట్టకేలకు రోగబలి
మికి నిలువలేకపోయెను. అతడు మృతినొందెను. ఆవార్త ప్రజల కె
ఱిగింపకుండ మంత్రులు మిక్కిలిరహస్యముగ నతని నుద్యానవనము
నకు దీసికొనిపోయి యుత్తరక్రియల నెఱిగిన బ్రాహ్మణుల సహాయ
మున దహనముచేసిరి.

అంతట గర్భవతియైన యాతనిభార్య పృథుకయొక్కయు
మంత్రులయొక్కయు సహాయమున రాజ్యలక్ష్మిని వహించెను. భ
ర్తృమరణజనితశోకోపహతభాష్పబిందువులచేత నుడికిన యాదేవిగర్భ
ము పిమ్మట సువర్ణకలశములనుండి పట్టాభిషేకసమయమున బడిన శీ
తల జలధారలచేత చల్లబడెను. ఆరాణి గర్భంబు ధరియించి తనపుత్ర
వమునిమిత్త మెదురుచూచుసప్పటి ప్రజలకానందము గలుగునట్లు ప్ర
తిదినము తీవితో సింహాసన మెక్కుచు మంత్రుల సహాయమున
రాజ్యమేలెను.

పరిచ్ఛన్న పాండవము

ప్రథమ పరికరణము.

ఆర్యావర్త దేశమున సూర్యవంశమని చంద్రవంశమని రెండు వంశములు సుప్రసిద్ధ మై యుండెను. సూర్యవంశప్రభూతు లగుమహీ పాలుర కయోధ్యానగరమును, జంద్రవంశ సంజాతులగు నృపాలురకు హస్తినాపురమును రాజధానులు. చంద్రవంశమున లోకమాన్య లగు కురువు భరతుఁడు మున్నగు మహామహు లుదయించిరి. కురువుంబట్టి కురువంశ మనియు భరతునింబట్టి భరతవంశ మనియుఁ జంద్రవంశ మునకు మారుపేర్లు కలిగెను. ఆకురువంశమున నధిక తేజోరాశి యగు శంతనుఁడు జనియించెను. శంతనునకుం బ్రథమకళత్ర మైనగంగా దే వి వలనఁ భీష్మఁడును ద్వితీయకళత్ర మైనసత్యవతివలన, జిత్రాంగద విచిత్రవీర్యులును నందనులై పొడమిరి. అందు భీష్మఁడు పితృప్రియా చరణలాలసుఁడై రాజ్యమునందుఁ దనకుఁ గలయధికారమును వివా హమును గూడ మానుకొనెను. విచిత్రవీర్యుఁడు కాశీరాజపుత్రిక లగు నంబికను నంబాలికను బరిణయం బయ్యెను. వారిలో నంబిక ధృతరా ష్ట్రుం గనియెను. అంబాలిక పాండురాజుం గనియెను. ధృతరాష్ట్రుఁ డు జనుపాంధుఁ డయినకతనఁ బాండురాజు కనిష్ఠుఁ డయ్యు భీష్మని పంపున రాజ్యభారమువహించి దిగ్విజయము గావించి కురువంశంబున కపారయశంబు సముపార్జించి ధృతరాష్ట్రునియందు బెత్తన ముంచి మహీమండలము శాసించుచుండెను. ధృతరాష్ట్రుఁడు గాంధార రా

జగు సుబలు తనయను గాంధారిని వివాహ మయ్యెను. పాండుమహీ జాని కుంతిభోజాత్మజ యగు కుంతిని, మదరిరాజకన్యక యగు మాద్రి ని వివాహ మాడెను. ధృతరాష్ట్రుఁడు హస్తినాపురంబున వసియిం చుచుండె; పాండురాజు పరికృతిసౌందర్య దర్శనోత్సకుఁడై మునిజ ననివాస యోగ్యములును పుణ్యనదీనదవిరాజితములును బహుగిరి స రోవరసోభితములును నానామృగశకుంతసంతానసంకులములు నగు నడ వులయందుఁ గాపుర ముండెను. ఆమహీధరునకు దండధరునిపరిసాద మున యుధిష్ఠిరుండు, వాయుదేవుని యనుగ్రహంబున భీమసేనుండు, మహేంద్రునికరుణచే నర్జునుఁడును ననుకుమారులు కుంతీదేవి యందుఁ బొడమిరి. ధృతరాష్ట్రునకు గాంధారియందు దుర్యోధనదుశ్శాసన ప్రముఖు లగు నూర్వురు కొడుకులును దుస్సలయను కూఁతురును నుద్భవించిరి. పాండుకౌన్మాపాలునకు రెండవ యిల్లాలు మాద్రియందు నశ్వినీదేవతలవరంబున నకులసహదేవు లను కవలబిడ్డలు జనించిరి. పాండుక్ష్మోణీశ్వరుఁడు యుధిష్ఠిరప్రభృతికుమారులు సంపాప్తయౌవ నులు గాకమున్నె బంధుగణశూన్య మైన యరణ్యమందుఁ గాలధర్మ మొందెను. మాద్రిలేనిపతిభక్తి గలమాద్రి మగనితో సహగమనముఁ జేసెను. వనౌకసు లగు మహామునులు పాండు నిర్యాణానంతరమున దత్కుటుంబముపైఁ జాలినొంది యేవురుకొడుకులం గుంతిని హస్తి పురమునకుఁ దోడ్కొనిపోయి కురువృద్ధులగు భీష్మధృతరాష్ట్రుల కొ ప్పగించిరి. భీష్ముఁడు పాండునరనాథునకుఁ బారలౌకికక్రియలు జేయిం చి యుధిష్ఠిరాదికుమారులను గడుగారాబమునం బెంచుచుండె. కుంతి సవతిబిడ్డ లగుమాద్రేయులకు దనకన్నబిడ్డలకన్న మిన్నగ గారాబ ముఁ జూపి పోషించుచుండెను. వంశమునుఁ బట్టి పాండవధార్తరాష్ట్రు లు కౌరవు లనుపేరఁ బరఁగఁ దగినవా రయ్యును ధార్తరాష్ట్రులు కౌరవు లనుపేరను, పాండునందనులు పాండవు లను పేరం జగంబునఁ

బ్రసిద్ధులయిరి. కురుపాండవరాజకుమారులకు విలువిద్దెఁ గఱపుటకై మందాకినీ నందనుఁడు గౌతమగోత్రజుఁడైన కృపాచార్యుని మొట్ట మొదట గురువుగా నియమించి కొంతకాలము గడచిన పిదప నతని కన్న నన్ని తెఱఁగుల నధికుఁడయి పరశురామశిష్యుఁడై సకల రాజకుమారులకు ధనుర్విద్యాగురుఁ డగుద్రోణాచార్యుని నుపదేష్ట గా నేర్పఱిచెను. ఆచార్యుఁడు శిష్య లందఱకు సకలశస్త్రాస్త్రమర్మ ములు సమానముగ నుపదేశించినను బాండవమధ్యముఁ డగు నర్జు నుఁడు తక్కిన రాజకుమారు లందరికంటె నధికముగ ధనుర్విద్యా కుశలుఁ డయ్యెను. ఆచార్యునకును వానియందె మిక్కుటమగు నభి మానము కలిగెను. భీమసేన దుర్యోధనులు గదాయుద్ధకుశలులయిరి. అర్జునుఁడు ధనుర్విద్యాకౌశలమునఁ దృణీకృతకార్తవీర్యార్జునుఁడై ధనుర్వేద రహస్యవేదియై భీష్మాది కురువృద్ధ జనంబుల కును బంధుజనంబులకును భరతకులంబు వీనివలన నెంతయు వన్నెకెక్కు ననునాశ గలుగునట్లు వీనివలనఁ దనకుఁగౌరవంబు గలుగు నని ద్రో ణాచార్యుఁడు సంతసించునట్లు శత్రురాజకుమారులు మనంబుల నడ లునట్లు నెల్లవారికి బ్రసంసనీయుఁడై యుండె. సూతనందనుఁ డగు కర్ణుఁడు పరశురామునొద్ద ధనుర్విద్యనధిగమించి యర్జునున కించుమిం చు సమానుఁ డని బ్రసిద్ధిగాంచి పాండవమధ్యమునెడ మత్సరంబు స్పర్ధయు వహించె. ఆకారణంబున దుర్యోధనునకు మిత్రు డయ్యెను. యుధిష్ఠిరుఁడు విద్యావినయవివేకసంపన్నుడగుటంజేసియు, భీమసేనుఁడు నిరుపమానబాహుబలాతిశయుఁ డగుటంజేసియు నర్జునుఁడు ధనుశ్శా స్త్రకోవిదుఁ డగుటంజేసియు నకులసహదేవులు కృపాణాదిసాధన ప్రయోగ చతురు లగుటంజేసియు విశేషించి వారెల్ల నిగర్వులు, నిష్కాములు, నిరహంకారులు, నిత్యసత్యవ్రితులు, నగుటం జేసియుఁ బ్రికృతిజనమునకుఁ బాండురాజకుమారుల

మీఁదఁ గాలకర్మంబున నెక్కువ పక్షపాతము కలిగెను. అయ్యది ధార్తరాష్ట్రులకింతంతయనరాని మత్సరంబు గల్గించి వారుయుదిష్ఠిరాదిసోదరపంచకంబును నందుముఖ్యముగ భీమసేనుని నేతెరంగున నైనదువమొట్టింపజూతనంబులఁ గావించిరి. ఒకనాఁడు భీమసేనుఁడు గాఢనిద్రాసక్తుఁడై యున్నసమయమునఁ గాలుసేతులు త్రాడులంగట్టి యమునానదిలోఁ బాఱవైచిరి. కానియాతఁడు నీటముసిఁగి పంచత్వమునొందకమేలుకాంచి యావులించి యొడలు విఱుచుకొనునప్పటికిఁ గట్టుత్రాడు లన్నియుందెగిపోయెను. ఈతనేర్చినవాఁడగుటంజేసి నిరపాయంబుగ నదీజలంబులనీఁది కౌరవభయంకరుఁడై మకలగృహంబుజేరె. వేఱొకనాఁడు వెండియు నిదురించుసమయంబుననె కుబుసములూడ్చినకోడెత్రాచుపాములం దెచ్చి భీమసేనుని గరపించిరి. వెండియునొకనాఁడన్నములో విసముబెట్టించిరి. ఆవిసంబువాని కమృతప్రాయమగుటంజేసి భీముఁడు చెక్కుచెదరకతొంటికన్ననుక్కు మిగిలియుండెను. యుధిష్ఠిరుఁడు నంపాప్తయావనుఁ డయ్యెను. ధృతరాష్ట్రుఁడు పుట్టిగ్రుడ్డియగుట మహీపాలనంబు చక్కఁగఁ జేయలేమి కురుపాండవరాజకుమారులలో విద్యావినయవివేకసంపత్తిచేఁ బ్రశంసనీయుఁడగువానిని యువరాజుం జేయ గాంగేయాది కురువృద్ధులు సంకల్పించియట్టివాఁడు యుధిష్ఠిరుండె యగుటంజేసి వానిని యువరాజుంజేయదలంచిరి. మామోపాయశోధనుఁ డగుదుర్యోధనుఁడు వయసునందెగాకదుర్గుణంబులయందుం దనకు దమ్ముఁడగుదుశ్శాసనునిని "శ్యాలకోగృహనాశాయ" యనుసామెత సార్థకముగాఁ దన తోఁబుట్టువు కాపురమునకు వచ్చినది మొదలు కాలసర్పము గృహంబు సొచ్చినవిధమున ధృతరాష్ట్రునియింటనె యుండిమేనల్లురకు దుర్బుద్ధులు గఱపుచున్నసకునిని మధ్యమపాండవునితోఁ స్పర్ధవహించినసూతనందనుఁ డగురాధేయునిఁ గూడగట్టుకొని వారితోఁ నాలోచించి పాండవులను

హస్తిపురమునుండిపాఱిదోల నిశ్చయించి పాండవులను వారణావ
తమునకుఁ బంపవలసినదని యావృద్ధుని బలుతెరంగుల వేడుకొనివాస
నొడంబరచి, పాండవులనిమిత్తము వారణావతమున లాక్షాగృహము
నిర్మింపఁ జేసివారి నక్కడఁ గాపురముండ బంపెను. వారచ్చట నుం
డఁగా నాలక్కయిల్లుఁ తనమిత్రుఁడైన ఘరోచనునిచేత నొకనాఁ డ
ర్ధరాత్రమునఁ గాల్పించెను. దైవానుగ్రహముననో విదురుని యుపదే
శముననో పాండవులు లాక్షాగృహనలంబున మిడుతలవలె మిగ్గక వి
దురప్రేషితుఁడై వచ్చినఖనకుఁడు త్రిష్వనబిలమార్గంబున హిడింబా
సురవనముఁ బ్రవేశించిరి. భీమసేనుఁడు హిడింబుని జంపి వా
నిచెల్లెలగు హిడింబను వివాహ మయ్యెను. అనంతరము
పాంచనందనుఁ లేకచక్రిపురాగ్రహారంబునకుం జని విప్రవేషంబులు
దాల్చి మాధుకరవృత్తిం జీవించుచుండిరి. చిరకాలమునుండి యాయ
గ్రహారజనంబులఁ బీడించుచుండిన లోకకంటకుఁ డగుబకాసురునిభీ
మసేనుఁడుకడతేర్చి పురవాసులకుమహోపకారము గావించెను. అప్పు
డుద్రౌపదీస్వయంవరముజరుగుచున్న వార్తవిని పాండవులు పాంచా
లపురమునకుంజనిరి. పాంచాలభూభర్తయగు ద్రుపదరాజు ద్రోణా
చార్యునకుం బాలమిత్రుఁడయ్యు నాపేదజన్మగట్టు మహేశ్వరవర
ప్రసాదమున సశ్వత్థామ యనుకొడుకుం బడసి వానికింబాలులేకమి
క్కిలి కటకటంబడి చిరమిత్రుఁడగుతన్ను గోవులనిమిత్తమెయాచింప
రాగబ్రాహ్మణోత్తముని నధిక్షేపించి యవమానించి పంచె. అదిమ
నంబునంబెట్టుకొని కుంభసంభవుమ నర్జునుని ద్రుపద రాజుమోదిఁకిం
బంచియాశిష్యునిచేత నతనింగెలిపించి తనపాదములపై బడవేయించు
కొనియెను. పాంచాలరాజు దానికింగడుంగనలి ద్రోణాచార్యుంజంపఁ
గలకుమారునినర్జునునిబెండ్లియాడ గలకుమార్తెమగనవలెననిసంకల్పిం
చియాజోపయజులనుముల నాశ్రయించి వారివరంబున నగ్నిగుండం

బునధృష్టద్యుమ్నుడనుకుమారుని నిరుపమాన సౌందర్యవిరాజితయగు కృష్ణ యను కూతును నంగని యెను. తన కూతు నర్జు నకే గాని తదన్యుల కిచ్చి పెండ్లి సేయ నని తాను పరితిన వట్టుటయు, మధ్యమపాండవుండు మాత్రభ్రాతృ సహితుడై లక్క యింట మడిసెనని లోకమున బ్రవాదము గల్గుటయు దలంచి దృప దుడు తనప్రతిజ్ఞకు భంగమగునని విచారించి ఫల్గునున కేగాని తదన్య లకు సాధ్యముగాని మత్స్యయంత్రంబు గల్పించి చానినెవ్వడు తెగనే యునతనికె తనకూతునిచ్చి పెండ్లిసేయుమనని లోకంబునఁ జాటఁబం చెను. ఆమహోత్సవము కనులపండువుగాఁ జూచుటకును మత్స్యయం త్రంబు నేసి జగదేకసుందరి యగుపాంచాలి కేలు వట్టుటకును నుత్సు కులై దేశంబునందలి రాజకుమారులందరు మహావైభవమున ద్రుపద పురమునకుం జనిరి. శత్రుహృదయశల్యుఁడగు శల్యుఁడును సహజకుం డలు శోభితకర్ణుఁడగు కర్ణుఁడును నపారభుజబల. ధార్తేయులగు గాంధా రేయులును జరాసంధ శిశుపాల దంతవక్త్రిప్రముఖులగు మహీపతు లును వాసుదేవ బలరామ పరిభృతులగు యాదవులును మత్స్యయంత్రిము నేయబోయి కృతకృత్యులు గాకపోయిరి. బ్రాహ్మణవేషధారి యగుపార్థుడు విపరిమధ్యంబునుండి రంగస్థలము నకుఁ బోయి వింట నలుఁగు దొడిగి యంతరిక్ష స్థితయంత్రంబునం దు న్న మత్స్యంబును దెగనేసె. ఏయుటయు ద్రుపదరాజనందన యభి మానధనులగు రాజనందనులెల్ల సిగ్గునఁ దలవంచునట్లు గంధసింధుర రాజగమనంబులతో నల్లనల్లనఁ జని పాండవమధ్యమునికంఠంబునఁ బుష్పదామంబు వైచెను. అది గని దుర్నయు లగుకర్ణపరిముఖులు గాటమగు నసూయనొంది నర్జునునిపై దుమికి పోరు సలిపిరి. ఆకయ్య మున రాధేయపరిముఖులకుఁ బరాజయంబును విజయునకు విజయం బును జేకూరెను. లబ్ధవిజయుఁడైన ధనంజయుఁడు విజయలక్ష్మినిఁబో

లె జగదేక సుందరి యగుపాంచాల రాజనందనను దామువిడిసియు
న్న కుంభకారగృహమునకుఁ దోడ్కొనిపోయి తల్లికిసపుర్పింప
నామె యాఫలం బేవుసకుమారులు ననుభవించునది యని శాసించె
ను. దుర్పిపదుఁడు భగవానుఁడగు బాదరాయణువి యుపదేశమునఁ ద
నకూఁతును బాండవనందనుల కేవురకు నిచ్చి సుహావైభవమున వివా
హము జేసెను. పాండవులు లక్కయింట మర్గిక బ్రతికియుండిరని
యు విశేషించి పరిబలుఁడగు పాంచాలస్పపాలుని కల్లుర రనియువిని
దుర్యోధనుఁడు తద్దయు దుఃఖించె. ధృతరాష్ట్రుఁడు భీష్మాందికురువృ
ద్ధజనుల యుపదేశంబుఁ బాండురాజకుమారులను రావించి హస్తి
పురమునకు సమీపమున విశ్వకర్మచే నిందర్పిస్థ మనుపురము గట్టిం
చి వారినందుంచి యర్ధరాజ్యము వారికొసఁగి యూపరించె. హస్తిపు
రమున దుర్యోధసుఁడును నిందర్ప స్థనగరమున యుధిష్ఠురుఁడును ద
మ్ములు చుట్టములు నెచ్చెలులు ననుచరులుఁ దద్దయు భక్తింగొలువ
నతులిత వైభవంబున రాజ్యంబు జరుపుచుండిరి. ధర్మనందనునిచేత
ననుజ్ఞాతుఁడై యర్జనుఁడు తీర్థయాత్రలకుం జని దక్షిణాపథంబునఁ
బాండ్యవల్లభుని కూఁతురగు చిత్రాంగదను వివాహమాడి యటసుం
డి ద్వారకానగరమున కేగి సన్యాసివేషంబు ధరియించి బలదేవాదు
లచేతఁ బూజితుఁడై సుభద్రను వివాహమాడి యామెందోడ్కొని
యిందర్పిస్థనగరమున కరిగెను. యుధిష్ఠిర భీమసేన నకుల సహదేవు
లును దుర్పిపదరాజపుత్రికం బెండ్లియైన పిదప వేరువేరు కన్నియలం
బెండ్లియాడిరి. దుర్యోధనుఁడు భానుమతియను రాజపుత్రికను బరిణ
యంబయ్యె. అర్జునుఁడు సుభద్రివలన నభిమన్యుఁ డనుపుత్రినిం గాం
చెను. బదరికా వనమునఁ దొల్లి పరమతపోనిధూతులై యుండిన నర
నారాయణు లనుమహామునులు కృష్ణంబున ద్వాపరయుగంబున న
ర్జున వాసుదేవులై జనియించి రని కొందఱును శ్రీమన్నారాయణుఁ

డు మహీభారావతరణార్థము యదువంశమున నవతరించె నని కొంద
ఱును మహర్షులు స్తవము చేయ శ్రీకృష్ణుఁడు బాండవమిత్రుఁడై
ముఖ్యముగ నర్జునసహాకారి యై వానికిం దనకు మేనులు రెండుగాని
ప్రాణం బొక్కటి యనునట్లు మెలంగుచు సకలకార్యములయందు
యుధిష్ఠిరునకు మంత్రియుంబోలెఁ గర్తవ్యాకర్తవ్యములం దెలుపుచు
బాండవమిత్రులు తనమిత్రులుఁగ వారిపగతుర తనపగతురుగ భా
వించుచు సుఖంబున వర్తించుచుండిరి. అంతటనొక్కనాడు వీతిహో
త్రుఁడు నరనారాయణులను దర్శించి మహేంద్రుని ఖాండవవనము
దాను దహింప నిచ్చగలదనియు మహేంద్రుఁడాపనిఁదాను సేయకుం
డ నడ్డమువచ్చి ననియుఁ దనచేత నక్కార్యంబు సేయించి కృతకృ
త్యుం జేయుమనియు వేఁడుకొన వానిప్రార్థన మంగీకరించి యాదవ
పాండవోత్తములు వేఁడివేల్పునకుఁ దోడ్పై నిల్చిరి. వేల్పుదొర వి
శృంఖలపుష్కలావర్త మేఘములను విడిచి ఖాండవంబుచల్లార్ప బ
హుప్రయత్నములు సలిపెను గాని కృష్ణార్జునుల సహాయంబున నగ్ని
హోత్రి డవ్వన మంతయు నిశ్శేషంబుగ గాల్చివైచె. అగ్ని దేవుఁ
డు వారొనర్చిన మహోపకారమునకు సంతసించి కృతజ్ఞుడయి యర్జు
నునకు గాండీవం బను మహాధనస్సును నక్షయ తూణీరములను గంధ
ర్వహయములుగల రథమును వరుణదేవునిచేత నిప్పించెను. పార్థనియ
నుగ్రహంబున ఖాండవననదవానలంబున బడక మయుఁడను దానవవి
శ్వకర్మ బ్రిదికి దనకు బాండవునియెడ గలకృతజ్ఞతను మూర్తభవింప
జేయుటకో యన నతిరమ్యం బగు సభ నొక్కదానిని నిర్మించి యుధి
ష్ఠిరునకు సమర్పించెను. ఆసభాభవనము మనోహరోప వనములతోడ
ను రమణీయ జలాశయములతోడను విశాలద్వారములతోడను నా
నారత్నమయ కుట్టిమస్థలములతోడను సుందరసాలభంజికాసహస్రము
తోడను భువనైకసుందరమై విరాజిల్లుచుండెను. ఆసభాభవనమధ్య

గుణగరిష్ఠుఁడగు యుధిష్ఠిరుడు మంత్రిబాంధవ సామంత పురోహిత ప్రముఖులు సేవింప నొక్కనాఁడు నిండుకొలువై యుండ బ్రహ్మమానస పుత్రుడును జగత్త్రయైక సంచారపరాయణుడును నమేయతపఃప్రభావుఁడును గలహాస్యజనవిశారదుడు నగునారదుఁడు ధర్మనందనుఁజూడ వచ్చి యాతనిచే విధివిధానంబుగ బూజితుఁడై కుశలంబడిగి మయదత్త మగునుత్తమసభను దిలకించి సంతసించి వహ్నివాయువరుణవై శ్రవణసభలును పశుపతిపలలాశపరేతరాజపాకశాసన సభలనువర్ణించి యాదిక్పాలుర సభలతో మయసభంబోల్చి వానికంటె యుధిష్ఠిరసభామందిరంబ సుందరంబనిమెచ్చి రాజసూయమహాధ్వరము సేయుమని యాతనిం బురికొల్పెను. ఆయుపదేశము యుధిష్ఠిరునకు సమ్మతంబగుటయు నతఁడు వాసుదేవుని రావించి యాతనితోడను దమ్ములతోడను గార్యాలోచనము నెఱపి రాజసూయ యాగము నవశ్యము కర్తవ్యమని నిశ్చయించి దిగ్విజయార్థమై తనకు నాలుగుబాహువులట్లు నుపచారంబులు సేయుచున్న నలువురు తమ్ములం బనిచెను. అందు భీమసేనుఁడు కృష్ణార్జునసమేతుఁడై మగధదేశముల కరిగి రాజధానియై నగిరివ్రజంబు సొచ్చి మహాభుజబల దుర్మదాంధు జరాసంధుఁ బట్టి ద్వంద్వయుద్ధమున జంపె. అర్జును డుత్తరకురుభూములమీఁద దండు వెడలి యచ్చటం గల మహాతేజుల రాజుల నొడిచిపుచ్చి యధిష్ఠిరున కు గప్పంబులు గట్టునట్లొడం బఱచె. నకులసహదేవులు దక్షిణదేశంబునఁ గలరాజులం గెలిచి వారు పాండవజ్యేష్ఠునకు సామంతులై యుండునట్లు జేసిరి. అసంతరము రాజసూయమహాధ్వరము విధివిధానంబునం జరిగె. యాగాంతరమున సంతకతనూభవుఁడు శంతనతనూభవునిఁ జూచి మఖాంతమున నర్ఘ్యమిచ్చి యెవనిం బూజింపవలయునని యడిగెను. అడుగుటయు భీష్ముఁడు "లోకానుగ్రహార్థమై పుడమి మీఁద నవతరించిన నారాయణుఁడు శ్రీకృష్ణుఁ డుండఁగా నెవరిం

బూజింపవలయు నని యడుగనేల? అతఁడే యాగభోక్త. యెల్లవారికి నతఁడే మన్యుఁడుగాని యతనికి మన్యులు లేరు. కావున వాని నర్చింపుము" అని చెప్పెను. అతనియాజ్ఞానుసారముగ యుధిష్ఠిరుఁడు వాసుదేవుని బూజించెను. అది సైపక వెన్నునకుఁ జిన్ననాటినుండియుఁ బగతుఁడైనచేదిరాజు శిశుపాలుఁడు కోపావిష్టుఁడై వాసుదేవుని గాంగేయుని యుధిష్ఠిరుని నధిక్షేపించుచు ముఖ్యముగ దేవకీనందనునినోటికి వచ్చినట్లుదూషించి యెడలెలుగనివాని తెఱఁగునఁ గొలువుకూటమంతయుంగలఁచెను. అప్పుడు వాసుదేవుఁడు తనచక్రింబుచేవానితలనఱికెను. సభాసదులందఱు జయజయధ్వనులెసఁగఁ గృష్ణుని నుతియించిరి. అంతరాయములు లేక మఖంబు తుదముట్టెను. సేతుహిమాచలమధ్యస్థమహీమండలమునఁ గలవసుంధరా వల్లభులందఱు మయసభామధ్యంబున హిరణ్మయసింహాసనంబున నాసీనుఁడై యున్న యుధిష్ఠిరునకు గజముల హయవ్రజముల మణులఁ గాంతామణుల సమర్పించి నిజమకుటమాణిక్యదీధితులచే నాన్యపాల సార్వభౌముని చరణపరివాళములకు నివాళులంబట్టిరి. ఆమహోవై భవంబుగాంచి మందాకినీ నందన దేవకీనందనప్రముఖులగు హితులు మేఱమీఱిన యానందము నొందిరి. రాధానందన గాంధారీనందనాదులు మితిమీఱిన యమర్షము జెందిరి. నాటంగోలె సుయోధనుఁ డసూయాగ్ని కీలలు మనస్సునంగాల్పఁ దెవులులేని వేదనంబడుచు ధరణీరాజ్య వ్యాపార హీనుఁడై మిత్రి పరాజ్ముఖుఁడై పాండవుల నెట్లయిన వంచించి వారిసంపదలు గ్రహింపవలెనని పాపవ్యవసాయమునఁ గృతనిశ్చయుఁడయ్యెను. మేనమామయైనశకుని మేనల్లునింజూచి "సుయోధన! యుధిష్ఠిరుఁడు జూదమందాసక్తి గలవాఁడు. వాని నెట్లయిన నిటకు రావించి నాతోఁ జూదమాడింతువేని వానిం గపటద్యూత పరాజితుం జేసి వానిసైశ్వర్యము లన్నియు నీకిచ్చెద." నని నొడువుటయు వానిపలుకులు శ్రవణ

ప్రియంబులుగ దుర్యోధనుడు ధృతరాష్ట్రికడకుం బోయి తనదుఃఖకా
రణ మెఱింగించి యుధిష్ఠిరుని గజపురమునకు రప్పించి జూద మాడిం
పుమని ప్రార్థించెను. దానివలన నెగ్గులు పుట్టునని యెఱింగి యాంబి
కేయుడు తొలుదొల్తనట్లు చేయుట కిష్టపడక పుత్రస్నేహమున సు
యోధనుని కోర్కె నిరాకరింపజాలక యెట్టకేల కొడంబడి తన కా
ప్తుడును గురుకులక్షేమంకరుడును నయకోవిదుడునై నవిదురుని రావించి
సుహృద్ద్యూతమునిమిత్తమింద్రప్రస్థమునకరిగి ధర్మరాజును దోడ్కొ-ని
రమ్మని యానతిచ్చెను. జూదము పరస్పరభేదమునకు గారణమగుటం
జేసి యది సర్వవిధముల బరిత్యజింపదగు నని విదురుడు విచిత్రవీర్య
నందనునకు బలు తెఱగుల నీతులు చెప్పినను వానిననిన్నటిం బెడ
చెవిని బెట్టి పుత్రవాత్సల్యము పెంపున యుక్తాయుక్తవివేచన జ్ఞా
శూన్యుడై తనమాట సెల్లవలయునని పట్టుపట్టెను. అంతట విధిలేక
విదురుడు విషాదపూరిత మనస్కుడై యింద్రప్రస్థపురమున కరిగి
యుధిష్ఠిరుని సందర్శించి తనకొడుకులతో నెయ్యపుజూద మాడు
టకు రమ్మని ధృతరాష్ట్రుఁడానతిచ్చెనని విన్నవించుటయు నన్నరనా
యకుడు విధినియోగంబుకన్న బలవత్తరమైన ధృతరాష్ట్రనియోగం
బునకు దాటజాలక చిత్తంబును నెత్తంబునకు బురికొల్పి పాంచా
లరాజనందనయు వృకోదరపరిముఖసోదరులు వెంటరా విదురుని
తో గరిపురమున కరిగెను. దుర్యోధనుడు మనోగతమైన ద్వేషము
గొంతతడవు దాచి గడ్డిగప్పిన బావియుంబోలె సదయాంతరంగుడు
నట్లు కనబడి పాండవులను గౌరవించి సుహృద్ద్యూత మాడు మని
ధర్మరాజును బురికొల్పెను. కితవులు ద్యూతక్రీడకు బిలిచినప్పుడు వా
రితో నెత్తమాడక యుండుట ధర్మవిరుద్ధం బని ధర్మనందనుడు మన
సులో దాని కిష్టపడియె జూదమాడ మొదలుపెట్టెను. సుయోధనుడు
తాను స్వయముగా జూదమాడక నీచుడును నూయోపాయవిశారదు

డునగు దనమేనమామయగు శకునిని దనపక్షమునజూదమాడ నియో
గించెను.పలకలపై సారెలుదోర్చి యాడనారంభించినది మొదలు కొట్ట
కొనవరకు శకుని యెల్లపందెములగెలిచె పాండవజ్యేష్ఠుడన్నిపందెముల
నోడె.తురంగములను మాతంగములను స్యందనంబుల నందలంబుల
యాయుధముల గోగణములను ధనసంచయములను రత్నరాసులనుసా
మ్రాజ్యమును గ్రమక్రమముగ నొడ్డియోడి యారాజురోషావేషంబు
న నొడలు మఱచి తమ్ములనొడ్డి తనొడ్డి యంతనిలువక ధర్మ
పత్నియైన పాంచాలరాజతనయ నొడ్డి యెల్లపణంబుల బరాజితుడై
యటమీవ బణంబుగా నొడ్డుట కేమియు లేక సిగ్గున దలవంచి
యూరకుండెను. అంతట గౌరవకుల పాంసను డగు దుర్యోధనుడు
ద్యూతపరాజితులై దీనవదనులై యున్న పాండుతనయులకు దాను
గావించిన యపకారంబునకు దోడుగ నవమానంబు గలిగింప నెంచి
వారిమేనుల నున్న యాభరణంబులను నుత్తరీయంబులను హస్తంబు
ల నున్న యాయుధంబులను నక్కడ బెట్టుమని యానతిచ్చెను. ధర్మ
మునకు గట్టువడి పాండునందను లట్లు చేసిరి. ఖలుడగు దుర్యోధను
డంతతో నిలువక యుధిష్ఠిరుడు జూదంబున యాజ్ఞసేనింగూడ నోడె
గావున నామెను సభామండపంబునకు దోడ్కొని రమ్మని దురా
చారుఁ డగుదుశ్శాసనుం బనిచె. పనుచుటయు నతికూరుఁడగు దు
శ్శాసనుఁడు మనంబునఁ గొంకు జంకులేక యగ్నికుండసముద్భూత
యు నతిపవిత్రచరిత్రియు పాండవపట్టమహిషియు నైనయాదేవి
కడకుంబోయి రాజసూయమహాధ్వరంబున నవభృథస్నాన పావనము
లైన శిరోరుహముల గ్రహించి సభాసదులెల్ల విస్మృతులై చిత్తరువు
లట్లు నిశ్చేష్టితులైయుండ సభకీడ్చి తెచ్చెను. తమ్ముఁడు చేసినఘన
కార్యమునకు సుయోధనుఁడు కడుంగడు సంతసించి తానుగూడ నే
ధేని మహాకార్యంబు గావించి తమ్మునికన్న గొప్పవాఁడు కాఁదలచి

యెట్ట యెదుటనున్న యా పాండవపట్టమహిని సూచి దుశ్శాసనుంబిలిచి యా మెవలువ లొలువుమని యానతిచ్చెను. అపగతలజ్జాసంశయుఁడైన యాకౌరవాధముఁడు రాజసహసత్రిమండలమధ్యమున గురువృద్ధజనసమక్షమున నాపాంచాలరాజనందన కోకలు విప్పఁదొడఁగెను. అప్పుడమ్మహాపతివ్రతయుఁత్రిణపరాయణుఁడైన నారాయణునిచరణంబె శరణంబని మరణంబుకన్న భయంకరమైన యా విపత్సమయమున గజేంద్రవరదుఁడును బ్రిహ్లాదరక్షకుఁడును దుష్టజనపరిపాలకుండును నగుగోపాలదేవుని హాకృష్ణా! హాకృష్ణా! యని స్మరియించెను. అపుడు రాజలోకమెల్ల నద్భుతమంద దుస్సహసేనుఁడొలిచినకొలఁది నామెకోక లక్షయములై నలుదెసల మేటులుగఁ బడియెను. అటమీఁద వలువల నొలువలేక సిగ్గుపడి దుస్సహసేనుఁడవ్వలకుఁ దొలఁగెను.

అట్టి యమానుషకృత్యంబు నింద్యకొలువున జరుగుచుండినను జండశాసనుఁడగు దుర్యోధనుని భయంబున సభాసదులలో నొక్కరు నది యకార్యమని వారింపరైరి. అంతటభీమసేనుఁడు మహాకోపోద్ధిపితుఁడై నరపతిసహసత్రిమధ్యమున నారీశిరోమణి నట్లుపరాభవపఱిచిన దురాత్మ్నని దుశ్శాసనుని జగద్భయంకరముగా వధియించివాని కొన్నెత్తురు త్రాగువుదుననియు, భరతకుల పాంసనుఁడైన దుర్యోధనుని గదాఘాతంబునఁ దొడలు విరుగఁగొట్టిచంపుదుననియు దారుణ ప్రతిజ్ఞలు చేసెను. జగత్త్రియంబు గెలువఁజాలు తేజోదర్పితులయ్యు ధర్మపాశబద్ధులగుటంజేసి ధర్మపత్నిపరాభవమును గన్నులారఁజూచియు నేదియుఁ జేయఁజాలక పాండవు లూరకుండిరి. అప్పుడు కొల్వుకూటమున హాహాకారంబులు సెలఁగెను. కురుకులవినాశకాలము సమీపించినదని కురువృద్ధజనంబు లొండొరులతోఁ జెప్పికొనిరి. అదియెల్లఁ దెలిసికొని ధృతరాష్ట్రుఁడులికిపడి కొడుకును, వానిసహకారు

లగు కర్ణాదులను బిలిచి చీవాట్లుపెట్టి ద్రుపదరాజపుత్రికను, పాండవులను రావించి సముచిత ప్రియభాషణముల వారియలుకఁదీర్చి వారియర్థరాజ్య ము వారికిచ్చి వారినిందప్రస్థపురంబున కంపెను. కష్టపడి కైతవంబుననోడించిపుచ్చుకొనిననసియలనుగుర్తిరాజునిపాఁరణంబుగఁబరులకిచ్చివ్యాపారంబుఁబాడుసేసెనని పాపనిరతుఁడగు సుయోధనుఁడు బిట్టువగచి మఱల జూద మాడరమ్మని కొంతేయాగ్రజునకు సందేశమంపెను. పరిభవ మ్యాతమునకైన పరాభవంబు చాలక యుధిష్ఠిరుఁడు వెండియు నెత్తమాడుటకు దంతిపురమున కరిగి యారెండవజూదమున నోడిపోయినవారు పండ్రెండు సంవత్సరము లరణ్యవాసమును నదిమగిసినపిదప నొక్కయే డజ్ఞాతవాసము జేయునట్లు నియమ మేర్పరచుకొని జూదమాడి యందుసందాఁ పరాజితుఁడయ్యెను. సమయపరికారంబు రాజ్యంబు గొవురవులయధీనముచేసి, ద్రుపదరాజపుత్రికయుఁ దమ్ములు వెంటరా యధిష్ఠిరుఁ డరణ్యమునకరిగెను. కుంతీదేవితనయులు వనవాసము సేయుకాలమునఁ బాండవపక్షపాతియైనవిదురనియింట నుండెను. అభిమన్యుఁడును సుభద్రయు ద్వారకానగరమునకును ద్రౌపదీతనయులైన ప్రతివింధ్యాదికుమారులు పాంచాలపురమునకును బంపబడిరి. జూదము సురాపానమునొమ్ము వమ్ముసేయుట వాక్పారుష్యము మొలగదుర్వ్యసనములయందుఁ దడగులుకొన్నవాఁడు భూమండలాఖండలుఁడైన నరపాలుఁడుకాని సకలశాస్త్రవేత్తయైన పండితుఁడుకాని మహామహిమ గలవాఁడుగాని తప్పక చెడిపోవును. ఆర్జునచక్రివర్తులలో రెండవవాఁడై జగజ్జిగీషమాసయశస్కుఁడై సప్తద్వీప పరిక్షీణమైన భూమండలమంతయు నేకచ్ఛత్రిముగ నేలిన సలచక్రివర్తి డాయాదియైన ప్రుషుకారునితో జూదమాడి సకలసంపదల రాజ్యమును గోలోయి తుట్టతుదకుఁ దనయాలి నెడఁబాసి తనకు మున్న సామంతుఁడైన ఋతుపర్ణునియింట

వంటలవాఁడై యనేకదుర్దశలపాలయ్యెను. దుర్వ్యసనాసక్తుఁడైన వానికడ నితరసద్గుణము లెన్నియున్నను నవి కానఁబడవు. కావున నెవ్వఁడు దుర్వ్యసంబులం దగులఁ గూడదు. అట్లు పాండవు లింద్ర పస్థనగరమున నిరువదినూఁడుసంవత్సరములు రాజ్యముచేసి తుదకు దా మామలచేత వంచింపఁబడి సకలసౌఖ్యంబులు విడనాడి యరణ్యంబులు శరణ్యంబులుగా విహరింప నారంభించిరి. అచ్చట దుర్వాత్ముఁడైనకిమ్మీరుఁడను రాక్షసుఁడు వారింబరిమార్ప నరిగిదుష్టదానవనకృశానుఁ డగుభీమసేనునిచేత నిహతుఁడయ్యెను. అరణ్యవాసకాలమునఁ బాండవులకడకు నఖండతపోగరిష్ఠులగుమునిశ్రేష్ఠులనేకులు పోయి పుణ్యరాజర్షికథాకథనంబులు చేసినాఁ కంపటికి సంతసంబు గఁబరిఁచిరి. అందుబృహదశ్వమహాముని నిషధభూపాలుఁడగునలుని చరిత్రమెఱిఁగించెను. మార్కండేయమహాముని కృపాపరంపరితుఁడగు హరిశ్చంద్రునియుపాఖ్యాన మెఱిఁగించెను. మఱియొకజడధారి దుష్ట రాక్షసవిరామముఁ డగుచ్యవనునిపావనచారిత్రము దెలిసెను. మఱియు సావిత్రీచరిత్రము మొదలగు పుణ్యాంగనాకథలెన్నియో వారుమహర్షులవలన విని ధన్యులైరి. కీడులో తము నప్పుడప్పుడు మేలుకల్గుటఁ నిరీక్షించుచున్న మనమప్పుడప్పుడు చూచుచుండిరి. కాంతారవాసక్లేశమునఁగనుభవించుకాలములో నైతము పాండవేయులకు గొన్ని యుపకారములు జరిగెను. కృష్ణద్వైపాయనమహాముని యుపదేశము న నర్జునుఁ డింద్రీకీలపర్వతమున కరిగి భక్తవత్సలుఁడగు మహేశ్వరుని గుఱించి తప మొనరించెను. ఆశంకరుఁ డతనిమెడ నిజరూపమున బరిసన్నఁడుగాక మాయాకిరాతవేషము ధరించి పార్వతి నొకచెంద చెలువజేసి జాటాజూటమునకు మాఱుగా నెమ్మిపించము నొదలఁ బెట్టికొని కపాలమాలికలకు బదులుగాఁ గుసుమండపేరులు దాల్చి లలాటవేత్రిస్థానమున సింధూరతిలక మమర్చి పూవచందురుఁడుండు

చోట మొగలితేకు గీలించి కట్టిడి తరుముకొనిపోవుచున్న యేదుపంది
ని దానుకూడ దరుముకొనిపోయెను. అవరాహముపై నిరువురు చెఱి
యొకయమ్ము వేసిరి. ఇరువురయలుఁగులు నొక్కసారిగ నక్కటికిం
దగుల నది నేలంగూలె. నాబాణపరిహారమ్మున నీకిరి వడిన దని
హరుండును నాశరఘాతంబున నిప్పంది వడియె నని నరుండును
వాదు లాడుకొనిరి. ఆకలహము వాగ్వాదములతోఁ దుదముట్టక
ద్వంద్వయుద్ధముగాఁ బరిణమించెను. అపరిమితమహాములగు గాండీవ
నిర్ముక్తబాణములు మహేశ్వరునియెడ నిరర్థకములయ్యెను. అపుడు
పార్థుఁడు కాలకంఠునిపై గలిసి కలియంబడి మల్లయుద్ధముగావించె
ను. అపుడు ధనంజయునిబాహుబలసాహసమెఱిఁగి చంద్రశేఖరుఁడు
కృపారసపూరిత మనస్కుఁడై ఫాలనేత్రముతోడను, ఫణిభూషణము
లతోడను కాలకూటాంచితగళముతోడను పులికథాసముతోడనుఁపూప
చందనితోడను మందాకినీశోభితమూళితోడను శూలహస్తముతో
డనుశుండాలచర్మముతోడనునంబికాశోభితార్ధదేహంబుతోడనుసాక్షా
త్కరించి పరిసన్నుఁడై యతని యస్త్రమువిద్యాకౌశలంబు పలుతె
ఱంగుల మెచ్చికొనియాడి పాశుపతం బనుమహాస్త్రముపరిసాదించెను.
అపుడు పార్థుఁడు చంద్రశేఖరునకనేకవిధంబులఁగొనియాడి వెండియు
ఖండితానేక దుర్జయుఁడగునయ్యర్జునుఁడు దేవరాజప్రార్థితుఁడై వేల్పు
లకు నిరంతరశత్రువు లగునివాతకవచులను దానవులను గాలకేయు
లను దైత్యులను సంహరించి యమరవంద్యుఁడై యింద్రునియాహ్వాన
మున వాకలోకమున కరిగి యింద్రునిభక్తిచింతామణీపీఠంబునఁ
గూర్చుండెను. పాండునందనులయశంబు మజ్జగంబుల వ్యాపించెను.
ఎట్టులు మిక్కిలి సుకుమారులగుపాండునందనులును నాదిగర్భేశ్వరియ
గు యాజ్ఞసేనియు నారచీఁజులుగట్టి దుంపలుఁగాయలుతిని యాకు
టిండ్లఁ గాపురముండి నదీతోయంబులం ద్రాగువు మృగములు కొం

డలు దమకు సహాయంబుగా నట్టడవుల నిట్టి వనరానికట్టి డుములు వడుచుండ దుష్ప్రారంభనిరతుఁడైన దుర్యోధనుఁడు వన వాసఖిన్నులైన పాండవులకుఁ దన మహైశ్వర్యంబుఁ జూపి పరిహసించి పరిభవింపవలయు నని సంకల్పించి వనములనున్న పశువులకు బెబ్బులి మొదలగు మెకంబులవలనఁ బీడ గల్గుచున్న దను వంకఁబెట్టి దుశ్శాసనాది సోదరశతంబును రాధేయాదిమిత్రవర్గంబును సింధుగాంధార రాజప్రముఖ బంధుగణమును భానుమతీపరిభృతిశుద్ధాంతకాంతాజనమును నటవిటగాయకవైణికవిదూషకాదులును చతురంగబలంబులును గొలువ ఘోషయాత్రకుఁ బయనమై యడవులు కొండలు గడచి పాండవులు వాసముచేయు ద్వైతవనమునకు సమీప మున దానును విడిసెను. సుయోధనునిసోదరు లచ్చట సరిగనుండక గంధర్వులసరోవరంబు గలఁచి వారలతోఁ గయ్యమునకుఁగాలుద్రువ్వి వారలచేఁ బోరున నోడింపఁబడి బంధింపఁబడిరి. దుర్యోధనుఁడు నమ్మిన చెలికాఁడును వీరుఁడును నగుకర్ణుఁడు కదనంబు విడిచి పలాయితుఁడయ్యెను. రాజరా జగుదుర్యోధనుండును గంధర్వులచేఁ జిక్కె. అపుడు సేయునది లేక కౌరవులపరిచారకులు మహోదారచిత్తుఁడగు యుధిష్ఠిరుఁడె శరణం బని యాతనిపాలికిం జని కౌరవనాథునకు జరిగిన పరాభవంబు దెలిపి రక్షింపుఁ డనిప్రార్థించిరి. అపకారికి నుపకారము సేయుటయే పరమధర్మ మని దనయాచరణముచేత లోకమునకు నీతి నేర్పునట్టియామహాత్ముఁడు యుధిష్ఠిరుఁడు ప్రాణత్యాగ నెమ్మనమునఁ దలఁపక సుయోధనుండును సోదరుండె యని ధర్మమతి నిజసోదరులఁ బార్థివకోదరులఁబిలిచి గంధర్వులఁ గెలిచి కౌరవులకు బంధమోక్షణము సేయునది యనియానతిచ్చెను. వీరకాంచనమాలికార్యము గంధర్వులు తీర్చిరి. దుర్యోధనుఁ డింతతీవ్రాపమానము నొందియు సమ్మసన్నాహంబు లేకయే క్షత్రియబలక్షయంబుగాఁ బంధునాశ్రయ

లేకయె యశస్సిమంబున మహీరాజ్యంబు మనకుఁ జేకూరు. మనమిప్పు డూరకుండినం జాలుఁగావున తమియించి మమ్మాపనియందు నియోగింపకు" మని భీమార్జును లిరువురు వేఁడుకొన్నను వారి వేఁడికోలు తోసిపుచ్చి ధర్మనిష్ఠితమనస్కుఁడగుయుధిష్ఠిరుఁడు వారి కిట్లనియె. "తమ్ములారా! దుర్యోధనుఁడు దురాచరణుఁడైనను నాకుఁ దమ్ముఁడే. కావున నవశ్యము రక్షణీయుఁడు. అది యటుండనిండు. కౌరవులకు మనకు వైరములు కలిగినప్పుడు మన మైమగుర మన్నదమ్ములము. మన మేవురము వేఱు. వారు నూర్గు రన్నదమ్ములు; వారు నూఱుగురు వేఱు. తప్పనప్పుడు మనలో మనము పోరాటము సల్పి గొనవచ్చును. కాని పదుఁ డైత్తివచ్చినప్పుడు మనము నూటయేవుర మన్నదమ్ములము. అందు నేను జ్యేష్ఠుఁడనుగావునఁ గనిష్ఠులండఱు నాకుఁ గావఁదగినవారు. కావున మీ రవశ్యము పోయి వారిం జెఱి నుండి విడిపింపుఁడు. మీ రిమ్మ్యకొన రేని యిదె నేనే పోవుదు" నని రోసంబుగదుర బల్కుటయు భీమార్జునులు గదాగాండీవపాణులై గంధర్వులమీఁదికిఁజని వారితోఁ ఘోరసంగ్రామంబుగావించి సుయోధనాదులను విడిపించిరి. ఆహాహా! యుధిష్ఠిరునివంటి మహాత్మోదారశీలుఁడు ధర్మపరాయణుఁడు శరణాగతవత్సలుఁడు మఱియొకండు గలఁడె? అన్యోన్యసంహారంబు జేసికొనునంతటి తీవ్రక్రోధంబులు మనంబులలో నున్నసమయంబున సైతము నెపములు సెప్పక నేరము లెన్నక ప్రీతిఁతప్పులెంచి దెప్పక యాజన్మశత్రుఁడయిన దురాచారునకు మహోపకారంబు చేసిన మహామహుఁడు ధర్మరాజుదక్క మఱియొక్కఁడుంటుట యరిది. ఈవిధంబునఁ బుబువెత్తలం గుడిచి పాండవేయులు వనవాసం బెట్టెటో గడపి సమయపరికార మజ్ఞాతవాసంబు జేయనలసి యే దేశంబున నేవేషంబుల నేవృత్తుల నవలంబించి యూళ్ళియుఁచి యుండఁదగునని పెద్దయుంబొద్దు విచారించి యెట్టకేలకు మత్స్యవిష

యఁబున విరాటునిగొలిచి యజ్ఞాతవాసదీక్ష గడుపవలయు ననినిశ్చ
యించిరి. ధర్మనందనుఁ డెల్లవిభవములబాసి సన్యాసివేషము ధరియిం
చి కంకభట్టనుపేరు పెట్టుకొని విరటునకు వినోదము లగుకథలు సె
ప్పుచు ధర్మము లుపదేశించుచుఁ గొలిచియుండుటకొడంబడియె. భీమ
సేనుఁడు పాకశాస్త్రకుశలుఁ డగుటంజేసి వలలుఁ డనునామధేయము ధ
రించి విరటునియింట వంటలవాఁడయి యుండఁదలఁచెను. పాండవమ
ధ్యముఁడు వేడిరూపు గైకొని బృహన్నలాఖ్యను విరటుని యంతిపు
రమునఁ గాంతాజనములకు నృత్యవిద్య నేర్పుటకు నిశ్చయించెను. న
కులుఁడు దామగ్రంథి యనునాహ్వాయముఁ దాల్చి విరటునియింట
నశ్వశిక్షకుఁడై యయ్యెను గడుపఁదలంచెను. సహదేవుఁడు తంత్రీపా
లుఁ డను సమాఖ్యఁబూని మత్స్యనాయకుని గోవులపరిపాలకుఁడయి
యుండ సంకల్పించెను. ద్రుపదరాజపుత్రిక విరటునిదేవియగు సుధే
ష్ణను సైరంధ్రీరూపమునఁ గొలిచి యామెకుఁ బూలదండలు గ్రుచ్చి
యిచ్చియు మంచిగంధంబు తీసి పూసియు మేనఁ దొడవులు దొడి
గియు జడ లల్లియు వలువ లందిచ్చియు నుపచారములుచేసి మాలిని
యన పేరు పెట్టికొని జాగరూకతతోఁ బొద్దులుబుచ్చ నెంచెను. అవి
యెల్ల వారివారి కుచితము లగువృత్తు లగుటంజేసి యుధిష్ఠిరుఁడు స
మ్మతించి తాన సన్యాసిరూపము దాల్చి తక్కినవారిని వారివారికిం
బోలినవేషములఁ దాల్పుఁ డనియానతిచ్చెను. వారట్లు చేసినపిదప గ
దాగాండీవాదు లగుమహాయుధములను శవాకారముగఁ గట్టి జమ్మిచె
ట్టుపయిఁబెట్టి యొకరుపోయినదారి నొకరుబోక వేఱువేఱు తోవల
లఁ లఁ
విరాటనగరంబునకరిగి యాపేనికొలువున వారెల్లఁ గుదిరిరి. కగకట!
యీసంకటముల కన్నిటికి జూదము కారణముగదా? ధ్యాతక్రీడా
పరాయణుఁడగుటంజేసికాదే విశ్వవిశ్వంభరా సంరక్షకుఁడగు మహీప
తి మహాయతి యగుటయు మహాబలపర్వతుఁ డగు భీమసేకుని వంటి

వాఁడు వంటవాఁడగుటయు ధనుర్ధరులలో నగ్రిగణ్యుఁ డగు స్త్రీ డి పే డి య గు ట యు వి శ్వ ర క్షు కుఁ డ గు న కు లు డశ్వ శిక్షకుఁ డగుటయుఁ బూజనీయుఁ డగు సహదేవునివంటి భూపాల కుఁడు గోపాలకుఁ డగుటయు నారీశిరోరత్న మగు ద్రౌపది వంటి పురంధ్రి సైరంధ్రి యగుటయు సంప్రాప్తించె. మందభాగ్యులు నట్ట డవుల నున్నను నగరంబులనున్నను నిడుములు తప్పవు. ఆపండ్రెండు నెల లెట్లో కన్నులుమూసుకొని వారు పరులకుం దెలియకుండ గడు పదలంచుకొనియుండ వారికిఁ గొన్ని యిక్కట్టు లక్కడ గూడ గలి గెను. విరటునిమఱఁది యగు కీచకుఁడు మహాసత్వసంపన్నుఁడై సింహ బలుఁ డీను బిరుదమును దాల్చి తన భావం గొలిచియుండెను. అతఁ డొకనాఁడు తోఁబుట్టు వగు సుధేష్ణం గనఁబోయి యామెమందిరమునఁ బూవులుగ్రిచ్చుచున్న ద్రౌపదినిఁజూచి యామెపై వలపునిలిపి యా మెం దన యంతిపురమునకు రమ్మని కోరెను. ఆవార్త యామెరహ స్యముగ భీమసేనున కెఱిగింప నతఁడు కీచకుని వానికిబాసటయై వచ్చి న వానినూర్వురుతమ్ములనుజంపి ద్రౌపది యాక్షం బాపెను. దుష్ట వర్తనంబుగలవారి కెన్నటికయిన దుర్మరణము గలుగకపోదు. అట దుర్యోధనుఁడు పాండవులు వనవాసముచేయు పండ్రెండు సత్సరము లుతానే భూమండలమంతయు నేకచ్ఛత్రముగ నేలి పదుమూడవయే ట గాంతేయు లేదేశమున నజ్ఞాతవాసము చేయుచున్నవారో దెలిసి కొని మొదట జేసికొన్న సమయమునఁ బట్టి మరల ద్వాదశాబ్ద ములు కాంతారవాసమును నేకాబ్ద మజ్ఞాతవాసమును వారిచే జేయిం పవలెనని తలపెట్టి వా రెంచుచున్నవారో కనుఁగొని రమ్మని వేగు లవాండ్రి బెక్కండ్రిఁ నానాదేశముల కంపె. వారు పాండవులజాడ లు తెలియజాలక మరలివచ్చిరి. దుర్యోధనప్రేరితుఁడయి జగజ్జెట్టి య గు మల్లుఁడొకఁడు నానారాజసభల కరిగి వారివారి సభలలో నున్నమ

ల్లుర నెల్లర గెల్చి విరటుని కొల్వుకూటమున కరిగి యతని యాస్థాన మునమున్న మల్లురఁ దనతోఁ గయ్యమునకు రమ్మని బిలిచిన విరటుఁడు వలలునింబంప నతనిచేత నిర్జితుఁడయ్యెను. ఆమల్లుని జయించినవాడు భీమసేనుఁ డయియుండునాయని యనుమానించి సుయోధనుఁడు వాని యుదంతము ,సాంతముగ నెఱిఁగి రమ్మని యొక్కవేగులవానిం బనిచి యతఁ డెప్పుడువచ్చునా యని వానిరాకకయి ప్రతీక్షించుచుండెను.

ద్వితీయప్రకరణము.

అంత నొక్కనాఁడు దుర్యోధనుఁడు భీష్మ బాహ్లీక సోమదత్త భూరిశ్రవః పరిముఖ కురువృద్ధులును కృప ద్రోణాశ్వత్థామ పరిముఖ గురుజనంబులును దుశ్శాసనదుర్మర్షణాది సోదరవర్గంబును శకునిజయద్రథ పరిముఖ బంధుగణంబును రాధేయాదిమిత్రివర్గంబును గొలువ "హే కురుకుల కమలాకరప్రభాకరా! దిగ్దంతిదంతవిశ్రాంత యశోవిశాల! జయజయ!" యని వందిమాగధులు కైవారములుసేయ నిండోలగంబుండె. అప్పుడు దౌవారికుఁ డరుదెంచి వినయంబు మెఱయఁ జేతులు మొగిడ్చి సుయోధనునికెట్టెదుట నిలిచి "దేవా! బదరికాశ్రమ మఁట.మునియట. పేరు చారాయణుఁడట. దేవరసందర్శనార్థము వచ్చియున్నవాఁడఁట. ముదలయయ్యెనేని యాజడదారింగొని తెత్తు" నని విన్నవించెను. విన్నవించుటయు రాజరాజు తత్క్షణంబ వానిం బ్రివేశపెట్టు మని యానతిచ్చుటయు దౌవారికుఁడు సత్వరంబ ద్వారంబుకడ కరిగి యాతాపసినివెంటఁబెట్టుకొని యేనికడకరిగి "యదె దుర్యోధనమహారా" జని యావలకుం బోయెను. రారాజు వానిం

గని గద్దియమీఁదనుండియె కేలు మొగిడ్చి యుచితాసనంబు వెట్టించి యందుఁ గూర్చుండఁ బనిచి మెల్లననిట్లనియె. "దేవా! మీరెందుండి యిందులకు విజయము చేసితిరి. మీచరణారవిందరజంబున మాస భాభవనమును బావనముఁ జేయుటకుఁ గారణ మేమి? నాతో మీ కుంగలకార్యమెద్ది" యనియడిగెను. అడుగుటయు లేతనవ్వు చేత మొగ మించుకవికసింప నతఁడిట్లనియె. "సుయోధనా! మహీమండలం బేకచ్ఛత్రింబుగా నేలుచున్న రాజరాజు దర్శనముఁ జేయుటకై వచ్చి తిని. భీష్మని భుజాబలంబును విదురుని బుద్ధిబలంబును గౌరవసామ్రా జ్యలక్ష్మికిఁ బెట్టనికోట లై శత్రిసర్గమము లై యుండ నీవు భూమండ లాఖండలుండ వై యఖిలసౌఖ్యంబు లవ్వారిగ ననుభవించుచుటివి. నీ కేకొఱంతయు లేదు. ఐనను నిర్హేతుకజాయమాన కృపావిశేషం బునఁ గొన్ని లోకోత్తరధర్మంబులు నీకుపదేశింప మేమిట వచ్చితి మి. అవి యాలకించుటకు నీకును నీపార్శ్వమిత్రు లగురాధేయాదుల కునిచ్చగలదేని మీకు రహస్యంబున నవి యుపదేశింపఁగలవాఁడ. మాయుపదేశంబులు మీకుఁ బరమశ్రేయోదాయకంబులు. అడవు లలో ముక్కు మూసికొని పరమతపోనిరూఢు లై యుండవలసినమునిజనంబులకు పుడమిఱేఁడులగొడవ లెందుల కని మీరందు రేమో! మాకీగొడవల వలనం బ్రియోజనంబులులేవు. మేము గజంబులఁ గోరము. హయవ్రజంబులఁ గోరము. హారంబులపేక్షింపము. అగ్రహారంబులపేక్షింపము. ధనంబు లక్కరలేదు. సాధనంబులక్కఱ లేదు. నీవారమున్టింపచులమైకుక్షింభరణము జేసికొని కాలము గడుపఁగలము. ఐననుమేఘుంబు లయాచితంబు లై వసుంధరందడుపును. ఎవ్వరు వేఁడకున్నను వ్రాకులు పండ్లనొసంగును. అట్లై మముబోటివా నులు సయిత మొరులు ప్రార్థింపక యుపదేశంబున కర్హులగు వారికి ధర్మోపదేశంబులు స్వయముగఁ జేయుచుందురు. అదికారణంబుగ

మేమిటవచ్చితిమి. ఈ రేయినీయంతపురికి వచ్చి నీవును నీప్రాణమిత్రుఁ డగుమిత్రిపుత్త్రుఁడును నీగారాబుసైదోడగు దుస్సహసేనుడును నీమేన మామయగు సౌబలుఁడును నీసమక్షంబున నుండ నేజేయవలసినయుప దేశంబులు చేసెద" ననియూరకుండుటయు ధార్త రాష్ట్రుఁడు వాని పంక తెప్పవాల్పక యించుకచూచి "యట్లె యగుఁగాక. ఈ రేయి పెందలకడ మీరు నాసగరునకు దయసేయుఁ" డని సేవకు నొక్కని బిలిచి "యోరీ! ఈమహాత్ముని దోడ్కొనిపోయి బ్రహ్మమఠంబున విడియించి వాని కభీష్టములగు సమస్తపదార్థంబులు సమకూర్పు" మని యానతిచ్చెను. మఱునియుఁ గొలువువిడిచి యాసేవకునివెంట జని యెను. బదరికావనవాసి యగు మహామునియేమినిమిత్తమునని త్తతి నిక్కురురాజసభ నలంకరించి యుండునని సభాసదు లెవరికి దోచిన పోలిక వారు కారణంబుల నరసిరి, కాని యిదమిద్ధమని నిర్ణయింపఁ జాలరైరి. దుష్టచతుష్టయంబని పేరువడిన దుర్యోధన దుశ్శాసన కర్ణ సౌబలులను దలవాచునట్లు చీవాట్లు పెట్టుటకై యమాత్యుని యరు దెంచె నని కొందఱు బదరికాశ్రమతాపసు లంద ఱప్పనికై వీనిబంపి యుందు రనికొందఱుగుసగుసలువోవఁజొచ్చిరి.అప్పుడుసాయంకాలము కావచ్చెను. సంధ్యా సమయసముచిత కృత్యములఁ దీర్చుటకై గాం గేయపరిముఖకురువృద్ధులును భారద్వాజ శారద్వతప్రముఖు లగువైది కులును గొలువు విడిచిచనిరి.

అంతట భాస్కరుఁ డస్తమించెను. అంధకారంబు నలుడెసల నావరించెను. ధార్త రాష్ట్రులు బంధుమిత్రిసహితులై కడుసుఖం బున విందు లారగించిరి. సుయోధనుఁడు రాధేయసౌబలదుశ్శాసను లం గూడి చారాయణునిరాక కెదురుచూచుచు నొక్కగదిలోఁ గూరుచుండెను, అప్పుడంతఃపురపరిచారకుఁ డొక్కఁడరుదెంచి "దేవా మనకురంగకుఁడు వచ్చియున్నవాఁడు. ఇప్పుడే దేవరవారిదర్శనము

నేయఁ గోరుచున్నవాఁ" డని విన్నవించెను. "ఏమీ! కురంగకుఁడా నేను వాని నంపి యొక్కమాసమైన గాలేదు. వీనిపాదము లయోమయములు గాఁబోలు! ఇంతసత్వరంబ వచ్చునవి నే నెన్నఁడుఁ దలంపలేదు. రానిమ్మ." అని సుయోధనుఁ డానతిచ్చెను. అంతఁ బరిచారకుఁడు ద్వారముకడకరిగి కురంగకుఁ డనవెంటఁ బెట్టుకొని మహారాజునెదుటికిఁ గొనిపోయి వాని నక్కడనిలిపి తాను మరల ద్వారపాలనంబున కరిగెను. కురంగకుఁడు నేల జాఁగిలంబడి ముందుగా రాజరాజునకు సాష్టాంగ దండపరిణామ మాచరించి యనంతరమున కర్ణసౌబలయువరాజులకు వేఱువేఱుగా జోహారు లొనర్చి ముకుళితహస్తుఁడై యెట్టయెదుట నిలువంబడియెను. అప్పుడు రాజరాజు వాని మొగముంజూచి "కురంగకా! నేను నిన్ననిపి నెలయైనను గాలేదు. నీ కాళ్ళు కట్టివో యినుపవో యై యుండవలయును. గాని యెల్లరపాదములవలె నస్థిమాంసరక్తమేదోమయములుగా వని తోచుచున్నది. అట్లె కాకున్న నెక్కడి మత్స్యదేశ మెక్కడిహాస్తిపురము ఏతెఱంగున నింతయల్పకాలంబున నచ్చటికరిగి మరల రాగలిగితివిఁ మత్స్యవిషయంబున కరుగక యెచ్చటనో నిన్నాళ్ళుదాగియుండి యేమో కల్లబొల్లిపలుకులు నాతో జెప్పునట్టివాఁడవు నీవు కావని నీపూర్వచరిత్రము చెప్పుచున్నది. నీవింతవేగంబున నెట్లు రాఁగలిగితివో ముందుగా వినఁ గుతూహల మగుచున్నది. అది ముందు విన్నవించి పాండురాజకుమారులవృత్తాంత మవ్వల విన్నవింపవచ్చు, కాని యీ రేయి నీవృత్తాంతము వినుటకు మా కవకాశము లేదు. బదరికాశ్రమవాసి యగు మహర్షి యొక్కరుండు నాదర్శనంబున కిప్పుడె వచ్చు. అతనితో మేము రహస్యముగఁ గొండొకని విచారింపవలయు. కావున నీ వీరేయి నిలయంబున కటగి నిరంతరపరిత్రాణంబుల నలసిన నీయంగకంబులకు విశ్రమ మొసంగుము. "శరీరమాద్యం ఖలుధర్మసాధన"

మ్మనుమాట వినియుందువుగద! అదియునుఁ గాక నీవియోగంబున దు
ఃఖాక్రాంతమైన యాలుబిడ్డలను గన్నులారఁ గని వారుచేయునుపచారంబుల
శ్రీమ వాపికొని యెల్లి నన్ను జూడరమ్మ్ల పొ మ్మని యానతిచ్చి
నను గురంగకుఁడు రాజసమత్కుము వాసి పోవక యేదియో విన్నవింప
నుంకించి సందేహాయత్తచిత్తుఁడై యున్న వాఁడపోలె నిల్చియుండెను.
అదిగనిగాంధారేయాగ్రజుఁ డిట్లనియె. కురంగకా నిన్ను జూడ నీవెద్ది
యోవిశేషవిషయము మాతోవిన్నవింపవలయు నని తలంచుచున్నట్లు
కానబడుచున్నది. నీతలపు నీముఖదర్శనంబుననించుకగానంబడియెడు
పాండురాజకుమారులవృత్తాంత మటుండనిచ్చి మాకువిన్నవింపవల
సిన విశేషవిషయములుండినపక్షమున వానిని సంగ్రహముగ నెఱిఁగిం
పుము. కాలయాపనము సేయకుము. తాపసుఁడువచ్చుసమయమైనది.
అనవుడుగురంగకుఁడు కుసరాజుపాదములపయింబడి దేవా నన్నురక్షిం
పవలయు నేను గొప్పతప్పు గావించితిని. అతప్పుసైరించి యేలినవారు
నన్నేలుకొనవలయు నని గడుంగడు వేడుకొనుచున్నాఁడను. చారా
యణుఁడు దేవరవారి సన్నిధికి రాఁడు, స్వామికార్యపరాయణు
డైనమీబంటే చారాయణుఁడు. మారువేసములు దాల్చిచిరపరిచితు
లనేని భ్రమపెట్టగల నాయద్వితీయపరితిభావిశేషంబు దేవరవారికిఁ
బ్రత్యక్షముగఁ జూపువేడుకచే నేనుమున్న పాండురాజకుమారసన్ని
ధానంబున కరుగునప్పుడు తాల్చినయాతాపసరూపమే మీయెదుటఁ
బ్రదర్శించినాఁడ. చిన్ననాఁటఁ బగటివేసములు గట్టి మాతండ్రితోఁ
గూడ దేశంబులుతిరిగి సంపాదించిన యనుభవము నాకీసమయమునన
కక్కఱకు వచ్చుచున్నది. మానవుఁడు జీవయాత్రజరుపుటకై యుచ్ఛవృ
త్తిచేయనీనీచవృత్తిచేయనీయేవృత్తి తానవలంబించునోయావృత్తియం
దగ్రగణ్యుఁడు కావలయును. ఇదియెనాసంకల్పము. దేవరవారికి
వందలకొలఁది చారులు గలరు. కాని యీవేగులవాండ్రిలోఁ

గురంగకుఁడే పరిథమగణ్యుఁడని వేరెన్నికఁగాంచుటకై కడుయత్నముచేసితిని. నా యత్నమునేఁడు సఫలమైనది. నావిద్య నేఁడు సార్థకమైనది. వేయేల! నాజన్మము చరితార్థమైనది. ఏలయనఁ నావేషభాషలచేత నూతనపురుషులను వంచించుటయొకపరిజ్ఞానగాదు. చిరకాలమునుండి నన్నును నాకంతమును నామాటనుజక్కఁగాఁ గావుఁ త్తెరింగిన దేవరవారిని సౌబలరాధేయు దుశ్శాసనులనుగూడ నేను భ్రమపెట్టఁగలుఁగుటచే నాప్రజ్ఞయనన్యసాధ్యంబని నేనిప్పుడుగరువతన మునుబూనఁదగినంతమేటినైతి నని నాకెంతో సంతోషము గలుగుచున్నది. కావున దేవరవారు పుత్రివాత్సల్యము నాపైనిలిపి నన్ను మన్నింపవలయునని మఱియొకసారి వేఁడుకొనుచున్నవాఁడ" అనిపాదములువిడిచి లేచినిలువంబడెను. ఆవృత్తాంతమువిని దుర్యోధనుఁడు మిక్కిలివిస్మితుఁడై "యేమీ! నీవేచారాయణుఁడవా. ఎన్నియేండ్లనుండియో నిన్నెఱిఁగియునిన్నానవాలు పట్టజాలకపోతినే. మిత్రుఁడా కర్ణుఁడా ఏమియీాకురంగకుని పరిజ్ఞావిశేషము. మనలోనొక్కఁడైన వీనింబోల్పలేకపోయెనే. చారాయణుఁడు నిజముగా మహర్షియనుకొంటిమే" యనిపలుకరాధేయుఁడు "మిత్రీమా! పట్టపగలు రచ్చలోనె మనముగుర్తింపఁజాలమైతిమి. నడికిరేయి దీపాలవెలుగునవీని నానవాలు పట్టగలుగుదుమా, ఇట్టియద్భుతపరిజ్ఞావిశేషము గలకురంగకునకు నీవుచారశిఖామణియనిబిరుదునీయఁదగు" ననినుడివెను. ఎట్టిబిరుదులకైన వీఁడుతగినవాఁడెయనిదుశ్శాసనుఁడు వచియించెను. ఇట్టివేగులుమఱిపదుగురు మనపనిలో నుందురేని దిగంతవృత్తాంతములనేని మనము కరతలామలకముగ నెఱుంగవచ్చునని శకుని వక్కాణించెను. ఓరీ! నేడునీకు నేనుచారశిఖామణియని బిరుదు నొసంగినాఁడ. ఆపేరనీవు బరగుదువు గాక" యని రాజరాజు వానికి ముక్తహారమొకటి పారితోషిక మిచ్చి వానింగౌరవించెను. మొదటినుండియు దేవరవారికరుణచేతనె బెరిగినాఁడ

ను. ఈశరీరమె దేవరవారిది. అనిభయభక్తిసంభ్రమంబులు గదురగ రంగకుఁడు పలికెను.అప్పుడు కౌరవేందుఁడు వానితో నిట్లనియె."కురంగకా! అట్లయిన నీవు హస్తిపురంబువిడుచుటయాదిగా నేఁడు నన్ను సందర్శించు వఱకు నేమిజరిగినదో నదియెల్ల నాకు సవిస్తరముగవిన్నవింపుము. నీవార్తలు వినుటకై మాచిత్తములు మిక్కిలి తత్తఱపడుచున్నవి."

అనుటయుఁ జారాయణుఁడిట్లు విన్నవించెను. "దేవా! అవధరింపుము. నేను దేవరవారికొలువులో నుండఁగా నన్ను భీమార్జునసకులసహదేవులు పలుమారు చూచియుండుటంజేసి నానిజరూపంబుతో నేనువిరాటునిపురి కతిగినమెడలవారక్కడనుండిన పట్టుమున నన్నుగుర్తింతురేమోయనుభయమున నానామధేయరూపధేయాదులెవ్వరికిందెలియకుండ వ్రేలుజడలు బిసుగడ్డములు మట్టిపాలతోఁ బగటివేసగాండ్రుతగిలించుకొన్న తెఱఁగుననేనుందగిలించుకొని మేన నెడమించుకయు లేనట్లు బూదిపూసికొని నారవలువ గట్టుకొని జపమాలగేలఁ గీలించి నారాయణస్మరణము జేసికొనుచు విరటునికొలువుకూటమున కరిగితిని. నన్నుదవ్వుదవ్వులఁజూచి విరటుఁడు తద్దయు బత్తిగదురగద్దియనుండి లేచెను. అతనితో దనసభాస్తారు లందఱు లేచి నిలువంబడిరి. ఱేఁడు నాకెదురుగ వచ్చె. రేనితోడ మంత్రిపురోహిత ప్రముఖులును నాకుబ్రత్యుత్థానమునలిపిరి. రేనియానతినతనిపురోహితుఁడునాకర్ఘ్యపాద్యాదులొసఁగిగౌరవించెను. ద్వైపాయనప్రముఖమహర్షులు మీాసమునకు వచ్చునప్పుడు దేవరవారు వారికెంతబత్తిసేయుదురో యెంత గౌరవంబు సల్పుదురో యెంతవినయంబుజూపుదురో విరాటుఁడు నాకును నంతబత్తియు నంతగౌరవంబునంతవినయంబుజూపె. పొట్టపొడిచిన నచ్చరంబు లేనివాఁడనయ్యు మున్ను మీాసన్నిధానంబున మహర్షులుచేసెడిమహోపన్యాసము లప్పుడప్పుడు విని నాబుగెంగిలి ముక్కలు

నేర్చినవాఁడగుటఁదత్కాలోచితసంభాషణంబులు సముచితముగ జరిపి యితఁడుపండితశిరోమణి యని వాఁడంద అనుకొనునట్లు నటియించితిని. నన్నుచితాసనాసీనుం జేసినపిదప విరాటుఁడు నన్నుంజూచి చేతులు మోడ్చి "మహానుభావా! మీనామధేయాదు లెరుంగజాలనందుకుమ న్మ్నితుమింపదగును. దేవరవారెందుండివచ్చిరో యేమికారణంబున మమ్మధన్యులంజేయనెంచిరో మాకెఱిగింపవలెనని వేఁడుచున్నాను. 'ఊరకరారు మహాత్ము' లన్నమాట నిక్కము. కావున మిమ్మిక్కడకి దోడితెచ్చినకార్యమెఱుంగఁగోరుచున్నాఁడను." అని వేఁడుటయు నేనుమృదుమధురభాషణంబుల నిట్లంటి. "రాజా! మేముత్రిలోకసంచారులము. తపోధనుల మనుమాటమాజడలు మాగడ్డములు మాబిరుసుమేనులు మాస్పటికాక్షసూత్రములు నోరులేకయె మీకు జెప్పుచున్నవి. నాకు నీవలననే పరియోజనంబునులేదు. కమండలమె గాని భూమండలము మాకక్కఱ లేదు. దండముతెగాని వేదండములతోఁ బనిలేదు. ధనంబులు జీవనసాధనంబులు మాకవశ్యములు కావు. వనంబులయందెగాని యుపవనంబులయందు మేము విహరింపము. వైరాగ్యముచేతనే మేమేమియుంగోరము. అది యటుండ జలాశనులమై పర్ణభక్షులమై కందమూలాహారులమై యూర్ధ్వబాహులమై జితేంద్రియులమై పంచాగ్నిమధ్యమునను మహావర్షంబులను నట్టనడిశీతకాలంబునను వేఁడికి వానకుఁజలికి జంకక యత్యుగ్రతపంబులుసేసి యింద్రాదిదేవతలను గడగడ వడంకించి ముజ్జగంబులనుభూతలూచిన మేము నిరంతరముఁ బరరాష్ట్రాక్రమణశీలులమై యన్యోన్యనిర్మూలనాసక్తులమై భోగైకపరాయణులమై పాపభీతియేకోశంబున లేక రాజనీతినెపంబున నీదోస మాదోసమనక యెల్లకలుషంబులఁ జేతులారఁజేయుచు నిరుపేదతనంబున సంసారసాగరము నీఁదలేక మిమ్మాశ్రయించుటకు వచ్చిన యనుజీవులకు ధనంబులిచ్చి చేయించుచు రూ

పంబులుగైకొన్న పాపంబులో యనునట్లు చరియించు రాజులయొద్దకు మేముప్రయోజనంబులుగలిగి వత్తుమా? మీవలన భూములుధనములు గైకొందుమా? మాకున్న భూములు మాకుఁజాలును. జీవించునంత కాల మరణ్యభూములు. చచ్చినపిదప శ్మశానభూములు. ఇవియెమా భూములు. సింగంపుంగద్దియల బసిండిమిద్దియల మేడవాడలఁ గాపుర ముండునంతనె మీరుమహామహులరుగారు. అక్రిమంబున విక్రిమం బులు నెరపి యన్యరాజన్యులజన్యరంగముల నొడిచి వారి యూళ్ళులు బొక్కసంబులు గొల్లఁగొని కాంచనకిరీటంబులుతారహారములు చీని చీనాంబరములు తాల్చినంతనె మీరులోకవంద్యులుకారు. ఎప్పటికిని రాజులు రాజులె; మునులు మునులె. మేము భూలోకంబునంగల రా జులందఱనుజూచి యేరాజులదేశంబులు సుభిక్షంబులై యున్నవో యే తెనిం జూచుకొని ప్రకృతిజనములు తలిదండ్రులమఱచి బంధుమిత్రు ల మఱచి సుఖించుచున్నారో యెవ్వరిపాలనంబు పండువెన్నెలఁబోలె కువలయానందంబు గల్గించి చల్లఁదనంబు నిచ్చుచున్నదో యేమహీ పాలుఁడు శిష్టరక్షణదుష్టశిక్షణచరుఁడై జగద్వినుతుఁడగుచున్న వాఁ డో వెయ్యేల! యెవఁడు రాజశబ్దమునకర్హుఁడైయున్నవాఁడో తెలిసి కొనఁగోరి యెల్ల దేశంబులఁదిరిగితి. కురుదేశంబునకరిగినాఁడ. సుయో ధనుపరిపాలనంబుఁ జూచినాఁడ. అతనిపాలనంబు నాకంత నచ్చలేదు. తొల్లి యుధిష్ఠిరునిపరిపాలనంబు సర్వవిధంబులఁ బ్రశంసనీయం బని వినుచున్నాఁడగాని యదియిప్పుడు కథావశేషమైయున్నదిగాన నప్ర స్తుతము. మఱియు మగధమధ్యమాళవదేశంబులను సింధుచేది దేశం బులను గనినాఁడ. కురుదేశపరిపాలనమె నాకంత నచ్చనప్పుడు తక్కి న రాజులపాలనంబులు రుచించునా? మీపీఁడ గొన్నిదినము లుండి పోయెద"నని నేనుపలుకుటయు మత్స్యనాయకుఁడు మీచిత్తమువచ్చి నంత కాలముండుఁడని సవినయంబుగఁ బలికె. నే నాతనియింటఁ బది

దినములుంటి. మహానసములు కొలువుకూటములు నర్తనశాలలు పాఠ
శాలలు లాయములు గోష్ఠములు మఠములు దేవాలయనములు పరిమ
దావనములు మున్నగుతావులెల్లఁ జక్కఁగఁ బరిశీలించితి. పాండునం
నులజాడ నాకెందుఁగనరాఁడయ్యె. కాని యొక్కవిశేషంబు పొడకట్టి
తి. అది విన్నవించెద. అందేదైన గ్రాహ్యమగువిషయమున్న దేవర
వారు గ్రహింపఁదగు. పిరటునిఁటి వంటలవాఁడు దీర్ఘకాయుఁడు, ఆజా
నుబాహుఁడు, మహాబలసంపన్నుఁడు, పాకశాస్త్రకుశలుఁడు వాఁడు
భీమసేనుఁడని స్పష్టముగఁ జెప్పఁజాలఁగాని దేవరవారుపంపినమల్లుఁడు
వానిచే నిర్జింపఁబడుటచేతను ననన్యసాధ్యుఁడగు సింహబలుని సోనుజ
ముగ నెవ్వఁడో విరటునివీట జంపుటచేతను మల్లుంగెలిచినవాఁడును గీచ
కుని గీటడంచినవాఁడు భీముఁడై యుండునాయన యనుమానము పొడ
ముచున్నది,కంటికి గనబడుచున్న పొగనుబట్టి కనబకడపోయిననులోన
నిప్పున్నదని మనమూహించునట్లె యీకార్యంబులంబట్టి మహాబలు
డెవ్వఁడో యవ్వీట నున్నవాఁడనియు నతఁడు భీముఁడెయై యుండవలయు
ననియు మన మూహింపవచ్చును. అదియునుగాక యవ్విరటునికొల్వు
న నొక్కసన్యాసి కలఁడు. అతనిపేరు కంకుభట్టు. అబ్బబ్బ! అతనిప్రజ్ఞ
నేమని వర్ణింతు. వేదముగాదు వేదాంతముగాదు శాస్త్రములుగావు
పురాణములుగావు వానికి రానివిద్యలులేవు. వానికడుపు విద్దెలగని.
నామాటలంబట్టి నేనేమోవేదవేదాంగవేదినని భ్రమపడి నన్నుబ్రహ్మ
ముపిషయమున నతఁడు కొన్నిపశ్నలడిగెను. ‘మానమే భూషణము
మూఢమానవున’కన్నట్లు నేనోవంకలుగల్పించి వారితోవాదముతప్పిం
చుకొని పరువునిలుపుకొంటి. అతఁడెవ్వఁడో తెలిసినదికాదు. అతనిపూ
ర్వవృత్తాంత మెఱిగినవా రెవ్వరులేరు. అతఁడెవఁడో యరయవలయు.
అతఁడు పరిచ్ఛన్నరూపమునన్నవాఁడుగాని నిజమైనసన్యాసి కాఁడు.
మహీమండలమునంతయు పరిపాలింపఁదగిన శుభలక్షణము లాతనికడ

గలవు. అతడేల సన్యసింపవలసెనో తెలియదు. అతఁడు విరటునకు ధర్మాధర్మములు కార్యాకార్యములు దెలియఁజెప్పుచుండు. అతఁడున్నం తసేపు సభకళకళలాడుచుండును. అతఁడుయుధిష్ఠిరుడై యుండునాయని నాకు గట్టియనుమానము కలదు. ఇవియే నా యెఱిగిన విషయములు. మీవి దేవరచిత్తము. అని యూరకుండెను. అనవుడు దుర్యోధనుడు ఁకురంగకా! నీబుద్ధిసూక్ష్మతకు మెచ్చితి. వంటవాడు భీముడై యుండవచ్చు. సన్యాసి యుధిష్ఠిరుఁడగునో కాఁడో చెప్పఁజాల. ఐననరయవలయు. పాండవులు విరటునియింట నున్న యెడల మనము విరాటుని పసులం బట్టుదుమేని వారానరనాయకునకు సహాయులై తప్పకవత్తురు. వచ్చినప్పుఁడు మనము తప్పక గుర్తించిమరల వారిని బంధ్రించుసంవత్సరములు వనవాసమునకు నొకయేఁడజ్ఞాతవాసమునకుఁ బంపఁగలము. పంపి మరల భూమండలమంతయు మేమ యేకాతపత్రముగఁబాలింపఁగలము. దళంబులుగూర్చుకొనక వ్యూహంబులు పన్నక కదనంబు సేయకయశ్రమమున రాజ్యంబు మరల నాయధీనము జేసికొందు. మిత్రుఁడా! కర్ణుడ! మామా! శకుని! తమ్ముఁడా! దుశ్శాసన! మీకందఱికిది సమ్మతంబె" యని పలుకుటయు రాధేయుఁడు "దేవా! నీవంటిబుద్ధిమంతు లీనాఁటిరాజులలో నెవ్వరుగలరు? నీచెప్పినచొప్పున మత్స్యభూపాలుని పసులంబట్టుట కర్తవ్యము. పుట్టలోనిపాములనాగస్వరంబుఁబట్టి వెలికి రావించినట్లు పరిచ్ఛన్నులైయున్న పాండవులను గోగ్రహణముచేత మనము వెలిపుచ్చఁగలము. తెగువఁజేసి గోరక్షణార్థము విన్వచ్చుఁడు వచ్చునేని సమరముఖమున గాఢనిలీముఖములఁబఱిపి వాని నిందఱిలోకంబున కంపెద. అతఁడు చచ్చినఁ దక్కినపాండవులు చత్తురు. దానితో నెల్లపోరుదెగు" నని బీరంబులు పలికెను. ధర్మరాజు జూదపిరుఁడు. ఇప్పుడొకవేళ వారిని మనముగుర్తింప లేకపోయినను నజ్ఞాతవాసానంతరమున రాజ్యమిమ్మని వారువచ్చి

నప్పుడు మరల ధర్మరాజుచేత జూదమాడించి వాని నోడించి సర్వభ్ర
ష్టుని, జేయఁగలను. భయపడకుఁడు" అని శకునిపలికెను. "గోగ్రహణ
మె యవశ్యాచరణీయమని దుశ్శాసనుఁడు పలికెను.అంతటఁ గురంగకు
నకుఁ దగినబసదనంబులిచ్చి దుర్యోధనుఁడు రాధేయాదులకుఁ జెలవిచ్చి
తానభ్యంతరమందిరమున కరిగెను.

తృతీయ ప్రకరణము.

కడచినరాత్రి సుయోధనుఁడు సూతనందనపరిముఖులతో నట్లు
మంతనముండి కార్యంబు తెఱఁగు నిశ్చయించియు గాంగేయాదికురు
వృద్ధ జనంబులమతం బెఱుఁగఁగోరి మఱునాఁడు సభాభవనమునకు
వచ్చి నిండోలగముండి పాండవులజాడ నెఱుఁగుటకుఁ దగునుపాయం
బుల నెఱిగించువారు కలరేయని సభాస్తారుల నడిగెను. ఆపరిశ్నము
లకు భీష్మాం డిట్లనియె." పాండవు లెందున్నవారని యడుగ నక్కఱ
లేదు. పాండురాజకుమారులు పాంచాలరాజతనయంగూడి యేనాట
నుందు రానాట సస్యము లేపుగ పెరుగు. వసుంధరయన్న పేరు దనకు
సార్థకంబుగ బంగారుతీఁగెలు మొదలగు నెల్ల ధాన్యములు పండు. మృ
దవులుపిమకకయపాలిచ్చు.గోబ్రాహ్మణవృద్ధివిశేషముగనగు.పలుమాట
లేల? జను లేకొఱఁత లేక పాడిపంటలుగలిగి సిరిసంపదలుగలిగి సుఖం
బున మనుచుందురు. అట్టిదేశ మేదొ మీర యఱసికొనుఁడు. చారు
లతోఁ బనియేమి. దేశసంచారులతోఁ బనియేమి?" అని యాతఁ
డూరకుండ సుయోధనానుజుఁ డగు దుర్మర్షణుఁ డిట్లు వలెఁకను.
"ఇంతకుమున్ను మనవేగులవాండ్రు సకలదేశముల కరిగి పాండునంద

నులజూడ దెలియుటకై బహు ప్రయత్నములు సరిపిరి. వారిజూడ రవంతయుఁ దెలియలేదు. అడవులలో వారిడుములు గుడువలేక కృశించి చచ్చియుందురు. చచ్చినవారికొఱకై వెదకుట వెఱ్ఱిగాదె? పాండు నందనులు బ్రిదికి యున్నవారు. మనమోఁది కెన్నడో యెత్తివచ్చి తమ రాజ్యంబు తమకిమ్మని యెన్నడో యడుగుదురని మనలో మనమె యూహించుకొని వితర్కములు చేసికొని కానిపోని సిద్ధాంతములు గావించుకొని నిష్కారణముగ మననీడలు చూచుకొని భయపడు చున్నాము. ఇంక మీమనంబులనుండి భీతిఁ బాఱఁదోలి శాంతి నెలకొల్పుఁడు" అనవుడు కృపాచార్యుఁ డిట్లని యె "మహాత్ముఁడైన శాంతనవుఁడు పలికినపలుకులు నిక్కువంబులు పాండవేయులు వసియించు దేశంబు సకలసౌఖ్యభాజనంబై యుండు కావున నట్టిదేశ మరయుట కర్తవ్యం బగుఁగాని వారు గతించి రని యుదాసీనులమై యుండుట యుక్తంబు గాదు. అడవులలో నిడుమలు గుడువలేక చచ్చుటకు వారంత దుర్బలులు గారు. కిరాతుల చేత సింహశార్దూలాది మృగములుచేతఁ జిక్కి మడయుటకుఁ దేజోవిహీనులుగారు. పదునాలుగవయేఁట మనతోఁ గయ్యంబు సంభవించు నని యెఱిఁగి మున్ను తనను వరుఁడుఁడై యొసఁగిన గాండీవంబు నక్షయతూణీరంబులు చాలక పార్థుఁడు భక్తవత్సలుఁడగు చంద్రమౌళింగూర్చి తపంబొనర్చి వానియనుగ్రహంబు నకుఁ బాత్రమై పాశుపతమహాస్త్రముం బడసెను. అట్లు రాజ్యసంపాదనార్థము నానావిధ ప్రయత్నములు సల్పుచున్న బాండవులను మనము చులకతనంబునఁ జూచుట రాచపాడి కాదు." అనుటయు రాధేయుఁడు సుయోధనుం జూచి "రాజరాజ! గాంగేయుఁడు చెప్పిన యెల్లశుభలక్షణంబులు మత్స్యదేశంబునఁ బొడగట్టుచున్నవి. కావున మత్స్యదేశంబుపై విడిసి యాజేనిపసులం బట్టుట కర్తవ్యము.

పాండవు లచ్చట నుండిరా వారిని గుర్తించి మనోరథసిద్ధిం జేసికొన వచ్చు. లేకపోవుదురా విరటుని ధనంబులు గోధనంబులు చూరలాడి మనపాలితపగ దీర్చికొనవచ్చు." అని కొలువులో నున్నవారందఱుఁ డమతమ దోచినఁ తెఱఁగున బల్కుటయు రారాజు వారి యభి ప్రాయము లెల్లవిని యిట్లు లనియె. "పాండవులు విరాటునిపోలి నున్నవారనియె నేనును నమ్మిచున్నవాఁడ. సింహబలునకు వలపు గొల్పిన చక్కఁదనంపుటిక్క దుర్విషదపుత్తియై యుండనోపుఁగాని మఱియొకర్తగాదు. సింహబలునిఁ గడతేర్చిన మేటిమగఁడు వడముడి కావలయుఁ గాని మఱియొకండు కాఁజాలఁడు. సింహబలుఁ డన్యుల చేతఁ జావఁడు. వాఁడు జరాసంధతుల వికర్తముఁడు. పరిధనంబున జరాసంధు నిధనంబు నొందించిన బకమర్దనుఁడె కీచకునిపీచ మడఁచి యుండవలయుఁ గావున సర్వవిధముల వారు విరాటుపుటభేదనమున నున్నవారని తోఁచెడిని. కావున వానిపసులం బట్టుట కర్తవ్యము. ఇందులకు మీరందఱు నాకు బాసటయై నిలువవలయు. ఈవిషయ మున మనకభిప్రాయభేద ముండఁదగదు." అని నుడువ సభామధ్యం బున నున్న త్రిగర్తదేశాధీశ్వరుఁడగు సుశర్మ తనపీఠమునుండి లేచి రారాజున కిట్లనియె "కురునాథా ! యీ తెఱంగున గార్యనిశ్చయ ము చేసినందులకు నేను మిక్కిలి సంతసించితిని. విరటుఁడు కౌరవులకు శత్రివుఁగాని మిత్రిఁడుగాఁడు. అతనిమీఁదికి మనము దాడి వెడ లుట యధర్మముగాదు. అది యటుండ నేనును విరాటుఁడును బ్రాఁత పగతురము. తొల్లి యొకానొక కారణమున నాతోడి మఱఁదియగు సింహబలుఁడు నాతోఁ గలహించి నన్ను రణమునఁ గెలిచి పరాజితుఁ డ నగుననున్నఁ బరాభవించె. ఆకారణంబున విరటుఁడును నాకు దా యమై యున్నవాఁడు. ఆతనిమీఁది కరుగుట పెండ్లికరుగుట. కా వున నతనిమీఁదికి నన్ననుపుము. అతని గరువము నడంచుట కిదియె

యడను. నాకీయుపకారము చేసి మన్నింపుము." అనవుడు నీతండ యిప్పటికిఁ దగినవాఁడని రాధేయుండు పలికె. అప్పుడు ధార్తరాష్ట్రాగ్రజుఁడు దాని కియ్యకొని "సుశర్మ! నీవు నీబలములఁ గూర్చుకొని చలమున విరాటపురంబునకరిగి దక్షిణంపు దెసనున్న యావుల మందలఁ బొదివిబట్టుము. నేను భీష్మద్రోణకృపాదియోధవరులఁ గూర్చుకొని కురుసైన్యముల దోడ్కొని యుత్తర గోగ్రహణము చేసెద. ఇరవురమి రుపక్కలఁ దాకితిమేని విరటుఁడు తెక్కలు తెగిన పులుఁగుంబోలె నేలంగూలు. కావున నెల్లినీవు పైనమైపొమ్ము. ఆమఱునాఁడు మేమరుదెంచెదము" అని కురువల్లభుఁ డానాటికిఁ గొలుపుసాలించెను.

పూర్వదినమున నిశ్చితమైన క్రెఱఁగున మరునాడు త్రిగర్త నాయకుడగు సుశర్మ తనదళముల గూర్చుకొని మత్స్యరాజుమీది కరిగెను. అరుగుసప్పుడు తనజాడలు విరటునకు వానిపసులకాపరులకు దెలియు ననుభయమున రణనిస్సాణము మ్రోయింపక సైన్య కలకలధ్వని గానియ్యక పదాతులపాదఘట్టనల యులివు బయలుపడకుండ హయఖుర ఘట్టననాదము గాకుండ చేలు దివ్వెలు వెలిగింపక నిశ్శబ్దముగ బనయము చేసెను. అక్కతమున బగతురు పైబడువఱకు మిక్కిలి నిపుణులైన విరటుని వేగులవాండ్రికు గాని పసులకాపరులకు గాని మూడదలచిన కీడు జాడయైనం దెలియదయ్యె. అట్లువచ్చి విరటునిగోగణ మున్నతావు గుర్తించి యాబలములు నలుదెసలు ముట్టడించెను. గోపాలకులు భయవిస్మయములు మనముల మల్లడిగొన సుశర్మసైనికులతోఁ దమనేర్చినకొలంది పోరి కాలోచితమగు పరిక్రియలు చేసిరి కాని వారిప్రయత్నంబులు కారుచిచ్చుపైఁ బోసిన నల్పజలబిందువులట్లు నిష్ఫలము లయ్యెను. అంతట వాఁడు భయభ్రాంతులై పరుగెత్తుపు

రంబునకుం జని మత్స్యమానవేందుఁనితో దుష్టవర్తనుఁడగు త్రిగర్త నరేశ్వరుఁడు దండువెడలి దొంగపోటునఁ గదుపులఁ జుట్టుముట్టి పట్టె నని కుయి వెట్టిరి. వారికుయ్యాలించి విరాటుఁడు రోషారుణితనేత్రుఁడై "ఏమేమి! త్రిగర్త నరనాయకుఁడు దొంగపోటునవచ్చి మనతో ఱులం బట్టెనా! ఈతనికింతమగంటిమి యెన్నఁడు గలిగె! సింహబలుఁడు కాలధర్మ మొందెఁగదాయని శౌర్యంబుఁ జూప ధైర్యంబున వచ్చియుండెను గాఁబోలు. మున్నీతఁ డొక్కసారి పొగరెక్కి తన లావు నొరులలావుఁ దెలియఁజాలక తనవంటి దండిమగఁడు జగంబున లేఁడని గర్వించి దండితారాతిమండలుఁ డగు మాకీచకుని మీఁదికి దాడివెడలినప్పు డతఁడు వీనిదళంబుల దూదిపింజల ట్లెగురఁగొట్ట వీ ని జెఱవెట్టి వాని చుట్టములు పలుమాఱు వేఁడుకొన కనికరంబుఁ జూపి వీనివిడిచిపుచ్చె. నాఁడు సింహబలశస్త్రిహతుల వీనికాయంబు న బడిన గాయంబులు పరీక్షించినచో నేఁడును గానఁబడవచ్చు. ఆదె బ్బతో వీఁడు మరల మాదేశంబువంక నైనఁ జూడఁ జాలకపోయెను. పంచానన విక్రముఁడగు కీచకుఁడు పంచత్వము నొందుటంజేసి మ త్స్యవిషయంబున మేటిమగలు లేరని వచ్చెఁగాఁబోలు! తొల్లింటిప రాభవంబున వీనికి బుద్ధిరాలేదు గావున వీని నీసారి నిష్కరుణముగఁ దాఁకి కీచకుని నన్నిధానంబునకుఁ బంపెద"నవి సేనానాయకులం బి లిచి చతురంగ బలంబుల సన్నాహంబు సేయుఁడని యానతిచ్చి తా ను కవచంబు దొడిగికొని శిరంబున బొమిడికంబు వెట్టి వేగవంతము న్నత్తమజాతులు నగు హయంబులం బూన్చినయరదం బెక్కి గదాధ నుఃఖడ్గాది సాధనంబులును తూణీరంబులును రథముపైఁ బెట్టించి మ హీసురులు మహదాశీర్వచనంబులు చేయ భేరీ భాంకరణంబులు మి న్న పగులునట్లు మోగియ వందిమాగధుల కైవారంబులు నాలకిం చుచుఁ బౌరులు జయజయధ్వనులు సేయ యుద్ధసన్నద్ధుఁడై బైలు

దేరెను. బైలుదేరు సమయంబునఁ గంకభట్టు విరటునిసన్నిధి కరిగి యిట్లనియె. "రాజా! నేను మీకువిన్నవింపవలసిన విషయమొక్కటి కలదు. సావధానంబుగ నాలకింపుఁడు. మీబానిసీఁడగు వలలుడు మహాభుజబలసంపన్నుఁడు. ఆలమున నీతని కెట్టిపగతురును నిలువఁ జాలరు. సురాసుర దుర్నిరీక్ష్య పరితాపుఁడు, వానిలావును వానిమ గంటిమియు నాఁడు మల్లునితో నతఁడు పోరునప్పుడు మీరెఱిగిరిగ దా! ఈతని ధైర్యసాహసములు నేనెఱుంగుదును. ఈతఁడు చిరకాల ము పాండవజ్యేష్ఠుఁడగు యుధిష్ఠిరునండ నుండి బ్రతికినవాఁడు. వా నియనుగ్రహంబునకుం బాత్రుఁడైనవాఁడు. స్వామికార్యైకపరాయ ణుఁడు. ఆతనిమాట యటుండనిండు. దేవరవారి హయశిక్షకుఁడగు దామగ్రంథి పరిపంథి గృపాలహృదయగ్రంథియై యెంతటిజోదునైన సరకుకొననివాఁడు మీగోపాలకుఁ డగు తంత్రీపాలుఁడు కత్తిచేతఁబ ట్టినా పురాంతకమురాంతకుల నైన నిర్జించు ననుట నతిశయోక్తి కాదు. నేను వీరిని మున్న సైత మెఱుంగుదు. ఇఁక నాస్వవిషయ మించుక విన్నవించెద. క్షమింపుఁడు. నేను కాలవశంబునఁ గారణాం తరమున సన్యసించితిని గాని మున్న గృహస్థాశ్రమమున నున్నకాల మున దాయలతోడఁ బోరాటంబులు సలిసినవాఁడనె, పిన్ననాఁట గు రుశుశ్రూష గావించి విలువిద్యయ గఱచినవాఁడఁనె. నేఁడు దండంబువ ట్టినను మున్న కోదండబువట్టిన చేతులేయివి. ఇవే జ్యాంకిణాంకము ల హస్తములం జూడుము. ఇపుడు కాషాయాంబరంబులు గట్టిన యీ మేను మున్న వజ్రికవచంబులఁ దాల్చెనుసుమీ. జపమాలలు ధరి యించునీచేయి కరవారములఁ బట్టినదె సుమా. కావున నేనును నీకుఁ దోడ్డై యుద్ధము సేయవలెనని తలంపు గలిగియున్నది. ఈవలలునినీ దామగ్రంథి నీతంత్రీపాలుని నన్నుఁ బోరునకు రానన్నఱ్ఱియిమ్మ్ల వల యుక్తైదువుల నిచ్చి యరదంబు లిచ్చి ముమ్మాటికిఁ బంపుము. మే

మూలమున నెట్టివికృమంబు నెఱపుదుమో నీవ చూతువు. బీరంబులు వలుకుట సజ్జనలక్షణంబు గాదు. చేతగంబె బూని వంటచేసి వడ్డించు పాచకుఁడును, గుఱ్ఱములఁ గాయుదామగ్రింథియు నాలమండల మేపుతంత్రిపాలుఁడు సర్వసంగపరిత్యాగి యైన సన్యాసియు నెదిరి మూకలతోఁ బోరాటంబులు సల్పఁ దగుదురే యని నీవుసందియం బొందుదువేమో యట్టిసందియంబునకు మూమనంబున నెడమీయవ లదు. ఆపద్ధర్మములుగా వారందఱు నీచవృత్తుల నాశ్రయించి జీవించుచున్నను భూవినుత పరితాపవంతులగుటచేతఁ గడిమి మెఱసి నీకు సాయంబు గావింపఁగలరు. నేను నట్టివాఁడనె. నీ సేవఁజేసి నీయన్న ము దిన బ్రతికి నీపై బగతురు దాడివెట్టినప్పుడు మాయొడళ్ళుదాఁచి కొనుట రాజద్రోహము గావున మమ్మొకరడుగకుండఁగనే స్వయము గ వచ్చుచుంటిమి. వలలుఁడు దామగ్రింథియుఁ దంత్రిపాలుఁడును మకుఁ గల రణకుతూహలంబు నీతో విన్నవింపుమని నన్ను బ్రార్థించు టంజేసి యింతవఱకు వాఁడంగూర్చి చెప్పితి. మీద నీచిత్తము." అని యూరకుండెను. అప్పలుకులు విని మేదినీశ్వరుఁడు "ఏపుట్టలో నేపా మున్నదో వీరికడ నెంతెంత మహిమలున్నవో యెవ్వరెఱుంగుదు? అ నాహూతులయ్యు రాజభక్తి ప్రేరితులై తమంతటదాము కయ్యము న కియ్యకొనుచున్న నెయ్యురను వలదని నిరాకరించుట శ్రేయంబు గా దుగదా" యని తనలో విచారించి లెంకలం బిలిచి కంకభట్టునకు వలలుకున దామగ్రంథి తంత్రిపాలురకు నరదంబు లనాయత్తంబుచేసివలయునానాయుధంబులనిచ్చి సంగ్రామరంగంబున కుఁ బంపునది యని యానతిచ్చి "నాపోషణంబుననె యుండి నన్నె నమ్మికొని యున్న నోరెఱుఁగని యాపశువుల నరపశువగు సుశర్మ యెట్టిపీడ పెట్టుచున్నవాఁడో గదా" యని చింతించి వానిసుశర్మబా రినుండి విడిపించుటకై తత్తరపడుచు స్యందనం బతిరయంబున దోలు

మనిసూతునితోఁజెప్పి త్వరితముగఁ దొలించెను. రథమల్పకాలమున బసులబీడులకడకుఁ బోయెను. రాజచ్చటికిఁ బోయిచూచునప్పటికిని శర్మసైనికులు పరాక్రమలవదుర్వినగ్నులై యిల్లలుకఁగానె పండుగయై నదని సమ్మినవెడఁగులచ్చె పసులంబట్టఁగానె తమకు విజయంబు సేకూరినదనినమ్మినఁతోషపరవశులై యొండొరులతోఁబ్రియభాషణంబులాడుకొనుచు చప్పటలం జఱచుచు మహాకోలాహలంబుగావించుచుండిరి. ఆత్మరక్షకుఁడైన నరనాథునిమూర్తినేత్రగోచరంబగుడు గణనాతీతములైన యాగోపులన్నియునొక్కసారి దమ యులివు మిన్నుముట్టనం బేయనియఱచియాఁజేనివంక చూడ్కులు నిగుడించి తమయాపదమాటలచేఁ దెలుపలేకయాస్పల విన్నవించెను. మునుముందు సామంబున గార్యంబుచక్కఁబడునేమో యని భ్రమపడిరాజనీతికోవిదుఁడగు విరటుఁడు నిష్కారణముగ సంగరంబుసలిపి నిరపరాధులైన యోధుల నిరువంకలఁ జంపనేల; పశువుల విడిచి పొమ్మని సుశర్మకు రాయబారమంపెను. గాని యతఁడు సహజముగ దుర్మదాంధుఁడగుటసు విశేషంచిసుయోధనప్రేరితుఁ డగుటచేను వాని కాసామవాక్యములు రుచియింపకపోయె. అంత విరటుఁడు కలహారంభమునకుఁ దొడగి చేయివీచుటయు సతనిబలంబులు సుశర్మబలంబులపైఁబడియె. అప్పుఁడు సందడికయ్యంబుపర్వర్తిల్లె. ఏనుఁగులేనుగులతోడను నాశ్వికులాశ్వికుల తోడనుబదాతులుబదాతులతోడను రథికులురథికులతోడను ధనువులు కుంతములు తోమరములు శూలములు కరవాలములు చక్రంబులు గైకొని యన్యోన్యసంహారకృతనిశ్చయులై యిరుదెసల నున్నజోదులు ఘోరముగబోరిరి. అరదంబులు విఱిగినప్పుడు సూతనస్యందనములఁ దెప్పించి యెక్కువారును హయంబులు లయంబు నొందుతఱిగ్రొత్త మావులం దెచ్చి రథంబులకుఁ బూన్చువారును సారథినిహతుండైనప్పుడు తాను రథంబుదోలుకొనుచు యుద్ధమునేయువారును. చాయలయ

లుగులు దాఁకి క్షణకాలము మూర్ఛించోయియు వెండియు నప్పుడు తెలిసి పగతునిజేర్ం బిలిచి "ఓరీ! నేను నీయలుగులపోటులఁ గీటడంగితి". నని తలంచి సంతసించుచున్నవాఁడవుగాబోలు! నిన్నుజంపక నేనుజావనుసుమీ యని వెండియు విజృంభించి పోరువారును నైయోధులునానాపరికారముల సమరము చేసిరి. అయ్యుభయసైన్యములయందును బిఱికిగండగలవాఁడును భీతమనస్కుండును వెనుకంజనిడ్డవాఁడును వెన్నిచ్చి పఱచినవాఁడును రారమ్మని యెదిరించిబిలువని వాఁడును గుండెచెదరినవాఁడును పరువెత్తఁ దమకించువాఁడును నఁనురు దాచుకొన్నవాఁడును నరులయేటులకుంబోటులకుం జంకినవాఁడును నొక్కఁడునులేఁడు. కత్తిపోటులచేత నొడళ్ళు జల్లెడవలెఁ జిల్లులువడినను జిమ్మిలిగొట్టములండి వచ్చుపుచ్చిన గొర్రెత్తును లోడికగట్టి పాఱుచుండినను మేననుసురులున్నంతదనుకఁ జేయుఁ గదపుటకును వైనంతదనుక విల్లుగత్తియుఁ బట్టి నోపికయున్నంతదనుకఁ బోరిజోదులూరకుండరైరి. ఆపోలికలను మృత్యుదేవత విహరించుమందిరమట్లు నెత్తురువఱదలతోడను బీనుంగుపెంటలతోడను పిఱిగినవిండ్లతోడను గాలుసేతులు లేనికాయములతోడను నతిభయంకరమై యుండె. సుశర్మసైన్యములు సైన్యమునొందె. అప్పుడు విరాటుఁడు తనసారథింబిలిచి "అల్లఁడె! సుశర్మశతాంగము కానఁబడుచున్నది. అతని యరదముదెసకు నాయరదముఁ బోవనిమ్ము నాపసులంబట్టి నాకలమటఁ గలిగించి నన్నుఁబరాభవింపఁ దలఁచియతఁడెంతో కష్టపడి యిచ్చటికి వచ్చె. అతనికి మనముఁ బ్రాణభిక్షము పెట్టవలయును. కావున నతనికి నాచేతిలావు రుచిచూపి యాజన్మాంతము నాపోలుజ్ఞాపకముండునట్లు చేసెద. తోలుతోలు" మని వానింద్వరఁ బెట్టెను. అతఁడును నేలికకుత్సాహము గలుగు వాక్యములు వలికి త్రిగర్తనాయకుఁడున్నదెసకు రథముఁదోలెను. ఆతని వెనుక నిహతశాత్రవానీకుఁ డగుశతానీకుఁడును దృణీకృ

తసహాసాత్యకుఁడగు మదిరాక్షుఁడును సుస్థిరచిత్తుండగు సూర్యదత్తుఁ డును మున్నగాఁగల వానితమ్ములును సమరనిశ్శంకుఁడగు శంఖుఁడు నుశంఖుఁడు మొదలుగాగల కొడుకులును కంకభట వలలపరిముఖులు నరిగిరి. విరటుని తేరు సుశర్మరథమునకెదురుగానిలిచెను. ఆవీరులిద్దఱు ధనుష్టంకారములు చేసిరోషభీషణముఖులై మూర్తీభవించినవీరరస ములో యనునట్లు పుంఖానుపుంఖములుగ ననోన్య శరీరములమీఁద నెడతెఱపి లేక శరములు విడిచిరి.

ఉభయ సైన్యములు నోహారిసాహారిం బెనఁగి సందడికయ్య ముసలిపె. సుశర్మజీవనాధారాచముల నేసి విరటునిహయములఁ జంపె ను. సూతుఁడు నూతనహయములఁ దెచ్చి యరదమునకుఁగట్టు లోప లఁ దిగ్ధనాథుఁడు వానిశిరఃకర్తన మలరించెను. సారథియు రథ్య ములు లేనియాయరదమునం దుండజూలక విరటుండు కృపాణపాణి యైనేలకుఱికెను. రథరథ్యసారథి సమేతుఁడైన సుశర్మ విరథుఁడగు వి రటునిమీఁదఁ గవిసి యాతనిం బట్టుకొని తనస్యందనము పైనిడికొ నితనకు లభించిన మహావిజయము ఘోషించుటకయి శంఖనాదముగా వించెను.ఆవిజయమునెఱిగిత్రిగర్తసైనికులుమహానందభరితులై మిన్ను పగులునట్లు భేరీభాంకరణములుశంఖనాదములుగావించిరి. విరాటునిసై న్యములు ధైన్యమునొందిహాహాకారములుచేసెను. సుశర్మదుర్మదమున తనచేతం జిక్కినవిరాటునిజూచి "యోహో! వైరిపృతనాకాంతారద వానలుడగు మత్స్యనాథుడా! దుస్సహతేజోమార్తాండులరగు మీరు మాయరదంబు నెక్కనేల? మమ్మాఁ బట్టి గారాగృహబద్ధులం జేయఁద లఁచి వచ్చితిరా? ఇంతమాత్రిపుం బ్రితాపమునకాసీకింతపొగరు! హా యంబులఁ గాచికొనఁ జాలనివాఁడవు, సూతునిసంరక్షింప నేరనివాఁ డవు, స్యందనంబు నడుపుకొనలేనివాఁడవు, సాంగ్రామికశాస్త్రజ్ఞాన శూన్యుఁడవు సీవా జగత్ప్రియవినుతశౌర్యసాగరుఁ డగునావంటి మహా

వీరునితోఁబోరాటంబు సేయుట.సంగరంబున నీయంతరమేమి,నాయం
తరమేమి? స్వబలపరబలపరిజ్ఞానము లేక వచ్చినందులకు నీకిప్పుడైనబు
ద్ధివచ్చినదా? మున్ను మఱఁది యగుకీచకునియండ నుండికోడిపుంజువ
లెఁ గయ్యములకుఁ గాలుదువ్వినాయంతవాఁడు లేఁడని విఱ్ఱవీగితివి.
ఇప్పుడాపొగ రేమైనది? పాపము! నీమఱఁదివియోగమునకు మిక్కిలివ
గచుచుంటివిగాఁబోలు! ఆతని సన్నిధికే నిన్నిప్పుడనిపెడ నుండుము'
అని మనము నొచ్చునట్లు మిక్కిలినిష్ఠురము లగుపలుకులు పలికెను.
అది విని విరటుఁడు విషణ్ణహృదయుఁడు గాక."ఓరీ మూర్ఖా? జయా
పజయములు దైవికములు ఈయల్పజయమున కింతవిఱ్ఱవీగఁ దదదు.
రణమున మరణమునొందుట రాజకుమారుల కపేక్షణీయమేగదా!కా
వున మరణమునకు జడియువాఁడను గానుగావున నీయిచ్చవచ్చినట్లు
చేయుము" అని యూరకుండెను. అత్తరి యుధిష్ఠిరుఁడు తనయేలిక
యగువిరాటుఁడు విరోధిహస్తమునఁ జిక్కుటదూరమునుండి కనిపెట్టి
విషాదపూరితమనస్కుఁడై భీమసేనునికడకుఁ బోయి యాతనితో ని
ట్లనియె. "తమ్ముఁడా! చూచితివా యీమత్స్యమహారాజున కెంత
దురవస్థసంభవించినదో. ఈతఁడు విరథుఁడై దురాత్ముఁడైనసుశర్మచే
తంజిక్కెను. అన్నిచుఁడిన్నరపతి కేమియెగ్గుసేయునో యనినామనం
బు మిక్కిలిశోకించుచున్నది. ఈతనియాశ్రిమంబునంగాదె మనమే
పురమజ్ఞాతవాసపరిజ్ఞాసముద్రిము భద్రిముగ దాఁటఁగలిగితిమి. ఈ
తనియాదరంబునంజేసి కాదె కొఱంతగోరంతయు లేకయీయేఁడుకడ
జూచితిమి. ఈజేనిమన్ననలచేతఁ గాదె మనమందఱము వర్ధిల్లితిమి.
ఇట్టి మహోపకారి యిట్టి మహాత్యాగి పగరచేతఁ జిక్కి
సుక్కి వేఱుభంగి యగుచుండుట మనకు న్యాయమే?
కావున నేను నీవును మాదేయులును మేనులు
దాఁచికొనక కంకములఁ బాణములుండునంతవఱకుఁబోరి యీజేని

బంధవిముక్తుం జేయవలయు. కాలయాపనమున కవకాశములేదు. రండు మీరందఱు నావెంట" నని పలుకుటయు వాయునందనుండు యుధిష్ఠిరున కిట్లనియె. "అన్నయ్యా! కృతజ్ఞత సూపుటకిదె యవకాశంబని యెఱుంగుదు. మత్స్యనాథుని విడిపించుటకన్న మన కాచరణీయమైనకార్యములేదు. ఇదే నీవు చూచుచుండ నిప్పుడ యాసాల వృక్షంబు పెఱికి దానితో సుశర్మనుగొట్టి యామాత్యకున కెన్నియాకులు గలవో వానిమే నన్నితునియలు గావించెద. విరటుని విడిపించెదను. నీకానందము గలిగించెద. చూచుచుండు"మని యరదంబుడిగ్గి యామాత్యినిదెసకుఁబోవ నుంకించుచుండ నజాతశత్రుఁడు వానిని వారించి "తమ్ముడా! యెంత తోఁచిన నంతసేయదగదు. కార్యంబులు విమర్శించి చేయఁదగినవి. నీవిప్పు డామహీరుహాముం బెఱికి పగతుపైనఱికి మగఁటిమి నెఱపుదువేని చూపరు నీయాకారంబును నీవిక్రమపరికారంబును గనుంగొని యాతఁడు పాండవుఁ డగుభీమసేనుఁ డని తప్పక నిరూపింపకపోరు. నిరూపింతురేని మనకు సమయభంగంబు గాకపోదు. సమయభంగ మగునేని మరలఁ బండ్రెండేఁడులు వనవాసంబును నొక్కయేఁడజ్ఞాతవాసంబును జేయవలయు. మనయజ్ఞాతవాసదీక్ష యెల్లియెు యమ్మహునాఁడొసఁగూప్తమగును, ఇంతలో మనము వేగిరపడి కార్యభంగము సేసికొనుట యానఁగాచిచేను నకులసహదేవులు నీకుఁ జక్రరక్షకులుగా సుశర్మపైబోయి విక్రమింపుము" అనవుడు వల్లెయని యమ్మహావీరుఁడు కవలు దనకుంజక్రరక్షకులుగా సుశర్మపైఁ జనెను. యుధిష్ఠిరుం డొకపక్కనుండియు వాయునందను డొకప్రక్కనుండియుఁ దిగ్గర్తనాథునిం దాఁకిరి. అజాతశత్రుఁడు వేలకొలఁదియరదముల నుగ్గుసేసి పేరువడిన మహారథికుల నెందఱనో

కూల్చి త్రిగర్తసైన్యముల నొక్కకడకుం దెచ్చెఁ. భీమసేనుఁడు గదా పాణియయి మృత్యుదేవత విహరించినచందమున సైనికులనెల్లఁజంపి భయంకరవిహారముఁ డయ్యెను. హతశేషులైన త్రిగర్తసైనికులు పలాయనపరాయణులైరి. అపుడు భీమసేనుఁడు త్రిగర్త నాథునిచెంతకుఁ దనయరదము వోవనిచ్చి తనయరదముమీఁదినుండి గుభాలునవాని స్యందనముమీఁది కుఱికెను. అయ్యద నెఱిఁగి విరాటుఁడు పగతుని శతాంగమునుండి యొకగదఁ దీసికొని నేల కుఱికి సుశర్మరథ్యములఁ జావమోఁదెను. అంతలో భీమసేనుఁడు సుశర్మచేతినుండి విల్లులాగికొని విఱిచి యవలఁ బాఱవైచి వానిచేతులు రెండును వెనుకకు విఱిచికట్టి వానిని విరాటుని కర్పించెను. విరటుఁ డుల్లసోక్తులతో వానిమనము నొప్పింపక చేతులకట్లు విప్పుఁడని యానతిచ్చి యరదముమీఁదనె వానింగూర్చుండఁబెట్టి శిబిరమునకు దోడ్కొనిరమ్మని పంపెను. అట్ల యగుఁగాక యని భీమసేనుఁడు వానిచేతులకట్లువిప్పి యరద ముమీఁదఁ గూర్చుండఁబెట్టుకొని పోయెను. అపుడు సాయంకాల మయ్యెఁ. చిగిర్చిన మావిమోకవలె భానుఁడు చరమాద్రిని శోభిల్లెను కర్రిమకర్రిముగ భానుఁడస్తమింప నలుదెసలఁ జీఁకటు లావరించెను. కయ్యము తుదముట్టెను. రెండు గడియలకుఁ జంద్రోదయమయ్యెను. చండతర సూర్యతాపమునను మహోష్ణర్తిగ్మి తాపమునను బగలెల్ల వేఁగి వాడిన జీదుల యంగకములకు వేదన యుపశమిల్లునట్లు దన కిరణములనియెడు గొట్టములద్వారమునఁ జల్లదనం బనుదివ్యౌష ధము వోయుచున్నాఁడో యనునట్లు జాబిల్లి యెల్లయెడల శైత్యంబు వెదఁజల్లుచుండె. అప్పుడు యుధిష్ఠిరుఁడు మత్స్యనాయకుని చేరంజని "రాజా! దైవానుగ్రహమున విజయము నొందితివి. దురాత్ముఁడైన సుశర్మచేత నీవు చిక్కినపుడు వాఁ డేమి సేయునోయని నేను దద్దయు వగచితి. తొలుదొల్త విజయలక్ష్మి వానిచేఁ జిక్కినదయ్య నన్నించు

ప్రమోల నుండ నొల్లక గుణరత్నాకరుఁడగు నీకడనెయుండఁ దలంచి వచ్చినిది. ఇంతకు మాభాగధేయములు బాగున్నవి. నీవంటిసజ్జనునకు దైవమపకారము సేయునె" యని కొండొక పరిశంసించుటయు నమ్మహీవల్లభుఁడు మెల్లన నతని కిట్లనియె. "కంకభట్టా! ఈనిజయము నీవలనఁ జేకూరినది. ఈకయ్యమున నేను దాయచేఁ పరాజితుఁడనై వానిచేఁ బట్టువడి మగఁటిమి యెల్లఁ గోల్పోయి సిగ్గుపడి వానియర దమున నుంటి. అత్తఱి నీవాపలలుని గామగ్రంధిని దంతీజాలుని నాసహాయమునకనిపి నీవును సుశర్మ్మం దాఁకితివి. ఆవలలుని సాహసమునంజేసి కాదెనేను నేలకుఱుకఁగలిగితిని. ఆవంటలవాడ కాదె యలోకసామాన్యశౌర్యము నెఱపి సుశర్మ్మ స్యందనము మీఁదికుఱికి నన్నువిడిపించి వానిం బట్టుకొనితెక్కలు విఱిచికట్టి నాయెట్టయెదుటం బెట్టి అట్టి దండిమగని నేనెందుంగని యెఱుంగ. వారందఱు నీయూన మెఱంగువారు. ఈవిజయము నీకతన లభ్యమైనది. కావున నీమత్స్యరాజము నాకక్కఱలేదు. నిన్ను దీని కభీషిక్తుంజేసెద. వలలుఁడు మున్నుగాఁ గలవా రందఱు సేనాపతులై యుండ నిమ్మహీతలము నీవేలికొనుము. ఆపత్బాంధవుఁడవు పౌణరథికుఁడవునగు నిన్నుం గొలిచి నాతమ్ములు నాసచివులు నేనును మనియెదము. దీనికియ్యకొనవే" యని చేతులు మోడ్చి వేఁడికొనియె. అజాతశత్రుఁడా కేలుదోయిఁ బట్టుకొని కటకటంబడి "రాజా! యెంతమాట. నేను దక్కినవారును నీయాశ్రియమునంజేరి బ్రతికినవారము. విపత్సమయమున నిన్నుఁ గాచుట మాకువిధి. మే మతిశయముగాఁ జేసినదిం దేమియు లేదు. నీరాజ్యము మాకక్కఱలేదు. నీయనుగ్రహంబె మాకుఁ గావలయు నేనిప్పు డొక్కకోరికె గోరెద నది చేసినంజాలు. పరాజితుఁడైన సుశర్మ్మను సపరివారముగా విడిచి పుచ్చుము. అదె నాకు సామ్రాజ్యప్రదానము." అని కోరుటయు నారాజువాని

యౌదార్యమునకు విస్మితుఁడై యట్లు కాక యని సుశర్మను విడిచి పుచ్చెను. దక్షిణగోగ్రహణము సేసిన సుశర్మ పరాజయమునుబరాభవమును బొంది సైన్యముఁగోలోల్పోయి దీనముఖుఁడై శిబిరమునకుం బోయెఁ. గోపాలురు విరటుని పసులను మరలించుకొని గోష్ఠములకుఁ బోయిరి. అప్పుడు ధర్మరాజు విరటునింజూచి "రాజా! మన మీ రేయి పురమున కటుగాక శిబిరమునఁ గడపుదము. రేపు పురము ప్రవేశింపవచ్చు. ఇంతలో మన విజయమంగళవార్తలు నగరమునఁ జాటుటకై వేగవంతులగు బంట్లం పంపుము పట్టణమెల్ల నలంకరింపు మనము. దు మ్మడఁగునట్లు వీధుల మంచిగంధంపునీళ్ళు చల్లు మనుము ప్రతిగృహమున జయపతాకము నిలుపుమనుము. ద్వారములు గట్టు మనుము. ఇది పండువుగా నెన్నుకొమ్మని చెప్పి పంపుము" అని యుపదేశింప విరాటుఁడు వేగవంతులగు లెంకలం బిలిచి వారితో యుధిష్ఠిరుడు చెప్పినట్లు చెప్పి యారాత్రియుధిష్ఠిర భీమనకులసహదేవులతో యానాటి కయ్యపు టూసులు చెప్పికొనుచు గడపె.

చతుర్థపరిచ్ఛేదము.

అట్లు దక్షిణగోగ్రహణము సేయునని సుశర్మబనిచి మఱునాడు దుర్యోధనుడు తనచతురంగబలముల గూర్చికొని మూఁడుగురు తమ్ములును భీష్మద్రోణకర్ణకృపాశ్వత్థామసౌబలసైంధవప్రముఖులగుమహాయోధులు వెంటరానిరంతరపరియాణములుచేసి మత్స్యనగరపరిసరమ్ములు చేరి పిత్రవనసమీపమున నుత్తరపుదెస నున్న

గోగణముల బట్టికొనియెను. దక్షిణపుదెస యాలమందలబట్టు
కొనిన సుశర్మ మీాదికి నగరమునగల జనమా బాలగోపాలముఁ
బోవుటజేసి వీట వీరుడుగాని సారథిగాని యాసమయమునలేక
పోయెను. ఉత్తరదిక్కున గలగోవులను గురుసైన్యయిలుపట్టుకొని
నతోడనే గోపాలకులు దమవెఱపునకును లావునకును దగిన తెఱ
గున గొంతపోరాటము సలిపిరి గాని శకునిజయద్రథముఖ్యులగు
యోధవరుల తాఁకునకు వారునిలువలేక పాఱినగరంబునకుంజని రా
చనగరుసొచ్చి తత్తరంబున నుత్తరకుమారుం గనుంగొని చేతులు జో
డించి వినయంబును భయంబును గదుర నిట్లువిన్నవించిరి. "దేవా!
కౌరవసైన్యములు నేఁడు తెల్లవాఱునప్పటికి నిశ్శబ్దముగవచ్చి యుత్త
రపుదెసనున్న కదుపులంబట్టికొనియెను. సామీ వారెంతదొంగపోటున
వచ్చిరో మేమెఱుఁగజాలము. నిస్సాణములు మోగియలేదు. కలకల
ధ్వనులు వినఁబడలేదు. ఆలమందలం బట్టుకొనుటయె వారిరాకం
గూర్చిన మొదటివార్తయయ్యె. కౌరవులకు మనకుం బగలేదు. వారి
పై మనమెన్నఁడు దండెత్తి పోలేదు వారి కేయెగ్గు సలుపలేదు. ఊ
రక మనపై వారెత్తివచ్చిరి. ఇప్పుడేమి సేయవలెనో యెఱుఁగము.
మీాజనకుఁ డూరలేఁడు. మనబలములు మీాతండ్రిగారితో దక్షినంపు
దెసకుఁ బోయియున్నవి. కావున మీారేమమ్మను మనమీాలమందల
ను రక్షింపవలయును. మీాకెనవెంట మేమునవచ్చెదము. ఆలస్యము
చేసినయెడల మనకదుపుమందలను వారెత్తోలుకొని పోవ్రదురు. కా
వున రాజకుమారా లెమ్మ్ము లెమ్ము" అవిన్నపమాలించి యుత్తర
కుమారుఁడు పసులకాపరుల కిట్లనియె. "గోపాలకులారా! ఏమేమీా
కురుసైన్యములు నిష్కారణముగవచ్చి మనమొదవులం బట్టుకొనిపో
నే! ఇట్టి నిర్హేతుకవైరమునకుఁ గారణమేమో తెలియఁజాలము. ఔ
గాక! ఇప్పు డేమి సేయుటకును నాకుఁదోఁచకున్నది. కౌరవసైన్యముల

క్షణమాత్రమున నాబాణాగ్నికి దూదిపింజలుగాఁ జేసెద. విరటుండు లేకపోయినను నగరంబున నుత్తరకుమారుఁ డున్నవాఁడని వారెఱుంగరు కాఁబోలు! నాచేతిపోటు వారెన్నఁడు రుచియెఱుంగరు. వారితో జూదరియైనశకుని పందమైన సైంధవుఁడు శతవృద్ధులయిన భీష్మద్రోణులు కులహీనుఁడైన కర్ణుఁడుఁ గలరని రాజరాజు తెగనీల్గుచున్న వాఁడుఁ గాఁబోలు. అభిమానోత్తరుఁడైన యుత్తరునిముండఱు వీరు నిలుచువారా! కాని యొకగొప్పకొఱఁత సంపాదింపమైనది. నావంటి మహారథికునకుఁ దగినసారథి లేఁడు. రథికులుసారథులు యోధులు తెక్కినదండిమగలు మాయయ్యతోఁబోయి యుండిరి. అయ్యయో! నేనిప్పు డేమి సేయుదును. నాకు రథచోదకుఁడు లేమిఁగౌరవులెంతయు నదృష్టవంతులు. అయ్యో! సారథిలేక యీరింత గొడ్డువోవునే! నాకిప్పుడు సారథ్యము చేయువా రెవ్వరు? గోపాలకులారా! మీకాపని చేతఁ గాదుగదా! నేన యరదంబు నడపుకొని నేన రథికుఁడనై కౌరవులతోడం బెనంగుట సాధ్యమగునా? నగరలక్ష్మినిఱుపిక్కలంబొడిచినతెఱంగున రెండుదెసల నొక్కసారయె కయ్యంబు సమకూడినకతమున నిట్టి సూతదారిద్ర్యంబు సంపాప్తమయ్యె. అయ్యో! నాథను ర్విద్యానైపుణ్యముఁ బ్రకటింప నవకాశమేలేకపోయెఁ గదా! కౌరవహతకులకు నాచేతిలావుఁ జూపనదనుదొరకదయ్యెగదా" యని పలుతెఱంగుల తనమగంటిమి నుగ్గడించుకొనుచు సూతుఁడు లేమికి వగచుచున్న యాయుత్తరునిప్రలాపంబులు ద్రుపదరాజపుత్రిక పక్కగది లోనుండి విని విసవిసనర్తనశాలకరిఁగి బృహన్నలాభిధానుండై యచ్చటనున్న పార్థుంగనుంగొని రహస్యముగ నాతనితో నిట్లుచెప్పెను. "కురుబలములువచ్చి యుత్తరంపుదెసనున్న విరటునిగోవులం బట్టిరఁట! ఆవార్త గోపాలకులుత్తరున కెఱింగించిరి. ఉత్తరకుమారుఁడు కౌరవుల మీఁది కడిగనడ్యమించి యున్నాఁడు గాని వానికిం దగినసారథి లేఁ

డఁట. తనమగంటివిఁ జూపుటకవకాశము లేకపోయెఁగదా యనియుఁ గౌరవపశువులు పశువులం దోలుకొని పోవుదురనియు నాతఁ డెంతో విచారించుచున్నవాఁడు. నీవాతనికి సారథ్యము సల్పుదువా? నీకిది సమ్మతంబగునేని యుత్తరున కిమ్మాటచెప్పిపుచ్చెద" నని యాజ్ఞసేని చెప్పఁ దలంచినమాటలు కడముట్టఁ జెప్పకమున్నె కిరీటి మేరమీఱిన సంతసమునొంది పాంచాలరాజనందనతోనిట్లనియె. "దేవీ! నీకుశుభ మవుఁగాక! నాకు శుభవార్తం దెచ్చితివి. కౌరవులతోడికయ్య మన నాకుం బెనుపండువు గాదె. రథికత్వమైనను సారథ్యమైనను నాకుసమా నమె. వారిమీదికిం బోవుట నాకుఁ బెండ్లికిం బోవుట. ననొక్కవేళ గౌరవులు గుర్తించినను భయములేదు. అజ్ఞాతవాసదీక్ష నేటితో బరి సమాప్తమగును. కావున నీవిప్పు డచ్చటికిఁ జని మన బృహన్నలకు సారథ్యమున మిక్కిలి నిపుణతగలదని నొక్కివక్కాణింపుము. తొల్లి ఖాండవవన దహనకాలమునఁ బాండవమధ్యమున కితఁడె సారథికృత్యము నెఱపెననుము. ఈబృహన్నలకతమునని నాఁడర్జునునకు విజయము సంపాదించెననుము. అతనిందీసికొనిపోయిన యెడల నీకును విజయము సేకూరుననుము. సమయోచితసంభాషణం బుల నేర్పరివగు నీకిన్నిమాటలు నేనుజెప్పవలయునే. ఏమాటలు చెప్ప వలయునో యామాటలు సెప్పి యేయుపాయములు పన్నవలయునో యాయుపాయములుపన్ని యాతడుతనంతదాను నన్నుంబిలిపించి సార థ్యమునలుపుమని కోరునట్టి తెఱంగుసేయవలయు. ఎన్నఁడు లేళ్ళగమిపై నుఱుకుబెబ్బలి తెఱంగునఁ గురుకుమారశతమునై నుఱుకుదు? ఎన్న డు సూతనందన జయద్రథపరిముఖులకు నావాఁతతూపులపోటు రుచి చూపుదునని నామన మువ్విళ్ళులూరుచున్నది. వేగమ పోయి కార్యము చక్కఁజేసికొని రమ్మ రమ్మ అని పార్థుఁడు సారథ్యము నకు సమ్మతించుటయు ద్రుపదనందన సత్వరంబ యుత్తరుని చెలియ

లగు నుత్తరకడకుంబోయి యబ్బాలికంబిలిచి "కుమారీ! మీయన్న మనపసులం బట్టికొనిన కౌరవులమీఁది కరుగందలంచుచున్నాఁడు. సారథి లేడని సంతాపించుచున్నాడు. నీగురువగు బృహన్నల రథచోదకత్వమున నెంతయునేర్చరి. అర్జునుఁడు ఖాండవవనముఁ గాల్చినప్పు డమ్మహావీరున కితడు సారథియై జయము గలిగించెనని పెద్దలవలన వింటిని. కావున నతనిం దోడ్కొనిపొమ్మని చెప్పము" అని పలికెను. పలుకుటయు నుత్తర "ఆలాగా! మన బృహన్నలకు సారథ్యమున నిపుణతకలదా? అట్లయిన మాయన్నకడ కిప్పుడ పోయి చెప్పివాని నొడంబఱచెద" నని మందమందగమనములతో నుత్తరకుమారుఁడున్నయెడకుం బోయి యతనితో నిట్లనియెను. "అన్నయ్యా! మన పసులంబట్టుకొనిన కౌరవులమీఁది కఱుగుటకు సారథి లేఁడని నీవు విచారించుచున్నవాఁడవఁట. మన బృహన్నల సూతకృత్యము నెఱపుటలో నిరుపమానుఁడని ప్రఖ్యాతిసంపాదించినవాఁడఁట. ఖాండవవనదహనకాలమున నర్జునున కితఁడు సారథ్యము సలిపెనఁట. అంతవాఁడు నీకు సారథియైయుండ నీకింక సందియమేల. ఈక్షణమ కౌరవులంమీఁదికిం బొమ్మ్ము. నీకు విజయము తప్పకసేకూరు" నని వెండియు నేమో చెప్పఁబోవుచుండ నుత్తరుఁ డామాట కడ్డముబోయి యిట్లనియె. "అమ్మాయీ! నీయీడుబాలికలతో నాటలాడుకొనునప్పుడు పలినకిల్లె పల్కుచుంటివి గాని యీచిత్యము పాటించి పలుకుటలేదు. ఏమేమీ! మనబృహన్నల నాకు సారథ్యముచేయునా? ఉత్తమక్షత్రియకుమారుఁడను. వేదాధ్యయనసంపన్నుఁడను. ధనుర్వేదకోవిదుఁడను నే నాపేడిమొగముఁ జూడవచ్చునా! ఆతనిమొగము నేను జూడనొల్ల. ఆతనిసారథ్య మెట్లంగీకరింపఁగలను? నాప్రతిజ్ఞలు నానియమంములు మొదటినుండియు నెఱిఁగినదానవుగదా! నీకింతమాత్రి మేలతోఁచకపోవలె. అది యటులుండనిమ్మ్ము. నర్తనశాలలో నాఁడుపిల్ల

లకు నృత్యము నెప్పుకొనునట్టి నేడికి సారథ్యమున నైపుణ్య మెట్లు కల్గును? ఎవరో నెప్పుకొన్నమాట నీవెట్లునమ్మితివి? చాలుఁజాలు. నాకాతని సారథ్యమువద్దు పో" యని యామెయుపదేశము నిరాకరింప నుత్తర వెనుదీయక "అన్నయ్యా! ఉన్నంతలో సరిపెట్టుకొని కార్యము జక్కఁజేసికొననలయునుగాని జరుగరానికోరికలు కోరుట మంచిదికాదు. జనకుఁడూరకేఁడు. కౌరవులు పసుల దోలికొని పోవుచున్నారు నిపుణుఁడగు సూతుఁడు నేడనునెపమున నీవు పగతుఱిమ్మాఁదికిఁ జనక యంతిపురమున నుందువేని రేపు మనయయ్యవచ్చి యేమనును? ఉత్తరుఁడు పందయై యేదోవంకఁబెట్టి ప్రాణభయమునఁ బగతుఱ్ఱై నరుగలేదని పురజనములు చెప్పికొనరె? ఇట్టి యపనింద పాలు నీవగుట నాకిష్టములేదు. అదియునుఁగాక బృహన్నలకడ సారథ్యమునకు నిపుణత లేదని నీవనఁగూడదు. మహాత్ములు నివురుగప్పిన నిప్పులట్లు కారణాంతరములఁ బ్రిచ్ఛన్నలయి యుందురు. ఎవ్వరికడనెంతెంతపర్జిన్న లుండునో సమయమువచ్చుదాఁక మన మెఱుఁగఁగలమా? కావున నీవు బృహన్నలను జులుకనసేయక యతనిసారథ్యమున కంగీకరింపుము."

అని రోషంబుగలుగునట్లు పలుకుటయు నుత్తరుఁడు తగినయుత్తరంబు నెప్పనోపక "యట్లయిన నతనింబిలిచికొనివచ్చి నాకుంజూపుము" అని పలికెను. పలుకుటయు నుత్తరబృహన్నలకడ కరిగి వినయంబున నమస్కరించి మెల్లన నిట్లనియె. "దుర్యోధనుఁడు చతురంగబలంబులం గూర్చికొని మనపసులం బట్టుకొనియె. మాయన్న వారిపై కరుగఁదలంచుచున్నాఁడు. నీవాయనకు సారథ్యంబుఁజేసి యాకార్యంబు కొనసాగఁజేయవలయు నని కోరుచున్నదాన." అనవుడు బృహన్నల నవ్వుచు "నమ్మాయీ! నీకిదియేమివెట్టి. నీవంటి యాఁడుబిడ్డలకు నృత్యంబు నేర్పుకొనునట్టి నే నేడ సారథ్య మేడ? నన్నా నీవిట్టి

పనికిఁ బనుచుట? చాలుఁజాలు!" నని తన కప్పని సమ్మతంబు గాన
ట్లనితండు నటింప వెండియు నుత్తర "నీప్రజ్ఞ నేను సైరంధ్రివలన వింటి.
నీకిది తప్పదు. నావెంట వచ్చి మాయన్నందర్శింపుము" అని వాకు
చ్చెను. బృహన్నల తన కిష్టములేనట్లై యభినయించుచు నామెవెంట
నుత్తరునికడ కరిగెను. ఉత్తరుఁడు పారుం గనుఁగొని యిటనియె.
"బృహన్నలా! నీవు సూతకృత్యంబు నేర్తు వని నేను వింటి. కౌరవ
సైన్యవిజయంబునకై యరుగఁదలఁచుచున్న నాకు నీవు సారథ్యంబు
సేయుము. నావంటి మేటివిలుకాఁడు నీవంటి వేడిని నృత్తవిద్య నేర్పు
వానిని సారథిగాఁ గొనిపోవుట హాస్యాస్పద మని నేనెఱుఁగుదును.
కాని తొల్లి యర్జునునకు నీవు సారథ్యము చేసితి వని విని రథచో
దకత్వమునకు నీవు కొంత పరిచితుఁడ వనిసమ్మి నేను దీని కొడంబడి
తిని. అరదంబు నడుపునెడ నిన్నుఁజూచి కౌరవులు పకపక నవ్వుదురు.
నిన్నుంబట్టి నామగంటిమికిఁగూడఁ గొంతకొఱంత వాటిల్లవచ్చు.
ఎట్లయిననుసరె కార్యప్రాధాన్యమునుబట్టి నేను దీని కియ్యకొనవలసి
వచ్చె. కాని నీకొక్కమాట చెప్పెద వినుము. నీవు నృత్తవిద్య
నేర్చుచు నాఁడువాండ్రిమధ్య మొదటినుండి బ్రితికితివి. సైన్యముల
మొగ మెఱుఁగవు; కయ్యములచొప్పులు తెలియవు; రణభేరీభాంక
రణములు వినఁగానె గుండె లదురును. జాగరూకుఁడవై యుండుము.
కౌరవసేనలో మహాయోధులు గలరు. వానసోనల తెఱఁగున బాణ
ములు నిరంతరాయముగ మీఁదఁ బడును. అట్టియెడ జంకి రథ
మును గుఱ్ఱములను నన్ను విడిచి పారిపోయెదవుసుమీ! అట్లు పారు
దువేని నిన్నుఁబట్టి ధ్వజస్తంభమునకుఁ గట్టెద. పిరికికంఠ లేక నీవు
మిక్కిలి నిపుణతతో నరదము నడుపుదువేని నాట్యరంగమున నీవు
కన్యకామణుల నాడించిన తెఱఁగున యుద్ధరంగమున భీష్మద్రోణ
దుర్యోధనాదియోధులను నే నాడించెద. నీవు పిరికితనము చూపుదు

వేని నాప్రతాప మంతయు గంగలోఁ గలిసిపోవును" ఆబీరములు విని యర్జునుఁడు మందహాసము సేసి "నృపకుమారా! సారథ్యము కొం చెము నేర్తును. నానేర్చినకొలఁది వెఱపులేక పనిచేసెద. నాపనిఁ జూచి నీవు మెచ్చవలయుఁ గాని యిట్లుసేయుదు నట్లు సేయుదు నని యిప్పుడు చెప్పినఁ బ్రియోజనమేమి?" యని యూరకుండెను. అపు డుత్తరుఁ డాతని కొక్క కవచము నిచ్చి తొడిగికొ మ్మనియె. అది తొడిగికొనుట తనకుఁ జేతఁ గానట్లు నటించి పార్థుఁ డావర్మము మేనఁ గప్పుకొనియె. "కవచమే తొడుగుకొనఁ జాలనివాఁడవు నా కేమిసారథ్యముచేయఁగల"వని నవ్వుచు నుత్తరుఁడు తన పీఠమునుండి లేచి యతని కాకవచముఁ దొడిగి "రథ మాయత్తము సేయు ము. సిడ మెత్తుము నానావిధాయుధముల రథముపైఁ బెట్టుము. మేలిగుఱ్ఱములం బూన్పుము." అని చెప్పి వానిం బంచెను. అర్జునుండును లాయమున కరిగి కల్యాణలక్షణము లు గలిగి వేగవంతములైన హయములందెచ్చి యరదమునకుఁ గట్టి సిడ మెత్తి యాయుధములు వెట్టి తేరాయత్తము చేసితి నని యుత్తరున కెఱింగించెను. ఉత్తరుండును రత్నఖచితములైన కాంచన భూషణము దాల్చి శిరస్త్రాణము దొడిగి సుగంధపుష్పదామక ములు మెడ వైచికొని తల్లికిని నంతిపురమునం గలవృద్ధజనమునకును మ్రొక్కి వారిదీవనలు వడసి బ్రాహ్మణులదీవన లందుకొని కంచు కులును సేవకులును జయజయధ్వనులు చేయ స్యందనం బెక్కి రాజ మార్గమున నరుగఁదొడఁగె. పౌరపురంధ్రులు మంగళాక్షతలు పు ష్పములు లాజలు చల్లి యాతనిం దీవించి బృహన్నల నుద్దేశించి "ఖాండవవనము, దహింప నరిగినప్పుడు విజయున కెట్టివిజయంబు నేకురె నట్టివిజయంబె మాభూమింజయునకుఁ గలుగునట్లు నీవు సార థ్యంబు సేసి కిమ్మఱువిజయమంగళధ్వనులతో నరదంబు దోలుకొని

పురము పరివేశింతువుగాక" యని మంగళపదములగు వాక్యములం బలికిరి. వందిమాగధు లభినందించిరి. సారథ్యము సలుపుచున్న బృ హన్నలం జూచి పౌరాంగనలు కొందరు, "అమ్మకాక్క! ఇది యేమి యక్కజమమ్మా! కుమారునివంటి యుత్తరకుమారుడు కురుసైన్య మర్దనమున కఱుగుచుండ నీపేడి యరదము నడుపఁబోవమమ్మా! గ జ్జెలు గట్టుకొని యెట్టయెదుట నిలచిన యోషిజ్జనమునకు నృత్తవిద్య నేర్పుట యనుకొని యీతఁడు సారథ్యమున కంగీకరించెనా తాళము వాయించుట యనుకొని సమ్మతించెనా? ఈపేడి పాడి యెఱుఁగక తా నిప్పని కొప్పుకొనెననుకొనుము. లోకోత్తరుఁడగు నుత్తరుఁడెట్లు దీని కొడఁబడెనమ్మా? కాదుకాదు. ఒక్కసారథి నైన నూర నుండ నీక యెల్లవారల దక్షిణంపు దెసకుఁ గొట్టుకొనిపోయిన యీవిరాటు నవవలెఁ గాని వీని నన్నఁ గార్యమేమి? ఔఁగాక! తొడలు లేని యనూరుని సారథిం జేసికొని జగత్త్రియశోభాకరుఁడగు పరిభాకరుఁ డు నిశాసమయము నాక్రమించిన యంధకారమును నిర్మూలనము చేసి దేదీప్యమానపరిభలతో వెలుఁగునట్లే యీ రాజకుమారుఁడును మగంటిమి లేని యీపేడిని బేరునకుమాత్రము సూతుఁడుగ నుంచు కొని తన పరిభావమునచే యరులం గెలిచి వచ్చుఁగాత" యని తమ కుందోఁచినపోలిక నొండొరులతోఁ జెప్పుకొనఁ జొచ్చిరి. స్తోత్రింపి యుఁడైన యుత్తరుఁడు వారినూటల నాలించి సంతోషముచేత నుప్పొంగుహృదయముతో రథారూఢుఁడై పోవఁజొచ్చెను. ఆముగ్ధాం గనల సంభాషణములు ధనంజయునకు మందహాసకారణములయ్యెను. కర్మకర్మమున నరణము పురము దాఁటి నగరము నంటియున్న పేటలు దాఁటి యుత్తరంపుదెసకరుగ నుత్తరుఁడు రథమువెంట నంటి పఱుగులెత్తుకొనివచ్చు గోపాలకులం బిలిచి యాలమంద లెచ్చట నున్న వని యడిగి యవి యున్న తావు వారివల్ల నెఱింగి యరద మూ

చక్కఁగిం దోలు మని బృహన్నలతోఁ జెప్పెను. బృహన్నల యట్లే చేయ రథము క్షణమాత్రములో గౌరవబలము దృష్టిగోచర మగు నంతసామీప్యమున కరిగెను. అప్పుడు కౌరవసైన్యమందలి రథనేమి ఘట్టనధ్వనులును బృహద్గజబృంహితములును నుత్తమతురంగ హేషా రవములును ధనుష్టంకారములును సైనికుల పరస్పరసంభాషణధ్వా నములును భేరీభాంకరణములును నుత్తరునకు శ్రవణగోచరమయ్యెను తేరు వెండియుఁ గొంతదూర మరుగునప్పటికి రత్నఖచితములై కన్నులు మిఱుమిట్లుగొలుపు ధ్వజములును నానావర్ణములు గలపడ గలును గవచశిరస్త్రాణకాంతులును నేత్రగోచరము లయ్యెను. అగు టయు నుత్తరునిమనమునఁ దొల్లి నెలకొనియున్న యుత్సాహము సర్వమును డిందుపడియెను. దానిస్థానమున భయము నెలకొనియెను. స్నానముచేసిన తెఱఁగున నెమ్మోన ముచ్చెమటలు పోసెను. అంగక ములు వడఁకెను. చూపు రిచ్చవడియెను. మొగము వెలవెలఁబాఱెను. ఎలుంగు సన్నగిలెను. నోట మాటవెడలుటే కష్టమయ్యెను. అట్టి యవస్థలో నుండి యుత్తరుఁడు మెల్ల మెల్ల బృహన్నలంబిలిచి తొ టుపివడునుడులతో నిట్లనియె. "బృహన్నలా! కౌరవసేన కంటఁబడిన తోడనే జయముగాంచుతలపు పోయినది. భయము పిశాచమట్లు నన్నావరించినది. చండతేజోనిధులయిన భీష్మద్రోణకృపాశ్వత్థామ ముఖ్యులగుశూరశిఖామణులను నేను గెలువఁగలనా? నాయంతరమేమి వారియంతరమేమి? ఒకఁడు పరశురాముని గెలిచినజోదు; ఒకఁడు సకలరాజకుమారగురువు. ఒకఁడు రుద్రతేజుఁడు. ఒకఁడు భానుపరి తాపుఁడు. నేను పరమమూఢుఁడనై స్వబలపరబల తారతమ్యములు దెలియక యంతఃపురాంగనల సన్నిధిని నోటికివచ్చినట్లు బీరములు వలికి క్రొవ్వి కుడిచి కూర్చుండలేక తలకుఁ దగనిపని బూని వచ్చితి. రథము పోవసీకుము. కళ్ళెములు బిగఁబట్టి నిలుపుము.

రథవేగమునఁ గౌరవసేన డగ్గఱిన కొలఁది నేను మృత్యు దేవత సమీపమున కరుగుచున్నాఁడ నని తోఁచుచున్నది. అయ్యో! నే నీకయ్యమున వేఱుభంగి నైతినేని మాయమ్మ నాకొఱకెంతవగచునో! నాచెలియికాం క్రైంతచింతింతుకో బృహన్నలా! బృహన్నలా! తోలవల దనివేఁడుకొన్నను రథ మింకనుతోలెదవేమి? నామాటలు నీకు వినఁబడుట లేదా? అయ్యయ్యో! నాదో వేళాకోళమా నీకు? నే నెవడ వనుకొంటివో! నీయేలిక యయిన విరటుని పుత్రుఁడను. నీ మొండితనము మానాయనతోఁ జెప్పి తల దీయించెద. జాగ్రత్త, ఆఁపు రథ మాఁపు" అని నానాపరికారముల బలవించుచున్న రాజనందనుం జూచి బృహన్నల లేనవ్వువెన్నెలమొగమున నిండ నిట్లు కఠినముగఁ బలికెను. నృపకుమారా! అంతఃపురంబునఁ గాంతాజనమధ్యంబునఁ గూర్చుండి కోసిన కోతలేమి? యీచేత లేమి? భీష్ముఁడెంత ద్రోణుఁడెంత కర్ణుఁడెంత యని బీరంబులు పలికితివి. ఇప్పుడు కౌరవసేనం జూచి, సింగముంజూచి పరుగెత్తు లేడితెఱఁగున బాఱఁజూచుచుంటివి. పుట్టినది రాచపుట్టువుగాదా? ఏవంశమున యయాతి దుష్యంత భరత ప్రముఖు లగుమహాపాలురు జనియించిరో యావంగడంబున జనియించినాఁడవు. అమ్మహాశూరుల శోణితమె నీరక్తనాళముల బ్రవహించుట లేదా? నీదేశమును నీ పసులను బరరాజులువచ్చి యాక్రమించినప్పుడు బహుకారణములచేత వినశ్వరమైన యీదేహము దాఁచుకొని దేశము పరుల కొప్పగించుటకు నీకు సిగ్గులేదా? నీహృదయమున స్వదేశాభిమానము చచ్చినదా? దేశమన్యాక్రాంతముఁ జేసి తుచ్ఛప్రాణములు రక్షించుకొనుట కంటె నరి కేడురుగాఁ బోయి కత్తిపోటు దిని మేను దొఱఁగరాదా? దేశత్యాగము కంటె దేహత్యాగము మేలని యెఱుఁగవా? శూరుఁడొక్కసారియె చచ్చును. పంచ పడిసాయలు చచ్చును. అనగా భ

యము కలిగినప్పుడెల్ల వాఁడు చచ్చినట్లె తలంచును. నీ వున్నంత మాత్రమున నీవసుంధరకు గొప్పతనము రాదు. నీవు చచ్చినంతమాత్రమున వెలితిరాదు. కోటానకోటు లయిన శూరుల రక్తధారలచే నీపుడమి తడిసి గట్టిపడినది. జ్వరములు వచ్చి శ్వాసకాసలు వచ్చి విసూచి మసూచి ప్రముఖము లగు దారుణరోగములు వచ్చి యెందరో క్షణక్షణముఁ జచ్చుచున్నారు. నీవును నేదో రోగమువచ్చి నెప్పుడో చావక పోవు. ఏదో రోగము పాలయి కుక్కవలెఁ బిల్లివలె బశువువలె భీరువువలెఁ జచ్చుటకంటె నాయుధపాణివై రణరంగము సొచ్చి పవిత్రమైన శస్త్రమరణము నొందుము. రోగపీడితుఁడ వై చచ్చి నరకంబున కరుగుట కంటె శస్త్రమరణము నొంది వీరస్వర్గము జూఱలాడుము. క్షత్రియాంగనలు వీరమాతలు గావలయు నని వీర పత్నులు గావలయు నని నీతల్లి నిన్నుఁ గని వీరమాత యనిపించుకొనఁ దలఁచినది గాని భీరుమాత యనిపించుకొనఁ దలఁచుకొనలేదు. ఇప్పుడు భీరుమాత యగుచున్నది. నీకతన నామెకు వీరమాతశబ్దము సార్థకమగుటకు మాఱు నిరర్థక మగుచున్నది. వీరుం గన్నదల్లియే తల్లిగాని భీరుంగన్న తల్లి ప్రజావతియయ్యు గొడ్రా లనుటకు సందియము లేదు. నీవంటి పిఱికిబిడ్డలు చిరకాలము జీవించి తల్లిదండ్రులకు రాచవంగడంబునకు నపకీర్తి తెచ్చుటకంటెఁ బురిటి లోన నుసురులు వాసిపోయినఁ గడుంగడు మేలగు. కురుబలమెట్టిదో మున్నెఱుఁగవా? చండార్చిష్మంతులవంటి భీష్మద్రోణాది మహాపరితాప సముద్రులు నిర్ణిద్రతేజు లా బలగంబున నున్నవా రని తెలియదో నీకు? చెలిమికాండ్రం గూడికొని సొగట యాడుట యనుకొంటివా? పువ్వుఁదోటలఁ దిరుగుట యనుకొంటివా? యథేచ్ఛముగ సరససల్లాపము లాడుకొనుట యనుకొంటివా? ఇది కయ్యము గాని వియ్యము గాదు. చాలు చాలు నీ పిఱికితనము కట్టిపెట్టు. నీవు మడ

మదిరుగక వెనుకంజ యిడక కయ్యంబున నుతికి దండిమగలం బొడిచి గెలిచి వచ్చినను వారిచేఁ జచ్చినను నీతల్లి సంతసించునుగాని నీవు రణంబు విడిచి వెనుకఁ దిరిగిచూడక నాఁడుదాని తెఱంగునఁ గుయ్యిడుచు నిల్లు దూరిన నీతల్లి సంతసింపదు. అట జావక యిటకేలవచ్చితి వని యడుగును. కావున నీవిప్పుడు తల్లిమాటయు దండ్రిమాటయుఁ జుట్టముల మాటయు దలంపక సుస్థిరుఁడవయి యరదంబునఁ గూరుచుండుము. నీకు విజయము తప్పక - చేకురు. పశువుల విడిపింపక నీవు నగరమున కరిగితివేని మన నిద్దఱను బౌరులు నరపశు లందురు. ఆపసులతోఁ బాటు మనసిద్ధజేని గౌరవులు చెఱబట్టుకొండె మన మప్పశువుల విడిపించుకొండె సేయవలయు గావున నేనరదంబు నడిపెద. నీవు విల్లందుకొని కయ్యమునకు సిద్ధముగ నుండుము." అని యుల్లము చ్చిపోనాడిన యాబృహన్నలపలుకులు భయగ్రహావిష్టుఁడయిన యాతనిచెవిం జొరలేదు. అక్కతమున నానృపకుమారుఁడు శవమున కయిన రోసము గలిగించునట్టి యాతనిపలుకులవలన నించుకేనియు లాభమునొందక తనమాట తనదిగా వెండియు బృహన్నలం గనుఁగొని రథ మాపు మనియడిగి విసికి మాతఁడు తనమాట సరకుగొనక స్యందనము దోలుచుండుటం జేసి చేయునదిలేక కన్నీరు వరదలై కార నేడ్చుచు నరదంబు మీఁద నిలువంబడి గుభాలునకిందికుఱికి వెనుకకుఁ జూడక పరువెత్తసాగెను. అర్జునుఁ డదిచూచి పగ్గములు బిగించి హయంబుల నిలిపి రథమాపి తానును నేల కుఱికి వానివెంటఁ బరుగెత్తసాగెను. రథమాపి సవ్యసాచి యుత్తరునిఁ గలిసికొనునప్పటి కానృపకుమారుఁడు నూఱు బారలదూరము పరుగెత్తెను కోపించిన మదపుటేనుఁగు తెఱంగున ఫల్గుణుండు మిక్కిలి వేగమున వానివెంటం జని వానిఁ బట్టుకొని "నృపకుమారా! రారమ్మనఁ దొందరిగెదవు? కయ్యమునకు వచ్చుటకుఁబోవుటకు నీయిష్టమేనా"

యని యాతని బట్టుకొని యరదము దెసకీడ్చి తెచ్చుచుండెను. అప్పు డుత్తరకుమారుడు విహ్వలచిత్తుడై "అయ్యో! బృహన్నలా! బృహన్నలా! నీయుద్ధముపేరు దేవుఁ డెఱుఁగు నన్ను విడిచిపెట్టు. నీపసులుదొంగలదోల నన్ను విడిచిపుచ్చుము. నాతల్లికి నే నొక్కఁడ నే కొడుకును. నన్ను విడిచి యామె నొక్క సిమిషమైన నిలువజాల దు. నా కున్న బంగారపు నగలన్నియు నీ కిచ్చెద. నాపసిడి దువ్వలు వలు నేవె పుచ్చుకొను. నీకుగావలసినన్ని యేనుగు లిచ్చెద. గుఱ్ఱము లిచ్చెద. అందలము లిచ్చెద. అవి చాలవేని మాయయ్యతోఁ జెప్పి నీకేవి యభిమతంబులవి యిప్పించెద. నాప్రాణము రక్షించి యీపు ణ్యము గట్టుకొనుము. నీ పాదములపైఁబడి ప్రార్థించెద. నీవే తం డ్రివి నీవేతల్లివి. నీవే నాపాలి దైవఁబవు. భయజ్వరకంపితుఁడ నైన నామీఁద నించుకదయారసము వర్షించి నామనస్సు చల్లబడఁ జేయు ము. మాయిట నింతకాలముండి మాయన్నము తిన్నందులకు నా కీపాటిమేలు సేయుము. కంఠమునం బ్రాణములుండగా నీవుచేసిన మేలు మరువను. బృహన్నలా! బృహన్నలా! బుద్ధిలేక యుద్ధమునకు వచ్చితిని. ఆలకాపరులు,వచ్చి పసుల విడిపింపు మని నన్నుఁ గోర నేను మహాశూరుడ ననుకొని బాలిశుడ నయి యీపనికి దొరకొంటి. ఈతప్పు క్షమియింపుము. నేను వీరుఁడనుగాను. నాతల్లి వీరమాతగా దు. నాతల్లినినాకుఁ జూపుము. నాయంతిపురమునకుఁబోనిమ్ము"అని యెన్నో విధముల వేడికొనెను. మహాశూరునకు భీరుని యాలాప ములు కరుణపుట్టించునా? అతని దీనాలాపముల కించుకేనియుఁ జెవి యిడక కవ్వడి వడివడి వానిఁబట్టితెచ్చి యరదముపైఁ గూలనేసివాఁడు వెండియుఁ గ్రిందిగురికి పారిపోకుండ ధ్వజస్తంభమునకుఁగట్టి "కుమా రా! నిన్ను నేను విడువను. రథికుడ వగుటకు నీకు భయమయ్యెనేని నీవు నాకు సారథివి కమ్ము. నేను రథికుడనయి కౌరవులతో బోరి ప

సులం దెచ్చెద" అనవుడు రాజకుమారుఁడు సంతసించి సారథ్యం బున నిడంబడియెను. అప్పు డర్జునుఁడు వానికట్లువిప్పి నొగలపై గూర్చుండబెట్టి హయముల నడపించు తెఱంగులు నిలుపు తెఱంగులు గొన్నిచెప్పి తాను రథికు డయ్యె. తాను రథికుడయి యచ్చటికనతి దూరమునన్న శమీవృక్షము. దాపునకు నరదమును దోలుమని యుత్తరునికి జెప్ప నాతం డట్లకాక యని రథ మాదెసకు నడుపజొ చ్చె. ఇంతకుమున్ను విరాటనందనుఁడు తేరుషిగి పాఱుటయు సారథి వానివెంట నేలకుఱికి రాజనందనునివెంట బరుగెత్తి వానిందోడ్తొ చ్చుటయు దూరముననుండి కౌరవవీరులలో సామాన్యులగువారురథి కుని పిరికితనమునకును సారథిపేడిరూపమునకును గడుంగడు నవ్వి "అహహా! పిరికిమగనికిబేడిసూతుఁడుసరిపోయినాడు. ఇట్లుండవలయు గదా. రథికసారథులపర్జ్ఞావిశేషంబులు. ఆకృతిచేతనే మగతనము లేని వాఁడొకఁడు; మనంబున మగంటిమి లేనివాఁడు మఱియొకఁడు. ఏటికి వీ రిచ్చటికి వచ్చిరో. భళిరా! వీరిచేష్టలుదర్శనీయములుగ నున్నవి." అని యెగతాళి చేసిరి. ప్రాజ్ఞులగువారు బృహన్నలయాకారవిశేషం బులు గమన వైఖరులు పోల్చిచూచి "ఔరా! బాహుబలోర్జితం బట్టియు గమన వైఖరింబట్టియు నీతం డర్జునుఁ డని తోఁచుచున్నది. పేడిరూపు చాల్చి యాతఁడు విరటునియింట నజ్ఞాతవాసదీక్ష సంపూ ర్తిచేసి యుండఁబోలు! సుశర్మ దక్షిణ గోగ్రహణంబు సేయ విరా టుఁడు బలంబుల నెల్లఁ గూర్చుకొని యాదెసకుఁ బోయి యుండ నోపు. కౌరవసేన యెట్టిదో యెఱుంగక తానె కౌరవులు పట్టిన పసు లను విడిపింతునని సాహసంబున నిటువచ్చి యీకుమారుఁడు మనలం జూచి వెఱచి పాఱ నుంకించియుండు. మర్జయపరిత్రాణనిధి యగు నర్జు నుఁడు వానిం బట్టి యదరంబునం బెట్టనోపునని వినిశ్చిత హృద యుఁడై యీయిరువురమీఁదనె చూడ్కి నిపిలి వారి చేష్టలం గని

పెట్టుచుండిరి. అప్పు డర్జునుఁడు శమీవృక్షసమీపంబునకుంజనియెను. అంత నిర్భయముగా యుద్ధసన్నద్ధుఁ డగుచున్న యయ్యర్జునుఁ గనుం గొని కౌరవసైనికులు భయము నాశ్చర్యము నొందఁ జొచ్చిరి. కౌర వసైన్యమున దుర్నిమిత్తములు పెక్కులు దోఁచెను. శిష్యవత్సలుఁ డగు ద్రోణాచార్యుఁడు పేడిమాపున శమీవృక్షమున కరిగిన యాబృ హన్నల రూపరేఖావిభాసములు, గమనవైఖరులు బాహువిస్ఫారణ ములు తెప్ప వాల్పక చూచి యాత్రుఁడు నర్జునుఁడు గావలయునని మనమున నిశ్చయించి "యజ్ఞాతవాసము పరిపూర్తిగాకుండ నీతఁ డువచ్చి కౌరవులకుఁ గానఁబడియె నేని తొల్లి సేసినసమయమునుం బట్టి వెండియుఁ బాండవులసు దుర్యోధనుఁడు ద్వాదశాబ్దము లరణ్య వాసమును నొక్కయేఁ డజ్ఞాతవాసమును జేయఁ బనుచుంగాఁబోలు! అయ్యో! దుర్యోధనునితలఁపు తుదముట్టె" నని మనమున విషాద మునొంది తనమాట లన్యులకుఁ దెలియకుండ భావగర్భితముగా మందాకినీనందనునితో నిట్లనియె. "వీనియాకారము చూడ దేవేం ద్రునియట్లున్నాఁడు. ఆహంకరణమెగాని యొండేమియు నెఱుఁగఁడు. ఈతఁడింత తెలివితక్కువవాఁడేమి. మనమోఁది కీతెఱంగున రాఁద గునా? తనసేమ మించుకయుఁ దలంపకున్నాఁడే. ఈతఁడు మూర్ఖుఁ డనుకొనవచ్చునా; కోవిదుఁ డనుకోవచ్చునా?" ఆపలుకులు గాంగే యుఁడు విని వానిభావము దెలిసి తానును గూఢముగానే యిట్లుత్త రము చెప్పెను. "మనమిప్పుడు శత్రిపుఁ కొలఁది యెఱిఁగి మనకొ లఁది యెఱిఁగి వచ్చితిమి." మన కే భయమును లేదు. సంచలింప వలదు." అనవుడు ద్రోణాచార్యుఁడు పార్థుని కజ్ఞాతదీక్ష వలనిభ యము లే దని భీష్మునివాక్యముల పలనఁ దెలిసి సంతసించియాతం డర్జునుఁడని యెల్లవారికిం దెలియునట్లు జెప్పఁ దలఁచి యిట్లనియె. "చిరకాలము గుహాంతరమునందు వసియించి పేరాఁకలిచే నకసకం

బడుచు మత్తమాతంగయూథము కంటఁ బడినతోడనె యొక్కయే టున నాయూథమ్మపై కుఱుకుమృగేంద్రము చండమున నీయర్జు నుఁడు చిరకాంతారవాసఖిన్నమతి యై మనసేనపైకివచ్చుచున్నాఁడు. మనసేనలో దేవాసురులం గెలువఁ జాలినసకలశస్త్రాస్త్రకోవిదులు మహావీరు లనేకులు కలరు గాని మబ్బువిడిచిన యెండతెఱంగునఁ దీవ్రకోపాగ్నిప్రేరితుఁడై వచ్చు నీతని నిప్పుడు మార్కొనుట యరిది యని నాకుఁ దోఁచుచున్నది. ఇట్లనుటచేత మేమొడళ్ళుదాఁచు కొని రాజునిమిత్తమయి పోరు సలుపకుందుమని తలంపవలదు. చిర పరివర్ధమానకుపాగ్నిభీషణుఁడగు పార్థుని సాహసము దలంచియు నిప్పుడు పొడముచున్న దుర్నిమిత్తములు సూచియు నిట్లనవలసె. అదె! చూడుఁడు మార్తాండుఁడు మాసెను. గోమాయువులుగూసెను. దిక్కులనుండి ధూమములు బయలు వెడలుచున్నవి. ఏనుఁగులు మ్రొగ్గుచున్నవి. ఉత్తమతురంగములు నిష్కారణముగఁ గన్నీరువిడు చుచున్నవి. ఆయుధములు తమయంత మండుచున్నవి. చెట్లమ్రోఁద గాక ఘూకఘూత్కారములు చెలఁగుచున్నవి. వీనిచేత జయము సందియమని నేఁ దలంచెద. ఐనను రాహుతులు తమతమగుఱ్ఱములపై నేనుఁగులపై నెక్కి యాయుధపాణులై యుండుఁడు" అని యాచార్యుఁడు తనయభిప్రాయము చెప్పుచుండ రాధేయుఁ డధిక్షేపపూర్వకముగా నాతని కిట్లనియె. "ఆచార్యా! ఇవి యేటిపలుకులు? క్రోధాంధీభూతచేతస్కుఁడైన యర్జునున కెదురై పోరువారు మనిమొనలేరా? కౌరవసేన యంతగొడ్డువోయెనా? నీకుఁ బ్రియసిద్ధ్యండగుటచేతనా బట్టువోలె నర్జునునిదోఃపరితాపములు వేనోళ్ళఁ బొగడుచుంటివి. ఇది శత్రిదోస్సారము పరిశంసింపఁ దగినసమయమా? చేవలేకపోయినను మనబలములలావును, సామర్థ్యమును నెన్న వలసినమీరు మనసైనికులకుత్సాహము గలిగింపవలసినమీరు వగ

వానిఁ బలు తెఱఁగులఁ బొగడుట పాడియగునా? పాండవపక్షపాత మున్నపక్షమున దండయాత్రికు రాక యింటికడ నుండదగును. వచ్చిన వెనుక సైన్యములకు సైన్యములు గలుగకుండఁ బలుకవలయు. మీరు బ్రాహ్మణులరు. విశేషించి కురుకుమారాచార్యులు నగుట చేత మి మ్మేమియు ననలేక మీసుయోధనుఁ డూరకున్నవాఁడు." అంతలో రాఛేయుని మాటలకు సుయోధనుఁ డడ్డువోయి "మిత్రమా! ఆచార్యునితో మనకు వాదమేల? ఈతఁ డర్జునుఁడైన మనకు భయములేదు. అజ్ఞాతవాస మింకను సంపూర్తికాలేదు. కావున నీతఁ డర్జునుఁడైన పక్షమునఁ బాండునందనులు వెండియు బండ్రెండేండ్లు వన వాసమున కరుగవలయును. పార్థుఁడు గానిపక్షమున దక్కినవారితో బనిలేక నే నొక్కఁడనె మదీయచాపనిర్ముక్త కూరనారాచముల వానిం బిలుకుమార్చెద." నని వ్యూహము పన్ను మని గాంగేయు నితోఁ జెప్పెను. అతఁడట్లు సేయఁ దొడఁగెను. అంతలో నుత్తరుఁడు రథము శమీమహీరుహసమీపమునకుం దోలుకొని పోయెను. అపు డర్జునుఁ డుత్తరుం బిలిచి "రాజకుమారా పాండునందను లజ్ఞాతవా సమున కరుగునప్పుడు దమయాయుధములన్నెల్లఁ గట్టఁగట్టి యీజమ్మి మ్రాకినిపై నిడిరి. అందు ధనంజయుఁడు పట్టుగాండీవమహాచాప మున్నది. మనము సామాన్యముగ వాడుకొను చాపంబులు బలహీ నములు నిష్ప్రయోజనములు. గాండీవము నాచేతనున్న యెడలఁగౌర వసేనాకాంతారమును నవలీల, గాల్చి వైచెద. కావున నీవీమహీరు హమెక్కి యాకట్ట విప్పి యందున్న గాండీవంబు సంగ్రహించి నాకం దిచ్చి తక్కినయాయుధముల నెప్పటియట్లు కట్టకట్టుము." అనిచెప్పెను. అతఁడు చెప్పినచొప్పునఁ జేయక తప్పదని యుత్తరుఁడు భూరుహంబు నెక్కి శవాకారమున నున్న యాయుధముల కట్టజూచి యది శవంబకా దలఁచి "అయ్యో! బృహన్నలా! యిదియేమి ఉత్తమక్షత్రియకుమా

రుఁడను పవిత్రుఁడను. అట్టి నన్ను నిట్టిపీనుఁగు నంటఁ బనుచుట నీకు న్యాయమా? నీకు సారథ్యమున కియ్యకొంటి నని సమస్త నీచకార్య ములకు నన్నుం బసుపఁ దలఁచుకొంటివా" యని పలుక ధనంజ యుఁడు వానిసందియము వాపఁ దలఁచి "భూమింజయా అది పీనుఁగు గాదు. ఆయుధముల నొరులు చూచి హరింపకుండఁ బాండునందనులు శవాకారముగఁ గట్టిరిగాని నిజముగ శవమైనపక్షమున దానిని స్పృశి యింప నీవంటినృపకుమారతిలకము నంపుదునె? నే నంతయూచిత్యముఁ బాటింపనివాఁడనె? అది పీనుఁగుగాదు. నీవు నిస్సంశయముగ నాకట్ట విప్పుము." అని భయము వాపుటయు భూమింజయుఁడొక్కశాఖపై స్థిరముగఁ గూర్చుండి యాకట్ట విప్పెను. విప్పినతోడనే యిందధను స్సును మించినగాండీవాది సాధనములు వానికన్నులకు మిఱుమిట్లు గొల్పెను. ఆతఁడు మహాద్భుతము నొంది చాపరాజం బైనగాండీవం బు దీసి నర్జునునకందిచ్చి తక్కిన యాయుధములు పార్థునకుంజూపి యవి పాండవులలో నెవ్వరెవ్వరు ధరింతు రని యడిగి యర్జునుని వలన వానివృత్తాంతము సవిస్తరముగా నెఱిఁగి భండనంబుల భీమసేనుఁడుధరియించు కాలదండతుల్య గదా దండంబుచూచి యది వాయునందనునిదని తెలిసి యద్భుతహర్షంబులు పెనఁగొన దానిని వెండియు నాకట్టయందుఁ గట్టి పార్థునకిట్లనియె. "బృహన్నలా! పాండునందనులు తమ యాయుధముల నీశమీ వృక్షమున నిక్షిప్తము చేసి యెందరిగిరి? వారిప్పుడు జీవించి యున్నవారే? రాజసూయమహాధ్వరంబు గావించి పుడమిఁగల రాజు ల నందఱిం గెలిచి కప్పంబులుగానుకలు గ్రహించిన యాయుధిష్ఠిర సార్వభౌముఁడెం దరిగి యున్నవాఁడు? కౌరవకురంగ మృగేంద్రుఁడై న భీమసేనుఁడు కుంభనిక్షిప్త భుజంగము చందమునఁ దనపెంపును లావును నడంచుకొని యెందుఁ గుందుచున్నాఁడు? ఎక్కటికయ్యను

న ముక్కంటిని మెప్పించిన కవ్వడి యెవ్వితంబున వెతలు గుడుచుచు నెండున్నవాఁడొ గదా! మన్మథాకారు లగుమాద్రీకుమారు లొకని యింట నుండి చాస్యంబు సేయఁ దగినవారె? పాండవపట్టమహిషి యైన పాంచాలరాజనందన యేరాజపత్ని నిప్పుడుకొలిచి నీచకర్మంబులు సేయుచున్నదొకదా! కటకటా! విధియెంతనిర్దయుఁడు! మార్తాండ బింబంబును మబ్బుగప్పినట్లు దుర్నివారతేజోనిధు లగువారిని నజ్ఞాతవాసదీక్షాప్రచ్ఛన్నులఁ జేసెఁగదా! ఆమహాత్ములకు నేను మేనల్లుఁడను. వారిసేవము నాకవశ్యము జ్ఞేయము. వారియునికి నీవె ఱుఁగుదేని దయచేసి నాకెఱిఁగింపవలయు" నని వేఁడుటయు నర్జునుఁడు రహస్యము మాటుచేయవలసినకాల మతిక్రమించుటంజేసి తమయుదంత మెఱిఁగింపఁ దలఁచి యిట్లనియె. "కుమారా! మర్మంబు విడిచి మాటలాడెద వినుము. పాండవులు సుఖులయి యున్నవారు. నీనగరంబుననె యున్నవారు. జనక సమానుఁడగు నీజనకునిం గొలిచి యాతని యనుగ్రహం బను తెప్పచే నజ్ఞాతవాసదీక్షా సముద్రమును నిరంతరాయముగఁ దరించిరి. యుధిష్ఠిరుఁడు సన్యాసియయి కంకభట్టను పేర మీయాస్థానంబున నిలిచి యనేకపుణ్యకథాకథనంబున మీతండ్రిమనమునకు వినోదము గలిగించి మీయయ్య యనుగ్రహము నకుఁ బాత్రమై యున్నవాఁడు. మీబానసీఁ డైవలుం డనుపేరఁ బరగుచు మీకుఁ బ్రియాహము రుచ్యము లగువంటకములం జేసి పెట్టుచున్నవాఁడు మాభీమసేనుఁడు. సుమోధనప్రేషితుఁ డైనమల్లుం గెల్చినజగజెట్టి, యతఁడెసుమా! మీయశ్వశిక్షకుఁడె మానకులుఁడు. దామగ్రంథి నామధేయుఁడై యున్నవాఁడు. తంత్రీపాలుఁడనుమీపశుపాలకుఁడె మాసహదేవుఁడు. మాలిని యనుపేర సైరంధ్రివేషమున మీరాజననికి సకలోపచారములు సేయుచున్న యాసుందరి పాంచాలరాజనందన. పలుమాటలేటికి? కౌరవులమీఁదికి నీవరుగఁదలఁచున

ప్పుడు నీకు సారథ్య మొనరింప నంగీకరించి నిన్నిటకుం దోడ్కొనివ చ్చి పిఱికితనమున నీవు పాఱిదలంప నిన్నుఁ బోవనీక పట్టుకొని ని న్ను సారథిం జేసికొని యిప్పుఁడు గాండీవము గ్రహించి కౌరవులతోఁ బెనఁగఁదలఁచిన యీబృహన్నలయే యర్జునుఁడు. నేఁటితో నజ్ఞాత వాసము సంపూర్ణమయ్యెఁ. ఈసంవత్సరమునుండి మాకేవెలితియుఁగ లుగకుండఁ దలిదండ్రుల తెఱఁగున నెక్కుడు దయఁగలిగి మమ్మునుఁబెం చినమీతలిదండ్రుల కెక్కువ కృతజ్ఞులము." అప్పలుకులు విని భూ మింజయుఁడు విస్మితహృదయుఁడై "ఏమి ! నీవ యర్జునుఁడవా? అ ట్లయిన నీకిట్టి పాడురూపమేల వచ్చినది? నేనిది నమ్మఁజాల. ఆపార్థి నకుఁ బదిపేళ్ళుగలవు. ఆపేళ్ళుచెప్పి యవి యేకతమున వానికివచ్చిన వో యాకారణముల నెఱిఁగింతువేని నీమాటలు విశ్వసింతు" ననిప లికెను. పార్థుఁడు మందహాసవికసితముఖుఁడై యిట్లనియెను—"కు మారా! నేనన్యృతము వలుకుదునే? సూనృతవ్రతానుష్ఠానపరతంత్రుఁ డగు యుధిష్ఠిరుని తమ్ముఁడంజుమీ! అర్జునునకుఁగల నామదశకముఁ జెప్పెద వినుము. అర్జునుఁడు, పార్థుఁడు, ఫల్గునుఁడు, కిరీటి, శ్వేతవా హనుఁడు, బీభత్సుఁడు, ధనంజయుఁడు, సవ్యసాచి, జిష్ణుఁడు, విజయుఁడు ననున వాపదిపేళ్లు. తెల్లఁగా నుండుటంజేసి యర్జునుఁ డనిపేరుకల్గె. మాజననియైన కుంతీదేవి పృథయను పేరంబరఁగుచున్నది. పృథానం దనుఁడ నగుటచే నాకా పార్థనామము గలిగె. ఉత్తరఫల్గునీ నక్షత్ర మున జనియించుటంజేసి ఫల్గునుండనైతి. లోకకంటకులగు నివాతక వచకాల కేయాదిదానవులను సంహరించి మహేంద్రుని మెప్పువడసి యాతనిచే నవరత్న ఖచితసువర్ణకిరీటముపారితోషికముగాఁ బడసి తిగావున నేను గిరీటియనఁబరఁగుదు. నాయరదమునకెల్లప్పుడు వెలి మావులఁగట్టించుటం జేసి శ్వేతవాహనసమాఖ్య సార్థకమయ్యెఁ. క య్యములయందు శత్రుసైన్యముల బీభత్సంబు గావించువాఁడగావు

న నన్నుజనులు భీభత్సుండందురు. రాజసూయక్రతు పారంభం బున నెల్లనృపులఁ గెల్చి వారిధనంబులు సంగ్రహించి తెచ్చుటంజేసి నేను ధనంజయుఁడ నైతిని. కుడిచేతఁ నెడమచేతఁ గూడ గాండివంబు సారించి యలుఁగుల నేయునిపుణత గలిగినవాఁడనగుట, నందుముఖ్య ముగ సవ్యహస్తప్రయోగ కుశలుఁడ నగుట సవ్యసాచియనంబరఁగు దు. జయశీలుఁడ నగుటచే జిష్ణుఁడ నైతి. నే నేపోరితమున కరిగిన నా పోరితమున నాకు విజయమే సంపాప్తించుచుండుటంజేసి నన్ను విజ యుఁ డందురు. ఈపదిపేళ్ళుంగాక కృష్ణద్వితీయుండనై ఖాండవవ నంబు గాల్చినప్పుడు నాపరాక్రిమమునకుఁ బ్రీతుఁడై పరిజాపతియు రుద్రుఁడును నాయెడఁ బ్రసన్నులై కృష్ణుఁడను నేకాదశనామంబు నాకిచ్చిరి. ఇదిగాక నరుం డను పండ్రెండవ నామంబుగూడ నాకుఁ గలదు. బదరికావనమున నరనారాయణు లను పురాణమునులు తపం బుసేయుచుందురు. అందు నరాంశంబున నేనును నారాయణాంశము న వాసుదేవుండును నవతరించినట్లు భగవానుఁడైన శ్రీకృష్ణద్వైపా యనుఁడు తొల్లి చెప్పి వింటి. ఆకారణమున నన్ను నరుఁడందురు. ఇదె నానామధేయవృత్తాంతము. కుమారా! నీకిప్పుడైన విశ్వాసము గలిగినదా? "ఆవాక్యంబులు శ్రవణగోచరముల యినతోడనే తనయెట్టయెదుటఁ బేడిరూపున నిలిచినయాతఁడె ధనంజయుఁ డగుట కుఁ బరమహర్షము నొంది భూమింజయుఁడాయుధములు కట్టగట్టి భ ద్రిం బు గ్రహ ని పై నె ప్ప టి య ట్ల యి డి గు భా లు న చె ట్టు మీ ది ను ం డి యు జే కి య ర్జు ను న కు సా ష్టాంగదండపరిణామము చేసి "మహాత్మా! నీదర్శమున సకలకిల్బిష ములు తొలంగెను. ధన్యుఁడనైతి. నీవు సామాన్యుఁడ వనుకొని నిన్నుఁ బలు తెఱంగులఁ దూలనాడితి. నాతప్పులు సైరించి నన్ను మన్నింప వలయును." అని కేలు మొగిచి వేఁడుకొనియెను. అర్జునుఁ

డాతనిఁ బ్రియమూఱఁ గౌఁగిలించుకొని "కుమారా! నీవు గావించిన తప్పేమియు లేదు. జగత్త్రయవిజయ తేజులగు కౌరవవీరులతో నీవు పోరఁగల్లు మవా? నీపిఱికితనము క్షమింపఁదగినదె." యని మేనఁ జేయివైచి తట్టి మన్నించెను. నీ పూర్వాపంబు గ్రహింపుమని భూమింజయుఁడు వేఁడ నర్జునుఁ డట్లు సేయుదునని మహేంద్రదత్తం బును మణిగణవిరాజితంబును నిరుపమాన ప్రభాభాసమానంబును నైన కిరీటంబు శిరంబునఁ దాల్చి రత్నఖచిత కనక కుండలములు కర్ణములఁ గీలించి హస్తంబుల సువర్ణవలయంబులు వెట్టి మయిమ ఱువు దొడిగి పేడిరూపంబు విడిచి యజ్ఞాతవాస దీక్షాసమయంబునఁ దాము విడిచిన యమూల్య వస్త్రాలంకరణములు మరల ధరియించి యక్షయతూణీరము లరదమునం బెట్టి యుత్తరుని సింహధ్వజము దీయించి వృక్షమునై బెట్టించి తనకపిధ్వజము రథమునై నెలకొ ల్పెను. ఉత్తరుఁ డాధ్వజము మిక్కిలి యక్కజంపడి చూచెను. అ నంతర ముత్తరుఁడు నొగలపైఁ గూఁచుండ నర్జునుఁడు రథారూఢుఁ డై దెసలు ప్రతిధ్వను లీన దేవదత్తము పూరించె. ఆమహానినదము విని యుత్తరుఁడు మూర్ఛిల్లెను. హయములు భయభ్రాంతము లై చేష్టలు దక్కి పీనుఁగుల చాడ్పున నిలిచెను. అదిగని యర్జునుఁడు రాజకుమారుని పిఱికితనమునకు మిక్కిలియచ్చెరువడి మొగమున నీళ్ళుచల్లి వెండియుఁ దెలివి వచ్చునట్లు చేసి "ఉత్తర! ఏమిది మూర్ఛ ల్లోయితివి. రాచపట్టివి. కయ్యముల తెఱఁగు లెఱుఁగుదువు. రణ నిస్సాణముల మ్రోతలు, చిందములయులివులు, యుద్ధరంగముల వినఁబడుచుండవా? ఇంతమాత్రమున కింత చకితుఁడవు గానేల!" య ని పలికెను. అదివిని యుత్తరుఁడు "మహాత్మా! రణభేరీభాంకరణ ములు వినియుంటి. శంఖనినాదముల నాకర్ణించియుంటిఁ గాని జగద్భ యంకరం బగు నిట్టి హృదయదారుణశబ్ద మెన్నఁడు వినలేదు. పిడుగు

పడినచందమున నున్నది. గాని చిందమొత్తిన చెలువములేదు. చూడు! అయ్యిలివు విని మింటఁబాఁతెడుఘులుఁగులు చచ్చి నేలరాలినవి. గుఱ్ఱములు శవములట్లు కదలక మెదలక యున్నవి. నీధనుష్టంకార ములు నీశంఖనినాదములు నలోకసామాన్యములు." అని పలికి నేద దేఁటి మరలఁ బగ్గములఁ జేతంబట్టి కొనియె. అర్జునుఁడు రథము డిగి గుఱ్ఱములమీఁదఁ జేయివైచి మేనులు నిమిరి వెఱ వుడిపి మరల రథారోహణము సేసె. పాండవమధ్యముని శంఖరావం బాలకించి కౌరవ బలములు కలగుండు వడియెను. ఉత్తరుఁ డరదముఁ దోల నారంభించెను. అర్జునుఁ డాకర్ణాంతముగ వింటినారి లాగి కురురాజ సైనికులగుండె లవియునట్లు దెసలు మాఱు మోయునట్లు మిక్కిలి భయంకరముగా ధనుష్టంకారము సేయఁజొచ్చెను. ఆచాపనిక్వణ నము నాశంఖధ్వని విని యాచార్యుఁడు భీష్మాదులతో నిట్లనియె. జ్యాఘోషము శ్రవణపుటముల భేదించుచున్నది. శంఖనాదము గుండె లవియఁ జేయుచున్నది. పడగ కన్నులకు మిఱుమిట్లు గొల్పుచున్నది. కిరీటకాంతి యింద్రధనుస్సు మెఱుంగువలె గగనభాగము గ్రిమ్మి కొనుచున్నది. ఆధనువు గాండీవము. ఆశంఖము దేవదత్తము. ఆధ్వజ ము కపిధ్వజము. ఆమకుటము మహేంద్రదత్తము. ఆవీరుఁ డర్జునుఁడు. ఇతఁ డిప్పుడు దుర్నిరీక్ష్యతేజుఁడై యెల్లవారల మించునంతటి రో షమున వచ్చుచున్నాఁడు. నేనిప్పు డొక యుపాయము సెప్పెదవి నుఁడు. అతఁడు పదుమూఁడేండ్లనుండి రాజుపై గట్టిపగ బూని యున్నవాఁడు. మీనృపాలుం డాతని బాఁతిం బడిన బులినోటికండ తెఱఁగున మన మీతని విడిపించుట దుష్కరము. కావున సైన్య మున నాఱవపాలు పంచి రారాజున కిచ్చి యాతనిముందు నడువుము నవలయము. మఱియొక నాల్గవపాలు సేన యొక యోష్టవరున కిచ్చి రాజువెనుక గోవులఁదోలుకొని పొమ్మనవలయము." తక్కిన యరపాలు

సేనగూర్చికొని మన మర్జునుండలపడవలయు ననుచున్న యాచార్య
నకు సుయోధనుఁడు బిట్టలిగియి త్తెఱఁగున నతని నధిక్షేపించెను. "ఏల
యీవృథా సంభాషణములు. నాఁడు జూదమునం దోడి పాండవులు
వనవాసమున కరుగునప్పు డజ్ఞాతవాసకాలమున మనము వారిం గనుఁ
గొందుమేని మరలఁ బండ్రెండేండ్లు వనవాసమున కరుగవలయు ననె
సమయము సేయఁబడియెఁగదా. ఇప్పుడర్జునుఁ డజ్ఞాతవాసదీక్ష సం
పూర్తికాకమునుప మనకుఁ గానఁ బడియెనో, దీక్షాపూర్తియైన
పిదప మనకు గోచరుఁడయ్యెనో భీష్ములు నిర్ణయింప వలయు. అతఁ
డు లోభమున సమయభంగము గావించుకొని వచ్చెనేని వారు వెం
డియు ద్వాదశాబ్దములు గహనవాసము గావింపవలయు. కావున
నిది మునుమున్ను నిశ్చయింపవలయు నది యటుండ నర్జునుఁడు వచ్చె
నర్జునుఁడు వచ్చెనని యూరక భయంపడి వంది పొగడిన తెఱఁగున
వాని నింత పొగడనేల? అర్జునుఁడు దుర్జయుఁడు గాఁడు. మదీయచాప
విముక్త కూర్మారభల్లముల నాతనిమేను సించెద. ఈమందాకినీ నంద
నునికన్న నీరాధేయుని కన్న నాకవ్వడి పోటుమానిసి గాఁడు. ఓఁ
గాక! మన మిక్కడి కేలవచ్చితిమి? పాండవులు మత్స్యనగరమున
నున్నవారో లేరో కనుఁగొంద మని వచ్చితిమి. ఉన్నవారని
కనుగొంటిమి. వచ్చివానికి భయంపడి యిట్లు వదరుట యుచి
తమా? ఈపలుకులవలన సైనికుల యుత్సాహము జాఱిపోవదా? ఇట్టి
యాలాపము లుచితములా? ఇతఁడు బ్రాహ్మణుఁడు; వయోవృ
ద్ధుఁడు; విశేషించి యాచార్యుఁడని యుపేక్షించిన
కొలంది నోటికివచ్చినట్లు వదరుచుండును. ఈపరమవైదికులు యుద్ధ
మునకు రాక స్కంధావారంబున నుండి స్వస్తివాచకములు సేయుచు
మనకు విజయంబు గోరుచుండవలసినవారు గాని కయ్యంబులకు రావల
సినవారు గారు. మేము యజ్ఞములు సేయునప్పుడును మాయింటశుభ

కార్యములుజరుగునప్పుడును మాకు విద్యలు గఱపునప్పుడును వీరిని మేమునకలవిధంబులఁ బూజింపఁదగును గాని సంగ్రామంబులకుఁ దోడ్కొనివచ్చుట మాదితప్పు." అని కౌరవేశ్వరుఁడు తనతండ్రి నధిక్షేపించుచుండ నప్పలుకులు కర్ణకఠోరములగుటయు నశ్వత్థామయాజ్ఞ వాహులచే మండెడు నగ్నిహోత్రినిచందమున మండిపడుచు నిజాసనంబునుండి లేచిరాజరాజున కభిముఖుఁడై వానికిట్లనియె, "కారవేశ్వరా! నీసేమంబు విచారించి యాచార్యుండట్లు వలికెఁ గానికీడుసేయుటకుఁ గాదు. నీమే లరయువారెవ్వరో కీడరయువారెవ్వరో నీవెఱుఁగవు. ఆచార్యునకు నీవెట్టిగారాబుశిష్యుఁడవో యర్జునుండు నట్టివాఁడె. ఆతఁడు పుత్రినిర్విశేషుఁడు. పేరిముడి యటుండనిమ్ము. సురాసుర దుర్జయుఁడును మహేంద్రిదత్తమకుటుండును మహేశ్వరానుగ్రహపాత్రుఁడును నైనపార్థునిమగంటిమి యగ్గించుట మిక్కిలి దోసమా? మేలిగొనంబులు పగవానికడనున్నను నవిపాగడఁ దగినవేయగును. దుర్గణంబులాప్తులకడనున్నను నవిగర్వ్యంబులె. ఇంతకుఁ గయ్యమునకు మేము పనికిరామని నీవుచెప్పుచుంటివి. నీవుపాండవులసిరి పోరునంగెలిచిగ్రహింపలేదు. శకునిసాయమున జూదమునఁ గెలిచిపుచ్చికొంటివి ఆశకునియె యిప్పుడర్జునుం గెలుచుఁగాక! అర్జునుఁడు గాండీవమునని ప్పుడుపాచికలు వైవఁడు. పాశ్రవ్యపాణ్యపయోధరము కుంభవృష్టిగ వానగురిసినచందమున నంపములఁ జిమ్మును. నీవుచెప్పినట్ల జన్నములకు శుభాశుభకార్యములకు మేము వత్తుముగాక!" అనుచుండ రాధేయుఁడురోషభీషణలోచనుఁడై యాచార్యునందనునకిట్లనియె. "ఓయి! రారాజుమాటలలోఁ దప్పేమున్నది? పాండవులెందున్నవారని వెదకివెదకియెట్టకేలకువారింగనుంగొని కయ్యంపుటవసరమున మీయయ్యపిఱికిమాటలువలుకఁదగునా? దురభిమానంబునఁ దండ్రిని వెనుకవైచికొనివచ్చెదవుగాని నీతండ్రి కురురాజుసొమ్మ్మిది పాండవపక్షపాతియై

జీతబత్తెములు లేనిసేవకుఁడై వారింబొగడుచుండును. ఇందులకునీవుసి గ్గుపడవు. మీరుకయ్యమునకు వచ్చినను నింటికడ నున్నను నొక్క రూపె. ఆశీర్వాదములకె యక్కఱకువత్తురుగానిపోరాటములకు మీరు పనికిరారు. రారాజునకు మీరెప్పుడురు నమ్మినబంటులుకారు. నేను విల్లుదాల్చియుండమీపనియేల? భృగురామకృపాలబ్ధమైననాధనుఃపాండిత్యమెల్లఁజూపి ఖేచరులు భూచరులునచ్చెరువడ నర్జునుం దలపడియెద. అర్జునునకునేన పరితివీరుండనని నన్ను నమ్మిన రారాజుఋణముదీర్చుటకును గర్ణార్జునులలో నెవ్వరధికసమర్థులని లోకులకుఁగల సందియంబువాపుటకును జిరకాలమునుండి నిష్పయోజనములుగా నుండిన నాదివ్యాస్త్రములకుఁదగినపని కల్పించుటకును నేఁడవకాశంబు గలిగె. ఈవల మనమింతమంది మహావీరులమున్నారము. మనలోనొక్కొక్కఁడ ముజ్జగంబుల నొకకడకుఁ దేగలఁడు అదియునుఁగాక మనకు జతురంగబలంబులు బాసటయైయున్నయవి ఆవలవచ్చినవాఁడు పార్థుఁడొక్కఁడె ఒక్కని కింతమంది జడియుట యేటిపరితిష్ఠ! ఆతనికి భయంపడితిరేని మీరందఱు నిలువుడు. చాపమాత్రద్వితీయుడనై నేనొక్కడ పోయి యక్కొంతేయుని నుక్కడంచి చెచ్చెర వచ్చెద." అనుచుండ గృపాచార్యుడువానిమాటకడ్డముపోయి యిట్లనియె. "చాలుకర్ణ! చాలు నీ రజ్జలు. పిన్ననాఁటనుండియు నీగొనంబులుగనిపెట్టుచున్నవాఁడ. ఎప్పుడుగయ్యమునకు గాలుదువ్వుదువు గాని నెయ్యంబు బాటింపవు. యుద్ధమధమసాధన మని నీతికోవిదులు పల్కుదురు. నీవింత మాత్రమెఱుంగవు. అర్జునుఁడొక్కఁడేగదా వానికింత వెఱవనేల యని నీవు ద్రోణాశ్వత్థామల నధిక్షేపించుచుంటివి. పురుహూతుఁడుపుష్కలావర్త మేఘములతో నడ్డువచ్చినను వానినొకపూరికింగొనక ఖాండవవన మాయర్జునుఁడొక్కరుఁడ కాదె కాల్చె. యాదవులందఱుఁ దనమీఁది కెత్తివచ్చినప్పుడు వారింబోరగెలిచి సుభద్రి నొక్కరుఁడకా

డెతెచ్చె? కౌరవేశ్వరుని గంధర్వులు చెఱబట్టిననాడు గంధర్వులతో బె
నఁగి వారిఁగెలిచి రాజరాజు నతఁడొక్కరుఁడకాఁడె విడిపించె? ఘా
నేత్రినితోడ నెక్కటికయ్యము సలిపి యతఁ డొక్కరుఁడకాడె య
తని మెప్పించె. అమరనిర్జేయు లగునివాతకవచకాలకేయాది దానవు
లనునాత డొక్కఁడెకాదెగెలిచె! ద్రౌపదీకళ్యాణకాలమున నర్జునుఁడు
మత్స్యయంత్రింబుఁదెగ నేయ నాతనిపై రాజకుమారులనేకులు బడు
టయుఁవారినందఱి నాతఁడొక్కరుఁడ మార్కొని బలాయితులం జే
యుటయు నీకన్నులతోనీవుచూచినవృత్తాంతమేగదా! ఘోషయాత్రా
సమయమునఁ గౌరవేశ్వరుఁడు గంధర్వులచేతంజిక్కినప్పుడు జేనికి బ
హిఃప్రాణంబవు నమ్మినబంటవు నచ్చినపోటుమానిసివి ప్రాణమిత్రుఁ
డవునీవుసన్నిధి నుండియు నేమిసేయఁ గలిగితివి? అర్జునుఁడువచ్చికావ
కున్న రాజరాజుపని యేమైయుండును! ద్రోణాశ్వత్థామలు రాజభక్తి
నినీకుం దీసిపోవువారు కారు. రాజానుగ్రహంబుసంపాదించుటకునీవు
వారిందూఱుచుందువుగాని నీబిభీషికలకు బెదరువారులేరు.నీబీరంబులు
విశ్వసించువారుఁలేరు. మనపరస్పరవిరోధంబులు గట్టిపెట్టి మన మంద
ఱము రాజుపనుపుసేయువలయు. కావునఁ గార్యాలోచనము సేయుట
మంచిది." ఇట్లు పరస్పరాక్షేపంబులు సేయుచున్న యాయోధవ
రులంజూచిగాంగేయుఁడుకార్యంబు చెడుచున్నదనిభయంపడినిజాసనం
బుననుండి లేచి యొకచేతితో నశ్వత్థామకరంబును నొకకేలఁ గృపా
చార్యహస్తంబును బట్టుకొని "మీరు వేదంబును ధనుర్వేదంబును
నొక్కమచ్చున నధిగమించినమహానుభావులరు. కౌరవసేన సేనాపతుల
పరస్పరవిరోధకారణంబునఁ జెడియెనని లోకంబున నపకీర్తి కలుగు
నేని పరిసిద్ధులరు గావున నయ్యపకీర్తి మీతలన నిలుచు. రాజరాజు
మీశిష్యుఁడు. రాధేయుఁడు నట్టివాఁడె. కౌరవేందుఁడు సేయుమన్న
నపెంపునఁ దనకు రాజునెడఁ గల్గుభక్తి పెంపున నాతఁడట్లనియెంగాని

క్రోధభావంబునంగాదు. ఆచార్యుండును మీరును ననినమాటలు సత్యంబులు. శిష్యవత్సలులగు మీరు మాతప్పులు సైరింపవలయు." అని బ్రితిమాలుటయుఁ గృపాశ్వత్థామలు "సైరించుటకు మేమెవ్వరము? సమరము నడుపుటకు మే మెవ్వరము? కార్యసాధనమునకుఁ గర్ణసౌబలు లున్నవారు. ఇంతకు దోణులచిత్తము శాంతము నొందవలయు. అతఁడవమానితుఁడైన మే మందఱ మవమానితులమె. ఆతఁడు పరిసన్నుఁడైన మే మెల్లరముఁ బరిసన్నులమె." యని పలికిరి. అపుడు గాంగేయుఁడు దోణాచార్యునింజూచి "మహాత్మా! సుయోధనునియెడ నుపరిసన్నుండవై సమరసన్నాహంబు సేయవే" యనవుడు నతఁడు పరిసన్నవదనుఁడై యట్లు కాక యనియె. అపుడు దుర్యోధనుఁడు పితామహుం జూచి "అయ్యా! నే నడిగినప్రశ్నంబున కుత్తరంబీయవలయు. సవ్యసాచి సాహసంబున సమరమున సన్నద్ధుఁడయ్యెగదా! పదుమూఁడవయేఁడు దాఁటినవెనుకం దన్నెఱింగించుకొనియెనా! దాఁటకమున్నె బయలువడియెనా? ఈధర్మనిర్ణయము సేయవలయు" నని కోరుటయు శాంతనవుఁడు జూదంపునాఁటంగోలె లెక్కలు సూచి ధార్తరాష్ట్రుని కిట్లనియె. "కౌంతేయులు కాంతార వాసంబున కరిగిన రెండవయేట నధికమాసము వచ్చె. ఇట్లు మూఁడేండ్లకొకసారి వచ్చిన మిక్కిలి నెలలు లెక్క చూచికొందుమేని పాండవులయజ్ఞాతవాసదీక్ష నిన్నటితో సమాప్తమయినది. అందుచేత మన మిప్పుడు కయ్యమే కార్యసాధనముగాఁ జేసికొననలయుఁ గాని సమయభంగవ్యాజమున వారిని వెండియు నడవుల కంపఁజాలము." అనవుడు దుర్యోధనుఁడు సరేయని యుద్ధ మారంభింపుమనియె. అపుడు కుంభసంభవుఁడు చెప్పినతెఱఁగున దళమున నాలవపాలు రాజునకుఁ బంచియిచ్చి యాతనిముందు నడువుమనియు నాతనివెనుక మఱియొకనాలవపాలు వేఱొక యోధునకుఁ బంచియిచ్చి యాల

మందలం దోలుకొనిపొమ్మనియు గాంగేయుఁ డానతిచ్చెను. అది యట్లు జరిగె. తక్కినసైన్యంబంతయు నొక్క వ్యూహముగాఁబన్ని దానిముఖమున రాధేయుండును నడుమ నాచార్యుండును దాపల నశ్వత్థామయు వలపలఁ గృపాచార్యుండును వెనుక శకునిసైంధవ బాహ్లిక సోమదత్తభూరిశ్రవసులును దమతమ బలగములతో నుండఁ బనిచి మందాకినీనందనుఁడు తనతాళధ్వజం బెత్తఁ బనిచి యందఱి వెనుకఁ దానుండి సమరసన్నద్ధుఁడయ్యె. అప్పు డర్జునుఁడు రథము దోలించుకొని యామొన దృష్టిగోచర మగునంతవఱ కరిగి యరద ముమీఁద నిలిచి యట్టెత్తి చూచి యుత్తరునితో "సైన్యమున నల్పభాగము ముందరుగుచున్నది. మఱికొంతభాగము పసులమందం దోలుకొని దానివెనుక నరుగుచున్నది. తక్కినయరపాలు నిచ్చట నున్నది. దురాత్ముఁడైన దుర్యోధనుఁ డెందున్నవాఁడో కానఁబడుట లేదు. ఆతనింబొడగని రాఁకుట పసులవిడిపించుట యను రెండుకార్య ములు మనపైనున్నవి. ఈరెండును మనము సేయవలయు. కురురా జిప్పుడు కనఁబడుటలేదు. కావున ముందుగా గోవుల విడిపింతము. అప్పనికిఁ బోవుటకుమున్న ద్రోణకృపభీష్మాలకు వినయపూర్వకముగ నాకుశలవార్త నెఱిఁగింపవలయు" నని వారిచరణములకడ రెండేసి నమస్కారబాణము లేసి తనకుశలవార్త దెలియఁజేయుటకు వారిశ్రవ ణములచెంతనుండిపోవునట్లు రెండేసియమ్మలం బ్రియోగించి క్రోశ ద్వయ మాత్రిదూరమునందుండి రథము మరలించి కౌరవసైన్యము నకుఁ బశులకు నడుమఁజొచ్చి యాకదుపులం గొనిపోవుచున్న యల్ప కౌరవసైన్యమును నిశితశరజాలముల నొప్పించి వారిం బలాయితులఁ జేసి గోగణముల నవలీల విడిపించి మున్ను ఖిన్నులై కౌరవసేనతోఁ జనుచున్న గోపాలకులంబిలిచి బశువుల నెప్పటియట్లు విరటునిబీడులకుం గొనిపొండని యానతిచ్చి ప్రీతపగతుఁడైన సుయోధను నెందుం

గానక కౌరవసేనానాయకుల నుత్తరునకు నిరూపించి యిట్లుచెప్పెను. "కుమారా! ఉత్తుంగతాళధ్వజమువాఁడు భీష్ముఁడు. ఇతఁడు కౌరవులకును మాకును బితామహుఁడు. చిన్ననాఁడితఁడు మమ్మునుబెంచె. ఇతనికి మేమునుగౌరవులును నొక్కచందమువారమె. కాని ధార్తరాష్ట్రులకడ నునికింజేసి కయ్యములయందుఁ దత్పక్షములఁ బూనుచుండును. ఇతఁడు పరశురామశిష్యుఁడు. శిష్యుఁడనుపేరెగాని ధనుర్విద్యాకౌశలమున నస్త్రశస్త్రప్రయోగతంత్రముల భార్గవరామున కించుకేనియుఁ దీసిపోవఁడు. ఒకానొకకారణమున భార్గవునితోఁ బోరియీమహాత్ముఁ డాతనిఁ గయ్యమున నిర్జించె. మనరథము ముందుగానమ్మహాత్మునియెట్టయెదుటకుఁ గొనిపోవద్దు. పోవుదుమేని మనము దుర్యోధనునిచెంతఁ జేరకుండ నీయన పలుసిలుగులం బెట్టు. కాంచనమయవేదికాధ్వజమువాఁడు ద్రోణాచార్యుఁడు. ఈతఁడు సకలకురుకుమారశిక్షకుఁడు. కురుకుమారులకె గాదు. సకలనృపకుమారుల కీతఁడాచార్యుఁడనిచెప్పవచ్చును. ఈతఁడు వేదము ధనుర్వేదముసాంగముగనధిగమించె. పరశురాముఁడుతనయస్త్రసర్వస్వమునీమహాత్మునికిచ్చెను. నాయందీమహాత్మునకుఁ బుత్త్రప్రేమనింద్య మైనక్షత్రియజన్మ మెత్తుటంజేసి యీయాచార్యులతోడఁ బోరవలసివచ్చె. ఈతనితో ముందుగా మనమే కయ్యమునకుఁ గాలుదువ్వవద్దు. సింహలాంగూలముసిడముఁవాఁడు ద్రోణనందను డగునశ్వత్థామ. ఈతఁడు సురాసురదుర్నిరీక్ష్యతేజుఁడు. శివుఁడు కుమారస్వామికి సకలవిద్యలు నేర్పిన తెఱఁగున ద్రోణుఁ డితనికి విలువిద్దెం గలసకలమర్మములు నేర్పెను. కౌరవసేనానాయకులలో నితఁడు మిక్కిలి పేరువడినవాఁడు. తండ్రికున్నంతప్రేమ నాయం దితనికి లేదు. ఆవృషభధ్వజమువాఁడు కృపాచార్యుఁడు. ఈతఁడు మాతండ్రికి గారాబుచెలికాఁడు. ధైర్యమున హిమవంతునివంటివాఁడు. అశ్వత్థామకు మేనమామ. ద్రోణులు మా కా

చార్యులు రాకమునుపు కృపుఁడే మాకు శైశవమున ధనుర్విద్యాగురు డై యుండెను. ఈతఁడును సకలశస్త్రాస్త్రకోవిదుఁడు. మాకు వంద నీయుఁడు. అల్లశంఖధ్వజమువాఁడు సూతనందనుఁడగు కర్ణుఁడు ఇతఁడు యోధాగ్రేసరుఁడు. సమరోద్యోగానురక్తుఁడు. అసా ధారణ బాహువిక్రముఁడు. పరశురామకృపాలబ్ధధనుర్విద్యాకుశ లుఁడు. పాండవులన్న నీతనికి సహజద్వేషము. అందులో నాతో నిత నికి నత్యంతమత్సరము. ఈతఁడు సమరమున ననుఁ గెలుచు నని నమ్మి కౌరవేశ్వరుఁడు వీనికంగరాజ్య మిచ్చి యెంతయు మన్నన సేయు. రారాజున కితఁడు పాణిసఖుఁడు. కౌరవేశ్వరుని కార్యాలోచనమంతయు నీతనితలపై నున్నది. ఒకమాత్రిపుజోదు నతఁడు చీరికిం గొనఁడు. ఈతనితో గయ్యము నాకు బరమానందకరము. కుమారా! రాజ రాజు మనకిప్పుడు కనబడుటలేదు. అవ్వల నేమూలనో యడగియుం డబోలును. ఆతఁడు నాగకేతనుఁడు. కౌరవసామ్రాజ్యధురంధరుఁడు గదాయుద్ధవిశారదుఁడు. కౌరవపాండవవైరమునకు మూలకారణము. ఆతనితోఁ బెనఁగెడు దినము నాకుఁ బండుగుదినము. ఆదురాత్ముని పేరు నాతలపునఁ బారినమాత్రమున నామనము మంటలోఁబడినట్లు మండును. ఆతఁడు కనఁబడినంతమాత్రమున నరదము నాతనివీఁది కె బోవనిమ్మ. కౌరవసేనలో వీరు ముఖ్యయోధులు. వీరలు గాక సుయోధనునిమేనమామయగు శకునియు రారాజు చెలియలిమగడును సింధురాజు నగుజయద్రథుఁడును సుయోధనానుజుఁడగు దుశ్శాసను డును మున్నగుజోదులుగలరు. శకుని ద్యూతకళావిశారదుఁడు. కల్ల జూదమాడి యొరులసిరుల నపహరింపుమన్న నతనిబుద్ధి పాదరసము వలెఁ బ్రవహించును. అమ్మల నేయుటకన్న నడ్డసాళ్ళుల నేయుటలో నతఁడు మిక్కిలి నిపుణుఁడు. దుర్యోధనప్రేరణమున గపటదుర్యూద రమున నీశకునియె మాసామ్రాజ్యమెల్ల నపహరించె జయద్రథుఁడు

నేతిబీరకాయచందమున సార్థకనామధేయుఁ గలవాఁడు అగస్త్యభ్రాత తెఱఁగున వీఁడు సుయోధనుని మఱఁది యని గౌరవింపఁబడుచున్నాఁడు. కాని తన పరియోజకత్వమున బేరుపెంపు సంపాదింపలేదు. దుశ్శాసనుఁడు కౌరవకులపాంసనుఁడు. పాపము ద్వాపరయుగమునం దీ రూపమున మూర్తీభవించె నని చెప్పవచ్చును. వయసున దుర్యోధనునకన్న జిన్నయయ్యు దుర్గుణంబుల నాతనికన్న దద్దయుంబెద్ద. ఇతఁడే ద్రౌపదీ కేశాంబరాకర్షణ మహాపాతకుఁడు. దుర్యోధన దుశ్శాసన కర్ణ సౌబలులు దుష్టచతుష్టయ మన లోకంబున వ్యవహరింపఁబడుచుందురు. ఈతని యనార్యకార్యములకు బిట్టులుకఁ బూని మాయన్న వృకోదరుఁడు వీనిని సంగ్రామమున లోకభీకరలీల వధియించి కొన్నెత్తురులు ద్రాగివుదు నని ప్రతిజ్ఞ చేసెను. కుమారా! అల్లదె చూడు. పశువులను విడిపించెద ననుకోపమున గౌరవసైన్యము లొక్క పెట్టున మనమీఁద గవియుచున్నవి. పరమశ్రద్ధాళువులై రథంబు నడుపుము. ఇదె నేనును సిద్ధమగుచున్న వాఁడను" అని దేవదత్తంబు నెత్తి గాండివము సారించి దిక్కులు పూరటిల్ల టంకారము చేసెను అప్పుడు మహోన్నత తరంగపంక్తులతో మేరమీఱి వచ్చుమహాసముద్రమట్లు కౌరవసేన కౌంతేయునిపైఁబడియెను. రోషభీషణమూర్తియైన పాండవమధ్యముని విక్రమవిహారము వర్ణింపనెవరితరము?

ఉత్తరుఁ డాతనియరదము చిత్రగతుల నడిపెను. ఆమహావీరుని యెదుటఁ బడినవారందఱు దండధరునియెదుటి కరిగినవారె. ఏనుఁగులు పీనుఁగు లయ్యె. హయములు హయమునొందె. రథములు శిథిలము లయ్యె. పదాతులు భీతులై ప్రాణముల కాసపడి పరువులెత్తిరి. కొందఱుజోదులను జందెము పెట్టుగా నటికి కొందఱు రంపముసం గోసినట్లు కోసి గొందఱఁ జెఱకుగట్టులఁ జెండినట్లు చెండి పార్థుఁ డాకయ్యమున యథేచ్ఛముగా విహరించెను. తలలు లేనిమొండె

ములు మొండెములులేని తలలు కాలుసేతులు లేని వట్టిమేనులు చె
వులుముక్కులు లేని తలలు చూపర కతిభయంకరములై యుండెను.
తుండములు తెగిన యేనుఁగులు తోఁకలు తెగిన గుఱ్ఱములు
రథాంగములు విఱిగిన శతాంగములు నుసురుల బాసిన
కాల్వారుఁ గలిగి యా రణరంగము హృదయ దా రు ణ ము గ
నుండెను. నెత్తుఱు వరదలై పరివహించెను. మత్తశుండాల
ములయు నాజానేయ తురంగములయు దేహములనుండి శోణిత
ము కొండలమీఁదనుండి పాఱుజేగురు సెలయేళ్ళ తెఱఁగునఁ బరివ
హింపఁ జొచ్చెను. చిమ్మిలిగొట్టములలో నుండి వచ్చు వసంతమ్ములు
జోదులమేనులనుండి రుధిరము ధారలై పరివహించెను. ఆస్థల మంత
యు వసంతోత్సవము కొత్తగాఁ బరివర్తిల్లిన మృత్యుదేవతా గృ
హాంగణము చందమున నుండెను. ఆసందడికయ్యమున జోదులు
క్రోధపరవశులై చచ్చినపదాతులను నింకం గొనయూపిరితోనున్న కా
ల్వారను చేతులు కాళ్ళు తెగిపడియున్న వీరులను ద్రొక్కినడువంజొ
చ్చిరి. వరదలై పాఱుశోణితము జలముగ రక్తసిక్తములైన యో
ధులముఖములు నెఱ్ఱడామరలుగ మహాయోధుల వెల్లగొడుగులు
తామరాకులుగ వారిశిరోజములు నాచుగ తెల్లని యుష్ణీషములు
మరాళములుగ నాపోలికలను సరోవరము చందమున భాసిల్లెను.
శోణితపరివాహ మేటినీరుగ స్యందనములు నావలుగ సారథులు చ
క్రరక్షకులు మాలిమికాండ్రుగా రథికుఁ డూర్ధ్వలోకపరిమాణము
చేయు తెర్థికుఁడుగ నాయుద్ధరంగము మహానదివలె నలరారెను. పా
ర్థుఁడు సూత్రిధారుఁడుగ చతురంగబల ఘట్టనమున రేఁగిన పరాగ
ము తెరగా వచ్చిన తోడనె చచ్చి తొలంగి కొత్తవారలకుఁ దావి
చ్చుజోదులు పాత్రములుగ నాకసమున నున్నదివ్యులు ప్రేక్షకులు
గ యోధులనోటినుండి వెడలు నాక్షేపవచనములు కథాకలాపముగ

సంగ్రామరంగము నాటకరంగమువలె శోభిల్లెను. మదనాగములు మహీధరములుగ తురంగములు తరంగములుగ సైనికులు మీనములుగ రణరంగము రత్నాకరమట్లు రాజిల్లెను. లెక్కకుమీఱిన యోజోదుల కందఱకు వేనవేలు పార్థులు వచ్చి యొక్కొక్క జోదుతో నొక్కొక్క పార్థుడువచ్చి పోరినట్లు తోఁచెను. మాటలాడుచున్నవారు మాటముగింపకుండఁగనే నడచుచున్నవారు నడచుచుండఁగనే యెత్తినబాహులెత్తినట్లుండగనే పార్థబాణ పరిహారములచే జోదులు తెగుచువచ్చిరి. ఈవిధముగ నర్జునుఁడొక్కరుఁడు క్షీరసాగరమునఁ దిరిగిన మందరశైలము తెఱంగున కౌరవసేనాసముద్ర మధ్యమునం బడి నిరంకుశ వీరవిహారము సలుపుచుండ సామాన్యులగు సౌబలజయద్రథముఖ్యులు బెబ్బులియెదుట నిలువఁజాలక దర్శనమాత్రమునఁ బలాయనము సేయులేళ్ళవడువునఁ బాఱి పితామహుని శరణముసొచ్చిరి. అప్పుడు దళముల దురనట్టంజూచి యంగరాజు తనయురదము పార్థున కభిముఖముగఁ దోలించిన గాండీవియు వానికభిముఖముగఁ దనస్యందనము వోనిమ్మని యుత్తరుం బురికొల్పి రాధేయుని కభిముఖుఁడై కోపిధఘూర్ణమానవ యవతారకుఁడై కనుబొమ్మలు ముడివడ నాతని కిట్లనియె. "అంగరాజా! చిరకాలమైనది నిన్నఁ జూచి. కౌరవసామ్రాజ్య మహామందిరము నేలఁగూలకుండ నిలుపుచున్నమూల స్తంభమవునీవు. దుర్యోధనుని బ్రితుకంతయు నీతోడనే యున్నది. పరశురామ శిష్యుఁడవు. భండనపరీవీణుఁడవు. సకలశస్త్రాస్త్ర వేదివి. సాంగ్రామిక శాస్త్రకోవిదుఁడవు. నీవింతసేపు బలములా తెఱంగున నలజడి పొందుచుండ వానిసంక్షోభము దీర్పక యెందుదాఁగితివి. కౌరవసభలో ద్రుపదరాజపుత్రిక నుల్లసోక్తులాడుటగాదు. రాజరాజునకు దుర్బుద్ధులుపదేశించుటగాదు. ఇదిసంగ్రామము. సుయోధనుఁడు నిన్ను నమ్మి భీష్మద్రోణాది మహాయోధులనైనఁ ది

రస్కరించుచున్నవాఁడు. అట్టిలో కైకవీరునితోఁ బెనంగవలయు నని నాకెంతయుఁ గుతూహలము గలదు. రారమ్మని మనసునొచ్చినట్లు కఠినోక్తులు పకులుటయు రాధేయుఁడు మిక్కిలి కనలి "యోపాండవ మధ్యమా! నీపరితాపము నీబాహువిక్రమము నేనెఱుఁగనియవి కావు. నాఁడు కౌరవసభలో మీయేవుర ధర్మపత్నియైన ద్రుపదరాజ పుత్రికను రారాజు ముందలపట్టియీడిపించి కోక లొలిపించినప్పుడు నీవును బాహుబలదర్పితుఁడని గర్వించు మీభీమసేనుఁడును మానధనులైన మాదేయులును రాజసూయకర్త యైనమీజ్యేష్ఠసోదరుఁడును గదాగాండీవాది సాధనములు దగ్గఱఁబెట్టుకొని యేమియుఁజేయఁజాలక యూరకుండిరి గదా! క్షత్రియజాతున కంతకంటె నవమానకరమైన కార్యమున్నదా? నాఁడు పనికిరానిపౌరుషము నేఁడు పనికివచ్చునా? అడవుల పండ్రెండేఁడులు తిరిగివచ్చితిఁగదా. నాకింక రాజ్యము రాకపోవునా యని పుట్టెడాసతోడ వచ్చితివికాబోలును. కయ్యముచేసి రాజ్యము గెల్చుకొమ్ము. ఇప్పుడె నీపితృపితామహులసన్నిధికి నిన్ననిపెద చూడుమని దూషణభూషణ పూర్వకంబుగ భీషణాస్త్రంబులం బ్రయోగించె. అర్జునుఁడుగాండీవమేఘమునుండి తెంపులేని శరపరంపర విడిచెను. అప్పుడా మహోత్సాహుల కిరువురకు భయంకర సంగ్రామము పరివర్తిల్లెను. కర్ణసోదరుడగు సంగ్రామజిత్తు మున్నగువీరు లాతనికి బాసటయైరి. సంగ్రామజిత్తు విచ్చునియమ్ముల చిచ్చునకు మిడుత యయ్యెను. అర్జునవిముక్తములగు కోలల వేడిమికి దాళంజాలక రాధేయుడు సంగరమువిడిచి పలాయితుడయ్యెను. అనంతరమాపార్థుడు తనపైవచ్చుచున్న కుంభసంభవుగని చేతు జోడించి నమస్కరించి నమస్కారబాణములచే నాతని పాదములనర్చించి యిట్లనియె. "ఆచార్యా! పదమూడేఁడులనుండి మిమ్మొంగానక నామనము చింతాక్రాంతమై యున్నది. కన్నులకరవుదీర నేఁడుమి

మ్మఁ గనుఁగొని ధన్యుఁడ నైతి. నిష్కరుణమైన రాచకొలమునఁ బుట్టినకతమున విద్యాబుద్ధులు నేర్పి పోషించినయాచార్యులతోడ సమరము సేయవలసె. ఇందుకు తుమియించి ముందుగా మీరు నాపై శరములం జిమ్మఁడు. అవ్వల నే నస్త్రముల విడిచెద." ఆచార్యుఁడు వానిదీవించి మందహాసము సేసి తాను ముందు కయ్యము మొదలుపెట్టెను. అప్పుడు గురుశిష్యులకు నిరుపమానమైన ద్వంద్వయుద్ధము జరిగెను. "పుత్త్రాదిచ్ఛేచ్ఛరాజయ" మన్నట్లు కుంభసంభవుఁడు పుత్త్రిసమానుఁడైన శిష్యునిచేతఁ బరాజయము నొందుటయు గౌరవంబయని తనకు పరశురాముఁడిచ్చినయసదృశ శరవిసరములు శిష్యునిపైఁ బ్రయోగించి యాతనికగ్నియు వరుణుఁడు మహేంద్రుఁడు పరిపాదించిన దివ్యాస్త్రములు తనపై నేయ శిష్యుఁడట్టిశస్త్రములు సంపాదించినందులకు సంతసించుచుఁ బోరాటము సలిపెను. పట్టు పాతముచేతనో బలహీనతచేతనో ధనురాచార్యుఁడు గాండీవ నిర్ముక్తశరవర్షమున మునుఁగ గౌరవసైన్యమున హాహాకారము లెసఁగెఁ. అప్పుడు కృపాచార్యుఁడును ద్రోణాయినియు నయ్యాచార్యునకు బాసటయై వచ్చి పార్థునితోఁ గయ్యము సలిపిరి. గ్రీష్మకాలమున మధ్యాహ్నమునఁ దనకిరణసహస్రంబులచే మహీమండల మంతయుఁ గాల్చుచు దుర్నిరీక్ష్యసభాభాసమానుఁడై వెలయు నంశుమంతునిచందమునఁ బాండవమధ్యముఁడు గగనభాగమునుండి సంగరంబు దిలకించు దేవతలకుఁ బాండునృపాలుఁడు మొదలగు పితృదేవతలకు నింతింతయనరానియక్కజంబుఁ గలిగించుచు గుఱుని గురుపుత్త్రిని గురుమఱందిని నొక్కపెట్టున నేసెను. అప్పుడు ద్రోణుని సూతుఁడావృద్ధబ్రాహ్మణుని యరదంబు సంగరరంగముననుండి యావలకుఁ దోలుకొని పోయెను. కృపాశ్వత్థామలు ప్రాణముందర నిలువలేక పలాయనమే కర్తవ్యమని

దాని నాశ్రయించిరి. అప్పుడమ్మేటివిలుకాఁడు నీటిచూలి యున్నచె
లవు గనుంగొని యరద మాతనిదెసకుఁ బోనిమ్మని యుత్తరునితోఁ
జెప్ప నాతఁడట్లు చేసె. చిరకాలలబ్ధ సందర్శనముచేత మనుమనింగని
తాతయుఁ దాతం గని మనుమఁడును బరమహర్షముగొందరి. అర్జు
నుఁడు మరల రెండు నమస్కారబాణములు భీష్మునిపాదములపై
వైచి దోణుఁడట్లు ముందుగా నాతఁడె కయ్యమునకు దొరకొనఁ
బోరునకు దివియెను. అప్పుడా బృందార కేంద్రినందన మందాకినీ
నందనుల సుందరవీరవిహారములు బృందారక బృందమునకును గౌర
వచమూపతులకును వేడ్క గలిగించెను.వారిరువురిలో నెన్నరథికులో
రెప్పవాల్పక చూచువేల్పులకే నిర్ణయింప శక్యముగాకపోయెను.
గాండీవి రథహయములం జంపి సారథిమేన శరయలు నించి భీష్మ్మని
గాఢశస్త్రములు నొప్పించెను. అత్తఱిఁ బాండవమధ్యముని యెట్ట
యెదుట నిలువఁదగదని శంతనతనూభవుఁ డవ్వలికిఁ దొలగించెను.
అంతటఁ గౌరవసైన్యమునఁ దనకుమాత్రె పోరువీరుఁడు లేకపోయినం
దున శ్వేతవాహనుఁడు రాజరా జెందున్నవాఁడొ గనుఁగొనఁ దలంచి
యరదమ్మునై నిలిచి యత్తి చూచి దూరమున నాగకేతనము
పొడకట్ట నాచాయ స్యందనముఁ దోలించుకొనిపోయెను. పోయి
మేఁకపై నుఱుకుక్రోల్పులిచందమునఁ గౌరవేశ్వరుని యరదమున
కెదురుగా నిలిచి "యోరోరికౌరవకులపాంసనా! ఓరోరి ద్రౌపదీకే
శాంబరా కర్ణమహాపాతక! ఓరోరి చంద్రికులకలంక! నిలునిలు
పాఱిపోకు ఎవ్వఁడు నీకు బహిఃప్రాణ మని మహాభీకరనినాదుఁడై
యాయంగరాజు పాఱె. నాశస్త్రాగ్నిజ్వాలల నీవిపోడి గురుకృపా
శ్వత్థామలు సమరపరాఙ్ముఖులైరి. దుష్టులభరతపుత్రులవం
ముల జన్మించినాఁడవు. రాజరా జని బిరుదమొందినాఁడవు. భీష్మ
ద్రోణకృపాశ్వత్థామపరిముఖులగుమహావీరులను దాటఁడు. విశేషించి

V.R. NARAYANA MEMORIAL LIBRARY (V.R.N.M.L.) D. No. B. I.

ద్రోణాచార్యశిష్యుఁడవు. ఏవంగుణవిశిష్టుఁడవు. పందవై యీ తెఱం గునఁ బాఱఁ బాడిగాదు. మదగజేంద్రంబుపై నెక్కి హస్తినాపుర వీధుల నూరేగుట గాదు. నవరత్నఖచిత మకరకుండల కేయూరా దిభూషణంబులు దాల్చుటగాదు అమూల్యాంబరములు గట్టి మంచి గంధము మేనఁ బూసి మెలఁతలతో సరససల్లాపము లాడుట గాదు. ఉద్యానవనముల విహరించుట గాదు. పాండవులను లక్కయింటఁ బెట్టి చిచ్చువెట్టుటగాదు. నిదురించుతఱి పాములఁ గఱపించుటగాదు. నీటఁద్రోయించుటగాదు. వినపుఁగూడు వెట్టుటగాదు. శుద్ధాంతకాం తారత్నమును గొప్పువట్టి కొలువులోని కీడ్పించి కోకలు విప్పుట గాదు. ఇది సంగ్రామము. ఉత్తమక్షత్రియ జాతుఁడవేని నీకుఁ బౌరు షము గలదేని నీవు పట్టినది విల్లగునేని నాయెదుట నిల్చిపోరుము. అంతియకాని యాఁడుదాని తెఱంగున నిట్లు పాఱఁజనదు. అనియధి క్షేపించుటయు గాంధారేయుఁడు రోషకలుషితమనస్కుఁడై యోరోరి పాండవమధ్యమ! నీవు నాచేత జూదము నోడింపఁబడిన బానిసవు. మహావమానములు గలిగినప్పుడు పౌరుషముఁ జూపఁజాలక యుధిష్ఠి రాజ్ఞాపాశబద్ధులమై యూరకుంటిమిగాని లేకున్నచో మేము ముజ్జగ ముల ద్రింగమా యని కోఁతలుకోసి తప్పన్నపైఁ బెట్టి మీప్రజ్ఞలు మీరు చాటుకొనుచుందురు. మీప్రజ్ఞలు నే నెఱుంగనివాఁడనుగాను. రారమ్ము. ఇప్పుడు మీతండ్రియొద్దకు నిన్ను బంపెద నని నిశితభల్ల ముల నాతని యుల్లమున నాఁటె. చిరప్రవర్ధమానమైన క్రోధముచే వారిరువురు ననోన్యసంహరణోద్యుక్తులై ఘోరముగాఁ బోరిరి. కాని గాండీవిముందర రాజరాజు నిలువలేకపోయెను. రారాజును విచ్చుఁడు పట్టిచంపుచున్నాఁడని భయంపడి భీష్మద్రోణాదిమహా యోధులు కురునాథులకుఁ గవ్వడికి నడుమనడ్డువడిరి. అప్పుడు కౌర వేశ్వరుఁడు ప్రాణము దక్కెనని పాఱిపోయెను. అప్పు డర్జునుఁడు తన

చేఁజిక్కిన యామిషము నిషాకారణముగఁ బోయెగదా యని వగచి రోషభీషణుఁడై కురువీరులపై శరపరంపర లేసెను. అంతతోఁ దనివిస నక గాండీవి కురువీరుల నింకఁ బరాభవింపఁ దలఁచి వారిపైసమోహ నాస్త్రముఁ బ్రయోగించె. ఆయస్త్రము ప్రయుక్తమైన తోడనె పదాతులు నిద్రించిట్లు నేలనొదిగిరి. భీష్మాదియోధులు తమ తమ యర దములపై మూర్ఛిల్లిరి. ఘూర్ణమానమహార్ణవము లెఱుంగుననున్న కౌర వసైన్యము నిశ్శబ్దమై పరిశాంతమై పడియుండె. ఏనుఁగులు గుఱ్ఱములు చచ్చినట్లెయుండెను. అపుడర్జునుఁడు సారథింజూచి "యుత్తరా! అభి మానోత్తరవైన మాయుత్తర కౌరవవీరులతలపాగలలోనిగుడ్డలు కోసి బొమ్మపొత్తికలుగఁ దెమ్మని మనము బయలు దేరునపుడు నిన్న డిగెఁగదా. ఆమెకోర్కి తీర్పకపోవుట పాడిగాదు. కావున ఖడ్గము నైకొని వారితలపాగలలోని గుడ్డలుకోసి తెమ్ము. తలపాగలుకోయు టయెగానిమఱియేదుష్కార్యము సేయబోకు సుమీ. నీవెల్లవీరులకడకు బోవచ్చును. కాని పితామహునిచెంత కరుగకుము. ఆతఁడూరక పడి యున్న వాఁడు. కాని యీసమోహనాస్త్రమునకుఁ బ్రతికియ యెఱుంగును. అతనికడకుఁ బోయితివేని నీప్రాణములు దక్క" వని చెప్పి పఱచుటయు నుత్తరుఁడు ధనంజయునిబలము చూచుకొని దుర్యోధన దుశ్శాసనరాధేయజయద్రథకృప ద్రోణాశ్వత్థామప్రము ఖులయుష్మిషములలోని ముక్కలుకోసి తెచ్చి యరదములపై నిడి యెను. అంతట నర్జునుఁడు సమోహనాస్త్రము నుపసంహరింపఁగౌర వవీరులు వెండియుఁ జైతన్యము గలిగి లేచి యొండొరులమొగములు చూచుకొనఁజొచ్చిరి. అప్పుడు పితామహుఁడు కౌరవేశ్వరుని జూచి కుమారా! సురాసురదుర్జయు లగు నీయోధులందరు నే డర్జునునిచేత నిర్జితులైరి. అరణ్యవాసకాలమున నతడు వరుణవాయుదేవవైశ్వానర ప్రభృతులగు దేవతల మెప్పించి దివ్యాస్త్రములు వడసె. అదికారణ

ముగ మన మోడితిమి. ఇది వానింగెల్చుటకు సమయము కాదు. మనము హస్తిపురమున కరుగుదము రమ్ము. అనిమందలించుటయు నత డట్లకాక యని సైన్యముల మరలించి రాజధానికిం బొమ్మని యానతిచ్చెను. హతశేషు లగుసైనికులు హస్తివురమునకు బోవజొ చ్చిరి. అర్జునుండును వెండియు బితామహభారద్వాజశారద్వతులకు నమస్కారబాణము లేసి వారియొద్ద సెలవుగైకొని రాజరాజమకుట మాణిక్యములు నిశితబాణముల నేలనూడనేసి యప్పటికి తానరు గుచున్నట్లు తెలిపి యుత్తరు జూచి కుమారా! వచ్చిన పని యైనది. పసులం బట్టితిమి. కౌరవసేనంగడచి పరాభవించితిమి. నే నర్జునుండ నైనట్లు నే ముదల యిచ్చువఱకు నీతండ్రికి గాని యెరులకుగాని దెలుపవలదు. ఇది నీవిజయంబ యని పౌరులనుకొనునట్లు పరివర్తం పుము. ఇప్పుడు నేను వెండియు నాబృహన్నలరూపము ధరియించెద. గాండీవాది సాధనములు శమీవృక్షమ్మపై నిక్షిప్తము చేసెద. స్యందనము శమీతరువుకడకు గొనిపొమ్మ్ము. మనము పురము సేరు లోపల నీవిజయమంగళవార్తలు పురంబున జాట గోపాలురం బంపు మని వాకుర్చ్చుటయు నుత్తరుడు కొందఱు పసుకాపరుల బిలిచి విజయము చాటుమని పురమునకు బంపి తేరు జమ్మికడకు తోలెను తోలుటయు ధనంజయుడు తనగాండీవమును దేవదత్తమును నక్షయ తూణీరమును మహేంద్రదత్తకిరీటమును జమ్మిపై నిక్షేపింపు మని యుత్తరుని కిచ్చెను. ఉత్తరుడట్లు చేసెను బృహన్నల యెప్పటియట్ల పేడిరూపు గైకొని యుత్తరుని రథికుని చేసి తానుసారథియై రథము నడుపుకొని పురమున కరుగజొచ్చెను. ఇంతకుమున్న విరాటుండుదక్షి ణగోగ్రహణాస్తి వచ్చినసుశర్మనోడించి నగరమునకు బోయి యమాత్యదండనాయకపరిముఖులతో గొలువుండి తనవిజయమునక యిపౌరులు బంధువ్రులు వందిమాగధులు దన్నుగొనియాడు బొగడ్తల

నాలకించి యుబ్బియుత్తర డేడియని యడిగెను. కౌరవులు మహాసేనాసమేతులై యుత్తరగోగ్రహణముచేసినకతంబున నుత్తరుఁడు బృహన్నలను సారథిం జేసికొని వారిపై కరిగెనని యతఃపుర పరిచారకులు విన్నవించిరి. అప్పలుకులు విని విరాటుఁడు గుండె జల్లుమనఁ దెల్లబోయి యయ్యో! అకృతాస్త్రుఁడు సంగ్రామపరిచయ హీనుఁడు నాకొడుకేడ? దేవకల్ప లగు కౌరవవీరు లేడ? అమ్మహావీరులతో నా కొడుకు పోరనేర్చునే. వాఁడింకఁ బ్రతికి యింటికివచ్చునే. అమాత్యా లారా! ఇప్పుడైనఁ దడవుసేయక వానిసాయము సేయుటకై మన చతురంగబలంబుల నంపుఁడు. అని వగచుచుండ యుధిష్ఠిరుఁడు వాని కిట్లనియె. "రాజా! బృహన్నల సారథి యగుటంజేసి నీకుమారునకు భయంబులేదు. అతఁడు నేఁడు కౌరవసేనను గెలిచి వచ్చును. వెఱువకుము" అని యాతఁడు ధైర్యము చెప్పుచున్నను విరటుఁడు పుత్రస్నేహమున నతని మాటలం ద్రోసిపుచ్చి నిజసైన్యములఁ గుమారునికడకుఁ బనుప యత్నము సేయుచుండ నంతలో గోపాలకుఁ లుత్తరుని విజయంబు నగరంబునఁ జాటి కొలుపుకూటంబునకుఁ బోయి యాశుభవార్త విరటునితో విన్నవించిరి. విన్నవించుటయు విరటుఁడు మహానందభరిత మనస్కుఁడై తక్షణంబ గోపాలురకు వెలలేని పసదనంబు లిచ్చి "యెట్టిట్టు? నాకుమారుఁడకృతాస్త్రుఁడు బాలుఁడు కురువీరుల నెత్తిఱంగున గెలుచు నని నేను వగచుచుండ విజయమంగళవార్తలు వినునంతటి యదృష్టవంతుఁడనై తి. నేటితో నాజన్మము సార్థక మైనది. నావంశము వన్నెకెక్కినది. నాకుమారుఁడు భీష్మమర్దనుఁడు ద్రోణమర్దనుఁడు రాజరాజమర్దనుఁ డని బిరుదులు వహింపవచ్చును." అని పరిపరివిధంబులఁ దన్మయానందమును దెలుపు చుండ యుధిష్ఠిరుండు తనలో ముసిముసినవ్వులు నవ్వుకొనుచుండెను. సభాసదులు విరటునకు శ్రవణానందముగా నుత్తరుని విక్రమంబులు

వేయినోళ్ళం బొగడిరి. అంతలో నుత్తరుఁడు సారథీసమేతుఁడై పురంబుసొచ్చి రాజమార్గంబునం బోవుచుండ బ్రాహ్మణులు స్వస్తివాచకంబులతో నెదురొక్కనిరి. పుణ్యాంగనలు మంగళహారతు లిచ్చి లాజలు నక్షతలుఁ బుష్పంబులు నతనిపైఁ జల్లిరి. "జయజయ! ఉత్తరకుమారా జయజయ! మత్స్యకులపయఃపారావార రాకాసుధాకర జయజయ! కౌరవసేనాకాంతారదావానల!" యని వందిమాగధులు కైవారములు సేసిరి. ఆపొగడ్తలెల్లఁ దనవి గావనియు బృహన్నల వనియు మనంబుల నెంచుకొనుచు నుత్తరకుమారుఁడు క్రమక్రమంబున నగరు సేరె. ఈలోన విరాటుఁడు కొలువు సాలించి యంతఃపురంబునకుం జని యానందపరవశుఁడై కంకభట్టుం బిలిపించి నెత్త మాడుదమని యాతని నొడంబఱిచి సారెలుం బలుకయు సైరంధ్రిచేఁ దెప్పించి యాడందొడంగి యెడనెడఁదన కుమారుఁడు కర్ణగాంగేయాది కౌరవవీరులఁ గెలిచెనని కొడుకును మాటికిఁ బ్రశంసించుచుండ యుధిష్ఠిరుఁడు "రాజా! కౌరవులను నీకొడుకు గెలువలేదు. బృహన్నల గెలిచెను. బృహన్నల యసాధారణ బాహువిక్రముఁడు, వానిలావు నీవెఱుంగవు" అని వానిమాట కెదురు చెప్పెను. అప్పలుకులు దుస్సహంబులగుటయు విరటుఁడు కంకుభట్టుంజూచి కంకా! ఏమిది యిట్లు పలికెదవు? నాకుమారునివిజయము నీకంత యసూయాకారణ మెట్లయ్యె? ఇంతకాలము నాయింట నుండి యెట్టకేల కింతకృతఘ్నుఁడవైతివే" యని మందలింప యుధిష్ఠిరుఁడు వెండియు "రాజా! నీకొడుకుపై నా కసూయలేదు. అట్లుండుటకుఁ దగిన కారణంబులులేవు కాని సత్యమేపలుకవలసివచ్చినప్పుడు బృహన్నల కౌరవసేన నిర్జించెనని చెప్పవలయుఁగాని నీకొడుకు గెలిచెనని చెప్పఁదగదు. నీ కాగ్రహమువచ్చినను సరె బృహన్నలయె వారిం గెలిచెను" అని నొక్కివాక్కుచ్చెను. ఆమాటలకు విరటుఁడు మేరమీఱిన కోపము

నొంది "కంకా యెన్ని తెఱఁగుల జెప్పినను నీయసూయ మానకున్నా
డవు.నీవు పయోముఖవిషకుంభమవు. చీ నీవంటిపాపి లేఁడు" అని యొక
సారెఁ గొని యుధిష్ఠిరుశిరంబు నేసెను. తలపై గాయముపడి యం
దుండి బొటబొట నెత్తురు కారఁ దొడంగెను. దాపున నున్నసైరంధ్రి
యదిచూచి తనచీరచెఱఁగుతో నెత్తురొత్తి శీతలజలములతో గాయం
బుఁ గడిగెను. విరటుఁడు సైరంధ్రిఁజూచి "యేమి! నీచీరచెఱఁగుతో
నెత్తురొత్తనేల" యని యడిగెను. అప్పు డాపురంధ్రి యిట్లనియె "రా
జా! యితఁడు మహానుభావుఁడు విశేషించి ద్విజుఁడు. ఈమహానుభావుని
నెత్తు రేనేలపైఁ బడునానేల పంటలుదొఱఁగి సామదేవతకు నిలయం
బవు గావున నీ వేలునేల కట్టి యరిష్టము గలుగకుండ నిమ్మహామహుని
మహత్వము నెఱిఁగినదానం గావున నిట్లు చేసితి" అనవుడు విరటుఁడు
సంతసించి తనకావించిన యకార్యమునకుఁ బశ్చాత్తాపము నొందెను.
అంతలో నుత్తరకుమారుఁడు విజయంబుచేసె నని పరీతీహారి విన్నవింప
రాజు బృహన్నలను నుత్తరునిం బ్రివేశపెట్టుమని యానతిచ్చెను.
అర్జునుండు తనగాయము గనుఁగొనినయెడల మహాగ్రహము నొంది
విరటుని కేమియెగ్గు సేయునో యని భయపడి యుధిష్ఠిరుండు పరీ
హారింబిలిచి "నీవుత్తరునిమాత్రిమె ప్రవేశపెట్టుము, ఉత్తరుఁడు వచ్చి
వెళ్ళినవెనుక బృహన్నలం బ్రివేశపెట్టవచ్చు" నని చెప్పె. ఉత్తరుఁడె
ముందుగా రాజసన్నిధిం బ్రివేశించెను. మత్స్యనాయకుఁడు మహా
నందపరవశుఁడై కుమారుని గౌంగలించుకొని ముద్దాడి తల నిమిరి
కుమారా! నీకతంబున మత్స్యవంశము మహీమండలంబున వన్నె
కెక్కె. పరశురాముని గెలిచిన బాహుశాలిని జామదగ్న్యశిష్యు
డైన చండబలుని సకలధనుర్ధర గురువును విశేషించి రాజ రాజును
జతురంగ బల సమేతముగ నీవొక్కడవె గెల్చుటకంటె
మహాశ్చర్య మేమున్నది! నీవు నివురుగప్పిన నిప్పుచందంబున నున్న

వాడవు గాని యసాధారణ తేజోబల దర్పితుఁడవు. నీవికర్తిమం బు దలఁపఁ దారకాసురుదర్ప మడంచిన కుమారుండును మారీచసుబాహు లం గడతేర్చి విశ్వామిత్ర యాగసంరక్షణంబు గావించిన రఘుకు మారుండును జ్ఞప్తికి వచ్చుచున్నారు. నిన్న మొన్న కన్నులు తెఱ చిన పిన్నవాడ వగుటచే విశేషించి నాబిడ్డడ వగుటచే నేను నిన్నెంత కొనియాడరాదు. నీతల్లి యిప్పుడు వీరమాత యయినది" అని మితి మీఱి పొగడుచున్న జనకునిం జూచి యుత్తరు డిట్లనియె. "అయ్యా! నన్ను క్షమియింపుడు. ఈవిజయంబునకు నేను గారణంబు గానుఁ సంగ్రామస్థలంబున కరిగినపిమ్మట దివ్యపురుషుం డొక్కఁడు నాకు దోడు సూపి నాకీజయంబు గల్గించె. అతఁడె భీష్మాదియోధులఁ గెలిచె. అతనివై ఖరియు విక్రమంబుఁ జూచి యమరరాజతనయు డేమొ యనుకొంటి. అవ్విజయుడు ప్రయోగించిన సమ్మోహనా స్త్రంబుచే గాంగేయప్రభృతు లగుకురువీరు లెన్నఁడో చచ్చినయట్లు రథంబులపై బడిరి. అనరు డెంతపరాక్రమ వంతుఁడో గాని తాఁకఁ డయయ్యె లక్షోపలక్షులగు సైనికుల జిక్కఁపఱచెను. ఈ స్తవము లన్నియు నాతనికే గాని నాకుజెందవు. నే నెంతమగటిమి గలవాఁడనో నాలా వెంతటిదో నాబ్రతు కెట్టిదో నీవెఱుగవా" యని సత్యంబు వలుకుచున్ననందనుం గనుంగొని "కుమారా! ఆమహాపు రుషుఁ డెం దున్నవాఁడు? ఆతని నిట కేల దోడ్కొని వచ్చితివి కావు? నన్నాతనికడకుం గొని పో" మ్మని పనికెను. అనవు డుత్తరుఁడు "తండ్రి! అమ్మహాపురుషుఁడు తనవృత్తాంతము సమయంబు వచ్చు వఱకు నెవ్వరికి నెఱిఁగింప వలదని నన్నుం గోరుటచే నే నాతనివం శంబును నామధేయంబును నెఱింగినవాఁడ నయ్యు నీకిప్పుడు తెలుప రాదని వక్కాణించెను. అంతలో బృహన్నల రాజుం గనుఁగొని సమస్కరించి చెంతనున్న యుధిష్ఠిరునకు నభివందనము సేయ నతఁడు

గాయ మర్జునునకుఁ గనఁబడునను భయమునఁ దల వంచి తనచీర చెఱఁగు మొగంబునకు మాటు చేసికొని యెప్పటి యట్ల యాదరింపక యాతని వీడ్కొనియెను. ఆతఁడును జేనికడ సెలవు గైకొని "యుధిష్ఠిరుఁడు నాపై నేటికో యలుకఁబూని యున్నవాఁడు. నే నేమితప్పు గావించితినో గదా" యని సవిషాదముగ నర్తనశాల కరిగెను. అపు డుత్తర సఖీజనవరివృతయై బృహన్నలం గనుఁగొని యాతఁడు దననిమిత్తము దెచ్చిన బొమ్మలపొత్తికలకానుక నందికొని సంతసించెను. ఆ రేయి పాండునందను లేవురును ద్రుపదరాజపుత్తికయు రహస్యముగ నొక్కచోఁ గలిసికొని యజ్ఞాతవాస కాలంబు గడచిపోవుటంజేసి నిజ రూపంబులతో బయలుపడుటకు సమయమెద్ది యని వారాలోచించిరి. మఱునా ముదయమునఁ దమ్మెఱిగించుకొనుట మంచిదనివారునిశ్చయించుకొనిరి. అప్పుడు ధనంజయుండు తక్కినవారిం గనుఁగొనియిట్లనియె. నేఁడు జేనికొలువున నన్నగారిని నేను గనుఁగొనినప్పుడు నన్నెప్పటి యట్ల నిమ్మహాత్ముఁడాదరింపక తలవంచుకొనియుండె. నే నెఱిఁగినంత వఱకు మనోవాక్కాయకర్మముల నిమ్మహాత్మునియెడ జేసినయపరాధము లేదు. ఈతఁడే దైవంబని నే దలంచుచుంటి. నాయెడ నిట్టి యలుకఁబూనుటకు గారణమేమో యెఱుఁగవలయు" ననవుడు యుధిష్ఠిరుఁడు ధనంజయుని హస్తము పట్టుకొని "వత్సా! నీవు నాయెడ జేసినయపరాధము లేదు. నాకు నీయెడ నెట్టి యలుకయు లేదు. నే నట్లుండుటకు గారణ మెఱిఁగించెద వినుము. విరాటుఁడును నేనును సుహృద్వ్యాతమాడితిమి. ఎడనెడ నతఁడు దనకుమారుఁడు కౌరవసేనం గెలిచె నని పరిశంసించె. ఉత్తరుఁడుకాదు బృహన్నలయె శత్రువుల నిర్జించె నని నేనంటి. ఆవాదమున నతనికి రోసము హెచ్చె. రోష పరవశుఁడై సారెగొని నన్నువై చె. ఆదెబ్బకు నాతలపై గాయమువడి యె. నెత్తురు బొటబొటగారె. పాంచాలి చీరచెఱంగున నెత్తురుదుడి

చి జలముల గాయముగడిగి సమయోచితోపచారంబులు జేసె. ఆగంటు నీకంటఁబడెనేని నీవు విరటునిపైనలిగి యేమియపకృతిగావిం తువో యనుభయమునఁ దలవంచి ప్రసంగము సంక్షేపించి నిన్నంపితి" నని యచ్చట జరిగినవృత్తాంతమంతయు దెలిపెను. అప్పలుకులు వినిన తోడనే దండతాడితమహోరగముచందమున భీమసేనుఁడు కోపా విష్టుఁడై యెట్టెట్టు! విరాటుడింతపొగరుకొనియెనే? సకలలోకపూజనీ యుఁడ వగునిన్ను నీపాదసేవకయిన ననర్హుఁడగువిరాటుఁడు సాఁగొని వైచెనే? ఇదె చూడుడు. బంధుగణసమేతముగవానినిప్పుడ కృతాం తమందిరమునకంపెద." ననిలేచెను. "ఏమేమీ! మత్స్యభూపాలు డు తనయంతరమెఱుంగక భూలోకదేవేందుఁడ వగు నీయంతనానిని నిర్భయముగ నిట్లు సాఁగెతో నడంచునే! బాహుచతుష్టయమట్లు సోదరచతుష్టయ ముండఁగా నీమేని నెత్తురుచుక్కలు నేల రాలవలసి వచ్చెనే. ఇప్పుడు విరటునిం దుదముట్టించెద" నని యర్జునుఁడు క్రో ధారుణముఖుఁడై పలికెను. అపుడు ధర్మనందనుఁడు వాయునందన సంక్రందన నందనులను చెఱియొకకేలంబట్టుకొని "తమ్ములారా! మీకు నాయెడంగలగాఢానురాగమునకు సంతసించితి. కాని మన మిప్పుడు విరటున కెగ్గుసేయరాదు. ఆతని యనుగ్రహమునంగాదే యమదంష్ట్రిలవంటి యీకష్టదినములు మనము నిర్బాధకముగ గ డుపఁగలిగితిమి. అతఁడు మనకృతజ్ఞతకుం దగినవాఁడు గాని యాగ్రహ మునకు భాజనముకాడు. కావున మీరు శాంతించి యతనియెడఁ బ్ర సన్నులరు కండు. అతఁడు తనకుమారుఁడె విజయమునొందెననినమ్మి యెదురాడినందులకు నాపై నలుకబూని పొరబాటుననట్లుచేసె. ఇది సైరింపఁదగినది" యని కోపోపశమనము గావించెను. ఆశాంతవచన ములచే వారు కలకడేఁతి పరిసన్నులయిరి.

మఱునాఁడు తెల్లవారుజామున నప్పాండునందనులేవురు మేలు

కాంచి నిర్వర్తితకాల్యకృత్యులై కృతస్నాతులై నవ్యమూల్యాంబ
రాభరణ భూషితులయి ప్రాతఃకాలమున విరటుని కొల్వుకూటమున
కరిగిరి. యుధిష్ఠిరుఁడు మత్స్యనాయకుఁడొక్క మణిమయసింహాసనమధి
ష్ఠించెను. భీమార్జునకులసహదేవులు సింగపుఁగద్దియచెంతఁ దమ కు
చితములయిన యాసనములు గ్రహించి కూర్చుండిరి. అంతలో
విరాటుఁడు ప్రియపుత్రుఁడగు నుత్తరుఁడు సచివులు సామంతులుగొలిచి
రా నిండోలగముండ సభామందిరమున కరుదెంచెను. అరుగుదెంచిచూ
చునప్పటి కాతనివిస్మయ మేమనివర్ణింపవచ్చును. తనయండనుండి
పట్టెడన్నము తిని బ్రదుకుచున్న కంకుభట్టు తనగద్దియనెక్కి కూరు
చుండుటయు దనయింట వంటలవాడగు వలలుఁడును గన్నియలకున్మ
త్యముచెప్పు బృహన్నలయును గుఱ్ఱములుగాయుదామగ్రంథియు బ
శులకాపరియగుతంతీపాలుడును రాజబంధువులు గూర్చుండురత్నపీ
ఠము లధిష్ఠించుటయు నేత్రగోచరమైనతోడనే యాగ్రహాశ్చర్యము
లతనిమనమున నొక్కసారి సముద్భవించెను. ఒక్కనిమేషమతఁడు
పలుకఁజాలకయూరకుండి బిట్టులుక బట్టఁజాలక యిట్టులనియె. "కంకా
శంకలేక నాలెంకలయిన యీవంటలవాని నీనటుని నీగుఱ్ఱములకాపరి
ని నీపశుపాలకుని గూడఁగట్టుకొని నాగద్దియ నెక్కసాహసించితివే?
సన్యాసివనుకొని నిన్నెల్లవిధములఁబూజించితిమి. కానియిట్టికృతఘ్నుఁ
డవని యెన్నడెఱుఁగ. నెత్తమాడుతరి రోసమున సారెతో నిన్నడం
చితినని యవ్వలదద్దయువగచితి. సారెతో నడచుటగాదు. నిన్నేమిచే
సిననుదోసము లేదు. ఆహాహా! సన్యాసి రాజట. వంటలవాడునటుఁడు
మంత్రిలట. పశుహాయపాలకులు పడవాళ్ళట. ఇక రాజ్యమెట్లుం
డవలయునో యట్లుండును. ఔరా! కంకుభట్టు! పొరబాటుచేత గద్దెనె
క్కితి వనుకొనుము. ననున్నజూచియైన లేవక రాజువలె నట్టె కూర్చుం
డెదవేల? మొండివాఁడు రాజుకన్న బలవంతుడన్నసామెత నీయం

దు నిక్కమయినది. అనుచుండ నర్జునుండు నిజపీఠంబుననుండి లేచి
విరటునివంక చూడ్కులు నిలిపి యిట్లనియె. రాజా! ఆగ్రహంబునకు
లోనుగాక నాపలుకుల నాలకింపుము. ఎవ్వాడు రాజసూయమహా
ధ్వరసమయంబున చతురంభోనిధిమేఖలావలయితక్ష్మామండలంబునం
గలమహీపాలకుల నెల్ల నరిగాఁపులుగ జేసెనో యెవ్వనిచరణారవిం
దములకు మూర్ధాభిషిక్తులు నిజమకుట మాణిక్యదీధితులచేత నీ రా
జనము వెట్టిరో యెవ్వనియనుగ్రహంబునకుఁ బాత్రంబులగుట కుద
యాసాచలసేతుసీతనగమధ్యమహీపతులు వెలలేని కానుకలనందుచు
వచ్చిరో యెవ్వానియశశ్చంద్రిక లష్టదిక్పాలకశుద్ధాంతకాంతాజనం
బులకు మున్వాలువలై యలరాయచున్నవో యట్టికౌరవవంశపయఃపా
రావారశరచ్చంద్రుఁడు సత్యభాషాహరిశ్చంద్రుఁడు దానతృణీకృత
కల్పభూరుహుఁడు శాంతమూర్తి యుధిష్ఠిరసార్వభౌముఁడు నీచిఱుత
గద్దియ నెక్కుట కర్హుఁడుగాడే? ఈమహాత్ముఁడు శత్రుమిత్రసమా
నుఁడు నిష్పక్షపాత మనస్కుఁడు. మహోదార చేతస్కుఁడు.
నిష్కళంక చరితుఁడు. కొంతేయాగ్రహి జుఁడు కురుకులపాం
సనుఁ డగు దుర్యోధనునిచేత నాఁడు కపట దురోదరపరా
జితుఁడై పండ్రెండేం డ్లరణ్యావాసము సేయుటకు నొక్కయే
డజ్ఞాతవాసంబు సేయుటకు సమయంబునేసి యరణ్యావాస మెట్లో
పూర్తిచేసి యజ్ఞాతవాసదీక్ష నీయింటఁ గడపె. ఆవ్రతము నిన్నటి
తో సమాప్తమైనందున నేఁడు తన్నెఱిగించుకొనియె. అప్పలుకులు
విని విరాటుఁడు విస్మయాధీనచేతస్కుఁడై యిట్లఁడు పాండవజ్యేష్ఠుఁ
డైనపక్షమున భీమార్జునకులసహాదేవు లేరి? ద్రౌపదియేది యని
కఠినముగ నడిగెను. అడుగుటయు నర్జునుఁ డిట్లనియె.

"రాజా! అవధరింపుము. బకమర్దనంబుగావించి యేకవక్ర
పురవాసులశోకమడంచిన లోకహితుండును హిడింబకిమ్మీరజట్టూ

సురపరిముఖ దుష్టదానవులఁ గడతేర్చి వసవీథుల నరాక్షసములుగా జేసి వసవాసులవంతఁ దీర్చిన తేజోవంతుఁడును జరాసంధ విజయమ ల్లుండును, కీచకశతనిర్మూలనాభీలసంరంభుండును నాగాయతబలోద గ్రుఁడు నగు భీమసేనుఁడితఁడె. దైవదుర్విపాకంబున నితఁడు పలుం డనుపేర నీవంటలవాఁడై యుండవలసివచ్చె. మన్మథమన్మథుండును మహనీయచరితుఁడును మాదీకుమార జ్యేష్ఠుండును నగు నకులుఁ డితఁడె. మాదీకసిష్ఠపుత్రుండును గొంతికిగా రాబుగొడుకును మాకు గడగొట్టుతమ్ముండును నధ్యాత్మవిద్యారహస్యవేదియు రాజనీతికోవి దుఁడు నగుసహదేవుఁ డితఁడె. విధివశంబున నకులు డశ్వశిక్షకుఁడు గ నతఁడు గోపరిపాలకుఁడుగ నిన్నుఁ గొలిచియుండవలసె."

అని చెప్పి తన్నుఁ దాఁ జెప్పికొనుట సముచితముగాదనియూ రకుండ భీమసేనుఁడు విరటుం గనుంగొని "రాజా! విశ్రంభులకల్పాం తపయోధరములతో పాకశాసను డడ్డువచ్చినను సరకుసేయక ఖాం డవవనము గాల్చిన యఖండబాహుబలుండును నుత్తరకురుభూము లం గెలిచి గణనాతీతము లయిన ధనరాసులం దెచ్చి యుధిష్ఠిరునిచే రాజసూయంబు చేయించిన భువనైకధన్వినియు నెక్కటి కయ్యమున లలాటలోచననితోఁ బోరి యాతని మెప్పువడసి పాశుపాస్త్ర ము వడసిన పరాక్రమశాలియు నివాతకవచకాలకేయాది దుష్ట దానవులం దునుమూడి యమరనాయకుని యర్ధాసనం బెక్కిన యద్వితీయపరాక్రముఁడు నుత్తరుం దోడ్కొనిపోయి యుత్తర గోగ్రహణంబు సేసిన కురువీరుల నక్కడంచిన దండిమగం డునునగుద్రోణాచార్యప్రియశిష్యుఁడు కౌరవకులాభరణమర్జునుఁడితఁడే.

అనివృకోదరుఁడు పార్థునెఱిఁగింప ద్రుపదరాజపుత్రి యేది యని విరాటుఁడడిగెను. అప్పుడు ధనంజయు డిట్లనియె. "మాలిని యనుపేర సైరంధ్రివ్రతము గైకొని నీయంతఃపురపరిచారికయై నీరాణివా

సమున కుపచారము చేయుచున్న యానెలంత పాంచాలరాజనందన. అమ్మహాపతివ్రతపై వలపునిలిపి కీచకుఁడా సాధ్విని బలిమింబట్టఁ దమ కించుటచేతఁగాదె గంధర్వులు కడతేర్చిరను నెపమున సింహబలునిసా నుజముగ నీభీమసేనుఁడె చంపెను. రాజా! ఈవత్సరంబుమమ్మునీవు త్త రాదికుమారులఁ బెంచిన తెఱంగునఁ గృపాయత్తచిత్తుఁడవై కాచి ప్రతి జ్ఞాభంగము లేకుండ మనిచితివి. కావుననీకుఁ గృతజ్ఞులము విధేయుల ము." అనిపలుకుటయు నెఱపువిస్మయము మనంబున మల్లడిగొనమ త్స్యమహీనాయకుఁడేమియుం బలుకఁజాలక యూరకుండ నుత్తరుఁడు తండ్రి సమయమువచ్చినదిగనుక నింక దాపఁజనదు. నిన్న కౌరవుల మీఁదికినేనరిగినప్పుడు నాకొక్కమహాపురుషుఁడు సాయంబు సేసెన నినిన్నవించితిని. ఆమహాపురుషుఁడే యర్జునుఁడే. ఆకయ్యంపుసొంపు చూచితీరవలయును గానివర్ణింప వేయితలలు గల చిలువదొరకైన శ క్యంబుగాదు. పాండవులు మనకడ కరుగుదెంచునపుడు తమయాయు ధంబుల మనయూరిమసనంబుకడ నున్నజమ్మిమ్రాకినిపై దాచిరి. అ ర్జునుఁడు నిన్న శమీవానిఁ బ్రతములైన గాండీవాదిసాధనంబులు గైకొ నిపశులమందలఁ బట్టవచ్చినవారిని బశులమందలఁ దోలిన తెఱంగు నఁదోలె. ఈతఁడర్జునుఁడు. వీరు పాండవులు." అని విన్నవింప విరాటు డునేలఁ జాగిలంబడి యుధిష్ఠిరుని చరణరాజీవంబులకు దండప్రణా మము చేసి యిటనియె.

"ఓమహానుభావా! కురువృషభా! నిగురుకప్పిననిప్పు తెఱంగున దేజంబెల్ల మాటుపఱచి సన్యాసిరూపమున ననున్నఁగొలిచియుండుటచే నీమహామహిమమెఱుఁగఁజాలక నిన్ను సామాన్యసన్యాసియనిభావించి నీయెడ ననాదరణము నేసితిని. భువనైకమల్లుఁడగు బల్లిదునిభీమసేను నిశత్రుభీకరసంగ్రాముఁడగు పార్థుని నతిసుకుమారులగు నకులసహదేవు లనునీచకర్మయల నియోగించితి. వరమున జన్మించి ద్రుపదునియాఁడు

పడుచై భరతవంశపురాజునకుఁ గోడలై మీకుఁబట్టమహిషియైపర
మసాధ్వియై రాజసూయమహాధ్వరసమయమున సకలరాజపత్నీ
సేవితయై పులోమునిపురంధ్రికి నెనయగు పాంచాలరాజనందనను
నీచకృత్యములఁ బనిచినందులకు మదోన్మత్తుఁడై నామఱఁది య
వమానించినందులకు మీరునన్ను క్షమింపవలయు. యుధిష్ఠిరను
హారాజా! విరటుఁడు నీయనుజులలో నొక్కఁడని భావింపుము. ఈరా
జ్యము నీయది. ఈసిరులు కరులు హరులు నీయవి. ఈయమాత్య
లు నీయమాత్యులు. నేను నీబంటను. మత్స్యరాజ్యమునకు నీవిప్పుడె
యభిషిక్తుండవై యేలుము. నన్ననుగ్రహింపుము."

అని వేఁడుకొన యుధిష్ఠిరుడు కరుణాతరంగితహృదయుఁడై పా
దములపైనుండియతనినిలేవనెత్తి "రాజా! యిట్లనజెల్లునే. నీయనుగ్రహ
ముకతమున మేమునర్జితము సంపూర్తి చేసికొని బ్రతికితిమి. నీయిం
టదిని నీరాజ్యమునేకొనుట కంతమూర్ఖులమె. నీచేసినయుపకారమున
కుమేముప్రత్యుపకారము సేయఁగలమె. నీరాజ్యముమాకక్కఱలేదు
మేము కౌరవులతోడిసంధికిఁ బ్రియత్నించి మాపాలురాజ్యము గ్ర
హించి సుఖమున మనియెదము. క్రమముదప్పి కురురాజు సంధికియ్య
కొనఁడేని కదనమున శత్రుమర్దనము గానించి రాజ్యంబునేకొం
దుము. అంతియేగాని మీరాజ్యంబు మేమునీకరించువారము కామని
స్పష్టముగ బలికెను. అప్పలుకులు విని విరాటుఁడుధర్మనందనున కిట్ల
నియె. "దేవా! అట్లయిన నాదొకవిన్నపముగలదు. నాకుమారిక యు
సకలసద్గుణోత్తరయు నగునుత్తరను మీరెండవ తమ్ముఁడగునర్జునునకి
చ్చి పెండ్లి సేయవలయు ననినాకు సంకల్పము గలిగినది. ఇందునకునీ
వొడంబడి యాతని నొడంబఱపవలయు." అని ప్రార్థింప సర్జునుఁడు
"రాజా! ఇదిపాడిగాదు. నేనుత్తరకుగురుండను. ఆమెనాకుబిడ్డవంటిది
విశేషించి నేనువయసు చెల్లినవాఁడను. ఆమె నెరజవ్వని. ఈరెండుకార

ణములచేత నామెను నేనువివాహమాడఁ జనదని యుధిష్ఠిరుని వంకఁ జూచెను. అప్పుడు యుధిష్ఠిరుఁడు విరాటుం జూచి "రాజా! మాయ ర్జునుఁడు చెప్పినవంతయు నిక్కము. అక్కారణంబున వారిసమాగమం బాదరణీయముకాదు. ధనుర్విద్యాకుశలుఁడును వయోగుణరూపంబు లనుత్తరకు దుల్యుండును నగు మాయభిమన్యుకుమారుఁ డున్నవాఁడు. ఇక్కుమారిక నక్కుమారునకిచ్చి వివాహము సేయుట జగదానందకర" మని పలికెను. అప్పలుకులు భీమార్జున నకులసహదేవులు సముచితంబు లనికొనియాడిరి. సభాసదులు మెచ్చిరి. విరటుఁడు సంతుష్టహృదయుఁడై యుత్తరనభిమన్యున కిచ్చివివాహము సేయుటకునిశ్చయించుకొనెను. పాండునందనులు కొలువు సాలించి శమీవృక్షనిక్షిప్తములైన యాయుధంబులం దెచ్చుకొనిరి. తనపరిచారికయైన మాలిని పాండవపట్టమహిషి యని వినినతోడనే విరటునిపట్టమహిషి యగుసుధేష్ణ మొదట నచ్చెరుపడి పిమ్మట భయంపడి యాపాంచాలరాజనందనను రావించి యనేకకాంచనచేలంబుల నాభరణంబులనిచ్చి యామె యడుగులఁ కెరగి యిట్లువేఁడుకొనియెను. "ఓమహాదేవీ! నీయడుగుల గొలుచుటకైనను దగనిదానను. అట్టినిన్ను కల్లుదెమ్మని నాపైదోడుకడకుఁ బంపి నెమ్మనంబున నెంతయుఁ గొప్పిగలిగించితి. ఇందులకు నన్ను నీవుసైరింపవలయు." అవ్వేడికోలు విని యాజ్ఞసేని "అమ్మా! అదియెల్ల మాదుర్దినముల ప్రభావము కావినీచేసినయపరాధంబు కాదు. ఈయేఁడు కన్నతల్లి తెఱఁగున నీవునన్నుఁ గడుపులోఁ బెట్టుకొని గాచితివి. నీమేలు నేనెన్నఁడు మఱవఁజాల" నని సాదరంబుగఁబలికెను అనంతరము పాండునందనులు తమ యరణ్యాజ్ఞాతవాసవ్రతములు చెల్లినవని వాసుదేవునకు ద్రుపదరాజునకును గాశీరాజప్రముఖులగు మిత్రులకును దూతలనంపి యభిమన్యుని వివాహమునకు బంధుమిత్రగణముతో రమ్మని వర్తమానములంపెను. ఆవార్తలు విని బలదేవవా

సుదేవులు సుభద్రాభిమన్యులును సాంబసాత్యకి కృతవర్మపరిముఖులగు బంధువర్గంబును దోడుకొని పాండవులకడకుఁ బోయి యన్యోన్యసమాలింగనంబులఁ బ్రియసంభాషణంబులఁ జిరవియోగక్లేశంబుఁ బాపికొనిరి. నృపవరమహీపాలుఁడును శిఖండిధృష్టద్యుమ్నపరిముఖులగు కుమారులును బ్రతివింధ్యాది ద్రౌపదేయులును సచివులు సామంతులుఁగొలువపాంచనందనులను సందర్శింపవచ్చెను. కాశీరాజపరిముఖులగు సుహృజ్జనులును యాదవపాంచాలురట్లు ధర్మనందనుని సందర్శించి కన్నులపండువుగ వారు గనఁబడినందులకు పరమానందభరితులైరి. కురువంశముతోడ వియ్యమందఁగలిగె నని పిరటుఁ డెంతయు సంతసించి యాదవపాంచాలాదిబంధుగణంబును సబహుమానంబుగ నెదుర్కొని గౌరవించి సుముహూర్తంబు నిశ్చయించి పందిళ్ళువేయించి విడుదులేర్పఱచి వలయుపర్యత్నంబులెల్లఁ జేసి యభిమన్యునకు నుత్తరని చ్చివివాహముచేసెను. ఆటలతోడఁ బాటలతోడ వేడుకలతోడ వినోదములతోడ వివాహ మతివైభవంబుగ జరిగెను. గుణోత్తర యైన యుత్తర తమకుఁ గోడలైనందుకుసుభద్రయు ద్రౌపదియుఁ బరమానందమునొంది వీరమాతవు గమ్మనిదీవించిరి. శ్రీకృష్ణ బలరాములు మేనల్లునకు వెలలేనిబహుమానములనిచ్చి దీవించిరి. పాండునందనులు కొడుకును గోడలం జూచి మేరమీఱినసంతోషము నొందిరి. రూపమునఁ జందమామయల్లుని గుణములచే జనకునియల్లుని ధనుఃపాండిత్యమున మంచుగొండయల్లుని బోలినయల్లుఁడు తనకు దొరకె నని విరటుఁ డానందాబ్ధి నోలలాడెను.

సమాప్తము.

శ్రీసుజనరంజని ముద్రాక్షరశాల, రాజమండ్రి. 1927

632

ముగింపు

ఆంధ్రమహాజనులారా,

షష్టిపూర్తి ముద్రణము తాలూకు పదిసంపుటములు దీనితో పూర్తియైనవి. ఇదియే కడపటి సంపుటము. కావున నీ సందర్భమున బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహ కవియొక్క షష్టిపూర్తి యుద్యమమును గూర్చి రెండుమాటలు వ్రాయవలసి యున్నది.

అనాదినుండియు ప్రతిదేశములోను కవులను ప్రజలనేకవిధముల గౌరవించు చున్నారు. మన దేశములో పూర్వము రాజాదరణము సంపూర్ణముగా నుండుటచేత కవులకు ప్రజలవలన ధన సహాయము విశేషముగ లేకుండెను. ఇప్పుడు పరిస్థితులు మాఱుటవలన కవులు ప్రజల యాశ్రయమునకు పాత్రులైరి. ఇంతియ కాక పూర్వకాలమున కవులాధ్యాత్మిక జ్ఞానదాయకము లగు మతగ్రంథములను నాటకాలంకారాది సాహిత్యగ్రంథములను విశేషముగ వ్రాయునుండిరి. కాని ప్రస్తుత ప్రపంచ పరిస్థితులనుబట్టి ప్రజలలో దేశాభిమానమును జాతీయతను పాదుకొల్పినఁ గాని యే దేశమైనను ముందునకు రాఁజాలదు. జాతీయ భావోదయమునకును తద్వారా దేశాభ్యుదయమునకును, కవులే కారకులని వేఱుగఁ జెప్పనక్కఱలేదు. ఇట్టి స్థితిలో జాతీయ కవులను గౌరవించుటయు వార్ధక్యమున వారిని పోషించుటయు ప్రజల విధి యని చెప్పవచ్చును.

ఆంధ్రులలో జాతీయభావమును పాదుకొల్పి వారిపురోవృద్ధికై సర్వవిధముల పాటుపడిన మార్గదర్శి కందుకూరి వీరేశలింగ కవి. లక్ష్మీనరసింహముగారు చాలవఱకువీరేశలింగకవి ననుసరించిరనిచెప్పవచ్చును. ఆంధ్రులన్నను, ఆంధ్రదేశమన్నను, ఆంధ్రభాషయన్నను లక్ష్మీనరసింహముగారికి గాఢాభిమానము. ఈజాతీయభావములనుతమ గ్రంథరాజములలో వెదజల్లిరి. వేర్వేరుగ నున్న గ్రంథములను జేర్చి యాంధ్ర పరంపరకై సంపుట రూపమున భద్రపఱుచుటకంటె వారిని గౌరవించు మార్గము మఱియొకటి లేదని యెంచి కొందరు భాషాభిమానులీవిధముగఁ బ్రకటించిరి.

ఓమ్

విజ్ఞాపనము

——:o:——

ఆంధ్రిమహాజనులారా.

రాజమహేంద్రవర వాస్తవ్యులును, బహు నాటకాదికర్తలు నగు బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారి షష్టిపూర్తి ప్రభవ సంవత్సర భాద్రిపద బహుళ చతుర్దశినాఁడు (అనఁగా 1927 సం॥రం సెప్టెంబరులో) రానున్నది. ఆసమయమున వారొనర్చిన మాతృభాషా సేవకు తగురీతిని సత్కరించి వారికేదైన బహుమానము చేయుటకు చిన్న సంఘమొక టేర్పడినది. ఇందుకుగాను లక్ష్మీనరసింహము గారి సంపూర్ణగ్రింథావళిని 10 సంపుటములుగ అచ్చువేయించి కర్చులు పోను మిగిలినది వారికి ద్రవ్యరూపముగఁగాని సంపుటములరూపముగ గాని సీయవలెనని సంఘమువారియభిప్రాయము. సంపూర్ణగ్రింథావళి వేయిప్రితులు వేయించవలెనని యున్నది. ఇందుకుఁ గావలసిన ద్రవ్యోత్పత్తికిగాను 10 సంపుటముల వెల రు. 25 లు నిర్ణయించడమైనది. సంపుట మొకటింటికి 500 పుటలకు తక్కువగాకుండ నుండును. సంపుటములోని గ్రంథనామము లిందు ప్రత్యేకముగఁ జూపఁబడినవి.

అచ్చుపని వెంటనేప్రారంభింపవలసి యున్నది. కావునసంపూర్ణగ్రింథావళి (10సంపుటములు)కొనెడివారిని చందాదారులుగ జేర్చుట యవసరము. దరఖాస్తుతోబాటు 25 రూపాయలు పంపనిదే చందాదారులుగ నమోదు చేయఁబడరు.చందాదారులకు షష్టిపూర్తినాడు 10 సంపుటములు పంపబడును. ప్రత్యేకించి విడిసంచికలమ్మరు.

కనీసము 500 ప్రితులకు చందాదారులుకుదిరినగానిఅచ్చుపని ప్రారంభించుటకే వీలులేదు. కనుక మొదటి 500 ప్రితులు కొనెడి చందాదారులకు టపాఖర్చులుసంఘమువారేభరించిపుస్తకముల నంద

జేయఁగలరు. కాఁబట్టి యుదారులగుఆంధ్రిసారస్వతాభిమానులుతమ
శక్తికొలఁది గ్రింథములను కొనుటకు డబ్బుముందుగచెల్లించి వెంటనే
చందాదారులుగఁ జేరవలెనని కోరుచున్నాము.

ఇట్లువిన్నవించు

షష్టిపూర్తి సంఘసభ్యులు.

రఘుపతి వెంకటరత్నం	చెన్నపట్నం
కట్టమంచి రామలింగారెడ్డి	బెజవాడ
కిళాంబి రామానుజాచారి	విజయనగరం
జయంతి రామయ్య	తొత్తరమూడి
సర్వేపల్లి రాధాకృష్ణయ్య	కలకత్తా
వేపా రామేశం	చెన్నపట్నం
ముత్తా వెంకటసుబ్బారావు	చెన్నపట్నం
నాయని వెంకటరంగారావు	మునగాల రాజాగారు
మంత్రిప్రగడ భుజంగరావు	లక్కవరం రాజాగారు,
వాశిరెడ్డి దుర్గాసదాశివేశ్వరప్రసాద్	జయంతిపురం రాజాగారు
కాశీనాథుని నాగేశ్వరరావు	చెన్నపట్నం
వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రులు	చెన్నపట్నం
చింతలపాటి నరసింహరాజు	విశాఖపట్నము
భూపతిరాజు వెంకటపతిరాజు	విశాఖపట్నము
మోచర్ల రామచంద్రిరావు	ఏలూరు

వరదా కామేశ్వరరావు	గంజాంజిల్లా (పూండి)
వరహగిరి వెంకటజోగయ్య	బరంపురం
కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి	కాకినాడ
కొండా వెంకటప్పయ్య	గుంటూరు
బి॥ పెరుమాళ్ళునాయుడు	కందుకూరు
రాయసం వెంకటశివుడు	నెల్లూరు
అల్లాడ కృష్ణస్వామి	చెన్నపట్నం
సామి వెంకటచలం శెట్టి	చెన్నపట్నం
గంటి లక్ష్మన్న	చెన్నపట్నం
టి॥ రాఘవాచారి	బళ్ళారి
టి॥ శివశంకరం	పెనుగొండ
మాడపాటి హనుమంతరావు	హైదరాబాదు
పాలకోడేటి గురుమూర్తి	రాజమహేంద్రివరం (కార్యదర్శి)
న్యాపతి సుబ్బరావు	రాజమహేంద్రివరం (అధ్యక్షుడు)

షరా:—ఉత్తరప్రత్యుత్తరములు, మనియార్డర్లు వగైరాలు పాలకోడేటి గురుమూర్తిగారు, ఇన్నీసుపేట, రాజమండ్రి, అని పంపకోరుతాము.

మొదటి సంపుటము—పరిహాసనములు.

రెండవ సంపుటము—నవలలు.

1. సౌందర్యతిలక, (2) అహల్యాబాయి, (3) హేమలత.

మూఁడవ సంపుటము—నవలలు.

1. (రెండుభాగములు) గణపతి, (2) రామచంద్రవిజయము,
(3) రాజరత్నము.

నాలుగవ సంపుటము—నవలలు.

1. సుధాశరచ్చంద్రిము, (2) కృష్ణవేణి, (3) మణిమంజరి,
(4) సువర్ణగుప్తుఁడు.

అయిదవ సంపుటము—నవలలు.

1. కర్పూరమంజరి (రెండుభాగములు) (2) విష్ణువర్ధనుఁడు.

ఆఱవ సంపుటము—నాటకములు (స్వకల్పితములు)

1. గయోపాఖ్యానము, (2) పరిసన్న యాదవము, (3) పారిజాతా
పహరణము, (4) చతురచంద్రిహాసము, (5) పరిహ్లాద.

ఏడవ సంపుటము—నాటకములు (తెనిగింపఁబడినవి)

1. స్వప్నవాసవదత్త, (2) అవిమారకము, (3) బాలచరితము,
(4) మధ్యమవ్యాయోగము, (5) దూతవాక్యము, (6)
దూతఘటోత్కచము, (7) ఊరుభంగము, (8) పంచరా

త్రిము. (9) పరిణామనాటకము, (10) చారుదత్తము, (11) పరిజ్ఞానాగంధరాయణము, (12) పార్వతీపరిణయము.

ఎనిమిదవ సంపుటము—జీవచరిత్రలు.

1. సిద్ధార్థచరిత్ర, (2) గురునానకుచరిత్ర, (3) గురుగోవిందు, (4) రామకృష్ణపరమహంస, (5) నందచరిత్ర, (6) మహాపురుషుల చరిత్ర (1, 2, 3 భాగములు)

తొమ్మిదవ సంపుటము—కథలు.

1. భాగవతకథామంజరి, (2) భారతకథామంజరి, (3) వినోదములు (రెండుభాగములు) (4) చమత్కారమంజరి, (రెండుభాగములు).

పదియవ సంపుటము—కథలు.

1. రాజస్థానకథావళి (1,2 భాగములు) (2) రఘుకులచరిత్ర (3) పరిచ్ఛన్న పాండవము.

ఈగ్రంథావళిలో (1) కర్పూరమంజరి రెండవభాగము (2) భాగవతకథామంజరి, (3) ప్రహ్లాదనాటకము నూతనగ్రంథములు. ఇదివఱకుఁ బ్రికటింపఁబడలేదు.

ఈ విజ్ఞాపనమును బ్రచురించి సంవత్సరమైనది. మొదట ననుకొనినట్లు 1000 ప్రతులు వేయించుటకు సుమారు రు 15,000 రూపాయలు వ్యయమగునని మదింపు వేయఁబడెను. ఇంత ద్రవ్య ముత్పత్తి యగుట కష్టసాధ్యమని యెంచి 600ప్రతులు మాత్ర మచ్చువేయింపఁ బడినవి. ఈ ప్రతులు సిద్ధమగుటకే రమారమి 9,000 రూపాయిలు వ్యయమగుచున్నది.

సంపూర్ణ గ్రంథావళి 5000 పుటలగునని విజ్ఞాపనములో ప్రకటింపఁబడినది. కాని గ్రంథములు పూర్తియగు నప్పటికి రమారమి 6500 పుట లగుచున్నవి. మావాగ్దానమునుబట్టి భాగవత కథామంజరి, ప్రహ్లాదనాటకము, కర్పూరమంజరి రెండవభాగము ననుమూఁడు గ్రంథములేగాక విష్ణువర్ధను డను మఱియొక చిన్న నవలను గూడ మాచందాదారుల కియ్యఁగలిగితిమి. భాసకృతులలో "అభిషేకనాటకము" ప్రతి దొరకనందున దానికి బదులుగ "చారుదత్త" యను భాసనాటక మేడవ సంపుటములో చేర్పఁబడినది. లక్ష్మీనరసింహకృత గ్రంథములలో పద్యకావ్యములు మాత్ర మీ సంపూర్ణ గ్రంథావళిలోఁ జేరలేదు.

ఈ యుద్యమమునకు కారణభూతులై ప్రణాళి నేర్పఱచి కొనసాగువఱకును సర్వవిధములఁ దోడ్పడినది శ్రీయుత వేమూరి విశ్వనాథశర్మగారు. చందాదారులుగఁజేరి మాయుద్యమము జయప్రదమగునట్లు చేసినయాంధ్రభాషాభిమాను లందఱకు మాకృతజ్ఞతా పూర్వక వందనములు. పెక్కండ్రు భాషాభిమానులు నాలుగైదు ప్రతులు కొని మాకు ధనసహాయముఁజేసిరి. విశేషించి మునగాల జమీందారులును, మొదటినుండి జాతీయోద్యమములకు పట్టుకొమ్మయు, విజ్ఞానచంద్రికా మండలి ప్రతిష్ఠాపకులలో నొకరగు శ్రీమంతు రాజా నాయని వెంకటరంగారావు బహద్దరువారు తమ

సహాఔదార్యముతో పదిప్రతులు కొనుటయేగాక గ్రంథముద్రణము
ప్రారంభించుటకుఁ గావలసిన ధనసహాయముచేసి మాకు సర్వవిధ
ముల తోడ్పడిరి. ఆంధ్రపత్రికా సంపాదకులును, దేశోద్ధారకులును
సదుద్యమములకు ప్రాపనదగు శ్రీయుత కాశీనాధుని నాగేశ్వరరావు
పంతులుగారు ధనసహాయముచేయుటయేగాక మాయుద్యమమును
ఆంధ్రపత్రికలో సుచితముగ ప్రకటించుచు మా కమూల్యమైన
యుపకారము చేసిరి. గ్రంథముద్రణము ప్రారంభించినది మొదలు
మూడుసంవత్సరముల వఱకు అచ్చుఖర్చులకొఱకు వేచియుండెదనని
వాగ్దానముచేసిన శ్రీసుజనరంజనీముద్రాశాలాధిపతులు పోతాప్రగడ
శేషగిరిరావుగారి యుదారభావమును, సాహసమునుమిక్కిలికొనియాడ
తగినవి. వీరి కందఱికిని మేము చేయఁగలిగినది మనఃపూర్వకముగ
నమస్కారములుతప్ప వేఱొకప్రత్యుపకారము కనఁబడదు. మేమేకాక
ఆంధ్రభాషాభిమాను లందఱు వీరికి కృతజ్ఞులు కాఁగలరు. జాతీయ
కవులకు మనదేశములో నిట్టిగౌరవమును నిరంతరము ప్రసాదించుఁ
గాక యని సర్వేశ్వరుని ప్రార్థించుచు,

ఇట్లు విన్నవించు

పాలకోడేటి గురుమూర్తి

షష్టిపూర్తి సంఘ కార్యదర్శి.

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA105B158
పుస్తకం పేరు	సంపూర్ణ గ్రంథావళి10
తారీఖు	31 December 2025
ముందు అట్ట	NO
వెనుక అట్ట	No
మొత్తం పేజీలు	651
ఎర్ర సైజు పేజీలు	No
ఖాళీ పేజీలు	24, 632
లేని పేజీలు	No
తయారు చేసినది	Vedavathi
పేజీలు విడదీసినది	Nandini
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	SARANYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good